THE

# NEW TESTAMENT

OF OUR

## LORD AND SAVIOUR JESUS CHRIST

TRANSLATED INTO TELUGU

FROM THE ORIGINAL GREEK.

---

మన ప్రభువున్ను రక్షకుడున్నైన యేసుక్రీస్తుయొక్క

# కొత్త నిబంధన.

ఆదిమ గ్రేకు భాషలోనుంచి తెనుగులో రచించబడినది.

చెన్నపురిలో వుండే

సత్యవేద సంఘపువారివల్ల పరిశోధించబడి

క్రీస్తు శకము ౧౮౬౦ సం॥

చెన్నపురి అమెరికన్ మిషన్ ముద్రాక్షరశాలలో అచ్చువేయబడ్డది.

---

**MADRAS:**

PRINTED AT THE AMERICAN MISSION PRESS

FOR THE MADRAS AUXILIARY BIBLE SOCIETY,

And sold at their Depository, 155 Popham's Broadway.

1860.

# THE BOOKS OF THE NEW TESTAMENT.

కొత్త నిబంధనయొక్క పరిశుద్ధ గ్రంథమునందు యిమిడి యున్న పుస్తకములయొక్క నామ క్రమము, పర్వములయొక్క వెరసి.

| | పర్వము. | | పర్వము. |
|---|---|---|---|
| మత్తయి | ౨౮ | ౨ థెస్సలొనీకై | ౩ |
| మార్కు | ౧౬ | ౧ తిమొథెయు | ౬ |
| లూకా | ౨౪ | ౨ తిమొథెయు | ౪ |
| యోహాను | ౨౧ | తీతు | ౩ |
| అపొస్తలుల కార్యములు | ౨౮ | ఫిలేమోను | ౧ |
| రోమా | ౧౬ | హెబ్రీ | ౧౩ |
| ౧ కొరింథి | ౧౬ | యాకోబు | ౫ |
| ౨ కొరింథి | ౧౩ | ౧ పేతురు | ౫ |
| గలతియ | ౬ | ౨ పేతురు | ౩ |
| ఎఫెసీ | ౬ | ౧ యోహాను | ౫ |
| ఫిలిప్పీ | ౪ | ౨ యోహాను | ౧ |
| కొలొస్సై | ౪ | ౩ యోహాను | ౧ |
| ౧ థెస్సలొనీకై | ౫ | యూదా | ౧ |
| | | ప్రత్యక్షీకరణము | ౨౨ |

# THE GOSPEL OF MATTHEW.

# మత్థై వ్రాసిన సువార్త.

## ౧ పర్వము.

అబ్రాహాము కుమారుడున్ను దావీదు కుమారు
౨ డున్నైన యేసుక్రీస్తుయొక్క వంశావళి. అబ్రా
హాము ఈసాకును కనెను. ఈసాకు యాకోబును
కనెను. యాకోబు యూదానున్ను అతని అన్న
౩ దమ్ములనున్ను కనెను. యూదా ఫరెసునున్ను జర
హునున్ను తామారు యందు కనెను. ఫరెసు ఎస్రో
మును కనెను. ఎస్రోము ఆరామును కనెను.
౪ ఆరాము అమ్మినాదాబును కనెను. అమ్మినాదాబు
౫ నష్షోనును కనెను. నష్షోను సల్మోనును కనెను.
సల్మోను బోయజును రాహాబు యందు కనెను.
౬ బోయజు ఓబేదును రూథుయందు కనెను. ఓబేదు
యెస్సైని కనెను. యెస్సై రాజైన దావీదును కనె
ను. రాజైన దావీదు ఊరియాయొక్క భార్యయందు
౭ సొలొమోనును కనెను. సొలొమోను రెహబా
మును కనెను. రెహబాము అబీయాను కనెను.
౮ అబీయా ఆసాను కనెను. ఆసా యెహోషాఫా
థును కనెను. యెహోషాఫాథు యెహోరా
మును కనెను. యెహోరాము ఉజ్జీయాను కనె
౯ ను. ఉజ్జీయా యోతామును కనెను. యోతాము
ఆహాజును కనెను. ఆహాజు హిజకీయాను కనెను.
౧౦ హిజకీయా మెనస్సేను కనెను. మెనస్సే ఆమో
౧౧ నును కనెను. ఆమోను యోషీయాను కనెను.
బబులోనులో పరవాసులై యుండబోయేటప్పుడు
యోషీయా యెఖొన్యానున్ను అతని సహోదరుల
౧౨ నున్ను కనెను. బబులోనులో పరవాసులై యున్న
ప్పుడు యెఖొన్యా సలతియేలును కనెను. సలతి
౧౩ యేలు జెరుబ్బాబెలును కనెను. జెరుబ్బాబెలు అబీ
యూదును కనెను. అబీయూదు ఎల్యాకీమును
కనెను. ఎల్యాకీము అజోరును కనెను. అజోరు
౧౪ సాదోకును కనెను. సాదోకు అఖీమును కనెను.
౧౫ అఖీము ఎలీయూదును కనెను. ఎలీయూదు
ఎల్యాజారును కనెను. ఎల్యాజారు మత్థానును
౧౬ కనెను. మత్థాను యాకోబును కనెను. యాకోబు
మరియ పెనిమిటియైన యోశేఫును కనెను. ఆమె
యందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను. ఈలాగు ౧౭
అబ్రాహాము మొదలుకొని దావీదు పర్యంతము
తరములన్నీ పదునాల్గు తరములున్ను దావీదు మొద
లుకొని బబులోనులో వున్న పరవాసకాల పర్యం
తము పదునాల్గు తరములున్ను బబులోనులో వున్న
పరవాస కాలము మొదలుకొని క్రీస్తు పర్యంతము
పదునాల్గు తరములున్నై యున్నవి.

అయితే యేసు క్రీస్తు జన్మము యేలాగున జరి ౧౮
గినదంటే—ఆయన తల్లియైన మరియ యోశేఫుకు
ప్రధానము చేయబడిన తర్వాత వారికి సంసర్గము
కాక మునుపు ఆమె పరిశుద్ధాత్మవల్ల గర్భవతిగా
అగుపడెను. అప్పుడు ఆమెకు పెనిమిటియైన యో ౧౯
శేఫు నీతిపరుడై యుండి ఆమెను బహిరంగముగా
అవమాన పరచనొల్లక రహస్యముగా ఆమెను విడ
నాడుటకు వుద్దేశించెను. ఆయన వీటిని గురించి ౨౦
ఆలోచిస్తూ వున్నప్పుడు యిదుగో ప్రభువుయొక్క
దూత స్వప్నమందు అతనికి ప్రత్యక్షుడై దావీదు
కుమారుడవైన యోశేఫూ నీ భార్యయైన మరియను
చేర్చుకొనుటకు భయపడకుము యెందుకంటే ఆమె
గర్భములో పుట్టినది పరిశుద్ధాత్మవల్ల కలిగియున్న
ది. ఆమె కుమారుని కనును ఆయనకు యేసు అనే ౨౧
పేరు పెట్టుదువు యెందుకంటే ఆయనే తన ప్రజ
లను వారి పాపములనుంచి రక్షించునని పలికెను.
ఇదుగో వొక కన్యక గర్భవతియై కుమారుని కనును ౨౨
అప్పుడు"ఆయనకు—భాషాంతరమై దేవుడు మనకు ౨౩
తోడై యున్నాడనే అర్థమిచ్చే ఇమ్మానూయేలనే
పేరు పెట్టుదురని ప్రభువు ప్రవక్త ద్వారా చెప్పి
నది నెరవేరేటట్టు యిదంతా జరిగెను. అప్పుడు ౨౪
యోశేఫు మేలుకొని ప్రభువుయొక్క దూత అత
నికి ఆజ్ఞాపించిన ప్రకారము చేసి తన భార్యను
చేర్చుకొని ఆమె తన తొలుచూలు కుమారుని కనే ౨౫
వరకు ఆమెను యెరుగక వుండెను. అప్పుడు
ఆయనకు యేసు అని పేరు పెట్టెను.

## ౨ పర్వము.

రాజైన హేరోదు దినములయందు యూదైయ
దేశపు బేత్లెహేములో యేసు పుట్టినప్పుడు యిది
గో తూర్పునుంచి జ్ఞానులు యెరూశలేముకు వచ్చి
యూదుల రాజై పుట్టినవాడు యెక్కడ వున్నాడు
౨ యెందుకంటే మేము ఆయన నక్షత్రమును తూ
ర్పున చూచి ఆయనకు నమస్కరించుటకు వచ్చితి
౩ మని చెప్పిరి. రాజైన హేరోదు దీని వినినప్పుడు
అతడున్ను అతనితో కూడా యెరూశలేము వారం
౪ దరున్ను తొందరపడిరి. అతడు సకల ప్రధాన
యాజకులనున్ను జనుల శాస్త్రులనున్ను పోగు చేసి
౫ క్రీస్తు యెక్కడ పుట్టునని వారిని అడిగెను. అం
దుకు వారు యూదైయ దేశపు బేత్లెహేములోనే
౬ యెందుకంటే యూదైయదేశపు బేత్లెహేమా ఇశ్రా
యేలనే నా ప్రజలను పరిపాలించే వొక అధిపతి
నీలోనుంచి వచ్చును గనుక నీవు యూదైయయొ
క్క అధిపతులలో యెంతమాత్రము అల్పమైన దా
నవు కావని ప్రవక్తచేత వ్రాయబడి యున్నదని
౭ చెప్పిరి. అప్పుడు హేరోదు ఆ జ్ఞానులను రహస్య
ముగా పిలిపించి అగుపడిన నక్షత్రకాలమును వారి
౮ వల్ల పరిష్కారముగా తెలుసుకొని—మీరు వెళ్లి ఆ
శిశువును జాగ్రతగా వెతికి అతని కనుగొనినప్పుడు
నేనున్ను వచ్చి అతనికి నమస్కరించేటందుకు నాకు
తెలియ చేయండని చెప్పి వారిని బేత్లెహేముకు
౯ పంపెను. వారు రాజు మాట విని బైలువెళ్లిరి.
అప్పుడు యిదుగో వారు తూర్పున చూచిన నక్ష
త్రము ఆ శిశువు వుండిన చోటు మీదికి వచ్చి నిలిచే
౧౦ మట్టుకు వారికి ముందుగా నడిచెను. వారు ఆ నక్ష
త్రమును చూచి అత్యధికమైన సంతోషముతో ఆనం
౧౧ దించిరి. అప్పుడు వారు యింట్లోకి వచ్చి అతని
తల్లియైన మరియతో కూడా ఆ శిశువును చూచి
సాగిలపడి అతనికి నమస్కారము చేసి తమ బరిణె
లను తెరిచి బంగారము సాంబ్రాణి బోళము అనే
౧౨ కానుకలను అతనికి సమర్పించిరి. అయితే హే
రోదుయొద్దికి వెళ్లవద్దని స్వప్నమందు దేవునివల్ల
ఆజ్ఞాపించబడి మరియొక మార్గముగా తమ దేశ
మునకు తిరిగి వెళ్లిరి.
౧౩ వారు వెళ్లిన తర్వాత యిదుగో ప్రభువుయొక్క
దూత స్వప్నమందు యోశేపుకు కనుబడి—నీవు
లేచి ఆ శిశువునున్ను అతని తల్లినిన్ని తీసుకొని
ఐగుప్తుకు పారిపోయి నేను నీతో చెప్పే పర్యం
తము అక్కడ వుండుము యెందుకంటే హేరోదు
ఆ శిశువును సంహరించుటకు అతని వెతకబోతు
న్నాడని అతనితో పలికెను. అప్పుడు ఆయన లేచి ౧౪
రాత్రివేళ శిశువునున్ను అతని తల్లినిన్ని తీసుకొని
ఐగుప్తుకు వెళ్లి—నేను ఐగుప్తులోనుంచి నా కుమా ౧౫
రుని పిలిచితినని ప్రభువు ప్రవక్త ద్వారా పలికిన
మాట నెరవేరేటట్టు హేరోదు మరణ పర్యంతము
అక్కడ వుండెను.
అప్పుడు హేరోదు తాను ఆ జ్ఞానులచేత వం ౧౬
చించబడి యుండుట చూచి బహు కోపము తెచ్చు
కొని తాను జ్ఞానులవల్ల పరిష్కారముగా తెలుసు
కొనిన వేళ చొప్పున బేత్లెహేములోనున్న దాని
సకలమైన ప్రాంతములలోనున్ను యే మొగపిల్లలకు
రెండు సంవత్సరముల వయస్సయినా అంతకంటే
తక్కువ వయస్సయినా కలిగెనో వారినందరినిన్ని
చంపుటకు పంపించెను. అప్పుడు—రామాలో అం ౧౭
గలార్పున్ను యేడ్పున్ను మహా దుఃఖమున్ను కలి ౧౮
గిన శబ్దము వినబడెను—రాహేలు తన పిల్లల నిమి
త్తము యేడుస్తూ వారు లేనందున వోదార్పు పొం
దనొల్లక పోయెనని ప్రవక్తయైన యెరిమియాచేత
చెప్పబడినది నెరవేరెను. అయితే హేరోదు చని ౧౯
పోయిన తరువాత యిదుగో ప్రభువుయొక్క దూత
ఐగుప్తులో యోశేఫుకు స్వప్నమందు ప్రత్యక్షుడై ౨౦
నీవు లేచి శిశువునున్ను అతని తల్లినిన్ని తీసుకొని
ఇశ్రాయేలు దేశమునకు వెళ్లుము యెందుకంటే ఆ
శిశువు ప్రాణము వెతికిన వారు చనిపోయిరని చెప్పె
ను. అప్పుడు ఆయన లేచి ఆ శిశువునున్ను అతని ౨౧
తల్లినిన్ని తీసుకొని ఇశ్రాయేలు దేశమునకు వచ్చె
ను. అయితే అర్ఖెలాయు తన తండ్రియైన హే ౨౨
రోదుకు ప్రతిగా యూదైయను యేలుతున్నాడని
విని అక్కడికి వెళ్లుటకు భయపడెను. అప్పుడు ౨౩
స్వప్నమందు దేవుని చేత ఆజ్ఞాపించబడి—ఆయన
నజోరీయుడని పిలువబడునని ప్రవక్త పలికినది నెర
వేరేటట్టు గలిలైయ ప్రాంతములకు వెళ్లి నజరెథనే
వూరికి వచ్చి కాపురముండెను.

## ౩ పర్వము.

ఆ దినములయందు స్నానమిచ్చే యోహాను వచ్చి ౧
ఆకాశ రాజ్యము సమీపమైయున్నది గనుక మీరు ౨
మనస్సు తిప్పుకొనండని యూదైయయొక్క అర
ణ్యములో ప్రకటిస్తూ వుండెను యెందుకంటే ప్ర ౩
భువుయొక్క మార్గమును సిద్ధపరచండి ఆయన
తోవలను సరాళము చేయండని అరణ్యములో నో
రెత్తి పలికే వొకని శబ్దమని ప్రవక్తయైన ఎషయవల్ల
చెప్పబడిన వాడు యీయనే. ఆ యోహానుకు వొం ౪
టె వెంట్రుకల వస్త్రమున్ను అతని మొలకు తోలు

దట్టిన్ని కలిగి యుండెను మిడతలున్ను అడవి తేనె
౫ యున్ను అతనికి ఆహారమైయుండెను. అప్పుడు
యెరూషలేము వారున్ను యూదైయ వారందరు
న్ను యొర్దానుకు సమీపమైన ప్రదేశముల వారం
౬ దరున్ను ఆయనయొద్దికి బయిలువెళ్లి తమ పాపము
లను ఒప్పుకొని యొర్దానులో * ఆయనవల్ల స్నా
౭ నముపొందిరి. అయితే ఆయన ఫరిసైయులలోను
న్ను సద్దూకైయులలోనున్ను అనేకులు తన స్నాన
ముకొరకు వచ్చుట చూచి—ఓ సర్పవంశస్థులారా
రాబోయే కోపమును తప్పించుకొనుటకు మీకు బుద్ధి
౮ చెప్పిన వాడెవడు. కాబట్టి మారు మనస్సుయొక్క
౯ ఫలమివ్వండి. అబ్రాహాము మాకు తండ్రియని మీ
లో మీరు అనుకొనుటకు తలంచవద్దు యెందుకం
టే దేవుడు యీ రాళ్లవల్ల అబ్రాహాముకు పిల్లలను
౧౦ పుట్టించగలడని మీతో చెప్పుతున్నాను. మరిన్ని
యిప్పుడు గొడ్డలి చెట్ల వేరున వుంచబడియున్నది
గనుక మంచి ఫలమివ్వని ప్రతిచెట్టున్ను నరకబడి
౧౧ అగ్నిలో వేయబడును. నేను మారు మనస్సు కొ
రకై మీకు నీళ్లతో స్నానమిస్తున్నాను. అయితే నా
వెనుక వచ్చేవాడు నాకంటే శక్తిమంతుడు. ఆయన
చెప్పులు మోయుటకు నేను యోగ్యుడనుకాను.
ఆయన పరిశుద్ధాత్మతోనున్ను అగ్నితోనున్ను మీకు
౧౨ స్నానమిచ్చును. ఆయన చేట ఆయన చేతిలో
వున్నది ఆయన తన కళ్లమును లెస్సగా పరిశుద్ధపరిచి
తన గోధుములను కొట్టులోకూర్చి ఆరని అగ్నితో
పొట్టును కాల్చివేసునని వారితో పలికెను.

౧౩ అప్పుడు యేసు గలిలైయనుంచి యొర్దాను
దగ్గిరవున్న యోహానువల్లస్నానము పొందుటకు అతని
౧౪ యొద్దికి వచ్చెను. అయితే యోహాను నీ వల్ల స్నాన
ము పొందుటకు నాకు అవసరము వున్నది నీవు నా
యొద్దికి వస్తున్నావా అని ఆయనను నివారిస్తూ వుం
౧౫ డెను. అందుకు యేసు—ఇప్పుడు కానిమ్ము యెందు
కంటే నీతి యావత్తున్ను నెరవేర్చుట మనకు తగి
యున్నదని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు
౧౬ ఆయనకు ఆలాగు కానిచ్చెను. యేసు స్నానము
పొంది నీళ్లయొద్దనుంచి రాగానే యిదుగో ఆకా
శము ఆయనకు తెరవబడెను అప్పుడు దేవుని ఆత్మ
పావురమువలె దిగి ఆయన మీద వ్రాలుటయున్న
౧౭ చూచెను. అప్పుడు యిదుగో—ఈయనే నా ప్రియ
కుమారుడు యీయన యందు నేను సంతోషపడు
తున్నాననే వొక శబ్దము ఆకాశమునుంచి కలిగెను.

౪ పర్వము.

అప్పుడు యేసు సైతానువల్ల శోధించబడే ౧
కొరకు ఆత్మచేత అరణ్యమునకు కొంచుపోబడెను.
ఆయన దివారాత్రులు నలభై దినములు వుపవా ౨
సము చేసిన తరువాత ఆయనకు ఆకలి పుట్టెను.
అప్పుడు ఆ శోధకుడు ఆయన యొద్దికి వచ్చి— ౩
నీవు దేవుని కుమారుడవైతే యీ రాళ్లు రొట్టెలయే
టట్టు ఆజ్ఞాపించుమని పలికెను. అందుకు ఆయ ౪
న—మనుష్యుడు రొట్టెవల్ల మాత్రమే కాకుండా
దేవుని నోటినుంచి బైలువెళ్లే ప్రతి మాటవల్లను
బ్రతుకునని వ్రాయబడి యున్నదనే ప్రత్యుత్తరమి
చ్చెను. అప్పుడు సైతాను పరిశుద్ధమైన పట్టణము ౫
నకు ఆయనను తీసుకొని వెళ్లి గుడి శిఖరమున ఆయ
నను నిలువబెట్టి—నీవు దేవుని కుమారుడవైతే నీకు ౬
నీవే కిందపడుము యెందుకంటే ఆయన నిన్ను
గురించి తన దూతలకు ఆజ్ఞాపించుననిన్ని నీ పాదము
యెప్పుడైనా రాతికి తగలకుండా వారు నిన్ను
చేతులతో యెత్తుకొందురనిన్ని వ్రాయబడి యున్న
దని ఆయనతో చెప్పెను. అందుకు యేసు—తిరిగీ ౭
నీవు నీ దేవుడైన ప్రభువును శోధించవద్దని వ్రాయ
బడి యున్నదని వానితో పలికెను. తిరిగీ సైతాను ౮
ఆయనను మిక్కిలీ యెత్తైన పర్వతము మీదికి
తీసుకొని వెళ్లి యీ లోకపు రాజ్యములన్నిటినిన్ని
వాటి మహిమనున్ను ఆయనకు చూపించి—నీవు ౯
సాగిలపడి నాకు నమస్కరించినట్టయితే వీటినన్నిటి
నిన్ని నీకు యిత్తునని ఆయనతో పలికెను. అప్పుడు ౧౦
యేసు వానితో—సైతానూ నా వెనుకకు పొమ్ము
యెందుకంటే నీ దేవుడైన ప్రభువుకు నమస్క
రించి ఆయనను మాత్రమే ఆరాధించవలెనని వ్రాయ
బడి యున్నదని చెప్పెను. అంతట సైతాను ఆయ ౧౧
నను విడిచిపోయెను. అప్పుడు యిదుగో దూతలు
వచ్చి ఆయనను సేవించిరి.

యోహాను అప్పగించబడెనని యేసు విని గలి ౧౨
లైయకు వెళ్లెను. అప్పుడు—జబులోను దేశమున్ను ౧౩
నఫ్తాలీము దేశమున్ను యొర్దానుకు ఆవలనున్న
సముద్ర తీరమున్ను అన్యజనులయొక్క గలిలైయ
యున్ను అక్కడ అంధకారములో కూర్చునియున్న
జనులు గొప్ప వెలుగు చూచిరనిన్ని మరణము
యొక్క నీడ గల దేశములో కూర్చుని యున్న
వారికి వెలుగు వుదయించెననిన్ని ప్రవక్తయైన ఎష
యా మూలముగా పలుకబడినది నెరవేరేటట్టు

* లేక, యొద్ద.

ఆయన నజరెథును విడిచి జబులోను నఫ్తాలీమనే
దేశముల ప్రాంతములలో సముద్రము దగ్గర వున్న
౧౭ కపెర్నహూముకు వచ్చి కాపురముండెను. అప్పటి
నుంచి యేసు ఆకాశరాజ్యము సమీపమై యు
న్నది గనుక మనస్సు తిప్పుకొండని ప్రకటించి
చెప్పుటకు మొదలుబెట్టెను.
౧౮ యేసు గలిలైయ సముద్రము యొద్ద నడుస్తూ
పేతురనబడిన సీమోను అతని సహోదరుడైన
అంద్రెయ అనే యిద్దరు సహోదరులు సముద్ర
ములో వల వేయుట చూచెను యెందుకంటే వారు
౧౯ జాలరులై యుండిరి. అప్పుడు ఆయన—నా వెంబడి
రండి నేను మిమ్మును మనుష్యులను పట్టే జాలరు
౨౦ లను చేతునని వారితో చెప్పెను. వెంటనే వారు
తమ వలలను విడిచి ఆయనను వెంబడించిరి.
౨౧ ఆయన అక్కడనుంచి వెళ్లి జెబెదై కుమారుడైన
యాకోబు అతని సహోదరుడైన యోహాను అనే
వేరే యిద్దరు సహోదరులు వారి తండ్రియైన
జెబెదై యొద్ద దోనెలో తమ వలలను బాగుచేసు
౨౨ కొనుట చూచి వారినిన్ని పిలిచెను. వెంటనే వారు
దోనెనున్ను తమ తండ్రినిన్ని విడిచి ఆయనను
వెంబడించిరి.
౨౩ తరువాత యేసు వారి సునగోగులలో వుపదే
శించి రాజ్య విషయమైన సువార్తను ప్రకటించి
జనులలో ప్రతి రోగమునున్ను ప్రతి వ్యాధినిన్ని
స్వస్థపరిచి గలిలైయ యందంతటా సంచరిస్తూ వుం
౨౪ డెను. ఆయన కీర్తి సురియ దేశమంతటా వ్యా
పించెను గనుక నానా విధమైన వ్యాధులచేతనున్ను
వేదనలచేతనున్ను పీడించబడిన సమస్త రోగులనున్ను
దయ్యము పట్టిన వారినిన్ని చాంద్ర రోగులనున్ను
పక్ష వాయువు గల వారినిన్ని ఆయన యొద్దికి
తీసుకొని వచ్చిరి. ఆయన వారిని స్వస్థపరిచెను.
౨౫ అయితే గలిలైయనుంచిన్ని దెకపొలీనుంచిన్ని యె
రూశలేమునుంచిన్ని యూదైయనుంచిన్ని యొర్దా
నుకు అవతలనుంచిన్ని అనేక ప్రజలు వచ్చి ఆయ
నను వెంబడించిరి.

## ౫ పర్వము.

ఆయన ఆ సమూహములను చూచి వొక కొండ
మీదికి యెక్కి కూర్చుండిన తరువాత ఆయన
౨ శిష్యులు ఆయన యొద్దికి వచ్చిరి. అప్పుడు ఆయన
తన నోరు తెరిచి వారికి వుపదేశించినదేమంటే—
౩ దీన మనస్సు గలవారు భాగ్యవంతులు యెందు
౪ కంటే ఆకాశ రాజ్యము వారిది. దుఃఖపడే వారు
భాగ్యవంతులు యెందుకంటే వారు వోదార్చబడు
దురు. సాత్వికులు భాగ్యవంతులు యెందుకంటే ౫
వారు భూమిని స్వతంత్రించుకొందురు. నీతి ౬
కొరకు ఆకలి దప్పులు గలవారు భాగ్యవంతులు
యెందుకంటే వారు తృప్తిపరచబడుదురు. కనిక ౭
రము గలవారు భాగ్యవంతులు యెందుకంటే వారు
కనికరము పొందుదురు. శుద్ధ హృదయము గల ౮
వారు భాగ్యవంతులు యెందుకంటే వారు దేవుని
చూతురు. సమాధానపరిచే వారు భాగ్యవంతులు ౯
యెందుకంటే వారు దేవుని కుమారులని పిలువబడు
దురు. నీతి నిమిత్తము తరుమబడే వారు భాగ్యవం ౧౦
తులు యెందుకంటే ఆకాశ రాజ్యము వారిది.
నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి తరిమి ౧౧
మీ మీద నానా విధమైన కాని మాటలు అబద్ధ
ముగా పలికేటప్పుడు మీరు భాగ్యవంతులు. సం ౧౨
తోషపడి మిక్కిలీ ఆనందించండి యెందుకంటే
మీ ఫలము ఆకాశములో అధికమై యున్నది—
ఈలాగున వారు మీకు ముందుగా వుండిన ప్రవక్త
లను తరిమిరి.

మీరు భూమికి వుప్పైయున్నారు. వుప్పు ౧౩
నిస్సారమైతే దేని వల్ల సారము పొందును. ఆ తరు
వాత అది బైట పారవేయబడి మనుష్యుల చేత
తొక్కబడుటకేగాని మరి దేనికిన్ని పనికిరాదు.
మీరు లోకముయొక్క వెలుగై యున్నారు కొండ ౧౪
మీద వుండే పట్టణము మరుగై యుండ నేరదు.
మరిన్ని దీపము ముట్టించి దీపస్తంభము మీదనే ౧౫
గాని కుంచము కింద దాని పెట్టరు అప్పుడు యిం
ట్లో వుండే వారందరికిన్ని వెలుగు యిచ్చును.
అటువలె మనుష్యులు మీ సత్క్రియలను చూచి ౧౬
ఆకాశములో వుండే మీ తండ్రిని మహిమపరిచే
కొరకు వారి యెదట మీ వెలుగు ప్రకాశించ
నివ్వండి.

ఆజ్ఞాప్రమాణమునైనా ప్రవక్తలనైనా కొట్టివే ౧౭
యుటకు వచ్చితినని తలంచవద్దు నెరవేర్చుటకు
వచ్చితినేగాని కొట్టివేయుటకు కాదు యెందు
కంటే ఆకాశమున్ను భూమిన్ని గతించిపోయే ౧౮
వరకు సమస్తమున్ను నెరవేర్చబడితేనే గాని ఆజ్ఞా
ప్రమాణమునుంచి వొక సుడియైనా వొక సున్న
యైనా గతించదని నిజమే మీతో చెప్పుతున్నా
ను. కాబట్టి యీ ఆజ్ఞలలో మిక్కిలీ అల్పమైన ౧౯
వొక దానినైనా మీరి మనుష్యులను ఆలాగున
బోధించే వాడెవడో వాడు ఆకాశ రాజ్యములో
మిక్కిలీ అల్పుడని పిలువబడును అయితే వాటిని
గైకొని బోధించే వాడెవడో వాడు ఆకాశరాజ్య

౨౦ ములో గొప్ప వాడని పిలువబడును. యెందు
కంటే శాస్త్రుల యొక్కయున్ను ఫరిసైయుల యొ
క్కయున్ను నీతికంటే మీ నీతి యెక్కువగా విస్త
రించకపోతే మీరు ఆకాశరాజ్యములో ప్రవేశించ
నేరరని మీతో చెప్పుతున్నాను.
౨౧ నరహత్య చేయ వద్దనిన్ని నరహత్య చేసేవాడు
న్యాయపు తీర్పుకు లోబడుననిన్ని పూర్వికులవల్ల*
౨౨ చెప్పబడెనని మీరు విని యున్నారు. అయితే
నేను మీతో చెప్పేదేమంటే—నిర్నిమిత్తము తన
సహోదరుని మీద కోపపడే ప్రతివాడున్ను
న్యాయపు తీర్పుకు లోబడును. తన సహోదరు
నితో నీచుడా అని చెప్పేవాడు సభకు లోబడును.
ద్రోహీ అని చెప్పేవాడు అగ్ని గల గహెన్నలో
౨౩ (తోయబడుటకు) లోబడును. కాబట్టి నీవు బలి
పీఠముయొద్దికి నీ కానుక తెచ్చి నీ సహోదరునికి
నీ మీద యేదైనా విరోధము కలదని అక్కడ
౨౪ జ్ఞాపకము చేసుకొన్నట్టయితే అక్కడ బలిపీఠము
యెదుట నీ కానుక విడిచి ముందుగా వెళ్లి నీ
సహోదరునితో సమాధానపడినప్పుడు వచ్చి నీ
౨౫ కానుకను అర్పించుము. నీ ప్రతివాదితో నీవు
తోవలో వున్నప్పుడు త్వరగా అతనికి విహితముగా
వుండుము లేకపోతే వొకవేళ నీ ప్రతివాది నిన్ను
న్యాయాధిపతికి అప్పగించును. అప్పుడు న్యాయా
ధిపతి నిన్ను బంటుకు అప్పగించును అప్పుడు నీవు
౨౬ చెరసాలలో వేయబడుదువు. నీవు కడపటి కాసు
తీర్చే పర్యంతమున్ను అక్కడనుంచి వెలపటికి
రావని నీతో నిజమే చెప్పుతున్నాను.
౨౭ వ్యభిచారము చేయ వద్దని పూర్వికులతో చెప్ప
౨౮ బడెనని మీరు విని యున్నారు. అయితే వొక
స్త్రీని మోహించుటకు ఆమెను చూచే ప్రతివా
డున్ను అప్పుడే తన హృదయమందు ఆమెతో
వ్యభిచారముచేసి యున్నాడని నేను మీతో చెప్పు
౨౯ తున్నాను. మరిన్ని నీ కుడి కన్ను నిన్ను ఆతంక
పరిచినట్టయితే† దాని పెరికి నీ యొద్దనుంచి పార
వేయుము. నీ శరీరమంతా గహెన్నలో వేయబ
డుటకంటే నీ అవయవములలో వొకటి నశించుట
౩౦ నీకు వుపయుక్తము. మరిన్ని నీ కుడిచెయ్యి నిన్ను
ఆతంకపరిచినట్టయితే† దాని నరికి నీయొద్దనుంచి
పారవేయుము యెందుకంటే నీ శరీరమంతా గహె
న్నలో వేయబడుటకంటే నీ అవయవములలో
వొకటి నశించుట నీకు వుపయుక్తము.

తన భార్యను విడనాడే వాడు ఆమెకు పరి ౩౧
త్యాగ పత్రిక యివ్వవలెనని చెప్పబడి యున్నది.
అయితే వ్యభిచార నిమిత్తమే గాక తన భార్యను ౩౨
విడనాడే వాడు ఆమెను వ్యభిచరింప చేస్తున్నా
డనిన్ని విడనాడబడిన దాని పెండ్లి చేసుకొనే
వాడు వ్యభిచరిస్తున్నాడనిన్ని నేను మీతో చెప్పు
తున్నాను.
మరిన్ని నీవు అప్రమాణము చేయక నీ ప్రమా ౩౩
ణములను ప్రభువుకు చెల్లించ వలెనని పూర్వి
కులవల్ల‡ చెప్పబడెనని మీరు విని యున్నారు.
అయితే నేను మీతో చెప్పేది యేదంటే—యెంత ౩౪
మాత్రమున్ను ప్రమాణము చేయకండి ఆకాశము
తోడని వద్దు యెందుకంటే అది దేవుని సింహా
సనమై యున్నది. భూమి తోడని వద్దు యెందు ౩౫
కంటే అది ఆయన పాదపీఠమై యున్నది. యె
రూశలేము తోడని వద్దు యెందుకంటే అది మహా
రాజు పట్టణమై యున్నది. నీ తలతోడని ప్రమా ౩౬
ణము చేయవద్దు యెందుకంటే నీవు వొక వెంట్రుక
నైనా తెలుపు నలుపు చేయలేవు. అయితే మీ ౩౭
మాట అవును అవును కాదు కాదు అనేదై యుండ
వలెను—వీటికంటే యెక్కువైనది యేదో అది
చెడుతనమువల్ల కలుగును.
కంటికి కన్ను—పంటికి పల్లు అని చెప్పబడెనని ౩౮
మీరు వినియున్నారు. అయితే నేను మీతో ౩౯
చెప్పేదేమంటే—కీడుకు యెదురాడక నీ కుడిచెంప
మీద నిన్ను కొట్టే వాని తట్టు రెండోది కూడా
తిప్పుము. నీతో వ్యాజ్యమాడుతూ నీ అంగీపుచ్చు ౪౦
కొనుటకు యిచ్ఛయించే వాని నీ పైవస్త్రమున్ను
పుచ్చుకొననిమ్ము. ఎవడైనా వొక కోసెడు దూరము ౪౧
రమ్మని నిన్ను నిర్బంధించినట్టయితే వానితో రెండు
కోసులు వెళ్లుము. నిన్ను ఆడిగేవానికి యిమ్ము నీ ౪౨
యొద్ద యెరవు పుచ్చుకొనుటకు కోరే వాని గూర్చి
వెనుక తీయవద్దు.
నీ పొరుగువాని ప్రేమించి నీ శత్రువును ౪౩
ద్వేషించ వలెనని చెప్పబడెనని మీరు విని యు
న్నారు. అయితే నేను మీతో చెప్పేదేమంటే— ౪౪
మీరు ఆకాశమందున్న మీ తండ్రికి కుమారులై ౪౫
యుండుటకు మీ శత్రువులను ప్రేమించండి మి
మ్మును శపించే వారిని దీవించండి మిమ్మును ద్వే
షించే వారికి మేలు చేయండి మిమ్మును నిందించి
తరిమే వారి కొరకు ప్రార్థించండి యెందుకంటే

* లేక, పూర్వికులతో. † లేక, కంటుపరిచినట్టయితే. ‡ లేక, పూర్వికులతో.

ఆయన చెడ్డవారి మీదనున్ను మంచివారి మీద
నున్ను తన సూర్యుని వుదయింప చేసి నీతిమంతుల
మీదనున్ను అనీతిమంతుల మీదనున్ను వర్షము కురి
౪౬ పిస్తున్నాడు. అయితే మీరు మిమ్మును ప్రేమించే
వారినే ప్రేమించినట్టయితే మీకు ఫలమేమి—సుంక
౪౭ రులున్ను ఆలాగు చేస్తున్నారు గదా. మీ సహో
దరులకు మాత్రమే మర్యాద చేసినట్టయితే మీరు
విశేషముగా చేస్తున్నది యేమిటి—సుంకరులున్ను
౪౮ ఆలాగు చేస్తున్నారు గదా. కాబట్టి ఆకాశమం
దున్న మీ తండ్రి పరిపూర్ణుడైయున్న ప్రకార
ము మీరున్ను పరిపూర్ణులై యుండండి.

## ౬ పర్వము.

మనుష్యులచేత చూడబడే కొరకు వారి యెదట
మీ నీతికృత్యము చేయకుండా జాగ్రతపడండి
లేకుంటే ఆకాశమందున్న మీ తండ్రివల్ల మీరు
ఫలము పొందరు.
౨ కాబట్టి నీవు ధర్మము చేసేటప్పుడు మనుష్యుల
వల్ల కీర్తిపొందుటకు సునగోగులలోనున్ను వీధులలో
నున్ను వేషధారులు చేసేలాగున నీ ముందట బూర
వూదించవద్దు—వారు తమ పూర్ణఫలము పొంది
యున్నారని నిజమే మీతో చెప్పుతున్నాను.
౩ అయితే నీవు ధర్మము చేసేటప్పుడు నీ ధర్మము రహ
స్యమందు వుండే కొరకు నీ కుడిచెయ్యి చేసేది నీ
౪ యెడమచేతికి తెలియనివ్వ కూడదు. అప్పుడు అం
తరంగమందు చూచే నీ తండ్రి తానే బహిరంగ
మందు నీకు ఫలమిచ్చును.
౫ మరిన్ని నీవు ప్రార్థించేటప్పుడు వేషధారులవలె
వుండవద్దు యెందుకంటే మనుష్యులకు అగుపడే
కొరకు సునగోగులలోనున్ను వీధుల మూలలలోను
న్ను నిలిచి ప్రార్థించుట వారికి యిష్టమై యున్నది—
వారు తమ పూర్ణ ఫలము పొంది యున్నారని
౬ నిజమే మీతో చెప్పుతున్నాను. అయితే నీవు
ప్రార్థించేటప్పుడు నీ గదిలోకివెళ్లి నీ తలుపు వేసి
అంతరంగమందు వున్న నీ తండ్రిని గూర్చి ప్రార్థిం
చుము అప్పుడు అంతరంగమందు చూచే నీ తండ్రి
౭ బహిరంగముగా నీకు ఫలమిచ్చును. అయితే మీ
రు ప్రార్థన చేసేటప్పుడు అన్యజనులవలె వ్యర్థ
మైన మాటలు వచించవద్దు యెందుకంటే వారు
విస్తరించి పలుకుటవల్ల తమ మనవి వినబడునని తలు
౮ స్తున్నారు గనుక మీరు వారివలె వుండకండి యెం
౯ దుకంటే మీరు ఆయనను అడుగక మునుపు మీకు
కావలసినవి యేవో అవి మీ తండ్రికి తెలుసును.
కాబట్టి మీరు ప్రార్థన చేయ వలసినది యేలాగం
టే—ఆకాశమందు వున్న మా తండ్రీ నీ నామము ౧౦
పరిశుద్ధపరచబడును గాక. నీ రాజ్యము వచ్చును
గాక. ఆకాశమందు యేలాగో ఆలాగే భూమి
యందున్ను నీ చిత్తము నెరవేరును గాక. మా ౧౧
జీవనోపాధియైన ఆహారము నేడు మాకు దయచేయు
ము. మా ఋణస్థులను మేము క్షమించిన ప్రకా ౧౨
రము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధ ౧౩
నలోకి తేక కీడునుంచి మమ్మును తప్పించుము యెం
దుకంటే రాజ్యమున్ను బలమున్ను మహిమయున్ను
నిరంతరమున్ను నీవై యున్నవి. ఆమేన్.
ఎందుకంటే మనుష్యుల తప్పితములు మీరు ౧౪
క్షమించినట్టయితే ఆకాశములో వున్న మీ తండ్రి
మీ తప్పితములున్ను క్షమించును. అయితే మీరు ౧౫
మనుష్యుల తప్పితములు క్షమించకపోతే మీ తండ్రి
మీ తప్పితములున్ను క్షమించడు.
మరిన్ని మీరు వుపవాసము చేసేటప్పుడు వేష ౧౬
ధారులవలె దుఃఖముఖులై యుండకండి యెందు
కంటే వారు వుపవాసము చేస్తున్నారని మనుష్యు
లకు అగుపడే కొరకు తమ ముఖములను వికారము
చేసుకొందురు—వారు తమ పూర్ణ ఫలము పొంది
యున్నారని నిజమే మీతో చెప్పుతున్నాను.
అయితే నీవు వుపవాసము చేసుట అంతరంగమందు ౧౭
వున్న నీ తండ్రికే గాని మనుష్యులకు అగుపడక ౧౮
వుండే కొరకు నీవు వుపవాసము చేసేటప్పుడు నీ
తల అంటుకొని నీ ముఖము కడుగుకొనుము అప్పు
డు అంతరంగమందు చూచే నీ తండ్రి బహిరంగ
ముగా నీకు ఫలమిచ్చును.
భూమి మీద మీ కొరకు ధనము కూర్చుకొన ౧౯
వద్దు. ఇక్కడ చిమ్మెటయున్ను తుప్పున్ను దాని
చెరుపును యిక్కడ దొంగలు కన్నము వేసి దొంగ
తనము చేతురు. అయితే ఆకాశమందు మీ కొరకు ౨౦
ధనము కూర్చుకొనండి అక్కడ చిమ్మెటయైనా తు
ప్పైనా దాని చెరపదు అక్కడ దొంగలు కన్నము
వేసి దొంగతనము చేయరు. యెందుకంటే మీ ౨౧
ధనము యెక్కడ వున్నదో అక్కడ మీ హృదయ
మున్ను వుండును. కన్ను శరీరమునకు దీపమై యు ౨౨
న్నది గనుక నీ కన్ను స్వస్థమైనదైతే నీ శరీర
మంతా వెలుగై యుండును. నీ కన్ను చెడ్డదైతే నీ ౨౩
శరీరమంతా చీకటియై యుండును గనుక నీలో
వున్న వెలుగు చీకటిగా వుంటే ఆ చీకటి యెంతో
గొప్పది.
ఎవడైనా యిద్దరు యజమానులను సేవించ లేడు ౨౪
యెందుకంటే వొకని ద్వేషించి మరియొకని ప్రేమిం

చును లేక వొకని అనుసరించి మరియొకని తిరస్క-
రించును—మీరు దేవునినిన్ని సిరినిన్ని సేవించలేరు.
౨౫ కాబట్టి మీరు యేమి తిందుమో యేమి తాగు
దుమో అని మీ ప్రాణమును గురించియైనా యేమి
ధరించుకొందుమో అని శరీరమును గురించియైనా
౨౬ చింతించకండి. ఆహారముకంటే ప్రాణమున్ను
వస్త్రముకంటే శరీరమున్ను గొప్పవికావా. ఆకాశ
పక్షులను చూడండి. అవి విత్తవు అవి కోయవు
అవి కొట్లలో యేమిన్ని కూర్చుకొనవు. అయిన
ప్పటికిన్ని ఆకాశమందున్న మీ తండ్రి వాటిని పో
షిస్తున్నాడు మీరు వాటికంటే బహు శ్రేష్ఠులు
౨౭ కారా. మీలో యెవడు చింతించి తన ఆయుస్సు
౨౮ వొక మూరెడు యెక్కువ చేసుకొన గలడు. మ
రిన్ని వస్త్రమును గురించి మీరు చింతించుట యెం
దుకు. అడవి పువ్వులు యేలాగు యెదుగుతున్నవో
౨౯ వాటిని ఆలోచించుకొనండి. అవి కష్టపడవు అవి
వొడకవు అయినప్పటికిన్ని సొలొమోను కూడా
తనకు కలిగిన సమస్త తేజస్సుతో వీటిలో వొకదాని
వలెనైనా అలంకరించబడ లేదని మీతో చెప్తు
౩౦ న్నాను. నేడు వుండి రేపు పొయిలో వేయబడే
అడవి గడ్డికి దేవుడు యీలాగు వస్త్రము వేసినట్ట
యితే ఓ అల్పవిశ్వాసులారా మరీ యెక్కువగా
౩౧ మీకు వేయునుగదా. కాబట్టి యేమి తిందుమో
యేమి తాగుదుమో యేమి ధరించుకొందుమో అని
౩౨ చింతించకండి యెందుకంటే వీటినన్నిటిని అన్య
జనులు వెతుకుతున్నారు అయితే యివి యన్నిన్ని
౩౩ మీకు కావలెనని ఆకాశమందున్న మీ తండ్రికి
తెలుసును. అయితే మీరు ముఖ్యముగా * దేవుని
రాజ్యమునున్ను ఆయన నీతినిన్ని వెతకండి అప్పుడు
౩౪ యివిగాక అవి యన్నిన్ని మీకు యివ్వబడును.
కాబట్టి రేపటికి చింతించకండి రేపు తన వాటిని
గురించి చింతించును. వొక్కొక్క దినమునకు
దాని కీడు చాలును.

## ౭ పర్వము.

మిమ్మును గూర్చి తీర్పు చేయబడక వుండే
౨ కొరకు మీరు తీర్పు చేయకండి. యెందుకంటే
మీరు చేసే తీర్పు చొప్పున మిమ్మును గూర్చి
చేయబడును. మరిన్ని మీరు కొలిచే కొలత చొ
౩ ప్పున మీకు కొలవబడును. అయితే నీ కంటిలో
వున్న దూలము నిర్లక్ష్యపెట్టి నీ సహోదరుని
కంటిలో వున్న నలుసు వైపు చూచుట యెందుకు.
లేక యిదుగో నీ కంటిలో దూలము వుండగా—నీ క
కంటిలోవున్న నలుసు తీసి వేయుటకు సెలవిమ్మని
నీవు నీ సహోదరునితో చెప్పుట యేల. ఓ వేష ౫
ధారీ మొదట నీ కంటిలోనుంచి దూలము తీసివే
యుము అప్పుడు నీ సహోదరుని కంటిలో నలు
సు తీసివేయుటకు బాగా చూడవచ్చును. కుక్క ౬
లకు పవిత్రమైనది యివ్వకండి. మీ ముత్యములను
పందుల యెదుట వేయకండి. ఆలాగైతే అవి వొక
వేళ వాటిని తమ కాళ్లతో త్రొక్కి తిరిగి మిమ్మును
చీల్చివేసును.

అడుగండి మీకు యివ్వబడును వెతకండి ౭
మీకు దొరుకును. కొట్టండి మీకు తీయబడును ౮
యెందుకంటే అడిగే ప్రతి వాడున్ను పొందును—
వెతికే వానికి దొరుకును—కొట్టే వానికి తీయ
బడును. మీలో యే మనుష్యుడైనా తన కుమా ౯
రుడు తన్ను రొట్టె అడిగితే అతనికి రాయి యిచ్చు
నా. లేక చేప అడిగితే అతనికి పాము యిచ్చు ౧౦
నా. కాబట్టి చెడ్డవారైన మీరు మీ పిల్లలకు ౧౧
మంచి యీవులు యిచ్చుటకు సమ్మతించినట్టయితే
ఆకాశమందు వున్న మీ తండ్రి తన్ను అడిగే
వారికి అంతకంటే యెంతో యెక్కువగా మంచి
వాటిని యిచ్చును.

కాబట్టి మనుష్యులు మీకు యేటిని చేయ వలె ౧౨
నని కోరుదురో వాటినన్నిటినిన్ని మీరు వారికి
ఆలాగున చేయండి యెందుకంటే యిది ఆజ్ఞా
ప్రమాణమున్ను ప్రవక్తలున్నై యున్నది.

ఇరుకు ద్వారమున ప్రవేశించండి యెందు ౧౩
కంటే నాశమునకు పోయే ద్వారము వెడల్పున్ను
ఆ దారి విశాలమున్నై యున్నది. అందులో ప్రవే
శించే వారు అనేకులై యున్నారు. అయితే జీవ ౧౪
మునకు పోయే ద్వారము యిరుకున్ను ఆ దారి
సంకటమున్నై యున్నది—దాని కనుగొనే వారు
కొందరే.

అబద్ధ ప్రవక్తలను గురించి జాగ్రతపడండి. వారు ౧౫
గొర్రెల వస్త్రములు వేసుకొని మీ యొద్దికి వస్తు
న్నారు అయితే లోపల క్రూరమైన తోడేళ్లయి
యున్నారు. వారి ఫలములవల్ల వారిని తెలుసు ౧౬
కొందురు. ముండ్ల పొదలలో ద్రాక్ష పండ్లనైనా
పల్లేరు చెట్టున అంజూరపు పండ్లనైనా యేరు
దురా. ఈలాగున ప్రతి మంచి చెట్టున్ను మంచి ౧౭

* లేక, మొదట.

పండ్లు యిచ్చును అయితే కాని చెట్టు కాని పండ్లు
౧౮ యిచ్చును. మంచి చెట్టు కాని పండ్లు యివ్వనే
రదు కాని చెట్టు మంచి పండ్లు యివ్వనేరదు.
౧౯ మంచి పండ్లు యివ్వని ప్రతి చెట్టున్ను నరకబడి
౨౦ అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫల
ములవల్ల వారిని తెలుసుకొనగలరు.
౨౧ ప్రభువా—ప్రభువా అని నాతో చెప్పే ప్రతి
వాడున్ను కాదు అయితే ఆకాశమందున్న నా
తండ్రి యిష్టప్రకారము చేసేవాడు ఆకాశ రాజ్య
౨౨ ములో ప్రవేశించును. ఆ దినమందు అనేకులు—
ప్రభువా—ప్రభువా మేము నీ నామమున ప్రవ
చించ లేదా నీ నామమున దయ్యములను వెళ్లగొట్ట
లేదా నీ నామమున అనేక అద్భుత కార్యములను
౨౩ చేయలేదా అని నాతో చెప్పుదురు. అప్పుడు
నేను మిమ్మును యెన్నడున్ను యెరగనైతిని అక్ర
మము చేసే వారలారా నా యెదుటనుంచి పొం
డని వారితో చెప్పుదును.
౨౪ కాబట్టి యెవడు యీ నా మాటలు విని వాటి
చొప్పున చేసునో బండ మీద తన యిల్లు కట్టిన
౨౫ బుద్ధిగల మనుష్యునితో వాని పోల్తును. వాన కురి
సెను—వరదలు వచ్చెను—గాలి విసిరి ఆ యింటి
మీద కొట్టెను అప్పుడు అది బండమీద పునాది
౨౬ వేయ బడుటవల్ల పడలేదు. మరిన్ని యెవడు యీ
నా మాటలు విని వాటి చొప్పున చేయడో వాడు
యిసుక మీద తన యిల్లు కట్టిన బుద్ధిలేని మను
౨౭ ష్యునితో పోల్చబడును. వాన కురిసెను—వరదలు
వచ్చెను—గాలి విసిరి ఆ యింటి మీద కొట్టెను
అప్పుడు అది కూలబడెను. దాని పాటు గొప్ప
దని పలికెను.
౨౮ యేసు యీ మాటలు ముగించినప్పుడు ప్రజలు
౨౯ ఆయన వుపదేశమునకు ఆశ్చర్యపడిరి యెందుకం
టే ఆయన శాస్త్రుల వలె కాకుండా అధికారము
గల వాని వలె వారికి వుపదేశిస్తూ వుండెను.

౮ పర్వము.

ఆయన ఆ కొండనుంచి దిగినప్పుడు అనేక
౨ ప్రజలు ఆయనను వెంబడించిరి. అప్పుడు యిదుగో
వొక కుష్ఠరోగి వచ్చి ఆయనకు నమస్కరించి—
ప్రభువా నీకు మనస్సు కలిగితే నన్ను శుద్ధపరచ
౩ గలవనెను. అప్పుడు యేసు చెయ్యి చాపి వాని
ముట్టి నాకు మనస్సు కలదు నీవు శుద్ధిగా వుండు
మని పలికెను—వెంటనే అతని కుష్ఠరోగము శుద్ధ
పరచబడెను. అప్పుడు యేసు నీవు యెవనితోను
౪ న్ను చెప్పక జాగ్రత పడుము అయితే వెళ్లి నిన్ను
నీవే యాజకునికి చూపించి మోశే వారికి సాక్ష్య
ముగా నియమించిన కానుక సమర్పించుమని
వానితో చెప్పెను.
యేసు కపెర్నహూములో ప్రవేశించినప్పుడు ౫
వొక శతాధిపతి ఆయన యొద్దికి వచ్చి ప్రభువా
నా దాసుడు పక్షవాయువు కలిగి మిక్కిలి బాధ ౬
పడుతూ యింట్లో పండుకొని యున్నాడని చెప్పి
ఆయనను వేడుకొనెను. అందుకు యేసు నేను వచ్చి ౭
వాని స్వస్థపరుతునని అతనితో పలికెను. అప్పుడు ౮
ఆ శతాధిపతి—ప్రభువా నీవు నాయింట్లోకివచ్చు
టకు నేను యోగ్యుడను కాను అయితే నీ నోటి
మాట మాత్రమే రానిమ్ము అప్పుడు నా దాసుడు
స్వస్థత పొందును యెందుకంటే నేను కూడా ౯
అధికారమునకు లోబడిన మనుష్యుడనై యున్నా
ను నా చేతి కింద రాణువవారు వున్నారు నేను
వొకని పొమ్మంటే పోవును—మరి యొకని రమ్మంటే
వచ్చును నా దాసుని దీని చేయుమంటే చేసును
అని ప్రత్యుత్తరమిచ్చెను. యేసు విని ఆశ్చర్య ౧౦
పడి—ఇశ్రాయేలందైనా నేను యీపాటి విశ్వా
సము చూడలేదని నిజమే మీతో చెప్పుతున్నాను.
మరిన్ని అనేకులు తూర్పునుంచిన్ని పడమటనుం ౧౧
చిన్ని వచ్చి ఆకాశరాజ్యమందు అబ్రాహాము ఈ
సాకు యాకోబు అనే వారితో కూడా కూర్చుందురని
నేను మీతో చెప్పుతున్నాను. అయితే రాజ్యపు ౧౨
పిల్లలు వెలపటి చీకటిలోకి తోయబడుదురు.
అక్కడ యేడ్పున్ను పండ్లు కొరుకుట యున్ను
కలుగునని వెంబడించే వారితో పలికెను. అప్పుడు
యేసు—నీవు వెళ్లుము నీవు విశ్వసించిన ప్రకా ౧౩
మున నీకు అవును గాకని శతాధిపతితో చెప్పెను.
ఆ గడియలోనే అతని దాసుడు బాగుపడెను.
తర్వాత యేసు పేతురు యింట్లో ప్రవేశించి ౧౪
జ్వరమువల్ల పండుకొని యున్న అతని అత్తను
చూచి ఆమె చెయ్యి ముట్టగానే జ్వరము ఆమెను ౧౫
విడిచెను. అప్పుడు ఆమె లేచి వారికి సేవచేసెను.
సాయంకాలమైనప్పుడు దయ్యములు పట్టిన ౧౬
అనేకులను ఆయనయొద్దికి తెచ్చిరి. ఆయన మన ౧౭
బలహీనతలను తీసుకొని మన రోగములను వహిం
చెనని ప్రవక్తయైన యెషయా మూలముగా చెప్ప
బడినది నెరవేరే కొరకు ఆయన మాటవల్ల ఆత్మలను
వెళ్లగొట్టి రోగులనందరినిన్ని స్వస్థపరిచెను.
తరువాత యేసు తన చుట్టూ వున్న బహు సమూ ౧౮
హములను చూచి అవతలకు వెళ్లుటకు ఆజ్ఞాపిం
చెను. అప్పుడు వొక శాస్త్రి వచ్చి—బోధకుడా ౧౯

నీవు యెక్కడికి వెళ్లుతున్నప్పటికిన్ని నిన్ను వెంబ
౨౦ డింతునని ఆయనతో పలికెను. అందుకు యేసు—
నక్కలకు బొరియలున్ను ఆకాశ పక్షులకు గూ
ళ్లున్ను కలవు అయితే మనుష్య కుమారునికి తల
వాల్చుటకు స్థలము లేదని వానితో చెప్పెను.
౨౧ అప్పుడు ఆయన శిష్యులలో మరియొకడు ప్రభువా
నేను ముందుగా వెళ్లి నా తండ్రిని పూడ్చి పెట్టు
౨౨ టకు నాకు సెలవిమ్మని ఆయనతో చెప్పినప్పుడు
యేసు—నన్ను వెంబడించుము మృతులను తమ
మృతులను పూడ్చిపెట్టనిమ్మని వానితో పలికెను.
౨౩ ఆయన దోనె యెక్కినప్పుడు ఆయన శిష్యులు
౨౪ ఆయనను వెంబడించిరి. అప్పుడు యిదుగో ఆ
దోనె తరంగములచేత కప్పబడేటట్టు సముద్రము
మీద తుఫాను కలిగెను అయితే ఆయన నిద్రిస్తూ
౨౫ వుండెను. అప్పుడు శిష్యులు ఆయన యొద్దికివచ్చి
ఆయనను లేపి ప్రభువా నశించిపోతున్నాము
౨౬ మమ్మును రక్షించుమని చెప్పినప్పుడు ఆయన—ఓ
అల్పవిశ్వాసులారా యెందుకు భయపడుతున్నా
రని వారితో పలికి లేచి గాలినిన్ని సముద్రము
నున్ను గదించెను అప్పుడు మిక్కిలీ నిమ్మళముగా
౨౭ వుండెను. ఆ మనుష్యులు ఆశ్చర్యపడి ఈయన
యేలాటివాడో యీయనకు గాలిన్ని సముద్రము
న్ను లోబడి యున్నవని పలికిరి.
౨౮ ఆయన అవతల వున్న గెర్గెసేనీయుల* దేశ
మునకు చేరినప్పుడు దయ్యములు పట్టిన యిద్దరు
సమాధులలోనుంచి బైలువెళ్లి ఆయనకు యెదురుగా
వచ్చిరి. వారు మిక్కిలీ వుగ్రులైనందున యెవ
౨౯ డున్ను ఆ త్రోవను వెళ్లలేక వుండెను. అప్పుడు
యిదుగో వారు—దేవుని కుమారుడవైన యేసూ
నీతో మాకేమి కాలము రాక మునుపు మమ్మును
బాధపరుచుటకు యిక్కడికి వచ్చితివా అని కేకలు
౩౦ వేసిరి. అయితే వారికి దూరముగా అనేకమైన పం
౩౧ దుల మంద మేస్తూ వుండెను. అప్పుడు ఆ దయ్య
ములు—నీవు మమ్మును వెళ్లగొట్టితే పందుల మందలోకి
వెళ్లుటకు మాకు సెలవిమ్మని ఆయనను వేడుకొనెను.
౩౨ ఆయన వాటిని పొమ్మంటే అవి బైలువెళ్లి ఆ పందుల
మందలోకి వెళ్లి పోయెను అప్పుడు యిదుగో ఆ
పందుల మందంతా ప్రపాతమునుంచి వడిగా సము
౩౩ ద్రములోకి పరుగెత్తి నీళ్లలో నశించెను. మేపే
వారు పారిపోయి పట్టణములో ప్రవేశించి దయ్య
ములు పట్టిన వారిని గురించినవి మొదలుకొని సమస్త
౩౪ మున్ను తెలిపిరి. అప్పుడు యిదుగో ఆ పట్టణపు
వారందరున్ను యేసును యెదురుకొనవచ్చి ఆయనను
చూచి తమ ప్రాంతములు విడిచి వెళ్లవలెనని ఆయ
నను బతిమాలుకొనిరి.

## ౯ పర్వము.

అప్పుడు ఆయన దోనె యెక్కి అవతలకు వెళ్లి ౧
తన పట్టణమందు ప్రవేశించెను. అప్పుడు యిదుగో ౨
పక్షవాయువు కలిగి మంచము మీద పండుకొని
యున్న వొకని ఆయన యొద్దికి తీసుకొని వచ్చిరి.
యేసు వారి విశ్వాసమును చూచి—కుమారుడా
ధైర్యము తెచ్చుకొమ్ము నీ పాపములు క్షమించబడె
నని పక్షవాయువు గలవానితో చెప్పెను. అప్పుడు ౩
యిదుగో శాస్త్రులలో కొందరు వీడు దేవదూషణ
చేస్తున్నాడని తమలో తామే అనుకొనిరి. యేసు ౪
వారి తలంపులు చూచి—మీరు యెందుకు మీ
హృదయములలో చెడ్డ వాటిని తలుస్తున్నారు.
నీ పాపములు క్షమించబడినవని చెప్పుట సులభమా ౫
లేక నీవు లేచి నడువుమని చెప్పుట సులభమా ౬
అయితే పాపములను క్షమించుటకు భూమి మీద
మనుష్య కుమారునికి అధికారము కలదని మీరు
తెలుసుకొనే కొరకు అని పలికి—నీవు లేచి నీ
మంచము యెత్తుకొని నీ యింటికి వెళ్లుమని పక్ష
వాయువు గల వానితో చెప్పెను. అప్పుడు అతడు ౭
లేచి తన యింటికి వెళ్లెను. అయితే ప్రజలు దాని ౮
చూచి ఆశ్చర్యపడి మనుష్యులకు యీలాటి అధి
కారము యిచ్చిన దేవుని మహిమ పరిచిరి.

యేసు అక్కడనుంచి వెళ్లుతూ సుంకపు మెట్టు ౯
యొద్ద కూర్చున్న మత్తై అనే పేరు గల వొక మను
ష్యుని చూచి—నన్ను వెంబడించుమని అతనితో
చెప్పినప్పుడు అతడు లేచి ఆయనను వెంబడిం
చెను. ఆయన యింట్లో భోజన పజ్త్తియందు కూ ౧౦
చుండి యున్నప్పుడు జరిగినదేమంటే—యిదుగో
అనేకులైన సుంకరులున్ను పాపులున్ను వచ్చి యేసు
తోనున్ను ఆయన శిష్యులతోనున్ను పజ్త్తియందు
కూచుండిరి. పరిసైయులు దాని చూచి—మీ ౧౧
బోధకుడు సుంకరులతోనున్ను పాపులతోనున్ను
యెందుకు భోజనము చేస్తున్నాడని ఆయన శిష్యు
లతో పలికిరి. యేసు దాని విని—రోగులకే గాని ౧౨
ఆరోగ్యముగల వారికి వైద్యుడు అక్కర లేదు.
అయితే—నాకు కనికరము యిష్టమే గాని బల్యర్పణ ౧౩
కాదనే దాని భావము యేమిటని మీరు వెళ్లి నేర్చు
కొనండి యెందుకంటే మనస్సు తిప్పుకొనుటకు

* లేక, గదరేనీయుల.

పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను
కాదని పలికెను.
౧౪ అప్పుడు యోహాను శిష్యులు ఆయన యొద్దికి
వచ్చి మేమున్ను ఫరిసైయులున్ను తరుచుగా వుప
వాసము చేస్తున్నాము అయితే నీ శిష్యులు వుప
వాసము చేయరు దీనికి హేతువు యేమని అడిగిరి.
౧౫ అందుకు యేసు—పెండ్లి కుమారుని వారు పెండ్లి
కుమారుడు తమతో కూడా వుండే కాలములో
దుఃఖపడ గలరా అయితే పెండ్లి కుమారుడు వారి
యొద్దనుంచి కొంచుపోబడిన దినములు వచ్చును
౧౬ అప్పుడు వారు వుపవాసము చేతురు. ఎవడున్ను
పాత వస్త్రమునకు కొత్త గుడ్డ మాసిక వేయడు
యెందుకంటే వేయబడిన మాసిక ఆ వస్త్రమును
౧౭ వెళ్లి పరచును—చిరుగు మరీ చెడును. మరిన్ని
యెవడున్ను పాత సిద్దెలలో కొత్త మద్యము పోయడు
పోసినట్టయితే ఆ సిద్దెలు పగిలి మద్యము కారును
సిద్దెలు చెడును అయితే కొత్త మద్యము కొత్త సిద్దె
లలో పోయవలెను అప్పుడు ఆ రెండున్ను భద్ర
ముగా వుండునని పలికెను.
౧౮ ఆయన వీటిని వారితో పలుకుతూ వున్నప్పుడు
యిదిగో వొక అధికారి వచ్చి ఆయనకు నమస్క
రించి—నా కొమార్తె యిందాక చనిపోయెను
అయితే నీవు వచ్చి నీ చెయ్యి ఆమె మీద వుంచితే
౧౯ ఆమె బ్రతుకునని వేడుకొనెను. యేసు లేచి తన
౨౦ శిష్యులతో కూడా అతని వెంబడించెను. అప్పుడు
యిదుగో పన్నెండు సంవత్సరములనుంచి రక్త కుసు
మ రోగము గల వొక స్త్రీ ఆయన వెనుకకు వచ్చి
౨౧ ఆయన వస్త్రపు చెంగు ముట్టెను. యెందుకంటే—
నేను ఆయన వస్త్రము మాత్రమే ముట్టినట్టయితే
౨౨ నాకు స్వస్థత కలుగునని అనుకొనెను. అయితే
యేసు తిరిగి ఆమెను చూచి—ఓ కొమార్తే ధైర్యము
తెచ్చుకొమ్ము నీ విశ్వాసము నిన్ను స్వస్థ పరిచెనని
పలికెను. ఆ గడియనుంచి ఆ స్త్రీ స్వస్థతపొందెను.
౨౩ అప్పుడు యేసు అధికారి యింటికి వచ్చి వీణవా
యించేవారినిన్ని జనులు అంగలార్చుటనున్ను చూ
౨౪ చి—అవతలికి పొండి యీ చిన్నది నిద్రపోతున్నదే
గాని చనిపోలేదని వారితో చెప్పినప్పుడు వారు
౨౫ ఆయనను అపహసించిరి. అయితే ఆ జనులు వెల
పట వుంచబడినప్పుడు ఆయన లోపటికి వెళ్లి ఆమె
౨౬ చెయ్యి పట్టగానే ఆచిన్నది లేచెను. ఈ సమా
చారము ఆ దేశమందంతటా వ్యాపించెను.

యేసు అక్కడనుంచి వెళ్లుతూ వుండగా యిద్దరు ౨౭
గుడ్డివారు ఆయనను వెంబడించి దావీదు కుమా
రుడా మమ్మును కరుణించుమని కంఠమెత్తి పలికిరి.
ఆయన యింట్లో ప్రవేశించిన తర్వాత ఆ గుడ్డి ౨౮
వారు ఆయన యొద్దికి వచ్చిరి. అప్పుడు యేసు—
దీని నేను చేయగలనని మీరు నమ్ముతున్నారా అని
వారిని అడిగెను. అందుకు వారు అవును ప్రభువా ౨౯
అని ఆయనతో చెప్పిరి. అప్పుడు ఆయన వారి
కన్నులు ముట్టి మీ నమ్మికె చొప్పున మీకు కలుగును
గాక అని పలికెను. అంతట వారి కన్నులు తెరవ ౩౦
బడెను అప్పుడు యేసు—ఇది యెవనికిన్ని తెలియ
బడకుండా చూడండని వారికి గట్టిగా ఆజ్ఞాపిం
చెను. అయితే వారు బయిలువెళ్లి ఆ దేశమం ౩౧
దంతటా ఆయన కీర్తి ప్రచురము చేసిరి.
వారు బయిలువెళ్లుతూ వుండగా యిదుగో ౩౨
దయ్యము పట్టిన వొక మూగవాని ఆయన యొ
ద్దికి తీసుకొని వచ్చిరి. దయ్యము వెళ్లగొట్టబడిన ౩౩
తర్వాత ఆ మూగవాడు మాట్లాడెను. అప్పుడు
ప్రజలు ఆశ్చర్యపడి—ఇశ్రాయేలులో యీలాగు ౩౪
యెన్నడున్ను కనుబడ లేదని పలికిరి. అయితే
ఫరిసైయులు—వీడు దయ్యముల అధిపతివల్ల దయ్య
ములను వెళ్లగొట్టుతున్నాడని పలికిరి.
తర్వాత యేసు వారిసునగోగులలో వుపదేశిస్తూ ౩౫
రాజ్యపు సువార్త ప్రకటిస్తూ జనులలో ప్రతి రో
గమునున్ను ప్రతి వ్యాధినిన్ని స్వస్థపరుస్తూ సమస్త
పట్టణములయందున్ను గ్రామములయందున్ను సంచ
రించెను. అయితే ఆయన సమూహములను చూచి ౩౬
వారు విసికి కాపరిలేని గొర్రెల వలె చెదిరియున్నం
దున వారి మీద కనికరపడెను. అప్పుడు ఆయన— ౩౭
కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా వున్నారు
గనుక కోత యజమానుని తన కోతకు పనివారిని ౩౮
పంపుటకు వేడుకొనండని తన శిష్యులతో చెప్పెను.

## ౧౦ పర్వము.

ఆయన తన పన్నెండుమంది శిష్యులను పిలిచి ౧
అపవిత్రమైన ఆత్మలను వెళ్లగొట్టే కొరకున్ను ప్రతి
రోగమునున్ను ప్రతి వ్యాధినిన్ని స్వస్థపరిచే కొర
కున్ను వాటి మీద వారికి అధికారము యిచ్చెను.
ఆ పన్నెండు మంది అపొస్తలుల పేళ్లు యేవంటే— ౨
మొదటివాడై పేతురు అనబడిన సీమోనున్ను అతని
సహోదరుడైన అంద్రెయయున్ను జెబెదై కుమారు
డైన యాకోబున్ను అతని సహోదరుడైన యో ౩
హానున్ను ఫిలిప్పున్ను బర్థొలొమైయున్ను థో
మాయున్ను సుంకరియైన మత్తైయున్ను అల్ఫె

కుమారుడైన యాకోబున్ను థద్దై అనే మారు
౪ పేరుగల లెబ్బైయున్ను కానానీయుడైన సీమో
నున్ను ఆయనను అప్పగించిన ఇష్కరియోతనే
౫ యూదాయున్ను అనేవే. యేసు ఆ పన్నెండుమం
దిని పంపి వారికి ఆజ్ఞాపించినదేమంటే—మీరు అన్య
జనుల దారిలోకి వెళ్లకండి సమరైయుల యే పట్టణ
౬ మందైనా ప్రవేశించకండి అయితే ఇశ్రాయేలు
యింటియొక్క నశించిన గొర్రెలయొద్దికి వెళ్లండి.
౭ మీరు వెళ్లుతూ—ఆకాశరాజ్యము సమీపించెనని
౮ ప్రకటించండి. బలహీనులను స్వస్థపరచండి. కుష్ఠ
రోగులను శుచుల చేయండి. చనిపోయిన వారిని
లేపండి. దయ్యములను వెళ్లగొట్టండి. వుచితముగా
౯ పొందితిరి వుచితముగా యివ్వండి. మీ సంచు
లలో బంగారమునైనా వెండినైనా రాగినైనా ప్ర
౧౦ యాణము కొరకు అసిమినైనా—రెండు అంగీలనైనా
చెప్పులనైనా కర్రనైనా సిద్ధపరుచుకొనకండి యెం
దుకంటే పనివాడు తన ఆహారమునకు పాత్రుడై
౧౧ యున్నాడు. మరిన్ని యే పట్టణములోనైనా గ్రామ
ములోనైనా ప్రవేశించేటప్పుడు అందులో యె
వడు యోగ్యుడో ఆ విచారణ చేసి మీరు బయిలు
౧౨ వెళ్లే వరకు అక్కడనే వుండండి. ఇంటిలో ప్రవే
౧౩ శించి దాని దీవించండి. ఆ యిల్లు యోగ్యమైన
దైతే మీ క్షేమము దాని మీదికి రానివ్వండి—
అయితే అయోగ్యమైనదైతే మీ క్షేమము మీకు
౧౪ తిరిగి రానివ్వండి. ఎవడైనా మిమ్మును చేర్చుకొనక
మీ మాటలు వినక వుంటే మీరు ఆ యిల్లయినా
ఆ పట్టణమైనా విడిచేటప్పుడు మీ కాలి ధూళి
౧౫ దులిపివేయండి. న్యాయపు తీర్పు దినమందు ఆ
పట్టణముకంటే సొదొమ గొమొర్రా అనే వాటి
గతి యోర్వ తగినదై యుండునని నిజమే మీతో
చెప్పుతున్నాను.

౧౬ ఇదుగో నేను తోడేళ్ల నడుమకు గొర్రెలవలె
మిమ్మును పంపుతున్నాను గనుక పాముల వలె వివే
కులున్ను పావురముల వలె సాధువులున్ను యుం
౧౭ డండి. అయితే మనుష్యులను గురించి జాగ్రతప
డండి యెందుకంటే వారు మిమ్మును సభలకు అప్ప
గించి తమ సునగోగులలో మిమ్మును వారులతో
౧౮ కొట్టింతురు. అదిన్నిగాక వీరికిన్ని అన్యజనుల
కున్ను సాక్ష్యమునకై నా నిమిత్తము అధిపతుల
౧౯ యొద్దికిన్ని రాజుల యొద్దికిన్ని తేబడుదురు. అయితే
వారు మిమ్మును అప్పగించేటప్పుడు యేలాగు యేమి
పలుకుదుమని చింతించకండి. మీరు యేమి
పలుక వలెనో అది ఆ గడియలోనే మీకు యివ్వ
బడును యెందుకంటే పలికేవారు మీరు కారు ౨౦
అయితే మీ తండ్రియొక్క ఆత్మ మీలో పలుకు
తున్నది. అప్పుడు సహోదరుడు సహోదరు ౨౧
నిన్ని తండ్రి కుమారునిన్ని మరణమునకు అప్పగిం
తురు పిల్లలు తల్లిదండ్రులకు విరోధముగా లేచి
వారిని మరణము పొందింతురు. మీరు నా నా ౨౨
మము నిమిత్తము అందరిచేత ద్వేషించబడుదురు
అయితే అంతమువరకూ సహించే వాడెవడో వాడే
రక్షించబడును. వారు యీ పట్టణములో మిమ్మును ౨౩
తరిమేటప్పుడు మరియొక దానికి పారిపోండి మను
ష్యకుమారుడు రాక మునుపు మీరు ఇశ్రాయేలు
పట్టణములయందు సంచరించి యుండరని నిజమే
మీతో చెప్పుతున్నాను. శిష్యుడు బోధకుని కం ౨౪
టే అధికుడు కాడు. దాసుడు యజమానునికంటే
అధికుడు కాడు. శిష్యుడు తన బోధకుని వలెను ౨౫
న్ను దాసుడు తన యజమానుని వలెనున్న వుంటే
చాలును. వారు యింటి యజమానుని బయల్జెబూ
లని పిలిచితే ఆయన యింటి వారిని మరీ యెక్కు
వగా పిలుతురు గదా. కాబట్టి మీరు వారికి భయ ౨౬
పడకండి యెందుకంటే బయిలుపరచబడని మరుగై
నది యేదిన్ని లేదు. తెలియబడని రహస్యమైనది ౨౭
యేదిన్ని లేదు. నేను మీతో చీకటిలో చెప్పేది
వెలుగులో పలుకండి మీరు చెవిలో వినేది మేడల
మీద ప్రకటించండి.

మరిన్ని ప్రాణమును చంప నేరక శరీరమునే ౨౮
చంపే వారికి భయపడకండి అయితే ప్రాణము
నున్ను శరీరమునున్ను గహెన్నలో నాశనము చేయ
గల వానికి ముఖ్యముగా భయపడండి. రెండు ౨౯
పిచ్చుకలు యేగానికి అమ్మబడును గదా—అయి
నప్పటికిన్ని మీ తండ్రి సెలవు లేక వాటిలో వొక
టిన్ని నేలపడదు. అయితే మీ తల వెంట్రుక ౩౦
లన్నిన్ని లెక్కించబడి యున్నవి గనుక భయపడ ౩౧
కండి మీరు అనేకమైన పిచ్చుకలకంటే శ్రేష్ఠులై
యున్నారు.

కాబట్టి మనుష్యుల యెదుట నన్ను గూర్చి ౩౨
వొప్పుకొనే వాడెవడో వానిగూర్చి నేనున్ను
ఆకాశమందు వున్న నా తండ్రి యెదుట వొప్పు
కొందును. అయితే మనుష్యుల యెదుట నన్ను ౩౩
నిషేధించే వాడెవడో వాని నేనున్ను ఆకాశమం
దున్న నా తండ్రి యెదుట నిషేధింతును.

నేను భూమి మీదికి సమాధానము పంపుటకు ౩౪
వచ్చితినని తలంచకండి. నేను ఖడ్గమే గాని సమా
ధానము పంపుటకు రాలేదు యెందుకంటే మను ౩౫

ష్యునికిన్ని అతని తండ్రికిన్ని—కుమార్తెకున్ను ఆమె
తల్లికిన్ని—కోడలికిన్ని ఆమె అత్తకున్ను విరోధము
౩౬ పుట్టించుటకు వచ్చితిని. ఈలాగు మనుష్యుని
౩౭ యింటివారు అతని శత్రువులై యుందురు. తండ్రి
నైనా తల్లినైనా నా కంటే యెక్కువగా స్నేహించే
వాడు నాకు పాత్రుడు కాడు. కుమారునినైనా
కొమార్తెనైనా నాకంటే యెక్కువగా స్నేహించే
౩౮ వాడు నాకు పాత్రుడు కాడు. తన శిలువ యెత్తు
కొని నన్ను వెంబడించని వాడు నాకు పాత్రుడు
౩౯ కాడు. తన ప్రాణము రక్షించుకొనే వాడు
దాని పోగొట్టుకొనును. అయితే నా కొరకు తన
ప్రాణము పోగొట్టుకొనే వాడు దాని రక్షించు
కొనును.
౪౦ మిమ్మును చేర్చుకొనే వాడు నన్ను చేర్చు
కొంటున్నాడు. నన్ను చేర్చుకొనేవాడు నన్ను
౪౧ పంపినవాని చేర్చుకొంటున్నాడు. ప్రవక్తయొక్క
పేరట ప్రవక్తను చేర్చుకొనే వాడు ప్రవక్తయొ
క్క ఫలము పొందును. నీతిమంతుని పేరట నీతి
మంతుని చేర్చుకొనే వాడు నీతిమంతుని ఫలము
౪౨ పొందును. మరిన్ని యెవడైనా యీ చిన్నవారిలో
వొకనికి శిష్యుని పేరట గిన్నెడు చల్లని నీళ్లు
మాత్రమే తాగనిస్తే అతడు తన ఫలము పోగొట్టు
కొనడని నిజమే మీతో చెప్పుతున్నానని పలికెను.

## ౧౧ పర్వము.

అప్పుడు జరిగినదేమంటే—యేసు తన పన్నెండు
మంది శిష్యులకు అజ్ఞాపించుట చాలించిన తర్వాత
ఆయన వారి పట్టణములలో బోధించుటకున్ను ప్రక
౨ టించుటకున్ను అక్కడనుంచి వెళ్లెను. యోహాను
క్రీస్తుయొక్క కార్యములను చెరసాలలో విని రా
బోయే వాడవు నీవేనా లేక మరియొకని కొరకు
౩ కనిపెట్ట వలెనా అని ఆయనతో పలుకుటకు తన
శిష్యులలో యిద్దరిని ఆయన యొద్దికి పంపెను.
౪ అప్పుడు యేసు—మీరు తిరిగి వెళ్లి మీరు విన్నవా
టినిన్ని చూచినవాటినిన్ని యోహానుకు తెలుపండి
౫ యేమంటే—గుడ్డివారు దృష్టి పొందుతున్నారు—
కుంటివారు నడుస్తున్నారు—కుష్ఠరోగులు శుచి
చేయబడుతున్నారు—చెవిటి వారు వింటున్నారు—
చనిపోయిన వారు లేపబడుతున్నారు—బీదలకు
౬ సువార్త ప్రకటించబడుతున్నది. మరిన్ని నా
విషయమై ఆతంకపడని వాడు భాగ్యవంతుడని
వారికి ప్రత్యుత్తరమిచ్చెను.

వారు వెళ్లిన తరువాత యేసు యోహానును ౭
గురించి జనసమూహములతో చెప్పనారంభించినది
యేమంటే—మీరు యేమి చూచుటకు అరణ్యము
లోకి బైలువెళ్లితిరి—గాలిచేత కదిలించబడిన రెల్లు
నా లేక యేమి చూచుటకు బైలువెళ్లితిరి—సన్నపు ౮
బట్టలు ధరించుకొన్న మనుష్యునా ఇదుగో సన్నపు
బట్టలు ధరించుకొనేవారు రాజుల యిండ్లలో
వున్నారు. అయితే యేమి చూచుటకు బయలు ౯
వెళ్లితిరి—ప్రవక్తనా అవును గాని ప్రవక్తకంటే
గొప్పవాడని మీతో చెప్పుతున్నాను యెందు
కంటే—యిదుగో నేను నా దూతను నీకు ముం ౧౦
దుగా పంపుతున్నాను ఆయన నీ యెదుట నీ
మార్గమును సిద్ధపరుచునని యెవని గురించి వ్రా
యబడెనో ఆయన యీయనే. మరిన్ని స్త్రీలు ౧౧
కన్న వారిలో స్నానికుడనే యోహాను కంటే
గొప్పవాడు పుట్ట లేదని నిజమే మీతో చెప్పు
తున్నాను. అయినప్పటికిన్ని ఆకాశరాజ్యములో
మిక్కిలీ అల్పమైన వాడు అతనికంటే గొప్పవాడై
యున్నాడు. అయితే స్నానికుడనే యోహాను దిన ౧౨
ములు మొదలుకొని యిదివరకు ఆకాశ రాజ్యము
బలాత్కారము పొందుతున్నది బలాత్కారులు దాని
పట్టుకొంటున్నారు. యెందుకంటే యోహాను ౧౩
పర్యంతము అజ్ఞా ప్రమాణమున్ను సకల ప్రవక్త
లున్ను ప్రవచనములు చెప్పుతూ వుండిరి. గ్రహిం ౧౪
చుటకు మీకు మనస్సు కలిగితే రాబోయే ఎలీయా
యితడే. వినుటకు చెవులు గలవాడు విననుగాక. ౧౫
అయితే యీ వంశమును * దేనితో పోల్చవచ్చును. ౧౬
సంత వీధిలో కూర్చుండి—మీకు వూదియున్నాము ౧౭
గాని మీరు ఆడ లేదు మీకు మొరబెట్టి యున్నాము
గాని మీరు యేడవ లేదని తమ చెలికాండ్లతో చెప్పి
పిలుపులాడే చిన్నవారిని పోలియున్నది. యేలా ౧౮
గంటే యోహాను వచ్చి భోజనమైనా పానమైనా
చేసేవాడు కాడు గనుక వీడు దయ్యము పట్టిన
వాడని చెప్పిరి. మనుష్య కుమారుడు భోజనమున్ను ౧౯
పానమున్ను చేస్తూ వచ్చెను గనుక యిదుగో వీడు
తిండిపోతున్ను మద్యపానిన్ని సుంకరులకున్ను పా
పులకున్ను స్నేహితుడున్నైన మనుష్యుడని చెప్పు
తున్నారు. అయినప్పటికీ జ్ఞానము నీతిగలదని తన
పిల్లలచేత తీర్పు పొందెనని పలికెను.

అప్పుడు యే పట్టణములలో ఆయన అద్భుత ౨౦
కార్యములు విస్తారముగా చేయబడెనో అవి మన

* లేక, తరమును.

న్ను తిప్పుకొనక పోవుటవల్ల వాటిని గద్దించుటకు
౨౧ ఆరంభించెను. ఓ కొరాజీనా నీకు శ్రమ! ఓ బేత్సై
దా నీకు శ్రమ! యెందుకంటే మీ మధ్యను చేయ
బడిన గొప్ప కార్యములు తురు సీదోను అనే పట్టణ
ములలో చేయబడి యుంటే అవి పూర్వము గోనె
పట్టె వేసుకొని బూడిదెలో మనస్సు తిప్పుకొని
౨౨ యుండును. అయితే న్యాయపు తీర్పు దినమందు
మీకంటే తురుకున్ను సీదోనుకున్ను వోర్వ తగినదై
౨౩ యుండునని మీతో చెప్పుతున్నాను. ఓ కపెర్న
హూమా ఆకాశము మట్టుకు హెచ్చించబడిన నీ
వున్ను పాతాళము మట్టుకు అణపబడుదువు యెం
దుకంటే నీలో జరిగిన గొప్ప కార్యములు సొదొ
మలో జరిగి యుంటే అది నేటి వరకున్ను నిలిచి
౨౪ యుండును. అయితే న్యాయపు తీర్పు దినమందు
నీకంటే సొదొమ అనే దేశమునకు వోర్వతగినదై
యుండునని మీతో చెప్పుతున్నానని పలికెను.
౨౫ ఆ వేళ యేసు చెప్పినదేమంటే—ఆకాశమునకు
న్ను భూమికిన్ని ప్రభువైన తండ్రీ నీవు జ్ఞానుల
కున్ను ప్రాజ్ఞులకున్ను వీటిని మరుగు చేసి బాలురకు
బయలుపరిచినందుకు నేను నీతో సమ్మతిస్తున్నా
౨౬ ను. అవును ఓ తండ్రీ యెందుకంటే యీలాగు
౨౭ నీ దృష్టికి యిష్టమైయుండెను. సమస్తమున్ను నా
తండ్రిచేత నాకు అప్పగించబడి యున్నది. తండ్రి
గాక యెవడున్ను కుమారుని యెరుగడు కుమారుడు
గాకనున్ను కుమారుడు యెవనికి ఆయనను బయలు
పరుచుటకు యిచ్ఛయించునో వాడు గాకనున్ను
౨౮ తండ్రిని మరి యెవ్వడున్ను యెరుగడు. ప్రయాస
పడి భారము మోసుకొని యున్న సమస్తమైన వార
లారా నా యొద్దికి రండి నేను మీకు విశ్రాంతి
కలుగచేతును. నేను సాత్వికుడనున్ను దీనమనస్సు
౨౯ గలవాడనున్నై యున్నాను గనుక మీ మీద నా
కాడి యెత్తుకొని నావల్ల నేర్చుకొనండి. అప్పు
డు మీ ప్రాణములలో మీకు విశ్రాంతి కలుగును.
౩౦ యెందుకంటే నా కాడి సుళువుగానున్ను నా భా
రము తేలికగానున్ను వున్నవని పలికెను.

## ౧౨ పర్వము.

ఆ కాలమందు యేసు సబ్బాతు దినమందు చేల
ద్వారా వెళ్లుతూ వున్నప్పుడు ఆయన శిష్యులు ఆ
కలిగొని వెన్నులు తుంచి తినుటకు మొదలుపెట్టిరి.
౨ అయితే ఫరిసైయులు చూచి—ఇదుగో సబ్బాతు
యందు చేయకూడనిది నీ శిష్యులు చేస్తున్నారని
ఆయనతో చెప్పిరి. అందుకు ఆయన—దావీదుకున్ను ౩
అతనితో కూడా వున్న వారికిన్ని ఆకలి పుట్టిన
ప్పుడు అతడు చేసినది మీరు చదువ లేదా యేమం ౪
టే అతడు గుడిలో ప్రవేశించి సముఖపు రొట్టెలు
తినెను. వాటిని యాజకులే గాని అతడైనా అత
నితోకూడా వున్నవారైనా తిన కూడదు. మరిన్ని ౫
యాజకులు సబ్బాతు దినముల యందు గుడిలో
సబ్బాతును వుల్లంఘించి నిరపరాధులై యున్నారని
మీరు ఆజ్ఞా ప్రమాణమందు చదువ లేదా. అయితే ౬
గుడికంటే గొప్పవాడు యిక్కడ వున్నాడని* మీ
తో చెప్పుతున్నాను. మరిన్ని—బలిని కాదు కనిక ౭
రమునే కోరుతున్నాననే దాని భావము మీకు తెలి
సినట్టయితే నిరపరాధుల మీద నేరము మోపరు.
యెందుకంటే మనుష్య కుమారుడు సబ్బాతుకున్ను ౮
ప్రభువై యున్నాడని వారితో చెప్పెను.

ఆయన అక్కడనుంచి వెళ్లి వారి సునగోగులో ౯
ప్రవేశించగా యిదుగో యెండిన చెయ్యిగల వొక
మనుష్యుడు వుండెను. అప్పుడు వారు ఆయనమీద ౧౦
నేరము మోపుటకు—సబ్బాతు దినములయందు
స్వస్థపరుచుట న్యాయమా అని ఆయనను అడిగిరి.
అందుకు ఆయన—మీలో యే మనుష్యునికైనా ౧౧
వొక గొర్రె కలిగి అది సబ్బాతుయందు గుంటలో
పడితే దాని పట్టుకొని పైకి తియ్యడా—అయితే
గొర్రెకంటే మనుష్యుడు యెంతో శ్రేష్ఠుడు. కా ౧౨
బట్టి సబ్బాతు దినములయందు మేలు చేసుట న్యా
యమే అని వారితో చెప్పి—నీ చెయ్యి చాపుమని ౧౩
ఆ మనుష్యునితో పలికెను. అతడు దాని చాపెను.
అప్పుడు రెండోదాని వలె అది ఆరోగ్యముగా
కుదుర్చబడెను. అయితే ఫరిసైయులు బైలువెళ్లి ౧౪
ఆయనను యేలాగు సంహరించ వచ్చునని ఆయనకు
విరోధముగా ఆలోచన చేసిరి. అయితే యేసు అది ౧౫
తెలిసి అక్కడనుంచి తర్లిపోయెను. అప్పుడు బహు
జనులు ఆయనను వెంబడించిరి. ఆయన వారినందరి
నిన్ని స్వస్థపరిచి—ఇదుగో నేను యేర్పరుచు కొన్న ౧౬
నా సేవకుడు! నా ప్రాణమునకు యిష్టుడైన నా ౧౭
ప్రియుడు! నేను ఆయన యందు నా ఆత్మను వుం
తును. ఆయన అన్యజనులకు న్యాయవిధి ప్రచురము ౧౮
చేయును. ఆయన జగడమాడడు కేకలు వేయడు ౧౯
వీధులలో యెవడున్ను ఆయన శబ్దము వినడు.
న్యాయమునకు జయము కలుగ చేసే పర్యంతము ౨౦
ఆయన నలిగిన రెల్లు విరువక పొగ రాజే జనప పీచు

* లేక, గొప్పది యిక్కడ వున్నదని.

౨౧ ఆర్పక వుండును. అన్యజనులు ఆయన నామమందు
విశ్వాసముంతురని ప్రవక్తయైన ఎషయా ద్వారా
పలికించబడినది నెరవేరేటట్టు తన్ను ప్రసిద్ధి చేయ
వద్దని వారికి ఆజ్ఞాపించెను.

౨౨ అప్పుడు గుడ్డివాడున్ను మూగవాడున్నైన
దయ్యము పట్టిన వొకడు ఆయన యొద్దికి తేబడెను
ఆయన ఆ గుడ్డి వాడైన మూగను స్వస్థపరిచెను
గనుక అతనికి పలుకుటయున్ను చూచుటయున్ను
౨౩ వచ్చెను. అందుకు ప్రజలందరున్ను ఆశ్చర్యపడి—
ఈయన దావీదు కుమారుడు కాడా అని పలు
౨౪ కుతూ వుండిరి. అయితే ఫరిసైయులు విని—వీడు
దయ్యముల యజమానుడైన బయెల్జెబూబువల్లనే
౨౫ గాక దయ్యములను వెళ్లగొట్టడనిరి. యేసు వారి
తలంపులను యెరిగి వారితో చెప్పినదేమంటే—తనకు
తానే విరోధముగా వేరుపడిన ప్రతి రాజ్యమున్ను
పాడవును తనకు తానే విరోధముగా వేరుపడిన
౨౬ యే పట్టణమైనా యే యిల్లైనా నిలువదు. సైతాను
సైతానును వెళ్లగొట్టినట్టయితే తనకు తానే విరోధ
ముగా వేరుపడును గనుక దాని రాజ్యము యే
౨౭ లాగు నిలుచును. మరిన్ని నేను బయెల్జెబూబు
వల్ల దయ్యములను వెళ్లగొట్టినట్టయితే మీ కుమా
రులు యెవనివల్ల వాటిని వెళ్లగొట్టుతున్నారు.
కాబట్టి వారు మీ న్యాయకర్తలై యుందురు.
౨౮ అయితే నేను దేవుని ఆత్మచేత దయ్యములను వెళ్ల
గొట్టితే నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్ద
౨౯ చేరియున్నది. లేక వొకడు మొదట బలవంతుని
బంధించకుంటే యేలాగు బలవంతుని యింట్లో
ప్రవేశించి అతని సొమ్ము దోచుకొనగలడు—బంధిం
౩౦ చితే అతని యింటిని దోచుకొన వచ్చును. నా
పక్షముగా వుండని వాడు నాకు విరోధియై యు
న్నాడు. నాతో కూర్చని వాడు చెదరగొట్టు
౩౧ తున్నాడు. కాబట్టి నేను మీతో చెప్పేదేమంటే
ప్రతి పాపమున్ను దూషణయున్ను మనుష్యులకు
క్షమించబడును. అయితే పరిశుద్ధాత్మను గురించిన
౩౨ దూషణ మనుష్యులకు క్షమించబడదు. మనుష్య
కుమారునికి విరోధముగా మాట్లాడే వానికి క్షమించ
బడును అయితే పరిశుద్ధాత్మకు విరోధముగా మా
ట్లాడే వానికి యీ యుగమందైనా రాబోయే
౩౩ యుగమందైనా క్షమించబడదు. చెట్టును మంచి
దిగానున్ను దాని ఫలమును మంచిదిగానున్ను
చేయండి లేక చెట్టును చెడ్డదిగానున్ను దాని ఫల
మును చెడ్డదిగానున్ను చేయండి యెందుకంటే
చెట్టు ఫలము వల్ల తెలియబడును. సర్పసంతతి ౩౪
వారలారా మీరు చెడ్డవారై యుండి యేలాగు
మంచి వాటిని పలుక గలరు యెందుకంటే హృద
య పరిపూర్ణతవల్ల నోరు మాట్లాడును. మంచి ౩౫
మనుష్యుడు తన హృదయముయొక్క మంచి పదా
ర్థములోనుంచి మంచి వాటిని వెలపటికి తెచ్చు
ను. చెడ్డ మనుష్యుడు తన చెడ్డ పదార్థములో
నుంచి చెడ్డవాటిని వెలపటికి తెచ్చును. అయితే ౩౬
నేను మీతో చెప్పేదేమంటే—మనుష్యులు పలికే
వ్యర్థమైన ప్రతి మాటను గురించిన్ని న్యాయపు
తీర్పు దినమందు వుత్తరము చెప్పుదురు. యెందు ౩౭
కంటే నీ మాటలవల్ల నీతిమంతుడవని తీర్చబడు
దువు నీ మాటలవల్ల అపరాధివని తీర్చబడుదు
వని పలికెను.

అప్పుడు శాస్త్రులలోనున్న ఫరిసైయులలో ౩౮
నున్న కొందరు—బోధకుడా నీవల్ల వొక గురుతు
చూడకోరుతున్నామని ఆయనతో ప్రత్యుత్తరము
చెప్పిరి. అందుకు ఆయన వ్యభిచారము గల చెడ్డ ౩౯
వంశము* గురుతును అడుగుతున్నది అయితే ప్రవక్త
యైన యోనా గురుతే గాని మరి యే గురుతైనా
దానికి యివ్వబడదు. యేలాగంటే యోనా దివా ౪౦
రాత్రులు మూడు దినములు గొప్ప చేప కడుపులో
వున్న ప్రకారము మనుష్యకుమారుడున్ను భూగ
ర్భములో దివారాత్రులు మూడు దినములు వుం
డును. న్యాయపు తీర్పు దినమందు నినివే మను ౪౧
ష్యులు యీ వంశముతో* లేచి నిలిచి వారిమీద
నేరము మోపుదురు యెందుకంటే వారు యోనా
ప్రకటించుటవల్ల మనస్సు తిప్పుకొనిరి అయితే
యిదుగో యోనాకంటే గొప్పది యిక్కడ వున్న
ది. దక్షిణ దేశపు రాణి న్యాయపు తీర్పు దిన ౪౨
మందు యీ వంశముతో* లేచి నిలిచి వారి మీద
నేరము మోపును. యెందుకంటే ఆమె సొలొ
మోను జ్ఞానము వినుటకు భూమియొక్క అంత్య
భాగములనుంచి వచ్చెను. అయితే యిదుగో సొలొ
మోనుకంటే గొప్పది యిక్కడ వున్నది.

వొక అపవిత్రాత్మ వొక మనుష్యునిలో నుంచి ౪౩
బయిలు వెళ్లినప్పుడు నీరు లేని చోట్ల తిరుగుతూ
నెమ్మది వెతుకుతున్నది. అది దొరకనందున—నేను ౪౪
విడిచి వచ్చిన నా యింటికి తిరిగి వెళ్లుదునని అను
కొని వచ్చి ఆ యిల్లు వట్టిదై వూడ్చబడి శృంగా

* లేక, తరము.

౪౫ రించబడి యుండుట చూచి వెళ్లి తనకంటే చెడ్డ
వైన మరీ యేడు ఆత్మలను చేరదీసును అప్పుడు అవి
ప్రవేశించి అక్కడ కాపురమున్నందున ఆ మను
ష్యుని కడపటి స్థితి మొదటిదానికంటే చెడ్డదై
యుండును. అలాగే యీ చెడ్డ వంశమునకు* కలు
గునని వారితో ప్రత్యుత్తరము పలికెను.
౪౬ ఆయన జనసమూహములతో మాట్లాడుతూ
వుండగా యిదుగో ఆయన తల్లిన్ని సహోదరు
లున్ను వెలపట నిలిచి ఆయనతో మాట్లాడ కోరు
౪౭ తూ వుండిరి. అప్పుడు వొకడు—ఇదుగో నీ తల్లిన్ని
నీ సహోదరులున్ను వెలపట నిలిచి నీతోమాట్లా
డుటకు కోరుతున్నారని ఆయనతో పలికెను.
౪౮ అందుకు ఆయన నా తల్లి యెవతె నా సహోద
రులు యెవరు అని తనతో చెప్పిన వానికి ప్రత్యు
త్తరమిచ్చి తన శిష్యుల తట్టు తన చెయ్యి చాపి—
౪౯ ఇదుగో నా తల్లిన్ని నా సహోదరులున్ను వీరే.
౫౦ యెందుకంటే ఆకాశమందున్న నా తండ్రి చిత్తము
చొప్పున యెవడు చేసునో వాడు నా సహో
దరుడున్ను నా సహోదరిన్ని తల్లిన్ని యున్నా
డని పలికెను.

## ౧౩ పర్వము.

ఆ కాలమందు యేసు యింట్లోనుంచి బైలువెళ్లి
౨ సముద్రముయొద్ద కూర్చుండెను. బహు సమూహ
ములు ఆయన యొద్దికి కూడి వచ్చినందున ఆయన
దోనెయెక్కి కూర్చుండెను అయితే ఆ సమూహ
౩ మంతా దరిని నిలిచెను. అప్పుడు ఆయన వుప
మానములవల్ల అనేక సంగతులు వారితో చెప్పు
తూ—ఇదుగో విత్తేవాడు విత్తేకొరకు బయిలు వెళ్లె
౪ ను. అతడు విత్తుతూ వుండగా కొన్ని విత్తనములు
తోవ పక్కను పడెను. అప్పుడు పక్షులు వచ్చి
౫ వాటిని తినెను. మరి కొన్ని చాలా మన్ను లేని
రాతి భూమి మీద పడెను. అక్కడ మంటి లోతు
౬ లేదు గనుక అవి వెంటనే మొలిచెను. అయితే
సూర్యుడు వుదయించినప్పుడు యెండ తగిలి వాటికి
౭ వేరు లేనందున అవి మాడిపోయెను. మరి కొన్ని
ముండ్ల పొదల నడుమ పడెను. అప్పుడు ముండ్ల
౮ పొదలు మొలిచి వాటిని అణిచివేసెను. అయితే
మరి కొన్ని మంచి భూమి యందు పడి వొకటి
నూరింతలుగానున్ను వొకటి అరువదింతలుగానున్ను
౯ వొకటి ముప్పదింతలుగానున్ను ఫలించెను. విను
టకు చెవులు గలవాడు వినును గాక అని పలికెను.
౧౦ తరువాత శిష్యులు వచ్చి—నీవు వారితో వుప
మానములచేత యెందుకు మాట్లాడుతున్నావని ఆయ
నతో పలికిరి. ఆయన వారితో ప్రత్యుత్తరము ౧౧
చెప్పినదేమంటే—ఆకాశరాజ్యపు మర్మములను యె
రుగుట మీకు యివ్వబడి యున్నది. అయితే వారికి
యివ్వబడ లేదు యెందుకంటే కలిగిన వానికి ౧౨
యివ్వబడును అప్పుడు వానికి సమృద్ధి కలుగును
అయితే కలుగని వానికి కలిగినదిన్ని వాని యొద్ద
నుంచి తీసుకొని పోబడును. ఇందు నిమిత్తము ౧౩
నేను వుపమానములవల్ల వారితో మాట్లాడుతున్నా
ను యెందుకంటే వారు చూచిన్ని చూడకనున్ను
వినిన్ని వినకనున్ను గ్రహించకనున్ను వున్నారు.
మరిన్ని—మీరు ఆలకించి వినిన్ని తెలియక వుం ౧౪
దురు చూచి చూచిన్ని కానక వుందురు యెం ౧౫
దుకంటే వొకవేళ యీ ప్రజలు కన్నులతో చూడ
కనున్ను చెవులతో వినకనున్ను హృదయమువల్ల
గ్రహించి మనస్సు తిప్పుకొనకనున్ను నేను వారిని
స్వస్థపరచకనున్ను వుండేకొరకు వారి హృదయము
కొవ్వి తమ చెవులతో మందముగా విని తమ కన్ను
లు మూసుకొని యున్నారని యెషయ పలికిన ప్రవ
చనము వీరివల్ల నెరవేరుతున్నది. అయితే మీ ౧౬
కన్నులు చూచుటవల్లనున్ను మీ చెవులు వినుటవల్ల
నున్ను ధన్యమైనవి యెందుకంటే అనేక ప్రవక్త ౧౭
లున్ను నీతిమంతులున్ను మీరు చూచే వాటిని
చూడగోరి చూడకనున్ను మీరు వినే వాటిని విన
గోరి వినకనున్ను వుండిరని నేను మీతో నిజమే
చెప్పుతున్నాను.

కాబట్టి మీరు ఆ విత్తేవాని గురించిన వుపమాన ౧౮
భావము వినండి—యెవడైనా రాజ్యపు వాక్యము ౧౯
విని గ్రహించక వుంటే అప్పుడు ఆ దుష్టుడు వచ్చి
అతని హృదయములో విత్తబడినది యెత్తుకొని పో
వును. తోవ పక్కను విత్తబడిన వాడు వీడే. రాతి ౨౦
భూమియందు విత్తబడిన వాడైతే వాక్యము విని
వెంటనే సంతోషముతో దాని గైకొని తనలో ౨౧
వేరు లేనందున కొంత కాలము వుండి వాక్యనిమి
త్తము శ్రమయైనా హింసయైనా కలిగేటప్పుడు
వెంటనే అతంకపడే† వాడు వీడే. ముండ్లపొద ౨౨
లో విత్తబడిన వాడైతే వాక్యము విని యీ యుగ
తాపత్రయములున్ను ఐశ్వర్యపు మోసమున్ను వా
క్యమును అణిచి వేసును గనుక నిష్ఫలమయ్యే
వాడు వీడే. అయితే మంచి భూమియందు విత్త ౨౩
బడిన వాడైతే వాక్యము విని గ్రహించి వొకటి
నూరింతలుగానున్ను వొకటి అరువదింతలుగానున్ను

* లేక, తరము. † లేక, కుంటుపడే.

వొకటి ముప్పదింతలుగానున్న ఫలించే వాడు వీడే
అని పలికెను.

౨౪ ఆయన మరియొక వుపమానమును వారితో
చెప్పెను యేలాగంటే—ఆకాశరాజ్యము తన పొల
ములో మంచి విత్తనము విత్తిన వొక మనుష్యుని
౨౫ పోలి యున్నది. అయితే మనుష్యులు నిద్రపోతూ
వున్నప్పుడు అతని శత్రువు వచ్చి గోధుమల మీద
౨౬ గురుగులు విత్తెను. అయితే మొలకలు పెరిగి పండి
౨౭ నప్పుడు గురుగులు కూడా అగుపడెను గనుక
యజమానుని నౌకరులు ఆయన యొద్దికి వచ్చి—
అయ్యా నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తి
తివి గదా అందులో గురుగులు యెక్కడనుంచి
౨౮ పుట్టినవని అతనితో పలికిరి. అందుకు అతడు—
శత్రువు దీని చేసెనని వారితో చెప్పినప్పుడు ఆ
నౌకరులు—మేము వెళ్లి వాటిని పెరికివేయ వలె
నని నీకు మనస్సు కలదా అని అతని అడిగిరి.
౨౯ అందుకు ఆతడు—వద్దు వొకవేళ గురుగులు పెరికే
టప్పుడు వాటితో కూడా గోధుమలు పెరుకుదురు
కోత కాలము మట్టుకు రెండున్ను యెదుగ నివ్వండి.
౩౦ కోత కాలమందు—గురుగులు ముందుగా కూర్చి
కాల్చుటకు వాటిని కట్టలు కట్టి గోధుమలను నా
కొట్టులో చేర్చి పెట్టండని కోసే వారితో చెప్పు
దునని పలికెను.

౩౧ ఆయన మరియొక వుపమానమును వారితో
చెప్పెను యేలాగంటే—ఆకాశ రాజ్యము వొక మ
నుష్యుడు తీసుకొని తన పొలములో విత్తిన ఆవగిం
౩౨ జను పోలి యున్నది. అది విత్తనములన్నిటి కంటే
చిన్నది అయితే పెరిగినప్పుడు సమస్తమైన కూరచెట్ల
కంటే పెద్దదై వృక్షమవును గనుక ఆకాశ పక్షులు
వచ్చి దాని కొమ్మల యందు నివసించునని పలికెను.
౩౩ ఆయన మరియొక వుపమానమును వారితో చెప్పిన
దేమంటే—ఆకాశ రాజ్యము వొక స్త్రీ మూడు కుం
చముల పిండి పట్టుకొని అదంతా పులిసేమట్టుకు
౩౪ అందులో దాచిపెట్టిన పులిసిన పిండిని పోలి యు
న్నది.

౩౫ వుపమానములతో నా నోరు తెరుతును లోకము
పుట్టినది మొదలుకొని మరుగుచేయబడిన వాటిని
బయిలుపరుతునని ప్రవక్త పలికినమాట నెరవేరే
కొరకు యేసు వీటినన్నిటినిన్ని జనులతో వుప
మానములవల్ల మాట్లాడెను గాని వుపమానము లేక
వారితో యేమిన్ని మాట్లాడ లేదు.

అప్పుడు యేసు సమూహములను పంపివేసి యిం ౩౬
టికి వచ్చెను. తరువాత ఆయన శిష్యులు ఆయన
యొద్దికి వచ్చి—పొలముయొక్క గురుగులను గురిం
చిన వుపమానము మాకు తెలియ చెప్పుమనిరి.
ఆయన వారితో ప్రత్యుత్తరము చెప్పినదేమంటే— ౩౭
మంచి విత్తనము విత్తిన వాడు మనుష్యకుమారుడు.
పొలము లోకము మంచి విత్తనములు రాజ్యపు కుమా ౩౮
రులు గురుగులు దుష్టుని కుమారులు. వాటిని విత్తే ౩౯
శత్రువు సైతాను. కోత లోకాంతము. కోసేవారు
దేవదూతలు. కాబట్టి గురుగులు యేలాగు కూర్చ ౪౦
బడి అగ్నిలో కాల్చబడునో అలాగే లోకాంత
మందు కలుగును. మనుష్య కుమారుడు తన దూత ౪౧
లను పంపును. వారు ఆయన రాజ్యములోనుంచి
సకలమైన ఆతంకములనున్ను * దుర్నీతి చేసే వారిని ౪౨
న్నికూర్చి అగ్ని కుండములో పడవేతురు. అక్కడ ౪౩
యేడ్పున్ను పండ్లు కొరుకుటయున్ను వుండును.
అప్పుడు నీతిమంతులు తమ తండ్రియొక్క రాజ్య
ములో సూర్యుని వలె ప్రకాశింతురు. వినుటకు
చెవులు గలవాడు వినును గాక.

మరిన్ని ఆకాశరాజ్యము పొలములో దాచబ ౪౪
డిన ద్రవ్యమును పోలియున్నది. వొక మనుష్యుడు
దాని కనుగొని దాచిపెట్టి అందును గురించిన సం
తోషమువల్ల వెళ్లి తనకు కలిగినదంతా అమ్మి ఆ
పొలము కొనెను.

మరిన్ని ఆకాశ రాజ్యము మంచి ముత్యములను ౪౫
వెతికే వర్తకుని పోలి యున్నది. అతడు మిక్కిలి ౪౬
విలువగల వొక ముత్యమును కనుగొని వెళ్లి తనకు
కలిగినదంతా అమ్మి దాని కొనెను.

మరిన్ని ఆకాశ రాజ్యము సముద్రములో వేయ ౪౭
బడి నానా విధమైన వాటిని కూర్చే వలను పోలి
యున్నది. అది నిండినప్పుడు దరికి దాని లాగి ౪౮
కూర్చుండి మంచి వాటిని గంపలలో చేర్చి
చెడ్డవాటిని పారవేసిరి. ఆ ప్రకారము లోకాంత ౪౯
మందు కలుగును. దూతలు బయిలువెళ్లి నీతిమం
తులలోనుంచి దుర్మార్గులను వేరుపరిచి వారిని ౫౦
అగ్ని కుండములో వేతురు. అక్కడ యేడ్పున్ను
పండ్లు కొరుకుటయున్ను కలుగునని పలికెను.
యేసు—వీటినన్నిటిని మీరు గ్రహించితిరా అని ౫౧
వారిని అడిగెను. అందుకు వారు—అవును ప్రభువా ౫౨
అని చెప్పిరి. అప్పుడు ఆయన—ఇందువల్ల ఆకాశ
రాజ్యమును గురించి నేర్పబడిన ప్రతి శాస్త్రిన్ని

* లేక, ఆతంకపరిచే వారినందరినిన్ని.

తన పదార్థములోనుంచి కొత్తవాటినిన్ని పాతవా
టినిన్ని బయిలుపెట్టే యింటి యజమానుని పోలి
యున్నాడని వారితో పలికెను.
౫౩ యేసు యీ వుపమానములు చెప్పి చాలించిన
తర్వాత జరిగినదేమంటే ఆయన అక్కడనుంచి
వెళ్లి తన దేశమునకు వచ్చి వారి సునగోగులో వా
౫౪ రికి వుపదేశిస్తూ వుండెను. అందువల్ల వారు ఆశ్చ
ర్యపడి—ఈ జ్ఞానమున్ను యీ గొప్ప కార్యము
లున్ను యితనికి యెక్కడనుంచి కలిగి యున్నవి
౫౫ యితడు వడ్లవాని కుమారుడు కాడా యితని తల్లి
మరియ అనే పేరు కలది కాదా యితని సహో
దరులు యాకోబు యోసే సీమోను యూదా
౫౬ అనే వారు కారా యితని చెల్లెండ్లందరున్ను మన
లో వున్నారు కారా యితనికి యివన్నీ యెక్కడ
నుంచి కలిగి యున్నవని చెప్పుకొని ఆయన యందు
౫౭ అభ్యంతరపడిరి.* అయితే యేసు—ప్రవక్త తన
దేశములోనున్న తన యింటిలోనున్న గాని మరి
యెక్కడనైనా ఘనహీనుడై యుండడని వారితో
౫౮ పలికెను. వారి అవిశ్వాసమువల్ల ఆయన అక్కడ
అనేకమైన గొప్ప కార్యములను చేయలేదు.

## ౧౪ పర్వము.

ఆ కాలమందు చతుర్థాధిపతియైన హేరోదు
౨ యేసు కీర్తిని విని—ఇతడు స్నానికుడైన యోహాను
ఆయన చనిపోయిన వారిలోనుంచి లేచి యున్నాడు
గనుక యితని చేత గొప్ప కార్యములు జరిగించ
౩ బడుతున్నవని తన నౌకరులతో చెప్పెను. యెందు
కంటే హేరోదు తన తమ్ముడైన ఫిలిప్పు భార్య
యైన హేరోదియ నిమిత్తము యోహానును పట్టించి
౪ అతని కట్టించి చెరసాలలో వేయించెను. యెందువల్ల
నంటే యోహాను—నీవు యీమెను వుంచుకొనుట
౫ న్యాయము కాదని అతనితో చెప్పెను. అందు
వల్ల అతడు యితని చంపించ వలెనని యున్నప్పుడు
జనసమూహము యితడు ప్రవక్తయని యెంచినం
౬ దున అతడు వారికి భయపడెను. అయితే హేరో
దుయొక్క జన్మ దినోత్సవము చేసేటప్పుడు హేరో
దియ కొమార్తె మధ్యను నాట్యమాడి హేరో
౭ దును సంతోషపరిచెను. గనుక ఆమె యేమి అడి
గినా యిచ్చుటకు ఆయన వొట్టుబెట్టుకొని వాగ్దత్త
౮ ము చేసెను. అప్పుడు ఆమె ముందర తన తల్లిచేత
ప్రేరేపించబడి—స్నానికుడైన యోహాను తలను
యిక్కడ తబుకులో పెట్టి నాకు యిప్పించుమని
౯ అడిగెను. అందును గురించి రాజు దుఃఖపడెను.
అయినప్పటికిన్ని తన వొట్టు నిమిత్తమున్ను తనతో
కూడా భోజన పఙ్తిలో కూర్చున్న వారి నిమిత్త
మున్ను యిచ్చుటకు ఆజ్ఞాపించి పంపి చెరసాలలో
యోహాను తల కొట్టించెను. అప్పుడు అతని తల ౧౦
తబుకులో తేబడి ఆ చిన్నదానికి యివ్వబడెను.
ఆమె తన తల్లియొద్దికి దాని తీసుకొని వచ్చెను. ౧౧
అప్పుడు అతని శిష్యులు వచ్చి మొండెము యెత్తు ౧౨
కొని వెళ్లి దాని పాతిపెట్టి యేసు యొద్దికి వచ్చి
తెలియచేసిరి.

యేసు దీని విని అక్కడనుంచి వోడమీద అడవి ౧౩
చోటుకు యేకాంతముగా వెళ్లెను. అయితే జన
సమూహములు విని పట్టణములనుంచి ఆయనను
నడిచి వెంబడించెను. అప్పుడు యేసు బైలుదేరి ౧౪
ఆ గొప్ప సమూహము చూచి వారి యందు కనికర
పడి వారి రోగులను స్వస్థపరిచెను.

సాయంకాలమైనప్పుడు ఆయన శిష్యులు ఆయన ౧౫
యొద్దికి వచ్చి—ఇది అడవిచోటు యిప్పుడు కాలము
గతించెను యీ జన సమూహములు గ్రామముల
లోకి వెళ్లి తమకు ఆహారము కొనుకొనే కొరకు
వారిని పంపివేయుమని చెప్పిరి. అయితే యేసు— ౧౬
వెళ్లుటకు వారికి అగత్యము లేదు మీరే వారికి
తినుటకు యివ్వండని వారితో పలికెను. అందును ౧౭
గురించి వారు—యిక్కడ మనయొద్ద అయిదు రొట్టె
లున్ను రెండు చేపలున్ను గాక మరి యేమిన్ని
లేదని ఆయనతో పలికినప్పుడు ఆయన వాటిని ౧౮
నా యొద్దికి తెండని చెప్పెను. అప్పుడు ఆయన— ౧౯
పచ్చికమీద పఙ్తిగా కూచుండండి అని జనస
మూహములకు ఆజ్ఞాపించి ఆ అయిదు రొట్టెలున్ను
రెండు చేపలున్ను పట్టుకొని ఆకాశము తట్టు కన్ను
లెత్తి స్తోత్రము చేసి ఆ రొట్టెలు విరిచి శిష్యులకు
యిచ్చెను శిష్యులు జన సమూహములకు పంచి
పెట్టిరి. వారందరూ తిని తృప్తిపొందిరి. తర్వాత ౨౦
పన్నెండు గంపలనిండా మిగిలిన ముక్కలు యెత్తిరి.
స్త్రీలున్ను పిల్లలున్ను గాక తినినవారు కొంచెము ౨౧
యెక్కువ తక్కువ అయిదువేల పురుషులు వుండిరి.

వెంటనే యేసు తాను ఆ సమూహములను పంపి ౨౨
వేసేమట్టుకు తన శిష్యులు వోడయెక్కి తనకంటే
ముందుగా అవతలికి వెళ్లుటకు వారిని బలవంతము
చేసెను. ఆయన సమూహములను పంపివేసి ప్రా ౨౩
ర్థించుటకు యేకాంతముగా వొక కొండ యెక్కి
సాయంకాలమైనప్పుడు అక్కడ వొంటిగా వుండెను.

* లేక, కుంటుపడిరి.

అయితే అప్పుడే ఆ ఓడ సముద్ర మధ్యను వుండి
౨౪ గాలి యెదురుగా వుండుటవల్ల తరంగముల చేత
౨౫ ఆల్లాడించబడుతూ వుండెను. రాత్రి నాలుగో
జామున యేసు సముద్రము మీద నడుస్తూ వారి
యొద్దికి వచ్చెను. శిష్యులు సముద్రము మీద ఆ
యన నడుచుటను చూచి దిగులు పడి భూతమని
౨౬ చెప్పుకొని భయమువల్ల కేక వేసిరి. వెంటనే యేసు—
౨౭ ధైర్యము తెచ్చుకొనండి. నేనే వున్నాను భయపడ
౨౮ వద్దని వారితో పలికెను. అప్పుడు పేతురు—ప్రభు
వా నీవైతే నీటి మీద నీ యొద్దికి వచ్చుటకు నాకు
౨౯ సెలవిమ్మని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
ఆయన రమ్మనగానే పేతురు ఓడ మీదనుంచి దిగి
యేసుయొద్దికి వచ్చుటకు నీటి మీద నడిచెను.
౩౦ అయితే గాలి వడిగా వుండుట చూచి జడిసి ము
౩౧ ణిగి పోవనారంభించి—ఓ ప్రభువా నన్ను రక్షించు
మని కేక వేసెను. వెంటనే యేసు చెయ్యి చాపి
ఆతని పట్టుకొని—ఓ అల్ప విశ్వాసీ యెందుకు
౩౨ సందేహపడితివని పలికెను. వారు ఓడ యెక్కి
౩౩ నప్పుడు గాలి అణిగెను. అయితే ఓడలో వున్న
వారు వచ్చి నిశ్చయముగా దేవుని కుమారుడవని
చెప్పి ఆయనకు నమస్కరించిరి.

౩౪ వారు అవతలకు దాటినప్పుడు గెన్నేసరెతనే
౩౫ దేశమునకు వచ్చిరి. అక్కడి మనుష్యులు ఆయ
నను తెలుసుకొనినప్పుడు చుట్టూవున్న సర్వప్రదేశ
మునకున్ను (వర్తమానము) పంపి రోగులనందరినిన్ని
౩౬ ఆయన యొద్దికి తెప్పించిరి. వీరు ఆయన వస్త్రపు
చెంగు మాత్రమే అంటుకొనుటకు ఆయనను వేడు
కొనిరి. అంటుకొన్న వారందరున్ను స్వస్థపర
చబడిరి.

## ౧౫ పర్వము.

అప్పుడు యెరూశలేమునుంచి శాస్త్రులున్న
౨ ఫరిసైయులున్ను యేసు యొద్దికి వచ్చి—నీ శిష్యులు
పెద్దల పారంపర్యమును యెందుకు అతిక్రమిస్తు
న్నారు. యేలాగంటే వారు తమ చేతులు కడుగు
౩ కొనక భోజనము చేస్తున్నారని పలికిరి. అప్పుడు
ఆయన-యెందుకు మీరున్ను మీ పారంపర్యమువల్ల
దేవుని ఆజ్ఞను అతిక్రమిస్తున్నారు యేలాగంటే—
౪ తల్లిదండ్రులను ఘనపరుచుమనిన్ని తండ్రినైనా
తల్లినైనా దూషించేవాడు మరణము పొంద వలె
ననిన్ని దేవుడు ఆజ్ఞాపించెను. అయితే—యెవడైనా ౫
నావల్ల నీకు యేది ప్రయోజనమవునో అది కానుక
అని తన తండ్రితోనైనా తల్లితోనైనా పలికితే *
(చాలునని) మీరు చెప్పుతున్నారు అటువంటి
వాడు తన తండ్రినైనా తల్లినైనా ఘనపరచడు.
ఆలాగు మీ పారంపర్యమువల్ల దేవుని ఆజ్ఞ నిర ౬
ర్థకము చేసియున్నారు. వేషధారులారా—ఈ ౭
ప్రజలు తమ నోటితో నా యొద్దికి చేరి నన్ను పెద
వులతో ఘనపరుస్తున్నారే గాని వారి హృదయము ౮
నాకు దూరమై యున్నది. వారు మనుష్యుల సం ౯
ప్రదాయములైన బోధలను బోధిస్తూ నన్ను వ్య
ర్థముగా ఆరాధిస్తున్నారని యెషయా మిమ్మును
గురించి బాగా ప్రవచించెనని వారితో ప్రత్యుత్త
రము పలికెను. తరువాత ఆయన జనసమూహము ౧౦
ను పిలిచి—మీరు ఆలకించి గ్రహించండి. నోట ౧౧
పడేది మనుష్యుని అపవిత్రము చేయదు అయితే
నోటినుంచి బయిలువెళ్లేది యేదో అది మనుష్యుని
అపవిత్రము చేసునని వారితో పలికెను.

అప్పుడు ఆయన శిష్యులు దగ్గరకు వచ్చి—ఫరి ౧౨
సైయులు యీమాట విని ఆతంకపడిరని నీకు తెలు
సునా అని ఆయనను అడిగిరి. అందుకు ఆయన— ౧౩
ఆకాశమందున్న నా తండ్రిచేత నాటబడని ప్రతి
మొలకయున్ను వేరుతో వూడ తీయబడును. వా ౧౪
రిని విడునండి వారు గుడ్డివారికి తోవ చూపే గుడ్డి
వారై యున్నారు. గుడ్డివాడు గుడ్డివానికి తోవ
చూపించినట్టయితే వారిద్దరున్ను గుంటలో పడు
దురని ప్రత్యుత్తరము చెప్పెను. అప్పుడు పేతురు- ౧౫
ఈ వుపమానము మాకు తెలియ చెప్పుమని ఆయ
నకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు యేసు—మీ ౧౬
రున్ను యిదివరకు తెలివి లేనివారైతిరా నోట ప్రవే ౧౭
శించేదంతా కడుపులోకి వెళ్లి బహిర్భూమిలో
విడువబడును. అయితే నోటినుంచి బయిలువెళ్లేవి ౧౮
హృదయములోనుంచి వస్తున్నవి యివే మనుష్యుని
అపవిత్రపరుచునని మీరు గ్రహించరా యెందు ౧౯
కంటే దురాలోచనలున్ను నరహత్యలున్ను వ్యభి
చారములున్ను వేశ్యాగమనములున్ను దొంగతనము
లున్ను అబద్ధసాక్ష్యములున్ను దేవదూషణలున్ను
హృదయములోనుంచి బయిలువెళ్లుతున్నవి. మను ౨౦
ష్యుని అపవిత్రపరిచేవి యివే అయితే కడుగుకొ
నని చేతులతో భోజనము చేయుట మనుష్యుని
అపవిత్రపరచదని పలికెను.

* లేక, పలికి తన తండ్రినైనా తల్లినైనా ఘనపరచనప్పటికిన్ని (తప్పులేదని) మీరు చెప్పుతున్నారు.

౨౧ యేసు అక్కడనుంచి బయిలుదేరి తురుసీదోను
అనే పట్టణముల ప్రాంతములకు తలిగా వెళ్లెను.
౨౨ అప్పుడు యిదుగో ఆ ప్రాంతములనుంచి కనాను
దేశపు వొక స్త్రీ బయిలు దేరి వచ్చి—దావీదు కుమా
రుడవైన ప్రభువా నన్ను కరుణించుము నా కొ
మార్తె వొక దయ్యమువల్ల చాలా బాధపడుతూ
౨౩ వున్నదని ఆయనతో నోరెత్తి పలికెను. అయితే
ఆయన ఆమెతో ప్రత్యుత్తరముగా వొక్క మాట
నైనా చెప్పలేదు అప్పుడు ఆయన శిష్యులు వచ్చి—
ఈమె మన వెంబడి వచ్చి కేకలు వేస్తూ వున్నది
గనుక యీమెను తోలివేయుమని ఆయనను వేడు
౨౪ కొనిరి. అందుకు ఆయన—ఇశ్రాయేలు యింటి
యొక్క నశించిన గొర్రెల యొద్దికే గాని నేను
(మరి యెవరి యొద్దికిన్ని) పంపబడ లేదని ప్రత్యు
౨౫ త్తరము చెప్పెను. అప్పుడు ఆమె వచ్చి ఆయనకు
నమస్కరించి—ప్రభువా నాకు సహాయము చేయు
౨౬ మని పలికెను. అందుకు ఆయన—పిల్లల రొట్టెలు
పట్టుకొని కుక్కలకు వేయుట తగదని ప్రత్యుత్త
౨౭ రము చెప్పెను. అందుకు ఆమె—అవును ప్రభువా
యెందుకంటే కుక్కలున్ను తమ యజమానుల భోజ
నపు బల్లనుంచి పడే ముక్కలు తినునని పలికెను.
౨౮ అప్పుడు యేసు—ఓ స్త్రీ నీ విశ్వాసము గొప్పది
నీవు కోరినట్టు నీకు అవును గాక అని ఆమెకు
ప్రత్యుత్తరమిచ్చెను ఆ గడియనుంచి ఆమ కొమార్తె
బాగుపడెను.

౨౯ తర్వాత యేసు అక్కడనుంచి వెళ్లి గలిలైయు
సముద్రము యొద్దికి వచ్చి కొండయెక్కి అక్కడ
కూర్చుండెను. అప్పుడు బహుజన సమూహములు
౩౦ కుంటివారు గుడ్డివారు మూగవారు అంగహీనులు
మొదలైన అనేకులను యేసు యొద్దికి తీసుకొని
౩౧ వచ్చి వారిని ఆయన పాదములయొద్ద వేసిరి. ఆయన
వారిని స్వస్థ పరిచెను గనుక మూగవారు మాట్లా
డుటయున్ను అంగహీనులు బాగుపడుటయున్ను
కుంటివారు నడుచుటయున్ను గుడ్డివారు దృష్టి పొం
దుటయున్ను జనసమూహములు చూచి ఆశ్చర్యపడి
ఇశ్రాయేలు దేవుని స్తుతించిరి.
౩౨ అప్పుడు యేసు తన శిష్యులను తన యొద్దికి
పిలిచి వారితో—జనులు యిప్పుడు మూడు దినము
లు నా యొద్ద వున్నారు తినుటకు వారికి యేమిన్ని
లేదు గనుక వారి మీద కనికరపడుతున్నాను
వారు త్రోవలో విసికిపోదురేమో అని వారిని
వుపవాసముతో పంపివేయుటకు నాకు మనస్సు
లేదని పలికెను. అప్పుడు ఆయన శిష్యులు—యింత ౩౩
గొప్ప సమూహమును తృప్తిపరచుటకు కావలసిన
రొట్టెలు యీ అరణ్యములో మనకు యెక్కడనుంచి
దొరుకునని ఆయనతో పలికిరి. అందుకు యేసు— ౩౪
మీ యొద్ద యెన్ని రొట్టెలు వున్నవని వారిని అడి
గినప్పుడు వారు యేడు రొట్టెలున్ను కొన్ని చిన్న
చేపలున్ను వున్నవని చెప్పిరి. అప్పుడు ఆయన ౩౫
భూమి మీద పఙ్త్కులుగా కూచుండ వలెనని ఆ
సమూహమునకు ఆజ్ఞాపించి ఆ యేడు రొట్టెలున్ను ౩౬
చేపలున్ను పట్టుకొని స్తోత్రము చేసి విరిచి తన
శిష్యులకు యిచ్చెను. శిష్యులు సమూహమునకు పం ౩౭
చిపెట్టిరి. వారందరూ తిని తృప్తి పొందిరి. తరు
వాత యేడు గంపల నిండా మిగిలిన ముక్కలు యె
త్తిరి. తినిన వారు స్త్రీలున్ను పిల్లలున్ను గాక ౩౮
నాలుగు వేల పురుషులు. అప్పుడు ఆయన సమూ ౩౯
హములను పంపివేసి ఓడెక్కి మగ్దలా ప్రాంతము
లకు వచ్చెను.

## ౧౬ పర్వము.

అప్పుడు ఫరిసైయులు సద్దూకైయులతో కూడా ౧
వచ్చి ఆకాశమునుంచి వొక ఆనవాలును తమకు
అగుపరచ వలెనని ఆయనను శోధిస్తూ వేడుకొనిరి.
అప్పుడు ఆయన—సాయంకాలమున ఆకాశము యె ౨
ర్రనిది గనుక నిర్మలమై యుండుననిన్ని వుదయ ౩
మున ఆకాశము యెర్రగానున్ను మబ్బుగానున్ను
వున్నది గనుక గాలివాన వచ్చుననిన్ని మీరు చెప్పు
తున్నారు. వేషధారులారా ఆకాశ ముఖమును
వివేచించుటకు మీకు తెలుసునే గాని యీ కాల
ముల ఆనవాళ్లను వివేచించ లేరా. వ్యభిచరించే ౪
చెడ్డ వంశము * ఆనవాలు అడుగుతున్నది అయితే
ప్రవక్తయైన యోనాయొక్క ఆనవాలేగాని వేరే
ఆనవాలు దానికి యివ్వబడదని వారితో ప్రత్యుత్త
రము చెప్పి వారిని విడిచి వెళ్లెను.

ఆయన శిష్యులు అద్దరికి వచ్చి రొట్టెలు తె ౫
చ్చుట మరిచిరి. అప్పుడు యేసు—ఫరిసైయులు ౬
న్ను సద్దూకైయులున్ను అనే వారి పులిసిన పిండిని
గురించి జాగ్రతపడి చూడండని వారితో చెప్పెను.
గనుక వారు—మనము రొట్టెలు తేనందున యీ ౭
మాట పలికెనని తమలో తామే ఆలోచించుకొ
నిరి. యేసు అది తెలిసి—అల్ప విశ్వాసులారా ౮
రొట్టెలు తేనందున మీలో మీరు యెందుకు ఆలో

* లేక, తరము.

౯ చించుకొంటున్నారు. మీరు యింకా గ్రహించ
రా—అయిదు వేలమందికి పంచిపెట్టిన అయిదు రొ
ట్టెలున్ను యెన్ని గంపలనిండా యెత్తితిరో అవి
౧౦ న్ని లేక నాలుగు వేలమందికి పంచి పెట్టిన యేడు
రొట్టెలున్ను యెన్ని గంపల నిండా యెత్తితిరో
౧౧ అవిన్ని మీకు జ్ఞాపకము లేవా. ఫరిసైయుల
యొక్కయున్ను సద్దూకైయుల యొక్కయున్ను
పులిసిన పిండి విషయమై జాగ్రతపడ వలెనని
రొట్టెను గురించి మీతో చెప్ప లేదని మీరు యేల
౧౨ గ్రహించ లేదని పలికెను. అప్పుడు ఫరిసైయుల
యొక్కయున్ను సద్దూకైయుల యొక్కయున్ను
వుపదేశమును గురించి జాగ్రతపడ వలెనని తమతో
చెప్పెను గాని రొట్టెల పులిసిన పిండిని గురించి
చెప్ప లేదని వారు గ్రహించిరి.
౧౩ యేసు ఫిలిప్పుదైన కైసరైయ ప్రాంతములకు
వస్తూ వుండగా—మనుష్య కుమారుడనైన నేను
యెవడనని జనులు చెప్పుకొంటున్నారని ఆయన తన
౧౪ శిష్యులను అడిగెను. అందుకు వారు—కొందరు
స్నానికుడనే యోహాను అనిన్ని మరికొందరు ఏలీ
యా అనిన్ని మరి కొందరు యెరెమియా అనిన్ని
లేక ప్రవక్తలలో వొకడనిన్ని చెప్పుకొంటున్నారని
౧౫ పలికిరి. అందుకు ఆయన—అయితే నేను యెవడ
నని మీరు చెప్పుకొంటున్నారని వారిని అడిగినప్పు
౧౬ డు సీమోను పేతురు—నీవు జీవముగల దేవుని కుమా
౧౭ రుడవైన క్రీస్తువని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
యేసు—యోనా కుమారుడనైన సీమోనూ ఆకాశ
మందున్న నా తండ్రివల్లనే గాని రక్తమాంసముల
వల్ల యిది నీకు బయిలుపరచబడ లేదు గనుక నీవు
౧౮ భాగ్యవంతుడవై యున్నావు. మరిన్ని నీవు పేతు
రువు యీ బండ మీద నా సంఘమును కట్టుదును.
అదృశ్యలోక ద్వారములు దాని జయించ లేవని
౧౯ నేను నీతో చెప్పుతున్నాను. మరిన్ని ఆకాశ
రాజ్యపు తాళములు నీకు యిత్తును నీవు భూమి
యందు దేని బంధింతువో అది ఆకాశమందున్న
బంధించబడును. నీవు భూమియందు దేని విప్పు
దువో అది ఆకాశమందున్న విప్పబడునని అత
౨౦ నితో ప్రత్యుత్తరము పలికెను. అప్పుడు తాను
యేసు అనే క్రీస్తునని యెవనితోనున్ను చెప్పవద్దని
తన శిష్యులకు గట్టిగా ఆజ్ఞాపించెను.
౨౧ అప్పటినుంచి యేసు తాను యెరూశలేముకు
వెళ్లి పెద్దల వల్లనున్ను ప్రధాన యాజకుల వల్లనున్ను
శాస్త్రుల వల్లనున్ను అనేక శ్రమలు పొంది చంప
బడి మూడో దినమందు లేపబడ వలెనని తన శిష్యు
లకు అగుపరచ నారంభించెను. అప్పుడు పేతురు ౨౨
ఆయనను పట్టుకొని—ప్రభువా నీ యందు కరుణిం
చును గాక యిది నీకు కలగదని ఆయనను గద్దించ
నారంభించెను. అయితే ఆయన తిరిగి—సైతానా ౨౩
నా వెనుకకు పొమ్ము నా అభ్యంతరము నీవే యెం
దుకంటే నీవు మనుష్యుల వాటి యందేగాని దే
వుని వాటి యందు మనస్కరించవని పేతురుతో
చెప్పెను.
అప్పుడు యేసు—యెవడైనా నన్ను వెంబడించ ౨౪
వలెనని యుంటే తన్ను తాను వుపేక్షించి తన
శిలువ యెత్తుకొని నన్ను వెంబడించ వలెను.
యెందుకంటే తన ప్రాణము రక్షించుటకు కోరే ౨౫
వాడెవడో వాడు దాని పోగొట్టుకొనును. నా
నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకోనేవాడెవ
డో వానికి అది దొరుకును. యెందుకంటే వొక ౨౬
మనుష్యుడు లోకమంతా సంపాదించి తన ప్రా
ణము పోగొట్టుకొంటే అతనికి యేమి లాభము. ౨౭
మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా యిచ్చేది
యేమిటి. యెందుకంటే మనుష్య కుమారుడు తన
తండ్రి మహిమ గలవాడై తన దూతలతో కూడా
రాబోతున్నాడు అప్పుడు ప్రతి వానికిన్ని వాని
క్రియ చొప్పున ఫలమిచ్చును. నేను మీతో ౨౮
నిజము చెప్పేదేమంటే యిక్కడ నిలిచి యున్న
వారిలో కొందరు మనుష్య కుమారుడు తన రాజ్య
మందు వచ్చుట చూచే పర్యంతము మరణము
పొందరని తన శిష్యులతో పలికెను.

## ౧౭ పర్వము.

ఆరు దినములైన తర్వాత యేసు పేతురునున్ను ౧
యాకోబునున్ను అతని సహోదరుడైన యోహాను
నున్ను గొప్ప కొండ మీదికి యేకాంతముగా తీసు
కొనివెళ్లి వారి యెదుట రూపాంతరము పొం ౨
దెను ఆయన ముఖము సూర్యుని వలె ప్రకాశిం
చెను ఆయన వస్త్రములు వెలుగువలె తెల్లనివాయె
ను. అప్పుడు యిదుగో మోశేయున్ను ఏలీయా ౩
యున్ను ఆయనతో మాట్లాడుతూ వారికి అగు
పడిరి. అప్పుడు పేతురు—ప్రభువా మనము యి ౪
క్కడ వుండుట మంచిది నీకు యిష్టమైతే యిక్కడ
నీ కొరకు వొకటిన్ని మోశేకొరకు వొకటిన్ని
ఏలీయా కొరకు వొకటిన్ని మూడు పర్ణశాలలు
కట్టుదుమని యేసుతో చెప్పెను. అతడు యింకా ౫
మాట్లాడుతూ వున్నప్పుడు యిదుగో కాంతిగల
వొక మేఘము వారిని కమ్మెను. అప్పుడు యిదు
గో—ఈయన నా ప్రియ కుమారుడై యున్నాడు

యీయన యందు నేను సంతోషపడుతున్నాను
యీయన మాట వినండి అనే శబ్దము ఆ మేఘము
౬ లోనుంచి పుట్టెను. శిష్యులు దీని విని ముఖములు
౭ కిందుగా పడి మిక్కిలీ జడిసిరి. అయితే యేసు
వారి యొద్దికి వచ్చి వారిని ముట్టి మీరు లేవండి
౮ భయపడకండి అని పలికెను. వారు తమ కన్ను
లెత్తి యేసును గాక మరి యెవనినిన్ని చూడ లేదు.
౯ వారు ఆ కొండ మీదనుంచి దిగి వస్తూ వుం
డగా—మనుష్య కుమారుడు చనిపోయిన వారిలో
నుంచి లేచే వరకు యీ దర్శనము మీరు యెవ
నితోనున్ను చెప్పకండని యేసు వారికి ఆజ్ఞాపిం
౧౦ చెను. అప్పుడు ఆయన శిష్యులు—యీలాగైతే
ఏలీయా ముందర రావలెనని శాస్త్రులు యెందుకు
౧౧ చెప్పుతున్నారని ఆయనను అడిగిరి. అందుకు యే
సు—ఏలీయా ముందర వచ్చి సమస్తమున్ను కుదుర్చు
౧౨ ననేది నిజమే. అయితే నేను మీతో చెప్పేదే
మంటే ఏలీయా వచ్చియున్నాడు వారు ఆయనను
యెరుగక ఆయనను గురించి తమ యిష్టప్రకారము
చేసిరి. ఆలాగే మనుష్య కుమారుడు వారివల్ల కష్ట
పడనై యున్నాడని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౧౩ అప్పుడు ఆయన స్నానికుడనే యోహానును గురించి
తమతో పలికెనని శిష్యులు గ్రహించిరి.

౧౪ వారు సమూహము యొద్దికి వచ్చినప్పుడు వొక
మనుష్యుడు ఆయన యొద్దికి వచ్చి ఆయన యెదుట
౧౫ మోకాళ్లూని—ప్రభువా నా కుమారుని కరుణిం
చుము యెందుకంటే చాంద్ర రోగము* కలిగి
మిక్కిలీ బాధపడుతున్నాడు యేలాగంటే తరు
చుగా అగ్నిలోనున్ను నీళ్లలోనున్ను పడుతున్నా
౧౬ డు. కాగా నీ శిష్యులయొద్దికి అతని తీసుకొని
వచ్చితిని అయితే వారు అతని స్వస్థపరచ లేక
౧౭ పోయిరని చెప్పెను. అందుకు యేసు—విశ్వాసము
లేని ఓ మూర్ఖ వంశమా† నేను యెన్నాళ్లమ
ట్టుకు మీ మధ్యను వుండి యెన్నాళ్లమట్టుకు మి
మ్మును సహింతును అతని నా యొద్దికి తీసుకొని
౧౮ రండని ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు యేసు
ఆ దయ్యమును గద్దించెను అప్పుడు అది అతని విడి
చెను. ఆ గడియనుంచి ఆ చిన్నవాడు బాగు
పడెను.

౧౯ తర్వాత శిష్యులు యేకాంతముగా యేసు యొ
ద్దికి వచ్చి—మేము దాని యెందుకు వెళ్లగొట్ట లేక
౨౦ పోతిమని అడిగిరి. అందుకు యేసు—మీ అవి
శ్వాసమువల్లనే యెందుకంటే వొక ఆవగింజంత
విశ్వాసము మీకు కలిగితే యీ కొండతో—యి
క్కడ నుంచి అక్కడికి పొమ్మనగానే అది పోవును.
మీకు అసాధ్యమైనది యేమిన్ని వుండదని నిజమే
మీతో చెప్పుతున్నాను. అయితే యీ జాతి ప్రా ౨౧
ర్థనోపవాసములవల్లనే గాని బయిలు వెళ్లదని
వారితో పలికెను.

వారు గలిలైయలో సంచరిస్తూ వున్నప్పుడు ౨౨
యేసు—మనుష్య కుమారుడు మనుష్యుల చేతులకు
అప్పగించబడును. వారు ఆయనను చంపుదురు. ౨౩
అయితే మూడో దినమందు ఆయన లేపబడునని
వారితో చెప్పెను గనుక వారు బహు దుఃఖపడిరి.

వారు కపెర్నహూముకు వచ్చినప్పుడు పన్ను ౨౪
రూకలు పుచ్చుకొనేవారు పేతురు యొద్దికి వచ్చి—
మీ బోధకుడు పన్ను చెల్లించును గదా అని అడి
గినప్పుడు అవునని చెప్పెను. అయితే అతడు యిం ౨౫
ట్లోకి వచ్చినప్పుడు యేసు అతనికంటే ముందుగా
పలుకుతూ—సీమోనూ నీకు యేలాగు తోస్తున్నది
భూరాజులు సుంకమైనా పన్నైనా యెవరివల్ల
పుచ్చుకొందురు తమ కుమారులవల్లనా అన్యుల
వల్లనా అని అడిగెను. పేతురు అన్యులవల్లనే అని ౨౬
ఆయనతో చెప్పెను. అందుకు యేసు ఆలాగైతే
కుమారులు స్వతంత్రులై యున్నారు గదా—అయి ౨౭
నప్పటికిన్ని మనము వారికి ఆతంకము చేయక
వుండేటట్టు నీవు సముద్రము యొద్దికి వెళ్లి గాలము
వేసి మొదట పైకి వచ్చే చేపను పట్టుకొని దాని
నోరు విప్పితే వొక నాణ్యము‡ నీకు దొరుకును
దాని పుచ్చుకొని నా కొరకున్ను నీ కొరకున్ను
వారికి యిమ్మని అతనితో చెప్పెను.

## ౧౮ పర్వము.

ఆ వేళనే శిష్యులు యేసుయొద్దికి వచ్చి ఆకాశ ౧
రాజ్యములో యెవడు గొప్పవాడని అడిగిరి. అ ౨
ప్పుడు యేసు వొక పిల్లను తన యొద్దికి పిలిచి వారి
మధ్యను నిలువబెట్టి మీరు తిప్పబడి పిల్లలవలె ౩
వుంటేనే గాని ఆకాశ రాజ్యములో ప్రవేశించ
రని మీతో నిజమే చెప్పుతున్నాను. గనుక యీ ౪
పిల్లవలె తన్నుతానే తగ్గించుకొనేవాడెవడో వాడే
ఆకాశ రాజ్యములో గొప్పవాడై యుండును.
మరిన్ని యీలాటి వొక పిల్లను నా పేరట చేర్చు ౫
కొనేవాడెవడో వాడు నన్ను చేర్చుకొంటున్నా
డు. అయితే నాయందు విశ్వాసముంచే యీ ౬

* లేక, కాకి చెమ్మలు. † లేక, తరమా. ‡ గ్రేకు భాషలో, స్తాతేరు.

చిన్నవారిలో వొకని ఆతంకపరిచే* వాడెవడో
వాని మెడకు తిరగటిరాయి కట్టబడి వాడు సము
ద్రపు లోతులో ముంచివేయబడుట వానికి మేలు.
౭ ఆతంకములవల్ల లోకమునకు శ్రమ! యెందు
కంటే ఆతంకములు వచ్చుటకు అగత్యము కలదు
అయితే యెవనివల్ల ఆతంకము వచ్చునో ఆ మను
౮ ష్యునికి శ్రమ! కాబట్టి నీ చేతివల్లనైనా నీ పాద
మువల్లనైనా నీకు ఆతంకము వస్తే దాని నరికి నీ
యొద్దనుంచి పారవేయుము రెండు చేతులైనా
రెండు పాదములైనా కలిగి నిత్యాగ్నిలో తోయ
బడుటకంటే కుంటితనముతోనైనా అంగహీనత
తోనైనా జీవములో ప్రవేశించుట నీకు మేలు.
౯ మరిన్ని నీ కన్ను నీకు ఆతంకపరిచితే దాని పెరికి
నీ యొద్దనుంచి పారవేయుము రెండు కన్నులు
కలిగి అగ్నిగల గహెన్నలో తోయబడుటకంటే
వొక కన్ను కలిగి జీవములో ప్రవేశించుట నీకు
మేలు.
౧౦ ఈ చిన్నవారిలో వొకనినైనా తిరస్కరించక
వుండుటకు మీరు జాగ్రతపడండి యెందుకంటే
ఆకాశమందు వీరి దూతలు నిరంతరమున్న ఆకాశ
ములో వున్న నా తండ్రి ముఖము చూస్తున్నారని
౧౧ మీతో చెప్పుతున్నాను. యెందుకంటే మనుష్య
కుమారుడు నశించినదాని రక్షించే కొరకు వచ్చి
౧౨ యున్నాడు. మీకు యేలాగు తోస్తున్నది వొక
మనుష్యునికి నూరు గొర్రెలు కలిగి యుండగా వా
టిలో వొకటి తప్పిపోతే తొంభైతొమ్మిదింటిని
విడిచి కొండలకు వెళ్లి తప్పిపోయినదాని వెతు
౧౩ కడా. అది దొరికితే తప్పిపోని తొంభైతొమ్మిది
గొర్రెలకంటే దాని గురించి యెక్కువగా సంతో
౧౪ షపడునని నిజమే మీతో చెప్పుచున్నాను. ఆలా
గున యీ చిన్నవారిలో వొకడున్ను నశించుటకు
ఆకాశమందు వున్న మీ తండ్రికి మనస్సు లేదు.
౧౫ మరిన్ని నీ సహోదరుడు నీకు విరోధముగా
తప్పుచేస్తే నీవు వెళ్లి అతనితో వొంటిగా అతని
తప్పును చెప్పుము. అతడు నీ మాట వింటే నీ
౧౬ సహోదరుని సంపాదించుకొన్నావు. అయితే
వినకపోతే యిద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి
మాటయున్ను స్థిరపరచబడే కొరకు నీతో కూడా
వొకనినైనా యిద్దరినైనా వెంటబెట్టుకొని వెళ్లు
ము. అతడు వారి మాట వినకపోతే సంఘమునకు ౧౭
తెలియ చెప్పుము. అతడు సంఘముయొక్క మాట
వినక పోతే నీకు అన్యుడుగానున్ను సుంకరిగా
నున్ను వుండనిమ్ము.
భూమి యందు మీరు వేటిని కట్టుదురో అవి ౧౮
ఆకాశమందున్ను కట్టబడును. భూమి యందు
మీరు వేటిని విప్పుదురో అవి ఆకాశమందు విప్ప
బడునని నిజమే మీతో చెప్పుతున్నాను. ఇదిగాక ౧౯
మీలో యిద్దరు భూమి యందు వేడుకొన వల
సిన యే కార్యమును గురించియైనా యేకీభవించిన
ట్టయితే అది ఆకాశములో వున్న నా తండ్రివల్ల
వారికి కలుగునని మీతో చెప్పుతున్నాను. యెం ౨౦
దుకంటే యిద్దరు ముగ్గురు నా నామమందు యె
క్కడ కూడి యున్నారో అక్కడ నేను వారి
మధ్యను వున్నానని పలికెను.
అప్పుడు పేతురు ఆయన యొద్దికి వచ్చి—నా ౨౧
సహోదరుడు నాకు విరోధముగా యెన్నిమాట్లు
తప్పు చేసినా అతని క్షమించ వలెను యేడుమాట్లు
మట్టుకా అని అడిగెను. అందుకు యేసు యేడు ౨౨
మాట్లు మట్టుకు కాదు డెబ్బై యేళ్ల మట్టుకని
నీతో చెప్పుతున్నానని అతనితో పలికెను.
కాబట్టి ఆకాశ రాజ్యము తన నౌకరుల యొద్ద ౨౩
లెక్క చూచుకొన వలెనని యున్న వొక రాజును
పోలియున్నది. అతడు లెక్క చూచుటకు మొదలు ౨౪
పెట్టినప్పుడు అతనికి పది తలాంతులు† అచ్చి
యున్న వొకడు అతని యొద్దికి రప్పించబడెను.
అయితే అతని యొద్ద అప్పు తీర్చుటకు యేమిన్ని ౨౫
లేనందున అతని యజమానుడు అతనిన్ని అతని
భార్యనున్ను పిల్లలనున్ను అతనికి కలిగినది యావ
త్తున్ను అమ్మి అప్పు తీర్చ వలెనని ఆజ్ఞాపించెను.
గనుక ఆ నౌకరు అతని యెదుట సాగిలపడి—ప్రభు ౨౬
వా నా యెడల తాళుకొనుము నీకు అంతా చెల్లిం
తునని వేడుకొనెను. కాబట్టి ఆ నౌకరుయొక్క ౨౭
యజమానుడు కనికరపడి వాని విడిపించి ఆ య
ప్పును గురించి వాని క్షమించెను. అయితే ఆ ౨౮
నౌకరు బయులు వెళ్లి తనకు నూరు దీనారములు‡
అచ్చియున్న తనతోటి పనివారిలో వొకని చూచి
అతని గొంతుక పట్టుకొని నాకు అచ్చియున్నది
చెల్లించుమనెను. గనుక అతనితోటి పనివాడు ౨౯

* కుంటు పరిచే.

† తలాంతు అనగా—కొంచెము యెక్కువతక్కువ వేయిన్ని తొమ్మన్నూరు తులముల వెండియైనా బంగారమైనా.

‡ దీనారమనగా—కొంచెము యెక్కువ తక్కువ అయిదణాల నర కా వచ్చును.

అతని కాళ్ల మీద పడి నా యెడల వోరిమి చేస్తే
నీకు అంతా చెల్లింతునని అతని బతిమాలుకొనెను.
౩౦ అయితే అతడు వొప్పక వెళ్లి అప్పు చెల్లించే పర్యం
౩౧ తము చెరసాలలో అతని వేయించెను. గనుక
అతనితోటి పనివారు జరిగినవాటిని చూచి మిక్కిలీ
దుఃఖపడి వచ్చి జరిగిన వన్నిన్ని తమ యజమానునికి
౩౨ తెలియచేసిరి. అప్పుడు అతని యజమానుడు అతని
పిలిపించి—ఓ చెడ్డ నౌకరూ నీవు నన్ను వేడుకొని
నందున ఆ యప్పంతటి విషయమై నిన్ను క్షమించి
౩౩ తిని. నేను నీ యందు కరుణించిన ప్రకారము
నీవున్ను నీ తోటి పనివాని యందు కరుణించ
౩౪ వలెను గదా అని అతనితో చెప్పెను. అప్పుడు
అతని యజమానుడు కోపపడి తనకు అచ్చి యున్న
దంతా చెల్లించే పర్యంతము అతని బాధపరిచే
౩౫ వారికి అప్పగించెను. కాబట్టి మీలో ప్రతివాడు
న్ను తనతన సహోదరుని తప్పులను మీ హృదయ
ములలో క్షమించక పోతే ఆకాశములో వున్న నా
తండ్రి ఆ ప్రకారమే మీ యెడల చేసునని పలికెను.

## ౧౯ పర్వము.

యేసు యీ వాక్యములు పలికి చాలించిన
తర్వాత జరిగినదేమంటే ఆయన గలిలైయనుంచి
యొర్దానుకు అవతల వున్న యూదైయ ప్రాంత
౨ ములకు వచ్చెను. బహుజన సమూహములు ఆయ
నను వెంబడించెను గనుక ఆయన వారిని అక్కడ
స్వస్థపరిచెను.
౩ అప్పుడు పరిసైయులు ఆయన యొద్దికి వచ్చి
ఆయినను శోధిస్తూ—పురుషుడు తన భార్యను ప్రతి
హేతువు చేతను విడనాడుట న్యాయమా అని
౪ పలికిరి. అందుకు ఆయన—ఆదియందు పుట్టించి
౫ నవాడు వారిని స్త్రీ పురుషులుగా చేసెనన్నిన్ని యిం
దువల్ల పురుషుడు తలిదండ్రులను విడిచి తన భా
ర్యను హత్తుకొని వారిద్దరున్ను యేక మాంసముగా
వుండవలెనని చెప్పెనన్నిన్ని మీరు చదువలేదా.
౬ కాబట్టి వారు యికను యిద్దరుగా వుండక యేక
మాంసమై యున్నారు గనుక దేవుడు జతపరిచిన
దాని మనుష్యుడు వేరు చేయ కూడదని వారికి
౭ ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు వారు ఆలాగైతే
పరిత్యాగపత్రమిచ్చి ఆమెను విడనాడుటకు మోశే
౮ యెందుకు ఆజ్ఞాపించెనని ఆయనతో పలికిరి. అం
దుకు ఆయన—మోశే మీ హృదయ కాఠిన్యము
వల్ల మీ భార్యలను విడనాడుటకు సెలవిచ్చెను.
౯ అయితే ఆదినుంచి ఆలాగు వుండలేదు. మరిన్ని
వ్యభిచార నిమిత్తమేగాక తన భార్యను విడనాడి
మరి వొకతెను పెండ్లాడేవాడెవడో వాడు వ్యభి
చరిస్తున్నాడనిన్ని విడనాడబడిన ఆమెను పెండ్లా
డేవాడు వ్యభిచరిస్తున్నాడనిన్ని మీతో చెప్పుతు
న్నానని వారితో పలికెను.
ఆయన శిష్యులు—భార్యతో పురుషునికి సంబం ౧౦
ధము యీ విధముగా వుంటే పెండ్లాడుట మంచిది
కాదని ఆయనతో పలికిరి. అందుకు ఆయన—ఇది ౧౧
యెవరికి యివ్వబడునో వారేగాని అందరూ యీ
మాట అంగీకరించ నేరరు. యెందుకంటే తల్లి ౧౨
గర్భమునుంచి నపుంసకులై పుట్టినవారు కొందరు
కలరు మనుష్యులవల్ల నపుంసకులగా చేయబడిన
నపుంసకులు కొందరు కలరు. ఆకాశ రాజ్యముకొ
రకు తమ్ము తామే నపుంసకులగా చేసుకొన్న నపుంస
కులు కొందరు కలరు. అంగీకరించుటకు శక్తిగల
వాడు అంగీకరించునుగాక అని వారితో చెప్పెను.
అప్పుడు ఆయన వారి మీద చేతులు వుంచి ౧౩
ప్రార్థించే కొరకు చిన్న పిల్లలు ఆయన యొద్దికి
తేబడిరి అయితే శిష్యులు వారిని గద్దించిరి. అప్పు ౧౪
డు యేసు—చిన్న పిల్లలను ఆతంకపరచక వారిని
నా యొద్దికి రానివ్వండి యెందుకంటే ఆకాశ
రాజ్యము యీలాంటి వారిదని వారితో చెప్పి వారి ౧౫
మీద చేతులు వుంచి అక్కడనుంచి వెళ్లెను.
తరువాత యిదుగో వొకడు (ఆయన) యొద్దికి ౧౬
వచ్చి—మంచి బోధకుడా నిత్యజీవము నాకు కలిగే
కొరకు యే సత్కార్యము చేయవలెనని ఆయనతో
పలికెను. అందుకు ఆయన—నన్ను మంచివానిగా ౧౭
యెందుకు చెప్పుతున్నావు వొక్కడే అనగా దేవుడే
గాని మరి యెవడున్ను మంచివాడు కాడు. అయి
తే జీవములో ప్రవేశించుటకు నీవు కోరితే ఆజ్ఞలు
గైకొనుమని చెప్పినప్పుడు—అతడు యేవని ఆయ
నను అడిగెను. అందుకు యేసు—నరహత్య చేయ ౧౮
వద్దు. వ్యభిచరించవద్దు. దొంగిలవద్దు. అబద్ధ సా
క్ష్యము పలుకవద్దు. నీ తలిదండ్రులను ఘనపరుచు
ము. మరిన్ని నీ వలె నీ పొరుగువాని ప్రేమించ ౧౯
వలెననేవే యని చెప్పెను. అందుకు ఆ యౌవనస్థు ౨౦
డు—వీటినన్నిటినిన్ని నా బాల్యమునుంచి గైకొని
యున్నాను యికను నాకు కొదువ యేమని ఆయ
నను అడిగెను. అందుకు యేసు—పూర్ణుడవౌ ౨౧
టకు కోరితే నీవు వెళ్లి నీ ఆస్తిని అమ్మి దరిద్రులకు
యిమ్ము అప్పుడు ఆకాశమందు నీకు ధనము కలు
గును నీవు వచ్చి నన్ను వెంబడించుమని అతనితో
పలికెను. అయితే ఆ యౌవనస్థుడు ఆ మాట ౨౨

విని దుఃఖపడి వెళ్లెను యెందుకంటే మిక్కిలీ ఆస్తి
గలవాడై యుండెను.
౨౩ అప్పుడు యేసు—ధనవంతుడు ఆకాశరాజ్యము
లో దుర్లభముగా ప్రవేశించునని మీతో నిజమే
౨౪ చెప్పుతున్నాను. ధనవంతుడు దేవుని రాజ్యము
లో ప్రవేశించుటకంటే సూది బెజ్జములో వొంటె
దూరుట సుళువుగా వున్నదని తిరిగి మీతో చెప్పు
౨౫ తున్నానని తన శిష్యులతో పలికెను. శిష్యులు
దీని విని మిక్కిలీ ఆశ్చర్యపడి—యీలాగైతే యెవ
౨౬ డు రక్షణ పొంద గలడని పలికిరి. యేసు వారిని
చూచి—ఇది మనుష్యులకు అసాధ్యము అయితే
దేవునికి సమస్తమున్ను సాధ్యమని చెప్పెను.
౨౭ అప్పుడు పేతురు—ఇదుగో మేము సమస్తమున్ను
విడిచి నిన్ను వెంబడించితిమి గనుక మాకు యేమి
౨౮ కలుగునని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
యేసు పునర్జన్మమందు మనుష్యకుమారుడు తన
మహిమ సింహాసనము మీద కూచుండేటప్పుడు
నన్ను వెంబడించిన మీరున్ను పన్నెండు సింహాస
నములమీద కూర్చుండి ఇశ్రాయేలు పన్నెండు
౨౯ గోత్రములకు తీర్పు చేతురు. మరిన్ని నా నామము
కొరకు యిండ్లనైనా అన్నదమ్ములనైనా అక్కచె
ల్లెండ్లనైనా తండ్రినైనా తల్లినైనా భార్యనైనా
పిల్లలనైనా భూములనైనా విడిచిపెట్టిన ప్రతివా
డున్ను నూరంతలు యెక్కువ పొంది నిత్యజీవము
స్వతంత్రించుకొనును.

## ౨౦ పర్వము.

అయితే మొదటివారైన అనేకులు కడపటివా
రౌదురు కడపటివారు మొదటివారౌదురు. యేలా
గంటే ఆకాశ రాజ్యము యింటి యజమానుడైన
మనుష్యుని పోలియున్నది అతడు తన ద్రాక్షల
తోటలో పనివారిని కూలికి పెట్టుకొనే కొరకు
౨ ప్రొద్దుట బయిలు వెళ్లెను. దినమునకు వొక దీనా
రము చొప్పున పనివాండ్లతో వొడబడి ద్రాక్షల
౩ తోటలోకి వారిని పంపెను. తరువాత దాదా
పుగా మూడు ఘంటలకు బయిలు వెళ్లి సంతలో
వూరకే నిలిచియున్న మరి కొందరిని చూచి—
౪ మీరున్ను ద్రాక్షల తోటకు వెళ్లండి యేది న్యాయ
మో అది మీకు యిత్తునని వారితో చెప్పెను గనుక
౫ వారు వెళ్లిరి. తిరిగీ దాదాపుగా ఆరు ఘంటల
కున్ను తొమ్మిది ఘంటలకున్ను బయిలు వెళ్లి ఆలాగు
౬ చేసెను. మరిన్ని దాదాపుగా పదకొండు ఘంట
లకు బయిలువెళ్లి వూరకే నిలిచియున్న మరి కొంద
రిని చూచి—మీరు యిక్కడ దినమంతా యెందుకు
వూరకే నిలుస్తున్నారని వారితో పలికెను. అం ౭
దుకు వారు—యెవరున్ను మమ్మును కూలికి పెట్టు
కొన లేదనిరి. అందుకు అతడు—మీరున్ను ద్రాక్ష
లతోటకు వెళ్లండి యేది న్యాయమో అది మీకు
దొరుకునని వారితో చెప్పెను. సాయంకాలమై ౮
నప్పుడు ఆ ద్రాక్షల తోట యజమానుడు తన
పుగ్రాణపు వానితో—పనివాండ్లను పిలిచి కడపటి
వారు మొదలుకొని మొదటి వారి మట్టుకు వారికి
కూలి యిమ్మని చెప్పెను. అప్పుడు దాదాపుగా ౯
పదకొండు ఘంటలప్పుడు కూలికి పెట్టబడిన వారు
వచ్చి వొక్కొక దీనారము చొప్పున పుచ్చుకొనిరి.
అయితే మొదటి వారు వచ్చి తమకు యెక్కువ ౧౦
దొరుకునని తలంచుకొనిరి. అయితే వారున్ను
వొక్కొక దీనారము చొప్పున పుచ్చుకొనిరి. వారు ౧౧
పుచ్చుకొని—ఈ కడపటి వారు వొక ఘంట మా ౧౨
త్రమే పని చేసినప్పటికిన్ని దినముయొక్క భార
మున్ను యెండయున్ను సహించిన మాతో వారిని
సముల చేసితివని ఆ యింటి యజమానుని మీద
సణుగుకొనిరి. అయితే అతడు—స్నేహితుడా ౧౩
నీకు అన్యాయము నేను చేయలేదు నీవు నాయొద్ద
వొక దీనారమునకు వొడబడలేదా. నీది నీవు ౧౪
పుచ్చుకొని పొమ్ము నీకు యిచ్చిన ప్రకారమే యీ
కడపటి వానికిన్ని యిచ్చుటకు నాకు మనస్సు
కలదు. నాకు మనస్సు వచ్చినట్టు నా వాటిలో ౧౫
చేయుట న్యాయము కాదా. నేను మంచివాడ
నైనందున నీ కన్ను చెడ్డదై యున్నదా అని వారి
లో వొకనికి ప్రత్యుత్తరమిచ్చెను. ఈ ప్రకారము ౧౬
కడపటి వారు మొదటివారౌదురు మొదటివారు
కడపటివారౌదురు యెందుకంటే పిలువబడిన వారు
అనేకులు అయితే యేర్పరచబడినవారు కొందరని
వారితో చెప్పెను.
యేసు యెరూశలేముకు వెళ్లుతూ త్రోవలో ౧౭
పన్నెండుమంది శిష్యులను యేకాంతముగా పిలిచి—
ఇదుగో యెరూశలేముకు వెళ్లుతున్నాము అక్కడ ౧౮
మనుష్యకుమారుడు ప్రధానయాజకులకున్ను శాస్త్రు
లకున్ను అప్పగించబడును వారు ఆయనను మరణ
మునకు విధించి ఆయనను అపహసించుటకున్ను ౧౯
వారులతో కొట్టుటకున్ను శిలువ వేయుటకున్ను
అన్యజనులకు అప్పగింతురు. అయితే మూడో
దినమందు మళ్లీ లేచునని వారితో చెప్పెను.
అప్పుడు జెబెదై కుమారుల తల్లి తన కుమారు ౨౦
లతో కూడా ఆయన యొద్దికి వచ్చి నమస్కరించి
వొకదాని ఆయనను అడిగెను. అయితే ఆయన— ౨౧

నీవు యేమి కోరుతున్నావని చెప్పినప్పుడు ఆమె—
నీ రాజ్యమందు యీ నా యిద్దరు కుమారులను
నీ కుడితట్టు వొకనిన్ని నీ యెడమతట్టు వొకనిన్ని
౨౨ కూర్చుండనిమ్మని ఆయనతో పలికెను. అయితే
యేసు-మీరు అడిగినది మీకు తెలియదు నేను తాగ
బోయే గిన్నెతో తాగుటకైనా లేక నేను పొందు
తున్న స్నానము పొందుటకైనా మీకు శక్తి కలదా
౨౩ అని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు వారు—శక్తికల
దనిరి. అప్పుడు ఆయన—మీరు నా గిన్నెలో తా
గుదురు నేను పొందుతున్న స్నానము పొందుదురు
అయితే నా కుడితట్టున్ను నా యెడమతట్టున్ను
కూర్చుండుట నా తండ్రిచేత యెవరికి సిద్ధపరచ
బడెనో వారికే గాని మరి యెవరికిన్ని యిచ్చుటకు
౨౪ నాది కాదని చెప్పెను. పదిమంది దాని విని ఆ
౨౫ యిద్దరి సహోదరుల మీద కోపపడిరి. అయితే
యేసు వారిని తన యొద్దికి పిలిచి—అన్యజనుల అధి
పతులు వారి మీద దొరతనము చేస్తున్నారు గొప్ప
వారు వారి మీద అధికారము జరిగిస్తున్నారని
౨౬ మీకు తెలుసును. మీలో ఆలాగు వుండకూడదు
అయితే మీలో యెవడైనా గొప్పవాడవుటకు
కోరితే అతడు మీ పరిచారకుడై యుండవలెను.
౨౭ మీలో యెవడైనా ముఖ్యుడవుటకు కోరితే అతడు
౨౮ మీ దాసుడై యుండవలెను. ఈలాగే మనుష్య
కుమారుడు పరిచర్య చేయుటకున్ను అనేకుల కొ
రకు విమోచన క్రయధనముగా తన ప్రాణము
యిచ్చుటకున్ను వచ్చెను గాని పరిచర్య పొందుటకు
కాదని చెప్పెను.

౨౯ వారు యెరిఖోనుంచి బయిలువెళ్లుతూ వుండగా
బహుజన సమూహము ఆయనను వెంబడించెను.
౩౦ అప్పుడు యిదుగో తోవపక్కను కూర్చున్న యిద్దరు
గుడ్డివారు యేసు యీలాగు వెళ్లుతున్నాడని విని—
దావీదు కుమారుడవైన ప్రభువా మమ్మును కరుణిం
౩౧ చుమని నోరెత్తి పలికిరి. వారు వూరకుండుటకు
సమూహము వారిని గద్దించెను. అయితే వారు—
దావీదు కుమారుడవైన ప్రభువా మమ్మును కరుణించు
౩౨ మని మరీ యెక్కువగా నోరెత్తి పలికిరి. అప్పుడు
యేసు నిలిచి వారిని పిలిచి—నేను మీ కొరకు
౩౩ యేమి చేయుటకు కోరుతున్నారని అడిగెను. అం
దుకు వారు—ఓ ప్రభువా మా కండ్లు తెరవబడు
౩౪ టకే అని ఆయనతో చెప్పిరి. అప్పుడు యేసు
కనికరపడి వారి కన్నులు ముట్టెను. వెంటనే వారి
కన్నులు దృష్టిపొందెను. అప్పుడు వారు ఆయ
నను వెంబడించిరి.

## ౨౧ పర్వము.

తర్వాత యెరూశలేముకు సమీపిస్తూ ఒలీవ ౧
చెట్ల కొండ దగ్గిర వున్న బేత్ఫగేకు చేరినప్పుడు
యేసు—మీ యెదుట వున్న పల్లెకు వెళ్లండి వెం ౨
టనే కట్టబడిన వొక గాడిదెయున్ను దానితో వున్న
వొక పిల్లయున్ను కనుగొందురు వాటిని విప్పి నా
యొద్దికి తీసుకొని రండి యెవడైనా మీతో యేమై ౩
నా పలికితే అవి ప్రభువుకు కావలసి యున్నవని
చెప్పండి వెంటనే అతడు వాటిని పంపునని యిద్దరు
శిష్యులతో చెప్పి వారిని పంపెను.—ఇదుగో నీ
రాజు గాడిదెను—అనగా భారవాహక పశువు ౪
యొక్క పిల్లయైన చిన్న గాడిదెను యెక్కి నీ యొద్దికి ౫
సాత్వికుడై వస్తున్నాడని సీయోను కొమార్తెతో
చెప్పండని ప్రవక్త ద్వారా పలికించబడినది నెరవేరే
కొరకు యిదంతా జరిగెను. శిష్యులు వెళ్లి యేసు ౬
వారికి ఆజ్ఞాపించిన ప్రకారము చేసి ఆ గాడిదెను ౭
న్ను గాడిదె పిల్లనున్ను తీసుకొనివచ్చి వాటి మీద
తమ బట్టలు వేసి వాటి మీద ఆయనను యెక్కిం
చిరి. మరిన్ని అత్యధికమైన జనసమూహము తన ౮
బట్టలు దారి పొడుగున పరిచెను. మరి కొందరు
చెట్లకొమ్మలు నరికి దారి పొడుగున పరిచిరి. ఆ ౯
జనసమూహములలో ముందు నడిచేవారున్ను వెనుక
వచ్చేవారున్ను—దావీదు కుమారునికి హోసన్నా!
ప్రభువుయొక్క పేరట వచ్చేవాడు స్తుతించబడును
గాక! సర్వోన్నతమైన వాటిలో హోసన్నా!
అని నోరెత్తి పలికిరి.

ఆయన యెరూశలేములోకి వచ్చినప్పుడు పట్టణ ౧౦
మంతా కలతపడి—ఈయన యెవడని అడిగిరి.
అందుకు ఆ జనసమూహములు—ఈయన గలిలై ౧౧
యలో వున్న నజరేతుయొక్క ప్రవక్తయైన యేసు
అని చెప్పెను. మరిన్ని యేసు దేవుని గుడిలోకి ౧౨
వెళ్లి గుడిలో క్రయ విక్రయములు చేసేవారినంద
రినిన్ని వెళ్లగొట్టి రూకలు మార్చేవారి బల్లలనున్ను
పావురములు అమ్మేవారి పీఠములనున్ను పడదోసి— ౧౩
నా యిల్లు ప్రార్థన యిల్లు అనబడునని వ్రాయ
బడియున్నది అయితే మీరు దాని దొంగల గుహ
గా చేసితిరని వారితో చెప్పెను. అప్పుడు గుడ్డి ౧౪
వారున్ను కుంటివారున్ను గుడిలో ఆయన యొద్దికి
వచ్చిరి. ఆయన వారిని స్వస్థపరిచెను. అప్పుడు ౧౫
ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను ఆయన చేసిన
అద్భుతములనున్ను—దావీదు కుమారునికి హో
సన్నా అని గుడిలో నోరెత్తి పలుకుతూవున్న
చిన్నవారినిన్ని చూచి కోపము తెచ్చుకొని—వీరు ౧౬

నీవు యేమి కోరుతున్నావని చెప్పినప్పుడు ఆమె—
నీ రాజ్యమందు యీ నా యిద్దరు కుమారులను
నీ కుడితట్టు వొకనిన్ని నీ యెడమతట్టు వొకనిన్ని
౨౨ కూర్చుండనిమ్మని ఆయనతో పలికెను. అయితే
యేసు-మీరు అడిగినది మీకు తెలియదు నేను తాగ
బోయే గిన్నెలో తాగుటకైనా లేక నేను పొందు
తున్న స్నానము పొందుటకైనా మీకు శక్తి కలదా
౨౩ అని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు వారు—శక్తికల
దనిరి. అప్పుడు ఆయన—మీరు నా గిన్నెలో తా
గుదురు నేను పొందుతున్న స్నానము పొందుదురు
అయితే నా కుడితట్టున్ను నా యెడమతట్టున్ను
కూర్చుండుట నా తండ్రిచేత యెవరికి సిద్ధపరచ
బడెనో వారికే గాని మరి యెవరికిన్ని యిచ్చుటకు
౨౪ నాది కాదని చెప్పెను. పదిమంది దాని విని ఆ
౨౫ యిద్దరి సహోదరుల మీద కోపపడిరి. అయితే
యేసు వారిని తన యొద్దికి పిలిచి—అన్యజనుల అధి
పతులు వారి మీద దొరతనము చేస్తున్నారు గొప్ప
వారు వారి మీద అధికారము జరిగిస్తున్నారని
౨౬ మీకు తెలుసును. మీలో అలాగు వుండకూడదు
అయితే మీలో యెవడైనా గొప్పవాడవుటకు
కోరితే అతడు మీ పరిచారకుడై యుండవలెను.
౨౭ మీలో యెవడైనా ముఖ్యుడవుటకు కోరితే అతడు
౨౮ మీ దాసుడై యుండవలెను. ఈలాగే మనుష్య
కుమారుడు పరిచర్య చేయుటకున్ను అనేకుల కొ
రకు విమోచన క్రయధనముగా తన ప్రాణము
యిచ్చుటకున్ను వచ్చెను గాని పరిచర్య పొందుటకు
కాదని చెప్పెను.

౨౯ వారు యెరిఖోనుంచి బయిలువెళ్లుతూ వుండగా
బహుజన సమూహము ఆయనను వెంబడించెను.
౩౦ అప్పుడు యిదుగో తోవపక్కను కూర్చున్న యిద్దరు
గుడ్డివారు యేసు యీలాగు వెళ్లుతున్నాడని విని—
దావీదు కుమారుడవైన ప్రభువా మమ్మును కరుణిం
౩౧ చుమని నోరెత్తి పలికిరి. వారు వూరకుండుటకు
సమూహము వారిని గద్దించెను. అయితే వారు—
దావీదు కుమారుడవైన ప్రభువా మమ్మును కరుణించు
౩౨ మని మరీ యెక్కువగా నోరెత్తి పలికిరి. అప్పుడు
యేసు నిలిచి వారిని పిలిచి—నేను మీ కొరకు
౩౩ యేమి చేయుటకు కోరుతున్నారని అడిగెను. అం
దుకు వారు—ఓ ప్రభువా మా కండ్లు తెరవబడు
౩౪ టకే అని ఆయనతో చెప్పిరి. అప్పుడు యేసు
కనికరపడి వారి కన్నులు ముట్టెను. వెంటనే వారి
కన్నులు దృష్టిపొందెను. అప్పుడు వారు ఆయ
నను వెంబడించిరి.

## ౨౧ పర్వము.

తర్వాత యెరూశలేముకు సమీపిస్తూ ఒలీవ ౧
చెట్ల కొండ దగ్గిర వున్న బెత్ఫగేకు చేరినప్పుడు
యేసు—మీ యెదుట వున్న పల్లెకు వెళ్లండి వెం ౨
టనే కట్టబడిన వొక గాడిదెనున్ను దానితో వున్న
వొక పిల్లనున్ను కనుగొందురు వాటిని విప్పి నా
యొద్దికి తీసుకొని రండి యెవడైనా మీతో యేమై ౩
నా పలికితే అవి ప్రభువుకు కావలసి యున్నవని
చెప్పండి వెంటనే అతడు వాటిని పంపునని యిద్దరు
శిష్యులతో చెప్పి వారిని పంపెను.—ఇదుగో నీ
రాజు గాడిదెను—అనగా భారవాహక పశువు ౪
యొక్క పిల్లయైన చిన్న గాడిదెను యెక్కి నీ యొద్దికి ౫
సాత్వికుడై వస్తున్నాడని సీయోను కొమార్తెతో
చెప్పండని ప్రవక్త ద్వారా పలికించబడినది నెరవేరే
కొరకు యిదంతా జరిగెను. శిష్యులు వెళ్లి యేసు ౬
వారికి ఆజ్ఞాపించిన ప్రకారము చేసి ఆ గాడిదెను ౭
న్ను గాడిదె పిల్లనున్ను తీసుకొనివచ్చి వాటి మీద
తమ బట్టలు వేసి వాటి మీద ఆయనను యెక్కిం
చిరి. మరిన్ని అత్యధికమైన జనసమూహము తమ ౮
బట్టలు దారి పొడుగున పరిచెను. మరి కొందరు
చెట్లకొమ్మలు నరికి దారి పొడుగున పరిచిరి. ఆ ౯
జనసమూహములలో ముందు నడిచేవారున్ను వెనుక
వచ్చేవారున్ను—దావీదు కుమారునికి హోసన్నా!
ప్రభువుయొక్క పేరట వచ్చేవాడు స్తుతించబడును
గాక! సర్వోన్నతమైన వాటిలో హోసన్నా!
అని నోరెత్తి పలికిరి.

ఆయన యెరూశలేములోకి వచ్చినప్పుడు పట్టణ ౧౦
మంతా కలతపడి—ఈయన యెవడని అడిగిరి.
అందుకు ఆ జనసమూహములు—ఈయన గలిలై ౧౧
యలో వున్న నజరెతుయొక్క ప్రవక్తయైన యేసు
అని చెప్పెను. మరిన్ని యేసు దేవుని గుడిలోకి ౧౨
వెళ్లి గుడిలో క్రయ విక్రయములు చేసేవారినంద
రినిన్ని వెళ్లగొట్టి రూకలు మార్చేవారి బల్లలనున్న
పావురములు అమ్మేవారి పీఠములనున్న పడదోసి— ౧౩
నా యిల్లు ప్రార్థన యిల్లు అనబడునని వ్రాయ
బడియున్నది అయితే మీరు దాని దొంగల గుహ
గా చేసితిరని వారితో చెప్పెను. అప్పుడు గుడ్డి ౧౪
వారున్ను కుంటివారున్ను గుడిలో ఆయన యొద్దికి
వచ్చిరి. ఆయన వారిని స్వస్థపరిచెను. అప్పుడు ౧౫
ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను ఆయన చేసిన
అద్భుతములనున్ను—దావీదు కుమారునికి హోసా
సన్నా అని గుడిలో నోరెత్తి పలుకుతూవున్న
చిన్నవారినిన్ని చూచి కోపము తెచ్చుకొని—వీరు ౧౬

నీవు యేమి కోరుతున్నావని చెప్పినప్పుడు ఆమె—
నీ రాజ్యమందు యీ నా యిద్దరు కుమారులను
నీ కుడితట్టు వొకనిన్ని నీ యెడమతట్టు వొకనిన్ని
౨౨ కూర్చుండనిమ్మని ఆయనతో పలికెను. అయితే
యేసు-మీరు అడిగినది మీకు తెలియదు నేను తాగ
బోయే గిన్నెతో త్రాగుటకైనా లేక నేను పొందు
తున్న స్నానము పొందుటకైనా మీకు శక్తి కలదా
౨౩ అని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు వారు—శక్తికల
దనిరి. అప్పుడు ఆయన—మీరు నా గిన్నెతో తా
గుదురు నేను పొందుతున్న స్నానము పొందుదురు
అయితే నా కుడితట్టున్ను నా యెడమతట్టున్ను
కూర్చుండుట నా తండ్రిచేత యెవరికి సిద్ధపరచ
బడెనో వారికే గాని మరి యెవరికిన్ని యిచ్చుటకు
౨౪ నాది కాదని చెప్పెను. పదిమంది దాని విని ఆ
౨౫ యిద్దరి సహోదరుల మీద కోపపడిరి. అయితే
యేసు వారిని తన యొద్దికి పిలిచి—అన్యజనుల అధి
పతులు వారి మీద దొరతనము చేస్తున్నారు గొప్ప
వారు వారి మీద అధికారము జరిగిస్తున్నారని
౨౬ మీకు తెలుసును. మీలో ఆలాగు వుండకూడదు
అయితే మీలో యెవడైనా గొప్పవాడవుటకు
కోరితే అతడు మీ పరిచారకుడై యుండవలెను.
౨౭ మీలో యెవడైనా ముఖ్యుడవుటకు కోరితే అతడు
౨౮ మీ దాసుడై యుండవలెను. ఈలాగే మనుష్య
కుమారుడు పరిచర్య చేయుటకున్ను అనేకుల కొ
రకు విమోచన క్రయధనముగా తన ప్రాణము
యిచ్చుటకున్ను వచ్చెను గాని పరిచర్య పొందుటకు
కాదని చెప్పెను.

౨౯ వారు యెరిఖోనుంచి బయిలువెళ్లుతూ వుండగా
బహుజన సమూహము ఆయనను వెంబడించెను.
౩౦ అప్పుడు యిదుగో తోవపక్కను కూర్చున్న యిద్దరు
గుడ్డివారు యేసు యీలాగు వెళ్లుతున్నాడని విని—
దావీదు కుమారుడవైన ప్రభువా మమ్మును కరుణిం
౩౧ చుమని నోరెత్తి పలికిరి. వారు వూరకుండుటకు
సమూహము వారిని గద్దించెను. అయితే వారు—
దావీదు కుమారుడవైన ప్రభువా నుమ్మును కరుణించు
౩౨ మని మరీ యెక్కువగా నోరెత్తి పలికిరి. అప్పుడు
యేసు నిలిచి వారిని పిలిచి—నేను మీ కొరకు
౩౩ యేమి చేయుటకు కోరుతున్నారని అడిగెను. అం
దుకు వారు—ఓ ప్రభువా మా కండ్లు తెరవబడు
౩౪ టకే అని ఆయనతో చెప్పిరి. అప్పుడు యేసు
కనికరపడి వారి కన్నులు ముట్టెను. వెంటనే వారి
కన్నులు దృష్టిపొందెను. అప్పుడు వారు ఆయ
నను వెంబడించిరి.

## ౨౧ పర్వము.

తర్వాత యెరూశలేముకు సమీపిస్తూ ఒలీవ ౧
చెట్ల కొండ దగ్గిర వున్న బెత్ఫగేకు చేరినప్పుడు
యేసు—మీ యెదుట వున్న పల్లెకు వెళ్లండి వెం ౨
టనే కట్టబడిన వొక గాడిదెనున్ను దానితో వున్న
వొక పిల్లనున్ను కనుగొందురు వాటిని విప్పి నా
యొద్దికి తీసుకొని రండి యెవడైనా మీతో యేమై ౩
నా పలికితే అవి ప్రభువుకు కావలసి యున్నవని
చెప్పండి వెంటనే అతడు వాటిని పంపునని యిద్దరు
శిష్యులతో చెప్పి వారిని పంపెను.—ఇదుగో నీ
రాజు గాడిదెను—అనగా భారవాహక పశువు ౪
యొక్క పిల్లయైన చిన్న గాడిదెను యెక్కి నీ యొద్దికి ౫
సాత్వికుడై వస్తున్నాడని సీయోను కొమార్తెతో
చెప్పండని ప్రవక్త ద్వారా పలికించబడినది నెరవేరే
కొరకు యిదంతా జరిగెను. శిష్యులు వెళ్లి యేసు ౬
వారికి ఆజ్ఞాపించిన ప్రకారము చేసి ఆ గాడిదెను ౭
న్ను గాడిదె పిల్లనున్ను తీసుకొనివచ్చి వాటి మీద
తమ బట్టలు వేసి వాటి మీద ఆయనను యెక్కిం
చిరి. మరిన్ని అత్యధికమైన జనసమూహము తన ౮
బట్టలు దారి పొడుగున పరిచెను. మరి కొందరు
చెట్లకొమ్మలు నరికి దారి పొడుగున పరిచిరి. ఆ ౯
జనసమూహములలో ముందు నడిచేవారున్ను వెనుక
వచ్చేవారున్ను—దావీదు కుమారునికి హోసన్నా!
ప్రభువుయొక్క పేరట వచ్చేవాడు స్తుతించబడును
గాక! సర్వోన్నతమైన వాటిలో హోసన్నా!
అని నోరెత్తి పలికిరి.

ఆయన యెరూశలేములోకి వచ్చినప్పుడు పట్టణ ౧౦
మంతా కలతపడి—ఈయన యెవడని అడిగిరి.
అందుకు ఆ జనసమూహములు—ఈయన గలిలై ౧౧
యలో వున్న నజరేతుయొక్క ప్రవక్తయైన యేసు
అని చెప్పెను. మరిన్ని యేసు దేవుని గుడిలోకి ౧౨
వెళ్లి గుడిలో క్రయ విక్రయములు చేసేవారినంద
రినిన్ని వెళ్లగొట్టి రూకలు మార్చేవారి బల్లలనున్ను
పావురములు అమ్మేవారి పీఠములనున్ను పడదోసి— ౧౩
నా యిల్లు ప్రార్థన యిల్లు అనబడునని వ్రాయ
బడియున్నది అయితే మీరు దాని దొంగల గుహ
గా చేసితిరని వారితో చెప్పెను. అప్పుడు గుడ్డి ౧౪
వారున్ను కుంటివారున్ను గుడిలో ఆయన యొద్దికి
వచ్చిరి. ఆయన వారిని స్వస్థపరిచెను. అప్పుడు ౧౫
ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను ఆయన చేసిన
అద్భుతములనున్ను—దావీదు కుమారునికి హో
సన్నా అని గుడిలో నోరెత్తి పలుకుతూవున్న
చిన్నవారినిన్ని చూచి కోపము తెచ్చుకొని—వీరు ౧౬

పలుకుతున్నదాని వింటున్నావా అని ఆయనను
అడిగిరి. అందుకు యేసు—అవును బాలులయొక్క
యున్ను పసిపిల్లలయొక్కయున్ను నోటిలోనుంచి
స్తోత్రము సంపూర్తిగా చేసితివనే దాని మీరు యె
న్నడున్ను చదువలేదా అని వారితో చెప్పెను.
౧౭ అప్పుడు ఆయన వారిని విడిచి పట్టణమునుంచి
బేథనియకు బయిలువెళ్లి అక్కడ బసచేసెను.

౧౮ ఉదయమందు ఆయన పట్టణమునకు తిరిగీ
వెళ్లుతూ వుండగా ఆయనకు ఆకలి పుట్టెను.
౧౯ అప్పుడు తోవపక్కను వొంటిగా వున్న అంజూరపు
చెట్టు చూచి దాని యొద్దికి వచ్చి ఆకులు మాత్రమే
గాక దానియందు మరి యేమిన్ని కనుగొనలేదు
గనుక—ఇక మీదట నీకు యెప్పుడున్ను ఫలము
పుట్టక వుండును గాక అని దానితో పలికెను.
వెంటనే ఆ అంజూరపుచెట్టు వాడిపోయెను.
౨౦ శిష్యులు దీని చూచి ఆశ్చర్యపడి—అంజూరపు
చెట్టు యెంత శీఘ్రముగా వాడిపోయెనని చెప్పు
౨౧ కొనిరి. అందుకు యేసు—మీరు విశ్వాసము గల
వారై సందేహ పడకుంటే యీ అంజూరపు చెట్టు
కు జరిగినది చేయుట మాత్రమే కాదు—నీవు యెత్త
బడి సముద్రములో పడవేయబడుదువు గాక అని
యీ పర్వతముతో చెప్పితే ఆలాగు అవునని మీ
౨౨ తో నిజమే చెప్పుతున్నాను. మరిన్ని మీరు విశ్వా
సము గలవారై ప్రార్థనవల్ల యేవి అడుగుదురో
వాటినన్నిటినిన్ని పొందుదురని వారికి ప్రత్యుత్తర
మిచ్చెను.

౨౩ ఆయన గుడిలో ప్రవేశించి బోధిస్తూ వున్న
ప్పుడు ప్రధాన యాజకులున్ను ప్రజల పెద్దలున్ను
ఆయనయొద్దికి వచ్చి—యే అధికారమువల్ల వీటిని
చేస్తున్నావు యీ అధికారము నీకు యెవడు యి
౨౪ చ్చెను అని అడిగిరి. అందుకు యేసు—నేనున్ను
మిమ్మును వొక మాట అడుగుదును అది మీరు
నాతో చెప్పితే నేనున్ను యే అధికారమువల్ల వీటిని
౨౫ చేస్తున్నానో అది మీతో చెప్పుదును—యోహాను
స్నానము యెక్కడనుంచి కలిగెను ఆకాశమువల్ల
నా మనుష్యులవల్లనా అని వారికి ప్రత్యుత్తరమి
చ్చెను అయితే వారు—మనము ఆకాశమువల్లనని
యంటే ఆయన—అది గనుక మీరు ఆయనను యెం
౨౬ దుకు నమ్మ లేదని మనతో చెప్పును. మనుష్యుల
వల్లననియంటే జనులకు భయపడుదుము యెందు
కంటే అందరున్ను యోహానును ప్రవక్త అని చెప్పు
౨౭ తున్నారని తమలోతాము ఆలోచించుకొని—మాకు
తెలియదని యేసుకు ప్రత్యుత్తరమిచ్చిరి. అప్పుడు
ఆయన—నేనున్ను యే అధికారమువల్ల వీటిని చేస్తు
న్నానో అది మీతో చెప్పను. అయితే మీకు ౨౮
యేమి తోస్తున్నది—వొక మనుష్యునికి యిద్దరు
కుమారులు వుండిరి. ఆయన మొదటి వాని యొ
ద్దికి వచ్చి—కుమారుడా నీవు వెళ్లి యీ దినమున నా
ద్రాక్షల తోటలో పని చేయుమని పలికెను.
అందుకు అతడు—నాకు మనస్సు లేదని ప్రత్యుత్త ౨౯
రమిచ్చి తర్వాత పశ్చాత్తాపపడి వెళ్లెను. ఆయన ౩౦
రెండో వాని యొద్దికి వచ్చి ఆ ప్రకారమే చెప్పి
నప్పుడు అతడు—ప్రభువా నేను (వెళ్లుతున్నాను)
అని ప్రత్యుత్తరమిచ్చెను గాని వెళ్లలేదు. ఈ ౩౧
యిద్దరిలో యెవడు తండ్రి యిష్టము చొప్పున
చేసెనని అడిగెను. అందుకు వారు—మొదటివాడే
అని ఆయనతో చెప్పిరి. యేసు వారితో పలికిన
దేమంటే—సుంకరులున్ను వేశ్యలున్ను మీకంటే
ముందుగా దేవుని రాజ్యమునకు పోగుతున్నారని
మీతో నిజమే చెప్పుతున్నాను యెందుకంటే ౩౨
యోహాను నీతి మార్గమున మీ యొద్దికి వచ్చెను
మీరు ఆయనను నమ్మలేదు అయితే సుంకరులున్ను
వేశ్యలున్ను ఆయనను నమ్మిరి. మీరు దాని చూ
చిన తర్వాత ఆయనను నమ్మే కొరకు పశ్చాత్తాప
పడలేదు.

మరియొక వుపమానము వినండి—ఇంటి యజ ౩౩
మానుడైన వొక మనుష్యుడు వుండెను. అతడు
ద్రాక్షల తోట నాటించి దాని చుట్టూ కంచె వే
యించి అందులో ద్రాక్షల తొట్టి తొలిపించి
అరప కట్టించి దాని కాపులకు గుత్తకిచ్చి పరదేశ
మునకు వెళ్లెను. పండ్ల కాలము సమీపించినప్పుడు ౩౪
దాని పండ్లను పుచ్చుకొనుటకు ఆ కాపుల యొద్దికి
తన నౌకరులను పంపెను. అప్పుడు ఆ కాపులు ౩౫
ఆయన నౌకరులను పట్టుకొని యొకని కొట్టిరి మరి
యొకని చంపిరి మరి యొకని మీద రాళ్లు రువ్విరి.
మళ్లీ అతడు మునుపటి వారికంటే యెక్కువగా ౩౬
వేరే నౌకరులను పంపెను. వారు వీరినిన్ని ఆ
ప్రకారమే చేసిరి. తుదకు—నా కుమారుని సన్మా ౩౭
నింతురేమోయని అనుకొని తన కుమారుని వారియొ
ద్దికి పంపెను. అయితే ఆ కాపులు ఆ కుమారుని ౩౮
చూచి—ఇతడు ఆస్తికర్త అతని చంపి అతని ఆస్తి
కర్తృత్వము ఆక్రమించుకొందము రండని తమలో
తాము అనుకొని అతని పట్టుకొని ద్రాక్షలతోట ౩౯
వెలుపట వేసి చంపిరి గనుక ఆ ద్రాక్షలతోట యజ ౪౦
మానుడు వచ్చినప్పుడు ఆ కాపులను యేమి చేసు
నని (వారిని అడిగెను.) అందుకు వారు—ఆ దుష్టు ౪౧

లను కఠినముగా సంహరించి అతనికి ఫలములు
వాటి కాలముల యందు యిచ్చే వేరే కాపులకు ఆ
ద్రాక్షలతోట గుత్తకిచ్చునని ఆయనతో పలికిరి.
౪౨ అప్పుడు యేసు—ఇల్లు కట్టేవారు యే రాతిని తృ
ణీకరించిరో అదే మూలకు తలగా వుండెను యిది
ప్రభువు వల్లనే కలిగెను మన కండ్లకు ఆశ్చర్యమై
యున్నదని మీరు లేఖనములలో యెన్నడున్ను
౪౩ చదువ లేదా. కాబట్టి దేవుని రాజ్యము మీయొ
ద్దనుంచి తీయబడి దాని ఫలమిచ్చే జనులకు యివ్వ
౪౪ బడునని మీతో చెప్పుతున్నాను. మరిన్ని యీ
రాతిమీద పడేవాడు నలిగి పోవును అయితే అది
యెవని మీద పడునో వాని పొడి చేసునని వారి
తో పలికెను.

౪౫ ప్రధాన యాజకులున్ను ఫరిసైయులున్ను ఆ
యన వుపమానములను విని తమ్మును గురించి మాట్లా
౪౬ డెనని తెలుసుకొనిరి. అయితే ఆయనను పట్టుకొ
నుటకు కోరిరి గాని జనులకు భయపడిరి యెందు
కంటే వారు ఆయనను ప్రవక్తగా యెంచిరి.

## ౨౨ పర్వము.

యేసు తిరిగీ వుపమానములవల్ల వారితో ప్రత్యు
౨ త్తరము చెప్పినదేమంటే—ఆకాశ రాజ్యము తన
కుమారునికి పెండ్లి విందుచేసిన వొక రాజును పోలి
౩ యున్నది. ఆయన పిలువబడిన వారిని ఆ విందుకు
పిలుచుటకు తన నౌకరులను పంపెను. అయితే
౪ వారు వచ్చుటకు మనస్సు లేక వుండిరి. తిరిగీ
ఆయన—ఇదుగో నా భోజనము సిద్ధపరిచి యు
న్నాను నా యెద్లున్ను కొవ్విన పశువులున్ను చం
పబడి అంతా సిద్ధమై యున్నది పెండ్లి విందుకు
రండని పిలువబడిన వారితో చెప్పుటకు వేరే నౌ
౫ కరులను పంపెను. అయితే వారు అశ్రద్ధచేసి
వొకడు తన పొలమునకున్ను మరి యొకడు తన వర్తక
౬ మునకున్ను వెళ్లిరి. తక్కినవారు అతని నౌకరు
౭ లను పట్టుకొని అవమానపరిచి చంపిరి. రాజు దీని
విని కోపపడి తన దండును పంపి ఆ నరహంతకు
లను నాశము చేయించి వారి పట్టణము కాల్చివే
౮ సెను. అప్పుడు ఆయన—పెండ్లి విందు సిద్ధమై
యున్నది అయితే పిలువబడినవారు యోగ్యులు
౯ కారు గనుక రాజమార్గములకు వెళ్లి మీరు చూచే
వారినందరినిన్ని పెండ్లి విందుకు పిలువండని తన
౧౦ నౌకరులతో చెప్పెను. కాబట్టి ఆ నౌకరులు
మార్గములకు వెళ్లి చెడ్డవారే గాని మంచివారే
గాని తమకు అగుపడే వారినందరినిన్ని పోగుచేసిరి
అప్పుడు కూచున్నవారితో ఆ విందు నిండెను.
రాజు కూచున్న వారిని చూచే కొరకు లోపటికి ౧౧
వచ్చి అక్కడ పెండ్లి వస్త్రము వేసుకొనని వొక
మనుష్యుని చూచి—స్నేహితుడా పెండ్లి వస్త్రము ౧౨
లేక యిక్కడికి యేలాగు వచ్చితివని అతనితో
చెప్పెను అప్పుడు అతడు మౌనియై యుండెను.
అప్పుడు రాజు—ఇతని కాళ్లు చేతులు కట్టి యితని ౧౩
మోసుకొని పోయి వెలపటి చీకటిలో పడవే
యండి. అక్కడ యేడ్పున్ను పండ్లు కొరుకుట
యున్ను వుండునని పరిచారకులతో చెప్పెను—
యెందుకంటే పిలువబడినవారు అనేకులు యేర్ప ౧౪
రచబడినవారు కొందరే అని పలికెను.

అప్పుడు ఫరిసైయులు వెళ్లి ఆయనను మాట ౧౫
వల్ల యేలాగు చిక్కుపరచ వచ్చునో అది ఆలో
చించి—బోధకుడా నీవు మనుష్యుల ముఖము చూ ౧౬
డవు గనుక నీవు సత్యవంతుడవై యెవని గూర్చి
న్ని లక్ష్యపెట్టక దేవుని మార్గమును నిజముగా
బోధిస్తున్నావని యెరుగుదుము. కాబట్టి నీకు యే ౧౭
లాగు తోస్తున్నదో అది మాతో చెప్పుము కైసరుకు
పన్ను యిచ్చుట న్యాయమా కాదా అని చెప్పు
టకు హేరోదీయులతో తమ శిష్యులను ఆయన
యొద్దికి పంపిరి. అయితే యేసు వారి చెడుతనము ౧౮
యెరిగి—ఓ వేషధారులారా నన్ను యెందుకు శోధి
స్తున్నారు పన్ను ముద్రిక వొకటి నాకు చూపం ౧౯
డని వారితో చెప్పినప్పుడు వారు ఆయన యొద్దికి
వొక దీనారము తెచ్చిరి. అప్పుడు ఆయన—ఈ ౨౦
స్వరూపమున్ను పై వ్రాతయున్ను యెవరివని వా
రిని అడిగెను అప్పుడు వారు—కైసరువని చెప్పిరి. ౨౧
అందుకు ఆయన—కాబట్టి కైసరునివి కైసరుకున్ను
దేవునివి దేవునికిన్ని చెల్లించండని వారితో పలి
కెను. వారు దీని విని ఆశ్చర్యపడి ఆయనను ౨౨
విడిచి వెళ్లిరి.

ఆ దినమందు పునరుత్థానము లేదని చెప్పే ౨౩
సద్దూకైయులు ఆయన యొద్దికి వచ్చి ఆయనను
అడిగినదేమంటే—బోధకుడా యెవడైనా పిల్లలు
లేక చనిపోయినట్టయితే అతని సహోదరుడు ౨౪
అతని భార్యను పెండ్లాడి తన సహోదరునికి సం
తానము కలుగ చేయ వలెనని మోశే చెప్పెను.
ఆ చొప్పున మాలో యేడుగురు సహోదరులు ౨౫
వుండిరి మొదటివాడు పెండ్లాడి చనిపోయెను అత
నివల్ల సంతానము లేనందున తన భార్యను తన
సహోదరునికి విడిచెను. యేడోవాని మట్టుకు ౨౬
రెండో వాడున్ను మూడో వాడున్ను మొదలైన
వారు యీలాగే జరిగించిరి. అందరి వెనుక ఆ ౨౭

లను కఠినముగా సంహరించి అతనికి ఫలములు
వాటి కాలముల యందు యిచ్చే వేరే కాపులకు ఆ
ద్రాక్షలతోట గుత్తకిచ్చునని ఆయనతో పలికిరి.
౪౨ అప్పుడు యేసు—ఇల్లు కట్టేవారు యే రాతిని త్ర
ణీకరించిరో అదే మూలకు తలగా వుండెను యిది
ప్రభువు వల్లనే కలిగెను మన కండ్లకు ఆశ్చర్యమై
యున్నదని మీరు లేఖనములలో యెన్నడున్ను
౪౩ చదువ లేదా. కాబట్టి దేవుని రాజ్యము మీయొ
ద్దనుంచి తీయబడి దాని ఫలమిచ్చే జనులకు యివ్వ
౪౪ బడునని మీతో చెప్పుతున్నాను. మరిన్ని యీ
రాతిమీద పడేవాడు నలిగి పోవును అయితే అది
యెవని మీద పడునో వాని పొడి చేసునని వారి
తో పలికెను.

౪౫ ప్రధాన యాజకులున్ను ఫరిసైయులున్ను ఆ
యన వుపమానములను విని తమ్మును గురించి మాట్లా
౪౬ డెనని తెలుసుకొనిరి. అయితే ఆయనను పట్టుకొ
నుటకు కోరిరి గాని జనులకు భయపడిరి యెందు
కంటే వారు ఆయనను ప్రవక్తగా యెంచిరి.

## ౨౨ పర్వము.

యేసు తిరిగీ వుపమానములవల్ల వారితో ప్రత్యు
౨ త్తరము చెప్పినదేమంటే—ఆకాశ రాజ్యము తన
కుమారునికి పెండ్లి విందుచేసిన వొక రాజును పోలి
౩ యున్నది. ఆయన పిలువబడిన వారిని ఆ విందుకు
పిలుచుటకు తన నౌకరులను పంపెను. అయితే
౪ వారు వచ్చుటకు మనస్సు లేక వుండిరి. తిరిగీ
ఆయన—ఇదుగో నా భోజనము సిద్ధపరిచి యు
న్నాను నా యెద్దున్ను కొవ్విన పశువులున్ను చం
పబడి అంతా సిద్ధమై యున్నది పెండ్లి విందుకు
రండని పిలువబడిన వారితో చెప్పుటకు వేరే నౌ
౫ కరులను పంపెను. అయితే వారు అశ్రద్ధచేసి
వొకడు తన పొలమునకున్ను మరి యొకడు తన వర్తక
౬ మునకున్ను వెళ్లిరి. తక్కినవారు అతని నౌకరు
౭ లను పట్టుకొని అవమానపరిచి చంపిరి. రాజు దీని
విని కోపపడి తన దండును పంపి ఆ నరహంతకు
లను నాశము చేయించి వారి పట్టణము కాల్చివే
౮ సెను. అప్పుడు ఆయన—పెండ్లి విందు సిద్ధమై
యున్నది అయితే పిలువబడినవారు యోగ్యులు
౯ కారు గనుక రాజమార్గములకు వెళ్లి మీరు చూచే
వారినందరినిన్ని పెండ్లి విందుకు పిలువండని తన
౧౦ నౌకరులతో చెప్పెను. కాబట్టి ఆ నౌకరులు
మార్గములకు వెళ్లి చెడ్డవారే గాని మంచివారే
గాని తమకు అగుపడే వారినందరినిన్ని పోగుచేసిరి
అప్పుడు కూచున్న వారితో ఆ విందు నిండెను.
రాజు కూచున్న వారిని చూచే కొరకు లోపటికి ౧౧
వచ్చి అక్కడ పెండ్లి వస్త్రము వేసుకొనని వొక
మనుష్యుని చూచి—స్నేహితుడా పెండ్లి వస్త్రము ౧౨
లేక యిక్కడికి యేలాగు వచ్చితివని అతనితో
చెప్పెను అప్పుడు అతడు మౌనియై యుండెను.
అప్పుడు రాజు—ఇతని కాళ్లు చేతులు కట్టి యితని ౧౩
మోసుకొని పోయి వెలపటి చీకటిలో పడవే
యండి. అక్కడ యేడ్పున్ను పండ్లు కొరుకుట
యున్ను వుండునని పరిచారకులతో చెప్పెను—
యెందుకంటే పిలువబడినవారు అనేకులు యేర్ప ౧౪
రచబడినవారు కొందరే అని పలికెను.

అప్పుడు ఫరిసైయులు వెళ్లి ఆయనను మాట ౧౫
వల్ల యేలాగు చిక్కుపరచ వచ్చునో అది ఆలో
చించి—బోధకుడా నీవు మనుష్యుల ముఖము చూ ౧౬
డవు గనుక నీవు సత్యవంతుడవై యెవని గూర్చి
న్ని లక్ష్యపెట్టక దేవుని మార్గమును నిజముగా
బోధిస్తున్నావని యెరుగుదుము. కాబట్టి నీకు యే ౧౭
లాగు తోస్తున్నదో అది మాతో చెప్పుము కైసరుకు
పన్ను యిచ్చుట న్యాయమా కాదా అని చెప్పు
టకు హేరోదీయులతో తమ శిష్యులను ఆయన
యొద్దికి పంపిరి. అయితే యేసు వారి చెడుతనము ౧౮
యెరిగి—ఓ వేషధారులారా నన్ను యెందుకు శోధి
స్తున్నారు పన్ను ముద్రిక వొకటి నాకు చూపం ౧౯
డని వారితో చెప్పినప్పుడు వారు ఆయన యొద్దికి
వొక దీనారము తెచ్చిరి. అప్పుడు ఆయన—ఈ ౨౦
స్వరూపమున్ను పై వ్రాతయున్ను యెవరివని వా
రిని అడిగెను అప్పుడు వారు—కైసరువని చెప్పిరి. ౨౧
అందుకు ఆయన—కాబట్టి కైసరువివి కైసరుకున్ను
దేవునివి దేవునికిన్ని చెల్లించండని వారితో పలి
కెను. వారు దీని విని ఆశ్చర్యపడి ఆయనను ౨౨
విడిచి వెళ్లిరి.

ఆ దినమందు పునరుత్థానము లేదని చెప్పే ౨౩
సద్దూకైయులు ఆయన యొద్దికి వచ్చి ఆయనను
అడిగినదేమంటే—బోధకుడా యెవడైనా పిల్లలు
లేక చనిపోయినట్టయితే అతని సహోదరుడు ౨౪
అతని భార్యను పెండ్లాడి తన సహోదరునికి సం
తానము కలుగ చేయ వలెనని మోశే చెప్పెను.
ఆ చొప్పున మాలో యేడుగురు సహోదరులు ౨౫
వుండిరి మొదటివాడు పెండ్లాడి చనిపోయెను అత
నివల్ల సంతానము లేనందున తన భార్యను తన
సహోదరునికి విడిచెను. యేడోవాని మట్టుకు ౨౬
రెండో వాడున్ను మూడో వాడున్ను మొదలైన
వారు యీలాగే జరిగించిరి. అందరి వెనుక ఆ ౨౭

స్త్రీ కూడా చనిపోయెను. కాబట్టి ఆమె వీరంద
౨౮ రికిన్ని భార్యగా వుండెను గనుక పునరుత్థానమందు
యీ యేడుగురిలో యెవని భార్యగా వుండునని
౨౯ అడిగిరి. అందుకు యేసు—మీరు లేఖనములనున్ను
దేవుని శక్తినిన్ని యెరుగక తప్పి పోతున్నారు
౩౦ యెందుకంటే పునరుత్థానమందు పెండ్లాడరు పెం
డ్లికి యివ్వబడరు అయితే ఆకాశములో వుండే
౩౧ దేవుని దూతలవలె వున్నారు. అయితే—నేను
అబ్రాహాము దేవుడనున్ను ఈసాకు దేవుడనున్ను
౩౨ యాకోబు దేవుడనున్నై యున్నానని పలికిన దేవు
నివల్ల మృతుల పునరుత్థానమును గురించి మీతో
చెప్పబడినదాని మీరు చదువ లేదా. దేవుడు
జీవించే వారికి దేవుడై యున్నాడే గాని చనిపో
యిన వారికి కాదని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౩౩ జనసమూహము అది విని ఆయన బోధకు ఆశ్చర్య
పడెను.
౩౪ అయితే ఆయన సద్దూకైయుల నోరు మూ
౩౫ యించెనని ఫరిసైయులు విని కూడివచ్చిరి. అప్పు
డు వారిలో వొక శాస్త్రి ఆయనను శోధిస్తూ—
౩౬ బోధకుడా ఆజ్ఞాప్రమాణములో ముఖ్యమైన ఆజ్ఞ
౩౭ యేదని అడిగెను. అందుకు యేసు—నీ పూర్ణ
హృదయముతోనున్ను నీ పూర్ణాత్మతోనున్ను నీ
పూర్ణ మనస్సుతోనున్ను నీ దేవుడైన ప్రభువును
౩౮ ప్రేమించ వలెననేదే—ఇది మొదటిదిన్ని గొప్పది
౩౯ న్నైన ఆజ్ఞయై యున్నది. నీ వలె నీ పొరుగు
వాని ప్రేమించ వలెననే రెండవదిన్ని దానివం
౪౦ టిదే. ఆజ్ఞాప్రమాణమంతటికిన్ని ప్రవక్తలకున్ను
యీ రెండు ఆజ్ఞలు ఆధారమై యున్నవని అతనితో
చెప్పెను.
౪౧ ఫరిసైయులు కూడి యున్నప్పుడు యేసు వా
౪౨ రిని చూచి—క్రీస్తును గురించి మీకేమి తోస్తున్నది
౪౩ ఆయన యెవని కుమారుడని అడిగెను. వారు—
౪౪ దావీదు కుమారుడని చెప్పిరి. అందుకు ఆయన—
అలాగైతే—నేను నీ శత్రువులను నీ పాదపీఠము
గా వుంచే మట్టుకు నీవు నా కుడివైపున కూర్చుం
డుమని నా ప్రభువుతో ప్రభువు చెప్పెనని పలు
కుతూ దావీదు ఆత్మవల్ల ఆయనను ప్రభువని యే
౪౫ లాగు చెప్పెను. కాబట్టి దావీదు ఆయనను ప్రభు
వని చెప్పితే ఆయన యేలాగు అతని కుమారుడై
౪౬ యుండునని వారితో పలికెను. అందుకు యెవడు
న్ను వొక మాటనైనా ప్రత్యుత్తరముగా చెప్పలేక
పోయెను. మరిన్ని ఆ దినమునుంచి యెవడున్ను
ఆయనను యేమిన్ని అడుగుటకు తెగించలేదు.

## ౨౩ పర్వము.

అప్పుడు యేసు జనసమూహములతోనున్ను ౧
తన శిష్యులతోనున్ను పలికినదేమంటే—శాస్త్రులు ౨
న్ను ఫరిసైయులున్ను మోశే పీఠము మీద కూ
ర్చుంటున్నారు గనుక వారు వేటిని [గైకొనుటకు] ౩
మీతో చెప్పుదురో వాటి నన్నిటినిన్ని గైకొని
చేయండి అయితే వారి కార్యముల చొప్పున చేయ
కండి యెందుకంటే వారు చెప్పుతున్నారేగాని
చేయరు యేలాగంటే దుస్సహనమున్ను భారము ౪
నైన బరువులు కట్టి మనుష్యుల భుజముల మీద
పెట్టుతున్నారేగాని తమ వేలితో వాటిని కదుపుట
కైనా వారికి యిష్టములేదు. అయితే మనుష్యు ౫
లకు అగుపడే కొరకు తమ సమస్త కార్యములు
చేస్తున్నారు. తమ రక్షణ పత్రికలు వెడల్పుగా
నున్ను తమ వస్త్రముల కొంగులు విశాలముగా
నున్ను చేస్తూ విందులలో అగ్రస్థానములనున్ను సు ౬
నగోగులలో అగ్రపీఠములనున్ను సంతలలో వందన
ములనున్ను మనుష్యులచేత రబ్బీ రబ్బీ అని పిలువ ౭
బడుటనున్ను కోరుతున్నారే గాని మీరు రబ్బీ ౮
అని పిలువబడవద్దు యెందుకంటే క్రీస్తు వొక్కడే
మీ బోధకుడై యున్నాడు మీరందరూ సహో
దరులై యున్నారు. మరిన్ని భూమియందు మీ ౯
తండ్రి అని యెవనినైనా పిలువ వద్దు యెందుకంటే
ఆకాశములో వున్న వొక్కడే మీ తండ్రియై యు
న్నాడు. మరిన్ని మీరు గురువులని పిలువబడ ౧౦
వద్దు యెందుకంటే క్రీస్తు వొక్కడే మీకు గురువై
యున్నాడు. అయితే మీలో గొప్పవాడు మీ ౧౧
పరిచారకుడై యుండవలెను. తన్ను తాను హె ౧౨
చ్చించుకొనేవాడు తగ్గించబడును అయితే తన్ను
తాను తగ్గించుకొనేవాడు హెచ్చించబడును.
వేషధారులైన శాస్త్రులారా ఫరిసైయులారా ౧౩
మీకు శ్రమ! యెందుకంటే మనుష్యుల యెదుట
ఆకాశరాజ్యమును మూస్తున్నారు యేలాగంటే మీ
రు అందులో ప్రవేశించక ప్రవేశించేవారిని ప్రవే
శించనివ్వరు. వేషధారులైన శాస్త్రులారా ఫరిసై ౧౪
యులారా మీకు శ్రమ! యెందుకంటే మిషచే
తను దీర్ఘ ప్రార్థనలు చేసి విధవల యిండ్లు తినివే
స్తున్నారు. ఇందువల్ల మీరు యెక్కువైన శిక్షా
విధి పొందుదురు. వేషధారులైన శాస్త్రులారా ౧౫
ఫరిసైయులారా మీకు శ్రమ! యెందుకంటే
వొక మతస్థుని కలుపుకొనుటకు సముద్రమందున్న

భూమి యందున్ను సంచరిస్తున్నారు. అతడు ఆలా
గైనప్పుడు అతని మీకంటే రెండంతలు గెహెన్న
కుమారునిగా చేస్తున్నారు.
౧౬ ఎవడు దేవాలయము మీద ఫ్రెట్టుబెట్టుకొన్న
ప్పటికిన్ని దానిలో యేమిన్ని లేదు అయితే దేవా
లయపు బంగారము మీద ఫ్రెట్టుబెట్టుకొనేవాడు
బాధ్యపడి యున్నాడని చెప్పే అంధులైన మార్గ
౧౭ దర్శకులారా మీకు శ్రమ! అవివేకులైన అంధు
లారా యేది గొప్పది—బంగారమా లేక బంగారము
౧౮ పరిశుద్ధపరిచే దేవాలయమా. మరిన్ని బలిపీఠము
మీద యెవడైనా ఫ్రెట్టుబెట్టుకొన్నప్పటికిన్ని దాని
లో యేమిన్ని లేదు అయితే దాని పైని వుండే
కానుక మీద ఫ్రెట్టుబెట్టుకొనేవాడు బాధ్యపడి
౧౯ యున్నాడని మీరు చెప్పుతున్నారు. అవివేకు
లారా—అంధులారా యేది గొప్పది కానుకా లేక
౨౦ కానుకను పరిశుద్ధపరిచే బలిపీఠమా. కాబట్టి బలి
పీఠము మీద ఫ్రెట్టుబెట్టుకొనేవాడు దాని మీద
నున్న దాని పైని వుండే అన్నిటి మీదనున్న
౨౧ ఫ్రెట్టుబెట్టుకొంటున్నాడు. మరిన్ని దేవాలయము
మీద ఫ్రెట్టుబెట్టుకొనేవాడు దాని మీదనున్న
అందులో నివసించే వాని మీదనున్న ఫ్రెట్టుబెట్టు
౨౨ కొంటున్నాడు. మరిన్ని ఆకాశము మీద ఫ్రెట్టు
బెట్టుకొనేవాడు దేవుని సింహాసనము మీదనున్న
దాని పైని కూచున్నవాని మీదనున్న ఫ్రెట్టు
బెట్టుకొంటున్నాడు.
౨౩ వేషధారులైన శాస్త్రులారా—ఫరిసైయులారా
మీకు శ్రమ! యెందుకంటే పుదీనాలోనున్న
సోపులోనున్న జీలకరలోనున్న పదోవంతు అ
పించించి ఆజ్ఞాప్రమాణముయొక్క ముఖ్యమైన వా
టిని—అనగా న్యాయమునున్న కనికరమునున్న
విశ్వాసమునున్న మానితిరి వాటిని మానకుండా
౨౪ వీటిని చేయవలసి యుండెను. అంధులైన మార్గ
దర్శకులారా దోమను గురించి వడియకట్టి ఫ్రెం
౨౫ టెను మింగేవారు మీరే. వేషధారులైన శాస్త్రు
లారా—ఫరిసైయులారా మీకు శ్రమ! యెందు
కంటే గిన్నెయున్ను తబుకున్ను వెలపట శుచి
చేస్తున్నారే గాని అవి లోపట దోపుతోనున్న
౨౬ అన్యాయముతోనున్న నిండి యున్నవి. గుడ్డి
ఫరిసైయుడా గిన్నెయున్ను తబుకున్ను వెలపట
శుచి అయ్యేకొరకు ముందుగా వాటి లోపల శుచి
చేయుము.

వేషధారులైన శాస్త్రులారా—ఫరిసైయులారా ౨౭
మీకు శ్రమ! యెందుకంటే సున్నము పూసిన సమా
ధులను పోలియున్నారు. అవి వెలపట శృంగార
ముగా అగుపడుతున్నవి గాని లోపట అవి చచ్చిన
వారి యెముకలతోనున్న సమస్తమైన అపవిత్రత
తోనున్న నిండి యున్నవి. ఆలాగే మీరున్ను ౨౮
వెలపట నీతిమంతులుగా మనుష్యులకు అగుపడు
తున్నారు గాని లోపట వేషధారణతోనున్న అక్ర
మముతోనున్న నిండి యున్నారు. వేషధారు ౨౯
లైన శాస్త్రులారా—ఫరిసైయులారా మీకు శ్రమ!
యెందుకంటే ప్రవక్తల సమాధులను కట్టించి నీతి
మంతుల సమాధులను శృంగారించి—మనము మన ౩౦
పితృల దినములలో వుంటే వారితో ప్రవక్తల రక్త
ములో పాలు పుచ్చుకొనమని చెప్పుకొంటున్నారు.
కాబట్టి ప్రవక్తలను చంపిన వారి కుమారులు మీరే ౩౧
అని మీకు మీరే సాక్ష్యమిస్తున్నారు మీరు మీ ౩౨
పితృల పరిమాణము నింపండి. విషసర్పముల ౩౩
సంతానమైన సర్పములారా మీరు గెహెన్నకు
విధించబడుట యేలాగు తప్పించుకొందురు.

ఇందు నిమిత్తము యిదుగో నేను మీ యొద్దికి ౩౪
ప్రవక్తలనున్న జ్ఞానులనున్న శాస్త్రులనున్న పంపు
తున్నాను. నీతిమంతుడైన ఆబేలు రక్తము మొద ౩౫
లుకొని బలిపీఠమునకున్న దేవాలయమునకున్న
మధ్యను మీరు చంపిన బరఖీయ కుమారుడైన జెఖ
రీయ రక్తము వరకూ భూమి మీద చిందబడిన నీతి
మంతుల రక్తమంతా మీ మీదికి వచ్చేకొరకు మీరు
వారిలో కొందరిని మీ సునగోగులలో వారులతో
కొట్టి పట్టణమునుంచి పట్టణమునకు తరుముదురు.
ఇవన్నీ యీ తరము * మీదికి వస్తున్నవని నిజమే ౩౬
మీతో చెప్పుతున్నాను.

ఓ యెరూశలేమా! యెరూశలేమా! ప్రవక్తలను ౩౭
చంపుతున్న నీ యొద్దికి పంపబడిన వారిని రాళ్లతో
కొట్టుతున్న వుండేదానా! కోడి తన పిల్లలను తన
రెక్కల కింద యేలాగు చేర్చుకొనునో ఆలాగే
నేను నీ పిల్లలను యెన్నో మార్లు చేర్చుకొన
వలెనని యుంటిని అయితే మీరు ఫ్రెల్లక పోతిరి.
ఇదుగో మీ యిల్లు మీకు పాడుగా విడువబడుతు ౩౮
న్నది యెందుకంటే యిది మొదలుకొని—ప్రభువు ౩౯
పేరట వచ్చేవాడు స్తుతించబడునుగాక అని మీరు

* లేక, వంశము.

చెప్పేపర్యంతము నన్ను చూడరని మీతో చెప్పు
తున్నానని పలికెను.

## ౨౪ పర్వము.

తరువాత యేసు గుడిలోనుంచి బయులుదేరి
౨ వెళ్లుతూ వున్నప్పుడు ఆయన శిష్యులు గుడి కట్ట
బడిన వాటిని ఆయనకు చూపించే కొరకు వచ్చిరి.
అయితే యేసు—మీరు వీటినన్నిటినిన్ని చూస్తు
న్నారు గదా పడదోయబడకుండా రాతి మీద
రాయి వొకటిన్ని యిక్కడ విడువబడదని నిజమే
మీతో చెప్పుతున్నానని వారితో పలికెను.
౩ ఆయన ఒలీవ చెట్ల కొండ మీద కూర్చుండి
యున్నప్పుడు శిష్యులు యేకాంతముగా ఆయన
యొద్దికి వచ్చి—ఇవి యెప్పుడు జరుగును నీ రాకడ
కున్ను యీ యుగాంతమునకున్ను గురుతు యేమని
౪ మాతో చెప్పుమనిరి. యేసు వారితో ప్రత్యుత్త
రము చెప్పినదేమంటే—యెవడైనా మిమ్మును మోస
వుచ్చకుండా చూచుకొనండి యెందుకంటే అనే
౫ కులు నా పేరట వచ్చి నేనే క్రీస్తునని చెప్పి అనే
౬ కులను మోసపరుతురు. అయితే మీరు యుద్ధ
ములను గురించిన్ని యుద్ధముల సమాచారములను
గురించిన్ని వినబోదురు. మీరు కలతపడక వుం
డేటట్టు చూడండి యెందుకంటే యివియన్నీ జర
గుట అవశ్యము అయితే అంతము యింకా లేదు
౭ యెందుకంటే ప్రజ ప్రజకున్ను రాజ్యము రాజ్యము
నకున్ను విరోధముగా లేచును. మరిన్ని కరువులు
న్ను రోగములున్ను భూకంపములున్ను అక్కడ
౮ క్కడ కలిగి యుండును. అయితే యివి యన్నీ
౯ వేదనలకు ప్రారంభమే. అప్పుడు మిమ్మును శ్రమ
కు అప్పగించి మిమ్మును చంపుదురు. మీరు నా
నామము నిమిత్తము సకలదేశ ప్రజలవల్ల ద్వేషించ
౧౦ బడుదురు. అప్పుడు అనేకులు అతంకపరచబడి
వొకని యొకడు అప్పగించి వొకని యొకడు ద్వే
౧౧ షింతురు. మరిన్ని అనేకులైన అబద్ధ ప్రవక్తలు
౧౨ లేచి అనేకులను మోసపుత్తురు. అక్రమము విస్త
౧౩ రించుటవల్ల అనేకుల ప్రేమ చల్లారును. అయితే
తుద మట్టుకు సహించి నిలకడగా వుండేవాడెవ
డో వాడే రక్షణ పొందును.
౧౪ మరిన్ని రాజ్యమును గురించిన యీ సువార్త
సకల దేశ ప్రజలకు సాక్ష్యముకొరకై లోకమం
దంతటా ప్రకటించబడును. అప్పుడు అంతము
వచ్చును.
౧౫ ప్రవక్తయైన దానియేలువల్ల చెప్పబడిన నాశము
చేసే అసహ్యమైనది పరిశుద్ధ స్థలమందు నిలుచుట
మీరు చూడగానే—చదివే వాడు గ్రహించును ౧౬
గాక—యూదైయలో వుండే వారు కొండలకు
పారిపోవలెను.
ఇంటి మీద వుండే వాడు తన యింట్లోనుంచి ౧౭
యేమైనా తీసుకొని వెళ్లుటకు దిగ వద్దు. పొల ౧౮
ములో వుండే వాడు తన బట్టలు తీసుకొని వెళ్లుట
కు తిరిగి వెళ్లవద్దు. ఆ దినముల యందు గర్భి ౧౯
ణులకున్ను పాలిచ్చేవారికిన్ని శ్రమ! అయితే మీ ౨౦
రు పారిపోవుట చలికాలమందైనా సబ్బాతు యం
దైనా సంభవించకవుండే కొరకు ప్రార్థించండి
యెందుకంటే జగత్తు పుట్టినది మొదలుకొని యిది ౨౧
వరకు కలుగనటువంటిన్ని యికమీదట కలుగబో
నటువంటిన్ని బహు శ్రమ అప్పుడు కలుగును. ఆ ౨౨
దినములు క్లుప్తము చేయబడక వుంటే యే మాంస
మున్నురక్షించబడదు గాని యేర్పరచబడిన వారి
కొరకు ఆ దినములు క్లుప్తము చేయబడును.
ఆ కాలమందు యెవడైనా—ఇదుగో క్రీస్తు ౨౩
యిక్కడ వున్నాడు లేక అక్కడ వున్నాడని మీ ౨౪
తో చెప్పితే నమ్మకండి యెందుకంటే అబద్ధపు
క్రీస్తులున్ను అబద్ధ ప్రవక్తలున్ను లేచి సాధ్యమైతే
యేర్పరచబడిన వారినిన్ని మోసపుచ్చేటట్టు గొప్ప
గురుతులున్ను అద్భుతములున్ను అగుపరుతురు. ఇ ౨౫
దుగో మీకు ముందర తెలిపితిని. కాబట్టి వారు— ౨౬
యిదుగో అరణ్యములో వున్నాడని మీతో చెప్పి
తే బయిలు వెళ్లవద్దు—యిదుగో గదిలో వున్నా ౨౭
డంటే నమ్మవద్దు యెందుకంటే మెరుపు తూర్పు
నుంచి బయిలువచ్చి పడమటి మట్టుకున్ను యేలాగు
ప్రకాశించునో అలాగే మనుష్య కుమారుని రా ౨౮
కడ వుండును యెందుకంటే పీనుగ యెక్కడ వుం
డునో అక్కడ గద్దలు కూడి యుండును.
ఆ దినముల శ్రమయైన తరువాత వెంటనే సూ ౨౯
ర్యునికి చీకటి కలుగును. చంద్రుడు తన వెలుగు
యివ్వడు. నక్షత్రములు ఆకాశమునుంచి పడు
ను. ఆకాశపు శక్తులు కదలించబడును. అప్పు ౩౦
డు మనుష్యకుమారుని గురుతు ఆకాశమందు అగు
పడును. అప్పుడు మనుష్యకుమారుడు బలముతో
నున్ను మహా మహిమతోనున్ను ఆకాశపు మేఘ
ముల మీద వచ్చుట భూమియొక్క వంశములన్నీ
చూచి రొమ్ము కొట్టుకొనును. మరిన్ని ఆయన తన ౩౧
దూతలను బూరయొక్క మహా ధ్వనితో పంపును.
అప్పుడు వారు ఆకాశముయొక్క యీ మూల
నుంచి ఆ మూలమట్టుకు నాలుగు దిక్కులనుంచిన్ని
ఆయన యేర్పరచుకొన్న వారిని పోగుచేతురు.

౩౨ అంజూరపు చెట్టువల్ల వొక వుపమానము నేర్చు
కొనండి దాని కొమ్మ యింకా పచ్చనిదై చిగిరించే
టప్పుడు వసంతకాలము సమీపమైనదని మీకు
౩౩ తెలుసును. ఆ ప్రకారమే మీరు వీటినన్నిటిని
చూచేటప్పుడు అది గడప మీద సమీపమైనదని
౩౪ తెలుసుకొనండి. ఇవియన్నీ జరిగేపర్యంతము యీ
తరము * గతించదని మీతో నిజమే చెప్పుతున్నా
ను. ఆకాశమున్ను భూమిన్ని గతించును గాని
౩౫ నా మాటలు యే మాత్రమున్ను గతించవు. అ
యితే ఆ దినమును గురించిన్ని ఆ గడియను గురిం
౩౬ చిన్ని నా తండ్రి మాత్రమే గాక యే మనుష్యుడై
నా ఆకాశపు దూతలైనా యెరుగరు.

౩౭ అయితే నోవహు యొక్క దినములు యేలాగు
వుండెనో అలాగే మనుష్యకుమారుని రాకడయు
౩౮ న్ను వుండును యెందుకంటే జలప్రళయమునకు
ముందటి దినములలో నోవహు నావలోకి వెళ్లిన
దినము వరకు వారు తింటున్ను తాగుతున్ను పెం
౩౯ డ్లాడుతున్ను పెండ్లికి యిస్తున్ను వుండి జలప్రళ
యము వచ్చి అందరినిన్ని కొట్టుకొనిపోయే పర్యం
తము యేలాగు తెలియక పోయిరో అలాగే మను
ష్యకుమారుని రాకడయున్ను వుండును.

౪౦ అప్పుడు యిద్దరు పొలములో వుందురు—వొక
డు కొంచుపోబడును మరియొకడు విడువబడును.
౪౧ ఇద్దరు వొక తిరగలి విసురుతూ వుండగా వొకతె
౪౨ కొంచుపోబడును మరియొకతె విడువబడును. కా
బట్టి యే గడియలో మీ ప్రభువు వచ్చునో అది
౪౩ మీకు తెలియదు గనుక మెళుకువపడండి. అయితే
యే జామున దొంగ వచ్చునో అది యింటి యజ
మానునికి తెలిసియుంటే ఆయన మెళుకువపడి తన
యిల్లు కన్నము వేయబడనివ్వడని మీరు తెలుసు
౪౪ కొనండి. కాబట్టి మీరున్ను సిద్ధముగా వుండండి
యెందుకంటే మీరు తలంచని గడియలో మను
౪౫ ష్య కుమారుడు వచ్చును. కాబట్టి ప్రభువు తన
యింటి వారికి తగిన వేళను అన్నము పెట్టుటకు
వారి మీదని యెవని వుంచునో ఆ నమ్మకమైన బుద్ధి
౪౬ గల నౌకరు యెవడు. ప్రభువు వచ్చి యెవడు
యీలాగు చేయుట కనుగొనునో ఆ నౌకరు
౪౭ భాగ్యవంతుడు. అతడు తన యావదాస్తి మీద
యితని వుంచునని నిజమే మీతో చెప్పుతున్నాను.
౪౮ అయితే ఆ చెడ్డ నౌకరు నా యజమానుడు వచ్చు
టకు ఆలస్యము చేస్తున్నాడని తన హృదయములో
అనుకొని తన తోటి నౌకరులను కొట్టుటకున్ను ౪౯
మద్యపానులతో కూడా తిని తాగుటకున్ను మొ
దలుబెట్టితే ఆ నౌకరు యెదురు చూడని దినమం
దున్ను యెరుగని గడియలోనున్ను అతని ప్రభువు ౫౦
వచ్చి అతని కొట్టివేసి వేషధారులతో కూడా
అతనికి గతి విధించును. అక్కడ యేడ్పున్ను
పండ్లు కొరుకుటయున్ను కలుగును.

## ౨౫ పర్వము.

అప్పుడు ఆకాశరాజ్యము తమ దివిటీలను పట్టు ౧
కొని పెండ్లి కుమారుని యెదురుకొనుటకు బయిలు
వెళ్లిన పదిమంది కన్యకలతో పోల్చబడును. వీరి ౨
లో అయిదుగురు వివేకులున్ను అయిదుగురు అవి
వేకులున్నై యుండిరి. అవివేకులు తమ దివిటీ ౩
లను పట్టుకొని తమతో కూడా నూనె తేలేదు.
అయితే వివేకులు తమ దివిటీలతో కూడా తమ ౪
సిద్దెలలో నూనె తెచ్చిరి. పెండ్లి కుమారుడు ఆల ౫
స్యము చేస్తూ వుండగా వారందరూ కునికి నిద్రిం
చిరి. అయితే మధ్య రాత్రి వేళ—ఇదుగో పెండ్లి ౬
కుమారుడు వస్తున్నాడు ఆయనను యెదురుకొను
టకు బయిలువెళ్లండి అనే ధ్వని కలిగెను. అప్పు ౭
డు ఆ కన్యకలందరు లేచి తమ దివిటీలను వెలిగిం
చిరి. అయితే అవివేకులు—మా దివిటీలు ఆరిపో ౮
తున్నవి గనుక మీ నూనెలో కొంచెము మాకు
యివ్వండని వివేకులతో పలికిరి. అందుకు వివే ౯
కులు—మాకున్ను మీకున్ను యిది చాలదేమో మీరు
అమ్మేవారి యొద్దికి వెళ్లి మీ నిమిత్తము కొనండని
ప్రత్యుత్తరము చెప్పిరి. వారు కొనుటకు వెళ్లు ౧౦
తూ వున్నప్పుడు పెండ్లి కుమారుడు వచ్చెను.
అప్పుడు సిద్ధపడి యున్నవారు ఆయనతో కూడా
పెండ్లి విందుకు ప్రవేశించిరి. అప్పుడు తలుపు ౧౧
వేయబడెను. ఆ మిగిలిన కన్యకలు ఆలస్యము
గా వచ్చి—ప్రభువా ప్రభువా మాకు తలుపు
తీయుమని పలుకుతూ వుండిరి. అయితే ఆయన ౧౨
మిమ్మును యెరుగనని నిజమే మీతో చెప్పుతున్నా
నని ప్రత్యుత్తరమిచ్చెను. కాబట్టి మనుష్యకుమా ౧౩
రుడు వచ్చే దినమైనా గడియయైనా మీకు తెలి
యదు గనుక మెళుకువపడండి.

ఎందుకంటే పరదేశమునకు ప్రయాణమై తన ౧౪
నౌకరులను పిలిచి తన ఆస్తిని వారికి అప్పగించిన
వొక మనుష్యుని పోలియుండును. ఆయన ప్రతి ౧౫
వానికిన్ని వాని వాని సామర్థ్యము చొప్పున

* లేక, వంశము.

వొకనికి అయిదున్ను మరి యొకనికి రెండున్ను మరి
యొకనికి వొకటిన్ని తలాంతులు* యిచ్చి వెంటనే
౧౬ బయిలు వెళ్లెను. అప్పుడు అయిదు తలాంతులు
పుచ్చుకొనిన వాడు వెళ్లి వాటివల్ల వ్యాపారము
౧౭ చేసి మరి అయిదు తలాంతులు సంపాదించెను. ఆ
ప్రకారమే రెండు పుచ్చుకొనిన వానికిన్ని యింకా
౧౮ రెండు లభించెను. అయితే వొక తలాంతు పుచ్చు
కొనిన వాడు వెళ్లి భూమి తవ్వి తన ప్రభువు
౧౯ యొక్క రూకలు పాతి పెట్టెను. బహు కాల
మైన తర్వాత ఆ నౌకరుల ప్రభువు వచ్చి వారి
౨౦ యొద్ద లెక్క చూచుకొనెను. అప్పుడు అయిదు
తలాంతులు పుచ్చుకొనిన వాడు మరి అయిదు తలాం
తులు తెచ్చి—ఓ ప్రభువా నీవు నాకు అయిదు
తలాంతులు అప్పగించితివి యిదుగో యివి గాక
మరి అయిదు తలాంతులు సంపాదించితినని పలి
౨౧ కెను. అతని ప్రభువు—భళా! నమ్మకమైన మంచి
నౌకరా నీవు కొన్నిటిలో నమ్మకముగా వుంటివి
గనుక నిన్ను అనేకమైన వాటిమీద నియమింతును
నీ ప్రభువుయొక్క సంతోషములో ప్రవేశించు
౨౨ మని అతనితో చెప్పెను. ఆలాగే రెండు తలాం
తులు పుచ్చుకొనిన వాడు వచ్చి—ఓ ప్రభువా
నీవు నాకు రెండు తలాంతులు అప్పగించితివి
యిదుగో అవి గాక మరి రెండు తలాంతులు నేను
౨౩ సంపాదించితినని పలికెను. అతని ప్రభువు—
భళా! నమ్మకమైన మంచి నౌకరా నీవు కొన్నిటిలో
నమ్మకముగా వుంటివి గనుక నిన్ను అనేకమైన
వాటిమీద నియమింతును నీ ప్రభువుయొక్క సం
౨౪ తోషములో ప్రవేశించుమని అతనితో చెప్పెను.
తరువాత వొక తలాంతు పుచ్చుకొనినవాడు వచ్చి—
ఓ ప్రభువా నీవు విత్తని చోటను కోసేవాడవున్ను
చల్లని చోటను కూర్చుకొనే వాడవున్నైన కఠిన
మనుష్యుడవని యెరుగుదును గనుక నేను భయపడి
౨౫ వెళ్లి నీ తలాంతు భూమిలో దాచిపెట్టితిని యిదు
౨౬ గో నీది నీకు కలదని పలికెను. అతని ప్రభువు
అతనితో ప్రత్యుత్తరముగా—సోమరివైన చెడ్డ నౌ
కరా నేను విత్తని చోటను కోసే వాడననిన్ని చల్లని
౨౭ చోటను కూర్చుకొనే వాడననిన్ని నీవు యెరుగు
దువా ఆలాగైతే నీవు నా రూకలు సాహుకారుల
యొద్ద వుంచవలెను అప్పుడు నేను వచ్చి వడ్డితో
౨౮ నాది పొంది యుందును. కాబట్టి ఆ తలాంతు
అతని యొద్దనుంచి తీసుకొని పది తలాంతులు గల
వానికి యివ్వండి యెందుకంటే కలిగినవాడెవడో ౨౯
వానికి యివ్వబడును అతనికి యెక్కువ కలుగును.
కలగనివాని యొద్దనుంచి వానికి కలిగినదిన్ని తీసు
కొని పోబడును. మరిన్ని పనికి మాలిన ఆ నౌక ౩౦
రును వెలపటి చీకటిలోకి తోసివేయండి. అక్కడ
యేడ్పున్ను పండ్లు కొరుకుటయున్ను కలుగునని
పలికెను.

తన మహిమతో మనుష్యకుమారుడున్ను ఆయ ౩౧
నతో కూడా పరిశుద్ధులైన సమస్త దూతలున్ను వచ్చే
టప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము
మీద కూర్చుండును. అప్పుడు సమస్తదేశ ప్రజలు ౩౨
ఆయన యెదుట పోగు చేయబడుదురు. గొల్లడు
మేకలలోనుంచి గొర్రెలను వేరు చేసే ప్రకా
రము ఆయన వారిని వేరే వేరే యేర్పరిచి గొర్రెలను ౩౩
తన కుడిపక్కనున్ను మేకలను తన యెడమపక్క
నున్ను వుంచును. అప్పుడు రాజు—నా తండ్రివల్ల ౩౪
ఆశీర్వదించబడిన వారలారా రండి లోకము పుట్టి
నది మొదలుకొని మీకు సిద్ధపరచబడిన రాజ్యమును
బాధ్యులై పొందండి యెందుకంటే నేను ఆకలి
గొనినప్పుడు మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పి ౩౫
గొనినప్పుడు నాకు తాగుటకు యిచ్చితిరి పరదేశి
నైనప్పుడు నన్ను చేర్చుకొంటిరి వస్త్రహీనుడనై ౩౬
నప్పుడు నాకు బట్టలు తొడిగించితిరి రోగినైనప్పు
డు నన్ను దర్శించితిరి చెరసాలలో వున్నప్పుడు నా
యొద్దికి వచ్చితిరని తన కుడి పక్కను వుండే వారి
తో చెప్పును. అందుకు నీతిమంతులు—ఓ ప్రభు ౩౭
వా యెప్పుడు ఆకలిగొనిన నిన్ను చూచి భోజనము
పెట్టితిమి లేక దప్పిగొనిన నిన్ను చూచి తాగుటకు
యిచ్చితిమి యెప్పుడు పరదేశివైన నిన్ను చూచి ౩౮
చేర్చుకొంటిమి లేక వస్త్రహీనుడవైన నిన్ను
చూచి బట్టలు తొడిగించితిమి యెప్పుడు రోగము ౩౯
తోనైనా చెరసాలలోనైనా వున్న నిన్ను చూచి
నీ యొద్దికి వచ్చితిమని ఆయనతో ప్రత్యుత్తరము
చెప్పుదురు. అందుకు రాజు—ఈ నా సహో ౪౦
దరులలో మిక్కిలీ అల్పుడైన వొకనికి చేసుటవల్ల
నాకు చేసితిరని నిజమే మీతో చెప్పుతున్నానని
వారికి ప్రత్యుత్తరమిచ్చును. అప్పుడు ఆయన—౪౧
శపించబడిన వారలారా నన్ను విడిచి సైతానుకున్ను
దాని దూతలకున్ను సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోకి
పొండి యెందుకంటే నేను ఆకలి గొనినప్పుడు ౪౨

* తలాంతు అనగా—కొంచెము యెక్కువ తక్కువ వెయిన్ని తొమ్మన్నూరు తులములు వెండియైనా బంగారమైనా వుండును.

మీరు నాకు భోజనము పెట్టలేదు నేను దప్పి
గొనినప్పుడు మీరు నాకు తాగుటకు యివ్వలేదు.
౪౩ పరదేశినైనప్పుడు మీరు నన్ను చేర్చుకొనలేదు
వస్త్రహీనుడనైనప్పుడు మీరు నాకు బట్టలు తొడి
గించలేదు రోగినై చెరసాలలో వున్నప్పుడు మీరు
నన్ను దర్శించ లేదని యెడమ పక్కను వుండే
౪౪ వారితో చెప్పును. అందుకు వారున్ను—ప్రభువా
మేము యెప్పుడు నీవు ఆకలిగొనుటయైనా దప్పి
గొనుటయైనా పరదేశివిగా వుండుటయైనా వస్త్ర
హీనుడవై యుండుటయైనా రోగివై యుండుట
యైనా చెరసాలలో వుండుటయైనా చూచి నిన్ను
సేవించమైతిమని ఆయనకు ప్రత్యుత్తరమిత్తురు.
౪౫ అందుకు ఆయన—ఈ మిక్కిలీ అల్పులైన వారిలో
వొకనికైనా మీరు యీలాగు చేయనందున నాకు
చేయలేదని నిజమే మీతో చెప్పుతున్నానని వారికి
౪౬ ప్రత్యుత్తరమిచ్చును. అప్పుడు వీరు నిత్యమైన
దండనకున్ను నీతిమంతులు నిత్యజీవమునకున్ను వెళ్లు
దురని చెప్పెను.

## ౨౬ పర్వము.

యేసు యీ మాటలన్నీ పలికి చాలించిన తరు
౨ వాత జరిగినదేమంటే ఆయన రెండు దినములైన
పిమ్మట పస్కాపండుగ వస్తున్నదని మీకు తెలుసును
౩ అప్పుడు మనుష్యకుమారుడు శిలువవేయబడుటకు
అప్పగించబడునని తన శిష్యులతో చెప్పెను. ఆ
వేళ ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను ప్రజల
పెద్దలున్ను కయఫ అనే పేరుగల ప్రధానయాజ
౪ కుని మందిరమునకు కూడివచ్చి యేసును తంత్రము
౫ వల్ల పట్టుకొని చంపుటకు యేకమై ఆలోచించిరి.
అయితే జనులలో అల్లరి కలుగక వుండే కొరకు
పండుగలో వద్దని చెప్పుకొనిరి.
౬ యేసు బేథనియలో కుష్ఠరోగియైన సీమోను
యింటిలో వున్నప్పుడు వొక స్త్రీ మిక్కిలీ విలువ
౭ గల అత్తరు బుడ్డి ఆయన యొద్దికి తీసుకొని వచ్చి
భోజనపఙ్క్తిలో కూర్చున్న ఆయన తలమీద దాని
౮ పోసెను. అయితే ఆయన శిష్యులు అది చూచి
౯ కోపపడి—ఈ నష్టము యెందుకు. ఈ అత్తరు
చాలా వెలకు అమ్మబడి దరిద్రులకు యివ్వబడవచ్చు
౧౦ నని చెప్పిరి. యేసు దాని యెరిగి—మీరు యెం
దుకు యీ స్త్రీని వ్యాకులపరుస్తున్నారు. ఈమె
నాకు మంచి కార్యము చేసెను యెందుకంటే దరి
౧౧ ద్రులు యెప్పటికిన్ని మీతో కూడా వున్నారు
గాని నేను మీతో యెప్పటికిన్ని వుండను. ఈమె ౧౨
యీ అత్తరు నా శరీరము మీద పోసి నా పాతి
పెట్టుట విషయమైన క్రియ చేసెను. సర్వలోక ౧౩
మందున్ను యీ సువార్త యెక్కడ ప్రకటించ
బడునో అక్కడ యీమె చేసినది యీమె జ్ఞాప
కార్థముగా తెలుపబడునని నిజమే మీతో చెప్పు
తున్నానని వారితో పలికెను.

అప్పుడు పన్నెండుమందిలో యూదా యిస్క ౧౪
రియోతనే పేరు గల వొకడు ప్రధానయాజకుల
యొద్దికి వెళ్లి—నేను ఆయనను మీకు అప్పగించితే ౧౫
నాకేమి యిచ్చుటకు మీకు మనస్సు కలదని వారిని
అడిగెను. అందుకు వారు ముప్పది వెండి రూకలు
వానికి తూచిరి. ఆ వేళనుంచి ఆయనను అప్ప ౧౬
గించుటకు సమయము వెతుకుతూ వుండెను.

పులియని రొట్టెల మొదటి దినమందు శిష్యులు ౧౭
యేసు యొద్దికి వచ్చి—పస్కా భోజనము చేయుటకు
మేము నీ కొరకు యెక్కడ సిద్ధపరచుటకు కోరు
తున్నావని ఆయనతో పలికిరి. అందుకు ఆయన— ౧౮
మీరు పట్టణమందున్న ఫలాన మనుష్యుని యొద్దికి
వెళ్లి—నా కాలము సమీపమై యున్నది నా
శిష్యులతో కూడా నేను నీ యింటిలో పస్కాను
ఆచరింతునని బోధకుడు పలుకుతున్నాడని అత
నితో చెప్పండి అని పలికెను. శిష్యులు యేసు ౧౯
వారికి ఆజ్ఞాపించిన ప్రకారము చేసి పస్కాను సిద్ధ
పరిచిరి.

సాయంకాలమైనప్పుడు ఆయన పన్నెండు మం ౨౦
దితో కూడా భోజన పఙ్క్తియందు కూర్చుండెను.
వారు భోజనము చేస్తూ వున్నప్పుడు ఆయన— ౨౧
మీలో వొకడు నన్ను అప్పగించునని నిజమే
మీతో చెప్పుతున్నానని పలికెను. అప్పుడు వారు ౨౨
బహు దుఃఖపడి వారిలో ప్రతివాడున్ను—ప్రభు
వా నేనా అని ఆయనతో చెప్పసాగిరి. అందుకు ౨౩
ఆయన—నాతో కూడా చెయ్యి పాత్రలో ముంచే
వాడు నన్ను అప్పగించును. మనుష్య కుమా ౨౪
రుడు ఆయనను గురించి వ్రాయబడిన ప్రకారము
చనిపోతున్నాడు అయితే యెవని చేత మనుష్య
కుమారుడు అప్పగించబడునో ఆ మనుష్యునికి
శ్రమ! ఆ మనుష్యుడు పుట్టక వుంటే అతనికి మేలై
యుండునని ప్రత్యుత్తరము చెప్పెను. అప్పుడు ౨౫
ఆయనను అప్పగించిన యూదా—బోధకుడా నేనా
అని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు ఆయన—
నీవు చెప్పితివే అని పలికెను.

౨౬ వారు భుజిస్తూ వుండగా యేసు వొక రొట్టె
పట్టుకొని స్తోత్రముచేసి* (దాని) విరిచి తన
శిష్యులకు యిచ్చి—మీరు పుచ్చుకొని తినండి.
౨౭ ఇది నా శరీరమై యున్నదని చెప్పెను. మరిన్ని
ఆయన గిన్నె పట్టుకొని స్తోత్రము చేసి* వారికి
చ్చి—దీనితో మీరందరూ తాగండి యెందుకంటే
౨౮ పాపములు క్షమించబడుటకు యిది అనేకుల కొరకు
చిందబడే క్రొత్త నిబంధనయొక్క నా రక్తమై యు
౨౯ న్నది. అయితే నేను నా తండ్రి రాజ్యములో
యీ ద్రాక్షారసము మీతో కూడా క్రొత్తగా తాగే
దినము మట్టుకు యికను దాని తాగనని నేను
౩౦ మీతో చెప్పుతున్నానని పలికెను. వారు కీర్తన
పాడి ఒలీవచెట్ల కొండకు బయిలువెళ్లిరి.
౩౧ అప్పుడు యేసు—ఈ రాత్రి మీరందరు నా
విషయమై ఆతంకపడుదురు† యెందుకంటే—గొ
ర్రెల కాపరిని కొట్టుదును అప్పుడు గొర్రెలమంద
౩౨ చెదరగొట్టబడునని వ్రాయబడియున్నది. అయితే
నేను లేచిన తరువాత గలిలైయకు మీకంటే ముం
౩౩ దుగా వెళ్లుదునని వారితో చెప్పెను. అప్పుడు
పేతురు—నీ విషయమై అందరూ ఆతంకపడినప్ప
టికిన్ని† నేను యెప్పుడున్ను ఆతంకపడనని† ఆయ
౩౪ నకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు యేసు—ఈ
రాత్రియందే కోడి కూయక మునుపు నీవు మూడు
మార్లు నన్ను నిషేధింతువని నిజమే నీతో చెప్పుతు
౩౫ న్నానని పలికెను. అందుకు పేతురు—నేను నీతో
చావ వలసినప్పటికిన్ని యేలాగైనా నిన్ను నిషే
ధించనని ఆయనతో చెప్పెను. ఆ ప్రకారమే
శిష్యులందరున్ను పలికిరి.
౩౬ అప్పుడు యేసు వారితో గెత్సేమనే అనబడిన
చోటుకు వచ్చి—నేను అక్కడికి వెళ్లి ప్రార్థించే
మట్టుకు మీరు యిక్కడ కూర్చుండండి అని శిష్యు
౩౭ లతో చెప్పి పేతురునున్ను జెబదై యిద్దరు కుమా
ళ్లనున్ను వెంటబెట్టుకొని వెళ్లి దుఃఖపడుటకున్ను
౩౮ మిక్కిలీ వ్యాకులపడుటకున్ను ఆరంభించెను. అ
ప్పుడు యేసు—నా ప్రాణము మరణమంత మట్టుకు
దుఃఖపడుతున్నది మీరు యిక్కడ నాతో కూడా
మెళుకువపడండని వారితో చెప్పి కొంత దూరము
౩౯ వెళ్లి సాగిలపడి—ఓ నా తండ్రీ సాధ్యమైతే యీ
గిన్నె నా యొద్దనుంచి తొలగి పోనిమ్ము అయినప్పటి
కిన్ని నా చిత్తము కాదు నీ చిత్తమే కానిమ్మని ప్రార్థిం
౪౦ చెను. అప్పుడు ఆయన శిష్యుల యొద్దికి వచ్చి
వారు నిద్రపోవుట చూచి—వొక గడియయైనా
నాతో కూడా మెళుకువపడి యుండలేరా మీరు ౪౧
శోధనలోకి రాకుండా మెళుకువపడి ప్రార్థిం
చండి. ఆత్మ సిద్ధమేగాని మాంసము బలహీనమని
పేతురుతో చెప్పి రెండవమారు వెళ్లి—ఓ నా ౪౨
తండ్రీ నేను యీ గిన్నెతో తాగితేనే గాని అది
నా యొద్దనుంచి తొలగిపోవుట అసాధ్యమైతే నీ
చిత్తము సిద్ధించునుగాక అని ప్రార్థించి వచ్చి
వారు మళ్లీ నిద్రపోవుట చూచెను—యెందుకంటే ౪౩
వారి కన్నులు భారముగా వుండెను. అప్పుడు ౪౪
వారిని మళ్లీ విడిచి వెళ్లి ఆ మాటనే పలుకుతూ
మూడో మారు ప్రార్థించెను. అప్పుడు తన శిష్యుల ౪౫
యొద్దికి వచ్చి—ఇకను నిద్రపోయి అలసట తీర్చు
కొనండి యిదుగో గడియ సమీపించెను మనుష్య
కుమారుడు పాపుల చేతులకు అప్పగించబడుతు
న్నాడు లేవండి వెళ్లుదాము యిదుగో నన్ను అప్ప ౪౬
గించేవాడు సమీపించి యున్నాడని వారితో
చెప్పెను.
ఆయన మాట్లాడుతూ వుండగా యిదుగో ౪౭
పన్నెండు మందిలో వొకడైన యూదాయున్ను
అతనితోకూడా కత్తులున్ను గుదియలున్ను పట్టు
కొనిన బహుజన సమూహమున్ను ప్రధాన యాజ
కుల యొద్దనుంచిన్ని ప్రజల పెద్దల యొద్దనుంచిన్ని
వచ్చిరి. అయితే ఆయనను అప్పగించేవాడు— ౪౮
నేను యెవని ముద్దుబెట్టుకొందునో అతడే ఆయన.
అతని పట్టుకొనండని వారికి ఆనవాలు యిచ్చి వెం
టనే యేసుయొద్దికి వచ్చి—రబ్బీ శుభమని పలికి ౪౯
ఆయనను ముద్దుబెట్టుకొనెను. అప్పుడు యేసు— ౫౦
చెలికాడా యెందుకు వచ్చితివని అతనితో చెప్పి
నప్పుడు వారు వచ్చి యేసుమీద చేతులు వేసి
ఆయనను పట్టుకొనిరి. అప్పుడు యిదుగో యేసు ౫౧
తో కూడా వున్నవారిలో వొకడు చెయ్యిచాచి
కత్తిదూసి ప్రధాన యాజకుని నౌకరును కొట్టి అతని
చెవి కోసెను. అప్పుడు యేసు—నీ కత్తి దాని ౫౨
చోట తిరిగీ వేయుము యెందుకంటే కత్తి పట్టుకొనే
వారందరూ కత్తివల్ల నశింతురు. లేక యీ సమయ ౫౩
మున నా తండ్రిని వేడుకొనుటకు నాకు శక్తిలేదని
నీకు తోస్తున్నదా. వెంటనే ఆయన పన్నెండు
సేనల దూతల కంటే యెక్కువ వారిని నాకు
యిచ్చును. అయితే యీలాగు జరగ వలెననే లేఖ ౫౪
నములు యేలాగు నెరవేరునని అతనితో చెప్పెను.
ఆ గడియలోనే యేసు—దొంగ మీదికి వచ్చి ౫౫
నట్టు కత్తులతోనున్ను గుదియలతోనున్ను నన్ను

* లేక, ఆశీర్వదించి. † లేక, కుంటుపడు.

పట్టుకొనుటకు బయలుదేరి వచ్చితిరా. నేను అను
దినము మీ యొద్ద గుడిలో కూర్చుండి బోధిస్తూ
౫౬ వున్నప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే
ప్రవక్తల లేఖనములు నెరవేరే కొరకు యిదంతా
సంభవించెనని ఆ జనసమూహములతో చెప్పె
ను. అప్పుడు శిష్యులందరు ఆయనను విడిచి పారి
పోయిరి.
౫౭ యేసును పట్టుకొన్నవారు ప్రధానయాజకుడైన
కయఫయొద్దికి ఆయనను తీసుకొని వెళ్లిరి. అక్కడ
౫౮ శాస్త్రులున్ను పెద్దలున్ను కూడియుండిరి. అయితే
పేతురు ప్రధాన యాజకుని మందిరము మట్టుకు
ఆయనను దూరమునుంచి వెంబడించి లోపలికి వెళ్లి
అంతము చూచే కొరకు నౌకరులతో కూడా కూ
చుండెను.
౫౯ అప్పుడు ప్రధాన యాజకులున్ను పెద్దలున్ను
సభవారందరున్ను యేసును మరణము పొందించు
టకు ఆయనకు విరోధముగా అబద్ధపు సాక్ష్యము
౬౦ వెతుకుతూ వుండిరి. అయితే యేమిన్ని దొరక
లేదు. అబద్ధపు సాక్షులు అనేకులు వచ్చినప్పటి
౬౧ కిన్ని యేమిన్ని దొరక లేదు. తుదకు యిద్దరు
అబద్ధపు సాక్షులు వచ్చి—దేవాలయము పడగొట్టి
మూడు దినములలో దాని కట్టుటకు నాకు శక్తి కల
౬౨ దని వీడు చెప్పెనని పలికిరి. అప్పుడు ప్రధాన
యాజకుడు నిలువబడి—నీవు ప్రత్యుత్తరము యే
మిన్ని చెప్పవా వీరు నీకు విరోధముగా సాక్ష్య
౬౩ మిచ్చేది యేమని పలికెను. అయితే యేసు వూర
కుండెను. అప్పుడు ప్రధాన యాజకుడు—నీవు
దేవుని కుమారుడవైన క్రీస్తువైతే మాతో చెప్పుటకు
జీవముగల దేవుని మీద నీకు వొట్టుబెట్టుతున్నా
౬౪ నని ఆయనతో పలికెను. అందుకు యేసు—నీవు
చెప్పితివి. మరిన్ని యికమీదట మనుష్య కుమా
రుడు శక్తియొక్క కుడి పార్శ్వమందు కూర్చుండుట
యున్ను ఆకాశ మేఘముల మీద వచ్చుటయున్ను
మీరు చూతురని చెప్పినప్పుడు ప్రధానయాజ
౬౫ కుడు తన వస్త్రము చించుకొని—వీడు దేవదూషణ
చేసి యున్నాడు మనకు యిక సాక్షులనిమిత్తమేమి
యిదుగో వీని దూషణను మీరు యిప్పుడు విని
యున్నారు మీకు యేలాగు తోస్తున్నదని చెప్పెను.
౬౬ అందుకు వారు మరణమునకు యితడు పాత్రుడై
౬౭ యున్నాడని ప్రత్యుత్తరమిచ్చిరి. అప్పుడు వారు
ఆయన ముఖము మీద వుమ్మి వేసి ఆయనను గుద్దిరి.
కొందరు ఆయనను చరిచి—క్రీస్తూ నిన్ను కొట్టినవా ౬౮
డెవడని మాతో వూహించి చెప్పుమని* పలికిరి.

అయితే పేతురు అవతల మందిరములో కూ ౬౯
ర్చుండెను. అప్పుడు వొక చిన్నది అతని యొద్దికి
వచ్చి—నీవున్ను గలిలీయుడైన యేసుతో కూడా
వుంటివని పలికెను. అయితే అతడు—నీవు చెప్పి ౭౦
నది నాకు బోధపడ లేదని అందరి యెదుట నిషే
ధించెను. ఆయన వాకిటిలోకి బయలు వెళ్లిన ౭౧
తరువాత మరియొకతె అతని చూచి—వీడున్ను నజ
రేతువాడైన యేసుతో కూడా వుండెనని అక్కడి
వారితో చెప్పినప్పుడు అతడు వొట్టుబెట్టుకొని తిరిగీ ౭౨
నిషేధించి—ఆ మనుష్యుని నేనెరుగనని చెప్పెను.
కొంత సేపైన తరువాత నిలిచి యున్నవారు పేతురు ౭౩
యొద్దికి వచ్చి నిజమే నీవున్ను వారిలో వొకడవు
యెందుకంటే నీ పలుకు నిన్ను అగపరుస్తున్నదని
అతనితో చెప్పిరి. అప్పుడు అతడు—ఆ మను ౭౪
ష్యుని నేనెరుగనని శపించుకొనుటకున్ను వొట్టు
బెట్టుకొనుటకున్ను ఆరంభించెను. వెంటనే కోడి
కూసెను. అప్పుడు—కోడి కూయకమునుపు నీవు ౭౫
మూడు మార్లు నన్ను నిషేధింతువని యేసు అత
నితో పలికిన మాట పేతురు జ్ఞాపకము తెచ్చు
కొని వెలపటికి వెళ్లి సంతాపముతో యేడ్చెను.

## ౨౭ పర్వము.

ఉదయమైనప్పుడు సకల ప్రధానయాజకులున్ను ౧
ప్రజల పెద్దలున్ను యేసును మరణము పొందించే
కొరకు ఆయనకు విరోధముగా యేకాలోచన చేసి
ఆయనను కట్టించి తీసుకొని వెళ్లి ఆయనను అధిపతి ౨
యైన పొంతిపిలాతుకు అప్పగించిరి. అప్పుడు ౩
ఆయనను అప్పగించిన యూదా ఆయనకు శిక్ష విధిం
చబడెనని చూచి పశ్చాత్తాపపడి ఆ ముప్పది వెండి
రూకలు ప్రధానయాజకుల యొద్దికిన్ని పెద్దలయొద్ది
కిన్ని తిరిగీ తెచ్చి—నేను నిరపరాధమైన రక్తమును ౪
అప్పగించి పాపము చేసితినని చెప్పెను. అందుకు
వారు—అది మాకేమి. నీవే చూచుకొమ్మని చెప్పిరి. ౫
అప్పుడు అతడు ఆ వెండి రూకలు దేవాలయములో
పడవేసి వెళ్లి వురిపెట్టుకొనెను. అయితే ప్రధాన ౬
యాజకులు ఆ వెండి రూకలు పుచ్చుకొని—ఇవి
రక్తపు క్రయధనము గనుక వాటిని కానుక పెట్టె
లో వేయకూడదని చెప్పుకొనిరి. అయితే వారు ౭
యేకాలోచన చేసి పరదేశులను పాతిపెట్టే కొరకు
కుమ్మరవాని పొలము వాటివల్ల కొనిరి. కాబట్టి ౮

* లేక, మాతో ప్రవచించుమని.

నేటి వరకున్ను ఆ పొలము రక్తపు పొలమని
౯ పిలువబడెను. అప్పుడు విలువ కట్టబడినవాని—
అనగా ఇశ్రాయేలు పుత్రులలో కొందరు విలువ
కట్టినవాని క్రయధనమైన ముప్పది వెండి రూకలు
౧౦ పుచ్చుకొని—ప్రభువు నాకు నియమించిన ప్రకా
రము వాటిని కుమ్మరవాని పొలము కొరకు యిచ్చి
రని ప్రవక్తయైన యెరెమియావల్ల పలుకబడినది
నెరవేరెను.
౧౧ యేసు అధిపతి యెదుట నిలిచినప్పుడు అధిపతి—
నీవు యూదుల రాజువై యున్నావా అని ఆయనను
అడిగెను. అందుకు యేసు—నీవు చెప్పుతున్నా
౧౨ వని అతనితో పలికెను. ప్రధాన యాజకుల
వల్లనున్ను పెద్దలవల్లనున్ను ఆయన మీద నేరము
మోపబడినప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమిన్ని చెప్ప
౧౩ లేదు. అప్పుడు పిలాతు—నీ మీద వీరు యె
న్నో అపరాధములు మోపుతున్నారు నీవు విన
౧౪ లేదా అని ఆయనతో పలికెను. అయితే ఆయన
వొక సంగతిని గురించియైనా అతనికి ప్రత్యుత్తర
మివ్వలేదు గనుక అధిపతి మిక్కిలీ ఆశ్చర్య
పడెను.
౧౫ ఆ పండుగలో జనసమూహము కోరిన వొక
ఖయిదీని విడిపించుట అధిపతికి మర్యాదయై యుం
౧౬ డెను. ఆ కాలమందు బరబ్బా అనే పేరు గల
వొక ప్రసిద్ధమైన ఖయిదీ వారికి కలిగి యుండెను
౧౭ గనుక వారు కూడినప్పుడు పిలాతు—నేను మీకు
యెవని విడిపించుటకు కోరుతున్నారు—బరబ్బానా
లేక క్రీస్తు అనబడిన యేసునా అని వారితో
౧౮ చెప్పెను యెందుకంటే వారు ఆయనను అసూయ
వల్ల అప్పగించిరని ఆయనకు తెలుసును.
౧౯ ఆయన న్యాయపీఠము మీద కూర్చుని యున్న
ప్పుడు ఆయన భార్య—నీవు ఆ నీతిమంతుని జోలికి
పోవద్దు యెందుకంటే యీ ప్రొద్దున ఆయనను
గురించి నేను స్వప్నమందు మిక్కిలీ బాధపడితి
నని ఆయన యొద్దికి వర్తమానము పంపెను.
౨౦ అయితే ప్రధానయాజకులున్ను పెద్దలున్ను బర
బ్బాను అడుగుటకున్ను యేసును సంహరించుట
౨౧ కున్ను జనసమూహములను ప్రేరేపించిరి. అప్పు
డు అధిపతి—ఈ యిద్దరిలో యెవని మీకు విడి
పించ వలెనని మీరు కోరుతున్నారని వారికి
౨౨ ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు వారు—బరబ్బానే
అని చెప్పిరి. అందుకు పిలాతు—అలాగైతే క్రీస్తు
అనబడిన యేసును నేను యేమి చేయవలెనని వారి
తో పలికినప్పుడు—శిలువ వేయబడ నిమ్మని అంద
రున్ను ఆయనతో చెప్పిరి. అయితే అధిపతి— ౨౩
యెందుకు అతడు యేమి నేరము చేసెనని అడి
గెను. అయితే వారు శిలువ వేయబడ నిమ్మని మరీ
యెక్కువగా కేకలు వేసిరి. పిలాతు కలహము ౨౪
యెక్కువవుతున్నదే గాని మరి యేమిన్ని ప్రయో
జనము లేదని చూచి నీళ్లు పుచ్చుకొని ఆ జనసమూ
హము యెదుట చేతులు కడుగుకొని—ఈ నీతిమం
తుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని—మీరే
చూచుకొనండని చెప్పెను. అందుకు జనులందరు— ౨౫
వాని రక్తము మామీదనున్ను మా పిల్లల మీదనున్ను
వుండును గాక అని ప్రత్యుత్తరమిచ్చిరి. అప్పుడు ౨౬
అతడు బరబ్బాను వారికి విడిపించి యేసును వారు
లతో కొట్టించి శిలువవేయబడుటకు అప్పగించెను.

అప్పుడు అధిపతియొక్క రాణువవారు యేసు ౨౭
ను అధిపతి మందిరములోకి* తీసుకొని వెళ్లి ఆ
యన యొద్ద తమ స్తోమమంతా కూర్చిరి. అప్పుడు ౨౮
వారు ఆయన వస్త్రములు తీసి ఆయన పైని యెర్ర
వస్త్రము వేసి ముండ్ల కిరీటమునల్లి అది ఆయన ౨౯
తలమీదనున్ను వొక రెల్లుపుడక ఆయన కుడిచేత
నున్ను వుంచి ఆయన యెదుట మోకాళ్లూని—యూ ౩౦
దుల రాజా నీకు శుభమని ఆయనను అపహసించి
ఆయన మీద వుమ్మివేసి ఆ రెల్లుపుడక పట్టుకొని
ఆయన తలమీద కొట్టిరి. ఆయనను అపహసిం ౩౧
చిన తరువాత ఆయన మీదనున్న ఆ వస్త్రము తీసి
ఆయన బట్టలు ఆయనకు తొడిగించి శిలువ వేయు
టకు ఆయనను తీసుకొని వెళ్లిరి.

వారు బయిలు వెళ్లుతూ వుండగా కురేనీయు ౩౨
డైన సీమోననే పేరుగల వొక మనుష్యుని చూచి
ఆయన శిలువను మోయుటకు అతని బలవంతము
చేసిరి. వారు కపాలస్థలమనే అర్థమిచ్చే గొల్గో ౩౩
థా అనబడిన చోటుకు వచ్చి చేదు కలిపిన చిరక ౩౪
ఆయనకు తాగనిచ్చిరి. ఆయన దాని రుచి చూచి
తాగనొల్లక వుండెను. వారు ఆయనను శిలువవేసి ౩౫
నప్పుడు వారు నా బట్టలను తమలో పాలు పంచు
కొని నా చొక్కాయిని గురించి చీట్లు వేసిరని
ప్రవక్త పలికినది నెరవేరేటందుకు చీట్లు వేసి
ఆయన వస్త్రములను పంచుకొనిరి. అప్పుడు ౩౬
కూర్చుండి ఆయనను అక్కడ కాచుకొంటూ వుం
డిరి. మరిన్ని—ఇతడు యూదుల రాజైన యేసు ౩౭

* గ్రేకులో, ప్రేతోర్యము.

అని ఆయన మీద మోపబడిన నేరము ఆయన
౩౮ తలపైని వ్రాసియుంచిరి. అప్పుడు కుడివైపున
వొకడున్ను యెడమ వైపున వొకడున్ను యిద్దరు
౩౯ దొంగలు ఆయనతో కూడా శిలువవేయ బడిరి.
అప్పుడు ఆ త్రోవ వెళ్లేవారు తమ తలలు ఆడించి—
౪౦ దేవాలయమును పడద్రోసి మూడు దినములలో కట్టే
వాడా నిన్ను నీవే రక్షించుకొమ్ము నీవు దేవుని కుమా
రుడవైతే శిలువ మీదనుంచి దిగుమని చెప్పి ఆయ
౪౧ నను దూషించిరి. ఆలాగే శాస్త్రులతోనున్ను పెద్ద
లతోనున్ను ప్రధాన యాజకులు కూడా ఆయనను
౪౨ అపహాస్యము చేస్తూ—వీడు అన్యులను రక్షించెను
తన్ను తానే రక్షించుకొన లేడు. వీడు ఇశ్రా
యేలు రాజైతే యిప్పుడు శిలువ మీదనుంచి దిగ
౪౩ వచ్చును అప్పుడు వీని నమ్ముదుము. దేవునియందు
విశ్వాసముంచెను. నేను దేవుని కుమారుడనని
చెప్పెను గనుక ఆయనకు వీడు యిష్టుడైతే యిప్ప
౪౪ డు వీని విడిపించ వలెనని పలికిరి. ఆయనతో
కూడా శిలువ వేయబడిన దొంగలున్ను ఆలాగే
ఆయనను నిందించిరి.
౪౫ అయితే ఆరుఘంటలు మొదలుకొని తొమ్మిది
ఘంటలు అయేపర్యంతము * ఆ దేశమంతటి మీద
౪౬ చీకటి కలిగెను. కొంచెము యెక్కువతక్కువ తొ
మ్మిది ఘంటలకు యేసు—ఏలీ ఏలీ లామా సబక్థానీ
అనగా నా దేవుడా నా దేవుడా నన్ను యెందుకు
విడిచితివని గొప్ప శబ్దముతో నోరెత్తి పలికెను.
౪౭ అక్కడ నిలిచిన వారిలో కొందరు అది విని—వీడు
౪౮ ఏలీయాను పిలుస్తున్నాడని చెప్పిరి. వెంటనే వా
రిలో వొకడు పరుగెత్తి స్పంజీ పట్టుకొని చిరకతో
దాని నింపి రెల్లున తగిలించి ఆయనకు తాగనిచ్చెను.
౪౯ తక్కిన వారు—వద్దు ఏలీయా అతని రక్షించుటకు
వచ్చునేమో చూతామని చెప్పుకొనిరి.
౫౦ యేసు తిరిగీ గొప్ప శబ్దముతో పలికి ప్రాణము
౫౧ విడిచెను. అప్పుడు యిదుగో దేవాలయపు తెర
మీదినుంచి కింది మట్టుకు రెండు ముక్కలుగా చిని
గెను. భూమి వణికెను కొండలు బద్దలాయెను.
౫౨ మరిన్ని సమాధులు తెరవబడెను. అప్పుడు నిద్ర
పోయిన పరిశుద్ధుల అనేక శరీరములు లేపబడి
౫౩ ఆయన పునరుత్థానమైన తరువాత సమాధులలో
నుంచి బయిలువెళ్లి పరిశుద్ధ పట్టణములోకి వచ్చి
అనేకులకు అగుపడెను.
౫౪ శతాధిపతియున్ను అతనితో కూడా యేసును
కాచుకొన్న వారున్ను భూకంపమున్ను జరిగినవిన్ని
చూచి మిక్కిలీ భయపడి—ఈయన నిజముగా
దేవుని కుమారుడై యుండెనని చెప్పుకొనిరి.
మరిన్ని యేసును సేవిస్తూ ఆయనను గలిలైయ ౫౫
నుంచి వెంబడించిన అనేక స్త్రీలు అక్కడ దూర
మునుంచి చూస్తూ వుండిరి. వారిలో మగ్దల వూరి ౫౬
మరియయున్ను యాకోబు యోసే అనే వారి తల్లి
యైన మరియయున్ను జెబెదై కుమారుల తల్లిన్ని
వుండిరి.
సాయంకాలమైనప్పుడు అరిమథైయ గ్రామస్థు ౫౭
డున్ను యేసు శిష్యుడున్నైన యోశేఫనే పేరు
గల వొక ధనవంతుడు వచ్చెను. అతడు పిలాతు ౫౮
యొద్దికి వెళ్లి యేసు శరీరము అడిగెను. అప్పుడు ౫౯
పిలాతు ఆ శరీరము అప్పగించబడుటకు ఆజ్ఞాపిం
చెను గనుక యోశేఫు ఆ శరీరము తీసుకొని నిర్మ
లమైన నారబట్టతో దాని చుట్టి తాను రాతిలో
తొలిపించిన కొత్త సమాధిలో దాని వుంచి సమాధి ౬౦
ద్వారమునకు పెద్ద రాయి పొర్లించి వెళ్లెను.
అక్కడ మగ్దల వూరి మరియయున్ను వేరే మరియ ౬౧
యున్ను సమాధికి యెదురుగా కూర్చుని యుండిరి.
సిద్ధపరిచే దినమైన తరువాత వచ్చే మరునాటి ౬౨
యందు ప్రధాన యాజకులున్ను ఫరిసైయులున్ను
పిలాతు యొద్దికి కూడివచ్చి—ప్రభువా ఆ వంచ
కుడు ప్రాణముతో వున్నప్పుడు—మూడు దినము ౬౩
లైన తర్వాత నేను లేతునని చెప్పినది మాకు జ్ఞాపక
మున్నది. కాబట్టి అతని శిష్యులు రాత్రివేళ ౬౪
వచ్చి అతని దొంగిలి అతడు చనిపోయిన వారిలో
నుంచి లేచి యున్నాడని జనులతో చెప్పుదురేమో.
అప్పుడు మొదటి వంచనకంటే కడపటిది చెడ్డదై
యుండును గనుక నీవు మూడోదిన పర్యంతము
సమాధి భద్రము చేయబడుటకు ఆజ్ఞాపించుమని
పలికిరి. అందుకు పిలాతు—మీకు కావలి కలదు ౬౫
మీరు వెళ్లి మీ చేతనైనంత మట్టుకు దాని భద్రము
చేయండని వారితో చెప్పెను. ఆ ప్రకారము ౬౬
వారు వెళ్లి సమాధి యొద్ద కావలి వుంచి రాతికి
ముద్రవేసి భద్రము చేసిరి.

## ౨౮ పర్వము.

సబ్బాతు అయిన తరువాత ఆదివారమున తెల్ల ౧
వారగానే మగ్దల వూరి మరియయున్ను ఆ వేరే
మరియయున్ను సమాధిని చూడ వచ్చిరి. అప్పుడు ౨
యిదుగో మహా భూకంపము కలిగెను యెందు ౩

* అనగా—మధ్యాహ్నము మొదలుకొని మూడోజాము అయే పర్యంతము.

కంటే ప్రభువుయొక్క దూత ఆకాశమునుంచి
దిగి వచ్చి ద్వారమునుంచి రాయి పొర్లించి దాని
మీద కూర్చుండెను. ఆయన స్వరూపము మెరు
పు వలె వుండెను. ఆయన వస్త్రము మంచువలె
౪ తెలుపుగా వుండెను. ఆయనకు భయపడుటవల్ల
కావలి వారు చచ్చిన వారి వలె వుండిరి.
౫ అయితే ఆ దూత ఆ స్త్రీలకు ప్రత్యుత్తరమిచ్చిన
దేమంటే—మీరు భయపడకండి యెందుకంటే
మీరు శిలువవేయబడిన యేసును వెతుకుతున్నారని
౬ నాకు తెలుసును. ఆయన యిక్కడ లేడు యెందు
కంటే తాను చెప్పిన ప్రకారము లేచి యున్నాడు
రండి ప్రభువు పండుకొనిన స్థలముచూచి త్వరగా
౭ వెళ్లి ఆయన చనిపోయిన వారిలోనుంచి లేచి
యున్నాడని ఆయన శిష్యులకు తెలియచేయండి
యిదుగో ఆయన గలిలైయలోకి మీకు ముందుగా
వెళ్లుతున్నాడు అక్కడ మీరు ఆయనను చూతురు
యిదుగో మీతో చెప్పితినని పలికెను.
౮ అప్పుడు వారు భయముతోనున్న మహా సం
తోషముతోనున్న సమాధి యొద్దనుంచి త్వరగా
బయిలువెళ్లి ఆయన శిష్యులకు ఆ వర్తమానము
౯ తెలుపుటకు పరుగెత్తిరి. అయితే వారు ఆయన
శిష్యులకు తెలుపుటకు వెళ్లుతూ వుండగా యిదు
గో యేసు వారిని యెదురుకొని మీకు శుభమని
చెప్పెను. అప్పుడు వారు ఆయన యొద్దికి వచ్చి
ఆయన పాదములు పట్టుకొని ఆయనకు నమస్క
౧౦ రించిరి. అయితే యేసు—భయపడకండి మీరు
వెళ్లి నా సహోదరులు గలిలైయకు వెళ్లవలెనని
వారికి తెలుపండి వారు నన్ను అక్కడ చూతురని
వారితో చెప్పెను.
వారు వెళ్లుతూ వుండగా యిదుగో కావలి ౧౧
వారిలో కొందరు పట్టణములోకి వచ్చి జరిగిన
వాటి నన్నిటిని ప్రధాన యాజకులతో చెప్పిరి.
అప్పుడు వారు పెద్దలతో కూడివచ్చి ఆలోచనచేసి ౧౨
రాణువ వారికి చాలా సొమ్ము యిచ్చి—మేము ౧౩
రాత్రిలో నిద్రపోయినప్పుడు ఆయన శిష్యులు
వచ్చి ఆయనను దొంగిలిరని మీరు చెప్పండి. ఇది ౧౪
అధిపతికి వినబడితే మేము ఆయనను సమ్మతిపరిచి
మిమ్మును నిర్భయులుగా చేతుమని పలికిరి. అప్పు ౧౫
డు వారు ఆ సొమ్ము పుచ్చుకొని తాము బోధించ
బడిన ప్రకారము చేసిరి. ఈ మాట యూదు
లలో నేటివరకున్ను ప్రసిద్ధమై యున్నది.
పదకొండుమంది శిష్యులు యేసు వారికి నిర్ణ ౧౬
యించిన గలిలైయలో వున్న కొండకు వెళ్లిరి.
వారు ఆయనను చూచి ఆయనకు నమస్కరించిరి. ౧౭
అయితే కొందరు సందేహించిరి. అప్పుడు యేసు ౧౮
వారి యొద్దికి వచ్చి—ఆకాశమందున్న భూమియం
దున్న నాకు సర్వాధికారము యివ్వబడి యున్నది.
కాబట్టి మీరు వెళ్లి తండ్రియొక్కయున్న కుమా ౧౯
రుని యొక్క యున్న పరిశుద్ధాత్మయొక్క యున్న
నామమందు సమస్త దేశములవారికిన్ని స్నానమిస్తూ
నేను మీకు ఆజ్ఞాపించిన వాటినన్నిటిని గైకొను ౨౦
టకు వారికి బోధిస్తూ వారిని శిష్యులగా చేయండి.
ఇదుగో నేను యుగాంత పర్యంతము యెల్లప్పు
డున్ను మీతో కూడా వున్నానని వారితో పలి
కెను. ఆమేన్.

# THE GOSPEL OF MARK.

# మార్కు వ్రాసిన సువార్త.

## ౧ పర్వము.

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు సువార్త
౨ యొక్క ప్రారంభము. ఇదుగో నీకు ముందుగా
౩ నీ మార్గమును సిద్ధపరిచే నా దూతను నీ యెదుట
పంపుతున్నాననిన్ని ప్రభువుయొక్క మార్గమును
సిద్ధపరిచి ఆయన త్రోవలను సరాళము చేయుండని
అరణ్యములో కంఠమెత్తి పలికే ఒకని శబ్దమనిన్ని
౪ ప్రవక్తల వల్ల వ్రాయబడిన ప్రకారము—యోహాను
అరణ్యములో స్నానమిస్తూ పాపముల క్షమ కొరకై
మారుమనస్సు విషయమైన స్నానమును ప్రకటిస్తూ
౫ వుండెను. అప్పుడు యూదైయ దేశమంతయున్ను
యెరూశలేము వారున్ను బయిలుదేరి అతని యొద్దికి
వచ్చి తమ పాపములను ఒప్పుకొని అందరున్ను
యొర్దాను నదిలో అతనివల్ల స్నానము పొందిరి.
౬ యోహాను ఒంటె వెంట్రుకల బట్టయున్ను తన
మొల చుట్టు తోలు దట్టిన్ని కట్టుకొని మిడతలున్ను
౭ అడవి తేనెయున్ను తినిన వాడాయెను. మరిన్ని
అతడు—నా కంటే శక్తిగల ఒకడు నా వెనుక వస్తు
న్నాడు ఆయన చెప్పుల వారును వంగి విప్పుటకు
౮ నేను యోగ్యుడను కాను. నేను నీళ్లతో మీకు
స్నానమిచ్చితినే గాని ఆయన పరిశుద్ధాత్మతో మీకు
స్నానమిచ్చునని పలికి ప్రకటిస్తూ వుండెను. ఆ
౯ దినములలో జరిగినదేమంటే—యేసు గలిలైయ
దేశపు నజరెథునుంచి వచ్చి యొర్దాను యొద్ద
౧౦ యోహానువల్ల స్నానము పొందెను. నీళ్ల యొద్ద
నుంచి రాగానే ఆకాశము తెరవబడుటయున్ను
ఆత్మ పావురము వలె అయన మీద వాలుటయున్ను
౧౧ చూచెను. మరిన్ని—నీవు నా ప్రియ కుమారుడవు
నీ యందు నేను సంతోష పడుతున్నాననే ఒక
శబ్దము ఆకాశమునుంచి కలిగెను.
౧౨ వెంటనే ఆత్మ ఆయనను అరణ్యములోకి తోలి
౧౩ వేసెను. ఆయన అక్కడ అరణ్యములో నలుభై
దినములు వుండి సైతాను వల్ల శోధించబడి అడవి
మృగములతో వుండెను. అప్పుడు దూతలు వచ్చి
ఆయనను సేవించిరి.

యోహాను అప్పగించబడిన తరువాత యేసు— ౧౪
కాలము సంపూర్ణమైనది దేవుని రాజ్యము సమీ
పించినది మనస్సు తిప్పుకొని సువార్తను నమ్మం ౧౫
డని చెప్పి దేవుని రాజ్యమును గురించిన సువార్త
ప్రకటిస్తూ గలిలైయకు వచ్చెను. ఆయన గలిలై ౧౬
య సముద్రము దగ్గిర నడుస్తూ వుండగా సీమో
నున్ను సీమోను సహోదరుడైన అంద్రెయ యు
న్ను సముద్రములో వల వేయుట చూచెను యెం
దుకంటే వారు జాలరులై యుండిరి. అప్పుడు ౧౭
యేసు—నా వెంబడీ రండి నేను మిమ్మును మనుష్యు
లను పట్టే జాలరులగా చేతునని వారితో చెప్పెను.
వెంటనే వారు తమ వలలు విడిచి ఆయనను వెంబ ౧౮
డించిరి. ఆయన అక్కడనుంచి కొంత దూరము ౧౯
వెళ్లి జెబెదై కుమారుడైన యాకోబునున్ను అతని
సహోదరుడైన యోహానునున్ను చూచెను వారు
కూడా దోనెలో తమ వలలను బాగు చేస్తూ వుం
డిరి. వెంటనే వారిని పిలిచెను అప్పుడు వారు ౨౦
తమ తండ్రియైన జెబెదైని కూలివారియొద్ద దోనె
లో విడిచి ఆయనను వెంబడించిరి.

తరువాత కపెర్నహూములో ప్రవేశించిరి. ౨౧
వెంటనే ఆయన సబ్బాతుయందు సునగోగులోకి
వెళ్లి బోధిస్తూ వుండెను. వారు ఆయన బోధకు ౨౨
ఆశ్చర్యపడిరి యెందుకంటే ఆయన శాస్త్రుల వలె
కాదు అధికారము గల ఒకని వలె వారికి బోధిస్తూ
వుండెను. అప్పుడు వారి సునగోగులో అపవిత్ర ౨౩
మైన ఆత్మగల ఒక మనుష్యుడు వుండెను. అతడు- ౨౪
వద్దు! నజరెథువాడవైన ఓ యేసూ నీతో మాకేమి
మమ్మును నశింపచేయుటకు వచ్చితివా నీవు యెవ
డవో నాకు తెలుసును దేవుని పరిశుద్ధుడవని కంఠ
మెత్తి కేకలు వేసెను. అందుకు యేసు—ఊరకొని ౨౫
అతనిలోనుంచి బయిలు వెళ్లుమని దాని గద్దించెను.

౨౬ అప్పుడు ఆ యపవిత్రమైన ఆత్మ అతని విలవిలలా
డించి గొప్ప శబ్దముతో కేకవేసి అతనిలోనుంచి
౨౭ బయిలువెళ్లెను. అందరున్ను మిక్కిలీ ఆశ్చర్య
పడి—ఇది యేమిటో యీ క్రొత్త బోధ యేలాటిదో
యెందుకంటే యీయన అపవిత్రమైన ఆత్మలకున్ను
అధికారముతో ఆజ్ఞాపించినప్పుడు అవి ఆయనకు
లోబడుతున్నవని వొకనితో వొకడు చెప్పుకొనిరి.
౨౮ వెంటనే ఆయన కీర్తి గలిలైయ చుట్టూ వున్న దేశ
మందంతటా బయిలువెళ్లెను.
౨౯ అప్పుడే సునగోగులోనుంచి బయిలువెళ్లి వారు
యాకోబుతోనున్ను యోహానుతోనున్ను సీమోను
౩౦ అంద్రెయ అనే వారి యింట ప్రవేశించిరి. అయితే
సీమోను అత్త జ్వరముతో పండుకొని యుండెను.
వెంటనే ఆమెను గురించి ఆయనతో మాట్లాడిరి.
౩౧ అప్పుడు ఆయన వచ్చి ఆమె చెయ్యి పట్టుకొని
ఆమెను లేవనెత్తెను వెంటనే జ్వరము ఆమెను విడి
చెను అప్పుడు ఆమె వారికి పరిచర్య చేసెను.
౩౨ సాయంకాలమందు సూర్యుడు అస్తమించినప్పు
డు సకలమైన రోగులనున్ను దయ్యములు పట్టిన
౩౩ వారినిన్ని ఆయన యొద్దికి తీసుకొని వచ్చిరి.
అప్పుడు పట్టణమంతా వాకిటి యొద్ద కూడియుం
౩౪ డెను. అప్పుడు ఆయన నానా విధమైన వ్యాధుల
చేత పీడించ బడిన అనేకులను స్వస్థపరిచి అనేక
మైన దయ్యములను వెళ్ల గొట్టి అవి తన్ను యెరిగి
౩౫ నందున ఆయన వాటిని మాట్లాడనివ్వలేదు. తెల్ల
వారక మునుపు యింక చాలా రాత్రి యున్నప్పుడు
ఆయన లేచి బయిలుదేరి అడవి చోటుకు వెళ్లి
౩౬ అక్కడ ప్రార్థన చేస్తూ వుండెను. తరువాత సీమో
నున్ను అతనితో కూడా వున్న వారున్ను ఆయనను
వెంబడించి ఆయనను కనుగొన్నప్పుడు—అందరున్ను
౩౭ నిన్ను వెతుకుతున్నారని ఆయనతో చెప్పిరి. అం
దుకు ఆయన—అక్కడ కూడా ప్రకటించే కొరకు
౩౮ సమీపమైన గ్రామములకు వెళ్లుదాము యెందు
కంటే యిందు నిమిత్తము నేను బయిలుదేరి వచ్చితి
౩౯ నని వారితో చెప్పెను. తరువాత ఆయన గలిలైయ
యందంతటా వారి సునగోగులలో ప్రకటిస్తూ
దయ్యములను వెళ్ల గొట్టుతూ వుండెను.
౪౦ అప్పుడు వొక కుష్ఠరోగి ఆయన యొద్దికి వచ్చి
ఆయన యెదుట మోకాళ్లూని—నీకు మనస్సు కలి
గితే నన్ను శుద్ధపరచ గలవని ఆయనతో చెప్పుతూ
౪౧ ఆయనను వేడుకొనెను. యేసు కనికరపడి చెయ్యి
చాపి అతనిముట్టి—నాకు మనస్సు కలదు నీవు
౪౨ శుద్ధిగా వుండుమని అతనితో చెప్పెను. ఆయన
చెప్పగానే కుష్ఠరోగము అతని విడిచినందున శుద్ధ
పరచబడెను. అప్పుడు ఆయన—యెవనికిన్ని యే ౪౩
మైనా చెప్పక జాగ్రతపడుము అయితే వెళ్లి యాజ ౪౪
కునికి నిన్ను నీవు చూపించి నీ శుద్ధిని గూర్చి మోశే
వారికి సాక్ష్యార్థముగా నియమించిన వాటిని
సమర్పించుమని అతనికి గట్టిగా ఆజ్ఞాపించి వెంటనే
అతని పంపివేసెను. అయితే అతడు బయిలువెళ్లి ౪౫
ఆ సంగతి చాలా ప్రకటించుటకున్ను ప్రచురము
చేయుటకున్ను ఆరంభించెను గనుక ఆయన యిక
ను బహిరంగముగా పట్టణమందు ప్రవేశించ లేక
వెలపట అడవి చోట్లను వుండెను. అప్పుడు అన్ని
దిక్కులనుంచిన్ని ఆయన యొద్దికి వచ్చిరి.

## ౨ పర్వము.

కొన్ని దినములైన పిమ్మట ఆయన మళ్లీ కపెర్న ౧
హూములోకి వెళ్లెను. ఆయన యింటిలో వున్నా ౨
డని వినబడినప్పుడు అనేకులు కూడి వచ్చిరి గనుక
వాకిటనైనా వారికి స్థలము లేక పోయెను. అప్పు
డు ఆయన వారికి వాక్యము బోధించెను.
అప్పుడు నలుగురి చేత మోయబడిన పక్షవా ౩
యువు గల మనుష్యుని ఆయన యొద్దికి తీసుకొని
వచ్చిరి. అయితే గుంపు వల్ల ఆయన యొద్దికి చేర ౪
లేక ఆయన వున్న యింటి కప్పు విప్పి సందు చేసి
పక్షవాయువు గల వాడు పండుకొన్న పరుపు
దించిరి. యేసు వారి విశ్వాసమును చూచి—కుమా ౫
రుడా నీ పాపములు క్షమించబడి యున్నవని ఆ
పక్షవాయువు గల వానితో చెప్పెను. అయితే ౬
శాస్త్రులలో కొందరు అక్కడ కూర్చుండి—వీడు
యీలాగు యెందుకు దూషణలు పలుకుతున్నాడు ౭
దేవుడు మాత్రమే గాక పాపములను క్షమించుటకు
శక్తి గల వాడెవడని తమ హృదయములలో ఆలో
చించుకొంటూ వుండిరి. వారు తమలో తాము ౮
యీలాగు ఆలోచించుకొంటున్నారని యేసు వెం ౯
టనే తన ఆత్మలో యెరిగి—మీరు యీలాటివి మీ
హృదయములలో యెందుకు ఆలోచించుకొంటు
న్నారు. ఈ పక్షవాయువు గల వానితో—నీ
పాపములు క్షమించబడినవని చెప్పుట సులభమా
లేక—నీవు లేచి నీ పరుపు యెత్తుకొని నడువుమని
చెప్పుట సులభమా. అయితే పాపములను క్షమిం ౧౦
చుటకు మనుష్యకుమారునికి భూమియందు అధికా
రము కలదని మీరు తెలుసుకొనవలెనని వారితో
చెప్పి—నీవు లేచి నీ పరుపు యెత్తుకొని నీ యింటికి ౧౧
వెళ్లుమని నీతో చెప్పుతున్నానని పక్షవాయువు
గల వానితో పలికెను. వెంటనే అతడు లేచి ౧౨
పరుపు యెత్తుకొని వారందరి యెదుట బయిలు

వెళ్లెను గనుక వారందరున్ను మిక్కిలీ ఆశ్చర్య
పడి—మనము యీలాటివి యెన్నడున్ను చూడ
లేదని పలుకుతూ దేవుని స్తుతించిరి.
౧౩ ఆయన సముద్రము దగ్గరకు తిరిగీ బయిలు
వెళ్లెను మరిన్ని సమూహమంతా ఆయన యొద్దికి
వస్తూ వుండెను. అప్పుడు ఆయన వారికి బోధిం
౧౪ చెను. ఆయన వెళ్లుతూ వుండగా సుంకపు మెట్టు
యొద్ద కూచున్నా అల్ఫయి కుమారుడైన లేవి అనే
వాని చూచి—నీవు నన్ను వెంబడించుమని అత
౧౫ నితో చెప్పెను. అప్పుడు అతడు లేచి ఆయనను
వెంబడించెను. ఆయన అతని యింట పఙ్తిలో
కూచున్నప్పుడు చాలా మంది సుంకరులున్ను
పాపులున్ను యేసుతోనున్ను ఆయన శిష్యులతో
నున్ను పఙ్తిలో కూచుండిరి యేలాగంటే వారు
అనేకులై యుండిరి మరిన్ని ఆయనను వెంబడించిరి.
౧౬ శాస్త్రులున్ను ఫరిసైయులున్ను ఆయన సుంకరుల
తోనున్ను పాపులతోనున్ను భుజించుటను చూచి
ఆయన సుంకరులతోనున్ను పాపులతోనున్ను భో
జన పానములు చేయుటకు హేతువు యేమిటి
౧౭ అని ఆయన శిష్యులతో పలికిరి. యేసు దాని
విని—రోగులకే గాని అరోగులకు వైద్యుడు అక్కర
లేదు. మనస్సు తిప్పుకొనుటకు పాపులను పిలువ
వచ్చితినేగాని నీతిమంతులను పిలుచుటకు కాదని
౧౮ వారితో చెప్పెను. యోహాను యొక్కయున్ను
ఫరిసైయులయొక్కయున్ను శిష్యులు వుపవాసము
చేసేవారు గనుక వారు వచ్చి—యోహాను శిష్యులు
న్ను ఫరిసైయుల శిష్యులున్ను వుపవాసము చేస్తారు
అయితే నీ శిష్యులు వుపవాసము చేయరు అది
౧౯ యెందుకు అని ఆయనను అడిగిరి. అందుకు
యేసు—పెండ్లివారు తమతో కూడా పెండ్లి కుమా
రుడు వుండే కాలములో వుపవాసము చేయగలరా
పెండ్లి కుమారుడు తమతో కూడా వుండే కాల
౨౦ ములో వుపవాసము చేయలేరు. అయితే పెండ్లి
కుమారుడు వారి యొద్దనుంచి కొంచుపోబడే దిన
ములు వచ్చును అప్పుడు ఆ దినములలో వుపవా
౨౧ సము చేతురు. ఎవడైనా పాత వస్త్రమునకు కొత్త
గుడ్డ మాసిక వేయడు వేస్తే ఆ కొత్త మాసిక పాత
వస్త్రమును వెల్తిపరుచును చిరుగు మరీ చెడును.
౨౨ మరిన్ని యెవడైనా పాత సిద్దెలలో కొత్త మద్యము
పోయడు పోసినట్టయితే కొత్త మద్యము ఆ సిద్దెలు
పిగుల్చుటవల్ల ఆ మద్యము కారును సిద్దెలు చెడి
పోవును. అయితే కొత్త మద్యమును కొత్త సిద్దె
లలో పోయవలెనని పలికెను.

మరిన్ని జరిగినదేమంటే ఆయన సబ్బాతుయం ౨౩
దు చేల ద్వారా వెళ్లెను అప్పుడు ఆయన శిష్యులు
సాగుతూ వెన్నులు తుంచుటకు ఆరంభించిరి. అ ౨౪
ప్పుడు ఫరిసైయులు—ఇదుగో సబ్బాతుయందు
చేయ తగని దాని వారు యెందుకు చేస్తున్నారని ౨౫
ఆయనతో చెప్పిరి. అందుకు ఆయన—దావీదుకు
అక్కర కలిగి యుండి అతడున్ను అతనితో కూడా
వున్న వారున్ను ఆకలి గొనినప్పుడు అతడు చేసినది
మీరు యెన్నడున్ను చదవ లేదా యేలాగంటే ఆ ౨౬
యన అభియాథారనే ప్రధానయాజకుని కాలమం
దు దేవమందిరములో ప్రవేశించి యాజకులే గాని
యితరులు తిన కూడని సముఖపు రొట్టెలు తిని
తనతో కూడా వున్న వారికిన్ని యిచ్చెనని పలికెను. ౨౭
మరిన్ని ఆయన—సబ్బాతు మనుష్యుల నిమిత్తమే
గాని మనుష్యులు సబ్బాతు నిమిత్తము చేయబడ
లేదు. కాబట్టి మనుష్య కుమారుడు సబ్బాతు ౨౮
కున్ను ప్రభువై యున్నాడని వారితో చెప్పెను.

## 3 పర్వము.

ఆయన సునగోగులో తిరిగీ ప్రవేశించెను. ౧
అక్కడ యెండిన చెయ్యి గల వొక మనుష్యుడు
వుండెను. అప్పుడు వారు ఆయన మీద తప్పు ౨
మోపుటకు సబ్బాతుయందు యితని స్వస్థపరుచు
నేమో అని ఆయనను కనిపెట్టుతూ వుండిరి. అ ౩
ప్పుడు ఆయన యెండిన చెయ్యిగలవానితో—నీవు
లేచి మధ్యను నిలువుమని చెప్పి సబ్బాతుయందు
మేలు చేయుట న్యాయమా లేక కీడు చేయుట ౪
న్యాయమా ప్రాణము రక్షించుట న్యాయమా లేక
చంపుట న్యాయమా—అని వారిని అడిగెను అయి
తే వారు వూరకుండిరి. అప్పుడు ఆయన వారి ౫
హృదయ కాఠిన్యమువల్ల దుఃఖపడి కోపముతో
వారి చుట్టూ చూచి—నీ చెయ్యి చాపుమని ఆ
మనుష్యునితో చెప్పెను. అతడు దాని చాపగానే
అతని చెయ్యి రెండోదానివలె బాగు చేయబడెను.
వెంటనే ఫరిసైయులు బయిలువెళ్లి తాము ఆయ ౬
నను యేలాగు చంపుదుమో అని హేరోదీయు
లతో కూడా ఆయనకు విరోధముగా యేకాలో
చన చేస్తూ వుండిరి.
మరిన్ని యేసు తన శిష్యులతో కూడా సము ౭
ద్రము యొద్దికి వెళ్లెను. అప్పుడు గలిలైయనుం ౮
చిన్ని యూదైయనుంచిన్ని యెరూశలేమునుంచిన్ని
ఇదూమైయనుంచిన్ని యొర్దాను అవతలనుంచిన్ని
గొప్ప సమూహము ఆయనను వెంబడించెను.
మరిన్ని తురు సీదోను అనే పట్టణముల చుట్టూ
వున్న విస్తార జనము ఆయన యింత లేసి కార్యము

౯ లను చేస్తున్నాడని విని ఆయనయొద్దికి వచ్చెను.
అప్పుడు జనసమూహము కలిగినందున వారు తన్ను
యిరుకున వేయక వుండే కొరకు వొక చిన్న దోనె
తనకు సిద్ధమై యుండ వలెనని తన శిష్యులతో
౧౦ చెప్పెను యెందుకంటే ఆయన అనేకులను స్వస్థపరి
చెను గనుక వ్యాధులు గల వారందరున్ను ఆయ
౧౧ నను ముట్టేకొరకు ఆయన మీద పడిరి. మరిన్ని
అపవిత్రమైన ఆత్మలు ఆయనను చూడగానే ఆయన
యెదుట సాగిలపడి—నీవు దేవుని కుమారుడవై
౧౨ యున్నావని పలికి కేకలు వేసెను. అయితే తన్ను
ప్రసిద్ధపరచక వుండుటకు ఆయన వాటిని బహుగా
గద్దించెను.
౧౩ తరువాత ఆయన వొక కొండ యెక్కి తాను
యిచ్ఛయించుకొనిన వారిని పిలిచెను వారు ఆయన
౧౪ యొద్దికి వచ్చిరి. అప్పుడు వారు తనతో కూడా
౧౫ వుండే నిమిత్తమున్ను ప్రకటించుటకు తాను వారిని
పంపే నిమిత్తమున్ను రోగులను స్వస్థపరచుటకు
న్ను దయ్యములను వెళ్ల గొట్టుటకున్ను వారికి అధి
కారము కలుగుటకున్ను ఆయన పన్నెండు మందిని
౧౬ నియమించెను. వారెవరంటే సీమోనున్ను—యిత
౧౭ నికి ఆయన పేతురు అనే పేరు పెట్టెను—జెబెదై
కుమారుడైన యాకోబున్ను అతని సహోదరుడైన
యోహానున్ను—వీరిద్దరికి ఆయన వురుపు కుమాళ్లనే
౧౮ అర్థమిచ్చే బోనేర్గెసనే పేరు పెట్టెను—అం
ద్రెయయున్ను ఫిలిప్పున్ను బర్థొలొమైయున్ను
మత్తయియున్ను థోమాయున్ను అల్ఫయి కుమారు
డైన యాకోబున్ను తద్దయియున్ను కననీయుడైన
౧౯ సీమోనున్ను ఆయనను అప్పగించిన ఇస్కరియో
తనే యూదాయున్ను—తరువాత వొక యింటిలోకి
౨౦ వెళ్లిరి. అప్పుడు వారు భోజనము చేయుటకు
అసాధ్యమయేటట్టు జనసమూహము తిరిగీ కూడి
౨౧ వచ్చెను. ఆయన బంధువులు దీని విని ఆయన
వెర్రివాడని అనుకొని ఆయనను పట్టుకొనుటకు
౨౨ బైలు వెళ్లిరి. మరిన్ని యెరూశలేమునుంచి వచ్చిన
శాస్త్రులు—వీడు బయల్జెబూలు గలవాడై* యుండి
దయ్యముల అధిపతివల్ల దయ్యములను వెళ్లగొట్టు
౨౩ తున్నాడని చెప్పుకొనిరి. అప్పుడు ఆయన వారిని
తన యొద్దికి పిలిచి వుపమానమువల్ల వారితో చెప్పి
నదేమంటే—సైతాను సైతానును యేలాగు వెళ్లగొ
౨౪ ట్టును. మరిన్ని వొక రాజ్యము తనకు తానే విరో
ధముగా వేరుపడినట్టయితే ఆ రాజ్యము నిలువ
౨౫ నేరదు. మరిన్ని వొక యిల్లు తనకు తానే విరో
ధముగా వేరుపడినట్టయితే ఆ యిల్లు నిలువనేరదు.
ఆలాగు సైతాను తనకు తానే విరోధముగా లేచి ౨౬
వేరుపడినట్టయితే నిలువ నేరక అంతము పొందును.
వొకడు మొదట వొక బలవంతుని బంధించితేనే ౨౭
గాని వాని యింటిలో చొచ్చి వాని సామగ్రి
దోచుకొన నేరడు. బంధించినట్టయితే వాని ౨౮
యిల్లు దోచుకొనును. మనుష్య కుమారులు సమస్త
పాపములను గూర్చిన్ని వారు దూషించే అన్ని
దూషణలను గూర్చిన్ని క్షమించబడుదురు. అయితే ౨౯
పరిశుద్ధాత్మను దూషించే వాడెవడో వాడు యెప్పు
డున్ను క్షమను పొందక నిత్యమైన శిక్షావిధికి†
లోబడునని నిజమే మీతో చెప్పుతున్నానని పలి
కెను—యెందుకంటే అపవిత్రమైన ఆత్మ గల వాడని ౩౦
చెప్పిరి.
తరువాత ఆయన సహోదరులున్ను తల్లిన్ని ౩౧
వచ్చి వెలపట నిలిచి ఆయనను పిలువనంపించిరి.
అప్పుడు జనసమూహము ఆయన చుట్టూ కూర్చుం ౩౨
డి—ఇదుగో నీ తల్లిన్ని నీ సహోదరులున్ను వెల
పట నిన్ను వెతుకుతున్నారని ఆయనతో చెప్పిరి.
అందుకు ఆయన—నా తల్లిన్ని నా సహోదరులు ౩౩
న్ను యెవరని వారికి ప్రత్యుత్తరముగా చెప్పి తన
చుట్టూ కూర్చున్న వారిని చుట్టూ చూచి—ఇదుగో ౩౪
నా తల్లిన్ని నా సహోదరులున్ను యెందుకంటే ౩౫
దేవునికి యిష్టమైనవి చేసేవాడెవడో వాడు నా
సహోదరుడున్ను నా సహోదరియున్ను తల్లినై
యున్నాడని పలికెను.

## ౪ పర్వము.

ఆయన సముద్రము దగ్గర మళ్లీ బోధించుటకు ౧
ఆరంభించెను. అప్పుడు అతి విస్తార జనసమూహ
ము ఆయన యొద్దికి కూడి వచ్చినందున ఆయన వొక
దోనె యెక్కి సముద్రములో కూర్చుండెను. ఆ
సమూహమంతా సముద్రము యొద్ద భూమి మీద
వుండెను. అప్పుడు ఆయన వుపమానములవల్ల అనే ౨
కమైన సంగతులను వారికి బోధిస్తూ తన బోధ
యందు చెప్పినదేమంటే—ఆలకించండి యిదుగో ౩
విత్తేవాడు విత్తుటకు బయలు వెళ్లెను. అతను ౪
విత్తుతూ వున్నప్పుడు జరిగినదేమంటే—కొన్ని తోవ
పక్కను పడెను ఆకాశపక్షులు వచ్చి వాటిని తిని
వేసెను. మరి కొన్ని చాలా మన్ను లేని రాతి ౫
భూమిలో పడెను. మంటి లోతు లేనందున అవి
వెంటనే మొలిచెను. అయితే సూర్యుడు వుద ౬
యించినప్పుడు అవి కమిలి వాటికి వేరు లేనందున

* లేక, పట్టినవాడై. † కొన్ని ముఖ్య ప్రతులలో పాపమునకు.

౭ యెండిపోయెను. మరి కొన్ని ముండ్ల తుప్పలలో
పడెను. ఆ ముండ్ల తుప్పలు మొలిచి వాటిని అణి
౮ చివేసెను గనుక అవి ఫలమివ్వ లేదు. మరి కొన్ని
మంచి భూమిలో పడెను. అవి మొలిచి వృద్ధి
పొంది ఫలములను యిచ్చి వొకటి ముప్పదిగానున్ను
మరియొకటి అరువదిగానున్ను మరి యొకటి నూరు
౯ గానున్ను ఫలించెను. అప్పుడు ఆయన—వినుటకు
చెవులు గలవాడు విననుగాక అని పలికెను.
౧౦ ఆయన వొంటిగా వున్నప్పుడు పన్నెండుమం
దితో కూడా ఆయన యొద్ద వున్నవారు ఆ యుప
౧౧ మానమును గురించి ఆయనను అడిగిరి. అప్పుడు
ఆయన—దేవుని రాజ్యపు మర్మము యెరుగుట
మీకు యివ్వబడి యున్నది అయితే వెలపటి వారు
౧౨ వొక వేళ దేవుని తట్టు తిరిగి పాప క్షమ పొందక
వుండేటట్టు వారు చూచిన్ని కానక చూచుటకున్ను
వినిన్ని గ్రహించక వినుటకున్ను యివన్నీ వారికి
వుపమానములుగా వున్నవని వారితో పలికెను.
౧౩ మరిన్ని ఆయన—ఈ వుపమానము మీరెరుగరా
ఆలాగైతే వుపమానములన్నిన్ని యేలాగు యెరుగు
౧౪ దురని వారితో చెప్పెను. విత్తేవాడు వాక్యమును
విత్తుతున్నాడు. త్రోవ పక్కను వున్నవారు యెవ
౧౫ రంటే—వాక్యము అక్కడ విత్తబడును అయితే వారు
వినగానే సైతాను వచ్చి వారి హృదయములలో
౧౬ విత్తబడిన వాక్యము యెత్తుకొని పోవును. అటు
వలె రాతి భూమిమీద విత్తబడిన వారు యెవరం
టే—వీరు వాక్యము విని సంతోషముతో దాని
౧౭ అంగీకరిస్తున్నారు అయితే తమకు వేరులేదు గనుక
కొంత కాలము వుండి వాక్యమువల్ల శ్రమయైనా
హింసయైనా కలిగినప్పుడు వెంటనే ఆతంకపరచ
౧౮ బడుతున్నారు. ముండ్ల తుప్పలలో విత్తబడినవారు
యెవరంటే—వీరు వాక్యము వింటున్నారు అయితే
౧౯ యీ లోకపు తాపత్రయములున్ను ధన మాయ
యున్ను తక్కిన వాటి విషయమైన యిచ్ఛలున్ను
చొచ్చి ఆ వాక్యము అణిచివేయుటవల్ల అది నిష్ఫ
౨౦ లమౌతున్నది. మంచి భూమి యందు విత్తబడిన
వారు యెవరంటే—వీరు వాక్యము విని దాని అంగీ
కరించి వొకటి ముప్పదింతలుగానున్ను వొకటి అరు
వదింతలుగానున్ను వొకటి నూరింతలుగానున్ను ఫలి
స్తున్నారని చెప్పెను.
౨౧ మరిన్ని ఆయన—దీపము దీపస్తంభము మీద
వుంచబడుటకే గాని కుంచము కిందనైనా మంచము
౨౨ కిందనైనా వుంచబడుటకు తేబడదు గదా—యెందు
కంటే తేటపరచ బడని మరుగైనది యేదిన్ని లేదు
బయలుపరచబడుటకే గాని యేదిన్ని మరుగుచేయ
బడలేదు. వినుటకు యెవనికైనా చెవులు కలిగితే ౨౩
వాడు విననుగాక అని వారితో చెప్పెను. మరిన్ని ౨౪
ఆయన—మీరు యేమి వింటున్నారో దాని చూచు
కొనండి యే కొలతో మీరు కొలుతురో దాని
తోనే మీకు కొలువబడును. ఆలకించే మీకు
మరీ యెక్కువ యివ్వబడును యెందుకంటే కలిగిన
వాడెవడో వానికి యివ్వబడును. అయితే కలు ౨౫
గని వాడెవడో వానికి కలిగినదిన్ని వాని యొద్ద
నుంచి తీసుకొని పోబడునని వారితో పలికెను.
మరిన్ని ఆయన—వొక మనుష్యుడు భూమియం ౨౬
దు విత్తనము వేసి దివారాత్రులు నిద్రపోతూ
మేలుకొంటూ వుండేటప్పుడు వానికి తెలియని ౨౭
రీతిగా ఆ విత్తనము మొలిచి పెరిగితే యేలాగో
ఆలాగే దేవుని రాజ్యము వున్నది యెందుకంటే ౨౮
భూమి మొదట మొలకలున్ను తరువాత వెన్నులు
న్ను తరువాత వెన్నులలో పూర్ణమైన గింజలున్ను
తనంతట తానే పుట్టించి ఫలించును. ఫలము ౨౯
అగుపడితే కోత కాలము వచ్చినది గనుక వాడు
వెంటనే కొడవలి చాపునని పలికెను.
మరిన్ని ఆయన—దేవుని రాజ్యమును దేనితో ౩౦
పోల్తము యే వుపమానముతో దాని యుపమిం
తము అది ఆవ గింజ వంటిది. అది భూమియందు ౩౧
విత్తబడేటప్పుడు భూమి మీద వున్న సకలమైన
విత్తనములకంటే చిన్నది. అయితే విత్తబడిన తరు ౩౨
వాత మొలిచి సకలమైన కూర చెట్లకంటే పెద్దదై
ఆకాశ పక్షులు దాని నీడను నివసించేటట్టు గొప్ప
కొమ్మలు విడుస్తున్నదని పలికెను.
వినుటకు వారికి శక్తి కలిగినంత మట్టుకు యీ ౩౩
లాటి అనేకమైన వుపమానములవల్ల ఆయన వారి
తో వాక్యము చెప్పెను అయితే వుపమానము లేక
వారితో మాట్లాడ లేదు. మరిన్ని యేకాంతముగా ౩౪
తన శిష్యులకు అన్నిటినిన్ని విశదపరిచెను.
ఆ దినమందే సాయంకాలమైనప్పుడు ఆయన ౩౫
వారితో—ఆవలికి వెళ్లుదామనగా వారు ప్రజలను
పంపివేసి ఆయన దోనెలో వుండగా ఆయనను ౩౬
అప్పుడే తీసుకొని వెళ్లిరి. అయితే ఆయనతో
మరి కొన్ని దోనెలు వుండెను. అప్పుడు మిక్కిలీ ౩౭
పెద్ద గాలి లేచి తరంగములు ఆ దోనె మీద
కొట్టెను గనుక అది వెంటనే నింపబడుతూ వుం
డెను. అయితే ఆయన దోనె వెనుకతట్టు తలగడ ౩౮
మీద నిద్రిస్తూ వుండెను. వారు ఆయనను
లేపి—బోధకుడా మేము నశించుట నీకు చింత
చేయదా అని ఆయనతో పలికిరి. అప్పుడు ౩౯
ఆయన లేచి గాలిని గద్దించి—నిశ్శబ్దమై వూరకుండు

మనె సముద్రముతో చెప్పెను. అప్పుడు గాలి
౪౦ నిలిచి మిక్కిలీ నిమ్మళముగా వుండెను. అప్పుడు
ఆయన—మీరు యెందుకు యింత భయపడుతున్నా
రు మీకు నమ్మికె లేక పోవుట యేల అని వారితో
౪౧ చెప్పెను. వారు మిక్కిలీ భయవిభ్రాంతులై—
ఈయన యేలాటి వాడో యెందుకంటే గాలిన్ని
సముద్రమున్ను యీయనకు లోబడుతున్నవని వొక
నితో వొకడు చెప్పుకొనిరి.

## ౫ పర్వము.

తరువాత వారు ఆ సముద్రమునకు అవతల
౨ వున్న గదరేనీయుల దేశమునకు వచ్చిరి. అప్పుడు
ఆయన దోనె మీదనుంచి దిగగానే అపవిత్రమైన
ఆత్మగల మనుష్యుడు సమాధులలోనుంచి ఆయనకు
౩ యెదురుపడెను. ఇతడు సమాధులలో వాసము
చేస్తూ వుండెను యెవడున్ను అతని సంకెళ్లవల్ల
నైనా బంధించలేకపోయెను యెందుకంటే అతని
౪ కాళ్లకున్ను చేతులకున్ను పలుమారు సంకెళ్లు వేసి
బంధించినప్పటికిన్ని అతనిచేత ఆ చేతి సంకెళ్లు
తెంపబడి కాలి సంకెళ్లు ముక్కలు చేయబడెను
యెవడున్ను అతని సాధుగా చేయలేక పోయెను.
౫ వాడు యెల్లప్పుడున్ను దివారాత్రులు కొండలయం
దున్ను సమాధులయందున్ను కేకలు వేస్తూ తన్ను
౬ తాను రాళ్లతో కోసుకొంటూ వుండెను. అయితే
అతడు యేసును దూరమునుంచి చూచి పరుగెత్తి
౭ ఆయనకు నమస్కరించి—సర్వోన్నతుడైన దేవుని
కుమారుడవైన యేసూ నీతో నాకేమి నన్ను బాధ
పరచకుమని దేవుని పేరట ఆనబెట్టుతున్నానని
గొప్ప శబ్దముతో కేకలు వేసెను యెందుకంటే
౮ ఆయన—ఓ అపవిత్రమైన ఆత్మా యీ మనుష్యుని
లోనుంచి బయిలువెళ్లుమని దానితో చెప్పుతూ
౯ వుండెను. అప్పుడు ఆయన—నీ పేరేమని దాని
అడిగినందున—మేము అనేకులము గనుక నా పేరు
౧౦ సేన* అని ప్రత్యుత్తరమిచ్చి తమ్మును ఆ దేశము
లోనుంచి పంపివేయ వద్దని ఆయనను మిక్కిలీ
౧౧ వేడుకొనెను. ఆ కొండల దగ్గర పందుల పెద్ద
౧౨ మంద అక్కడ మేస్తూ వుండెను. అప్పుడు—
మేము ఆ పందులలో ప్రవేశించుటకు మమ్మును
వాటి యొద్దికి పంపుమని ఆ దయ్యములన్నీ ఆయ
౧౩ నను బతిమాలుకొనెను. వెంటనే యేసు వాటికి
సెలవిచ్చెను. అప్పుడు ఆ యపవిత్రమైన ఆత్మలు
బయిలువెళ్లి పందులలో ప్రవేశించెను. అప్పుడు
దాదాపుగా రెండు వేలైన ఆ మంద ప్రపాతము
నుంచి వురువడిగా సముద్రములోకి పరుగెత్తి సము
ద్రములో వూపిరి తిరుగక చచ్చెను. అయితే ఆ ౧౪
పందులను మేపే వారు పారిపోయి పట్టణములో
నున్ను గ్రామములలోనున్ను ఆ సంగతి తెలియ
చేసిరి. అప్పుడు జరిగినది చూచుటకు వారు బైలు
వెళ్లి యేసు యొద్దికి వచ్చి సేన అనే దయ్యములు ౧౫
పట్టిన వాడు బట్టలు వేసుకొని స్వస్థచిత్తుడై కూ
చుండి యుండుట చూచి భయపడిరి. అప్పుడు ౧౬
చూచిన వారు దయ్యములు పట్టిన వానికి యేలాగు
కలిగెనో అదిన్ని పందులను గురించినదిన్ని వారి
తో చెప్పిరి. అప్పుడు తమ ప్రాంతములు విడిచి ౧౭
వెళ్లుటకు ఆయనను వేడుకొన మొదలుబెట్టిరి. ౧౮
ఆయన దోనె యెక్కినప్పుడు దయ్యములు పట్టిన
వాడు ఆయనయొద్ద వుండుటకు ఆయనను బతిమా
లుకొనెను. అయితే యేసు వానికి సెలవివ్వక— ౧౯
నీవు నీ యింటికిన్ని నీ వారి యొద్దికిన్ని వెళ్లి ప్ర
భువు నిన్ను కనికరించి నీకు యెంత గొప్ప కార్య
ములు చేసెనో వారికి తెలియ చెప్పుమని పలి
కెను. అతడు వెళ్లి యేసు తనకు యెంత గొప్పవి ౨౦
చేసెనో వాటిని దెకపొలిలో ప్రకటించుటకు
ఆరంభించెను. అందుకు అందరున్ను ఆశ్చర్యప
డుతూ వుండిరి.

అంతట యేసు మళ్లీ దోనె మీద అద్దరికి వెళ్లిన ౨౧
ప్పుడు బహుజన సమూహము ఆయనయొద్దికి కూడి
వచ్చెను. ఆయన సముద్రము దగ్గిర వుండెను.
అప్పుడు యిదుగో సునగోగు అధికారులలో ౨౨
యయీరనే పేరుగలవాడొకడు వచ్చి ఆయనను
చూచి ఆయన పాదముల మీద పడి—నా చిన్న ౨౩
కొమార్తె అంత్యదశలో వున్నదని చెప్పి ఆమె
రక్షించబడి బ్రతికే నిమిత్తము ఆయన వచ్చి ఆమె
మీద చేతులు వుంచుటకు ఆయనను మిక్కిలీ వేడు
కొంటూవుండెను. యేసు అతనితో కూడా వెళ్లెను ౨౪
అయితే బహుజన సమూహము ఆయనను వెంబ
డించి ఆయనను యిరుకు పరిచెను.

అప్పుడు పన్నెండు సంవత్సరములనుంచి రక్తకు ౨౫
సుమ రోగము గల వొక స్త్రీ వుండెను. ఆమె ౨౬
అనేక వైద్యులచేత బహుగా శ్రమపడి తనకు కలిగిన
దంతా వ్రయము చేసీ యెంత మాత్రమున్ను స్వ
స్థత పొందక మరీ యెక్కువగా సంకటపడుతూ
వుండెను. ఆమె యేసును గురించి విని జనసమూ ౨౭
హములో వెనుకకు వచ్చి ఆయన వస్త్రమును ముట్టెను

* గ్రేకులో, లెగెయోను.

౨౮ యెందుకంటే—నేను ఆయన వస్త్రము మాత్రమే
౨౯ ముట్టితే బాగుపడుదునని ఆమె అనుకొనెను. వెం
టనే ఆమె రక్తధార నిలిచెను గనుక ఆ బాధనుంచి
౩౦ స్వస్థత కలిగెనని తన శరీరమువల్ల యెరిగెను. వెం
టనే యేసు తనలోనుంచి శక్తి బయిలువెళ్లెనని తన
లో తాను యెరిగి జనసమూహము తట్టు తిరిగి—
నా వస్త్రములను యెవడు ముట్టెనని అడిగెను.
౩౧ అందుకు ఆయన శిష్యులు—నిన్ను యిరుకుపరుస్తు
న్న జనసమూహము నీవు చూస్తూ నన్ను యెవడు
౩౨ ముట్టెనని అడుగుతున్నావా అని పలికిరి. ఆయన
దీని చేసిన ఆమెను కనుగొనుటకు చుట్టూ చూచె
౩౩ ను. అయితే ఆ స్త్రీ తనకు కలిగినది యెరిగి
భయపడి వణుకుతూ వచ్చి ఆయన యెదుట సాగి
౩౪ లపడి ఆ నిజమంతా ఆయనతో చెప్పెను. అప్పు
డు ఆయన—ఓ కొమార్తే నీ విశ్వాసము నిన్ను
స్వస్థపరిచెను సమాధానముతో వెళ్లుము నీ బాధ
నుంచి నీకు స్వస్థత కలుగును గాక అని ఆమెతో
పలికెను.
౩౫ ఆయన మాట్లాడుతూ వుండగా సునగోగుయొ
క్క ఆ యధికారి యింటినుంచి కొందరు వచ్చి—
నీ కొమార్తె చనిపోయెను నీవు యికను బోధకుని
౩౬ యెందుకు కష్టపరుస్తున్నావని పలికిరి. అయితే
యేసు వెంటనే చెప్పబడిన మాట విని—భయపడ
కుము నమ్మికె మాత్రము వుంచుమని సునగోగు అధి
౩౭ కారితో చెప్పెను. అప్పుడు ఆయన పేతురు-
యాకోబు-యాకోబు సహోదరుడైన యోహాను
అనే వీరిని గాక మరి యెవరినైనా తన వెంబడి
రానివ్వక సునగోగుయొక్క అధికారి యింటికి
౩౮ వచ్చి ఆక్రందనమున్ను యేడుస్తూ చాలా ప్రలా
పిస్తూ వున్న వారినిన్ని చూచి లోపటికి వెళ్లి—
౩౯ మీరు యెందుకు ఆక్రందనము చేసి యేడుస్తున్నా
రు యీ చిన్నది నిద్రిస్తున్నదే గాని చనిపోలేదని
౪౦ వారితో పలికెను. అప్పుడు వారు ఆయనను అప
హసించిరి. అయితే ఆయన అందరినిన్ని వెలపట
వుంచి ఆ చిన్నదాని తల్లిదండ్రులనున్ను తనతో
కూడా వున్నవారినిన్ని వెంటబెట్టుకొని ఆ చిన్నది
పండుకొనియున్న స్థలములో ప్రవేశించి ఆ చిన్న
౪౧ దాని చెయ్యి పట్టుకొని—తలీథాకూమీ అని ఆమె
తో చెప్పెను. అది భాషాంతరమందు చిన్నదానా
౪౨ లెమ్మని నీతో చెప్పుతున్నాననేదే. వెంటనే ఆ
చిన్నది లేచి నడిచెను యెందుకంటే ఆమె పన్నెం
డు సంవత్సరములదై యుండెను. అప్పుడు వారు
౪౩ మిక్కిలీ ఆశ్చర్యముతో ఆశ్చర్యపడిరి. ఆయన
యీ సంగతి యెవనికిన్ని తెలియక వుండవలెనని
వారికి గట్టిగా ఆజ్ఞాపించి ఆమెకు భోజనము పెట్ట
బడ వలెనని చెప్పెను.

## ౬ పర్వము.

తరువాత ఆయన అక్కడనుంచి బయిలువెళ్లి ౧
స్వదేశమునకు వచ్చెను. ఆయన శిష్యులు ఆయనను ౨
వెంబడించిరి. సబ్బాతు వచ్చినప్పుడు ఆయన సున
గోగులో బోధించుటకు ఆరంభించెను. అప్పుడు
అనేకులు వింటూ ఆశ్చర్యపడి—ఇవి యితనికి
యెక్కడనుంచి కలిగెను యితని చేతులవల్ల యింత
గొప్పకార్యములు చేయబడుటకు యితనికి యివ్వ
బడిన యీ జ్ఞానము యేలాటిది యితడు మరియ
కుమారుడున్ను యాకోబు-యోసే-యూదా-సీమో ౩
ను అనే వారి అన్నయున్నైన వడ్లవాడు గదా
యితని చెల్లెండ్లు యిక్కడ మనయొద్ద వున్నారు
గదా అని చెప్పుకొంటూ ఆయన విషయమై అభ్యంక
పడిరి. అయితే యేసు—ప్రవక్త తన దేశములో ౪
నున్ను తన బంధువులలోనున్ను తన యింటి వారిలో
నున్ను గాక మరి యెక్కడనైనా ఘనహీనుడు
కాడని చెప్పెను. ఆయన కొందరు రోగుల మీద ౫
చేతులు వుంచి వారిని స్వస్థపరిచెను గాని మరి యే
అద్భుతమున్ను అక్కడ చేయ లేదు. మరిన్ని ౬
ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడుతూ
వుండెను. తరువాత గ్రామములలో తిరుగుతూ
బోధిస్తూ వుండెను. అప్పుడు ఆయన ఆ పన్నెండు ౭
మందిని తన యొద్దికి పిలిచి వారిని యిద్దరిద్దరినిగా
పంపుటకు ఆరంభించి అపవిత్రమైన ఆత్మల మీద
వారికి అధికారమిచ్చెను. మరిన్ని వారు ప్రయా ౮
ణము కొరకు చేతి కర్రగాక జోలెయైనా రొట్టె
యైనా సంచులలో రూకలైనా పుచ్చుకొన వద్ద
నిన్ని చెప్పులు వేసుకొని రెండు అంగీలు తొడుగు ౯
కొన వద్దనిన్ని వారికి ఆజ్ఞాపించెను. మరిన్ని ౧౦
ఆయన—మీరు యెక్కడ యింటిలో ప్రవేశింతురో
మీరు అక్కడనుంచి వెళ్లే పర్యంతము ఆ యింటి
లో బసచేయండి. మరిన్ని యెవరైనా మిమ్మును ౧౧
చేర్చుకొనక మీ మాటలు వినకుంటే—మీరు
అక్కడనుంచి వెళ్లేటప్పుడు వారికి సాక్ష్యముగా
మీ పాదములకింది ధూళి దులిపివేయండి. న్యా
యపుతీర్పు దినమందు ఆ పట్టణముకంటే సొదొమ
గొమొర్రా అనే పట్టణముల గతి యోర్వతగినదై
యుండునని మీతో నిజమే చెప్పుతున్నాని పలి
కెను. అప్పుడు వారు బైలుదేరి మనస్సు తిప్పుకొన ౧౨
వలెనని ప్రకటిస్తూ వుండిరి. మరిన్ని అనేకమైన ౧౩
దయ్యములను వెళ్లగొట్టుతూ అనేకమైన రోగు

లకు నూనె రాచి వారిని స్వస్థపరుస్తూ వుండిరి.
౧౪ అప్పుడు ఆయన కీర్తి ప్రసిద్ధమైనందున హేరోదనే
రాజు విని—స్నానికుడనే యోహాను చనిపోయిన
వారిలోనుంచి లేచియున్నాడు గనుక గొప్ప అద్భు
తములు అతని వల్ల చేయబడుతున్నవని చెప్పుతూ
౧౫ వుండెను. అయితే యితరులు—ఈయన ఏలీయా
అనిన్ని మరి కొందరు—ఈయన ప్రవక్తలలో వొక
ప్రవక్త వలె వున్నాడనిన్ని చెప్పుకొంటూ వుండిరి.
౧౬ అయితే హేరోదు అది విని—నేను తలకొట్టించిన
యోహాను యితడే. చనిపోయిన వారిలోనుంచి
౧౭ లేచియున్నాడని పలికెను యెందుకంటే హేరోదు
తన సహోదరుడైన ఫిలిప్పు భార్యయైన హేరో
దియను పెండ్లాడెను గనుక ఆమె నిమిత్తము పంపి
యోహానును పట్టించి అతని చెరసాలలో కట్టించి
౧౮ యుండెను యెందుకంటే యోహాను—నీ సహో
దరుని భార్యను వుంచుకొనుట నీకు న్యాయము
౧౯ కాదని హేరోదుతో చెప్పుతూ వుండెను గనుక
హేరోదియ అతని యందు సంకటపెట్టి* అతని
చంపించుటకు కోరుతూ వుండెను అయితే ఆమె
౨౦ వల్లకాదు యెందుకంటే యోహాను నీతిన్ని పరిశు
ద్ధతయున్ను గల మనుష్యుడని హేరోదు యెరిగి
అతనికి భయపడుతూ అతని కాపాడుతూ† అతని
(మాటలు) విని అనేక కార్యములు చేస్తూ అతని
౨౧ మాట సంతోషముతో వింటూ వుండెను. అయితే
సమయోచితమైన దినము వచ్చెను యేమంటే—
హేరోదు తన జన్మ దినోత్సవమందు తన ప్రధా
నులకున్ను సహస్రాధిపతులకున్ను గలిలైయ దేశపు
అధికారులకున్ను విందు చేసినప్పుడు ఆ హేరో
దియ కొమార్తె లోపటికి వచ్చి నాట్యమాడెను
అది హేరోదునున్ను ఆయనతో కూడా పజ్తిలో
౨౨ కూర్చున్న వారినిన్ని సంతోషపరిచెను గనుక రా
జు—నీవు యేమి కోరుతున్నావో అది నన్ను అడు
గుము నేను నీకిత్తునని ఆ చిన్నదానితో చెప్పెను.
౨౩ మరిన్ని—నీవు నా రాజ్యములో సగము మట్టుకు
యేమి అడిగినప్పటికిన్ని నీకిత్తునని ఆయన ఆమెతో
౨౪ ప్రమాణము చేసి చెప్పెను. అప్పుడు ఆమె బయి
లువెళ్లి—నేను యేమి అడుగ వలెనని తన తల్లితో
పలికినందుకు ఆమె—స్నానమిచ్చే యోహాను తల
౨౫ అడుగుమని చెప్పెను. వెంటనే ఆమె త్వరగా
రాజు యొద్దికి వచ్చి—స్నానికుడనే యోహాను తల
వొక తబుకులో యీ వేళనే నీవు నాకిప్పించుటకు
౨౬ కోరుతున్నానని అడిగెను. అప్పుడు రాజు—
బహు దుఃఖపడెను అయినప్పటికిన్ని ప్రమాణముల
నిమిత్తమున్ను తనతో కూడా కూర్చున్నవారి నిమిత్త
మున్ను ఆమెకు యివ్వననుటకు మనస్సులేక వుం
డెను. వెంటనే రాజు అతని తల తెమ్మని ఆజ్ఞా ౨౭
పించి వొక బంటును పంపెను. వాడు వెళ్లి చెర ౨౮
సాలలో అతని తల గొట్టి తబుకులో ఆ తల పెట్టి
తెచ్చి ఆ చిన్నదానికి యిచ్చెను ఆ చిన్నది తన
తల్లికి దాని యిచ్చెను. అతని శిష్యులు దీని విని ౨౯
వచ్చి అతని మొండెము మోసుకొని వెళ్లి దాని
సమాధిలో వుంచిరి.

అంతలో అపొస్తలులు యేసు యొద్దికి కూడి ౩౦
వచ్చి తాము జరిగించిన వాటినన్నిటినిన్ని బోధిం
చిన వాటినన్నిటినిన్ని ఆయనకు తెలియచేసిరి.
అప్పుడు ఆయన—మీరు యేకాంతముగా అరణ్య ౩౧
స్థలమునకు వచ్చి కొంత అలసట తీర్చుకొనండని
చెప్పెను యెందుకంటే అనేకులు వస్తూ పోతూ
వుండుటవల్ల భోజనము చేయుటకైనా వారికి అవ
కాశము లేక పోయెను కాబట్టి వారు వొక దోనె ౩౨
మీద అరణ్య స్థలమునకు యేకాంతముగా వెళ్లిరి.
వారు వెళ్లుట చూచి అనేకులు ఆయనను గుర్తెరిగి ౩౩
అక్కడికి పాదచారులై సకల పట్టణములలోనుంచి
పరుగెత్తి వారికంటే ముందుగా చేరి ఆయన యొద్ద
కూడిరి. అప్పుడు యేసు వెలపటికి వచ్చి విస్తార ౩౪
జనమును చూచి వారు మేపేవాడు లేని గొర్రెల
వలె వున్నందున వారిని కనికరించి వారికి అనేక
సంగతులను బోధించుటకు ఆరంభించెను.

చాలా ప్రొద్దు అయిన తరువాత ఆయన ౩౫
శిష్యులు ఆయన యొద్దికి వచ్చి—ఇది అరణ్యస్థలము
యిప్పుడు చాలా ప్రొద్దు అయినది చుట్టూ వున్న
పల్లెటూళ్లకు వారు వెళ్లి రొట్టెలు కొనుకొనుటకు ౩౬
వారిని పంపివేయుము యెందుకంటే వారికి తినుటకు
యేమిన్ని లేదని పలికిరి. అందుకు ఆయన—తిను ౩౭
టకు మీరు వారికి యివ్వండని వారితో ప్రత్యుత్త
రము చెప్పెను. అందుకు వారు—మేము వెళ్లి
యిన్నూరు దీనారముల రొట్టెలు కొని వారికి తిను
టకు యిత్తుమా అని ఆయనతో పలికిరి. అందుకు ౩౮
ఆయన—మీ యొద్ద యెన్ని రొట్టెలు వున్నవి వెళ్లి
చూడండని వారితో చెప్పెను. వారు తెలుసు
కొని—అయిదు రొట్టెలున్ను రెండు చేపలున్ను
వున్నవనిరి. అప్పుడు ఆయన—పచ్చికమీద అంద ౩౯
రినిన్ని గుంపు గుంపులుగా కూర్చుండబెట్టండని
వారికి ఆజ్ఞాపించెను గనుక వారు చచ్చౌకముగా ౪౦

* లేక, కోపపడి. † లేక, కనిపెట్టుతూ.

నూరు మంది చొప్పుననున్ను యేబది మంది చొ
౪౧ ప్పుననున్ను పజ్త్తులు తీర్చి కూర్చుండిరి. అప్పుడు
ఆయన ఆ అయిదు రొట్టెలున్ను ఆ రెండు చేప
లున్ను పట్టుకొని ఆకాశము తట్టు కన్నులెత్తి స్తో
త్రముచేసి ఆ రొట్టెలు విరిచి వారికి వడ్డించే నిమి
త్తము తన శిష్యులకు యిచ్చి ఆ రెండు చేపలున్ను
౪౨ అందరికిన్ని వడ్డింప చేసెను. వారందరున్ను తిని
౪౩ తృప్తిపొందిరి. తరువాత ముక్కలున్ను మిగిలిన
౪౪ చేపలున్ను పన్నెండు గంపలనిండా యెత్తిరి. ఆ
రొట్టెలు తినినవారు కొంచెము యెక్కువ తక్కువ
అయిదువేల పురుషులై యుండిరి.
౪౫ వెంటనే ఆయన తాను జనసమూహమును పం
పివేసే మట్టుకు తన శిష్యులను ఆ దోనె యెక్కి
అవతల వున్న బేత్సయిదాకు ముందుగా వెళ్లుటకు
౪౬ బలవంతము చేసెను. ఆయన వారిని పంపివేసి
౪౭ ప్రార్థించే నిమిత్తము కొండకు వెళ్లెను. సాయం
కాలమైనప్పుడు ఆ దోనె సముద్రపు మధ్యను
వుండెను. అయితే ఆయన వొంటిగా భూమి
౪౮ మీద వుండెను. అప్పుడు గాలి వారికి యెదురు
గా వున్నందున దోనె నడిపించుటకు వారు మిక్కిలీ
కష్టపడుట చూచి ఆయన కొంచెము యెక్కువ
తక్కువ రాత్రి నాలుగో జామున సముద్రము
మీద నడుస్తూ వారి యొద్దికి వచ్చి వారిని దాటి
౪౯ వెళ్లవలెనని యుండెను. వారు సముద్రము మీద
ఆయన నడుచుట చూచి భూతమని తలంచి కేక
౫౦ వేసిరి యెందుకంటే అందరున్ను ఆయనను చూచి
తొందరపడిరి అయితే వెంటనే ఆయన—ధైర్యము
౫౧ తెచ్చుకొనండి నేనే వున్నాను భయపడకండని
చెప్పి వారితో మాట్లాడుతూ వారియొద్దికి దోనె
యెక్కను యెక్కగానే గాలి నిలిచెను. అప్పుడు
వారు తమలో తాము మిక్కిలీ ఆశ్చర్యపడి విస్మ
౫౨ యము పొందిరి యెందుకంటే వారి హృదయము
కఠినమైయుండుటవల్ల వారు రొట్టెలను గురించినది
తలపోసుకొన లేదు.
౫౩ తరువాత వారు అవతలకు వెళ్లి గెన్నేసరెతనే
౫౪ దేశమునకు వచ్చి దరిని చేరిరి. వారు దోనెమీద
నుంచి దిగినప్పుడే (జనులు) ఆయనను గుర్తెఱి
౫౫ గి చుట్టూవున్న దేశమంతటా పరుగెత్తి ఆయన
యెక్కడ వున్నాడని విన్నారో అక్కడికి రోగు
లను మంచములతో తీసుకొని వచ్చుటకు ఆరంభిం
౫౬ చిరి. మరిన్ని ఆయన యెక్కడెక్కడ గ్రామము
లలోనైనా పట్టణములలోనైనా పల్లెటూళ్లలోనై
నా ప్రవేశించెనో అక్కడక్కడివారు రోగులను
వీధులలో వుంచి వారు ఆయన వస్త్రపు చెంగు
మాత్రమే ముట్టేకొరకు ఆయనను వేడుకొంటూ
వుండిరి. ఆయనను ముట్టినవారందరున్ను స్వస్థత
పొందిరి.

## ౭ పర్వము.

అప్పుడు యెరూశలేమునుంచి వచ్చిన ఫరిసై ౧
యులున్న శాస్త్రులలో కొందరున్ను ఆయన యొ
ద్దికి కూడి వచ్చిరి. వారు ఆయన శిష్యులలో ౨
కొందరు అపవిత్రమైన—అనగా కడుగని చేతు
లతో భోజనము చేయుట చూచి (వారియందు) ౩
తప్పు మోపిరి యెందుకంటే ఫరిసైయులున్న
యూదులందరున్ను పెద్దల కట్టడ* పట్టి జాగ్ర
తగా చేతులు కడిగితేనే గాని భోజనము చేయరు.
మరిన్ని వారు సంతనుంచి వచ్చేటప్పుడు స్నానము ౪
చేస్తేనే గాని భోజనము చేయరు. మరిన్ని వారు
ఆచరించుటకు పొందినవి యింకా అనేకమైనవి
కలవు అవి యేవంటే—గిన్నెలకున్ను కుండలకున్ను
యిత్తడి పాత్రలకున్ను మంచములకున్ను స్నాన
మిచ్చుట మొదలైనటువంటివి. అప్పుడు ఫరిసైయు ౫
లున్ను శాస్త్రులున్ను—నీ శిష్యులు యెందుకు
పెద్దల కట్టడ* చొప్పున నడవక కడుగని చేతు
లతో భోజనము చేస్తున్నారని ఆయనను అడిగిరి.
అందుకు ఆయన—ఈ జనులు పెదవులతో నన్ను ౬
ఘనపరుస్తున్నారు అయితే వారి హృదయము నాకు
దూరమై యున్నది. వారు మనుష్యాజ్ఞలైన బోధ ౭
లను బోధిస్తూ వ్యర్థముగా నన్ను ఆరాధిస్తున్నా
రని వ్రాయబడిన ప్రకారము యెషయ వేషధారు
లైన మిమ్మును గురించి బాగా ప్రవచించెను యెందు ౮
కంటే మీరు దేవుని ఆజ్ఞను విడిచి కుండలకున్ను
గిన్నెలకున్ను స్నానమిచ్చుటను గురించి మనుష్యుల
కట్టడ* గైకొని యింకా అనేకమైనటువంటి
వాటిని చేస్తున్నారని వారికి ప్రత్యుత్తర మిచ్చెను.
మరిన్ని ఆయన—మీరు మీ కట్టడ* గైకొనే ౯
కొరకు దేవుని ఆజ్ఞను బాగా నిరర్థకము చేసితిరి
యేలాగంటే—నీ తండ్రినిన్ని నీ తల్లినిన్ని ఘన ౧౦
పరచ వలెననిన్ని తండ్రినైనా తల్లినైనా శపించే
వాడు మరణము పొంద వలెననిన్ని మోశే చెప్పె
ను. అయితే మీరు—నావల్ల నీకు యేది ప్రయో ౧౧
జనమునో అది కొర్బాను అనగా కానుక అని

* లేక, పరంపరాగత వాక్యము.

వొక మనుష్యుడు తన తండ్రితోనైనా తల్లితోనై
౧౨ నా పలికితే (నిర్దోషి అని) చెప్పి అతని తన
తండ్రికైనా తన తల్లికైనా యికను యేమిన్ని చేయ
౧౩ నివ్వక మీరు నియమించిన మీ కట్టడ* వల్ల దేవుని
వాక్యమును నిరర్థకము చేస్తున్నారు. మరిన్ని
వీటివంటివి అనేకమైనవి మీరు జరిగిస్తున్నారని
౧౪ చెప్పెను. అప్పుడు ఆయన తన యొద్దికి యావత్స
మూహమును తిరిగీ పిలిచి—మీరందరు నా మాట
౧౫ విని గ్రహించండి. మనుష్యుని వెలపటనుంచి
వాని లోపటికి వెళ్లి వాని అపవిత్రము చేయ గలి
గేది యేదిన్ని లేదు. అయితే వాని లోపటనుంచి
బయిలువెళ్లేవే మనుష్యుని అపవిత్రము చేసేవై
౧౬ యున్నవి—యెవడైనా వినుటకు చెవులుగల వాడైతే
౧౭ విననుగాక అని వారితో చెప్పెను. ఆయన
జన సమూహమును విడిచి యింట్లోకి వెళ్లినప్పుడు
ఆయన శిష్యులు యీ యుపమానమును గురించి
౧౮ ఆయనను అడిగిరి. అందుకు ఆయన—ఈలాగు
మీరున్ను అవివేకులై యున్నారా వెలపటనుంచి
మనుష్యుని లోపటికి వెళ్లేది యేదో అది వాని అప
విత్రుని చేయుట అసాధ్యమని మీరు గ్రహించరా
యెందుకంటే అది వాని కడుపులోనే గాని హృద
౧౯ యములో ప్రవేశించక బహిర్భూమిలో విడువ
బడును. అది సమస్తాహారములు పవిత్రము చేసు
౨౦ ను. అయితే మనుష్యుని లోపటనుంచి బైలు
వెళ్లేది యేదో అది మనుష్యుని అపవిత్రము చేసు
౨౧ ను. యేలాగంటే మనుష్యుల హృదయములో
నుంచి దురాలోచనలు వ్యభిచారములు వేశ్యాగమ
౨౨ నములు నరహత్యలు దొంగతనములు లోభము దుష్ట
త్వము కపటము కామవికారము అసూయ దేవ
౨౩ దూషణ గర్వము దుర్బుద్ధి యీ చెడ్డవన్నీ లోప
టనుంచి బయిలువెళ్లి మనుష్యుని అపవిత్రుని చేస్తు
న్నవని వారితో చెప్పెను.

౨౪ అప్పుడు ఆయన అక్కడనుంచి లేచి తురు
సీదోను అనే పట్టణముల ప్రాంతములకు వెళ్లి వొక
యింటిలో ప్రవేశించి యెవనికిన్ని తెలియక వుండు
టకు కోరెను. అయితే మరుగై యుండలేకపో
౨౫ యెను యెందుకంటే అపవిత్రమైన ఆత్మపట్టిన చిన్న
కొమార్తెగల వొక స్త్రీ ఆయన సమాచారము విని
వచ్చి ఆయన పాదముల మీద పడి తన కొమార్తె
లోనుంచి ఆ దయ్యము వెళ్లగొట్టుమని ఆయనను
౨౬ వేడుకొనెను ఆ స్త్రీ సురోఫెనీకైయలో పుట్టి
హెల్లేని మతస్థురాలై యుండెను. అప్పుడు యే ౨౭
సు—పిల్లలను మొదట తృప్తిపొందనిమ్ము యెందు
కంటే పిల్లల రొట్టె తీసుకొని చిన్న కుక్కలకు
వేసుట న్యాయము కాదని ఆమెతో చెప్పెను. ౨౮
అందుకు ఆమె—అవును ప్రభువా అయినప్పటికి
న్ని భోజనపు బల్లకిందవుండే చిన్న కుక్కలు పిల్లల
రొట్టె ముక్కలు తినునని ఆయనకు ప్రత్యుత్తర
మిచ్చెను. అప్పుడు ఆయన—ఈ మాట నిమిత్తము ౨౯
నీవు వెళ్లుము నీ కొమార్తెను దయ్యము విడిచిపో
యెనని ఆమెతో చెప్పెను. ఆమె తన యింటికి ౩౦
వచ్చి దయ్యము విడిచి పోవుటనున్న తన కొమార్తె
మంచము మీద పండుకొని యుండుటనున్న
చూచెను.

ఆయన తిరిగీ తురు సీదోను ప్రాంతములను ౩౧
విడిచి దెకపొలి ప్రాంతముల ద్వారా గలిలైయ
సముద్రము యొద్దికి వచ్చెను. అప్పుడు వారు ౩౨
చెవిటివాడైన వొక నత్తివాని ఆయన యొద్దికి తీసు
కొని వచ్చి అతని మీద చెయ్యి వుంచుమని ఆయ
నను వేడుకొనిరి. ఆయన సమూహములోనుంచి ౩౩
అతని పైకి తీసుకొని వెళ్లి అతని చెవులలో తన
వేళ్లు పెట్టి వుమ్మివేసి అతని నాలుక ముట్టి ఆకా
శము తట్టు కన్నులెత్తి నిట్టూర్పు విడిచి—తెరువ ౩౪
బడుమనే అర్థనిచ్చే ఎప్ఫథా అని అతనితో చెప్పె
ను. వెంటనే అతని చెవులు తెరవబడి అతని నా ౩౫
లుక నరము సడలెను గనుక అతడు తేటగా మాట్లా
డుతూ వుండెను. అప్పుడు ఆయన యెవనితో ౩౬
నున్ను చెప్ప వద్దని వారికి ఆజ్ఞాపించెను. అయితే
ఆయన వారికి ఆజ్ఞాపించిన కొద్దీ వారు మరీ యె
క్కువగా దాని ప్రసిద్ధి చేస్తూ—ఈయన సమస్త ౩౭
మున్ను బాగా జరిగించి యున్నాడు చెవిటివారు
వినుటకున్ను మూగవారు మాట్లాడుటకున్ను చేస్తు
న్నాడని చెప్పుకొని మిక్కిలీ ఆశ్చర్యపడుతూ
వుండిరి.

## ౮ పర్వము.

ఆ దినములయందు మళ్లీ విస్తార జనము కూడి ౧
యున్నప్పుడు వారికి తినుటకు యేమిన్ని లేనందున
యేసు తన శిష్యులను తన యొద్దికి పిలిచి—జన ౨
సమూహము మూడు దినములు నా యొద్ద వున్నది
తినుటకు వారికి యేమిన్ని లేదు గనుక నేను వారి
యందు కనికరపడుతున్నాను నేను వారిని వుప ౩
వాసముతో వారి యిండ్లకు పంపినట్టయితే వారు

* లేక, పరంపరాగత వాక్యము.

తోవలో మూర్ఛ పోదురు యెందుకంటే వారిలో
కొందరు దూరమునుంచి వచ్చి యున్నారని వారి
౪ తో చెప్పెను. అందుకు ఆయన శిష్యులు—
ఇక్కడ అరణ్యములో ఒకడు యెక్కడనుంచి
రొట్టెలు తెచ్చి వీరిని తృప్తిపరచగలడని ఆయనకు
౫ ప్రత్యుత్తరముగా చెప్పిరి. అప్పుడు ఆయన—
మీ యొద్ద యెన్ని రొట్టెలు వున్నవని వారిని అడి
౬ గెను. అందుకు వారు యేడని చెప్పిరి. ఆయన
భూమి మీద కూర్చుండుటకు జనసమూహమునకు
ఆజ్ఞాపించి ఆ యేడు రొట్టెలు పుచ్చుకొని స్తోత్ర
ము చేసి* విరిచి పంచిపెట్టుటకు తన శిష్యులకు
యిచ్చెను వారు జనసమూహమునకు వడ్డించిరి.
౭ కొన్ని చిన్న చేపలు కూడా వారి యొద్ద వుండెను
ఆయన స్తోత్రము చేసి* వీటినిన్ని వడ్డించండని
౮ చెప్పెను. ఆలాగు వారు భోజనము చేసి తృప్తి
పొందిన తరువాత యేడు గంపలనిండా మిగిలిన
౯ ముక్కలు యెత్తిరి. భోజనము చేసిన వారు కొం
చెము యెక్కువతక్కువ నాలుగు వేలమందియై
యుండిరి. అప్పుడు ఆయన వారిని పంపివేసెను.
౧౦ వెంటనే ఆయన తన శిష్యులతో కూడా ఆ దోనె
౧౧ యెక్కి దల్మనూథా ప్రాంతములకు వచ్చెను. అ
ప్పుడు ఫరిసైయులు బయులుదేరి వచ్చి ఆయనను
శోధిస్తూ ఆకాశమునుంచి ఒక గురుతు ఆయనను
అడిగి ఆయనతో తర్కించుటకు ఆరంభించిరి.
౧౨ ఆయన ఆత్మలో నిట్టూర్పు విడిచి—ఈ వంశము†
యెందుకు గురుతు అడుగుతున్నది నేను మీతో
చెప్పేది నిజమే యేమంటే యీ వంశమునకు†
౧౩ గురుతు యివ్వబడదు‡ అని పలికి వారిని విడిచి
౧౪ మళ్లీ దోనెక్కి అవతలకు వెళ్లెను. అయితే శిష్యు
లు రొట్టెలు తెచ్చుటకు మరిచి యుండిరి. వారి
యొద్ద దోనెలో ఒక రొట్టె గాక మరి యేదిన్ని
౧౫ వుండలేదు. అప్పుడు ఆయన—మీరు చూచుకొ
నండి ఫరిసైయుల పులిసిన పిండిని గురించిన్ని
హేరోదుయొక్క పులిసిన పిండిని గురించిన్ని జా
గ్రతపడండి అని వారికి ఆజ్ఞాపించెను. అప్పుడు
౧౬ వారు—మన యొద్ద రొట్టెలు లేవు గనుక యీ
మాట పలికెనని తమలో తామే ఆలోచించుకొ
౧౭ నిరి. యేసు దాని యెరిగి—మీకు రొట్టెలు లేనం
దున మీరు యెందుకు ఆలోచించుకొంటున్నారు
మీరు యింకా మనస్కరించరా గ్రహించరా మీ
౧౮ హృదయము యింకా కఠినమై యున్నదా మీరు
కన్నులు కలిగిన్ని చూడరా చెవులు కలిగిన్ని విన

రా జ్ఞాపకము చేసుకొనరా నేను ఆ యైదువేల
మందికి ఆ యైదు రొట్టెలు విరిచి (వడ్డింప చేసిన ౧౯
ప్పుడు) మీరు యెన్ని గంపల నిండా ముక్కలు
యెత్తితిరని వారిని అడిగెను. వారు—పన్నెండని
ఆయనతో చెప్పిరి. ఆ నాలుగువేల మందికి ఆ ౨౦
యేడు రొట్టెలు నేను (విరిచి వడ్డింపచేసినప్పుడు)
యెన్ని గంపల నిండా ముక్కలు యెత్తితిరని అన్న
ప్పుడు వారు యేడనిరి. అందుకు ఆయన—మీరు ౨౧
యేలాగు గ్రహించక వున్నారని పలికెను. తరు ౨౨
వాత ఆయన బెత్సయిదాకు వచ్చెను. అప్పుడు
వారు ఆయన యొద్దికి ఒక గుడ్డివాని తీసుకొని
వచ్చి అతని ముట్ట వలెనని ఆయనను వేడుకొనిరి.
అప్పుడు ఆయన ఆ గుడ్డివాని చెయ్యి పట్టుకొని ౨౩
వూర వెలపటికి అతని తీసుకొని వెళ్లి అతని కన్ను
లమీద వుమ్మివేసి అతని మీద చేతులు వుంచి యే
దైనా చూస్తున్నావా అని అతని అడిగెను. అత ౨౪
డు కన్నులెత్తి—నడుస్తున్న మనుష్యులను చెట్ల వలె
చూస్తున్నాననెను. తరువాత ఆయన మళ్లీ తన ౨౫
చేతులు అతని కన్నుల మీద వుంచి అతని కన్ను
లెత్త చేసెను. అప్పుడు అతడు కుదుర్చబడి సమ
స్తమున్ను తేటగా చూచెను. అప్పుడు ఆయన— ౨౬
నీవు వూరిలోకి వెళ్ల వద్దు వూరిలో యెవనికిన్ని
తెలప వద్దని చెప్పి అతని యింటికి అతని పంపెను.

యేసు తన శిష్యులతో కూడా ఫిలిప్పుదైన కైస ౨౭
రైయ గ్రామములకు బయులుదేరి—నేను యెవడనని
మనుష్యులు చెప్పుకొంటున్నారని తోవలో తన
శిష్యులను అడిగెను. అందుకు వారు—స్నానికు ౨౮
డనే యోహానువనిన్ని కొందరు ఏలియావనిన్ని మరి
కొందరు ప్రవక్తలలో ఒకడవనిన్ని చెప్పుకొంటు
న్నారని ప్రత్యుత్తరమిచ్చిరి. అందుకు ఆయన— ౨౯
అయితే నేను యెవడనని మీరు చెప్పుకొంటున్నా
రని వారితో పలికినప్పుడు పేతురు—నీవు క్రీస్తు
వని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు ౩౦
ఆయన తన్ను గురించి యిది యెవనితోనున్ను
చెప్పవద్దని వారికి ఆజ్ఞాపించెను.

మరిన్ని మనుష్యకుమారుడు చాలా శ్రమలు ౩౧
పొంది పెద్దల చేతనున్ను ప్రధాన యాజకుల చేత
నున్ను శాస్త్రులచేతనున్ను విసర్జించబడి చంప
బడి మూడు దినములైన తరువాత తిరిగి లేవవలె
నని ఆయన వారికి బోధించుటకు ఆరంభించెను.
ఆయన యీ మాట విశదముగా చెప్పెను అప్పుడు ౩౨

* లేక, ఆశీర్వదించి. † లేక, తరము. ‡ గ్రేకులో, యివ్వబడితే.

పేతురు ఆయనను తన యొద్దికి పిలిచి ఆయనను
౩౩ గద్దించుటకు ఆరంభించెను. అయితే ఆయన తిరిగి
తన శిష్యుల తట్టు చూచి పేతురును గద్దిస్తూ—
సైతానా నీవు నా వెనుకకు పొమ్ము యెందుకంటే
నీవు మనుష్యుల వాటి యందే గాని దేవుని వాటి
యందు మనస్కరించక వున్నావని చెప్పెను.
౩౪ అప్పుడు ఆయన తన శిష్యులతో కూడా ప్రజలను
తన యొద్దికి పిలిచి—నన్ను వెంబడించ వలెనని
యుండే వాడెవడో వాడు తన్ను తానే వుపేక్షించి
తన శిలువ యెత్తుకొని నన్ను వెంబడించ వలెను
౩౫ యెందుకంటే తన ప్రాణము రక్షించుకొన వలెనని
యుండే వాడెవడో వాడు దాని పోగొట్టుకొనును
అయితే నా నిమిత్తమున్ను సువార్త నిమిత్తమున్ను
తన ప్రాణము పోగొట్టుకొనే వాడెవడో వాడు
౩౬ దాని రక్షించుకొనును యెందుకంటే వొక మను
ష్యుడు సర్వలోకమున్ను సంపాదించుకొని తన
ప్రాణము పోగొట్టుకొనినట్టయితే వానికి యేమి
౩౭ లాభము. వొక మనుష్యుడు తన ప్రాణమునకు
ప్రతిగా యేమి యివ్వ గలడు యెందుకంటే యీ
వ్యభిచారము గల పాప వంశములో* నన్ను గురిం
చిన్ని నా మాటలను గురించిన్ని సిగ్గుపడేవాడెవడో
వాని గురించి మనుష్య కుమారుడు తన తండ్రియొ
క్క మహిమ కలిగి పరిశుద్ధ దూతలతో వచ్చేట
ప్పుడు సిగ్గుపడునని పలికెను.

## ౯ పర్వము.

మరిన్ని ఆయన—ఇక్కడ నిలుస్తూ వున్న వా
రిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట
చూచే పర్యంతము మరణము పొందరని మీతో
నిజమే చెప్పుతున్నానని పలికెను.
౨ ఆరు దినములైన తరువాత యేసు పేతురు-
యాకోబు-యోహాను అనే వారిని మాత్రమే వెంట
బెట్టుకొని యెత్తయిన కొండ మీదికి యేకాంత
ముగా వెళ్లి వారి యెదుట రూపాంతరము పొందె
౩ ను. ఆయన వస్త్రములు కాంతి గలవై భూమి
యందు యే చాకలివాడైనా తెలుపు చేయలేని
ప్రకారము హిమము వలె మిక్కిలీ తెల్లనివై ప్రకా
౪ శించెను. మరిన్ని మోశేతో కూడా ఏలీయా
౫ వారికి అగుపడెను. వీరు యేసుతో మాట్లాడు
తూ వుండిరి. అప్పుడు పేతురు—రబ్బీ యిక్కడ
వుండుట మనకు మంచిది మేము నీకు వొకటిన్ని
మోశేకు వొకటిన్ని ఏలీయాకు వొకటిన్ని మూడు
పర్ణశాలలు కట్టుదమని పలికెను. వారు మిక్కిలీ ౬
భయపడి యున్నందున యేమి చెప్ప వలెనో అత
నికి తెలియ లేదు. అప్పుడు వొక మేఘము వా ౭
రిని కమ్మెను ఆ మేఘములోనుంచి—ఈయన నా
ప్రియ కుమారుడై యున్నాడు యీయన మాట
ఆలకించండనే శబ్దము పుట్టెను. వెంటనే వారు ౮
చుట్టూ చూచినప్పుడు తమ యొద్ద యేసుమాత్రమే
గాక మరి యెవడున్ను వారికి అగుపడ లేదు.
వారు ఆ కొండ మీదనుంచి దిగి వస్తూ వుండగా— ౯
మనుష్య కుమారుడు చనిపోయిన వారిలోనుంచి
లేచే పర్యంతము మీరు చూచిన వాటిని యెవని
తోనున్ను చెప్పవద్దని ఆయన వారికి ఆజ్ఞాపించెను.
చనిపోయిన వారిలోనుంచి లేవడమనగా యేమిటో ౧౦
అని వారు వొకనితో వొకడు తర్కిస్తూ ఆ మాట
మనస్సులో వుంచుకొనిరి.† అప్పుడు వారు—ఏలీ ౧౧
యా ముందర రావలెనని శాస్త్రులు యెందుకు చెప్పు
తున్నారని ఆయనను అడిగిరి. అందుకు ఆయన— ౧౨
ఏలీయా ముందర వచ్చి సమస్తమున్ను కుదుర్చున
నేది నిజమే అయితే అనేక శ్రమలు పొంది విస
ర్జించబడునని మనుష్యకుమారుని గురించి యేలాగు
వ్రాయబడెను. అయినప్పటికిన్ని నేను మీతో ౧౩
చెప్పేది యేమంటే ఏలీయా కూడా వచ్చి యు
న్నాడు ఆయనను గురించి వ్రాయబడిన ప్రకారము
వారు తమ యిష్టము చొప్పున ఆయన విషయమై
చేసిరని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
ఆయన తన శిష్యుల యొద్దికి వచ్చి వారి చుట్టూ ౧౪
బహుజన సమూహమునున్ను శాస్త్రులు వారితో
తర్కించుటనున్ను చూచెను. వెంటనే ఆ జన ౧౫
సమూహమంతా ఆయనను చూచి మిక్కిలీ ఆశ్చర్య
పడి ఆయన యొద్దికి పరుగెత్తి ఆయనకు నమస్కరిం
చెను. అప్పుడు ఆయన—మీరు వారితో దేని ౧౬
గురించి తర్కిస్తున్నారని శాస్త్రులను అడిగెను.
అందుకు జనసమూహములో వొకడు—బోధకుడా ౧౭
నేను మూగ దయ్యము పట్టిన నా కుమారుని నీ
యొద్దికి తీసుకొని వచ్చి యున్నాను. అది యె ౧౮
క్కడ అతని పట్టునో అక్కడ అతని విలవిలలాడి
స్తున్నది అప్పుడు అతడు నురుగు కార్చుకొంటూ
తన పండ్లు కొరుకుకొంటూ కృశించి పోతున్నాడు.
దాని వెళ్లగొట్టుటకు నీ శిష్యులతో చెప్పితిని
అయితే వారివల్ల కాలేదని ఆయనకు ప్రత్యుత్తర

* లేక, తరములో. † లేక, మరుగుచేసిరి.

౧౯ మిచ్చెను. అందుకు ఆయన—ఓ విశ్వాసము లేని
వంశమా * నేను మీతో యెందాకా వుందును
మిమ్మును యెందాకా సహింతును అతని నాయొద్దికి
౨౦ తీసుకొని రండని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
అప్పుడు వారు ఆయన యొద్దికి అతని తీసుకొని
వచ్చిరి. ఆయనను చూడగానే ఆ దయ్యము అతని
విలవిలలాడించెను గనుక అతడు నేలపడి నురుగు
౨౧ కార్చుకొంటూ పొర్లాడెను. అప్పుడు ఆయన—
ఇది యితనికి కలిగి యెంత కాలమాయెనని అతని
తండ్రిని అడిగెను. అందుకు అతడు—బాల్యము
౨౨ నుంచిన్ని. మరిన్ని అది అతని నాశము చేయు
టకు తరుచుగా అగ్నిలోనున్ను నీళ్లలోనున్ను పడ
దోసెను. అయినప్పటికిన్ని యేదైనా నీవల్లనైతే
నీవు మా యందు కనికరపడి సహాయము చేయు
౨౩ మనెను. అయితే యేసు—(అట్లా కాదు) నమ్ముట
నీవల్లనైతే నమ్మేవానికి సమస్తమున్ను శక్యమౌనని
౨౪ అతనితో చెప్పెను. వెంటనే ఆ చిన్నవాని తం
డ్రి—ఓ ప్రభువా నమ్ముతున్నాను నా అవిశ్వాస
మునకు సహాయము చేయుమని కన్నీళ్లతో మొరెత్తి
౨౫ పలికెను. యేసు జనసమూహము తనయొద్దికి పరు
గెత్తి గుంపు కూడుట చూచి ఆ యపవిత్రమైన
ఆత్మను గద్దించి—మూగదైన చెవిటి దయ్యమా అత
నిలోనుంచి బయిటికి వచ్చి యికను అతనిలో
ప్రవేశించ వద్దని నీకు ఆజ్ఞాపిస్తున్నానని దానితో
౨౬ చెప్పెను. అప్పుడు అది కేకవేసి అతని చాలా
విలవిలలాడించి బైటికి వచ్చెను గనుక వాడు చచ్చి
నవానివలె వున్నందున అనేకులు—చనిపోయెనని
౨౭ పలికిరి. అయితే యేసు అతని చెయ్యిపట్టుకొని
అతని లేవనెత్తెను. అప్పుడు వాడు లేచి నిలిచెను.
౨౮ ఆయన యింటిలోకి వెళ్లిన తరువాత ఆయన శిష్యు
లు—మేము యెందుకు దాని వెళ్లగొట్ట లేక పోతి
౨౯ మని యేకాంతముగా ఆయనను అడిగిరి. అందుకు
ఆయన—ఈ జాతి ప్రార్థనోపవాసముల వల్లనే
గాని మరి దేని వల్లనైనా బయిలువెళ్లుట అసాధ్య
మని వారితో పలికెను.

౩౦ వారు అక్కడనుంచి బైలుదేరి గలిలైయ ద్వారా
వెళ్లిరి. అయితే యెవడైనా యెరుగుట ఆయ
నకు యిష్టమై యుండ లేదు యెందుకంటే ఆయన
౩౧ తన శిష్యులకు బోధిస్తూ—మనుష్యకుమారుడు మను
ష్యుల చేతులకు అప్పగించబడును వారు ఆయనను
చంపుదురు ఆయన చంపబడి మూడో దినమందు
౩౨ లేచునని వారితో చెప్పెను. అయితే ఆ మాట
వారు గ్రహించలేదు. మరిన్ని ఆయనను అడుగు
టకు భయపడిరి.

తరువాత ఆయన కపెర్నహూముకు వచ్చి ౩౩
యింట వున్నప్పుడు—త్రోవలో మీరు వొకనితో
వొకడు దేని గురించి తర్కిస్తూ వుంటిరని వారిని
అడిగెను. అయితే వారు వూరకుండిరి యెందు ౩౪
కంటే త్రోవలో యెవడు గొప్పవాడని వొకనితో
వొకడు తర్కించిరి. అప్పుడు ఆయన కూర్చుండి ౩౫
పన్నెండు మందిని పిలిచి—యెవడైనా మొదటివాడై
యుండుటకు కోరితే వాడు అందరిలో కడపటివా
డున్ను అందరికిన్ని సేవకుడున్నై యుండ వలెనని
చెప్పి వొక పిల్లను తీసుకొని వారి మధ్యను దాని ౩౬
నిలువబెట్టి తన చేతులలో దాని వుంచుకొని—
ఈలాటి పిల్లలలో వొక పిల్లను నా పేరట చేచుర్చు ౩౭
కొనేవాడెవడో వాడు నన్ను చేర్చుకొనును నన్ను
చేచుర్చుకొనేవాడెవడో వాడు నన్ను మాత్రమే
గాక నన్ను పంపిన వానినిన్ని చేచుర్చుకొనునని
వారితో చెప్పెను.

అందుకు యోహాను—బోధకుడా మనలను వెం ౩౮
బడించని వొకడు నీ పేరట దయ్యములను వెళ్లగొ
ట్టుట చూచితిమి గాని అతడు మనలను వెంబడించ
లేదు గనుక అతని నిషేధించితిమని ప్రత్యుత్తరమి
చ్చెను. అయితే యేసు—మీరు నిషేధించకండి ౩౯
యెందుకంటే నా నామమువల్ల వొక అద్భుతము
చేసి నన్ను త్వరగా నిందించ గలిగినవాడెవడున్ను
లేడు యెందుకంటే మనకు విరోధముగా వుండని ౪౦
వాడు మన పక్షముగా వున్నాడు. మీరు క్రీస్తువా ౪౧
వారై యున్నందున నా పేరట మీకు వొక గిన్నెడు
నీళ్లు తాగ నిచ్చేవాడెవడో వాడు తన ఫలము
పోగొట్టుకొనడని మీతో నిజమే చెప్పుతున్నాను.
అయితే నాయందు విశ్వాసముంచే యీ చిన్నవా ౪౨
రిలో వొకని ఆతంకపరిచే వాడెవడో వాని మెడకు
తిరగటి రాయి కట్టబడి వాడు సముద్రములో పడ
వేయబడుట వానికి మేలై యుండును. నీ చెయ్యి ౪౩
నిన్ను ఆతంకపరిచితే దాని కోసివేయుము నీవు
రెండు చేతులు కలిగి గెహెన్నలో వున్న ఆరని
అగ్నిలోకి వెళ్లుట కంటే అంగహీనుడవై జీవము
లో ప్రవేశించుట నీకు మేలై యుండును—అక్కడ ౪౪
వారి పురుగు చావదు అగ్ని ఆరదు. మరిన్ని నీ ౪౫
పాదము నిన్ను ఆతంకపరిచితే దాని కోసివేయుము
రెండు పాదములు కలిగి గెహెన్నలో వున్న
ఆరని అగ్నిలో పడవేయబడుట కంటే కుంటివా

* లేక, తరమా.

డవై జీవములో ప్రవేశించుట నీకు మేలై యుం
౪౬ దును—అక్కడ వారి పురుగు చావదు అగ్ని ఆరదు.
౪౭ మరిన్ని నీ కన్ను నిన్ను ఆతంకపరిచితే దాని పెరికి
వేయుము రెండు కన్నులు కలిగి అగ్నిగల గెహె
న్నలో పడవేయబడుటకంటే వొక్క కన్ను గల
వాడవై దేవుని రాజ్యములో ప్రవేశించుట నీకు
౪౮ మేలై యుండును—అక్కడ వారి పురుగు చావదు
౪౯ అగ్ని ఆరదు. యెందుకంటే ప్రతివాని మీద
నున్న వుప్పువలె అగ్ని వేయబడును ప్రతి బలి
౫౦ మీదనున్న వుప్పు వేయబడును. వుప్పు మంచిది
అయినప్పటికిన్ని వుప్పు నిస్సారమైతే మీరు దేని
వల్ల దానికి సారము కలుగ చేతురు. మీలో
మీరు వుప్పు గలవారై వొకనితో వొకడు సమా
ధానముగా వుండండని చెప్పెను.

## ౧౦ పర్వము.

తరువాత ఆయన అక్కడనుంచి లేచి యొర్దా
నుకు అవతలి మార్గమున యూదైయ ప్రాంతము
లకు వచ్చెను. జనసమూహములు తిరిగి ఆయన
యొద్దికి కూడి వచ్చినప్పుడు ఆయన తన వాడిక
౨ చొప్పున వారికి మళ్లీ బోధిస్తూ వుండెను. అ
ప్పుడు ఫరిసైయులు ఆయన యొద్దికి వచ్చి ఆయన
ను శోధిస్తూ—పురుషుడు తన భార్యను విడనాడుట
౩ న్యాయమా అని ఆయనను అడిగిరి. అందుకు
ఆయన—మోశే మీకు యేమి ఆజ్ఞాపించెనని వారికి
౪ ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు వారు—పరిత్యాగ
పత్రిక వ్రాసి ఆమెను విడనాడుటకు మోశే సెల
౫ విచ్చెనని చెప్పిరి. అందుకు యేసు—మీ హృదయ
కాఠిన్యము వల్ల అతడు యీ ఆజ్ఞను మీకు వ్రా
౬ సెను అయితే సృష్టి ఆరంభములో దేవుడు వారిని
౭ స్త్రీ పురుషులగా చేసెను. ఇందువల్ల పురుషుడు
తన తల్లి దండ్రులను విడిచి తన భార్యను హత్తు
కొన వలెను వారిద్దరున్ను యేక మాంసమై యుం
౮ దురు. ఈలాగు వారు యికను యిద్దరు కాకుం
౯ డా యేక మాంసమై యున్నారు. కాబట్టి దేవుడు
జతపరచినది మనుష్యులు వేరుచేయ కూడదని వా
రికి ప్రత్యుత్తరమిచ్చెను.
౧౦ తరువాత యింటిలో ఆయన శిష్యులు దాని
౧౧ గురించి ఆయనను మళ్లీ అడిగిరి. అందుకు ఆయన—
తన భార్యను విడనాడి మరి యొకతెను పెండ్లాడే
వాడు ఆమెకు విరోధముగా వ్యభిచరిస్తున్నాడు.
౧౨ మరిన్ని స్త్రీ తన పురుషుని విడిచి మరి యొకని
పెండ్లాడితే ఆమె వ్యభిచారము చేస్తున్నదని వారి
తో చెప్పెను.

అప్పుడు ఆయన వారిని ముట్ట వలెనని చిన్న ౧౩
పిల్లలను ఆయనయొద్దికి తీసుకొని వచ్చిరి. అయితే
(ఆయన) శిష్యులు వారిని తీసుకొని వచ్చిన వారిని
గద్దించిరి. యేసు దాని చూచి కోపపడి వారి ౧౪
తో—చిన్న పిల్లలను నా యొద్దికి రానివ్వండి వా
రిని అడ్డగించవద్దు యెందుకంటే దేవుని రాజ్యము
యీలాటివారిదై యున్నది. చిన్న పిల్లవలె దేవుని ౧౫
రాజ్యము అంగీకరించనివాడెవడో వాడు దానిలో
యెంత మాత్రమున్ను ప్రవేశించడని మీతో నిజ
మే చెప్పుతున్నానని పలికి వారిని యెత్తుకొని ౧౬
వారి మీద చేతులువుంచి వారిని ఆశీర్వదించెను.
ఆయన తోవలో బయిలు వెళ్లుతూ వుండగా ౧౭
వొకడు పరుగెత్తి వచ్చి ఆయన యెదుట మోకా
ళ్లూని—మంచి బోధకుడా నిత్యజీవమును బాధ్యు
డనై పొందుటకు నేను యేమి చేయ వలెనని ఆయ
నను అడిగెను. అందుకు యేసు—నీవు నన్ను ౧౮
మంచివానిగా యెందుకు చెప్పుతున్నావు వొక్కడే
అనగా దేవుడే గాని మరి యెవడున్ను మంచివాడు
కాడు. వ్యభిచరించ వద్దు-నరహత్య చేయ వద్దు- ౧౯
దొంగిల వద్దు-అబద్ధపు సాక్ష్యము పలుక వద్దు-
మోసపుచ్చ వద్దు-నీ తల్లిదండ్రులను ఘనపరుచుము
అనే ఆజ్ఞలు నీకు తెలుసునని అతనితో చెప్పెను.
అందుకు అతడు—బోధకుడా నా బాల్యమునుంచి ౨౦
వీటినన్నిటినిన్ని నేను గైకొని యున్నానని పలికె
ను. అప్పుడు యేసు అతని వైపు చూచి అతని ౨౧
ప్రేమించి—నీకు వొకటి తక్కువగా వున్నది నీవు
వెళ్లి నీకు కలిగినవన్నిన్ని అమ్మి బీదలకు యిమ్ము
అప్పుడు ఆకాశమందు నీకు ధనము కలుగును
మరిన్ని నీవు వచ్చి శిలువ యెత్తుకొని నన్ను వెంబ
డించుమని పలికెను. అయితే అతడు మిక్కిలీ ౨౨
ఆస్తి గలవాడు గనుక ఆ మాటకు చిన్నబోయి దుః
ఖించి వెళ్లెను. అప్పుడు యేసు చుట్టూ చూచి— ౨౩
ఆస్తి గలవారు యెంతో దుర్లభముగా దేవుని రాజ్య
మందు ప్రవేశింతురని తన శిష్యులతో చెప్పెను.
ఆయన మాటలకు శిష్యులు ఆశ్చర్యపడిరి. అయితే ౨౪
యేసు—పిల్లలారా ఆస్తియందు నమ్మిక వుంచే వారికి
దేవుని రాజ్యములో ప్రవేశించుట యెంతో దుర్ల
భమై యున్నది! ధనవంతుడు దేవుని రాజ్యమందు ౨౫
ప్రవేశించుటకంటే వొంటె సూది బెజ్జములో దూ
రుట సులకనై యున్నదని వారితో తిరిగి ప్రత్యుత్త
రము పలికెను. అందుకు వారు అత్యధికముగా ౨౬
ఆశ్చర్యపడి—ఆలాగైతే యెవడు రక్షించబడ గల
డని వొకనితో వొకడు చెప్పుకొనిరి. అప్పుడు ౨౭
యేసు వారిని చూచి—ఇది మనుష్యులకు అసాధ్యమే

గాని దేవునికి అసాధ్యముకాదు యెందుకంటే
దేవునికి సమస్తమున్ను సాధ్యమని సలికెను.
౨౮ అప్పుడు పేతురు—ఇదుగో మేము సమస్తము
న్ను విడిచి నిన్ను వెంబడించితిమని ఆయనతో
౨౯ చెప్పనారంభించెను. అందుకు యేసు—నా నిమిత్త
మున్ను సువార్త నిమిత్తమున్ను యింటినైనా అన్న
దమ్ములనైనా అక్కచెల్లెండ్లనైనా తండ్రినైనా తల్లి
నైనా భార్యనైనా పిల్లలనైనా భూములనైనా
౩౦ విడిచి యిప్పుడు యిహమందు హింసలతో కూడా
నూరంతలుగా యిండ్లనున్ను అన్నదమ్ములనున్ను
అక్క చెల్లెండ్లనున్ను తల్లులనున్ను పిల్లలనున్ను
భూములనున్ను పరమందు నిత్యజీవమునున్ను పొం
దని వాడెవడున్ను లేడని మీతో నిజమే చెప్పు
౩౧ తున్నాను. అయితే మొదటి వారు అనేకులు
కడపటివారౌదురు కడపటి వారు మొదటివారౌదు
రని పలికెను.
౩౨ వారు యెరూశలేముకు త్రోవను వెళ్లుతూ వుం
డిరి. యేసు వారికి ముందుగా నడుస్తూ వున్న
ప్పుడు వారు విస్మయులై వెంబడిస్తూ భయపడిరి.
అప్పుడు ఆయన తిరిగీ పన్నెండు మందిని పిలిచి
తనకు సంభవించబోయే వాటిని వారికి తెలియ
౩౩ చెప్పుటకు ఆరంభించెను యేమంటే—ఇదుగో యె
రూశలేముకు మనము వెళ్లుతున్నాము మనుష్య
కుమారుడు ప్రధానయాజకులకున్ను శాస్త్రులకున్ను
అప్పగించబడును వారు ఆయనను చావుకు విధించి
౩౪ ఆయనను అన్యజనులకు అప్పగింతురు. వారు
ఆయనను అపహాస్యము చేసి వారులతో ఆయనను
కొట్టి ఆయన మీద వుమ్మివేసి ఆయనను చంపు
దురు అయితే మూడో దినమందు తిరిగీ లేచునని
చెప్పెను.
౩౫ అప్పుడు జెబెదై కుమారులైన యాకోబున్ను
యోహానున్ను ఆయన యొద్దికి వచ్చి—బోధకుడా
మేము అడిగినది యేదో అది నీవు మా కొరకు
౩౬ చేయ వలెనని కోరుతున్నామనిరి. అందుకు ఆ
యన—నేను మీ కొరకు యేమిచేయ వలెనని కోరు
౩౭ తున్నారని వారితో చెప్పెను. అందుకు వారు—
నీ మహిమ యందు మమ్ము నీ కుడితట్టు వొకని
న్ని నీ యెడమతట్టు వొకనిన్ని కూచుండనిమ్మని
౩౮ పలికిరి. అయితే యేసు—మీరు అడిగినది యె
టువంటిదో మీకు తెలియ లేదు నేను తాగుతున్న
గిన్నెతో తాగుటయున్ను నేను పొందుతున్న
స్నానము (వంటి) స్నానము పొందుటయున్ను మీ
వల్లనవునా అని వారితో పలికెను. అందుకు ౩౯
వారు—మావల్లనవునని ఆయనతో చెప్పినప్పుడు యే
సు—నేను తాగుతున్న గిన్నెతో మీరు తాగుదురు
నేను పొందుతున్న స్నానము (వంటి) స్నానము
మీరు పొందుదురు. అయితే నా కుడితట్టున్ను ౪౦
నా యెడమతట్టున్ను కూచుండుట యెవరికి సిద్ధ
ము చేయబడెనో వారికేగాని (మరి యెవరికిన్ని)
యిచ్చుటకు నాది కాదని వారితో చెప్పెను. పది ౪౧
మంది దీని విని యాకోబు యోహాననే వారిమీద
కోపపడుటకు ఆరంభించిరి. అప్పుడు యేసు ౪౨
తన యొద్దికి వారిని పిలిచి—అన్యజనుల అధిపతు
లని యెంచబడే వారు వారి మీద ప్రభుత్వము
చేస్తున్నారు వారిలో గొప్పవారు వారి మీద
అధికారము జరిగిస్తున్నారని మీకు తెలుసును.
అయితే మీలో ఆలాగు వుండ కూడదు. మీలో ౪౩
గొప్పవాడవుటకు కోరేవాడు మీ పరిచారకుడై
యుండ వలెను. మీలో ముఖ్యుడవుటకు కోరే ౪౪
వాడు అందరికిన్ని దాసుడై యుండవలెను యెందు
కంటే మనుష్యకుమారుడు పరిచర్య చేసుటకున్ను ౪౫
అనేకుల కొరకు విమోచన క్రయధనముగా తన
ప్రాణము యిచ్చుటకున్ను వచ్చెను గాని పరిచర్య
పొందుటకు కాదని వారితో చెప్పెను.

తరువాత వారు యెరిఖో పట్టణమునకు వచ్చిరి. ౪౬
ఆయనయున్ను ఆయన శిష్యులున్ను బహు జనస
మూహమున్ను యెరిఖోనుంచి బయిలు వెళ్లుతూ
వుండగా తీమై కుమారుడైన బర్తిమై అనే
వొక గుడ్డివాడు భిక్షమడుగుతూ త్రోవ పక్కను
కూచుండి యుండెను. ఈయన నజోరీయుడైన ౪౭
యేసు అని అతడు విని—దావీదు కుమారుడవైన
యేసూ నన్ను కరుణించుమని నోరెత్తి పిలువ
మొదలుబెట్టెను. అప్పుడు అతడు వూరకుండుటకు ౪౮
అనేకులు అతని గద్దించిరి అయినప్పటికిన్ని అతడు
మరీ యెక్కువగా—ఓ దావీదు కుమారుడా నన్ను
కరుణించుమని నోరెత్తి పిలిచెను. అప్పుడు యేసు ౪౯
నిలిచి అతని పిలువుమని చెప్పెను గనుక వారు ఆ
గుడ్డివాని పిలిచి—నీవు ధైర్యము తెచ్చుకొని లెమ్ము
ఆయన నిన్ను పిలుస్తున్నాడని అతనితో చెప్పిరి.
అప్పుడు అతడు తన బట్ట పారవేసి లేచి యేసు ౫౦
యొద్దికి వచ్చినప్పుడు యేసు—నేను నీకు యేమి ౫౧
చేయుటకు కోరుతున్నావని అతనికి ప్రత్యుత్తర
మిచ్చెను. అందుకు ఆ గుడ్డివాడు—ఓ రబ్బూనీ*
నేను చూపు పొందుటకని ఆయనతో చెప్పెను.

* అనగా నా బోధకుడా.

౫౨ అందుకు యేసు—నీవు వెళ్లుము నీ నమ్మికె నిన్ను
రక్షించెనని పలికెను వెంటనే వాడు చూపుపొంది
తోవలో యేసును వెంబడించెను.

## ౧౧ పర్వము.

వారు యెరూశలేముకు సమీపించి ఒలీవచెట్ల
కొండదగ్గిరవున్న బెత్ఫగే బేథనీయ అనే వూళ్లకు
వచ్చినప్పుడు ఆయన తన శిష్యులలో యిద్దరిని
౨ చూచి—మీ యెదుట వున్న పల్లెకు వెళ్లండి అందు
లో మీరు ప్రవేశించగానే కట్టబడి యున్న వొక
గాడిదెపిల్లను కనుగొందురు దాని మీద యే మను
ష్యుడైనా కూర్చుండ లేదు దాని విప్పి తీసుకొని
౩ రండి. అప్పుడు యెవడైనా—మీరు యెందుకు
యీలాగు చేస్తున్నారని మీతో చెప్పితే ప్రభు
వుకు కావలసి యున్నదని చెప్పండి వెంటనే అతడు
దాని యిక్కడికి పంపునని పలికి వారిని పంపెను.
౪ వారు వెళ్లి వీధిలో తలవాకిట కట్టబడిన గాడిదె
పిల్లను కనుగొని దాని విప్పుతూ వున్నప్పుడు అక్కడ
౫ నిలిచి యున్న వారిలో కొందరు—మీరు ఆ గాడిదె
పిల్లను యెందుకు విప్పుతున్నారని వారితో పలికిరి.
౬ అందుకు వారు యేసు ఆజ్ఞాపించిన ప్రకారము
౭ వారితో చెప్పినప్పుడు వారికి సెలవిచ్చిరి. వారు
ఆ గాడిదె పిల్లను యేసు యొద్దికి తీసుకొని వచ్చి
తమ బట్టలు దాని మీద వేసిరి. అప్పుడు ఆయన
౮ దాని మీద కూర్చుండెను. అప్పుడు అనేకులు
తమ బట్టలు దారి పొడుగున పరిచిరి మరి కొందరు
చెట్లనుంచి కొమ్మలు నరికి దారి పొడుగున పరిచిరి.
౯ మరిన్ని ముందు నడుస్తూ వున్న వారున్ను వెనుక
నడుస్తూ వున్న వారున్ను—హోసన్నా! ప్రభువు
యొక్క పేరట వచ్చే వాడు స్తుతించబడును గాక!
౧౦ ప్రభువుయొక్క పేరట వచ్చే మా తండ్రియైన
దావీదు రాజ్యము దీవించబడును గాక వున్నతమైన
వాటిలో హోసన్నా! అని పలికి కేకలు వేస్తూ
౧౧ వుండిరి. యేసు యెరూశలేముకు (వచ్చి) గుడిలో
ప్రవేశించి సమస్తమున్ను చుట్టు చూచెను. అప్పుడు
సాయంకాలమైనది గనుక పన్నెండు మందితో
౧౨ బేథనియకు వెళ్లెను. మరునాడు వారు బేథనియ
నుంచి బయలు వెళ్లుతూ వుండగా ఆయనకు ఆకలి
౧౩ పుట్టెను. అప్పుడు ఆకులు గల వొక అంజూరపు
చెట్టు దూరమునుంచి చూచి దాని యందు యేదైనా
దొరకునేమో అని వచ్చెను. దాని యొద్దికి వచ్చి
ఆకులే గాక మరి యేమిన్ని చూడ లేదు యెందు
కంటే అంజూరపు పండ్ల కాలము యింకా రాలే
౧౪ దు. అప్పుడు యేసు—ఇకమీదట యెన్నటికిన్ని
యెవడున్ను నీ పండ్లు తినక వుండును గాకని పలి
కెను. ఆయన శిష్యులు ఆ మాట వినిరి.

వారు యెరూశలేముకు వచ్చినప్పుడు యేసు ౧౫
గుడిలోకి వెళ్లి క్రయవిక్రయములు గుడిలో చేసే
వారిని వెళ్లగొట్టుటకు ఆరంభించి రూకలు మార్చే
వారి బల్లలున్ను పావురములు అమ్మేవారి పీటల
నున్ను పడదోసి గుడి ద్వారా యే పాత్రయైనా ౧౬
తెచ్చుటకు యవనికిన్ని సెలవివ్వ లేదు. మరిన్ని— ౧౭
నాయిల్లు సమస్త దేశస్థులకు ప్రార్థన యిల్లు అన
బడునని వ్రాయబడలేదా అయితే మీరు దాని
దొంగల గుహగా చేసితిరని వారితో చెప్పి బోధి
స్తూ వుండెను. అప్పుడు శాస్త్రులున్ను ప్రధాన ౧౮
యాజకులున్ను అది విని ఆయనను యేలాగు సంహ
రించ వచ్చునో అని వెతుకుతూ వుండిరి యెందు
కంటే జన సమూహమంతా ఆయన బోధకు మిక్కిలీ
ఆశ్చర్యపడినందున వారు ఆయనకు భయపడుతూ
వుండిరి. సాయంకాలమైనప్పుడు ఆయన పట్ట ౧౯
ణములో నుంచి బయలుదేరెను. ప్రొద్దున వారు ౨౦
తోవ వెళ్లుతూ వుండగా ఆ యంజూరపు చెట్టు
వేళ్లతో యెండియుండుట చూచిరి. అప్పుడు ౨౧
పేతురు జ్ఞాపకము తెచ్చుకొని—రబ్బీ యిదుగో
నీవు శపించిన అంజూరపు చెట్టు యెండిపోయెనని
ఆయనతో చెప్పెను. అందుకు యేసు వారికి ౨౨
ప్రత్యుత్తరమిచ్చినదేమంటే మీరు దేవుని యందు
విశ్వాసముంచండి యెందుకంటే—నీవు యెత్తబడి ౨౩
సముద్రములో వేయబడుదువు గాక అని యీ
పర్వతముతో చెప్పి తన హృదయములో సందే
హించక తాను చెప్పినవి కలుగునని నమ్మేవాడెవ
డో వాడు చెప్పినది వానికి కలుగునని మీతో
నిజమే చెప్పుతున్నాను. కాబట్టి మీరు ప్రా ౨౪
ర్థిస్తూ వేటిని అడుగుదురో వాటినన్నిటినిన్ని
మీరు పొందుదురని నమ్మండి అప్పుడు అవి మీకు
కలుగునని మీతో చెప్పుతున్నాను. మరిన్ని ౨౫
మీరు నిలిచి ప్రార్థించేటప్పుడు ఆకాశమందున్న
మీ తండ్రి మీ అపరాధములు క్షమించే కొరకు
యెవని యెండైనా మీ విషయమైన తప్పితము
మీకు యేదైనా వుంటే క్షమించండి. మీరు ౨౬
క్షమించక పోతే ఆకాశమందున్న మీ తండ్రి మీ
అపరాధములు క్షమించడని పలికెను. వారు యె ౨౭
రూశలేముకు మళ్లీ వచ్చిన తరువాత ఆయన గుడి
లో తిరుగుతూ వున్నప్పుడు ప్రధానయాజకులున్ను
శాస్త్రులున్ను పెద్దలున్ను ఆయన యొద్దికి వచ్చి—

౨౮ నీవు యే అధికారము* వల్ల వీటిని చేస్తున్నావ
నిన్ని నీవు వీటిని చేయుటకు నీకు అధికారము*
౨౯ యిచ్చిన వాడెవడనిన్ని ఆయనను అడిగిరి. అం
దుకు యేసు వారికి ప్రత్యుత్తరమిచ్చినదేమంటే—
నేను కూడా మిమ్మును వొక మాట అడుగుదును
మీరు నాకు ప్రత్యుత్తరమివ్వండి అప్పుడు నేను
యే అధికారము* వల్ల వీటిని చేస్తున్నానో అది
3౦ మీకు తెలుపుదును—యోహాను స్నానము ఆకాశ
మునుంచి కలిగెనా లేక మనుష్యుల వల్ల కలిగెనా
3౧ నాతో ప్రత్యుత్తరము చెప్పండని పలికెను. అ
ప్పుడు వారు—మనము ఆకాశమునుంచి అని చెప్పి
తిమా ఆయన అలాగైతే మీరు యెందుకు ఆయ
3౨ నను నమ్మలేదని చెప్పును. మనము మనుష్యుల
వల్ల అని చెప్పితిమా జనులకు భయపడుతున్నాము
యెందుకంటే యోహాను నిజముగా ప్రవక్త అని
అందరున్ను యెంచుతున్నారని తమలో తామే
ఆలోచించుకొని మేము యెరగమని యేసుతో
33 ప్రత్యుత్తరమిచ్చిరి. అందుకు యేసు నేనున్ను యే
అధికారమువల్ల వీటిని చేస్తున్నానో అది మీతో
చెప్పనని పలికి వారికి ప్రత్యుత్తరమిచ్చెను.

## ౧౨ పర్వము.

అప్పుడు ఆయన వుపమానములవల్ల వారితో
మాట్లాడుటకు ఆరంభించెను యేలాగంటే—వొక
మనుష్యుడు ద్రాక్షలతోట వేయించి దాని చుట్టూ
కంచె నాటించి ద్రాక్షల తొట్టి తొలిపించి అరవ
కట్టించి కాపులకు దాని గుత్తకిచ్చి పరదేశమునకు
౨ వెళ్లెను (పండ్ల) కాలమందు ఆ కాపులవల్ల ఆ ద్రా
క్షలతోట పండ్లలో కొంచెము పుచ్చుకొని వచ్చు
టకు కాపుల యొద్దికి వొక దాసుని పంపెను.
3 అయితే వారు వాని పట్టుకొని కొట్టి వట్టి చేతుల
౪ తో తోలివేసిరి. తిరిగీ ఆయన మరియొక దాసుని
వారి యొద్దికి పంపినప్పుడు వారు అతని పైని రాళ్లు
రువ్వి తల గాయము చేసి అవమానపరిచి తోలివే
౫ సిరి. తిరిగీ ఆయన మరియొకని పంపెను. వారు
అతని కూడా చంపి యింకా అనేకులలో కొంద
౬ రిని కొట్టిరి కొందరిని చంపిరి. కాబట్టి ఆయ
నకు యింకా ప్రియకుమారుడు వొకడే వుండెను
గనుక ఆయన—వారు నా కుమారుని సన్మానింతు
రని అనుకొని తుదకు వారి యొద్దికి అతని పంపెను.
౭ అయితే ఆ కాపులు—ఇతడు ఆస్తి కర్త యితని
చంపుదాము రండి అప్పుడు యీ ఆస్తి కర్తృత్వము
౮ మనదవునని వొకనితో వొకడు చెప్పుకొని అతని
పట్టుకొని చంపి ద్రాక్షల తోటకు వెలపట వేసిరి.
కాబట్టి ఆ ద్రాక్షల తోట యజమానుడు యేమి ౯
చేసును. ఆయన వచ్చి ఆ కాపులను సంహరించి
అన్యులకు ఆ ద్రాక్షలతోట యిచ్చును. ఇల్లు ౧౦
కట్టేవారు యే రాతిని తృణీకరించిరో అదేమూ
లకు తలగా వుండెను. ఇది ప్రభువువల్లనే కలి ౧౧
గెను యిది మన కండ్లకు ఆశ్చర్యమై యున్నదనే
లేఖనమును మీరు చదువలేదా అని పలికెను.
అప్పుడు వారు తమ్మును గురించి ఆ యుపమానము ౧౨
చెప్పెనని చూచి ఆయనను పట్టుకొనుటకు వెతు
కుతూ వుండిరి అయితే జనులకు భయపడి ఆయ
నను విడిచి వెళ్లిరి.

తరువాత వారు ఆయనను మాటవల్ల చిక్కు_ప ౧3
రుచుటకు పరిసైయులలోనున్న హేరోదీయులలో
నున్న కొందరిని ఆయన యొద్దికి పంపిరి. వారు ౧౪
వచ్చి—బోధకుడా నీవు సత్యవంతుడవై యెవని
నైనా లక్ష్యపెట్టవని మాకు తెలుసును యెందుకం
టే నీవు మనుష్యుల ముఖము చూడక దేవుని మార్గ
మును నిజముగా బోధిస్తున్నావు కైసరుకు పన్ను
యిచ్చుట న్యాయమువునా కాదా యిస్తుమా యివ్వక
మానుదుమా అని ఆయనతో పలికిరి. అయితే ౧౫
ఆయన వారి వేషధారణ యెరిగి—మీరు యెందుకు
నన్ను శోధిస్తున్నారు నేను దాని చూచుటకు వొక
దీనారము నా యొద్దికి తెండని వారితో చెప్పెను.
వారు దాని తెచ్చిరి అప్పుడు ఆయన—ఈ స్వరూ ౧౬
పమున్ను పైవ్రాతయున్ను యెవనివని వారితో
చెప్పినప్పుడు వారు కైసరువనిరి. అప్పుడు యేసు— ౧౭
కైసరువి కైసరుకున్ను దేవునివి దేవునికిన్ని చెల్లిం
చండని వారికి ప్రత్యుత్తరమిచ్చెను. వారు ఆయ
నను గురించి ఆశ్చర్యపడిరి.

తరువాత పునరుత్థానము లేదని చెప్పే సద్దూ ౧౮
కైయులు ఆయన యొద్దికి వచ్చి—బోధకుడా వొకని ౧౯
సహోదరుడు పిల్లలు లేక తన భార్యను విడిచి
చనిపోయినట్టయితే వాని సహోదరుడు వాని
భార్యను పెండ్లాడి తన సహోదరునికి సంతా
నము కలుగ చేయవలెనని మోశే మాకు వ్రాసెను.
మంచిది యేడుగురు సహోదరులు వుండిరి మొదటి ౨౦
వాడు వొక స్త్రీని పెండ్లాడి సంతానము లేక చని
పోయెను. అప్పుడు రెండోవాడు ఆమెను పెం ౨౧
డ్లాడెను అయితే వాడున్ను ఆ ప్రకారమే మూడో
వాడున్ను సంతానము లేకనే చనిపోయిరి. అట్లా ౨౨
యేడుగురు [ఆమెను పెండ్లాడి] సంతానము లేకనే

* లేక, శక్తి.

చనిపోయిరి. అందరి వెనుక ఆ స్త్రీయున్ను చని
౨౩ పోయెను. కాబట్టి ఆమె ఆ యేడుగురికి భార్య
యై యుండుటవల్ల పునరుత్థానమందు వారు లేచే
టప్పుడు వారిలో యెవనికి ఆమె భార్యయై యుం
౨౪ డునని అడిగిరి. అందుకు యేసు—ఇందువల్ల మీరు
లేఖనములనైనా దేవుని శక్తినైనా యెరగక తప్పి
౨౫ పోతున్నారు గదా యెందుకంటే చనిపోయినవారి
లోనుంచి లేచేటప్పుడు పెండ్లాడరు పెండ్లికి యివ్వ
బడరు అయితే ఆకాశములో వున్న దూతలవలె
౨౬ వున్నారు. అయితే చనిపోయినవారు లేతురనే
దాని విషయమై మోశే గ్రంథమందు పొద (చరి
త్రలో)—నేను అబ్రాహాము దేవుడను ఈసాకు
దేవుడను యాకోబు దేవుడను అని దేవుడు ఆయ
౨౭ నతో యేలాగు చెప్పెనని మీరు చదువలేదా. ఆ
యన జీవిస్తున్న వారికే గాని చనిపోయిన వారికి
దేవుడు కాడు. కాబట్టి మీరు మిక్కిలీ తప్పిపో
తున్నారని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౨౮ అప్పుడు శాస్త్రులలో వొకడు వచ్చి వారు
తర్కించుట విని ఆయన వారికి బాగా ప్రత్యుత్తర
మిచ్చెనని చూచి—అన్నిటిలోనున్ను యే ఆజ్ఞ మొద
౨౯ టిది అని ఆయనను అడిగెను. అందుకు యేసు—
ఆజ్ఞలన్నిటిలో మొదటిది యేదంటే—ఓ ఇశ్రాయే
లూ వినుము మన దేవుడైన ప్రభువు వొక్కడే
౩౦ ప్రభువై యున్నాడు. మరిన్ని—నీవు నీ పూర్ణ
హృదయముతోనున్ను నీ పూర్ణ ప్రాణముతో
నున్ను నీ పూర్ణ మనస్సుతోనున్ను నీ పూర్ణ
శక్తితోనున్ను నీ ప్రభువైన దేవుని యందు ప్రేమించ
౩౧ వలెననేది మొదటి ఆజ్ఞ. రెండోదిన్ని అటువంటిది
అది యేదంటే—నీవు నీ పొరుగు వాని యందు నీ
వలె ప్రేమించ వలెననేదే. వీటికంటే ముఖ్యమైన
ఆజ్ఞ వొకటిన్ని లేదని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను.
౩౨ అప్పుడు ఆ శాస్త్రి—బోధకుడా సత్యముతో బా
గానే చెప్పితివి యెందుకంటే (దేవుడు) వొక్కడే
యున్నాడు ఆయన గాక మరి యెవడున్ను లేడు
౩౩ ఆయనను పూర్ణ హృదయముతోనున్ను పూర్ణ
మైన తెలివితోనున్ను పూర్ణ ప్రాణముతోనున్ను
పూర్ణ శక్తితోనున్ను ప్రేమించుటయున్ను తన
వలె తన పొరుగువాని ప్రేమించుటయున్ను సర్వాం
గదహనము మొదలైన బలుల కంటే అధికమని ఆ
౩౪ యనతో చెప్పెను. అతడు వివేకముగా ప్రత్యు
త్తరమిచ్చెనని యేసు చూచి—నీవు దేవుని రాజ్య
మునకు దూరస్థుడవు కావని పలికెను. అటుతరు
వాత యెవడున్ను ఆయనను యేమిన్ని అడుగుటకు
ధైర్యము తెచ్చుకొన లేదు.
యేసు గుడిలో బోధిస్తూ—క్రీస్తు దావీదు ౩౫
కుమారుడని శాస్త్రులు యేల చెప్పుతున్నారు యెం
దుకంటే—నేను నీ శత్రువులను నీ పాదముల కింద ౩౬
పీఠముగా వుంచే వరకున్ను నీవు నా కుడిపక్కను
కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పె
నని దావీదు తానే పరిశుద్ధాత్మవల్ల పలికెను. కా ౩౭
బట్టి దావీదు తానే ఆయనను ప్రభువని చెప్పుతు
న్నాడు గనుక ఆయన యేలాగు అతని కుమారుడై
యున్నాడని చెప్పి ప్రత్యుత్తరమిచ్చెను. ఆ విస్తార
జనసమూహము ఆయన మాటలు సంతోషముతో
వినెను. అప్పుడు ఆయన తన బోధయందు— ౩౮
నిలువుటంగీలతో నడుచుటనున్ను సంత వీధులలో
వందనములనున్ను సునగోగులలో ముఖ్య పీఠముల ౩౯
నున్ను విందులలో అగ్రస్థానములనున్ను కోరుతూ
విధవల యిండ్లు తినివేస్తూ మాయవేషముగా దీర్ఘ
ప్రార్థనలు చేసే శాస్త్రులను గురించి జాగ్రతగా ౪౦
వుండండి. వీరు యెక్కువైన శిక్షావిధి పొందుదు
రని వారితో పలికెను.
తరువాత యేసు కానుక పెట్టె యెదుట కూ ౪౧
ర్చుండి జనసమూహము ఆ కానుక పెట్టెలో
యేలాగు రూకలు వేసెనో అది చూస్తూ వుండెను.
అప్పుడు అనేక ధనవంతులు దానిలో చాలా వేస్తూ
వుండిరి. అయితే వొక బీద విధవ వచ్చి రెండు ౪౨
పైసలకు సరియైన రెండు చిన్న నాణెములు వేసెను.
అప్పుడు ఆయన తన శిష్యులను తనయొద్దకి పిలిచి— ౪౩
కానుక పెట్టెలో వేసే వారందరి కంటే యీ బీద
విధవ యెక్కువ వేసెనని మీతో నిజమే చెప్పుతు
న్నాను యెందుకంటే వారందరు తమకు కలిగిన ౪౪
సమృద్ధిలో (కొంచెము) వేసియున్నారు. అయితే
యీమె తన లేమిలో తన సమస్త జీవనము అనగా
తనకు కలిగినది యావత్తున్ను వేసెనని పలికెను.

## ౧౩ పర్వము.

ఆయన గుడిలోనుంచి బయిలువెళ్లుతూ వున్న ౧
ప్పుడు ఆయన శిష్యులలో వొకడు—బోధకుడా
యీ రాళ్లు యేలాటివో యీ కట్టుటలు యేలా
టివో చూడుమని ఆయనతో చెప్పెను. అం ౨
దుకు యేసు—ఈ గొప్ప కట్టుటలను చూస్తున్నా
వా పడదోయబడకుండా రాతి మీద రాయి వొక
టిన్ని విడువబడదని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను.
ఆయన గుడి యెదుట వుండే ఓలీవచెట్ల కొండ ౩
మీద కూర్చుని యున్నప్పుడు పేతురున్ను యాకో

౪ బున్ను యోహానున్ను అంద్రెయయున్ను—ఇవి
యెప్పుడు కలుగును యివన్నీ నెరవేరబోయేటప్ప
టికి యే గురుతులు కలుగునని మాతో చెప్పుమని
౫ ఆయనను యేకాంతముగా అడిగిరి. యేసు వారి
తో ప్రత్యుత్తరమిచ్చుటకు ఆరంభించినదేమంటే—
యెవడైనా మిమ్మును మోసపరచకుండా చూడండీ
౬ యెందుకంటే అనేకులు నా పేరట వచ్చి నేనే
ఆయనని చెప్పి అనేకులను మోసపరుతురు.
౭ మరిన్ని మీరు యుద్ధములను గురించిన్ని యుద్ధ
ముల సమాచారములను గురించిన్ని వినేటప్పుడు
మీరు కలతపడకండి యెందుకంటే యివి జరగ
వలెను గాని అంతము యింకా లేదు యెందుకంటే
ప్రజ ప్రజకున్ను రాజ్యము రాజ్యమునకున్ను లేచు
౮ ను. ఇదిన్ని గాక భూకంపములు అక్కడక్కడ
౯ కలుగును కరువులున్ను కలతలున్ను కలుగును. ఇవి
వేదనలకు ప్రారంభమే. అయితే మిమ్మును గూ
ర్చి మీరే జాగ్రతపడండి యెందుకంటే వారు
మిమ్మును సభలకు అప్పగింతురు మీరు సునగోగు
లలో కొట్టబడి వారికి సాక్ష్యమునకై అధిపతుల
యెదుటనున్ను రాజుల యెదుటనున్ను నా నిమిత్త
౧౦ ము నిలువబడుదురు. అయితే సకల దేశ ప్రజల
కున్ను సువార్త ముందర ప్రకటించబడ వలెను.
౧౧ అయితే వారు మిమ్మును పట్టుకొని వెళ్లి అప్పగించే
టప్పుడు మీరు యేమి పలుకుదుమని ముందర చిం
తించ వద్దు ఆలోచన చేయవద్దు అయితే ఆ గడియ
లోనే మీకు యేది యివ్వబడునో అది పలకండి
యెందుకంటే పలికేవాడు పరిశుద్ధాత్మగాని మీరు
౧౨ కారు. అప్పుడు సహోదరుడు సహోదరునిన్ని
తండ్రి కుమారునిన్ని మరణమునకు అప్పగింతురు
కుమారులు తల్లిదండ్రులకు విరోధముగా లేచి వా
రిని మరణము పొందింతురు.
౧౩ మరిన్ని నా నామము నిమిత్తము మీరు అందరి
చేత ద్వేషించబడుదురు. అయితే తుదమట్టుకు
సహించి నిలకడగా వుండేవాడు రక్షించ బడును.
౧౪ అయితే ప్రవక్తయైన దానియేలువల్ల చెప్పబడిన
పాడు చేసే అసహ్యమైనది వుండ కూడని స్థల
మందు నిలుచుట మీరు చూచేటప్పుడు—చదివే
౧౫ వాడు గ్రహించునుగాక—యూదైయలో వుండే
వారు కొండలకు పారిపోవలెను. ఇంటిమీద వుండే
వాడు యింటిలోకి దిగ వద్దు తన యింటిలోనుంచి
యేమైనా తీసుకొని వెళ్లుటకు అందులో ప్రవేశించ
౧౬ వద్దు. పొలములో వుండే వాడు తన వస్త్రము
తీసుకొని వెళ్లుటకు తిరిగీ రావద్దు. ఆ దినముల ౧౭
లో గర్భిణులకున్ను పాలు యిచ్చే వారికిన్ని శ్రమ!
అయితే మీరు పారిపోవుట చలికాలమందు సంభ ౧౮
వించక వుండే కొరకు ప్రార్థించండి యెందు ౧౯
కంటే ఆ దినములలో దేవుడు సృష్టించిన సృష్టి
మొదలుకొని నేటివరకు కలగనటువంటిన్ని యిక
మీదట కలుగబోనటువంటిన్ని శ్రమ కలుగును.
ప్రభువు ఆ దినములను క్లుప్తము చేయక పోతే ౨౦
యెవడున్ను రక్షించబడడు గాని తాను యేర్పరచు
కొన్న యేర్పరచబడినవారి కొరకు ఆయన ఆ దిన
ములను క్లుప్తముచేసి యున్నాడు. ఆ కాలమందు ౨౧
యెవడైనా—ఇదుగో క్రీస్తు యిక్కడ వున్నాడు
లేక అదుగో అక్కడ వున్నాడని మీతో చెప్పితే
నమ్మకండి యెందుకంటే అబద్ధపు క్రీస్తులున్ను ౨౨
అబద్ధ ప్రవక్తలున్ను లేచి సాధ్యమైతే యేర్పరచ
బడిన వారినిన్ని మోసపుచ్చుటకు గురుతులనున్ను
అద్భుతములనున్ను అగుపరుతురు. అయితే మీరు ౨౩
జాగ్రతపడండి యిదుగో మీతో సమస్తమున్ను
ముందర చెప్పితిని.
అయితే ఆ దినములలో ఆ శ్రమయైన తరువాత ౨౪
సూర్యునికి చీకటి కలుగును చంద్రుడున్ను తన
వెలుగు యివ్వడు ఆకాశ నక్షత్రములున్ను రాలును.
ఆకాశపు శక్తులున్ను కదలించబడును. అప్పుడు ౨౫
మనుష్యకుమారుడు మహా బలముతోనున్న మహి ౨౬
మతోనున్న మేఘములయందు వచ్చుట చూతురు.
అప్పుడు ఆయన తన దూతలను పంపి భూమియొ ౨౭
క్క మూలనుంచి ఆకాశముయొక్క మూల మట్టుకు
నాలుగు దిక్కులనుంచిన్ని తాను యేర్పరచుకొన్న
వారిని పోగుచేయించును.
అయితే అంజూరపు చెట్టువల్ల వొక వుపమా ౨౮
నము నేర్చుకొనండి. దాని కొమ్మ యింకా
మెత్తనిదై చిగిరించేటప్పుడు వసంతకాలము సమీప
మైనదని మీకు తెలుసును. ఆలాగే మీరు యివి ౨౯
కలుగుట చూచేటప్పుడు సమీపించి గడపమీద
వున్నదని తెలుసుకొనండి. ఇవన్నీ జరిగేవరకు ౩౦
యీ వంశము* గతించదని మీతో నిజమే చెప్పు
తున్నాను. ఆకాశమున్ను భూమిన్ని గతించును ౩౧
గాని నా మాటలు గతించవు. అయితే ఆ దిన ౩౨
మును గురించిన్ని ఆ గడియను గురించిన్ని తండ్రి
కేగాని యే మనుష్యునికైనా ఆకాశములో వున్న
దూతలకైనా కుమారునికైనా తెలియదు. ఆ కాల ౩౩
ము యెప్పుడు వచ్చునో అది మీరు యెరగనం

* లేక, తరము.

దున జాగ్రతగా వుండండి మెలుకువపడి ప్రార్థన
౩౪ చేయండి. తన యిల్లు విడిచి దేశాంతరమునకు
వెళ్లే మనుష్యుడు తన దాసులకు అధికారమున్ను
ప్రతివానికి వాని వాని పనిన్ని యిచ్చి మెలుకు
వగా వుండుమని ద్వారపాలకునికి ఆజ్ఞాపించెను.
౩౫ కాబట్టి యింటి యజమానుడు సాయంకాలమందో
మధ్యరాత్రియందో కోడి కూసేటప్పుడో వుదయ
కాలమందో యెప్పుడు వచ్చునో అది మీకు తెలి
౩౬ యదు గనుక ఆయన అకస్మాత్తుగా వచ్చి మిమ్మును
నిద్రించే వారినిగా కనుగొనక వుండే కొరకు మెలు
౩౭ కువపడండి. నేను మీతో చెప్పుతున్నది అందరి
తోనున్ను చెప్పుతున్నాను యేమంటే మెలుకువగా
వుండండి అని పలికెను.

## ౧౪ పర్వము.

రెండు దినములైన తరువాత పస్కా అనే పులి
యని రొట్టెల పండుగ వచ్చెను. అప్పుడు ప్రధాన
యాజకులున్ను శాస్త్రులున్ను కృత్రిమమువల్ల ఆయ
నను యేలాగు పట్టుకొని చంపుదమని ఆలోచిం
౨ చిరి. అయితే వారు జనులలో అల్లరి కలుగక వుం
౩ డే కొరకు పండుగలో వద్దని చెప్పుకొనిరి. ఆయన
బేథనియలో కుష్ఠరోగియైన సీమోను యింటిలో
భోజన పఙ్తియందు కూచున్నప్పుడు వొక స్త్రీ
మిక్కిలీ విలువైన అచ్చ జటామాంసి అత్తరుగల
చలువ రాతిబుడ్డి తీసుకొని వచ్చి ఆ బుడ్డి విప్పి
౪ ఆ యత్తరు ఆయన తలమీద పోసెను. అయితే
కొందరు తమలో తాము చిరాకుపడి—ఈ అత్తరు
౫ నష్టము చేసుట యెందుకు (యీ అత్తరు) మున్నూ
రు దీనారములకు* పైని అమ్మబడి బీదలకు యివ్వ
బడ వచ్చునని చెప్పి ఆమెను గూర్చి సణుగుకొ
౬ నిరి. అయితే యేసు—ఆమెను విడువండి ఆమెను
యెందుకు వ్యాకులపరుస్తున్నారు ఆమె నాకు మంచి
౭ కార్యము చేసెను యెందుకంటే బీదలు యెల్లప్పు
డున్ను మీలో వున్నారు మీకు యిష్టమైనప్పుడు
మీరు వారికి మేలు చేయ గలరు. అయితే నేను
౮ యెల్లప్పుడున్ను మీలో వుండను. ఆమె తన సా
మర్థ్యము చొప్పున చేసెను—పాతిపెట్టబడే కొ
౯ రకు నా శరీరము ముందుగా అభిషేకించెను. లో
కమందంతటా యీ సువార్త యెక్కడ ప్రకటించ
బడునో అక్కడ ఆమె చేసినదిన్ని జ్ఞాపకార్థమై
చెప్పబడునని మీతో నిజమే చెప్పుతున్నానని
పలికెను.

అప్పుడు పన్నెండుమందిలో ఇస్కరియోతనే ౧౦
యూదా ఆయనను ప్రధానయాజకుల చేతికి అప్ప
గించుటకు వారి యొద్దకి వెళ్లెను. వారు విని ౧౧
సంతోషించి అతనికి సొమ్ము యిచ్చుటకు వాగ్దత్తము
చేసిరి గనుక అతడు ఆయనను సమయోచితముగా
అప్పగించుట యేలాగవునని వెతుకుతూ వుండెను.

పస్కాను చంపే పులియని రొట్టెల పండుగ ౧౨
యొక్క మొదటి దినమందు ఆయన శిష్యులు—
నీవు పస్కా భోజనము చేయుటకు మేము యెక్క
డికి వెళ్లి సిద్ధపరచ వలెనని కోరుతున్నావని ఆయ
నతో పలికిరి. అందుకు ఆయన తన శిష్యులలో ౧౩
యిద్దరిని చూచి—మీరు పట్టణములోకి వెళ్లండి
అక్కడ నీళ్ల కుండ మోసే వొక మనుష్యుడు
మీకు యెదురుపడును అతని వెంబడించి అతడు
యెక్కడ ప్రవేశించునో ఆ యింటి యజమానుని ౧౪
చూచి—నేను నా శిష్యులతో పస్కా భోజనము
చేయుటకు బస యెక్కడ వున్నదని బోధకుడు
అడుగుతున్నాడని చెప్పండి. అప్పుడు అతడు ౧౫
సామగ్రితో ఆయత్తపరచబడిన గొప్ప మేడ గది
మీకు చూపించును అక్కడ మనకొరకు సిద్ధపర
చండని చెప్పి వారిని పంపెను. ఆయన శిష్యులు ౧౬
బయిలుదేరి ఆ పట్టణములోకి వచ్చి ఆయన వారి
తో చెప్పిన ప్రకారము కనుగొని పస్కాను సిద్ధ
పరచిరి.

సాయంకాలమైనప్పుడు ఆయన పన్నెండు మం ౧౭
దితో వచ్చెను. వారు పఙ్తిలో కూచుండి భోజ ౧౮
నము చేస్తూ వున్నప్పుడు యేసు—మీలో వొకడు
అనగా నాతో భుజించేవాడు నన్ను అప్పగించు
నని నిజమే మీతో చెప్పుతున్నానని వారితో పలి
కెను. అప్పుడు వారు దుఃఖపడి—నేనా అని ౧౯
వొకడున్ను నేనా అని మరి యొకడున్ను వొక్కొక
డుగా ఆయనతో చెప్పనారంభించిరి. అందుకు ౨౦
ఆయన—పన్నెండు మందిలో వొకడు అనగా నా
తో కూడా చెయ్యి పాత్రలో ముంచేవాడే అవు
ను—మనుష్యకుమారుడు తనను గురించి వ్రాయబ
డిన ప్రకారము వెళ్లుతున్నాడు అయితే యెవనిచేత ౨౧
మనుష్యకుమారుడు అప్పగించబడునో ఆ మనుష్యు
నికి శ్రమ! ఆ మనుష్యుడు పుట్టకుంటే వానికి మేలై
యుండునని వారికి ప్రత్యుత్తరమిచ్చెను. వారు ౨౨
భోజనము చేస్తూ వుండగా యేసు వొక రొట్టెను
పట్టుకొని స్తోత్రము చేసి† దాని విరిచి వారికి
యిచ్చి—మీరు పుచ్చుకొనండి తినండి ఇది నా శరీ

* దీనారమనగా—కొంచెము యెక్కువ తక్కువ అయిదణాలు. † లేక, ఆశీర్వదించి.

౨౩ రమై యున్నదని చెప్పెను. ఆలాగున గిన్నె పట్టు
కొని స్తోత్రము చేసి * దాని వారికిచ్చెను. అంద
౨౪ రున్ను దానితో తాగిరి. అప్పుడు ఆయన—ఇది
అనేకుల కొరకు చిందబడే క్రొత్త నిబంధనయొక్క
౨౫ నా రక్తమై యున్నది. నేను దేవుని రాజ్యములో
ద్రాక్షారసము క్రొత్తగా తాగే దినము వరకు దాని
యికను తాగనని మీతో నిజమే చెప్పుతున్నానని
పలికెను.

౨౬ తరువాత వారు కీర్తన పాడి ఒలీవ చెట్ల కొం
౨౭ డకు వెళ్లిరి. అప్పుడు యేసు—ఈ రాత్రి నా
విషయమై మీరందరు ఆతంకపరచబడుదురు యెం
దుకంటే—గొర్రెల కాపరిని కొట్టుదును గొర్రెలు
౨౮ చెదరగొట్టబడునని వ్రాయబడి యున్నది. అయి
తే నేను లేచిన తరువాత మీకంటే ముందుగా
గలిలైయలోకి వెళ్లుదునని వారితో చెప్పినప్పుడు
౨౯ పేతురు—అందరున్ను ఆతంకపరచబడినప్పటికిన్ని
నేను ఆతంకపరచబడనని ఆయనతో పలికెను.
౩౦ అందుకు యేసు—ఈ నేటి రాత్రియందే కోడి
రెండు మార్లు కూయక మునుపు నీవు నన్ను
యెరుగనని మూడు మార్లు చెప్పుదువని నీతో
నిజమే చెప్పుతున్నాను అని అతనితో పలికెను.
౩౧ అయితే అతడు మరీ యెక్కువగా—నేను నీతో
కూడా చావ వలసినప్పటికిన్ని నిన్ను యెరుగనని
చెప్పననెను. అప్రకారమే అందరున్ను పలికిరి.

౩౨ తరువాత వారు గెత్సేమనే అనబడిన చోటుకు
వచ్చినప్పుడు ఆయన—నేను ప్రార్థించే మట్టుకు
మీరు యిక్కడ కూర్చుండండని తన శిష్యులతో
౩౩ చెప్పెను. మరిన్ని ఆయన పేతురు-యాకోబు-
యోహాననే వారిని వెంటబెట్టుకొని వెళ్లి భయ
భ్రాంతి పడుటకున్ను మిక్కిలీ వ్యాకులపడుటకు
౩౪ న్ను ఆరంభించెను. అప్పుడు ఆయన—నా ప్రా
ణము మరణమంత మట్టుకు దుఃఖపడుతున్నది మీ
రు యిక్కడ మెళుకువగా వుండండని వారితో
౩౫ చెప్పి కొంత దూరము వెళ్లి నేలపడి సాధ్యమైతే
ఆ గడియ తన యొద్దనుంచి తొలగి పోవుటకు
౩౬ ప్రార్థిస్తూ—అబ్బా తండ్రీ నీకు సమస్తమున్ను
సాధ్యమైనది యీ గిన్నె నా యొద్దనుంచి తొలగిం
చుము అయితే నా చిత్తము కాదు నీ చిత్తమే కాని
౩౭ మ్మని పలికెను. తరువాత ఆయనవచ్చి వారు నిద్ర
పోవుట చూచి—సీమోనా నీవు నిద్రిస్తున్నావా
వొక్క గడియయైనా నీవు మెళుకువపడి యుండ
౩౮ లేవా మీరు శోధనలోకి రాకుండా మెళుకువపడి
ప్రార్థించండి ఆత్మ సిద్ధమే గాని మాంసము బల
హీనమని పేతురుతో చెప్పి తిరిగీ వెళ్లి ఆ మాటనే
పలుకుతూ ప్రార్థించెను. తిరిగీ వచ్చి వారు ౩౯
మళ్లీ నిద్రపోవుట చూచెను యెందుకంటే వారి ౪౦
కన్నులు భారముగా వుండెను గనుక ఆయనకు
యేమి ప్రత్యుత్తర మివ్వవచ్చునో అది వారికి
తోచలేదు. ఆయన మూడోసారి వచ్చి—మీరు ౪౧
యికమీదట నిద్రపోయి అలసట తీర్చుకొనండి
చాలును గడియ వచ్చినది యిదుగో మనుష్య కుమా
రుడు పాపులచేతులకు అప్పగించబడుతున్నాడు.
లేవండి వెళ్లుదాము యిదుగో నన్ను అప్పగించే ౪౨
వాడు సమీపించెనని చెప్పెను. వెంటనే ఆయన ౪౩
యింకా మాట్లాడుతూ వుండగా పన్నెండు మంది
లో వొకడైన యూదాయున్ను వానితో కూడా
కత్తులున్ను గుదియలున్ను పట్టుకొనిన బహు జన
సమూహమున్ను ప్రధానయాజకులు- శాస్త్రులు-
పెద్దలు మొదలైన వారి యొద్దనుంచి వచ్చిరి. అ ౪౪
యితే ఆయనను అప్పగించేవాడు—నేను యెవని
ముద్దు బెట్టుకొందునో అతడే ఆయన. అతని
పట్టుకొని భద్రముగా కొంచుపొండని వారికి ఆన
వాలు యిచ్చి యుండెను. అతడు చేరి ఆయన ౪౫
యొద్దికి వచ్చి—రబ్బీ రబ్బీ† అని చెప్పి ఆయనను
ముద్దు బెట్టుకొనెను. అప్పుడు వారు ఆయన ౪౬
మీద చేతులు వేసి ఆయనను పట్టుకొనిరి. అప్పు ౪౭
డు దగ్గిర నిలుస్తున్న వారిలో నొకడు కత్తిదూసి
ప్రధానయాజకుని దాసుని కొట్టి వాని చెవి తెగ
వేసెను. అప్పుడు యేసు—మీరు దొంగమీదికి ౪౮
వచ్చినట్టు నన్ను పట్టుకొనుటకు కత్తులతోనున్ను
గుదియలతోనున్ను బయిలుదేరి వచ్చితిరా నేను ౪౯
అనుదినము మీయొద్ద గుడిలో బోధిస్తూ వున్న
ప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు అయితే లేఖ
నములు నెరవేర్చబడవలెనని పలికెను. అప్పుడు ౫౦
వారందరు ఆయనను విడిచి పారిపోయిరి. అయితే ౫౧
తన దిగంబర శరీరము మీద సన్నపు నారబట్ట
వేసుకొన్న వొక పడుచువాడు ఆయనను వెంబడిం
చగా పడుచువారు అతని పట్టుకొనిరి. అయితే ౫౨
అతడు తన నార బట్ట విడిచి వారి యొద్దనుంచి
దిగంబరుడై పారిపోయెను.

మరిన్ని వారు యేసును గొప్ప ప్రధానయాజ ౫౩
కుని యొద్దికి తీసుకొని వెళ్లిరి. అతనితో కూడా
ప్రధానయాజకులున్ను పెద్దలున్ను శాస్త్రులున్ను

* లేక. ఆశీర్వదించి. † అనగా, బోధకుడా.

౫౪ అందరున్ను కూడి యుండిరి. అయితే పేతురు
ప్రధానయాజకుని మందిరములోకి ఆయనను దూర
మునుంచి వెంబడించి దాసులతో కూర్చుండి అగ్ని
౫౫ యొద్ద చలి కాచుకొంటూ వుండెను. అప్పుడు
ప్రధానయాజకులున్ను సభవారందరున్ను యేసును
మరణము పొందించుటకు ఆయనకు విరోధముగా
సాక్ష్యము వెతుకుతూ వుండిరి. అయితే యేమిన్ని
౫౬ వారికి దొరకలేదు యేలాగంటే అనేకులు ఆయ
నకు విరోధముగా అబద్ధపు సాక్ష్యమిచ్చినప్పటి
౫౭ కిన్ని ఆ సాక్ష్యములు సరిపడలేదు. అప్పుడు
కొందరు లేచి—నేను చేతిపనియైన యీ దేవాల
యము పడగొట్టి మూడు దినములలో చేతిపని కాని
మరి యొకటి కట్టుదునని వీడు చెప్పట విన్నామని
౫౮ ఆయనకు విరోధముగా అబద్ధపు సాక్ష్యము పలి
౫౯ కిరి. అయితే అందులోనున్ను వీరి సాక్ష్యము సరి
౬౦ పడలేదు. అప్పుడు ప్రధానయాజకుడు మధ్యను
నిలువబడి—వీరు నీకు విరోధముగా పలుకుతున్న
సాక్ష్యమునకు నీవు ప్రత్యుత్తరము యేమిన్ని చెప్ప
౬౧ వా అని యేసును అడిగెను. అయితే ఆయన
ప్రత్యుత్తరమేమిన్ని చెప్పక వూరకుండెను. తిరిగీ
ప్రధానయాజకుడు—నీవు శ్రీభగవంతుని కుమారుడ
వైన క్రీస్తువై యున్నావా అని ఆయనను అడిగెను.
౬౨ అందుకు యేసు—నేను వున్నాను. మరిన్ని మీరు
మనుష్య కుమారుడు శక్తియొక్క కుడి పక్కను
కూచుండుటయున్ను ఆకాశ మేఘముల మీద
౬౩ వచ్చుటయున్ను చూతురని చెప్పెను. అప్పుడు
ప్రధానయాజకుడు తన వస్త్రమును చించుకొని—
ఇక సాక్షుల నిమిత్తమేమి యీ దేవదూషణను మీరు
౬౪ విని యున్నారు మీకు యేమి తోస్తున్నదని పలికె
ను. అందుకు వారందరున్ను—మరణమునకు పా
త్రుడై యున్నాడని ఆయనకు శిక్ష విధించిరి.
౬౫ అప్పుడు కొందరు ఆయన మీద వుమ్మివేయుటకు
న్ను ఆయన ముఖము కప్పుటకున్ను ఆయనను గుద్దు
టకున్ను ప్రవచించుమని ఆయనతో చెప్పుటకున్ను
మొదలు బెట్టిరి. పరిచారకులున్ను ఆయనను అర
చేతితో చరిచిరి.

౬౬ పేతురు కింద మందిరములో వున్నప్పుడు ప్ర
ధానయాజకుని పడుచులలో వొకతె వచ్చి పేతురు
౬౭ చలి కాచుకొనుట చూచి అతని మీద కన్ను వుం
చి—నీవున్ను నజరీయుడైన యేసుతో కూడా వుం
౬౮ టివని పలికెను. అందుకు అతడు—ఆలాగు కాదు
(అతని) నేనెరుగను నీవు చెప్పినది నాకు బోధపడ
లేదని పలికి వాకిటికి వెళ్లెను. అప్పుడు కోడి ౬౯
కూసెను. మరిన్ని ఆ పడుచు అతని చూచి దగ్గిర
నిలిచినవారితో—వీడు వారిలో వొకడని చెప్ప
నారంభించెను. అయితే అతడు తిరిగీ కాదనెను. ౭౦
కొంత సేపైన తరువాత దగ్గిర నిలిచినవారు మళ్లీ
పేతురుతో—నిజముగా నీవున్ను వారిలో వొకడవు
యెందుకంటే నీవు గలిలైయుడవు. అందుకు
నీ పలుకు సరిపడుతున్నదని చెప్పిరి. అయితే ౭౧
అతడు—మీరు చెప్పుతున్న మనుష్యుని నేను యెరు
గనని శపించుకొనుటకున్ను వొట్టుబెట్టుకొనుట
కున్ను ఆరంభించెను. అప్పుడు రెండో మారు ౭౨
కోడి కూసెను గనుక—కోడి రెండు మార్లు
కూయకమునుపు నన్ను నీవు యెరుగనని మూడు
మార్లు చెప్పుదువని యేసు తనతో పలికిన
మాట పేతురు జ్ఞాపకము తెచ్చుకొని దాని తలంచు
కొంటూ* యేడ్చెను.

## ౧౫ పర్వము.

వుదయమందు వెంటనే ప్రధానయాజకులు ౧
పెద్దలతోనున్ను శాస్త్రులతోనున్ను సభవారందరి
తోనున్ను యేకాలోచన చేసి యేసును కట్టించి
తీసుకొని వెళ్లి పిలాతుకు అప్పగించిరి. అప్పుడు ౨
పిలాతు—నీవు యూదుల రాజువైయున్నావా అని
ఆయనను అడిగెను. అందుకు ఆయన నీవు చెప్పు
తున్నావని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను. అప్పు ౩
డు ప్రధానయాజకులు ఆయన మీద అనేకాప
రాధములు మోపుతూ వుండిరి. అప్పుడు పిలా ౪
తు—నీవు ప్రత్యుత్తరమేమిన్ని చెప్పవా యిదుగో
వీరు నీ మీద యెన్నో అపరాధములు మోపుతు
న్నారని మళ్లీ ఆయనను అడిగెను. అయితే యేసు ౫
యింకా ప్రత్యుత్తరమేమిన్ని యివ్వలేదు గనుక
పిలాతు ఆశ్చర్యపడెను. అయితే అతడు ఆ పం ౬
డుగలో వారు అడిగిన వొక ఖయిదీని వారికి విడి
పిస్తూ వుండేవాడు. అప్పుడు కలహమందు నర ౭
హత్య చేసిన తన కలహ సహవాసులతో కట్టబడిన
బరబ్బా అనే పేరు గల వొకడు వుండెను. అ ౮
ప్పుడు జనసమూహము తమ కొరకు యెప్పటికిన్ని
చేసిన ప్రకారము అతడు చేయవలెనని మహా శబ్ద
మెత్తి అడుగుటకు ఆరంభించెను. అప్పుడు పిలా ౯
తు—నేను యూదుల రాజును విడిపించుట మీకు
యిష్టమవునా అని ప్రత్యుత్తరమిచ్చెను యెందు ౧౦
కంటే ప్రధానయాజకులు అసూయవల్ల ఆయనను
అప్పగించిరని అతనికి తెలుసును. అయితే ఆయన ౧౧

* లేక, బహుగా.

బరబ్బాను వారికి విడిపించ వలెనని ప్రధానయాజ
౧౨ కులు జనసమూహమును ప్రేరేపించిరి. అప్పుడు
పిలాతు—ఆలాగైతే యూదుల రాజని మీరు చెప్పే
వాని నేను యేమి చేయుటకు కోరుతున్నారని వా
౧౩ రికి తిరిగీ ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు వారు—
౧౪ వాని శిలువ వేయుమని తిరిగీ కేకలువేసిరి. అం
దుకు పిలాతు—ఆలాగైతే ఆయన యే అపరాధము
చేసెనని వారితో పలికినందుకు వారు—వాని శిలువ
వేయుమని మరీ యెక్కువగా కేకలు వేసిరి గనుక
౧౫ పిలాతు జనసమూహమునకు సంతుష్టి చేయుటకు
మనస్సు గలవాడై వారికి బరబ్బాను విడిపించి యే
సును వారులతో కొట్టించి శిలువవేయబడే కొరకు
అప్పగించెను.
౧౬ అప్పుడు రాణువవారు ఆయనను ప్రేతోర్య
మనే మందిరములోకి తీసుకొని వెళ్లి తమ స్తోమ
౧౭ మంతా కూర్చుకొన్న తరువాత ఆయనకు ధూమ్ర
వస్త్రము తొడిగించి ముండ్ల కిరీటము నల్లి ఆయన
౧౮ తల మీద వుంచి—యూదుల రాజా నీకు శుభ
మని ఆయనకు వందనము చేయుటకు ఆరంభించిరి.
౧౯ అప్పుడు ఆయన తలను రెల్లు పుడకతో కొట్టి ఆయన
మీద వుమ్మివేసి మోకాళ్లూని ఆయనకు నమస్కరిం
౨౦ చిరి. వారు ఆయనను అపహసించిన తరువాత
ఆయన మీద వున్న ధూమ్ర వస్త్రము తీసి ఆయన
స్వవస్త్రములు ఆయనకు తొడిగించి ఆయనను
శిలువ వేయుటకు బయిటికి తీసుకొని వెళ్లిరి.
౨౧ అయితే వూరిలోనుంచి వచ్చి ఆ తోవ వెళ్లుతున్న
అలెక్సంద్రుకున్ను రూఫుకున్ను తండ్రియైన సీమో
ననే కురేనీయుడైన వొకని ఆయన శిలువ మోయు
౨౨ టకు బలవంతము చేసిరి. అప్పుడు కపాలస్థలమనే
అర్థమిచ్చే గొల్గొథ అనబడిన చోటుకు ఆయ
౨౩ నను తీసుకొని వచ్చిరి. అప్పుడు బోళము కలిపిన
మద్యము ఆయనకు తాగనిస్తూ వుండిరి అయితే
౨౪ ఆయన దాని పుచ్చుకొనలేదు. వారు ఆయనను
శిలువవేసి ప్రతి మనుష్యునికిన్ని యేది రావలెనో
అని ఆయన వస్త్రములను గురించి చీట్లువేసి వా
౨౫ టిని పంచుకొనిరి. ఆయనను శిలువవేసినప్పుడు
౨౬ మూడు * ఘంటలాయెను. మరిన్ని—యూదుల
రాజు అని దోషారోపణ పైవిలాసము ఆయన పైని
౨౭ వ్రాయబడెను. మరిన్ని కుడి పక్కను వొకడున్ను
యెడమ పక్కను వొకడున్ను యిద్దరు దొంగలను
ఆయనతో కూడా శిలువవేసిరి. అప్పుడు—ఆయన ౨౮
అపరాధులలో వొకడుగా యెంచబడెననే వ్రాత
నెరవేర్చబడెను.
మరిన్ని ఆ తోవను వెళ్లేవారు తమ తలలు ౨౯
ఆడిస్తూ—ఆహా! దేవాలయమును పడదోసి మూడు
దినములలో కట్టేవాడా నిన్ను నీవే రక్షించుకొని ౩౦
శిలువ మీదనుంచి దిగుమని చెప్పుతూ ఆయనను
దూషిస్తూ వుండిరి. ఆ ప్రకారమే ప్రధానయా ౩౧
జకులున్ను శాస్త్రులతో కూడా అపహాస్యము
చేస్తూ—ఇతరులను రక్షించెను తన్ను తానే రక్షిం
చుకొనలేడు మనము చూచి నమ్ముటకు ఇశ్రాయేలు ౩౨
రాజైన క్రీస్తు యిప్పుడు శిలువ మీదనుంచి దిగ
వచ్చును అని వొకనితో వొకడు చెప్పుకొంటూ
వుండిరి. మరిన్ని ఆయనతో కూడా శిలువవేయ
బడిన వారు ఆయనను నిందించిరి. అయితే ఆరు ౩౩
ఘంటలు మొదలుకొని తొమ్మిది ఘంటలు అయ్యే
వరకు † ఆ దేశమంతటి మీద చీకటి కలిగెను.
తొమ్మిది ఘంటలకు యేసు—నా దేవుడా నా దేవు ౩౪
డా నన్ను యెందుకు విడిచితివనే అర్థమిచ్చే ఎలో
యి-ఎలోయి లమ్మా సబక్తాని! అని గొప్ప శబ్దము
తో మొరబెట్టెను. దగ్గిర నిలిచిన వారిలో కొం ౩౫
దరు అది విని—ఇదుగో ఏలీయాను పిలుస్తున్నాడ
నిరి. అప్పుడు వొకడు పరుగెత్తి వొక స్పంజీ ౩౬
చిరకతో నింపి దాని రెల్లు పుడకను తగిలించి ఆయ
నకు తాగనిచ్చి—తాళండి ఏలీయా వాని దించు
టకు వచ్చునేమో చూతామనెను. అయితే యేసు ౩౭
గొప్ప శబ్దముతో మొరబెట్టి ప్రాణము విడిచెను.
అప్పుడు దేవాలయపు తెర పైనుంచి కింది మట్టుకు ౩౮
రెండు ముక్కలుగా చినిగి పోయెను. మరిన్ని ౩౯
ఆయన యెదుట నిలిచిన శతాధిపతి ఆయన యీ
లాగు మొరబెట్టి ప్రాణము విడిచెనని చూచి—
నిజముగా యీ మనుష్యుడు దేవుని కుమారుడై
యుండెనని పలికెను. స్త్రీలు కూడా దూరము ౪౦
నుంచి చూస్తూ వుండిరి. ఆయన గలిలైయలో ౪౧
వున్నప్పుడు ఆయనను వెంబడించి ఆయనకు పరి
చర్య చేసిన మగ్దల వూరి మరియయున్ను చిన్న
యాకోబు యోసే అనే వారి తల్లియైన మరియ
యున్ను సలోమేయున్ను ఆయనతో కూడా యె
రూషలేముకు వచ్చిన వేరే అనేక స్త్రీలున్ను వారి
లో వుండిరి. సాయంకాలమైనప్పుడు సబ్బాతుకు ౪౨

* అనగా, రెండో జాము ఆరంభము.

† అనగా, మధ్యాహ్నము మొదలుకొని మూడో జాము అయ్యే వరకు.

పూర్వమైన సిద్ధపరిచే దినము వున్నందున ఘనము
గల ఆలోచనకర్తయై దేవుని రాజ్యమునకు యెదు
౪౩ రుచూస్తూ వున్న అరిమతైయ వాడైన యోశేపు
ధైర్యము తెచ్చుకొని పిలాతు యొద్దికి వెళ్లి యేసు
౪౪ శరీరమును అడిగెను. అయితే పిలాతు—ఆయన
యింతలోనే చనిపోయెనా అని ఆశ్చర్యపడి శతా
ధిపతిని తన యొద్దికిపిలిచి—ఆయన చనిపోయి
చాలా సేపు ఆయెనేమో అని అతని అడిగెను.
౪౫ శతాధిపతివల్ల తెలుసుకొని యోశేపుకు శవమును
౪౬ యిప్పించెను. అతడు సన్నపు నారబట్ట కొని
ఆయనను దింపి ఆ బట్టతో చుట్టి రాతిలో తొలి
పించబడిన సమాధిలో ఆయనను వుంచి ఆ సమాధి
౪౭ ద్వారమునకు రాయి పొర్లించెను. అయితే
మగ్దల వూరిలో మరియయున్ను యోసే తల్లియైన
మరియయున్ను ఆయన వుంచబడిన చోటు చూస్తూ
వుండిరి.

## ౧౬ పర్వము.

సబ్బాతు అయిన తరువాత మగ్దల వూరి మరియ
యున్ను యాకోబు తల్లియైన మరియయున్ను సలో
మేయున్ను తాము వచ్చి ఆయనకు పూసే నిమిత్తము
౨ సుగంధ ద్రవ్యము కొనిరి. వారు ఆదివారమున
పెందలాడి సూర్యోదయమందు సమాధి యొద్దికి
౩ వచ్చిరి. అప్పుడు ఆ రాయి చాలా పెద్దది గనుక
వారు—సమాధి ద్వారమునుంచి మన కొరకు యీ
రాయి పొర్లించే వాడెవడని వొకదానితో వొకతె
౪ చెప్పుకొంటూ వుండిరి. అప్పుడు వారు కన్నులెత్తి
౫ ఆ రాయి పొర్లించబడి యుండుట చూచిరి. అ
ప్పుడు సమాధిలో ప్రవేశించి తెల్లని నిలువుటంగీ
ధరించుకొని కుడి తట్టు కూర్చున్న వొక పడుచు
౬ వాని చూచి మిక్కిలీ భయపడిరి. అయితే అ
తడు—భయపడకండి శిలువవేయబడిన నజరీయు
డైన యేసును మీరు వెతుకుతున్నారు. ఆయన
లేచి యున్నాడు యిక్కడ లేడు వారు ఆయనను
౭ వుంచిన స్థలము చూడండి. అయితే మీరు వెళ్లి
ఆయన శిష్యులతోనున్ను పేతురుతోనున్ను—ఆ
యన మీకంటే ముందుగా గలిలైయలోకి వెళ్లు
తున్నాడనిన్ని ఆయన మీతో చెప్పిన ప్రకారము
అక్కడ ఆయనను చూతురనిన్ని చెప్పండని పలి
౮ కెను. అప్పుడు వారు త్వరగా బయిలువెళ్లి సమాధి
యొద్దనుంచి పారిపోయిరి యెందుకంటే వణుకు
న్ను విభ్రాంతియున్ను వారిని పట్టెను. వారు
మిక్కిలీ భయపడినందున యెవనితోనైనా యేమి
న్ని చెప్పలేదు.

యేసు ఆదివారమున పెందలాడి లేచి మగ్దల ౯
వూరి మరియకు మొదట కనుబడెను. ఆయన
ఆమెలోనుంచి యేడు దయ్యములను వెళ్లగొట్టి
యుండెను. ఆమె వెళ్లి ఆయనతో కూడా వుం ౧౦
డిన వారు దుఃఖపడి యేడుస్తూ వున్నప్పుడు వా
రికి ఆ సంగతి తెలియచేసెను. అయితే ఆయన ౧౧
జీవితుడనిన్ని ఆమెకు అగుపడెననిన్ని వారు విని
నమ్మక పోయిరి.

ఇవియైన తరువాత వారిలో యిద్దరు వూరికి ౧౨
నడిచి వెళ్లుతూ వున్నప్పుడు ఆయన వారికి వేరే
రూపముగా అగుపడెను. వారు వెళ్లి తక్కిన ౧౩
వారికి తెలియచేసిరి. వారు వీరి మాటనున్ను
నమ్మలేదు.

అటుతరువాత పదకొండు మంది భోజనపజ్తిలో ౧౪
కూచున్నప్పుడు ఆయన వారికి అగుపడి తాను
లేచిన తరువాత తన్ను చూచిన వారిని నమ్మనందున
వారి అవిశ్వాస విషయమైయున్ని హృదయ కాఠి
న్య విషయమైయున్ని వారిని గద్దించెను. అప్పుడు ౧౫
ఆయన—మీరు సర్వలోకమునకు వెళ్లి యావత్సృ
ష్టికి సువార్తను ప్రకటించండి. నమ్మి స్నానము ౧౬
పొందే వాడు రక్షించబడును అయితే నమ్మని
వానికి శిక్ష విధించబడును. నమ్మిన వారిని అద్భుత ౧౭
ములు వెంబడించును యేమంటే నా నామమువల్ల
దయ్యములను వెళ్లగొట్టుదురు కొత్త భాషలతో ౧౮
పలుకుదురు పాములను యెత్తుదురు మరణకరమై
నది యేమైనా తాగినట్టయితే అది వారికి హాని
చేయదు రోగుల మీద చేతులు వుంచేటప్పుడు
వీరు స్వస్థత పొందుదురని వారితో చెప్పెను.
కాబట్టి ప్రభువు వారితో మాట్లాడిన తరువాత ౧౯
ఆకాశమునకు యెత్తబడి దేవుని కుడి పార్శ్వమం
దు కూచుండెను. అయితే వారు బయిలుదేరి ౨౦
అంతటా ప్రకటించిరి. మరిన్ని ప్రభువు వారికి
తోడై క్రియలను జరిగించి వెంబడించే అద్భుతము
లవల్ల వాక్యమును స్థిరపరుస్తూ వుండెను. ఆమేన్.

# THE GOSPEL OF LUKE.

# లూకా వ్రాసిన సువార్త.

## ౧ పర్వము.

౧-౪ ఓ అతిశ్రేష్ఠుడవైన థెయొఫిలా ఆరంభము
నుంచి కన్నులారా చూచి వాక్యపు సేవకులైన
వారు మనకు అప్పగించిన ప్రకారముగా మనలో
రూఢిపడి యున్న కార్యములను గురించి చరిత్ర
వ్రాయుటకు అనేకులు పూనుకొని యున్నారు
గనుక నీకు నేర్పబడిన సంగతులను గురించి నీవు
వాస్తవమును యింకా తెలుసుకొనేటట్టు వాటినన్ని
టినిన్ని మొదటినుంచి తరిచి బాగా తెలుసుకొనిన
నాకున్ను నీ పేరట క్రమముగా వ్రాయ వలెననే
తాత్పర్యము పుట్టెను.

౫ యూదైయ దేశపు రాజైన హేరోదు దినముల
యందు అబీయాయొక్క వరసలో వున్న జెఖరీయ
అనే పేరుగల వొక యాజకుడు వుండెను. ఆయన
భార్య అహరోను కుమార్తెలలో వొకతె. ఆమె
౬ పేరు ఎలీశబెతు. వీరిద్దరు ప్రభువుయొక్క సకల
మైన ఆజ్ఞలలోనున్ను కట్టడలలోనున్ను నిరపరా
ధులై నడుస్తూ దేవుని దృష్టికి నీతిమంతులై యుం
౭ డిరి. అయితే ఎలీశబెతు గొడ్రాలైనందున వారికి
సంతానము లేక పోయెను మరిన్ని వారిద్దరికిన్ని
బహు సంవత్సరములు గతించెను.

౮ మరిన్ని జరిగినదేమంటే ఆయన తన వరస క్రమ
ము చొప్పున దేవుని యెదుట యాజకత్వము
౯ చేస్తూ వున్నప్పుడు యాజక మర్యాద చొప్పున
ప్రభువుయొక్క ఆలయములోకి వెళ్లి ధూపము వేసే
౧౦ వంతు ఆయనకు వచ్చెను. అప్పుడు ధూపకాల
మందు ప్రజల సమూహమంతా వెలపట ప్రార్థిం
౧౧ స్తూవుండగా ప్రభువుయొక్క దూత ధూపపీఠము
నకు కుడి పార్శ్వమందు నిలిచి ఆయనకు కనుప
౧౨ డెను. జెఖరీయ ఆయనను చూచి తొందరపడి
౧౩ జడిసెను. అయితే ఆ దూత ఆయనతో—జెఖరీ
యా భయపడకుము యెందుకంటే నీ ప్రార్థన విన
బడెను నీ భార్యయైన ఎలీశబెతు నీకు వొక కుమా
రుని కనును అతనికి యోహాను అనే పేరు పెట్టు
దువు. మరిన్ని నీకు సంతోషమున్ను ఆనందము
న్ను కలుగును. అతడు పుట్టినందున అనేకులు ౧౪
సంతోషింతురు యెందుకంటే అతడు ప్రభువు ౧౫
దృష్టికి గొప్పవాడై ద్రాక్షారసమునైనా మద్యము
నైనా తాగక తన తల్లి గర్భములోనుంచిపుట్టినది
మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొని ఇశ్రాయే ౧౬
లుకుమార్లలో అనేకులను వారి దేవుడైన ప్రభువు
తట్టుతిప్పును. మరిన్ని అతడు తండ్రుల హృద ౧౭
యములను పిల్లల తట్టున్ను అవిధేయులను నీతిమం
తుల జ్ఞానమునకున్ను తిప్పి ప్రభువుకొరకు ఆయత్త
పడియున్న జనమును సిద్ధపరుచుటకు ఏలీయా
యొక్క ఆత్మతోనున్ను శక్తితోనున్ను ఆయనకు ముం
దుగా వెళ్లునని చెప్పెను.

అప్పుడు జెఖరీయ—ఇది నాకు యేలాగు తెలు ౧౮
సును యెందుకంటే నేను ముసలివాడనైయున్నాను
నా భార్యకున్ను బహు సంవత్సరములు గతించె
నని దూతతో పలికెను. అందుకు ఆ దూత— ౧౯
నేను దేవుని సముఖమందు నిలిచే గబ్రియేలును
నీతో మాట్లాడుటకున్ను యీ సువర్తమానమును
నీకు తెలుపుటకున్ను పంపబడితిని. మరిన్ని యి ౨౦
దుగో యివి జరిగే దినము మట్టుకు నీవు మూగవై
మాట్లాడలేక వుందువు యెందుకంటే వాటి కాల
మందు నెరవేర్చబడే నా మాటలను నీవు నమ్మ
లేదని ఆయనతో ప్రత్యుత్తరము చెప్పెను. ఇం ౨౧
తలో ప్రజలు జెఖరీయకొరకు కనిపెట్టుతూ ఆల
యములో ఆయన ఆలస్యము చేసినందుకు ఆశ్చ
ర్యపడిరి. అయితే ఆయన వెలపటికివచ్చి వారి ౨౨
తో మాట్లాడలేక పోయినప్పుడు ఆలయములో
ఆయనకు దర్శనమైనదని తెలుసుకొనిరి. అప్పుడు
ఆయన వారికి సంజ్ఞచేసి మౌనముగావుండెను.

మరిన్ని జరిగినదేమంటే ఆయన సేవచేసే దిన ౨౩
ములు సంపూర్ణమైనప్పుడు ఆయన తన యింటికి

౨౪ వెళ్లెను. ఆ దినములైనపిమ్మట ఆయన భార్యయైన
ఎలీశబెతు గర్భవతియై—ప్రభువు మనుష్యులలో
౨౫ నా అవమానము పరిహరించుటకు తాను కటాక్షిం
చిన దినములలో నన్ను యీలాగున చేసియున్నాడు
గదా అని అనుకొని తాను అయిదు నెలలు దాగి
యుండెను.

౨౬ మరిన్ని ఆరవ నెలలో గబ్రియేలనే దూత గలి
లైయలోవున్న నజరెథనే పేరుగల వూరిలోవున్న
దావీదు వంశస్థుడైన యోశేఫనే పేరుగల వొక
౨౭ పురుషునికి ప్రధానము చేయబడిన కన్యకయొద్దికి
దేవునిచేత పంపబడెను. ఆ కన్యకపేరు మరియ.
౨౮ ఆ దూత ఆమెయొద్దికి ప్రవేశించి—దయాప్రాప్త
రాలా సంతోషించుము ప్రభువు నీకు తోడైయు
న్నాడు స్త్రీలలో నీవు ఆశీర్వచనము పొందితివని
౨౯ చెప్పెను. అయితే ఆమె ఆయననుచూచి ఆయన
మాటకు తొందరపడి యీ శుభవచనము యేమిటో
అని యోచించుకొంటూవున్నప్పుడు ఆ దూత—
౩౦ మరియా భయపడకుము యెందుకంటే నీవు దేవుని
౩౧ చేత అనుగ్రహము పొందియున్నావు. మరిన్ని
యిదుగో నీవు గర్భము ధరించి కుమారుని కని
౩౨ ఆయనకు యేసు అనే పేరు పెట్టుదువు. ఆయన
గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడని పిలువబడు
ను. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దా
౩౩ వీదు సింహాసనమును ఆయనకు యిచ్చును. ఆయన
యాకోబు వంశమును యెన్నటెన్నటికిన్ని యేలును
ఆయన రాజ్యము అంతము లేనిదై యుండునని
౩౪ ఆమెతో చెప్పెను. అందుకు మరియ—నేను పురు
షుని యెరుగనిదాననై యున్నాను గనుక యిది
యేలాగు సంభవించునని దూతతో పలికినప్పుడు ఆ
౩౫ దూత—పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును సర్వోన్న
తుని ప్రభావము నీ పైని నీడగా వుండును గనుక
నీయందు పుట్టబోయే పరిశుద్ధమైనది దేవుని కుమా
౩౬ రుడని పిలువబడును. మరిన్ని ఎలీశబెతనే నీ
బంధువును చూడుము—ఆమె కూడా తన ముసలి
తనమందు గర్భములో కుమారుని ధరించియున్నది.
గొడ్రాలని పిలువబడిన ఆమెకు యిది ఆరో మాస
౩౭ ము యెందుకంటే దేవునికి అసాధ్యమైన మాట
వొకటిన్ని లేదని ఆమెతో ప్రత్యుత్తరము చెప్పెను.
౩౮ అందుకు మరియ—ఇదుగో ప్రభువుయొక్క సేవకు
రాలను నీ మాట చొప్పున నాకు సంభవించును
గాక అని చెప్పినప్పుడు దూత ఆమెయొద్దనుంచి
వెళ్లిపోయెను.

ఆ దినములయందు మరియ లేచి కొండల దేశ ౩౯
ములో వుండే యూదా అనే వూరికి త్వరగా వెళ్లి
జెఖరీయ యింటిలో ప్రవేశించి ఎలీశబెతును చూచి ౪౦
నీకు శుభమని చెప్పెను.

అప్పుడు జరిగినదేమంటే ఏలీశబెతు మరియయొ ౪౧
క్క శుభవచనము వినగానే ఆమె గర్భములో శిశువు
గంతులు వేసెను. అప్పుడు ఎలీశబెతు పరిశు
ద్ధాత్మతో నిండుకొని వడిగా కంఠమెత్తి—స్త్రీలలో ౪౨
నీవు ఆశీర్వచనము పొందియున్నావు నీ గర్భ ఫల
ము కూడా ఆశీర్వదించబడి యున్నది. అయితే ౪౩
నా ప్రభువుయొక్క తల్లి నా యొద్దికి రావడము
నాకు యేలాగు సంభవించెను యెందుకంటే యిదు ౪౪
గో నీ శుభవచనము నా చెవిని పడగానే నా
గర్భములో శిశువు సంతోషముతో గంతులు
వేసెను. మరిన్ని నమ్మిన ఆమె భాగ్యవంతురాలు ౪౫
యెందుకంటే ప్రభువు ఆమెకు తెలియచేయించిన
మాటలకు సిద్ధి కలుగునని పలికెను.

అంతట మరియ—నా ప్రాణము ప్రభువును ౪౬
మహిమపరుస్తున్నది నా యాత్మ నా రక్షకుడైన
దేవునియందు ఆనందించెను యెందుకంటే ఆయన ౪౭
తన సేవకురాలి దీనస్థితిని కటాక్షించి యున్నాడు
యెందుకంటే యిదుగో యికమీదట అన్ని తర ౪౮
ముల వారున్ను* నన్ను భాగ్యవతి అంటారు యెందు ౪౯
కంటే శక్తిమంతుడు నాకు గొప్ప కార్యములు
చేసెను—ఆయన పేరు పరిశుద్ధము. ఆయనకు ౫౦
భయపడే వారికి ఆయన కృప తర తరముల పర్యం
తమున్ను కలుగును. ఆయన తన బాహువుయందు ౫౧
బలము చూపి వారి హృదయముల తలంపుల విష
యమై గర్విష్ఠులైనవారిని చెదరగొట్టి యున్నాడు.
శక్తిమంతులను సింహాసనములనుంచి పడదోసి దీను ౫౨
లను యెక్కించి యున్నాడు. ఆకలిగొన్నవారిని ౫౩
మంచి వాటితో తృప్తిపరిచి ధనవంతులను వట్టి ౫౪
చేతులతో పంపియున్నాడు. ఆయన యెన్నటెన్న ౫౫
టికిన్ని అబ్రాహాముకున్ను ఆయన సంతతికిన్ని అని
మన పితృలతో పలికిన ప్రకారముగా తన కృప
జ్ఞాపకము చేసుకొనుటకు తన సేవకుడైన ఇశ్రా
యేలుకు సహాయము చేసియున్నాడని పలికెను.

అంతట మరియ కొంచెము యెక్కువ తక్కువ ౫౬
మూడు నెలలు ఆమెతో కూడా వుండి తన యిం
టికి తిరిగీ వెళ్లెను.

అప్పట్లో ఎలీశబెతుకు ప్రసూతి కాలము వచ్చి ౫౭
నప్పుడు ఆమె కుమారుని కనెను. అప్పుడు ౫౮

* లేక, సకలమైన వంశస్థులున్ను.

ప్రభువు ఆమెయందు మహా కృపను వుంచెనని ఆమె
పొరుగువారున్ను బంధువులున్ను విని ఆమెతో
కూడా సంతోషించిరి.
౫౯ మరిన్ని జరిగినదేమంటే యెనిమిదో దినమున
వారు ఆ పిల్లకు సున్నతి చేయించుటకు వచ్చిన
ప్పుడు జెఖరీయ అనే అతని తండ్రిపేరు అతనికి
౬౦ పెట్టుతూ వున్నప్పుడు అతని తల్లి—ఆలాగు కాదు
అతడు యోహాను అని పిలువబడునని ప్రత్యుత్త
౬౧ రము చెప్పెను. అందుకు వారు—నీ బంధువులలో
ఆ పేరుగలవాడు యెవ్వడున్ను లేడని ఆమెతో
౬౨ చెప్పి అతనికి యే పేరు పెట్టుటకు కోరుతున్నావని
౬౩ అతని తండ్రికి సంజ్ఞ చేసిరి. అప్పుడు ఆయన
చిన్న వ్రాతపలకను అడిగి—అతని పేరు యోహా
నని వ్రాసెను. అందుకు వారందరున్ను ఆశ్చర్య
౬౪ పడిరి. వెంటనే ఆయన నోరు తెరవబడి నాలుక
సడలి దేవుని స్తుతిస్తూ మాట్లాడుతూ వుండెను.
౬౫ అంతట వారి చుట్టు కాపురమున్న వారందరికిన్ని
భయము కలిగెను. అప్పుడు ఆ సంగతులన్నీ యూ
దైయ కొండ ప్రాంతముల యందంతటా ప్రచుర
౬౬ మైనవి. వాటిని వినిన వారందరున్ను యీ పిల్ల
యేలాటివాడవునో అని వాటిని తమ హృదయ
ములలో వుంచుకొనిరి. మరిన్ని ప్రభువుయొక్క
చెయ్యి అతనికి తోడై యుండెను.
౬౭ మరిన్ని అతని తండ్రియైన జెఖరీయ పరిశు
౬౮ ద్ధాత్మతో నిండుకొని ప్రవచించినదేమంటే—ఇశ్రా
యేలు దేవుడైన ప్రభువు స్తుతించబడునుగాక యెం
దుకంటే ఆయన తన ప్రజలను చూడవచ్చి వారిని
౬౯ విమోచనము చేసియున్నాడు. ఆయన మన పితృ
౭౫ లయందు దయను వుంచుటకున్ను మనము మన
శత్రువుల చేతులలోనుంచి తప్పించబడి మన జీవిత
కాలమంతా ఆయన యెదుట పరిశుద్ధతతోనున్ను
నీతితోనున్ను ఆయనను నిర్భయముగా సేవించే
టట్టు దయ చేతునని ఆయన మన తండ్రియైన
అబ్రాహాముకు చేసిన ప్రమాణమనే తన పరిశుద్ధ
మైన నిబంధన జ్ఞాపకము చేసుకొనుటకున్ను అనా
దినుంచి తన పరిశుద్ధమైన ప్రవక్తలందరి నోట
పలికించిన ప్రకారముగా తన సేవకుడైన దావీదు
వంశమందు మనకు రక్షణయొక్క కొమ్మును(అనగా)
మనము మన శత్రువులనుంచిన్ని మనలను ద్వేషించే
వారందరి చేతులలోనుంచిన్ని రక్షణనే పుట్టింప
౭౬ చేసి యున్నాడు. మరిన్ని ఓ పిల్లా నీవు సర్వో
౭౭ న్నతుని ప్రవక్తవని పిలువబడుదువు యెందుకంటే
మన దేవుని అధిక కరుణ మూలముగా వారి పాప
ములను క్షమించుటవల్ల ఆయన ప్రజలకు రక్షణ
జ్ఞానమును దయ చేయుటకు ప్రభువుయొక్క మా
ర్గములను సిద్ధపరిచే నిమిత్తము ఆయనకు ముందు
గా నడుతువు. ఆ కరుణవల్ల మన పాదములను ౭౮
సమాధానపు త్రోవలోకి నడిపించే కొరకు చీకటి
లోనున్న మరణపు నీడలోనున్న కూచుండే ౭౯
వారికి ప్రకాశించుటకు పైనుంచి మనకు అరుణో
దయ దర్శనమైనదని చెప్పెను.
ఆ శిశువు యెదిగి ఆత్మలో బలాభివృద్ధియై ఇశ్రా ౮౦
యేలుకు ప్రత్యక్షుడైయే దినముల పర్యంతమున్ను
అరణ్యములో వుండెను.

## ౨ పర్వము.

ఆ దినములలో జరిగినదేమంటే సర్వలోకమున ౧
కున్ను ప్రజాసంఖ్య వ్రాయ వలెనని కైసరౌగూ
స్తువల్ల ఆజ్ఞ ప్రచురము చేయబడెను. సూరియ ౨
దేశమునకు కురేనియు అధిపతియై యున్నప్పుడు
యీ మొదటి ప్రజాసంఖ్య జరిగినది. అప్పుడు ౩
అందరున్ను ఆ సంఖ్యలో వ్రాయబడే కొరకు తమ
తమ పట్టణములకు వెళ్లిరి. కాబట్టి దావీదు సంత ౪-౫
తిలోనున్ను గోత్రములోనున్ను పుట్టిన యోశే
పున్ను తనకు భార్యగా ప్రధానము చేయబడి గర్భ
వతియైన మరియతో కూడా ఆ సంఖ్యలో వ్రాయ
బడుటకు గలిలైయ దేశములో వున్న నజరెథనే
పట్టణములోనుంచి యూదైయ దేశమందు వుండే
బేత్లెహేమని పిలువబడిన దావీదు వూరికి వెళ్లెను.
వారు అక్కడ వున్నప్పుడు జరిగినదేమంటే ఆమెకు ౬
ప్రసూతి దినములు సంభవించినందున తన తొలు
చూలు కుమారుని కని బట్టతో చుట్టి సత్రములో ౭
వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టి
లో పరుండబెట్టెను.
మరిన్ని ఆ దేశములో కొందరు గొఱ్ఱెల కాప ౮
రులు బైట వుండి రాత్రివేళ తమ మందను కాచు
కొంటూ వుండగా యిదుగో ప్రభువుయొక్క దూత
వారికి ప్రత్యక్షమై ప్రభువుయొక్క తేజము వారి ౯
చుట్టూ ప్రకాశించెను గనుక వారు మిక్కిలీ భయ
పడిరి. అయితే ఆ దూత వారితో—భయపడ ౧౦
కండి యెందుకంటే యిదుగో మేము మహా సంతో
షకరమైన సువార్తను మీకు తెలియ చేస్తున్నాము
అది ప్రజలందరికిన్ని కలుగును యేమంటే దావీదు ౧౧
యొక్క పట్టణమందు వొక రక్షకుడు మీకు నేడు
పుట్టి యున్నాడు—ఈయన ప్రభువైన క్రీస్తు. ౧౨
ఇందుకు యిదే మీకు ఆనవాలు యేదంటే వొక
శిశువు బట్టతో చుట్టబడి వొక తొట్టిలో పండు
కొనుట చూతురని చెప్పెను. వెంటనే ఆ దూత ౧౩
తో ఆకాశముయొక్క సైన్య సమూహము ప్రత్య

౧౪ క్షమై—సర్వోన్నతమైన వాటిలో దేవునికి మహి
మయున్ను భూమి మీద సమాధానమున్ను మను
ష్యులయందు కటాక్షమున్ను కలుగునుగాక అని
దేవుని స్తుతిస్తూ వుండెను.
౧౫ ఆ దూతలు వారి యొద్దనుంచి ఆకాశమునకు
వెళ్లిన తరువాత ఆ గొర్రెల కాపరులు—మంచిది
మనము బేత్లెహేము దాకా వెళ్లి ప్రభువు మనకు
తెలియ చేయించిన యీ జరిగిన కార్యమును చూ
౧౬ తాము రండని వొకనితో వొకడు చెప్పుకొని త్వర
గా వెళ్లి మరియనున్ను యోశేఫునున్ను తొట్టిలో
౧౭ పండుకొని యున్న శిశువునున్ను చూచిరి. మరిన్ని
వారు చూచి యీ పిల్లను గురించి తమతో చెప్ప
౧౮ బడిన మాటలను ప్రచురము చేసిరి. అప్పుడు విన్న
వారందరున్ను తమతో గొర్రెల కాపరులు పలికిన
౧౯ వాటిని గురించి మిక్కిలీ ఆశ్చర్యపడిరి. అయితే
మరియ ఆ మాటలన్నీ తన హృదయములో యో
౨౦ చించి జ్ఞాపకములో వుంచుకొనెను. అంతట ఆ
గొర్రెల కాపరులు తమతో చెప్పబడిన ప్రకారము
తాము విన్న వాటిని చూచిన వాటిని అన్నిటిని
గురించి దేవుని మహిమపరుస్తూ స్తుతిస్తూ తిరిగీ వెళ్లిరి.
౨౧ మరిన్ని ఆ పిల్లకు సున్నతి చేసే యెనిమిదో
దినము వచ్చినప్పుడు ఆయన గర్భమందు పడక
మునుపు దూత చేత పిలువబడిన యేసు అనే పేరు
ఆయనకు పెట్టిరి.
౨౨ మరిన్ని వారి పరిశుద్ధి దినములు వచ్చినప్పుడు—
ప్రతి తొలుచూలు మొగ పిల్ల ప్రభువుకు పరి
౨౪ శుద్ధుడని పిలువబడునని ప్రభువుయొక్క ఆజ్ఞా
ప్రమాణ గ్రంథమందు వ్రాయబడిన ప్రకారము
ఆయనను ప్రభువుకు సమర్పించుటకున్ను—గువ్వల
జతనైనా లేక రెండు పావురపు పిల్లలనైనా అని
ప్రభువుయొక్క ఆజ్ఞాప్రమాణ గ్రంథమందు చెప్ప
బడిన ప్రకారము కానుక యిచ్చుటకున్ను మోశే
ఆజ్ఞాప్రమాణము చొప్పున ఆయనను యెరూశలే
ముకు తీసుకొని వెళ్లిరి.
౨౫ అప్పుడు యిదుగో యెరూశలేము యందు సుమె
యోను అనే పేరు గల వొక మనుష్యుడు వుండెను.
ఆ మనుష్యుడు నీతిన్ని భక్తిన్ని గలవాడై ఇశ్రాయే
లుయొక్క ఆదరణ కొరకు కనిపెట్టుతూ వుండెను.
౨౬ మరిన్ని పరిశుద్ధాత్మ ఆయనయందు వుండెను. ఆ
యన ప్రభువుయొక్క అభిషిక్తుని * చూడక ము
నుపు మరణము పొందడని ఆయనకు పరిశుద్ధాత్మ
౨౭ వల్ల బయిలుపరచబడెను. ఆత్మవల్ల ఆయన గుడి
లోకి వచ్చెను. అంతట ఆజ్ఞాప్రమాణ మర్యాద
చొప్పున యీయనను గురించి చేతామని తలిదం
డ్రులు యేసు అనే పిల్లను గుడిలోకి తీసుకొని
వచ్చినప్పుడు ఆయన తన చేతులలోకి అతని చేచుర ౨౮
కొని దేవుని స్తుతించి చెప్పినదేమంటే—ఓ కర్తా ౨౯
యిప్పుడు నీ మాట చొప్పున సమాధానముగా నీ
సేవకుని వెళ్లనిస్తున్నావు యెందుకంటే అన్యజనుల ౩౦-
మునుకు తీయుట కొరకున్ను నీ ప్రజలైన ఇశ్రా
యేలు మహిమ కొరకున్నైన వెలుగుగా నీవు సకల ౩౨
మైన జనుల సముఖమందు సిద్ధపరిచిన నీ రక్షణను
నా కన్నులు చూచినవని చెప్పెను.
అప్పుడు యోశేఫున్ను ఆయన తల్లిన్ని ఆయనను ౩౩
గురించి చెప్పబడిన వాటికి ఆశ్చర్యపడిరి. అయితే ౩౪
సుమెయోను వారిని ఆశీర్వదించి ఆయన తల్లియైన
మరియతో—ఇదుగో అనేకమైన హృదయముల
ఆలోచనలు బయిలుపడేటట్టు ఇశ్రాయేలులో అనే
కులు పడుటకున్ను తిరిగీ లేచుటకున్ను యెదురాడ
బడే గురికిన్ని యీయన నియమించబడి యున్నాడు.
మరిన్ని నీ ప్రాణములోకి వొక కత్తి దూసి పోవు ౩౫
నని చెప్పెను.
మరిన్ని ఆషేరు గోత్రమందువున్న ఫనూయేలు ౩౬
కొమార్తెయైన అన్న అనే వొక ప్రవక్త్రి వుం
డెను. ఆమె కన్యాత్వము మొదలుకొని యేడు
సంవత్సరముల పర్యంతము పెనిమిటితో సంసారము
చేసి బహు కాలము గడిపినదైయుండెను. ఆమె ౩౭
కొంచెము యెక్కువతక్కువ యెనభైనాలుగు సంవ
త్సరముల విధవరాలై వుపవాసములతోనున్ను ప్రా
ర్థనలతోనున్ను రేబగళ్లు సేవిస్తూ గుడి విడువ
కుండా వుండెను. ఆమెకూడా ఆ గడియలోనే ౩౮
లోపటికివచ్చి ప్రభువును స్తోత్రముచేసి యెరూశ
లేముయందు విడుదలకొరకు కనిపెట్టుతున్న వారం
దరికిన్ని ఆయననుగురించి పలుకుతూ వుండెను.
అప్పుడు వారు ప్రభువుయొక్క ఆజ్ఞాప్రమా ౩౯
ణముచొప్పున సమస్తమున్ను తీర్చినపిమ్మట గలిలై
యలోవున్న నజరెథనే తమ వూరికి తిరిగీ వెళ్లిరి.
మరిన్ని ఆ పిల్ల యెదిగి జ్ఞానముతో నిండుకొంటూ ౪౦
ఆత్మయందు బలాభివృద్ధి పొందెను దేవుని దయ
ఆయనయందు వుండెను.
మరిన్ని పస్కాపండుగలో ఆయన తలిదండ్రులు ౪౧
ప్రతిసంవత్సరమున్ను యెరూశలేముకు వెళ్లుతూ
వుండేవారు. ఆయన పన్నెండు సంవత్సరముల ౪౨

* అనగా, క్రీస్తును.

వాడై యున్నప్పుడు ఆ పండుగ మర్యాద చొప్పున
౪౩ వారు యెరూశలేముకు వెళ్లిరి. ఆ దినములు తీరిన
తరువాత వారు తిరిగి వెళ్లుతూ వుండగా చిన్న
వాడైన యేసు యెరూశలేమునందు నిలిచెను.
౪౪ అయితే యోశేపున్ను ఆయన తల్లిన్ని దాని యెరు
గక ఆయన పరసలో వున్నాడని తలంచి వొక దిన
ప్రయాణము వెళ్లి తమ బంధువులలోనున్ను నెళ
వైన వారిలోనున్ను ఆయనను వెతుకుతూ వుండిరి.
౪౫ అయితే ఆయనను కనుగొనలేక ఆయనను వెతుకు
౪౬ తూ యెరూశలేముకు తిరిగి వెళ్లిరి. మూడు దిన
ములైన తరువాత ఆయన గుడిలో విద్వాంసుల
మధ్యను కూచుండి వారి మాటలను ఆలకిస్తున్న
వారిని ప్రశ్నలు అడుగుతున్న వుండుట కనుగొనిరి.
౪౭ అప్పుడు ఆయన మాట వినినవారందరున్ను ఆయన
ప్రజ్ఞకున్ను ప్రత్యుత్తరములకున్ను ఆశ్చర్యపడిరి.
౪౮ వీరున్ను ఆయనను చూచి మిక్కిలీ ఆశ్చర్యపడిరి.
అప్పుడు ఆయన తల్లి ఆయనతో—ఓ పిల్లా మమ్మును
యెందుకు యీలాగు చేసినావు యిదుగో నీ తం
డ్రిన్ని నేనున్ను చింతపడి నిన్ను వెతుకుతూ వుం
౪౯ టిమని పలికెను. అయితే ఆయన—మీరు యెం
దుకు నన్ను వెతుకుతూవుంటిరి నేను నా తండ్రి సం
గతులలో వుండవలెనని మీరు యెరుగరా అని వా
౫౦ రితో పలికెను. అయితే ఆయన వారితో చెప్పిన
౫౧ మాట వారికి బోధపడలేదు. అప్పుడు ఆయన
వారితోకూడా బయిలుదేరి నజరెతుకు వెళ్లి వారికి
లోబడియుండెను. ఆయన తల్లి యీ మాటలన్నీ
౫౨ తన హృదయములో వుంచుకొనెను. యేసుకు
బుద్ధిన్ని వయస్సున్ను దేవుని దయయున్ను మను
ష్యుల దయయున్ను పెంపారుతుండెను.

## 3 పర్వము.

మరిన్ని తిబెరికైసరు అధిపత్యముయొక్క పది
హేనో సంవత్సరమందు యూదైయ దేశమునకు
పొంతిపిలాతు అధిపతిగానున్న గలిలైయదేశము
నకు హేరోదు చతుర్థాధిపతిగానున్న ఇతూరై
య త్రాఖోనీతి అనే దేశములకు ఆయన తమ్ముడైన
ఫిలిప్పు చతుర్థాధిపతిగానున్న అబిలేనే దేశము
నకు లుసానియ అధిపతిగానున్న అన్నయున్ను
౨ కయఫయున్ను ప్రధాన యాజకులుగానున్న వున్న
ప్పుడు అరణ్యములో జెఖరీయ కుమారుడైన యో
౩ హాను యొద్దికి దేవునిమాట వచ్చెను. అంతట—
౪ ప్రభువుయొక్క మార్గమును సిద్ధపరచండి ఆయన
తోవలను సరాళము చేయండి. ప్రతి పల్లమున్ను
నింపబడును ప్రతి కొండయున్ను మెట్టయున్ను
అణపబడును వంకరవి తిన్ననివిగానున్ను కరుకువి
నున్ననివిగానున్న వుండును అప్పుడు సకలమైన
మాంసమున్ను దేవుని రక్షణను చూచునని అరణ్యము
లో కంఠమెత్తి పలుకుతూవున్న వొకని శబ్దము అని
యెషయాఅనే ప్రవక్తయొక్క వాక్య గ్రంథమందు
వ్రాయబడిన ప్రకారము ఆయన యొర్దానునే
నదీ ప్రాంతముల యందంతటా వచ్చి పాప క్షమ
కొరకై మారు మనస్సు విషయమైన స్నానమును
ప్రకటిస్తూ వుండెను.

కాబట్టి ఆయన తనవల్ల స్నానము పొందుటకు ౭
బయిలుదేరివచ్చిన సమూహములతో—ఓ సర్ప వం
శస్థులారా రాబోయే కోపమును తప్పించుకొను
టకు మీకు యెవరు బుద్ధి చెప్పిరి. అందుచేతను ౮
మారుమనస్సుకు తగిన ఫలములు యివ్వండి అబ్రా
హాము మాకు తండ్రిఅని మీలో అనుకొనుటకు
మొదలుపెట్టవద్దు యెందుకంటే యీ రాళ్లవల్ల
దేవుడు అబ్రాహాముకు పిల్లలను పుట్టించగలడని
మీతో చెప్పుతున్నాను. మరిన్ని యిప్పుడు గొ ౯
డ్డలి చెట్ల వేరున వేయబడియున్నది గనుక మంచి
ఫలము యివ్వని ప్రతిచెట్టున్ను నరకబడి అగ్నిలో
వేయబడునని చెప్పెను. అప్పుడు సమూహజను ౧౦
లు—ఆలాగైతే మేము యేమి చేయవలెనని ఆయ
నను అడిగిరి. అందుకు ఆయన—రెండు అంగీలు ౧౧
గలవాడు లేనివానికి యివ్వవలెననిన్ని ఆహారములు
గలవాడు అలాగున చేయవలెనని వారికి ప్రత్యు
త్తరమిచ్చెను. సుంకరులున్ను స్నానము పొందు ౧౨
టకు వచ్చి—బోధకుడా మేము యేమి చేయ వలె
నని ఆయనతో పలికిరి. అందుకు ఆయన— ౧౩
మీకు నిర్ణయించబడిన దాని కంటే యెక్కువ
పుచ్చుకొన వద్దని వారితో చెప్పెను. అప్పుడు ౧౪
రాణువవారు కూడా మేమున్ను యేమి చేయ వలె
నని అడిగినందుకు ఆయన—యెవని మీదనున్న
జులుముచేయ వద్దు యెవని మీదనున్న అపనింద
వేయ వద్దు మీ జీతములవల్ల తృప్తిపొంద వలెనని
వారితో చెప్పెను.

మరిన్ని ప్రజలు కనిపెట్టుతూ యోహానును ౧౫
గురించి—ఈయన క్రీస్తు యేమో అని అందరున్ను
తమ హృదయములలో ఆలోచన చేస్తూ వుండగా
యోహాను—నేను నీళ్లతో మీకు స్నానమిస్తున్నా ౧౬
ను అయితే నాకంటే బలవంతుడైనవాడు వస్తు
న్నాడు ఆయన చెప్పుల వారునైనా విప్పుటకు
నేను యోగ్యుడనుకాను ఆయన పరిశుద్ధాత్మతోను
న్ను అగ్నితోనున్ను మీకు స్నానమిచ్చును. ఆయన ౧౭
చేట ఆయన చేతిలో వున్నది ఆయన తన కళ్లము
ను బాగా శుభ్రముచేసి తన కొట్టులో గోధుములు

పోసి ఆరని అగ్నివల్ల పొట్టు కాల్చివేసునని అంద
౧౮ రితో ప్రత్యుత్తరము చెప్పెను. అంతేకాకుండా
ఆయన యింకా అనేకమైన సంగతులను బోధప
రిచి ప్రజలకు సువార్తను ప్రకటించెను.
౧౯ అయితే చతుర్థాధిపతియైన హేరోదు తన
తమ్ముడైన ఫిలిప్పుయొక్క భార్యయైన హేరోదియ
నిమిత్తమున్ను హేరోదు చేసిన సకలమైన చెడ్డ
కార్యముల నిమిత్తమున్ను ఆయనచేత గద్దించబడి
౨౦ యింకా వాటికన్నిటికిన్ని తోడుగా యోహానును
చెరసాలలో వేయించెను.
౨౧ మరిన్ని ప్రజలందరున్ను స్నానము పొందిన
ప్పుడు జరిగినదేమంటే యేసు కూడా స్నానము
పొంది ప్రార్థిస్తూ వుండగా ఆకాశము తెరవబ
౨౨ డెను. అప్పుడు పరిశుద్ధాత్మ దేహాకారముగా పా
వురమువలె ఆయనమీద వాలెను. అప్పుడు నీవే
నా ప్రియకుమారుడవు నీ యందు నేను మిక్కిలీ
ఆనందిస్తున్నాను అనే వొక శబ్దము ఆకాశమునుంచి
కలిగెను.
౨౩ అప్పుడు యేసు కొంచెము యెక్కువతక్కువ
ముప్పది సంవత్సరముల వయస్సుగలవాడు కా
వచ్చెను. ఆయన యోశేఫుయొక్క కుమారుడని
౨౪ యెంచబడెను. వాడు హేలీకి వాడు మత్థతుకు
వాడు లేవీకి వాడు మెల్ఖీకి వాడు యన్నకు వాడు
యోశేఫుకు వాడు మత్తథీయకు వాడు ఆమోసుకు
౨౫ వాడు నాయూముకు వాడు ఎస్లికి వాడు నగ్గయికి
౨౬ వాడు మయథుకు వాడు మత్తథీయకు వాడు షిమీకి
౨౭ వాడు యోశేఫుకు వాడు యూదాకు వాడు యో
హన్నకు వాడు రేసాకు వాడు జెరుబ్బాబెలుకు
వాడు సలథియేలుకు వాడు నేరికి వాడు మెల్ఖీకి
౨౮ వాడు అద్దికి వాడు కోసముకు వాడు యెల్మోదా
౨౯ ముకు వాడు ఏరుకు వాడు యోసేకు వాడు ఎలీయె
జెరుకు వాడు యోరీముకు వాడు మత్థతుకు వాడు
లేవీకి వాడు సుమెయోనుకు వాడు యూదాకు
౩౦ వాడు యోశేఫుకు వాడు యోనానుకు వాడు
౩౧ ఎల్యాకీముకు వాడు మెలెయాకు వాడు మైనానకు
వాడు మత్తథాకు వాడు నాతానుకు వాడు దావీ
౩౨ దుకు వాడు యెష్షైకి వాడు ఓబేదుకు వాడు బో
జుకు వాడు శల్మోనుకు వాడు నయిషోనుకు వాడు
౩౩ అమ్మీనాదాబుకు వాడు ఆరాముకు వాడు ఎస్రో
౩౪ ముకు వాడు ఫరెసుకు వాడు యూదాకు వాడు
యాకోబుకు వాడు ఈసాకుకు వాడు అబ్రాహా
ముకు వాడు తారకు వాడు నాహోరుకు వాడు
౩౫ సరూఘుకు వాడు రగౌకు వాడు ఫలెగుకు వాడు
౩౬ హెబెరుకు వాడు సలాకు వాడు కయినానుకు

వాడు అర్ఫక్సదుకు వాడు షేముకు వాడు నోవ
హుకు వాడు లామెఖుకు వాడు మతూషెలకు
వాడు ఎనోఖుకు వాడు యారెదుకు వాడు మహా ౩౭
లలేలుకు వాడు కయినానుకు వాడు ఎనోసుకు ౩౮
వాడు షేతుకు వాడు ఆదాముకు వాడు దేవునికి
కుమారుడై యుండెను.

## ౪ పర్వము.

మరిన్ని యేసు పరిశుద్ధాత్మతో నిండుకొని యొ ౧
ర్దాను నదినుంచి తిరిగి వచ్చి ఆ యాత్మవల్ల అర
ణ్యములోకి తీసుకొనిపోబడి నలభై దినములు
సైతానువల్ల శోధించబడెను. ఆ దినములలో ఆయన ౨
యేమిన్ని తినలేదు. అవి తీరినతరువాత ఆయనకు
ఆకలిపుట్టెను. అప్పుడు సైతాను—నీవు దేవుని ౩
కుమారుడవైయుంటే వొక రొట్టె అయేటట్టు యీ
రాతికి ఆజ్ఞాపించుమని ఆయనతో చెప్పెను.
అయితే యేసు—మనుష్యుడు రొట్టెవల్లమాత్రమే ౪
కాకుండా దేవుని ప్రతి మాటవల్లనున్ను బ్రతుకు
నని వ్రాయబడి యున్నదని దానితో ప్రత్యుత్త
రము చెప్పెను.

అప్పుడు సైతాను ఆయనను యెత్తుగల కొండ ౫
మీదికి తీసుకొని వెళ్లి భూలోకముయొక్క రాజ్య
ములన్నీ వొక నిమిషములో ఆయనకు చూపించెను.
అప్పుడు సైతాను—ఈ అధికారము యావత్తున్ను ౬
వీటి మహిమయున్ను నీకు యిత్తును యెందుకంటే
అది నాకు అప్పగించబడెను అది యెవనికి యివ్వ
వలెనని నాకు మనస్సు కలుగునో వానికి యిత్తును.
కాబట్టి నీవు నా యెదుట నమస్కరించినట్టయితే ౭
అంతా నీదైయుండునని ఆయనతో చెప్పెను. అం ౮
దుకు యేసు—సైతానా నా యెదుటనుంచి పొమ్ము
నీ దేవుడైన ప్రభువుకు నమస్కరించి ఆయనను
మాత్రమే సేవించవలెనని వ్రాయబడియున్నది అని
దానితో ప్రత్యుత్తరము చెప్పెను.

అప్పుడు ఆయనను యెరూశలేముకు తీసుకొని ౯
వెళ్లి గుడి శిఖరము మీద ఆయనను నిలువబెట్టి—
నీవు దేవుని కుమారుడవైతే యిక్కడనుంచి నీకు
నీవే క్రింద పడుము యెందుకంటే నిన్ను కాపా ౧౦
డుటకు తన దూతలకు నిన్ను గురించి ఆజ్ఞాపించున
నిన్ని నీ పాదము యెప్పుడైనా రాతి మీద తగల
కుండా వారు నిన్ను చేతులతో యెత్తుదురనిన్ని ౧౧
వ్రాయబడి యున్నదని ఆయనతో చెప్పెను.
అందుకు యేసు—నీ దేవుడైన ప్రభువును శోధించ ౧౨
వద్దని చెప్పబడియున్నదని దానితో ప్రత్యుత్తర
ము పలికెను. అప్పుడు సైతాను శోధన యావ ౧౩

త్తున్ను చాలించి వొక సమయము మట్టుకు ఆయన
యొద్దనుంచి పోయెను.
౧౪ అప్పుడు యేసు ఆ యాత్మ శక్తివల్ల గలిలైయ
దేశమునకు తిరిగీ వెళ్లెను. ఆయనను గూర్చిన
వదంతి ఆ ప్రదేశమందంతటా బయిలువెళ్లెను.
౧౫ మరిన్ని ఆయన అందరిచేత ఘనము పొంది వారి
సునగోగులలో బోధిస్తూవుండెను.
౧౬ తరువాత ఆయన తాను పెరిగిన నజరేథనే వూ
రికి వచ్చి తన మర్యాద చొప్పున సబ్బాతు దిన
మందు సునగోగులోకి వెళ్లి చదువుటకు నిలిచెను.
౧౭ అప్పుడు యెషయాఅనే ప్రవక్తయొక్క గ్రంథము
ఆయన చేతికి అప్పగించబడెను. ఆయన ఆ
౧౮ గ్రంథము విప్పి చూడగా—ప్రభువుయొక్క ఆత్మ
నా మీద వున్నది అందుచేతను దరిద్రులకు సువా
ర్తను ప్రకటించుటకు ఆయన నన్ను అభిషేకించి
అవిసిన గుండె గల వారిని స్వస్థపరుచుటకున్ను
చెరలోవున్న వారికి విడుదలనున్ను గుడ్డివారికి దృష్టి
నిన్ని ప్రకటించుటకున్ను నలిగేవారిని విడిపించు
టకున్ను ప్రభువుయొక్క హితమైన సంవత్సరము
౧౯ ప్రకటించుటకున్ను నన్ను పంపెనని వ్రాయబడిన
౨౦ చోటు ఆయనకు దొరికెను. అప్పుడు ఆయన
గ్రంథము చుట్టి పరిచారకునికి అప్పగించి కూర్చు
న్న తరువాత సునగోగులోవున్న వారందరి కన్నులు
౨౧ ఆయన మీద వుండెను. మరిన్ని ఆయన—నేడు
మీ వినికిలో యీ లేఖనము నెరవేరి యున్నదని
౨౨ వారితో చెప్ప సాగెను. అప్పుడు అందరున్ను
ఆయనను గూర్చి సాక్ష్యమిస్తూ ఆయన నోట
వచ్చిన దయగల మాటలకు ఆశ్చర్యపడి—ఈయన
౨౩ యోశేఫు కుమారుడుగదా అని అనుకొనిరి. అయితే
ఆయన—మీరు నిజముగా నాతో—ఓ వైద్యుడా
నిన్ను నీవే స్వస్థపరుచుకొమ్మనే సామితె చొప్పున
కపెర్నహూములో యే యే కార్యములు జరిగిన
వని మేము వింటిమో అవి యీ నీ దేశమందున్ను
౨౪ చేయుమందురేమో అని వారితో పలికెను. మ
రిన్ని ఆయన—యే ప్రవక్తయున్ను తన స్వదేశ
మందు హితుడు కాడని నేను నిజమే మీతో
చెప్పుతున్నాను. అయితే నేను నిజముగా మీ
౨౫ తో చెప్పేదేమంటే ఏలీయా దినములలో దేశమం
దంతటా గొప్ప కరవు కలిగేటట్టు మూడు యేండ్ల
ఆరు నెలల మట్టుకు ఆకాశము మూయబడినప్పుడు
ఇశ్రాయేలులో అనేకులైన విధవలు వుండిరి.
౨౬ అయితే ఏలీయా సీదోను సంబంధమైన సరెప్త అనే
వూరిలో వున్న విధవయైన వొక స్త్రీ యొద్దికేగాని వా
రిలో వొకతె యొద్దికైనా పంపబడలేదు. మరిన్ని ౨౭
ప్రవక్తయైన ఏలీషాయొక్క కాలమందు ఇశ్రాయే
లులో అనేక కుష్ఠరోగులు వుండిరి అయినప్పటి
కిన్ని సురియ దేశస్థుడైన నయమాననే అతడే గాని
వారిలో వొకడైనా శుద్ధిపరచబడలేదని చెప్పెను.
సునగోగులో వున్న వారందరున్ను ఆ మాటలు ౨౮
విని రౌద్రముతో నిండుకొని లేచి ఆయనను పట్ట ౨౯
ణములోనుంచి వెళ్లగొట్టి ఆయనను తలకిందుగా
పడద్రోయవలెనని తమ పట్టణము కట్టబడిన కొండ
అంచుమట్టుకు ఆయనను తీసుకొని వెళ్లిరి. అయితే ౩౦
ఆయన వారి మధ్యనుంచి వెళ్లిపోయెను.
అప్పుడు ఆయన గలిలైయలో వున్న కపెర్న ౩౧
హూమనే పట్టణమునకు వచ్చి సబ్బాతు దినము
లలో వారికి బోధిస్తూ వుండెను. అప్పుడు వారు ౩౨
ఆయన బోధకు ఆశ్చర్యపడిరి యెందుకంటే ఆయన
మాట అధికారము కలిగినదై యుండెను. ఆ సున ౩౩
గోగులో అపవిత్రమైన దయ్యముయొక్క ఆత్మగల
మనుష్యుడు వుండెను. అతడు—వద్దు! నజరేయు ౩౪
డవైన యేసూ నీతో మాకేమి మమ్మును నశింపచేయ
వచ్చితివా నీవు యెవడవో యెరుగుదును దేవుని
పరిశుద్ధుడవని కంఠమెత్తి పలికెను. అయితే యేసు ౩౫
దాని గద్దించి—వూరకొని యితనిలోనుంచి బయి
లువెళ్లుమని చెప్పెను. అప్పుడు ఆ దయ్యము
మధ్యను అతని పడద్రోసి అతనికి యే హానియైనా
చేయక అతనిలోనుంచి బయిలు వెళ్లెను. అందుకు ౩౬
అందరున్ను ఆశ్చర్యపడి వొకనితో వొకడు—ఇది
యెటువంటి మాట యేమిటి! యీయన అధికార
ముతోనున్ను బలముతోనున్ను అపవిత్రమైన ఆత్మ
లకు ఆజ్ఞాపించగానే అవి బయిలు వెళ్లి పోతున్న
వని చెప్పుకొనిరి. అప్పుడు ఆయనను గూర్చి ౩౭
వదంతి ఆ ప్రదేశముయొక్క ప్రతి స్థలములోకి
బయిలు వెళ్లెను.
మరిన్ని ఆయన సునగోగులోనుంచి లేచి ౩౮
సీమోను యింటిలోకి వెళ్లెను. అప్పుడు సీమోను
అత్త అధిక జ్వరముతో పండుకొని యుండెను
గనుక ఆమెను గూర్చి ఆయనను వేడుకొనిరి.
ఆయన ఆమె యొద్ద నిలిచి జ్వరమును గద్దించగానే ౩౯
అది ఆమెను విడిచెను వెంటనే ఆమె లేచి వారికి
సేవచేసెను.
మరిన్ని సూర్యుడు అస్తమించేటప్పుడు నానా ౪౦
విధములైన రోగముల చేత బలహీనులైన వారు
యెవరెవరి యొద్ద వుండిరో వారందరున్ను వారిని
ఆయన యొద్దికి తీసుకొని వచ్చిరి. అప్పుడు
ఆయన వారిలో ప్రతివాని మీదనున్ను చేతులు

౪౧ వుంచి వారిని స్వస్థపరిచెను. అంతే కాకుండా
దయ్యములున్ను—నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువై
యున్నావని కేకలు వేసి అనేకులలోనుంచి బైలు
వెళ్లెను. అయితే ఆయన వాటిని గద్దించి పలుక
నివ్వలేదు యెందుకంటే ఆయన క్రీస్తయి యున్నా
డని వాటికి తెలుసును.
౪౨ మరిన్ని వుదయమైన తరువాత ఆయన బయిలు
దేరి అడవి చోటుకు వెళ్లెను. అంతట ప్రజలు
ఆయనను వెతుకుతూ ఆయన యొద్దికి వచ్చి తమ
యొద్దనుంచి వెళ్లకుండా ఆయనను బలవంతము చేసిరి.
౪౩ అందుకు ఆయన—నేను యితర పట్టణములలో
నున్ను దేవుని రాజ్యమును గురించిన సువార్తను
ప్రకటించ వలెను యెందుకంటే దీని కొరకు నేను
౪౪ పంపబడితినని వారితో చెప్పెను. తరువాత ఆ
యన గలిలైయ సునగోగులలో ప్రకటిస్తూ వుండెను.

## ౫ పర్వము.

మరిన్ని జనసమూహము దేవుని వాక్యము విన
వలెనని ఆయనను యిరికిస్తూ వున్నప్పుడు ఆయన
గెన్నేసరెతనే సముద్రముయొద్ద నిలిచి ఆ సముద్ర
౨ ము దగ్గిర వున్న రెండు దోనెలను చూచెను అయితే
జాలరులు వాటిలోనుంచి దిగి తమ వలలు కడుగు
౩ తూ వుండిరి. ఆ దోనెలలో సీమోనుదైన వొక
దోనె యెక్కి దరినుంచి కొంచెము అవతలికి తో
యుమని అతని వేడుకొనెను. అప్పుడు ఆయన
కూచుండి దోనెలోనుంచి వెలపటి జనసమూహ
ములకు బోధించెను.
౪ మరిన్ని ఆయన మాట్లాడుట చాలించిన తరు
వాత—నీవు లోతుకు నడిపించి వేట కొరకు మీ
౫ వలలు వేయండని సీమోనుతో చెప్పెను. అం
దుకు సీమోను—అయ్యా రాత్రియంతా మేము
ప్రయాసపడితిమి అయితే మాకు వొకటైనా దొరక
లేదు అయినప్పటికిన్ని నీ మాట చొప్పున వల వేతు
౬ నని ఆయనతో ప్రత్యుత్తరము చెప్పెను. వారు
౭ ఆలాగు చేసి విస్తారముగా చేపలు పట్టిరి. అందు
వల్ల వారి వల పిగిలి పోతూ వుండెను. అంతట
వారు వేరే దోనెలో వున్న తమ పాలివారు వచ్చి
తమకు సహాయము చేయవలెనని వారికి సంజ్ఞలు
చేసిరి. వారు వచ్చి రెండు దోనెలున్ను మునిగే
౮ లాగున నింపిరి. సీమోను పేతురు దాని చూచి
యేసు మోకాళ్ల యొద్ద పడి—ఓ ప్రభువా నా
యొద్దనుంచి వెళ్లుము యెందుకంటే నేను పాపము
౯ గల మనుష్యుడనై యున్నానని చెప్పెను—యెందు
వల్లనంటే వారు పట్టిన చేపల రాశికి అతడున్ను
అతనితో కూడా వున్న వారందరున్ను ఆశ్చర్య
పడిరి. మరిన్ని సీమోనుతో కూడా పాలివారైన ౧౦
యాకోబున్ను యోహానున్ను అనే జెబెదై కుమా
ళ్లున్ను ఆలాగే వుండిరి. అయితే యేసు—భయ
పడకుము యిప్పటినుంచి నీవు మనుష్యులను పట్టే
వాడవై యుందువని సీమోనుతో చెప్పెను. అం ౧౧
తట వారు దోనెలను దరికి చేర్చినప్పుడు సమస్త
మున్ను విడిచి ఆయనను వెంబడించిరి.
మరిన్ని ఆయన వొక పట్టణములో వున్నప్పుడు ౧౨
యిదుగో కుష్ఠరోగముతో నిండిన వొక మనుష్యుడు
వుండెను. అతడు యేసును చూచి సాగిలపడి—
ఓ ప్రభువా నీకు మనస్సు కలిగితే నన్ను శుద్ధిపరచ
గలవని ఆయనను వేడుకొనెను. అప్పుడు ఆయన ౧౩
చెయ్యి చాపి అతని ముట్టి—నాకు మనస్సు కలదు
నీవు శుద్ధిగా వుండుమని చెప్పగానే కుష్ఠరోగము
అతని విడిచెను. అప్పుడు ఆయన—నీవు యెవని ౧౪
తోనున్ను చెప్పక వెళ్లి నిన్ను నీవే యాజకునికి
చూపించి మోశే వారికి సాక్ష్యము కొరకై విధిం
చిన ప్రకారముగా నీ శుద్ధిని గురించి అర్పణ
చేయుమని ఆజ్ఞాపించెను. అయితే ఆయనను ౧౫
గూర్చి వాక్యము మరీ యెక్కువగా వ్యాపించినం
దున అనేక జనసమూహములు ఆయన మాట విను
టకున్ను ఆయన చేత తమ రోగములనుంచి స్వస్థత
పొందుటకున్ను కూడి వచ్చెను. అంతట ఆయన ౧౬
అరణ్యములోకి వొంటిగా వెళ్లి ప్రార్థిస్తూ వుం
డెను.
మరిన్ని వొక నాడు జరిగినదేమంటే—ఆయన ౧౭
బోధిస్తూ వుండగా గలిలైయ యూదైయ దేశముల
ప్రతి గ్రామమునుంచిన్ని యెరూశలేమునుంచిన్ని
వచ్చిన న్యాయోపదేశకులున్ను ఫరిసైయులున్ను
కూచుండిరి. అప్పుడు ప్రభువుయొక్క శక్తి
వారిని స్వస్థపరచుటకై యుండెను. అప్పుడు ౧౮
యిదుగో పురుషులు పక్షవాయువు గల వొక మను
ష్యుని మంచము మీద మోసుకొంటూ అతని లోప
టికి తెచ్చుటకున్ను ఆయన సముఖమందు వుంచు
టకున్ను ప్రయత్నము చేసిరి. అయితే సమూ ౧౯
హమువల్ల అతని లోపటికి తెచ్చుటకు యే మార్గ
మైనా వారికి దొరకనందున యింటిమీదయెక్కి
పెంకులు విప్పి మంచముతో కూడా యేసు యెదుట
మధ్యను అతని దించిరి. ఆయన వారి విశ్వాసము ౨౦
చూచి—ఓ మనుష్యుడా నీ పాపములు క్షమించ ౨౧
బడినవని ఆయనతో చెప్పెను. అప్పుడు శాస్త్రు
లున్ను ఫరిసైయులున్ను—దూషణమాటలు పలికే

వీడు యెవడు దేవుడు మాత్రమే గాక మరి యెవ
డు పాపములను క్షమించ గలడని ఆలోచించుటకు
౨౨ సాగిరి. అయితే యేసు వారి ఆలోచనలను యె
రిగి—మీరు యెందుకు మీ హృదయములలో ఆ
౨౩ లోచిస్తున్నారు. నీ పాపములు క్షమించబడినవని
చెప్పుట సులభమా లేక నీవు లేచి నడువుమని
౨౪ చెప్పుట సులభమా. అయితే పాపములను క్షమిం
చుటకు భూమియందు మనుష్య కుమారునికి అధి
కారము కలదని మీరు తెలుసుకోన వలెనని వారికి
ప్రత్యుత్తరమిచ్చి—నీవు లేచి నీ మంచము యెత్తు
కొని నీ యింటికి వెళ్లుమని నీతో చెప్పుతున్నా
౨౫ నని పక్షవాయువు గలవానితో పలికెను. వెం
టనే అతడు వారి యెదుట లేచి తాను పండు
కొని యున్న దాని యెత్తుకొని దేవుని మహిమ
౨౬ పరుస్తూ తన యింటికి వెళ్లెను. అప్పుడు అంద
రున్ను మిక్కిలీ ఆశ్చర్యపడి—నేడు గొప్ప విం
తలు చూచితిమని దేవుని మహిమపరుస్తూ భయ
ముతో నింపబడిరి.

౨౭ అవియైన తరువాత ఆయన బయులుదేరి లేవి
అనే పేరు గల వొక సుంకరి మెట్టు యొద్ద కూ
ర్చుండుట చూచి—నన్ను వెంబడించుమని అతని
౨౮ తో చెప్పినప్పుడు అతడు సమస్తమున్ను విడిచి
౨౯ లేచి ఆయనను వెంబడించెను. మరిన్ని లేవీ ఆ
యన కొరకు తన యింటిలో గొప్ప విందు చేయిం
చెను. అప్పుడు వారితో కూడా భోజన పఙ్త్కిలో
కూర్చుండిన సుంకరులున్ను యితరులున్ను చాలా
౩౦ మంది వుండిరి. అయితే వారి శాస్త్రులున్ను ఫరి
సైయులున్ను—మీరు సుంకరులతోనున్ను పాపుల
తోనున్ను యెందుకు అన్నపానములు పుచ్చుకొం
టున్నారని ఆయన శిష్యులకు విరోధముగా సణు
౩౧ గుతూ వుండిరి. అందుకు యేసు—రోగులకే గాని
ఆరోగ్యముగల వారికి వైద్యుడు అక్కరలేదు.
౩౨ మనస్సు తిప్పుకొనుటకు పాపులను పిలువ వచ్చి
తిని గాని నీతిమంతులను కాదని వారితో ప్రత్యు
త్తరము చెప్పెను.

౩౩ మరిన్ని వారు—యోహాను శిష్యులు తరుచుగా
వుపవాసమున్ను ప్రార్థనలున్ను చేస్తూవున్నారు
ఆలాగే ఫరిసైయుల వారున్ను అయితే నీ వారు
అన్నపానములు చేస్తున్నారు దీనికి హేతువు యే
౩౪ మని ఆయనతో పలికిరి. అందుకు ఆయన—పెండ్లి
కుమారుని వారు పెండ్లి కుమారుడు తమతో కూడా
వుండేటప్పుడు వుపవాసము చేసేటట్టు మీరు చేయ
౩౫ గలరా. అయితే పెండ్లి కుమారుడు వారి యొద్ద
నుంచి కొంచుపోబడే దినములు వచ్చును. అప్పు
డు వారు ఆ దినములలో వుపవాసము చేతురని
వారితో చెప్పెను.

మరిన్ని ఆయన వారితో వుపమానముగా చెప్పి ౩౬
నదేమంటే—యెవడున్ను పాత వస్త్రమునకు కొత్త
వస్త్రపు ముక్క మాసిక వేయడు వేసినట్టయితే
కొత్తదాని చింపివేసును. అదిన్నిగాక కొత్తదాని
లోనుంచి తీసినది పాత దానితో బాగా కలియదు.

మరిన్ని యెవడున్ను పాత సిద్దెలలో కొత్త ద్రా ౩౭
క్షారసము పోయడు పోసినట్టయితే కొత్త ద్రాక్షా
రసము సిద్దెలను పిగలగొట్టి కారును అప్పుడు ఆ
సిద్దెలు చెడిపోవును. అయితే కొత్త ద్రాక్షారస ౩౮
ము కొత్త సిద్దెలలో పోయబడ వలసినది అప్పుడు
ఆ రెండున్ను భద్రముగా వుండును. మరిన్ని ౩౯
పాత ద్రాక్షారసము తాగి వెంటనే కొత్త దాని
కోరే వాడెవడున్ను లేడు యెందుకంటే—పాతదే
మంచిదని చెప్పుతున్నాడని పలికెను.

## ౬. పర్వము.

మరిన్ని ద్వితీయా ప్రథమమైన సబ్బాతు దిన ౧
మందు జరిగినదేమంటే ఆయన పంట చేలలోబడి
వెళ్లుతూ వుండగా ఆయన శిష్యులు వెన్నులు
తుంచి చేతులతో నలుపుకొని తింటూ వుండిరి.
అప్పుడు ఫరిసైయులలో కొందరు—సబ్బాతు దిన ౨
ములయందు చేయకూడని దాని మీరు యెందుకు
చేస్తున్నారని వారితో పలికిరి. అందుకు యేసు— ౩
దావీదు తనకున్ను తనతో కూడా వుండిన వారి
కిన్ని ఆకలి పుట్టినప్పుడు యేమి చేసెనో దాని
గురించి మీరు చదువలేదా యేలాగంటే ఆయన ౪
దేవుని యింటిలోకి వెళ్లి యాజకులు మాత్రమే
గాని మరి యెవరున్ను తిన కూడని సముఖపు
రొట్టెలు పుచ్చుకొని తిని తనతో కూడా వున్న
వారికిన్ని యిచ్చెనని వారితో ప్రత్యుత్తరము పలి
కెను. మరిన్ని మనుష్యకుమారుడు సబ్బాతు ౫
పైనిన్ని ప్రభువై యున్నాడని ఆయన వారితో
చెప్పెను.

మరియొక సబ్బాతు దినమందు జరిగినదేమంటే ౬
ఆయన సునగోగులోకి వెళ్లి బోధిస్తూ వున్నప్పుడు
అక్కడ యుండిన కుడి చెయ్యిగల వొక మను
ష్యుడు వుండెను. అప్పుడు శాస్త్రులున్ను ఫరి ౭
సైయులున్ను ఆయన మీద నేరము మోపే నిమి
త్తము—సబ్బాతు దినమందు స్వస్థపరుచునేమో
అని కనిపెట్టుతూ వుండిరి. అయితే ఆయన వారి ౮

ఆలోచనలను యెరిగి—నీవు లేచి మధ్యను నిలువు
మని యెండిన చెయ్యి గల మనుష్యునితో చెప్పె
౯ ను. అతడు లేచి నిలిచెను. అప్పుడు యేసు—
నేను మిమ్మును వొక సంగతి అడుగుదును సబ్బాతు
దినముల యందు యేది న్యాయము—మేలు చేయ
డమా లేక కీడు చేయడమా ప్రాణము రక్షించ
౧౦ డమా లేక చంపడమా అని వారితో పలికి వారం
దరి తట్టు తిరిగి చూచి—నీ చెయ్యి చాపుమని
ఆ మనుష్యునితో చెప్పెను. అతడు ఆలాగు
చేయగానే రెండో దానివలె ఆ చెయ్యి కుదిరెను.
౧౧ అప్పుడు వారు వెర్రి కోపముతో నిండుకొని
యేసును యేమి చేయుదమని వొకనితో వొకడు
మాట్లాడుకొనిరి.
౧౨ ఆ దినముల యందు జరిగినదేమంటే ఆయన
ప్రార్థన చేయుటకు వొక కొండకు బయిలుదేరి
దేవుని గూర్చిన ప్రార్థన యందు ఆ రాత్రి
౧౩ వెళ్లబుచ్చెను. ప్రొద్దెక్కినప్పుడు ఆయన తన
శిష్యులను తన యొద్దకి పిలిచి వారిలో పన్నెండు
మందిని యేర్పరిచి వారికి అపొస్తలులనే పేరు
౧౪ పెట్టెను. వీరు యెవరంటే ఆయన యెవనికి పేతు
రనే పేరు కూడా పెట్టెనో ఆ సీమోనున్న అతని
సహోదరుడైన అంద్రెయయున్న యాకోబున్న
౧౫ యోహానున్న ఫిలిప్పున్న బర్థొలొమైయున్న
మత్థయియున్న థోమాయున్న అల్ఫై కుమారుడైన
యాకోబున్న జెలోతే అనబడిన సీమోనున్న యా
౧౬ కోబు సహోదరుడైన యూదాయున్న ఆయ
నను పట్టి అప్పగించిన ఇస్కరియోతనే యూదా
౧౭ యున్ననే వారు. ఆయన వారితో కూడా దిగి
వచ్చి మైదానములో నిలిచినప్పుడు ఆయన శిష్యుల
సమూహమున్న ఆయన మాట వినుటకున్న తమ
రోగములనుంచి స్వస్థపరచబడుటకున్న యూ
దైయ దేశమంతటినుంచిన్ని యెరూశలేమునుంచిన్ని
తురు సీదోననే పట్టణముల సముద్ర ప్రాంతముల
నుంచిన్ని వచ్చిన బహు జన సమూహమున్న అప
౧౮ విత్రమైన ఆత్మలవల్ల బాధపడిన వారున్న వచ్చి
౧౯ ఆరోగ్యము పొందిరి. మరిన్ని ఆ సమూహమంతా
ఆయనను ముట్టుకొనవలెనని యత్నము చేసెను
యెందుకంటే ప్రభావము ఆయన యొద్దనుంచి బైలు
వెళ్లి అందరినిన్ని స్వస్థపరిచెను.
౨౦ అప్పుడు ఆయన తన శిష్యుల తట్టు కన్నులెత్తి
చూచి మాట్లాడినదేమంటే—బీదలైన మీరు భాగ్య
వంతులు యెందుకంటే దేవుని రాజ్యము మీదై
౨౧ యున్నది. ఇప్పుడు ఆకలిగొని యున్న మీరు
భాగ్యవంతులు యెందుకంటే మీరు తృప్తిపరచ
బడుదురు. ఇప్పుడు యేడుస్తూ వున్న మీరు
భాగ్యవంతులు యెందుకంటే మీరు నవ్వుదురు.
మనుష్య కుమారుని నిమిత్తము మనుష్యులు మీ ౨౨
యందు పగపట్టి మిమ్మును వెలివేసి నిందించి మీ
పేరు చెడ్డదని కొట్టివేసేటప్పుడు మీరు భాగ్యవం
తులు. ఆ దినమందు మీరు సంతోషించి గం ౨౩
తులు వేయండి యెందుకంటే యిదుగో మీ ఫల
ము ఆకాశమందు గొప్పది యెందుకంటే వారి
పితృలు ప్రవక్తలను ఆ ప్రకారమే చేసిరి.
అయితే ధనవంతులైన మీకు శ్రమ! యెందు ౨౪
కంటే మీరు మీ ఆదరణ పొందియున్నారు.
సంపూర్ణులైనవారలారా మీకు శ్రమ! యెందుకంటే ౨౫
మీరు ఆకలిగొని యుందురు. ఇప్పుడు నవ్వుతూ
వున్న వారలారా మీకు శ్రమ! యెందుకంటే
మీరు విచారపడి యేడ్తురు.- మనుష్యులందరున్న ౨౬
మిమ్మును కొనియాడేటప్పుడు మీకు శ్రమ! యెం
దుకంటే వారి పితృలు అబద్ధ ప్రవక్తలను ఆప్రకా
రమే చేసేవారు.
అయితే వింటున్న మీతో నేను చెప్పేది యే ౨౭
మంటే—మీ శత్రువులను ప్రేమించండి మిమ్మును
ద్వేషించే వారికి మేలుచేయండి మిమ్మును తిట్టే
వారిని దీవించండి మిమ్మును అవమాన పరిచే వారి ౨౮
కొరకు ప్రార్థన చేయండి. నిన్ను యీ చెంప ౨౯
మీద కొట్టే వారి తట్టు ఆ చెంప కూడా తిప్పు
ము. నీ పైబట్ట యెత్తుకొని పోయే వాడు నీ అం
గీనిన్ని యెత్తుకొని పోకుండా ఆతంక పరచకుము.
నిన్ను అడిగే ప్రతివానికిన్ని యిమ్ము నీ సొమ్ము ౩౦
యెత్తుకొనిపోయే వాని తిరిగీ దాని అడగ వద్దు
మనుష్యులు మీకు యేలాగు చేయ వలెనని మీరు ౩౧
కోరుదురో ఆలాగు మీరున్న వారికి చేయండి.
మిమ్మును ప్రేమించే వారిని మీరు ప్రేమించి నట్ట ౩౨
యితే మీకు యేపాటి కృప కలదు యెందుకంటే
పాపులు కూడా తమ్మును ప్రేమించే వారిని ప్రే
మింతురు మీకు మేలుచేసే వారికే మేలు చేసినట్ట
యితే మీకు యేపాటి కృప కలదు యెందుకంటే ౩౩
పాపులున్న ఆలాగే చేతురు. మీరు యెవరి ౩౪
యొద్ద తిరిగీ పుచ్చుకొన వలెనని నిరీక్షింతురో వా
రికే అప్పు యిచ్చినట్టయితే మీకు యేపాటి కృప
కలదు యెందుకంటే పాపులున్న యిచ్చినంత
మట్టుకు తిరిగీ పుచ్చుకొన వలెనని పాపులకు అప్పు
యిత్తురు అయితే మీరు మీ శత్రువులను ప్రే ౩౫
మించి మేలు చేసి యేమిన్ని తిరిగీ ఆశించక అప్పు
యివ్వండి అప్పుడు మీ ఫలము గొప్పదై యుం
డును మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు

యెందుకంటే ఆయన కృతజ్ఞత లేనివారి యెడల
నున్ను దుష్టుల యెడలనున్ను వుపకారియై యు
౩౬ న్నాడు. కాబట్టి మీ తండ్రి కనికరము గలవా
డై యున్నలాగున మీరున్ను కనికరము గలవారై
యుండండి.
౩౭ మరిన్ని మీరు తీర్పు చేయకండి అప్పుడు మి
మ్మును గూర్చి తీర్పు చేయబడదు శిక్ష విధించకండి
౩౮ అప్పుడు మీకు శిక్ష విధించబడదు. క్షమించండి
అప్పుడు మీరు క్షమించబడుదురు. ఇవ్వండి అ
ప్పుడు మీకు యివ్వబడును అణిచి కుదిలించబడి
దిగజారే మంచి కొలతను మనుష్యులు మీ వొడిలో
పోయుదురు యెందుకంటే మీరు యే కొలతతో
కొలుతురో ఆ కొలతతోనే మీకు తిరిగి కొలువ
బడునని పలికెను.
౩౯ మరిన్ని ఆయన వారితో వుపమానముగా చెప్పిన
దేమంటే—గుడ్డివాడు గుడ్డివానికి దారిచూపగలడా.
౪౦ వారిద్దరు గుంటలో పడుదురు గదా. శిష్యుడు
తన గురువుకంటే అధికుడుకాడు అయితే* సిద్ధ
పరచబడిన ప్రతివాడున్ను తన గురువువలె యుం
డును.
౪౧ మరిన్ని నీవు నీ కంటిలో వున్న దూలము యెం
చక నీ సహోదరుని కంటిలో వున్న నలుసును
౪౨ చూచుట యెందుకు లేక నీ కంటిలో వున్న దూ
లము చూడక నీ సహోదరునితో—ఓ సహోద
రుడా నీ కంటిలో వున్న నలుసు తీయనిమ్మని నీవు
యేలాగు చెప్పగలవు. ఓ వేషధారీ మొదట నీ
కంటిలో వున్న దూలము తీసివేయుము అప్పుడు
నీ సహోదరుని కంటిలో వున్న నలుసు తీసివే
౪౩ యుటకు బాగా చూతువు యెందుకంటే మంచి
చెట్టున చెడ్డపండ్లు పండవు చెడ్డచెట్టున మంచి
౪౪ పండ్లు పండవు యెందుకంటే ప్రతి చెట్టున్ను తన
స్వకీయమైన పండ్లవల్ల తెలియబడును యేలాగంటే
ముండ్ల పొదలో అంజూరపు పండ్లు యేరరు కో
౪౫ రింద పొదలో ద్రాక్షపండ్లు కోయరు. మంచి
మనుష్యుడు తన హృదయముయొక్క మంచి పదా
ర్థములో నుంచి మంచి దాని బయిట పెట్టును.
చెడ్డ మనుష్యుడు తన హృదయముయొక్క చెడ్డ
పదార్థములోనుంచి చెడ్డదాని బయిట పెట్టును
యెందుకంటే హృదయముయొక్క సంపూర్ణత
వల్ల అతని నోరు మాట్లాడును.
౪౬ మరిన్ని నేను చెప్పేవాటిని మీరు చేయక—
ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచుట యెం
దుకు. నా యొద్దికివచ్చి నా మాటలను విని వాటి ౪౭
చొప్పున జరిగించే ప్రతివాడున్ను యెవని పోలి
యున్నాడో మీకు తెలియచేతును. అతడు యిల్లు ౪౮
కట్టవలెనని లోతుగా తవ్వి బండ మీద పునాది
వేసిన మనుష్యుని పోలి యున్నాడు వరద వచ్చి
నప్పుడు ప్రవాహము ఆ యింటిని వడిగా కొట్టి
నప్పటికిన్ని దాని కదిలించలేక పోయెను యెందు
కంటే దాని పునాది బండమీద వేయబడెను.
అయితే యీలాగు వినిన్ని చేయని వాడు పునాది ౪౯
వేయక నేలమీద యిల్లు కట్టిన వానితో సమానుడై
యున్నాడు. ప్రవాహము దాని వడిగా కొట్ట
గానే అది కూలిపోయెను. ఆ యింటి పాటు
గొప్పదని పలికెను.

## ౭ పర్వము.

మరిన్ని ఆయన ప్రజలకు వినిపించిన తన మా ౧
టలన్నిన్ని చాలించిన తరువాత కపెర్నహూము
లోకి వచ్చెను. అప్పుడు వొక శతాధిపతికి ప్రి ౨
యుడైయున్న దాసుడు సంకటపడి చావబోతూ
వుండెను. అతడు యేసును గురించి విని ఆయన ౩
వచ్చి తన దాసుని స్వస్థపరచ వలెనని ఆయనను
వేడుకొనుటకు ఆయనయొద్దికి యూదుల పెద్దలను
పంపెను. వారు యేసు యొద్దికి వచ్చి—నీ వల్ల ౪
యీ మేలు పొందుటకు అతడు యోగ్యుడైయు
న్నాడు యెందుకంటే అతడు మన ప్రజలను ౫
ప్రేమించి మాకొరకు సునగోగును కట్టించెనని ఆయ
నతో చెప్పి మిక్కిలీ బతిమాలుకొనిరి. అప్పుడు ౬
యేసు వారితోకూడా వెళ్లెను. అయితే ఆయన
ఆ యింటికి కొద్ది దూరముగా వున్నప్పుడు ఆ
శతాధిపతి—ఓ ప్రభువా ప్రయాసపడకుము యెం
దుకంటే నీవు నా యింటిలోకి వచ్చుటకు నేను
యోగ్యుడను కాను అందుచేతను నీ యొద్దికి వచ్చు ౭
టకు నేను యోగ్యుడనని యెంచుకొనలేదు అయితే
నీ నోటి మాట రానిమ్ము అప్పుడు నా నౌకరు
స్వస్థపరచబడును యెందుకంటే నేను కూడా అధి ౮
కారమునకు లోబడిన మనుష్యుడనైయున్నాను
అయితేనేమి నా చేతి కింద రాణువవారు వున్నా
రు నేను యితని పొమ్మంటే పోవును మరి యొకని
రమ్మంటే వచ్చును నా దాసుని యిది చేయుమంటే
చేసును అని ఆయనతో చెప్పుటకు ఆయనయొద్దికి
స్నేహితులను పంపెను. యేసు వీటిని విని అతని ౯
గురించి ఆశ్చర్యపడి తన్ను వెంబడించే జన
సమూహము తట్టు తిరిగి—నేను ఇశ్రాయేలులో

* లేక, ప్రతివాడున్ను తన గురువు వలె సిద్ధము చేయబడును.

నైనా యింత విశ్వాసము కనుగొన లేదని మీతో
౧౦ చెప్పుతున్నానని పలికెను. అప్పుడు పంపబడిన
వారు యింటికి తిరిగి వెళ్లి సంకటపడిన దాసుని
స్వస్థపరచబడిన వానిగా చూచిరి.
౧౧ మరునాడు జరిగినదేమంటే ఆయన నాయీననే
పేరుగల వొక వూరికి వెళ్లుతూ వున్నప్పుడు ఆయన
శిష్యులలో అనేకులున్ను బహు జనసమూహము
౧౨ న్ను ఆయనతోకూడా వెళ్లిరి. ఆయన ఆ వూరి
గవిని యొద్దికి వచ్చినప్పుడు యిదుగో చచ్చిన
వొకడు వెలపటికి మోయబడుతూ వుండెను.
అతని తల్లికి అతడు వొక్కడే కుమారుడు మరిన్ని
ఆమె విధవరాలైయుండెను. ఆ వూరి జనసమూ
హములో అనేకులు ఆమెతోకూడా వుండిరి.
౧౩ ప్రభువు ఆమెనుచూచి ఆమెయందు కనికరించి
యేడువవద్దని ఆమెతోచెప్పి దగ్గిరికి వచ్చి ఆ శవవా
హనము ముట్టెను అప్పుడు మోసేవారు నిలిచిరి.
౧౪ మరిన్ని ఆయన—పడుచువాడా లెమ్మని నీతో
౧౫ చెప్పుతున్నానని పలికినప్పుడు ఆ చచ్చినవాడు
లేచి కూర్చుండి మాట్లాడ సాగెను. అప్పుడు
౧౬ అతని తల్లికి అతని అప్పగించెను. మరిన్ని అంద
రున్ను భయాక్రాంతులైరి. అప్పుడు వారు మన
లో గొప్ప ప్రవక్త పుట్టి యున్నాడనిన్ని దేవుడు
తన ప్రజలను చూడ వచ్చియున్నాడనిన్ని దేవుని
౧౭ మహిమపరిచిరి. అప్పుడు ఆయననుగురించి యీ
సమాచారము యూదైయ యందంతటానున్ను ఆ
ప్రదేశమందంతటానున్ను బయిలువెళ్లెను.
౧౮ అప్పుడు యోహాను శిష్యులు యీ సంగతులన్నీ
౧౯ అతనికి తెలియచేసిరి. అంతట యోహాను తన
శిష్యులలో యిద్దరిని పిలిచి—రాబోయేవాడవు నీవే
నా లేక మేము మరియొకనికొరకు కనిపెట్టవలెనా
అని అడుగుటకు యేసుయొద్దికి వారిని పంపెను.
౨౦ ఆ మనుష్యులు ఆయనయొద్దికివచ్చి—రాబోయేవా
డవు నీవేనా లేక మరియొకనికొరకు కనిపెట్టవలె
నా అని అడుగుటకు స్నానికుడైన యోహాను
౨౧ మమ్మును నీ యొద్దికి పంపెనని పలికిరి. ఆ గడి
యలోనే ఆయన అనేకులను రోగములనుంచిన్ని
సంకటములనుంచిన్ని అపవిత్రమైన ఆత్మల బాధల
నుంచిన్ని స్వస్థపరిచి అనేకులైన గుడ్డివారికి దృష్టి
౨౨ దయచేసెను. అప్పుడు యేసు—మీరు వెళ్లి మీరు
చూచినవాటినిన్ని వినినవాటినిన్ని యోహానుకు తెలి
యచెప్పండి యేమంటే గుడ్డివారు చూస్తున్నారు
కుంటివారు నడుస్తున్నారు కుష్ఠరోగులు శుద్ధిపొందు
తున్నారు చెవిటివారు వింటున్నారు చచ్చినవారు
లేస్తున్నారు బీదలకు సువార్త ప్రకటించబడుతు
న్నది. మరిన్ని నా విషయమై ఆతంకపడని వా ౨౩
డెవడో వాడు భాగ్యవంతుడని వారితో ప్రత్యు
త్తరము చెప్పెను.
యోహానుయొక్క దూతలు వెళ్లిన తరువాత ౨౪
ఆయన యోహానునుగురించి జనసమూహములతో
చెప్ప సాగినదేమంటే—మీరు అరణ్యములోకి యే
మి చూచుటకు బయిలువెళ్లితిరి—గాలిచేత కదులు
తున్న రెల్లునా. లేక మీరు యేమి చూచుటకు ౨౫
బయిలువెళ్లితిరి—సన్నపు బట్టలు వేసుకొనిన మను
ష్యునా యిదుగో ప్రశస్త వస్త్రములు ధరించుకొని
సుఖముగా జీవించేవారు రాజగృహములలో వుం
దురు. అయితే మీరు యేమి చూచుటకు బయిలు ౨౬
వెళ్లితిరి—వొక ప్రవక్తనా అవును గాని యీయన
ప్రవక్తకంటే గొప్పవాడని మీతో చెప్పుతున్నా
ను.—ఇదుగో నేను నా దూతను నీకంటే ముందట ౨౭
పంపుదును ఆయన నీ యెదుట నీ త్రోవ సిద్ధపరు
చునని యెవని గురించి వ్రాయబడి యున్నదో
ఆయనే యీయన. నేను మీతో చెప్పుతున్న ౨౮
దేమంటే స్త్రీలు కన్నవారిలో స్నానికుడైన యో
హానుకంటే గొప్ప ప్రవక్త వొకడున్ను లేడు అయి
నప్పటికిన్ని దేవుని రాజ్యములో అత్యల్పుడు అతని
కంటే గొప్పవాడు. అప్పుడు యోహానుచేత ౨౯
స్నానముపొందిన ప్రజలందరున్ను సుంకరులున్ను
ఆయన మాట విని దేవుడు న్యాయవంతుడని యెం
చిరి. అయితే అతనివల్ల స్నానము పొందకవున్న ౩౦
పరిసైయులున్ను శాస్త్రులున్ను తమ యెడల దేవుని
ఆలోచన కొట్టివేసిరి. కాబట్టి ప్రభువు పలికిన ౩౧
దేమంటే యీ తరపు* మనుష్యులను నేను దేని
తో పోల్తును వారు దేని పోలియున్నారు. సం ౩౨
తలో కూర్చుండి యొకని యొకడు పిలుచుకొని—
మీ కొరకు వూదితిమి అయితే మీరు ఆడలేదు
మీ కొరకు మూలిగితిమి అయితే మీరు యేడవ
లేదని పలికే పిల్లలను పోలియున్నారు యెందుకం ౩౩
టే స్నానికుడైన యోహాను రొట్టె తినక ద్రాక్షా
రసము తాగక వచ్చెను గనుక ఆయన దయ్యము
పట్టినవాడని మీరు చెప్పుతున్నారు. మనుష్యకు ౩౪
మారుడు తింటున్ను తాగుతున్ను వచ్చియున్నాడు
గనుక—ఇదుగో తిండిపోతున్ను మద్యపానిన్ని
సుంకరులకున్ను పాపులకున్ను స్నేహితుడునైన

* లేక, వంశపు.

౩౫ మనుష్యుడని పలుకుతున్నారు. అయితే జ్ఞానము
నీతి గలదని తన పిల్లలందరిచేత తీర్పు పొందెనని
చెప్పెను.
౩౬ మరిన్ని ఫరిసైయులలో వొకడు తనతో కూ
డా భోజనము చేయుటకు ఆయనను వేడుకొనెను
గనుక ఆ ఫరిసైయుని యింటిలోకి వెళ్లి భోజన
౩౭ పజ్తిలో కూచుండెను. అప్పుడు యిదుగో ఆ
వూరిలో వున్న పాపాత్మురాలైన వొక స్త్రీ యేసు
ఫరిసైయుని యింటిలో భోజనమునకు కూచుండ
డెనని తెలుసుకొని శిలామయమైన అత్తరు బుడ్డి
౩౮ తీసుకొని వచ్చి ఆయన పాదముల యొద్ద వెనుక
తట్టు నిలిచి యేడుస్తూ కన్నీళ్లతో ఆయన పాద
ములను తడుపుటకు ఆరంభించెను అప్పుడు ఆమె
తన తల వెంట్రుకలతో వాటిని తుడిచి ఆయన
పాదములను ముద్దుబెట్టుకొని ఆ యత్తరు వాటికి
౩౯ పూసెను. అయితే ఆయనను పిలిచిన ఫరిసైయు
డు దీని చూచి—ఈయన ప్రవక్తయైతే తన్ను ము
ట్టిన యీ స్త్రీ యెవతో యెటువంటిదో యెరుగు
ను యెందుకంటే యిది పాపాత్మురాలని తనలో
౪౦ తాను అనుకొనెను. అప్పుడు యేసు—సీమోనా
నీతో వొక మాట చెప్పవలెనై యున్నానని అతనితో
౪౧ ప్రత్యుత్తరము పలికెను. అందుకు అతడు—బో
ధకుడా చెప్పుమనెను. అప్పుయిచ్చే వొకనికి యి
ద్దరు ఋణస్థులు వుండిరి. వారిలో వొకడు యేనూ
రు దీనారములున్ను* మరి యొకడు యాభై దీనా
౪౨ రములున్ను అచ్చి యుండిరి. ఆ యప్పు తీర్చు
టకు వారికి యేమిన్ని లేకపోయెను గనుక అతడు
వారిద్దరినిన్ని దయగా క్షమించెను. కాబట్టి వీరి
లో యెవడు అతని మిక్కిలీ ప్రేమించునో అది
౪౩ చెప్పుమని పలికెను. అందుకు సీమోను—అతడు
యెవనికి యెక్కువ క్షమించెనో వాడే అని నాకు
తోస్తున్నదని ప్రత్యుత్తరము చెప్పినప్పుడు ఆయన-
నీవు యుక్తముగా యెంచితివని అతనితో చెప్పి
౪౪ ఆ స్త్రీ తట్టు తిరిగి సీమోనుతో—ఈ స్త్రీని చూస్తు
న్నావు గదా నీ యింటిలోకి వచ్చితిని నా పాద
ములకు నీవు నీళ్లు యివ్వలేదు అయితే యీమె
తన కన్నీళ్లతో నా పాదములను తడిపి తన తల
౪౫ వెంట్రుకలతో తుడిచెను. నీవు నన్ను ముద్దుబె
ట్టుకొనలేదు. అయితే నేను లోపటికి వచ్చినప్ప
టినుంచి యీమె నా పాదములు ముద్దు బెట్టుకో
౪౬ నుట మానలేదు. నీవు నూనెతో నా తల అంట
లేదు అయితే యీమె నా పాదములకు అత్తరు
పూసెను. కాబట్టి ఆమెయొక్క విస్తార పాప ౪౭
ములు క్షమించబడినవని నీతో చెప్పుతున్నాను
యెందుకంటే ఆమె విస్తారముగా ప్రేమించెను.
అయితే యెవనికి కొంచెము క్షమించబడునో
వాడు కొంచెముగా ప్రేమించునని పలికి—నీ ౪౮
పాపములు క్షమించబడెనని ఆమెతో చెప్పెను.
అప్పుడు ఆయనతో కూడా భోజనపజ్తిలో వున్న ౪౯
వారు—పాపములను క్షమిస్తూ వున్న యితడు యెవ
డని తమలో తాము అనుకొనసాగిరి. అయితే ౫౦
ఆయన—నీ విశ్వాసము నిన్ను రక్షించెను సమాధా
నముతో వెళ్లుమని ఆ స్త్రీతో చెప్పెను.

## ౮ పర్వము.

అటుతరువాత జరిగినదేమంటే ఆయన దేవుని ౧
రాజ్యమును గూర్చిన సువార్తను తెలుపుతున్న
ప్రకటిస్తున్న ప్రతి పట్టణములోనున్ను ప్రతి గ్రా
మములోనున్ను తిరుగుతూ వున్నప్పుడు పన్నెండు
మందిన్ని చెడ్డ ఆత్మలనుంచిన్ని సంకటములనుంచిన్ని ౨
స్వస్థపరచబడిన కొందరు స్త్రీలున్ను ఆయనతో
కూడా వుండిరి. వీరు యెవరంటే—యేడు దయ్య
ములు వదిలిపోయిన మగ్దలేవనే పేరుగల మరియ
యున్ను హేరోదుయొక్క వుగ్రాణపువాడయిన
ఖూజా భార్యయైన యోహన్నయున్ను సూసన్న
యున్ను యీ మొదలైన అనేకులు తమకు కలిగిన ౩
ఆస్తివల్ల ఆయనకు పరిచర్యచేస్తూ వుండిరి.
మరిన్ని బహు జనసమూహము కూడి ప్రతి పట్ట ౪
ణమునుంచిన్ని ఆయన యొద్దికి యింకా వస్తూవున్న
ప్పుడు ఆయన వుపమానముగా చెప్పినదేమంటే—
విత్తేవాడు తన విత్తనములు విత్తుటకు బయిలువెళ్లెను. ౫
అతడు విత్తుతూ వుండగా కొన్ని తోవ పక్కను
పడి త్రొక్కబడెను అప్పుడు ఆకాశ పక్షులు
వాటిని తినివేసెను. మరి కొన్ని రాతి మీదపడి ౬
మొలిచి చెమ్మ లేనందున యెండిపోయెను. మరి ౭
కొన్ని ముండ్ల తుప్పల నడుమ పడెను ఆ ముండ్ల
తుప్పలు వాటితో మొలిచి వాటిని అణిచివేసెను.
అయితే కొన్ని మంచి భూమియందు పడి మొలిచి ౮
నూరంతలుగా ఫలించెనని చెప్పిన తరువాత విను
టకు చెవులు గలవాడు వినవలెనని ఆయన కంఠ
మెత్తి పలికెను.
మరిన్ని ఆయన శిష్యులు—ఈ యుపమానము ౯
యేమిటి అని ఆయనను అడిగిరి. అందుకు ౧౦

* దీనారమనగా—కొంచెము యెక్కువ తక్కువ ఆయిదణాలు.

ఆయన—దేవుని రాజ్యముయొక్క మర్మములను యెరి
గేటట్టు మీకు యివ్వబడెను యితరులకైతే చూచి
చూడకనున్ను విని గ్రహించకనున్ను వుండేకొరకు
౧౧ వుపమానములచేత చెప్పబడును. ఈ యుపమాన
ము యేమిటంటే విత్తనము దేవుని వాక్యము.
౧౨ తోవ పక్కను వుండేవారు వినేవారు అయితే
నేమి వారు నమ్మి రక్షణ పొందక వుండేకొరకు
సైతాను వచ్చి వారి హృదయములోనుంచి ఆ
౧౩ వాక్యము యెత్తుకొని పోవును. రాతి మీద వుం
డేవారైతే వినేటప్పుడు వాక్యము సంతోషముగా
గైకొంటున్నారు గాని వీరికి వేరు లేదు గనుక
కొంత కాలము నమ్మి శోధన కాలమందు తొలిగి
౧౪ పోదురు. ముండ్ల తుప్పలలో పడినది యేదంటే
వీరు విని వెళ్లి యీ జీవ విచారములు చేతనున్ను
ధనముచేతనున్ను భోగములచేతనున్ను అణిచివేయ
౧౫ బడి యేమిన్ని కొనసాగించని వారు. అయితే
మంచి భూమియందు వుండేది యేదంటే యోగ్య
మైన మంచి హృదయములో ఆ వాక్యమును విని
వుంచుకొని యెడతెగక ఫలమిచ్చేవారు.
౧౬ ఎవడున్ను దీపము వెలిగించి ముంతతో కప్పి
వేయడు మంచముకింద పెట్టడుగాని లోపటికివచ్చే
వారికి వెలుగు అగుపడే కొరకు దీపస్తంభము మీద
౧౭ దాని పెట్టును యెందుకంటే తేటపడని రహస్య
మేదిన్ని లేదు తెలియచేయబడకనున్ను బయటప
౧౮ డకనున్ను వుండే మరుగైనది యేదిన్నిలేదు. కా
బట్టి మీరు యేలాగు వింటున్నారో చూచుకొనండి
యెందుకంటే కలిగినవాడు యెవడో వానికి యి
వ్వబడును లేనివాడు యెవడో అతనియొద్దనుంచి
అతనికి కలదని తోచినదిన్ని తీసుకొని పోబడు
నని చెప్పెను.
౧౯ మరిన్ని ఆయన తల్లిన్ని సహోదరులున్ను
ఆయనయొద్దికి వచ్చి సమూహమువల్ల ఆయనకు
౨౦ సమీపించలేక పోయిరి. అప్పుడు—నీ తల్లిన్ని నీ
సహోదరులున్ను నిన్ను చూడవలెనని కోరి వెల
పట నిలిచియున్నారని యెవరో ఆయనకు తెలియ
౨౧ చేసిరి. అందుకు ఆయన దేవుని వాక్యము విని
ఆ చొప్పున జరిగించే వీరు నా తల్లిన్ని నా సహో
దరులున్నై యున్నారని వారితో ప్రత్యుత్తరము
చెప్పెను.
౨౨ మరియొక దినమున జరిగినదేమంటే ఆయన తన
శిష్యులతోకూడా వొక దోనెయెక్కి—ఈ సము
ద్రము అవలి యొడ్డుకు వెళ్లుదామని వారితో చెప్పి
నప్పుడు వారు దాని తోసి బయిలుదేరిరి. అయితే ౨౩
వారు నడుస్తూవుండగా ఆయన నిద్రించెను.
అప్పుడు గాలివాన సముద్రముమీదికి వచ్చి (ఆ
దోనె) నీళ్లతో నిండియున్నందున వారు వుపద్ర
వము పొందిరి. అయితే వారు ఆయనయొద్దికి ౨౪
వచ్చి—అయ్యా! అయ్యా! నశించి పోతున్నామని
ఆయనను లేపిరి. అప్పుడు ఆయన లేచి గాలినిన్ని
నీటి పొంగునున్ను గద్దించగానే అవి అణిగి నిమ్మ
ళించెను. అప్పుడు ఆయన—మీ విశ్వాసము ౨౫
యెక్కడవున్నదని వారితో పలికెను. అయితే
వారు జడిసి—ఈయన యెటువంటివాడు యెందు
కంటే యీయన గాలికిన్ని నీళ్లకున్ను ఆజ్ఞాపించే
టప్పుడు అవిన్ని ఆయనకు లోబడియున్నవని వొ
కనితో వొకడు అనుకొని ఆశ్చర్యపడిరి.
వారు గలిలైయకు యెదురుగావుండే గదరేనీ ౨౬
యుల దేశమునకుచేరిన తరువాత ఆయన ఆ దరిని
దిగినప్పుడు ఆ వూరివాడైన వొక మనుష్యుడు ౨౭
ఆయనకు యెదురుగావచ్చెను అతడు బహు కాల
మునుంచి దయ్యములు పట్టినవాడై బట్టకట్టక
సమాధులలోనే గాని యింటిలో నివసించలేదు.
అయితే అతడు యేసును చూచి కేకలువేసి ఆయన ౨౮
యెదుట సాగిలపడి—సర్వోన్నతుడైన దేవుని కుమా
రుడవైన యేసూ నీతో నాకేమి నన్ను బాధపెట్ట
వద్దని నిన్ను వేడుకొంటున్నానని కంఠమెత్తి పలి
కెను యెందుకంటే ఆయన ఆ మనుష్యునిలోనుంచి ౨౯
వెలపటికి రమ్మని అపవిత్రమైన ఆ యాత్మకు ఆజ్ఞా
పిస్తూవుండెను యెందుకంటే అది అనేక పర్యా
యములు* అతని పట్టేది గనుక అతడు గొలుసుల
చేతనున్ను సంకెళ్లచేతనున్ను కావలియందు కట్ట
బడి ఆ బంధకములను తెంపి ఆ దయ్యమువల్ల
అడవిలోకి తోలబడెను. అప్పుడు యేసు నీ ౩౦
పేరు యేమి అని అతని అడిగినందుకు అతడు
సేన† అని చెప్పెను యెందుకంటే చాలా దయ్య
ములు అతనిలో చొచ్చియుండెను. అప్పుడు ౩౧
అవి అగాధ స్థానములోకి పోవుటకు మాకు ఆజ్ఞా
పించవద్దని ఆయనను వేడుకొనెను. అయితే ౩౨
అక్కడ కొండమీద మేస్తూవున్న అనేకమైన పం
దుల మంద వుండెను గనుక వాటిలో చొచ్చుటకు
మాకు సెలవిమ్మని ఆయనను వేడుకొనినప్పుడు
ఆయన వాటికి సెలవిచ్చెను. అప్పుడు ఆ దయ్య ౩౩
ములు ఆ మనుష్యునిలోనుంచి వెలపటికి వచ్చి ఆ
పందులను పట్టెను గనుక ఆ మంద ప్రపాతము

* లేక, బహుకాలమునుంచి. † గ్రేకులో, లెగెయోను.

నుంచి సముద్రములోకి వడిగా పరుగెత్తి మునిగి
౩౪ పోయెను. మేపేవారు జరిగినదాని చూచి పారి
పోయి పట్టణములోనున్ను గ్రామములలోనున్ను
౩౫ ఆ సంగతి తెలియచెప్పిరి. వారు జరిగినదాని చూ
చుటకు బయిలుదేరి యేసుయొద్దికి వచ్చి దయ్య
ములు విడిచిన మనుష్యుడు బట్టలు వేసుకొని సుబు
ద్ధితో యేసుయొక్క పాదములయొద్ద కూచుండుం
౩౬ డుట చూచి భయపడిరి. మరిన్ని దయ్యములు
పట్టినవాడు యేలాగు రక్షణ పొందెనో దాని
౩౭ చూచిన వారు వారికి తెలియచేసిరి. అంతట గద
రేనీయుల ప్రాంతముల జనసమూహమంతా తమ్ము
ను విడిచిపొమ్మని ఆయనను వేడుకొనెను యెందు
కంటే వారు బహు భయాక్రాంతులై యుండిరి.
అప్పుడు ఆయన దోనె మీదయెక్కి తిరిగీ వెళ్లెను.
౩౮ అయితే దయ్యములు విడిచిన మనుష్యుడు ఆయన
తోకూడా వుండవలెనని ఆయనను బతిమాలుకొనె
౩౯ ను. అయితే యేసు—నీవు నీ యింటికి తిరిగీ వెళ్లి
దేవుడు నీకు యెంత గొప్పకార్యములు చేసెనో
తెలియచేయుమని అతనితో చెప్పి అతని పంపెను.
అతడు వెళ్లి యేసు తనకు యెంత గొప్ప కార్య
ములు చేసెనో అది ఆ పట్టణమందంతటా ప్రక
టించెను.
౪౦ మరిన్ని యేసు తిరిగీ వచ్చినప్పుడు జరిగినదేమం
టే ప్రజలు ఆయనను చేర్చుకొనిరి యెందు
కంటే అందరున్ను ఆయన కొరకు యెదురుచూస్తూ
వుండిరి.
౪౧ అప్పుడు యిదుగో సునగోగుకు అధికారియైన
యాయీరనే పేరుగల మనుష్యుడు వచ్చి యేసు
పాదములమీద పడి తన యింటికి వచ్చుటకు ఆయ
౪౨ నను వేడుకొనెను యెందుకంటే అతనికి కొంచెము
యెక్కువతక్కువ పన్నెండు సంవత్సరములుగల
కొమార్తె యొకతె కలదు ఆమె చావనైయుండెను.
అయితే ఆయన వెళ్లుతూవుండగా ప్రజలు ఆయ
౪౩ నను యిరికించిరి. అప్పుడు పన్నెండు సంవత్సర
ములనుంచి రక్తకుసుమ రోగము కలిగి అందుకు
తన జీవనమంతా వైద్యులకు వ్రయముచేసి యెవని
చేతనైనా స్వస్థత పొంద నేరక వున్న వొక స్త్రీ
౪౪ ఆయన వెనుకకు వచ్చి ఆయన పైబట్ట అంచును
ముట్టెను. వెంటనే ఆమె రక్త కుసుమము నిలిచె
౪౫ ను. అప్పుడు యేసు—నన్ను యెవడు ముట్టెనని
అడిగెను. అందరున్ను మేము కామని చెప్పిన
ప్పుడు పేతురున్ను అతనితోవున్న వారున్ను—
అయ్యా జనసమూహములు నిన్ను వొత్తుకొని యిరి
కిస్తున్నవిగదా నన్ను యెవడు ముట్టెనని అడుగు
తున్నావా అని పలికిరి. అందుకు యేసు—యెవ ౪౬
డో నన్ను ముట్టెను యెందుకంటే నాలోనుంచి
ప్రభావము బయిలువెళ్లెనని చెప్పెను. అప్పుడు ఆ ౪౭
స్త్రీ తాను మరుగైయుండలేదని చూచి వణుకుతూ
వచ్చి ఆయన యెదుట సాగిలపడి తాను యెందు
నిమిత్తము ఆయనను ముట్టెనో వెంటనే తాను యే
లాగు స్వస్థపడెనో దాని ఆ ప్రజలందరి సముఖ
మందు ఆయనకు తెలియ చెప్పెను. అంతట ౪౮
ఆయన—ఓ కుమారీ ధైర్యము తెచ్చుకొనుము నీ
విశ్వాసము నిన్ను రక్షించెను. సమాధానముతో
వెళ్లుమని ఆమెతో చెప్పెను.
ఆయన మాట్లాడుతూ వున్నప్పుడు సునగోగు ౪౯
అధికారి యింటిలోనుంచి వొకడు వచ్చి—నీ కొమా
ర్తె చనిపోయెను బోధకుని ప్రయాసపెట్ట వద్దని
ఆయనతో చెప్పెను. అయితే యేసు విని—భయ ౫౦
పడవద్దు నమ్మికె మాత్రము వుంచితే ఆమె రక్షించ
బడునని ఆయనతో ప్రత్యుత్తరము చెప్పెను. ఆ ౫౧
యన ఆ యింటికి వచ్చినప్పుడు పేతురు యాకోబు
యోహాననే వారినిన్ని ఆ చిన్నదాని తలిదండ్రుల
నున్ను గాక మరి యెవనిన్ని లోపటికి చేరనివ్వ
లేదు. అందరున్ను ఆమె కొరకు యేడుస్తున్న ౫౨
దుఃఖపడుతున్న వున్నప్పుడు ఆయన—యేడువ
వద్దు ఆమె నిద్రిస్తున్నదిగాని చనిపో లేదని చెప్పె
ను. అప్పుడు వారు ఆమె చనిపోయెనని యెరిగి ౫౩
ఆయనను అపహాస్యము చేసిరి. అయితే ఆయన ౫౪
వారందరినిన్ని అవతలకు పంపించి ఆమె చెయ్యి
పట్టి—చిన్న దానా లెమ్మని పలికెను. అప్పుడు ౫౫
ఆమె యొక్క ఆత్మ తిరిగీ వచ్చెను వెంటనే ఆమె
లేచెను. అప్పుడు ఆయన ఆమెకు భోజనము
పెట్టుమని ఆజ్ఞాపించెను. అందుకు ఆమె తలిదం ౫౬
డ్రులు ఆశ్చర్యపడిరి. అయితే ఆయన జరిగిన
దాని యెవనితోనున్న చెప్పవద్దని వారికి ఆజ్ఞా
పించెను.

## ౯ పర్వము.

మరిన్ని ఆయన తన పన్నెండుమంది శిష్యు ౧
లను పిలిచి సమస్తమైన దయ్యముల మీదనున్న
రోగములను స్వస్థపరుచుటకున్ను వారికి శక్తిన్ని
అధికారమున్ను యిచ్చి దేవుని రాజ్యమును ప్రకటిం ౨
చుటకున్ను అశక్తులను స్వస్థపరుచుటకున్ను వారిని
పంపెను. మరిన్ని ఆయన—మీరు ప్రయాణము ౩
కొరకు కర్రలనైనా సంచినైనా రొట్టెనైనా వెండి
నైనా మరి దేనినైనా పట్టుకొని వెళ్లవద్దు మీరు

౪ రెండేసి అంగీలు వుంచుకొన వద్దు. మీరు యే
యింటిలో ప్రవేశింతురో అక్కడనే నివసించి
౫ అక్కడనుంచి బయిలు వెళ్లండి. మిమ్మును యెవరు
చేర్చుకొనరో ఆ పట్టణములోనుంచి బయిలుదేరే
టప్పుడు మీ పాద ధూళి వారికి విరోధమైన
సాక్ష్యము కొరకు దులిపివేయండని వారితో చెప్పె
౬ ను. వారు బయిలుదేరి అంతటా సువార్తను
ప్రకటిస్తున్న ఆరోగ్యము చేస్తున్న గ్రామము
లలో తిరుగుతూ వుండిరి.
౭ మరిన్ని చతుర్థాధిపతియైన హేరోదు ఆయన
వల్ల జరిగినవన్నీ విని తొందరపడెను యెందుకంటే
కొందరు యోహాను చనిపోయిన వారిలోనుంచి
౮ లేచెననిన్ని కొందరు ఏలీయా కనుపించెనినిన్ని మరి
కొందరు పూర్వికులలో వొక ప్రవక్త తిరిగీ లేచె
౯ ననిన్ని చెప్పిరి. అయితే హేరోదు—నేను యో
హాను తల కొట్టించితిని యెవని గురించి యీలాటి
సంగతులను వింటున్నానో ఆ యితడు యెవడని
పలికి ఆయనను చూడ కోరెను.
౧౦ అపొస్తలులు తిరిగీ వచ్చి తాము చేసినవన్నిన్ని
ఆయనకు తెలియచేసిరి. అప్పుడు ఆయన వారిని
వెంట బెట్టుకొని బేత్సయిదా అనే వూరి అడవి
౧౧ చోటుకు రహస్యముగా వెళ్లెను. అయితే జన
సమూహములు దాని తెలుసుకొని ఆయనను వెంబ
డించెను. ఆయన వారిని చేర్చుకొని దేవుని
రాజ్యమును గురించి వారితో మాట్లాడుతూ ఆరో
గ్యము కావలసిన వారిని స్వస్థపరుస్తూ వుండెను.
౧౨ అయితే ప్రొద్దు గ్రుంకుటకు ఆరంభించెను.
అప్పుడు పన్నెండు మంది వచ్చి—మనము యీ
అరణ్య స్థలములో వున్నాము గనుక చుట్టూ వున్న
గ్రామములకున్న పల్లెలకున్న వెళ్లి బసలు చేయుట
కున్న ఆహారము సంపాదించుకొనుటకున్న జన
సమూహమును పంపుమని ఆయనతో చెప్పిరి.
౧౩ అయితే ఆయన—మీరే వారికి భోజనము పెట్టం
డని వారితో చెప్పెను. అందుకు వారు—మేము
వెళ్లి యీ ప్రజలందరి కొరకున్న ఆహార వస్తు
వులు కొన గలిగితేనే గాని మన యొద్ద అయిదు
రొట్టెలున్న రెండు చేపలున్న గాక మరి యేవిన్ని
౧౪ లేవని చెప్పిరి యెందుకంటే కొంచెము యెక్కువ
తక్కువ అయిదు వేల మంది పురుషులు వుండిరి
అయితే ఆయన—వారిని యాభై యేసి మంది
చొప్పున పంక్తులు సాగించండని తన శిష్యులతో
౧౫ చెప్పెను. వారు అలాగు చేసి అందరినిన్ని కూ
౧౬ ర్చుండ బెట్టిరి. అప్పుడు ఆయన ఆ యైదు రొట్టె
లున్న రెండు చేపలున్న పట్టుకొని ఆకాశము
వైపు కన్నులెత్తి చూచి వాటిని ఆశీర్వదించి విరిచి
ఆ జనసమూహమునకు వడ్డించుటకు శిష్యులకు
యిచ్చెను. వారందరున్న భోజనము చేసి తృప్తి ౧౭
పొందిన తరువాత వారికి యెక్కువైన ముక్కలు
పన్నెండు గంపలను యెత్తబడెను.
మరిన్ని జరిగినదేమంటే ఆయన వొంటిగా ప్రా ౧౮
ర్థిస్తూ వున్నప్పుడు ఆయన శిష్యులు ఆయనతో
కూడా వుండిరి. అప్పుడు ఆయన—నేను యెవడ
నని జనసమూహములు చెప్పుకొంటున్నవని వారిని
అడిగెను. అందుకు వారు—స్నానికుడైన యోహా ౧౯
ననిన్ని అయితే కొందరు ఏలీయా అనిన్ని మరి
కొందరు పూర్వికులైన ప్రవక్తలలో యెవడో వొకడు
లేచెననిన్ని చెప్పుకొంటున్నారని ప్రత్యుత్తరమి
చ్చిరి. అప్పుడు ఆయన—అయితే నేను యెవడ ౨౦
నని మీరు చెప్పుకొంటున్నారని వారితో పలికి
నందుకు పేతురు—నీవు దేవుని క్రీస్తువని ప్రత్యుత్త
రము చెప్పెను. అప్పుడు ఆయన—ఇది యెవని ౨౧
తోనున్న చెప్ప వద్దని ఆనబెట్టి వారికి ఆజ్ఞాపించి
మనుష్య కుమారుడు బహు శ్రమలు పొంది పెద్దల ౨౨
చేతనున్న ప్రధాన యాజకుల చేతనున్న శాస్త్రుల
చేతనున్న విసర్జించబడి చంపబడి మూడో దిన
మందు తిరిగీ లేచుట విధియని చెప్పెను.
మరిన్ని ఆయన అందరితో చెప్పినదేమంటే— ౨౩
నా వెంట వచ్చుటకు యెవ్వడైనా మనస్సు గలవా
డైతే తన్ను తాను వుపేక్షించుకొని ప్రతి దిన
మున్న తన శిలువ యెత్తుకొని నన్ను వెంబడించ
వలెను యెందుకంటే తన ప్రాణము రక్షించుకొను ౨౪
టకు మనస్సు గలవాడెవడో వాడు దాని పోగొట్టు
కొనును. నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టు
కొనే వాడెవడో వాడు దాని రక్షించును యెందు ౨౫
కంటే వొక మనుష్యుడు లోకమంతా సంపా
దించుకొని తన్ను తాను పోగొట్టుకొనినా లేక నాశ
నము పొందినా అతనికి యేమి లాభము యెందు ౨౬
కంటే నన్ను గురించిన్ని నా మాటలను గురించిన్ని
సిగ్గుపడే వాడెవడో వాని గురించి మనుష్య కుమా
రుడు తనకున్న తన తండ్రికిన్ని దూతలకున్న
కలిగే మహిమతో వచ్చేటప్పుడు సిగ్గుపడును.
అయితే యిక్కడ నిలిచి యున్న వారిలో కొందరు ౨౭
దేవుని రాజ్యము చూచే పర్యంతము మరణము
పొందరని నేను నిజమే మీతో చెప్పుతున్నానని
పలికెను.
ఈ మాటలు చెప్పినది మొదలుకొని కొంచెము ౨౮
యెక్కువ తక్కువ యెనిమిది దినములైన తరువాత

జరిగినదేమంటే ఆయన పేతురునున్ను యోహాను
నున్ను యాకోబునున్ను వెంటబెట్టుకొని ప్రార్థిం
౨౯ చుటకు వొక కొండ మీదికి యెక్కెను. ఆయన
ప్రార్థిస్తూ వున్నప్పుడు ఆయన ముఖ రూపము
మార్చబడెను. ఆయన వస్త్రము తెల్లనిదై మెరి
౩౦ సెను. అప్పుడు యిదుగో యిద్దరు పురుషులు
ఆయనతో మాట్లాడుతూ వుండిరి. వారు మోశే
౩౧ యున్ను ఏలీయాయున్ను. వారు తేజస్సుతో అగు
పడి ఆయన యెరూశలేములో నెరవేర్చనైయున్న
ఆయన బహిర్గమనమును గురించి పలుకుతూ
౩౨ వుండిరి. అయితే పేతురున్ను ఆయనతో కూడా
వున్న వారున్ను నిద్రాభారము పొందిరి. అయి
నప్పటికిన్ని వారు మెలుకువ పడి ఆయన తేజస్సు
నున్ను ఆయనతో కూడా నిలిచి యున్న ఆ యిద్ద
౩౩ రు పురుషులనున్ను చూచిరి. వీరు ఆయన యొద్ద
నుంచి ప్రత్యేకించబడుతూ వున్నప్పుడు జరిగిన
దేమంటే పేతురు—అయ్యా మనము యిక్కడ
వుండుట మంచిది గనుక నీకు వొకటిన్ని మోశేకు
వొకటిన్ని ఏలీయాకు వొకటిన్ని మూడు పర్ణశా
లలు కట్టనిమ్మని తాను చెప్పినది తానే గ్రహించక
౩౪ యేసుతో పలికెను. ఆయన యీలాగు మాట్లా
డుతూ వుండగా వొక మేఘము వచ్చి వారికి నీడ
చేసెను. వారు ఆ మేఘములోకి వెళ్లినప్పుడు వీరు
౩౫ భయపడిరి. మరిన్ని ఆ మేఘములో నుంచి—
ఈయన నా ప్రియ కుమారుడు యీయన మాట
౩౬ వినండి అనే వొక శబ్దము పుట్టెను. ఆ శబ్దము
పుట్టిన తరువాత యేసు మాత్రమే అగుపడెను.
వారు చూచిన వాటిలో వొకటైనా ఆ దినములలో
యెవనికిన్ని తెలియచేయక వూరకుండిరి.

౩౭ మరునాడు వారు ఆ కొండనుంచి దిగి యున్న
ప్పుడు బహు జనసమూహము ఆయనకు యెదు
౩౮ రుగా వచ్చెను. అప్పుడు యిదుగో ఆ సమూహము
లో వొక పురుషుడు—ఓ బోధకుడా నా కుమారుని
యందు కటాక్షించ వలెనని నిన్ను వేడుకొంటు
న్నాను యెందుకంటే అతడు నాకు వొక్కడే
౩౯ కుమారుడు. అయితే యిదుగో వొక ఆత్మ అతని
పట్టేటప్పుడు అతడు అకస్మాత్తుగా కేకలు వేసును
నురుగు కారేటట్టు అది అతని విలవిలలాడించి
నలిపి ప్రయాసముతోనే అతని వదిలి పోవును.
౪౦ దాని వెళ్లగొట్టవలెనని నీ శిష్యులను వేడుకొంటిని
గాని వారివల్ల కాకపోయెనని కంఠమెత్తి చెప్పెను.

అందుకు యేసు—ఓ విశ్వాసములేని వంకర సంశ ౪౧
మా* నేను యెన్నాళ్లమట్టుకు మీతో కూడా వుండి
మిమ్మును సహింతును నీ కుమారుని యిక్కడికి తీసు
కొని రమ్మని ప్రత్యుత్తర మిచ్చెను. అప్పుడు అతడు ౪౨
వస్తూ వుండగా ఆ దయ్యము అతని పడదోసి విల
విలలాడించెను. అయితే యేసు అపవిత్రమైన ఆ
యాత్మను గద్దించి ఆ చిన్నవాని స్వస్థపరిచి అతని
తండ్రికి అప్పగించెను. అప్పుడు అందరున్ను
దేవుని మాహాత్మ్యమును గురించి ఆశ్చర్యపడిరి. ౪౩
అయితే యేసు చేసిన వాటినన్నిటిని గురించి అంద
రున్ను ఆశ్చర్యపడుతూ వున్నప్పుడు ఆయన—ఈ ౪౪
మాటలు మీ చెవులలో నాటనివ్వండి యెందు
కంటే మనుష్యకుమారుడు మనుష్యుల చేతులకు
అప్పగించబడనై యున్నాడని తన శిష్యులతో
చెప్పెను. అయితే యీ మాట వారికి బోధపడ ౪౫
లేదు. వారు దాని గ్రహించక వుండే కొరకు
అది మరుగుచేయబడెను. మరిన్ని ఆ మాటను
గురించి వారు ఆయనను అడుగుటకు భయపడిరి.

మరిన్ని తమలో యెవడు గొప్పవాడో అనే ౪౬
ఆలోచన వారిలో పుట్టెను. అయితే యేసు ౪౭
వారి హృదయపు ఆలోచన తెలిసి వొక పిల్లను యె
త్తుకొని తన యొద్ద నిలువబెట్టి—ఈ పిల్లను నా పే ౪౮
రట చేర్చుకొనే వాడెవడో వాడు నన్ను చేర్చు
కొనును నన్ను చేర్చుకొనే వాడెవడో వాడు
నన్ను పంపిన వాని చేర్చుకొనును యెందుకంటే
మీ అందరిలో యెవడు అల్పుడై యుండునో
వాడే గొప్పవాడై యుండునని వారితో చెప్పెను.

మరిన్ని యోహాను—అయ్యా వొకడు నీ పేరట ౪౯
దయ్యములను వెళ్లగొట్టుట చూచితిమి గాని వాడు
మనలను వెంబడించలేదు గనుక అది నిషేధించితి
మని ప్రత్యుత్తరము పలికెను. అయితే యేసు— ౫౦
మీరు నిషేధించకండి యెందుకంటే మనకు విరో
ధముగా వుండని వాడు మన పక్షముగా వున్నా
డని చెప్పెను.

మరిన్ని ఆయన పైకి యెత్తబడే దినములు పరి ౫౧
పూర్ణమవుతూ వున్నప్పుడు జరిగినదేమంటే ఆ ౫౨
యన యెరూశలేముకు వెళ్లేకొరకు తన ముఖము
స్థిరపరుచుకొని తనకంటే ముందుగా దూతలను
పంపెను. వారు వెళ్లి ఆయన కొరకు సిద్ధము
చేయుటకు సమరైయుల వూరికి చేరిరి. అయితే ౫౩
ఆయన ముఖము యెరూశలేముకు వెళ్లుటకై యు
న్నందున వారు ఆయనను చేర్చుకొనలేదు. అం ౫౪

* లేక, తరమా.

తట ఆయన శిష్యులైన యాకోబున్ను యోహానున్ను
దాని చూచి—ఓ ప్రభువా ఏలీయా చేసిన ప్రకా
రముగా మేమున్ను ఆకాశమునుంచి అగ్ని దిగి
వీరిని సంహరించే కొరకు ఆజ్ఞాపించుట నీకు యిష్ట
౫౫ మవునా అని పలికినప్పుడు ఆయన తిరిగి వారిని
గద్దించి—మీరు యెటువంటి ఆత్మసంబంధులై యు
౫౬ న్నారో మీరు యెరగరు యెందుకంటే మనుష్య
కుమారుడు మనుష్యుల ప్రాణములను రక్షించుటకే
గాని నాశనము చేయుటకు రాలేదు అని పలికిన
ప్పుడు వారు మరియొక వూరికి వెళ్లిరి.
౫౭ మరిన్ని వారు వెళ్లుతూ వుండగా తోవలో
వొకడు—ఓ ప్రభువా నీవు యెక్కడికి వెళ్లినప్పటి
కిన్ని నిన్ను వెంబడింతునని ఆయనతో పలికెను.
౫౮ అందుకు యేసు—నక్కలకు బొరియలున్ను ఆకా
శపు పక్షులకు గూళ్లున్ను కలవు అయితే మనుష్య
కుమారునికి తల వాల్చుటకు స్థలము లేదని వానితో
౫౯ చెప్పెను. మరిన్ని ఆయన—నన్ను వెంబడించు
మని మరియొకనితో చెప్పెను అయితే వాడు—
ప్రభువా నేను వెళ్లి ముందుగా నా తండ్రిని పాతి
౬౦ పెట్టుటకు నాకు సెలవిమ్మనెను. అందుకు యేసు—
చచ్చిన వారు తమ చచ్చిన వారిని పాతిపెట్టనిమ్ము
నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని
౬౧ వానితో చెప్పెను. మరి యొకడు—ప్రభువా
నిన్ను వెంబడింతును అయితే ముందుగా నా
యింట్లో వున్న వారియొద్ద సెలవు పుచ్చుకొనుటకు
౬౨ నాకు సెలవిమ్మని పలికినప్పుడు యేసు—నాగటి
మీద తన చెయ్యి వుంచి వెనుకతట్టు చూచేవాడె
వడున్ను దేవుని రాజ్యమునకు వుపయుక్తుడు కాడని
వానితో చెప్పెను.

## ౧౦ పర్వము.

అటుతరువాత ప్రభువు డెబ్బది మంది యిత
రులనున్ను నియమించి తాను వెళ్లబోయే ప్రతి
వూరికిన్ని ప్రతి చోటుకున్ను తన కంటే ముందర
౨ యిద్దరిద్దరినిగా వారిని పంపెను. కాబట్టి ఆయన—
కోత విస్తారమై యున్నది అయితే పనివారు కొద్దిగా
వున్నారు గనుక తన కోతకు పని వారిని బయిలు
వెళ్లించేటట్టు కోత యజమానుని వేడుకొనండి.
౩ వెళ్లండి యిదుగో నేను తోడేళ్ల నడిమికి గొర్రె
౪ పిల్లలవలె మిమ్మును పంపుతున్నాను. మీరు జాలె
నైనా సంచినైనా చెప్పులనైనా పట్టుకొని పోవద్దు.
౫ తోవలో యెవని కుశల ప్రశ్నలున్ను అడగ వద్దు.
మీరు యే యింటనైనా ప్రవేశించేటప్పుడు—ఈ
యింటికి క్షేమమువునుగాక అని ముందుగా చెప్పం
డి. క్షేమపు కుమారుడు అక్కడ వున్నట్టయితే ౬
మీ క్షేమము దాని మీద నిలిచి యుండును లేక
పోతే అది మీకు తిరిగీ వచ్చును. వారికి కలిగిన ౭
అన్నపానములు పుచ్చుకొంటూ ఆ యింటిలో వుం
డండి యెందుకంటే పనివాడు తన జీతమునకు
పాత్రుడై యున్నాడు. ఇల్లు విడిచి మరియొక
యింటికి వెళ్లవద్దు.
మరిన్ని మీరు యే పట్టణమందైనా ప్రవేశించే ౮
టప్పుడు వారు మిమ్మును చేచుకొన్నట్టయితే
వారు మీకు పెట్టేవి తినండి. అందులో వున్న ౯
రోగులను స్వస్థపరిచి—దేవుని రాజ్యము మీకు
సమీపించినదని వారితో చెప్పండి. అయితే మీరు ౧౦
యే పట్టణమందైనా ప్రవేశించేటప్పుడు వారు మి
మ్మును చేచుకొనక పోతే మీరు దాని వీధుల
లోకి బయిలువెళ్లి—మాకు అంటిన మీ పట్టణపు ౧౧
ధూళిని మీకు విరోధముగా దులిపి వేస్తున్నాము.
అయినప్పటికిన్ని దీని తెలుసుకొనండి యేదంటే
దేవుని రాజ్యము మీకు సమీపించినదని చెప్పండి.
ఆ పట్టణము కంటే సొదొమ అనే పట్టణపు గతి ౧౨
ఆ దినమందు వోర్వతగినదై యుండునని మీతో
చెప్పుతున్నాను. ఓ కొరాజీనా నీకు శ్రమ! ఓ ౧౩
బేత్సైదా నీకు శ్రమ! యెందుకంటే మీలో జరి
గిన గొప్ప కార్యములు తురు సీదోననే పట్టణము
లలో జరిగి యున్నట్టయితే అవి పూర్వమందు గో
నెపట్టె వేసుకొని బూడిదెలో కూర్చుండి మనస్సు
తిప్పుకొని యుండును. అయినప్పటికిన్ని న్యా ౧౪
యపు తీర్పుయందు మీకంటే తురు సీదోను అనే
పట్టణముల గతి వోర్వ తగినదై యుండును. ఓ ౧౫
కపెర్నహూమా ఆకాశము మట్టుకు హెచ్చించ
బడిన నీవున్ను పాతాళము మట్టుకు అణచ బడు
దువు! మీ మాట వినే వాడు నా మాట వింటు ౧౬
న్నాడు మిమ్మును తిరస్కరించే వాడు నన్ను తిర
స్కరిస్తున్నాడు నన్ను తిరస్కరించేవాడు నన్ను
పంపినవాని తిరస్కరిస్తున్నాడని వారితో చెప్పెను.
తరువాత ఆ డెబ్బదిమంది సంతోషముతో ౧౭
తిరిగీవచ్చి—ఓ ప్రభువా దయ్యములున్ను నీ నా
మమువల్ల మాకు లోపరచబడి యున్నవని చెప్పిరి.
అందుకు ఆయన—సైతాను మెరుపువలె ఆకాశము ౧౮
నుంచి పడుట చూచితిని. ఇదుగో పాములను ౧౯
తేళ్లను త్రొక్కుటకున్ను శత్రువుయొక్క బలమం
తటి మీదనున్ను మీకు అధికారము* యిస్తున్నాను

* లేక, శక్తి.

యేదిన్ని మీకు యెంతమాత్రమున్ను హానిచేయదు.
౨౦ అయినప్పటికీ ఆత్మలు మీకు లోపరచబడియున్నం
దున సంతోషించకండి మీ పేళ్లు ఆకాశమందు
వ్రాయబడినందున సంతోషించండి అని వారితో
చెప్పెను.

౨౧ ఆ గడియలో యేసు ఆత్మయందు ఆనందించి
చెప్పినదేమంటే—ఆకాశమునకున్ను భూమికిన్ని
ప్రభువైన ఓ. తండ్రీ జ్ఞానులకున్ను ప్రాజ్ఞులకున్ను
నీవు వీటిని మరుగుచేసి బాలురకు బయిలుపరిచి
నందుకు నేను నీతో సమ్మతిస్తున్నాను. అవును ఓ
తండ్రీ యెందుకంటే అలాగు నీ యెదుట యిష్ట
౨౨ మైయుండెను. అప్పుడు ఆయన తన శిష్యులతట్టు
తిరిగి—సమస్తమున్ను నా తండ్రిచేత నాకు అప్ప
గించబడెను. కుమారుడు యెవడో తండ్రికేగాని
మరి యెవనికిన్ని తెలియదు. తండ్రి యెవడో
కుమారునికిన్ని కుమారుడు యెవనికి బయిలుపరుచు
టకు యిచ్ఛయించునో వానికిన్ని తప్ప మరి యెవ
నికిన్ని తెలియదని చెప్పెను.

౨౩ మరిన్ని ఆయన తన శిష్యులతట్టు తిరిగి—మీరు
చూచేవాటిని చూచే కన్నులు భాగ్యము కలవి
౨౪ యెందుకంటే అనేక ప్రవక్తలున్ను రాజులున్ను
మీరు చూచేవాటిని చూడకోరి చూడకనున్ను విన
కోరి వినకనున్ను వుండిరని మీతో చెప్పుతున్నా
నని యేకాంతముగా వారితో పలికెను.

౨౫ మరిన్ని యిదుగో వొక ధర్మశాస్త్రి నిలిచి—
బోధకుడా నేను నిత్యజీవము పొందేకొరకు యేమి
చేయవలెనని ఆయనను శోధించి పలికినప్పుడు
౨౬ ఆయన—ఆజ్ఞాప్రమాణ గ్రంథమందు యేమి వ్రా
యబడి యున్నది నీవు యేలాగు చదువుతున్నా
౨౭ వని అతనితో పలికెను. అందుకు అతడు—నీవు
నీ దేవుడైన ప్రభువును నీ పరిపూర్ణ హృదయ
ముతోనున్ను నీ పరిపూర్ణాత్మతోనున్ను నీ పరి
పూర్ణ శక్తితోనున్ను నీ పరిపూర్ణ మనస్సుతో
నున్ను నీ పొరుగువాని నీ వలెనున్ను ప్రేమించ
వలెనని వ్రాయబడి యున్నదని ప్రత్యుత్తరము
౨౮ చెప్పెను. అందుకు ఆయన—నీవు యుక్తముగా
ప్రత్యుత్తరమిచ్చితివి యీలాగు జరిగిస్తే జీవింతు
౨౯ వని అతనితో చెప్పెను. అప్పుడు అతడు తన్ను
నీతిమంతునిగా అగుపరుచుకొన వలెనని కోరి—
అయితే నా పొరుగువాడు యెవడని యేసుతో
౩౦ పలికెను. యేసు ఆ మాట పట్టి ప్రత్యుత్తరమి
చ్చినదేమంటే—వొక మనుష్యుడు యెరూశలేము
నుంచి యెరిఖో పట్టణమునకు వెళ్లుతూ దొంగలచే
తిలో చిక్కెను. అప్పుడు వారు అతని దోచుకొని
గాయముచేసి సగము ప్రాణముతో అతని విడిచి
వెళ్లిరి. ఆ సమయమందే వొక యాజకుడు ఆ ౩౧
తోవను వచ్చి అతని చూచి యెదటి పక్కను
వెళ్లెను. అలాగున వొక లేవీయుడున్ను ఆ చో ౩౨
టుకు చేరి చూచి యెదటిపక్కను వెళ్లెను. అయి ౩౩
తే వొక సమరైయుడు ప్రయాణమై—అతడు వున్న
చోటుకువచ్చి వానిచూచి కనికరపడి దగ్గిరికి వెళ్లి ౩౪
నూనెయున్ను ద్రాక్షారసమున్ను పోసి వాని గా
యములను కట్టి తన పశువు మీద యెక్కించి వొక
పూటకూళ్లవాని యింటికి తీసుకొని వెళ్లి వాని
పరామర్శించెను. మరిన్ని మరునాడు అతడు ౩౫
బయిలుదేరినప్పుడు రెండు దీనారములు తీసి ఆ
పూటకూళ్లవానికి యిచ్చి—యితని పరామర్శించు
ము యింకా నీవు యేమైనా ఖర్చు చేసినట్టయితే
నేను మళ్లీ వచ్చేటప్పుడు అది నీకు యిత్తునని అత
నితో చెప్పెను. కాబట్టి దొంగలచేతిలో చిక్కిన ౩౬
వానికి యీ ముగ్గురిలో యెవడు పొరుగువాడని
నీకు తోచునని పలికినప్పుడు అతడు—వానియం ౩౭
దు కనికరపడినవాడే అని చెప్పెను. అప్పుడు
యేసు—నీవు వెళ్లి అలాగే జరిగించుమని అతని
తో పలికెను.

మరిన్ని వారు వెళ్లుతూ వుండగా జరిగినదేమం ౩౮
టే—ఆయన వొక వూరిలో ప్రవేశించినప్పుడు
మర్థా అనే పేరు గల వొక స్త్రీ ఆయనను తన
యింట చేర్చుకొనెను. ఆమెకు మరియ అనే
వొక సహోదరి యుండెను. ఈమె యేసు పాద ౩౯
ముల యొద్ద కూర్చుండి ఆయన మాటలు వింటూ
వుండెను. అయితే మర్థా విస్తారమైన పనిచేత ౪౦
తొందరపడి ఆయన యొద్దికి వచ్చి—ఓ ప్రభువా
నేను వొంటిగా పనిచేయుటకు నా సహోదరి
నన్ను విడిచినందున నీకు చింత లేదా. కాబట్టి
ఆమె నాకు సహాయము చేసే కొరకు ఆమెతో
చెప్పుమనెను. అందుకు యేసు—ఓ మర్థా ౪౧
మర్థా నీవు అనేకమైన వాటిని గురించి చింతించి
తొందర పడుతున్నావు అయితే వొకటి అక్కర ౪౨
వున్నది మరియ తన యొద్దనుంచి తీసివేయబడనిది
ఆ మంచి భాగము యేర్పరుచుకొనెనని ఆమెతో
ప్రత్యుత్తరము చెప్పెను.

## ౧౧ పర్వము.

మరిన్ని ఆయన వొక చోటున ప్రార్థిస్తూ ౧
వున్నప్పుడు జరిగినదేమంటే ఆయన చాలించిన తరు
వాత ఆయన శిష్యులలో వొకడు—ప్రభువా

యోహాను తన శిష్యులకు నేర్పిన ప్రకారము నీవున్ను
మాకు ప్రార్థన చేయుట నేర్పుమని ఆయనతో
౨ చెప్పెను. అందుకు ఆయన—మీరు ప్రార్థించేట
ప్పుడు—ఆకాశమందున్న మా తండ్రి నీ నామము
పరిశుద్ధపరచబడును గాక. నీ రాజ్యము వచ్చును
గాక. ఆకాశమందు యేలాగో అలాగే భూమి
౩ యందున్ను నీ చిత్తము జరుగును గాక. మా జీవ
నోపాధియైన ఆహారము దినదినమున్ను మాకు దయ
౪ చేయుము. మా పాపములు క్షమించుము యెం
దుకంటే మేమున్ను మాకు అచ్చియున్న ప్రతి
వానినిన్ని క్షమిస్తున్నాము. మమ్మును శోధనలోకి
తేకుము అయితే కీడు రాకుండా మమ్మును తప్పిం
చుము అని చెప్పండని వారితో పలికెను.
౫ మరిన్ని ఆయన వారితో చెప్పినదేమంటే—
మీలో యెవనికైనా వొక స్నేహితుడు వుండే పక్ష
మందు అతడు అర్ధ రాత్రి వేళ అతని యొద్దికి
వెళ్లి—ఓ స్నేహితుడా నాకు మూడు రొట్టెలు
౬ బదులిమ్ము యెందుకంటే నా స్నేహితుడు ప్రయా
ణమై వెళ్లుతూ నా యొద్దికి వచ్చి యున్నాడు
అయితే అతనికి పెట్టుటకు నా యొద్ద యేమిన్ని
౭ లేదని అతనితో పలికినప్పుడు అతడు లోపటినుంచి
ప్రత్యుత్తరముగా—నన్ను శ్రమపెట్టవద్దు తలుపు
వేసియున్నది నా పిల్లలు నాతో కూడా పండుకొని
౮ యున్నారు నేను లేచి యివ్వలేనని చెప్పితే అతడు
అతని స్నేహితుడైనందున లేచి యివ్వక పోయినప్ప
టికిన్ని అతడు సిగ్గుమాలి మాటిమాటికి అడుగుట
వల్ల లేచి అతనికి కావలసినవన్ని యిచ్చునని మీతో
౯ చెప్పుతున్నాను. అటువలె మీరున్ను అడుగండి
మీకు యివ్వబడును వెతకండి మీకు దొరుకును
౧౦ కొట్టండి మీకు తీయబడును యెందుకంటే అడిగే
ప్రతివాడున్ను పొందును వెతికే వానికి దొరుకును
కొట్టేవానికి తియ్యబడునని మీతో చెప్పుతున్నాను.
౧౧ మీలో యెవని కుమారుడైనా తన తండ్రిని రొట్టెను
అడిగితే అతనికి రాయి యిచ్చునా చేపను అడి
గితే చేపకు బదులుగా పాము యిచ్చునా గుడ్డు
౧౨ అడిగితే తేలు యిచ్చునా. కాబట్టి చెడ్డవారైన
మీరు మీ పిల్లలకు మంచి యీవులు యిచ్చుటకు
౧౩ మీకు తెలివి కలిగితే ఆకాశమందున్న తండ్రి
తన్ను అడిగే వారికి పరిశుద్ధాత్మను యెంతో నిశ్చ
యముగా యిచ్చునని చెప్పెను.
౧౪ మరిన్ని ఆయన మూగయైన వొక దయ్యమును
వెళ్లగొట్టుతూ వుండెను. ఆ దయ్యము బయిలు
వెళ్లిన తరువాత మూగవాడు మాట్లాడెను గనుక జన
౧౫ సమూహములు ఆశ్చర్యపడెను. అయితే వారిలో
కొందరు—ఇతడు బయెల్జెబూలనే దయ్యముల అధి
పతివల్ల దయ్యములను వెళ్లగొట్టుతున్నాడని చెప్పిరి.
మరి కొందరు ఆయనను శోధిస్తూ ఆకాశమునుంచి ౧౬
వొక గురుతు యిమ్మని ఆయనను అడిగిరి. అయితే ౧౭
ఆయన వారి ఆలోచనలను యెరిగి వారితో చెప్పి
నదేమంటే—తనకు విరోధముగా వేరుపడిన ప్రతి
రాజ్యమున్ను పాడై పోవును. ఇంటికి విరోధమైన
యిల్లు కూలిపోవును. సైతాను కూడా తనకు విరో ౧౮
ధముగా వేరుపడినట్టయితే దాని రాజ్యము యే
లాగు నిలుచును యెందుకంటే నేను బయెల్జెబూలు
వల్ల దయ్యములను వెళ్లగొట్టుతున్నానని మీరు పలు
కుతున్నారు. అయితే నేను బయెల్జెబూలు వల్ల ౧౯
దయ్యములను వెళ్లగొట్టినట్టయితే మీ కుమారులు
యెవనివల్ల వాటిని వెళ్లగొట్టుతున్నారు అందు చేతను
వారు మీ న్యాయకర్తలవుదురు. అయితే నేను ౨౦
దేవుని వేలువల్ల దయ్యములను వెళ్లగొట్టినట్టయితే
యింతకు లోగా దేవుని రాజ్యము మీ యొద్దికి
చేరియున్నది. ఆయుధము ధరించిన బలాఢ్యుడు ౨౧
తన లోగిలి కాచుకొని యున్నప్పుడు అతనికి కలి
గినవి భద్రముగా వుండును. అయితే అతనికంటే ౨౨
బలాఢ్యుడు అతని మీదికి వచ్చి అతని జయించే
టప్పుడు అతడు నమ్ముకొని యున్న ఆయుధము
లన్నిన్ని పట్టుకొని పోయి అతని ఆస్తి దోచుకొ
నును. నా పక్షముగా వుండనివాడు నాకు విరో ౨౩
ధముగా వున్నాడు నాతో కూడా కూడనివాడు
చెదరగొట్టుతున్నాడు.
అపవిత్రమైన ఆత్మ వొక మనుష్యునిలోనుంచి ౨౪
బయిలువెళ్లిన తరువాత అది నీరులేని చోట్లలో
తిరుగుతూ విశ్రాంతి వెతుకును అయితే అది దొర
కనందున—నేను యెక్కడనుంచి బయిలు దేరి వచ్చి
నానో ఆ యింటికి తిరిగి వెళ్లుదునని అనుకొని
వచ్చి ఆ యిల్లు తుడిచి అలంకరించబడి యుండుట ౨౫
చూచును. అప్పుడు అది పోయి తనకంటే చెడ్డ ౨౬
వైన మరి యేడు ఆత్మలను చేరదీసును అప్పుడు అవి
లోపటికి వచ్చి అక్కడనే కాపురముండును ఆ
మనుష్యుని కడపటి స్థితి మొదటి దాని కంటే
చెడ్డదై యుండునని పలికెను.
ఆయన యీమాటలు పలుకుతూ వున్నప్పుడు ౨౭
జరిగినదేమంటే ఆ సమూహములో వున్న వొక స్త్రీ
కంఠమెత్తి—నిన్ను మోసిన గర్భమున్ను నీవు కుడి
చిన స్తనములున్ను భాగ్యము కలవని ఆయనతో
చెప్పెను. అందుకు ఆయన—అవునుగాని దేవుని ౨౮
వాక్యము విని దాని గైకొనే వారు విశేష భాగ్య
వంతులై యున్నారని చెప్పెను.

౨౯ మరిన్ని జనసమూహములు వృత్తుగా కూడిన
ప్పుడు ఆయన చెప్ప సాగినదేమంటే—ఈ వంశ
ము * చెడ్డదై యున్నది. అది గురుతు అడుగుతు
న్నది. ప్రవక్తయైన యోనా గురుతే గాని వేరే
౩౦ గురుతు దానికి యివ్వబడదు యేలాగంటే యోనా
నినివీయులకు యేలాగో అలాగే మనుష్య కుమారు
డున్ను యీ వంశమునకు * గురుతై యుండును.
౩౧ దక్షిణ దేశపు రాణి న్యాయపు తీర్పులో యీ
వంశపు * మనుష్యులతో లేచి నిలిచి వారికి విరో
ధమైన తీర్పు చేసును యెందుకంటే ఆమె సొలొ
మోను జ్ఞానము వినుటకు భూమియొక్క అంత్య
భాగములనుంచి వచ్చెను అయితే యిదుగో సొలొ
మోను కంటే గొప్పవాడు యిక్కడ వున్నాడు.
౩౨ నినివే మనుష్యులు న్యాయపు తీర్పులో యీ వం
శము * వారితో కూడా లేచి నిలిచి వారికి విరో
ధమైన తీర్పు చేతురు యెందుకంటే వారు యోనా
ప్రకటించుటవల్ల మనస్సు తిప్పుకొనిరి. అయితే
యిదుగో యోనా కంటే గొప్పవాడు యిక్కడ
వున్నాడు.
౩౩ ఎవడున్ను దీపము వెలిగించి రహస్య స్థలమం
దైనా కుంచము కిందనైనా వుంచడు గాని లోప
టికి వచ్చేవారికి వెలుగు అగుపడే కొరకు దీపస్తం
౩౪ భము మీద దాని పెట్టును. కన్ను శరీరమునకు
దీపమై యున్నది గనుక నీ కన్ను స్వస్థముగా వున్న
ప్పుడు నీ శరీరమంతా వెలుగై యుండును. అయితే
అది చెడ్డదైతే నీ శరీరమున్ను చీకటిగా వుండును.
౩౫ కాబట్టి నీలో వుండే వెలుగు చీకటియై యుండ
నట్టు చూడుము కాబట్టి యే భాగమైనా చీకటిగా
౩౬ వుండక నీ శరీరమంతా వెలుగయే పక్షమందు దీప
ము తన కాంతివల్ల నీకు వెలుగిచ్చేటప్పుడు యేలా
గో ఆలాగు సమస్తమున్ను వెలుగై యుండునని
చెప్పెను.
౩౭ ఆయన మాట్లాడినప్పుడు వొక ఫరిసైయుడు
తనతో భోజనము చేయుటకు ఆయనను వేడుకొ
నెను. అప్పుడు ఆయన లోపటికి వెళ్లి భోజన
౩౮ పజ్తే యందు కూచుండెను. అయితే ఆ ఫరిసై
యుడు దానిచూచి ఆయన భోజనము కంటే ముం
దుగా స్నానము చేయక వున్నందున ఆశ్చర్యప
౩౯ డెను. అందుకు ప్రభువు ఆయనతో—ఇప్పుడు
ఫరిసైయులైన మీరు గిన్నెయున్ను పళ్లెమున్ను
వెలపట శుభ్రపరుస్తున్నారు అయితే మీ అంతరం
గము దోపుతోనున్ను చెడ్డతనముతోనున్ను నిండి
యున్నది. అవివేకులారా వెలపటి దాని చేసిన ౪౦
వాడు లోపటి దాని కూడాచేయ లేదా. అయితే ౪౧
లోపలవున్న వాటిని ధర్మము చేయండి అప్పుడు
మీకు అన్నిన్ని శుభ్రముగా వుండును. అయితే ౪౨
ఫరిసైయులైన మీకు శ్రమ! యెందుకంటే మీరు
పుదీనా సదాప మొదలైన ప్రతి కూరలోనున్ను
పదో వంతు అర్పిస్తున్నారు గాని న్యాయమునున్ను
దేవుని ప్రేమనున్ను అతిక్రమిస్తున్నారు వాటిని
మానక వీటిని చేయ వలసి యుండెను. ఫరిసై ౪౩
యులైన మీకు శ్రమ! యెందుకంటే మీరు సున
గోగులలో అగ్ర పీఠములనున్ను సంతలలో వంద
నములనున్ను కోరుతున్నారు. వేషధారులైన శా ౪౪
స్త్రులారా ఫరిసైయులారా మీకు శ్రమ! యెందు
కంటే మీరు అగుపడని సమాధుల వలె యున్నా
రు—మనుష్యులు వాటిమీద నడుస్తూ వాటిని యెరు
గరని చెప్పెను.

అప్పుడు న్యాయశాస్త్రులలో వొకడు—ఓ ౪౫
బోధకుడా వీటిని చెప్పి మమ్మును కూడా నిందిస్తు
న్నావని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు ౪౬
ఆయన—న్యాయ శాస్త్రులైన మీకున్ను శ్రమ!
యెందుకంటే మోయుటకు కష్టమైన బరువులను
మీరు మనుష్యుల మీద మోపుతున్నారు అయితే
మీరు మీ వేళ్లలో వొక దానితోనైనా ఆ బరువు
లను ముట్టరు. మీకు శ్రమ! యెందుకంటే మీరు ౪౭
ప్రవక్తల సమాధులను కట్టిస్తున్నారు. మీ పితృలు
వారిని చంపిరి. నిశ్చయముగా మీరు సాక్ష్య ౪౮
మిచ్చి మీ పితృల కార్యములకు సమ్మతిస్తున్నారు
యెందుకంటే వారు వారిని చంపిరి మీరు వారి
సమాధులు కట్టిస్తున్నారు. అందుచేతను దేవుని ౪౯
జ్ఞానము చెప్పినదేమంటే—నేను వారియొద్దికి ప్రవ
క్తలనున్ను అపొస్తలులనున్ను పంపుదును వారు వీరి
లో కొందరిని చంపుదురు (కొందరిని) తరుము ౫౦
దురు. కాబట్టి లోకము పుట్టినది మొదలుకొని—
అనగా ఆబేలు రక్తము మొదలుకొని బలిపీఠమున ౫౧
కున్ను మందిరమునకున్ను మధ్యను నశించిన జెఖ
రీయ రక్తము వరకూ చిందబడిన ప్రవక్తలందరి రక్త
ము యీ తరము† వారి యొద్ద అడుగబడును నిశ్చ
యముగా అది యీ తరము† వారి యొద్ద అడుగ
బడునని మీతో చెప్పుతున్నాను.

న్యాయశాస్త్రులైన మీకు శ్రమ! యెందుకంటే ౫౨

* లేక, తరము. † లేక, వంశపు.

మీరు జ్ఞానమనే* తాళము తీసుకొని పోతిరి.
మీరు లోపటికి ప్రవేశించక ప్రవేశించే వారిని
ఆతంక పరుస్తున్నారని చెప్పెను.
౫౩ ఆయన వారితో వీటిని చెప్పినప్పుడు శాస్త్రు
లున్ను ఫరిసైయులున్ను ఆయన యందు మిక్కిలీ
౫౪ పగపట్టి ఆయన మీద దోషారోపణ చేయవలెనని
నోటినుంచి వచ్చినది యేదైనా లంకించుకొను
టకు ఆయనను గురించి పొంచి వెతుకుతూ అనేక
మైన సంగతులను గురించి ఆయనను మాట్లాడించ
సాగిరి.

## ౧౨ పర్వము.

అంతలో పదేసి వేల చొప్పున ప్రజలు వొకని
వొకడు త్రొక్కుకొనేటట్టు కూడినప్పుడు ఆయన
తన శిష్యులతో మొదట చెప్పసాగినదేమంటే—
ఫరిసైయుల వేషధారణనే పులిసిన పిండికి జాగ్ర
౨ తగా వుండండి. బయిలుపరచబడని మరుగైనది
వొకటిన్ని లేదు తెలియబడని రహస్యమైనది యేది
౩ న్ని లేదు. అందుచేతను మీరు చీకటిలో వేటిని
మాట్లాడితిరో అవి వెలుగులో వినబడును. మరిన్ని
మీరు గదులయందు చెవిలో చెప్పినది మేడలమీద
౪ ప్రకటించబడును. అయితే నా స్నేహితులైన
మీతో నేను చెప్పేదియేమంటే—శరీరము చంపిన
తరువాత మరి యేమిన్ని చేయనేరని వానికి భయప
౫ డకండి. అయితే మీరు యెవనికి భయపడవలె
నో వాని మీకు చూపింతును—చంపిన తరువాత
గెహెన్నలో తోయుటకు శక్తిగలవానికి భయప
డండి. నిశ్చయముగా ఆయనకు భయపడండని
౬ మీతో చెప్పుతున్నాను. అయిదు పిచ్చుకలు యే
గానికి అమ్మబడునుగదా అయినప్పటికిన్ని వాటిలో
౭ వొకటైనా దేవుని యెదుట మరువబడదు. అయితే
మీ తల వెంట్రుకలన్నిన్ని లెక్కించబడియున్నవి
కాబట్టి భయపడకండి మీరు అనేకమైన పిచ్చు
౮ కలకంటే విలువ కలిగియున్నారు. మరిన్ని నేను
మీతో చెప్పేదియేమంటే నన్ను గురించి మను
ష్యులయెదుట వొప్పుకొనేవాడెవడో వాని గురించి
మనుష్యకుమారుడు దేవుని దూతల యెదుట వొప్పు
౯ కొనును. అయితే మనుష్యులయెదుట నన్ను యె
రుగనని పలికేవాని నేను యెరుగనని దేవుని దూ
౧౦ తల యెదుట పలుకుదును. మనుష్యకుమారునికి
విరోధముగా వొక మాట పలికేవాడెవడో వాడు
క్షమించబడును అయితే పరిశుద్ధాత్మకు విరోధము
౧౧ గా దూషించేవాడు క్షమించబడడు. వారు సున
గోగులకున్ను యేలేవారియొద్దికిన్ని అధికారులయొ
ద్దికిన్ని మిమ్మును తీసుకొని వెళ్లేటప్పుడు మీరు యే
లాగు యేమి వుత్తరము చెప్పుదుము యేమి పలుకు
దుము అని చింతించకండి యెందుకంటే మీరు
యేమి చెప్పవలెనో అది పరిశుద్ధాత్మ ఆ గడియలో ౧౨
నే మీకు బోధపరుచునని పలికెను.
మరిన్ని ఆ జనసమూహములో వొకడు—ఓ ౧౩
బోధకుడా పిత్రార్జితములో నాకు పాలు పంచి
పెట్టుటకు నా సహోదరునితో చెప్పుమని ఆయ
నతో పలికెను. అయితే ఆయన—ఓ మనుష్యు ౧౪
డా మీ మీద న్యాయకర్తగానైనా పంచిపెట్టే
వానిగానైనా నన్ను యెవడు నియమించెనని అత
నితో పలికెను. మరిన్ని ఆయన—మీరు లోభ ౧౫
మును గురించి జాగ్రతపడి కాచుకొనండి యెందు
కంటే వొకనికి కలిమి విస్తరించినప్పటికిన్ని వాని
జీవము వానికి కలిగియున్న వాటివల్ల వుండదని
వారితో చెప్పెను. అప్పుడు ఆయన వారితో ౧౬
వొక వుపమానము చెప్పెను అదేమంటే—వొక ధన ౧౭
వంతుని భూమి నిండా పండెను. అప్పుడు అత
డు—నా పంటను సమకూర్చుకొనుటకు నాకు స్థల
ము చాలదు గనుక నేను యేమి చేతునని తనలో
తాను ఆలోచించుకొని నేను యీలాగు చేతును ౧౮
నా కొట్లు విప్పి వాటికంటే పెద్దవాటిని కట్టించి
అందులో నా పంటలన్నిటినిన్ని నా యాస్తినిన్ని
సమకూర్చుకొందును. తరువాత నేను—ఓ ప్రా ౧౯
ణమా అనేక సంవత్సరములమట్టుకు విస్తారమైన
ఆస్తి నీకు కూర్చబడియున్నది నీవు సుఖించుము
తినుము తాగుము సంతోషించుము అని నా ప్రా
ణముతో చెప్పుకొందునని అనుకొనెను. అయితే ౨౦
దేవుడు—ఓ వెర్రివాడా యీ రాత్రి నీ ప్రాణ
మును అడుగుతున్నారు నీవు సిద్ధపరచినవి యెవనికి
వుండునని అతనితో పలికెను. దేవుని యెడల ౨౧
ధనవంతుడు కాక తన కొరకే కూర్చుకొనేవాడు
ఆలాగు వుండునని చెప్పెను.
తరువాత ఆయన తన శిష్యులతో చెప్పినదేమం ౨౨
టే—ఈ హేతువుచేతను మీ ప్రాణముకొరకు
యేమి తిందుమో లేక మీ శరీరముకొరకు యేమి
ధరించుకొందుమో అని మీరు వాటిని గురించి
చింతించవద్దు. ఆహారముకంటే ప్రాణమున్ను ౨౩
వస్త్రములకంటే శరీరమున్ను విలువగలవై యున్నవి.
కాకులను చూడండి యెందుకంటే అవి విత్తవు ౨౪
అవి కోయవు వాటికి కొట్టులేదు గాదెలేదు అయి

* లేక, జ్ఞానముయొక్క.

నప్పటికిన్ని దేవుడు వాటిని పోషిస్తున్నాడు మీరు
౨౫ పక్షులకంటే యెంతో శ్రేష్ఠులై యున్నారు. మ
రిన్ని మీలో యెవడు చింతించుటవల్ల తన ఆయు
౨౬ స్సును మూరెడు యెక్కువ చేసుకొనగలడు. కా
బట్టి అన్నిటికంటే తక్కువైనవి మీవల్ల కాకపోతే
తక్కినవాటిని గురించి మీరు యెందుకు చింతిస్తు
౨౭ న్నారు. పుష్పములు యేలాగు యెదుగుతున్న
వో వాటిని చూడండి కష్టపడవు అవి వొడకవు
అయినప్పటికిన్ని సొలొమోనైనా తన సమస్త మహి
మతో వీటిలో వొకదాని రీతిగా అలంకరించబడ
౨౮ లేదని మీతో చెప్పుతున్నాను. కాబట్టి నేడు
పొలములో వుండి రేపు పొయిలో వేయబడే
గడ్డికి దేవుడు యీలాగు వస్త్రమిచ్చినట్టయితే ఓ
అల్ప విశ్వాసులారా మీకు మరియెంత యెక్కువ
గా యిచ్చును.
౨౯ మరిన్ని మీరు—యేమి తిందుమో యేమి తాగు
దుమో అని వాటిని వెతుకవద్దు అనుమానించవద్దు
౩౦ యెందుకంటే యీ లోక ప్రజలు వీటినన్నిటినిన్ని
వెతుకుతున్నారు. అయితే యివి మీకు కావలె
౩౧ నని మీ తండ్రికి తెలుసును. అయితే విశేషముగా
మీరు దేవుని రాజ్యము వెతకండి అప్పుడు యివి
౩౨ యన్నియున్ని మీకు సమకూర్చబడును. ఓ చిన్న
మందా భయపడవద్దు యెందుకంటే మీకు ఆ
రాజ్యము యిచ్చుటకు మీ తండ్రికి యిష్టమైయు
౩౩ న్నది. మీకు కలిగియున్నవాటిని అమ్మి ధర్మ
ములు చేయండి. పాతగిలని జాలెలను అనగా
ఆకాశమందు అక్షయమైన ధనమును సంపాదించు
కొనండి అక్కడికి దొంగ సమీపించడు చిమ్మట
౩౪ కొట్టదు యెందుకంటే మీ ధనము యెక్కడ వుండు
నో అక్కడ మీ హృదయమున్ను వుండును.
౩౫ మీ నడుము కట్టబడవలెను మీ దీపములు వెలుగు
౩౬ తూ వుండవలెను. మీరైతే—తమ ప్రభువు పెం
డ్లినుంచివచ్చి కొట్టగానే అతనికి తలుపు తీయు
టకు అతడు యెప్పుడు వచ్చునో అని అతని కొ
రకు యెదురుచూచే మనుష్యులవలె మీరు వుం
౩౭ డండి. ప్రభువు వచ్చి యెవరు మెలుకువగా వుం
డుట చూచునో ఆ నౌకరులు భాగ్యవంతులు
అతడు నడుము కట్టుకొని వారిని భోజన పఙ్త్తిలో
కూర్చుండబెట్టి తానే వచ్చి వారికి పరిచర్య చేసు
నని మీతో నిజమే చెప్పుతున్నాను. మరిన్ని
౩౮ అతడు రెండోజామున వచ్చినా మూడోజామున
వచ్చినా యీలాగున వుండుట చూచినట్టయితే ఆ
౩౯ నౌకరులు భాగ్యవంతులై యుందురు. అయితే
మీరు తెలుసుకొనేది యేదంటే దొంగ యే గడి
యకు వచ్చునో అది యింటి యజమానునికి తెలిసి
యుంటే అతడు మెలుకువగా వుండి తన యింట్లో
కన్నము వేయనివ్వడు. కాబట్టి మీరున్ను సిద్ధ ౪౦
ముగా వుండండి యెందుకంటే మీరు వూహించని
గడియలో మనుష్యకుమారుడు వచ్చునని చెప్పెను.
అప్పుడు పేతురు—ఓ ప్రభువా యీ యుపమాన ౪౧
ము మాతోనే చెప్పుతున్నావా లేక అందరితో
టిన్ని చెప్పుతున్నావా అని ఆయనతో పలికెను.
అందుకు ప్రభువు—తగిన కాలమందు ప్రతివాని ౪౨
కిన్ని ఆహారము పెట్టేకొరకు యజమానుడు తన
యింటివారి మీద నియమించే నమ్మకమైన బుద్ధిగల
గృహనిర్వాహకుడు యెవడు—యెవని ప్రభువు ౪౩
వచ్చి అతడు ఆలాగు చేయుట చూచునో ఆ నౌ
కరు భాగ్యవంతుడు. తనకు కలిగిన అన్నిటిమీద ౪౪
అతని వుంచునని మీతో నిజముగా చెప్పుతున్నా
ను. అయితే ఆ నౌకరు—నా యజమానుడు వచ్చు ౪౫
టకు ఆలస్యము చేస్తున్నాడని తన హృదయములో
అనుకొని నౌకరులైన పురుషులనున్ను స్త్రీలనున్ను
కొట్టి తిని తాగి మత్తుగా వుండ సాగినట్టయితే ఆ ౪౬
నౌకరుయొక్క ప్రభువు అతడు కనిపెట్టని దినము
లోనున్ను యెరుగని గడియలోనున్ను వచ్చి అతని
నరికించి అవిశ్వాసులతో అతనికి పాలు నియమిం
చును. మరిన్ని తన ప్రభువుయొక్క చిత్తము యె ౪౭
రిగి యుండిన్ని సిద్ధపడక అతని చిత్తము చొప్పున
జరిగించక వుండే నౌకరుకు అనేకమైన దెబ్బలు
తగులును. అయితే తెలియక దెబ్బలకు తగిన ౪౮
వాటిని చేసిన వానికి కొన్ని దెబ్బలు తగులును
యెందుకంటే యెవనికి యెక్కువగా యివ్వబడెనో
వాని యొద్ద యెక్కువ అడుగబడును యెవనికి
యెక్కువ అప్పగించిరో వాని యొద్ద యెక్కువ
అడుగుదురు.

నేను భూమి మీద అగ్ని వేయుటకు వచ్చితిని ౪౯
నేను కోరేది యేమిటి. అది యిప్పుడే రవులు
కొని మండ కోరుతున్నాను. అయితే నేను ౫౦
పొంద వలసిన స్నానము కలదు అది నెరవేరేమ
ట్టుకు నేను యెంతో బాధపడుతున్నాను. నేను ౫౧
భూమియందు సమాధానము కలుగచేయుటకు వచ్చి
తినని మీరు తలస్తున్నారా ఆలాగు కాదు భేధము
కలుగచేయుటకని మీతో చెప్పుతున్నాను యేలా ౫౨
గంటే యిప్పటినుంచి వొక యింట్లో అయిదుగురు
భేదించబడి యిద్దరి మీద ముగ్గురున్ను ముగ్గురి మీద
యిద్దరున్ను విరోధముగా వుందురు. తండ్రి కుమా ౫౩

రునికిన్ని కుమారుడు తండ్రికిన్ని తల్లి కొమార్తె
కున్ను కొమార్తె తల్లికిన్ని అత్త కోడలికిన్ని కో
డలు అత్తకున్ను విరోధముగా భేదించబడుదురని
చెప్పెను.
౫౪ మరిన్ని ఆయన ఆ జనసమూహములతో—
మీరు వొక మబ్బు పడమటినుంచి లేవడము చూచే
టప్పుడు—వాన వచ్చునని తత్క్షణమే పలుకుతున్నా
౫౫ రు. ఆలాగే సంభవించును. దక్షిణపు గాలి విస
రడము చూస్తే—వెట్ట కలుగునని చెప్పుతున్నారు.
౫౬ ఆలాగు కలుగును. ఓ వేషధారులారా మీరు
భూ ముఖమున్ను ఆకాశ ముఖమున్ను గుర్తె
రుగ గలరు అయితే యీ కాలమును మీరు యెం
౫౭ దుకు గుర్తెరుగరు. మరిన్ని యేది న్యాయమని
మీ అంతట మీరైనా యెందుకు నిర్ణయించుకో
౫౮ నరు. నీవు నీ ప్రతివాదితో అధికారి యొద్దికి
వెళ్లుతూ వుండగా ఆయన యొద్దనుంచి విడుదల
పొందే కొరకు తోవలోనే ప్రయత్నము చేయు
ము లేకపోతే అతడు వొకవేళ నిన్ను న్యాయక
ర్త యొద్దికి యీడ్చుకొని పోవును అప్పుడు న్యా
యకర్త నిన్ను బంటుకు అప్పగించును బంటు
౫౯ నిన్ను ఖయిదులో వేసును. నీవు కడపటి కాసు
కూడా తీర్చే పర్యంతమున్ను అక్కడనుంచి రానే
రావని నీతో చెప్పుతున్నానని పలికెను.

## ౧౩ పర్వము.

ఆ కాలమందు అక్కడ వున్న కొందరు పిలా
తు యెవరి రక్తము వారి బలులతో కలిపెనో
౨ ఆ గలిలైయులను గురించి ఆయనతో చెప్పిరి. అం
దుకు యేసు వారితో ప్రత్యుత్తరముగా—ఈ గలి
లైయులు అటువంటి కష్టమును పొందినందున వారే
సమస్తమైన గలిలైయులకంటే పాపులైయున్నారని
౩ మీరు తలస్తున్నారా కాదు అయితే మీరు మారు
మనస్సు పొందక పోతే మీరందరున్ను ఆలాగే
౪ నశింతురని మీతో చెప్పుతున్నాను. మరిన్ని సిలో
యములో వున్న గోపురము యెవరి మీద పడి
వారిని చంపెనో ఆ పద్ధెనిమిదిమందే యెరూశ
లేములో కాపురమున్న వారందరికంటే అపరా
౫ ధులై* యున్నారని తలుస్తున్నారా కాదు అయితే
మీరు మారు మనస్సు పొందక పోతే మీరంద
రున్ను ఆలాగే నశింతురని మీతో చెప్పుతున్నా
నని పలికెను.
౬ మరిన్ని ఆయన యీ యుపమానము వారితో
చెప్పెను యేదంటే—వొక మనుష్యుడు తన ద్రా
క్షల తోటలో వొక అంజూరపు చెట్టు నాటించి
దాని పండ్లు వెతక వచ్చినప్పుడు యేమిన్ని దొరక
లేదు. అప్పుడు ఆయన—ఇదుగో మూడు సంవ ౭
త్సరములనుంచి నేను యీ అంజూరపు చెట్టున
పండ్లు వెతక వస్తున్నాను గాని యేమిన్ని దొరక
లేదు దీని నరికివేయుము యిది భూమిని యెందుకు
వ్యర్థపరుస్తున్నదని తన ద్రాక్షల తోటవానితో
చెప్పెను. అందుకు అతడు—నేను దాని చుట్టూ ౮
తవ్వి గెత్తము వేసే మట్టుకు యీ సంవత్సరమున్ను
వుండనిమ్ము తరువాత అది ఫలిస్తేసరి లేకపోతే ఆటు ౯
మీదట నరికించివేరువు గాని అని ఆయనతో
ప్రత్యుత్తరము చెప్పెను.
మరిన్ని ఆయన సబ్బాతు దినమందు వొక సున ౧౦
గోగులో బోధిస్తూ వున్నప్పుడు యిదుగో పద్ధెని ౧౧
మిది సంవత్సరములనుంచి బలహీనతయొక్క ఆత్మ
గల వొక స్త్రీ వుండెను ఆమె వంగిపోయి యెంత
మాత్రమున్ను తిన్నగా నిలువ లేక పోయెను.
అయితే యేసు ఆమెను చూచి రమ్మని పిలిచి—ఓ ౧౨
స్త్రీ నీవు నీ బలహీనతనుంచి విడుదలపొంది యు
న్నావని ఆమెతో చెప్పి ఆమె మీద చేతులు వేయ
గానే ఆమె తిన్నగా చేయబడి దేవుని మహిమ ౧౩
పరిచెను. అయితే యేసు సబ్బాతు దినమందు ౧౪
స్వస్థపరిచినందున సునగోగుయొక్క అధికారి కోప
గించుకొని—పని చేయ తగిన ఆరు దినములు వున్నవి
గనుక ఆ దినములలోనే స్వస్థపరచబడుటకు రండి
గాని సబ్బాతు దినమందు వద్దని ప్రజలతో ప్రత్యు
త్తరము చెప్పెను. అందుకు ప్రభువు—వేషధారు ౧౫
లారా మీలో ప్రతివాడున్ను సబ్బాతు దినమందు
తన యెద్దునైనా గాడిదనైనా సాలలోనుంచి విప్పి
నీళ్లు తాగించుటకు తీసుకొని పోవును గదా యిదు ౧౬
గో పద్ధెనిమిది సంవత్సరములనుంచి సైతాను కట్టిన
అబ్రాహాముయొక్క కొమార్తెయైన యీమెను
సబ్బాతు దినమందు యీ కట్లలోనుంచి విడిపించ
తగదా అని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను. ఆయన ౧౭
వీటిని చెప్పినప్పుడు ఆయనకు యెదురాడిన వారం
దరున్ను సిగ్గుపడిరి. అయితే ప్రజలందరు ఆయన
చేత చేయబడిన ఘనమైన కార్యములన్నిటిని గు
రించి సంతోషించిరి.
మరిన్ని ఆయన—దేవుని రాజ్యము దేని పోలి ౧౮
యున్నది దేనితో దాని పోల్తును. వొక మను ౧౯
ష్యుడు తీసుకొని తన తోటలో వేసిన ఆవగింజను

* లేక, ఋణస్థులై.

పోలి యున్నది. అది పెరిగి గొప్ప చెట్టు ఆయెను
ఆకాశ పక్షులు దాని కొమ్మల యందు నివాసము
చేసెనని చెప్పెను
౨౦ మరిన్ని ఆయన—దేవుని రాజ్యము దేనితో
పోల్తును. వొక స్త్రీ పట్టుకొని మూడు కుంచముల
౨౧ పిండిలో అంతా పులిసే మట్టుకు దాచి పెట్టిన
పుల్ల పిండిని పోలి యున్నదని చెప్పెను.
౨౨ మరిన్ని ఆయన బోధిస్తున్న యెరూశలేముకు
ప్రయాణమై వెళ్లుతున్న వుండి పట్టణములలో
నున్న గ్రామములలోనున్న తిరుగుతూ వుండెను.
౨౩ మరిన్ని వొకడు—ఓ ప్రభువా రక్షణ పొందే
వారు కొందరేనా అని ఆయనతో పలికెను. అం
౨౪ దుకు ఆయన వారితో చెప్పినదేమంటే—ఇరుకు
ద్వారమున ప్రవేశించుటకు పోరాడండి యెందు
కంటే అనేకులు ప్రవేశించుటకు వెతుకుదురు గాని
వారి వల్ల కాదని నేను మీతో చెప్పుతున్నాను.
౨౫ ఇంటి యజమానుడు లేచి తలుపు వేసినందున మీరు
వెలపటనిలిచి తలుపుకొట్టి—ఓ ప్రభువా ప్రభువా
మా కొరకు తలుపు తీయుమని చెప్పుటకు ఆరంభిం
చినప్పుడు ఆయన—మిమ్మును యెరుగను మీరు యె
క్కడి వారని యేకాలమందు మీతో ప్రత్యుత్త
౨౬ రము చెప్పునో అప్పుడు మీరు—నీ సముఖమందు
మేము భోజనము చేసి తాగి యున్నాము నీవు
మా వీధులలో వుపదేశించితివని చెప్ప సాగుదురు.
౨౭ అయితే ఆయన—మీరు యెక్కడివారు మిమ్మును
యెరుగనని మీతో చెప్పుతున్నాను అన్యాయము
చేసే మీరందరు నాయొద్దనుంచి వెళ్లండని చెప్పును.
౨౮ అబ్రాహామున్ను ఈసాకున్ను యాకోబున్ను సకల
మైన ప్రవక్తలున్ను దేవుని రాజ్యములో వుండుట
యున్ను మీరు వెలపటికి తోయబడుటయున్ను
మీరు చూచేటప్పుడు అక్కడ యేడ్పున్ను పండ్లు
౨౯ కొరుకుటయున్ను కలిగియుండును. మరిన్ని వారు
తూర్పుననుంచిన్ని పడమటినుంచిన్ని వుత్తరమునుం
చిన్ని దక్షిణమునుంచిన్నివచ్చి దేవుని రాజ్యమందు
౩౦ కూర్చుండుదురు. మరిన్ని యిదుగో కడపటి వారి
లో కొందరు మొదటివారున్ను మొదటి వారిలో
కొందరు కడపటివారున్నై యుందురని పలికెను.
౩౧ ఆ దినమందే కొందరు ఫరిసైయులు వచ్చి—
నీవు యిక్కడనుంచి బయిలుదేరి వెళ్లుము యెందు
కంటే హేరోదు నిన్ను చంపుటకు కోరుతున్నా
౩౨ డని ఆయనతో చెప్పిరి. అప్పుడు ఆయన వారి
తో చెప్పినదేమంటే—మీరు వెళ్లి ఆ నక్కతో
చెప్పండి యేమంటే యిదుగో నేడున్ను రేపున్ను
నేను దయ్యములను వెళ్లగొట్టుతున్న ఆరోగ్యము
చేస్తున్న వుండి మూడో రోజున సంపూర్ణము
చేయబడుదును. అయినప్పటికిన్ని నేడున్ను రేపు ౩౩
న్ను యెల్లుండిన్ని నేను వెళ్లుతూ వుండ తగ్గది
యెందుకంటే ప్రవక్త యెరూశలేముకు వెలపట
నశించుట వల్లకాదు. ఓ యెరూశలేమా యెరూ ౩౪
శలేమా ప్రవక్తలను చంపుతున్న నీ యొద్దికి పంప
బడిన వారిని రాళ్లతో కొట్టుతున్న వుండేదానా
కోడి తన రెక్కలకింద తన పిల్లలను యేలాగునో
ఆలాగున నేను నీ పిల్లలను యెన్నోమార్లు చేర్చు
కొనవలెనని యుంటిని అయితే మీరు సమ్మతించ
లేదు. ఇదుగో మీ యిల్లు పాడై మీకు విడువ ౩౫
బడి యున్నది మరిన్ని ప్రభువుయొక్క పేరట
వస్తున్నవాడు ఆశీర్వదించబడును గాక అని మీరు
చెప్పే కాలము వచ్చే పర్యంతమూ నన్ను చూడరని
మీతో నిశ్చయముగా చెప్పుతున్నానని పలికెను.

## ౧౪ పర్వము.

మరిన్ని జరిగినదేమంటే సబ్బాతు దినమందు ౧
ఆయన భోజనము చేయుటకు ఫరిసైయుల ప్రధా
నులలో వొకని యింట్లోకి వెళ్లినప్పుడు వారు ఆయ
నను కనిపెట్టుతూ వుండిరి. అప్పుడు యిదుగో ౨
జలోదర రోగముగల వొక మనుష్యుడు ఆయన
యెదుట వుండెను. అంతట యేసు సబ్బాతు దిన ౩
మందు స్వస్థపరుచుట న్యాయమా అని శాస్త్రుల
తోనున్న ఫరిసైయులతోనున్న ప్రత్యుత్తరముగా
పలికెను. అయితే వారు వూరకుండిరి. అప్పుడు ౪
ఆయన వాని చేరదీసి స్వస్థపరిచి పంపివేసి—మీలో ౫
యెవని గాడిదెయైనా యెద్దయినా గుంటలో పడి
తే సబ్బాతు దినమున దాని పైకి తీయడా అని
వారికి ప్రత్యుత్తరమిచ్చెను. వీటిని గురించి వారు ౬
ఆయనతో ప్రత్యుత్తరము చెప్పలేక పోయిరి.
మరిన్ని పిలువబడినవారు పఙ్క్తిలో మొదటి స్థలము ౭
లు యేర్పరుచుకొనుట చూచి వారితో వొక వుప
మానము చెప్పెను యేమంటే—నీవు యెవనిచేతనై ౮
నా పెండ్లికి పిలువబడినట్టయితే మొదటి స్థలముల
యందు కూర్చుండవద్దు యెందుకంటే వొకవేళ నీ
కంటే ఘనమైనవాడు అతనిచేత పిలువబడునేమో
అప్పుడు నిన్నున్ను అతనిన్ని పిలిచినవాడు వచ్చి—
యీయనకు స్థలమిమ్మని నీతో చెప్పును. అందు ౯
చేతను నీవు సిగ్గుపడి కడపడి స్థలమున కూర్చుండ
సాగుదువు. అయితే నీవు పిలువబడినప్పుడు నిన్ను ౧౦
పిలిచినవాడు వచ్చి—స్నేహితుడా పైచోటుకు వెళ్లు
మని నీతో చెప్పేటట్టు నీవు వెళ్లి కడపటి స్థలమున

కూర్చుండుము అంతట నీతోకూడా కూర్చుని
౧౧ యుండే వారి యెదుట నీకు ఘనము కలుగును యెం
దుకంటే తన్ను తాను హెచ్చించుకొనే ప్రతివా
డున్ను కొద్దిపరచబడును అయితే తన్ను తాను కొద్ది
పరచుకొనేవాడు హెచ్చించబడునని పలికెను.
౧౨ మరిన్ని ఆయన తన్ను పిలిచినవానితో చెప్పిన
దేమంటే—నీవు పగటి విందైనా రాత్రి విందైనా
చేసేటప్పుడు నీ స్నేహితులనైనా నీ సహోదరుల
నైనా నీ బంధువులనైనా ధనవంతులైన నీ పొరు
గింటివారినైనా పిలువవద్దు యెందుకంటే వారున్ను
వొకవేళ నిన్ను తిరిగీ పిలిచినట్టయితే నీకు ప్రత్యు
౧౩ పకారము కలుగునేమో. అయితే నీవు విందు
చేసేటప్పుడు బీదలనున్ను అంగహీనులనున్ను కుంటి
౧౪ వాండ్లనున్ను గుడ్డివాండ్లనున్ను పిలువుము అప్పుడు
నీకు ప్రత్యుపకారము చేయుటకు వారికి యేమిన్ని
లేదు గనుక నీకు భాగ్యమవును యెందుకంటే
నీవు నీతిమంతుల పునరుత్థానమందు ప్రత్యుపకా
రము పొందుదువని పలికెను.
౧౫ అప్పుడు ఆయనతో కూడా పఙ్తియందు కూ
ర్చున్న వారిలో వొకడు వీటిని విని—దేవుని రాజ్య
మందు రొట్టె తినే వాడు భాగ్యవంతుడని ఆయ
౧౬ నతో పలికెను. అందుకు ఆయన వానితో చెప్పిన
దేమంటే—వొక మనుష్యుడు గొప్ప విందు సిద్ధ
౧౭ పరిచి అనేకులను పిలిచెను. విందు కాలమందు
అతడు—యిప్పుడు సమస్తమున్ను సిద్ధమై యున్నది
గనుక రండని పిలువబడిన వారితో చెప్పుటకు
౧౮ తన నౌకరును పంపెను. అయితే వారందరు
క్షమింప చేయుమని యేక మనస్సుతో చెప్ప సా
గిరి. మొదటివాడు అతనితో—నేను వొక పొల
మును కొంటిని నేను అవశ్యముగా బయిలువెళ్లి
దాని చూడవలెను గనుక నా యెడల క్షమింప
౧౯ చేయవలెనని నిన్ను వేడుకొంటున్నాననెను. మరి
యొకడు—నేను అయిదు జతల యెద్లను కొంటిని
గనుక నేను వాటిని పరీక్షించుటకు వెళ్లనై యు
న్నాను నా యెడల క్షమింప చేయ వలెనని వేడు
౨౦ కొంటున్నాననెను. మరి యొకడు—నేను వొక
స్త్రీని వివాహము చేసుకొన్నాను అందుచేతను
౨౧ నేను రాలేననెను. అంతట ఆ నౌకరు తిరిగీ వచ్చి
వీటిని తన యజమానునికి తెలియ చేసెను అప్పుడు
ఆ యింటి యజమానుడు కోపగించి—నీవు త్వరగా
పట్టణపు వీధులలోకిన్ని సందులలోకిన్ని బయిలు
వెళ్లి బీదలనున్ను అంగహీనులనున్ను కుంటివారి
నిన్ని గుడ్డివారినిన్ని యీ లోపటికి తీసుకొని
రమ్మని ఆ నౌకరుతో చెప్పెను. అప్పుడు ఆ నౌక ౨౨
రు—ప్రభువా నీవు ఆజ్ఞాపించిన ప్రకారము జరి
గెను అయితే యింకా స్థలము వున్నదని చెప్పె
ను. అందుకు ఆ యజమానుడు—నాయిల్లు నిం ౨౩
డేకొరకు నీవు రాజమార్గములలోకిన్ని కంచెల
లోకిన్ని బయిలువెళ్లి అక్కడి వారిని లోపటికి
వచ్చుటకు బలవంతము చేయుము యెందుకంటే ౨౪
పిలువబడిన ఆ మనుష్యులలో వొకడైనా నా విం
దు రుచి చూడడని నీతో చెప్పుతున్నానని నౌక
రుతో చెప్పెనని పలికెను.
మరిన్ని విస్తారమైన జనసమూహములు ఆయ ౨౫
నతో వెళ్లుతూ వున్నప్పుడు ఆయన వారి తట్టు
తిరిగి—యెవడైనా నాయొద్దకు వచ్చి తన తండ్రినిన్ని ౨౬
తల్లినిన్ని భార్యనున్ను పిల్లలనున్ను అన్నదమ్ముల
నున్ను అక్కచెల్లెండ్రనున్ను తన ప్రాణమునున్ను
ద్వేషించక పోతే నా శిష్యుడు కానేరడు. అది ౨౭
న్ని గాక తన శిలువను మోసుకొని నన్ను వెంబడిం
చని వాడు నా శిష్యుడు కానేరడు యెందుకంటే ౨౮
మీలో యెవడైనా వొక నగరును కట్టించవలెనని
యుంటే అతడు దాని పునాది వేసి వొక వేళ ౨౯
దాని కొనసాగించుటకు శక్తిలేనందున చూచేవా
రందరున్ను—ఈ మనుష్యుడు కట్టించుటకు మొ ౩౦
దలుబెట్టెను గాని కొనసాగించ లేకపోయెనని
అతని అపహసించక వుండే కొరకు దాని కొనసా
గించుటకు కావలసినది తనకు కలదో లేదో అని
మొదట కూర్చుండి తగులుబడి లెక్క చూచుకొ
నడా. మరిన్ని యే రాజైనా మరియొక రాజుతో ౩౧
యుద్ధము చేయబోయినట్టయితే తన మీదికి యిరు
వై వేలతో వచ్చేవాని పది వేలతో యెదిరించు
టకు శక్తి తనకు కలదో లేదో అని మొదట కూ
ర్చుండి ఆలోచించడా. లేకపోతే అతడు యిం ౩౨
కా దూరముగా వున్నప్పుడే రాయభారులను పంపి
సమాధానము కొరకు అడిగించును. కాబట్టి ఆ ౩౩
ప్రకారమే మీలో యెవడు తనకు కలిగినదంతా
విడిచిపెట్టడో వాడు నా శిష్యుడు కానేరడు.
వుప్పు మంచిది అయితే వుప్పు నిస్సారమైనదైతే ౩౪
దేనివల్ల దానికి రుచి కలుగును. అది భూమి ౩౫
కైనా పెంటకైనా పనికి రాదు గనుక అది బయిట
పోతురు. వినుటకు చెవిగల వాడు వినునుగాక
అని వారితో చెప్పెను.

## ౧౫ పర్వము.

అప్పుడు సమస్తమైన సుంకరులున్ను పాపులు ౧
న్ను ఆయన మాట వినుటకు ఆయన సమీపమునకు

వస్తూ వున్నప్పుడు ఫరిసైయులున్ను శాస్త్రులున్ను
చూచి—వీడు పాపులను చేర్చుకొని వారితో
కూడా భోజనము చేస్తున్నాడని సణుగుకొంటూ
౩ వుండిరి. అయితే ఆయన వారితో యీ యుప
౪ మానము చెప్పెను యేమంటే—మీలో యే మను
ష్యునికైనా నూరు గొర్రెలు కలిగి యున్నప్పుడు
వాటిలో వొకటి తప్పిపోయినట్టయితే తొంభై తొ
మ్మిదింటిని అడవిలో విడిచి తప్పిపోయినది దొరికే
౫ మట్టుకు దాని నిమిత్తము వెళ్లడా. అప్పుడు దాని
కనుగొని సంతోషముతో తన భుజముల మీద
౬ వేసుకొని యింటికి వచ్చి తన స్నేహితులనున్ను
పొరుగు వారినిన్ని పిలిచి—మీరు నాతో కూడా
సంతోషించండి యెందుకంటే తప్పిపోయిన గొ
ర్రెను కనుగొన్నానని వారితో చెప్పును గదా.
౭ అటువలె మారు మనస్సు అక్కరలేని తొంభై
తొమ్మిదిమంది నీతిమంతులకంటే మారు మనస్సు
పొందే వొక పాపిని గురించి ఆకాశమందు సంతో
షము కలుగునని మీతో చెప్పుతున్నాను.
౮ మరిన్ని యే స్త్రీకైనా పది వెండి రూకలు కలిగి
యున్నప్పుడు వాటిలో వొక రూక పోగొట్టుకొం
టే దీపము వెలిగించి యిల్లు తుడిచి అది దొరికే
౯ మట్టుకు జాగ్రతగా వెతకదా. ఆమె దాని కను
గొని తన చెలికత్తెలనున్ను పొరుగువారినిన్ని పిలిచి-
నేను పోగొట్టుకొన్న రూక దొరికెను గనుక నా
తో సంతోషించండని వారితో చెప్పును గదా.
౧౦ ఆలాగే మనస్సు తిప్పుకొనే వొక పాపిని గురించి
దేవుని దూతల యెదుట సంతోషము కలదని మీతో
చెప్పుతున్నాను.
౧౧ మరిన్ని ఆయన చెప్పినదేమంటే—వొక మను
౧౨ ష్యునికి యిద్దరు కుమారులు వుండిరి. వారిలో
చిన్నవాడు—ఓ తండ్రీ ఆస్తిలో నాకు వచ్చే పాలు
యిమ్మని తండ్రితో చెప్పినప్పుడు ఆయన వారికి తన
౧౩ ఆస్తిని పంచి పెట్టెను. కొన్ని దినములైన తరువాత
ఆ చిన్న కుమారుడు సమస్తమున్ను కూర్చుకొని
దూర దేశమునకు ప్రయాణమై వెళ్లి తన ఆస్తిని
౧౪ దుర్వ్యాపారమువల్ల పాడుచేసెను. అదంతా
వ్యయము చేసిన తరువాత ఆ దేశమందు పెద్ద కరువు
౧౫ కలిగినందున అతడు యిబ్బందిపడ సాగెను. అప్పు
డు అతడు వెళ్లి ఆ దేశస్థులలో వొకనికి లోబడి*
యుండెను. అతడు పందులను మేపుటకు తన
౧౬ పొలములలోకి అతని పంపెను. అతడు పందులు
తినే పొట్టుతో తన కడుపు నింపుకొనుటకు ఆశ
పడెను గాని యెవడున్ను అతనికి యేమిన్ని యివ్వ
లేదు. అయితే బుద్ధి వచ్చి అతడు—నా తండ్రి ౧౭
యొద్ద యెంతోమంది కూలివాండ్లకు రొట్టెలు అతి
విస్తారమై యున్నవి అయితే నేను ఆకలివల్ల నశిం
చిపోతున్నాను నేను లేచి నా తండ్రియొద్దికి వెళ్లి—
ఓ తండ్రీ నేను ఆకాశమునకు విరోధముగానున్ను ౧౮
నీ యెదుటనున్ను పాపము చేసియున్నాను యిక
మీదట నీ కుమారుడనని అనిపించుకొనుటకు యో ౧౯
గ్యుడను కాను నన్ను నీ కూలివాండ్లలో వొకని
వలె చేయుమని ఆయనతో చెప్పుదునని అనుకొని
లేచి తన తండ్రి యొద్దికి వెళ్లెను. అయితే అతడు ౨౦
యింకా దూరముగా వున్నప్పుడు అతని తండ్రి
అతని చూచి కనికరించి పరుగెత్తి అతని మెడమీద
పడి అతని ముద్దు పెట్టుకొనెను. అప్పుడు ఆ ౨౧
కుమారుడు—ఓ తండ్రీ నేను ఆకాశమునకు విరో
ధముగానున్ను నీ యెదుటనున్ను పాపముచేసి యు
న్నాను యికమీదట నీ కుమారుడనని అనిపించుకొ
నుటకు యోగ్యుడను కానని ఆయనతో పలికెను.
అయితే తండ్రి—ప్రధాన వస్త్రమును తెచ్చి యిత ౨౨
నికి తొడిగించి యితని చేతికి వుంగరము పెట్టి
పాదములకు చెప్పులు తొడిగించండి. మరిన్ని ౨౩
కొవ్విన దూడను తీసుకొనివచ్చి కోయండి మనము
తిని సంభ్రమపడుదాము యెందుకంటే యీ నా ౨౪
కుమారుడు చనిపోయి తిరిగీ బ్రతికెను తప్పిపోయి
దొరికెనని తన నౌకరులతో చెప్పెను. అప్పుడు ౨౫
వారు సంభ్రమపడ సాగిరి. అయితే ఆయన పెద్ద
కుమారుడు పొలములో వుండెను గనుక అతడు
వస్తూ యింటికి సమీపించినప్పుడు వాద్యమున్ను ౨౬
నాట్యమున్ను విని నౌకరులలో వొకని పిలిచి—
యివి యేమిటి అని అడిగెను. ఆ నౌకరు అతని ౨౭
తో నీ తమ్ముడు వచ్చెను గనుక అతడు సురక్షిత
ముగా చేరినందున నీ తండ్రి కొవ్విన దూడను
కోయించి యున్నాడని చెప్పెను. అయితే అతడు ౨౮
కోపగించి లోపటికి వచ్చుటకు సమ్మతించ లేదు
గనుక అతని తండ్రి వెలపటికి వచ్చి అతని బతిమా
లుకొనెను. అయితే అతడు—యిదుగో యిన్ని ౨౯
సంవత్సరములనుంచి నేను నిన్ను సేవిస్తున్నాను నీ
ఆజ్ఞను నేను యెప్పుడున్ను మీరలేదు. అయిన
ప్పటికిన్ని నేను నా స్నేహితులతో సంభ్రమపడే
టట్టు నాకు యెన్నడున్ను వొక మేక పిల్లనైనా

* లేక, వొకనితో కలుసుకొని.

౩౦ యిన్వలేదు. అయితే నీ ఆస్తిని వేశ్యలతోకూడా
తినివేసిన యీ నీ కుమారుడు రాగానే వీనికొరకు
కొవ్విన దూడను కోయించితివని తండ్రితో ప్రత్యు
౩౧ త్తరము చెప్పెను. అందుకు ఆయన—కుమారుడా
౩౨ నీవు యెల్లప్పుడున్ను నాతో కూడా వున్నావు నా
వన్నిన్ని నీవై యున్నవి మనము సంభ్రమపడి సం
తోషించుట యుక్తమే యెందుకంటే నీ తమ్ముడైన
యితడు చనిపోయి తిరిగీ బ్రతికెను—తప్పిపోయి
దొరికెనని అతనితో చెప్పెననెను.

## ౧౬ పర్వము.

మరిన్ని ఆయన తన శిష్యులతో చెప్పినదేమం
టే—ధనవంతుడైన వొక మనుష్యుని యొద్ద వొక
గృహనిర్వాహకుడు వుండెను. వాడు అతని ఆస్తిని
పాడు చేస్తున్నాడని వాడు అతని యొద్ద నిందించ
౨ బడెను. అప్పుడు అతడు వాని పిలిపించి—యెం
దుచేత నిన్ను గురించి యిది విన్నాను నీ నిర్వాహ
కత్వపు లెక్కను అప్పగించుము యెందుకంటే నీవు
యికమీదట నిర్వాహకుడవై యుండరాదని వాని
౩ తో చెప్పెను. అయితే ఆ గృహనిర్వాహకుడు తన
లో తాను—నా యజమానుడు యీ నిర్వాహకత్వ
మునుంచి నన్ను తప్పించి వేస్తున్నాడు గనుక నేను
యేమి చేతును నేను త్రవ్వ లేను భిక్షమెత్తుటకు
౪ సిగ్గు పడుతున్నాను. నేను నిర్వాహకత్వమునుంచి
తప్పించి వేయబడేటప్పుడు వారు నన్ను తమ యిం
డ్లలోకి చేర్చుకొనే కొరకు యేమి చేయ వలెనో
అది నాకు తెలుసునని అనుకొని తన యజమానుని
౫ ఋణస్థులలో ప్రతివానిన్ని పిలిపించి—నీవు నా
యజమానునికి యెంత అచ్చి యున్నావని మొదటి
౬ వానితో పలికెను. అందుకు వాడు—నూరు మణు
గుల నూనె అని చెప్పినప్పుడు—నీవు నీ చీటి తీసు
కొని త్వరగా కూర్చుండి యేభై అని వ్రాసుకొమ్మని
౭ వానితో చెప్పెను. తరువాత అతడు—నీవు యెంత
అచ్చి యున్నావని మరి యొకనితో పలికెను అం
దుకు వాడు—నూరు తూముల గోధుములని చెప్పిన
ప్పుడు వానితో—నీవు నీ చీటి తీసుకొని యెనభై
౮ అని వ్రాసుకొమ్మని చెప్పెను. అన్యాయమైన ఆ
గృహనిర్వాహకుడు యుక్తిగా జరిగించెనని అతని
యజమానుడు అతని మెచ్చెను యెందుకంటే వెలు
గుయొక్క కుమారులకంటే యీ లోకముయొక్క
కుమారులు తమ తరములో యుక్తిమంతులై యు
౯ న్నారు. మరిన్ని మీరు * వదిలిపోయినప్పుడు
వారు నిత్యమైన గుడారములలో మిమ్మును చేర్చు
కొనే కొరకు అన్యాయపు సిరివల్ల మీకు మీరే
స్నేహితులను చేసుకొనండి అని మీతో చెప్పుతు
న్నాను. మిక్కిలి కొంచెములో నమ్మకముగా ౧౦
వుండే వాడు యెక్కువలోనున్ను నమ్మకముగా వుం
డును. మరిన్ని మిక్కిలి కొంచెములో అన్యాయ
ముగా వుండే వాడు యెక్కువలోనున్ను అన్యాయ
ముగా వుండును. కాబట్టి మీరు అన్యాయమైన ౧౧
సిరిలో నమ్మకముగా వుండకపోతే సత్యమైనది యె
వడు మీ వశము చేసును. మీరు పరుని సొమ్ము ౧౨
యందు నమ్మకముగా వుండక పోతే మీ స్వంత
మైనది మీకు యెవడు అప్పగించును. యే నౌక ౧౩
రున్ను యిద్దరు యజమానులను సేవించలేడు యెం
దుకంటే వాడు వొకని యందు ద్వేషించి మరి
యొకని ప్రేమించును లేక వొకని యందు భక్తికలిగి
మరియొకని అలక్ష్యపెట్టును మీరు దేవునిన్ని సిరి
నిన్ని సేవించలేరని చెప్పెను.

మరిన్ని లుబ్ధులైన ఫరిసైయులున్ను యీ మాట ౧౪
లన్నిన్ని విని ఆయనను యెగతాళిచేసిరి. అప్పుడు ౧౫
ఆయన—మనుష్యుల యెదుట మిమ్మును మీరే నీతి
మంతులనుగా చేసుకొంటున్నారు అయితే మీ
హృదయములను దేవుడు యెరిగి యున్నాడు యెం
దుకంటే మనుష్యులలో గొప్పగా యెంచబడినది
యేదో అది దేవుని దృష్టికి అసహ్యమైనది. యో ౧౬
హాను పర్యంతము ఆజ్ఞాప్రమాణమున్ను ప్రవక్తలున్ను
వుండిరి అప్పటినుంచి దేవుని రాజ్యపు సువార్త
ప్రకటించబడుతున్నది ప్రతి వాడున్ను అందులో
బలవంతముగా చొరబడుతున్నాడు. అయితే ౧౭
ఆజ్ఞాప్రమాణములో రవంతైనా తప్పి పోవుటకం
టే ఆకాశమున్ను భూమిన్ని గతించి పోవుట సుళు
వుగా వుండును.

ఎవడైనా తన భార్యను విడిచి మరి యొకతెను ౧౮
వివాహము చేసుకొంటే వాడు వ్యభిచరించినవాడు.
మరిన్ని పెనిమిటి విడిచిన దాని యెవడైనా వివా
హము చేసుకొంటే అతడు వ్యభిచరించినవాడు.

అయితే ధనవంతుడైన వొక మనుష్యుడు వుం ౧౯
డెను. అతడు వూదారంగు బట్టలున్ను సన్నపు
నార బట్టలున్ను వేసుకొని ప్రతిదినమున్ను సంభ్ర
మముగా సుఖించే వాడు. మరిన్ని లాజరనే ౨౦
పేరు గల వొక బీదవాడు వుండెను. అతడు కురు
పులతో నిండినవాడై ధనవంతుని బల్ల మీదనుంచి ౨౧
పడే ముక్కలతో ఆకలి తీర్చుకొనుటకు కోరు
తూ అతని ద్వారముదగ్గర వేయబడెను. అంతే

* లేక, అది.

కాకుండా కుక్కలు వచ్చి అతని కురుపులు నాకె
౨౨ ను. అంతట జరిగినదేమంటే ఆ బీదవాడు చని
పోయి దూతలచేత అబ్రాహాముయొక్క రొమ్ము
మీదికి కొంచుపోబడెను. ఆ ధనవంతుడున్ను
౨౩ చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడు అతడు
అదృశ్యలోకములో వేదనపడుతూ తన కన్నులెత్తి
దూరమునుంచి అబ్రాహామునున్ను ఆయన రొమ్ము
౨౪ మీది లాజరునున్ను చూచి—తండ్రియైన ఓ అబ్రా
హామా నాయందు కనికరించి లాజరు తన వేలు
కొసను నీళ్లలోముంచి నా నాలుకను చల్లాచుట
టకు అతని పంపుము యెందుకంటే నేను యీ
మంటలో యాతనపడుతున్నానని కంఠమెత్తి పలికె
౨౫ ను. అందుకు అబ్రాహాము—కుమారుడా నీవు నీ
జీవితకాలమందు నీ మంచి వస్తువులను పొందితివి
లాజరు ఆలాగే చెడ్డ వస్తువులను పొందెనని జ్ఞాప
కము తెచ్చుకొనుము. అయితే యిప్పుడు అతడు
యిక్కడ నెమ్మది పొందుతున్నాడు నీవు వేదన
౨౬ పడుతున్నావు. ఇంతేకాకుండా యిక్కడనుంచి
మీ యొద్దికి దాటుటకు యిచ్ఛయించేవారు దాట
నేరకనున్ను అక్కడినారు మా యొద్దికి దాటక
నున్ను వుండేకొరకు మాకున్ను మీకున్ను మధ్యను
మహాగాధము స్థాపించబడి యున్నదని చెప్పెను.
౨౭ అప్పుడు అతడు—ఓ తండ్రీ ఆలాగైతే నాకు అయి
౨౮ దుగురు సహోదరులు వున్నారు గనుక వారుకూ
డా యీ వేదన స్థలమునకు రాకవుండేకొరకు వా
రికి సాక్ష్యమిచ్చుటకు నా తండ్రియింటికి అతని
పంపవలెనని నిన్ను వేడుకొంటున్నానని చెప్పెను.
౨౯ అందుకు అబ్రాహాము—వారికి మోశేయున్ను
ప్రవక్తలున్ను వున్నారు వారి మాటలు వినవలెనని
౩౦ అతనితో చెప్పినప్పుడు అతడు—తండ్రియైన ఓ
అబ్రాహామా ఆలాగుకాదు అయితే చనిపోయిన
వారిలోనుంచి వొకడు వారి యొద్దికి వెళ్లినట్టయితే
౩౧ వారు మనస్సు తిప్పుకొందురని పలికెను. అం
దుకు ఆయన—మోశేయున్ను ప్రవక్తలున్ను పలికిన
మాటలు వారు వినకపోతే చనిపోయిన వారిలో
నుంచి వొకడు లేచినప్పటికిన్ని వారు నమ్మరని అత
నితో చెప్పెననెను.

## ౧౭ పర్వము.

మరిన్ని ఆయన తన శిష్యులతో చెప్పినదేమం
టే—ఆతంకములు రాకపోవుట అసాధ్యమై యు
న్నది అయితే యెవనివల్ల వచ్చునో వానికి శ్రమ!
౨ వాని మెడకు తిరగటి రాయి కట్టబడి సముద్రము
లో పడద్రోయబడితే యీ చిన్నవారిలో వొకనికి
ఆతంకము కలుగ చేయుటకంటే వానికి మేలై
యుండును. మీకు మీరే జాగ్రతపడండి నీ ౩
సహోదరుడు నీకు విరోధముగా తప్పుచేసినట్ట
యితే అతని గద్దించుము అతడు మనస్సు తిప్పు
కొంటే అతని క్షమించుము. మరిన్ని అతడు వొక ౪
దినమున యేడుమార్లు నీకు విరోధముగా తప్పుచేసి
ఆ దినమున యేడుమార్లున్ను నీ తట్టు తిరిగి—పశ్చా
త్తాపపడుతున్నానని చెప్పితే అతని క్షమించ
వలెనని చెప్పెను.
మరిన్ని అపొస్తలులు—మాకు యెక్కువ విశ్వా ౫
సము దయచేయుమని ప్రభువుతో పలికిరి. అం ౬
దుకు ప్రభువు—మీరు ఆవగింజంత విశ్వాసము
గలవారైతే—నీవు వేరుతో పెల్లగించబడి సముద్ర
ములో నాటబడుదువుగాక అని యీ మేడి చెట్టు
తో చెప్పేటప్పుడు అది మీకు విధేయమవును.
అయితే మీలో యెవనికైనా దున్నేవాడేగాని మే ౭
పేవాడేగాని వొక నౌకరు కలిగియుంటే అతడు—
నీవు యిప్పుడే వెళ్లి భోజనము చేయుమని పొలము
లోనుంచి వచ్చినవానితో చెప్పునా కాదు అయి ౮
తే—నేను రాత్రి భోజనము చేయుటకు యేమైనా
సిద్ధపరిచి నడుము కట్టుకొని నేను అన్న పానములు
చేసే పర్యంతమున్ను నా పరిచర్య చేయుము ఆ
తరువాత నీవు అన్నపానములు చేయ వచ్చునని
వానితో చెప్పును గదా. ఆ నౌకరు తనకు విధించ ౯
బడిన వాటిని చేసినందున అది దయ అని అతడు
వాని మెచ్చునా ఆలాగు తోచదు. ఆటువలె ౧౦
మీరున్ను మీకు విధించబడినవన్నిన్ని చేసిన తరు
వాత—మేము పనికిమాలిన నౌకరులమై యున్నా
ము యెందుకంటే మేము చేయతగిన వాటినే చేసి
యున్నామని పలుకండనెను.
మరిన్ని ఆయన యెరూశలేముకు ప్రయాణమై ౧౧
వెళ్లుతూ వుండగా జరిగినదేమంటే ఆయన సమ
రైయ గలిలైయ దేశముల మధ్యనుంచి వెళ్లెను.
ఆయన వొక గ్రామములోకి వెళ్లుతూ వున్నప్పుడు ౧౨
కుష్ఠరోగులు పదిమంది మనుష్యులు ఆయనకు యె
దురుగా వచ్చి దూరముగా నిలిచి కంఠమెత్తి—ఓ ౧౩
యేసూ కర్తా మమ్మును కరుణించుమని పలికిరి.
ఆయన వారిని చూచి మీరు వెళ్లి మిమ్మును యాజ ౧౪
కులకు అగుపరుచుకొనండని వారితో చెప్పెను.
వారు వెళ్లుతూ వుండగా వారికి శుద్ధియైనది. అ ౧౫
యితే వారిలో వొకడు తనకు స్వస్థత కలుగుట
చూచి గొప్ప శబ్దముతో దేవుని మహిమపరుస్తూ
తిరిగి వచ్చి తన కృతజ్ఞత ఆయనకు తెలుపుతూ ౧౬
ఆయన పాదముల యొద్ద సాగిలపడెను. అతడు
సమరైయుడై యుండెను. అందుకు యేసు—పది ౧౭

మంది శుద్ధి పొందిరి గదా ఆ తొమ్మండుగురు యె
౧౮ క్కడ వున్నారు యీ పరదేశి గాక దేవుని మహి
మపరుచుటకు తిరిగి వచ్చిన వాడెవడున్ను అగుప
౧౯ డలేదని ప్రత్యుత్తరమిచ్చి అతనితో—నీవు లేచి
పొమ్ము నీ విశ్వాసము నిన్ను రక్షించెనని పలికెను.
౨౦ మరిన్ని దేవుని రాజ్యము యెప్పుడు వచ్చునని
ఫరిసైయులు ఆయనను అడిగినప్పుడు ఆయన—
౨౧ దేవుని రాజ్యము బాహాటముగా రాదు. అదిన్ని
గాక—యిక్కడ చూడు అక్కడ చూడు అని
చెప్పరు యెందుకంటే యిదుగో దేవుని రాజ్యము
మీ మధ్యను వున్నదని వారితో ప్రత్యుత్తరము
చెప్పెను.
౨౨ మరిన్ని ఆయన—యెప్పుడు మనుష్య కుమారుని
దినములలో వొక (దినమును) చూడ వలెనని మీరు
కోరుదురో ఆ దినములు వచ్చును అయితే మీరు
౨౩ దాని చూడరు. అప్పుడు వారు—యిక్కడ చూడు
అక్కడ చూడు అని మీతో పలికితే మీరు వారి
౨౪ యొద్దికి వెళ్లకండి వారిని వెంబడించకండి యెందు
కంటే ఆకాశము కింద వొక వైపు నుంచి మెరిసే
మెరుపు ఆకాశము కింద మరియొక వైపు మట్టుకు
యేలాగు ప్రకాశించునో ఆలాగు మనుష్య కుమా
౨౫ రుడు తన దినమున వుండును. అయితే ఆయన
ముందుగా అనేక కష్టములు పొంది యీ వంశము
౨౬ వల్ల విసర్జించబడవలెను. మరిన్ని నోవహు దిన
ములలో యేలాగు జరిగెనో ఆలాగు మనుష్య
౨౭ కుమారుని దినములలోనున్ను వుండును. నోవహు
ఆ నావలోకి వెళ్లిన దినము మట్టుకు వారు తింటు
న్ను తాగుతున్ను పెండ్లి చేసుకొంటున్ను పెండ్లికి
యివ్వబడుతున్ను వుండిరి. అప్పుడు జలప్రళ
యము వచ్చి వారినందరినిన్ని నాశనము చేసెను.
౨౮ ఆలాగున లోతుయొక్క దినములలో కూడా జరిగి
నట్టు వుండును. వారు తింటున్ను తాగుతున్ను
కొంటున్ను అమ్ముతున్ను నాటుతున్ను యిండ్లను
౨౯ కట్టుతున్ను వుండిరి. అయితే లోతు సొదొమనే
పట్టణములోనుంచి బయులువెళ్లిన దినమందు ఆకా
శమునుంచి అగ్నిన్ని గంధకమున్ను కురిసి వారి
౩౦ నందరినిన్ని నాశనము చేసెను. ఆ ప్రకారమే
మనుష్యకుమారుడు ప్రత్యక్షమయే దినమందు వుం
౩౧ డును. ఆ దినమున యెవడైనా మేడమీద వున్న
ప్పుడు అతని సామగ్రి యింట్లో వున్నట్టయితే అత
౩౨ డు దాని తీసుకొని వెళ్లుటకు దిగకూడదు. ఆలాగే
౩౩ పొలములో వుండేవాడు తిరిగి రాకూడదు. లో
తుయొక్క భార్యను జ్ఞాపకము చేసుకొనండి. తన
ప్రాణము రక్షించుకొనుటకు వెతికే వాడెవడో
వాడు దాని పోగొట్టుకొనును దాని పోగొట్టుకొనే
వాడెవడో వాడు దాని కాపాడుకొనును. ఆ ౩౪
రాత్రియందు యిద్దరు వొక్క మంచము మీద వు
న్నప్పుడు వారిలో వొకడు కొంచుపోబడును మరి
యొకడు విడువబడును. ఇద్దరు వొక్క తిరగలి ౩౫
విసురుతూ వున్నప్పుడు వొకతె కొంచుపోబడును
వొకతె విడువబడును. ఇద్దరు పొలములో వున్న ౩౬
ప్పుడు వొకడు కొంచుపోబడును వొకడు విడువ
బడును అని మీతో చెప్పుతున్నానని తన శిష్యు
లతో పలికెను. అందుకు వారు—ఓ ప్రభువా ౩౭
యెక్కడనని ఆయనతో ప్రత్యుత్తరము పలికినం
దుకు ఆయన—పీనుగ యెక్కడనో అక్కడ గద్దలు
కూడునని వారితో చెప్పెను.

## ౧౮ పర్వము.

మరిన్ని మనుష్యులు విసుకకుండా నిత్యమున్ను ౧
ప్రార్థన చేయవలెననే దానికి ఆయన వారితో
వొక వుపమానము చెప్పెను. అది యేదంటే— ౨
వొక పట్టణములో దేవునికి భయపడక మనుష్యు
లను లక్ష్యపెట్టని వొక న్యాయాధిపతి యుండెను.
మరిన్ని ఆ పట్టణములో వొక విధవ వుండెను. ౩
ఆమె అతని యొద్దికి వచ్చి—నా ప్రతివాదికిన్ని
నాకున్ను న్యాయము తీర్చుమని చెప్పినప్పుడు అత
నికి కొంత కాలము మట్టుకు మనస్సు లేక పోయె
ను. అయితే ఆ తరువాత అతడు—నేను దేవునికి ౪
భయపడక మనుష్యులను లక్ష్యము చేయనప్పటి
కిన్ని యీ విధవ నన్ను ఆయాసపెట్టుతున్నది ౫
గనుక ఆమె నిత్యమున్ను వచ్చి నన్ను విసికించక
వుండేకొరకు ఆమెను గూర్చి న్యాయము తీర్తు
నని తనలోతాను అనుకొనెను. మరిన్ని ప్రభువు ౬
చెప్పినదేమంటే—ఆ అన్యాయమైన అధిపతి చె
ప్పిన మాట వినండి. దేవుడు తాను యేర్పరచు ౭
కొన్న వారు దివా రాత్రులు తన్ను పిలిచి వేడు
కొంటూ వున్నప్పుడు వారి విషయమందు దీర్ఘ
శాంతుడైనప్పటికిన్ని వారికి న్యాయము తీర్చడా.
ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చునని ౮
మీతో చెప్పుతున్నాను. అయినప్పటికిన్ని మను
ష్య కుమారుడు వచ్చేటప్పుడు ఆయన భూమి మీద
యీ విశ్వాసము కనుగొనునా అని పలికెను.
మరిన్ని తామే నీతిమంతులమని తమ్మును నమ్ము ౯
కొని యితరులను తిరస్కరించే కొందరితో ఆయన
యీ వుపమానము చెప్పెను—ఇద్దరు మనుష్యులు
ప్రార్థన చేయుటకు గుడికి వెళ్లిరి. వారిలో ౧౦
వొకడు ఫరిసైయుడు మరి యొకడు సుంకరి. ఆ ౧౧
ఫరిసైయుడు నిలువబడి—ఓ దేవుడా నేను చోరు

లున్ను అన్యాయస్థులున్ను వ్యభిచారులున్నైన యు
న్న యితర మనుష్యుల వలెనైనా యీ సుంకరివలె
నైనా వుండనందున నిన్ను స్తోత్రము చేస్తున్నాను.
౧౨ వారమునకు రెండు మారులు వుపవాసము చేస్తున్న
నేను సంపాదించే అన్నిటిలో పదోవంతు చెల్లిస్తు
న్ను వున్నానని తనలో తాను ప్రార్థన చేసెను.
౧౩ అయితే ఆ సుంకరి దూరముగా నిలిచి ఆకాశము
తట్టు కన్నులు యెత్తుటకైనా ధైర్యము చాలక తన
రొమ్మును కొట్టుకొని—ఓ దేవుడా పాపినైన నా
౧౪ యందు కరుణించుమని పలికెను. అతని కంటే
యితడు నీతిమంతుడని తీర్చబడి తన యింటికి
వెళ్లెనని మీతో చెప్పుతున్నాను యెందుకంటే
తన్నుతాను హెచ్చించుకొనేవాడు తగ్గించబడు
ననిన్ని తన్నుతాను తగ్గించుకొనేవాడు హెచ్చించ
బడుననిన్ని చెప్పెను.
౧౫ మరిన్ని ఆయన వారిని ముట్టేకొరకు ఆయన
యొద్దికి వారు శిశువులనున్ను తీసుకొని వచ్చిరి.
అయితే ఆయన శిష్యులు దాని చూచి వారిని
౧౬ గద్దించిరి. అయితే యేసు వారిని తన యొద్దికి
పిలిచి—చిన్న పిల్లలను నా యొద్దికి రానివ్వండి
వారిని ఆతంక పరచకండి యెందుకంటే దేవుని
౧౭ రాజ్యము యీలాటివారిదై యున్నది. చిన్న పిల్ల
వలె దేవుని రాజ్యమును అంగీకరించని వాడెవడో
వాడు దానిలో యెంత మాత్రమున్ను ప్రవేశించ
డని మీతో నిశ్చయముగా చెప్పుతున్నాననెను.
౧౮ మరిన్ని వొక అధికారి ఆయనను చూచి—ఓ
మంచి బోధకుడా నేను నిత్య జీవమును పొందే
౧౯ కొరకు యేమి చేయవలెనని అడిగెను. అందుకు
యేసు—నన్ను మంచివానిగా యెందుకు చెప్పుతు
న్నావు దేవుడొకడే గాని మరి యెవడున్ను మంచి
౨౦ వాడు కాడు. వ్యభిచరించ వద్దు నరహత్యచేయ
వద్దు దొంగిలవద్దు అబద్ధపు సాక్ష్యము పలుకవద్దు
నీ తండ్రినిన్ని నీ తల్లినిన్ని సన్మానించుమనే ఆజ్ఞ
౨౧ లను యెరుగుదువని వానితో చెప్పెను. అందుకు
వాడు—వీటినన్నిటినిన్ని నా బాల్యమునుంచీ గైకొ
౨౨ ని యున్నానని చెప్పెను. అయితే యేసు వీటిని
విని—యింకా వొకటి నీకు కొదువగా వున్నది
నీకు కలిగినవన్నిన్ని అమ్మి బీదలకు యిమ్ము అప్పుడు
ఆకాశములో నీకు ధనము కలిగి యుండును.
మరిన్ని నీవు వచ్చి నన్ను వెంబడించుమని అతనితో
౨౩ చెప్పెను. అయితే అతడు వీటిని విని మిక్కిలి
దుఃఖపడెను యెందుకంటే అతడు మిక్కిలి ధనవం
౨౪ తుడై యుండెను. అప్పుడు యేసు అతడు మిక్కిలీ
దుఃఖపడుట చూచి—ధనికులు యెంతో దుర్లభ
ముగా దేవుని రాజ్యమందు ప్రవేశింతురు. ధని ౨౫
కుడు దేవుని రాజ్యమందు ప్రవేశించుటకంటే
సూది బెజ్జములో వుంటె దూరుట సులువని చెప్పె
ను. దాని విన్నవారు—అలాగైతే యెవడు రక్షణ ౨౬
పొంద గలడని పలికిరి. అందుకు ఆయన—మను ౨౭
ష్యులకు అసాధ్యమైనవి దేవునికి సాధ్యమైనవని
చెప్పెను.
అప్పుడు పేతురు యిదుగో మేము సమస్తము ౨౮
న్ను విడిచి నిన్ను వెంబడించితిమని పలికెను. అం ౨౯
దుకు ఆయన—దేవుని రాజ్యముకొరకు యింటి
నైనా తలిదండ్రులనైనా అన్నదమ్ములనైనా భార్య
నైనా పిల్లలనైనా విడిచి యీ కాలమందు చాలా ౩౦
రెట్లు యెక్కువనున్ను వచ్చే లోకమందు నిత్య
జీవమునున్ను పొందని వాడెవడున్ను లేడని మీతో
నిజమే చెప్పుతున్నానని వారితో పలికెను.
అప్పుడు ఆయన పన్నెండుమందిని పిలిచి— ౩౧
ఇదుగో యెరూశలేముకు వెళ్లుతున్నాము ప్రవక్తల
చేత మనుష్య కుమారుని గురించి వ్రాయబడినవ
న్నిన్ని నెరవేర్చబడును యెందుకంటే ఆయన ౩౨
అన్యజనులకు అప్పగించబడి అపహాస్యమున్ను అవ
మానమున్ను పొంది వుమ్మివేయబడును. మరిన్ని ౩౩
వారు ఆయనను కొరడాతో కొట్టి చంపుదురు
ఆయన మూడో దినమున తిరిగీ లేచునని చెప్పెను.
అయితే వారు వీటిలో వొకటైనా గ్రహించలేదు. ౩౪
ఈ మాట వారికి మరుగుచేయబడెను చెప్పబడినవి
వారికి బోధపడలేదు.
తర్వాత ఆయన యెరిఖో అనే పట్టణమునకు ౩౫
సమీపముగా చేరినప్పుడు జరిగినదేమంటే యెవ
డో వొక గుడ్డివాడు దారిలో కూర్చుండి అడుగు
కొంటూ వుండెను. అతడు దాటిపోయే సమూహ ౩౬
ముయొక్క (చప్పుడు) విని—యిది యేమని అడిగి
నప్పుడు వారు—నజరేయుడైన యేసు యీలాగు ౩౭
వెళ్లుతున్నాడని అతనితో చెప్పిరి. అప్పుడు అత ౩౮
డు—దావీదు కుమారుడవైన యేసూ నన్ను కరుణిం
చుమని కంఠమెత్తి పలికెను. అయితే అతడు వూరు ౩౯
కొనే కొరకు ముందర నడిచేవారు అతని గద్దించిరి
అయినప్పటికిన్ని అతడు మరీ యెక్కువగా—ఓ
దావీదు కుమారుడా నన్ను కరుణించుమని కంఠ
మెత్తి పలికెను. అప్పుడు యేసు నిలిచి అతని తన ౪౦
యొద్దికి తీసుకొని రమ్మని ఆజ్ఞాపించెను అతడు దగ్గి
రికి వచ్చినప్పుడు ఆయన—నేను నీకు యేమి చేయ
కోరుతున్నావని అడిగెను. అందుకు వాడు—ఓ ౪౧
ప్రభువా నేను దృష్టిపొందుటకని చెప్పినప్పుడు
యేసు అతనితో—దృష్టిపొందుము నీ విశ్వాసము ౪౨

౪౩ నిన్ను రక్షించెనని చెప్పెను. వెంటనే అతడు
దృష్టి గలవాడై దేవుని మహిమపరుస్తూ ఆయనను
వెంబడించెను మరిన్ని ప్రజలందరూ దాని చూచి
దేవుని స్తుతించిరి.

## ౧౯ పర్వము.

తరువాత ఆయన యెరిఖో అనే పట్టణమందు
ప్రవేశించి దానిలోనుంచి వెళ్లుతూ వున్నప్పుడు
౨ యిదుగో పెద్ద సుంకరిన్ని ధనికుడున్నయిన జక్క
౩ య్య అనే పేరుగల మనుష్యుడు వుండెను. అత
డు యేసు యేలాటివాడో చూడ వలెనని కోరెను.
అయితే పొట్టివాడైనందున సమూహములోనుంచి
౪ (చూడ) లేక పోయెను. అప్పుడు అతడు ముం
దుగా పరుగెత్తి ఆయన ఆలాగు రాబోయెను గనుక
ఆయనను చూచుటకు వొక మేడిచెట్టు యెక్కెను.
౫ యేసు ఆ చోటుకు వచ్చినప్పుడు కన్నులెత్తి అతని
చూచి—ఓ జక్కయ్యా త్వరగా దిగుము యెందుకం
టే నేను నీ యింట్లో నేడు వుండవలెనని అతని
౬ తో చెప్పెను. అప్పుడు అతడు త్వరగా దిగి
౭ సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. అంద
రున్ను దాని చూచి యీయన పాపియైన మను
ష్యునియొద్ద అతిథియై యుండుటకు వెళ్లెనని సణు
౮ గుకొనిరి. అంతట జక్కయ్య నిలిచి—ఇదుగో ప్ర
భువా నా ఆస్తిలో సగము బీదలకు యిస్తున్నాను
నేను యెవని యొద్దనైనా అన్యాయముగా దేనినై
నా పుచ్చుకొనియుంటే అతనికి నాలుగంతలు తిరిగి
౯ యిస్తున్నానని ప్రభువుతో చెప్పెను. అందుకు
యేసు—నేడు రక్షణ యీ యింటికి వచ్చెను యెం
౧౦ దుకంటే యితడు కూడా అబ్రాహాముయొక్క
కుమారుడు యెందుకంటే నశించినదాని వెతికి
రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతని
తో చెప్పెను.

౧౧ వారు వీటిని విన్నప్పుడు తాను యెరూశలే
ముకు సమీపముగా వుండుట వల్లనున్ను దేవుని
రాజ్యము వెంటనే అగుపడబోవునని వారికి తో
చుట వల్లనున్ను ఆయన మరియొక వుపమానము
౧౨ చెప్పెను. కాబట్టి ఆయన చెప్పినదేమంటే—రాజ
కుమారుడు* వొక రాజ్యమును సంపాదించుకొని
తిరిగీ రావలెనని దూరదేశమునకు ప్రయాణమై తన
౧౩ నౌకరులను పదిమందిని పిలిచి వారికి పది మినా
లు† యిచ్చి—నేను వచ్చేపర్యంతము వ్యాపారము
౧౪ చేయండని వారితో చెప్పెను. అయితే ఆయన
పట్టణస్థులు ఆయనయందు ద్వేషపడి—యితడు మా

మీద రాజై యుండుట మాకు యిష్టములేదని ఆయన
వెనుకను రాయభారము పంపిరి. ఆయన ఆ రా ౧౫
జ్యమును సంపాదించి తిరిగీ వచ్చినప్పుడు జరిగినదే
మంటే—ప్రతివాడున్ను యే యే వ్యాపారము జరి
గించెనో తెలుసుకొనుటకు తాను ద్రవ్యము యి
చ్చిన నౌకరులను తన యొద్దికి పిలువుమని చెప్పెను.
మొదటివాడువచ్చి—ఓ ప్రభువా నీ మినావల్ల మరి ౧౬
పది మినాలు లభించినవని పలికెను. అందుకు ౧౭
ఆయన—భళా! మంచి నౌకరువు. నీవు కొద్దిలో
నమ్మకముగా వున్నావు గనుక నీవు పది పట్టణ
ములమీద అధికారము గలవాడవై యుండుమని
అతనితో చెప్పెను. అప్పుడు రెండోవాడు ౧౮
వచ్చి—ఓ ప్రభువా నీ మినావల్ల అయిదు మినా
లైనవని చెప్పెను. ఆయన—నీవు కూడా అయిదు ౧౯
పట్టణములమీద వుండుమని అతనితోనున్ను చెప్పె
ను. అప్పుడు మరియొకడు వచ్చి—ఓ ప్రభువా ౨౦
యిదుగో నీ మినా—అది నేను రుమాలున కట్టి
యుంచినాను యెందుకంటే నీవు కఠిన మనుష్యు ౨౧
డవై యుండి నీవు వుంచని దాని యెత్తుకొంటున్న
విత్తని దాని కోస్తున్న వున్నావు గనుక నీకు భయ
పడుతూ వుంటినని చెప్పెను. అందుకు ఆయన— ౨౨
ఓ చెడ్డనౌకరూ నీ నోటిమాటచొప్పున నీకు తీర్పు
చేతును. నేను వుంచని దాని యెత్తుతున్న విత్తని
దాని కోస్తున్న వున్న కఠిన మనుష్యుడనని నీవు
తెలుసుకొన్నావు గనుక నేను వచ్చి నా ద్రవ్యము ౨౩
ను వడ్డితో పుచ్చుకొనేకొరకు దాని నీవు యెందుకు
కొఠీలో వుంచలేదని వానితో పలికి—యితనియొద్ద ౨౪
ఆ మినా పుచ్చుకొని పది మినాలు గలవానికి
దాని యివ్వండని దగ్గిర నిలిచియున్నవారితో
చెప్పినప్పుడు వారు—ఓ ప్రభువా వానికి పది ౨౫
మినాలు కలిగియున్నవని పలికిరి. యెందుకంటే ౨౬
కలిగిన ప్రతివానికిన్ని యివ్వబడును లేనివానియొ
ద్దనుంచి అతనికి కలిగినదన్ని పుచ్చుకొనబడునని
మీతో చెప్పుతున్నాను. మరిన్ని నేను తమ్మును ౨౭
యేలుటకు మనస్సులేని నా శత్రువులను యిక్క
డికి తీసుకొనివచ్చి నా యెదుట నరికి వేయండని
చెప్పెననెను. ఆయన ఆ మాటలు చెప్పి యెరూ ౨౮
శలేముకు వెళ్లుటకు ముందు సాగెను.

ఆయన ఒలీవ వనమనబడిన కొండ దగ్గిర వున్న ౨౯
బేత్ఫగే బేథనియ అనే వూళ్లకు సమీపించినప్పుడు
జరిగినదేమంటే ఆయన తన శిష్యులలో యిద్దరిని
పిలిచి—మీరు యెదురుగావున్న పల్లెకు వెళ్లండి ౩౦

* లేక—కులీనుడు. † మినా అనగా కొంచెము యెక్కువ తక్కువ నలభై రూపాయిలు.

అందులో మీరు ప్రవేశించగానే కట్టబడిన వొక
గాడిదె పిల్లను చూతురు దానిమీద మనుష్యులలో
యెవడైనా యెన్నడున్ను కూచుండలేదు దాని
౩౧ విప్పి తీసుకొనిరండి. అప్పుడు యెవడైనా మీరు
యెందుకు విప్పుతున్నారని మిమ్మును అడిగితే—
ఇది ప్రభువుకు కావలసి యున్నదని అతనితో
౩౨ చెప్పండని వారిని పంపెను. అంతట పంపబడిన
వారు వెళ్లి ఆయన తమతో చెప్పిన ప్రకారమే
౩౩ చూచిరి. అయితే వారు ఆ గాడిదె పిల్లను విప్పు
తూ వున్నప్పుడు దాని యజమానులు—మీరు ఆ
గాడిదెపిల్లను యెందుకు విప్పుతున్నారని వారితో
౩౪ పలికిరి. అందుకు వారు—ఇది ప్రభువుకు కావ
౩౫ లసి యున్నదని చెప్పిరి. తరువాత వారు యేసు
యొద్దికి దాని తీసుకొనివచ్చి ఆ గాడిదెపిల్లమీద
తమ బట్టలువేసి యేసును దానిమీద యెక్కించి
౩౬ ఆయన వెళ్లుతూ వుండగా తమ వస్త్రములను దారి
పొడుగునా పరిచిరి.
౩౭ ఒలీవ చెట్ల కొండనుంచి దిగే చోటుకు ఆయన
సమీపిస్తూ వున్నప్పుడు శిష్యుల సమూహమంతా
౩౮ సంతోషించి—ప్రభువుయొక్క పేరట వచ్చేరాజు
దీవించబడును గాక ఆకాశమందు సమాధానము
న్ను సర్వోన్నతమైన వాటిలో మహిమయున్ను
వుండును గాక అని తాము చూచిన గొప్ప కార్య
ములను గురించి మహా శబ్దముతో దేవుని స్తోత్రము
౩౯ చేయుటకు ఆరంభించిరి. అయితే ఆ సమూహ
ములో వున్న కొందరు ఫరిసైయులు—ఓ బోధకు
డా నీ శిష్యులను గద్దించుమని ఆయనతో చెప్పిరి.
౪౦ అందుకు ఆయన—వీరు వూరకుంటే యీ రాళ్లు
కేకలు వేసునని మీతో చెప్పుతున్నానని వారికి
ప్రత్యుత్తరమిచ్చెను.
౪౧ మరిన్ని ఆయన సమీపించినప్పుడు పట్టణమును
౪౨ చూచి దానిగురించి యేడ్చి—నీవున్ను నీ క్షేమము
నకు తగిన వాటిని యీ నీ దినమందైనా తెలుసు
కొంటే (మేలు) అయితే యిప్పుడు అవి నీ కన్ను
౪౩ లకు మరుగు చేయబడెను యెందుకంటే నీ శత్రు
వులు నీ చుట్టూ గట్టు కట్టి ముట్టడి వేసి అంతటా
నిన్ను అరికట్టి నీలోవున్న నీ పిల్లలతో కూడా
౪౪ నిన్ను నేల కలిపి నీలో రాతి మీద రాయి వుండ
నివ్వని దినములు వచ్చును యెందుకంటే నీ దర్శన*
కాలము నీవు యెరుగ లేదని చెప్పెను.
౪౫ తరువాత ఆయన గుడిలో ప్రవేశించి—మరిన్ని
నా యిల్లు ప్రార్థన యిల్లని వ్రాయబడి యున్నది
అయితే అది దొంగల గుహగా చేసితిరని వారితో ౪౬
చెప్పి అందులో అమ్మే వారినిన్ని కొనే వారినిన్ని
వెలపటికి తోలివేయనారంభించెను. మరిన్ని ఆ ౪౭
యన ప్రతి దినమున్ను గుడిలో బోధిస్తూ వున్నప్పు
డు ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను ప్రజల
లో ప్రధానులున్ను ఆయనను నాశము చేయుటకు
వెతుకులూ వుండిరి. అయితే ప్రజలందరున్ను ౪౮
ఆయన వాక్యమును వినుటకు అత్యాసక్తిగా వుం
డిరి గనుక వారు యేమి చేయవలెనో దాని కను
గొనలేదు.

## ౨౦ పర్వము.

మరిన్ని ఆ దినములలో వొక నాడు జరిగినదే ౧
మంటే—ఆయన గుడిలో ప్రజలకు బోధిస్తున్ను
సువార్తను ప్రకటిస్తున్ను వున్నప్పుడు ప్రధాన
యాజకులున్ను శాస్త్రులున్ను పెద్దలతో కూడా
ఆయన మీదికి వచ్చి—నీవు యే అధికారము వల్ల ౨
వీటిని చేస్తున్నావో లేక యీ అధికారము యెవ
డు నీకు యిచ్చెనో అది మాతో చెప్పుమని ఆయ
నతో పలికిరి. అందుకు ఆయన—నేనున్ను మి ౩
మ్మును వొక మాట అడుగుదును నాకు ప్రత్యుత్తర
మివ్వండి యోహానుయొక్క స్నానము ఆకాశము ౪
నుంచి వచ్చెనా లేక మనుష్యులవల్ల వచ్చెనా అని
వారితో ప్రత్యుత్తరము పలికెను. అప్పుడు వారు— ౫
మనము ఆకాశమునుంచి అని చెప్పితే యీయన—
మంచిది మీరు యెందుకు ఆయనను నమ్మ లేదని
మనతో పలుకును. అయితే మనుష్యుల వల్లనే ౬
అని చెప్పితే ప్రజలందరున్ను మనలను రాళ్లతో
కొట్టుదురు యెందుకంటే యోహాను ప్రవక్త అని
అందరున్ను నమ్ముతున్నారని తమలో తాము ఆలో
చించుకొని—అది యెక్కడనుంచి వచ్చెనో మాకు ౭
తెలియ లేదని ఆయనతో ప్రత్యుత్తరము చెప్పిరి.
అప్పుడు యేసు—నేనున్ను యే అధికారము వల్ల ౮
వీటిని చేస్తున్నానో అది మీతో చెప్పనని వారి
తో పలికెను.

అంతట ఆయన ప్రజలతో యీ యుపమానము ౯
చెప్పసాగెను యేలాగంటే—వొక మనుష్యుడు ద్రా
క్షల తోట వేయించి కాపులకు దాని గుత్తకిచ్చి
పరదేశమునకు వెళ్లి బహు కాలము వుండెను.
పంట కాలములో ఆయన ఆ ద్రాక్షల తోట పం ౧౦
డ్లలో పాలు యిమ్మని ఆ కాపుల యొద్దికి వొక
దాసుని పంపెను. అయితే ఆ కాపులు అతని ౧౧

* లేక, అధ్యక్షత.

కొట్టి శూన్యముగా పంపివేసిరి. తిరిగీ ఆయన
మరి యొక దాసుని పంపెను. అయితే వారు
అతని కూడా కొట్టి అవమాన పరిచి శూన్యముగా
౧౨ పంపివేసిరి. మళ్లీ ఆయన మూడో వాని పంపెను
అయితే వారు అతని కూడా గాయపరిచి వెలపట
౧౩ వేసిరి. అప్పుడు ఆ ద్రాక్షల తోట యజమాను
డు—నేను యేమి చేతును ప్రియుడైన నా కుమా
రుని పంపుదును వారు ఆయనను చూచి గౌరవము
౧౪ చేతురేమో అని అనుకొనెను. అయితే ఆ కాపు
లు ఆయనను చూచి—వీడు ఆస్తికర్తయైయున్నా
డు యీ ఆస్తికర్తృత్వము మనదయే కొరకు వీని చం
౧౫ పుదాము రండని తమలో తాము ఆలోచించుకొని
ఆయనను ద్రాక్షలతోట వెలపట వేసి చంపిరి.
కాబట్టి ఆ ద్రాక్షల తోట యజమానుడు వారిని
౧౬ యేమి చేసును. ఆయన వచ్చి ఆ కాపులను నా
శము చేసి ద్రాక్షలతోట యితరులకు యిచ్చునని
౧౭ చెప్పినప్పుడు వారు విని—అది కాకపోవును గాక
అని పలికిరి. అంతట ఆయన—అలాగైతే యిల్లు
కట్టే వారు యే రాతిని విసర్జించిరో అదే మూలకు
శిరస్సయినదని వ్రాయబడి యున్నది యేమిటి.
౧౮ ఆ రాతిమీద పడే ప్రతి వాడున్ను నలిగిపోవును
అయితే అది యెవని మీద పడునో వాని ముక్క
౧౯ లు చేసునని వారిని చూచి పలికెను. అప్పుడు
ప్రధానయాజకులున్ను శాస్త్రులున్ను తమ్మును గు
రించి ఆ యుపమానము చెప్పెనని గ్రహించి ఆ
గడియలోనే ఆయనను పట్టుకొనుటకు వెతికిరి గాని
ప్రజలకు భయపడిరి.

౨౦ అంతట వారు సమయము కనిపెట్టుతూ అధిపతి
యొక్క శక్తికిన్ని అధికారమునకున్ను ఆయనను
అప్పగించుటకు మాటల విషయమై ఆయన యందు
తప్పు పట్టే కొరకు తాము నీతిమంతులమని మిష
పెట్టుకొనేటట్టు కుదర్చబడిన వారిని * ఆయన
౨౧ యొద్దికి పంపిరి. వారు (వచ్చి)—ఓ బోధకుడా
నీవు యుక్తముగా చెప్పుతున్ను వుపదేశిస్తున్ను
వున్నావు నీవు యెవని యందున్ను పక్షపాతము
లేక నిజముగానే దేవుని మార్గమును వుపదేశిస్తు
౨౨ న్నావని యెరుగుదుము. మనము కైసరునికి పన్ను
యిచ్చుట న్యాయమవునా కాదా అని ఆయనను
౨౩ అడిగిరి. అయితే ఆయన వారి కాపట్యమును
గుర్తెరిగి—మీరు యెందుకు నన్ను శోధిస్తున్నారు
౨౪ వొక దీనారము నాకు చూపండి దీని మీద యెవని
స్వరూపమున్ను పై వ్రాతయున్ను వున్నవని అడి
గెను. అందుకు వారు—కైసరునివని ప్రత్యుత్తర
ము చెప్పినప్పుడు ఆయన—కాగా కైసరునివి కైస ౨౫
రునికిన్ని దేవునివి దేవునికిన్ని చెల్లించ వలెనని
వారితో చెప్పెను. అప్పుడు వారు ప్రజల యె ౨౬
దుట ఆయనను మాటవల్ల పట్ట నేరక ఆయన ప్రత్యు
త్తరమునకు ఆశ్చర్యపడి వూరకుండిరి. తరువాత ౨౭
పునరుత్థానము లేదని యెదురాడే సద్దూకైయులలో
కొందరు ఆయన యొద్దికి వచ్చి ఆయనను అడిగిన
దేమంటే—ఓ బోధకుడా—వొకని సహోదరుడు ౨౮
భార్య కలిగి చనిపోయినట్టయితే అతడు సంతానము
లేకనే చనిపోయినట్టయితే అతని సహోదరుడు
అతని భార్యను పెండ్లాడి తన సహోదరునికి సం
తానము కలుగ చేయవలెనని మోశే మనకు వ్రాసె
ను. మంచిది యేడుగురు సహోదరులు వుండిరి ౨౯
మొదటివాడు వొక స్త్రీని పెండ్లాడి సంతానము
లేక చనిపోయినప్పుడు రెండో వాడు ఆ స్త్రీని ౩౦
పెండ్లాడి అతడున్ను సంతానము లేక చనిపోయిన
ప్పుడు మూడో వాడు ఆమెను పెండ్లాడెను. ఆ ౩౧
చొప్పున యేడుగురున్ను ఆమెను పెండ్లాడి సంతా
నము లేక చనిపోయిరి. అందరి వెనుక ఆ స్త్రీ ౩౨
యున్ను చనిపోయెను. కాబట్టి పునరుత్థానమందు ౩౩
ఆమె వారిలో యెవని భార్యయై యుండును యెం
దుకంటే ఆ యేడుగురికి ఆమె భార్యయై యుండె
నని పలికిరి. అందుకు యేసు—ఈ లోకపు పిల్లలు ౩౪
పెండ్లాడుతున్ను పెండ్లికి యివ్వబడుతున్ను వున్నా
రు అయితే ఆ లోకమునున్ను చనిపోయిన వారిలో ౩౫
నుంచి పునరుత్థానమునున్ను పొందుటకు యోగ్యు
లని యెంచబడే వారు పెండ్లాడరు పెండ్లికి యివ్వ ౩౬
బడరు యెందుకంటే వారు పునరుత్థానపు కుమా
రులై యుండి దూతల సమానులున్ను దేవుని కుమా
రులున్నై యున్నారు గనుక వారు యిక మీదట
చావ లేరు. అయితే ఆ మోశేయున్ను—ప్రభు ౩౭
వును అబ్రాహాముయొక్క దేవుడనిన్ని ఈసాకు
యొక్క దేవుడనిన్ని యాకోబుయొక్క దేవుడనిన్ని
చెప్పుతూ మృతులు లేతురని పొద (చరిత్ర) లో
బయిలుపరచి యున్నాడు. ఆయన జీవించే వారి ౩౮
కేగాని చనిపోయిన వారికి దేవుడు కాడు యెందు
కంటే అందరున్ను ఆయన కొరకు జీవిస్తున్నారని
వారికి ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు శాస్త్రు ౩౯

* లేక, వేగులవారిని.

లలో కొందరు—ఓ బోధకుడా నీవు లెస్సగా పలి
౪౦ కితివని ప్రత్యుత్తరము చెప్పిరి. తరువాత వారు
ఆయనను యేమిన్ని అడుగుటకు తెగువచేయ లేదు.
౪౧ మరిన్ని ఆయన—క్రీస్తు దావీదు కుమారుడని వారు
౪౨ యేలాగు చెప్పుతున్నారు.—నీ శత్రువులను నీ
౪౩ పాద పీఠముగా నేను వుంచే వరకు నీవు నా
కుడి వైపున కూర్చుండుమని ప్రభువు నా ప్రభు
వుతో చెప్పెనని కీర్తనల గ్రంథములో దావీదు
౪౪ తాను చెప్పుతున్నాడు గదా కాబట్టి దావీదు ఆయ
నను ప్రభువని పిలిచినట్టయితే ఆయన యేలాగు
౪౫ అతని కుమారుడై యున్నాడని పలికెను. అప్పుడు
ప్రజలందరున్ను వింటూ వున్నప్పుడు ఆయన—
నిలువుటంగీలు వేసుకొని తిరుగుటకు కోరేటటు
౪౬ వంటిన్ని అంగడి వీధులలో వందనములనున్ను సున
గోగులలో అగ్రపీఠములనున్ను విందులలో మొదటి
స్థలములనున్ను అపేక్షించేటటువంటిన్ని శాస్త్రులను
౪౭ గురించి జాగ్రతగా వుండండి. వీరు విధవల యిం
డ్లను పాడుచేసి మిషచేత బహుగా ప్రార్థిస్తు
న్నారు. వీరు యెక్కువ శిక్షావిధిని పొందుదురని
తన శిష్యులతో చెప్పెను.

## ౨౧ పర్వము.

మరిన్ని ఆయన కన్నులెత్తి ధనవంతులు తమ కా
నుకలను కానుక పెట్టెలో పడవేయుట చూచెను.
౨ అప్పుడు ఆయన వొక బీద విధవ కూడా రెండు
౩ పైసలు అందులో పడవేయుట చూచి—ఈ దరిద్రు
రాలైన విధవ అందరికంటే యెక్కువ వేసెనని
౪ మీతో నిజముగా చెప్పుతున్నాను యెందుకంటే
వీరందరున్ను తమ తమ సమృద్ధి చొప్పున దేవుని
కానుకలలో వేసి యున్నారు అయితే యీమె తన
లేమిలో తనకు కలిగిన జీవనమంతా వేసెనని
వారితో చెప్పెను.
౫ తరువాత కొందరు—యిది అందమైన రాళ్లతో
నున్న కానుకలతోనున్ను శృంగారించబడి యు
౬ న్నదని గుడిని గురించి మాట్లాడుతూ వుండగా ఆ
యన—రాతి మీద వొక రాతినైనా విడువక మీరు
చూస్తున్న వీటిని పడదోసే దినములు వస్తున్నవని
౭ చెప్పెను. అప్పుడు వారు—ఓ బోధకుడా ఆలా
గైతే యివి యెప్పుడు సంభవించును యివి సంభవిం
చబోయేటప్పుడు యే గురుతు కలుగునని ఆయనను
౮ అడిగినప్పుడు ఆయన—మీరు తప్పిపోకుండా జా
గ్రతపడండి యెందుకంటే అనేకులు నా పేరట
వచ్చి—నేనే (క్రీస్తును) కాలము సమీపించెనని
పలుకుదురు గనుక మీరు వారిని వెంబడించ వద్దు.
అయితే మీరు యుద్ధములను గురించిన్ని కలహ ౯
ములను గురించిన్ని వినేటప్పుడు దిగులుపడకండి
యెందుకంటే యివి మొదట జరుగుట అవసరమై
యున్నది అయినప్పటికిన్ని వెంటనే అంతము
రాదని చెప్పెను. తరువాత ఆయన వారితో ౧౦
చెప్పినదేమంటే—ప్రజలు ప్రజల మీదికిన్ని రా
జ్యము రాజ్యము మీదికిన్ని లేచును మరిన్ని నా ౧౧
నా స్థలములలో గొప్ప భూకంపములున్ను కరువు
లున్ను తెగుళ్లున్ను కలుగును. ఆకాశమునుంచి
భయోత్పాతములున్ను గొప్ప గురుతులున్ను పుట్టు
ను. అయితే యివన్నిన్ని సంభవించక మునుపు ౧౨
వారు మీ మీద చేతులు వేసి నా నామము నిమి
త్తము మిమ్మును రాజుల యొద్దకిన్ని అధిపతుల యొద్ద
కిన్ని తీసుకొని వెళ్లి సునగోగులలోకిన్ని చెరసాల
లలోకిన్ని అప్పగించి హింసపెట్టుదురు. అది ౧౩
సాక్ష్యము కొరకు మీకు సంభవించును. కాబట్టి ౧౪
మీరు ప్రత్యుత్తరమిచ్చుటకు ముందర చింతించక
వుండుటకు మీ మనస్సులో నిశ్చయించుకొనండి
యెందుకంటే మీ యందు విరోధించే వారందరు ౧౫
యెదురాడుటకున్ను ఖండించుటకున్ను అసాధ్య
మైన మాటయున్ను జ్ఞానమున్ను నేను మీకు యి
త్తును. అప్పుడు మీరు తలిదండ్రుల చేతనున్ను ౧౬
సహోదరుల చేతనున్ను బంధువుల చేతనున్ను
స్నేహితుల చేతనున్ను అప్పగించ బడుదురు మీలో
కొందరిని చంపింతురు. మరిన్ని నా నామము ౧౭
కొరకు మీరు అందరిచేత ద్వేషించబడుదురు. అ ౧౮
యితే మీ తల వెంట్రుకలలో వొకటైనా నశిం
చదు మీ వోపుగా చేతను మీ ప్రాణములను ౧౯
దక్కించుకొందురు. యెరూశలేము దండ్ల చేత ౨౦
చుట్టుకొనబడుట మీరు చూచేటప్పుడు దాని నాశ
నము సమీపించెనని తెలుసుకొనండి. అప్పుడు ౨౧
యూదైయ దేశమందు వుండేవారు కొండలకు
పారిపో వలెను దాని మధ్యను వుండేవారు వెలప
టికి వెళ్లవలెను. పల్లెటూళ్లలో వుండేవారు దాని
లో ప్రవేశించ కూడదు యెందుకంటే వ్రాయ ౨౨
బడినవన్నిన్ని నెరవేరే కొరకు యివి శిక్షాదినములై
యున్నవి. అయితే ఆ దినములలో గర్భము ౨౩
ధరించిన వారికిన్ని పాలిచ్చే వారికిన్ని శ్రమ!
యెందుకంటే యీ దేశము మీద మిక్కిలీ ఆపద
యున్ను యీ ప్రజల మీద కోపమున్ను కలుగును.
వారు కత్తి వాడిచేత పడుదురు. వారు సమస్త ౨౪
దేశములకున్ను చెర తీసుకొని పోబడుదురు. అ

ప్పుడు అన్యజనుల కాలములు సంపూర్ణమయ్యే
మట్టుకు యెరూశలేము అన్యజనులచేత త్రొక్క-
౨౫ బడును. మరిన్ని సముద్ర తరంగములు ఘోషి
స్తున్న మనుష్యులు భయమువల్లనున్ను లోకము
౨౬ మీదికి రాబోయే వాటి కొరకు యెదురుచూచుట
వల్లనున్ను మూర్ఛిల్లుతున్న వుండగా సూర్యునిలో
నున్ను చంద్రునిలోనున్ను నక్షత్రములలోనున్ను
గురుతులున్ను భూమిమీద అన్యజనులలో కళవళ
ముతో శ్రమయున్ను కలిగియుండును యెందు
౨౭ కంటే ఆకాశపు శక్తులు కదిలించబడును. అప్పు
డు మనుష్యకుమారుడు మేఘములో శక్తితోనున్ను
౨౮ విస్తార మహిమతోనున్ను వచ్చుట చూతురు. ఇవి
జరగనారంభించేటప్పుడు మీ విడుదల సమీప
ముగా వుండును గనుక మీరు ధైర్యపడి మీ తలలు
యెత్తండి* అని చెప్పెను.
౨౯ మరిన్ని ఆయన వారితో వొక వుపమానము
చెప్పెను యేలాగంటే—అంజూరపు చెట్టునున్ను
౩౦ సమస్తమైన చెట్లనున్ను చూడండి. అవి చిగిరించ
గానే మీరు చూచి వసంత కాలము అప్పుడే సమీ
పమై యున్నదని మీకు మీరే తెలుసుకొంటున్నా
౩౧ రు. అటువలె మీరు యివి జరుగుతూ వుండుట
చూచేటప్పుడు దేవుని రాజ్యము సమీపమై యున్న
౩౨ దని తెలుసుకొనండి. నేను మీతో నిజము
చెప్పేది యేలాగంటే సమస్తమున్ను సంభవించే
౩౩ మట్టుకు యీ తరము † గతించదు. ఆకాశమున్ను
భూమిన్ని గతించును అయితే నా మాటలు యెంత
౩౪ మాత్రమున్ను గతించవు. మరిన్ని మీ హృదయ
ములు వొక వేళ తిండి వల్లనున్ను మత్తు వల్లనున్ను
యీ జీవనపు చింతల వల్లనున్ను మందముగా వున్నం
దున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి రాకుండా
౩౫ మీకు మీరే జాగ్రతపడండి యెందుకంటే అది
భూమి యందంతటా కాపురముండే వారందరి
౩౬ మీదికి వొక వురి వలె వచ్చును. కాబట్టి మీరు
జరగబోయే వీటినన్నిటినిన్ని తప్పించుకొనుటకున్ను
మనుష్య కుమారుని యెదుట నిలువబడుటకున్ను
పాత్రులని యెంచబడేకొరకు యెల్లప్పుడున్ను ప్రా
ర్థిస్తూ మెలుకువగా వుండండని చెప్పెను.
౩౭ ఈలాగున ఆయన పగటి యందు గుడిలో బో
ధిస్తున్న రాత్రులయందు బయిలు వెళ్లి ఒలీవ వన
౩౮ మనబడిన కొండమీద నిలుస్తూ వుండెను. మరిన్ని
జనులందరున్ను గుడిలో ఆయన మాట వినుటకు
ఆయన యొద్దికి పెందలాడి వస్తూ వుండిరి.

## ౨౨ పర్వము.

మరిన్ని పస్కా అనబడిన పులియని వాటి పండుగ ౧
సమీపించినప్పుడు ప్రధానయాజకులున్ను శాస్త్రి ౨
లున్ను ఆయనను యేలాగు చంపింతుమని విచారిం
చిరి యెందుకంటే వారు ప్రజలకు భయపడిరి.
అయితే పన్నెండు మందిలో వొకడైన ఇస్కరి ౩
యోతనే మారు పేరుగల యూదాలో సైతాను
ప్రవేశించెను. అప్పుడు అతడు వెళ్లి ప్రధాన ౪
యాజకులతోనున్ను అధికారులతోనున్ను ఆయనను
వారికి యేలాగు అప్పగించ వచ్చునో దాని గురించి
మాట్లాడెను. అందుకు వారు సంతోషించి అతనికి ౫
కొంత సొమ్ము యిచ్చుటకు వొప్పుకొనిరి. అప్పుడు ౬
అతడు అంగీకరించి ఆయనను వారికి అప్పగించు
టకు జనసమూహము లేని సమయమును వెతుకు
తూ వుండెను.

పస్కాను చంప వలసి యున్న పులియని వాటి ౭
దినము వచ్చినప్పుడు ఆయన పేతురునున్ను యోహా
నునున్ను పిలిచి—మనము భుజించే కొరకు మీరు ౮
వెళ్లి మనకు పస్కాను సిద్ధపరచండని వారిని పంపెను.
అయితే వారు—మేము యెక్కడ సిద్ధపరచ కోరు ౯
తున్నావని ఆయనతో పలికిరి. అందుకు ఆయన— ౧౦
ఇదుగో మీరు పట్టణములో ప్రవేశించేటప్పుడు
నీళ్ల కుండ మోసుకొని పోయే వొక మనుష్యుడు
మీకు యెదురుగా వచ్చును. అతడు ప్రవేశించే
యింట్లోకి అతని వెంబడించి—నేను నా శిష్యులతో ౧౧
పస్కాను భోజనము చేయుటకు బస యెక్కడ వున్న
దని బోధకుడు నీతో పలుకుతున్నాడని ఆ యింటి
యజమానునితో చెప్పండి. అప్పుడు అతడు సా ౧౨
మగ్రి గల వొక గొప్ప మేడ గది మీకు చూపిం
చును అక్కడ సిద్ధము చేయండని వారితో చెప్పెను.
వారు వెళ్లి ఆయన తమతో చెప్పిన ప్రకారమే ౧౩
చూచి పస్కాను సిద్ధపరిచిరి.

ఆ గడియ వచ్చినప్పుడు ఆయన పన్నెండు ౧౪
మంది అపొస్తలులతో కూడా భోజన పజ్త్తియందు
కూర్చుండి—నేను శ్రమపడకమునుపు మీతో కూ ౧౫
డా యీ పస్కాను భుజించ వలెనని మిక్కిలీ అపే
క్షించి యున్నాను యెందుకంటే అది దేవుని రాజ్య ౧౬
ములో నెరవేరే మట్టుకు యికను యెంత మాత్ర
మున్ను దాని భుజించనని మీతో చెప్పుతున్నానని
వారితో పలికెను. అప్పుడు ఆయన గిన్నె పట్టు ౧౭

* లేక, పైకిచూడండి. † లేక, సంశము.

కొని స్తోత్రము చేసి—మీరు దీని పుచ్చుకొని మీ
౧౮ లో మీరు పంచుకొనండి యెందుకంటే దేవుని
రాజ్యము వచ్చేపర్యంతమున్ను నేను ద్రాక్షారస
ము తాగనని మీతో చెప్పుతున్నానని పలికెను.
౧౯ మరిన్ని ఆయన వొక రొట్టెను పట్టుకొని స్తో
త్రముచేసి దాని విరిచి వారికి యిచ్చి—ఇది మీ
కొరకు యివ్వబడిన నా శరీరమైయున్నది నన్ను
జ్ఞాపకము చేసుకొనుటకు యీలాగు చేయండని
౨౦ చెప్పెను. ఆ ప్రకారము ఆ భోజనమైన తరు
వాత ఆయన గిన్నె(పట్టుకొని)—ఈ గిన్నె మీ
కొరకు చిందబడిన నా రక్తమువల్లనైన క్రొత్త నిబం
౨౧ ధన. అయితే యిదుగో నన్ను అప్పగించేవాని
చెయ్యి నాతో కూడా యీ బల్లమీద వున్నది.
౨౨ నిర్ణయించబడిన ప్రకారము మనుష్యకుమారుడు
పోతున్నాడు అయినప్పటికిన్ని ఆయన యెవనిచేత
అప్పగించబడునో ఆ మనుష్యునికి శ్రమ! అని
౨౩ పలికెను. అప్పుడు వారు యీ కార్యము చేయ
బోయేవాడు యెవడని తమలో తాము వొకని వొ
కడు అడుగుటకు ఆరంభించిరి.

౨౪ మరిన్ని తమలో యెవడు గొప్పవాడుగా అగు
పడునో దానిగురించి వివాదము కూడా వారిలో
౨౫ పుట్టెను అయితే ఆయన—అన్యజనుల రాజులు
వారి మీద దొరతనము చేస్తున్నారు వారి మీద అధి
కారము చేసే వారు వుపకారులని పిలువబడుతున్నా
౨౬ రు. అయితే మీరు ఆలాగు వుండరు మీలో గొప్ప
వాడు చిన్నవాని వలెనున్ను అధికారము గలవాడు
౨౭ పరిచర్య చేసే వాని వలెనున్ను వుండ వలెను యెం
దుకంటే గొప్పవాడు యెవడు భోజనపఙ్క్తిలో కూ
ర్చుండే వాడా లేక పరిచర్య చేసే వాడా భోజన
పఙ్క్తిలో కూర్చుండే వాడే గదా. అయితే నేను
౨౮ మీలో పరిచర్య చేసే వాని వలె వున్నాను. మీ
రైతే నా శోధనలలో నాతో నిలుకడగా వున్నారు.
౨౯ మీరు నా రాజ్యములో నా బల్ల యొద్ద భుజించి
౩౦ పానము చేసి సింహాసనముల మీద కూర్చుండి ఇ
శ్రాయేలుయొక్క పన్నెండు గోత్రములకు న్యా
యము తీర్చేకొరకు వొక రాజ్యమును నా తండ్రి
నాకు నియమించిన ప్రకారము నేనున్ను మీకు
నియమిస్తున్నానని వారితో చెప్పెను.

౩౧ మరిన్ని ప్రభువు-సీమోనూ సీమోనూ యిదుగో
సైతాను మిమ్మును పట్టి గోధుమల లాగున జల్లించు
౩౨ టకు కోరెను. అయితే నీ నమ్మికె తప్పక వుండే
కొరకు నేను నీ నిమిత్తము వేడుకొన్నాను నీవు
తిరిగినప్పుడు నీ సహోదరులను స్థిరపరుచుమని
చెప్పెను. అయితే అతడు—ఓ ప్రభువా నీతో ౩౩
కూడా చెరలోకిన్ని మరణమునకున్ను వెళ్లుటకు
సిద్ధముగా వున్నానని ఆయనతో పలికెను. అం ౩౪
దుకు ఆయన—ఓ పేతురూ నేడు కోడి కూయక
మునుపు నీవు నన్ను యెరుగనని ముమ్మారు చెప్ప
దువని నీతో పలుకుతున్నాననెను.

మరిన్ని ఆయన—నేను జాలెయున్ను సంచి ౩౫
యున్ను చెప్పులున్ను లేకుండా మిమ్మును పంపిన
ప్పుడు మీకు యేమైనా తక్కువాయెనా అని వా
రితో పలికినప్పుడు వారు—యేమిన్ని తక్కువలే
దని చెప్పిరి. కాబట్టి ఆయన—అయితే యిప్పుడు ౩౬
జాలె గల వాడు అదిన్ని సంచిన్ని పట్టుకొననిమ్ము
అవి లేని వాడు తన బట్టను అమ్మి వొక కత్తి కొన
నిమ్ము యెందుకంటే—ఆయన దోషులలో యెంచ ౩౭
బడెనని వ్రాయబడినది యింకా నా యందు నెర
వేరవలసి యున్నది యెందుకంటే నన్ను గురించిన
వాటికి సమాప్తి కలుగునని మీతో చెప్పుతున్నానని
వారితో పలికెను. అప్పుడు వారు—ప్రభువా ౩౮
యిదుగో యిక్కడ రెండు కత్తులు వున్నవని పలికి
నప్పుడు చాలునని వారితో చెప్పెను.

అంతట ఆయన బయలుదేరి తన మర్యాద చొ ౩౯
ప్పున ఒలీవచెట్ల కొండకు వెళ్లినప్పుడు ఆయన
శిష్యులు కూడా ఆయనను వెంబడించిరి. ఆ స్థల ౪౦
మందు చేరి ఆయన—మీరు శోధనలోకి రాకుండా
ప్రార్థించండని వారితో చెప్పెను. అప్పుడు ఆ ౪౧
యన వారి యొద్దనుంచి రాతి వేత దూరము వెళ్లి
మోకాళ్లూని—ఓ తండ్రీ యీ గిన్నె నా యొద్ద ౪౨
నుంచి తీసుకొనుటకు నీకు మనస్సు కలిగినట్టయితే-
అయినప్పటికిన్ని నా చిత్తము కాదు నీ చిత్తమే
సిద్ధించునుగాక అని ప్రార్థించెను. అప్పుడు ఆ ౪౩
కాశమునుంచి వొక దూత ఆయనకు ప్రత్యక్షుడై
ఆయనను బలపరిచెను. అప్పుడు ఆయన వేదన ౪౪
పడి మరింత ఆతురముగా ప్రార్థించెను ఆయన
చెమట నేల పడుతూ వున్న గొప్ప రక్త బిందువుల
వలె యుండెను. ఆయన ప్రార్థన చాలించి లేచి ౪౫
తన శిష్యుల యొద్దికి వచ్చి వారు దుఃఖము చేత
నిద్రించుట చూచి—మీరు యెందుకు నిద్రిస్తున్నా ౪౬
రు మీరు శోధనలోకి రాకుండా లేచి ప్రార్థిం
చండని వారితో చెప్పెను.

ఆయన యింకా మాట్లాడుతూ వున్నప్పుడు ౪౭
యిదుగో వొక జనసమూహము వచ్చెను. మరిన్ని
పన్నెండు మందిలో యూదా అనబడిన వొకడు
వారికంటే ముందుగా నడుస్తూ యేసును ముద్దు

౪౮ బెట్టుకొనుటకు ఆయన యొద్దికి వచ్చెను—అప్పుడు
యేసు—యూదా నీవు ముద్దుచేత మనుష్యకుమా
రుని అప్పగిస్తున్నావా అని అతనితో పలికెను.
౪౯ అంతట ఆయన చుట్టూ వున్న వారు జరగ బోయే
దాని చూచి—ప్రభువా కత్తితో నరుకుదుమా అని
౫౦ ఆయనతో పలికిరి. అప్పుడు వారిలో వొకడు
ప్రధాన యాజకుని దాసుని కొట్టి అతని కుడి చెవి
౫౧ కోసెను. అయితే యేసు—ఈ మట్టుకు విడువం
డని వారితో ప్రత్యుత్తరము చెప్పి అతని చెవి
ముట్టి బాగు చేసెను.

౫౨ అప్పుడు యేసు తన యొద్దికి వచ్చిన ప్రధాన
యాజకులతోనున్ను గుడి అధికారులతోనున్ను పెద్ద
లతోనున్ను—మీరు దొంగమీదికి వెళ్లినట్టు కత్తు
లతోనున్ను కర్రలతోనున్ను బయిలుదేరి వచ్చితిరా
౫౩ నేను మీతో కూడా దినదినమున్ను గుడిలో వున్న
ప్పుడు మీరు నా మీదికి చేతులు చాప లేదు
అయితే యిది మీ గడియయున్ను చీకటియొక్క
౫౪ అధికారమున్ను యున్నదని చెప్పెను. అప్పుడు
వారు ఆయనను పట్టి వెంటబెట్టుకొని ప్రధాన
యాజకుని యింట్లోకి తీసుకొని వెళ్లిరి.

౫౫ మరిన్ని పేతురు దూరముగా వెంబడించెను.
అప్పుడు వారు ఆ చావడి మధ్యను మంటవేసి
చుట్టూ కూచుణ్ని యున్నప్పుడు పేతురు కూడా
౫౬ వారి మధ్యను కూచుండెను. అయితే వొక
పడుచు ఆ వెలుగున అతడు కూర్చుని యుండుట
చూచి అతని నిదానించి—ఇతడున్ను అతనితో
౫౭ కూడా వుండెనని పలికెను. అందుకు అతడు—
ఓ స్త్రీ నేను అతని యెరుగనని చెప్పి ఆయనను
౫౮ విసర్జించెను. మరి కొంత సేపటికి మరి యొకడు
అతని చూచి—నీవు కూడా వారిలో వొకడవై
యున్నావని పలికినప్పుడు పేతురు—మనుష్యుడా
౫౯ నేను వుండ లేదని చెప్పెను. కొంచెము యెక్కువ
తక్కువ వొక గడియ అయిన తరువాత మరియొక
డు—నిజముగా వీడున్ను వారితో కూడా వుండెను
యెందుకంటే గలిలైయుడై యున్నాడని దృఢము
౬౦ గా చెప్పెను. అందుకు పేతురు—మనుష్యుడా
నీవు చెప్పేది నాకు తెలియదని పలికెను. అతడు
మాట్లాడుతూ వుండగా వెంటనే కోడి కూసెను.
౬౧ అప్పుడు ప్రభువు తిరిగి పేతురు వైపు చూచెను.
అంతట పేతురు కోడి కూయక మునుపు నన్ను
యెరుగనని ముమ్మారు చెప్పుదువని ప్రభువు తనతో
౬౨ చెప్పినమాట జ్ఞాపకము చేసుకొనెను. అప్పుడు
పేతురు వెలపటికి వెళ్లి చింతాక్రాంతుడై యేడ్చెను.

అప్పుడు యేసును పట్టుకొనిన మనుష్యులు ౬౩
ఆయనను అపహాసించి కొట్టి ఆయన కన్నులు కప్పి ౬౪
ఆయన ముఖము మీద చరిచి—నిన్ను యెవడు
కొట్టెనో చెప్పుమని ఆయనను అడిగి యింకా ౬౫
అనేక సంగతులు ఆయనకు విరోధముగా దూషి
స్తూ పలికిరి.

మరిన్ని వుదయము కాగానే ప్రజల పెద్దలు ౬౬
న్ను ప్రధాన యాజకులున్ను శాస్త్రులున్ను కూడి
ఆయనను తమ సభలోకి తీసుకొని వెళ్లి—నీవు ౬౭
క్రీస్తువై యున్నావా మాతో చెప్పుమని పలికిరి.
అందుకు ఆయన—నేను మీతో చెప్పినట్టయితే ౬౮
మీరు నమ్మరు. అదిన్ని గాక నేను మిమ్మును అడిగి
నట్టయితే నాకు ప్రత్యుత్తరమివ్వరు నన్ను వదిలి
పెట్టరు. ఇంతటినుంచి మనుష్య కుమారుడు దేవుని ౬౯
శక్తియొక్క కుడి తట్టున కూచుండునని వారితో
చెప్పెను. అందుకు వారందరున్ను—మంచిది నీవు ౭౦
దేవుని కుమారుడవై యున్నావా అని అడిగినప్పుడు
ఆయన—నేను యెవడనో దాని మీరు చెప్పితిరని
వారితో పలికెను. అంతట వారు మనకు యిక ౭౧
సాక్షుల నిమిత్తమేమి యెందుకంటే మనమే అతని
నోటి మాట విన్నామని పలికిరి.

## ౨౩ పర్వము.

అప్పుడు వారి సమూహమంతా లేచి ఆయనను ౧
పిలాతు యొద్దికి తీసుకొని వెళ్లి—వీడు తాను క్రీ ౨
స్తనే రాజుననిన్ని కైసరుకు పన్ను యివ్వ వద్దనిన్ని
చెప్పి ప్రజలు తిరగబడేటట్టు చేయుట కనుగొం
టిమి అని ఆయన మీద నేరము మోప సాగిరి.
అప్పుడు పిలాతు—నీవు యూదుల రాజువై యు ౩
న్నావా అని ఆయనను అడిగెను. అందుకు
ఆయన—నీవు చెప్పుతున్నావని అతనికి ప్రత్యు
త్తరమిచ్చెను. అంతట పిలాతు ప్రధాన యాజకు ౪
లతోనున్ను ప్రజలతోనున్ను—నేను యీ మను
ష్యునియందు యే నేరమున్ను కనుగొనలేదని చెప్పె
ను. అయితే వారు బలవంతముచేసి—ఇతడు గలి ౫
లైయదేశము మొదలుకొని యింతమట్టుకున్ను యూ
దైయ దేశమంతటా వుపదేశిస్తూ ప్రజలను రేపు
తున్నాడని పలికిరి. పిలాతు గలిలైయ అనే మాట ౬
విని—ఈ మనుష్యుడు గలిలైయుడా అని అడిగె
ను. అప్పుడు ఆయన హేరోదుయొక్క అధికా ౭
రమునకు లోబడెనని తెలుసుకొనినప్పుడు హేరో
దు తాను కూడా ఆ దినములయందు యెరూశ
లేములో వున్నందున ఆయనను అతనియొద్దికి పం

౮ పెను. హేరోదు యేసును చూచి మిక్కిలీ సం
తోషించెను యెందుకంటే ఆయనను గురించి అనేక
సంగతులు విన్నందున బహుకాలమునుంచి ఆయ
నను చూడ కోరియుండెను. మరిన్ని ఆయనవల్ల
యేదైనా వొక గురుతు జరుగుట చూడ నిరీక్షించె
౯ ను. అంతట అతడు చాలా మాటలవల్ల ఆయనకు
ప్రశ్న వేసెను అయితే ఆయన అతనితో ప్రత్యు
౧౦ త్తరమేమిన్ని చెప్పలేదు. అప్పుడు ప్రధానయా
జకులున్ను శాస్త్రులున్ను నిలువబడి ఆయనయందు
౧౧ గట్టిగా నేరము మోపిరి. మరిన్ని హేరోదు
తన రాణువవారితో కూడి ఆయనను తిరస్కరించి
అపహాస్యముచేసి ఆయనకు వొక ప్రకాశమైన
వస్త్రమును తొడిగించి పిలాతుయొద్దికి ఆయనను
౧౨ తిరిగీ పంపెను. ఆ దినమున పిలాతున్ను హేరో
దున్ను వొకనికి వొకడు స్నేహితులైరి యెందుకం
టే అంతకుముందు వారు వొకనికి వొకడు శత్రు
వులై యుండిరి.

౧౩ అంతట పిలాతు ప్రధానయాజకులనున్ను అధి
కారులనున్ను ప్రజలనున్ను కూడా పిలిపించి—
౧౪ ప్రజలు తిరగబడేటట్టు చేస్తున్నాడని యీ మను
ష్యుని మీరు నా యొద్దికి తీసుకొని వచ్చితిరి.
అయితే యిదుగో నేను మీ యెదుట విమర్శించి
నప్పుడు మీరు యితనియందు మోపిన వాటిలో
౧౫ వొక్క తప్పితమైనా నాకు అగుపడలేదు. అంతే
కాకుండా హేరోదున్ను కనుగొనలేదు యెందు
కంటే నేను మిమ్మును ఆయన యొద్దికి పంపితిని
అయితే యిదుగో మరణమునకు తగినది యేదిన్ని
౧౬ యితనివల్ల చేయబడలేదు. కాబట్టి నేను యితని
౧౭ దండించి వదిలివేతునని వారితో చెప్పెను యెందు
కంటే అతడు ఆ పండుగలో వారి నిమిత్తము వొ
౧౮ కని వదిలివేయుట అగత్యమై యుండెను. అయి
తే వారందరున్ను—వీని కొని పొమ్ము మాకు బర
బ్బాను వదిలివేయుమని వొక్క మాటగా కేకలు
౧౯ వేసిరి. వీడు పట్టణములో జరిగించిన వొక అల్లరి
కొరకున్ను నరహత్య కొరకున్ను చెరసాలలో
౨౦ వేయబడెను. కాబట్టి పిలాతు యేసును వదిలివే
యుటకు మనస్సుగలవాడై తిరిగీ వారితో మాట్లాడె
౨౧ ను. అయితే వారు—వీని శిలువవేయుము శిలువ
౨౨ వేయుము అని కేకలు వేస్తూ వున్నప్పుడు మూడో
మారు ఆయన—యెందుకు యితడు యే దోషము
చేసియున్నాడు యితనియందు మరణమునకు హే
తువైనది యేమిన్ని నాకు అగపడలేదు గనుక యి
తని దండించి వదిలివేయుదునని వారితో చెప్పె
ను. అయితే వారు వొక్క పట్టుగా—ఆయన ౨౩
శిలువ వేయబడేకొరకు పెద్ద కేకలు వేసి అడిగిరి.
అప్పుడు వారియొక్కయున్ను ప్రధానయాజకుల
యొక్కయున్ను శబ్దములు గెలిచెను. అంతట ౨౪
పిలాతు వారు అడిగిన ప్రకారము జరుగుటకు
నిర్ణయించి అల్లరి కొరకున్ను నరహత్యకొరకున్ను
చెరసాలలో వేయబడినటువంటివాని వారు అడిగిన ౨౫
టువంటివాని వారికి వదిలివేసి యేసును వారి
యిచ్ఛకు అప్పగించెను.

వారు ఆయనను తీసుకొని పోతూ వున్నప్పుడు ౨౬
నాటునుంచి వస్తూ వున్న కురేనీయుడైన సీమో
ననే వొకని పట్టుకొని యేసు వెంటను మోయు
టకు అతని మీద శిలువ యెత్తిరి. మరిన్ని బహు ౨౭
జనసమూహమున్ను ఆయనను గురించి రొమ్ము కొట్టు
కొంటూ దుఃఖిస్తూ వున్న స్త్రీల బహు సమూహ
మున్ను ఆయనను వెంబడిస్తూ వుండెను. యేసు ౨౮
వారితట్టు తిరిగి—యెరూశలేము యొక్క కొమార్తె
లారా నాకొరకు యేడువ వద్దు అయితే మీకొర
కున్ను మీ పిల్లల కొరకున్ను యేడువండి యెందు ౨౯
కంటే యిదుగో—గొడ్రాళ్లున్ను కనని గర్భము
లున్ను పాలు యివ్వని స్తనములున్ను భాగ్యవంత
ములైనవని చెప్పే దినములు వస్తున్నవి. అప్పుడు ౩౦
వారు మా మీద పడుమని కొండలతోనున్ను మ
మ్మును కప్పుమని మెట్టలతోనున్ను చెప్ప సాగు
దురు యెందుకంటే వారు పచ్చి మానుకు వీటిని ౩౧
చేసినట్టయితే యెండిన దానికి యేమి కలుగునని
పలికెను.

మరిన్ని దుర్మార్గులైన వేరె యిద్దరు ఆయన ౩౨
తో కూడా చంపబడుటకు తేబడిరి. వారు కపా ౩౩
లమనబడిన చోటుకు వచ్చినప్పుడు అక్కడ ఆయ
ననున్ను ఆ దుర్మార్గులను ఆయన కుడివైపున
వొకనిన్ని యెడమ వైపున వొకనిన్ని శిలువవేసిరి.
అప్పుడు యేసు—తండ్రీ వీరిని క్షమించుము యెం ౩౪
దుకంటే వీరు యేమి చేస్తున్నారో అది వీరికి తెలి
యదని చెప్పెను. తరువాత వారు ఆయన బట్టలు
విభజించి చీట్లువేసిరి. మరిన్ని ప్రజలు నిలిచి ౩౫
చూస్తూ వున్నప్పుడు వారితో కూడా అధికారులు
న్ను—వీడు యితరులను రక్షించెను యేర్పరచబ
డిన దేవుని క్రీస్తు యితడైతే తన్ను తాను రక్షించు
కొననిమ్ము అని అపహసించిరి. రాణువవారున్ను ౩౬
ఆయన యొద్దికి వచ్చి ఆయనకు చిరకా యిచ్చి—
నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొ ౩౭

౮ పెను. హేరోదు యేసును చూచి మిక్కిలీ సం
తోషించెను యెందుకంటే ఆయనను గురించి అనేక
సంగతులు విన్నందున బహుకాలమునుంచి ఆయ
నను చూడ కోరియుండెను. మరిన్ని ఆయనవల్ల
యేదైనా వొక గురుతు జరుగుట చూడ నిరీక్షించె
౯ ను. అంతట అతడు చాలా మాటలవల్ల ఆయనకు
ప్రశ్న వేసెను అయితే ఆయన అతనితో ప్రత్యు
౧౦ త్తరమేమిన్ని చెప్పలేదు. అప్పుడు ప్రధానయా
జకులున్ను శాస్త్రులున్ను నిలువబడి ఆయనయందు
౧౧ గట్టిగా నేరము మోపిరి. మరిన్ని హేరోదు
తన రాణువవారితో కూడి ఆయనను తిరస్కరించి
అపహాస్యముచేసి ఆయనకు వొక ప్రకాశమైన
వస్త్రమును తొడిగించి పిలాతుయొద్దికి ఆయనను
౧౨ తిరిగీ పంపెను. ఆ దినమున పిలాతున్ను హేరో
దున్ను వొకనికి వొకడు స్నేహితులైరి యెందుకం
టే అంతకుముందు వారు వొకనికి వొకడు శత్రు
వులై యుండిరి.

౧౩ అంతట పిలాతు ప్రధానయాజకులనున్ను అధి
కారులనున్ను ప్రజలనున్ను కూడా పిలిపించి—
౧౪ ప్రజలు తిరగబడేటట్టు చేస్తున్నాడని యీ మను
ష్యుని మీరు నా యొద్దికి తీసుకొని వచ్చితిరి.
అయితే యిదుగో నేను మీ యెదుట విమర్శించి
నప్పుడు మీరు యితనియందు మోపిన వాటిలో
౧౫ వొక్క తప్పితమైనా నాకు అగుపడలేదు. అంతే
కాకుండా హేరోదున్ను కనుగొనలేదు యెందు
కంటే నేను మిమ్మును ఆయన యొద్దికి పంపితిని
అయితే యిదుగో మరణమునకు తగినది యేదిన్ని
౧౬ యితనివల్ల చేయబడలేదు. కాబట్టి నేను యితని
౧౭ దండించి వదిలివేతునని వారితో చెప్పెను యెందు
కంటే అతడు ఆ పండుగలో వారి నిమిత్తము వొ
౧౮ కని వదిలివేయుట అగత్యమై యుండెను. అయి
తే వారందరున్ను—వీని కొని పొమ్ము మాకు బర
బ్బాను వదిలివేయుమని వొక్క మాటగా కేకలు
౧౯ వేసిరి. వీడు పట్టణములో జరిగించిన వొక అల్లరి
కొరకున్ను నరహత్య కొరకున్ను చెరసాలలో
౨౦ వేయబడెను. కాబట్టి పిలాతు యేసును వదిలివే
యుటకు మనస్సుగలవాడై తిరిగీ వారితో మాట్లాడె
౨౧ ను. అయితే వారు—వీని శిలువవేయుము శిలువ
౨౨ వేయుము అని కేకలు వేస్తూ వున్నప్పుడు మూడో
మారు ఆయన—యెందుకు యితడు యే దోషము
చేసియున్నాడు యితనియందు మరణమునకు హే
తువైనది యేమిన్ని నాకు అగపడలేదు గనుక యి
తని దండించి వదిలివేయుదునని వారితో చెప్పె
ను. అయితే వారు వొక్క పట్టుగా—ఆయన ౨౩
శిలువ వేయబడేకొరకు పెద్ద కేకలు వేసి అడిగిరి.
అప్పుడు వారియొక్కయున్ను ప్రధానయాజకుల
యొక్కయున్ను శబ్దములు గెలిచెను. అంతట ౨౪
పిలాతు వారు అడిగిన ప్రకారము జరుగుటకు
నిర్ణయించి అల్లరి కొరకున్ను నరహత్యకొరకున్ను
చెరసాలలో వేయబడినటువంటిన్ని వారు అడిగిన ౨౫
టువంటిన్ని వాని వారికి వదిలివేసి యేసును వారి
యిచ్ఛకు అప్పగించెను.

వారు ఆయనను తీసుకొని పోతూ వున్నప్పుడు ౨౬
నాటునుంచి వస్తూ వున్న కురేనీయుడైన సీమో
ననే వొకని పట్టుకొని యేసు వెంటను మోయు
టకు అతని మీద శిలువ యెత్తిరి. మరిన్ని బహు ౨౭
జనసమూహమున్ను ఆయనను గురించి రొమ్ము కొట్టు
కొంటూ దుఃఖిస్తూ వున్న స్త్రీల బహు సమూహ
మున్ను ఆయనను వెంబడిస్తూ వుండెను. యేసు ౨౮
వారితట్టు తిరిగి—యెరూశలేము యొక్క కొమార్తె
లారా నాకొరకు యేడువ వద్దు అయితే మీకొర
కున్ను మీ పిల్లల కొరకున్ను యేడువండి యెందు ౨౯
కంటే యిదుగో—గొడ్రాళ్లున్ను కనని గర్భము
లున్ను పాలు యివ్వని స్తనములున్ను భాగ్యవంత
ములైనవని చెప్పే దినములు వస్తున్నవి. అప్పుడు ౩౦
వారు మా మీద పడుమని కొండలతోనున్ను మ
మ్మును కప్పుమని మెట్టలతోనున్ను చెప్ప సాగు
దురు యెందుకంటే వారు పచ్చి మానుకు వీటిని ౩౧
చేసినట్టయితే యెండిన దానికి యేమి కలుగునని
పలికెను.

మరిన్ని దుర్మార్గులైన వేరే యిద్దరు ఆయన ౩౨
తో కూడా చంపబడుటకు తేబడిరి. వారు కపా ౩౩
లమనబడిన చోటుకు వచ్చినప్పుడు అక్కడ ఆయ
ననున్ను ఆ దుర్మార్గులను ఆయన కుడివైపున
వొకనిన్ని యెడమ వైపున వొకనిన్ని శిలువవేసిరి.
అప్పుడు యేసు—తండ్రీ వీరిని క్షమించుము యెం ౩౪
దుకంటే వీరు యేమి చేస్తున్నారో అది వీరికి తెలి
యదని చెప్పెను. తరువాత వారు ఆయన బట్టలు
విభజించి చీట్లువేసిరి. మరిన్ని ప్రజలు నిలిచి ౩౫
చూస్తూ వున్నప్పుడు వారితో కూడా అధికారులు
న్ను—వీడు యితరులను రక్షించెను యేర్పరచబ
డిన దేవుని క్రీస్తు యితడైతే తన్ను తాను రక్షించు
కొననిమ్ము అని అపహసించిరి. రాణువవారున్ను ౩౬
ఆయన యొద్దికి వచ్చి ఆయనకు చిరకా యిచ్చి—
నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొ ౩౭

౩౭ మ్మని ఆయనను అపహసించిరి. మరిన్ని—ఇతడు
యూదులరాజు అని హెల్లేని రోమాయి హెబ్రా
యి అక్షరములతో పై విలాసము కూడా ఆయన
మీద వ్రాయబడెను.

౩౯ మరిన్ని వ్రేలాడ వేయబడిన ఆ దుర్మార్గు
లలో వొకడు ఆయనను దూషిస్తూ—నీవు క్రీస్తువైతే
నిన్నున్ను మమ్మున్ను రక్షించుకొమ్మని చెప్పెను.
౪౦ అయితే రెండో వాడు అతని గద్దించి—నీవున్ను
యీ శిక్షావిధిలోనే యున్నావు గనుక దేవునికి
భయపడవా మనకైతే యిది న్యాయమే యెందు
౪౧ కంటే మనము చేసిన వాటికి తగిన ఫలము పొందు
తున్నాము అయితే యీయన యే తప్పితమైనా
౪౨ చేయ లేదని ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు అత
డు—ఓ ప్రభువా నీవు నీ రాజ్యముతో* వచ్చేట
ప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొమ్మని యేసుతో
౪౩ చెప్పెను. అందుకు యేసు—నేడు నీవు నాతో
కూడా పరదైసులో వుందువని నీతో నిజమే చెప్పు
తున్నానని అతనితో పలికెను.

౪౪ అప్పుడు కొంచెము యెక్కువ తక్కువ ఆరు
గంటలైనవి. అప్పటినుంచి తొమ్మిది గంటలవ
రకు † ఆ దేశమంతటి మీద చీకటి కలిగెను.
౪౫ చీకటి సూర్యుని కమ్మెను. ఆలయపు తెర నడిమికి
౪౬ చినిగిపోయెను. అప్పుడు యేసు గొప్ప శబ్దము
తో మొరబెట్టుతూ—ఓ తండ్రీ నీ చేతులకు నా
యాత్మను అప్పగిస్తున్నానని పలికెను. ఆయన
యీలాగు పలికి ప్రాణము విడిచెను.

౪౭ అంతట శతాధిపతి యీ జరిగినదాని చూచి—
ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండె
౪౮ నని చెప్పి దేవుని మహిమపరిచెను. వీటిని చూచే
కొరకు కూడిన ప్రజలందరున్ను జరిగిన వాటిని
చూచి తమ రొమ్ములను కొట్టుకొని తిరిగి వెళ్లిరి.
౪౯ మరిన్ని ఆయనకు నెళవైన వారందరున్ను గలిలైయ
దేశమునుంచి ఆయనను వెంబడించిన స్త్రీలున్ను
౫౦ వీటిని చూస్తూ దూరముగా నిలిచిరి. అప్పుడు
యిదుగో యూదైయ దేశములో వున్న అరిమథై
య పట్టణస్థుడున్ను సభికుడున్నైన యోశేఫనే
౫౧ పేరు గల వొక మనుష్యుడు వుండెను. అతడు
మంచి వాడున్ను నీతిమంతుడున్నై వారి ఆలోచన
కున్ను క్రియకున్ను సమ్మతించ లేదు. అంతే కా
కుండా అతడున్ను దేవుని రాజ్యము కొరకు కని
౫౨ పెట్టుతూ వుండేవాడు. అతడు పిలాతు యొద్దికి
వెళ్లి యేసు శరీరమును అడిగి దాని కిందికి దించి
సన్నపు నారబట్టతో చుట్టి తొలిచిన రాతి సమా ౫౩
ధిలో దాని వుంచెను అందులో వొకడైనా అంతకు
మునుపు యెప్పుడున్ను వుంచబడలేదు. అప్పుడు ౫౪
సిద్ధపరిచే దినమై యుండెను. సబ్బాతు సమీ
పించెను.

అప్పుడు గలిలైయ దేశమునుంచి ఆయనతో ౫౫
కూడా వచ్చిన స్త్రీలున్ను వెంటను వెళ్లి ఆ సమా
ధినిన్ని ఆయన శరీరము యేలాగు వుంచబడెనో
దానిన్ని చూచి తిరిగీ వెళ్లి సుగంధ ద్రవ్యమున్ను
పరిమళ తైలమున్ను సిద్ధపరిచి ఆజ్ఞ చొప్పున
సబ్బాతు దినమందు తీరికెగా వుండిరి.

## ౨౪ పర్వము.

ఆదివారమున తెల్లవారగానే తాము సిద్ధపరిచిన ౧
సుగంధ ద్రవ్యములు తీసుకొని వారున్ను వారితో
కూడా మరి కొందరున్ను సమాధి యొద్దికి వచ్చి
సమాధినుంచి పొరలించబడిన రాతిని చూచి లోప ౨
టికి వెళ్లిరి. అయితే ప్రభువైన యేసు శరీరము ౩
కనబడ లేదు. ఇందును గురించి వారు కలత ౪
పడుతూ వున్నప్పుడు జరిగినదేమంటే యిదుగో
ప్రకాశమైన వస్త్రములుగల యిద్దరు మనుష్యులు
వారియొద్ద నిలిచిరి. అప్పుడు వారు భయపడి ౫
ముఖములు నేల మీద మోపి యున్నప్పుడు వారు—
చనిపోయిన వారిలో మీరు యెందుకు బ్రతుకు
తున్న వాని వెతుకుతున్నారు. ఆయన యిక్కడ ౬
లేడు ఆయన లేచెను. ఆయన యింకా గలిలైయ
దేశములో వున్నప్పుడు—మనుష్యకుమారుడు పాపి ౭
ష్ఠులైన మనుష్యుల చేతులకు అప్పగించబడి శిలువ
వేయబడి మూడో దినమందు తిరిగీ లేవవలెనని
ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొ
నండని వారితో పలికిరి. అప్పుడు వారు ఆయన ౮
మాటలు జ్ఞాపకము చేసుకొని సమాధియొద్దనుంచి
తిరిగీ వెళ్లి యీ సంగతులన్నిన్ని పదకొండు మంది ౯
కిన్ని తక్కినవారికందరికిన్ని తెలియ చేసిరి. ఈ ౧౦
సంగతులు అపొస్తలులతో చెప్పిన వారు యెవరం
టే—మగ్దలనే వూరిదైన మరియ యున్ను యోహ
న్నయున్ను యాకోబు తల్లియైన మరియయున్ను
వారితో కూడా వున్న యితర స్త్రీలున్ను అయితే
వారి మాటలు వారి దృష్టికి వొల్లుగా కనపడెను ౧౧

* లేక—లో. † అనగా—మధ్యాహ్నము మొదలుకొని మూడో జాము అయ్యేవరకు.

౩౮ మ్మని ఆయనను అపహసించిరి. మరిన్ని—ఇతడు
యూదులరాజు అని హెల్లేని రోమాయి హెబ్రా
యి అక్షరములతో పై విలాసము కూడా ఆయన
మీద వ్రాయబడెను.

౩౯ మరిన్ని వ్రేలాడ వేయబడిన ఆ దుర్మార్గు
లలో వొకడు ఆయనను దూషిస్తూ—నీవు క్రీస్తువైతే
నిన్నున్ను మమ్మున్ను రక్షించుకొమ్మని చెప్పెను.
౪౦ అయితే రెండో వాడు అతని గద్దించి—నీవున్ను
యీ శిక్షావిధిలోనే యున్నావు గనుక దేవునికి
భయపడవా మనకైతే యిది న్యాయమే యెందు
౪౧ కంటే మనము చేసిన వాటికి తగిన ఫలము పొందు
తున్నాము అయితే యీయన యే తప్పితమైనా
౪౨ చేయ లేదని ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు అత
డు—ఓ ప్రభువా నీవు నీ రాజ్యముతో* వచ్చేట
ప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొమ్మని యేసుతో
౪౩ చెప్పెను. అందుకు యేసు—నేడు నీవు నాతో
కూడా పరదైసులో వుందువని నీతో నిజమే చెప్పు
తున్నానని అతనితో పలికెను.
౪౪ అప్పుడు కొంచెము యెక్కువ తక్కువ ఆరు
గంటలైనవి. అప్పటినుంచి తొమ్మిది గంటలవ
రకు † ఆ దేశమంతటి మీద చీకటి కలిగెను.
౪౫ చీకటి సూర్యుని కమ్మెను. ఆలయపు తెర నడిమికి
౪౬ చినిగిపోయెను. అప్పుడు యేసు గొప్ప శబ్దము
తో మొరబెట్టుతూ—ఓ తండ్రీ నీ చేతులకు నా
యాత్మను అప్పగిస్తున్నానని పలికెను. ఆయన
యీలాగు పలికి ప్రాణము విడిచెను.
౪౭ అంతట శతాధిపతి యీ జరిగినదాని చూచి—
ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండె
౪౮ నని చెప్పి దేవుని మహిమపరిచెను. వీటిని చూచే
కొరకు కూడిన ప్రజలందరున్ను జరిగిన వాటిని
చూచి తమ రొమ్ములను కొట్టుకొని తిరిగి వెళ్లిరి.
౪౯ మరిన్ని ఆయనకు నెళవైన వారందరున్ను గలిలైయ
దేశమునుంచి ఆయనను వెంబడించిన స్త్రీలున్ను
౫౦ వీటిని చూస్తూ దూరముగా నిలిచిరి. అప్పుడు
యిదుగో యూదైయ దేశములో వున్న అరిమథై
య పట్టణస్థుడున్ను సభికుడున్నైన యోశేఫనే
౫౧ పేరు గల వొక మనుష్యుడు వుండెను. అతడు
మంచి వాడున్ను నీతిమంతుడున్నై వారి ఆలోచన
కున్ను క్రియకున్ను సమ్మతించ లేదు. అంతే కా
కుండా అతడున్ను దేవుని రాజ్యము కొరకు కని
౫౨ పెట్టుతూ వుండేవాడు. అతడు పిలాతు యొద్దికి
వెళ్లి యేసు శరీరమును అడిగి దాని కిందికి దించి
సన్నపు నారబట్టతో చుట్టి తొలిచిన రాతి సమా ౫౩
ధిలో దాని వుంచెను అందులో వొకడైనా అంతకు
మునుపు యెప్పుడున్ను వుంచబడలేదు. అప్పుడు ౫౪
సిద్ధపరిచే దినమై యుండెను. సబ్బాతు సమీ
పించెను.

అప్పుడు గలిలైయ దేశమునుంచి ఆయనతో ౫౫
కూడా వచ్చిన స్త్రీలున్ను వెంటను వెళ్లి ఆ సమా
ధినిన్ని ఆయన శరీరము యేలాగు వుంచబడెనో
దానిన్ని చూచి తిరిగీ వెళ్లి సుగంధ ద్రవ్యమునున్ను
పరిమళ తైలమునున్ను సిద్ధపరిచి ఆజ్ఞ చొప్పున
సబ్బాతు దినమందు తీరికెగా వుండిరి.

## ౨౪ పర్వము.

ఆదివారమున తెల్లవారగానే తాము సిద్ధపరిచిన ౧
సుగంధ ద్రవ్యములు తీసుకొని వారున్ను వారితో
కూడా మరి కొందరున్ను సమాధి యొద్దికి వచ్చి
సమాధినుంచి పొరలించబడిన రాతిని చూచి లోప ౨
టికి వెళ్లిరి. అయితే ప్రభువైన యేసు శరీరము ౩
కనుబడ లేదు. ఇందును గురించి వారు కలత ౪
పడుతూ వున్నప్పుడు జరిగినదేమంటే యిదుగో
ప్రకాశమైన వస్త్రములుగల యిద్దరు మనుష్యులు
వారియొద్ద నిలిచిరి. అప్పుడు వారు భయపడి ౫
ముఖములు నేల మీద వోపి యున్నప్పుడు వారు—
చనిపోయిన వారిలో మీరు యెందుకు బ్రతుకు
తున్న వాని వెతుకుతున్నారు. ఆయన యిక్కడ ౬
లేడు ఆయన లేచెను. ఆయన యింకా గలిలైయ
దేశములో వున్నప్పుడు—మనుష్యకుమారుడు పాపి ౭
ష్ఠులైన మనుష్యుల చేతులకు అప్పగించబడి శిలువ
వేయబడి మూడో దినమందు తిరిగీ లేవవలెనని
ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొ
నండని వారితో పలికిరి. అప్పుడు వారు ఆయన ౮
మాటలు జ్ఞాపకము చేసుకొని సమాధియొద్దనుంచి
తిరిగీ వెళ్లి యీ సంగతులన్నిన్ని పదకొండు మంది ౯
కిన్ని తక్కినవారికందరికిన్ని తెలియ చేసిరి. ఈ ౧౦
సంగతులు అపొస్తలులతో చెప్పిన వారు యెవరం
టే—మగ్దలనే వూరిదైన మరియ యున్ను యోహా
న్నయున్ను యాకోబు తల్లియైన మరియయున్ను
వారితో కూడా వున్న యితర స్త్రీలున్ను అయితే
వారి మాటలు వారి దృష్టికి పోల్లుగా కనుపడెను ౧౧

* లేక—లో. † అనగా—మధ్యాహ్నము మొదలుకొని మూడోజాము అయ్యేవరకు.

౧౨ గనుక వారు వారిని నమ్మ లేదు. అప్పుడు పేతురు
లేచి సమాధి యొద్దికి పరుగెత్తి వెళ్లి వొంగి నార
బట్టలు మాత్రమే పడియుండుట చూచి జరిగిన
దాని గురించి తనలో తాను ఆశ్చర్యపడుతూ
వెళ్లెను.

౧౩ మరిన్ని యిదుగో ఆ దినమందే వారిలో యిద్దరు
యెరూశలేముకు ఆమడ దూరమై యున్న ఇమ్మా
యు అనే పేరు గల వొక వూరికి వెళ్లుతూ సంభ
౧౪ వించిన వీటినన్నిటిని గురించి వొకనితో వొకడు
౧౫ సంభాషిస్తూ వుండిరి. వారు సంభాషిస్తున్ను ఆలో
చిస్తున్ను వున్నప్పుడు జరిగినదేమంటే యేసు తానే
౧౬ సమీపించి వారితో కూడా నడిచెను. అయితే
వారు ఆయనను పోల్చకుండా వారి కన్నులు కప్ప
౧౭ బడెను. అప్పుడు ఆయన—మీరు నడుస్తూ చిన్న
బోయి వొకనితో వొకడు వాదిస్తూ వున్న సంగ
౧౮ తులు యేలాటివని వారితో పలికెను. అందుకు
వారిలో క్లెయోఫ అనే పేరుగల వొకడు నీవు యె
రూశలేములో వొంటిగా బస చేస్తూ దానిలో యీ
దినములయందు జరిగిన వాటిని యెరగవా అని
౧౯ ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు ఆయన
వారితో—అవి యేవి అన్నప్పుడు వారు నజారీ
యుడైన యేసును గురించినవే. ఆయన దేవుని
యెదుటనున్ను ప్రజలందరి యెదుటనున్ను క్రియ
లోనున్ను వాక్యములోనున్ను శక్తి గల ప్రవక్తయై
౨౦ యుండెను. మరిన్ని మన ప్రధానయాజకులున్ను
అధికారులున్ను ఆయనను మరణ శిక్షావిధికి అప్ప
౨౧ గించి ఆయనను శిలువవేయించిరి. అయితే ఇశ్రా
యేలును విడిపించబోయేవాడు యీయనే అని
నమ్మితిమి. అంతేకాకుండా యివి జరిగి నేటికి
౨౨ మూడుదినములు అయినవి. అదిన్ని గాక మాలో
కొందరు స్త్రీలు తెల్లవారగానే సమాధి యొద్దికి
౨౩ వెళ్లి ఆయన శరీరమును కనుగొనలేక వచ్చి కొం
దరు దూతలుకూడా తమకు ప్రత్యక్షులై ఆయన
బ్రతికి యున్నాడని పలికిరని మాతో చెప్పి మ
౨౪ మ్మును ఆశ్చర్యపరిచిరి. మరిన్ని మాతోకూడా
వున్నవారిలో కొందరు సమాధియొద్దికి వెళ్లి ఆ
స్త్రీలు చెప్పిన ప్రకారము చూచిరి అయితే ఆయ
౨౫ నను చూడలేదని ఆయనతో చెప్పిరి. అప్పుడు
ఆయన—ఓ బుద్ధిహీనులారా ప్రవక్తలు పలికిన
౨౬ వన్నిన్ని నమ్మని మందమతులారా క్రీస్తు యీలాగు
శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్య
ము కాదా అని వారితో చెప్పి మోశేయున్ను
సమస్త ప్రవక్తలున్ను మొదలుకొని లేఖనములన్నిటి ౨౭
లోనున్ను ఆయనను గూర్చిన వాటి అర్థము వా
రికి తెలిపెను. ఇంతలో వారు వెళ్లుతూవున్న ౨౮
వూరికి సమీపించినప్పుడు ఆయన యింకా దూర
ముగా వెళ్లేటట్టు అగుపడగా వారు—సాయంకా ౨౯
లము సమీపించెను ప్రొద్దుగుంకెను మాతోకూ
డా వుండుమని ఆయనతో చెప్పి ఆయనను బలవం
తముచేసిరి. అప్పుడు ఆయన వారితోకూడా
వుండుటకు లోపటికి వెళ్లెను. ఆయన వారితో ౩౦
భోజన పఙ్తిలో కూచున్నప్పుడు జరిగినదేమంటే
ఆయన వొక రొట్టెను పట్టుకొని స్తోత్రముచేసి*
దాని విరిచి వారికి యిచ్చెను. అంతట వారి ౩౧
కన్నులు తెరవబడి ఆయనను పోల్చిరి. అయితే ౩౨
ఆయన వారియొద్దనుంచి అగుపడక పోయెను.
అప్పుడు వారు—ఆయన తోవలో మనతో మా
ట్లాడుతున్ను లేఖనములను మనకు బోధపరుస్తున్ను
వున్నప్పుడు మన హృదయము మనలో మండుతూ
వుండెను గదా అని వొకనితో వొకడు చెప్పు
కొనిరి.

ఆ గడియలోనే వారు లేచి యెరూశలేముకు ౩౩
తిరిగీ వెళ్లి పదకొండుమందిన్ని వారితో కూడా
వున్నవారున్ను గుంపుకూడి—ప్రభువు నిశ్చయము ౩౪
గా లేచి సీమోనుకు కనుపించెనని చెప్పుకొనుట
చూచి తోవలో జరిగినవిన్ని ఆయన రొట్టెను విరు ౩౫
చుటవల్ల తమకు యేలాగు తెలియబడెనో అదిన్ని
తెలియచేసిరి.

వారు యీలాగు మాట్లాడుతూ వున్నప్పుడు ౩౬
యేసు తాను వారి మధ్యను నిలిచి—మీకు సమా
ధానమవును గాక అని వారితో పలికెను. అయితే ౩౭
వారు జడిసి దిగులుపడి వొక ఆత్మ తమకు అగుపడె
నని తలంచిరి. అప్పుడు ఆయన—మీరు యెందుకు ౩౮
కలతపడుతున్నారు మీ హృదయములలో యెందు
నిమిత్తము సందేహములు పుట్టుతున్నవి. నేనే ౩౯
ఆయన అనుటకు నా చేతులనున్ను నా పాదముల
నున్ను చూడండి. నన్ను పట్టి చూడండి యెందు
కంటే మీరు చూచేప్రకారముగా నాకు కలిగినటు
వంటి యెముకలున్ను మాంసమున్ను ఆత్మకు లేవని
చెప్పి తన చేతులనున్ను పాదములనున్ను వారికి ౪౦
చూపించెను. అయితే వారు సంతోషముచేతను ౪౧
యింకా నమ్మక ఆశ్చర్య పడుతూ వున్నప్పుడు
ఆయన యిక్కడ మీ యొద్ద యేమైనా ఆహారము

* లేక, ఆశీర్వదించి.

౪౨ వున్నదా అని వారితో పలికెను. అప్పుడు వారు
కాల్చిన చేప ముక్కనున్ను తేనె పట్టు ముక్క
౪౩ నున్ను ఆయనకు యిచ్చిరి. ఆయన వాటిని పుచ్చు
కొని వారి యెదుట తినెను.
౪౪ మరిన్ని ఆయన—మోశేయొక్క అజ్ఞా ప్రమాణ
ములోనున్ను ప్రవక్తలలోనున్ను కీర్తనలలోనున్ను
నన్ను గురించి వ్రాయబడినవన్నిన్ని నెరవేర వలె
నని నేను మీయొద్ద వుండి మీతో పలికిన మాటలు
౪౫ యివే అని వారితో చెప్పెను. అప్పుడు వారు
లేఖనములను గ్రహించేకొరకు ఆయన వారి మన
స్సును తెరిచి—ఈలాగు వ్రాయబడి యున్నది
౪౬ క్రీస్తు యీలాగు కష్టపడి మూడోదినమందు చని
పోయిన వారిలోనుంచి లేచుటయున్ను యెరూశ
౪౭ లేము మొదలుకొని సమస్త దేశములయందు ఆయన
పేరట మారు మనస్సున్ను పాపక్షమయున్ను ప్రక
టించుటయున్ను అగత్యమైనవి. వీటిని గురించి ౪౮
మీరు సాక్షులైయున్నారు. మరిన్ని యిదుగో ౪౯
నా తండ్రియొక్క వాగ్దత్తమును మీ మీదికి పంపు
తున్నాను. అయితే మీరు పైనుంచి శక్తిపొందే
పర్యంతమున్ను యెరూశలేములో వుండండని వా
రితో చెప్పెను.

తరువాత ఆయన వారిని బేథనియఅనే వూరి ౫౦
మట్టుకు తీసుకొనివెళ్లి తన చేతులుయెత్తి వారిని
ఆశీర్వదించెను. ఆయన వారిని ఆశీర్వదిస్తూ వుం ౫౧
డగా జరిగినదేమంటే ఆయన వారిలోనుంచి వేరు
చేయబడి ఆకాశము పైకి కొంచుపోబడెను.
అప్పుడు వారు ఆయనకు నమస్కరించి బహు సం ౫౨
తోషముతో యెరూశలేముకు తిరిగివెళ్లి యెల్లప్పు
డున్ను గుడిలో దేవుని కీర్తిస్తూ స్తోత్రముచేస్తూ
వుండిరి. ఆమేన్.

# THE GOSPEL OF JOHN.

# యోహాను వ్రాసిన సువార్త.

## ౧ పర్వము.

ఆదియందు వాక్యము వుండెను. వాక్యము
౨ దేవునియొద్ద వుండెను. వాక్యము దేవుడై యుం
డెను. అది* ఆదియందు దేవునియొద్ద వుండెను.
౩ సమస్తమున్ను దాని* వల్ల కలిగెను. యేదిన్ని
౪ అది* లేకుండా కలుగలేదు. దానిలో† జీవము
వుండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగై యుం
౫ డెను. వెలుగు చీకటిలో ప్రకాశిస్తున్నది అయితే
చీకటి దాని గ్రహించలేదు.
౬ దేవుని యొద్దనుంచి పంపబడిన వొక మనుష్యుడు
౭ వుండెను. ఆయన పేరు యోహాను. ఆయనవల్ల
అందరున్ను విశ్వసించేకొరకు వెలుగును గురించి
౮ సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను. ఆయన వెలు
గును గురించి సాక్ష్యమిచ్చుటకేగాని ఆ వెలుగై
౯ యుండలేదు. లోకమందు ప్రవేశించి ప్రతి మను
ష్యునిన్ని ప్రకాశింపచేసే నిజమైన వెలుగై ఆయన
౧౦ యుండెను. ఆయన లోకమందు వుండెను. లోక
౧౧ ము ఆయనవల్ల చేయబడెను. లోకము ఆయనను
తెలుసుకొనలేదు. ఆయన స్వకీయుల యొద్దికి
వచ్చెను అప్పుడు స్వకీయులు ఆయనను అంగీక
౧౨ రించలేదు. అయితే ఆయనను అంగీకరించిన వా
రెందరో వారికి—అనగా ఆయన నామమందు
విశ్వసించిన వారికి ఆయన దేవుని పిల్లలవుటకు అధి
౧౩ కారము‡ దయచేసెను. వారు రక్తము వల్లనైనా
మాంసపు యిచ్ఛవల్లనైనా మనుష్యుని యిచ్ఛవల్ల
౧౪ నైనా కాకుండా దేవునివల్ల పుట్టిరి. మరిన్ని ఆ
వాక్యము మాంసమై పుట్టి మనలో నివసించెను.
అప్పుడు తండ్రినుంచి జనితైకుని§ మహిమవలె
కృపతోనున్ను సత్యముతోనున్ను నిండుకొనిన
ఆయన మహిమను చూచితిమి.
౧౫ యోహాను ఆయనను గురించి సాక్ష్యమిస్తు
న్నాడు. ఆయన కంఠమెత్తి పలికినదేమంటే—నా
వెనుక వచ్చేవాడు నాకంటే ప్రథముడై యుండె
ను గనుక నాకంటే ముఖ్యుడాయెనని నేను చెప్పిన
వాడు యీయనే. ఆయనయొక్క పరిపూర్ణతలో ౧౬
నుంచి మనమందరము కృపకు కృపను పొందియు
న్నాము యెందుకంటే ఆజ్ఞాప్రమాణము మోశేవల్ల ౧౭
యివ్వబడెను కృపయున్ను సత్యమున్ను యేసుక్రీ
స్తువల్ల కలిగెను. ఎవడున్ను యెప్పుడైనా దేవుని ౧౮
చూడలేదు—తండ్రియొక్క రొమ్ముమీద వున్న జని
తైక కుమారుడైన యీయనే ఆయనను బయిలు
పరిచెను.
నీవు యెవడవని అడుగుటకు యూదులు యె ౧౯
రూశలేమునుంచి యాజకులనున్ను లేవీయులనున్ను
యోహాను యొద్దికి పంపినప్పుడు ఆయన సాక్ష్యము
యిదే. అప్పుడు ఆయన వొప్పుకొని యెరగనన ౨౦
లేదు—నేను క్రీస్తును కానని వొప్పుకొనెను. మరిన్ని ౨౧
వారు—ఆలాగైతే యేమిటి నీవు ఏలీయావా అని
అడిగినప్పుడు కానని చెప్పెను. నీవు ఆ ప్రవ ౨౨
క్తవా అంటే కానని ప్రత్యుత్తరమిచ్చెను. కాబట్టి
వారు—నీవు యెవడవు మమ్మును పంపిన వారికి
మేము ప్రత్యుత్తరమిచ్చే నిమిత్తము నిన్ను గురించి
నీవు యేమి చెప్పుకొంటున్నావని ఆయనతో పలి
కిరి. అప్పుడు ఆయన—ప్రవక్తయైన యెషయా ౨౩
చెప్పిన ప్రకారముగా నేను—ప్రభువుయొక్క తోవ
సరాళము చేయండి అని అరణ్యములో కంఠమెత్తి
పలికే వొకని శబ్దమునని చెప్పెను. పంపబడిన ౨౪
వారు ఫరిసైయులై యుండిరి. అప్పుడు వారు— ౨౫
నీవు క్రీస్తువైనా ఆ ప్రవక్తవైనా ఏలీయావైనా కాక
పోతే యెందుకు స్నానమిస్తున్నావని ఆయనను
అడిగిరి. యోహాను—నేను నీళ్లతో స్నానమిస్తు
న్నాను. అయితే మీరు యెరుగని వాడు మీ ౨౬
మధ్యను నిలిచియున్నాడు. నా వెనుక వస్తూ వుం ౨౭
డిన్ని నాకంటే ముఖ్యుడైన వాడు యీయనే.

* లేక, ఆయన. † లేక, ఆయనలో. ‡ లేక, శక్తి. § అనగా, యేకముగా పుట్టిన వాని.

నేను ఆయన చెప్పుల వారు విప్పుటకు పాత్రుడను
౨౮ కానని చెప్పి వారికి ప్రత్యుత్తరమిచ్చెను. యో
హాను స్నానమిస్తూ వున్న యొర్దాను అవతల
వున్న బేతబారాలో యివి జరిగెను.
౨౯ మరునాడు యోహాను యేసు తన యొద్దికి
వచ్చుట చూచి—ఇదుగో లోకముయొక్క పాప
౩౦ మును మోసుకొనిపోయే దేవుని గొఱ్ఱెపిల్ల! నా
వెంబడి వొక మనుష్యుడు వస్తున్నాడు ఆయన నా
కంటే ప్రథముడై యుండెను గనుక నాకంటే
ముఖ్యుడాయెనని నేను యెవని గురించి చెప్పితినో
౩౧ ఆయనే యీయన. నేను ఆయనను తెలుసుకొన
లేదు అయినప్పటికిన్ని ఆయన ఇశ్రాయేలుకు అగు
పరచబడేకొరకు నేను వచ్చి నీళ్లతో స్నానమిస్తూ
వుంటినని చెప్పెను.
౩౨ మరిన్ని యోహాను సాక్ష్యమిస్తూ—ఆత్మ పావు
రము వలె ఆకాశము నుంచి దిగుట చూచితిని
౩౩ అప్పుడు అది ఆయన మీద నిలిచెను. నేను ఆ
యనను యెరగనైతిని అయినప్పటికిన్ని నీళ్లతో
స్నానమిచ్చుటకు నన్ను పంపిన వాడు—నీవు ఆత్మ
యెవని మీదికి దిగి ఆయనమీద నిలిచి యుండుట
చూతువో ఆయనే పరిశుద్ధాత్మతో స్నానమిస్తున్న
౩౪ వాడని నాతో చెప్పెను. అప్పుడు నేను చూచి—
ఈయన దేవుని కుమారుడై యున్నాడని సాక్ష్య
మిచ్చి యున్నానని పలికెను.
౩౫ మరునాడు యోహాను తిరిగీ తన శిష్యులలో
యిద్దరితో కూడా నిలిచి నడుస్తూ వున్న యేసు
౩౬ తట్టు చూచి—ఇదుగో దేవుని గొఱ్ఱెపిల్ల! అని
౩౭ చెప్పెను. ఆ యిద్దరు శిష్యులు ఆయన చెప్పుట
౩౮ విని యేసును వెంబడించిరి. అంతట యేసు
వెనుక తట్టు తిరిగి వారు తన్ను వెంబడించుట
చూచి—మీరు యేమి వెతుకుతున్నారని వారితో
పలికినప్పుడు వారు భాషాంతరమందు బోధకుడా
అనే అర్థమిచ్చే—రబ్బీ యెక్కడ కాపురమున్నా
వని ఆయనతో పలికిరి. ఆయన—వచ్చి చూడం
౩౯ డని వారితో చెప్పెను. వారు వచ్చి ఆయన
కాపురమున్న స్థలము చూచి ఆ దినమున ఆయన
యొద్ద నిలిచిరి. అప్పుడు కొంచెము యెక్కువ
౪౦ తక్కువ పదిఘంటలైనవి.* యోహాను మాట విని
ఆయనను వెంబడించిన యిద్దరిలో వొకడు సీమోను
పేతురు యొక్క సహోదరుడైన అంద్రెయ అనే
౪౧ వాడు. ఈయన మొదట సీమోననే తన సహో
దరుని కనుగొని—మేము భాషాంతరమందు క్రీస్తనే
అర్థమిచ్చే మెస్సీయను కనుగొంటిమని ఆయ
నతో చెప్పి ఆయనను యేసు యొద్దికి తీసుకొని
వచ్చెను. యేసు ఆయన తట్టు చూచి—నీవు ౪౨
యోనా కుమారుడవైన సీమోనువు నీవు కేఫా అన
బడుదువని చెప్పెను. అది రాయి అనే అర్థ
మిస్తున్నది.
మరునాడు యేసు గలిలైయకు బయిలు వెళ్లు ౪౩
టకు యిచ్ఛయించెను. అప్పుడు ఫిలిప్పును చూ
చి—నన్ను వెంబడించుమని అతనితో చెప్పెను.
ఆ ఫిలిప్పు బేత్సైదా—అనగా అంద్రెయ పేతురు ౪౪
అనేవారి పట్టణపువాడై యుండెను. ఫిలిప్పు ౪౫
నథనయేలును కనుగొని—ఆజ్ఞాప్రమాణములో మో
శేయున్ను ప్రవక్తలున్ను యెవని గురించి వ్రాసిరో
వాని కనుగొంటిమి ఆయన యోశేఫు కుమారుడైన
యేసనే నజరెథువాడని ఆయనతో చెప్పెను. అం ౪౬
దుకు నథనయేలు—నజరెథులోనుంచి మంచిది యే
దైనా రాగలదా అని ఆయనతో పలికినప్పుడు—
వచ్చి చూడుమని ఫిలిప్పు ఆయనతో చెప్పెను.
యేసు నథనయేలు తనయొద్దికి వచ్చుట చూచి— ౪౭
ఇదుగో యథార్థముగా ఇశ్రాయేలీయుడు యీ
యనే. ఈయనయందు యే కపటమున్ను లేదని
అతని గురించి పలికెను. నథనయేలు—దేనివల్ల ౪౮
నన్ను యెరుగుదువని ఆయనతో పలికెను. యే
సు—ఫిలిప్పు నిన్ను పిలువక మునుపే నీవు అం
జూరపుచెట్టుకింద వున్నప్పుడు నిన్ను చూచితినని
అతనికి ప్రత్యుత్తరమిచ్చెను. నథనయేలు—రబ్బీ ౪౯
నీవు దేవుని కుమారుడవై యున్నావు నీవు ఇశ్రా
యేలు రాజువైయున్నావని ఆయనకు ప్రత్యుత్తర
మిచ్చెను. యేసు—ఆ యంజూరపు చెట్టుకింద ౫౦
నిన్ను చూచితినని నేను చెప్పినందున నమ్ముతున్నా
వా వీటికంటే గొప్పవాటిని చూతువని అతనికి ౫౧
ప్రత్యుత్తరమిచ్చెను. మరిన్ని ఆయన—ఇకమీదట
ఆకాశము తెరవబడుటయున్ను దేవుని దూతలు
మనుష్యకుమారుని మీద యెక్కుటయున్ను దిగుట
యున్ను చూతురని నిజమే నిజమే మీతో చెప్పు
తున్నానని అతనితో పలికెను.

## ౨ పర్వము.

మూడోదినమందు గలిలైయయొక్క కానా ౧
వూరిలో వొక వివాహము కలిగెను. యేసు తల్లి ౨
అక్కడ వుండెను. అయితే యేసున్ను ఆయన
శిష్యులున్ను ఆ వివాహమునకు పిలువబడిరి ద్రా ౩
క్షారసము తక్కువైనప్పుడు యేసు తల్లి—వారికి

* మధ్యాహ్నము మొదలుకొని ఘంటలు చూచుకొంటే యిది నాలుగో ఘంట.

౪ ద్రాక్షారసము లేదని ఆయనతో చెప్పెను. యేసు
ఆమెతో—ఓ స్త్రీ నీతో నాకేమి నా గడియ యిం
౫ కా రాలేదని చెప్పెను. ఆయన తల్లి—మీతో
ఆయన యేమి చెప్పునో దాని చేయండని పరిచా
౬ రకులతో చెప్పెను. యూదుల శుద్ధిప్రకారము
రెండేసి మూడేసి తూములు పట్టే ఆరు రాతికుండ
౭ లు అక్కడ వుంచబడియుండెను. యేసు—ఆ కుం
డలు నీళ్లతో నింపండని వారితో చెప్పినప్పుడు
౮ వారు వాటిని అంచుల మట్టుకు నింపిరి. అప్పుడు
ఆయన—మీరు యిప్పుడు ముంచుకొని విందు
ప్రధానియొద్దికి తీసుకొని వెళ్లండని వారితో చెప్పి
౯ నప్పుడు వారు తీసుకొని వెళ్లిరి. అయితే విందు
ప్రధాని ద్రాక్షారసముగా చేయబడిన ఆ నీటి
రుచి చూచినప్పుడు—అది యెక్కడనుంచి కలిగె
నో ఆయనకు తెలియకపోయెను. అయితే ఆ
నీళ్లు ముంచిన పరిచారకులకు తెలుసును. ఆ
౧౦ విందు ప్రధాని పెండ్లికుమారుని పిలిచి—ప్రతి
మనుష్యుడున్ను మొదట మంచి ద్రాక్షారసమును
వుంచి తర్వాత వారు మత్తుగా వున్నప్పుడు అంత
కంటే చెడ్డదాని వుంచును. అయితే నీవు యిది
వరకు శ్రేష్ఠమైన ద్రాక్షారసమును వుంచుకొని
౧౧ యున్నావని ఆయనతో చెప్పెను. గలిలైయ
యొక్క కానాలో యేసు యీ మొదటి అద్భుత
ముచేసి తన మహిమను బయలుపరిచెను. అప్పుడు
ఆయన శిష్యులు ఆయనయందు విశ్వాసముంచిరి.
౧౨ అటుతరువాత ఆయనయున్ను ఆయన తల్లిన్ని ఆ
యన సహోదరులున్ను ఆయన శిష్యులున్ను
కపెర్నహూముకు వెళ్లి అక్కడ కొన్ని దినములు
నిలిచిరి.

౧౩ యూదుల పస్కాఅనే పండుగ సమీపించినం
౧౪ దున యేసు యెరూశలేముకువెళ్లి గుడిలో యెడ్ల
నున్ను గొర్రెలనున్ను పావురములనున్ను అమ్మేవా
రున్ను రూకలు మార్చేవారున్ను కూర్చుని యుం
౧౫ డుటనున్ను చూచెను. అప్పుడు ఆయన తాళ్లతో
కొరడాచేసి అందరినిన్ని గొర్రెలనున్ను యెడ్లను
న్ను గుడిలోనుంచి తోలివేసి రూకలు మార్చే
వారి రూకలు చల్లివేసి వారి బల్లలు పడద్రోసి పావు
౧౬ రములను అమ్మే వారితో—వీటిని యిక్కడనుంచి
తీసుకొని వెళ్లండి నా తండ్రి యిల్లు వ్యాపారపు
౧౭ యిల్లుగా చేయ వద్దని చెప్పెను.—అయితే ఆయన
శిష్యులు—నీ యింటి ఆసక్తి నన్ను భక్షించెనని
వ్రాయబడి యున్నదని జ్ఞాపకము చేసుకొనిరి.
౧౮ కాబట్టి యూదులు—వీటిని చేస్తున్నావు గనుక
యే అద్భుతము మాకు చూపిస్తున్నావని ఆయనకు
ప్రత్యుత్తరమిచ్చినప్పుడు యేసు—ఈ దేవాలయ ౧౯
మును పడద్రోయండి అప్పుడు మూడు దినముల
లో దాని లేవనెత్తుదునని వారితో ప్రత్యుత్తరము
చెప్పెను. కాబట్టి యూదులు—నలుబదియారు ౨౦
సంవత్సరములు యీ దేవాలయము కట్టబడెను నీవు
మూడు దినములలో దాని లేవ నెత్తుదువా అని
పలికిరి. అయితే ఆయన తన శరీరమనే దేవాల ౨౧
యమును గురించి పలికెను. కాబట్టి ఆయన చని ౨౨
పోయిన వారిలోనుంచి లేచిన తరువాత ఆయన
శిష్యులు ఆయన దీని చెప్పెనని జ్ఞాపకము చేసు
కొని లేఖనమున్ను యేసు చెప్పిన మాటయున్ను
విశ్వసించిరి.

అయితే ఆయన పస్కాయందు యెరూశలేములో ౨౩
వున్నప్పుడు ఆ పండుగలో అనేకులు ఆయన
చేసిన అద్భుతములను చూచి ఆయన నామమందు
విశ్వాసముంచిరి. అయితే యేసు అందరినిన్ని ౨౪
యెరిగినందు చేతనున్ను మనుష్యుని యందు వుం
డేది ఆయనకు తెలుసును గనుక యెవడైనా మను ౨౫
ష్యుని గురించి సాక్ష్య మిచ్చుట ఆయనకు అక్కర
లేనందుచేతనున్ను తన్ను తాను వారికి అప్పగించు
కొన లేదు.

## ౩ పర్వము.

నికొదేమనే పేరుగల ఫరిసైయుడున్ను యూ ౧
దుల ప్రధానియున్నైన వొక మనుష్యుడు కలడు.
ఆయన రాత్రియందు యేసు యొద్దికి వచ్చి—ఓ ౨
రబ్బీ నీవు దేవుని యొద్దనుంచి వచ్చిన బోధకుడవని
యెరుగుదుము యెందుకంటే దేవుడు ఆయనకు
తోడైయుంటేనే గాని యే మనుష్యుడున్ను నీవు
చేస్తున్న అద్భుతములను చేయ నేరడని ఆయనతో
చెప్పెను. యేసు—యెవడైనా తిరిగీ పుట్టితేనే ౩
గాని దేవుని రాజ్యమును చూడ నేరడని నిజమే
నిజమే నేను నీతో చెప్పుతున్నానని ఆయనకు
ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు నికొదేము—ముస ౪
లియైయున్న మనుష్యుడు యేలాగు పుట్టగలడు.
రెండో మారు తల్లి గర్భమందు ప్రవేశించి పుట్ట
గలడా అని ఆయనతో పలికినప్పుడు యేసు—నిజ ౫
మే నిజమే నేను నీతో చెప్పేది యేలాగంటే యెవ
డైనా నీళ్లవల్లనున్ను ఆత్మవల్లనున్ను పుట్టితేనే గాని
దేవుని రాజ్యమందు ప్రవేశించ నేరడు. మాంస ౬
మువల్ల పుట్టినది మాంసమున్ను ఆత్మవల్ల పుట్టినది
ఆత్మయున్నై యున్నది. మీరు తిరిగీ పుట్టవలె ౭
నని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు.

౮ గాలి తనకు యిచ్ఛ గల చోటను విసురుతున్నది
నీవు దాని శబ్దము వింటున్నావు అయితే అది
యెక్కడనుంచి వచ్చునో యెక్కడికి పోవునో
నీకు తెలియదు. ఆత్మవల్ల పుట్టిన ప్రతివాడున్ను
౯ ఆలాగే వున్నాడని ప్రత్యుత్తరమిచ్చెను. ఇవి
యేలాగు సంభవించ గలవని నికొదేము ఆయనతో
౧౦ ప్రత్యుత్తరము పలికెను. అందుకు యేసు—నీవు
ఇశ్రాయేలు బోధకుడవైయున్ని వీటిని యెరుగవా
౧౧ నిజమే నిజమే నేను నీతో చెప్పేది యేలాగంటే—
మాకు తెలిసినదాని పలుకుతున్నాము చూచినదానికి
సాక్ష్యమిస్తున్నాము మా సాక్ష్యము మీరు అంగీ
౧౨ కరించరు. భూ సంబంధమైన వాటిని నేను మీతో
చెప్పినప్పుడు మీరు నమ్మని పక్షమందు ఆకాశ
సంబంధమైన వాటిని మీతో పలికితే యేలాగు
౧౩ నమ్ముదురు. మరిన్ని ఆకాశమునుంచి దిగిన వాడే—
అనగా ఆకాశములో వున్న మనుష్యకుమారుడే
గాని ఆకాశములోకి యెవడున్ను యెక్కి వెళ్ల
౧౪ లేదు. అదిన్ని గాక అరణ్యములో మోశే సర్ప
౧౫ మును యేలాగున యెత్తెనో ఆలాగున మనుష్య
కుమారుడు ఆయన యందు విశ్వాసముంచే ప్రతి
వాడున్ను నశించక నిత్య జీవము పొందే కొరకు
౧౬ యెత్తబడ వలెను యెందుకంటే దేవుడు లోకము
ప్రేమించుట యేలాగంటే—ఆయన యందు విశ్వా
సముంచే ప్రతివాడున్ను నశించక నిత్యజీవము
పొందేకొరకు తన జనితైక కుమారుని యిచ్చెను
౧౭ యెందుకంటే దేవుడు లోకమునకు తీర్పు చేయు
టకు తన కుమారుని లోకమునకు పంప లేదు అయితే
లోకము ఆయన ద్వారా రక్షణ పొందుటకే.
౧౮ ఆయనయందు విశ్వాసముంచేవానికి తీర్పు చేయ
బడదు. అయితే విశ్వసించని వానికి యింతకు
మునుపే తీర్పుచేయబడి యున్నది యెందుకంటే
దేవుని జనితైక కుమారుని నామమందు విశ్వాస
౧౯ ముంచలేదు. ఆ తీర్పు యేదంటే వెలుగు లోకము
లోకి వచ్చెను అయితే మనుష్యులు తమ క్రియలు
చెడ్డవైనందున వెలుగుకంటే చీకటిని బహుగా
౨౦ ప్రేమించిరి యెందుకంటే చెడ్డ క్రియలు చేసే ప్రతి
వానికిన్ని వెలుగు అసహ్యమై యున్నది. వాడు
తన క్రియలు గద్దించబడక వుండే కొరకు వెలుగు
౨౧ యొద్దికి రాడు. అయితే సత్యమును జరిగించే
వాడు తన క్రియలు దేవుని మూలముగా చేయబడి
యున్నవని అగుపడే నిమిత్తము వెలుగు యొద్దికి
వస్తున్నాడని ఆయనతో ప్రత్యుత్తరము చెప్పెను.

అటుతరువాత యేసు తన శిష్యులతో కూడా ౨౨
యూదైయ దేశమునకు వచ్చి అక్కడ వారిలో
నివసించి స్నానమిస్తూ వుండెను. అయితే యో ౨౩
హాను కూడా సలైము దగ్గిర వున్న ఐనోనులో
స్నానమిస్తూ వుండెను యెందుకంటే అక్కడ నీళ్లు
విస్తారముగా వుండెను. వారు వచ్చి స్నానము
పొందుతూ వుండిరి యెందుకంటే యోహాను యిం ౨౪
కా చెరసాలలో వేయబడ లేదు. కాబట్టి శుద్ధిని ౨౫
గురించి యోహాను శిష్యులకున్ను యూదులకున్ను
వివాదము పుట్టెను. అప్పుడు వారు యోహాను ౨౬
యొద్దికి వచ్చి—రబ్బీ యెవడు యొర్దాను అవతల
నీతో కూడా వుండెనో నీవు యెవని గురించి
సాక్ష్యమిచ్చితివో యిదుగో ఆయన స్నానమిస్తు
న్నాడు మరిన్ని అందరున్ను ఆయన యొద్దికి వస్తు
న్నారని ఆయనతో చెప్పిరి. అందుకు యోహాను ౨౭
ప్రత్యుత్తరముగా చెప్పినదేమంటే—మనుష్యుడు
తనకు ఆకాశమునుంచి యివ్వబడినదైతేనే గాని
యేమిన్ని పుచ్చుకొనలేదు. నేను క్రీస్తును కాన ౨౮
నిన్ని అయితే ఆయనకంటే ముందుగా పంపబడి
యున్నాననిన్ని చెప్పినాననుటకు మీరున్ను నాకు
సాక్షులై యున్నారు. పెండ్లి కొమార్తె గల ౨౯
వాడు పెండ్లి కుమారుడై యున్నాడు. అయితే
నిలువబడి పెండ్లి కుమారుని శబ్దము వినే వాని
స్నేహితుడు ఆ పెండ్లికుమారుని శబ్దమువల్ల మిక్కిలీ
సంతోషించును. కాబట్టి యీ నా సంతోషము
సంపూర్ణమై యున్నది. ఆయన హెచ్చవలెను ౩౦
నేను తగ్గ వలెను. మీదనుంచి వచ్చే వాడు అం ౩౧
దరి మీద వున్నాడు. భూమినుంచి పుట్టేవాడు
భూ సంబంధియై యుండి భూమిని గురించి మాట్లా
డుతున్నాడు. ఆకాశమునుంచి వచ్చే వాడు అం
దరి మీదనుండి తాను చూచే దాని గురించిన్ని వినే ౩౨
దాని గురించిన్ని సాక్ష్యమిస్తున్నాడు. అయితే
యెవడున్ను ఆయన సాక్ష్యమును అంగీకరించడు.
ఆయన సాక్ష్యమును అంగీకరించేవాడు—దేవుడు ౩౩
సత్యవంతుడని ముద్ర వేసి యున్నాడు యెందు ౩౪
కంటే దేవుడు పంపిన వాడు దేవుని మాటలు పలు
కుతున్నాడు యెందుకంటే దేవుడు మితివల్ల ఆత్మను
యివ్వడు. తండ్రి కుమారుని ప్రేమించి ఆయన ౩౫
చేతికి సమస్తమున్ను యిచ్చెను. ఆ కుమారుని ౩౬
యందు విశ్వాసముంచే వానికి నిత్య జీవము కలదు
కుమారుని విశ్వసించని* వాడు జీవమును చూడదు
అయితే దేవుని వుగ్రము వాని మీద నిలుచును.

* లేక, కుమారునికి విధేయుడు కాని.

## ౪ పర్వము.

కాబట్టి యోహానుకంటే యేసు అనేకులను
శిష్యులుగా చేసుకొని వారికి స్నానమిస్తూ వున్నట్టు
ఫరిసైయులు విన్నారని ప్రభువుకు తెలిసినప్పుడు—
౨ అయినప్పటికిన్ని ఆయన శిష్యులేగాని యేసు తానే
౩ స్నానమివ్వలేదు—ఆయన యూదైయను విడిచి
౪ గలిలైయకు తిరిగీ వెళ్లెను. అయితే ఆయన సమ
౫ రైయు ద్వారా వెళ్ల వలసి యుండెను గనుక యా
కోబు యోశేపుకు యిచ్చిన భూమి దగ్గిర వున్న
సుఖారనబడిన సమరైయ దేశపు వూరికి వచ్చెను.
౬ అక్కడ యాకోబుయొక్క నుయ్యి వుండెను. కా
బట్టి యేసు ప్రయాణమువల్ల అలసటపడి యీలాగు
ఆ నూతి యొద్ద కూచుండుంటూ వుండెను. అప్ప
టికి కొంచెము యెక్కువ తక్కువ ఆరుఘంట
లైనవి.*

౭ సమరైయ దేశపు స్త్రీ వొకతె నీళ్లు తోడుటకు
వచ్చెను. యేసు—నాకు తాగుటకు యిమ్మని ఆమె
౮ తో చెప్పెను యెందుకంటే ఆయన శిష్యులు ఆహా
౯ రము కొనే కొరకు వూరికి వెళ్లియుండిరి. కాబట్టి
ఆ సమరైయురాలయిన స్త్రీ—నీవు యూదుడవై
యుండి సమరైయ దేశపు స్త్రీనైన నన్ను తాగు
టకు యిమ్మని యేల అడుగుతున్నావని ఆయనతో
పలికెను యెందుకంటే యూదులు సమరైయులతో
౧౦ సాంగత్యము చేయరు. అందుకు యేసు—నీవు
దేవుని వరమున్ను నాకు తాగుటకు యిమ్మని నీతో
యెవడు చెప్పుతున్నాడో అదిన్ని యెరిగి యుంటే
నీవు ఆయనను అడిగి యుందువు అప్పుడు ఆయన
జీవముగల నీళ్లు నీకు యిచ్చి యుండునని ఆమెకు
౧౧ ప్రత్యుత్తరము చెప్పినప్పుడు ఆ స్త్రీ—ప్రభువా
నీకు చేదన్నైనా లేదు మరిన్ని నుయ్యి లోతై యు
న్నది గనుక దేనివల్ల ఆ జీవము గల నీళ్లు నీకు
౧౨ కలవు. ఈ నుయ్యి మాకు యిచ్చి తన కుమాళ్ల
తోనున్ను పశ్వాదులతోనున్ను తాను కూడా దాని
నీళ్లు తాగిన మన † తండ్రియైన యాకోబుకంటే
నీవు గొప్పవాడవా అని ఆయనతో పలికెను.
౧౩ అందుకు యేసు—ఈ నీళ్లు తాగే ప్రతివానికిన్ని
౧౪ తిరిగీ దాహమవును. అయితే నేను యిచ్చే నీళ్లు
యెవడు తాగునో వానికి యెప్పుడున్ను దాహము
కాకుండా నేను వానికి యిచ్చే నీళ్లు నిత్యజీవమ
నకు వూరే నీటి బుగ్గయై యుండునని ఆమెకు
ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు ఆ స్త్రీ—ఓ ప్రభు ౧౫
వా నాకు దాహము కాకనున్ను నేను చేదుటకు
యిక్కడికి రాకనున్ను వుండే కొరకు ఆ నీళ్లు
నాకు దయచేయుమని ఆయనతో చెప్పెను. అ ౧౬
ప్పుడు యేసు—నీవు వెళ్లి నీ పెనిమిటిని పిలుచు
కొని యిక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను. అం ౧౭
దుకు ఆ స్త్రీ—నాకు పెనిమిటి లేడని ప్రత్యుత్తర
మిచ్చెను. యేసు—నాకు పెనిమిటి లేడని నిజ
ముగా చెప్పితివి యెందుకంటే నీకు అయిదుగురు ౧౮
పెనిమిట్లు వుండిరి. ఇప్పుడు నీకు కలిగిన వాడు
నీ పెనిమిటి కాడు దీని నిజముగా చెప్పితివని ఆమె
తో పలికినప్పుడు ఆ స్త్రీ—ఓ ప్రభువా నీవు ప్రవ ౧౯
క్తవని చూస్తున్నాను. మా పితృలు యీ పర్వత ౨౦
మందు ఆరాధించిరి. అయితే ఆరాధన చేయవల
సిన స్థలము యెరూశలేములో వున్నదని మీరు చెప్పు
దురని ఆయనతో పలికెను. అందుకు యేసు— ౨౧
ఓ స్త్రీ మీరు యీ పర్వతమందున్ను యెరూశలేము
యందున్ను మాత్రమే కాకుండా తండ్రిని ఆరా
ధించే కాలము వచ్చునని నా మాట నమ్ముము.
మీరు మీకు తెలియని దాని ఆరాధిస్తున్నారు. ౨౨
మేము మాకు తెలిసిన దాని ఆరాధిస్తున్నాము యెం
దుకంటే రక్షణ యూదులలోనుంచి కలుగును.
అయితే నిజమైన ఆరాధికులు ఆత్మతోనున్ను సత్య ౨౩
ముతోనున్ను తండ్రిని ఆరాధించే కాలము వస్తు
న్నది యిప్పుడున్ను వున్నది యెందుకంటే తండ్రి
తన్ను ఆరాధించే వారు అటువంటి వారవుటకు
వెతుకుతున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ౨౪
ఆరాధించే వారు ఆత్మతోనున్ను సత్యముతోనున్ను
ఆరాధించ వలెనని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ— ౨౫
క్రీస్తనే అర్థమిచ్చే మెస్సియా వచ్చునని యెరు
గుదును ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమున్ను
తెలియచేసునని ఆయనతో పలికెను. అందుకు ౨౬
యేసు—నీతో పలుకుతూ వున్న నేనే ఆయనని
ఆమెతో చెప్పెను.

ఇంతలో ఆయన శిష్యులు వచ్చి ఆయన స్త్రీతో ౨౭
పలుకుతూ వుండెనని ఆశ్చర్యపడిరి. అయినప్ప
టికిన్ని—నీవు దేని వెతుకుతున్నావు యీమెతో
యెందుకు మాట్లాడుతున్నావని యెవడున్న పలు
కలేదు.

* అనగా, యూదుల లెక్కచొప్పున మధ్యాహ్నము. † లేక, మా.

౨౮ కాబట్టి ఆ స్త్రీ తన కుండ విడిచి వూరిలోకి
౨౯ వెళ్లి—ఇదుగో నేను చేసినవన్నిన్ని నాతో చెప్పిన
వొక మనుష్యుని చూడ రండి యీయన క్రీస్తుకా
౩౦ డా అని జనులతో చెప్పెను. వారు వూరిలో
నుంచి బయిలుదేరి ఆయనయొద్దికి వస్తూవుండిరి.
౩౧ ఆ మధ్యను శిష్యులు—ఓ రబ్బీ భుజించుమని
౩౨ ఆయనను వేడుకొనిరి. అయితే ఆయన—నేను
భుజించుటకు మీకు తెలియని ఆహారము నాకు
౩౩ కలదని వారితో చెప్పెను. కాబట్టి ఆ శిష్యులు
వొకనితో వొకడు—ఆయన భుజించుటకు యెవడై
నా యేమైనా తెచ్చినాడేమో అని అనుకొనిరి.
౩౪ యేసు వారితో చెప్పినదేమంటే—నన్ను పంపినవాని
యిచ్ఛ నెరవేర్చుటయున్ను ఆయన పని సంపూ
ర్తి చేసుటయున్ను నా ఆహారమై యున్నది.
౩౫ ఇంకా నాలుగు నెలలైన తరువాత కోతకాలము
వచ్చునని మీరు చెప్పుతున్నారుగదా యిదుగో
మీ కన్నులెత్తి పొలములను చూడండి అవి యి
ప్పుడే తెల్లబడి కోతకు సిద్ధమైయున్నవని మీతో
౩౬ చెప్పుతున్నాను. మరిన్ని విత్తేవాడున్ను కోసేవా
డున్ను కూడా సంతోషించేటట్టు చేను కోసేవాడు
జీతము పుచ్చుకొని నిత్యజీవముకొరకు ఫలము కూ
౩౭ ర్చుకొంటున్నాడు యెందుకంటే—వొకడు విత్తు
ను మరియొకడు కోసునన్నే మాట యిందులో సత్య
౩౮ మే. మీరు దేని గురించి కష్టపడలేదో అది
కోసుటకు మిమ్మును పంపితిని. ఇతరులు కష్టప
డిరి మీరు వారి కష్ట ఫలములలో ప్రవేశించితిరని
పలికెను.
౩౯ మరిన్ని—నేను చేసినవి యేవో అవి యన్నిన్ని
నాతో చెప్పెనని సాక్ష్యమిచ్చిన స్త్రీయొక్క మా
టవల్ల ఆ పట్టణస్థులైన సమరైయులలో అనేకులు
౪౦ ఆయనయందు విశ్వాసముంచిరి. కాబట్టి ఆ సమ
రైయులు ఆయనయొద్దికి వచ్చి తమయొద్ద నిలుచు
టకు ఆయనను వేడుకొనిరి. అక్కడ ఆయన
౪౧ రెండు దినములు నిలిచెను. అప్పుడు ఆయన వా
క్యమువల్ల యింకా అనేకులు నమ్మి—ఇకమీదట
౪౨ నీవు పలికిన దానివల్ల నమ్ముతున్నాముకాము యెం
దుకంటే మేముకూడా విని యీయన నిశ్చయము
గా లోకరక్షకుడైన క్రీస్తని యెరుగుదుమని ఆ
స్త్రీతో చెప్పిరి.
౪౩ ఆ రెండు దినములైన తరువాత ఆయన అక్కడ
౪౪ నుంచి బయిలుదేరి గలిలైయకు వెళ్లెను యెందుకం
టే—ప్రవక్త తన స్వదేశములో ఘనము పొందడని
౪౫ యేసు చెప్పియుండెను. కాబట్టి ఆయన గలి
లైయకు వచ్చినప్పుడు గలిలైయులు ఆయన యెరూ
శలేములో పండుగ వేళ చేసినవన్నిన్ని చూచినం
దున ఆయనను చేర్చుకొనిరి యెందుకంటే వారు
కూడా ఆ పండుగకు వెళ్లిరి.
కాబట్టి యేసు తాను నీళ్లు ద్రాక్షారసముగా ౪౬
చేసిన గలిలైయలోవున్న కానానుకు తిరిగి వచ్చెను.
అప్పుడు కపెర్నహూములో రోగియైన కుమారు
డుగల వొక ప్రధాని యుండెను. యేసు యూ ౪౭
దైయనుంచి గలిలైయకు వచ్చెనని అతడు వినినప్పు
డు ఆయనయొద్దికి వెళ్లి ఆయన వచ్చి తన కుమా
రుని స్వస్థపరచుటకు వేడుకొనెను యెందుకంటే
అతడు మృతి పొందనై యుండెను. కాబట్టి ౪౮
యేసు—మీరు గురుతులనున్ను అద్భుతములనున్ను
చూడకపోతే నమ్మనే నమ్మరని ఆయనతో చెప్పెను.
ఆ ప్రధాని—ఓ ప్రభువా నాపిల్ల చావక మునుపే ౪౯
రమ్మని ఆయనతో చెప్పెను. యేసు—నీవు వెళ్లు ౫౦
ము నీ కుమారుడు బ్రతుకుతున్నాడని ఆయనతో
చెప్పెను. ఆ మనుష్యుడు యేసు తనతో చెప్పిన
మాట నమ్మి వెళ్లిపోయెను. మరిన్ని ఆయన యిం ౫౧
కా వెళ్లుతూ వున్నప్పుడు ఆయన దాసులు ఆయ
నకు యెదురుగా వచ్చి—నీ కుమారుడు బ్రతుకుతు
న్నాడని తెలియ చెప్పిరి. కాబట్టి అతనికి యే ౫౨
గడియలో స్వస్థత కలిగెనో దాని గురించి వారిని
అడిగినప్పుడు వారు—నిన్న యేడో గడియను జ్వర
ము అతని విడిచెనని ఆయనతో చెప్పిరి. యేసు ౫౩
తనతో—నీ కుమారుడు బ్రతుకుతున్నాడని చెప్పిన
గడియ అదే అని తండ్రి తెలుసుకొనెను గనుక
ఆయనయున్ను ఆయన యింటివారందరున్ను నమ్మిరి.
యేసు యూదైయనుంచి గలిలైయకు వచ్చి చేసిన ౫౪
రెండో అద్భుతము యిదే.

## ౫ పర్వము.

ఇవియైన తరువాత యూదుల పండుగ వొకటి ౧
వుండెను గనుక యేసు యెరూశలేముకు వెళ్లెను.
యెరూశలేములో గొర్రె ద్వారము దగ్గిర హెబ్రా ౨
యి భాషలో బేథెస్ద అనబడిన వొక కోనేరు కలదు
దానికి అయిదు మంటపములున్నవి. వాటిలో ౩
బహు విస్తారమైన బలహీనులున్ను గుడ్డివారున్ను
కుంటివారున్ను యెండిన వారున్ను పండుకొనిరి
వారు నీళ్లు చలించుటకు కనిపెట్టుతూ వుండిరి
యెందుకంటే వొక దూత వొకానొకప్పుడు ఆ ౪
కోనేటిలో ప్రవేశించి నీళ్లు కలగేటట్టుచేసెను గ
నుక నీళ్లు కలగిన తరువాత మొదట ప్రవేశించిన ౫
వాడు తనకు యే రోగము కలిగినప్పటికీ స్వస్థత

పొందెను అక్కడ ముప్పయి యెనిమిది సంవత్సర
ముల నుంచి రోగము కలిగిన వొక మనుష్యుడు
౬ వుండెను. అతడు పండుకొని యుండుట యేసు
చూచి అతడు అప్పటికి బహు కాలమునుంచి ఆ
స్థితిలో వున్నాడని యెరిగి స్వస్థపడుటకు కోరుతు
౭ న్నావా అని అతనితో పలికినప్పుడు ఆ రోగి—
ఓ ప్రభువా నీళ్లు కలగించబడేటప్పుడు నన్ను
కోనేటిలో వుంచే కొరకు నాకు యే మనుష్యుడున్ను
లేడు అయితే నేను వస్తూ వున్నప్పుడు మరియొ
కడు నాకంటే ముందుగా దిగునని ఆయనకు ప్ర
౮ త్యుత్తరమిచ్చెను. అప్పుడు యేసు—నీవులేచి నీ
పరుపు యెత్తుకొని నడువుమని అతనితో చెప్పెను.
౯ వెంటనే ఆ మనుష్యుడు స్వస్థత పొంది తన పరుపు
యెత్తుకొని నడిచెను.
౧౦ అయితే ఆ దినమందు సబ్బాతు వుండెను గనుక
యూదులు—సబ్బాతు వున్నది నీ పరుపు యెత్తు
౧౧ కొనుట నీకు తగదని స్వస్థత పొందిన వానితో చె
ప్పిరి. అతడు—నన్ను స్వస్థపరచిన వాడే—నీ పరు
పు యెత్తుకొని నడువుమని నాతో చెప్పెనని వారికి
౧౨ ప్రత్యుత్తరమిచ్చెను. కాబట్టి వారు—నీ పరుపు
యెత్తుకొని నడువుమని నీతో చెప్పిన మనుష్యుడు
౧౩ యెక్కడ వున్నాడని అతని అడిగిరి. అయితే
ఆయన యెవడో స్వస్థత పొందిన వానికి తెలియక
పోయెను యెందుకంటే ఆ చోటను సమూహము
౧౪ వుండెను గనుక యేసు జారిపోయెను. ఆ తరు
వాత యేసు గుడిలో అతని చూచి—ఇదుగో నీవు
స్వస్థత పొందితివి మరీ యెక్కువ కీడు నీకు కలు
గక వుండే కొరకు యికమీదట పాపము చేయకు
౧౫ మని చెప్పెను. ఆ మనుష్యుడు వెళ్లి తన్ను స్వస్థ
పరచిన వాడు యేసని యూదులకు తెలిపెను.
౧౬ కాబట్టి వీటిని సబ్బాతులో చేసినందున యూదు
లు యేసును తరిమి ఆయనను చంపుటకు వెతికిరి.
౧౭ అయితే యేసు—నా తండ్రి యిది వరకు క్రియ
జరిగిస్తున్నాడు నేనున్ను జరిగిస్తున్నానని వారికి
౧౮ ప్రత్యుత్తరమిచ్చెను. కాబట్టి యూదులు దీని
వల్ల మరీ యెక్కువగా ఆయనను చంపుటకు యత్న
పడిరి యెందుకంటే ఆయన సబ్బాతు వదులుట
మాత్రమే కాదు అయితే తన్ను దేవునితో సమా
నునిగా చేసుకొని దేవుడు తన స్వకీయమైన తండ్రి
అని చెప్పెను.
౧౯ కాబట్టి యేసు—నిజమే నిజమే నేను మీతో
చెప్పేది యేదంటే కుమారుడు తండ్రి దేని చేయుట
చూచునో అదే గాని తనంతట తాను యేదిన్ని
చేయ నేరడు యెందుకంటే ఆయన వేటిని చేసు
నో వాటిని కుమారుడున్ను అలాగు చేసును యెం ౨౦
దుకంటే తండ్రి కుమారుని ప్రేమిస్తూ తాను చేసే
వాటినన్నిటినిన్ని ఆయనకు అగుపరుస్తున్నాడు.
మరిన్ని మీరు ఆశ్చర్యపడేకొరకు వీటికంటే గొప్ప
కార్యములను ఆయనకు అగుపరచును యెందుకం ౨౧
టే తండ్రి యేలాగు మృతులను లేపి బ్రతికించు
నో ఆలాగే కుమారుడు కూడా తాను యిచ్ఛ
యించే వారిని బ్రతికించును. అంతే కాకుండా ౨౨
తండ్రి యెవనికిన్ని తీర్పు చేయడు అయితే అం
దరున్ను తండ్రిని ఘనపరిచే ప్రకారము కుమారుని
ఘనపరిచే కొరకు తీర్పు చేయుట కేవలము కుమా
రునికి అప్పగించెను. కుమారుని ఘనపరచని వా ౨౩
డు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు.
నిజమే నిజమే నేను మీతో చెప్పేదేమంటే—నా ౨౪
వాక్యము విని నన్ను పంపిన వానియందు విశ్వాస
ముంచేవానికి నిత్యజీవము కలిగియున్నది. అతడు
తీర్పులోకి రాక మరణమునుంచి జీవములోకి
వచ్చియున్నాడు. నిజమే నిజమే మీతో చెప్పేది ౨౫
యేమంటే—మృతులు దేవుని కుమారుని శబ్దమును
వినేటటువంటిన్ని వినేవారు జీవించేటటువంటిన్ని
గడియ వస్తున్నది—అది యిప్పుడు కూడా వున్నది
యెందుకంటే తండ్రి యేలాగు తనంతట తానే ౨౬
జీవముగలవాడై యున్నాడో ఆలాగే కుమారునికి
న్ని తనంతట తానే జీవము కలుగుట యిచ్చి యు
న్నాడు. మరిన్ని ఆయన మనుష్యకుమారుడై యు ౨౭
న్నాడు గనుక తీర్పు చేయుటకున్ను ఆయనకు
అధికారము యిచ్చెను. దీనికి ఆశ్చర్యపడకండి ౨౮
యెందుకంటే సమాధులలో వున్న వారందరున్ను
ఆయన శబ్దమును విని—జీవముయొక్క పునరుత్థాన ౨౯
మునకు మంచి క్రియలు చేసినవారున్ను తీర్పు
యొక్క పునరుత్థానమునకు చెడ్డ క్రియలు చేసిన
వారున్ను బయిటికి వచ్చే వేళ వస్తున్నది. నా ౩౦
యంతట నేనే యేమిన్ని చేయలేను నేను వినే
ప్రకారము తీర్పు చేస్తున్నాను నన్ను పంపిన తండ్రి
యిచ్ఛనేగాని నా యిచ్ఛను నేను వెతుకను గనుక
నా తీర్పు న్యాయమైయున్నది. నన్ను గురించి ౩౧
నేనే సాక్ష్యమిచ్చినట్టయితే నా సాక్ష్యము సత్య
ము కాదు. నన్ను గురించి సాక్ష్యమిచ్చే వేరొక ౩౨
డు కలడు. మరిన్ని ఆయన నన్ను గురించి సా
క్ష్యమిచ్చే సాక్ష్యము సత్యమని యెరుగుదును.
మీరు యోహాను యొద్దకి కొందరిని పంపినప్పుడు ౩౩
ఆయన సత్యమునకు సాక్ష్యమిచ్చెను. అయితే ౩౪

మనుష్యులవల్ల (నా) సాక్ష్యమును పుచ్చుకొనను
అయినప్పటికిన్ని మీరు రక్షించబడే కొరకు వీటెని
౩౫ చెప్పుతున్నాను. ఆయన వెలిగించబడి ప్రకాశ
మైన దీపమై యుండెను. మీరు ఆయన వెలుగు
లోవుండి కొంత కాలము సంతోషించుటకు మన
౩౬ స్సుగలవారైతిరి. అయితే యోహాను సాక్ష్యము
కంటే నాకు యెక్కువైనది కలదు యెందుకంటే
నేను నెరవేర్చేకొరకు తండ్రి యే కార్యములను
నాకు యిచ్చెనో నేను చేస్తున్న ఆ కార్యములు
తండ్రి నన్ను పంపెనని నన్ను గురించి సాక్ష్యమి
౩౭ స్తున్నవి. మరిన్ని నన్ను పంపిన తండ్రి తాను
నన్ను గురించి సాక్ష్యమిచ్చి యున్నాడు. మీరు
యే కాలమందైనా ఆయన శబ్దము వినలేదు ఆయన
౩౮ రూపము చూడలేదు. మరిన్ని మీలో ఆయన
వాక్యము నిలిచి యుండలేదు యెందుకంటే ఆయన
యెవని పంపెనో ఆయనను మీరు విశ్వసించక
౩౯ వున్నారు. లేఖనములను పరిశోధిస్తున్నారు*
యెందుకంటే వాటివల్ల మీకు నిత్యజీవము కలిగి
యున్నదని తలంచుకొంటున్నారు—యివిన్ని నన్ను
౪౦ గురించి సాక్ష్యమిస్తున్నవి. అయితే మీకు జీవ
ము కలిగేకొరకు నాయొద్దికి వచ్చుటకు మీకు
౪౧ మనస్సులేదు. నేను మనుష్యులవల్ల మహిమను
౪౨ అంగీకరించను. అయితే దేవుని ప్రేమ మీలో
౪౩ లేదని మిమ్మును యెరుగుదును. నేను నా తండ్రి
నామమున నచ్చియున్నాను అయితే మీరు నన్ను
అంగీకరించరు మరియొకడు తన స్వకీయనామమున
౪౪ వచ్చినట్టయితే ఆయనను అంగీకరింతురు. ఒక్క
డైన దేవునివల్ల నచ్చేఘనము† వెతుకక ఒకనివల్ల
ఒకడు ఘనము† పొందే మీరు యేలాగు విశ్వ
౪౫ సించ గలరు. నేను తండ్రియొద్ద మీ మీద
నేరము స్థాపింతునని తలంచకండి. మీరు ఆశ్ర
యించిన మోశే మీయందు నేరము స్థాపించే
౪౬ వాడు యెందుకంటే ఆయన నన్నుగురించి వ్రాసె
ను గనుక మీరు మోశేను నమ్మినట్టయితే నన్ను
౪౭ నమ్మియుందురు. అయితే ఆయన వ్రాతలను
నమ్మకపోతే నా మాటలను యేలాగు నమ్ముదురని
వారికి ప్రత్యుత్తరమిచ్చెను.

## ౬ పర్వము.

ఇవిగైన పిమ్మట యేసు తిబెరియ సముద్రమనే
౨ గలిలైయ సముద్రము అవతలకు వెళ్లెను. అప్పుడు
బహు జనసమూహము ఆయనను వెంబడించెను
యెందుకంటే ఆయన రోగుల యెడల చేసిన అ
ద్భుతములను చూచిరి. అయితే యేసు పర్వత ౩
మెక్కి అక్కడ తన శిష్యులతో కూడా కూర్చుం
డెను. అప్పుడు యూదుల పండుగైన పస్కా సమీ ౪
పించెను. కాబట్టి యేసు కన్నులెత్తి బహు సమూ ౫
హము తన యొద్దికి వచ్చుట చూచి—వీరు భోజనము
చేసే కొరకు యెక్కడనుంచి రొట్టెలు కొని తే గల
మని ఫిలిప్పుతో పలికెను—అయితే తాను యేమి ౬
చేయనై యుండెనో అని తనకు తెలుసును గనుక
అతని శోధించుటకు దీని పలికెను. అందుకు ౭
ఫిలిప్పు—వారిలో ప్రతివాడున్ను కొంచెము కొంచె
ము పుచ్చుకొనే కొరకు యిన్నూరు దీనారముల‡
రొట్టెలు చాలవని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చెను.
ఆయన శిష్యులలో ఒకడు అనగా సీమోను పేతురు ౮
సహోదరుడైన అంద్రెయ—ఇక్కడ వున్న ఒక ౯
పడుచువానికి యవల రొట్టెలు అయిదున్ను రెండు
చిన్న చేపలున్ను కలిగి యున్నవి. అయితే యింత
మందికి యివి యే మాత్రమని ఆయనతో చెప్పెను
అయితే యేసు—మనుష్యులను కూచుండేటట్టు ౧౦
చేయండని చెప్పెను. అప్పుడు ఆ స్థలమందు
చాలా గడ్డి యుండెను గనుక లెక్కకు కొంచెము
యెక్కువ తక్కువ అయిదు వేల పురుషులు కూ
చుండిరి. అప్పుడు యేసు ఆ రొట్టెలు పట్టు ౧౧
కొని స్తోత్రముచేసి§ చేసి వాటిని శిష్యులకు యిచ్చెను
శిష్యులు కూచుండి యున్న వారికి వడ్డించిరి.
ఆలాగువ చేపలు కూడా వారికి యిష్టమైనంత
మట్టుకు వడ్డించిరి. వారు తృప్తి పొందిన తరు ౧౨
వాత—యేమిన్ని నష్టపడకుండా మిగిలిన ముక్కలు
సమకూర్చండని తన శిష్యులతో చెప్పెను. కా ౧౩
బట్టి భోజనము చేసిన వారివల్ల మిగిలిన యవల
అయిదు రొట్టెల ముక్కలు సమకూర్చి పన్నెం
డు గంపలను నింపిరి.

కాబట్టి ఆ మనుష్యులు యేసు చేసిన అద్భు ౧౪
తము చూచి—నిజముగా యీ లోకమునకు రాగల
ప్రవక్త యీయనే అని పలుకుతూ వుండిరి. కా ౧౫
బట్టి యేసు తన్ను రాజును చేయుటకు వారు వచ్చి
తన్ను అపహరించనై యున్నారని యెరిగి తిరిగీ
పర్వతము మీదికి వొంటిగా వెళ్లెను.

మరిన్ని సాయంకాలమైనప్పుడు ఆయన శిష్యులు ౧౬
సముద్రము యొద్దికి వెళ్లి దోనె యెక్కి కపెర్న ౧౭

* లేక, పరిశోధించండి. † లేక, మెప్పు.
‡ దీనారమనగా—కొంచెము యెక్కువ తక్కువ అయిదణాలు. § లేక, ఆశీర్వదించి.

హూము తట్టు సముద్రము ఆవలికి వెళ్లుతూ వుం
డిరి. అప్పుడు చీకటాయెను అయితే యేసు వారి
౧౭ యొద్దికి వచ్చి యుండ లేదు. మరిన్ని పెద్ద గాలి
విసురుట వల్ల సముద్రము తెరెత్తుతూ వుండెను.
౧౯ కాబట్టి వారు కొంచెము యెక్కువ తక్కువ రెండు
కోసుల మట్టుకు దోనె నడిపించిన తరువాత సము
ద్రము మీద నడుస్తూ ఆ దోనె దగ్గర వున్న యే
౨౦ సును చూచి భయపడిరి. అయితే ఆయన—నేనే
వున్నాను భయపడకండి అని వారితో చెప్పెను.
౨౧ కాబట్టి ఆయనను దోనె మీద యెక్కించుకొను
టకు యిచ్ఛయించిరి. వెంటనే ఆ దోనె వారు
వెళ్లుతూ వున్న దేశమందు చేరెను.
౨౨ మరునాడు సముద్రము అవతల నిలిచి యున్న
జనసమూహము ఆయన శిష్యులు యెక్కిన చిన్న
దోనె వొక్కటే గాక అక్కడ మరి యొకటి లేద
నిన్ని యేసు తన శిష్యులతో కూడా ఆ చిన్న దో
నెలో ప్రవేశించ లేదు గాని ఆయన శిష్యులు
౨౩ మాత్రము వెళ్లిరనిన్ని చూచి—అయినప్పటికిన్ని
ప్రభువు స్తోత్రము చేసినప్పుడు వారు రొట్టె భుజిం
చిన స్థలము దగ్గర వున్న తిబెరియనుంచి వేరే చిన్న
౨౪ దోనెలు వచ్చెను—కాబట్టి యేసున్ను ఆయన శిష్య
లున్ను అక్కడ లేరని జనసమూహము చూచిన
ప్పుడు వారు ఆ చిన్న దోనె యెక్కి కపెనఱ
౨౫ హూముకు యేసును వెతుకుతూ వచ్చిరి. అప్పుడు
సముద్రము అవతల ఆయనను కనుగొని—రబ్బీ నీవు
౨౬ యెప్పుడు యిక్కడికి వచ్చితివని పలికిరి. అం
దుకు యేసు—నిజమే నిజమే నేను మీతో చెప్పేది
యేమంటే మీరు అద్భుతములు చూచుటవల్ల కాదు
అయితే ఆ రొట్టెలు భుజించి తృప్తి పొందుటవల్లనే
౨౭ నన్ను వెతుకుతున్నారు. నిత్యజీవమునకు నిలిచే
టటువంటిన్ని మనుష్యకుమారుడు మీకు యిచ్చేట
టువంటిన్ని భోజనము కొరకే గాని నశించే భోజ
నము కొరకు కష్టపడకండి యెందుకంటే తండ్రి
అనగా దేవుడు ఆయనకు ముద్రవేసెనని వారికి
ప్రత్యుత్తరమిచ్చెను.
౨౮ కాబట్టి—మేము దేవుని క్రియలు జరిగించే
కొరకు యేమి చేయ వలెనని వారు ఆయనతో పలి
౨౯ కిరి. అందుకు యేసు—దేవుని క్రియ యేదంటే
ఆయన పంపిన వానియందు మీరు విశ్వాసముం
౩౦ చుటే అని వారికి ప్రత్యుత్తరమిచ్చినందున వారు-
కాబట్టి మేము చూచి నిన్ను విశ్వసించే కొరకు
నీవు యే అద్భుతము చేస్తున్నావు యేమి జరిగిస్తు
౩౧ న్నావు. ఆకాశమునుంచి రొట్టెను భుజించుటకు
వారికి యిచ్చెనని వ్రాయబడిన ప్రకారముగా మన
పితృలు అరణ్యములో మన్నా భుజించిరని ఆయ
నతో పలికిరి.
కాబట్టి యేసు—నిజమే నిజమే నేను మీతో ౩౨
చెప్పేది యేమంటే మోశే ఆ రొట్టెను ఆకాశము
నుంచి మీకు యివ్వలేదు అయితే నా తండ్రి ఆ
కాశమునుంచి నిజమైన రొట్టెను మీకు యిస్తు
న్నాడు యెందుకంటే ఆకాశమునుంచి దిగి లోక ౩౩
మునకు జీవము యిచ్చేది దేవుని రొట్టెయై యున్న
దని వారితో చెప్పెను. అందుచేతను వారు— ౩౪
ఓ ప్రభువా యెల్లప్పుడున్ను యీ రొట్టెను మాకు
దయచేయుమని పలికినప్పుడు యేసు వారితో చెప్పి ౩౫
నదేమంటే—నేను జీవపు రొట్టెనై యున్నాను నా
యొద్దికి వచ్చేవానికి ఆకలి యేమాత్రమున్ను కలు
గదు. నాయందు విశ్వాసముంచే వానికి దాహ
ము యెప్పుడున్ను కలుగదు. అయితే మీరు నన్ను ౩౬
చూచి యుండిన్ని విశ్వసించక వున్నారని మీతో
చెప్పితిని. తండ్రి నాకు యిచ్చే ప్రతివాడున్ను ౩౭
నా యొద్దికి వచ్చును నా యొద్దికి వచ్చే వాని నేను
యెంతమాత్రమున్ను బైటికి త్రోలివేయను యెందు
కంటే నన్ను సంపిన వాని యిచ్ఛనే గాని నా ౩౮
యిచ్ఛ నెరవేర్చుటకు ఆకాశమునుంచి వచ్చి
యుండలేదు. నన్ను పంపిన తండ్రి యిచ్ఛ యే ౩౯
దంటే—ఆయన నాకు యిచ్చిన యావత్తులో నేను
యేమిన్ని పోగొట్టుకొనక అంత్య దినమందు దాని
లేప వలెననేదే యెందుకంటే కుమారుని వైపు ౪౦
చూచి ఆయన యందు విశ్వాసముంచే ప్రతివా
డున్ను నిత్యజీవము పొంద వలెననేది నన్ను పం
పిన వాని యిచ్ఛయై యున్నది నేను అంత్య దిన
మందు వాని లేపుదునని పలికెను.
కాబట్టి—నేను ఆకాశమునుంచి దిగిన రొట్టెనై ౪౧
యున్నానని ఆయన పలికినందున యూదులు ఆ
యనను గురించి సణుగుతూ—యీయన యోసేపు
కుమారుడైన యేసు కాదా యీయన తలి దండ్రు ౪౨
లను మనము యెరుగుదుము గదా. అందుచేతను—
నేను ఆకాశమునుంచి దిగి యున్నానని యీయన
యేలాగు చెప్పగలడని పలికిరి. కాబట్టి యేసు— ౪౩
మీలో మీరు సణగకండి నన్ను పంపిన తండ్రి ౪౪
అతని లాగితేనే గాని యే మనుష్యుడున్ను నా యొ
ద్దికి రానేరడు నేను అంత్య దినమందు అతని లేపు
దును. మరిన్ని—వారందరున్ను దేవుని చేత నేర్ప ౪౫
బడుదురని ప్రవక్తల లేఖనములలో వ్రాయబడి
యున్నది. కాబట్టి తండ్రి వల్ల విని నేర్చుకొనిన

౪౬ ప్రతి వాడున్ను నాయొద్దికి వస్తున్నాడు. దేవుని
యొద్దనుంచి వచ్చి యున్న వాడు గాక యెవడైనా
తండ్రిని చూచినట్టు కాదు యీాయనే తండ్రిని
చూచి యున్నాడు.
౪౭ నిజమే నిజమే నేను మీాతో చెప్పేది యేమంటే
నాయందు విశ్వాసముంచే వానికి నిత్యజీవము కలిగి
౪౮ యున్నది. నేను జీవపు రొట్టెనై యున్నాను.
౪౯ మీా పితృలు అరణ్యములో మన్నా తిని చనిపో
౫౦ యిరి యెవడైనా యిది తిని చావక వుండేకొరకు
౫౧ ఆకాశమునుంచి దిగిన రొట్టె యిదే. నేను ఆకా
శమునుంచి దిగిన జీవముగల రొట్టెనై యున్నాను
యెవడైనా యీా రొట్టెను తిన్నట్టయితే యెల్లప్పు
డున్ను జీవించును. మరిన్ని నేను యిచ్చే రొట్టె
లోకముయొక్క జీవముకొరకు నేను యిచ్చే నా
మాంసమైయున్నదని పలికెను.
౫౨ కాబట్టి యూదులు—ఈయన తన మాంసము
యేలాగు తినుటకు యివ్వగలడని వొకనితో వొకడు
౫౩ వాదించిరి. అందుచేత యేసు—నిజమే నిజమే
నేను మీాతో చెప్పేది యేమంటే మనుష్యకుమా
రుని మాంసము తిని ఆయన రక్తము తాగితేనేగాని
౫౪ మీాలో జీవము కలిగి యుండదు. నా మాంస
ము తిని నా రక్తము తాగేవానికి నిత్యజీవము కలిగి
యున్నది. అంత్య దినమందు అతని లేపుదును
౫౫ యెందుకంటే నా మాంసము నిజముగా* భోజన
మున్ను నా రక్తము నిజముగా* పానమున్నైయు
౫౬ న్నది. నా మాంసము తిని నా రక్తము తాగేవా
డు నాయందున్ను నేను వానియందున్ను నిలుస్తు
౫౭ న్నాము. జీవించే తండ్రి నన్ను పంపిన ప్రకా
రము నేనున్ను తండ్రివల్ల జీవిస్తున్నాను. మరిన్ని
౫౮ నన్ను తినేవాడున్ను నా వల్ల జీవించును. ఇది
ఆకాశమునుంచి వచ్చిన రొట్టెయైయున్నది. మీా
పితృలు మన్నాను తిని చనిపోయిన ప్రకారము
కాదు యీా రొట్టె తినేవాడు యెల్లప్పుడున్ను
జీవించునని చెప్పెను.
౫౯ ఆయన కపెర్నహూములో బోధిస్తూ సునగో
౬౦ గులో వీటిని చెప్పెను గనుక ఆయన శిష్యులలో
అనేకులు విని—ఇది కఠినమైన మాట దాని యెవడు
౬౧ వినగలడని పలికిరి. అయితే యేసు తన శిష్యులు
దీని గురించి సణుగుతున్నారని తనలో యెరిగి—
౬౨ ఇది మీాకు ఆతంకము కలుగ చేస్తున్నదా. కాబట్టి
మనుష్యకుమారుడు మునుపు వున్న చోటుకు యె
క్కుట చూచినట్టయితే—ఆత్మ జీవింప చేస్తున్నది
మాంసము కేవలము నిష్ప్రయోజనమై యున్నది. ౬౩
నేను మీాతో పలికే మాటలు ఆత్మయున్ను జీవము
న్నైయున్నవి. అయితే మీాలో నమ్మని వారు ౬౪
కొందరు వున్నారని వారితో చెప్పెను యెందు
కంటే నమ్మనివారు యెవరో అదిన్ని తన్ను అప్ప
గించనైయున్నవాడెవడో అదిన్ని మొదటినుంచి
యేసుకు తెలుసును. అప్పుడు ఆయన—నా తండ్రి ౬౫
చేత యివ్వ బడకుంటే యే మనుష్యుడున్ను నా
యొద్దికి రాలేడని దీనివల్ల మీాతో చెప్పితినని వారి
తో పలికెను.

అప్పటినుంచి ఆయన శిష్యులలో అనేకులు ౬౬
వెనుకకు వెళ్లి ఆ తరువాత ఆయనతో నడువక
పోయిరి. కాబట్టి యేసు—మీారు కూడా వెళ్లి ౬౭
పోవుటకు యిచ్ఛయిస్తున్నారా అని పన్నెండు
మందితో పలికెను. అందుకు సీమోను పేతురు— ౬౮
ప్రభువా యెవని యొద్దికి వెళ్లిపోదుము నిత్యజీ
వపు మాటలు నీకు కలిగియున్నవి. నీవు జీవించే ౬౯
దేవుని కుమారుడవైన క్రీస్తువని మేము నమ్మి తెలు
సుకొని యున్నామని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చె
ను. అందుకు యేసు—నేను పన్నెండుమందిన్నైన ౭౦
మిమ్మును యేర్పరుచుకొనలేదా అయితే మీాలో
వొకడు సైతాను స్వరూపుడని వారికి ప్రత్యుత్తర
మిచ్చెను. సీమోను కుమారుడైన ఇస్కరియోతనే ౭౧
యూదాను గురించి దీని పలికెను యెందుకంటే
అతడు పన్నెండుమందిలో వొకడై ఆయనను అప్ప
గించనై యుండెను.

## ౭ పర్వము.

ఆ తరువాత యేసు గలిలైయలో తిరుగుతూ ౧
వుండెను యెందుకంటే యూదులు ఆయనను చం
పుటకు వెతుకుతూ వుండిరి గనుక యూదైయలో
తిరుగుటకు మనస్సు లేక పోయెను.

పర్ణశాలలు కట్టుటనే యూదుల పండుగ ౨
సమీాపమై యుండెను గనుక ఆయన సహోదరు ౩
లు—నీ శిష్యులు కూడా నీవు చేసే నీ కార్య
ములను చూచేకొరకు యీా స్థలము విడిచి యూదై
యకు వెళ్లుము యెందుకంటే బహిరంగమందు వుం ౪
డుటకు కోరి రహస్యమందు యేదైనా చేసేవాడెవ
డున్ను లేడు. నీవు వీటిని చేసినట్టయితే నిన్ను
నీవే లోకమునకు అగుపరుచుకొమ్మని ఆయనతో
చెప్పిరి యెందుకంటే ఆయన సహోదరులు ఆయన ౫
యందు విశ్వాసముంచలేదు.

* లేక, నిజమైన

౬ కాబట్టి యేసు—నా సమయము యింకా రా
లేదు మీ సమయము యెప్పుడున్ను సిద్ధమై యు
౭ న్నది. లోకము మిమ్మును ద్వేషించ నేరదు అయితే
దాని క్రియలు చెడ్డవని నేను దాని గురించి సాక్ష్య
౮ మిస్తున్నాను గనుక నన్ను ద్వేషిస్తున్నది. మీరు
యీ పండుగకు వెళ్లండి. నా సమయము యింకా
సంపూర్ణము కాలేదు గనుక నేను యీ పండు
౯ గకు యింకా వెళ్లనని వారితో చెప్పెను. వీటిని
వారితో చెప్పి గలిలైయలో నిలిచెను. అయితే
౧౦ ఆయన సహోదరులు వెళ్లిపోయిన తరువాత ఆ
యన కూడా బహిరంగను కాక రహస్యముగా
వున్నట్టే పండుగకు వెళ్లెను.
౧౧ కాబట్టి యూదులు—ఆయన యెక్కడ వున్నా
డని ఆ పండుగలో ఆయనను వెతుకుతూ వుండిరి.
౧౨ మరిన్ని ఆ జనసమూహములలో ఆయనను గురించి
మిక్కిలీ సణుగుట కలిగెను. కొందరు—ఆయన
మంచివాడని చెప్పిరి. మరి కొందరు—కాదు అ
౧౩ యితే ప్రజలను మోసపరుస్తున్నాడని చెప్పిరి. అ
యినప్పటికిన్ని యూదుల భయమువల్ల యెవడున్ను
ధైర్యముగా ఆయనను గురించి పలుక లేదు.
౧౪ అయితే పండుగ మధ్యను యేసు గుడిలో ప్రవే
౧౫ శించి బోధిస్తూ వుండెను. అప్పుడు యూదులు
ఆశ్చర్యపడి—నేర్చుకొనని యీయనకు లేఖన
౧౬ ములు యేలాగు తెలుసునని పలికిరి. కాబట్టి
యేసు—నా బోధ నాది కాదు అయితే నన్ను పం
౧౭ పిన వానిదై యున్నది. ఆయన యిచ్ఛ జరిగించు
టకు యెవడైనా యిచ్ఛయించినట్టయితే యీ బోధ
దేవునివల్ల కలిగినదో లేక నాయంతట నేనే పలికి
౧౮ నదో దాని యెరుగును. తనంతట తానే పలికే
వాడు తన స్వకీయ మహిమను వెతుకుతున్నాడు.
అయితే తన్ను పంపిన వాని మహిమను వెతికే
వాడు సత్యవంతుడు ఆయన యందు దుర్నీతి
౧౯ లేదు. మోశే మీకు ఆజ్ఞాప్రమాణము యివ్వ
లేదా—అయితే మీలో యెవడున్ను ఆజ్ఞాప్రమా
ణము గైకొంటున్నాడు కాడు యెందుకు నన్ను
చంపుటకు వెతుకుతున్నారని పలుకుతూ వారికి
౨౦ ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు జనసమూహము—
నీవు దయ్యము పట్టిన వాడవు యెవడు నిన్ను చం
పుటకు వెతుకుతున్నాడని ప్రత్యుత్తరమిచ్చెను.
౨౧ యేసు—నేను వొక కార్యమును చేసితిని అందువల్ల
౨౨ మీరందరున్ను ఆశ్చర్యపడుతున్నారు. మోశే
మీకు సున్నతీ నియమించెను అయితే అది పితృల
వల్లనే గాని మోశే వల్లనైనది కాదు. మీరు
సబ్బాతు దినమందు మనుష్యునికి సున్నతీ చేస్తు ౨౩
న్నారు. మోశే ఆజ్ఞాప్రమాణము మీరబడక వుండే
కొరకు వొక మనుష్యుడు సబ్బాతు దినమందు సు
న్నతీ పొందితే నేను సబ్బాతు దినమందు వొక
మనుష్యుని కేవలము స్వస్థుని చేసినందున నా మీద
కోపపడుతున్నారా. వెలిచూపువల్ల తీర్పు చేయక ౨౪
న్యాయమైన తీర్పుతో తీర్చండని వారికి ప్రత్యు
త్తరమిచ్చెను.
కాబట్టి యెరూశలేము వారిలో కొందరు— ౨౫
వారు చంపుటకు కోరుతున్నవాడు యీయన కా
డా అయితే యిదుగో ఆయన ధైర్యముగా మాట్లా ౨౬
డుతూ వున్నప్పటికిన్ని ఆయనతో యేమిన్ని చెప్పక
వున్నారు. నిజముగా యీయన క్రీస్తని అధి
కారులు వొక వేళ తెలుసుకొని యున్నారేమో—
అయితే యీయన యెక్కడి వాడో యీయనను ౨౭
యెరుగుదుము క్రీస్తు వచ్చేటప్పుడు ఆయన యె
క్కడి వాడో యెవనికిన్ని తెలియదని చెప్పుకొం
టూ వుండిరి. కాబట్టి యేసు—నన్ను యెరుగు ౨౮
దురు నేను యెక్కడి వాడనో యెరుగుదురు.
మరిన్ని నాకు నేనే రాలేదు అయితే నన్ను పంపిన
వాడు సత్యవంతుడై యున్నాడు.* ఆయనను మీరు
యెరుగరు. నేను ఆయనను యెరుగుదును యెందు ౨౯
కంటే ఆయన యొద్దనుంచి వచ్చితిని ఆయన నన్ను
పంపెనని గుడిలో బోధిస్తూ నోరెత్తి పలికెను.
కాబట్టి వారు ఆయనను పట్టుకొనుటకు వెతికిరి. ౩౦
అయితే ఆయన గడియ యింకా రాలేదు గనుక
యెవడున్ను ఆయన మీద చెయ్యి వేయ లేదు.
మరిన్ని జనసమూహములో అనేకులు ఆయన యం ౩౧
దు విశ్వాసముంచి—క్రీస్తు వచ్చేటప్పుడు యీయన
చేసిన వాటికంటే యెక్కువైన అద్భుతములు చేసు
నా అని చెప్పుకొంటూ వుండిరి. జనసమూహము ౩౨
ఆయనను గురించి వీటిని పలికి గుసగుసలాడుతూ
వుండుట ఫరిసైయులు వినిరి. అప్పుడు ఫరిసైయు
లున్ను ప్రధానయాజకులున్ను ఆయనను పట్టుకొ
నుటకు బంట్రౌతులను పంపిరి. కాబట్టి యేసు— ౩౩
ఇంకా కొంత కాలము నేను మీతో వున్నాను
అప్పుడు నన్ను పంపిన వాని యొద్దికి వెళ్లుతున్నాను.
మీరు నన్ను వెతికిన్ని నన్ను కనుగొనరు నేను యె ౩౪
క్కడ వుందునో అక్కడికి మీరు రా లేరని చె
ప్పెను. కాబట్టి యూదులు—మనము యితని కను ౩౫
గొనక వుండే లాగున యితడు యెక్కడికి వెళ్ల

* లేక, నిజముగా వున్నాడు.

బోతున్నాడు హెల్లేనీయులలో చెదిరిపోయిన వారి
యొద్దికి వెళ్లి హెల్లేనీయులకు వుపదేశించునా—
౩౬ నన్ను వెతికి చూడరనిన్ని నేను యెక్కడ వుందు
నో అక్కడికి మీరు రాలేరనిన్ని వాడు చెప్పిన
యీ మాట యేమిటో అని తమలో తాము పలు
కుతూ వుండిరి.
౩౭ ఆ పండుగలో గొప్పదైన అంత్య దినమందు
యేసు నిలిచి—యెవనికైనా దాహమైతే నా యొద్దికి
౩౮ వచ్చి తాగ వచ్చును. నాయందు విశ్వాసముంచే
వాడెవడో లేఖనము చెప్పిన ప్రకారము అతని
కడుపులోనుంచి జీవ జలము గల నదులు పారునని
౩౯ కంఠమెత్తి పలికెను. అయితే ఆయన యందు విశ్వా
సముంచే వారు పొందబోయే ఆత్మను గురించి దీని
చెప్పెను యెందుకంటే యేసు యింకా మహిమపర
చబడ లేదు గనుక పరిశుద్ధాత్మ యింకా వుండ లేదు.
౪౦ కాబట్టి జనసమూహములో అనేకులు ఆ మాట
విని—నిజముగా యీయన (మన) ప్రవక్తయై యు
౪౧ న్నాడని పలికిరి. ఇతరులు—ఈయన క్రీస్తే అని
పలికిరి. అయితే మరి కొందరు—క్రీస్తు గలిలైయ
౪౨ లోనుంచి వచ్చునా. క్రీస్తు దావీదు సంతాన
మందు పుట్టి దావీదు వున్న బేత్లెహేమనే వూరిలో
నుంచి వచ్చునని లేఖనము చెప్ప లేదా అని పలికిరి.
౪౩ కాబట్టి ఆయనను గురించి ఆ సమూహములో విభే
౪౪ దము కలిగెను. వారిలో కొందరు ఆయనను పట్టు
కొన కోరిరి. అయితే యెవడున్ను ఆయన మీద
చేతులు వేయ లేదు.
౪౫ కాబట్టి ఆ బంట్రోతులు ప్రధానయాజకుల
యొద్దికిన్ని ఫరిసైయుల యొద్దికిన్ని వచ్చినప్పుడు
వారు—మీరు యెందుకు ఆయనను తీసుకొని రా
౪౬ లేదని అడిగినందుకు ఆ బంట్రోతులు—ఈ మను
ష్యుని వలె మనుష్యుడు యెవడున్ను మాట్లాడ లేదని
౪౭ ప్రత్యుత్తరమిచ్చిరి. అందుకు ఫరిసైయులు—మీరు
౪౮ కూడా మోస పోతిరా అధికారులలోనైనా ఫరిసై
యులలోనైనా యెవడైనా ఆయన యందు విశ్వా
౪౯ సముంచెనా. అయితే ఆజ్ఞాప్రమాణము యెరు
గని యీ జనసమూహము శాపగ్రస్తమై యున్న
౫౦ దని వారికి ప్రత్యుత్తరమిచ్చిరి. రాత్రి వేళ ఆ
యన యొద్దికి వచ్చిన నికొదేము వారిలో వొకడై—
౫౧ మనుష్యుని మాట వినకనున్ను వాడు చేసే దాని
తెలుసుకొనకనున్ను మునుపే మన ఆజ్ఞాప్రమాణ
౫౨ ము వానికి తీర్పు చేసునా అని చెప్పెను. అం
దుకు వారు—నీవున్ను గలిలైయనుంచి వచ్చితివా.
విచారించి చూడు గలిలైయలో యే ప్రవక్తయున్ను
పుట్టలేదని ప్రత్యుత్తరమిచ్చి చెప్పిరి.

అప్పుడు ప్రతివాడున్ను తన తన యింటికి వెళ్లె ౫౩
ను అయితే యేసు ఒలీవచెట్ల కొండకు వెళ్లెను.

## ౮ పర్వము.

తెల్లవారేటప్పుడు యేసు తిరిగీ గుడిలోకి వెళ్లి ౧
నప్పుడు ప్రజలందరూ ఆయనయొద్దికి వచ్చిరి. అ ౨
ప్పుడు ఆయన కూర్చుండి వారికి బోధిస్తూ వుం
డెను. అయితే శాస్త్రులున్ను ఫరిసైయులున్ను ౩
వ్యభిచారమందు పట్టుబడిన వొక స్త్రీని తీసుకొని
వచ్చి ఆమెను మధ్యను నిలువబెట్టి—బోధకుడా ౪
యీ స్త్రీ వ్యభిచరిస్తూ క్రియలోనే పట్టుబడెను.
అటువంటి వారిని రాళ్లతో కొట్టవలెనని మోశే ౫
ఆజ్ఞాప్రమాణములో మాకు ఆజ్ఞాపించెను. కాబట్టి
ఆమెను గురించి నీవు యేమి చెప్పుదువని ఆయన
తో పలికిరి. ఆయన యందు నేరము స్థాపించు ౬
టకు ఆయనను శోధిస్తూ యీలాగు పలికిరి. అ
యితే యేసు వంగి నేల మీద వేలితో వ్రాసెను.
వారు ఆయనను యింకా అడుగుతూ వున్నప్పుడు ౭
ఆయన లేచి—మీలో నిష్పాపియైన వాడు మొదట
ఆమె మీద రాయి వేయ వచ్చునని వారితో చెప్పి ౮
తిరిగీ వంగి నేలమీద వ్రాస్తూవుండెను. అయితే ౯
వారు విని తమ మనస్సాక్షివల్ల గద్దించబడి పెద్దలు
మొదలుకొని కడపటి వారి పర్యంతమున్ను వొక
డొకడు బయిటికి వెళ్లిరి. అప్పుడు మధ్యను నిలి
చిన స్త్రీతో యేసు మాత్రమే వుండెను. యేసు ౧౦
లేచినప్పుడు ఆ స్త్రీని గాక మరి యెవనిన్ని చూడ
లేదు గనుక ఆయన ఓ స్త్రీ నీ మీద నేరము మో
పినవారు యెక్కడ వున్నారు యెవడున్ను నీకు
శిక్ష విధించ లేదా అని పలికినప్పుడు ఆమె—ప్రభు ౧౧
వా యెవడున్ను శిక్ష విధించ లేదని చెప్పెను.
అందుకు యేసు నేనున్ను నీకు శిక్ష విధించను నీవు
వెళ్లి యికమీదట పాపము చేయవద్దని ఆమెతో
పలికెను.

కాబట్టి యేసు—నేను లోకముయొక్క వెలు ౧౨
గునై యున్నాను నన్ను వెంబడించేవాడు చీకటి
లో నడువకుండా జీవపు వెలుగు గలవాడై యుం
డునని తిరిగీ వారితో చెప్పెను. అందుకు ఫరి ౧౩
సైయులు—నిన్ను గురించి నీకు నీవే సాక్ష్యమిస్తు
న్నావు నీ సాక్ష్యము నిజముకాదని ఆయనతో
చెప్పినప్పుడు యేసు—నన్ను గురించి నేను సాక్ష్య ౧౪
మిచ్చినప్పటికిన్ని నా సాక్ష్యము నిజమైయున్నది
యెందుకంటే యెక్కడనుంచి వచ్చితినో యెక్క

డికి వెళ్లుదునో నేను యెరుగుదును అయితే నేను
యెక్కడనుంచి వస్తున్నానో యెక్కడికి వెళ్లుతు
౧౫ న్నానో మీకు తెలియదు. మీరు మాంసప్రకా
రము తీర్పు చేస్తున్నారు నేను యెవనికిన్ని
౧౬ తీర్పు చేయను. అయితే నేను తీర్పు చేసేపక్ష
మందు నా తీర్పు నిజమై యుండును యెందుకంటే
నేను వొక్కడనే కాను నేనున్ను నన్ను పంపిన
౧౭ తండ్రిన్ని యున్నాము. మరిన్ని యిద్దరు మను
ష్యుల సాక్ష్యము నిజమై యున్నదని మీ ఆజ్ఞా
౧౮ ప్రమాణములో వ్రాయబడియున్నది. నన్నుగు
రించి నేను సాక్ష్యమిచ్చేవాడనై యున్నాను.
నన్ను పంపిన తండ్రిన్ని నన్ను గురించి సాక్ష్య
మిస్తున్నాడని ప్రత్యుత్తరము చెప్పెను.
౧౯ అందుకు వారు—నీ తండ్రి యెక్కడ వున్నా
డని పలికినప్పుడు యేసు—మీరు నన్నైనా నా
తండ్రినైనా యెరుగరు నన్ను యెరిగినట్టయితే నా
తండ్రిని కూడా యెరుగుదురని వారికి ప్రత్యుత్తర
౨౦ మిచ్చెను. ఆయన గుడిలో బోధిస్తూ కానుకల
పెట్టె గల చోట వీటిని పలికెను అయితే ఆయన
గడియ యింకా రాలేదు గనుక యెవడున్ను ఆయ
౨౧ నను పట్టుకొనలేదు. కాబట్టి యేసు—నేను వెళ్లి
పోతున్నాను మీరు నన్ను వెతుకుదురు గాని మీ
పాపమువల్ల* చనిపోదురు నేను వెళ్లే చోటుకు
౨౨ మీరు రాలేరని తిరిగీ వారితో చెప్పెను. అం
దుకు యూదులు—నేను వెళ్లే చోటుకు మీరు
రాలేరని చెప్పుతున్నాడు గనుక తన్ను తానే చం
౨౩ పుకొనునా అని పలికిరి. అప్పుడు ఆయన—
మీరు కిందివారు నేను మీదివాడను. మీరు యీ
లోకపువారు నేను యీ లోకపువాడను కాను
౨౪ గనుక మీ పాపమువల్ల* మీరు చనిపోదురని మీ
తో చెప్పితిని యెందుకంటే నేను యేమైయున్నా
నో† మీరు నమ్మకపోతే మీ పాపములవల్ల* చని
౨౫ పోదురని వారితో చెప్పెను. అందుకు వారు—నీవు
యెవడవు అని ఆయనతో పలికినప్పుడు యేసు—
మొదటినుంచి మీతో చెప్పుతూవున్న వాడనే.
౨౬ మిమ్మును గురించి చెప్పుటకున్ను తీర్పు చేయుటకు
న్ను అనేకమైనవి నాకు కలవు అయితే నన్ను పంపి
నవాడు సత్యవంతుడు. నేను ఆయనయొద్ద వేటిని
వింటినో వాటిని లోకములో పలుకుతున్నానని
వారితో చెప్పెను.
౨౭ ఆయన తండ్రిని గురించి తమతో మాట్లాడెనని
౨౮ వారు గ్రహించ లేదు గనుక యేసు—మీరు మను
ష్య కుమారుని యెప్పుడు యెక్కించి యుందురో
అప్పుడు నేను యేమై యున్నానో† తెలుసుకొం
దురు. నాకు నేనే యేమిన్ని చేయక నా తండ్రి
నాకు నేర్పిన ప్రకారము వీటిని పలుకుతున్నాను.
మరిన్ని నన్ను పంపిన వాడు నాకు తోడై యు ౨౯
న్నాడు. ఆయనకు యిష్టమైన వాటిని యెల్లప్పు
డున్ను చేస్తున్నాను గనుక తండ్రి నన్ను వొంటిగా
విడువలేదని వారితో పలికెను.
ఆయన వీటిని పలుకుతూ వున్నప్పుడు అనేకులు ౩౦
ఆయన యందు విశ్వాసముంచిరి. కాబట్టి యేసు- ౩౧
మీరు నా వాక్యమందు నిలిచియుంటే యథార్థ
ముగా నా శిష్యులై యుండి సత్యమును తెలుసు
కొందురు అప్పుడు సత్యము మిమ్మును విడిపించు ౩౨
నని తన యందు విశ్వాసముంచిన వారితో చెప్పెను.
అందుకు వారు—మేము అబ్రాహాముయొక్క సం ౩౩
తానము మేము యెన్నడున్ను యెవనికిన్ని దాసు
లమై యుండ లేదు మీరు విడిపించబడుదురని నీవు
యేల చెప్పుతున్నావని ఆయనకు ప్రత్యుత్తరమి
చ్చిరి. అందుకు యేసు—పాపము చేసే ప్రతివా ౩౪
డున్ను పాపముయొక్క దాసుడై యున్నాడు.
దాసుడు యెల్లప్పుడున్ను యింటిలో నిలువడు అ ౩౫
యితే కుమారుడు యెల్లప్పుడున్ను నిలుచును. కా ౩౬
బట్టి కుమారుడు మిమ్మును విడిపించినట్టయితే నిశ్చ
యముగా విడుదల గలవారై యుందురు. మీరు ౩౭
అబ్రాహాముయొక్క సంతానమని నాకు తెలుసును
అయితే నా వాక్యము మీలో సాగదు గనుక నన్ను
చంపుటకు వెతుకుతున్నారు. నేను నా తండ్రి ౩౮
యొద్ద చూచిన దాని పలుకుతున్నాను మీరున్ను
మీ తండ్రియొద్ద చూచిన దాని పలుకుతున్నారని
నిజమే నిజమే మీతో చెప్పుతున్నాను అని వారికి
ప్రత్యుత్తరమిచ్చెను. వారు—మా తండ్రి అబ్రాహా ౩౯
మని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చిరి. యేసు—మీరు
అబ్రాహాము పిల్లలైతే అబ్రాహాముయొక్క క్రియ
లు చేతురు. అయితే నేను దేవునివల్ల వినిన సత్యమే ౪౦
మీతో చెప్పిన మనుష్యుడనైన నన్ను మీరు యిప్పు
డు చంపుటకు వెతుకుతున్నారు. ఇది అబ్రాహాము ౪౧
చేయలేదు. మీరు మీ తండ్రియొక్క క్రియలు
చేస్తున్నారని వారితో చెప్పెను. అందుకు వారు—
మేము వ్యభిచారమువల్ల పుట్ట లేదు దేవుడైన తండ్రి
వొక్కడే మాకు కలడని చెప్పినప్పుడు యేసు— ౪౨
దేవుడు మీ తండ్రియై యుంటే నన్ను ప్రేమిం
తురు యెందుకంటే నేను దేవుని యొద్దనుంచి బైలు

* లేక, లో. † లేక, నేను ఆయననని.

దేరి వచ్చితిని. అంతే కాకుండా నాయంతటన
నేనే రాలేదు అయితే ఆయన నన్ను పంపెను.
౪౩ మీరు యెందుకు నా పలుకును యెరుగరు మీరు
౪౪ నా మాట విన నేరక వుండుట వల్లనే. మీరు(మీ)
తండ్రియైన సైతాను సంబంధులు మీ తండ్రియొక్క
దురాశలు నెరవేర్చుటకు యిచ్ఛయిస్తున్నారు
వాడు మొదటినుంచి నరహంతకుడై సత్యమందు
నిలువ లేదు యెందుకంటే వానియందు సత్యము
లేదు. వాడు అబద్ధము పలికేటప్పుడు స్వకీయ
మైన వాటినుంచి పలుకును యెందుకంటే అబద్ధి
౪౫ కుడున్ను దాని తండ్రియున్నై యున్నాడు. మ
రిన్ని నేను సత్యము చెప్పుతున్నాను గనుక మీరు
నన్ను నమ్మరు. మీలో యెవడు నన్ను పాపమును
౪౬ గురించి గద్దించును. నేను సత్యము చెప్పుతూ
వుంటే మీరు యెందుకు నన్ను నమ్మరు. దేవుని
౪౭ సంబంధియైన వాడు దేవుని మాటలు వినును అందు
చేతను మీరు దేవుని సంబంధులు కారు గనుక
మీరు వినరని వారితో చెప్పెను.
౪౮ అందుకు యూదులు—నీవు సమరైయుడవున్ను
దయ్యము పట్టిన వాడవున్నై యున్నావని మేము
బాగా చెప్ప లేదా అని ఆయనకు ప్రత్యుత్తరమి
౪౯ చ్చిరి. అప్పుడు యేసు—నేను దయ్యము పట్టిన
వాడను కాను అయితే నా తండ్రిని ఘనపరుస్తు
న్నాను మీరు నన్ను అవమాన పరుస్తున్నారు.
౫౦ నేను నా మహిమను వెతుకను. వెతుకుతున్న
తీర్పు చేస్తున్న వుండే వాడు వొకడు వున్నాడు.
౫౧ యెవడైనా నా వాక్యమును గైకొంటే యెన్నడు
న్ను మరణము చూడడని నిజమే నిజమే మీతో
౫౨ చెప్పుతున్నానని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
యూదులు—నీవు దయ్యము పట్టిన వాడవని యి
ప్పుడు తెలుసుకొంటిమి అబ్రాహామున్ను ప్రవక్త
లున్ను చనిపోయిరి అయినప్పటికిన్ని—నా వాక్య
మును యెవడైనా గైకొంటే యెన్నడున్ను మరణపు
౫౩ రుచి చూడడని నీవు చెప్పుతున్నావు. చనిపో
యిన అబ్రాహామనే మా తండ్రికంటే నీవు గొప్ప
వాడవా ప్రవక్తలున్ను చనిపోయిరి నిన్ను నీవే
యెవనిగా చేసుకొంటున్నావని ఆయనతో పలికిరి.
౫౪ అందుకు యేసు—నన్ను నేనే మహిమపరచుకొంటే
నా మహిమ వట్టిది. మా దేవుడని మీరు యెవని
గూర్చి చెప్పుతున్నారో ఆ నా తండ్రి నన్ను
౫౫ మహిమపరుస్తున్నాడు. మీరు ఆయనను యెరగ
లేదు అయితే నేను ఆయనను యెరుగుదును అయ
నను యెరగనని నేను చెప్పినట్టయితే మీవలె అబ
ద్ధికుడనై యుందును అయితే ఆయనను యెరిగి ఆ
యన వాక్యము గైకొంటున్నాను. మీ తండ్రి ౫౬
యైన అబ్రాహాము నా దినమును చూచుటకు సం
తోషించెను. ఆయన చూచి ఆనందించెనని ప్ర
త్యుత్తరమిచ్చెను. అందుకు యూదులు—నీకు ౫౭
యింకా యేబది సంవత్సరములు లేవు గదా అ
బ్రాహామును చూచితివా అని ఆయనతో పలికిరి.
అందుకు యేసు—అబ్రాహాము పుట్టక మునుపు ౫౮
నేను వున్నానని మీతో నిజమే నిజమే చెప్పుతు
న్నాను అని పలికెను. కాబట్టి వారు ఆయన మీద ౫౯
రువ్వుటకు రాళ్లు పట్టుకొనిరి. అయితే యేసు
దాగి గుడిలోనుంచి బయిలుదేరి వారి మధ్యనుంచి
అలాగు వెళ్లిపోయెను.

## ౯ పర్వము.

ఆయన వెళ్లుతూ వున్నప్పుడు పుట్టినది మొదలు ౧
కొని గుడ్డియైన వొక మనుష్యుని చూచెను. అ ౨
ప్పుడు ఆయన శిష్యులు—రబ్బీ యితడు గుడ్డివాడై
పుట్టుటకు యెవడు పాపము చేసెను యితడా లేక
యితని కన్నవారా అని ఆయనను అడిగిరి. అం ౩
దుకు యేసు— ఇతడైనా యితని కన్నవారైనా
పాపము చేయ లేదు అయితే దేవుని క్రియలు
అతని యందు అగుపరచబడుటకే. పగలు వు ౪
న్నంత మట్టుకు నన్ను పంపిన వాని క్రియలు నేను
చేస్తూ వుండ వలెను. రాత్రి వస్తున్నది అప్పుడు
యెవడున్ను కార్యము చేయ లేడు. నేను యీ ౫
లోకమందు వున్నప్పుడు లోకమునకు వెలుగై యు
న్నానని ప్రత్యుత్తరమిచ్చెను. వీటిని పలికి నేల ౬
మీద వుమ్మివేసి ఆ యుమ్మితో బురద చేసి ఆ గుడ్డి
వాని కన్నుల మీద ఆ బురద రాచి—పంపబడిన ౭
వాడనే అర్థమిచ్చే సిలోహామనే కోనేటికి నీవు
వెళ్లి అందులో కడుగుకొమ్మని చెప్పెను అతడు వెళ్లి
కడుగుకొని చూపు గలవాడై వచ్చెను.
కాబట్టి ఆ పొరుగు వారున్ను వాడు గుడ్డి ౮
యని ముందు చూచిన వారున్ను—వీడు కూర్చుండి
భిక్షమెత్తుతూ వున్న వాడు కాడా అని పలుకు
తూ వుండిరి. వీడే అని కొందరున్ను వాని పోలి ౯
యున్న వాడని మరి కొందరున్ను పలికిరి. అప్పుడు
అతడు—వాడను నేనే అని చెప్పెను. కాబట్టి ౧౦
వారు—నీ కన్నులు యేలాగు తెరవబడెనని అతని
తో పలికిరి. అందుకు అతడు—యేసు అనబడిన ౧౧
వొక మనుష్యుడు బురద చేసి నా కన్నుల మీద
దాని రాచి—నీవు సిలోహామనే కోనేటికి వెళ్లి (నీ
కన్నులు) కడుగుకొమ్మని నాతో చెప్పెను. నేను
వెళ్లి కడుగుకొని చూపు పొందితినని ప్రత్యుత్తర

౧౨ మిచ్చెను. అంతట వారు ఆయన యెక్కడ వున్నా
డని పలికినప్పుడు వాడు నేనెరుగనని చెప్పెను.
౧౩ వారు ముందు గుడ్డియైన వాని ఫరిసైయుల
౧౪ యొద్దికి తీసుకొని వెళ్లిరి. మరిన్ని యేసు ఆ బు
రద చేసి అతని కన్నులు తెరవ చేసినప్పుడు సబ్బా
౧౫ తనే దినమై యుండెను గనుక అతడు యేలాగు
చూపు పొందెనో దాని గురించి ఫరిసైయులున్ను
తిరిగీ అతని అడిగిరి. అప్పుడు అతడు—నా
కన్నులమీద ఆయన బురద వేసెను అప్పుడు నేను
కడుగుకొని చూస్తున్నానని వారితో చెప్పెను.
౧౬ కాబట్టి ఫరిసైయులలో కొందరు—ఈ మనుష్యుడు
సబ్బాతును ఆచరించక వున్నాడు గనుక దేవుని
సంబంధి* కాడని పలుకుతూ వుండిరి. మరి కొం
దరు—పాపియైన మనుష్యుడు యీలాటి అద్భుత
ములను యేలాగు చేయగలడని పలుకుతూ వుండిరి.
౧౭ అంతట వారిలో విభేదము కలిగెను. కాబట్టి
వారు తిరిగీ ఆ గుడ్డివానితో—అతడు నీ కన్నులు
తెరవచేసినందున నీవు అతని గురించి యేమి చెప్పు
తున్నావని పలికిరి. అందుకు అతడు—ఆయన
౧౮ ప్రవక్తయని చెప్పెను. కాబట్టి యూదులు చూపు
౧౯ పొందిన వాని తలిదండ్రులను పిలిపించి—గుడ్డివాడై
పుట్టెనని మీరు చెప్పే మీ కుమారుడు యితడా
ఆలాగైతే అతడు యిప్పుడు దేనివల్ల చూస్తున్నా
డని వారిని అడిగిన దాక వాడు గుడ్డివాడై చూపు
౨౦ పొందెనని నమ్మలేదు. అందుకు అతని తలిదం
డ్రులు—ఇతడే మా కుమారుడనిన్ని అతడు గుడ్డి
౨౧ వాడై పుట్టెననిన్ని యెరుగుదుము. అయితే యి
ప్పుడు అతనికి చూపు యేలాగు కలిగెనో అది
యెరుగము యెవడు అతని కన్నులు తెరవ చేసెనో
అదిన్ని మేమెరుగము అతనికి (యుక్త) వయస్సు
కలిగెను అతని అడుగండి తన్ను గురించి తానే
౨౨ పలుకగలడని వారికి ప్రత్యుత్తరమిచ్చిరి. అతని
తలిదండ్రులు యూదులకు భయపడినందున ఆలాగు
పలికిరి యెందుకంటే ఆయన క్రీస్తని యెవడైనా
ఒప్పుకొన్నట్టయితే వాడు సునగోగునుంచి వెలి
వేయబడుటకు యూదులు అంతకు మునుపు నిర్ణ
౨౩ యించుకొనిరి గనుక అతని తలిదండ్రులు—అతనికి
యుక్త వయస్సు కలిగెను అతని అడుగండని చెప్పిరి.
౨౪ కాబట్టి వారు రెండోమారున్ను గుడ్డివాడైన
మనుష్యుని పిలిపించి—నీవు దేవుని మహిమపరుచు
ము యీ మనుష్యుడు పాపియని మేము యెరుగు
౨౫ దుము అని అతనితో పలికినందున అతడు—ఆయన
పాపి అవునో కాడో నాకు తెలియదు నాకు
తెలిసినదేమంటే నేను గుడ్డినైయుండి యిప్పుడు
చూస్తున్నానని ప్రత్యుత్తరమిచ్చెను. అప్పుడు ౨౬
వారు—ఆయన నీకు యేమి చేసెను. నీ కన్నులు
యేలాగు తెరవ చేసెనని తిరిగీ అతనితో పలికిరి.
అప్పుడు అతడు—యిందాక మీతో చెప్పినప్పటి ౨౭
కిన్ని మీరు వినలేదు. తిరిగీ వినుటకు యెందుకు
కోరుతున్నారు ఆయన శిష్యులవుటకు మీరున్ను
కోరుతున్నారా అని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
అప్పుడు వారు—నీవు వాని శిష్యుడవు అయితే ౨౮
మేము మోశే శిష్యులమై యున్నాము. దేవుడు ౨౯
మోశేతో మాట్లాడెనని యెరుగుదుము అయితే
వీడు యెక్కడనుంచి వచ్చెనో అది యెరుగమని
అతని దూషించి చెప్పిరి. అందుకు ఆ మనుష్యు ౩౦
డు—ఆలాగైతే దీనిలో ఆశ్చర్యమైనది కలదు యే
మంటే ఆయన యెక్కడనుంచి వచ్చెనో మీరెరు
గరు అయినప్పటికిన్ని ఆయన నా కన్నులు తెరవ
చేసెను. అయితే దేవుడు పాపుల మనవి ఆలకిం ౩౧
చడని యెరుగుదుము అయితే యెవడైనా దేవభ
క్తుడైయుండి ఆయనకు యిష్టమైనది చేసినట్టయితే
అతని మనవి ఆలకించును. పుట్టు గుడ్డివాని ౩౨
కన్నులు యెవడైనా తెరవ చేసెనని యెన్నడున్ను
వినబడలేదు. ఈయన దేవుని సంబంధి* కాక ౩౩
పోతే యేమిన్ని చేయనేరడని వారికి ప్రత్యుత్తర
మిచ్చెను. అందుకు వారు—నీవు కేవలము పా ౩౪
పివై పుట్టినావు నీవు మాకు బోధపరుస్తున్నావా
అని అతనికి ప్రత్యుత్తరమిచ్చి అతని వెలివేసిరి.

వారు అతని వెలివేసిరని యేసు విని అతని కను ౩౫
గొని—నీవు దేవుని కుమారుని యందు విశ్వాసముంచి
యున్నావా అని పలికినప్పుడు అతడు—ప్రభువా ౩౬
నేను ఆయన యందు విశ్వాసముంచే కొరకు ఆయన
యెవడని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు యేసు— ౩౭
నీవు ఆయనను చూచి యున్నావు నీతో మాట్లా
డుతూ వున్న వాడు ఆయనే అని చెప్పినప్పుడు
అతడు—ప్రభువా నమ్ముతున్నానని చెప్పి ఆయనకు ౩౮
నమస్కరించెను. అప్పుడు యేసు—చూపు లేని ౩౯
వారు చూచుటకున్ను చూపు గల వారు గుడ్డివార
వుటకున్ను న్యాయము తీర్చే కొరకు యీ లోక
మునకు వచ్చితినని చెప్పెను.

అప్పుడు ఆయన యొద్ద వున్న ఫరిసైయులలో ౪౦
కొందరు వీటిని విని మేమున్ను గుడ్డి వారమా అని
పలికిరి. అందుకు యేసు—మీరు గుడ్డివారైతే ౪౧

* లేక, యొద్దనుంచి వచ్చినవాడు.

పాపముగల వారు కారు అయితే యిప్పుడు చూస్తు
న్నామని మీరు చెప్పుకొంటున్నారు గనుక మీ
పాపము నిలిచి యున్నది.

## ౧౦ పర్వము.

నిజమే నిజమే నేను మీతో చెప్పేది యేమం
టే—గొఱ్ఱెల దొడ్డిలో ద్వారమున ప్రవేశించక
వేరొక మార్గమున యెక్కేవాడు దొంగయున్ను
౨ దోచుకొనేవాడున్నై యున్నాడు. అయితే ద్వా
రమున ప్రవేశించే వాడు గొఱ్ఱెల కాపరియై యు
౩ న్నాడు. అతనికి ద్వారపాలకుడు తలుపు తీసును
గొఱ్ఱెలు అతని శబ్దము ఆలకించును. అతడు తన
గొఱ్ఱెలను పేరు పెట్టి పిలిచి వాటిని వెలపటికి నడి
౪ పించును మరిన్ని ఆయన స్వకీయమైన గొఱ్ఱెలను
వెలపటికి నడిపించేటప్పుడు వాటికంటే ముందుగా
నడుచును అప్పుడు గొఱ్ఱెలు ఆయన శబ్దము యెరు
౫ గును గనుక ఆయనను వెంబడించును. అయితే
అన్యుల శబ్దము యెరుగవు గనుక అన్యుని వెంబ
డించక వాని యొద్దనుంచి పారిపోవునని వారితో
పలికెను.
౬ ఈ సాదృశ్యము యేసు వారితో చెప్పెను
అయితే ఆయన వారితో చెప్పిన వాటి భావము
౭ వారికి బోధపడ లేదు. కాబట్టి యేసు తిరిగీ—
నిజమే నిజమే నేను మీతో చెప్పేదేమంటే నేనే
౮ గొఱ్ఱెల ద్వారమును. నాకు ముందు* వచ్చిన
వారందరు దొంగలున్ను దోచుకొనే వారున్నై
యున్నారు. అయితే గొఱ్ఱెలు వారి మాట వినలే
౯ దు. నేను ద్వారమునై యున్నాను నా ద్వారా
యెవడైనా ప్రవేశించినట్టయితే అతడు రక్షించబడి
ప్రవేశిస్తూ బయిటికి వెళ్లుతూ మేపు పొందును.
౧౦ దొంగ దొంగతనమునున్ను హత్యనున్ను నాశనము
నున్ను చేసుటకే గాని మరి దేనికిన్ని రాడు.
వాటికి జీవము కలుగుటకున్ను అది విస్తారమవుట
౧౧ కున్ను నేను వచ్చితిని. నేను గొఱ్ఱెల మంచి కాప
రిని. మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము
౧౨ పెట్టుతున్నాడు. అయితే గొఱ్ఱెల కాపరి కాన
టువంటి జీతగాడు గొఱ్ఱెలు తన స్వకీయమైనవి
కానందున తోడేలు వచ్చుట చూచి గొఱ్ఱెలను
విడిచి పారిపోవును అప్పుడు తోడేలు వాటిని
౧౩ పట్టి† ఆ గొఱ్ఱెలను చెదర చేసును. జీతగాడు
జీతగాడైనందున గొఱ్ఱెలను గురించి చింతించడు
౧౪ గనుక వాడు పారిపోవును. నేను గొఱ్ఱెల మంచి
౧౫ కాపరినై యున్నాను తండ్రి నన్ను యేలాగు యెరిగి
యున్నాడో నేను తండ్రిని యేలాగు యెరిగి యు
న్నానో అలాగే నేను నా వాటిని యెరిగి నా
వాటివల్ల యెరుగబడుతున్నాను మరిన్ని గొఱ్ఱెల
కొరకు నా ప్రాణము పెట్టుతున్నాను. మరిన్ని ౧౬
యీ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలు నాకు కలవు
వాటిని కూడా నేను తీసుకొని రావలెను. అవి
నా శబ్దము వినును అప్పుడు మంద వొక్కటిన్ని
గొఱ్ఱెల కాపరి యొక్కడున్ను వుండును. ఇందు ౧౭
వల్ల (నా) తండ్రి నన్ను ప్రేమిస్తున్నాడు యెం
దుకంటే తిరిగీ దాని పొందేకొరకు నా ప్రాణము
పెట్టుతున్నాను నా యొద్దనుంచి యెవ్వడున్ను ౧౮
దాని పుచ్చుకొనడు అయితే నాకు నేనే దాని
పెట్టుతున్నాను దాని పెట్టుటకు నాకు అధికార
ము‡ కలదు. దాని తిరిగీ పుచ్చుకొనుటకున్ను
నాకు అధికారము‡ కలదు. నా తండ్రివల్ల యీ
ఆజ్ఞ పొందితినని వారితో పలికెను.
కాబట్టి యీ మాటలవల్ల యూదులలో విభేద ౧౯
ము తిరిగీ పుట్టెను. వారిలో అనేకులు—ఆయన ౨౦
దయ్యము పట్టినవాడున్ను వెఱ్ఱివాడున్నై యు
న్నాడు వాని (మాట) యెందుకు వింటున్నారని
పలికిరి. మరి కొందరు—ఇవి దయ్యము పట్టిన ౨౧
వాని మాటలు కావు. దయ్యము గుడ్డివారి కన్ను
లు తెరవ చేయగలదా అని పలికిరి.
మరిన్ని ఆలయ ప్రతిష్ఠ అనే పండుగ యెరూ ౨౨
శలేములో కలిగెను. శీతకాలమై యుండెను ౨౩
గనుక యేసు సొలమోను మంటపములో తిరుగుతూ
వుండెను. కాబట్టి యూదులు ఆయన చుట్టూ ౨౪
కూడి—యెంత పర్యంతము మమ్మును సందేహపెట్టు
దువు నీవు క్రీస్తువైతే మాతో ధైర్యముగా చెప్పుమ
నిరి. అందుకు యేసు—మీతో చెప్పితిని అయితే ౨౫
మీరు నమ్మక వున్నారు నేను నా తండ్రినామ ౨౬
మందు యే కార్యములు చేస్తున్నానో అవి నన్ను
గురించి సాక్ష్యమిస్తున్నవి. అయినప్పటికిన్ని మీరు
నా గొఱ్ఱెలలో వున్నారు కారు గనుక మీరు
నమ్మక వున్నారు నేను మీతో చెప్పిన ప్రకారము ౨౭
నా గొఱ్ఱెలు నా శబ్దము వినును నేను వాటిని
యెరుగుదును అవి నన్ను వెంబడించును. నేను ౨౮
వాటికి నిత్యజీవము యిస్తున్నాను అవి యెన్నడు
న్ను నశించవు యెవ్వడున్ను వాటిని నా చేతిలో
నుంచి అపహరించడు. వాటిని నాకు యిచ్చిన ౨౯
నా తండ్రి అందరికంటే గొప్పవాడు గనుక నా
తండ్రి చేతిలోనుంచి వాటిని అపహరించుటకు శక్తి

* లేక, నాకంటే ముందట. † లేక, చీల్చి. ‡ లేక, శక్తి.

౩౦ గల వాడెవ్వడున్ను లేదు. నేనున్ను తండ్రిన్ని
యేకమై యున్నామని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౩౧ కాబట్టి యూదులు ఆయనను కొట్టుటకు తిరిగీ
౩౨ రాళ్లు పట్టుకొనిరి. అప్పుడు యేసు—అనేకమైన
మంచి క్రియలు నా తండ్రివల్ల మీకు అనుగ్రహించి
తిని వాటిలో యే క్రియ నిమిత్తము నన్ను రాళ్ల
తో కొట్టుతున్నారని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౩౩ యూదులు—నీవు మనుష్యుడవై యుండి నిన్ను
నీవే దేవుని చేసుకొంటున్నావు గనుక దూషణ
నిమిత్తమే గాని మంచి క్రియ నిమిత్తము నిన్ను
రాళ్లతో కొట్టుతున్నాము కామని ఆయనకు ప్ర
౩౪ త్యుత్తరమిచ్చిరి. అందుకు యేసు—మీరు దేవుం
డ్లు అయి యున్నారని నేను చెప్పితిని అనేది మీ
౩౫ ఆజ్ఞాప్రమాణములో వ్రాయబడలేదా. దేవుని
వాక్యము యెవరికి వచ్చెనో వారిని దేవుండ్లని
చెప్పినట్టయితే లేఖనము తప్ప వల్లకాదు గనుక
నేను దేవుని కుమారుడనై యున్నానని చెప్పినం
౩౬ దున తండ్రి పరిశుద్ధపరిచి యీ లోకములోకి పం
పిన వానితో—నీవు (దేవుని) దూషిస్తున్నావని
౩౭ చెప్పుదురా. నేను నా తండ్రి క్రియలు చేయ
౩౮ కుంటే నన్ను నమ్మకండి. అయితే నేను చేసిన
పక్షమందు నన్ను నమ్మక పోయినప్పటికిన్ని తండ్రి
నా యందున్ను నేను ఆయన యందున్ను వున్నా
మని మీరు తెలుసుకొని నమ్ముటకు ఆ క్రియలను
నమ్ముండని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౩౯ కాబట్టి వారు తిరిగీ ఆయనను పట్టుకొనుటకు
౪౦ వెతికిరి అయితే ఆయన వారి చేతులను తప్పించు
కొని యొర్దాను అవతల యోహాను మొదట
స్నానమిస్తూ వున్న స్థలమునకు తిరిగీ వెళ్లి అక్కడ
౪౧ కాపురముండెను. అప్పుడు అనేకులు ఆయన
యొద్దకి వచ్చి యోహాను యే అద్భుతమున్ను చేయ
లేదు అయితే యీయనను గురించి యోహాను చెప్పి
౪౨ నవన్నిన్ని నిజమైనవని చెప్పిరి. అక్కడ అనేకు
లు ఆయన యందు విశ్వాసముంచిరి.

## ౧౧ పర్వము.

మరియయొక్కయున్ను ఆమె సహోదరియైన
మార్థయొక్కయున్ను గ్రామమైన బేథనియలో
౨ వున్న లాజరనే వొకడు రోగియై యుండెను. యే
మరియ ప్రభువుకు అత్తరు పూసి తన తల వెంట్రు
కలతో ఆయన పాదములను తుడిచెనో ఆమె
౩ సహోదరుడైన లాజరు రోగియై యుండెను. కా
బట్టి అతని అక్కచెల్లెండ్లు—ప్రభువా యిదుగో
నీవు ప్రేమించేవాడు రోగియైయున్నాడని ఆయన
౪ యొద్దకి వర్తమానము పంపిరి. అయితే యేసు
అది విని—ఈ రోగము దేవుని కుమారుడు దాని
వల్ల మహిమపరచబడే కొరకు దేవుని మహిమ
నిమిత్తమైనది గాని మరణార్థమై వచ్చినది కా
దని చెప్పెను. మరిన్ని యేసు మార్థనున్ను ఆమె ౫
సహోదరినిన్ని లాజరునున్ను ప్రేమించెను. కా ౬
బట్టి అతడు రోగి అని యేసు విన్నప్పుడు తాను
వున్న స్థలమందు యింకా రెండు దినములు నిలిచె
ను. అటుపిమ్మట ఆయన—మనము యూదైయకు ౭
తిరిగీ వెళ్లుదామని తన శిష్యులతో చెప్పినప్పుడు
ఆ శిష్యులు—రబ్బీ యిప్పటికిన్ని యూదులు నిన్ను ౮
రాళ్లతో కొట్టుటకు వెదకుతూ వుండిరి గదా
అక్కడికి తిరిగీ వెళ్లుదువా అని ఆయనతో చెప్పిరి.
అందుకు యేసు—పగటి గంటలు పన్నెండు ౯
వున్నవి గదా యెవడైనా పగటియందు నడిచినట్ట
యితే యీ లోకపు వెలుగు చూస్తున్నాడు గనుక
అతనికి యే ఆతంకమున్ను వుండదు. అయితే ౧౦
యెవడైనా రాత్రియందు నడిచినట్టయితే వానికి
వెలుగు లేదు గనుక అతడు ఆతంకపరచబడునని
ప్రత్యుత్తరమిచ్చెను.
ఆయన వీటిని చెప్పిన తరువాత—మన స్నేహి ౧౧
తుడైన లాజరు నిద్రించియున్నాడు అయితే ఆయ
నను లేపుటకు వెళ్లుతున్నానని వారితో చెప్పెను.
అందుకు ఆయన శిష్యులు—ప్రభువా ఆయన ౧౨
నిద్రించినట్టయితే బాగుపడునని చెప్పిరి. అయితే ౧౩
ఆయన నిద్ర విశ్రాంతిని గురించి చెప్పెనని వారికి
తోచినప్పటికిన్ని యేసు అతని మరణమును గురించి
పలికెను.
అంతట యేసు—లాజరు చనిపోయెను. మీరు ౧౪
నమ్మేకొరకు నేను అక్కడ వుండలేదని మీ నిమి
త్తము సంతోషిస్తున్నాను అయినప్పటికిన్ని ఆయన ౧౫
యొద్దకి వెళ్లుదామని వారితో స్పష్టముగా చెప్పె
ను. అందుచేతను దిదుము అనబడిన థోమ ఆయ ౧౬
నతో చనిపోయే కొరకు మనము కూడా వెళ్లుదా
మని తోటి శిష్యులతో పలికెను.
అప్పుడు యేసు వచ్చి అంతకు మునుపు ఆయన ౧౭
నాలుగు దినములు సమాధిలో పడి యుండెనని
తెలుసుకొనెను. బేథనియ యెరూశలేముకు ౧౮
సమీపమై యుండెను దానికి కొంచెము యెక్కువ
తక్కువ వొక కోసు దూరము గనుక యూదుల ౧౯
లో అనేకులు మార్థ మరియ అనే వారి సహో
దరుని గురించి వారిని పరామర్శించేకొరకు వారి
యొద్దికి వచ్చియుండిరి. అప్పుడు మార్థ యేసు ౨౦
వస్తున్నాడని విని ఆయనను యెదురుకొనుటకు
వెళ్లెను అయితే మరియ యింటిలో కూర్చుండి

౨౧ యుండెను. అప్పుడు మార్థా—ప్రభువా నీవు
యిక్కడ వుండినట్టయితే నా సహోదరుడు చా
౨౨ వక వుండును. అయితే నేమి నీవు వేటిని దేవుని
అడిగినప్పటికిన్ని యిప్పుడున్ను దేవుడు వాటిని
నీకు యిచ్చునని యెరుగుదునని యేసుతో చెప్పె
౨౩ ను. అందుకు యేసు—నీ సహోదరుడు తిరిగీ
౨౪ లేచునని ఆమెతో చెప్పినప్పుడు మార్థా—అంత్య
దినమందు పునరుత్థానమయేటప్పుడు లేచునని యె
౨౫ రుగుదునని ఆయనతో చెప్పెను. అందుకు యే
సు—నేనే పునరుత్థానమున్ను జీవమున్నైయున్నా
ను. నాయందు విశ్వాసముంచేవాడు చనిపోయి
౨౬ నప్పటికిన్ని జీవించును. మరిన్ని జీవించి నా
యందు విశ్వాసముంచే ప్రతివాడున్ను యెన్నటి
కిన్ని చనిపోడు దీని నమ్ముతున్నావా అని ఆమెతో
౨౭ పలికినప్పుడు ఆమె—అవును ప్రభువా యీ లోక
మునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువై
యున్నావని నేను నమ్మి యున్నానని ఆయనతో
చెప్పెను.

౨౮ ఆమె యీటిని చెప్పి వెళ్లి తన సహోదరియైన
మరియను రహస్యముగా పిలిచి—బోధకుడు వచ్చి
౨౯ నిన్ను పిలుస్తున్నాడని చెప్పెను. ఆమె విని త్వర
౩౦ గా లేచి ఆయన యొద్దికి వచ్చెను. అయితే యేసు
యింకా ఆ వూరిలోకి ప్రవేశించక మార్థా ఆయ
౩౧ నను కలుసుకొనిన స్థలమందే వుండెను గనుక యిం
ట్లో ఆమె యొద్దవుండి ఆమెను పరామర్శించే
యూదులు మరియ త్వరగా లేచి వెళ్లుట చూచి—
ఆమె సమాధి యొద్ద యేడ్చేకొరకు అక్కడికి వెళ్లు
తున్నది గదా అని చెప్పుకొంటూ ఆమెను వెంబ
౩౨ డించిరి. అంతట మరియ యేసు వున్న చోటుకు
వచ్చి ఆయనను చూచి ఆయన పాదముల మీద
పడి—ఓ ప్రభువా నీవు యిక్కడ వుండినట్టయితే
నా సహోదరుడు చావక వుండునని ఆయనతో
పలికెను.

౩౩ కాబట్టి యేసు ఆమె యేడ్చుటనున్ను ఆమెతో
వచ్చిన యూదులు యేడ్చుటనున్ను చూచి ఆత్మలో
మూలుగుతూ కలతపడి—ఆయనను యెక్కడ వుం
౩౪ చితిరని పలికినప్పుడు వారు—ప్రభువా నీవు వచ్చి
౩౫ చూడుమని ఆయనతో చెప్పిరి. యేసు యేడ్చెను.
౩౬ కాబట్టి యూదులు—ఇదిగో ఆయనను యేలాగు
౩౭ ప్రేమించెనని పలికిరి. అయితే వారిలో కొంద
రు—ఆ గుడ్డివాని కన్నులు తెరవచేసిన యీయన
యితడున్ను చావకుండా చేయ లేడా అని పలికిన
౩౮ ప్పుడు యేసు తిరిగీ తనలో మూలుగుతూ సమాధి
యొద్దికి వచ్చెను. అది గుహ. దాని మీద వొక

రాయి వుంచబడెను. అప్పుడు యేసు—ఆ రాయి ౩౯
తీసి వేయండని చెప్పినప్పుడు చనిపోయిన వాని
సహోదరియైన మార్థా—ప్రభువా ఆయన చని
పోయి నాలుగు దినములాయెను గనుక యిప్పటికి
వాసన వేసునని ఆయనతో చెప్పెను. అందుకు ౪౦
యేసు—నీవు నమ్మినట్టయితే దేవుని మహిమ చూతు
వని నేను నీతో చెప్పలేదా అని ఆమెతో పలి
కెను. కాబట్టి చనిపోయినవాడు వుంచబడిన చో ౪౧
టునుంచి ఆ రాయి తోసినప్పుడు యేసు తన
కన్నులు పైకెత్తి—ఓ తండ్రీ నీవు నా మనవి విన్నం
దున నిన్ను స్తుతిస్తున్నాను. నీవు యెప్పుడున్ను ౪౨
నా మనవి వింటున్నావని యెరుగుదును అయితే
చుట్టూ వున్న యీ ప్రజల నిమిత్తము—నీవు నన్ను
పంపితివని వారు నమ్మేకొరకు చెప్పితినని పలికెను.
ఆయన యీటిని పలికి—లాజరూ బయిటికి రమ్మని ౪౩
నూరెత్తి పిలిచెను. అప్పుడు చనిపోయిన వాడు ౪౪
కాళ్లున్ను చేతులున్ను ప్రేత వస్త్రములతో కట్ట
బడిన వాడై వెలపటికి వచ్చెను. ఆయన ముఖము
కూడా రుమాలుతో కట్టబడెను. అప్పుడు యేసు—
మీరు ఆయనను విప్పి నడువనివ్వండి అని వారితో
చెప్పెను.

కాబట్టి మరియ యొద్దికి వచ్చి యేసు చేసిన ౪౫
వాటిని చూచిన యూదులలో అనేకులు ఆయన
యందు విశ్వాసముంచిరి. అయితే వారిలో కొం ౪౬
దరు ఫరిసైయుల యొద్దికి వెళ్లి యేసు చేసిన వా
టిని వారితో చెప్పిరి.

కాబట్టి ప్రధాన యాజకులున్ను ఫరిసైయులు ౪౭
న్ను సభను కూర్చి—మనము యేమి చేయుదము
యీ మనుష్యుడు అనేకమైన అద్భుతములను చేస్తు
న్నాడు. మనము ఆయనను యీలాగు విడిచినట్ట ౪౮
యితే అందరు ఆయన యందు విశ్వాసముంతురు
అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలమున్ను
దేశమున్ను తీసివేతురని పలికిరి. అయితే వారి ౪౯
లో కాయిఫ అనే వొకడు ఆ సంవత్సరమందు ప్ర
ధాన యాజకుడై యుండి—మీరు యేమిన్ని యెరు
గరు యీ దేశ జనమంతా నశించక వుండుటకు వొక ౫౦
మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మనకు
వుపయోగమైయున్నదని యోచించుకొనరని వారి
తో చెప్పెను. తనకు తానే యిది చెప్ప లేదు ౫౧
అయితే ఆ సంవత్సరమందు ప్రధానయాజకుడై
యుండెను గనుక యేసు ఆ దేశ జనము కొరకున్ను ౫౨
ఆ దేశ జనము కొరకు మాత్రమే కాకుండా చెదిరి
పోయిన దేవుని పిల్లలను యేకముగా కూర్చేకొర

౫౩ కున్ను చావనైయున్నాడని ప్రవచించెను. కా
బట్టి ఆ దినమునుంచి ఆయనను చంపుటకు వారు
ఆలోచించుకొనిరి.
౫౪ కాబట్టి యేసు యూదులలో అప్పటినుంచి
బహిరంగముగా సంచరించక అక్కడనుంచి అర
ణ్యమునకు సమీపమైన ప్రదేశములో వున్న ఎఫ్ర
యిమనే పేరు గల వొక వూరికి వెళ్లి అక్కడ తన
శిష్యులతో కూడా నివసించెను.
౫౫ మరిన్ని యూదుల పస్కా సమీపమై యుండె
ను గనుక అనేకులు తమ్మును తామే శుచి చేసుకో
నేకొరకు పస్కాకు మునుపు పల్లెటూళ్లలోనుంచి
౫౬ యెరూశలేముకు వెళ్లిరి. అంతట వారు యేసును
వెతుకుతూ—మీకేమి తోస్తున్నది ఆయన పండు
గకు రాడా అని గుడిలో నిలువబడి వొకనితో
౫౭ వొకడు చెప్పుకొంటూ వుండిరి. మరిన్ని ప్రధాన
యాజకులున్ను పరిసైయులున్ను ఆయన యెక్కడ
వున్నాడో అది యెవనికైనా తెలిసియుంటే తాము
ఆయనను పట్టుకొనే కొరకు తెలియ చేయ వలె
నని ఆజ్ఞ యిచ్చి యుండిరి.

## ౧౨ పర్వము.

అంతట చనిపోయిన తరువాత యేసు మృతుల
లోనుంచి లేపిన లాజరు వున్న బేథనియకు యేసు
౨ పస్కాకు ఆరు దినముల కిందట వచ్చెను గనుక
వారు అక్కడ ఆయనకు వొక విందు చేసినప్పుడు
మార్థా పరిచర్య చేసెను అయితే లాజరు ఆయ
నతో కూడా పఙ్క్తిలో కూర్చున్న వారిలో వొకడు.
౩ అప్పుడు మరియ మిక్కిలి విలువగల శుద్ధమైన
జటామాంసి అత్తరు వొక శేరు పుచ్చుకొని యేసు
పాదములకు పూసి తన తల వెండ్రుకలతో ఆయన
పాదములను తుడిచెను. అప్పుడు ఆ యిల్లు ఆ
౪ యత్తరు వాసనతో నిండుకొనెను. కాబట్టి ఆయ
నను అప్పగించనై యున్న సీమోను కుమారుడయిన
యూదా ఇస్కరియోతనే ఆయన శిష్యులలో వొ
౫ కడు—ఈ అత్తరు యెందుకు మున్నూరు దీనార
ములకు* అమ్మబడి బీదలకు యివ్వబడ లేదని చెప్పె
౬ ను. అయితే అతడు బీదల కొరకు చింతించుట
వల్ల కాదు అయితే అతడు దొంగయై వారి సొమ్ము
సంచి పట్టుకొని దానిలో వేయబడినవి మోసే
౭ వాడు గనుక ఆలాగు పలికెను. కాబట్టి యేసు—
ఆమెను విడువండి నేను పూడ్చబడే దినమునకు
౮ ఆమె దీని వుంచుకొనెను యెందుకంటే బీదలు
యెల్లప్పుడున్ను మీతో వున్నారు అయితే నేను
యెల్లప్పుడున్ను వుండనని పలికెను.
కాబట్టి యూదులలో బహుజనసమూహము ౯
ఆయన అక్కడ వున్నాడని తెలుసుకొని యేసు
నిమిత్తము మాత్రమే కాకుండా ఆయన చనిపో
యిన వారిలో నుంచి లేపిన లాజరును కూడా
చూచే కొరకున్ను వచ్చెను.
అయితే ప్రధాన యాజకులు లాజరునున్ను చంపు ౧౦
టకు ఆలోచించిరి యెందుకంటే ఆయనవల్ల యూ ౧౧
దులలో అనేకులు వెళ్లి యేసు యందు విశ్వాస
ముంచిరి.
మరునాడు ఆ పండుగకు వచ్చిన బహుజన ౧౨
సమూహము యేసు యెరూశలేముకు వస్తున్నాడని
విని ఖర్జూరపు మట్టలు పట్టుకొని ఆయనను యె ౧౩
దురుకొనుటకు బయలువెళ్లి—హోసన్నా! ప్రభు
వుయొక్క పేరట వచ్చే ఇశ్రాయేలు రాజు స్తు
తించ బడునుగాక అని కేకలు వేసిరి. మరిన్ని— ౧౪
సీయోను కొమార్తె భయపడకుము యిదుగో నీ ౧౫
రాజు గాడిద పిల్ల మీద కూర్చుని వస్తున్నాడని
వ్రాయబడిన ప్రకారము యేసు వొక చిన్న గాడి
దెను తెప్పించుకొని దాని యెక్కి కూర్చుండెను.
ఇవి ఆయన శిష్యులకు మొదట బోధపడ లేదు ౧౬
అయితే యేసు మహిమపరచబడినప్పుడు యివి
ఆయనను గురించి వ్రాయబడెననిన్ని ఆయనకు
వీటిని చేసిరనిన్ని వారు జ్ఞాపకము చేసుకొనిరి.
కాబట్టి ఆయనతో కూడా వున్న జనసమూ ౧౭
హము సాక్ష్యమిచ్చెను యెందుకంటే లాజరును ౧౮
సమాధిలోనుంచి పిలిచి ఆయనను మృతులలోనుంచి
లేపెను. అందు చేతనే జనసమూహము ఆయన
ఆ యద్భుతము చేసెనని విన్నందున ఆయనను యె
దురుకొనుటకు వెళ్లెను. గనుక పరిసైయులు— ౧౯
మీరు యేమిన్ని కొన సాగించ లేదని చూచితిరా.
ఇదుగో లోకము ఆయన వెంట వెళ్లెనని వొకనితో
వొకడు చెప్పుకొనిరి. మరిన్ని ఆ పండుగలో ౨౦
ఆరాధించే కొరకు వచ్చినవారిలో కొందరు హెల్లే
నీయులు వుండిరి. అంతట వారు గలిలైయలో ౨౧
వున్న బేథ్సయిదనే వూరివాడైన ఫిలిప్పు యొద్దకి
వచ్చి—అయ్యా మేము యేసును చూడ కోరుతు
న్నామని ఆయనను వేడుకొనిరి. ఫిలిప్పు వచ్చి ౨౨
అంద్రెయతో చెప్పెను. తిరిగి అంద్రెయయున్ను
ఫిలిప్పున్ను యేసుతో చెప్పిరి. అందుకు యేసు ౨౩
ప్రత్యుత్తరముగా వారితో—మనుష్య కుమారుడు

* అనగా, కొంచము తక్కువ నూరు రూపాయీలు కావచ్చును.

౨౩ మహిమ పొందే గడియ వచ్చెను. నిజమే నిజమే
నేను మీతో చెప్పేది యేమంటే గోధుమ గింజ
భూమిలో పడి చావక పోతే అది వొంటిగా వుం
డును అయితే అది చచ్చినట్టయితే విస్తార ఫలము
౨౫ యిచ్చును. తన ప్రాణమును ప్రేమించే వాడు
దాని పోగొట్టుకొనును. ఈ లోకములో తన
ప్రాణమును ద్వేషించే వాడు నిత్యజీవము కొరకు
౨౬ దాని కాపాడుకొనును. నన్ను యెవడైనా సేవిం
చినట్టయితే నన్ను వెంబడించవలెను అప్పుడు నేను
యెక్కడ వున్నానో అక్కడ నా సేవకుడున్ను
వుండును. నన్ను యెవడైనా సేవించినట్టయితే నా
౨౭ తండ్రి ఆయనను ఘనపరుచును. ఇప్పుడు నా
ప్రాణము కలతపడుతున్నది. నేను యేమందు
ను—తండ్రీ యీ గడియనుంచి నన్ను రక్షించు
ము*—అయితే దీని నిమిత్తము యీ గడియకు వచ్చి
౨౮ తిని. ఓ తండ్రీ నీ నామమును మహిమపరుచు
మని చెప్పెను. అంతట—నేను దాని మహిమ
పరిచితిని తిరిగీ మహిమపరుతుననే వొక శబ్దము
౨౯ ఆకాశమునుంచి వచ్చెను. కాబట్టి అక్కడ నిలిచి
వినిన ప్రజలు వురుము వుట్టెనని చెప్పుకొనిరి.
మరి కొందరు వొక దూత ఆయనతో పలికెనని
౩౦ చెప్పుకొనిరి. అందుకు యేసు—ఈ శబ్దము మీ
౩౧ కొరకే గాని నా కొరకు కలిగినది కాదు. ఇప్పు
డు యీ లోకమును గూర్చిన న్యాయపు తీర్పు
వున్నది. ఇప్పుడు యీ లోకాధిపతి బైట వేయ
౩౨ బడును. మరిన్ని నేను భూమి మీదనుంచి పైకె
త్తబడినట్టయితే అందరినిన్ని నా యొద్దికి లాగు
౩౩ కొందునని ప్రత్యుత్తరమిచ్చెను. తాను యేలాటి
మరణమువల్ల చనిపోనై యుండెనో అది సూచిం
చుటకు దీని చెప్పెను.

౩౪ కాబట్టి జనసమూహము—క్రీస్తు యెల్లప్పుడున్ను
వుండునని ఆజ్ఞాప్రమాణమువల్ల వింటిమి గనుక
మనుష్యకుమారుడు యెత్తబడ వలెనని నీవు యేల
చెప్పుతున్నావు. మనుష్యకుమారుడైన యీయన
౩౫ యెవడని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చిరి. అంతట
యేసు—ఇంకా కొంత కాలము వెలుగు మీలో
వుండును చీకటి మిమ్మును కమ్మక వుండే కొరకు
వెలుగు మీకు కలిగే పర్యంతము నడువండి. చీక
టిలో నడిచే వానికి తాను వెళ్లే చోటు తెలియదు.
౩౬ మీరు వెలుగు కుమాళ్లయే నిమిత్తము వెలుగు మీకు
కలిగేపర్యంతము వెలుగు యందు విశ్వాసముంచండి
అని వారితో చెప్పెను. యేసు వీటిని చెప్పి వెళ్లి
వారికి మరుగైపోయెను. అయితే ఆయన వారి ౩౭
యెదుట యిన్ని అద్భుతములను చేసినప్పటికిన్ని
వారు ఆయన యందు విశ్వాసముంచ లేదు. అం ౩౮
దువల్ల—ప్రభువా మా వర్తమానము నమ్మిన వాడె
వడు ప్రభువు యొక్క బాహువు యెవనికి బయి
లుపరచ బడెనని ప్రవక్తయైన యెషయా పలికిన
వాక్యము నెరవేర్చ బడెను. అందువల్ల వారు ౩౯
నమ్మలేక పోయిరి యెందుకంటే—వారు కన్నుల ౪౦
చూచి హృదయమున గ్రహించి మళ్లుకొని నా వల్ల
స్వస్థపరచబడక వుండేకొరకు ఆయన వారి కన్ను
లు గుడ్డిచేసి వారి హృదయమును కఠినపరిచెనని
యెషయా తిరిగీ పలికెను. యెషయా ఆయన ౪౧
మహిమను చూచినప్పుడు వీటిని చెప్పెను అప్పుడు
ఆయనను గురించి పలికెను. అయినప్పటికిన్ని అధి ౪౨
కారులలోనున్న అనేకులు ఆయన యందు విశ్వా
సముంచిరి. అయితే సునగోగులోనుంచి వెలి
వేయబడక వుండే కొరకు పరిసైయుల (భయము)
వల్ల ఆలాగు వొప్పుకొన లేదు యెందుకంటే దేవుని ౪౩
మెప్పు† కంటే మనుష్యుల మెప్పు† యెక్కువగా
ప్రేమించిరి.

మరిన్ని యేసు—నా యందు విశ్వాసముంచే ౪౪
వాడు నా యందు కాదు నన్ను పంపిన వాని
యందు విశ్వాసముంచును. నన్ను చూచేవాడు ౪౫
నన్ను పంపినవాని చూస్తున్నాడు. నా యందు ౪౬
విశ్వాసముంచేవాడెవడో వాడు చీకటిలో నిలు
వక వుండేకొరకు నేను యీ లోకమునకు వెలుగునై
వచ్చియున్నాను. మరిన్ని యెవడైనా నా మా ౪౭
టలు విని నమ్మకపోతే నేను ఆయనకు తీర్పు
చేయను యెందుకంటే నేను లోకమును రక్షించు
టకేగాని లోకమునకు తీర్పు చేయుటకు రాలేదు.
నన్ను తిరస్కరించి నా మాటలు అంగీకరించని ౪౮
వానికి తీర్పు చేసేవాడు వొకడు కలడు నేను పలి
కిన మాట అంత్య దినమందు వానికి తీర్పు కలుగ
చేసును యెందుకంటే నాకు నేనే పలుకలేదు ౪౯
అయితే నేను యేమన వలెనో యేమి పలుకవలె
నో దాని గురించి ఆయన అనగా నన్ను పంపిన
తండ్రి నాకు ఆజ్ఞను యిచ్చి యున్నాడు. మరి ౫౦
న్ని ఆయన ఆజ్ఞ నిత్యజీవమై యున్నదని యెరుగు
దును గనుక వాటిని తండ్రి నాతో యేలాగు
చెప్పెనో ఆలాగే నేను పలికేవి పలుకుతున్నా
నని చెప్పెను.

* లేక, రక్షింతుమందునా. † లేక, వల్లనైన ఘనము.

## ౧౩ పర్వము.

మరిన్ని పస్కా అనే పండుగకు ముందు యేసు
తాను యీ లోకమునుంచి తండ్రియొద్దికి వెళ్లవల
సిన తన గడియ వచ్చెనని యెరిగి లోకములోవున్న
తన వారిని ప్రేమించి తుద మట్టుకున్ను వారిని
౨ ప్రేమించెను. అప్పుడు ఆయనను అప్పగించే
కొరకు సైతాను సీమోను కుమారుడైన యూదా
ఇస్కరియోతుయొక్క హృదయములో తలంపు
పుట్టించిన తరువాత భోజనము సిద్ధమైయున్నప్పు
౩ డు యేసు తన చేతికి తండ్రి సమస్తమున్ను అప్ప
గించెననిన్ని తాను దేవుని యొద్దనుంచి బయలుదేరి
వచ్చి దేవునియొద్దికి వెళ్లుదుననిన్ని యెరిగి భోజన
౪ మునుంచి లేచి పై బట్టలు తీసివేసి వొక రుమాలు
౫ పట్టుకొని నడుము కట్టుకొనెను. అప్పుడు ఆయన
వొక పళ్లెములో నీళ్లు పోసి శిష్యుల పాదములను
కడుగుటకున్ను తాను కట్టుకొనియున్న రుమాలు
౬ తో వాటిని తుడుచుటకున్ను ఆరంభించెను. కా
బట్టి ఆయన సీమోను పేతురుయొద్దికి వచ్చినప్పుడు
అతడు—ప్రభువా నీవు నా పాదములు కడుగు
౭ తున్నావా అని ఆయనతో పలికెను. అందుకు
యేసు—నేను యేమి చేస్తున్నానో అది యిప్పుడు
నీకు తెలియదు అయితే వీటి పిమ్మట యెరుగుదు
౮ వని అతనికి ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు పేతు
రు—నీవు యెన్నడున్ను నా పాదములు కడుగకూడ
దని ఆయనతో పలికినప్పుడు యేసు—నేను నిన్ను
కడిగితేనేగాని నాతో పాలు పొందవని చెప్పెను.
౯ అందుకు సీమోను పేతురు—ప్రభువా నా పాద
ములు మాత్రమే కాదు నా చేతులున్ను తలయు
౧౦ న్ను కడుగుమని చెప్పెను. యేసు—శిరస్స్నానము
పొందిన వానికి పాదములేగాని మరి యేదిన్ని కడు
గుకొననక్కరలేదు అయితే అతడు కేవలము పవి
త్రుడై యున్నాడు అటువలె మీరున్ను పవిత్రులై
౧౧ యున్నారు అయితే మీలో అందరు కారని అత
నితో చెప్పెను యెందుకంటే తన్ను అప్పగించనై
యున్న వాని యెరిగెను అందుచేతను—మీరందరు
పవిత్రులు కారని చెప్పెను.
౧౨ కాబట్టి వారి పాదములు కడిగి తన పై బట్టలు
వేసుకొన్న తరువాత ఆయన తిరిగి కూర్చుని—
౧౩ నేను మీకు చేసినది మీకు తెలుసునా. మీరు
నన్ను బోధకుడనిన్ని ప్రభువనిన్ని పిలుస్తున్నారు
నేను అలాటి వాడను గనుక మీరు బాగా చెప్పు
౧౪ తున్నారు. కాబట్టి ప్రభువునున్ను బోధకుడ
నున్నైన నేను మీ పాదములు కడిగినట్టయితే మీ ౧౫
రున్ను వొకని పాదములు వొకడు కడుగతగ్గది
యెందుకంటే నేను మీకు చేసిన ప్రకారము మీ
రున్ను చేసేనిమిత్తము మీకు దృష్టాంతము యిచ్చి
యున్నాను. నిజమే నిజమే నేను మీతో ౧౬
చెప్పేది యేమంటే—దాసుడు తన యజమానుని
కంటే అధికుడు కాడు అపొస్తలు* తన్ను పంపిన
వానికంటే అధికుడు కాడు. ఇవి మీకు తెలిసిన ౧౭
పక్షమందు వాటిని చేసినట్టయితే మీరు భాగ్య
వంతులవుదురు. మిమ్మునందరిని గురించి పలుకు ౧౮
తున్నాను కాను నేను యేర్పరచుకొన్న వారిని
యెరుగుదును. అయితే నాతోకూడా రొట్టె
తినేవాడు నాకు విరోధముగా తన మడమ యె
త్తెననే—లేఖనము నెరవేర్చబడవలెను. అయితే ౧౯
అది కలిగినప్పుడు నేను ఆయననని† మీరు నమ్మే
నిమిత్తము కలగక మునుపు అది మీతో చెప్పుతు
న్నాను. నేను యెవని పంపుదునో వాని చేర్చు ౨౦
కొనేవాడు నన్ను చేర్చుకొనును నన్ను చేర్చుకొనే
వాడు నన్ను పంపినవాని చేర్చుకొనునని నిజమే
నిజమే మీతో చెప్పుతున్నాను అని వారితో
పలికెను.

యేసు వీటిని చెప్పి తన ఆత్మలో కలతపడి— ౨౧
మీలో వొకడు నన్ను అప్పగించునని నిజమే నిజమే
మీతో చెప్పుతున్నానని సాక్ష్యమిచ్చి పలికెను.
ఆయన యెవని గురించి పలికెనో దానికి శిష్యులు ౨౨
సందేహపడి వొకని తట్టు వొకడు చూస్తూవుండిరి.
అయితే ఆయన శిష్యులలో యేసుకు ప్రియుడైన ౨౩
వొకడు యేసు రొమ్మును ఆనుకొంటూ వుండెను
గనుక యెవని గురించి ఆయన పలికెనో దాని ౨౪
తెలుసుకొమ్మని సీమోను పేతురు అతనికి సైగచేసె
ను. అప్పుడు ఆయన యేసు రొమ్మున ఆనుకొం ౨౫
టూ—ప్రభువా అతడు యెవడని ఆయనతో పలి
కెను. అందుకు యేసు—నేను వొక ముక్క ముంచి ౨౬
యెవనికి యిత్తునో అతడే అని చెప్పి వొక ముక్క
ముంచి సీమోను కుమారుడైన యూదా ఇస్కరి
యోతుకు యిచ్చెను. ఆ ముక్క తరువాత సైతా ౨౭
ను అతనిలో ప్రవేశించెను. అప్పుడు యేసు—
నీవు యేమి చేస్తున్నావో దాని త్వరగా చేయు
మని అతనితో చెప్పెను. అయితే ఆయన దేని ౨౮
నిమిత్తము అతనితో దీని చెప్పెనో అది పఙ్క్తిలో
కూర్చున్న వారిలో యెవనికిన్ని తెలియ లేదు
యెందుకంటే సొమ్ము సంచి యూదాయొద్ద వుండె ౨౯

* లేక—పంపబడినవాడు. † లేక, యేమైయున్నానో.

ను గనుక—పండుగకొరకు మనకు కావలసిన వా
టిని కొనుమనియైనా లేక బీదలకు కొంచెము యి
వ్వవలెననియైనా యేసు అతనితో చెప్పెనని కొం
౩౦ దరు తలంచుకొనిరి. అంతట అతడు ఆ ముక్క
పుచ్చుకొని వెంటనే బయిలు వెళ్లెను. అప్పుడు
రాత్రియై యుండెను.
౩౧ అతడు బయిలువెళ్లిన తరువాత యేసు—ఇప్పుడు
మనుష్యకుమారుడు మహిమపరచబడెను దేవుడు
౩౨ న్ను ఆయనవల్ల మహిమపరచబడెను. దేవుడు
ఆయనయందు మహిమపరచబడినట్టయితే అప్పుడు
దేవుడు తనయందు ఆయనను మహిమపరుచును—
౩౩ శీఘ్రముగా ఆయనను మహిమపరుచును. పిల్ల
లారా యింకా కొంత కాలము మీతోకూడా
వున్నాను మీరు నన్ను వెతుకుదురు నేను యెక్క
డికి వెళ్లుదునో అక్కడికి మీరు రాలేరని నేను
యూదులతో చెప్పిన ప్రకారము యిప్పుడు మీ
౩౪ తోనున్ను చెప్పుతున్నాను. మీకు కొత్త ఆజ్ఞ
యిస్తున్నాను అదేమంటే—ఒకని ఒకడు ప్రే
మించండి నేను మిమ్మును ప్రేమించినలాగున మీ
౩౫ రున్ను ఒకని ఒకడు ప్రేమించండి. మీరు ఒ
కని ఒకడు ప్రేమించినట్టయితే దీనివల్ల మీరు నా
శిష్యులై యున్నారని అందరున్ను తెలుసుకొందు
౩౬ రని చెప్పెను. సీమోను పేతురు—ప్రభువా నీవు
యెక్కడికి వెళ్లుతున్నావని ఆయనతో పలికినం
దుకు యేసు—నేను వెళ్లే చోటుకు నీవు యిప్పుడు
నన్ను వెంబడించలేవు అయితే మరి యొకప్పుడు
నన్ను వెంబడింతువని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చె
౩౭ ను. అందుకు పేతురు—ప్రభువా యిప్పుడు
నేను యెందుకు నిన్ను వెంబడించ లేను. నీ కొ
౩౮ రకు నా ప్రాణము పెట్టుదునని చెప్పెను. యేసు
అతనికి ప్రత్యుత్తరమిచ్చినదేమంటే—నా కొరకు
నీ ప్రాణము పెట్టుదువా నన్ను గురించి—వాని
యెరగనని నీవు మూడు మాలు పలికే పర్యం
తము కోడి కూయదని నిజమే నిజమే నీతో
చెప్పుతున్నాను.

## ౧౪ పర్వము.

మీ హృదయము కలతపడనివ్వకండి దేవుని
యందు విశ్వాసముంచండి నా యందున్ను విశ్వా
౨ సముంచండి. నా తండ్రి యింటిలో అనేక నివా
సములు వున్నవి లేకుంటే మీతో చెప్పుదును యెం
దుకంటే మీకు స్థలము సిద్ధపరుచుటకు వెళ్లుతు
౩ న్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరిచినట్ట
యితే నేను వుండే స్థలములో మీరున్ను వుండే
కొరకు తిరిగీ వచ్చి మిమ్మును నా యొద్దికి చేర్చు
కొందును. నేను యెక్కడికి వెళ్లుతున్నానో అది ౪
మీకు తెలుసును ఆ మార్గము మీకు తెలుసునని ౫
పలికినప్పుడు థోమా—ప్రభువా యెక్కడికి వెళ్లు
తున్నావో అది మాకు తెలియదు ఆ మార్గము
యేలాగు తెలుసుకొన గలమని ఆయనతో పలి
కెను. యేసు—నేను మార్గమున్ను సత్యమున్ను ౬
జీవమున్నై యున్నాను. నావల్లనే గాని యెవ ౭
డున్ను తండ్రి యొద్దికి రాడు. మీరు నన్ను యెరిగి
నట్టయితే నా తండ్రినిన్ని యెరుగుదురు. ఇప్పటి
నుంచి ఆయనను యెరుగుదురు మరిన్ని ఆయనను
చూచి యున్నారని అతనితో చెప్పెను.
అందుకు ఫిలిప్పు—ప్రభువా తండ్రిని మాకు ౮
అగుపరుచుము అది మాకు చాలునని ఆయనతో
పలికినప్పుడు యేసు—ఫిలిప్పా నేను యింతకాల ౯
ము మీ యొద్ద వున్నప్పటికిన్ని నీవు నన్ను తెలుసు
కొన లేదా. నన్ను చూచిన వాడు తండ్రిని చూచి
యున్నాడు గనుక తండ్రిని మాకు అగుపరుచు
మని యేల చెప్పుతున్నావు. తండ్రియందు నేను ౧౦
న్ను నా యందు తండ్రియున్ను వున్నామని నీవు
నమ్మలేదా. నేను మీతో పలుకుతూ వున్న మా
టలు నా యంతట నేనే చెప్ప లేదు అయితే నా
యందు నివసించే తండ్రి యీ కార్యములు చేస్తు
న్నాడు. తండ్రియందు నేనున్ను నా యందు ౧౧
తండ్రియున్ను వున్నామని నమ్మండి లేకుంటే యీ
కార్యములవల్ల నన్ను నమ్మండి. నిజమే నిజమే ౧౨
నేను మీతో చెప్పేది యేమంటే—నేను చేసే క్రి
యలు నా యందు విశ్వాసముంచే వాడున్ను చేసు
ను. వీటికంటే అతడు గొప్ప వాటిని చేసును.
యెందుకంటే నేను నా తండ్రి యొద్దికి వెళ్లుతు
న్నాను. మీరు నా నామమున దేని అడుగుదురో ౧౩
తండ్రి కుమారునివల్ల మహిమపరచబడే నిమిత్తము
దాని చేతును. నా నామమున యేమి అడిగినప్ప ౧౪
టికిన్ని నేను చేతును.
నన్ను ప్రేమించినట్టయితే నా యాజ్ఞలను గై ౧౫
కొనండి. మరిన్ని నేను తండ్రిని వేడుకొందును.
అప్పుడు మీ యొద్ద యెల్లప్పుడున్ను వుండుటకు ౧౬
ఆయన మీకు వేరొక సహాయకుని* అనగా సత్యపు
ఆత్మను యిచ్చును. లోకము దాని చూడదు దాని ౧౭
యెరుగదు గనుక దాని పొంద నేరదు అయితే
మీరు దాని యెరుగుదురు యెందుకంటే మీతో

* లేక, ఆదరణకర్త.

నివసిస్తున్నది మరిన్ని మీలో వుండును. మిమ్మును
౧౮ అనాథులగా విడువను మీ యొద్దికి వత్తును. మరి
కొంత కాలమైన తరువాత లోకము నన్ను మరి
౧౯ యెన్నడున్ను చూడదు. అయితే మీరు నన్ను
చూతురు. నేను బ్రతుకుదును గనుక మీరున్ను
౨౦ బ్రతుకుదురు. నేను నా తండ్రియందున్ను మీరు
నా యందున్ను నేను మీయందున్ను వుండుట ఆ
౨౧ దినమున మీరు యెరుగుదురు. నా యాజ్ఞలు కలిగి
వాటిని గైకొనే వాడే నన్ను ప్రేమిస్తున్నాడు.
నన్ను ప్రేమించే వాడు నా తండ్రి వల్ల ప్రే
మించబడును. నేనున్ను అతని ప్రేమించి అత
నికి నన్ను అగుపరుచుకొందునని పలికెను.
౨౨ ఇస్కరియోతు కాని యూదా—ఓ ప్రభువా
నీవు లోకమునకు కాకుండా మాకే నిన్ను అగుపరు
చుకొన బోవుటకు యేమి సంభవించెనని పలికె
౨౩ ను. అందుకు యేసు అతనికి ప్రత్యుత్తరమిచ్చినది
యేలాగంటే—యెవడైనా నన్ను ప్రేమించినట్ట
యితే నా మాట గైకొనును అప్పుడు నా తండ్రి
అతని ప్రేమించును మేము అతని యొద్దికి వచ్చి
౨౪ అతని యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమిం
చని వాడు నా మాటలు గైకొనడు మరిన్ని మీరు
వినే మాట నాది కాదు నన్ను పంపిన తండ్రిదై
౨౫ యున్నది. మీయొద్ద నివసిస్తూ వీటిని మీతో
౨౬ పలికి యున్నాను అయితే తండ్రి నా నామమున
పంప గల పరిశుద్ధాత్మ అనే సహాయకుడు* సమస్త
మున్ను మీకు బోధపరిచి నేను మీతో పలికినవ
౨౭ న్నిన్ని మీకు జ్ఞాపకము చేసును. సమాధాన
మును † మీకు విడిచి పెట్టుతున్నాను నా సమా
ధానమును మీకు యిస్తున్నాను. లోకము యిచ్చే
ప్రకారము నేను మీకు యివ్వను. మీ హృద
యము కలతపడనివ్వకండి భయపడనివ్వకండి.
౨౮ నేను వెళ్లి తిరిగీ మీ యొద్దికి వత్తునని నేను మీతో
పలికిన దాని వింటిరి. నన్ను ప్రేమించినట్టయితే
నేను తండ్రియొద్దికి వెళ్లుతున్నందున సంతోషిం
తురు యెందుకంటే నా తండ్రి నా కంటే గొప్ప
౨౯ వాడు. అది సంభవించినప్పుడు మీరు నమ్మేకొ
రకు అది సంభవించక మునుపు మీతో పలికి యు
౩౦ న్నాను. ఇకమీదట నేను మీతో విస్తరించి మా
ట్లాడను యెందుకంటే యీ లోక నాథుడు వస్తు
న్నాడు అయితే నాయందు అతనికి కలిగినది యే
దిన్ని లేదు. అయినప్పటికిన్ని నేను తండ్రిని ౩౧
ప్రేమిస్తున్నానని లోకము తెలుసుకొనే కొరకు
తండ్రి నాకు యేలాగు ఆజ్ఞాపించెనో ఆలాగే చేస్తు
న్నాను. లేవండి యిక్కడనుంచి వెళ్లుదాము.‡

## ౧౫ పర్వము.

నేను నిజమైన ద్రాక్షావల్లిని నా తండ్రి వ్యవ ౧
సాయకుడైయున్నాడు. నాయందు యే తీగె ఫలిం ౨
చదో దాని ఆయన తీసివేసును యే తీగె ఫలించు
నో అది మరీ యెక్కువగా ఫలించే కొరకు దాని
శుభ్రము చేసును. నేను మీతో పలికిన మాటవల్ల ౩
మీరు యిప్పుడు శుచులైయున్నారు. నాయందు ౪
మీరున్ను మీయందు నేనున్ను నిలువవలెను.
ద్రాక్షావల్లియందు నిలిచితేనే గాని తీగె దానంతట
అదే యేలాగు ఫలమివ్వదో ఆలాగే నాయందు
నిలిచియుంటేనే గాని మీరున్ను (ఫలించరు.)
ద్రాక్షావల్లిని నేను—తీగెలు మీరు యెవడైనా నా ౫
యందున్ను నేను వానియందున్ను నిలిచియుంటే
వాడు బహుగా ఫలించును యెందుకంటే నాకు
వేరై మీరు యేమిన్ని చేయలేరు.

నాయందు యెవడైనా నిలువకుంటే వాడు తీగె ౬
వలె బయట పారవేయబడి యెండిపోవును. మ
నుష్యులు వాటిని కూర్చి అగ్నిలో వేతురు అప్పుడు
అవి కాల్చబడును. మీరు నా యందు నిలిచి ౭
నా మాటలు మీ యందు నిలిచితే మీరు దేని
కోరుదురో దాని అడుగుదురు అప్పుడు అది మీకు
కలుగును. ఇందువల్ల మీరు బహుగా ఫలించి ౮
నా శిష్యులయే కొరకు నా తండ్రి మహిమపరచ
బడును.§ తండ్రి నన్ను యేలాగు ప్రేమించెనో ౯
నేనున్ను మిమ్మును ఆలాగు ప్రేమించితిని. నా
ప్రేమయందు నిలువండి. నేను నా తండ్రి ఆజ్ఞ ౧౦
లు గైకొని ఆయన ప్రేమయందు నిలిచిన ప్రకా
రము మీరు నా యాజ్ఞలు గైకొనినట్టయితే నా
ప్రేమయందు నిలుతురు. మీ యందు నా సం ౧౧
తోషము నిలుచుటకున్ను మీ సంతోషము పరి
పూర్ణమవుటకున్ను వీటిని మీతో పలికియున్నా
ను. నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము ౧౨
మీరు వొకనియందు వొకడు ప్రేమించ వలెననేది

* లేక, ఆదరణ కర్త. † లేక, క్షేమము. ‡ లేక—అయినప్పటికిన్ని నేను తండ్రిని ప్రేమిస్తున్నా
నన్ని తండ్రి యేలాగు నాకు ఆజ్ఞాపించెనో ఆలాగే నేను చేస్తున్నానన్ని లోకము తెలుసుకొనే
కొరకు—లేవండి యిక్కడనుంచి వెళ్లుదాము. § లేక, మీరు బహుగా ఫలించుటవల్ల నా తండ్రి
మహిమపరచబడును మీరు ఆలాగు నా శిష్యులవుదురు.

౧౩ నా యాజ్ఞయై యున్నది. ఒకడు తన స్నేహితుల
కొరకు తన ప్రాణము పెట్టుటకంటె యెక్కువైన
౧౪ ప్రేమగలవాడు యెవడున్ను లేడు. నేను మీకు
ఆజ్ఞాపించినవన్ని చేసినట్టయితే మీరు నా స్నేహి
౧౫ తులై యున్నారు. దాసుడు తన యజమానుడు
చేసే దాని యెరుగడు గనుక యికమీదట మిమ్ము
ను దాసులని చెప్పను అయితే మిమ్మును స్నేహితు
లని చెప్పితిని యెందుకంటె నేను నా తండ్రివల్ల
౧౬ వినినవన్ని మీకు తెలియచేసి యున్నాను. మీరు
నన్ను యేర్పరుచుకొనలేదు అయితే మీరు వెళ్లి
ఫలించే కొరకున్ను మీ ఫలము నిలిచేకొరకున్ను
మీరు నా పేరట తండ్రిని యేమి అడుగుదురో
అది ఆయన మీకు యిచ్చేకొరకున్ను మిమ్మును యే
ర్పరుచుకొని మిమ్మును నియమించి యున్నాను.
౧౭ మీరు ఒకనియందు ఒకడు ప్రేమించే కొరకు
వీటిని మీకు ఆజ్ఞాపిస్తున్నాను.
౧౮ లోకము మిమ్మును ద్వేషించినట్టయితే మీకంటె
౧౯ ముందు నన్ను ద్వేషించెనని యెరుగుదురు. మీరు
లోక సంబంధులైతే లోకము తన దాని స్నేహిం
చును అయితే మీరు లోక సంబంధులు కాకుండా
నేను మిమ్మును లోకములోనుంచి యేర్పరుచుకొం
టిని గనుక యిందువల్ల లోకము మిమ్మును ద్వేషి
౨౦ స్తున్నది. నేను మీతో చెప్పినమాటను జ్ఞాపకము
చేసుకొనండి—దాసుడు తన ప్రభువు కంటె అధి
కుడు కాడు. నన్ను తరిమి యుంటే మిమ్మున్ను
తరుముదురు వారు నా మాట గైకొని యుంటే
౨౧ మీదిన్ని గైకొందురు. అయితే వారు నన్ను పం
పిన వాని యెరుగరు గనుక నా నామము కొరకు
౨౨ వీటినన్నిటినిన్ని మీకు చేయుదురు. నేను వచ్చి
వారితో మాట్లాడకుంటే వారికి పాపము కలుగదు.
అయితే యిప్పుడు తమ పాపము కొరకు వారికి
౨౩ మిష లేదు. నన్ను ద్వేషించే వాడు నా తండ్రి
౨౪ నిన్ని ద్వేషించును. మరిన్ని యెవడున్ను చేయని
కార్యములను నేను వారి మధ్యను చేయకుంటె
వారికి పాపము కలుగదు అయితే యిప్పుడు నన్ను
న్ను నా తండ్రినిన్ని చూచి ద్వేషించి యున్నారు.
౨౫ అయితే—నన్ను వూరకే ద్వేషించిరని వారి ఆజ్ఞా
ప్రమాణములో వ్రాయబడిన వాక్యము నెరవేర్చ
బడే కొరకు (యీలాగు కలుగును.)
౨౬ అయితే నేను మీ యొద్దికి తండ్రి యొద్దనుంచి
పంపే సహాయకుడు అనగా తండ్రి యొద్దనుంచి
బయలుదేరే సత్యపు ఆత్మ వచ్చేటప్పుడు ఆయన
నన్ను గురించి సాక్ష్యమిచ్చును మీరున్ను మొదట ౨౭
నుంచి నా యొద్ద వున్నందున సాక్ష్యమిస్తురు.

## ౧౬ పర్వము.

మీరు ఆటంకపరచబడక వుండే కొరకు వీటిని ౧
మీతో పలికి యున్నాను. వారు మిమ్మును సమ ౨
గోసులలోనుంచి వెలివేతురు. మరిన్ని మిమ్మును
చంపే ప్రతివాడున్ను దేవునికి ఆరాధన * చేసి
నట్టు తలంచుకొనే కాలము వస్తున్నది. వారు ౩
తండ్రినిన్ని నన్నున్ను తెలుసుకొన లేదు గనుక
వీటిని చేతురు. అయితే ఆ కాలము వచ్చినప్పుడు ౪
నేను వీటిని మీతో చెప్పితినని మీరు జ్ఞాపకము
చేసుకొనే కొరకు వీటిని మీతో పలికి యున్నా
ను. మొదట వీటిని మీతో చెప్ప లేదు యెందు
కంటె మీ యొద్ద వుంటిని. అయితే యిప్పుడు ౫
నన్ను పంపిన వాని యొద్దికి వెళ్లుతున్నాను యెక్క
డికి వెళ్లుతున్నావని మీలో యెవడున్ను నన్ను
అడుగలేదు. అయితే నేను వీటిని మీతో చెప్పి ౬
నందున మీ హృదయము దుఃఖముతో నిండి యు
న్నది. అయినప్పటికిన్ని నేను మీతో నిజము ౭
చెప్పుతున్నాను నేను వెళ్లుట మీకు వుపయోగమై
యున్నది యెందుకంటే నేను (మీ యొద్దనుంచి)
వెళ్లకుంటే ఆ సహాయకుడు మీ యొద్దికి రాడు
అయితే నేను వెళ్లినట్టయితే ఆయనను మీ యొద్దికి
పంపుదును. అప్పుడు ఆయన వచ్చి పాపమును ౮
గురించిన్ని నీతిని గురించిన్ని న్యాయపు తీర్పును
గురించిన్ని లోకము ఒప్పుకొన చేసును. నా ౯
యందు విశ్వాసముంచ లేదు గనుక † పాపమును ౧౦
గురించిన్ని నేను నా తండ్రి యొద్దికి వెళ్లి మీకు
యికమీదట అగుపడను గనక † నీతిని గురించిన్ని ౧౧
యీ లోకాధిపతి న్యాయపు తీర్పు పొందెను
గనుక † న్యాయపు తీర్పును గురించిన్ని (ఒప్పు
కొన చేసును.)
మీతో చెప్పుటకు యింకా అనేకమైనవి నాకు ౧౨
కలవు అయితే మీరు వాటిని యిప్పుడు సహించ
లేరు. అయితే ఆయన అనగా సత్యపు ఆత్మ వచ్చి ౧౩
యున్నప్పుడు ఆయన యీ సత్యమంతటికిన్ని మి
మ్మును నడిపించును యెందుకంటే తనకు తానే
యేమిన్ని చెప్పక వేటిని వినునో వాటిని చెప్పి
రాబోయే వాటిని మీకు తెలియచేసును. ఆయన ౧౪
నా వాటిని పొంది మీకు తెలియ చేసుటవల్ల నన్ను
మహిమ పరచును. తండ్రికి కలిగిన వన్నిన్ని ౧౫
నావి. అందుచేతను ఆయన నా వాటిని పొంది

* లేక—సేవ. † లేక—అని.

౧౬ మీకు తెలియచేసునని చెప్పితిని. నేను తండ్రి
యొద్దికి వెళ్లుతున్నాను గనుక కొంత కాలము మీరు
నన్ను చూడరు తిరిగీ కొంత కాలమునకు నన్ను
చూతురని పలికెను.
౧౭ కాబట్టి ఆయన శిష్యులలో కొందరు—కొంత
కాలము నన్ను చూడరు తిరిగీ కొంత కాలమునకు
నన్ను చూతురు మరిన్ని—నేను తండ్రి యొద్దికి
వెళ్లుతున్నాను గనుక—అని ఆయన మనతో చెప్పి
నది యేమిటి అని వొకనితో వొకడు చెప్పుకొనిరి.
౧౮ కాబట్టి—కొంత కాలము అని ఆయన చెప్పు
తున్నది యేమిటి. ఆయన చెప్పుతున్నది మాకు
౧౯ తెలియదని చెప్పుకొనిరి. కాబట్టి తన్ను అడుగు
టకు వారు కోరుతూ వున్నారని యేసు యెరిగి వారి
తో చెప్పినదేమంటే—కొంతకాలము మీరు నన్ను
చూడరు తిరిగీ కొంత కాలమునకు నన్ను చూతురు
అని నేను చెప్పిన మాటను గురించి మీరు వొకని
౨౦ తో వొకడు విచారణ చేస్తున్నారా. నిజమే
నిజమే నేను మీతో చెప్పేదేమంటే మీరు యేడ్చి
దుఃఖింతురు అయితే లోకము సంతోషించును
మీరు దుఃఖింతురు అయితే మీ దుఃఖము సంతో
౨౧ షమవును. స్త్రీ ప్రసవించేటప్పుడు ఆమె గడి
య వచ్చెను గనుక ఆమెకు దుఃఖము కలుగును
అయితే శిశువు పుట్టగానే లోకమందు నరుడు
పుట్టెననే సంతోషముచేత ఆ వేదన మరి జ్ఞాపకము
౨౨ చేసుకొనదు. అటువలె మీరున్ను యిప్పుడు దుః
ఖముగలవారు అయితే మిమ్మును తిరిగీ చూతును
అప్పుడు మీ హృదయము సంతోషించును మీ
సంతోషమును యెవడున్ను మీ యొద్దనుంచి తీసి
౨౩ వేయడు. ఆ దినమున మీరు దేని గురించిన్ని
నన్ను అడుగరు. నిజమే నిజమే నేను మీతో
చెప్పేది యేమంటే మీరు తండ్రిని నా పేరట
నేటిని అడుగుదురో వాటిని మీకు యిచ్చును.
౨౪ ఇదివరకు మీరు యేమిన్ని నా పేరట అడుగలేదు
మీ సంతోషము పరిపూర్ణమయే కొరకు అడు
గండి మీరు పొందుదురు.
౨౫ వీటిని వుపమానములవల్ల మీతో చెప్పి యు
న్నాను. అయితే నేను యికను యెన్నడున్ను
వుపమానములవల్ల మీతో యేమిన్ని చెప్పక తం
డ్రినిగురించి మీకు స్పష్టముగా తెలియ చెప్పుదు
౨౬ ను. ఆ దినమందు మీరు నా పేరట అడుగు
దురు మీ నిమిత్తము నేను తండ్రిని అడుగుదునని
మీతో చెప్పుతున్నాను కాను యెందుకంటే మీరు ౨౭
నన్ను ప్రేమించి నేను దేవుని యొద్దనుంచి బయి
లుదేరి వచ్చితినని నమ్మితిరి గనుక తండ్రి తానే
మిమ్మును స్నేహిస్తున్నాడు. తండ్రి యొద్దనుంచి ౨౮
బయిలుదేరి లోకమునకు వచ్చి యున్నాను. తిరిగీ
లోకమును విడిచి తండ్రియొద్దికి వెళ్లుతున్నానని
వారితో పలికెను.
ఆయన శిష్యులు—ఇదుగో నీవు యిప్పుడు వుప ౨౯
మానము యే మాత్రమున్ను చెప్పక స్పష్టముగా
పలుకుతున్నావు. సమస్తమున్ను యెరిగిన వాడవ ౩౦
నిన్ని యెవడున్ను నిన్ను అడుగుట నీకు అక్కర
లేదనిన్ని యిప్పుడు యెరుగుదుము. దేవునియొద్ద
నుంచి బయిలుదేరి వచ్చితివని దీనివల్ల నమ్ముతున్నా
మని ఆయనతో చెప్పిరి. అందుకు యేసు—మీరు ౩౧
యిప్పుడు నమ్ముతున్నారు* యిదుగో మీలో ప్రతి
వాడున్ను తన తన వాటికి చెదిరి నన్ను వొంటిగా ౩౨
విడిచే గడియ వస్తున్నది యిప్పుడు వచ్చే యున్నది.
అయితే తండ్రి నాతో వున్నాడు గనుక నేను
వొంటిగా వుండను. మీకు నా యందు సమాధా ౩౩
నము కలిగే నిమిత్తము వీటిని మీతో పలికియు
న్నాను లోకములో మీకు శ్రమ కలుగును అయితే
నేమి ధైర్యము తెచ్చుకొనండి నేను లోకమును
జయించి యున్నానని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.

## ౧౭ పర్వము.

యేసు వీటిని చెప్పి ఆకాశము తట్టు తన కన్ను ౧
లెత్తి చెప్పినదేమంటే—తండ్రీ ఆ గడియ వచ్చెను.
నీ కుమారునికి నీవు యిచ్చిన వారందరికిన్ని ఆయన ౨
నిత్యజీవము యిచ్చే నిమిత్తము సర్వ మాంసము మీ
దనున్ను ఆయనకు నీవు అధికారమును యిచ్చిన
ప్రకారము నీ కుమారుడు నిన్ను మహిమపరిచే
కొరకు నీ కుమారుని నీవు మహిమపరుచుము. అ ౩
ద్వితీయమైన నిజదేవుడవైన నిన్నున్ను నీవు పంపిన
యేసు క్రీస్తునున్ను యెరుగుట నిత్య జీవమై యు
న్నది. నేను భూమి మీద నిన్ను మహిమపరిచి ౪
తిని. నేను చేయుటకు నీవు నాకు యిచ్చిన కా ౫
ర్యము నెరవేర్చి యున్నాను గనుక ఓ తండ్రీ
లోకము కాక మునుపు నీ యొద్ద నాకు కలిగిన
మహిమతో యిప్పుడు నీ యొద్ద నన్ను మహిమప
రుచుము. లోకములోనుంచి నీవు నాకు యిచ్చిన ౬
మనుష్యులకు నీ నామమును అగుపరిచి యున్నా
ను. వారు నీ వారై యుండిరి నీవు నాకు వారిని
యిచ్చి యున్నావు. వారు నీ వాక్యము గైకొని

* లేక, నమ్ముతున్నారా.

౭ యున్నారు. నీవు నాకు యిచ్చినవన్నిన్ని నీవల్ల
౮ వున్నవని యిప్పుడు యెరిగి యున్నారు. యెందు
కంటే నీవు నాకు యిచ్చిన మాటలు వారికి యిచ్చి
యున్నాను. వారు వాటిని అంగీకరించి నేను నీ
యొద్దనుంచి బయిలుదేరి వచ్చితినని నిశ్చయముగా
యెరిగి నీవు నన్ను పంపితివని నమ్మి యున్నారు.
౯ నేను వారి కొరకు ప్రార్థిస్తున్నాను. నీవారై
నందున నీవు నాకు యిచ్చినవారి కొరకు ప్రార్థిస్తు
౧౦ న్నాను గాని లోకము కొరకు కాదు. మరిన్ని
నావన్నిన్ని నీవై యున్నవి నీవిన్ని నావి. వారి
౧౧ యందు మహిమపరచబడి యున్నాను. ఇకను
యీ లోకములో వుండను అయితే వీరు యీ లోక
ములో వున్నారు నేను నీ యొద్దికి వస్తున్నాను.
పరిశుద్ధుడవైన తండ్రీ మన వలె వారు యేకమై
యుండుటకు నీవు నాకు యిచ్చిన వారిని నీ నామ
౧౨ మందు కాపాడుము. నేను యీ లోకములో
వారి యొద్ద వున్నప్పుడు వారిని నీ నామమందు
కాపాడితిని. నీవు నాకు యిచ్చిన వారిని కాపా
డితిని. లేఖనము నెరవేరే కొరకు నాశపు కుమా
రుడే గాని వారిలో యెవడున్న నశించ లేదు.
౧౩ అయితే యిప్పుడు నీ యొద్దికి వస్తున్నాను వారికి
నా సంతోషము వారిలో పరిపూర్ణము చేయ
బడే కొరకు వీటిని యీ లోకమందు పలుకుతు
౧౪ న్నాను. వారికి నీ వాక్యము యిచ్చి యున్నాను
నేను యీ లోకపు వాడను కాని ప్రకారముగా
వారున్ను యీ లోకపు వారు కారు గనుక యీ
౧౫ లోకము వారిని ద్వేషించెను. నీవు వారిని దౌష్ట్య
మునుంచి * కాపాడుటకే గాని వారిని లోకము
నుంచి కొంచుపోవుటకు నేను అడుగుతున్నాను
౧౬ కాను. నేను యీ లోకపు వాడను కాని ప్రకా
రముగా వారున్ను యీ లోకపు వారు కారు.
౧౭ వారిని నీ సత్యము వల్ల † పరిశుద్ధపరుచుము నీ
౧౮ వాక్యము సత్యము. నీవు నన్ను యీ లోకము
లోకి పంపిన ప్రకారము నేనున్ను వారిని యీ
౧౯ లోకమునకు పంపి యున్నాను. వారున్ను సత్య
మువల్ల † పరిశుద్ధపరచబడే కొరకు వారి నిమిత్తము
నన్ను పరిశుద్ధపరుచుకొంటున్నాను.
౨౦ మరిన్ని నీవు నన్ను పంపితివని యీ లోకము
నమ్ముటకు ఓ తండ్రీ నా యందు నీవున్ను నీ యందు
౨౧ నేనున్ను వున్న ప్రకారము వారున్ను మన యందు
యేకమై యుండే నిమిత్తము వారి కొరకు మాత్రమే
కాకుండా అందరున్ను యేకమైయుండే నిమిత్తము
వారి వాక్యమువల్ల నా యందు విశ్వాసముంచే
వారి కొరకున్ను వేడుకొంటున్నాను యెందుకంటే ౨౨
మనము యేకమై యున్న ప్రకారము వారున్ను ౨౩
యేకమై యుండే నిమిత్తము—వారియందు నేనున్ను
నా యందు నీవున్ను వుండి వారు యేకమై పరి
పూర్ణము చేయబడుటకున్ను నీవు నన్ను పంపితి
వనిన్ని నన్ను ప్రేమించిన ప్రకారము వారిని
ప్రేమించితివనిన్ని యీ లోకము తెలుసుకొనుట
కున్ను నీవు నాకు యిచ్చిన మహిమ నేను వారికి
యిచ్చి యున్నాను.

జగత్తు పునాది వేయబడక మునుపు నీవు నన్ను ౨౪
ప్రేమించితివి గనుక ఓ తండ్రీ నేను యెక్కడ
వుందునో అక్కడ నీవు నాకు యిచ్చిన వారున్ను
నాతో వుండి నీవు నాకు యిచ్చిన మహిమ చూచు
టకు కోరుతున్నాను. న్యాయముగల తండ్రీ లో ౨౫
కము నిన్ను యెరుగదు అయితే నేను నిన్ను యె
రుగుదును మరిన్ని నీవు నన్ను పంపితివని వీరు యె
రిగి యున్నారు. నీవు నా యందు వుంచిన ౨౬
ప్రేమ వారియందున్ను నేను వారియందున్ను వుం
డేకొరకు నేను వారికి నీ నామము తెలియచేసితిని
యింకా తెలియ చేతునని పలికెను.

## ౧౮ పర్వము.

యేసు వీటిని చెప్పి తన శిష్యులతో కెద్రోను ౧
అనే యేటి ఆవలకు బయిలు వెళ్లెను. అక్కడ
వున్న తోటలో ఆయనయున్ను ఆయన శిష్యులు
న్ను ప్రవేశించిరి. యేసు తన శిష్యులతో అనేక ౨
పర్యాయములు అక్కడికి వెళ్లుతూ వుండేవాడు
గనుక ఆయనను అప్పగించిన యూదాకున్ను ఆ
స్థలము తెలిసెను. కాబట్టి ఆ యూదా కొందరు ౩
రాణువవారినిన్ని ప్రధాన యాజకుల వల్లనున్ను
పరిసైయుల వల్లనున్ను బంట్రౌతులనున్ను పుచ్చు
కొని దీపములతోనున్ను దివిటీలతోనున్ను ఆయు
ధములతోనున్ను అక్కడికి వచ్చెను.

కాబట్టి యేసు తన మీదికి వస్తూ వున్నవన్నిన్ని ౪
యెరిగి బయిలువెళ్లి—మీరు యెవని వెతుకుతున్నా
రని వారితో చెప్పెను. వారు—నజరేతువాడైన ౫
యేసునని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చిరి. యేసు—
నేనే ఆయనని వారితో చెప్పెను. ఆయనను
అప్పగించిన యూదా కూడా వారితో నిలుస్తూ

* లేక, దుష్టుని నుంచి. † లేక, విషయమై.

౬ వుండెను. కాబట్టి ఆయన నేనే ఆయననని వారి
తో చెప్పగానే వారు వెనుకకు వెళ్లి నేల మీద
౭ పడిరి గనుక ఆయన—మీరు యెవని వెదుకు
తున్నారని తిరిగి వారిని అడిగెను అందుకు వారు—
నజరేథు వాడైన యేసును అని చెప్పినప్పుడు—
౮ నీవు నాకు యిచ్చినవారిలో వొకనినైనా నేను పో
౯ గొట్టుకొనలేదని ఆయన చెప్పిన మాట నెరవేర్చబడే
కొరకు యేసు—నేనే ఆయననని మీతో చెప్పితిని
గనుక మీరు నన్ను వెతికినట్టయితే వీరిని వెళ్లని
వ్వండి అని వారికి ప్రత్యుత్తరమిచ్చెను.
౧౦ కాబట్టి సీమోను పేతురుయొద్ద కత్తి వుండెను
గనుక ఆయన దాని దూసి ప్రధాన యాజకుని
౧౧ దాసుని కొట్టి అతని కుడి చెవి తెగకోసెను. ఆ
దాసుని పేరు మల్కు. అప్పుడు యేసు—నీ కత్తి
వరలో వేయుము తండ్రి నాకు యిచ్చిన గిన్నెతో
నేను తాగనా అని పేతురుతో చెప్పెను.
౧౨ కాబట్టి రాణువవారున్ను సహస్రాధిపతియు
న్ను యూదుల బంట్రౌతులున్ను యేసును పట్టు
కొని ఆయనను కట్టి మొదట అన్నాయొద్దికి ఆయ
౧౩ నను తీసుకొని వెళ్లిరి యెందుకంటే అతడు ఆ
సంవత్సరము ప్రధాన యాజకుడైన కయఫకు మా
౧౪ మయ్యై యుండెను. కయఫ—వొక మనుష్యుడు
ప్రజల కొరకు చనిపోవుట వుపయోగమని యూ
దులకు ఆలోచన చెప్పినవాడై యుండెను.
౧౫ మరిన్ని సీమోను పేతురున్ను మరియొక శిష్యు
డున్ను యేసును వెంబడించిరి. ఆ శిష్యుడు
ప్రధానయాజకునికి నెళవైనవాడు గనుక ప్రధాన
యాజకుని దివాణములోకి యేసుతో కూడా వెళ్లె
౧౬ ను. అయితే పేతురు ద్వారముయొద్ద బయట
నిలిచెను గనుక ప్రధానయాజకునికి నెళవైన ఆ
వేరొక శిష్యుడు బయలు వెళ్లి ద్వారపాలకురాలి
తో మాట్లాడి పేతురును లోపటికి తీసుకొని
౧౭ వచ్చెను. కాబట్టి ద్వారపాలకురాలైన చిన్నది—
నీవున్ను యీ మనుష్యుని శిష్యులలో వొకడవా
అని పేతురుతో చెప్పినప్పుడు ఆయన కానని పలి
౧౮ కెను. మరిన్ని చలి వేసినందున దాసులున్ను బం
ట్రౌతులున్ను మంట వేసి కాచుకొంటూ వున్న
ప్పుడు పేతురు వారితో నిలిచి కాచుకొంటూ
వుండెను.
౧౯ కాబట్టి ప్రధానయాజకుడు ఆయన శిష్యులను
గురించిన్ని ఆయన బోధను గురించిన్ని యేసును
౨౦ అడిగినప్పుడు యేసు—నేను బహిరంగముగా లోక
ముతో పలికితిని. యూదులందరు కూడి వచ్చే
గుడిలోనున్ను సునగోగులలోనున్ను యెల్లప్పుడు
న్ను బోధించితిని రహస్యముగా నేను యేమిన్ని
పలుక లేదు. నన్ను మీరు అడుగుట యెందుకు ౨౧
నేను వారితో పలికినది విన్న వారిని అడుగండి
యిదుగో నేను పలికినవి వీరికి తెలుసునని ఆయ
నకు ప్రత్యుత్తరమిచ్చెను. ఆయన వీటిని చెప్పిన ౨౨
ప్పుడు దగ్గర నిలిచిన పరిచారకులలో వొకడు—
ప్రధానయాజకునికి యీలాగు ప్రత్యుత్తరమిస్తు
న్నావా అని యేసును చేతితో చరిచెను. అం ౨౩
దుకు యేసు—నేను కాని మాట పలికి యుంటే
ఆ చెడుతనమును గురించి నీవు సాక్ష్యము చెప్పుము
మంచిదైతే నన్ను యెందుకు కొట్టుతున్నావని అత
నికి ప్రత్యుత్తరమిచ్చెను.
కట్టబడిన ఆయనను అన్నా ప్రధాన యాజకు ౨౪
డైన కయఫ యొద్దికి పంపెను. అప్పుడు సీమోను ౨౫
పేతురు నిలిచి కాచుకొంటూ వుండెను గనుక
వారు—నీవున్ను ఆయన శిష్యులలో వొకడవా అని
ఆయనతో చెప్పిరి. ఆయన—నేను కానని పలి
కెను. పేతురు యెవని చెవి కోసెనో వాని ౨౬
బంధువున్ను ప్రధాన యాజకుని దాసులలో వొక
డున్నైన వాడు—నీవు తోటలో ఆయన యొద్ద
వుండుట నేను చూడ లేదా అని చెప్పెను గనుక ౨౭
పేతురు తిరిగీ—ఆలాగు కాదనెను. వెంటనే కోడి
కూసెను.
కాబట్టి వారు యేసును కయఫ యొద్దనుంచి ౨౮
అధికారి యింటికి తీసుకొని వెళ్లిరి. అప్పుడు వుద
యమైనది. అయితే వారు పస్కాను భుజించుటకు
మైల తగులునేమో అని అధికారి యింట ప్రవే
శించ లేదు. కాబట్టి పిలాతు వారి యొద్దికి బయ ౨౯
లు వెళ్లి—ఈ మనుష్యునికి విరోధముగా మీరు యే
ఫిర్యాదు చేస్తున్నారనెను. అందుకు వారు— ౩౦
ఇతడు దుర్మార్గుఁడు కాకపోతే యితని నీకు అప్ప
గించక వుందుమని ఆయనతో చెప్పి ప్రత్యుత్తర
మిచ్చిరి. కాబట్టి పిలాతు—మీరు అతని పట్టు ౩౧
కొని మీ ఆజ్ఞా ప్రమాణము చొప్పున అతనికి
తీర్పుఁ చేయుండని చెప్పెను. కాబట్టి యేసు ౩౨
తాను యెటువంటి మరణము పొందవలెనో దాని
సూచించి చెప్పిన మాట నెరవేరే కొరకు యూదు
లు—యెవనిన్ని చంపించుటకు మాకు అధికారము
లేదని ఆయనతో చెప్పిరి. కాబట్టి పిలాతు తిరిగీ ౩౩
అధికారి మందిరములోకి * వెళ్లి యేసును పిలి

* గ్రేకులో, ప్రేతోర్యము.

పించి—నీవు యూదుల రాజువై యున్నావా అని
౩౪ ఆయనతో పలికెను. అందుకు యేసు—నీ యం
తట నీవే దీని చెప్పుతున్నావా లేక యితరులు
నీతో నన్ను గురించి చెప్పిరా అని ఆయనకు
౩౫ ప్రత్యుత్తర మిచ్చెను. అందుకు పిలాతు—నేను
యూదుడనా నీ దేశస్థులున్ను ప్రధాన యాజకు
లున్ను నిన్ను నాకు అప్పగించిరి యేమి చేసితివని
౩౬ ప్రత్యుత్తరమిచ్చెను. యేసు—నా రాజ్యము యీ
లోక సంబంధమైనది కాదు నా రాజ్యము యీ
లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్ప
గించబడక వుండే నిమిత్తము నా బంట్రోతులు నా
కొరకు పోరాడుదురు అయితే యిప్పుడు నా రా
జ్యము యిక్కడిది కాదని ప్రత్యుత్తరమిచ్చెను.
౩౭ అందుకు పిలాతు—అలాగైతే నీవు రాజువా అని
పలికెను. యేసు—నేను రాజునై యున్నానని
నీవు చెప్పుతున్నావు నేను సత్యమును గురించి
సాక్ష్యమిచ్చుటకు నేను దీని నిమిత్తము పుట్టి దీని
నిమిత్తము యీ లోకమునకు వచ్చితిని. సత్యసంబం
ధియైన ప్రతివాడున్ను నా శబ్దము వినునని ప్రత్యు
౩౮ త్తరమిచ్చెను. పిలాతు—సత్యము అంటే యేమిటి
అని ఆయనతో చెప్పెను. దీని పలుకుతూ తిరిగీ
యూదుల యొద్దికి బైలువెళ్లి—నేను ఆయన యందు
౩౯ యే దోషమున్ను కనుగొన లేదు. అయితే పస్కా
(పండుగ) లో మీ కొరకు నేను వొకని విడిపించ
వలెనసే యొక మర్యాద మీకు కలిగి యున్నది
గనుక నేను యూదుల రాజును మీ కొరకు విడి
పించుట మీకు యిష్టమవునా అని వారితో పలికి
౪౦ నందున వారందరున్ను—వీని కాదు బరబ్బాను
అని తిరిగీ కేకలు వేసిరి. ఈ బరబ్బా దొంగయై
యుండెను.

## ౧౯ పర్వము.

కాబట్టి పిలాతు అప్పుడు యేసును పట్టుకొని
౨ ఆయనను కొరడాతో కొట్టించెను. రాణువవారు
ముండ్లతో కిరీటమునల్లి ఆయన తల మీద పెట్టి
౩ ధూమ్ర వస్త్రము ఆయన చుట్టూ వేసి—యూ
దుల రాజా నీకు శుభమని చెప్పి ఆయనను చేతితో
చరుస్తూ వుండిరి.
౪ కాబట్టి పిలాతు తిరిగీ వెలపటికి బైలువెళ్లి—
ఇదుగో యీయన యందు దోషమేమిన్ని నాకు
అగుపడ లేదని మీరు యెరిగేటట్టు మీ కొరకు
యీయనను వెలపటికి తీసుకొని వస్తున్నానని వారి
తో పలికెను. కాబట్టి ఆ ముండ్ల కిరీటమున్ను ౫
ధూమ్ర వస్త్రమున్ను ధరించిన యేసు వెలపటికి
వచ్చినప్పుడు (పిలాతు)—ఇదుగో యీ మనుష్యు
డని వారితో చెప్పెను. కాబట్టి ప్రధాన యాజ ౬
కులున్ను పరిచారకులున్ను ఆయనను చూచినప్పుడు
వారు—అతని శిలువవేయుము శిలువవేయుము అని
కేకలు వేసిరి. పిలాతు—ఆయన యందు నేను
యే దోషమున్ను కనుగొనలేదు గనుక మీరే ఆయ
నను పట్టుకొని శిలువవేయండని చెప్పెను. అం ౭
దుకు యూదులు—మాకు ఆజ్ఞాప్రమాణము వున్నది.
ఇతడు తన్ను దేవుని కుమారునిగా చేసుకొనెను
గనుక మా ఆజ్ఞాప్రమాణము చొప్పున యితడు
చావవలెనని ఆయనకు ప్రత్యుత్తరమిచ్చిరి.

కాబట్టి పిలాతు ఆ మాట విని మరీ యెక్కువగా ౮
భయపడి తిరిగీ అధిపతి మందిరములో* ప్రవేశిం
చి—నీవు యెక్కడనుంచి వచ్చితివని యేసుతో ౯
పలికెను. అయితే యేసు ఆయనకు ప్రత్యుత్తర
మివ్వలేదు గనుక పిలాతు—నాతో పలుకవా ౧౦
నిన్ను శిలువవేయుటకు నాకు అధికారము† కల
దనిన్ని నిన్ను విడిపించుటకు నాకు అధికారము†
కలదనిన్ని నీవు యెరుగవా అని ఆయనతో చెప్పె
ను. అందుకు యేసు—పైనుంచి నీకు యివ్వబడక ౧౧
పోతే నాకు విరోధముగా నీకు యే అధికారము
న్ను† కలుగదు అందుచేతను నన్ను నీకు అప్పగిం
చినవానికి యెక్కువ పాపము కలదని ప్రత్యుత్తర
మిచ్చెను.

అప్పటినుంచి పిలాతు ఆయనను విడిపించుటకు ౧౨
యత్నపడెను అయితే యూదులు—నీవు వీని విడి
పించినట్టయితే కైసరు స్నేహితుడవు కావు తన్ను
రాజును చేసుకొనే ప్రతివాడున్ను కైసరుకు విరో
ధముగా మాట్లాడుతున్నాడని కేకలు వేసిరి. కా ౧౩
బట్టి పిలాతు యీ మాట విని యేసును బయిటికి
తీసుకొని వచ్చి హెబ్రాయి భాషలో గబ్బథా
అనబడిన చిత్రవర్ణ శిలాస్థలమందు న్యాయపీఠము
మీద కూర్చుండెను. అది పస్కాను సిద్ధపరిచే ౧౪
దినము. అప్పుడు కొంచెము తక్కువ ఆరు గం
టలు‡ కావచ్చును ఆయన—ఇదుగో మీ రాజు
అని యూదులతో చెప్పెను అయితే వారు—వీని ౧౫
కొనిపొమ్ము కొనిపొమ్ము శిలువ వేయుమని కేకలు
వేసిరి. పిలాతు—మీ రాజును శిలువవేయనా
అని వారితో పలికెను. అందుకు ప్రధాన యాజ

* గ్రేకులో, ప్రేతోర్యము. † లేక, శక్తి. ‡ అనగా మధ్యాహ్నము.

కులు—కైసరుగాక మాకు వేరే రాజు లేడని ప్ర
౧౬ త్యుత్తరమిచ్చిరి. కాబట్టి శిలువ వేయబడుటకు
౧౭ ఆయనను వారికి అప్పగించెను. వారు యేసును
పట్టి తీసుకొని వెళ్లిరి. ఆయన తన శిలువ మో
సుకొని హెబ్రాయి భాషలో గొల్గొథా అనబడిన
కపాలస్థలమనే పేరుగల చోటుకు బయిలువెళ్లెను.
౧౮ అక్కడ ఆ తట్టు వొకడున్ను యీ తట్టు వొకడు
న్ను మధ్యను యేసున్ను వుండేలాగున ఆయనను్ను
మరి యిద్దరినిన్ని శిలువవేసిరి.
౧౯ మరిన్ని పిలాతు పైవిలాసము వ్రాసి శిలువ
మీద వేయించెను. నజోరీయుడైన యేసనే యూ
౨౦ దుల రాజు అని వ్రాయబడెను. యేసు శిలువ
వేయబడిన స్థలము పట్టణమునకు సమీపమై యుం
డెను గనుక యూదులలో అనేకులు యీ పైవిలా
సము చదివిరి. అది హెబ్రాయి హెల్లేని రోమా
౨౧ యి భాషలతో వ్రాయబడెను. కాబట్టి—నేను
యూదుల రాజునని అతడు చెప్పెననేదేగాని—
యూదుల రాజని వ్రాయవద్దని యూదుల ప్రధా
౨౨ నయాజకులు పిలాతుతో చెప్పిరి. అందుకు పిలా
తు—నేను వ్రాసినది వ్రాసే యున్నానని ప్రత్యు
౨౩ త్తరమిచ్చెను. అంతట రాణువవారు యేసును
శిలువవేసిన తరువాత ఆయన వస్త్రములను పట్టు
కొని ప్రతి రాణువవానికిన్ని వొక భాగము వుం
డేటట్టు వాటిని నాలుగు భాగములగా చేసిరి.
ఆయన నిలువుటంగీకూడా (పుచ్చుకొనిరి). అయి
తే ఆ నిలువుటంగీ కుట్టు లేక మీదనుంచి కేవలము
౨౪ నేయబడెను గనుక వారు—దాని చింపక అది
యెవనిదౌనో దాని గూర్చి చీట్లు వేయుదమని
వొకనితో వొకడు చెప్పుకొనిరి. అందువల్ల—
వారు నా వస్త్రములను తమకు తామే పంచుకొని
నా అంగీని గురించి చీట్లువేసిరని చెప్పే లేఖనము
నెరవేర్చబడెను. కాబట్టి రాణువవారు వీటిని
చేసిరి.
౨౫ అప్పుడు ఆయన తల్లిన్ని ఆయన తల్లి సహో
దరిన్ని క్లోపా భార్యయున్నయిన మరియయున్ను
మగ్దలావూరి మరియయున్ను యేసు శిలువయొద్ద
౨౬ నిలిచిరి. కాబట్టి యేసు తన తల్లినిన్ని తాను
ప్రేమించిన శిష్యుడు దగ్గిర నిలుచుటనున్ను చూ
చి—ఓ స్త్రీ యిదుగో నీ కుమారుడు అని ఆమెతో
చెప్పిన తరువాత—ఇదుగో నీ తల్లి అని ఆ శిష్యు
నితో చెప్పెను. ఆ గడియనుంచి ఆ శిష్యుడు ౨౭
ఆమెను తన యింట చేర్చుకొనెను.
ఆ తరువాత లేఖనము నెరవేర్చబడుటకు సమ ౨౮
స్తమున్ను యిప్పుడు సంపూర్తి చేయబడెనని
యేసు యెరిగి—నాకు దాహమయినదని చెప్పెను.
చిరకతో నిండుకొనిన వొక పాత్ర అక్కడ వుంచ ౨౯
బడెను గనుక వారు వొక స్పంజీ చిరకతో నింపి
హిస్సోపు మీద వేసి ఆయన నోటికి అందిచ్చిరి.
అంతట యేసు ఆ చిరక పుచ్చుకొనినప్పుడు— ౩౦
సమాప్తియైనదని చెప్పి తల వంచుకొని తన ఆత్మను
అప్పగించెను.
కాబట్టి అది సిద్ధపరిచే దినము గనుక ఆ దేహ ౩౧
ములు సబ్బాతున శిలువ మీద నిలువక వుండేకొ
రకు యూదులు వాటి కాళ్లు విరిచి వాటిని తీసు
కొని వెళ్లుటకు పిలాతును వేడుకొనిరి యెందుకం
టే ఆ సబ్బాతు దినము గొప్పది. కాబట్టి రాణు ౩౨
వవారు వచ్చి ఆయనతో శిలువవేయబడిన మొదటి
వానియొక్కయున్ను రెండోవానియొక్కయున్ను
కాళ్లు విరిచిరి. అయితే వారు యేసు యొద్దికివచ్చి ౩౩
అంతకు ముందు చనిపోయిన ఆయనను చూచి
ఆయన కాళ్లు విరువలేదు. అయితే రాణువవారి ౩౪
లో వొకడు యీటెతో ఆయన పక్కను పొడి
చెను వెంటనే రక్తమున్ను నీళ్లున్ను బయిటికి వచ్చె
ను. చూచిన వాడు సాక్ష్యమిచ్చి యున్నాడు ౩౫
ఆయన సాక్ష్యము నిజమై యున్నది. మీరున్ను
నమ్మేకొరకు తాను నిజమైనవి చెప్పుతున్నాడని యె
రిగియున్నాడు యెందుకంటే—ఆయన * యెముక ౩౬
వొకటైనా విరువబడదనే లేఖనము నెరవేర్చబడే
కొరకు యివి జరిగెను. మరిన్ని—తాము పొడిచి
నవాని తట్టు చూతురని మరియొక లేఖనము చెప్పు ౩౭
తున్నది.
ఇవియైన తరువాత అరిమతైయ వూరివాడున్ను ౩౮
యూదుల భయమువల్ల రహస్యముగా యేసు శిష్యు
డున్నయిన యోశేఫు యేసు దేహమును తీసుకొని
వెళ్లుటకు పిలాతును వేడుకొనెను. పిలాతు సెల
విచ్చినందున ఆయన వచ్చి యేసు దేహమును తీసు
కొని వెళ్లెను. అయితే మొదట రాత్రివేళ యేసు ౩౯
యొద్దికి వచ్చిన నికొదేము కూడా బోళమునున్ను
అగరునున్ను కలిపి కొంచెము యెక్కువతక్కువ
నూటయిరువై శేర్లు తీసుకొని వచ్చెను. అం ౪౦
తట వారు యేసు దేహమును పట్టుకొని యూదు
లు పాతి పెట్టే మర్యాద చొప్పున ఆ సుగంధ

* లేక—దాని.

౪౧ ద్రవ్యములు వేసి నారబట్టలు దానికి చుట్టిరి. మ
రిన్ని ఆయన శిలువవేయబడిన స్థలములో వొక
తోట వుండెను ఆ తోటలో వొక కొత్త సమాధి
౪౨ యుండెను. దానిలో యెవడున్ను యెప్పుడైనా
వుంచబడలేదు. కాబట్టి ఆ సమాధి సమీపమై
నది గనుక యూదుల పండుగకు తొలిదినమైనం
దున దానిలో యేసును వుంచిరి.

## ౨౦ పర్వము.

ఆదివారమునాడు యింకా చీకటిగా వున్న
ప్పుడు మగ్దలా వూరి మరియ పెందలాడి ఆ సమాధి
యొద్దికి వచ్చి రాయి సమాధి యొద్దనుంచి తీయబడి
౨ యుండుట చూచెను గనుక ఆమె పరుగెత్తి సీమో
ను పేతురు యొద్దికిన్ని యేసు స్నేహించిన ఆ మరి
యొక శిష్యుని యొద్దికిన్ని వచ్చి—ప్రభువును సమా
ధిలో నుంచి తీసుకొని వెళ్లిరి ఆయనను యెక్కడ
౩ వుంచిరో మాకు తెలియదని చెప్పెను. కాబట్టి
పేతురున్ను ఆ మరియొక శిష్యుడున్ను బయిలు
౪ వెళ్లి సమాధి యొద్దికి వస్తూ వున్నప్పుడు వారిద్ద
రున్ను కూడి పరుగెత్తిరి. అయితే ఆ మరియొక
శిష్యుడు పేతురు కంటే త్వరగా పరుగెత్తి ముం
౫ దుగా సమాధియొద్దికి వచ్చి వంగి పడియున్న నార
బట్టలు చూచెను. అయినప్పటికిన్ని అందులోకి
౬ వెళ్లలేదు. కాబట్టి సీమోను పేతురు అతని వెం
౭ బడి వచ్చి సమాధిలో ప్రవేశించి పడియున్న నార
బట్టలనున్ను నార బట్టల యొద్ద పడియుండక వేరు
గా వొక చోటున చుట్టబడిన ఆయన తలమీద
వున్న రుమాలునున్ను చూచెను. అప్పుడు మొ
౮ దట సమాధి యొద్దికి వచ్చిన ఆ మరియొక శిష్యుడు
౯ కూడా లోపటికి వెళ్లి చూచి నమ్మెను యెందు
కంటే ఆయన మృతులలోనుంచి లేచుట అగత్య
మని వ్రాయబడిన దాని వారు యింకా గ్రహిం
౧౦ చుకొన లేదు. అంతట ఆ శిష్యులు తిరిగీ తమ
వారి యొద్దికి వెళ్లి పోయిరి.
౧౧ అయితే మరియ సమాధి బయిట నిలిచి యేడు
౧౨ స్తూ వుండెను. అప్పుడు ఆమె యేడుస్తూ వున్న
ప్పుడు తెల్లని వస్త్రములు గల యిద్దరు దూతలు
యేసు దేహము పడిన స్థలములో తల వైపున వొక
డున్ను కాళ్ల వైపున వొకడున్ను కూర్చుండుట
౧౩ సమాధిలోకి ఆమె వంగి చూచెను. వారు—ఓ
స్త్రీ యెందుకు యేడుస్తున్నావని ఆమెతో చెప్పిన
ప్పుడు ఆమె—నా ప్రభువును వారు తీసినారు ఆ
యనను యెక్కడ వుంచిరో అది నాకు తెలియక
వున్నందున అని చెప్పెను. ఆమె వీటిని చెప్పి ౧౪
వెనుకతట్టు తిరిగి యేసు నిలిచి యుండుట చూచి
న్ని ఆయన యేసని తెలియక పోయెను. యేసు- ౧౫
ఓ స్త్రీ యెందుకు యేడుస్తున్నావు యెవని వెతుకు
తున్నావని ఆమెతో పలికినప్పుడు ఆమె ఆయ
నను తోటవాడని తలంచి—అయ్యా నీవు ఆయనను
మోసుకొని వెళ్లి యుంటే ఆయనను యెక్కడ వుం
చితివో నాతో చెప్పుము అప్పుడు నేను ఆయనను
తీసుకొని వెళ్లుదునని చెప్పెను. యేసు—మరియా ౧౬
అని ఆమెతో పలికెను. ఆమె తిరిగి—రబ్బూనీ
అనగా బోధకుడా అని ఆయనతో చెప్పెను.
యేసు—నన్ను ముట్టవద్దు యెందుకంటే నేను యిం ౧౭
కా నా తండ్రి యొద్దికి పైకి వెళ్లలేదు. అయితే
నా సహోదరుల యొద్దికి వెళ్లి—నా తండ్రియు
న్ను మీ తండ్రియున్ను నా దేవుడున్ను మీ దేవు
డున్నయిన వాని యొద్దికి యెక్కి వెళ్లుతున్నానని
వారితో చెప్పుమని ఆమెతో పలికెను. మగ్దల ౧౮
వూరి మరియ వచ్చి తాను ప్రభువును చూచితి
ననిన్ని ఆయన తనతో వీటిని పలికెననిన్ని శిష్యు
లకు తెలియచేసెను.
ఆదివారమైన ఆ దినమందే సాయంకాలమున ౧౯
యూదుల భయమువల్ల శిష్యులు కూడి యున్న
(యింటి) తలుపులు మూయబడినప్పుడు యేసు
వచ్చి మధ్యను నిలిచి—మీకు సమాధానమవును గాక
అని వారితో చెప్పెను. ఆయన ఆలాగు చెప్పి ౨౦
వారికి తన చేతులనున్ను పక్కనున్ను చూపించెను.
అంతట శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి.
కాబట్టి యేసు తిరిగీ—మీకు సమాధానమవును ౨౧
గాక అనిన్ని తండ్రి నన్ను పంపిన ప్రకారము
నేనున్ను మిమ్మును పంపుతున్నాననిన్ని వారితో
చెప్పెను. అప్పుడు వీటిని చెప్పి వారిమీద వూ ౨౨
పిరి విడిచి—పరిశుద్ధాత్మను పొందండి మీరు యెవరి ౨౩
పాపములను క్షమింతురో వారికి క్షమించ బడును
యెవరి పాపములను మీరు నిలువచేతురో అవి
నిలువ చేయబడునని వారితో చెప్పెను.
అయితే యేసు వచ్చినప్పుడు పన్నెండు మంది ౨౪
లో వొకడైన దిదుము అనబడిన థోమా వారితో
వుండ లేదు గనుక యితర శిష్యులు—మేము ప్రభు ౨౫
వును చూచితిమని అతనితో చెప్పినప్పుడు—అతడు
నేను ఆయన చేతులలో మేకుల గురుతుచూచి నా
వేలు మేకుల గురుతులో వుంచి నా చెయ్యి ఆ
యన పక్కలో వుంచితేనేగాని నేను నమ్మనని
వారితో చెప్పెను.

౨౬ ఎనిమిది దినములైన తరువాత తిరిగీ ఆయన
శిష్యులు లోపట వుండిరి. అప్పుడు థోమా వారి
తో కూడా వుండెను. తలుపులు మూయబడిన
ప్పుడు యేసువచ్చి మధ్యను నిలిచి—మీకు సమా
౨౭ ధానమవునుగాక అని చెప్పి—నీ వేలు యీలాగు
చాచి నా చేతులు చూడుము నీ చెయ్యి చాచి
నా పక్కలో వుంచి అవిశ్వాసివి కాక విశ్వాసివై
౨౮ యుండుమని థోమాతో చెప్పెను. అందుకు
థోమా—నా ప్రభువా నా దేవుడా అని ప్రత్యు
౨౯ త్తరమిచ్చెను. అప్పుడు యేసు—థోమా నీవు
నన్ను చూచినందున నమ్మితివి చూడకనే నమ్మేవారు
భాగ్యవంతులని అతనితో చెప్పెను.
౩౦ మరిన్ని వేరే అనేకమైన అద్భుతములను యేసు
తన శిష్యుల యెదుట చేసెను. అవి యీ గ్రంథ
౩౧ మందు వ్రాయబడలేదు. అయితే యేసు దేవుని
కుమారుడైన క్రీస్తని మీరు నమ్మేకొరకున్ను నమ్మి
ఆయన నామమువల్ల జీవము పొందేకొరకున్ను
యివి వ్రాయబడి యున్నవి.

## ౨౧ పర్వము.

అటుతరువాత యేసు తిబెరి సముద్రము దగ్గిర
తిరిగీ తన్ను శిష్యులకు అగుపరుచుకొనెను. ఈ
౨ విధముగా ఆయన తన్ను చూడనిచ్చెను. సీమోను
పేతురున్ను దిదుము అనబడిన థోమాయున్ను గలి
లైయలో వున్న కానావూరి నథనయేలున్ను జెబెదై
కుమాళ్లున్ను ఆయన శిష్యులలో మరి యిద్దరున్ను
౩ కూడియున్నప్పుడు సీమోను పేతురు—నేను చేప
లు పట్టుటకు వెళ్లుతున్నానని వారితో పలికెను.
వారు—మేమున్ను నీతో వస్తామని చెప్పిరి. వారు
బయిలువెళ్లి వెంటనే తమ దోనె యెక్కిరి. అయి
తే ఆ రాత్రి యేమిన్ని పట్టలేదు.
౪ అయితే వుదయమైన తరువాత యేసు దరిని
నిలిచెను. అయినప్పటికిన్ని ఆయన యేసని శిష్యు
౫ లు తెలుసుకొనలేదు. అప్పుడు యేసు—పిల్లలారా
భోజనమునకు మీకు యేమైనా* కలదా అని వారి
౬ తో చెప్పెను. వారు లేదని చెప్పినప్పుడు ఆయన—
దోనె కుడి పక్కనుంచి వలవేయండి అప్పుడు
దొరుకునని చెప్పెను గనుక వారు ఆలాగు వేసి
చేపలు విస్తారమైనందున దాని లాగలేక పోయిరి.
౭ కాబట్టి యేసు ప్రేమించిన ఆ శిష్యుడు—ఈయన
ప్రభువని పేతురుతో చెప్పెను. ప్రభువు వున్నా
డని సీమోను పేతురు విని దిగంబరియైనందున
పైబట్ట వేసుకొని సముద్రములోకి దుమికెను.
భూమికి కొంచెము యెక్కువ తక్కువ యిన్నూరు ౮
మూరల దూరము వున్నందున యితర శిష్యులు చేప
లుగల వల లాగుతూ ఆ చిన్న దోనెలో వచ్చిరి.
అంతట వారు భూమికి రాగానే అక్కడ వేయ ౯
బడిన నిప్పులున్ను వాటిమీద వుంచబడిన చేపలు
న్ను రొట్టెయున్ను చూచిరి. యేసు—మీరు ౧౦
యిప్పుడు పట్టిన చేపలలో కొన్ని తీసుకొని రండని
వారితో చెప్పెను. సీమోను పేతురు యెక్కి ౧౧
నూట యేబదిమూడు గొప్ప చేపలతో నిండుకొని
యున్న వలను భూమికి లాగెను. అంత విస్తార ౧౨
మైనవైనప్పటికిన్ని ఆ వల పిగలలేదు. యేసు—
మీరు రండి భోజనము చేయండని వారితో చెప్పె
ను. అయితే ఆయన ప్రభువని వారికి తెలిసినం
దున—నీవు యెవడవని శిష్యులలో యెవడున్ను
అడుగుటకు ధైర్యము తెచ్చుకొనలేదు. అప్పుడు ౧౩
యేసువచ్చి ఆ రొట్టెయున్ను చేపలున్ను పుచ్చు
కొని వారికిచ్చెను. యేసు చనిపోయిన వారిలో ౧౪
నుంచి లేచి తన శిష్యులకు తన్ను అగుపరుచుకొ
న్నది యిది మూడవసారి.
అంతట వారు భోజనము చేసిన తరువాత యే ౧౫
సు—యోనా కుమారుడవైన సీమోనా వీరి కంటే
నన్ను మిక్కిలీ ప్రేమిస్తున్నావా అని సీమోను
పేతురుతో చెప్పెను. అతడు—అవును ప్రభు
వా నేను నిన్ను ప్రేమిస్తున్నానని యెరుగుదువని
ఆయనతో చెప్పినప్పుడు యేసు—నా గొర్రెపిల్లల
ను పోషించుమని ఆయనతో చెప్పెను. తిరిగీ ౧౬
ఆయన—యోనా కుమారుడవైన సీమోనా నన్ను
ప్రేమిస్తున్నావా అని రెండోసారి అతనితో పలి
కెను. అతడు—అవును ఓ ప్రభువా నేను నిన్ను
ప్రేమిస్తున్నానని నీవు యెరుగుదువని ఆయనతో
చెప్పెను. ఆయన—నా గొర్రెలను మేపుమని
చెప్పెను. మూడోసారి ఆయన—యోనా కుమా ౧౭
రుడవైన సీమోనా నన్ను ప్రేమిస్తున్నావా అని
ఆయనతో పలికెను. నన్ను ప్రేమిస్తున్నావా
అని అతనితో మూడోసారి పలికినందున పేతురు
దుఃఖించి—ఓ ప్రభువా నీవు సమస్తమున్ను యె
రిగిన వాడవు నిన్ను ప్రేమిస్తున్నానని యెరుగుదు
వని ఆయనతో చెప్పెను. యేసు—నా గొర్రెలను ౧౮
పోషించుము నిజమే నిజమే నేను నీతో చెప్పేదే
మంటే నీవు యౌవనస్థుడవైనప్పుడు నీకు నీవే నడు

* లేక, యే చేపనైనా.

ము కట్టుకొని నీకు యిష్టమైన చోటుకు వెళ్లితివి
అయితే నీవు ముసలివాడవైనప్పుడు నీ చేతులు
నీవు చాతువు వేరొకడు నీ నడుము కట్టి నీకు యి
ష్టము కాని చోటుకు నిన్ను మోసుకొని పోవునని
౧౯ ఆయనతో పలికెను. ఆయన యెటువంటి మరణ
మువల్ల దేవుని మహిమపరుచునో దాని సూచించి
యిది చెప్పెను అప్పుడు దీని చెప్పి నన్ను వెంబ
డించుమని ఆయనతో పలికెను.
౨౦ అప్పుడు పేతురు వెనుకకు తిరిగి యేసు ప్రే
మించినటువంటిన్ని భోజన పజ్తిలో ఆయన రొ
మ్మున ఆనుకొని—ప్రభువా నిన్ను అప్పగించేవాడు
యెవడు అని పలికినటువంటిన్ని శిష్యుడు వెంబ
౨౧ డించుట చూచెను. పేతురు అతని చూచి—
ప్రభువా యీయన యేమి (పొందునని) యేసుతో
చెప్పెను. అప్పుడు యేసు—నేను వచ్చేపర్యంతము ౨౨
ఆయన వుండవలెనని నాకు యిష్టమైతే అది నీకేమి.
నీవు నన్ను వెంబడించుమని అతనితో చెప్పెను. ౨౩
కాబట్టి ఆ శిష్యుడు చావడనే మాట సహోదరు
లలో ప్రచురమాయెను. అయితే-చావడని యేసు
ఆయనతో చెప్పక—నేను వచ్చేపర్యంతము ఆయన
వుండవలెనని నాకు యిష్టమైతే అది నీకేమి అని
చెప్పెను.
వీటిని గురించి సాక్ష్యమిస్తూ వీటిని వ్రాసిన ౨౪
శిష్యుడు యీయనే. ఆయన సాక్ష్యము నిజమని ౨౫
యెరుగుదుము. అయితే యేసు చేసినవి యింకా
అనేకమైనవిన్ని కలవు. అవన్ని వేరుగా వ్రాయ
బడినట్టయితే ఆ వ్రాయబడిన గ్రంథములకు లోక
మంతైనా స్థలము చాలదని తలుస్తున్నాను.

# THE ACTS OF THE APOSTLES.

# అపొస్తలుల కార్యములు.

## ౧ పర్వము.

ఓ థెయొఫిలా యేసు తాను యేర్పరచుకొనిన
అపొస్తలులకు పరిశుద్ధాత్మవల్ల ఆజ్ఞాపించిన తరు
౨ వాత ఆయన మీదికి యెత్తబడిన దినము వరకు
ఆయన చేయుటకున్ను బోధించుటకున్ను ఆరంభిం
చిన వాటినన్నిటిని గురించి నేను మొదటి గ్రంథ
౩ ము వ్రాసియున్నాను. ఆయన శ్రమపడిన తరు
వాత నలభై దినముల పర్యంతము వారికి కనుపడు
తూ దేవుని రాజ్యమును గురించిన వాటిని చెప్పు
తూ అనేక నిజ దృష్టాంతములచేత తన్ను జీవితు
౪ నిగా వారికి అగుపరిచెను. మరిన్ని ఆయన వారిని
పోగుచేసి వారికి ఆజ్ఞాపించినదేమంటే—యెరూ
శలేమునుంచి వెళ్లక మీరు నావల్ల విన్న తండ్రి
యొక్క వాగ్దత్తము కొరకు కనిపెట్టి యుండండి
౫ యెందుకంటే యోహాను నీళ్లతో స్నానమిచ్చెను
అయితే బహు దినములు కాక మునుపు మీరు పరి
శుద్ధాత్మతో స్నానము పొందుదురని చెప్పెను.
౬ కాబట్టి వారు కూడి వచ్చినప్పుడు—ప్రభువా
యీ కాలమందు ఇశ్రాయేలుకు రాజ్యమును మళ్లీ
౭ యిస్తువా అని ఆయనను అడిగిరి. అందుకు ఆ
యన—తండ్రి తన స్వకీయాధికారమందు వుంచు
కొని యున్న కాలములనైనా సమయములనైనా
౮ తెలుసుకొనుట మీది కాదు అయితే మీ మీదికి
పరిశుద్ధాత్మ వచ్చేటప్పుడు మీరు బలము పొంది
యెరూశలేమందున్ను యూదైయ సమరైయ దేశ
ముల యందంతటానున్ను భూమియొక్క అంతము
వరకున్ను నాకు సాక్షులై యుందురని పలికెను.
౯ వీటిని చెప్పినప్పుడు వారు చూస్తూ వుండగా ఆ
యన పైకి యెత్తబడెను. మరిన్ని వొక మేఘము
వారి కండ్లకు మరుగుగా ఆయనను కొంచుపోయె
౧౦ ను. ఆయన వెళ్లుతూ వుండగా వారు ఆకాశము
తట్టు తేరి చూస్తూ వుండేటప్పుడు యిదుగో తెల్లని
వస్త్రములు గల యిద్దరు మనుష్యులు వారి యొద్ద
నిలిచి—గలిలీయులైన మనుష్యులారా మీరు యెం ౧౧
దుకు నిలిచి ఆకాశము తట్టు తేరి చూస్తూ వున్నా
రు మీ యొద్దనుంచి ఆకాశమునకు యెత్తబడిన యీ
యేసువే యే రీతిగా మీరు ఆయన ఆకాశమునకు
వెళ్లుట చూచితిరో ఆ రీతిగానే తిరిగి వచ్చునని
వారితో పలికిరి. అప్పుడు వారు యెరూశలే ౧౨
మునకు సబ్బాతు దినము ప్రయాణమంత దగ్గర
వున్న ఒలీవల వనమనబడిన కొండనుంచి యెరూ
శలేముకు తిరిగీ వెళ్లిరి. వారు ప్రవేశించి మేడ ౧౩
గదిలోకి యెక్కి వెళ్లిరి. అక్కడ పేతురున్ను
యాకోబున్ను యోహానున్ను అంద్రెయయున్ను
ఫిలిప్పున్ను థోమాయున్ను బర్థొలొమైయున్ను మ
త్థైయున్ను అల్ఫయి కుమారుడైన యాకోబున్ను
జెలోతే అనే సీమోనున్ను యాకోబు సహోద
రుడయిన యూదాయున్ను కాపురమున్న వారు.
వీరందరు స్త్రీలతోనున్ను యేసు తల్లియైన మరి ౧౪
యతోనున్ను ఆయన సహోదరులతోనున్ను ప్రా
ర్థనయందున్ను వేడుకొనుటయందున్ను యేక మన
స్సుతో యెడతెగక వుండిరి.
ఆ దినములలో కొంచెము యెక్కువ తక్కువ ౧౫
నూట యిరువైమంది శిష్యులు కూడి యున్నప్పుడు
వారి మధ్యను పేతురు నిలువబడి చెప్పినదేమంటే-
సహోదరులైన మనుష్యులారా యేసును పట్టు ౧౬
కొన్నవారికి త్రోవ చూపిన యూదానుగురించి పరి
శుద్ధాత్మ దావీదు నోట పూర్వము పలికించిన యీ
వ్రాత నెరవేర వలసినదై యుండెను యేమంటే— ౧౭
అతడు మనలో వొకడుగా యెంచబడి యీ సేవ
లో పాలు పొందెను. అయితే అతడు అన్యా ౧౮
యపు ఆదాయమువల్ల వొక పొలము కొనుకొని
బోర్లపడి నడిమికి పగిలినందున అతని పేగులన్నీ
జారి వచ్చెను. ఇది యెరూశలేములో కాపుర ౧౯
మున్న వారికందరికిన్ని తెలియబడెను గనుక ఆ
పొలము వారి స్వభాషలో రక్తపు పొలమనే అర్థ-

౨౦ మిచ్చే అకెల్దమ అనబడి యున్నది యెందుకంటే—
అతని తావు పాడైపోవును గాక దానిలో యెవ్వ
డున్ను కాపురముండక పోవును గాక అతని అధ్య
క్షత వేరొకడు పుచ్చుకొనును గాక అని కీర్తనల
౨౧ గ్రంథములో వ్రాయబడి యున్నది. కాబట్టి
ప్రభువైన యేసు యోహాను యొక్క స్నానము
౨౨ మొదలుకొని తాను మన యొద్దనుంచి యెత్తబడిన
దినము వరకు మనలోకి వస్తూ పోతూ వున్న కాల
మంతా మనతో కలుసుకొన్న వారిలో వొకడు
మాతో కూడా ఆయన పునరుత్థానమును గురించి
౨౩ సాక్షిగా నిర్ణయించబడ వలెనని పలికెను. అప్పు
డు వారు యూస్తు అనే మారు పేరు గల బర్స
బా అనబడిన యోశేపున్ను మత్థైయున్ను అనే
వీరిద్దరిని నిలవబెట్టి ప్రార్థన చేసినదేమంటే—
౨౪ అందరి హృదయములను యెరిగి యున్న ప్రభువా
౨౫ యూదా తన చోటుకు పోవుటకు తప్పితమువల్ల
విడిచిన యీ సేవలోనున్ను అపొస్తలుల వుద్యోగ
ములోనున్ను పాలు* పొందుటకు వీరిద్దరిలో నీవు
౨౬ యేర్పరచుకొనిన వొకని నియమించుమనిరి. తరు
వాత వారిని గురించి చీట్లువేసిరి. మత్థైమీద చీటి
వచ్చినందున అతడు పదకొండు మంది అపొస్తలు
లతో లెక్కింపబడెను.

## ౨ పర్వము.

పెంతెకొస్తనే పండుగ దినము వచ్చినప్పుడు
వారందరున్ను యేక మనస్సుతో వొక చోట
౨ కూడి యుండిరి. అప్పుడు అకస్మాత్తుగా కొట్టు
కొనిపోయే బలమైన గాలివలె ఆకాశమునుంచి
వొక శబ్దము కలిగెను అది వారు కూర్చునియున్న
౩ యిల్లంతా నిండించెను. మరిన్ని అగ్ని నాలుకల
వలె చీలిన నాలుకలు వారికి కనుపడి వారిలో
౪ ప్రతివాని మీదనున్ను వ్రాలెను. అప్పుడు వా
రందరూ పరిశుద్ధాత్మతో నిండుకొని ఆత్మ వారికి
వుచ్చరించుటకు యిచ్చిన ప్రకారముగా అన్యభా
౫ షలతో మాట్లాడుటకు మొదలుబెట్టిరి. ఆకాశ
ముకిందవున్న సకల దేశముల వారిలోనుంచి వచ్చిన
భక్తిగల యూదులు యెరూశలేములో కాపురముం
౬ డిరి. ఆ శబ్దము కలిగిన పిమ్మట జనసమూహములు
కూడివచ్చి ప్రతి మనుష్యుడున్ను తన తన స్వభాష
యందు వారు మాట్లాడుట వినినందున కలతపరచ
౭ బడెను. అప్పుడు అందరు భ్రమసి ఆశ్చర్యపడి—
ఇదుగో మాట్లాడే వీరందరు గలిలీయులు కారా
అయితే మనలో వొకొకడు యే యే భాషయందు ౮
పుట్టెనో ఆయా భాషయందు వారు మాట్లాడుట
మనము యేలాగు వింటున్నాము—పార్థీయులు
న్ను మేదీయులున్ను ఏలమీయులున్ను మెసొపొ ౯
తమియ యూదైయ కపుదొకియ పొంతు అసియ
ఫ్రుగియ పంఫులియ ఐగుప్తు అనే దేశములయందు ౧౦
న్ను కురేనే చుట్టూవున్న లిబ్యేయొక్క భాగముల
యందున్ను కాపురమున్న వారున్ను (యెరూశలే
ములో) నివసిస్తూవున్న రోమీయులున్ను యూదు
లున్ను (యూదుల) మతగ్రస్తులున్ను క్రేతీయులు ౧౧
న్ను అరబీయులున్నయిన మనమందరమున్ను వారు
మన భాషలయందు దేవుని గొప్ప కార్యములను
గురించి మాట్లాడుట వింటున్నాము అని అందరు ౧౨
న్ను భ్రమసి సందేహపడి వొకనితో వొకడు యిదే
మని అనుకొనిరి. కొందరు—వీరు క్రొత్త మద్యము ౧౩
తో నిండియున్నారని అపహాస్యము చేసిరి. అ ౧౪
యితే పేతురు ఆ పదకొండుమందితో కూడా లేచి
నిలిచి తన కంఠమెత్తి వారితో చెప్పినదేమంటే—
యూదులైన మనుష్యులారా యెరూశలేములో కా
పురమున్న సమస్తమైన వారలారా యిది మీకు తెలి
యబడును గాక నా మాటలకు చెవియొగ్గి వినండి.
మీరు వూహించిన ప్రకారము వీరు మత్తుగా వుండ ౧౫
లేదు యెందుకంటే ప్రొద్దుపొడిచి జాముకులోగా
వున్నది. అయితే యోవేలనే ప్రవక్తవల్ల చెప్పబ ౧౬
డినది యిదే యేమంటే—అంత్య దినములయందు ౧౭
నేను మనుష్యులందరిమీద నా యాత్మను కుమ్మరిం
తును. అప్పుడు మీ కుమారులున్ను మీ కొమా
ర్తెలున్ను ప్రవచనములు చెప్పుదురు మీ పడుచు
వారు దర్శనములను చూతురు మీ ముసలివారు
కలలు కందురు మరిన్ని ఆ దినములలో నా సేవకుల ౧౮
మీదనున్ను నా సేవకురాండ్లమీదనున్ను నా యా
త్మను కుమ్మరింతును గనుక వారు ప్రవచనములు
చెప్పుదురు. మీద వున్న ఆకాశమందు వుత్పాత ౧౯
ములనున్ను కిందవున్న భూమియందు గురుతులను
న్ను రక్తమునున్ను అగ్నినిన్ని పొగ యావిరినిన్ని
కలుగచేతును. ప్రభువుయొక్క ఘనమైనటునం ౨౦
టిన్ని ప్రకాశమైనటువంటిన్ని దినము రాకము
నుపు సూర్యుడు చీకటిగానున్ను చంద్రుడు రక్త
ముగానున్ను మార్చబడుదురు. అప్పుడు ప్రభు ౨౧
వుయొక్క పేరుపట్టి పిలిచే† వాడెవడో వాడు
రక్షించ బడునని దేవుడు పలుకుతున్నాడనెను.
ఇశ్రాయేలీయులైన మనుష్యులారా యీ మాటలు ౨౨

* లేక, చోటు. † లేక, నామమును ఆరాధించే.

వినండి-నజరేయుడైన యేసు మీరు యెరిగియున్న
ప్రకారము దేవుడు ఆయనచేత మీ మధ్యను
చేయించిన బలమైన కార్యములవల్లనున్ను అద్భుత
ములవల్లనున్ను గురుతులవల్లనున్ను మీకు దేవుని
౨౩ చేత అగుపరచబడిన మనుష్యుడైయుండెను. దేవుని
నిర్ణయమైన సంకల్పము వల్లనున్ను ముందెలివి
వల్లనున్ను అప్పగించబడిన యీయనను మీరు పట్టు
కొని అనీతిమంతుల చేతులవల్ల శిలువవేసి చంపిం
౨౪ చితిరి. అయితే మరణముచేత ఆయన బంధించ
బడుట అసాధ్యమై యుండెను గనుక దేవుడు
౨౫ దాని కట్లు విప్పి ఆయనను లేపి యున్నాడు యెం
దుకంటే దావీదు ఆయనను గురించి—నేను కదలక
వుండేకొరకు ప్రభువు నా కుడిపక్కను వున్నాడు
గనుక ఆయనను నేను యెప్పటికిన్ని నా యెదుట
౨౬ చూస్తూ వుంటిని. అందునిమిత్తము నా హృదయ
ము ఆనందపడెను నా నాలుక సంతోషించెను.
ఇదిగాక నా మాంసము నిరీక్షణయందు నెమ్మదిగా
౨౭ నిలిచి యుండును యెందుకంటే నీవు నా యాత్మను
అదృశ్యలోకములో విడిచిపెట్టవు నీ పరిశుద్ధుని
౨౮ కుళ్లను చూడనియ్యవు. జీవపు మార్గములను
నాకు తెలిపియున్నావు నన్ను నీ సముఖమందు
౨౯ ఆనందముతో నింపుదువని పలికెను. సహోద
రులైన మనుష్యులారా గోత్రకర్తయైన దావీ
దును గురించి మీతో ధారాళముగా మాట్లాడని
వ్వండి యేమంటే—అతడు చనిపోయి పాతిపెట్టబడె
ను ఆయన సమాధి నేటివరకు మనలో వున్నది.
౩౦ అయితే ఆయన ప్రవక్తయైయుండెను గనుక దేవు
డు ఆయనతో—నీ సింహాసనముమీద కూర్చుండే
టందుకు మాంస ప్రకారముగా నీ గర్భ ఫలము
నుంచి క్రీస్తును పుట్టింతునని ప్రమాణ పూర్వకము
౩౧ గా ప్రెట్టుబెట్టుకొనెనని యెరిగినవాడై క్రీస్తు
యొక్క పునరుత్థానమును గూర్చి ఆయన యాత్మ
అదృశ్యలోకములో విడువబడలేదనిన్ని ఆయన
మాంసము కుళ్లను చూడలేదనిన్ని ముందు తెలిసి
౩౨ చెప్పెను. ఈ యేసును దేవుడు లేపియున్నాడు
దీనికి మేమందరమున్ను సాక్షులమై యున్నాము.
౩౩ అందువల్ల ఆయన దేవుని కుడిచేత* యెత్తబడి తం
డ్రివల్ల పరిశుద్ధాత్మను గురించిన వాగ్దత్తము పొంది
మీరు యిప్పుడు చూస్తూ వింటూవున్న దీని ఆయన
౩౪ కుమ్మరించి యున్నాడు యెందుకంటే దావీదు
౩౫ ఆకాశమునకు యెక్కి పోలేదు అయితే ఆయన—
నీ శత్రువులను నీ పాద పీఠముగా నేను చేసే
పర్యంతము నీవు నా కుడితట్టున కూర్చుండుమని
ప్రభువు నా ప్రభువుతో పలికెనని చెప్పుతున్నా
డు. కాబట్టి మీరు శిలువవేసిన యీ యేసును ౩౬
దేవుడు ప్రభువుగానున్ను క్రీస్తుగానున్ను నియ
మించియున్నాడని ఇశ్రాయేలు వంశమంతా నిశ్చ
యముగా తెలుసుకొనునుగాక అని పలికెను.

వారు వీటిని వినినప్పుడు హృదయములో గుచ్చ ౩౭
బడి పేతురుతోనున్ను కడమ అపొస్తలులతోను
న్ను-సహోదరులైన మనుష్యులారా మేము యేమి
చేతుమని పలికిరి. అందుకు పేతురు—మీరు మ ౩౮
నస్సు తిప్పుకొని ప్రతివాడున్ను పాపక్షమ కొరకు
యేసు క్రీస్తు పేరట స్నానము పొందండి అప్పుడు
మీరు పరిశుద్ధాత్మయొక్క వరను పొందుదురు యెం ౩౯
దుకంటే వాగ్దత్తము మీకున్ను మీ పిల్లలకున్ను
మన దేవుడైన ప్రభువు పిలువ బోయే దూరస్థు
లైన వారందరికిన్ని కలిగి యున్నదని వారితో ౪౦
చెప్పి—మీరు యీ దుష్ట సంతతినుంచి రక్షణ
పొందండని వేరే చాలా మాటలవల్ల సాక్ష్యమిస్తూ
వారికి బుద్ధి చెప్పెను.

కాబట్టి అతని వాక్యము సంతోషముగా అం ౪౧
గీకరించిన వారు స్నానము పొందిరి. ఆ దినమం
దు కొంచెము యెక్కువ తక్కువ మూడు వేలమంది
కలుపబడిరి. వీరు అపొస్తలుల బోధయందున్ను ౪౨
అన్యోన్యత యందున్ను రొట్టె విరుచుట యం
దున్ను ప్రార్థనల యందున్ను నిలకడగా వుం
డిరి. అప్పుడు ప్రతి మనుష్యునికిన్ని భయము ౪౩
కలిగెను. మరిన్ని అనేకమైన అద్భుతములున్ను
గురుతులున్ను అపొస్తలులవల్ల చేయబడెను. విశ్వ
సించిన వారందరున్ను యేకముగా కూడి తమకు ౪౪
కలిగినదంతా సమిష్టిగా వుంచుకొనిరి. ఇదిగాక ౪౫
వారు తమ స్వాస్థ్యములనున్ను ఆస్తులనున్ను అమ్మి
అందరికిన్ని వారి వారికి అక్కర కలిగిన కొద్దీ
పంచి పెట్టేవారు. మరిన్ని వారు ప్రతిదినమున్ను ౪౬
గుడిలో యేక మనస్సుతో యెడతెగక వుండి దేవుని
స్తుతిస్తూ జనులందరివల్ల దయ పొందుతూ యిం
టింట † రొట్టె విరుస్తూ సంతోషముతోనున్ను ౪౭
నిష్కపట హృదయముతోనున్ను తమ ఆహారము
పుచ్చుకొంటూ వుండిరి. మరిన్ని దిన దినమున్ను
ప్రభువు రక్షించబడే వారిని సంఘములో కలు
పుతూ వుండెను.

* లేక, కుడిపక్కను. † లేక, యింటిలో.

## ౩ పర్వము.

ప్రార్థన వేళయైన మూడో జాముని పేతురు
న్ను యోహానున్ను కూడి గుడికి వెళ్లుతూ వుండిరి.
౨ అప్పుడు తల్లి గర్భమునుంచి కుంటివాడైన వొక
మనుష్యుడు మోయబడుతూ వుండెను. గుడిలోకి
వెళ్లేవారిని భిక్షము అడుగుటకు అనుదినమున్ను
శృంగారమనబడిన గుడి ద్వారము యొద్ద అతని
౩ వుంచే వారు. అతడు గుడిలో ప్రవేశించబోయే
పేతురునున్ను యోహానునున్ను చూచి భిక్షము అడి
౪ గెను. అప్పుడు పేతురు యోహానుతో కూడా
అతని మీద దృష్టి నిలిపి మా తట్టు చూడుమనెను.
౫ అతడు వారివల్ల యేమైనా దొరుకునేమో అని కని
౬ పెట్టుతూ వారి మీద లక్ష్యముంచెను. అప్పుడు
పేతురు—వెండి బంగారములు నా యొద్ద లేవు
అయితే నాకు కలిగినది నీకు యిస్తున్నాను నజారే
యుడైన యేసుక్రీస్తు పేరట లేచి నడువుమని చెప్పి
౭ అతని కుడి చెయ్యి పట్టుకొని అతని లేవనెత్తెను.
వెంటనే అతని పాదములున్ను చీలమండలున్ను బల
౮ పరచబడెను. అప్పుడు అతడు యెగిరి లేచి నిలిచి
నడిచెను. నడుస్తూ గంతులు వేస్తూ దేవుని స్తుతిస్తూ
౯ వారితో కూడా గుడిలోకి వెళ్లెను. అతడు నడు
౧౦ స్తూ దేవుని స్తుతించుట జనులందరూ చూచి వారు
శృంగారమనే గుడి ద్వారముయొద్ద భిక్షము కొరకు
కూర్చుండే వాడు వీడే అని తెలిసి అతనికి జరిగిన
దాని గురించి భ్రమతోనున్ను ఆశ్చర్యముతోను
౧౧ న్ను నిండుకొనిరి. అయితే స్వస్థత పొందిన కుంటి
వాడు పేతురునున్ను యోహానునున్ను వదలక వున్న
ప్పుడు జనులందరున్ను భ్రమసి సొలొమోను మం
టపమనబడిన మంటపములో వున్న వారియొద్దకి
౧౨ పరుగెత్తి కూడి వచ్చిరి. అప్పుడు పేతురు దీని
చూచి జనులతో చెప్పినదేమంటే—ఇశ్రాయేలీ
యులైన మనుష్యులారా మీరు యెందుకు యితని
గూర్చి ఆశ్చర్యపడుతున్నారు మా స్వశక్తి వల్ల
నైనా భక్తివల్లనైనా మేము యితని నడిపించినట్టుగా
మీరు యెందుకు మా తట్టు తేరి చూస్తున్నారు.
౧౩ అబ్రాహాము ఈసాకు యాకోబు అనే వారి దేవు
డైన మన పితృల దేవుడు తన సేవకుడైన యేసును
మహిమపరిచి యున్నాడు. ఆయనను మీరు అప్ప
గించితిరి. మరిన్ని పిలాతు ఆయనను విడిపించుటకు
నిర్ణయించినప్పుడు అతని యెదుట ఆయనను
౧౪ విసర్జించితిరి. అయితే మీరు పరిశుద్ధతయున్ను
నీతిన్ని గలవాని విసర్జించి నరహంతకుడైన మను
ష్యుని మీకు అనుగ్రహించబడుటకు అడిగితిరి.
అయితే జీవాధిపతిని చంపితిరి. దేవుడు ఆయనను ౧౫
చనిపోయిన వారిలోనుంచి లేపి యున్నాడు అం
దుకు మేము సాక్షులమైయున్నాము. ఆయన నామ ౧౬
మందు వున్న విశ్వాసమువల్ల ఆయన నామము మీరు
చూస్తూ యెరిగిన యితని బలపరిచెను. అవును
ఆయన వల్లనైన విశ్వాసము మీ అందరి యెదుట
యితనికి సర్వాంగ పుష్టియిచ్చెను. కాబట్టి సహో ౧౭
దరులారా మీరున్ను మీ అధికారులున్ను అజ్ఞాన
మువల్ల దీని చేస్తిరని నాకు తెలుసును. అయితే ౧౮
దేవుడు తన సమస్త ప్రవక్తల నోటి వల్ల క్రీస్తు
శ్రమపడునని ముందు తెలిపిన వాటిని యీలాగు
నెరవేర్చెను. కాబట్టి ప్రభువు సముఖమునుంచి ౧౯
ఆ విశ్రాంతి కాలములు వచ్చేటందుకున్ను లోగడ ౨౦
మీ కొరకు ప్రకటించబడిన యేసు క్రీస్తును ఆయన
పంపేటందుకున్ను మీ పాపములు తుడిచివేయ
బడే నిమిత్తము మనస్సు తిప్పుకొని తిరగండి. అ ౨౧
యితే జగత్తు పుట్టినది మొదలుకొని దేవుడు తన
పరిశుద్ధ ప్రవక్తలందరి నోటివల్ల పలికించిన అన్నిటి
కుదురుబాటు* కాలములు వచ్చేవరకు ఆకాశము
ఆయనను చేర్చుకొన వలెను యెందుకంటే—నా ౨౨
వంటి వొక ప్రవక్తను మీ దేవుడైన ప్రభువు మీ
సహోదరులలోనుంచి మీ కొరకు పుట్టించును.
ఆయన మీతో చెప్పే వాటినన్నిటినిన్ని మీరు
విన వలెను. అయితే ఆ ప్రవక్త చెప్పేది వినని ౨౩
వాడెవడో వాడు జనులలోనుంచి నిర్మూలమవు
నని మోశే పితృలతో చెప్పెను. మరిన్ని సాము ౨౪
యేలు మొదలుకొని యెంత మంది ప్రవక్తలు మా
ట్లాడిరో వారందరున్ను యీ దినములను గురించి
ముందు తెలియచేసిరి. దేవుడు అబ్రాహాముతో— ౨౫
నీ సంతానమువల్ల భూలోకమందున్న వంశములన్నీ
దీవించబడునని చెప్పి మన పితృలతో చేసిన నిబం
ధనకున్ను ప్రవక్తలకున్ను మీరు పుత్రులై యున్నా
రు. దేవుడు తన సేవకుడైన యేసును లేపి మీలో ౨౬
ప్రతివానినిన్ని వానివాని అపరాధములనుంచి మళ్లిం
చుటవల్ల మిమ్మును ఆశీర్వదించే ఆయనను మొదట
మీ యొద్దకి పంపెనని పలికెను.

## ౪ పర్వము.

వారు జనులతో మాట్లాడుతూ వున్నప్పుడు ౧
యాజకులున్ను గుడియొక్క అధిపతిన్ని సద్దూకై
యులున్ను వారు ప్రజలకు బోధించుట వల్లనున్ను ౨
యేసు (పునరుత్థానమును) పట్టి చనిపోయిన వారి

* లేక, అన్నిటిని నెరవేర్చే.

లోనుంచి పునరుత్థానమును తెలియచేసుటవల్ల
౩ నున్ను దుఃఖపడి వారి మీదికి వచ్చి వారి మీద
చేతులు వేసి పట్టుకొని మరునాటి వరకు వారిని
ఖయిదులో వుంచిరి యెందుకంటే అప్పుడు సా
౪ యంకాలమై యుండెను. అయితే వాక్యము వినిన
వారిలో అనేకులు విశ్వసించిరి వారి లెక్క కొం
చెము యెక్కువ తక్కువ అయిదు వేల మందియై
౫ యుండెను. మరునాడు వారి అధికారులున్ను
౬ పెద్దలున్ను శాస్త్రులున్ను ప్రధానయాజకుడైన
అన్నయున్ను కయఫయున్ను యోహానున్ను అలె
క్సంద్రున్ను ప్రధానయాజకుని వంశపు వారు
యెందరో అందరున్ను యెరూశలేములో కూడు
౭ కొని వారిని మధ్యను నిలువబెట్టి—మీరు యే బల
ము వల్లనున్ను యే నామము వల్లనున్ను దీని చేస్తిరని
౮ అడిగిరి. అప్పుడు పేతురు పరిశుద్ధాత్మతో నిండు
కొని—జనులయొక్క అధికారులారా ఇశ్రాయేలు
౯ యొక్క పెద్దలారా ఆ బలహీన మనుష్యునికి చేయ
బడిన వుపకారమును గురించి అతడు దేనివల్ల స్వ
౧౦ స్థత పొందెనని మేము నేడు విమర్శించబడినట్ట
యితే మీరు శిలువ వేసినటువంటిన్ని దేవుడు చని
పోయిన వారిలోనుంచి లేపినటువంటిన్ని నజోరీ
యుడైన యేసు క్రీస్తు నామమువల్ల యితడు మీ
యెదుట స్వస్థుడై నిలుస్తున్నాడని మీకందరికిన్ని
ఇశ్రాయేలు జనులకున్ను తెలియబడును గాక.
౧౧ ఇల్లు కట్టేవారైన మీ వల్ల తిరస్కరించబడిన రాయి
యీయనే—మూలకు తలరాయియై యున్నాడు.
౧౨ వేరొకని చేత యే రక్షణయైనా లేదు యెందుకంటే
యీ నామమువల్ల మనము రక్షించబడ వచ్చును
గాని వేరొకటి ఆకాశము కింద మనుష్యులలో
౧౩ యివ్వబడ లేదని వారితో పలికెను. వారు పే
తురు యోహాను అనే వారి ధైర్యమును చూచిన
ప్పుడు వీరు విద్య లేని అజ్ఞానులైన మనుష్యులని
యెరిగి ఆశ్చర్యపడి వీరు యేసుతో కూడా వుండి
౧౪ రని పోల్చిరి. అయితే స్వస్థపరచ బడిన మను
ష్యుడు వారితో కూడా నిలిచి యుండుట చూచి
విరోధముగా చెప్పుటకు యేమిన్ని తోచలేదు.
౧౫ అప్పుడు సభ వెలపటికి పొండని వారికి ఆజ్ఞాపించి
తమలో ఆలోచన చేసి చెప్పుకొనినదేమంటే—
౧౬ ఈ మనుష్యులకు మనము యేమి చేతుము యెందు
కంటే వారివల్ల సందేహించ కూడని అద్భుతకా
ర్యము చేయబడెనని యెరూశలేములో కాపుర
మున్న వారికందరికిన్ని తేటగా తెలుసును దాని
౧౭ కాదని చెప్ప లేము. అయినప్పటికిన్ని యిది
జనులలో యింకా వ్యాపించక వుండే కొరకు యిక
మీదట యే మనుష్యునితోనైనా యీ పేరట వీరు
మాట్లాడ కూడదని వారిని గట్టిగా గద్దించ వలెనని
చెప్పి వారిని పిలిచి యేసు పేరట యెంత మాత్ర ౧౮
ము మాట్లాడ కూడదనిన్ని బోధించ కూడదనిన్ని
వారికి ఆజ్ఞాపించిరి. అందుకు పేతురున్ను యో ౧౯
హానున్ను—దేవుని మాట వినుటకంటే మీ మాట
వినుట దేవుని యెదుట న్యాయమేమో మీరే
యెంచుకొనండి యెందుకంటే మేము చూచిన వా ౨౦
టినిన్ని వినిన వాటినిన్ని చెప్పక వుండలేమని వా
రికి ప్రత్యుత్తరమిచ్చిరి. వారు జనుల నిమిత్తము ౨౧
వారిని శిక్షించే విధమేమిన్ని కనుగొనక వారిని
యింకా గద్దించి విడిచిపెట్టిరి యెందుకంటే స్వస్థ ౨౨
పరిచిన ఆ యద్భుతము యెవనికి చేయబడెనో
ఆ మనుష్యునికి నలభై సంవత్సరములకంటే యె
క్కువ వయస్సు కలిగి యుండెను గనుక జరిగిన
దాని గురించి అందరున్ను దేవుని మహిమపరుస్తూ
వుండిరి.

వారు విడిపించబడి తమ స్వజనులయొద్దికి వచ్చి ౨౩
ప్రధాన యాజకులున్ను పెద్దలున్ను తమతో చెప్పిన
వాటినన్నిటినిన్ని తెలిపిరి. వీరు వాటిని విని ౨౪
యేక మనస్సుతో దేవుని తట్టు కంఠమెత్తి—ప్రభు
వా నీవు ఆకాశమునున్ను భూమినిన్ని సముద్రము
నున్ను వాటిలో వుండే సమస్తమునున్ను కలుగ
చేసిన దేవుడవైయున్నావు—అన్యజనులు మండి ౨౫
పడి గల్లత్తు యెందుకు చేసిరి ప్రజలు వ్యర్థమైన
వాటిని యెందుకు తలంచుకొనిరి. ప్రభువుకున్ను ౨౬
ఆయనయొక్క అభిషిక్తునికిన్ని విరోధముగా భూ
రాజులు లేచిరి అధిపతులున్ను యేకముగా కూడు
కొని యుండిరని నీవు నీ సేవకుడైన దావీదు నో
టివల్ల పలికించితివి యెందుకంటే జరగవలెనని నీ ౨౭
హస్తమున్ను నీ సంకల్పమున్ను లోగడ నిర్ణయిం ౨౮
చిన వాటినన్నిటినిన్ని చేసేటందుకు నిశ్చయముగా
హేరోదున్ను పొంతిపిలాతున్ను అన్యజనులతో
నున్ను ఇశ్రాయేలు ప్రజలతోనున్ను నీవు అభి
షేకించిన నీ పరిశుద్ధ సేవకుడైన యేసుకు విరోధ
ముగా గుంపుకూడిరి. ఇప్పుడు ప్రభువా వారి ౨౯
బెదిరింపులను చూచి రోగులను స్వస్థపరచుటకు
న్ను నీ పరిశుద్ధ సేవకుని నామమువల్ల గురుతులు ౩౦
న్ను అద్భుతములున్ను కలుగ చేయబడుటకున్ను
నీ చెయ్యి చాచేటప్పుడు నీ సేవకులకు బహు
ధైర్యముగా నీ వాక్యము చెప్పుటకు దయచేయు ౩౧
మని పలికిరి. వారు వేడుకొనిన తరువాత వారు

కూడియున్న చోటు కంపించెను మరిన్ని వారం
దరు పరిశుద్ధాత్మతో నిండుకొని దేవుని వాక్యమును
ధైర్యముగా పలుకుతూ వుండిరి.
౩౨ విశ్వసించిన వారి సమూహమునకు హృదయ
మున్ను ఆత్మయున్ను యేకమై యున్నందున యెవ
డైనా తనకు కలిగిన వాటిలో వొకటిన్ని తనదని
పలకలేదు అయితే సమస్తమున్ను వారికి సమిష్టిగా
౩౩ వుండెను. ఇదిగాక అపొస్తలులు నిండా బలము
వల్ల ప్రభువైన యేసుయొక్క పునరుత్థానమునకు
సాక్ష్యమిచ్చిరి. మరిన్ని వారందరి మీద అధిక
౩౪ మైన కృప కలిగియుండెను. వారిలో కొదువబ
డిన వాడొకడున్ను వుండలేదు యెందుకంటే భూ
ములైనా యిండ్లయినా కలిగిన వారందరు వాటిని
అమ్మి అమ్మబడిన వాటి క్రయధనము తెచ్చి అపొ
౩౫ స్తలుల పాదములయొద్ద పెట్టిరి. కాబట్టి వొకొక
నికి అక్కర కలిగిన ప్రకారము పంచబడెను.
౩౬ ఆలాగే కుప్రలో పుట్టిన లేవీయుడున్ను అపొస్త
లులవల్ల బోధ కుమారుడనే అర్థమిచ్చే బర్నబా
౩౭ అనబడిన వాడున్నైన యోశే భూమిగలవాడై
దాని అమ్మి క్రయధనము తెచ్చి అపొస్తలుల పా
దములయొద్ద పెట్టెను.

## ౫ పర్వము.

అయితే అననీయ అనే పేరుగల వొక మను
౨ ష్యుడు తన భార్యయైన సప్ఫీరతో యేకీభవించి
స్వాస్థ్యమును అమ్మి తన భార్య యెరుకనే క్రయ
ధనములో కొంత అపహరించి కొంత తెచ్చి అపొ
౩ స్తలుల పాదములయొద్ద పెట్టెను. అప్పుడు పేతు
రు—అననీయా నీవు పరిశుద్ధాత్మతో అబద్ధమాడు
టకున్ను భూ క్రయధనములో కొంత అపహరించు
టకున్ను సైతాను యెందుకు నీ హృదయమును నిం
౪ పెను. అది నీ యొద్దవున్నప్పుడు నీదై యుండలే
దా అమ్మబడిన పిమ్మట అది నీ వశమై యుండలేదా
యెందుకు యీ సంగతిని నీ హృదయములో వుం
చుకొన్నావు నీవు మనుష్యులతోనే కాదు దేవుని
౫ తో అబద్ధము చెప్పితివని అతనితో పలికెను. అన
నీయ యీ మాటలు విని పడి ప్రాణము విడిచెను.
వీటిని వినిన వారందరికిన్ని చాలా భయము కలిగె
౬ ను. అప్పుడు పడుచువారు లేచి అతని కట్టి
౭ మోసుకొని పోయి పూడ్చిరి. మరిన్ని జరిగిన
దేమంటే కొంచెము యెక్కువ తక్కువ మూడు
గంటల వేళయైన పిమ్మట జరిగినది యెరుగక అతని
౮ భార్య లోపటికి వచ్చెను. అప్పుడు పేతురు—
మీరు ఆ భూమిని యింతకే అమ్మితిరా నాతో
చెప్పుమని ఆమెకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
ఆమె అవును యింతకే అని చెప్పెను. అందుకు ౯
పేతురు—ప్రభువుయొక్క ఆత్మను శోధించుటకు
మీరు దేని నిమిత్తము యేకీభవించితిరి యిదుగో నీ
పెనిమిటిని పాతిపెట్టిన వారి పాదములు వాకిట
వున్నవి వారు నిన్ను మోసుకొని పోదురని ఆమె
తో పలికెను. వెంటనే ఆమె అతని పాదముల ౧౦
యొద్ద పడి ప్రాణము విడిచెను. అప్పుడు ఆ
పడుచువారు లోపటికివచ్చి చనిపోయిన ఆమెను
చూచి ఆమెను మోసుకొని వెళ్లి ఆమె పెనిమిటి
యొద్ద పాతిపెట్టిరి. అప్పుడు సంఘమంతటికిన్ని ౧౧
వీటిని వినినవారందరికిన్ని నిండా భయము కలిగెను.

అపొస్తలుల చేతులవల్ల అనేకమైన గురుతులు ౧౨
న్ను అద్భుతములున్ను జనులలో చేయబడెను.
మరిన్ని వారందరు యేక మనస్సుతో సొలొమోను
మంటపములో వుండిరి. మిగిలిన వారిలో యెవడు ౧౩
న్ను వారితో కలుసుకొనుటకు తెగించలేదు అయితే
ప్రజలు వారిని గొప్పచేసిరి. అప్పుడు మరీ యె ౧౪
క్కువగా పురుషులలోనున్ను స్త్రీలలోనున్ను అనే
కులు విశ్వసించి ప్రభువుతో కలపబడిరి. అందు ౧౫
వల్ల జనులు రోగులను వీధుల పొడుగున వెలపటికి
తెచ్చి పేతురు వచ్చేటప్పుడు వారిలో కొందరి
మీద అతని నీడయైనా పడేటందుకు వారిని మం
చముల మీదనున్ను పరుపులమీదనున్ను వుంచిరి.
మరిన్ని చుట్టూ వున్న పట్టణముల జనసమూహము ౧౬
రోగులనున్ను అపవిత్రమైన ఆత్మలవల్ల పీడించబడిన
వారినిన్ని యెరూశలేముకు తీసుకొని వచ్చెను. వా
రందరున్ను స్వస్థపరచబడిరి.

అప్పుడు ప్రధానయాజకుడున్ను అతనితో కూ ౧౭
డా వున్న వారందరున్ను అనగా సద్దూకైయుల
మతస్థులు లేచి కోపాగ్నితో నిండుకొని అపొస్త ౧౮
లుల మీద చేతులు వేసి వారిని సర్వ సాధారణ
మైన చెరసాలలో వుంచిరి. అయితే ప్రభువు ౧౯
యొక్క దూత రాత్రివేళ ఆ చెరసాల తలుపులు
తీసి వారిని వెలపటికి తీసుకొని వచ్చి—మీరు వెళ్లి ౨౦
గుడిలో నిలువబడి యీ జీవపు మాటలన్నిన్ని
ప్రజలతో చెప్పండని వారితో పలికెను. వారు ౨౧
దాని విని తెల్లవారేటప్పుడు గుడిలోకి వెళ్లి బోధి
స్తూ వుండిరి. అయితే ప్రధానయాజకుడున్ను
అతనితో కూడా వున్న వారున్ను వచ్చి సభనున్ను
ఇశ్రాయేలు పుత్రుల పెద్దలనందరినిన్ని సంపు
కూర్చి వారిని తీసుకొని వచ్చుటకు చెరసాలకు
పంపించిరి. బంట్రౌతులు అక్కడికి వెళ్లి వారిని ౨౨

౨౩ చెరసాలలో కనుగొననందున తిరిగి వచ్చి—చెరసాల
బహు భద్రముగా మూయబడుటయున్ను కావలి
వారు (తలుపు) ముందర నిలువబడుటయున్ను చూ
స్తిమి అయితే తలుపు తీసినప్పుడు లోపట మేము
౨౪ వొకనినైనా కనుగొన లేదని వారికి తెలిపిరి. అం
తట యాజకుడున్ను గుడి అధిపతియున్ను ప్రధాన
యాజకులున్ను ఆ మాటలు విని—ఇది యేమవునని
౨౫ వారిని గురించి సందేహపడిరి. అప్పుడు వొకడు
వచ్చి—ఇదుగో మీరు ఖయిదులో వేసిన మనుష్యు
లు గుడిలోనిలిచి జనులకు బోధిస్తున్నారని వారికి
౨౬ తెలిపెను. అప్పుడు ఆ యధిపతి బంట్రౌతుల
తో కూడావెళ్లి బలాత్కారము చేయక వారిని
తీసుకొని వచ్చెను యెందుకంటే తమ్మును ప్రజలు
రాళ్లతో కొట్టుదురేమో అని భయపడుతూ వుండిరి.
౨౭ వారిని తీసుకొనివచ్చి సభలో నిలువబెట్టిరి. అప్పు
డు ప్రధాన యాజకుడు వారిని అడిగినదేమంటే—
౨౮ మీరు యీ పేరట బోధించకూడదని మేము మీకు
గట్టిగా ఆజ్ఞాపిస్తిమి గదా అయితే యిదుగో మీరు
యెరూశలేమును మీ బోధతో నింపియున్నారు
యిదిగాక యీ మనుష్యుని రక్తము మా మీదికి
౨౯ తెచ్చుటకు తలుస్తున్నారని పలికెను. అందుకు
పేతురున్ను (కొందరు) అపొస్తలులున్ను—మనుష్యు
౩౦ లకంటే దేవునికి లోబడుట అవశ్యమైనది. మీరు
మానున అంటవేసి సంహరించిన యేసును మన
౩౧ పితృల దేవుడు లేపి ఆయనను ఇశ్రాయేలుకు మారు
మనస్సున్ను పాపక్షమయున్ను యిచ్చుటకు అధిప
తిగానున్ను రక్షకునిగానున్ను తన కుడిచేత* హె
౩౨ చ్చించి యున్నాడు. మేమున్ను దేవుడు తనకు
విధేయులైన వారికి యిచ్చిన పరిశుద్ధాత్మయున్ను
యీ సంగతులను గూర్చి అతని సాక్షులమై యు
౩౩ న్నామని ప్రత్యుత్తరము చెప్పిరి. వారు దీని విని
(హృదయమందు) కోయబడి వారిని చంపివేయు
౩౪ టకు ఆలోచిస్తూ వుండిరి. అప్పుడు సమస్త ప్రజ
లవల్ల ఘనము పొందిన శాస్త్రియైన గమలియేలనే
పేరుగల వొక ఫరిసైయుడు సభలో లేచి అపొస్త
లులను కొంత సేపు వెలపట వుంచుమని ఆజ్ఞాపించి-
౩౫ ఇశ్రాయేలు వారలారా యీ మనుష్యులకు మీరు
౩౬ చేయబోయే దాని గురించి జాగ్రతపడండి యెందు
కంటే యీ దినములకు మునుపు థైదా లేచి తాను
గొప్పవాడనని చెప్పుకొనెను. కొంచెము యెక్కువ
తక్కువ నన్నూటి సంఖ్య గల మనుష్యులు అతని
తో హత్తుకొనిరి. అతడు చంపబడెను మరిన్ని
అతనికి లోబడిన వారందరూ చెదిరి వ్యర్థులైరి.
ఇతని తరువాత ప్రజాసంఖ్య వ్రాయబడే దినము ౩౭
లలో గలిలీయుడైన యూదా లేచి బహు జనమును
తన వెంట రాబేసుకొనెను. అతడున్ను నశించెను
అతనికి లోబడిన వారందరూ చెదిరిపోయిరి. కా ౩౮
బట్టి నేను మీతో చెప్పేదేమంటే యీ మనుష్యుల
జోలికి పోక వీరిని వదిలివేయండి యెందుకంటే
యీ ఆలోచనయైనా కార్యమైనా మనుష్యులవల్ల
కలిగితే వ్యర్థమే అవును. అయితే దేవుని వల్ల ౩౯
కలిగితే మీరు దాని వ్యర్థము చేయ లేరు మీరు
వొక వేళ దేవునితోనున్ను పోరాడే వారవుదురే
మో అని వారితో పలికెను. వారు అతని బుద్ధికి ౪౦
లోబడి అపొస్తలులను పిలిపించి కొట్టించి యేసు
పేరట మాట్లాడ కూడదని ఆజ్ఞాపించి వారిని వదిలి
వేసిరి. వారు ఆయన నామము కొరకు అవమా ౪౧
నము పొందుటకు పాత్రులని యెంచబడుటవల్ల
సంతోషిస్తూ సభ యెదుటనుంచి వెళ్లి ప్రతిదినము ౪౨
గుడిలోనున్ను యింటింటనున్ను మానక బోధిస్తూ
యేసే క్రీస్తని సువార్త ప్రకటిస్తూ వుండిరి.

## ౬ పర్వము.

ఆ దినములలో శిష్యులు విస్తరించినప్పుడు హె ౧
బ్రీయుల మీద హెల్లేనిస్తులలో సణుగు పుట్టెను
యెందుకంటే వారి విధవలు ప్రతి దిన ధర్మపు
కొలువులో అశ్రద్ధ చేయబడిరి. అప్పుడు పన్నెం ౨
డుమంది తమ యొద్దికి శిష్యుల సమూహమును పిలిచి-
మేము దేవుని వాక్యమును విడిచి బల్లలయొద్ద కొ
లువు చేయుట మాకు యిష్టము కాదు. అందు ౩
నిమిత్తము సహోదరులారా పరిశుద్ధాత్మతోనున్ను
జ్ఞానముతోనున్ను నిండుకొని మంచి పేరు పొందిన
యేడుగురు మనుష్యులను మీతో యేర్పరుచుకొ
నండి. వారిని మేము యీ పనికి నియమింతుము. ౪
అయితే మేము ప్రార్థన యందున్ను వాక్య సేవ
యందున్ను నిలుకడగా వుండుదుమని పలికిరి. ఈ ౫
మాట సమస్తమైన సమూహమునకు యిష్టమై యు
న్నందున వారు విశ్వాసముతోనున్ను పరిశుద్ధాత్మతో
నున్ను నిండుకొనిన వాడైన స్తెఫనున్ను ఫిలిప్పు
నున్ను ప్రొఖోరున్ను నికానోరున్ను తీమోను
నున్ను పర్మెనానున్ను యూదుల మతమందు చే
రిన అంతియొకు వాడైన నీకొలానున్ను యేర్పరిచి ౬
వారిని అపొస్తలుల యెదుట నిలువబెట్టిరి. వీరు ౭
ప్రార్థన చేసి వారి మీద చేతులు వుంచిరి.
అప్పుడు దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల లెక్క

* లేక, కుడి పార్శ్వమందు.

యెరూశలేములో మరి యెక్కువాయెను. మరిన్ని
యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి.
౮ స్తెఫను విశ్వాసముతోనున్ను బలముతోనున్ను నిం
డుకొని ప్రజల మధ్యను అద్భుతములనున్ను గొప్ప
౯ గురుతులనున్ను చేసెను. అప్పుడు లిబెర్తీనులది
అనబడిన సునగోగులోనున్న కురేనీయుల దాని
లోనున్న అలెక్సంద్రీయుల దానిలోనున్న కిలికి
యనుంచిన్ని ఆశియ నుంచిన్ని వచ్చిన వారిలోను
౧౦ న్న కొందరు లేచి స్తెఫనుతో వాదించిరి. అయితే
ఆయన యే జ్ఞానముతోనున్ను యే ఆత్మతోనున్ను
మాట్లాడెనో వాటికి వారు యెదురాడ లేక పో
౧౧ యిరి. అప్పుడు వారు—వీడు మోశేమీదనున్ను
దేవుని మీదనున్ను దూషణపుమాటలు పలుకుట
మేము విని యున్నామని చెప్పే మనుష్యులను కుదు
౧౨ చుర్కొనిరి. తరువాత జనులనున్ను పెద్దలనున్ను
శాస్త్రులనున్ను రేపి అతని మీదికి వచ్చి అతని
౧౩ పట్టుకొని సభ యొద్దికి తీసుకొని వెళ్లి—ఈ మను
ష్యుడు యీ పరిశుద్ధ స్థలమునకున్ను ఆజ్ఞాప్రమాణ
మునకున్ను విరోధముగా దూషణపు మాటలు మా
౧౪ నక పలుకుతున్నాడు యేలాగంటే—ఈ నజోరీయు
డైన యేసు యీ చోటును పాడు చేసి మోశే
మనకు యిచ్చిన ఆచారములను మార్చునని వాడు
చెప్పుట మేము వింటిమని చెప్పే అబద్ధపు సాక్షు
౧౫ లను నిలువ బెట్టిరి. అప్పుడు సభలో కూర్చున్న
వారందరూ అతని తట్టు తేరిచూడగా అతని ముఖ
ము దూత ముఖము వలె వారికి అగుపడెను.

## ౭ పర్వము.

అప్పుడు ప్రధానయాజకుడు—ఇవి యీలాగు
౨ వున్నవా అని అడిగెను. అందుకు అతడు చెప్పి
నదేమంటే—సహోదరులున్ను తండ్రులున్నైన
మనుష్యులారా మీరు వినండి. మన తండ్రియైన
అబ్రాహాము హారానులో కాపురముండక మునుపు
మెసొపొతమియలో వున్నప్పుడు మహిమ గల దే
వుడు అతనికి ప్రత్యక్షుడై—నీవు నీ దేశమునున్ను
౩ నీ స్వజనమునున్ను విడిచి బయిలుదేరి నేను నీకు
చూపించే దేశమునకు రమ్మని అతనితో చెప్పెను
౪ అప్పుడు అతడు ఖల్దీయుల దేశమునుంచి బయిలు
వెళ్లి హారానులో కాపురముండెను. అతని తండ్రి
చనిపోయిన తరువాత అక్కడనుంచి మీరు యిప్పు
డు నివసిస్తూ వున్న యీ దేశమందు అతని నివ
౫ సింప చేసెను. అయితే అందులో అతనికి వొక
అడుగంత స్వాస్థ్యమునైనా యివ్వక అతనికి సం
తానము లేనప్పుడు అతనికిన్ని అతని తరువాత
అతని సంతానమునకున్ను అది స్వాస్థ్యముగా యి
త్తునని అతనికి వాగ్దత్తము చేసెను. అయితే దే ౬
వుడు యీలాగు—అతని సంతానము అన్య దేశ
మందు కాపురముండుననిన్ని వన్నూరు సంవత్సర
ముల మట్టుకు దాస్యమునకు దాని తెచ్చుకొని కష్ట
పరుతురనిన్ని పలికెను. మరిన్ని యే దేశస్థులకు ౭
వారు దాసులై యుందురో వారికి నేను తీర్పు
చేతుననిన్ని అటుపిమ్మట వారు బయిలువెళ్లి యీ
చోట నన్ను ఆరాధింతురనిన్ని దేవుడు చెప్పెను.
మరిన్ని సున్నతీ నిబంధన అతనికి యిచ్చెను. ఆ ౮
చొప్పున అతడు ఈసాకును కని యెనిమిదో దిన
మందు అతనికి సున్నతీ చేసెను. ఈసాకు యా
కోబును కనెను. యాకోబు పన్నెండు మంది
గోత్రకర్తలను కనెను. ఆ గోత్ర కర్తలు అసూ ౯
యపడి యోశేపును ఐగుప్తులోకి పోవుటకు అమ్మి
వేసిరి అయితే దేవుడు అతనికి తోడై యుండి
అతని శ్రమలన్నిటిలోనుంచి అతని తప్పించి ఐగుప్తు
రాజైన ఫరో సముఖమందు అతనికి దయనున్ను ౧౦
జ్ఞానమునున్ను యిచ్చుటవల్ల ఫరో ఐగుప్తుకున్ను తన
యింటికంతటికిన్ని అతని అధిపతిగా నియమించెను.
తరువాత ఐగుప్తు దేశమంతటికిన్ని కనాను దేశమం ౧౧
తటికిన్ని కరువున్ను బహు శ్రమయున్ను వచ్చెను.
అప్పుడు మన పితృలకు ఆహారము దొరక లేదు.
అయితే ఐగుప్తులో ధాన్యము కలదని యాకోబు ౧౨
విని మన పితృలను మొదట పంపెను. రెండో ౧౩
మారు యోశేఫు తన అన్నదమ్ములకు తన్ను తెలియ
పరిచెను. మరిన్ని యోశేఫుయొక్క స్వజనము
ఫరోకు తెలియ చేయబడెను. అప్పుడు యోశేఫు ౧౪
తన తండ్రియైన యాకోబునున్ను డెబ్భై అయిదు
గురైన తన స్వజనులనందరినిన్ని పిలువనంపెను
గనుక యాకోబు ఐగుప్తుకు వెళ్లెను. అక్కడ ౧౫
అతడున్ను మన పితృలున్ను చనిపోయి అక్కడ
నుంచి సుఖేముకు తేబడి సుఖేము తండ్రియైన ౧౬
ఎమ్మోరు కుమారుల యొద్ద అబ్రాహాము తగిన వెలకు
కొనిన సమాధిలో వుంచబడిరి. అయితే దేవుడు ౧౭
అబ్రాహాముతో వొట్టుబెట్టుకొని వాగ్దత్తము చేసిన
కాలము సమీపించిన కొద్దీ జనము ఐగుప్తులో వృద్ధి
పొంది విస్తరించెను. తుదకు యోశేఫును యెరు
గని వేరొక రాజు పుట్టెను. ఇతడు మన వంశము ౧౮
యెడల కపటముగా ప్రవర్తించి తమ శిశువులు ౧౯
జీవించక వుండే కొరకు వారిని పారవేయుటకు
మన పితృలను బాధపెట్టెను. ఆ కాలమందు మోశే ౨౦

పుట్టెను. అతడు దివ్య సుందరుడై అతని తండ్రి
౨౧ యింట్లో మూడు నెలలు పెంచబడెను. అయితే
అతడు బయిట వేయబడినప్పుడు ఫరోకుమార్తె
అతని యెత్తుకొని తనకు కుమారునిగా పెంచుకొ
౨౨ నెను. అప్పుడు మోశే ఐగుప్తీయుల సకల విద్యల
యందు నేర్పబడి మాటల యందున్ను కార్యముల
౨౩ యందున్ను గట్టివాడై యుండెను. అతనికి నలుబై
యేండ్లు నిండినప్పుడు ఇశ్రాయేలు పుత్రులైన తన
సహోదరులను చూచుటకు మనస్సు పుట్టెను.
౨౪ అప్పుడు అతడు అన్యాయము పొందుతున్న వొకని
చూచి అతని కాపాడి కష్టపడిన వాని కొరకు
౨౫ ప్రతి దండనగా ఐగుప్తీయుని చంపెను. ఇదిగాక
అతడు తన చేతివల్ల తన సహోదరులకు దేవుడు
రక్షణ దయచేసునని వారు గ్రహించేటట్టు తలం
౨౬ చెను అయితే వారు గ్రహించలేదు. మరునాడు
పోట్లాడుతూ వున్న వారికి అగుపడి—మనుష్యు
లారా మీరు సహోదరులై యున్నారు మీరు
యెందుకు వొకనికి వొకడు అన్యాయము చేస్తున్నా
రని వారికి సమాధానముగా వుండుటకు బుద్ధి చెప్పె
౨౭ ను. అయితే తన పొరుగువాని యెడల అన్యాయ
ము చేస్తూ వున్న వాడు అతని తోసివేసి—మా
మీద న్యాయాధిపతిగానున్ను అధికారిగానున్న
౨౮ నిన్ను నియమించినవాడెవడు. నీవు నిన్న ఐగుప్తీ
యుని చంపినలాగున నన్ను చంపకోరుదువా అని
౨౯ అడిగెను. మోశే ఆ మాట మీద పారిపోయి మి
ద్యాను దేశములో పరవాసియై యుండి అక్కడ
౩౦ యిద్దరు కుమారులను కనెను. నలుబై సంవత్సర
ములైన పిమ్మట సీనాయి పర్వతారణ్యమందు ప్రభు
వు దూత వొక పొదయొక్క అగ్ని జ్వాలలో అత
౩౧ నికి అగుపడెను. మోశే ఆ దర్శనము చూచి
ఆశ్చర్యపడి దాని నిదానించుటకు దగ్గిరికి రాగా—
౩౨ నేను నీ పితృల దేవుడను అబ్రాహాము దేవుడను
ఈసాకు దేవుడను యాకోబు దేవుడను అని ప్రభు
వుయొక్క శబ్దము కలిగెను గనుక మోశే వణికి
౩౩ నిదానించుటకు తెగించ లేదు. అయితే ప్రభువు-
నీ చెప్పులు తీసి వేయుము యెందుకంటే నీవు
నిలిచి యున్నచోటు పరిశుద్ధ భూమియై యు
౩౪ న్నది. ఐగుప్తులో వున్న నా జనుల బాధను
నేను చూడనే చూచితిని వారి మూలుగు విని
వారిని విడిపించుటకు దిగి వచ్చి యున్నాను కాబట్టి
నేను యిప్పుడు నిన్ను ఐగుప్తుకు పంపుదునని అత
నితో పలికెను.

అధికారిగానున్ను న్యాయాధిపతిగానున్ను నిన్ను ౩౫
నియమించిన వాడెవడని వారు విసర్జించిన
యీ మోశేను అతనికి పొదలో కనబడిన దూత
చేత దేవుడు అధికారిగానున్ను విమోచన కర్త
గానున్ను పంపెను. ఇతడు ఐగుప్తులోనున్ను ౩౬
యెర్ర సముద్రములోనున్ను నలుబైయేండ్లు అర
ణ్యములోనున్ను అద్భుతములనున్ను గురుతులను
న్ను చేసిన తరువాత వారిని అక్కడనుంచి తీసు
కొని వచ్చెను.—నా వంటి వొక ప్రవక్తను మీ ౩౭
దేవుడైన ప్రభువు మీ సహోదరులలో మీకు
పుట్టించును అతనిమాట ఆలకించవలెనని ఇశ్రాయే
లు పుత్రులతో చెప్పిన మోశే యితడే. సీనాయి ౩౮
పర్వతము మీద తనతో మాట్లాడిన దూతతోను
న్ను మన పితృలతోనున్ను అరణ్యములోని సంఘ
మందు వుండి మనకు యిచ్చుటకు జీవముగల వాక్య
ములు పుచ్చుకొనిన వాడు యితడే. ఇతనికి లోబ ౩౯
డుటకు మన పితృలు మనస్సు లేనివారై యితని
విసర్జించి తమ హృదయములలో ఐగుప్తుకు తిరి
గివెళ్లి—మాకు ముందర నడిచే దేవతలను మాకు ౪౦
కలుగచేయుము యెందుకంటే మమ్మును ఐగుప్తు
దేశములోనుంచి తీసుకొని వచ్చిన యీ మోశేకు
యేమి కలిగెనో అది మాకు తెలియదని అహరో
నుతో చెప్పి ఆ దినములలో తమకు వొక దూడను ౪౧
చేసుకొని ఆ విగ్రహమునకు బలి సమర్పించి తమ
చేతుల పనులయందు సంతోషించిరి. అప్పుడు ౪౨
దేవుడు తిరిగి ఆకాశసైన్యమును పూజించుటకు
వారిని అప్పగించెను. ఇందుకు ప్రవక్తల గ్రంథ
మందు వ్రాయబడినదేమంటే—ఇశ్రాయేలూ యిం
టి వారలారా మీరు అరణ్యములో నలుబై యేం
డ్లు బలులనున్ను కానుకలనున్ను నాకు అర్పించి
తిరా. మొలోఖు * గుడారమున్ను మీ దేవుడైన ౪౩
రెంఫా అనే చుక్కనున్ను మీరు పూజించే కొర
కు కలుగ చేసుకొనిన యీ రూపములను యెత్తు
కొని వెళ్లితిరి గనుక బబులోను ఆవలికి మిమ్మును
కొంచుబోదును.

అయన చూచిన మాదిరి చొప్పున దాని చేయ ౪౪
వలెనని మోశేతో పలికిన వాడు ఆజ్ఞాపించిన
ప్రకారము సాక్ష్యపు గుడారము అరణ్యములో
మన పితృల యొద్ద వుండెను. మన పితృలు దాని ౪౫
పుచ్చుకొని దేవుడు మన పితృల సముఖమునుంచి
వెళ్లగొట్టిన అన్యజనులను స్వాధీనపరచుట యందు

* లేక, మీ స్వామి.

యెహోషువతో దేశములోకి తీసుకొని వచ్చి
౪౬ దావీదు దినముల మట్టుకు వుంచి యుండిరి. అతడు
దేవుని యెదుట దయపొంది యాకోబు యొక్క
౪౭ దేవునికి నివాసస్థలమును కనుగొన కోరెను అయితే
సొలొమోను ఆయన కొరకు యిల్లు కట్టించెను.
౪౮ అయినప్పటికిన్ని—ఆకాశము నా సింహాసనము.
౪౯ భూమి నా పాదపీఠము. మీరు నా కొరకు యే
లాటి యిల్లు కట్టుదురు. నా విశ్రాంతి స్థలము
౫౦ యేది. నా చెయ్యి వీటినన్నిటినిన్ని చేసెను గదా
అని ప్రభువు చెప్పుతున్నాడని ప్రవక్త పలికిన
ప్రకారము సర్వోన్నతుడు హస్తకృతమైనవాటిలో
నివసించడు.
౫౧ వంచని మెడ గల వారలారా హృదయమందు
న్ను చెవులయందున్ను సున్నతి పొందని వారలా
రా మీ పితృలవలె మీరు యెప్పటికిన్ని పరిశు
౫౨ ద్ధాత్మను యెదిరిస్తున్నారు. మీ పితృలు ప్రవక్తల
లో యెవని తరుమక వుండిరి. అవును ఆ నీతి
మంతుని రాకను ముందు తెలిపిన వారిని చంపిరి
ఆయనను మీరు యిందాక అప్పగించి హత్య చేసిన
౫౩ వారైతిరి. మీరు దూతల యేర్పాటువల్ల ఆజ్ఞాప్ర
మాణము పొంది దాని గైకొన లేదని పలికెను.
౫౪ వారు వీటిని విని హృదయముల యందు కోయబడి
౫౫ అతని మీద పండ్లు కొరికిరి. అయితే అతడు
పరిశుద్ధాత్మతో నిండుకొని ఆకాశము తట్టు తేరి
చూచి దేవుని తేజమున్ను యేసు దేవుని కుడిప
౫౬ క్కను నిలిచి యుండుటయున్ను చూచి—ఇదుగో
ఆకాశము తెరవబడుటయున్ను మనుష్య కుమారుడు
దేవుని కుడి పక్కను నిలిచి యుండుటయున్ను
౫౭ చూస్తున్నానని చెప్పెను. అప్పుడు వారు పెద్ద
కేకలు వేసి తమ చెవులు మూసుకొని యేక మన
స్సుతో అతని మీద పడి పట్టణపు వెలపటికి అతని
౫౮ తోలివేసి రాళ్లతో కొట్టిరి. సాక్షులు సౌలనే వొక
పడుచు వాని పాదముల యొద్ద తమ బట్టలు పెట్టిరి.
౫౯ అప్పుడు (యేసును) గూర్చి మొరబెట్టుతూ—ప్ర
భువైన యేసూ నా యాత్మను చేర్చుకొనుమని ప్రా
ర్థిస్తూ పలుకుతూ వున్న స్తెఫనను రాళ్లతో కొ
౬౦ ట్టిరి. అప్పుడు అతడు మోకాళ్లూని—ప్రభువా
వారి మీద యీ పాపము మోప వద్దని కంఠమెత్తి
పిలిచెను. దీని చెప్పుతూ నిద్రపోయెను. మరిన్ని
అతని చంపుటకు సౌలు సమ్మతించిన వాడాయెను.

## ౮ పర్వము.

ఆ కాలమందు యెరూశలేములోవున్న సంఘ
మునకు విరోధముగా మిక్కిలీ హింస కలిగెను
గనుక అపొస్తలులు దప్ప కడమ వారందరూ యూ
దైయ సమరైయ దేశములయందు చెదిరి పోయిరి.
అప్పుడు భక్తిగల మనుష్యులు స్తెఫనను మోసుకొని ౨
వెళ్లి (పాతిపెట్టి) అతని కొరకు చాలా దుఃఖిం
చిరి. అయితే సౌలు యింటింట చొచ్చి పురుషు ౩
లనున్ను స్త్రీలనున్ను యీడ్చుకొని పోయి ఖయిదు
లోవేసి సంఘము పాడుచేస్తూ వుండెను.
కాబట్టి చెదిరిపోయిన వారు సువార్త వాక్య ౪
మును ప్రకటిస్తూ అంతటా సంచరించిరి. అప్పు ౫
డు ఫిలిప్పు సమరైయ పట్టణమునకు వెళ్లి క్రీస్తును
వారికి ప్రకటించెను. జనసమూహములు ఫిలిప్పు ౬
చేసిన గురుతులను విని చూచినందున ఆయనవల్ల
చెప్పబడిన వాటిని యేక మనస్సుతో లక్ష్యపెట్టిరి
యెందుకంటే అనేకులలో వున్న అపవిత్రాత్మలు ౭
పెద్ద కేకలు వేసి వారిలోనుంచి బయిలుదేరెను.
మరిన్ని పక్షవాయువుగల అనేకులున్ను కుంటివా
రున్ను స్వస్థపరచబడిరి. అందువల్ల ఆ పట్టణము ౮
లో మిక్కిలీ సంతోషము కలిగెను. అయితే సీమో ౯
నసే పేరుగల వొక మనుష్యుడు లోగడ ఆ పట్టణ
ములో గారడీలు చేస్తూ తాను గొప్పవాడనని
చెప్పుతూ సమరైయ ప్రజలను భ్రాంతిపరుస్తూ
వుండెను. చిన్నవాని మొదలుకొని పెద్దవాని మ ౧౦
ట్టుకున్ను అందరు—ఇతడు గొప్పదని పిలువబడిన
దేవుని శక్తి అని చెప్పుకొంటూ అతని లక్ష్యపెట్టిరి.
అతడు బహు కాలము గారడీలవల్ల వారిని భ్రాం ౧౧
తిపరిచినందున వారు అతని లక్ష్యపెట్టిరి. అయితే ౧౨
దేవుని రాజ్యమును గురించినవిన్ని యేసు క్రీస్తు
నామమును గురించినవిన్నైన సువార్తలు ప్రకటి
స్తూ వున్న ఫిలిప్పును వారు నమ్మినప్పుడు పురుషులు
న్ను స్త్రీలున్ను స్నానము పొందిరి. అప్పుడు ౧౩
సీమోను కూడా విశ్వసించి స్నానముపొంది ఫిలి
ప్పుతో కూడా యెడతెగక వుండి చేయబడిన
అద్భుతములనున్ను గొప్ప గురుతులనున్ను చూచి
ఆశ్చర్యపడెను. అయితే సమరైయ వారు దేవుని ౧౪
వాక్యమును అంగీకరించి యున్నారని యెరూశలే
ములో వున్న అపొస్తలులు విని పేతురునున్ను యో
హానునున్ను వారియొద్దకి పంపిరి. వీరు వచ్చిన ౧౫
ప్పుడు వారు పరిశుద్ధాత్మను పొందేటందుకు వారి
కొరకు ప్రార్థించిరి యెందుకంటే అంతకుముందు ౧౬
వారిలో యెవని మీదనున్ను అది వాలి యుండ
లేదు. ప్రభువైన యేసు పేరట మాత్రమే స్నా
నము పొందిరి. అప్పుడు వారిమీద చేతులు ౧౭
వుంచినప్పుడు వారు పరిశుద్ధాత్మను పొందిరి. అ ౧౮
యితే అపొస్తలుల చేతులను వుంచుటవల్ల పరిశు

ధ్ధాత్మ యివ్వబడెనని సీమోను చూచి వారియొద్దికి
౧౯ ద్రవ్యము తెచ్చి—నేను యెవని మీద చేతులు వుం
తునో వాడు పరిశుద్ధాత్మను పొందేకొరకు యీ
౨౦ సామర్థ్యము నాకివ్వండని పలికెను. అందుకు
పేతురు—నీవు ద్రవ్యమువల్ల దేవుని వరము సంపా
దించుకొన తలంచుకొన్నందున నీ వెండి నీతో
౨౧ కూడా నశించును గాక. ఈ కార్యమందు నీకు
పాలుపంపులు లేవు యెందుకంటే నీ హృదయము
౨౨ దేవుని యెదుట సరళమైనది కాదు. కాబట్టి
యీ నీ చెడ్డతనమునుంచి మనస్సు తిప్పుకొని నీ
హృదయములోవున్న అభిప్రాయము క్షమించబడు
౨౩ నేమో దేవుని వేడుకొనుము యెందుకంటే నీవు
చేదైన పైత్యములోనున్న దుర్నీతి బంధకములో
౨౪ నున్న వుండుట చూస్తున్నానని చెప్పెను. అం
దుకు సీమోను—మీరు చెప్పినవాటిలో వొకటైనా
నా మీదికి రాకుండా మీరు నా కొరకు ప్రభు
వును వేడుకొనండని ప్రత్యుత్తరమిచ్చెను.
౨౫ అంతట వారు ప్రభువుయొక్క వాక్యమును
చెప్పి సాక్ష్యమిచ్చి తరువాత యెరూశలేముకు తిరిగీ
వెళ్లి సమరీయుల అనేక గ్రామములలో సువార్తను
౨౬ ప్రకటించిరి. అయితే ప్రభువుయొక్క దూత—
నీవు లేచి దక్షిణముగా యెరూశలేమునుంచి గజ్జా
కుపోయే అరణ్య మార్గమునకు వెళ్లుమని ఫిలిప్పు
౨౭ తో చెప్పెను. అతడు లేచి వెళ్లెను. అప్పుడు
యిదుగో ఐథియొపీయుల రాణియైన కందాకే క్రింద
మంత్రియై ఆమెయొక్క సమస్తమైన ధనము మీద
వున్న ఐథియొపీయుడైన నపుంసకుడు ఆరాధించే
కొరకు యెరూశలేముకు వచ్చి తిరిగీ వెళ్లేటప్పుడు
౨౮ తన రథము మీద కూర్చుని ప్రవక్తయైన యెషయ
౨౯ గ్రంథము చదువుతూ వుండెను. అప్పుడు—నీవు
ఆ రథము దగ్గిరికి వెళ్లి దాని కలుసుకొనుమని ఆత్మ
౩౦ ఫిలిప్పుతో పలికెను. ఫిలిప్పు సరుగెత్తిపోయి
అతడు ప్రవక్తయైన యెషయ గ్రంథము చదువుట
విని—నీవు చదివే వాటిని గ్రహిస్తున్నావా అని అడి
౩౧ గెను. అందుకు అతడు—నాకు యెవడైనా మా
ర్గము చూపకుంటే నా వల్ల యేలాగౌనని చెప్పి
తనతో కూర్చుండుటకు ఫిలిప్పును యెక్కుమని
౩౨ వేడుకొనెను. అతడు లేఖనమందు చదువుతూ
వున్న వచనమేమంటే—ఆయన గొర్రెవలె చంపబ
డుటకు తీసుకొని పోబడెను. బొచ్చు కత్తిరించే
వాని యెదుట గొర్రెపిల్ల యేలాగు నిశ్శబ్దముగా
వుండునో ఆలాగే ఆయన తన నోరు తెరవలేదు.

ఆయన దీనతలో ఆయన న్యాయపు తీర్పు తీసివే ౩౩
యబడెను. ఆయన తరము* యెవరు వివరించ
గలరు యెందుకంటే ఆయన ప్రాణము భూమి మీ
దనుంచి తీసివేయబడుతున్నది. అప్పుడు నపుంసకు ౩౪
డు—ప్రవక్త యెవని గురించి యిది చెప్పుతున్నాడు
తన్ను గురించినదా వేరొకని గురించినదా అది
దయచేసి నాకు తెలుపుమని ఫిలిప్పుకు ప్రత్యుత్తర
మిచ్చెను. అందుకు ఫిలిప్పు తన నోరు తెరిచి ౩౫
ఆ లేఖనము మొదలుకొని అతనికి యేసును గురిం
చిన సువార్త ప్రకటించెను. వారు త్రోవలో ౩౬
వెళ్లుతూ వుండగా నీళ్లయొద్దికి వచ్చినప్పుడు నపుం
సకుడు—ఇదుగో నీరు! నేను స్నానము పొందు
టకు ఆతంకము యేమని అడిగెను. అందుకు ఫిలి ౩౭
ప్పు—నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన
ట్టయితే పొంద వచ్చునని పలికినప్పుడు అతడు—
యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నా
నని ప్రత్యుత్తరము చెప్పెను. అప్పుడు ఆయన ౩౮
రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. అంతట ఫిలి
ప్పున్ను నపుంసకుడున్ను వీరిద్దరు నీళ్లయొద్దికి దిగి
వెళ్లిరి అప్పుడు అతడు యితనికి స్నానమిచ్చెను.
వారు నీళ్లయొద్దనుంచి యెక్కి వచ్చినప్పుడు ప్రభు ౩౯
వుయొక్క ఆత్మ ఫిలిప్పును కొంచు పోయినందున
నపుంసకుడు ఆయనను యింకా చూడక సంతోష
పడి తన త్రోవను వెళ్లెను. అయితే ఫిలిప్పు అజో ౪౦
తులో కనుగొనబడి అక్కడనుంచి కైసరైయకు వచ్చే
వఱకు సమస్తమైన పట్టణములలో సువార్త
ప్రకటిస్తూ వుండెను.

## ౯ పర్వము.

అయితే సౌలు యింకా ప్రభువుయొక్క శిష్యు ౧
లకు విరోధముగా బెదిరించుటకున్ను చంపుటకున్ను
ఆలోచిస్తూ ప్రధాన యాజకుని యొద్దికి వెళ్లి యీ ౨
మార్గమందున్న పురుషులలో నేమి స్త్రీలలో నేమి
యెవరినైనా కనుగొన్నట్టయితే వారిని బంధించి
యెరూశలేముకు తీసుకొని వచ్చుటకు దమస్కులో
వున్న సునగోగుల కొరకు పుత్తరములు అతని అడి
గెను. అతడు బయిలుదేరి దమస్కుకు సమీపిం ౩
చినప్పుడు అకస్మాత్తుగా ఆకాశమునుంచి వొక
వెలుగు అతని చుట్టూ ప్రకాశించెను. అంతట ౪
అతడు నేలపడి—సౌలా సౌలా నీవు యెందుకు
నన్ను తరుముతున్నావని అతనితో చెప్పే శబ్దము
వినెను. అందుకు అతడు—ప్రభువా నీవు యెవడ ౫

* లేక, వంశము.

వని అడిగెను. అందుకు ప్రభువు—నేను నీవు
౬ తరుముతూ వున్న యేసునై యున్నాను. ముని
కోలలకు విరోధముగా తన్నేది నీకు ప్రయాసమని
చెప్పెను. అప్పుడు అతడు వణికి భ్రమపడి—
ప్రభువా నేను యేమి చేయుట నీకు యిష్టమని
అడిగెను. అందుకు ప్రభువు నీవు లేచి పట్టణ
ములో ప్రవేశించుము. అక్కడ నీవు యేమి
చేయ వలెనో అది నీకు తెలప బడునని పలికెను.
౭ అయితే ఆతనితో ప్రయాణమైన మనుష్యులు ఆ
శబ్దము విని యెవరినిన్ని చూడక మూగవారుగా
౮ నిలిచిరి. సౌలు నేల మీదనుంచి లేచి తన కన్నులు
తెరిచినప్పుడు యెవనినిన్ని చూడ లేదు గనుక వారు
అతని చెయ్యి పట్టుకొని దమస్కులోకి తీసుకొని
౯ వచ్చిరి. అతడు మూడు దినములు చూడ లేక
వుండి యేమిన్ని తిన లేదు యేమిన్ని తాగ లేదు.
౧౦ అయితే దమస్కులో అననీయ అనే పేరు గల
వొక శిష్యుడు వుండెను. ప్రభువు దర్శనమందు
అతనితో—అననీయా అని పలికెను అందుకు అత
౧౧ డు—ప్రభువా యిదుగో నేను వున్నానని అనిన
ప్పుడు ప్రభువు—నీవు లేచి తిన్ననిది అనబడిన
వీధికి వెళ్లి యూదా అనే వాని యింట్లో తార్సీ
యుడైన సౌలనే పేరు గల వాని వెతుకుము యెం
దుకంటే యిదుగో ఆయన ప్రార్థిస్తూ వున్నాడు.
౧౨ మరిన్ని ఆయన అననీయా అనే పేరు గల వొక
మనుష్యుడు లోపటికి వచ్చి తాను దృష్టి పొందు
టకు తన మీద చెయ్యి వుంచుటను దర్శనమందు
౧౩ చూచి యున్నాడని చెప్పెను. అందుకు అననీ
య—ప్రభువా యీ మనుష్యుని గురించి యెరూ
శలేములో నీ పరిశుద్ధులకు యెన్నో కీడులు చేసి
యున్నాడని అనేకులవల్ల నేను విని యున్నాను.
౧౪ ఇక్కడనున్ను నీ పేరు పట్టి పిలిచే వారందరినిన్ని
బంధించే కొరకు ప్రధానయాజకులవల్ల అధికారము
౧౫ పొందియున్నాడని ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు
ప్రభువు—అన్యజనుల యెదుటనున్ను రాజుల యె
దుటనున్ను ఇశ్రాయేలు పుత్రుల యెదుటనున్ను
నా నామము భరించుటకు యితడు నాకు యేర్పర
౧౬ చబడిన సాధనమై యున్నాడు యెందుకంటే యి
తడు నా నామము కొరకు యెన్నో శ్రమలు
పొంద వలెనని నేను అతనికి చూపుదును గనుక
౧౭ నీవు వెళ్లుమని అతనితో పలికెను. అప్పుడు అన
నీయ వెళ్లి ఆ యింట్లో ప్రవేశించి అతని మీద
చేతులు వుంచి—సహోదరుడవైన సౌలా నీవు
తోవలో వస్తూ వుండగా నీకు అగుపడిన ప్రభువైన
యేసు నీవు దృష్టి పొందుటకున్ను పరిశుద్ధాత్మవల్ల
నింపబడుటకున్ను నన్ను పంపి యున్నాడని పలి
కెను. వెంటనే అతని కన్నులనుంచి పొలుసు ౧౮
వంటివి రాలెను. వెంటనే దృష్టి కలిగి అతడు
లేచి స్నానము పొందెను. అప్పుడు ఆహారము ౧౯
పుచ్చుకొని బలపరచబడెను. తరువాత సౌలు
దమస్కులో వున్న శిష్యులతో కూడా కొన్ని దిన
ములు వుండి ఆ క్షణమే సునగోగులో—ఈయనే ౨౦
దేవుని కుమారుడై యున్నాడని క్రీస్తును ప్రకటిస్తూ
వుండెను. అప్పుడు వినిన వారందరూ ఆశ్చర్య ౨౧
పడి—యెరూశలేములో యీ పేరుపట్టి పిలిచే
వారందరినిన్ని నాశనముచేసి ఆలాటి వారిని బం
ధించి ప్రధానయాజకుల యొద్దికి కొంచుబోయే
కొరకు యిక్కడికి కూడా వచ్చిన వాడు యితడే
గదా అని పలికిరి. అయితే సౌలు మరీ యెక్కువ ౨౨
బలము పొంది—ఈయనే క్రీస్తని స్థాపిస్తూ దమ
స్కులో కాపురమున్న యూదులను కలవరపరి
చెను. *

మరిన్ని అనేక దినములు గతించిన పిమ్మట ౨౩
యూదులు అతని చంపుటకు ఆలోచిస్తూ వుండిరి
అయితే వారి ఆలోచన సౌలుకు తెలపబడెను. ౨౪
వారు అతని చంపుటకు దివారాత్రులు ద్వారముల
యొద్ద కాచుకొని యుండిరి. అయితే శిష్యులు ౨౫
రాత్రివేళ అతని తీసుకొని గంపలో పెట్టి గోడ
మీదనుంచి అతని కిందికి దింపిరి. ఆయన యెరూ ౨౬
శలేముకు వచ్చి శిష్యులతో కలుసుకొనుటకు య
త్నము చేసెను. అయితే అందరున్ను అతడు శిష్యు
డని నమ్మక అతనికి భయపడుతూ వుండిరి. అప్పు ౨౭
డు బర్నబా అతని చేచుర్కొని అపొస్తలుల యొ
ద్దికి తీసుకొని వచ్చి అతడు యేలాగు తోవలో
ప్రభువును చూచెనో అదిన్ని ఆయన అతనితో
పలికినాడనేదిన్ని అతడు యేలాగు దమస్కులో
యేసు పేరట ధైర్యముగా మాట్లాడెనో అదిన్ని
వారికి వివరముగా చెప్పెను. అప్పుడు అతడు ౨౮
యెరూశలేములో వారితో కూడా వస్తూ పోతూ
ప్రభువైన యేసు పేరట ధైర్యముగా మాట్లాడు
తూ హెల్లేనిస్తులతో పలుకుతున్ను తర్కిస్తున్ను ౨౯
వుండెను. అయితే వారు అతని చంపుటకు ప్ర
యత్నము చేసిరి. సహోదరులు దీని తెలుసు ౩౦
కొని అతని కైసరైయకు తీసుకొని వచ్చి తర్సుకు
పంపిరి.

* లేక, నిరుత్తరులచేసెను.

౩౧ అప్పుడు యూదైయ గలిలైయ సమరైయ దేశ
ములయందంతటా సంఘములు నెమ్మది పొంది ప్ర
భువుయొక్క భయమందు నడుస్తూ స్థిరపడుతూ
పరిశుద్ధాత్మ బోధయందు విస్తరిస్తూ వుండెను.
౩౨ తరువాత సంభవించినదేమంటే—పేతురు సకల
స్థలములలో సంచరిస్తూ లుద్దలో కాపురమున్న
౩౩ పరిశుద్ధుల యొద్దికి వచ్చెను. అక్కడ పక్షవా
యువు కలిగి యెనిమిది సంవత్సరములనుంచి పరుపు
మీద పండుకొని యున్న ఐనెయ అనే వొక మను
౩౪ ష్యుని చూచెను. అప్పుడు పేతురు—ఐనెయా
యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరుస్తున్నాడు నీవు లేచి
నీ పరుపు నీవే పరుచుకొనుమని అతనితో పలికెను.
౩౫ వెంటనే అతడు లేచెను. అప్పుడు లుద్దలోనున్న
సారోనులోనున్న కాపురమున్న వారందరూ అత
౩౬ నిచూచి ప్రభువు తట్టు తిరిగిరి. మరిన్ని యొప్పే
లో భాషాంతరమై లేడి అని * అర్థమిచ్చే తబీథ
అనే వొక శిష్యురాలు వుండెను. ఆమె తాను
చేసిన మంచి క్రియలతోనున్ను ధర్మములతో
౩౭ నున్ను నిండి యుండెను. ఆ దినములయందు జరి
గినదేమంటే ఆమె రోగము కలదై చనిపోయెను.
అప్పుడు వారు ఆమెను కడిగి మేడ గదిలో
౩౮ పరుండ బెట్టిరి. అయితే లుద్ద యొప్పేకు దగ్గిర
వుండుటవల్ల పేతురు అక్కడ వున్నాడని శిష్యు
లు విని అతడు తడవు చేయక తమ యొద్దికి రా
వలెనని వేడుకొనుటకు యిద్దరు మనుష్యులను అతని
౩౯ యొద్దికి పంపిరి. పేతురు లేచి వారితో వెళ్లి
చేరినప్పుడు వారు మేడ గదిలోకి అతని తీసుకొని
వచ్చిరి. అప్పుడు విధవలందరు అతని యొద్దికి
వచ్చి నిలిచి యేడ్చి దొర్క తమతో కూడా వున్న
ప్పుడు చేసిన అంగీలున్ను వస్త్రములున్ను చూపిరి.
౪౦ అయితే పేతురు అందరిని వెలపట వుంచి మోకా
ళ్లూని ప్రార్థించి శవము తట్టు తిరిగి తబీథా
లెమ్మనెను. అప్పుడు ఆమె తన కన్నులు తెరిచి
౪౧ పేతురును చూచి లేచి కూర్చుండెను. అతడు
ఆమెకు చెయ్యి యిచ్చి ఆమెను లేవనెత్తి పరిశుద్ధు
లనున్ను విధవలనున్ను పిలిచి ఆమెను ప్రాణముతో
౪౨ వారి యెదుట నిలువ బెట్టెను. ఇది యొప్పే
యందంతటా తెలియబడినప్పుడు అనేకులు ప్రభు
౪౩ వు యందు విశ్వాసముంచిరి. తరువాత అతడు
యొప్పేలో చర్మకారుడైన సీమోననే వొకని
యొద్ద చాలా దినములు నివసించెను.

## ౧౦ పర్వము.

మరిన్ని ఇతలియ రాణువ అని చెప్పబడిన ౧
దాని యందు శతాధిపతియైన కొర్నేలి అనే పేరు
గల వొక మనుష్యుడు కైసరైయలో వుండెను. ఆ ౨
తడు తన యింటివారందరితో దేవునియందు భయ
భక్తులు గలవాడై ప్రజలకు బహు ధర్మము చేస్తూ
యెప్పుడున్ను దేవుని గూర్చి ప్రార్థిస్తూ వుండెను.
అతడు కొంచెము యెక్కువ తక్కువ పగటి మూ ౩
డవ జామున దేవుని దూత తన యొద్దికి ప్రవేశించి
తనతో కొర్నేలీ అని పలుకుట దర్శనమందు
తేటగా చూచెను. అతడు ఆయన తట్టు తేరి ౪
చూచి భయపడి—ప్రభువా యిది యేమని అడి
గెను. అందుకు అతడు—నీ ప్రార్థనలున్ను నీ
ధర్మములున్ను దేవుని యెదటికి జ్ఞాపకార్థము
గా యెక్కినవి. ఇప్పుడు నీవు యొప్పేకు మను ౫
ష్యులను పంపి పేతురనే మారు పేరు గల సీమో
నును పిలిపించుము. అతడు సముద్రము యొద్ద ౬
యిల్లుగల చర్మకారుడైన సీమోననే వొకని యింట
బస చేస్తున్నాడు అతడు నీవు చేయవలసిన దాని
నీతో చెప్పునని అతనితో పలికెను. కొర్నేలితో ౭
మాట్లాడిన దూత వెళ్లిన పిమ్మట ఆయన తన యింటి
పనివారిలో యిద్దరినిన్ని తన యొద్ద కాచుకొనే
వారిలో దైవ భక్తిగల వొక రాణువవానిన్ని పిలిచి
వారికి సమస్తమైన వాటిని వివరించి వారిని యొ ౮
ప్పేకు పంపెను. మరునాడు వారు ప్రయాణమై ౯
పట్టణమునకు సమీపించినప్పుడు పేతురు కొంచెము
యెక్కువ తక్కువ రెండో జామున ప్రార్థించు
టకు మేడ మీదికి యెక్కి యుండెను. అప్పుడు ౧౦
అతడు మిక్కిలీ ఆకలిగొని తిన గోరెను. అయితే ౧౧
వారు సిద్ధము చేస్తూ వుండగా అతడు పరవశుడై
ఆకాశము తెరవబడుట యున్ను నాలుగు చెరగులు
కట్టబడిన పెద్ద దుప్పటివలె వొక వస్తువు భూమి
మీదికి దిగుటయున్ను చూచెను. అందులో భూమి ౧౨
యొక్క సకల విధములైన చతుష్పాద జంతువులున్ను
అడవి మృగములున్ను పాకే పురుగులున్ను ఆకాశ
పక్షులున్ను వుండెను. అప్పుడు—ఓ పేతురూ ౧౩
నీవు లేచి చంపి తినుమనే శబ్దము అతనికి వినబడె
ను. అయితే పేతురు-ప్రభువా అలాగు వద్దు యెం ౧౪
దుకంటే సాధారణమైనదైనా అపవిత్రమైనదైనా
నేను యెన్నడున్ను తిన లేదని చెప్పెను. అప్పుడు ౧౫
మళ్లీ ఆ శబ్దము—దేవుడు పవిత్రము చేసినవి నీవు
సాధారణమైనవిగా యెంచ వద్దని రెండో మారు

* గ్రేకులో, దొర్క.

౧౬ అతనితో చెప్పెను. ఈలాగు మూడు మారులు
జరిగినది. వెంటనే ఆ వస్తువు తిరిగీ ఆకాశమునకు
౧౭ యెత్తిబడెను. అయితే పేతురు తాను చూచిన
దర్శనము యేమిటో అని తనలో తాను సందేహ
పడుతూ వున్నప్పుడు యిదుగో కొర్నేలివల్ల పంప
బడిన మనుష్యులు సీమోను యిల్లు యేదని విచా
౧౮ రణ చేసి తలుపు యొద్ద నిలిచి (వొకని) పిలిచి—
పేతురనే మారు పేరు గల సీమోను యిక్కడ బస
౧౯ చేస్తున్నాడా అని అడుగుతూ వుండిరి. అయితే
పేతురు ఆ దర్శనమును గురించి తలస్తూ వున్న
ప్పుడు ఆత్మ—ఇదుగో ముగ్గురు మనుష్యులు నిన్ను
౨౦ వెతుకుతున్నారు గనుక నీవు లేచి కిందికి దిగి సం
దేహపడక వారితో కూడా వెళ్లుము యెందుకంటే
నేను వారిని పంపి యున్నానని అతనితో చెప్పెను.
౨౧ అప్పుడు పేతురు కొర్నేలి వల్ల తన యొద్దికి పంప
బడిన ఆ మనుష్యుల యొద్దికి దిగి వెళ్లి—ఇదుగో
మీరు వెతికే వాడను నేనే మీరు వచ్చిన కారణ
౨౨ మేమని అడిగెను. అందుకు వారు—నీతిమంతు
డున్ను దేవుని యందు భయభక్తులుగల వాడున్ను
యూదులనే జనులందరి వల్ల మంచి పేరు పొందిన
వాడునైన కొర్నేలి అనే శతాధిపతియైన వొక
మనుష్యుడు నిన్ను తన యింటికి పిలుచుటకున్ను
నీవల్ల మాటలు వినుటకున్ను పరిశుద్ధ దూత ద్వారా
౨౩ దేవునివల్ల ఆజ్ఞ పొందెనని చెప్పిరి. అప్పుడు ఆ
యన వారిని లోపటికి పిలిచి ఆతిథ్యమిచ్చెను.
మరునాడు ఆయన లేచి వారితో కూడా బయి
లుదేరెను. మరిన్ని యొప్పే వారైన కొందరు
౨౪ సహోదరులు అతనితో కూడా వెళ్లిరి. మరు
నాడు వారు కైసరైయలో ప్రవేశించిరి. అప్పు
డు కొర్నేలి తన దేహసంబంధులనున్ను ముఖ్య
స్నేహితులనున్ను పిలిపించి వారి కొరకు కనిపెట్టు
౨౫ తూ వుండెను. పేతురు లోపటికి వస్తూవుండగా
కొర్నేలి ఆయనను యెదురుకొని పాదముల మీద
౨౬ పడి నమస్కారము చేసెను. అయితే పేతురు—
౨౭ నీవు లేచి నిలువుము నేను కూడా మనుష్యుడనని
చెప్పి ఆయనను లేవనెత్తి ఆయనతో మాట్లాడుతూ
లోపటికి వచ్చి కూడియున్న అనేకులను చూచెను.
౨౮ అప్పుడు ఆయన—అన్యజాతి వానితో సహవాస
మైనా చేరడమైనా యూదుడైన మనుష్యునికి
న్యాయము కాదని మీకు తెలుసును. మరిన్ని
యే మనుష్యుడున్ను సాధారణమైన వాడనియైనా
అపవిత్రుడనియైనా చెప్పకూడదని దేవుడు నాకు
౨౯ చూపించియున్నాడు. కాబట్టి నేను పిలువనంప
బడి యేమిన్ని యెదురాడక వస్తిని గనుక యే
హేతువు కొరకు నన్ను పిలువనంపితిరో అందును
గూర్చి అడుగుతున్నానని వారితో చెప్పెను. అం ౩౦
దుకు కొర్నేలి—నాలుగు దినముల కిందట యీ
వేళదాక నేను వుపవాసముతో వుంటిని. మూ
డో జామున నేను నా యింటిలో ప్రార్థిస్తూ
వున్నప్పుడు యిదుగో ప్రకాశమైన వస్త్రములు
గలవాడొకడు నా యెదుట నిలిచి—కొర్నేలీ నీ ౩౧
ప్రార్థన వినబడెను మరిన్ని నీ ధర్మములు దేవుని
సముఖమందు జ్ఞాపకములో వుంచబడెను గనుక
నీవు యొప్పేకు పంపి పేతురు అనబడిన సీమో ౩౨
నును పిలిపించుము. అతడు సముద్రముయొద్ద
చర్మకారుడైన సీమోను యింట్లో వున్నాడు. అత
డు వచ్చి నీతో మాట్లాడునని నాతో చెప్పెను.
కాబట్టి వెంటనే నీ యొద్దికి మనుష్యులను పంపి ౩౩
తిని. నీ రావడము మంచిది గనుక దేవునివల్ల
నీకు ఆజ్ఞాపించబడినవన్నీ వినుటకు మేమందరము
న్ను దేవుని యెదుట యిక్కడ వున్నామని పలిక
ను. అప్పుడు పేతురు నోరు తెరిచి చెప్పినదే ౩౪
మంటే—దేవుడు పక్షపాతి కాడనిన్ని అయితే ౩౫
ప్రతి దేశజనములోనున్ను ఆయనకు భయపడి నీతి
గా నడిచేవాడు ఆయన చేత చేర్చుకొనబడుననిన్ని
నిజముగా గ్రహిస్తున్నాను. అందరికిన్ని ప్రభు ౩౬
వైన యేసు క్రీస్తు ద్వారా దేవుడు సమాధానమును
ప్రకటిస్తూ ఇశ్రాయేలు పుత్రులకు పంపిన వాక్య
ము యిదే. యోహాను ప్రకటించిన స్నానము ౩౭
తరువాత గలిలైయ మొదలుగా యూదైయ యం
దంతటా ప్రసిద్ధమైన సంగతి మీకు తెలుసును.
అదేమంటే దేవుడు నజోరీయుడైన యేసును పరి ౩౮
శుద్ధాత్మతోనున్ను బలముతోనున్ను అభిషేకించిన
తరువాత దేవుడు ఆయనకు తోడై యుండుటవల్ల
ఆయన మేలు చేస్తూ సైతానువల్ల పీడించబడిన
వారినందరినిన్ని స్వస్థపరుస్తూ సంచరిస్తూ వుండెను.
ఆయన యూదుల దేశమందున్ను యెరూశలేమం ౩౯
దున్ను చేసిన వాటికన్నిటికిన్ని మేము సాక్షులమై
యున్నాము. ఆయనను వారు మానున అంట
వేసి చంపిరి. అయితే దేవుడు ఆయనను మూడవ ౪౦
దినమందు లేపి—ప్రజలందరికి కాదు దేవునివల్ల ౪౧
ముందు యేర్పరచబడిన సాక్షులకే అనగా ఆయన
చనిపోయిన వారిలోనుంచి లేచిన తరువాత ఆ
యనతో కూడా అన్నపానములు పుచ్చుకొనిన
మాకే ఆయన తేటగా అగుపడుటకు దయచేసెను.
ఇదిగాక జీవించే వారికిన్ని చనిపోయిన వారి ౪౨
కిన్ని న్యాయాధిపతిగా దేవునిచేత నియమించబడిన

వాడు యీాయనే అని జనులకు ప్రకటించి సాక్ష్య
౪౩ మిచ్చుటకు మాకు ఆజ్ఞాపించెను. ఆయనయందు
విశ్వాసముంచే వాడెవడో వాడు ఆయన నామ
మువల్ల పాపక్షమను పొందునని ప్రవక్తలందరూ
ఆయనను గురించి సాక్ష్యమిచ్చి యున్నారని పలి
౪౪ కెను. పేతురు ఆ మాటలు యింకా పలుకుతూ
వున్నప్పుడు వాక్యమును విన్న వారందరి మీాద
౪౫ పరిశుద్ధాత్మ వాలెను. అప్పుడు పేతురుతో కూ
డా వచ్చిన సున్నతిగల విశ్వాసులు పరిశుద్ధాత్మ
వరము అన్యజనుల మీాద కుమ్మరించబడుట చూచి
౪౬ ఆశ్చర్యపడిరి యెందుకంటే వారు (అన్య) భాషల
తో మాట్లాడుతూ దేవుని మహిమపరుచుట వినిరి.
౪౭ అప్పుడు పేతురు—మనవలె పరిశుద్ధాత్మను పొందిన
వీరు స్నానము పొందనట్టు యెవడైనా నీళ్లకు ఆతం
౪౮ కము చేయ వచ్చునా అని ప్రత్యుత్తరము చెప్పి
ప్రభువుయొక్క నామమందు వారికి స్నానమివ్వబ
డుటకు ఆజ్ఞాపించెను. తరువాత వారు కొన్ని దిన
ములు తమయొద్ద వుండుమని ఆయనను వేడుకొనిరి.

## ౧౧ పర్వము.

అంతలో అన్యజనులు దేవుని వాక్యమును అం
గీకరించిరని యూాదైయలోవున్న అపొస్తలులున్ను
౨ సహోదరులున్ను వినిరి. పేతురు యెరూశలే
ముకు వచ్చినప్పుడు సున్నతి గలవారు—నీవు సు
౩ న్నతి లేనివారి యొద్దికి వెళ్లి వారితో భోజనము
౪ చేసితివని చెప్పి అతనితో వివాదించిరి. అయితే
పేతురు మొదటినుంచి వరసగా వారికి వివరిస్తూ
౫ చెప్పినదేమంటే-నేను యొప్పేలో ప్రార్థిస్తూ వున్న
ప్పుడు పరవశుడనై వొక దర్శనమును చూచితిని
అదేమంటే నాలుగు చెరగులు కట్టబడిన పెద్ద
దుప్పటివలె వొక వస్తువు ఆకాశమునుంచి దిగి నా
౬ యొద్దికి వచ్చెను. దాని తట్టు నేను తేరి చూచి
నిదానించినప్పుడు భూమియొక్క చతుష్పాద జం
తువులున్ను అడవి మృగములున్ను పాకే పురుగు
౭ లున్ను ఆకాశ పక్షులున్ను నాకు అగుపడెను అప్పు
డు—పేతురూ నీవు లేచి చంపి తినుమని వొక శబ్ద
౮ ము నాతో చెప్పుట వింటిని. అందుకు నేను—
ప్రభువా ఆలాగు వద్దు యెందుకంటే సాధారణ
మైనదైనా అపవిత్రమైనదైనా నా నోట యెన్న
౯ డున్ను పడలేదని చెప్పితిని. అయితే రెండో
మారు ఆ శబ్దము ఆకాశమునుంచి—దేవుడు పవి
త్రము చేసిన వాటిని నీవు సాధారణమైనవిగా
౧౦ యెంచ వద్దని నాకు ప్రత్యుత్తరమిచ్చెను. ఈ
లాగు మూడుమార్లు జరిగిన తరువాత అదంతా
౧౧ ఆకాశమునకు తిరిగీ యెత్తబడెను. అప్పుడు యి
దుగో వెంటనే కైసరైయనుంచి నా యొద్దికి పంప
బడిన ముగ్గురు మనుష్యులు నేను వున్న యింటి
యొద్ద నిలిచి యుండిరి. అప్పుడు ఆత్మ—నీవు ౧౨
యేమిన్ని సందేహించక వారితో కూడా వెళ్లుమని
నాతో చెప్పెను. ఈ ఆరుగురు సహోదరులు
న్ను నాతోకూడా వచ్చిరి మరిన్ని మేము ఆ మను
ష్యుని యింట్లో ప్రవేశించితిమి. అప్పుడు— ౧౩
నీవు యొప్పేకు మనుష్యులను పంపి పేతురు అనే
మారు పేరుగల సీమోనును పిలిపించుము నీవున్ను ౧౪
నీ యింటివారున్ను యే మాటలవల్ల రక్షణ పొందు
దురో వాటిని ఆయన నీతో చెప్పునని తన యిం
ట్లో నిలిచి తనతో పలికిన వొక దూతను చూచి
తినని ఆయన మాకు తెలిపెను. నేను మాట్లాడ ౧౫
నారంభించినప్పుడు పరిశుద్ధాత్మ మొదట మన మీాద
దిగిన ప్రకారము వారి మీాదనున్ను దిగెను. అ ౧౬
ప్పుడు—యోహాను నీళ్లతో స్నానమిచ్చెను అయితే
మీారు పరిశుద్ధాత్మతో స్నానము పొందుదురని ప్ర
భువు చెప్పిన మాట నేను జ్ఞాపకము తెచ్చుకొం
టిని గనుక ప్రభువైన యేసుక్రీస్తుయందు విశ్వసిం ౧౭
చిన మనకు యేలాగో ఆలాగే దేవుడు వారికి కూ
డా సమాన వరమును యిచ్చినందున దేవుని యెది
రించుటకు నేను యెంతటి వాడనని చెప్పెను. వా ౧౮
రు వీటిని విని మౌనముగా వుండి—మంచిది అన్య
జనులకున్ను దేవుడు జీవార్థముగా మారు మనస్సు
దయచేసి యున్నాడని దేవుని మహిమపరిచిరి.

అయితే స్తెఫన నిమిత్తము కలిగిన హింసవల్ల ౧౯
చెదిరిపోయిన వారు యూదులకు దప్ప యెవనికిన్ని
వాక్యము బోధించకుండా ఫేనీకే కుప్ర అంతి
యొఖైయ ప్రదేశముల మట్టుకు సంచరించిరి. వా ౨౦
రిలో కొందరు కుప్రీయులున్ను కురేనీయులున్నై
యుండిరి. వారు అంతియొఖైయకు వచ్చి ప్రభు
వైన యేసును గురించిన సువార్త ప్రకటిస్తూ
హెల్లేనీయులతో మాట్లాడిరి. ప్రభువుయొక్క ౨౧
చెయ్యి వారికి తోడై యుండుటవల్ల అనేకులు
విశ్వసించి ప్రభువు తట్టు తిరిగిరి. ఎరూశలేము ౨౨
లో వున్న సంఘపు వారి చెవులకు వీటిని గురించిన
సమాచారము వినబడినప్పుడు బర్నబాను అంతి
యొఖైయ మట్టుకు వెళ్లనంపిరి. ఆయన అక్కడ ౨౩
ప్రవేశించి దేవుని కృపను చూచి సంతోషపడి
ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనుటకు
అందరికిన్ని బోధపరిచెను యెందుకంటే ఆయన ౨౪
పరిశుద్ధాత్మతోనున్ను విశ్వాసముతోనున్ను నిండు
కొనిన మంచి మనుష్యుడై యుండెను. అప్పుడు
బహుజనసమూహము ప్రభువుతో కలపబడెను.

౨౫ అప్పుడు బర్నబా సౌలును వెతికే నిమిత్తము
౨౬ తర్సుకు వెళ్లి అక్కడ ఆయనను కనుగొని అంతి
యొఖైయకు తీసుకొని వచ్చెను. అప్పుడు జరిగిన
దేమంటే—వారు వొక సంవత్సరమంతా సంఘము
తో కూడుకొని బహు జనులకు బోధించిరి. మరి
న్ని అంతియొఖైయలో శిష్యులు మొదట క్రైస్త
వులనబడిరి.
౨౭ ఆ దినములయందు యెరూశలేమునుంచి ప్రవ
౨౮ క్తలు అంతియొఖైయకు వచ్చిరి. వారిలో అగబు
అనే పేరు గల వొకడు నిలిచి భూలోకమంతటా
మిక్కిలీ కరువు కలుగునని ఆత్మవల్ల సూచించెను.
౨౯ అది క్లౌది కైసరు కాలమందు సంభవించెను. అ
ప్పుడు శిష్యులలో ప్రతివాడున్ను తన తన సామ
ర్థ్యము చొప్పున యూదైయలో కాపురమున్న
సహోదరులకు సహాయార్థముగా (సొమ్ము)
౩౦ పంపుటకు నిశ్చయించుకొనిరి. ఆలాగున చేసి
బర్నబా సౌలు అనే వారి చేత పెద్దల యొద్దికి
దాని పంపిరి.

## ౧౨ పర్వము.

ఆ కాలమందు రాజైన హేరోదు సంఘపు
వారిలో కొందరికి కీడు చేయుటకు వారి మీద
౨ చేతులు వేసి యోహాను సహోదరుడైన యాకో
౩ బును కత్తివల్ల చంపించెను. ఇది యూదులకు
యిష్టమని తెలుసుకొని పేతురునున్ను పట్టుకొన
సాగెను. అప్పుడు పులియని రొట్టెల దినములై
౪ యుండెను. అతని పట్టి ఖయిదులో వేసి పస్కా
పండుగైన పిమ్మట ప్రజల యొద్దికి అతని తెచ్చు
టకు ఆలోచిస్తూ అతని కాచుటకు నలుగురేసి
రాణువ వారు గల నాలుగు జతలకు అతని అప్ప
౫ గించెను. కాబట్టి పేతురు ఖైదులో వుంచబడెను
అయితే సంఘము చేత ఆయన కొరకు దేవుని
గూర్చి అత్యాసక్తిగా ప్రార్థన చేయబడుతూ
౬ వుండెను. అయితే హేరోదు యెప్పుడు అతని
వెలపటికి తేవలెనని యుండెనో ఆ పూర్వ రాత్రి
పేతురు రెండు సంకెళ్లతో బంధించబడి యిద్దరు
రాణువ వారి మధ్యను నిద్రిస్తూ వుండెను. మరిన్ని
కావలివారు తలుపుల యెదుట చెరసాల కాచుకొం
౭ టూ వుండిరి. అప్పుడు యిదుగో ప్రభువుయొక్క
దూత అతని దగ్గర నిలిచెను. అప్పుడు వెలుగు
చెరసాలలో ప్రకాశించెను. అప్పుడు ఆ దూత
పేతురు పక్కను కొట్టి—త్వరగా లెమ్మని చెప్పి
అతని లేవనెత్తెను. అప్పుడు అతని సంకెళ్లు చేతు
౮ లనుంచి వూడి పడెను. అప్పుడు ఆ దూత అత
నితో—నీవు నడుము కట్టుకొని నీ చెప్పులు తొడు
గుకొమ్మనెను. అతడు ఆలాగు చేసినప్పుడు ఆ
యన—నీ వస్త్రము వేసుకొని నా వెంబడి రమ్మని
అతనితో పలికెను. అప్పుడు వెలపటికి వచ్చి ౯
ఆయనను వెంబడించి ఆ దూతవల్ల చేయబడినది
నిజమని గ్రహించక తాను దర్శనము చూచితినని
తలంచెను. మొదటి కావలినిన్ని రెండో కావలి ౧౦
నిన్ని దాటి పట్టణమునకు పోయే యినుప తలుపు
యొద్దికి చేరినప్పుడు దానంతట అదే వారి కొరకు
విడిపోయెను. వారు బయిలువెళ్లి వొక వీధి దా
టిన తరువాత వెంటనే ఆ దూత అతని విడిచి
వెళ్లెను. పేతురుకు తెలివి వచ్చి ప్రభువు తన ౧౧
దూతను పంపి హేరోదు చేతిలోనుంచిన్ని యూ
దులనే ప్రజలు నిరీక్షించే అన్నిటిలోనుంచిన్ని
నన్ను తప్పించి యున్నాడని యిప్పుడు నాకు నిశ్చ
యముగా తెలిసెనని అనుకొనెను. దీని గ్రహించి ౧౨
మార్కు అని మారు పేరుగల యోహాను తల్లియైన
మరియ యింటికి వచ్చెను. అక్కడ అనేకులు
కూడుకొని ప్రార్థిస్తూ వుండిరి. ఆయన తల ౧౩
వాకిటి తలుపు కొట్టుతూ వున్నప్పుడు రోదే అనే
పేరు గల వొక చిన్నది వినుటకు వచ్చెను. ఆమె ౧౪
పేతురు స్వరము పోల్చి సంతోషమువల్ల తలుపు
తీయక లోపటికి పరుగెత్తిపోయి పేతురు తలుపు
యొద్ద నిలిచి యున్నాడని తెలిపెను. అందుకు ౧౫
వారు—నీవు వెర్రిదానవనిరి. అయితే ఆలాగు
వున్నదని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు
అతని దూత అని పలికిరి. అయితే పేతురు యిం ౧౬
కా కొట్టుతూ వున్నందున వారు తలుపు తీసి ఆయ
నను చూచి ఆశ్చర్యపడిరి. అప్పుడు మౌనముగా ౧౭
వుండుటకు వారికి చేసంజ్ఞ చేసి ప్రభువు తన్ను
చెరసాలలోనుంచి యేలాగు తీసుకొని వచ్చెనో
అది వారికి వివరించి యాకోబుకున్ను సహోద
రులకున్ను వీటిని తెలుపండని చెప్పి బయిలుదేరి
వేరొక చోటుకు వెళ్లెను.
తెల్లవారినప్పుడు పేతురు యేమైనాడో అను ౧౮
కొనే రాణువ వారిలో కలిగిన గలిబిలి యిం
తంత కాదు. అయితే హేరోదు అతని వెతికి ౧౯
కనుగొనక పోయినప్పుడు కావలివారిని విమర్శించి
వారిని చంపుటకు ఆజ్ఞాపించెను. తరువాత అత
డు యూదైయనుంచి కైసరైయకు వెళ్లి అక్కడ
నివసించెను. మరిన్ని హేరోదు తూరీయుల మీద ౨౦
నున్ను సీదోనీయుల మీదనున్ను మిక్కిలీ కోప

గించెను అయితే* వారు యేక మనస్సుతో అతని
యొద్దికి వచ్చి రాజు పడక గది మీద వుండిన†
బ్లస్తు అనే వాని తమ పక్షముగా చేసుకొని సమా
ధానము వేడుకొనిరి యెందుకంటే రాజుయొక్క
దేశమునుంచి వారి దేశమునకు గ్రాసము వస్తూ
౨౧ వుండెను. అయితే నియమించబడిన దినమందు
హేరోదు రాజ వస్త్రములు ధరించుకొని సింహాస
నము మీద కూర్చుండి వారితో ప్రసంగము చేసె
౨౨ ను. అందుకు ప్రజలు—అది మనుష్యుని శబ్దము
౨౩ కాదు దేవుని శబ్దమని కంఠమెత్తి పలికిరి. ఆయన
దేవుని మహిమ పరచనందున వెంటనే ప్రభువు
దూత ఆయనను కొట్టెను గనుక పురుగులవల్ల తిన
బడి ప్రాణము విడిచెను.
౨౪ అయితే దేవుని వాక్యము వృద్ధిపొంది ప్రబల
౨౫ మాయెను. అప్పుడు బర్నబాయున్ను సౌలున్ను
తమ పని నెరవేర్చిన తరువాత మార్కు అని మారు
పేరు గల యోహానును వెంటబెట్టుకొని యెరూశ
లేమునుంచి తిరిగి వచ్చిరి.

## ౧౩ పర్వము.

అయితే అంతియొకైయ యందున్న సంఘము
లో బర్నబాయున్ను నీగెరనబడిన సుమెయోనున్ను
కురేనీయుడైన లూకియున్ను చతుర్థాధిపతియైన
హేరోదుతో కూడా పెంచబడిన మనయేనున్ను
సౌలున్ను అనే కొందరు ప్రవక్తలున్ను బోధకులు
౨ న్ను వుండిరి. వారు ప్రభువును సేవిస్తూ వుపవా
సము చేస్తూ వున్నప్పుడు పరిశుద్ధాత్మ—నేను బర్న
బానున్ను సౌలునున్ను పిలిచిన పని కొరకు వారిని
౩ నాకు యేర్పరచండని వారితో చెప్పెను. అం
తట వారు వుపవాసమున్ను ప్రార్థనయున్ను
చేసి వారిమీద చేతులు వుంచి వారిని పంపిరి.
౪ కాబట్టి వీరు పరిశుద్ధాత్మ చేత పంపబడి సెలూకియకు
వచ్చి అక్కడనుంచి వోడనెక్కి కుప్రకు వెళ్లిరి.
౫ సలమీకి వచ్చి యూదుల సునగోగులలో దేవుని
వాక్యము తెలియచేసిరి. మరిన్ని యోహాను వారికి
౬ సహాయకుడై యుండెను. వారు పాఫు మట్టుకు
ఆ ద్వీపమందంతటా సంచరిస్తూ గారడికాడున్ను
అబద్ధ ప్రవక్తయున్నైన బరియేసు అనే పేరు గల
౭ వొక యూదుని చూచిరి. ఇతడు వివేకము గల
మనుష్యుడైన సెర్గిపౌలనే అధిపతి యొద్ద వుం
డెను. ఆయన బర్నబానున్ను సౌలునున్ను పిలి
పించి దేవుని వాక్యము వినగోరి అడిగెను. అ ౮
యితే గారడికాడని అర్థమిచ్చే పేరు గల ఎలుమ
అనబడిన వాడు ఆ యధిపతిని విశ్వాసమునుంచి
తొలగించుటకు యత్నపడుతూ వారిని యెదిరించె
ను. అప్పుడు పౌలు అనబడిన సౌలు పరిశుద్ధా ౯
త్మతో నిండుకొని అతని వైపు తేరిచూచి—సమస్త ౧౦
వంచనతోనున్ను సమస్త తంత్రములతోనున్ను నిం
డియున్న సైతాను కుమారుడా సమస్త నీతి విరోధీ
నీవు ప్రభువుయొక్క తిన్నని మార్గములు వ్యత్య
యపరచక మానవా. ఇప్పుడు యిదుగో ప్రభువు ౧౧
చెయ్యి నీ మీద వున్నది గనుక నీవు కొంత కాల
ము గుడ్డివై సూర్యుని చూడక వుందువని చెప్పెను.
వెంటనే మబ్బున్ను చీకటిన్ని అతని కమ్మెను
అప్పుడు అతడు తిరుగుతూ చెయ్యి పట్టుకొని నడి
పించే వారిని వెతికెను. అంతట ఆ యధిపతి ౧౨
జరిగిన దాని చూచి ప్రభువు బోధకు ఆశ్చర్యపడి
విశ్వసించెను.
తరువాత పౌలున్ను అతనితో కూడా వున్న ౧౩
వారున్ను వోడనెక్కి పాఫును విడిచి పంఫులియ
లో వున్న పెర్గేకు వచ్చిరి. అయితే యోహాను
వారిని విడిచి యెరూశలేముకు తిరిగి వెళ్లెను. అ ౧౪
ప్పుడు వారు పెర్గేను విడిచి పిసిదియలో వున్న
అంతియొకైయకు వచ్చి సబ్బాతు దినమందు సున
గోగులో ప్రవేశించి కూర్చుండిరి. ఆజ్ఞాప్రమా ౧౫
ణమున్ను ప్రవక్తల గ్రంథమున్ను చదువబడిన తరు
వాత సునగోగు అధికారులు—సహోదరులైన మ
నుష్యులారా ప్రజల కొరకు మీలో బోధ వాక్య
ము వుంటే దాని చెప్పండని వారియొద్దికి పంపిరి.
అప్పుడు పౌలు నిలిచి చే సైగచేసి పలికినదేమం ౧౬
టే—ఇశ్రాయేలీయులైన మనుష్యులారా దేవునికి
భయపడే వారలారా వినండి. ఇశ్రాయేలనే యీ ౧౭
ప్రజల దేవుడు మన పితృలను యేర్పరుచుకొని వారు
ఐగుప్తు దేశమందు పరవాసులైనప్పుడు ప్రజలను
హెచ్చించి వూర్ధ్వబాహువువల్ల వారిని అక్కడ
నుంచి తీసుకొని వచ్చి కొంచెము యెక్కువతక్కువ ౧౮
నలుబది యేండ్ల మట్టుకు అరణ్యములో వారిని పో
షిస్తూ‡ వుండెను. మరిన్ని కనాను ఖండములో ౧౯
యేడు దేశముల ప్రజలను నాశముచేసి వారి దేశ
ములను వీరికి చీట్లవల్ల పంచి యిచ్చెను. అటు ౨౦
తరువాత కొంచెము యెక్కువ తక్కువ నన్నూట
యేబది సంవత్సరములు ప్రవక్తయైన సామూయేలు

* లేక, తురీయులతోనున్ను సీదోనీయులతోనున్ను యుద్ధము చేయ వలెనని యుండగా.
† లేక, రాణివాసమునకు అధిపతియైన. ‡ లేక, వారి నడతలను సహిస్తూ.

వరకు ఆయన వారికి న్యాయాధిపతులను యిస్తూ
౨౧ వుండెను. నాటినుంచి వారు రాజు కావలెనని
అడిగిరి. అప్పుడు దేవుడు నలుబది యేండ్లపర్యం
తము బెన్యామీను గోత్రపు మనుష్యుడున్ను కీసు
౨౨ కుమారుడున్నైన సౌలును వారికి యిచ్చెను. అ
తని తీసివేసి దావీదును వారికి రాజుగా నియ
మించెను. మరిన్ని అతని గురించి—నేను యెష్షై
కుమారుడైన దావీదును కనుగొంటిని అతడు నా
హృదయానుసారమైన మనుష్యుడు. అతడు నా
యిష్టములన్నీ నెరవేర్చునని సాక్ష్యమిస్తూ చెప్పె
౨౩ ను. ఇతని సంతానమునుంచి దేవుడు తన వాగ్దత్త
ము చొప్పున ఇశ్రాయేలు కొరకు యేసు అనే రక్ష
౨౪ కుని పుట్టించి యున్నాడు. ఆయన ప్రవేశము
నకు ముందుగా యోహాను ఇశ్రాయేలు జనులంద
రికి మారు మనస్సు విషయమైన స్నానము ప్రకటిం
౨౫ చెను. యోహాను తన పరుగును నెరవేరుస్తూ
వుండగా—మీరు నన్ను యెవనిగా వూహిస్తున్నారు
నేను ఆయనను కాను అయితే యిదుగో నా వెనుక
వొకడు వస్తున్నాడు ఆయన పాదముల చెప్పులు
విప్పుటకైనా నేను యోగ్యుడను కానని పలికెను.
౨౬ సహోదరులైన మనుష్యులారా అబ్రాహాము వం
శపు కుమారులారా మీలో దేవునికి భయపడే వార
లారా యీ రక్షణ వాక్యము మీకు పంపబడి
౨౭ యున్నది యెందుకంటే యెరూశలేములో కాపుర
ముండేవారున్ను వారి అధికారులున్ను ఆయనను
యెరుగక ఆయనకు శిక్ష విధించుటవల్ల ప్రతి సబ్బా
తుయందు చదువబడే ప్రవక్తల వాక్యములను యెరు
౨౮ గక నెరవేర్చి యున్నారు. మరిన్ని ఆయన యం
దు మరణమునకు యే హేతువున్ను కనుగొనక నే
౨౯ ఆయన చంపబడుటకు పిలాతును వేడుకొనిరి. మ
రిన్ని వారు ఆయనను గురించి వ్రాయబడినవన్ని
న్ని నెరవేర్చిన తరువాత ఆయనను మాను మీద
౩౦ నుంచి దింపి సమాధిలో వుంచిరి. అయితే దేవు
డు చనిపోయిన వారిలోనుంచి ఆయనను లేపెను.
౩౧ అటుపిమ్మట ఆయనతో కూడా గలిలైయనుంచి
యెరూశలేముకు వచ్చిన వారికి అనేక దినముల
పర్యంతము ఆయన అగుపడుతూ వుండెను. వారు
ఆయనను గురించి జనులకు యిప్పుడు సాక్షులై
౩౨ యున్నారు. మరిన్ని దేవుడు యేసును లేవనెత్తి*
౩౩ పితృలకు చేయబడిన వాగ్దత్తమును వారి పిల్లలమైన
మనకు నెరవేర్చియున్నాడని మేమున్ను మీకు సు
వార్త తెలుపుతున్నాము. అలాగే—నీవు నా
కుమారుడవు నేను నిన్ను నేడు కంటినని రెండో
కీర్తనయందు వ్రాయబడియున్నది. మరిన్ని ౩౪
ఆయన కుళ్లే నిమిత్తము యికను తిరగనైయుండని
ఆయనను చనిపోయిన వారిలోనుంచి లేపడమును
గురించి—దావీదుయొక్క నమ్మకమైన పరమార్థము
లను మీకు యిస్తానని చెప్పుతున్నాడు. కాగా ౩౫
వేరొక కీర్తనయందు—కుళ్లును నీ పరిశుద్ధుని చూడ
నియ్యవని చెప్పుతున్నాడు. అయినప్పటికిన్ని దా ౩౬
వీదు తన తరము వారికి దేవుని చిత్తప్రకారము
సేవ చేసి నిద్రపోయి తన పితృలయొద్దికి చేర్చబడి
కుళ్లును చూచెను అయితే దేవుడు లేపిన వాడు ౩౭
కుళ్లును చూడలేదు. కాబట్టి సహోదరులైన ౩౮
మనుష్యులారా యీయన మూలముగా పాపక్షమ
ప్రకటించబడుతున్నదనిన్ని మీరు మోశేయొక్క ౩౯
ఆజ్ఞా ప్రమాణమువల్ల వేటినుంచి నీతిమంతులుగా
యెంచబడలేక పోతిరో వాటియన్నిటినుంచిన్ని
ఆయనయందు విశ్వసించే ప్రతివాడున్ను నీతిమం
తుడుగా యెంచబడుననిన్ని మీకు తెలియబడును
గాక. కాబట్టి ప్రవక్తలగ్రంథమందు చెప్పబడి ౪౦
నది మీ మీదికి రాకుండా చూచుకొనండి అది ౪౧
యేదంటే—తిరస్కరించే వారలారా చూడండి
ఆశ్చర్యపడండి నశించండి యెందుకంటే మీ దిన
ములలో నేను వొక కార్యము జరిగింతును. ఆ
కార్యమును వొకడు మీకు వివరించినప్పటికిన్ని
మీరు విశ్వసించరు అని పలికెను. యూదులు ౪౨
సునగోగులోనుంచి వెళ్లుతూ వున్నప్పుడు యీ
వాక్యములను మరసటి సబ్బాతుయందు తమతో
చెప్పవలెనని వేడుకొనిరి.

సంఘము విడిచిపోయిన తరువాత యూదుల ౪౩
లోనున్న యూదుల మతమందు చేరిన భక్తులలో
నున్న అనేకులు పౌలునున్ను బర్నబానున్ను వెం
బడించిరి. వీరు వారితో మాట్లాడుతూ దేవుని
కృప యందు నిలుకడగా వుండుటకు వారిని ప్రేరే
పించిరి. మరసటి సబ్బాతు యందు కొంచెము ౪౪
తక్కువ పట్టణమంతా దేవుని వాక్యము వినుటకు
కూడివచ్చెను. అయితే యూదులు సమూహము ౪౫
లను చూచినప్పుడు మత్సరముతో నిండుకొని
యెదురాడుతూ దూషిస్తూ పౌలువల్ల చెప్పబడిన
వాటికి విరోధముగా మాట్లాడిరి. అప్పుడు పౌ ౪౬
లున్ను బర్నబాయున్ను ధైర్యము తెచ్చుకొని పలి
కినదేమంటే—దేవుని వాక్యము మొదట మీకు
చెప్పుట అగత్యమై యుండెను అయితే మీరు దాని

* లేక, పుట్టించి.

తోసివేసి మిమ్మును మీరు నిత్యజీవమునకు అయో
గ్యులుగా యెంచుకొనుటవల్ల యిదుగో మేము అన్య
౪౭ జనుల తట్టు తిరుగుతున్నాము యెందుకంటే—నీవు
భూమ్యంతము వరకున్ను రక్షణార్థముగా వుండు
టకు నిన్ను అన్యజనులకు వెలుగుగా వుంచితినని
ప్రభువు చెప్పుతూ మాకు ఆజ్ఞాపించియున్నాడని
౪౮ పలికిరి. అన్యజనులు దాని విని సంతోషించి
ప్రభువుయొక్క వాక్యమును మహిమపరిచిరి. మ
రిన్ని నిత్య జీవమునకు నియమించబడిన వారందరు
౪౯ విశ్వసించిరి. మరిన్ని ప్రభువుయొక్క వాక్యము
౫౦ ఆ దేశమంతటా ప్రచురము చేయబడెను. అ
యితే యూదులు ఆ పట్టణముయొక్క గొప్పవారి
నిన్ని భక్తి మర్యాదలు గల స్త్రీలనున్ను రేపి పౌలు
కున్ను బర్నబాకున్ను విరోధముగా హింస కలుగ
జేసి వారిని తమ ప్రాంతములనుంచి వెళ్లగొట్టిరి.
౫౧ అయితే వారు తమ పాద ధూళిని వారి యెదుట
౫౨ సాక్ష్యముగా దులిపి ఈకొనియకు వచ్చిరి. అప్పు
డు శిష్యులు ఆనందముతోనున్ను పరిశుద్ధాత్మతో
నున్ను నిండుకొనిరి.

## ౧౪ పర్వము.

ఈకొనియలో జరిగినదేమంటే వారిద్దరు
కూడా యూదుల సునగోగులో ప్రవేశించి యూ
దులలోనున్ను హెల్లేనీయులలోనున్ను అనేకులు
౨ విశ్వసించేలాగున మాట్లాడిరి. అయితే అవిశ్వాసు
లైన యూదులు అన్యజనులను పురికొలిపి సహో
దరులకు విరోధముగా వారి మనస్సులలో పగ
౩ పుట్టించిరి గనుక వారు అక్కడ బహు కాలము
గడిపి ప్రభువుయందు ధైర్యముగా మాట్లాడుతూ
వుండిరి. ఆయన సూచకములున్ను అద్భుతములున్ను
వారి చేతులవల్ల చేయబడనిచ్చి తన కృపావాక్య
౪ మునకు సాక్ష్యమిస్తూ వుండెను. అప్పుడు పట్ట
ణపు సమూహము విభాగించబడి కొందరు యూ
దుల పక్షముగానున్ను కొందరు అపొస్తలుల పక్ష
౫ ముగానున్ను వుండిరి. మరిన్ని వారిని అవమా
నించి రాళ్లతో కొట్టుటకు తమ అధికారులతో
కూడిన అన్యజనులకున్ను యూదులకున్ను పుట్టే
౬ కము కలిగినప్పుడు వారు దాని తెలుసుకొని లుక
వునియ దేశములో వున్న లుస్త్రకున్ను దెర్బే
౭ కున్ను చుట్టూ వున్న ప్రాంతమునకున్ను పారిపోయి
అక్కడ సువార్తను ప్రకటిస్తూ వుండిరి.
౮ లుస్త్రలో బలహీన పాదములు గల వొక
మనుష్యుడు కూర్చుండి యుండెను. అతడు తల్లి
గర్భమునుంచి కుంటివాడై యున్నడున్ను నడువ
లేదు. అతడు పౌలు మాట్లాడుట వింటూ వుం
డెను. ఇతడు అతని వైపు తేరిచూచి స్వస్థత ౯
పొందుటకు అతనికి విశ్వాసము కలుగుట చూచి—
నీ పాదములు మోపి తిన్నగా నిలువుమని కంఠ ౧౦
మెత్తి గొప్ప శబ్దముతో పలికినప్పుడు అతడు యె
గిరి నడిచెను. జనసమూహములు పౌలు చేసిన
దాని చూచి—దేవుండ్లు మనుష్య రూపముగా మా ౧౧
యొద్దికి దిగివచ్చి యున్నారని లుకవుని భాష
తో కంఠమెత్తి పలికి బర్నబాను ద్యుపతి అనిన్ని ౧౨
ముఖ్యమైన వక్తయైనందున పౌలును హెర్మే అనిన్ని
పిలిచెను. అప్పుడు వారి పట్టణమునకు యెదు ౧౩
రుగా వున్న ద్యుపతి యొక్క పూజారి యెద్ల
నున్ను పూదండలనున్ను ద్వారముల యొద్దికి తీసు
కొని వచ్చి సమూహముతో కూడా బలి నర్పించ
వలెనని యుండెను. అయితే అపొస్తలులైన బర్న ౧౪
బాయున్ను పౌలున్ను దీని విని తమ వస్త్రములు
చించుకొని—మనుష్యులారా మీరు యెందుకు ౧౫
వీటిని చేస్తున్నారు మేము కూడా మీ వంటి గుణ
ములు గల మనుష్యులమై యుండి మీరు యీ వ్య
ర్థమైన వాటిని విడిచి ఆకాశమునున్ను భూమి
నిన్ని సముద్రమునున్ను వాటిలో వుండే సమస్త
మునున్ను సృష్టించిన జీవముగల దేవుని తట్టు తిరగ
వలెనని మీకు సువార్త ప్రకటిస్తున్నాము. ఆయన
గత కాలములలో సమస్త ప్రజలను తమ తమ ౧౬
మార్గములయందు నడువనిచ్చెను. అయినప్పటి ౧౭
కిన్ని ఆయన ఆకాశమునుంచి మనకు వర్షమునున్ను
పండే ఋతువులనున్ను దయచేస్తూ ఆహారముతో
నున్ను సంతోషముతోనున్ను మన హృదయములను
నింపుతూ మేలు చేసుటవల్ల తన్ను గురించి సాక్ష్య
మివ్వక వుండ లేదని కంఠమెత్తి చెప్పుతూ బయిలు
దేరి సమూహములోకి చొరబడిరి. వారు వీటిని ౧౮
చెప్పుతూ తమకు బలినర్పించకుండా సమూహము
లను ప్రయాసముతోనే నిలిపిరి. అయితే అంతి ౧౯
యొకైయనుంచిన్ని ఈకొనియనుంచిన్ని యూదులు
వచ్చి సమూహములను తమ పక్షముగా చేసుకొని
పౌలును రాళ్లతో కొట్టి అతడు చనిపోయెనని
తలంచి పట్టణపు వెలపటికి యీడ్చిరి. అయితే ౨౦
శిష్యులు అతని చుట్టూ నిలిచి యున్నప్పుడు అతడు
లేచి పట్టణములో ప్రవేశించి మరునాడు బర్న
బాతో కూడా దెర్బేకు బయిలుదేరెను. వారు ౨౧
ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను
శిష్యులుగా చేసుకొన్న తరువాత లుస్త్రకున్ను

ఈకొనియకున్ను అంతియొకైయకున్ను తిరిగి వచ్చి
శిష్యుల ప్రాణములను స్థిరపరిచి విశ్వాసమందు
౨౨ నిలుకడగా వుండ వలెననిన్ని అనేక శ్రమలవల్ల
మనము దేవుని రాజ్యములో ప్రవేశించ వలెననిన్ని
౨౩ వారికి బోధపరిచిరి. మరిన్ని వారి కొరకు ప్రతి
సంఘమందున్ను పెద్దలను నియమించి వుపవాస
ముతో ప్రార్థన చేసి వారు విశ్వసించిన ప్రభు
౨౪ వుకు వారిని అప్పగించిరి. తరువాత పిసిదియ
దేశమంతటా సంచరించి పంఫులియకు వచ్చిరి.
౨౫ మరిన్ని పెర్గేలో వాక్యము చెప్పి అత్తలైయకు
౨౬ వెళ్లి వోడెక్కి అక్కడనుంచి తాము నెరవేర్చిన
పని నిమిత్తము దేవుని కృపకు అప్పగించబడి విడి
చిన అంతియొకైయకు వచ్చి సంఘమును సమకూర్చి
౨౭ దేవుడు తమకు తోడై చేసిన వాటినిన్ని ఆయన
అన్యజనుల కొరకు విశ్వాసపు ద్వారము తెరిచెన
౨౮ విన్ని వారికి తెలిపిరి. తరువాత అక్కడ శిష్యుల
యొద్ద బహు కాలము గడిపిరి.

## ౧౫ పర్వము.

అయితే కొందరు యూదైయనుంచి వచ్చి—
మీరు మోశేయొక్క ఆచారము చొప్పున సున్నతి
పొందకుంటే రక్షించబడ లేరని సహోదరులకు
౨ బోధిస్తూ వుండిరి. కాబట్టి పౌలుకున్ను బర్న
బాకున్ను వారితో కొంచెము కాని తర్కమున్ను
వివాదమున్ను కలిగినప్పుడు యీ వివాదమును గు
రించి పౌలునున్ను బర్నబానున్ను తమలో వేరే
కొందరినిన్ని యెరూశలేములో వున్న అపొస్తలుల
యొద్దికిన్ని పెద్దల యొద్దికిన్ని వెళ్ల వలెనని నిర్ణయిం
౩ చిరి గనుక వారు సంఘమువల్ల సాగనంపబడి ఫేనీ
కేసమరైయ దేశముల ద్వారా వెళ్లుతూ అన్యజ
నులు (దేవుని తట్టు) మళ్లుకొనుట వివరించుట వల్ల
సహోదరులందరికిన్ని మహా సంతోషము కలుగ
౪ చేసిరి. అయితే వారు యెరూశలేముకు వచ్చి సం
ఘము వల్లనున్ను అపొస్తలుల వల్లనున్ను పెద్దల వల్ల
నున్ను చేర్చుకొనబడి దేవుడు తమకు తోడై యే
౫ లాటి వాటిని చేసెనో వాటిని తెలిపిరి. అయితే
ఫరిసైయుల మతస్థులలో విశ్వసించిన కొందరు లేచి
వారికి సున్నతి చేయ వలెననిన్ని వారికి మోశే
యొక్క ఆజ్ఞా ప్రమాణము గైకొనుటకు ఆజ్ఞాపించ
౬ వలెననిన్ని చెప్పిరి. అప్పుడు అపొస్తలులున్ను
పెద్దలున్ను యీ మాటను గురించి ఆలోచన చేసే
౭ కొరకు కూడి వచ్చిరి. బహు వివాదము జరిగిన
తరువాత పేతురు లేచి—సహోదరులైన మనుష్యు
లారా అనేక దినముల కిందట దేవుడు అన్యజనులు
నా నోట సువార్త వాక్యము విని విశ్వసించే
లాగున మనలో యేర్పరుచుకొన్నాడని మీకు
తెలుసును. మరిన్ని హృదయములను యెరిగే దేవు ౮
డు మనకు యేలాగో ఆలాగే వారికిన్ని పరిశు
ద్ధాత్మను దయచేసి వారికి సాక్ష్యమిచ్చెను. మరి ౯
న్ని వారి హృదయములను విశ్వాసమువల్ల శుద్ధపరిచి
మనకున్ను వారికిన్ని యే భేదమైనా చేయలేదు
గనుక మన పితృలైనా మనమైనా వహించలేనటు ౧౦
వంటి కాడి శిష్యుల మెడమీద పెట్టి మీరు యెం
దుకు దేవుని శోధిస్తున్నారు. అయితే ప్రభువైన ౧౧
యేసుక్రీస్తు కృపచేత వారు యేలాగో ఆలాగే
మనమున్ను రక్షణ పొందుదుమని నమ్ముతున్నాము
అని వారితో పలికెను.

అప్పుడు సమూహమంతా వూరుకొని బర్నబా ౧౨
యున్ను పౌలున్ను తమ ద్వారా దేవుడు అన్యజను
లలో చేసిన గురుతులనున్ను అద్భుతములనున్ను
వివరించుట ఆలకించెను. వారు చాలించిన తరు ౧౩
వాత యాకోబు ప్రత్యుత్తరముగా మాట్లాడినదేమం
టే—సహోదరులైన మనుష్యులారా నా మాట ౧౪
వినండి. దేవుడు తన నామము కొరకు అన్యజను
లలోనుంచి జనము యేర్పరుచుకొనుటకు వారిని
యేలాగు మొదట కటాక్షించెనో దాని సీమోను*
వివరించి యున్నాడు. ఇందుకు ప్రవక్తల వాక్య ౧౫
ములు సరిపడుతున్నవి యేమంటే—మనుష్యులలో ౧౬
కడమ వారున్ను నా నామము యెవరి మీద పిలువ
బడునో ఆ సమస్తమైన అన్యజనులున్ను ప్రభువు ౧౭
ను వెతికే నిమిత్తము నేను వీటి తరువాత మళ్లీవచ్చి
పడిపోయిన దావీదు గుడారము తిరిగీ కట్టి దాని
పాడైన వాటిని తిరిగీ కట్టి దాని నిలువబెట్టుదునని
వీటినన్నిటినిన్ని చేసే ప్రభువు చెప్పుతున్నాడని
వ్రాయబడియున్నది. అనాదినుంచి దేవునికి తన ౧౮
క్రియలన్నిన్ని తెలిసియున్నవి. కాబట్టి అన్యజను ౧౯
లలోనుంచి దేవుని తట్టు తిరుగుతూవున్న వారిని
మనము కష్టపెట్టక విగ్రహముల అపవిత్రమైన వా
టినిన్ని జారత్వమునున్ను గొంతుక పిసుకుటవల్ల ౨౦
చచ్చినవాటినిన్ని రక్తమునున్ను విసర్జించుటకు
వారికి వ్రాసి ఆజ్ఞాపించవలెననిన్ని నాకు తోస్తు
న్నది యెందుకంటే సునగోగులో ప్రతి సబ్బాతున ౨౧
మోశే చదువబడుటవల్ల పూర్వపు తరమునుంచి

* లేక, సుమెయోను.

అతని ప్రకటించేవారు ప్రతి పట్టణములోనున్న
వున్నారని పలికెను.
౨౨ అప్పుడు తమలో యేర్పరచబడినటువంటిన్ని
సహోదరులలో శ్రేష్ఠులైనటువంటిన్ని బర్నబా
అని మారు పేరుగల యూదానున్ను సీలనున్ను
పౌలు బర్నబాయనే వారితో కూడా అంతియొ
కైయకు పంపుట అపొస్తలులకున్ను పెద్దలకున్ను
౨౩ సంఘమంతటికిన్ని యుక్తమని తోచెను. వీరు వ్రాసి
వారిచేత పంపినదేమంటే—అపొస్తలులున్ను పెద్ద
లున్ను* సహోదరులున్ను అంతియొకైయలోనున్న
సురియలోనున్ను కిలికియలోనున్ను వుండే అన్యజ
౨౪ నులైన సహోదరులకు శుభము. మేము ఆజ్ఞాపిం
చని కొందరు మా యొద్దనుంచి వెళ్లి మిమ్మును మాట
లవల్ల కలత పరిచి మీరు సున్నతి పొంది ఆజ్ఞా
ప్రమాణము గైకొన వలెనని చెప్పి మీ మనస్సులను
౨౫ చెరుపుతున్నారని మేము విని యున్నాము గనుక
మన ప్రభువైన యేసుక్రీస్తు పేరు కొరకు తమ
౨౬ ప్రాణములను అప్పగించిన బర్నబాయున్ను పౌలు
న్ను అనే మన ప్రియులతో కూడా యేర్పరచబడిన
మనుష్యులను మీ యొద్దికి పంపుటకు యేక మనస్సు
౨౭ తో కూడిన మాకు యుక్తమని తోచెను గనుక యూ
దానున్ను సీలనున్ను పంపి యున్నాము. వారు
కూడా నోటి మాటలవల్ల వీటిని మీకు తెలియచే
౨౮ తురు యెందుకంటే విగ్రహములకు అర్పించబడిన
౨౯ వాటినిన్ని రక్తమున్ను గొంతుక పిసుకుటవల్ల
చచ్చినవాటినిన్ని జారత్వమున్ను విసర్జించవలె
ననే యీ అవశ్యమైన వాటికంటే యెక్కువగా
యే భారమైనా మీ మీద వేయ కూడదనుట పరి
శుద్ధాత్మకున్ను మాకున్ను యుక్తమని తోచెను.
వాటినుంచి మిమ్మును మీరు కాపాడుకొంటే బాగా
ప్రవర్తించే వారవుదురు. మీకు క్షేమము కలు
గును గాకని వ్రాసిరి.
౩౦ వీరు సెలవు పుచ్చుకొని అంతియొకైయకు వచ్చి
౩౧ సమూహము సమకూర్చి ఆ వుత్తరమిచ్చిరి. వారు
దాని చదువుకొని ఆ యాదరణవల్ల† సంతోష
౩౨ పడిరి. మరిన్ని యూదాయున్ను సీలయున్ను
తాము కూడా ప్రవక్తలై చాలా మాటలవల్ల సహో
౩౩ దరులకు బోధించి స్థిరపరిచిరి. వారు అక్కడ
కొంత కాలము వుండి సహోదరుల యొద్దనుంచి
సమాధానముతో అపొస్తలుల యొద్దికి వెళ్లుటకు
౩౪ సెలవు పుచ్చుకొనిరి అయితే అక్కడ నిలిచి యుం
డుట సీలకు యుక్తమని తోచెను అయితే పౌలున్ను ౩౫
బర్నబాయున్ను వారితో కూడా వేరే అనేకులు
న్ను ప్రభువుయొక్క వాక్యమును బోధిస్తూ సువా
ర్తను ప్రకటిస్తూ అంతియొకైయలో నిలిచిరి.
కొన్ని దినములు అయిన పిమ్మట పౌలు—మనము ౩౬
యే పట్టణములలో ప్రభువుయొక్క వాక్యమును
తెలియ చేసి యున్నామో ఆ ప్రతి పట్టణములో
వున్న సహోదరుల యొద్దికి మనము తిరిగి వెళ్లి
వారు యేలాగు వున్నారో చూతామని బర్నబా
తో చెప్పెను. అప్పుడు మర్కనే మారుపేరు ౩౭
గల యోహానును వెంటబెట్టుకొని వెళ్లుటకు బర్న
బాకు మనస్సు వుండెను. అయితే పౌలు పంఫు ౩౮
లియలో తమ్మును విడిచి పని కొరకు తమతో కూ
డా రాకపోయిన వాని వెంటబెట్టుకొని వెళ్ల తగ
దని తలంచెను. అందువల్ల వారు వొకని వొకడు ౩౯
విడిచి వేరై యుండేలాగున వారిలో తీక్ష్ణ వివా
దము కలిగెను. అప్పుడు బర్నబా మర్కును
వెంటబెట్టుకొని వోడెక్కి కుప్రకు వెళ్లెను. అ ౪౦
యితే పౌలు సీలను యేర్పరుచుకొని సహోదరుల
చేత దేవుని దయకు అప్పగించబడి బయలుదేరి ౪౧
సంఘములను స్థిరపరుస్తూ సురియ కిలికియ దేశ
ముల ద్వారా సంచరిస్తూ వుండెను.

## ౧౬. పర్వము.

తరువాత ఆయన దెర్బేకున్ను లుస్త్రకున్ను ౧
వచ్చెను. అప్పుడు యిదుగో విశ్వాసము గల
యూదురాలైన స్త్రీకిన్ని హెల్లేనీ పురుషునికిన్ని
కుమారుడైన తీమోథెయు అనే పేరు గల వొక
శిష్యుడు అక్కడ వుండెను. అతడు లుస్త్రలో ౨
నున్ను ఈకోనియలోనున్ను వున్న సహోదరుల
వల్ల మంచి పేరు పొందిన వాడై యుండెను.
పౌలు తనతో కూడా యితడు బయలుదేరి రావ ౩
లెనని కోరి ఆ స్థలములలో వున్న యూదుల నిమి
త్తము అతని పట్టుకొని అతనికి సున్నతి చేయిం
చెను యెందుకంటే అతని తండ్రి హెల్లేనీయు
డని అందరికిన్ని తెలుసును. వారు పట్టణముల ౪
ద్వారా వెళ్లుతూ యెరూశలేములో వున్న అపొస్త
లుల చేతనున్ను పెద్దల చేతనున్ను విధించబడిన
నిర్ణయములను గైకొనుటకు వారికి అప్పగించిరి.
అందువల్ల సంఘములు విశ్వాసమందు స్థిరపడి ౫
అనుదినమున్ను లెక్కకు మిక్కిలి హెచ్చాయెను.

* లేక, పెద్దలైన. † లేక, బోధవల్ల.

౬ అయితే వారు ఫ్రుగియ గలతియ దేశముల ద్వారా
వెళ్లి ఆసియలో వాక్యము చెప్పకుండా పరిశుద్ధా
త్మవల్ల నివారించబడి ముసియకు వచ్చి బిథునియకు
౭ వెళ్లుటకు ప్రయత్నము చేసిరి అయితే ఆత్మ వారిని
౮ వెళ్ల నివ్వ లేదు. అంతట వారు ముసియ దాటి
౯ త్రోయకు వచ్చిరి. అక్కడ రాత్రి వేళ పౌలుకు
దర్శనము కనిపించెను అదేమంటే మకెదొనియ
దేశస్థుడైన వొక మనుష్యుడు నిలిచి—నీవు మకె
దొనియకు వచ్చి మాకు సహాయము చేయుమని
౧౦ అతని వేడుకొంటూ వుండెను. అతడు ఆ దర్శ
నమును చూచినప్పుడు వారికి సువార్తను తెలుపు
టకు ప్రభువు మమ్మును పిలిచియున్నాడని మేము
నిశ్చయించుకొని వెంటనే మకెదొనియకు బయలు
౧౧ దేరుటకు యత్నము చేస్తిమి. కాబట్టి మేము
త్రోయను విడిచి వొడెక్కి తిన్నగా సమొత్రా
కేకున్ను మరునాడు నెయపొలికిన్ని వెళ్లి అక్కడి
౧౨ నుంచి ఫిలిప్పీకు వస్తిమి. మకెదొనియ దేశపు ఆ
భాగములో అది మొదటి పట్టణమున్ను కొలోని
౧౩ యున్నై యున్నది. మేము కొన్ని దినములు ఆ
పట్టణములోనే వుండి సబ్బాతు వారమున ద్వార
ములనుంచి బైలుదేరి వాడికె చొప్పున ప్రార్థన
నా స్థలము వున్న నదీ తీరమునకు వచ్చి కూర్చుండి
కూడివచ్చిన స్త్రీలతో మాట్లాడుతూ వుంటిమి.
౧౪ అప్పుడు థూత్రు పట్ణపు బట్టలు అమ్మే థుయతైరు
పట్టణపు లూదియ అనే దైవ భక్తిగల ఒక స్త్రీ
వింటూ వుండెను. పౌలువల్ల చెప్పబడుతూ వున్న
వాటియందు లక్ష్యపెట్టేటందుకు ప్రభువు ఆమె
౧౫ హృదయమును తెరచెను. ఆమెయున్ను ఆమె
యింటివారున్ను స్నానము పొందినప్పుడు ఆమె-
మీరు నన్ను ప్రభువు యందు విశ్వాసము గలదా
నని యెంచితే నా యింట ప్రవేశించి యుం
డండని వేడుకొని మమ్మును బలవంతము చేసెను.
౧౬ తరువాత మేము ప్రార్థనా స్థలమునకు వెళ్లు
తూ వుండగా జరిగినదేమంటే పుథోననే ఆత్మగలదై
సోదె చెప్పుటవల్ల తన యజమానులకు బహు లా
భము కలుగచేస్తూ వున్న వొక చిన్నది మాకు యె
౧౭ దురుగా వచ్చెను. ఆమె పౌలునున్ను మమ్మును
న్ను వెంబడించి—ఈ మనుష్యులు సర్వోన్నతుడైన
దేవుని సేవకులున్ను మనకు రక్షణ మార్గము
తెలిపే వారునై యున్నారని కంఠమెత్తి పలికెను.
౧౮ ఈలాగు అనేక దినములు చేస్తూ వుండెను గనుక
పౌలు దుఃఖపడి తిరిగి—నీవు ఆమెలోనుంచి బైటికి
వెళ్లుటకు యేసు క్రీస్తు పేరట నీకు ఆజ్ఞాపిస్తున్నా

నని ఆ యాత్మతో చెప్పెను. అది ఆ నిమిషమందే
బయిటికి వెళ్లెను. అయితే ఆమె యజమానులు ౧౯
తమ ఆదాయపు నిరీక్షణ బయిలు వెళ్లిపోవుట
చూచి పౌలునున్ను సీలనున్ను పట్టుకొని చావడి ౨౦
లోవున్న అధికారులయొద్దికి యీడ్చుకొని పోయిరి.
మరిన్ని ఆ సేనాధిపతులయొద్దికి వారిని తీసుకొని
వచ్చి—ఈ మనుష్యులు యూదులై యుండి మన
పట్టణము గలిబిలి చేసి రోమీయులమైన మనము ౨౧
అంగీకరించుటకున్ను చేయుటకున్ను కూడని మర్యా
దలను వుపదేశిస్తున్నారని చెప్పిరి. అప్పుడు ౨౨
జనసమూహము వారికి విరోధముగా కూడి లేచె
ను. మరిన్ని సేనాధిపతులు వారి వస్త్రములు
లాగివేసి వారిని బెత్తములతో కొట్టుటకు ఆజ్ఞాపిం
చిరి. వారిని చాలా దెబ్బలు కొట్టి చెరసాలలో ౨౩
వేసి వారిని భద్రముగా కాచుకొన వలెనని చెర
సాల కాపరికి ఆజ్ఞాపించిరి. అతడు అటువంటి ౨౪
ఆజ్ఞను పొంది వారిని లోపటి చెరసాలలోవుంచి
వారి కాళ్లకు బొండ వేసి బిగించెను. అయితే ౨౫
మధ్య రాత్రి వేళ పౌలున్ను సీలయున్ను దేవుని
గూర్చి ప్రార్థిస్తూ కీర్తనలు పాడుతూ వుండిరి.
వాటిని ఖయిదీలు ఆలకిస్తూ వుండిరి. అయితే ౨౬
అకస్మాత్తుగా చెరసాల పునాదులు వణికేలాగున
మహా భూకంపము కలిగెను వెంటనే తలుపులన్ని
తెరవబడెను అందరి బంధకములు వూడెను. అం ౨౭
తలో చెరసాల కాపరి మేలుకొని చెరసాల తలు
పులన్ని తెరవబడుట చూచి ఖయిదీలు పారిపోయి
రని తలంచి కత్తి దూసి తన్ను చంపుకొనబోతూ
వుండెను. అయితే పౌలు—నీకు నీవే కీడు చేసు ౨౮
కొనవద్దు యెందుకంటే మేమందరమూ యిక్కడనే
వున్నామని మహా శబ్దముతో పలికెను. అప్పుడు ౨౯
అతడు దీపములు అడిగి లోపటికి దుమికి వచ్చి
వణకుతూ పౌలుకున్ను సీలకున్ను సాగిలపడి వా
రిని వెలపటికి తీసుకొని వచ్చి—ప్రభువులారా ౩౦
రక్షించబడుటకు నేనేమి చేయ వలెనని పలికెను.
అందుకు వారు—ప్రభువైన యేసుక్రీస్తుయందు ౩౧
విశ్వాసముంచుము అప్పుడు నీవున్ను ఆలాగు నీ
యింటివారున్ను రక్షించబడుదురని పలికి అతని ౩౨
కిన్ని అతని యింటిలో వున్న వారికందరికిన్ని ప్ర
భువుయొక్క వాక్యము చెప్పిరి. అప్పుడు అతడు ౩౩
ఆ రాత్రిలో ఆ గడియనే వారిని తీసుకొని వెళ్లి
వారి దెబ్బల గాయములను కడిగి అతడున్ను అతని
వారందరున్ను అప్పుడే స్నానము పొందిరి. మ ౩౪
రిన్ని అతడు వారిని తన యింటికి తోడుకొని

వచ్చి భోజనము పెట్టి తన యింటి వారందరితో
కూడా దేవునియందు విశ్వాసముంచి సంతోషప
౩౫ డెను. అయితే వుదయమైనప్పుడు సేనాధిపతు
లు—ఆ మనుష్యులను వదిలి వేయుమని చెప్పుటకు
౩౬ వేత్రధరులను పంపిరి. అప్పుడు చెరసాల కాపరి
యీ మాటలు పౌలుకు తెలిపెను యేలాగంటే—
మీరు వదిలివేయబడుటకు సేనాధిపతులు (ఆజ్ఞ)
పంపియున్నారు గనుక మీరు యిప్పుడు బయిలు
౩౭ దేరి సమాధానముగా వెళ్లండనెను. అయితే పౌ
లు—వారు న్యాయము విచారించక రోమీయుల
మైన మమ్మును బహిరంగముగా కొట్టించి చెరసా
లలో వేయించి యిప్పుడు మమ్మును రహస్యముగా
వెలికి తోలివేస్తున్నారా—అలాగు కాదు వారేవచ్చి
మమ్మును వెలపటికి తీసుకొని వెళ్లవలెనని పలికెను.
౩౮ అప్పుడు ఆ వేత్రధరులు యీ మాటలను సేనాధి
పతులకు తెలిపిరి. వారు రోమీయులై యున్నా
౩౯ రని విని భయపడి వచ్చి వారిని బతిమాలుకొని
వెలపటికి తీసుకొని వెళ్లి పట్టణములోనుంచి బైలు
౪౦ వెళ్లుటకు వారిని వేడుకొనిరి. తరువాత వారు
చెరసాలలోనుంచి వెలపటికి వచ్చి లూదియ యిం
టిలోకి వెళ్లి సహోదరులను చూచి వారిని బో
ధించి* బయిలుదేరిరి.

## ౧౭ పర్వము.

వారు అంఫిపొలి అపొల్లోనియ పట్టణముల
ద్వారా వెళ్లి థెస్సలోనీకకు వచ్చిరి. అక్కడ
౨ యూదుల సునగోగు వుండెను గనుక పౌలు తన
మర్యాద చొప్పున వారి యొద్ద ప్రవేశించి—క్రీస్తు
౩ శ్రమపడి చనిపోయిన వారిలోనుంచి లేవ వలసి
యుండెననిన్ని నేను మీకు తెలియజేసే యేసే ఆ
క్రీస్తయి యున్నాడనిన్ని తేటగా వివరిస్తూ లేఖన
ములలో మాటలెత్తి వారితో మూడు సబ్బాతులు
౪ తర్కిస్తూవుండెను. అప్పుడు వారిలో కొందరు
న్ను భక్తిగల హెల్లేనీయులలో చాలామందిన్ని
శ్రేష్ఠులైన స్త్రీలలో అనేకులున్ను విశ్వసించి పౌ
లుతోనున్ను సీలతోనున్ను కలుపబడిరి.
౫ అయితే విశ్వసించని యూదులు అసూయ
పడి బద్ధకులలో కొందరు దుష్టులను చేచుర్కొని
గుంపు కూర్చి పట్టణము గలిబిలి చేసి యాసోను
యింటి మీద పడి వారిని జనము యొద్దికి తీసు
౬ కొని వచ్చుటకు యత్నము చేసిరి. అయితే వా
రిని కనుగొనలేక యాసోనునున్ను సహోదరులైన
కొందరినిన్ని ఆ పట్టణపు అధికారుల యొద్దికి యీ
డ్చుకొని పోయి—భూలోకమును తలకిందు చేసిన
వీరు యిక్కడికిన్ని వచ్చి యున్నారు. యా ౭
సోను వారిని చేర్చుకొని యున్నాడు. వీరందరు
యేసు అనే మరి యొకడు రాజై యున్నాడని చెప్పి
కైసరుయొక్క ఆజ్ఞలకు విరోధముగా నడుస్తున్నా
రని కేకలు వేసిరి. వారు యీ మాటలు వినిన ౮
జనసమూహమునున్ను పట్టణపు అధికారులనున్ను
కలతపెట్టిరి. వారు యాసోను యొద్దనున్ను కడమ ౯
వారి యొద్దనున్ను జామీను పుచ్చుకొని వారిని
వదిలి వేసిరి.

వెంటనే సహోదరులు రాత్రి వేళ పౌలునున్ను ౧౦
సీలనున్ను బెరేయకు పంపించిరి. వారు వచ్చి
యూదుల సునగోగులో ప్రవేశించిరి. వీరు థెస్స ౧౧
లోనీకేలో వున్న వారి కంటే సద్గుణము గల
వారై యుండిరి యెందుకంటే వారు మనస్ఫూ
ర్తిగా వాక్యమును అంగీకరించి ఆ సంగతులు
ఆలాగు వున్నవేమో అని ప్రతి దినమున్ను లేఖన
ములను శోధిస్తూ వుండిరి గనుక వారిలో అనేకు ౧౨
లున్ను ఘనము గల హెల్లేనీ స్త్రీలలోనున్ను పురు
షులలోనున్ను చాలామందిన్ని విశ్వసించిరి. అ ౧౩
యితే బెరేయలో దేవుని వాక్యము పౌలువల్ల
ప్రకటించబడుతూ వున్నదని థెస్సలోనీకే పట్టణ
స్థులైన యూదులు తెలుసుకొని వచ్చి అక్కడను
న్ను సమూహములను రేపిరి. వెంటనే సహో
దరులు పౌలును సముద్రముయొద్దికి వెళ్లనంపిరి.
అయితే సీలయున్ను తిమొథెయున్ను అక్కడ ౧౪
యింకా నిలిచిరి. అప్పుడు పౌలును సాగనంప ౧౫
వెళ్లిన వారు అతని అథేనై మట్టుకు తీసుకొని వచ్చి
సీలయున్ను తిమొథెయున్ను శక్యమైనంత శీఘ్ర
ముగా తన యొద్దికి రా వలెననే ఆజ్ఞను పొంది
బయిలుదేరి పోయిరి.

అయితే అథేనైలో పౌలు వారి కొరకు కని ౧౬
పెట్టుతూ వుండి ఆ పట్టణము విగ్రహములతో
నిండి యుండుట చూచినప్పుడు అతని ఆత్మ అతని
లో మండిపడెను గనుక సునగోగులో యూదు ౧౭
లతోనున్ను భక్తిగల వారితోనున్ను ప్రతి దినమున
సంత వీధిలో కలుసుకొనే వారితోనున్ను తర్కి
స్తూ వుండెను. అప్పుడు ఎపికూరీయులలోనున్ను ౧౮
స్తోయికులలోనున్ను వున్న కొందరు విద్వాంసులు
అతనితో యెదురాడిరి. కొందరు—ఈ వదరు

* లేక, ఆదరించి.

బోతు యేమి పలుకునో అనిన్ని మరికొందరు
వీడు అన్య దేవతలను తెలిపే వాడుగా కనుబడుతు
న్నాడనిన్ని పలికిరి యెందుకంటే అతడు యేసును
గురించిన్ని పునరుత్థానమును గురించిన్ని సువార్తను
౧౯ వారికి ప్రకటించెను. కాబట్టి వారు అతని పట్టు
కొని అంగారకుని కొండకు * తీసుకొని వెళ్లి—నీవు
చెప్పుతున్న యీ నూతన బోధ యేమిటో మేము
౨౦ తెలుసుకొన వచ్చునా యెందుకంటే కొన్ని ఆశ్చ
ర్యమైన సంగతులను మా చెవులకు వినిపిస్తున్నావు
గనుక వీటి భావము యేమిటో మేము తెలియ
౨౧ కోరుతున్నామని పలికిరి. అయితే అథేనైయు
లందరికిన్ని అక్కడి పరవాసులకున్ను క్రొత్తదేదైనా
చెప్పుటకున్ను వినుటకున్ను గాక వేరే దేనికిన్ని
సావకాశము లేదు.

౨౨ అప్పుడు పౌలు అంగారకుని కొండ మధ్యను
నిలిచి చెప్పినదేమంటే—అథేనైయులైన మనుష్యు
లారా మీరు సమస్త విషయములయందు అతిభక్తి
౨౩ గలవారై యున్నారని నాకు కనుబడుతున్నది యెం
దుకంటే నేను సంచరిస్తూ మీ ఆరాధనములు†
చూస్తూ వుండగా వొక బలిపీఠమున్ను అగుపడెను
దాని మీద—తెలియబడని దేవునికి అని వ్రాయ
బడెను. కాబట్టి మీరు యెవని తెలియక ఆరాధి
స్తున్నారో వానినే నేను మీకు తెలియ చేస్తున్నా
౨౪ ను. జగత్తున్ను అందులో వున్న సమస్తమున్ను
నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకున్ను భూ
మికిన్ని ప్రభువై యున్నందున హస్తకృతములైన
౨౫ ఆలయములలో నివసించడు. మరిన్ని ఆయన
అందరికిన్ని జీవమున్ను వూపిరిన్ని సమస్తమున్ను
దయచేసేవాడైనందున తనకు యేదైనా కావలసినట్టు
౨౬ మనుష్యుల చేతులవల్ల సేవించబడడు. మరిన్ని యీ
వద్భూమి మీద కాపురముండుటకు ఆయన వొక్క
రక్తమువల్ల సకల దేశస్థులైన మనుష్యులను సృష్టించి
వారు వొక వేళ దేవుని తడువులాడి కనుగొందు
౨౭ రేమో అని ఆయనను వెతికే కొరకు ముందు నిర్ణ
యించబడిన కాలములనున్ను వారి నివాసస్థలము
యొక్క పొలిమేరలనున్ను యేర్పరిచెను. అయి
నప్పటికిన్ని ఆయన మనలో యెవనికైనా దూరము
౨౮ గా వుండలేదు యెందుకంటే మనము ఆయనవల్ల
బ్రతుకుతున్నాము చలిస్తున్నాము వుంటున్నాము.
అటువలె—యెందుకంటే మనము అతని సంతాన
మని మీ కవీశ్వరులలో కొందరున్ను చెప్పియు
౨౯ న్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై

యుండి మనుష్యుల చమత్కార కల్పనలవల్ల చెక్క
బడిన బంగారమునైనా వెండినైనా రాతినైనా దైవ
మును పోలియున్నదని తలంచ కూడదు. ఆ య ౩౦
జ్ఞాన కాలములను దేవుడు చూడనట్టుగా వుండెను.
అయితే యిప్పుడు అందరున్ను అంతటా మనస్సు
తిప్పుకొన వలెనని మనుష్యులకు ఆజ్ఞాపిస్తున్నాడు
యెందుకంటే తాను నియమించిన మనుష్యుని వల్ల ౩౧
న్యాయము చొప్పున భూలోకమునకు తీర్పు చేయ
బోయే దినము నిర్ణయించియున్నాడు. చనిపో
యిన వారిలోనుంచి ఆయనను లేపుటవల్ల అందరి
కిన్ని దీని నమ్ముటకు హేతువు అగుపరిచి యున్నా
డని పలికెను. వారు చనిపోయిన వారి పునరు ౩౨
త్థానమును గురించి విన్నప్పుడు కొందరు అపహాస్య
ము చేసిరి. మరి కొందరు—దీని గురించి నీవు
చెప్పేది మళ్లీ విందుమని పలికిరి. ఆలాగు వుం ౩౩
డగా పౌలు వారి మధ్యనుంచి వెళ్లెను. అయితే
కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసిం
చిరి. వారిలో అరియొపగీతుడైన దియొనుసియు ౩౪
న్ను దమరి అనే పేరుగల స్త్రీయున్ను వీరితో
కూడా మరి కొందరున్ను వుండిరి.

## ౧౮ పర్వము.

ఇవి యైన పిమ్మట పౌలు అథేనైనుంచి బయలు ౧
దేరి కొరింథుకు వచ్చెను. మరిన్ని యూదులందరు ౨
న్ను రోమేను విడిచి వెళ్ల వలెనని క్లౌది ఆజ్ఞాపిం
చినందున ఇతలియనుంచి క్రొత్తగా వచ్చియున్న
అకుల అనే పేరు గల పొంతులో పుట్టిన వొక
యూదునిన్ని అతని భార్యయైన ప్రిస్కిల్లనున్ను
చూచి వారి యొద్దికి వెళ్లెను. మరిన్ని వారు తమ ౩
వృత్తి ప్రకారము డేరాపని చేసే వారు గనుక అత
డున్ను ఆ పనివాడైనందున వారి యొద్దనిలిచి పని
చేస్తూ వుండెను. అయితే ప్రతి సబ్బాతు వారర ౪
మున ఆయన సునగోగులో తర్కిస్తూ యూదుల
కున్ను హెల్లేనీయులకున్ను ప్రేరేపిస్తూ వుండెను.
అయితే సీలయున్ను తిమొథెయున్ను మకెదొనియ ౫
నుంచి వచ్చినప్పుడు పౌలు తన ఆత్మయందు అత్యా
సక్తుడై యేసే క్రీస్తని యూదులకు సాక్ష్యమిస్తూ
వుండెను అయితే వారు యెదురాడి దూషించిన ౬
ప్పుడు ఆయన తన వస్త్రములు దులుపుకొని—
మీ రక్తము మీ తల మీద వుండును గాక నేను
పవిత్రుడనై యికమీదట అన్యజనుల యొద్దికి పో
దునని వారితో చెప్పి అక్కడనుంచి వెళ్లి దైవభక్తి

* లేక, కొండమీదనున్న సభకు. † లేక, దేవస్థానాదులను.

౭ గల యూస్తు అనే వొకని యింటికి వచ్చెను. అతని
౮ యిల్లు సునగోగుతో కలిసి యుండెను. అయితే
ఆ సునగోగు అధికారియైన క్రిస్పు తన యింటివా
రితో కూడా ప్రభువుయందు విశ్వాసముంచెను.
మరిన్ని కొరింథీయులలో అనేకులు విని విశ్వ
౯ సించి స్నానము పొందిరి. తరువాత ప్రభువు
రాత్రివేళ దర్శనమిచ్చి పౌలుతో—నీవు భయ
పడక మాట్లాడుము మౌనముగా వుండ వద్దు నేను
నీకు తోడై యున్నందున నీకు కీడు చేయుటకు
౧౦ నీ మీద వొకడున్ను పడడు యెందుకంటే యీ
పట్టణములో నాకు విస్తార జనము వున్నదని పలి
౧౧ కెను. అప్పుడు ఆయన వారిలో దేవుని వాక్య
మును బోధిస్తూ వొక సంవత్సరము మీద ఆరు
నెలలు అక్కడ నివసించెను.
౧౨ అయితే గల్లియోను అఖైయకు అధిపతియైన
ప్పుడు యూదులు యేక మనస్సుతో పౌలుకు
విరోధముగా లేచి న్యాయాసనము యొద్దికి అతని
౧౩ పట్టుకొని వచ్చి—వీడు ఆజ్ఞాప్రమాణమునకు వ్యతి
రిక్తముగా దేవుని ఆరాధించుటకు మనుష్యులను
౧౪ ప్రేరేపిస్తున్నాడని పలికిరి. అయితే పౌలు
నోరు తెరవబోతూ వున్నప్పుడు గల్లియోను—ఓ
యూదులారా యిది వొక అన్యాయమైనా కపట
దుష్కార్యమైనా కలిగినదైతే యుక్తము చొప్పున
౧౫ నేను మిమ్మును గూర్చి సహింతును. అయితే
యిది మాటలను గురించిన్ని పేళ్లను గురించిన్ని
మీ ఆజ్ఞాప్రమాణమును గురించిన్ని వివాదమైతే
మీరే దాని చూచుకొనండి యెందుకంటే యీలాటి
వాటిని గురించి న్యాయాధిపతినై యుండుటకు
౧౬ నాకు మనస్సు లేదని యూదులతో చెప్పి వారిని
౧౭ న్యాయాసనము యొద్దనుంచి తోలివేసెను. అప్పు
డు హెల్లేనీయులందరు సునగోగు అధికారియైన
సొస్థెనేను పట్టుకొని న్యాయాసనము యెదుట
కొట్టిరి అయితే గల్లియోను వీటిలో దేని గురించిన్ని
౧౮ శ్రద్ధ చేయలేదు. అయితే పౌలు యింకా బహు
దినములు అక్కడ నిలిచిన తరువాత సహోదరుల
వల్ల సెలవు పుచ్చుకొని తనకు మొక్కుబడి యు
న్నందున కెంక్రెయలో తల క్షౌరము చేయించుకొని
వోడనెక్కి సురియకు బయిలుదేరెను. ప్రిస్కిల్ల
అకుల అనే వారు ఆయనతో కూడా వుండిరి.
౧౯ ఆయన ఎఫెసుకు వచ్చి అక్కడ వారిని విడిచెను
అయితే ఆయన సునగోగులో ప్రవేశించి యూదు
౨౦ లతో తర్కిస్తూ వుండెను. వారు యింకా కొంత
కాలము తమ యొద్ద వుండుటకు ఆయనను వేడు
౨౧ కొన్నప్పుడు ఆయన సమ్మతించక—నేను యెరూశ
లేములో వచ్చే పండుగను అవశ్యముగా ఆచరించ
వలెను అయితే దేవునికి యిష్టమైతే మీ యొద్దికి
తిరిగి వత్తునని చెప్పి వారి వల్ల సెలవు పుచ్చుకొని
ఎఫెసునుంచి వోడెక్కి వెళ్లెను. అప్పుడు కైస ౨౨
రైయ యొద్ద దిగి వెళ్లి సంఘపు వారి క్షేమమడిగి
అంతియొఖైయకు వచ్చెను. అక్కడ కొంత కా ౨౩
లము వున్న తరువాత బయిలుదేరి గలతియ ఫ్రుగియ
దేశములయందు క్రమ క్రమముగా సంచరిస్తూ
శిష్యులనందరినిన్ని స్థిరపరిచెను.
అప్పుడు అలెక్సంద్రైయలో పుట్టి వాక్చాతు ౨౪
ర్యము కలిగి లేఖనముల యందు గట్టివాడైన అ
పొల్లో అనే పేరుగల వొక యూదుడు ఎఫెసుకు
వచ్చెను. అతడు ప్రభువు మార్గమందు వుప ౨౫
దేశించబడి ఆత్మతీక్ష్ణత గలవాడై యోహానుయొక్క
స్నానము మాత్రమే తెలుసుకొని ప్రభువును గురిం
చిన వాటిని శ్రద్ధగా చెప్పి బోధిస్తూ వుండెను.
మరిన్ని అతడు సునగోగులో ధైర్యముగా బోధిం ౨౬
చనారంభించినప్పుడు అకులయున్ను ప్రిస్కిల్లయు
న్ను విని అతని చేర్చుకొని దేవుని మార్గమును
మరీ పూర్తిగా అతనికి విశదపరిచిరి. తరువాత ౨౭
అతడు అఖైయకు వెళ్లుటకు కోరినప్పుడు సహో
దరులు అక్కడ వున్న శిష్యులకు వ్రాసి అతని
చేర్చుకొనుటకు ప్రోత్సాహపరిచిరి. అతడు
అక్కడ చేరి (దేవుని) దయవల్ల విశ్వసించిన
వారికి నిండా సహాయము చేసెను యెందుకంటే ౨౮
లేఖనముల ద్వారా యేసే క్రీస్తని దృష్టాంతపరిచి
బహిరంగమందు యూదులను గట్టిగా ఖండిస్తూ
వుండెను.

## ౧౯ పర్వము.

అపొల్లో కొరింథులో వున్నప్పుడు జరిగినదే ౧
మంటే—పౌలు పై దేశములలో సంచరించి ఎఫె
సుకు వచ్చి కొందరు శిష్యులను చూచి—మీరు ౨
విశ్వసించి పరిశుద్ధాత్మను పొందితిరా అని వారిని
అడిగెను. అందుకు వారు—పరిశుద్ధాత్మ వున్నదనే
సంగతి మేము వననే లేదని చెప్పిరి. అప్పుడు ౩
ఆయన—అలాగైతే మీరు దేని విషయమందు స్నా
నము పొందితిరని వారిని అడిగెను. అందుకు
వారు—యోహాను స్నాన విషయమందే అనిరి. అం ౪
దుకు పౌలు—యోహాను తన వెనుక వస్తూ వున్న
వానియందు అనగా క్రీస్తయిన యేసు యందు
విశ్వాసముంచ వలెనని జనులతో చెప్పుతూ మారు
మనస్సు విషయమైన స్నానము యిచ్చెనని పలికెను.
వారు ఆ మాటలు విని ప్రభువైన యేసు పేరట ౫

౬ స్నానము పొందిరి. తరువాత పౌలు వారి మీద
చేతులు వుంచినప్పుడు పరిశుద్ధాత్మ వారి మీదికి
వచ్చెను. అప్పుడు వారు అన్యభాషలతో మాట్లా
౭ డుతూ ప్రవచిస్తూ వుండిరి. ఆ పురుషులందరూ
కొంచెము యెక్కువ తక్కువ పన్నెండుగురై
యుండిరి.
౮ తరువాత అతడు సునగోగులో ప్రవేశించి
మూడు నెలల మట్టుకు తర్కిస్తూ దేవుని రాజ్య
మును గురించిన వాటిని నమ్ముటకు ప్రేరేపిస్తూ
౯ ధైర్యముగా మాట్లాడుతూ వుండెను. అయితే
కొందరు కఠినపరుచుకొని విశ్వసించక సమూ
హము యెదుట మార్గమును నిందిస్తూ వున్నప్పుడు
ఆయన వారిని విడిచి శిష్యులను యేర్పరుచుకొని
ప్రతి దినమున తురన్న అనే పేరు గల వొకని
౧౦ విద్యాశాలలో ప్రసంగిస్తూ వుండెను. ఈలాగున
రెండేండ్ల పర్యంతము వుండెను గనుక అసియలో
కాపురమున్న యూదులందరున్ను హెల్లేనీయులం
దరున్ను ప్రభువైన యేసుయొక్క వాక్యమును
౧౧ వినిరి. మరిన్ని దేవుడు పౌలు చేతులవల్ల విశేష
౧౨ మైన అద్భుత కార్యములను చేయించెను యేలా
గంటే అతని శరీరమునకు తగిలినటువంటి చేతి
గుడ్డలైనా నడికట్లయినా రోగుల యొద్దికి తేబడి
నప్పుడు రోగములు వారిని విడిచెను మరిన్ని
దురాత్మలు బయిలువెళ్లెను.
౧౩ అప్పుడు తిరుగుతూ వుచ్చాటన చేసే యూదు
లలో కొందరు—పౌలు ప్రకటించే యేసుతోడు
మిమ్మును వుచ్చాటన చేస్తున్నామని దురాత్మలు గల
వారి మీద ప్రభువైన యేసుయొక్క నామము
౧౪ పలుకుటకు ప్రూనుకొనిరి. యూదుడైన స్కేవ
యనే ప్రధానయాజకుని యేడుగురు కుమారులు
౧౫ యీలాగు చేస్తూ వుండిరి. అప్పుడు ఆ దురాత్మ—
నేను యేసును యెరుగుదును పౌలునున్ను యెరుగు
దును అయితే మీరు యెవరని ప్రత్యుత్తరమిచ్చెను.
౧౬ అప్పుడు ఆ దురాత్మగల మనుష్యుడు వారి మీద
యెగిరిపడి వారిని లోపరుచుకొని వారిని గెలిచెను
అందువల్ల వారు దిగంబరులున్ను గాయము గల
౧౭ వారున్నై ఆ యింటిలోనుంచి పారిపోయిరి. ఇది
ఎఫెసులో కాపురమున్న సమస్తమైన యూదులకు
న్ను హెల్లేనీయులకున్ను తెలియబడినప్పుడు వారం
దరికిన్ని భయము కలిగెను. అందువల్ల ప్రభువైన
౧౮ యేసు నామము మహిమపరచబడెను. అప్పుడు
విశ్వసించిన వారిలో అనేకులు వచ్చి తమ క్రియ

లను వొప్పుకొని తెలియచేస్తూ వుండిరి. మరిన్ని ౧౯
మంత్రవిద్యలు చేసే వారిలో అనేకులు తమ పుస్త
కములను తెచ్చి అందరి యెదుట వాటిని కాల్చి
వేసిరి. వారు లెక్క చేసి వాటి వెల యాభై వేల
వెండి (దీనారములై*) యుండెనని కనుగొనిరి.
ఇంత బలముగా ప్రభువుయొక్క వాక్యము హెచ్చి ౨౦
ప్రబలమాయెను.
ఇవి అయిన పిమ్మట పౌలు మకెదోనియ అఖైయ ౨౧
దేశముల ద్వారా వచ్చి యెరూశలేముకు వెళ్లుటకు
ఆత్మలో † వుద్దేశించుకొని—నేను అక్కడ వున్న
తరువాత రోమేను కూడా చూడ వలెనని అనుకొ
నెను. అప్పుడు తనకు పరిచర్య చేసే వారిలో ౨౨
తీమొథెయు ఎరస్తు అనే వారిద్దరిని మకెదోనియకు
పంపి తాను అసియలో కొంత కాలము నిలిచి
యుండెను. అయితే ఆ కాలమందు మార్గమును ౨౩
గురించి చాలా అల్లరి పుట్టెను. యేలాగంటే— ౨౪
అర్తెమి దేవికి వెండి గుళ్లను చేయించే దేమేత్రియనే
పేరు గల వొక కంసాలివాడు ఆ పనివారికి బహుగా
ఆదాయము కలుగచేస్తూ వుండెను. అతడు వారి ౨౫
నిన్ని అటువంటి పని మీద వున్న యితరులనున్ను
గుంపు కూర్చి—అయ్యలారా యీ పనివల్ల
మనకు జీవనము కలుగుతున్నదని మీకు తెలుసును.
అయితే చేతులవల్ల చేయబడినవి దేవుండ్లు కావని ౨౬
యీ పౌలు ఎఫెసులో మాత్రమే కాదు కొంచె
మెక్కువ తక్కువగా అసియ యందంతటా చాలా
ప్రజలను సమ్మతి పరిచి తిప్పియున్నాడని మీరు
చూచి విని యున్నారు. మరిన్ని యీ మన వుద్యో ౨౭
గము తిరస్కరించబడుట మాత్రమే కాకుండా
మహా దేవియైన అర్తెమియొక్క గుడియున్ను అల
క్ష్యము చేయబడనై యున్నదనిన్ని అసియ యావ
త్తున్న భూలోకము యావత్తున్ను పూజించే దాని
మాహాత్మ్యమున్ను నశించనై యున్నదని భయము
కలిగి యున్నదనిన్ని వారితో పలికెను. వారు ౨౮
(ఆ మాటలు) విని కోపముతో నిండుకొని—ఎఫె
సీయుల అర్తెమి గొప్పదని కేకలు వేసిరి. అప్పుడు ౨౯
పట్టణమంతా గలిబిలితో నిండి యుండెను మరిన్ని
వారు పౌలుతో ప్రయాణమై వచ్చిన మకెదోనియ
వారైన గాయునున్ను అరిస్తర్ఖునున్ను పట్టుకొని
యేకముగా నాటకశాలలోకి చొరబడిరి. అంతట ౩౦
పౌలు జనుల యొద్ద ప్రవేశించుటకు కోరినప్పుడు
శిష్యులు అతని వెళ్లనివ్వలేదు. మరిన్ని అతనికి ౩౧
స్నేహితులైన అసియ దేశాధికారులలో కొందరు—

* దీనారము ౧-కి అయిదణాల చొప్పున యివి ౧౭౧౮౭ రూ. † లేక, వల్ల.

నీవు నాటకశాలలోకి వెళ్ల వద్దని అతని వేడుకొ
౩౨ నుటకు అతని యొద్దికి మాట పంపిరి. కాబట్టి
కొందరు యీలాగున కొందరు ఆలాగున కేకలు
వేసిరి యెందుకంటే ఆ సంఘము గలిబిలిపడెను
యెందు నిమిత్తము తాము కూడుకొనిరో యెక్కువ
౩౩ మందికి తెలియబడ లేదు. అప్పుడు యూదులు
అలెక్సంద్రును ముందు బెట్టగా సమూహములో
నుంచి * అతని యెదటికి నడిపించిరి. అప్పుడు అలె
క్సంద్రు చేసైగ చేసి జనులతో వుత్తరము చెప్పు
౩౪ కొన వలెనని యుండెను. అయితే అతడు యూ
దుడని వారు తెలుసుకొన్నప్పుడు అందరూ యేక
శబ్దముతో అయిదు గడియల మట్టుకు—ఎఫెసీ
౩౫ యుల అర్తెమి గొప్పదని కేకలు వేసిరి. అయితే
కరణము సమూహమును సముదాయించి—ఎఫెసీ
యులైన మనుష్యులారా ఎఫెసీయుల పట్టణము
గొప్పదేవియైన అర్తెమి యందున్ను ద్యుపతి
యొద్దనుంచి పడిన విగ్రహమందున్ను కావలియై
౩౬ యున్నదని తెలియని మనుష్యుడెవడు. ఇవి యెదు
రాడ కూడనివై యున్నవి గనుక మీరు వూరకుండి
౩౭ యేదిన్ని ఆతురపడి చేయకండి యెందుకంటే గుడి
దోచకనున్ను మీ దేవతను దూషించకనున్ను వుండే
౩౮ యీ మనుష్యులను తీసుకొని వస్తిరి. కాబట్టి
దేమేత్రికిన్ని అతనితో కూడా వున్న కంసాలి వారి
కిన్ని యెవని మీదనైనా వొక మాట చెప్ప వలసి
యుంటే న్యాయము విచారించే దినములు కలవు
మరిన్ని అధిపతులు వున్నారు. వారు వొకనితో
౩౯ వొకడు వ్యాజ్యమాడ వచ్చును. అయితే మీకు
యితర కార్యములను గురించి యేమైనా విచారిస్తే
అది న్యాయ సంఘములో తీర్పు చేయ బడును.
౪౦ యెందుకంటే మనము యీ గలిబిలిని గురించి
చెప్పుకొనుటకు శక్యమైన హేతువు యేమిన్ని
లేనందున నేటి అల్లరిని గురించి విచారించబడుదు
మేమో అని భయమవుతున్నదని వారితో పలి
౪౧ కెను. వీటిని చెప్పిన తరువాత ఆ సంఘమును
తోలివేసెను.

## ౨౦ పర్వము.

ఆ యల్లరి అణగిన తరువాత పౌలు శిష్యులను
తన యొద్దికి పిలిచి కౌగలించుకొని మకెదోనియకు
వెళ్లుటకు బయిలు దేరి ఆ ప్రదేశముల యందు
౨ సంచరించి చాలా మాటలతో వారికి బోధపరిచి
౩ హెల్లకు వచ్చెను. అతడు అక్కడ మూడు నెలలు
గడిపి వోడెక్కి సురియకు వెళ్ల వలెనని యున్న
ప్పుడు తన కొరకు యూదులు పొంచి యుండుట
తెలుసుకొని మకెదోనియ ద్వారా తిరిగీ వచ్చుటకు
నిర్ణయించుకొనెను. మరిన్ని బెరీయుడైన సోపర ౪
త్రున్ను థెస్సలోనీకులలో అరిస్తర్ఖున్ను సెకుం
దున్ను దెర్బీయుడైన గాయున్ను తిమొథెయున్ను
అసియ దేశస్థులైన తుఖికున్ను త్రోఫిమున్ను
అనే వారు అసియ మట్టుకు అతనితో కూడా
వచ్చిరి. వీరు ముందుగా వెళ్లి త్రోయలో మా ౫
కొరకు కనిపెట్టుతూ వుండిరి. అయితే పులియని ౬
రొట్టెల దినములైన తరువాత మేము వోడెక్కి
ఫిలిప్పేను విడిచి అయిదు దినములైన పిమ్మట
త్రోయలో వున్న వారియొద్దికి వచ్చి అక్కడ
యేడు దినములు గడిపితిమి.

మరిన్ని ఆదివారమున శిష్యులు రొట్టె విరుచు ౭
టకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనై
యుండి వారితో ప్రసంగిస్తూ అర్ధరాత్రి మట్టుకు
విస్తరించి మాట్లాడుతూ వుండెను. వారు కూడి ౮
యున్న మేడ గదిలో అనేక దీపములు వుండెను.
అప్పుడు ఐతుఖు అనే పేరుగల వొక పడుచువాడు ౯
కిటికి ద్వారమందు కూర్చుండి గాఢ నిద్రపోతూ
పౌలు విస్తరించి ప్రసంగిస్తూ వున్నందున నిద్రా
భారమువల్ల అణపబడి మూడో అంతస్తునుంచి కింద
పడి చనిపోయిన వాడుగా యెత్తబడెను. తరు ౧౦
వాత పౌలు కిందికి వెళ్లి అతని మీద పడి కౌగలిం
చుకొని—మీరు తొందరపడకండి యెందుకంటే
అతనికి ప్రాణము వున్నదని వారితో చెప్పెను.
ఆయన తిరిగీ మీదికి వచ్చి రొట్టె విరిచి భక్షించి ౧౧
తెల్లవారేమట్టుకు మిక్కిలీ సంభాషించి బయిలు
దేరెను. అప్పుడు వారు సజీవుడైన ఆ పడుచు ౧౨
వాని తీసుకొని వచ్చినప్పుడు వారికి కొంచెము
కాని నెమ్మది కలిగెను.

అయితే మేము ముందుగా వోడెక్కి అస్సులో ౧౩
పౌలును యెక్కించుకొనే కొరకు అక్కడికి వెళ్లి
తిమి యెందుకంటే అతడు నడిచి వెళ్ల వలెనని ఆ
ప్రకారముగా మాకు నియమించి యుండెను.
అస్సులో అతడు మాతో కలుసుకొనినప్పుడు మేము ౧౪
అతని యెక్కించుకొని మితులేనేకు వచ్చితిమి.
అక్కడనుంచి వెళ్లి మరునాడు ఖీయకు యెదురుగా ౧౫
వచ్చితిమి. మరునాడు సాముకు చేరి త్రోగుల్లి
యులో నిలిచి మరునాడు మిలేతుకు వచ్చితిమి
యెందుకంటే పౌలు తనకు సాధ్యమైతే పెంతెకొ ౧౬
స్తనే దినమునకు యెరూశలేములో వుండుటకు

* లేక, సమూహములో కొందరు.

త్వరపడుతూ వున్నందున తాను ఆసియలో కాల
ము గడపక వుండేకొరకు ఎఫెసును దాటి వెళ్లు
౧౭ టకు నిర్ణయించుకొని యుండెను. అతడు మిలే
తునుంచి ఎఫెసుకు పంపి సంఘపు పెద్దలను పిలి
౧౮ పించెను. వారు తన యొద్దికి వచ్చినప్పుడు ఆయన
వారితో చెప్పినదేమంటే—యూదులు పొంచి
౧౯ యుండుటవల్ల నాకు సంభవించిన శోధనలతోను
న్ను కన్నీళ్లతోనున్ను పూర్ణమైన మనోవినయ
ముతోనున్ను నేను ప్రభువును సేవిస్తూ ప్రయో
౨౦ జనమైన వాటిలో యేదిన్ని దాచుకొనక బహిరం
గముగానున్ను యింటింటనున్ను మీకు తెలియ
౨౧ చేస్తూ మీకు వుపదేశిస్తూ దేవుని తట్టు మనస్సు
తిప్పుకొనుటను గురించిన్ని మన ప్రభువైన యేసు
క్రీస్తు యందు విశ్వాసముంచుటను గురించిన్ని
యూదులకున్ను హెల్లేనీయులకున్ను సాక్ష్యమిస్తూ
నేను ఆసియకు వచ్చిన మొదటి దినమునుంచి సర్వ
కాలము యేలాగు మీతో కూడా వుంటినో మీరే
౨౨ యెరుగుదురు. మరిన్ని యిదుగో యిప్పుడు నేను
ఆత్మవల్ల బంధించబడి యెరూశలేముకు వెళ్లుతున్నా
౨౩ ను. బంధకములున్ను ఆపదలున్ను నా కొరకు
కాచుకొని యున్నవని పరిశుద్ధాత్మ ప్రతి పట్టణము
లోనున్ను చెప్పి సాక్ష్యమిస్తున్నదే గాని అక్కడ
౨౪ నాకు సంభవించబోయేవి తెలియవు. అయితే
నేను వీటిలో దేనిన్ని లక్ష్యపెట్టక దేవుని కృపా
సువార్తను గురించి సాక్ష్యమిచ్చేటందుకు నేను
ప్రభువైన యేసువల్ల పొందిన కొలువున్ను నా పరు
గున్ను సంతోషముతో నెరవేర్చే నిమిత్తము నా
ప్రాణమైనా నాకు ప్రియమైనదిగా యెంచను.
౨౫ ఇప్పుడు యిదుగో నేను దేవుని రాజ్యమును ప్రక
టిస్తూ యెవరి మధ్యను తిరిగి యున్నానో వారైన
మీరందరున్ను యిక మీదట నా ముఖమును చూ
౨౬ డరని యెరుగుదును. కాబట్టి అందరి రక్త విష
యమై నేను నిరపరాధినని నేడు మిమ్మును సాక్ష్య
౨౭ ము పెట్టుతున్నాను. యెందుకంటే నేను దేవుని
చిత్తమంతా మీకు తెలపకుండా దాచుకొన లేదు
౨౮ గనుక దేవుడు తన స్వరక్తమువల్ల కొనిన సంఘమును
పోషించుటకు* పరిశుద్ధాత్మ మిమ్మును దేని మీద
అధ్యక్షులుగా వుంచెనో ఆ సమస్తమైన మందను
గురించిన్ని మిమ్మును గురించిన్ని జాగ్రతపడండి
౨౯ యెందుకంటే నేను వెళ్లిన తరువాత మందయందు
కనికరించనటువంటి క్రూరమైన తోడేళ్లు మీలో
౩౦ ప్రవేశించుననిన్ని శిష్యులను తమ వెనుకకు యీ
డ్చుకొనే కొరకు ప్రతికూలమైన వాటిని పలికే
మనుష్యులు మీలో లేతురనిన్ని నాకు తెలుసును.
అందువల్ల నేను మూడు సంవత్సరములనుంచి దివా ౩౧
రాత్రులు ప్రతి మనుష్యునికిన్ని కన్నీళ్లతో మా
నక బుద్ధి చెప్పి యున్నానని మీరు జ్ఞాపకము చేసు
కొని మెళుకువగా వుండండి. ఇప్పుడు సహోదా ౩౨
దరులారా మిమ్మును అభివృద్ధి పొందించుటకున్ను
పరిశుద్ధపరచబడిన వారందరిలో మీకు స్వాస్థ్య
మును యిచ్చుటకున్ను శక్తిగల దేవునికిన్ని ఆయన
కృపా వాక్యమునకున్ను మిమ్మును అప్పగిస్తున్నా
ను. యెవని వెండికైనా బంగారమునకైనా వస్త్ర ౩౩
మునకైనా నేను ఆశించలేదు అయితే నా నిమిత్త ౩౪
మున్ను నాతో వున్న వారి నిమిత్తమున్ను యీ
చేతులు అక్కరకొద్దీ పని చేసినవని మీకు తెలు
సును. మీరు యీలాగు ప్రయాసపడి బలహీను ౩౫
లను సంరక్షించవలెననిన్ని—పుచ్చుకొనుటకంటే
యిచ్చుట భాగ్యమని ప్రభువైన యేసు చెప్పిన
మాటలు జ్ఞాపకము చేసుకొన వలెననిన్ని వీటినన్ని
టిని మీకు చూపించియున్నానని పలికెను.
ఆయన వీటిని పలికిన తరువాత మోకాళ్లూని ౩౬
వారందరితో ప్రార్థించెను. అప్పుడు వారంద ౩౭
రూ మిక్కిలి యేడుస్తూ—మీరు యికమీదట నా ౩౮
ముఖమును చూడరని అతడు చెప్పిన మాటకు విశే
షముగా దుఃఖించి పౌలు మెడమీద పడి అతని
ముద్దుబెట్టుకొనిరి. తరువాత వారు వోడ దాక
అతని సాగనంపిరి.

## ౨౧ పర్వము.

మేము వారిని యెడబాసి వోడెక్కి తిన్నగా ౧
నడిచి కోసుకున్ను మరునాడు రోదుకున్ను అక్క
డనుంచి పతరకున్ను వచ్చితిమి. అప్పుడు ఫెనీ ౨
కేకు వెళ్లేదైయున్న వోడను కనుగొని దానియెక్కి
బయలు దేరితిమి. అయితే కుప్రను చూచి దాని ౩
యెడమ తట్టు విడిచి సురియకు వచ్చి తురులో
దిగితిమి యెందుకంటే అక్కడ వోడ సరుకు
దింప వలసి యుండెను. అయితే మేము శిష్యు ౪
లను వెతికి కనుగొని అక్కడ యేడు దినములు
నిలిచియుంటిమి. వారు—నీవు యెరూశలేముకు
వెళ్లవద్దని ఆత్మవల్ల పౌలుతో చెప్పిరి. అయితే ౫
మేము ఆ దినములను నెరవేర్చిన తరువాత బయి
లుదేరి వెళ్లితిమి. అప్పుడు వారందరూ తమ భా
ర్యలతోనున్ను పిల్లలతోనున్ను మమ్మును పట్టణపు

* లేక, మేపుటకు.

వెలపటి మట్టుకు సాగనంప వచ్చి సముద్ర తీర
మందు మోకాళ్లూని ప్రార్థించి యొకని యొకడు
౬ కౌంగలించుకొన్నప్పుడు మేము వోడెక్కితిమి
౭ వారు తమ తమ యిండ్లకు తిరిగి వెళ్లిరి. మేము
తురునుంచి సబురు ముగించి ప్తొలెమాయికు వచ్చి
సహోదరులను క్షేమమడిగి వారి యొద్ద యొక
౮ దినము నిలిచితిమి. మరునాడు పౌలుతో కూడా
వుండిన మేము బయిలుదేరి కైసరైయకు వచ్చి
యేడుగురిలో యొకడైన ఫిలిప్పు అనే సువార్తి
కుని యింటిలో ప్రవేశించి అతని యొద్ద బస
౯ చేసితిమి. ప్రవచించే కన్యకలైన నలుగురు కొమా
౧౦ ర్తెలు అతనికి వుండిరి. మేము అనేక దినములు
అక్కడ నిలిచి యుండగా అగబు అనే యొక
ప్రవక్త యూదైయనుంచి వచ్చెను. ఆయన మా
యొద్దికి వచ్చి పౌలు నడికట్టు పట్టుకొని తన చేతు
లనున్ను కాళ్లనున్ను కట్టుకొని—ఈ నడికట్టు గల
మనుష్యుని యెరూశలేములోవున్న యూదులు
యీలాగే కట్టి అన్యజనుల చేతికి అప్పగింతురని
౧౨ పరిశుద్ధాత్మ చెప్పుతున్నదని పలికెను. వీటిని విని
నప్పుడు మేమున్ను అక్కడివారున్ను యెరూశలే
౧౩ ముకు వెళ్ల వద్దని అతని వేడుకొంటిమి. అందుకు
పౌలు—మీరు యేడ్చి నా హృదయమును విరగగొ
ట్టుట యెందుకు. యెందుకంటే ప్రభువైన యేసు
నామము కొరకు నేను యెరూశలేములో బంధిం
చబడుటకు మాత్రమే కాదు చనిపోవుటకున్ను
౧౪ సిద్ధమై యున్నానని పలికెను. అతడు సమ్మతిం
చక వున్నప్పుడు మేము—ప్రభువుయొక్క చిత్తప్ర
కారము కలుగును గాకని వూరుకొంటిమి.
౧౫ ఆ దినములైన పిమ్మట సామాను కట్టుకొని
౧౬ యెరూశలేముకు తర్లిపోతిమి. మరిన్ని కైసరైయ
నుంచి కొందరు శిష్యులు కుప్రవాడైన మ్నాసో
నసే యొక పురాతన శిష్యుని తీసుకొని మాతోకూ
డా వచ్చిరి అతనియొద్ద మేము ఆతిథ్యము పొంద
౧౭ వలసి యుండెను. మేము యెరూశలేముకు వచ్చి
నప్పుడు సహోదరులు మమ్మును సంతోషముతో
౧౮ చేర్చుకొనిరి మరునాడు పౌలు మాతో కూడా
యాకోబు యొద్దికి వచ్చెను అక్కడ పెద్దలందరు
౧౯ కూడి యుండిరి. అతడు వారిని క్షేమమడిగిన
ప్పుడు తన పరిచర్యవల్ల దేవుడు అన్యజనులలో
చేయించిన ప్రతి వాటినిన్ని వివరించి చెప్పెను.
౨౦ వారు దాని విని ప్రభువును స్తుతించిరి. అప్పుడు
వారు—సహోదరుడా విశ్వసించే యూదులు
యెన్ని వేల మంది యున్నారో చూస్తున్నావు
వారందరు ఆజ్ఞాప్రమాణమును గురించి ఆసక్తులై
యున్నారు. అయితే నీవు అన్యజనులలో వున్న ౨౧
యూదులందరికీ వారు తమ పిల్లలకు సున్నతి చేయ
వద్దనిన్ని ఆచారముల చొప్పున నడవ వద్దనిన్ని
చెప్పుతూ వారు మోశేను విడుచుటకు బోధిస్తు
న్నావని వీరు నిన్ను గురించి విని యున్నారు గనుక
యేమి చేయుదము. జనసమూహము నీవు వచ్చి ౨౨
యున్నావని విని అవశ్యముగా కూడి వచ్చును.
కాబట్టి మేము నీకు చెప్పే ప్రకారము చేయుము. ౨౩
మ్రొక్కుకొనియున్న నలుగురు మనుష్యులు మా
యొద్ద వున్నారు. నీవు వారిని తీసుకొని వారితో ౨౪
కూడా శుద్ధి చేసుకొని వారు తల క్షౌరము చేయిం
చుకొనే కొరకు వారి నిమిత్తము ఖర్చు పెట్టుకొ
నుము. అప్పుడు అందరు నిన్ను గురించి తమకు
తరుచుగా చెప్పబడిన వాటిలో యేమిన్ని లేదనిన్ని
నీవున్ను ఆజ్ఞాప్రమాణము గైకొని క్రమముగా నడు
స్తున్నావనిన్ని తెలుసుకొందురు. అయితే విశ్వ ౨౫
సించి యున్న అన్యజనులను గురించి—వారు విగ్ర
హార్పితమైన వాటినిన్ని రక్తమునున్ను గొంతుక
పిసుకుటవల్ల చచ్చిన వాటినిన్ని జారత్వమునున్ను
మాన వలసినదే గాక అటువంటిదేదైనా గైకొన
వద్దని నిర్ణయించి వారికి వ్రాసి పంపి యున్నా
మనిరి. అప్పుడు పౌలు ఆ మనుష్యులను తీసు ౨౬
కొని మరునాడు వారితో కూడా శుద్ధి చేసుకొని
వారిలో ప్రతి వాని కొరకు బలి అర్పించబడే శుద్ధి
దినములు నెరవేర్చుట తెలిపే కొరకు గుడిలో
ప్రవేశించెను. అయితే యేడు దినములు కావచ్చి ౨౭
నప్పుడు ఆసియనుంచి వచ్చిన యూదులు గుడిలో
అతని చూచి సమూహమంతా రేపి అతని మీద
చేతులు వేసి—ఇస్రాయేలు మనుష్యులారా సహా ౨౮
యము చేయండి. ఈ జనులకున్ను ఆజ్ఞాప్రమాణ
మునకున్ను యీ స్థలమునకున్ను విరోధముగా అం
దరికిన్ని అంతటా బోధిస్తూ వున్న మనుష్యుడు
వీడే. మరిన్ని వీడు హెల్లేనీయులను గుడిలోకి
తీసుకొని వచ్చి యీ పరిశుద్ధ స్థలము అపవిత్ర
పరిచి యున్నాడని కేకలు వేసిరి. యెందుకంటే ౨౯
ఎఫెసీయుడైన త్రొఫీమును అతనితో కూడా పట్ట
ణములో మునుపు చూచినందువల్ల పౌలు గుడిలోకి
అతని తీసుకొని వచ్చెనని తలంచిరి. అప్పుడు ౩౦
పట్టణమంతా గలిబిలిగా వుండెను యెందుకంటే
జనులు గుంపుగుంపుగా పరుగెత్తి పౌలును పట్టు
కొని గుడిలోనుంచి వెలపటికి యీడ్చిరి. వెం
టనే తలుపులు మూయబడెను. మరిన్ని వారు ౩౧
అతని చంపుటకు వెతికినప్పుడు యెరూశలేమంతా

కలతపడెనని రాణువయొక్క సహస్రాధిపతికి వర్త
౩౨ మానము తెలుపబడెను. వెంటనే అతడు రాణువ
వారినిన్ని శతాధిపతులనున్ను తీసుకొని వారి
యొద్దికి పరుగెత్తి వచ్చెను. వారు సహస్రాధిపతి
నిన్ని రాణువ వారినిన్ని చూచి పౌలును కొట్టుట
33. మానిరి. అప్పుడు సహస్రాధిపతి దగ్గరకు వచ్చి
అతని పట్టుకొని రెండు సంకెళ్లతో బంధించుటకు
ఆజ్ఞాపించి—యితడు యెవడు యేమి చేసెను అని
౩౪ అడిగెను. అయితే సమూహములో కొందరు
యీలాగు కొందరు ఆలాగు కేకలు వేస్తూ వున్న
ప్పుడు దొమ్మివల్ల అతడు నిజము తెలుసుకొన లేనం
దున కోటలోకి అతని తీసుకొని పోవుటకు ఆజ్ఞా
౩౫ పించెను. అతడు మెట్ల మీద వున్నప్పుడు సమూ
హముయొక్క బలాత్కారము నిమిత్తము అతడు
౩౬ రాణువవారి చేత మోయబడిన వాడాయెను యెం
దుకంటే—వాని కొనిపొమ్మని కేకలు వేస్తూ జన
౩౭ సమూహము వెంబడించెను. పౌలు కోటలోకి
తీసుకొని పోబడుతూ వుండి సహస్రాధిపతిని
చూచి—నేను నీతో వొక మాట మాట్లాడ వచ్చునా
అని అడిగెను. అందుకు అతడు—హెల్లేనీ భాష
నీకు తెలుసునా ఆలాగైతే యీ దినములకు మునుపు
౩౮ కలహము కలుగచేసి నరహంతకులైన నాలుగు వేల
మంది మనుష్యులను అరణ్యమునకు వెంటబెట్టుకొని
వెళ్లిన ఐగుప్తీయుడవు నీవు కావూ అని అడిగెను.
౩౯ అందుకు పౌలు—నేను యూదైయ మనుష్యుడను.
కిలికియలో వున్న తర్సు అనే అల్పము కాని
పట్టణపు పట్టణస్థుడనై యున్నాను. జనులతో
మాట్లాడుటకు నాకు సెలవిమ్మని నిన్ను వేడుకొంటు
౪౦ న్నానని పలికెను. అతడు సెలవిచ్చిన తరువాత
పౌలు మెట్ల మీద నిలిచి జనులకు చేసైగ చేసెను.
చాలా నిశ్శబ్దముగా వున్నప్పుడు అతడు హెబ్రీ
భాషతో మాట్లాడుతూ చెప్పినదేమంటే—

## ౨౨ పర్వము.

సహోదరులున్ను తండ్రులున్నైన మనుష్య
లారా నేను మీ యెదుట యిప్పుడు చెప్పుకొనే
౨ ప్రత్యుత్తరము ఆలకించండి—అతడు హెబ్రీ భా
షతో మాట్లాడుట వారు విన్నప్పుడు మరింత నిశ్శ
బ్దముగా వుండిరి. అప్పుడు ఆయన చెప్పినదే
3 మంటే-నేను కిలికియలో వున్న తర్సులో పుట్టిన
యూదైయ మనుష్యుడను అయితే యీ పట్టణ
ములో గమలియేలు పాదముల యొద్ద పెంచబడి
పితృల ఆజ్ఞాప్రమాణపు పరిపూర్ణ విధి చొప్పున
వుపదేశించబడి మీరందరు నేడు వున్న ప్రకా
రము నేనున్ను దేవుని గూర్చి ఆసక్తుడనై యుం
టిని. మరిన్ని నేను పురుషులనున్ను స్త్రీలనున్ను ౪
కట్టిస్తూ చెరసాలలోకి అప్పగిస్తూ యీ మార్గపు
వారిని మరణ పర్యంతమున్ను తరిమితిని. ప్రధాన ౫
యాజకుడున్ను సభలో పెద్దలందరున్ను యిందును
గూర్చి నాకు సాక్షులై యున్నారు యెందుకంటే
నేను వారివల్ల సహోదరుల కొరకు వుత్తరముల
ను పుచ్చుకొని దమస్కులో వున్నవారు కూడా
శిక్షించబడుటకు వారిని కట్టించి యెరూశలేముకు
తెచ్చుటకు అక్కడికి వెళ్లితిని. అయితే నేను ౬
ప్రయాణము చేస్తూ దమస్కుకు సమీపించినప్పు
డు నాకు జరిగినదేమంటే కొంచెము యెక్కువ
తక్కువ మధ్యాహ్న కాలమందు ఆకాశమునుంచి
అధికమైన వెలుగు అకస్మాత్తుగా నా చుట్టూ ప్రకా
శించెను. అప్పుడు నేను నేలపడి—సౌలా సౌలా ౭
యెందుకు నన్ను తరుముతున్నావని నాతో చెప్పే
వొక శబ్దము వింటిని. అందుకు నేను—ప్రభువా ౮
నీవు యెవడవని అడిగినప్పుడు ఆయన—నేను నీవు
తరిమే నజరీయుడనైన యేసునై యున్నానని నా
తో చెప్పెను. నాతో కూడా వున్న వారు ఆ ౯
వెలుగు చూచి భయపడిరి గాని నాతో మాట్లా
డిన వాని శబ్దము వారు విన లేదు. అప్పుడు ౧౦
నేను—ప్రభువా యేమి చేయవలెనని పలికినం
దుకు ప్రభువు—నీవు లేచి దమస్కులోకి వెళ్లుము
అక్కడ నీవు చేయ వలెనని నియమించబడిన వాటి
నన్నిటిని గురించి నీకు తెలుపబడునని నాతో పలి
కెను. అయితే ఆ వెలుగుయొక్క తేజమువల్ల ౧౧
నేను చూడ లేనందున నాతో కూడా వున్నవారి
చేత నడిపించబడి దమస్కులోకి వచ్చితిని. తరు ౧౨
వాత ఆజ్ఞాప్రమాణము చొప్పున భక్తిగల మనుష్య
డున్ను అక్కడ కాపురమున్న యూదులందరి వల్ల
మంచి పేరు పొందిన వాడున్నైన అననీయ అనే
వొకడు నాయొద్దికి వచ్చి నిలిచి—సహోదరుడ ౧౩
వైన సౌలా దృష్టి పొందుమని నాతో పలికెను.
ఆ గడియలోనే నేను కన్నులెత్తి అతని చూచితిని.
అప్పుడు ఆయన—మన పితృల దేవుడు తన చిత్త ౧౪
మును నీవు తెలుసుకొనుటకున్ను ఆ నీతిమంతుని
చూచుటకున్ను ఆయన నోటి శబ్దము వినుటకు
న్ను నిన్ను నియమించి యున్నాడు యెందుకంటే ౧౫
నీవు చూచిన వాటినిన్ని వినిన వాటినిన్ని గురించి
సకల మనుష్యుల యెదుట ఆయన కొరకు సాక్షివై
యుందువు గనుక నీవు తడువు చేసుట యెందుకు— ౧౬
లేచి ప్రభువు పేరు పట్టి పిలిచి స్నానము పొంది
నీ పాపములను కడిగి వేయుమని చెప్పెను.

౧౭ అటుపిమ్మట నేను యెరూశలేముకు తిరిగి వచ్చి
గుడిలో నేను ప్రార్థించుస్తూ వున్నప్పుడు జరిగిన
దేమంటే నేను పరవశుడనై ఆయనను చూచితిని.
౧౮ అప్పుడు ఆయన—నీవు త్వరపడి శీఘ్రముగా
యెరూశలేమును విడిచి వెళ్లుము యెందుకంటే
నన్ను గురించిన నీ సాక్ష్యమును వారు అంగీకరిం
౧౯ చరని నాతో చెప్పెను. అందుకు నేను—ప్రభు
వా నీయందు విశ్వాసముంచిన వారిని నేను చెర
పట్టి ప్రతి సునగోగులో కొట్టిస్తూ వుంటినని వా
౨౦ రికి తెలుసును. మరిన్ని నీ సాక్షియైన స్తెఫను
రక్తము చిందించబడినప్పుడు నేను కూడా దగ్గర
నిలిచి సమ్మతించి అతని చంపుతున్న వారి బట్టలు
౨౧ కాపాడుతూ వుంటినని చెప్పితిని. అందుకు
ఆయన—వెళ్లుము యెందుకంటే నేను దూరముగా
అన్యజనుల యొద్దికి నిన్ను పంపుదునని నాతో
చెప్పెనని పలికెను.

౨౨ ఈ మాటదాకా వారు ఆయన చెప్పేదాని
ఆలకిస్తూ వుండిరి. అప్పుడు—ఇటువంటి వాని
భూమి మీద నుంచి కొనిపొమ్ము యెందుకంటే
౨౩ వాడు బ్రతుకుట తగదని కంఠమెత్తి పలికిరి. వారు
కేకలు వేస్తూ తమ బట్టలు విదల్చుకొని ఆకాశము
౨౪ తట్టు ధూళి యెత్తి పోస్తూ వున్నప్పుడు సహస్రాధి
పతి అతనికి విరోధముగా వారు యీలాగు కేకలు
వేసిన హేతువు యేమని తెలుసుకొనేకొరకు జెత్త
ములతో అతని కొట్టి విమర్శించ వలెనని చెప్పి
కోటలోకి అతని తీసుకొని వెళ్లుటకు ఆజ్ఞాపించెను.
౨౫ అయితే వారు అతని వారులతో కట్టుతూ వున్న
ప్పుడు పౌలు తన దగ్గర నిలిచి యున్న శతాధి
పతిని చూచి—శిక్ష విధించబడని రోమీయుడైన
మనుష్యుని కొట్టుట మీకు న్యాయమా అని అడి
౨౬ గెను. శతాధిపతి ఆ మాట విని సహస్రాధిపతి
యొద్దికి వచ్చి—నీవు యేమి చేయబోతున్నావు
యెందుకంటే యీ మనుష్యుడు రోమీయుడని
౨౭ చెప్పెను. అప్పుడు సహస్రాధిపతి వచ్చి అత
నితో నీవు రోమీయుడవా నాతో చెప్పుమనెను.
౨౮ అందుకు అతడు అవునని పలికెను అందుకు సహ
స్రాధిపతి—నేను బహు ద్రవ్యము యిచ్చి యీ
పౌరజనత్వము సంపాదించుకొంటినని ప్రత్యుత్తర
మిచ్చెను. అందుకు పౌలు—అయితే నేను అటు
౨౯ వంటివాడనై పుట్టితిననెను. కాబట్టి అతని కొట్టి
విమర్శించబోయే వారు వెంటనే అతని విడిచి
పోయిరి. మరిన్ని సహస్రాధిపతి కూడా అతడు
రోమీయుడని తెలుసుకొన్నప్పుడు తాను అతని
కట్టించినందున భయపడెను.

మరునాడు యూదులచేత అతని మీద మోప ౩౦
బడిన నేరము యెటువంటిదో తాను నిశ్చయముగా
తెలుసుకొనుటకు యిచ్ఛయించి బంధకములనుంచి
అతని వదిలి పెట్టి ప్రధానయాజకులున్ను వారి
సభవారందరున్ను కూడి వచ్చుటకు ఆజ్ఞాపించి
పౌలును తీసుకొని వచ్చి వారి యెదుట అతని
నిలువ బెట్టెను.

## ౨౩ పర్వము.

అప్పుడు పౌలు సభను తేరిచూచి—సహో ౧
దరులైన మనుష్యులారా నేను నేటివరకు పూర్ణ
మైన మంచి మనస్సాక్ష్యముతో దేవుని యెదుట
యథావిధిగా నడుచుకొంటినని పలికెను. అందు ౨
వల్ల ప్రధానయాజకుడైన అననీయ అతని నోటి
మీద కొట్టుటకు అతని దగ్గర నిలిచియున్న వారికి
ఆజ్ఞాపించెను. అప్పుడు పౌలు—తెల్లపు చేయ ౩
బడిన గోడా దేవుడు నిన్ను కొట్టబోతున్నాడు
నీవు ఆజ్ఞా ప్రమాణము చొప్పున నాకు తీర్పు
చేయుటకు కూర్చున్నప్పుడు ఆజ్ఞా ప్రమాణమునకు ౪
విరోధముగా నన్ను కొట్టుటకు ఆజ్ఞాపిస్తున్నావా
అని అతనితో పలికెను. అందువల్ల దగ్గర నిలిచిన
వారు—నీవు దేవుని ప్రధానయాజకుని నిందించ
వచ్చునా అని చెప్పినందుకు పౌలు—సహోదరు ౫
లారా యితడు ప్రధానయాజకుడని నాకు తెలియ
లేదు యెందుకంటే నీ జనుల అధిపతిని గురించి
చెడ్డది పలుక వద్దని వ్రాయబడి యున్నదని చెప్పె
ను. అయితే వారిలో కొందరు సద్దూకైయులు ౬
న్ను మరి కొందరు ఫరిసైయులున్ను యున్నారని
పౌలు తెలుసుకొని—సహోదరులైన మనుష్యులా
రా నేను ఫరిసైయుడనున్ను ఫరిసైయుని కుమారు
డనున్ను యున్నాను. చనిపోయిన వారి పునరు
త్థానపు నిరీక్షణను గురించి నేను విమర్శించబడు
తున్నానని సభలో నోరెత్తి పలికెను. ఆయన ౭
అది చెప్పినప్పుడు ఫరిసైయులకున్ను సద్దూకైయుల
కున్ను వివాదము కలిగెను. అప్పుడు ఆ సమూ
హము విభాగించబడెను—యెందుకంటే సద్దూకై ౮
యులు పునరుత్థానము లేదనిన్ని దేవదూతయైనా
ఆత్మయైనా లేదనిన్ని చెప్పుతున్నారు అయితే
ఫరిసైయులు ఆ రెండున్ను కలవని ఒప్పుకొంటు
న్నారు. అప్పుడు మిక్కిలి కేకలు పుట్టెను.
మరిన్ని ఫరిసైయుల పక్షముగా వున్న శాస్త్రులు ౯
లేచి—ఈ మనుష్యుని యందు యే దోషమున్ను
మాకు కనుబడ లేదు అయితే ఆత్మయైనా దేవదూత
యైనా అతనితో మాట్లాడి యుంటే మనము దేవు

నికి విరోధముగా పోరాడ కూడదు అని చెప్పి
౧౦ పోరాడిరి. అయితే నిండా అల్లరి కలిగినప్పుడు
సహస్రాధిపతి పౌలు వారివల్ల ముక్కముక్కలుగా
చేయబడు నేమో అని భయపడి వారి నడమనుంచి
బలవంతముగా అతని పట్టుకొని కోటలోకి తెచ్చు
టకు రాణువవారు వెళ్ల వలెనని ఆజ్ఞాపించెను.
౧౧ ఆ రాత్రి ప్రభువు ఆయన యొద్ద నిలిచి—పౌలా
ధైర్యముగా వుండుము యెందుకంటే యెరూశలే
ములో నీవు నన్ను గురించిన వాటికి సాక్ష్యమిచ్చిన
లాగున రోమేలోనున్ను సాక్ష్యమివ్వ వలెనని పలి
౧౨ కెను. అయితే వుదయమైనప్పుడు కొందరు యూ
దులు యేకీభవించి తాము పౌలును చంపే పర్యం
తము తినకనున్న తాగకనున్న వుండుటకు వొట్టు
౧౩ వేసుకొనిరి. మరిన్ని యీలాగు యేకీభవించిన
వారు నలభైమందికంటే యెక్కువగా వుండిరి.
౧౪ వారు ప్రధాన యాజకుల యొద్దికిన్ని పెద్దల యొద్ది
కిన్ని వచ్చి—మేము పౌలును చంపే పర్యంతము
యేదిన్ని రుచి చూడమని శపథముతో వొట్టు వేసు
౧౫ కొని యున్నాము. కాబట్టి మీరు అతని గురించిన
వాటిని మరీ నిబద్ధిగా విచారించి తెలుసుకొన బో
యేటట్టుగా అతని రేపు మీ యొద్దికి తీసుకొని
వచ్చుటకు సభ ద్వారా మీరు సహస్రాధిపతితో
మనవి చేయండి. అయితే అతడు దగ్గరకు రాక
మునుపే అతని చంపుటకు మేము సిద్ధపడి యున్నా
మని పలికిరి.
౧౬ అయితే పౌలు సహోదరి కుమారుడు వారు
పొంచి యుండుట విని వచ్చి కోటలో ప్రవేశించి
౧౭ పౌలుకు దాని తెలిపెను. అప్పుడు పౌలు శతాధి
పతులలో వొకని తన యొద్దికి పిలిచి—ఈ పడుచు
వాని సహస్రాధిపతి యొద్దికి తీసుకొని వెళ్లుము
యెందుకంటే ఆయనతో వొక మాట చెప్ప వలె
౧౮ నని యున్నాడనెను. అప్పుడు యితడు సహ
స్రాధిపతి యొద్దికి అతని తీసుకొని వెళ్లి—ఖయిదీ
యైన పౌలు నన్ను పిలిచి నీతో వొక మాట చెప్పు
టకైయున్న యీ పడుచు వాని నీ యొద్దికి తీసు
కొని వచ్చుటకు నన్ను వేడుకొనెనని పలికెను.
౧౯ అప్పుడు సహస్రాధిపతి అతని చెయ్యి పట్టుకొని
అవతలకు అతని తీసుకొని వెళ్లి—నీవు నాకు తెలుప
౨౦ వలసినదేమని రహస్యముగా అడిగెను. అందుకు
అతడు—నీవు పౌలును గురించినది యేదైనా మరి
నిబద్ధిగా విచారించ బోయేటట్టు అతని రేపు సభ
యొద్దికి తీసుకొని రావలెనని నిన్ను వేడుకొనుటకు
౨౧ యూదులు యేకీభవించి యున్నారు. అయితే
నీవు వారి మాటకు సమ్మతించ వద్దు యెందుకంటే
వారిలో నలుబది మందికంటే యెక్కువ మను
ష్యులు అతని కొరకు పొంచియున్నారు. వారు
అతని చంపే పర్యంతము యేదిన్ని తినము యేదిన్ని
తాగమని శపథము చేసుకొని యిప్పుడు నీ వల్ల
వాగ్దత్తము పొందుటకు కనిపెట్టుతూ సిద్ధపడి యు
న్నారని చెప్పెను. కాబట్టి సహస్రాధిపతి— ౨౨
నీవు వీటిని నాకు తెలిపిన సంగతి యెవనితోను
న్ను చెప్ప వద్దని ఆజ్ఞాపించి ఆ పడుచువాని పంపి
వేసెను. తరువాత అతడు శతాధిపతులలో యి ౨౩
ద్దరిని తన యొద్దికి పిలిచి—కైసరైయ పర్యంతము
వెళ్లుటకు యిన్నూరు మంది రాణువ వారినిన్ని
డెబ్భై మంది గుర్రపు రౌతులనున్ను యిన్నూరు
మంది యీటె కాండ్లనున్ను రాత్రి మొదటి జా
మున సిద్ధపరచండి. మరిన్ని పౌలును యెక్కించి ౨౪
అధిపతియైన ఫేలిక్సు యొద్దికి భద్రముగా తీసు
కొని వెళ్లుటకు వాహనములను సిద్ధపరచండని చెప్పె
ను. మరిన్ని యీ అర్థముగల వొక వుత్తరము ౨౫
వ్రాసెను యేలాగంటే—మహా ఘనతగల అధిపతి ౨౬
యైన ఫేలిక్సుకు క్లౌదిలూసియ వందనము—ఈ ౨౭
మనుష్యుడు యూదుల చేత పట్టబడి వారివల్ల చం
పబడబోయినప్పుడు అతడు రోమీయుడని నేను
తెలుసుకొని రాణువతో వచ్చి అతని తప్పించి
తిని. వారు అతని మీద మోపియున్న నేరమే ౨౮
మని తెలుసుకొనుటకు కోరి నేను అతని వారి సభ
యొద్దికి తీసుకొని వచ్చి అతని యందు వారి ఆజ్ఞా ౨౯
ప్రమాణపు తర్కములను గురించిన దోషారోపణ
చేయబడడమే గాని మరణమునకైనా బంధకముల
కైనా తగిన నేరము యేమిన్ని లేదని కనుగొం
టిని. అయితే యీ మనుష్యునికి విరోధముగా ౩౦
యూదులవల్ల కుట్ర చేయబడనై యున్నదని నాకు
తెలియ వచ్చినందున వెంటనే అతని నీ యొద్దికి
పంపించితిని నేరము మోపే వారు కూడా అతని
గూర్చిన వాటిని నీ యెదుట చెప్పుటకు ఆజ్ఞా
పించితిని. నీకు శుభమవును గాక.
కాబట్టి రాణువవారు తమకు ఆజ్ఞాపించబడిన ౩౧
ప్రకారము పౌలును రాత్రివేళ అంతిపత్రికి తీసు
కొని వెళ్లిరి. మరునాడు వారు అతనితో కూడా ౩౨
వెళ్లుటకు గుర్రపు రౌతులను విడిచి తాము కోటకు
తిరిగి వచ్చిరి. వారు కైసరైయకు వచ్చి అధిపతికి ౩౩
వుత్తరము అప్పగించి పౌలునున్ను అతని యెదుట
నిలువబెట్టిరి. అధిపతి దాని చదివినప్పుడు—
ఇతడు యే దేశపు వాడని అడిగి అతడు కిలికియ ౩౪
దేశస్థుడని తెలుసుకొని—నీ మీద నేరము మోపే ౩౫
వారు కూడా వచ్చినప్పుడు నీ సంగతి సంపూర్ణ

ముగా విచారింతునని చెప్పి హేరోదు కొలువు
కూటములో ఆయన కావలి యందు వుంచబడు
టకు ఆజ్ఞాపించెను.

## ౨౪ పర్వము.

అయిదు దినములైన తరువాత ప్రధానయాజకు
డైన అననీయయున్ను పెద్దలున్ను తెతుల్లనే వొక
వక్తయున్ను వచ్చి పౌలుకు విరోధముగా అధిపతి
౨ తో మనవి చేసిరి. అతను పిలిపించబడినప్పుడు
తెతుల్లు అతని మీద నేరము మోపనారంభించెను
యేలాగంటే—అతిశ్రేష్ఠుడవైన ఫేలిక్సా మేము నీ
వల్లనున్ను నీ దూరపు ఆలోచన చేత యీ దేశ
ప్రజలకు ఘనమైన కార్యములు జరుగుట వల్లనున్ను
౩ మేము బహు క్షేమము అనుభవిస్తూ యెప్పుడున్ను
అంతటానున్ను పూర్ణ కృతజ్ఞతతో అంగీకరిస్తు
౪ న్నాము. అయితే నేను నిన్ను మిక్కిలీ ఆయాస
పరచక వుండే కొరకు నీవు నీ శాంతమువల్ల మేము
క్లుప్తముగా చెప్పుకొనే దాని వినుటకు నిన్ను వేడు
౫ కొంటున్నాను యెందుకంటే యీ మనుష్యుడు
తెగులువంటి వాడున్ను భూలోకమందున్న సకల
మైన యూదులలో కలహము రేపే వాడున్ను
నజోరీయుల విమతమునకు ముఖ్యుడున్నై యుం
౬ డుట కనుగొంటిమి. మరిన్ని యితడు గుడి అప
విత్రము చేయుటకు యత్నపడెను గనుక మేము
అతని పట్టుకొని మా ఆజ్ఞాప్రమాణము చొప్పున
౭ తీర్పు చేయ వలెనని యుంటిమి. అయితే సహ
స్రాధిపతియైన లూసియ వచ్చి మిక్కిలీ బలాత్కా
రముతో యితని మా చేతులలోనుంచి తీసుకొని
౮ వెళ్లి యితని మీద నేరము మోపేవారు నీ యొద్దికి
వచ్చుటకు ఆజ్ఞాపించెను. నీవే విమర్శించితే
మేము యితని మీద మోపే వాటినన్నిటిని తెలు
౯ సుకొన వచ్చునని పలికెను. అవి ఆలాగున్న
వని యూదులు కూడా చెప్పతూ సమ్మతించిరి.
౧౦ అప్పుడు అధిపతి పౌలుకు మాట్లాడుటకు సైగ చేసి
నందున అతను ప్రత్యుత్తరముగా—నీవు బహు
సంవత్సరములనుంచి యీ జనులకు న్యాయాధిప
తివై యున్నావని యెరిగి నన్ను గురించిన వాటికి
యెక్కువ ధైర్యముతో ప్రత్యుత్తరము చెప్పకొం
౧౧ టున్నాను యేమంటే—యెరూశలేములో ఆరాధిం
చుటకు నేను వెళ్లిన నాటినుంచి పన్నెండు దిన
ములు మాత్రమే అయినవని నీవు తెలుసుకొన
౧౨ వచ్చును. అయితే గుడిలో నేను యెవనితోను
న్ను తర్కించుటకైనా సునగోగులలోనైనా పట్ట
ణములోనైనా ప్రజలలో అల్లరి చేయుటకైనా
౧౩ వారు చూడ లేదు. మరిన్ని వారు యిప్పుడు నా
మీద మోపే వాటిని దృష్టాంతపరచ లేరు. అ ౧౪
యితే నేను ఆజ్ఞాప్రమాణమందున్న ప్రవక్తల పుస్త
కముల యందున్ను వ్రాయబడిన వాటినన్నిటిని
నమ్మి మృతులైన నీతిమంతులకున్ను అనీతిమంతుల ౧౫
కున్ను పునరుత్థానము కాబోతున్నదని తామున్ను
అంగీకరించే నిరీక్షణను దేవుని యందు వుంచి వా
రు విమతమని చెప్పే మార్గము చొప్పున నా పితృల
దేవుని సేవిస్తున్నానని నీ యెదుట వొప్పుకొంటు
న్నాను. ఆ ప్రకారము నేనున్ను దేవుని విషయ ౧౬
ముగానున్ను మనుష్యుల విషయముగానున్ను యె
ప్పటికిన్ని నాకు నిర్దోషమైన మనస్సాక్షి కలుగు
టకు ప్రయత్నము చేసుకొంటున్నాను. అయితే ౧౭
అనేక సంవత్సరములైన తరువాత నేను నా స్వదేశ
ప్రజలకు ధర్మములున్ను కానుకలున్ను యిచ్చుటకు
వచ్చితిని. అప్పుడు సమూహమున్ను సందడియు ౧౮
న్ను లేక గుడిలో శుచి చేసుకొన్న నన్ను ఆసియ
నుంచి వచ్చిన కొందరు యూదులు కనుగొనిరి.
నా మీద యేమైనా నేరము మోపుటకు వారికి ౧౯
వుంటే వారే నీ సన్నిధికి వచ్చి చెప్ప తగినది.
లేక నేను వారి మధ్యను నిలిచి—చనిపోయిన వారి ౨౦
పునరుత్థానమును గురించి—నేడు మీ యెదుట ౨౧
నేను విమర్శించబడుతున్నానని నేను కంఠమెత్తి
పలికిన ఆ యొక్క శబ్దమే గాక సభ యెదుట
నిలుస్తూ వున్నప్పుడు నా యందు మరి యే నేరమై
నా కనుగొనియుంటే వీరే చెప్ప వచ్చునని పలికె
ను. ఫేలిక్సు వీటిని విని తాను యీ మార్గ ౨౨
విషయమైన వాటిని బాగా యెరిగినందున—సహ
స్రాధిపతియైన లూసియ వచ్చినప్పుడు మీ సంగతి
నేను బాగా విచారించి తెలుసుకొందునని చెప్పి
వారిని గురించి ఆలస్యము చేసెను. మరిన్ని పౌలు ౨౩
యొక్క బంధములు వదలించి అతనికి వుపచరించు
టకైనా అతని యొద్దికి వచ్చుటకైనా అతని స్వజ
నులలో యెవరినిన్ని ఆతంక పరచకుండా కాచు
కొన వలెనని శతాధిపతికి ఆజ్ఞాపించెను. కొన్ని దిన ౨౪
ములైన తరువాత ఫేలిక్సు యూదురాలైన ద్రుసిల్ల
అనే తన భార్యతోవచ్చి పౌలును పిలిపించి క్రీస్తు
యందున్న విశ్వాసమును గురించి ఆయన పలుకుట
వినెను. అయితే ఆయన నీతిని గురించిన్ని మితా ౨౫
నుభవమును గురించిన్ని రాబోయే న్యాయపు తీర్పు
ను గురించిన్ని ప్రసంగిస్తూ వుండగా ఫేలిక్సు
భయపడి—ఇప్పుడు సెలవు పుచ్చుకొమ్ము నాకు
సమయమైనప్పుడు నిన్ను పిలువనంపింతునని ప్ర
త్యుత్తరమిచ్చెను. తరువాత పౌలు తన్ను విడు ౨౬

దల చేయుటకు రూకలు యిచ్చునని నిరీక్షిస్తూ
అతని చాలా మాట్లు పిలిపించి అతనితో సం
౨౭ భాషణ చేస్తూ వుండెను. అయితే రెండు సంవ
త్సరములైన తరువాత ఫేలిక్సుకు ప్రతిగా పొర్కి-
ఫేస్తు వచ్చెను. అప్పుడు ఫేలిక్సు యూదుల
యందు దయ చేయవలెనని యుండి పౌలును బంధ
కముల యందు వుంచి వెళ్లెను.

## ౨౫ పర్వము.

ఫేస్తు ఆ దేశాధికారమునకు వచ్చినప్పుడు
మూడు దినములైన తరువాత కైసరైయనుంచి యె
౨ రూశలేముకు వెళ్లెను. అప్పుడు ప్రధానయాజకు
డున్ను యూదులలో ముఖ్యులున్ను ఆయన యె
౩ దుట పౌలు మీద నేరము మోపిరి. మరిన్ని త్రో
వలో అతని చంపుటకు పొంచ వలెనని యుండి—
మీరు దయచేసి అతని యెరూశలేముకు రప్పించు
మని అతనికి విరోధముగా మనవి చేసి వేడుకొంటూ
౪ వుండిరి. అందుకు ఫేస్తు—పౌలు కైసరైయలో
వుంచబడ వలెను అయితే నేను శీఘ్రముగా అక్క
౫ డికి వెళ్లనై యున్నాను గనుక మీలో గట్టివారు
నాతో కూడా వచ్చి ఆ మనుష్యుని యందు యేదై
నా వుంటే అతని మీద నేరము మోప వచ్చునని
౬ ప్రత్యుత్తరము చెప్పెను. ఆయన కొంచెము యె
క్కువ తక్కువ యెనిమిది దినములు * వారిలో
గడిపి కైసరైయకు వెళ్లి మరునాడు న్యాయాసనము
మీద కూర్చుండి పౌలును తీసుకొని వచ్చుటకు
౭ ఆజ్ఞాపించెను. ఆయన వచ్చినప్పుడు యెరూశ
లేమునుంచి వచ్చిన యూదులు చుట్టూ నిలిచి
తాము స్థాపించ కూడని చాలా బలువైన నేరము
౮ లను పౌలు మీద మోపిరి. అందుకు ఆయన—
యూదుల ఆజ్ఞాప్రమాణమును గురించియైనా గు
డిని గురించియైనా కైసరును గురించియైనా నేను
యెంత మాత్రమున్ను తప్పితము చేయలేదని ప్ర
౯ త్యుత్తరమిచ్చెను. అయితే ఫేస్తు యూదులయం
దు దయచేయ వలెనని యుండి—యెరూశలేముకు
వెళ్లి అక్కడ నా యెదుట వీటిని గురించి న్యా
యపుతీర్పు పొందుటకు నీకు మనస్సు కలదా
౧౦ అని పౌలుకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు పౌ
లు—కైసరుయొక్క న్యాయాసనము యెదుట నిలు
స్తున్నాను. నేను న్యాయపు తీర్పు పొంద వల
సిన స్థలమిదే. యూదులకు నేను అన్యాయమే
౧౧ మిన్ని చేయలేదని నీకు బాగా తెలుసును యెందు
కంటే నేను న్యాయము తప్పి చావుకు తగినదేదై
నా చేసి యున్నట్టయితే చావుకు వెనుక తీయను
అయితే వీరు నా మీద మోపుతున్న నేరములలో
యేదిన్ని లేకుంటే యెవడైనా నన్ను వానికి అప్ప
గించ లేడు కైసరుతో నా సంగతి చెప్పు కొందు
నని పలికెను. అప్పుడు ఫేస్తు తన ఆలోచన ౧౨
సభతో మాట్లాడిన తరువాత—కైసరుతో చెప్పు
కొందువా కైసరు యొద్దకి వెళ్లుదువని ప్రత్యుత్తర
మిచ్చెను.

కొన్ని దినములైనప్పుడు రాజైన అగ్రిప్ప యున్ను ౧౩
బెర్నీకేయున్ను ఫేస్తును దర్శించే కొరకు కైసరై
యకు వచ్చిరి. అక్కడ వారు అనేక దినములు ౧౪
గడిపిన తరువాత ఫేస్తు పౌలును గురించిన వాటిని
రాజుకు తెలియ చెప్పినదేమంటే—ఫేలిక్సువల్ల బం
దికాడుగా విడువబడిన వొక మనుష్యుడు కలడు.
నేను యెరూశలేములో వున్నప్పుడు ప్రధాన ౧౫
యాజకులున్ను యూదుల పెద్దలున్ను అతని మీద
నేరము మోపి అతనికి విరోధముగా తీర్పు చేయ
వలెనని వేడుకొనిరి. అందుకు నేను—నేరము మో ౧౬
పబడిన వాడు నేరము మోపే వారికి ముఖా
ముఖిగా వుండి తన మీద మోపబడిన నేరమును
గురించి ప్రత్యుత్తరము చెప్పుకొనుటకు అతనికి
అవకాశమివ్వక మునుపు యే మనుష్యునినైనా
(మరణమునకు) అప్పగించుట రోమీయుల వాడికె
కాదని ప్రత్యుత్తరమిస్తిని గనుక వారు యిక్కడికి ౧౭
వచ్చినప్పుడు నేను ఆలస్యమేమిన్ని చేయక మరు
నాడు న్యాయాసనము మీద కూర్చుండి ఆ మను
ష్యుని తీసుకొని వచ్చుటకు ఆజ్ఞాపిస్తిని. నేరము ౧౮
మోపిన వారు నిలిచినప్పుడు నేను తలంచిన నేర
ములలో వొకటిన్ని అతనిమీద మోప లేదు.
అయితే తమ దైవభక్తిని గురించిన్ని బ్రతికి యున్నా ౧౯
డని పౌలు చెప్పే చనిపోయిన యేసు అనే వొకని
గురించిన్ని కొన్ని తర్కములు యితని మీద వారికి
కలిగెను. నేను ఆలాటి తర్కములను గురించి ౨౦
సందేహపడి అతడు యెరూశలేముకు వెళ్లి అక్కడ
వీటిని గురించి తీర్పు పొందుటకు అతనికి యిష్ట
మవునేమో అని అడిగితిని. అయితే పౌలు ఔ ౨౧
గుస్తు † విమర్శకు తాను కాయబడుటకు చెప్పు
కొన్నందున నేను అతని కైసరు యొద్దకి పంపించే
మట్టుకు అతని కాయబడుటకు ఆజ్ఞాపించితినని
పలికెను. అప్పుడు అగ్రిప్ప—ఆ మనుష్యుని ౨౨
నోటి మాట వినుటకు నాకున్ను మనస్సు కలదని

* లేక, పదికంటే యెక్కువైన దినములు. † చక్రవర్తి.

ఫేస్తుతో పలికినందుకు ఆయన—రేపు విన వచ్చు
౨౩ నని చెప్పెను. కాబట్టి మరునాడు అగ్రిప్పయు
న్ను బెర్నీకేయున్ను మిక్కిలీ డంబముతో వచ్చి
సహస్రాధిపతులతోనున్ను పట్టణపు శ్రేష్ఠులతో
నున్ను కొలువు కూటములో ప్రవేశించిన తరువాత
౨౪ ఫేస్తు సెలవిచ్చినప్పుడు పౌలు తేబడెను. అప్పు
డు ఫేస్తు—రాజువైన అగ్రిప్పా మాతో కూడా
యిక్కడ వున్న సమస్తమైన వారలారా యీ మను
ష్యుని చూస్తున్నారు. యూదుల సమూహమం
తా యెరూశలేములోనున్న యిక్కడనున్న—వీడు
యింకా బ్రతుకుట తగదని కేకలు వేస్తూ యితని
౨౫ గురించి నాయొద్ద మనవి చేసుకొనిరి. అయితే
అతడు చావుకు తగినదేదిన్ని చేయ లేదని నేను
తెలుసుకొనుట వల్లనున్ను అతడు ఔగుస్తుతో
చెప్పుకొందునని పలుకుట వల్లనున్ను అతని పంపు
౨౬ టకు నిర్ణయించి యున్నాను. అతని గురించి
మన ప్రభువుకు వ్రాయుటకు నాకు నిశ్చయమైనది
యేదిన్ని లేదు గనుక విచారణ అయిన తరువాత
వ్రాయుటకు యేమైనా నాకు కలిగేటట్టు మీ
అందరి యెదటికిన్ని రాజువైన అగ్రిప్పా విశేష
ముగా నీ యెదటికిన్ని అతని తెప్పించి యున్నాను
౨౭ యెందుకంటే ఖయిదీ మీద మోపబడిన నేరములు
చూపక అతని పంపుట అక్రమమని నాకు తోస్తు
న్నదని పలికెను.

## ౨౬ పర్వము.

అప్పుడు అగ్రిప్ప—నీ కొరకు చెప్పుకొనుటకు
సెలవు అయినదని పౌలుతో చెప్పెను. అప్పుడు
పౌలు చెయ్యి చాచి ప్రత్యుత్తరమిచ్చినది యేమం
౨ టే—రాజువైన అగ్రిప్పా యూదులు నా మీద
మోపే నేరములన్నిటిని గురించి నేడు నీ యెదుట
౩ వుత్తరము చెప్పుకొన బోవుట వల్లనున్ను విశేష
ముగా నీవు యూదులలో వుండే సమస్తమైన
మర్యాదలున్ను తర్కములున్ను యెరుగుట వల్లను
న్ను నన్ను భాగ్యవంతునిగా యెంచుకొంటున్నాను
గనుక తాల్మితో నా మనవి విన వలెనని నిన్ను
౪ వేడుకొంటున్నాను. నేను మొదటినుంచి యె
రూశలేములో వుండి నా స్వజనులలో నేను నా
బాల్యమునుంచి బ్రతికిన బ్రతుకు యేలాటిదో
౫ యూదులందరికిన్ని తెలిసినది. సాక్ష్యము చెప్పు
టకు వారికి మనస్సు కలిగియుంటే నేను మన
ఆరాధన మార్గములో బహు ఖండితమైన మత
ప్రకారముగా ఫరిసైయుడనై బ్రతికితినని మొదటి
నుంచి నన్ను యెరిగి యున్నారు. అయితే దేవు ౬
డు మన పితృలకు చేసిన వాగ్దత్తపు నిరీక్షణ నిమి
త్తము నేను యిప్పుడు న్యాయపు తీర్పు పొందు
టకు నిలిచి యున్నాను. మన పన్నెండు గో ౭
త్రములు యెడతెగక దివారాత్రులు దేవుని ఆరాధి
స్తూ దాని పొందుటకు నిరీక్షిస్తున్నవి. రాజువైన
అగ్రిప్పా ఆ నిరీక్షణ నిమిత్తము నేను యూదుల
వల్ల నేరము మోపబడి యున్నాను. యేమీ! ౮
దేవుడు చనిపోయిన వారిని లేపితే అది నమ్మ కూ
డదని మీరు యెన్నుతున్నారా. మంచిది నేను ౯
నజారీయుడైన యేసు పేరుకు విరోధముగా అనేక
కార్యములు చేయవలెనని నాలో తలంచుకొంటిని.
యెరూశలేములో నేను ఆలాగు చేసితిని. మరి ౧౦
న్ని నేను ప్రధానయాజకులవల్ల అధికారము పొంది
పరిశుద్ధులలో అనేకులను ఖయిదులో పడవేసి
వారు చంపబడేటప్పుడు సమ్మతించితిని. మరిన్ని ౧౧
అనేక పర్యాయములు సమస్తమైన సునగోగులలో
వారిని దండించి వారు దూషించేటట్టు బలవంతము
చేసితిని. మరిన్ని వారి మీద చాలా మండిపడు
తూ అన్య పట్టణముల మట్టుకున్న వారిని తరిమి
తిని. అందువల్ల నేను ప్రధాన యాజకులవల్ల ౧౨
అధికారమున్ను సెలవున్ను పొంది దమస్కుకు
వెళ్లుతూ వుండగా మధ్యాహ్నమందు ఓ రాజా ౧౩
నా చుట్టున్ను నాతో కూడా వచ్చిన వారి చుట్టు
న్ను ఆకాశమునుంచి సూర్యుని కాంతికంటే మి
క్కిలీ ప్రకాశించిన వొక వెలుగు తోవలో చూచి
తిని. మేమందరమున్ను నేల పడినప్పుడు—సౌ ౧౪
లా సౌలా నన్ను యెందుకు తరుముతున్నావు ము
నుకోలల మీద తన్నుట నీకు కఠినమనే వొక శబ్ద
ము ఇబ్రీభాషతో నాతో పలుకుట వింటిని. ౧౫
అప్పుడు నేను—ప్రభువా నీవెవడవని అడిగితిని.
అందుకు ఆయన—నేను నీవు తరిమే యేసునై
యున్నాను. అయితే నీవు లేచి నీ పాదములు ౧౬
మోపి నిలువుము యెందుకంటే నేను యీ జనుల ౧౭
లోనుంచిన్ని అన్యజనులలోనుంచిన్ని నిన్ను తప్పిం
చి* నీవు చూచిన వాటిని గురించిన్ని వేటి నిమి
త్తము నేను నీకు అగుపడుదునో వాటిని గురిం
చిన్ని నిన్ను సేవకునిగానున్ను సాక్షినిగానున్ను
నియమించేటందుకు నీకు అగుపడితిని. వారు ౧౮
చీకటిలోనుంచి వెలుగుకున్ను సైతాను అధికార
ములోనుంచి దేవుని తట్టున్ను తిప్పుకొని నా యం
దున్న విశ్వాసమువల్ల పాపక్షమనున్ను పరిశుద్ధపర

* లేక, యేర్పరచుకొని.

చబడిన వారిలో స్వాస్థ్యమున్ను పొందే కొరకు
నిన్ను వారి కన్నులు తెరుచుటకు వారి యొద్దికి
౧౯ పంపుతున్నానని చెప్పెను. కాబట్టి రాజువైన
అగ్రిప్పా నేను ఆకాశమునుంచిన్నైన దర్శనము
నకు అవిధేయుడను కాకుండా మొదట దమస్కు
౨౦ లోనున్న యెరూశలేములోనున్న యూదయ దేశ
మందంతటానున్ను వున్న వారికిన్ని తరువాత అన్య
జనులకున్ను వారు మనస్సు తిప్పుకొని దేవుని తట్టు
౨౧ తిరిగి మారు మనస్సుకు తగిన క్రియలు చేయ వలె
నని తెలియచేసితిని. ఈ హేతువుల చేతను
యూదులు గుడిలో నన్ను పట్టుకొని చంపుటకు
౨౨ ప్రయత్నము చేసిరి. కాబట్టి నేను దేవుని వల్లనే
౨౩ సహాయము పొంది—క్రీస్తు శ్రమపడి చనిపోయిన
వారిలోనుంచి పునరుత్థానము పొందేవారిలో మొ
దటివాడై యుండి యీ జనులకున్ను అన్యజనుల
కున్ను వెలుగు అగుపరుచబోవునని ప్రవక్తలున్ను
మోశేయున్ను జరగబోవునని పలికినవిగాక మరి
యేమిన్ని చెప్పక చిన్నపెద్దలకు సాక్ష్యమిస్తూ నేటి
వరకు నిలిచియున్నాను.
౨౪ అతడు యీలాగు తన కొరకు వుత్తరము చెప్పు
కొంటూ వున్నప్పుడు ఫేస్తు—పౌలా నీవు వెర్రి
వాడవు బహు విద్యలు నిన్ను వెర్రి తనమునకు
౨౫ లోపరస్తున్నవని గొప్ప శబ్దముతో చెప్పెను. అం
దుకు అతడు—అతిశ్రేష్ఠుడవైన ఫేస్తా నేను వెర్రి
వాడను కాను అయితే సత్యమున్ను స్వస్థ బుద్ధిన్ని
౨౬ గల మాటలు పలుకుతున్నాను. యెందుకంటే
వీటిని గూర్చి రాజు యెరిగి యున్నాడు అతని
యెదుట నేను ధైర్యముగా మాట్లాడుతున్నాను
యెందుకంటే వొకటిన్ని ఆయనకు మరుగుగా వుం
డ లేదని నమ్ముతున్నాను యెందుకంటే యిది వొక
౨౭ మూలను చేయబడిన కార్యము కాదు. రాజువైన
అగ్రిప్పా నీవు ప్రవక్తలను నమ్ముతున్నావా నమ్ము
౨౮ తున్నావని యెరుగుదును. అప్పుడు అగ్రిప్ప—
క్రైస్తవుడనౌటకు నన్ను కొంతమట్టు ప్రేరేపిస్తు
౨౯ న్నావని పౌలుతో చెప్పెను. అందుకు పౌలు—
నీవు మాత్రమే కాదు నేడు నా మాట వినే వా
రందరున్ను యీ బంధకములు దప్ప నావలె కొంత
మట్టుకున్ను చాలా మట్టుకున్ను వుండుటకు దేవుని
౩౦ వేడుకొంటున్నానని పలికెను. అతడు వీటిని
చెప్పిన తరువాత రాజున్ను అధిపతియున్ను బెర్నీ
కేయున్ను వారితో కూడా కూర్చున్న వారు
౩౧ న్ను లేచి అవతలకు వెళ్లి—ఈ మనుష్యుడు మరణ
మునకైనా బంధకములకైనా తగినది యేదిన్ని చేయ
లేదని తమలో తాము మాట్లాడుకొనిరి. అప్పుడు ౩౨
అగ్రిప్ప—ఈ మనుష్యుడు కైసరుతో చెప్పుకొం
దునని పలుకక వుంటే వాడు విడిపించబడ వచ్చు
నని ఫేస్తుతో చెప్పెను.

## ౨౭ పర్వము.

అంతట మేము వోడెక్కి ఈతలియకు వెళ్లు ౧
టకు నిశ్చయించ బడినప్పుడు వారు పౌలునున్ను
మరి కొందరు ఖైదీలనున్ను ఔగుస్తుయొక్క రాణు
వలో శతాధిపతియైన యూలి అనే వానికి అప్ప
గించిరి. మేము ఆసియ దరి సబురున వెళ్లబోయే ౨
అద్రముత్త్యపు వోడెక్కి బయలు దేరితిమి. మకె
దోనియ దేశపు థెస్సలోనీకే వాడైన అరిస్తర్ఖు
మాతో కూడా వుండెను. మరునాడు సీదోనుకు ౩
వచ్చితిమి. అప్పుడు యూలి పౌలుకు వుపకా
రియై యుండి ఆయన పరామర్శ పొందే నిమి
త్తము స్నేహితులయొద్దకి వెళ్లుటకు సెలవిచ్చెను.
అక్కడనుంచి వెళ్లిన తరువాత గాలి యెదురుగా ౪
వున్నందున కుప్ర మరుగున వోడ నడిపించితిమి.
మరిన్ని కిలికియకున్ను పంఫులియకున్ను యెదు ౫
రుగా వున్న సముద్రమున సబురు చేసి లుకియలో
వున్న మూరకు వచ్చితిమి. అక్కడ శతాధిపతి ౬
ఈతలియకు వెళ్లగల అలెక్సంద్రియ యొక్క వోడ
కనుగొని అందులో మమ్మును యెక్కించెను. బహు ౭
దినములు మెల్లగా నడిచి ప్రయాసముతో క్నీదుకు
యెదురుగా వచ్చినప్పుడు గాలి మమ్మును వెళ్ల
నివ్వక వున్నందున క్రేతు మరుగున సల్మోను
తట్టు వోడ నడిపించితిమి. ప్రయాసముతో ౮
దాని దాటి మంచి రేవుల నే పేరుగల వొక స్థలము
నకు వచ్చితిమి. దాని దగ్గెర లసైయ పట్టణము ౯
వుండెను. బహు కాలము జరుగుట వల్లనున్ను
వుపవాస దినము గతించినందున యింకా సబురు
చేయుట కీడుకు హేతువై యుండుట వల్లనున్ను
పౌలు—అయ్యలారా యీ ప్రయాణమువల్ల సరు ౧౦
కులకున్ను వోడకున్ను మాత్రమే గాక మన ప్రాణ
ములకు కూడా కీడున్ను బహు నష్టమున్ను కలుగు
నని చూస్తున్నానని బోధపరిచెను. అయినప్పటి ౧౧
కిన్ని శతాధిపతి పౌలు చెప్పిన మాటలకంటే నావి
కునిన్ని వోడ యజమానునిన్ని యెక్కువగా నమ్మె
ను. మరిన్ని శీతకాలము గడుపుటకు ఆ రేవు ౧౨
వుపయుక్తము కానిదైనందున యిక్కడనుంచి వెళ్లి
శక్యమైతే వొక వేళ ఫేనికేకు వెళ్లి అక్కడ శీత
కాలము గడప వలెనని యెక్కువ మంది ఆలోచన
చెప్పిరి. అది నైఋతి వాయవ్య దిక్కుల తట్టు
వున్న క్రేతేయొక్క రేవై యున్నది. మరిన్ని ౧౩

దక్షిణపు గాలి మెల్లగా విసురుతూ వున్నప్పుడు
వారు తమ ఆలోచన సమకూడినదని తలంచి లంగరు
యెత్తుకొని క్రేతుకు సమీపముగా వోడ నడిపిం
౧౪ చిరి. అయితే కొంత కాలమైనప్పుడు ఐరోక్లు
దోనవే తుఫానువంటి గాలి దాని మీదనుంచి విస
౧౫ రెను. వోడ చిక్కుబడి గాలికి యెదురుగా నిలువ
జాలక వున్నందున దాని పోనిచ్చి కొట్టుకొని పోబ
౧౬ డితిమి. తరువాత క్లౌదే అనబడిన వొక చిన్న
ద్వీపము మరుగున దాని నడిపించి బహు ప్రయాస
౧౭ ముతో పడవ స్వాధీనపరచుకొంటిమి. దాని
యెత్తుకొన్న తరువాత సాధనములు తీసుకొని వోడ
చుట్టు బిగించిరి. మరిన్ని దొంగ యిసుకలో పడు
దుమేమో అని భయపడి వోడ చాపలు దిగవిడిచి*
౧౮ కొట్టుకొనిపోబడిరి. అయితే మిక్కిలి పెద్దగాలి
వల్ల మేము మిక్కిలీ అల్లాడుతూ వున్నందున మరు
నాడు వోడను కొంచెము చులకనగా చేసిరి.
౧౯ మూడో దినమందు మా చేతులతో వోడ సామగ్రి
౨౦ పారవేస్తిమి. అయితే అనేక దినములు సూర్యు
డైనా నక్షత్రములైనా అగుపడనందు వల్లనున్ను
పెద్ద గాలి మా మీద విసిరినందు వల్లనున్ను రక్షిం
చబడుటకు వూహ కేవలము అణిగి పోయెను.
౨౧ బహు కాలము భోజనము లేక వున్నప్పుడు పౌలు
వారి నడుమ నిలిచి—అయ్యలారా యీ కీడున్ను
నష్టమున్ను పొందక వుండే కొరకు నా మాట విని
౨౨ క్రేతేను విడిచి రాక పోవలసి యుండెను. అయితే
యిప్పుడు ధైర్యము తెచ్చుకొండని మిమ్మును వేడు
కొంటున్నాను యెందుకంటే యీ వోడకే గాని
మీలో యెవని ప్రాణమునకున్ను హాని కలుగదు
౨౩ యెందుకంటే నేను యెవనివాడనో యెవని సేవి
స్తున్నానో ఆ దేవుని దూత పోయిన రాత్రి నా
౨౪ యొద్ద నిలిచి—పౌలా భయపడకుము నీవు కైసరు
యెదుట నిలువ వలెను. మరిన్ని యిదుగో నీతో
కూడా వోడలో ప్రయాణమై వెళ్లుతున్న వారినంద
రినిన్ని దేవుడు నీకు దయచేసి యున్నాడని నాతో
౨౫ చెప్పెను. కాబట్టి అయ్యలారా ధైర్యము తెచ్చు
కొనండి యెందుకంటే నాతో చెప్పబడిన ప్రకా
రము కలుగునని నేను దేవుని నమ్ముతున్నాను.
౨౬ అయితే మనము వొక ద్వీపమునకు తోయబడ వలె
నని పలికెను.
౨౭ పదునాలుగో రాత్రి వచ్చినప్పుడు మేము
అద్రియ సముద్రములో యిక్కడికిన్ని అక్కడి
కిన్ని కొట్టుకొని పోబడుతూ వుండగా అర్ధ
రాత్రి వేళ వోడవారు యేదో వొక భూమి తమకు ౨౮
సమీపిస్తున్నదని వూహించి బుడుదు వేసి చూచి
యిరువై బారల లోతని తెలుసుకొనిరి. ఇంకా
కొంత దూరము వెళ్లిన పిమ్మట మళ్లీ బుడుదు వేసి
చూచి పదిహేను బారల లోతని తెలుసుకొనిరి.
అప్పుడు తాము రాతి తిప్పలు గల చోట్ల పడుదు ౨౯
మేమో అని భయపడి వోడ వెనుక తట్టు నాలుగు
లంగరులు వేసి పగలు వచ్చుటకు మిక్కిలీ కోరుతూ
వుండిరి. అయితే వోడవారు వోడ విడిచి పారి ౩౦
పోవుటకు యోచించుకొంటూ తాము ముందటి
వైపున లంగరులు వేయబోయేటట్టుగా సముద్ర
ములో పడవ దింపినప్పుడు పౌలు—వీరు వోడలో ౩౧
వుంటేనే గాని మీరు రక్షించ బడ లేరని శతాధి
పతితోనున్ను రాణువవారితోనున్ను పలికెను.
అప్పుడు రాణువవారు పడవ తాళ్లు కోసి దాని ౩౨
పడిపోనిచ్చిరి. అయితే తెల్లవారే మట్టుకు పౌలు- ౩౩
మీరు యేమిన్ని పుచ్చుకొనక నిరాహారులై యుండి
యెదురు చూస్తూ వున్న పదునాలుగో దినము నేడే.
కాబట్టి ఆహారము పుచ్చుకొనండని మిమ్మును వేడు ౩౪
కొంటున్నాను యెందుకంటే యిది మీ ప్రాణ
రక్షణ కొరకు వుండును యెందుకంటే మీలో
యెవని తలనుంచిన్ని వొక వెంట్రుకయైనా పడి
పోదని చెప్పుతూ ఆహారము పుచ్చుకొనుటకు అంద
రిని వేడుకొంటూ వుండెను. వీటిని చెప్పుతూ ౩౫
వొక రొట్టె పట్టుకొని అందరి యెదుట దేవుని
స్తుతించి దాని విరిచి తినుటకు మొదలుబెట్టెను.
అప్పుడు అందరు ధైర్యము పొంది తామున్ను ఆహా ౩౬
రము పుచ్చుకొనిరి. వోడలో వున్న మేమందర ౩౭
మూ యిన్నూట డెబ్బదియారుగురమై యుంటిమి.
వారు తిని తృప్తి పొందినప్పుడు ధాన్యము సముద్ర ౩౮
ములో పారపోసి వోడ చులకనచేసిరి. వుదయ ౩౯
మైనప్పుడు వారు ఆ భూమిని పోల్చ లేదు అయితే
దరిగల వొక సముద్రపు మూలను కనుగొని సాధ్య
మైతే అందులోకి వోడ తోయ వలెనని యిచ్ఛ
యించిరి. అప్పుడు లంగరులు కోసి సముద్రము ౪౦
లో విడిచి చుక్కానుల కట్లు విప్పి గాలికి పెద్ద
చాప యెత్తి దరికి సరిగా నడిపించిరి. అయితే ౪౧
రెండు సముద్రముల ప్రవాహములు కూడే స్థల
మందు చిక్కుబడి నేలకు వోడ తగిలించిరి. అందు
వల్ల ముందటి భాగము నాటుకొని కదలక వుండెను
అయితే వెనుకటి భాగము తరంగముల బలమువల్ల
బద్దలై పోయెను. అప్పుడు ఖైదీలలో యెవడున్ను ౪౨

* లేక—కొయ్యలు దించి.

యీదుకొని పారిపోకుండా వారిని చంప వలెనని
౪౩ రాణువ వారికి ఆలోచన పుట్టెను. అయితే శతా
ధిపతి పౌలును రక్షించుటకు మనస్సు గలవాడై వారి
ఆలోచన కొనసాగనివ్వకుండా యీద గలవారు
మొదట (సముద్రములో) దుముకుట వల్లనున్ను
౪౪ కడమ వారిలో కొందరు పలకల మీదనున్ను కొం
దరు వోడ చెక్కల మీదనున్ను భూమికి వెళ్లుటకు
ఆజ్ఞాపించెను. ఈలాగు అందరూ తప్పించుకొని
సురక్షితముగా భూమికి వచ్చిరి.

## ౨౮ పర్వము.

తప్పించుకొని ఆ ద్వీపము మెలీతే అనబడెనని
౨ తెలుసుకొంటిమి. ఆ దేశస్థులు మాకు చేసిన
వుపచారము యింతంత కాదు యేలాగంటే అప్పు
డు వర్షమున్ను చలియున్ను కలిగినందున వారు
అగ్ని రాజబెట్టి మమ్మునందరినిన్ని చేర్చుకొనిరి.
౩ అప్పుడు పౌలు మోపెడు పుడకలు కూర్చి అగ్ని
మీద వేసినప్పుడు వొక పాము అగ్ని కాకవల్ల
౪ బయిటికి వచ్చి అతని చెయ్యి కరిచి పట్టెను. ఆ
దేశస్థులు ఆ విషజంతువు అతని చేతిని వ్రేలాడుట
చూచినప్పుడు—ఈ మనుష్యుడు నిజముగా నర
హంతకుడు. ఇతడు సముద్రమునుంచి తప్పించు
కొన్నప్పటికిన్ని న్యాయము* యితని బ్రతుకనివ్వ
౫ దని తమలో తాము చెప్పుకొనిరి. అయితే
అతడు ఆ విషజంతువును అగ్నిలో జాడించి యే
హానిన్ని పొంద లేదు. అయితే వారు అతడు
వాచునో లేక అకస్మాత్తుగా పడి చచ్చునో అని
౬ కని పెట్టుతూ వుండిరి అయితే వారు చాలా మ
ట్టుకు కని పెట్టుతూవున్న తరువాత అతనికి యే
హానిన్ని కలుగక వుండుట చూచి ఆ తాత్పర్యము
విడిచి—ఇతడు దేవుడై యున్నాడని చెప్పుతూ
౭ వుండిరి. ఆ ద్వీపముయొక్క ముఖ్యుడైన పొప్లి
అనే పేరు గల వానికి ఆ ప్రాంతములలో మాన్య
ములు వుండెను. ఇతడు మమ్మును చేర్చుకొని
మూడు దినములు స్నేహముగా ఆతిథ్యము చేసెను.
౮ అయితే పొప్లియొక్క తండ్రి జ్వరము వల్లనున్ను
రక్తభేది వల్లనున్ను తల్లడిల్లుతూ పండుకొని యుం
డెను. పౌలు అతని యొద్దికి వెళ్లి ప్రార్థనచేసి
అతని మీద చేతులు వుంచి అతని స్వస్థపరిచెను.
౯ కాబట్టి యిది అయినప్పుడు ఆ ద్వీపములో వున్న
౧౦ కడమ రోగులందరూ వచ్చి స్వస్థపరచబడిరి. మ
రిన్ని వారు అనేక మర్యాదలవల్ల మమ్మును మర్యా
దచేసి మేము వోడెక్కి వెళ్లేటప్పుడు మాకు కావ
లసిన వాటిని తెచ్చి యిచ్చిరి.

మూడు నెలలు జరిగిన తరువాత ఆ ద్వీపమందు ౧౧
శీతకాలము అయే వరకు నిలిచియున్న మిథునమనే
గురుతు గల అలెక్సంద్రియ వోడెక్కి బయిలు ౧౨
దేరి సురకూసైకి వచ్చి అక్కడ మూడు దినములు
నిలిచి యుంటిమి. అక్కడనుంచి చుట్టుగా వెళ్లి ౧౩
రేగియుకు వచ్చి వొక దినము అయిన తరువాత
దక్షిణపు గాలి విసరుటవల్ల మరునాడు పొతియో
లీకి వచ్చితిమి. అక్కడ సహోదరులను కను ౧౪
గొని వారియొద్ద యేడు దినములు వుండుటకు వారి
వల్ల వేడుకొనబడితిమి. ఈలాగున రోమేకు వచ్చి
తిమి. అక్కడనుంచి సహోదరులు మమ్మును ౧౫
గురించిన వాటిని విని అప్పీఫోరు మట్టుకున్ను
మూడు సత్రముల మట్టుకున్ను మమ్మును యెదురు
కొనుటకు వచ్చిరి. పౌలు వారిని చూచి దేవుని
స్తుతించి ధైర్యము తెచ్చుకొనెను.

మేము రోమేకు వచ్చినప్పుడు శతాధిపతి ఖైదీ ౧౬
లను సేనాధిపతికి అప్పగించెను. అయితే పౌలు
కాచుకొన్న రాణువవానితోకూడా ప్రత్యేకము
గా వుండుటకు ఆయనకు సెలవు యివ్వబడెను.
మరిన్ని మూడు దినములు అయిన తరువాత జరిగిన ౧౭
దేమంటే—పౌలు యూదులలో ముఖ్యులైన వారిని
కూడి వచ్చుటకు పిలిపించెను. వారు కూడి వచ్చి
నప్పుడు ఆయన—సహోదరులైన మనుష్యులారా
నేను జనులకైనా పితృల మర్యాదలకైనా విరోధ
మైనది యేదిన్ని చేయక వున్నప్పటికిన్ని యెరూ
శలేములోనుంచి రోమీయుల చేతికి ఖయిదీగా
అప్పగించబడితిని. వీరు నన్ను విచారించి నా ౧౮
యందు చావుకు తగిన నేరము యేదిన్ని లేనందున
నన్ను విడిపించుటకు కోరిరి. అందుకు యూదు ౧౯
లు యెదురాడుటవల్ల నేను కైసరుతో చెప్పుకొం
దునని అన వలసి వచ్చెను. అయితే యిందువల్ల
నా దేశ జనుల మీద యే నేరమైనా మోపుటకు
నాకు మనస్సు వుండలేదు. ఈ హేతువు చేతను ౨౦
మిమ్మును చూచి మాట్లాడుటకు పిలిపించితిని యెం
దుకంటే ఇశ్రాయేలుయొక్క నిరీక్షణ కొరకు యీ
సంకెళ్లతో కట్టబడి యున్నానని వారితో చెప్పె
ను. అందుకు వారు—యూదైయనుంచి నిన్ను ౨౧
గురించిన వుత్తరములు మాకు అందలేదు. వచ్చిన
సహోదరులలో వొకడైనా నిన్ను గురించి చెడ్డ

* లేక, న్యాయదేవి.

౨౨ దేదైనా తెలుపలేదు మాట్లాడలేదు. అయితే
నీవు తలంచుకొనే వాటిని నీ వల్ల విన కోరుతు
న్నాము యెందుకంటే యీ మతభేదమును గురించి
అంతటా యెదురాడుట జరుగుతున్నదని మాకు
౨౩ తెలుసునని పలికిరి. అప్పుడు ఆయనకు వొక దిన
ము నిర్ణయించి ఆయనయొద్దికి ఆయన బసలోకి
అనేకులు వచ్చిరి. వుదయమునుంచి సాయంకా
లమువరకు ఆయన దేవుని రాజ్యమునుగురించి పూ
ర్తిగా సాక్ష్యమిస్తూ మోశేయొక్క ఆజ్ఞా ప్రమా
ణము వల్లనున్ను ప్రవక్తల వల్లనున్ను యేసును గురిం
చిన వాటిని నమ్ముటకు వారిని ప్రేరేపిస్తూ వివర
౨౪ ముగా పలుకుతూ వుండెను. చెప్పబడిన వాటిని
౨౫ కొందరు నమ్మిరి అయితే కొందరు నమ్మలేదు. ఈ
లాగు వారు యేక మనస్కులు కానందున పౌలు
వారితో వొక వాక్యము చెప్పుతూ వున్నప్పుడు
౨౬ విడిచి వెళ్లిరి. అదేమంటే—మీరు విననమైతే
విందురు గాని గ్రహించరు చూడడమైతే చూతురు
గాని కానరు అని యీ జనుల యొద్దికి వెళ్లి చెప్పు
ము యెందుకంటే యీ జనులు వొక వేళ కన్నుల ౨౭
తో చూచి చెవులతో విని హృదయముతో గ్ర
హించుకొని నా తట్టు తిరిగి యుండకనున్ను నేను
వారిని స్వస్థపరచకనున్ను వుండే కొరకు వారి
హృదయము కొవ్వెను తమ చెవులతో మందముగా
విని తమ కన్నులు మూసుకొని యున్నారని పరి
శుద్ధాత్మ ప్రవక్తయైన ఎషయా ద్వారా మన పితృల
తో బాగా చెప్పెను. కాబట్టి అన్య జనుల యొద్దికి ౨౮
దేవుని రక్షణ పంపబడి యున్నదనిన్ని వారు దాని
ఆలకింతురనిన్ని మీకు తెలుసును గాక అని పలి
కెను. ఆయన వాటిని చెప్పినప్పుడు యూదులు ౨౯
తములో చాలా తర్కించుకొంటూ వెళ్లిరి. అ ౩౦
యితే పౌలు నిండా రెండు సంవత్సరముల పర్యం
తము తన అద్దె యింట కాపురముండి తన యొద్దికి
వచ్చే వారినందరినిన్ని చేచుకొని ఆతంకము లేక ౩౧
పూర్ణా ధైర్యముతో దేవుని రాజ్యమును ప్రభు
వైన యేసుక్రీస్తును గురించిన వాటిని వుపదేశిస్తూ
వుండెను.

# THE EPISTLE TO THE ROMANS.

అపొస్తలుడైన పౌలు

# రోమాలో వున్నవారికి పంపిన వుత్తరము.

## ౧ పర్వము.

౧-౭ దావీదు సంతానమందు మాంస విషయమై
వుట్టి పరిశుద్ధతయొక్క ఆత్మ విషయమై మృతుల
పునరుత్థానమువల్ల దేవుని కుమారుడని బలముతో
నిర్ణయించబడిన తన కుమారుడైన యేసు క్రీస్తు
అనే మన ప్రభువును గురించి దేవుడు తన ప్రవక్తల
మూలముగా పరిశుద్ధ లేఖనములలో పూర్వమందు
వాగ్దత్తముచేసిన ఆయన సువార్త కొరకు యేర్ప
రచబడినటువంటిన్ని అపొస్తలవుటకు పిలువబడిన
టువంటిన్ని యేసు క్రీస్తు సేవకుడైనటువంటిన్ని
పౌలు దేవుని ప్రియులై పరిశుద్ధులవుటకు పిలువబ
డిన రోమాలోవున్న వారందరికిన్ని—మన తండ్రి
యైన దేవుని వల్లనున్ను ప్రభువైన యేసు క్రీస్తు
వల్లనున్ను మీకు కృపయున్ను సమాధానమున్ను
కలుగును గాక. ఆయన నామము కొరకు సమస్త
దేశస్థులలో విశ్వాసమునకు విధేయత కలిగే నిమిత్త
ము ఆయనవల్ల కృపయున్ను అపొస్తలుత్వమున్ను
పొందితిమి. వారిలో మీరున్ను యేసు క్రీస్తు
యొక్క* పిలువబడినవారై యున్నారు.
౮ మొదట మీ విశ్వాసము లోకమందంతటా
ప్రచురము చేయబడెనని మీ అందరి నిమిత్తము
యేసు క్రీస్తు ద్వారా నా దేవుని సంతోషస్తుతి చేస్తు
౯ న్నాను యెందుకంటే వొక వేళ నేను యేలాగైనా
౧౦ దేవుని చిత్తమువల్ల మీ యొద్దికి వచ్చుటకు మంచి
సమయము పొందే నిమిత్తము నా ప్రార్థనల
యందు నిత్యమున్ను వేడుకొంటూ మిమ్మును యెడ
తెగకుండా జ్ఞాపకము చేసుకొంటున్నాననుటకై
నేను యెవని కుమారుని సువార్తయందు నా ఆత్మ
౧౧ తో ఆయనను కొలుస్తున్నానో ఆ దేవుడు నా
సాక్షియై యున్నాడు యెందుకంటే మీరు స్థిరప ౧౨
రచబడే నిమిత్తమై—అనగా మీ నా అన్యోన్య
విశ్వాసమువల్ల మీ మధ్యను నేను మీతో కూడా
క్షేమబోధ పొందే నిమిత్తమై మీకు యేదో వొక
ఆత్మసంబంధ వరము యిచ్చే కొరకు మిమ్మును చూడ
వలెనని అపేక్షిస్తున్నాను.
అయితే సహోదరులారా యితర దేశస్థులలో ౧౩
యేలాగునో ఆలాగున మీలోనున్ను నాకు కొంత
ఫలము దొరికే నిమిత్తము మీ యొద్దికి వచ్చుటకు
అనేక పర్యాయములు యోచనచేసి యిదివరకు
ఆతంకపరచబడిన సంగతి మీకు తెలియక వుండ
కూడదని కోరుతున్నాను. నేను హెల్లేనీయుల ౧౪
కున్ను బర్బరస్థులకున్ను జ్ఞానులకున్ను అవివేకులకు
న్ను ఋణస్థుడనై యున్నాను గనుక నా వల్లనై ౧౫
నంత మట్టుకు రోమాలో వున్న మీకున్ను సువా
ర్త ప్రకటించుటకు సిద్ధముగా వున్నాను.
ఎందుకంటే నేను క్రీస్తు సువార్తను గురించి ౧౬
సిగ్గుపడేది లేదు యెందుకంటే నమ్మే ప్రతివానికిన్ని.
మొదట యూదియునికి హెల్లేనీయునికి కూడా
అది రక్షణ కొరకు దేవుని శక్తియై యున్నది యెం ౧౭
దుకంటే—నీతిమంతుడు విశ్వాసమువల్ల బ్రతుకు
నని వ్రాయబడిన ప్రకారము విశ్వాస నిమిత్తము
విశ్వాసమువల్లనైన దేవుని నీతి (ఆ సువార్తలో)
బయిలుపరచబడి యున్నది.
ఎందుకంటే సత్యమును దుర్నీతిచేత అడ్డగించే ౧౮
మనుష్యులయొక్క సమస్తమైన భక్తిహీనతకున్ను
దుర్నీతికిన్ని విరోధముగా దేవుని కోపము ఆకా
శమునుంచి బయిలుపరచబడుతున్నది యెందుకంటే ౧౯
దేవుని గురించి యేమి తెలియబడ వచ్చునో అది

* లేక, వల్ల.

వారిలో విశదమై యున్నది యెందుకంటే దేవుడు
౨౦ అది వారికి విశదపరిచెను యేలాగంటే ఆయన
యొక్క అదృశ్యమైనవి అనగా ఆయనయొక్క
అనంతమైన శక్తిన్ని దేవత్వమున్ను జగదుత్పత్తి మొ
దలుకొని చేయబడిన వాటివల్ల తెలియబడి అగుప
డుతున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు
౨౧ యెందుకంటే వారు దేవుని తెలిసిన్ని ఆయన దేవు
డని* మహిమపరచకనున్ను కృతజ్ఞులు కాకనున్ను
వుండిరి. అయితే వారు తమ వితర్కములందు
౨౨ వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకార
యుక్తమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొని
౨౩ బుద్ధిహీనులైరి. అప్పుడు వారు అక్షయుడైన
దేవుని మహిమను క్షయమయ్యే మనుష్యునియొక్క
యున్ను పక్షులయొక్కయున్ను నాలుగు కాళ్ల
జంతువులయొక్కయున్ను పురుగులయొక్కయున్ను
ప్రతిమా స్వరూపమునకు మార్చిరి.
౨౪ మరిన్ని ఆ హేతువు చేతను తమలో తాము
తమ శరీరములను అవమానపరుచుకొనుటకు దేవుడు
వారిని వారి హృదయముల కామములయందు
౨౫ అపవిత్రతకు అప్పగించెను యెందుకంటే వారు
దేవుని సత్యమును అబద్ధమునకు మార్చి సృష్టికర్తను
ప్రతిగా సృష్టియందు భక్తి కలిగి ఆరాధించేవా
రైరి. ఆయనే యెప్పటికిన్ని స్తోత్రార్హుడై యు
౨౬ న్నాడు—ఆమేన్. అందుచేతను దేవుడు వారిని
ఘనహీన దురాశలకు అప్పగించెను యేలాగంటే
వారి స్త్రీలున్ను స్వాభావికమైన ప్రయోజనమును
౨౭ స్వభావమునకు విరోధమైన దానికి మార్చిరి. ఆ
ప్రకారమే పురుషులు కూడా స్త్రీయొక్క స్వాభా
వికమైన ప్రయోజనమును విడిచి యొకనియందు
యొకడు వుంచిన మోహము చేతను దహించబడి
పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేసి తమ
తప్పితమునకు తగిన ఫలము తమలో పొందిరి.
౨౮ మరిన్ని తమ జ్ఞాపకమందు దేవుని వుంచుకొను
టకు వారు యెంచ లేదు గనుక తగని కార్యములు
చేయుటకు దేవుడు వారిని యెన్నిక లేని మనస్సుకు
౨౯ అప్పగించెను. అటువంటి వారు సమస్త దుర్నీతి
వేశ్యాగమనము చెడుతనము ధనాపేక్ష అపకారము
అనే వాటిచేత నింపబడి అసూయ నరహత్య జగ
డము కపటము మత్సరము అనే వాటితో నిండు
౩౦ కొని కొండెగాండ్లున్ను అపవాదకులున్ను దేవద్వే
షకులున్ను హింసకులున్ను గర్విష్ఠులున్ను బింకము
లాడేవారున్ను చెడ్డ వాటని కల్పించే వారున్ను
తలిదండ్రులకు అవిధేయులున్ను బుద్ధిహీనులున్ను ౩౧
మాట తప్పేవారున్ను వాత్సల్యరహితులున్ను అసం
ధితులున్ను నిర్దయులున్నయి అటువంటి కార్యము
లను చేసే వారు మరణమునకు తగిన వారన్న దేవుని ౩౨
న్యాయపు తీర్పు తెలిసి యుండిన్ని వీరు వాటిని
చేయుట మాత్రమే కాకుండా వాటిని చేసే
వారితో సంతోష సహవాసము చేస్తున్నారు.

## ౨ పర్వము.

కాబట్టి ఓ మనుష్యుడా తీర్పు చేసే నీవు యెవ ౧
డవైనప్పటికిన్ని నిరుత్తరుడవై యున్నావు యెందు
కంటే నీవు యే విషయమై పరునికి తీర్పు చేస్తు
న్నావో ఆ విషయమై నీకు నీవే శిక్ష విధించుకొం
టున్నావు యెందుకంటే తీర్పు చేసే నీవున్ను
వాటినే చేస్తున్నావు. మరిన్ని అటువంటి వాటిని ౨
చేసే వారి యెడల దేవుని తీర్పు సత్య ప్రకారము
గా వున్నదని యెరుగుదుము. అటువంటి వాటిని ౩
చేసే వారికి తీర్పు చేసి వాటినే చేసే ఓ మనుష్యుడా
నీవు దేవుని తీర్పును తప్పించుకొందువని తలంచు
కొంటున్నావా లేక దేవుని యుపకారము నిన్ను ౪
పశ్చాత్తాపమునకు† తెచ్చేది అని యెరుగక ఆయన
యుపకారముయొక్క ఐశ్వర్యమునున్ను ఓర్పు
నున్ను దీర్ఘశాంతమునున్ను అలక్ష్యము చేస్తు
న్నావా. అయితే పశ్చాత్తాపపడని నీ కఠిన హృ ౫
దయ ప్రకారముగా దేవుని న్యాయపు తీర్పు బయి
లుపడే వుగ్ర దినమందలి వుగ్రతను నీకు నీవే
కూడ బెట్టుకొంటున్నావు. ఆయన ప్రతి వాని ౬
కిన్ని వాని వాని క్రియల చొప్పున ప్రతి ఫల
మిచ్చును. సత్క్రియలలో ఓపికగా నిలిచి మహి ౭
మనున్ను ఘనమునున్ను అమరత్వమునున్ను వెతికే
వారికి నిత్యజీవమిచ్చును. అయితే స్వార్థపు ౮
రులై సత్యమునకు విధేయులు కాక దుర్నీతికి
విధేయులైన వారికి వుగ్రతయున్ను కోపమున్ను—
దుష్కార్యము చేసే ప్రతి మనుష్యుని ఆత్మకున్ను—
మొదట యూదునికి హెల్లేనీయునికి కూడా— ౯
శ్రమయున్ను వేదనయున్ను అయితే సత్క్రియా ౧౦
చేసే ప్రతివానికిన్ని—మొదట యూదునికి హెల్లే
నీయునికి కూడా—మహిమయున్ను ఘనమున్ను
సమాధానమున్ను కలుగును. యెందుకంటే దేవునికి ౧౧
పక్షపాతము లేదు.

* లేక, దేవునివలె. † లేక, మారు మనస్సుకు.

౧౨ ఎందుకంటే ఆజ్ఞాప్రమాణము లేనప్పుడు పాప
ముచేసిన వారందరున్ను ఆజ్ఞాప్రమాణము లేకుండా
నశింతురు మరిన్ని ఆజ్ఞాప్రమాణము కింద పాపము
చేసిన వారందరున్ను ఆజ్ఞాప్రమాణమువల్ల తీర్పు
౧౩ పొందుదురు యెందుకంటే ఆజ్ఞాప్రమాణము వినే
వారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు అయితే
ఆజ్ఞాప్రమాణము చొప్పున జరిగించే వారే నీతి
౧౪ మంతులని యెంచబడుదురు యెందుకంటే ఆజ్ఞా
ప్రమాణము లేని అన్యజనులు స్వభావము చేతను
ఆజ్ఞాప్రమాణముయొక్క వాటిని చేసేటప్పుడు వీరు
ఆజ్ఞాప్రమాణము లేనివారై తమకు తామే ఆజ్ఞా
౧౫ ప్రమాణమై యున్నారు. అటువంటివారు తమ
హృదయములందు వ్రాయబడిన ఆజ్ఞాప్రమాణము
యొక్క క్రియను చూపిస్తున్నారు. అందుకు
వారి మనస్సాక్షి వారితో కూడా సాక్ష్యమిస్తూ
వుండును. వారి తలంపులు మధ్యమధ్యను నింది
స్తున్నైనా లేక క్షమిస్తున్నైనా వుండును. నా
౧౬ సువార్త ప్రకారము దేవుడు యేసు క్రీస్తు ద్వారా
మనుష్యుల రహస్యములను గురించి తీర్పు చేసే
దినమందు (కలుగును.)
౧౭ ఇదుగో నీవు యూదుడనే పేరు పెట్టుకొని
ఆజ్ఞాప్రమాణమును ఆశ్రయించి దేవుని గురించి
౧౮ అతిశయపడి ఆయన చిత్తము యెరిగి ఆజ్ఞాప్రమా
ణమువల్ల బోధపరుచబడి భేదమైన వాటిని వివే
౧౯ చించ గలవాడవు. మరిన్ని ఆజ్ఞాప్రమాణములో
సత్యముయొక్కయున్ను జ్ఞానముయొక్కయున్ను
క్రమము* కలిగి—నేనే గుడ్డివారికి త్రోవ చూపిం
చేవాడను చీకటిలో వుండే వారికి వెలుగును అవి
౨౦ వేకులకు వుపదేశకుడను బాలులకు బోధకుడను
౨౧ అని నిశ్చయించుకొంటున్నావు. కాబట్టి పరునికి
బోధపరిచే నీవు నీకు నీవే బోధపరుచుకొనవా.
దొంగతనము చేయ వద్దని ప్రకటించే నీవు దొంగ
౨౨ తనము చేస్తున్నావా. వ్యభిచరించవద్దని చెప్పే
నీవు వ్యభిచరిస్తున్నావా. విగ్రహములయందు
అసహ్యపడే నీవు గుడిలో వున్నవి అపహరిస్తున్నా
౨౩ వా. ఆజ్ఞాప్రమాణమును గురించి అతిశయపడే
నీవు ఆజ్ఞాప్రమాణమును మీరుటవల్ల దేవుని అవ
౨౪ మానపరుస్తున్నావా యెందుకంటే మీ ద్వారా
దేవుని నామము అన్యజనుల మధ్యను దూషించ
బడుతున్నదని వ్రాయబడిన ప్రకారమే అవును.
౨౫ యెందుకంటే నీవు ఆజ్ఞాప్రమాణము నైకొం
టూవుంటే సున్నతి ప్రయోజనము అయితే ఆజ్ఞా
ప్రమాణమును అతిక్రమించేవాడవైతే నీ సున్నతి
అసున్నతి అయినది. కాబట్టి సున్నతి లేనివాడు ౨౬
ఆజ్ఞాప్రమాణముయొక్క నిర్ణయములను నైకొని
నట్టయితే అతని అసున్నతి సున్నతిగా యెంచబడ
దా మరిన్ని స్వాభావికమైయుండే అసున్నతి ౨౭
ఆజ్ఞాప్రమాణము నైకొంటే లేఖనమున్ను సున్నతి
యున్ను కలిగిన్ని ఆజ్ఞాప్రమాణమును మీరే నీకు ౨౮
తీర్పుచేయదా యెందుకంటే బాహ్యముగా యూ
దుడైనవాడు యూదుడు కాడు మాంసమందు బా ౨౯
హ్యమైన సున్నతి సున్నతికాదు. అయితే అం
తరంగమందు యూదుడైన వాడు యూదుడు ఆత్మ
లో వున్న హృదయపు సున్నతియేగాని లేఖనము
లోనే యున్నది సున్నతి కాదు. అతని స్తోత్రము
మనుష్యులచేతను కాదు అయితే దేవుని చేతనవును.

## 3 పర్వము.

ఆలాగైతే యూదుని అతిశయము యేమిటి ౧
సున్నతి లాభము యేమిటి. ప్రతి విషయమై అది ౨
విస్తారము. మొదటిది యేదంటే వారికే గదా
దేవోక్తులు అప్పగించబడెను యెందుకంటే కొం ౩
దరు అవిశ్వాసులైతేనేమి వారి అవిశ్వాస్యము
దేవుని విశ్వాస్యతను వ్యర్థము చేసునా. ఆ వూహ ౪
కూడదు. అయితే—నీవు నీ వాక్యముల యందు
నీతిమంతుడవని తీర్చబడుటకున్ను నీవు విమర్శిం
చబడేటప్పుడు గెలుచుటకున్ను అని వ్రాయబడిన
ప్రకారముగా ప్రతి మనుష్యుడున్ను అబద్ధికుడైన
ప్పటికిన్ని దేవుడు సత్యవంతుడని అనుకోవలెను.
సరి. అయితే మన దుర్నీతి దేవుని నీతిని ౫
దృఢపరిచినట్టయితే యేమందుము. దండన చేసే ౬
దేవుడు దుర్నీతిమంతుడా ఆ వూహ కూడదు. మ
నుష్యప్రకారముగా పలుకుతున్నాను. యెందు
కంటే ఆ పక్షమందు దేవుడు లోకమునకు యేలా
గు తీర్పు చేయగలడు యెందుకంటే దేవుని సత్య ౭
ము నా అబద్ధమువల్ల ఆయన మహిమ యెడల విస్త
రించిన పక్షమందు నేను యింకా పాపినని తీర్చ
బడేదిన్ని యెందుకు—మేలు వచ్చే కొరకు కీడు ౮
చేతామని మేము అంటున్నామని కొందరు మమ్మ
ను దూషించి చెప్పే ప్రకారముగా మేము యెం
దుకు చెప్ప రాదు—వారి శిక్షావిధి న్యాయమై
యున్నది.
ఆలాగైతే యేమి. మేము అతిశ్రేష్ఠులమా ౯
యెంత మాత్రమున్ను కాము యెందుకంటే యూ
దులేమి హెల్లేనీయులేమి వారందరున్ను పాపము

* లేక, స్వరూపము.

నకు లోబడి యున్నారనుటకు ముందుగా హేతు
౧౦ వు చెప్పి యున్నాము. ఆ ప్రకారము వ్రాయ
బడి యున్నది యేలాగంటే—
౧౧ నీతిమంతుడు వొక్కడైనా లేడు. గ్రహించే
వాడెవడున్ను లేడు. దేవుని వెతికేవాడెవడున్ను
లేడు.
౧౨ అందరున్ను తోవ తప్పియున్నారు యేకముగా
పనికిమాలిన వారైరి. మేలు చేసే వాడు లేడు—
వొక్కడైనా లేడు.
౧౩ వారి గొంతుక తెరచిన సమాధియై యున్నది—
తమ నాలుకలచేత మోసము చేసి యున్నారు.
పాముల విషము వారి పెదవుల కింద వున్నది.
౧౪ వారి నోరు శాపముతోనున్ను చేదుతోనున్ను
నిండియున్నది.
౧౫ వారి పాదములు రక్తము చిందించుటకు త్వరప
డుతూ వున్నవి.
౧౬ నాశనమున్ను వుపద్రవమున్ను వారి మార్గ
ములలో వున్నవి.
౧౭ క్షేమమార్గమును వారు తెలుసుకొనలేదు.
౧౮ వారి కన్నుల యెదుట దేవుని భయము లేదు.
౧౯ మరిన్ని ప్రతి నోరున్ను మూయబడే కొరకు
న్ను సర్వలోకమున్ను దేవుని శిక్షావిధికి లోనై
యుండే కొరకున్ను ఆజ్ఞాప్రమాణము వేటిని చెప్పు
తున్నదో వాటిని ఆ యాజ్ఞాప్రమాణమునకు లో
౨౦ బడే వారితో పలుకుతున్నదని యెరుగుదుము యెం
దుకంటే ఆజ్ఞాప్రమాణపు క్రియల వల్ల యే మను
ష్యుడున్ను ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్పు
పొందలేడు యెందుకంటే ఆజ్ఞాప్రమాణము వల్ల
పాపము తెలియపరచబడుతున్నది.
౨౧ అయితే యిప్పుడు ఆజ్ఞాప్రమాణము లేకుండా*
దేవుని నీతి—అనగా ఆజ్ఞాప్రమాణము వల్లనున్ను
౨౨ ప్రవక్తల వల్లనున్ను సాక్ష్యము పొందుతూ యేసు
క్రీస్తు విశ్వాసమువల్లనైన దేవుని నీతి అందరికిన్ని
నమ్మేవారందరి మీదికిన్ని తేటపరచబడియున్నది
౨౩ యెందుకంటే యే భేదమున్ను లేదు యెందుకంటే
౨౪ అందరున్ను పాపము చేసి దేవుని మహిమ† పొం
దక క్రీస్తు యేసువల్లనైన విమోచనక్రయము ద్వా
రా ఆయనయొక్క కృపచేతను వుచితముగా నీతి
౨౫ మంతులని తీర్చబడుదురు. దేవుని ఓరిమివల్ల పూ
ర్వమందు జరిగిన పాపములు క్షమించబడినందున
౨౬ ఆయన తన నీతిని అగుపరిచే నిమిత్తమై—అనగా
తాను నీతిమంతుడనున్ను యేసు విశ్వాసమువల్ల
నైన వాని నీతిమంతుడని తీర్చే వాడనున్నై యుం
డే కొరకు యిప్పటి కాలమందు తన నీతిని అగుప
రిచే నిమిత్తమై యీయన రక్తమందు విశ్వాసముం
చుటవల్ల ప్రాయశ్చిత్తార్థమైన బలిగా‡ యీయనను
బయలుపరిచెను.
కాబట్టి ఆ యాత్మస్తుతి యెక్కడ. అది పో ౨౭
గొట్టబడెను. యే ఆజ్ఞాప్రమాణమువల్ల—క్రియల
దానివల్లనా. కాదు. విశ్వాసపు ఆజ్ఞాప్రమాణ
మువల్లనే. కాబట్టి§ ఆజ్ఞాప్రమాణపు క్రియలులే ౨౮
కుండా‖ మనుష్యుడు విశ్వాసముచేత నీతిమంతు
డని తీర్చబడునని యెంచుతున్నాము. ఆయన ౨౯
యూదులకు మాత్రమే దేవుడా. అన్యజనులకున్ను ౩౦
దేవుడుకాడా. అన్యజనులకున్ను అవును యెందు
కంటే విశ్వాసమువల్ల సున్నతివారినిన్ని విశ్వాసము
ద్వారా సున్నతిలేని వారినిన్ని నీతిమంతులని తీర్చే
దేవుడు వొక్కడే. కాబట్టి విశ్వాసమువల్ల మనము ౩౧
ఆజ్ఞాప్రమాణము వ్యర్థము చేస్తున్నామా. కాదు
అయితే ఆజ్ఞాప్రమాణము స్థిరపరుస్తున్నాము.

## ౪ పర్వము.

కాబట్టి మన తండ్రియైన అబ్రాహాముకు మాంస ౧
విషయమై యేమి దొరికెనని చెప్పుదుము యెందు ౨
కంటే అబ్రాహాము క్రియలవల్ల నీతిమంతుడని
తీర్చబడినట్టయితే అతనికి అతిశయాస్పదము కలు
గును. అయితే దేవుని యెదట లేదు యెందుకంటే ౩
లేఖనము యేమి చెప్పుతున్నది—అబ్రాహాము దేవుని
నమ్మెను అది అతనికి నీతి నిమిత్తము యెంచబడెను.
అయితే పని చేసే వానికి జీతము ఋణమే గాని ౪
కృపగా యెంచబడదు. అయితే పని చేయక ౫
భక్తి హీనుని నీతిమంతుడని తీర్చే వాని యందు
విశ్వాసముంచే వానికి వాని విశ్వాసము నీతి నిమి
త్తము యెంచబడును.
ఆ ప్రకారమే దేవుడు క్రియలు లేకుండా ౬
యెవని నీతిగలవాడని యెంచునో ఆ మనుష్యుని
భాగ్యమును దావీదు కూడా చెప్పుతున్నాడు యేలా ౭
గంటే—యెవరి అపరాధములు క్షమించబడెనో
యెవరి పాపములు కప్పి వేయబడెనో వారు
భాగ్యవంతులు—ప్రభువు యెవని యందు పాపము ౮
యెంచడో ఆ మనుష్యుడు భాగ్యవంతుడు.
కాబట్టి ఈ శుభవచనము సున్నతివారిని గురిం ౯
చినదా లేక సున్నతి లేని వారిని గురించినదిన్నై

* లేక, కంటే వేరేలాగున. † లేక, మెప్పు. ‡ లేక, సమాధానబలిగా.
§ యెందుకంటే, అనేక ప్రతులలో వున్నది. ‖ లేక, క్రియలకంటే వేరేలాగున.

నగా యెందుకంటే విశ్వాసము అబ్రాహామునకు నీతి
నిమిత్తము యెంచబడెనని చెప్పుతున్నాము.
౧౦ మంచిది. అది యేలాగు యెంచబడెను అత
నికి సున్నతి కలిగినప్పుడా లేక సున్నతి లేనప్పుడా.
సున్నతి కలిగినప్పుడు కాదు—సున్నతి లేనప్పుడే.
౧౧ మరిన్ని సున్నతి లేకనే నమ్మే వారందరికిన్ని నీతి
౧౨ యెంచబడే నిమిత్తమై ఆయన వారి తండ్రియయ్యే
కొరకున్ను సున్నతి గల వారే కాకుండా మా
తండ్రియైన అబ్రాహామునకు సున్నతి లేనప్పుడు
ఆయనకు కలిగిన విశ్వాసముయొక్క అడుగుల
యందు నడిచే వారికిన్ని సున్నతి గలవారి తండ్రి
యయ్యే కొరకున్ను అతనికి సున్నతి లేనప్పుడు కలి
గిన విశ్వాసమువల్లనైన నీతికి ముద్రగా సున్నతి
యనే గురుతు పొందెను.
౧౩ ఎందుకంటే అబ్రాహాము జగద్భాధ్యుడవును
అనే వాగ్దత్తము విశ్వాసపు నీతివల్లనే గాని ఆయన
కైనా ఆయన సంతానమునకైనా ఆజ్ఞాప్రమాణము
౧౪ వల్ల చేయబడ లేదు. ఎందుకంటే ఆజ్ఞాప్రమా
ణపు వారు బాధ్యులైతే విశ్వాసము వ్యర్థమవు
౧౫ ను—ఆ వాగ్దత్తము కొట్టివేయబడును యెందుకంటే
ఆజ్ఞాప్రమాణము కోపమును కలుగచేస్తున్నది యెం
దుకంటే ఆజ్ఞాప్రమాణము యెక్కడ వుండదో
౧౬ అక్కడ అతిక్రమమున్ను లేదు. ఈ హేతువు
చేతను ఆ యావత్సంతతికిన్ని ఆజ్ఞాప్రమాణపు
వారికి మాత్రమే కాకుండా చనిపోయిన వారిని
బ్రతికించేటటువంటిన్ని లేని వాటిని వున్నవాటి
వలె పిలిచేటటువంటిన్ని అబ్రాహాము నమ్మినటువం
౧౭ టిన్ని దేవుని దృష్టికి—నిన్ను అనేక దేశస్థులకు
తండ్రిగా నియమించితినని వ్రాయబడిన ప్రకా
రము మనకందరికిన్ని తండ్రియై యున్న అబ్రా
హాముయొక్క విశ్వాసముగల వారికిన్ని ఆ వాగ్ద
త్తము దృఢమయ్యే కొరకు కృప చొప్పున కలిగే
నిమిత్తమై విశ్వాసము చేతనైనది.
౧౮ నీ సంతానము యీలాగు వుండునని చెప్ప
బడిన ప్రకారము తాను అనేక దేశస్థులకు తం
డ్రియై యుండే కొరకు ఆయన నిరీక్షణకు విరోధ
౧౯ ముగా నిరీక్షణతో విశ్వసించెను. మరిన్ని విశ్వాస
విషయమై బలహీనుడు కాక ఆయన కొంచెము
యెక్కువ తక్కువ నూరు సంవత్సరముల వయస్సు
కలిగిన్ని అప్పటికి మృతమైయున్న తన దేహము
నైనా సారాయొక్క గర్భమృతినైనా లక్ష్యపెట్ట
౨౦ లేదు. అవిశ్వాసమువల్ల దేవుని వాగ్దత్తమును
గురించి సందేహించ లేదు. అయితే దేవుని మ ౨౧
హిమపరిచి ఆయన యేమి వాగ్దత్తము చేసెనో
దాని నెరవేర్పుటకున్ను శక్తిమంతుడని రూఢిగా
విశ్వసించి విశ్వాసమువల్ల అంతరంగమందు బలప
రచబడెను. అందుచేతను అది ఆయనకు నీతి ౨౨
నిమిత్తము యెంచబడెను.
మరిన్ని అది ఆయనకు యెంచబడెనని ఆయన ౨౩
నిమిత్తము మాత్రమే కాకుండా మన నిమిత్తమున్ను
వ్రాయబడెను యేలాగంటే మన అపరాధముల
నిమిత్తము* అప్పగించబడి మనకు నీతి విధించబడే ౨౪
నిమిత్తము* లేపబడిన మన ప్రభువైన యేసును ౨౫
చచ్చినవారిలోనుంచి లేపిన వాని యందు విశ్వాస
ముంచినట్టయితే అది మనకున్ను యెంచబడును.

## ౫ పర్వము.

కాబట్టి విశ్వాసమువల్ల మనకు నీతి విధించబడి ౧
మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా దేవునితో
సమాధానముగల వారమై యున్నాము. ఆయన ౨
ద్వారా యీ కృపయందు విశ్వాసమువల్ల ప్రవే
శము కూడా మనకు కలిగి యున్నది. అందులో
మనము నిలిచి దేవుని మహిమను† గూర్చిన నిరీ
క్షణ చేత వుత్సహిస్తున్నాము.
అంతేకాకుండా శ్రమ వోర్పునున్ను వోర్పు ౩-౪
పరీక్షనున్ను పరీక్ష నిరీక్షణనున్ను కలుగచేసునని
యెరిగి శ్రమల యందున్ను వుత్సహిస్తున్నాము.
ఆ నిరీక్షణ సిగ్గుపరచదు యెందుకంటే మనకు యి ౫
వ్వబడిన పరిశుద్ధాత్మవల్ల దేవుని ప్రేమ మన హృద
యములలో పోయబడి యున్నది. ఎందుకంటే ౬
మనము యింకా బలహీనులమై యున్నప్పుడు
నిర్ణయ కాలమందు క్రీస్తు భక్తి హీనుల కొరకు
చనిపోయెను. ఎందుకంటే నీతిమంతుని కొరకు ౭
యెవడైనా చనిపోవుట దుర్లభము‡ అయినప్పటి
కిన్ని మంచివాని కొరకు వొకానొకడు వొకవేళ
చనిపోవుటకైనా సాహసించును. అయితే దేవు ౮
డు తన ప్రేమను మనకు దృష్టాంతపరుస్తున్నాడు
యేలాగంటే మనము యింకా పాపులమై యున్న
ప్పుడు క్రీస్తు మన కొరకు చనిపోయెను. కాబట్టి ౯
మరీ యెక్కువగా ఆయన రక్తమువల్ల యిప్పుడు
నీతిమంతులమని తీర్చబడి మనము ఆయన ద్వారా
ఆ వుగ్రతనుంచి రక్షించబడుదుము యెందుకంటే ౧౦
మనము శత్రువులమై యున్నప్పుడు దేవునితో
ఆయన కుమారుని మరణమువల్ల సమాధానపరచ
బడినట్టయితే మనము సమాధానపరచబడి మరీ

* లేక, వల్ల. † లేక, మెప్పును. ‡ లేక, అరుదు.

యెక్కువగా ఆయనయొక్క జీవమువల్ల రక్షణ
పొందుదుము.
౧౧ అంతేకాకుండా మన ప్రభువైన యేసుక్రీస్తు
ద్వారా మనము దేవుని యందున్ను వుత్సహిస్తున్నా
ము. ఆయన ద్వారా మనము యిప్పుడు ఆ సమా
ధానస్థితి పొంది యున్నాము.
౧౨ కాబట్టి వొక్క మనుష్యునివల్ల పాపమున్ను ఆ
పాపమువల్ల మరణమున్ను లోకమందు యేలాగు
ప్రవేశించెనో యీ విధముగా సమస్త మనుష్యు
లున్ను పాపము చేసినందున మరణము అందరి మీ
దనున్ను యేలాగు వ్యాపించెనో (అలాగే వున్న
౧౩ ది.) ఎందుకంటే ఆజ్ఞాప్రమాణము వరకు పాపము
లోకమందు వుండెను అయితే- ఆజ్ఞాప్రమాణము
౧౪ లేనప్పుడు పాపము యెంచబడదు. అయినప్పటి
కిన్ని రా గలవానికి సురుతై యున్న ఆదాము
యొక్క అతిక్రమము వలె పాపము చేయని వారి
పయినిన్ని మరణముయొక్క యేలుబడి ఆదాము
మొదలుకొని మోశే పర్యంతమున్ను జరుగుతూ
౧౫ వుండెను. అయినప్పటికిన్ని ఆ అపరాధము యె
టువంటిదో యీ కృపావరము అటువంటిది కాదు
యెందుకంటే వొకని అపరాధమువల్ల అనేకులు
చనిపోయినట్టయితే మరీ యెక్కువగా దేవుని కృప
యున్ను యేసుక్రీస్తు అనే వొక్క మనుష్యుని కృప
చేతనైన వరమున్ను అనేకులకు విస్తరించి యున్నవి.
౧౬ మరిన్ని ఆ వరము పాపము చేసిన వొకనివల్ల వచ్చి
నదానివంటిది కాదు యెందుకంటే ఆ తీర్పు వొక
దానినుంచి శిక్ష విధించబడుటకైనది. అయితే
కృపావరము అనేకమైన అపరాధములనుంచి నీతి
౧౭ విధించబడుట్కైనది.* ఎందుకంటే వొకని అప
రాధమువల్లనే మరణము వొకని ద్వారా యేలినట్ట
యితే విస్తారమైన కృపనున్ను నీతి వరమునున్ను
పొందేవారు మరీ యెక్కువగా యేసుక్రీస్తు అనే
౧౮ వొకని ద్వారా జీవమందు యేలుదురు. కాబట్టి
వొక్క అపరాధము సమస్త మనుష్యులకున్ను శిక్షా
విధికి యేలాగు మూలమైనదో అలాగే వొక్క నీతి
విధి† సమస్త మనుష్యులకున్ను జీవసంబంధమైన నీతి
౧౯ విధించబడుటకు మూలమైనది. ఎందుకంటే వొక
మనుష్యుని అవిధేయతవల్ల అనేకులు యేలాగు పా
పులుగా చేయబడిరో అలాగే వొకని విధేయతవల్ల
అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు.
౨౦ అయితే ఆ అపరాధము విస్తరించే కొరకు ఆజ్ఞా
౨౧ ప్రమాణమున్ను ప్రవేశించెను. అయితే పాపము
మరణమందు యేలాగు యేలెనో అలాగే కృప
యున్ను మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా నీతి
వల్ల నిత్యజీవార్థముగా యేలే కొరకు పాపము
యెక్కడ విస్తరించెనో అక్కడ కృప మరీ యెక్కు
వగా ప్రబలమాయెను.

## ౬ పర్వము.

కాబట్టి యేమందుము. కృప విస్తరించేటందుకు ౧
పాపమందు నిలుతుమా. ఆ వూహ కూడదు. ౨
పాప విషయమై ‡ చనిపోయిన మనము అందులో
యికమీదట యేలాగు జీవింతుము. యేసు క్రీస్తుకు ౩
స్నానము పొందిన మనమందరమున్ను ఆయన మర
ణమునకు స్నానము పొందితిమని మీరు యెరుగరా.
కాబట్టి తండ్రి మహిమ § వల్ల క్రీస్తు యేలాగు ౪
చనిపోయిన వారిలోనుంచి లేపబడెనో అలాగు
మనమున్ను జీవముయొక్క నూతన స్థితిలో నడుచు
కొనే నిమిత్తము మరణమునకు స్నానము పొందుట
వల్ల ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి. ఎందు ౫
కంటే మనము ఆయన మరణముయొక్క పోలికతో
సంయుక్తులమై యుంటే ఆయన పునరుత్థానము
(యొక్క పోలిక)తో అలాగే వుందుము యెందు ౬
కంటే మనము యికమీదట పాపమునకు దాసు
లము కాకుండే నిమిత్తము పాపశరీరము నివారించ
బడే కొరకు మన పాత మనిషి ఆయనతో కూడా
శిలువ వేయబడెనని యెరుగుదుము యెందుకంటే ౭
చనిపోయిన వాడు పాపమునుంచి విడుదల పొంది
యున్నాడు.
మరిన్ని క్రీస్తు చనిపోయిన వారిలోనుంచి లేప ౮
బడి యికమీదట చనిపోడనిన్ని యికమీదట ఆ ౯
యన పయిని మరణమునకు అధికారము లేదనిన్ని
తెలుసుకొని మనము ఆయనతో చనిపోయినట్టయితే
ఆయనతో జీవిస్తున్న వుందుమని నమ్ముతున్నాము.
ఎందుకంటే ఆయన మరణము చూస్తే పాప విష ౧౦
యమై‖ వొక మారే చనిపోయెను. ఆయన జీవ
ము చూస్తే దేవుని విషయమై‖ జీవిస్తున్నాడు.
అటువలె మీరున్ను పాప విషయమై‖ మృతులమ ౧౧
నిన్ని మన ప్రభువైన యేసు క్రీస్తుయందు దేవుని
విషయమై‖ జీవితులమనిన్ని మీకు మీరే యెంచు
కొనండి.
కాబట్టి దాని ఆశలకు విధేయులవుటకు పాప ౧౨
ము చావగల మీ శరీరమందు యేలికగా వుండ
నివ్వకండి. మరిన్ని మీ అవయవములను పాప ౧౩
మునకు దుర్నీతియొక్క ఆయుధములుగా అప్ప

* లేక, నీతివిధికైనది. † లేక, నీతివిధించబడుట. ‡ లేక, పాపమువల్ల. § లేక, మెప్పు. ‖ లేక, వల్ల.

గించక దేవునికి మిమ్మును మీరే చనిపోయిన వారి
లోనుంచి జీవించిన వారినిగానున్ను దేవునికి మీ
అవయవములను నీతియొక్క ఆయుధములనుగాను
౧౪ న్ను అప్పగించండి యెందుకంటే మీరు కృపకే
గాని ఆజ్ఞాప్రమాణమునకు లోబడరు గనుక పాప
మునకు మీ మీద ప్రభుత్వము కలుగదు.*
౧౫ అలాగైతే మనము కృపకే గాని ఆజ్ఞాప్రమా
ణమునకు లోబడనందున పాపము చేయుదమా.
౧౬ ఆ వూహ కూడదు. మీరు విధేయత కొరకు
మిమ్మును మీరే దేనికి సేవకులనుగా అప్పగించు
కొందురో మరణార్థమైన పాపమునకే గాని నీతి
నిమిత్తము విధేయతకే గాని దేనికి విధేయులై యుం
దురో దాని దాసులై యున్నారని మీరు యెరు
౧౭ గరా. అయితే మీరు పాపముయొక్క సేవకులై
యుంటిరి గాని మీరు యే వుపదేశ రూపమునకు
అప్పగించబడితిరో † దానికి హృదయముతో విధే
౧౮ యులైతిరని దేవుడు స్తుతించబడును గాక. మరిన్ని
పాపమునుంచి విడుదల పొంది నీతికి దాసులుగా
౧౯ చేయబడితిరి. మీ మాంస బలహీనతవల్ల మనుష్య
ప్రకారము పలుకుతున్నాను యెందుకంటే మీరు
మీ అవయవములను అన్యాయము కొరకు అపవి
త్రతకున్ను అన్యాయమునకున్ను దాసులుగా యే
లాగు అప్పగించితిరో ఆలాగు యిప్పుడు మీ అవ
యవములను పరిశుద్ధత కొరకు నీతి నిమిత్తము దాసు
౨౦ లుగా అప్పగించండి యెందుకంటే మీరు పాపము
యొక్క దాసులైనప్పుడు నీతి విషయమై విడుదల
౨౧ గలవారై యుంటిరి.‡ కాబట్టి అప్పుడు మీకేమి
ఫలము కలిగెను. మీరు యిప్పుడు సిగ్గుపడేవి
గదా యెందుకంటే వాటియొక్క అంతము మరణ
౨౨ మే. అయితే యిప్పుడు పాపమునుంచి విడుదల
పొంది దేవునికి దాసులుగా చేయబడిన మీకు పరి
శుద్ధార్థమైన ఫలమున్ను నిత్యజీవమనే అంతము
౨౩ న్ను కలుగుతున్నవి యెందుకంటే పాపము యొక్క
జీతము మరణము అయితే దేవుని కృపావరము
మన ప్రభువైన యేసు క్రీస్తుయందు నిత్య జీవమై
యున్నది.

## ౭ పర్వము.

సహోదరులారా—యెందుకంటే ఆజ్ఞాప్రమా
ణమును యెరిగిన వారితో పలుకుతున్నాను—మను
ష్యుడు బ్రతికినంత కాలమే ఆజ్ఞాప్రమాణమునకు
ఆతని మీద ప్రభుత్వము కలదని మీకు తెలియ
దా. ఏలాగంటే పెనిమిటి గల స్త్రీ బ్రతుకుతూ ౨
వుండే ఆ పెనిమిటికి ఆజ్ఞాప్రమాణమువల్ల బద్ధు
రాలై యున్నది. అయితే పెనిమిటి చనిపోతే
ఆమె పెనిమిటి ఆజ్ఞాప్రమాణమునుంచి విడువబడి
యుండును. కాబట్టి పెనిమిటి బ్రతుకుతూ వున్న ౩
ప్పుడు ఆమె వేరొక పురుషునికి కలిగితే వ్యభిచా
రిణి అనబడును అయితే పెనిమిటి చనిపోయినట్ల
యితే ఆ ఆజ్ఞాప్రమాణమునుంచి విడుదల పొందును
గనుక వేరొక పురుషునికి కలిగినప్పటికిన్ని వ్యభి
చారిణి కాక పోవును.

కాబట్టి నా సహోదరులారా మనము దేవుని ౪
కొరకు ఫలము ఫలించే నిమిత్తము మీరు చనిపో
యిన వారిలోనుంచి లేపబడిన వేరొకనికి కలుగు
టకు మీరున్ను క్రీస్తుయొక్క శరీరమువల్ల ఆజ్ఞా
ప్రమాణ విషయమై చనిపోయిన వారైతిరి. ఎం ౫
దుకంటే మనము మాంసమందు వున్నప్పుడు ఆజ్ఞా
ప్రమాణమువల్లనైన పాపముల ప్రేరేపణేచ్ఛలు
మరణము కొరకు ఫలము పుట్టించే నిమిత్తము మన
అవయవములలో కార్యసాధకమై యుండెను.
అయితే యిప్పుడు మనము చనిపోయి దేని యందు ౬
కట్టబడితిమో ఆ ఆజ్ఞాప్రమాణమునుంచి విడువబడి
తిమి గనుక మనము లేఖనముయొక్క పురాతన
స్థితిలో కాకుండా ఆత్మయొక్క నూతన స్థితిలో
సేవిస్తున్నాము.

కాబట్టి మనము యేమందుము. ఆజ్ఞాప్రమా ౭
ణము పాపమా. ఆ వూహ కూడదు. అయితే
ఆజ్ఞాప్రమాణమువల్లనే గాని పాపము నాకు తెలి
యబడదు యెందుకంటే—ఆశించ వద్దని ఆజ్ఞాప్ర
మాణము చెప్పకపోతే ఆశయైనా నాకు తెలియ
దు. అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసు ౮
కొని సమస్తవిధమైన ఆశనున్ను నాయందు కలుగ
చేసెను యెందుకంటే ఆజ్ఞాప్రమాణము లేనప్పుడు
పాపము మృతమై యున్నది. అయితే నేను ౯
లోగడ ఆజ్ఞాప్రమాణములేనప్పుడు జీవించితిని.
అయితే ఆజ్ఞ వచ్చినప్పుడు పాపము బ్రతికెను నేను
చనిపోతిని. అప్పుడు జీవార్థమైన ఆజ్ఞ నాకు ౧౦
మరణార్థముగా కనుబడెను యెందుకంటే పాపము ౧౧
ఆజ్ఞను హేతువు చేసుకొని నన్ను మోసపుచ్చి
దానివల్ల నన్ను చంపెను. కాబట్టి ఆజ్ఞాప్రమాణ ౧౨
ము పరిశుద్ధమై యున్నది. ఆజ్ఞ కూడా పరిశుద్ధ

* లేక, పాపము నిమ్మును యేలదు. † లేక, మీకు యే వుపదేశ క్రమము అప్పగించబడెనో.
‡ లేక, నీతి విధించ బడుట వల్ల విడుదల పొందితిరి.

ముగానున్ను న్యాయముగానున్ను మంచిదిగాను
న్ను వున్నది.
౧౩ కాబట్టి యేది మంచిదో అది నాకు మరణకర
మైనదా. ఆ వూహ కూడదు అయితే పాపము
ఆజ్ఞవల్ల అత్యధిక పాపమై యుండే కొరకు పాప
ము మంచిదానివల్ల నాకు మరణము కలుగచేస్తూ
౧౪ పాపముగా అగుపడే కొరకు (మరణ కారణమా
యెను) యెందుకంటే ఆజ్ఞాప్రమాణము ఆత్మసంబం
ధమైనదని యెరుగుదుము అయితే నేను పాపము
నకు లోబడుటకు అమ్మబడి మాంస సంబంధినై
౧౫ యున్నాను. యెందుకంటే నేను యేమి చేస్తు
న్నానో దానికి సమ్మతించను * యెందుకంటే
నాకు యిష్టమైన† దాని జరిగించక నాకు అసహ్య
౧౬ మైనదాని చేస్తున్నాను. అయితే నాకు యిష్టము
కానిది నేను చేసినట్టయితే ఆజ్ఞాప్రమాణము శ్రేష్ఠ
౧౭ మని దానికి సమ్మతిస్తున్నాను. కాబట్టి యికను
అది జరిగించేవాడను నేను కాను అయితే నా
౧౮ యందు నివసించే పాపమే. ఎందుకంటే నా
యందు అనగా నా మాంసమందు మంచిది యేది
న్ని నివసించదని యెరుగుదును యెందుకంటే యి
ష్టము నాకు తటస్థమై యున్నది అయితే సత్కార్య
౧౯ ము చేయుట నాకు కనబడదు యెందుకంటే నాకు
యిష్టమైన† సత్కార్యము చేయక నాకు యిష్టము
౨౦ కాని‡ దుష్కార్యము చేస్తున్నాను. అయితే
నాకు యిష్టము కాని‡ దాని చేసినట్టయితే అది జరి
గించే వాడను యికను నేను కాను నాయందు నివ
౨౧ సించే పాపమే. కాబట్టి సత్కార్యము చేయుట
నాకు యిష్టమైనప్పుడు దుష్కార్యము నాకు తట
స్థమై యున్నదనే వొక ఆజ్ఞాప్రమాణము నాకు
౨౨ కనబడుతున్నది. యేలాగంటే లోపటి మను
ష్యుని ప్రకారము నేను దేవుని ఆజ్ఞాప్రమాణ
౨౩ మందు ఆనందిస్తున్నాను. అయితే నా మనస్సు
యొక్క ఆజ్ఞాప్రమాణముతో కలహించి నా అవయ
వములలోవున్న పాపముయొక్క ఆజ్ఞాప్రమాణము
నకు నన్ను చెరపట్టి లోపరిచే మరియొక ఆజ్ఞాప్ర
మాణమును నా అవయవములలో చూస్తున్నాను.
౨౪ ఆహా నేను దౌర్భాగ్య మనుష్యుడను. ఈ
మరణ శరీరమునుంచి నన్ను యెవడు విడిపించును.
౨౫ మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా (కలిగెనని)
దేవుని స్తుతిస్తున్నాను. కాబట్టి నేను మనస్సుతో
దేవుని ఆజ్ఞాప్రమాణమునకున్ను మాంసముతో పాప
ము యొక్క ఆజ్ఞాప్రమాణమునకున్ను దాసుడనై
యున్నాను.

## ౮ పర్వము.

కాబట్టి క్రీస్తు యేసు యందు వుండే వారికి ౧
యే శిక్షావిధిన్ని లేదు వారు ఆత్మ ప్రకారమేగాని ౨
మాంస ప్రకారము నడవరు. యెందుకంటే క్రీస్తు
యేసులో జీవముగల ఆత్మయొక్క ఆజ్ఞాప్రమాణము
పాప మరణములయొక్క ఆజ్ఞాప్రమాణమునుంచి
నన్ను విడిపించెను. ఎందుకంటే ఆత్మ ప్రకారమే ౩
గాని మాంసప్రకారము నడవని మనయందు ఆజ్ఞా ౪
ప్రమాణముయొక్క నీతి నెరవేర్చబడే నిమిత్తము
దేవుడు పాపమాంసముయొక్క పోలికె యందున్న
పాపము కొరకున్ను తన కుమారుని పంపించి మాం
సములో పాపమును నశింప విధించెను. ఆజ్ఞా
ప్రమాణము మాంసమువల్ల బలహీనముగా వున్నం
దున అది దానికి అసాధ్యమైనది.

ఎందుకంటే మాంసప్రకారమైన వారు మాంస ౫
విషయమైన వాటిని మనస్కరింతురు అయితే ఆత్మ
ప్రకారమైన వారు ఆత్మ విషయమైన వాటిని మన
స్కరింతురు. మరిన్ని మాంసము మనస్కరించుట ౬
మరణము అయితే ఆత్మను మనస్కరించుట జీవ
మున్ను సమాధానమున్నై యున్నది. ఎందుకంటే ౭
మాంసము మనస్కరించుట దేవునికి విరోధమై
యున్నది యెందుకంటే అది దేవుని ఆజ్ఞాప్రమాణ
మునకు లోబడదు—యేమాత్రమున్ను లోబడనేర
దు. మరిన్ని మాంసములో వుండే వారు దేవునికి ౮
యిష్టులు కానేరరు.

అయితే దేవుని ఆత్మ మీలో నివసించినట్టయితే ౯
మీరు ఆత్మలోనే గాని మాంసములో వుండరు.
అయితే యెవడైనా క్రీస్తు యాత్మ లేనివాడైతే అతని
వాడు కాడు. అయితే క్రీస్తు మీలో వుంటే ౧౦
పాపమువల్ల శరీరము మృతమవునుగాని నీతివల్ల §
ఆత్మ జీవమవును. మరిన్ని యేసును చనిపోయిన ౧౧
వారిలోనుంచి లేపిన వానియొక్క ఆత్మ మీలో
నివసించినట్టయితే క్రీస్తును చనిపోయిన వారిలో
నుంచి లేపిన వాడు మీలో నివసించే ఆయన
యొక్క ఆత్మ నిమిత్తము మీ మృతమైన శరీరముల
నున్ను జీవింపచేసును.

కాబట్టి సహోదరులారా (ఆత్మకేగాని) మాంస ౧౨
ప్రకారము జీవించుటకు మాంసమునకు ఋణస్థు

* లేక, అది నాకు తెలియదు. † లేక, నేనుకోరే. ‡ లేక, నేను కోరని.
§ లేక, నీతి విధించబడుటవల్ల.

లను కాను యెందుకంటే మీరు మాంస ప్రకా
౧౩ రము జీవించినట్టయితే చావనై యుందురు. అయి
తే మీరు ఆత్మ చేతను శరీరముయొక్క క్రియలను
౧౪ చంపినట్టయితే జీవింతురు యెందుకంటే దేవుని
ఆత్మ చేత యెందరు నడిపించబడుదురో వారే
౧౫ దేవుని కుమాళ్లయి యున్నారు యెందుకంటే మీరు
తిరిగీ భయపడుటకు దాస్యపు ఆత్మ పొందలేదు
అయితే కుమారస్థితి ఆత్మ పొందితిరి. దానివల్ల*
౧౬ అబ్బా తండ్రీ అని మొర బెట్టుతున్నాము. మన
ము దేవుని పిల్లలమై యున్నామని ఆత్మ తానే మన
౧౭ ఆత్మతో కూడా సాక్ష్యమిస్తున్నది. మరిన్ని పిల్లల
మైతే బాధ్యులమున్ను—అనగా దేవుని బాధ్యుల
మున్ను క్రీస్తుతో కూడా బాధ్యులమున్నై యు
న్నాము. ఆయనతో శ్రమపడుతూ వుంటే ఆయ
నతో మహిమపరచపడుటకు సుమీ యెందుకంటే
౧౮ యిప్పటి కాలపు శ్రమలు మన యెడల† ప్రత్య
క్షము కాబోయే మహిమ యెదుట యెన్న తగినవి
౧౯ కావని యెంచుకొంటున్నాను యెందుకంటే సృష్టి
తేరి పారచూస్తూ దేవుని కుమాళ్ల ప్రత్యక్షత కొర
౨౦ కు కనిపెట్టుతున్నది యెందుకంటే ఆ సృష్టిన్ని
౨౧ క్షయస్థితియొక్క దాస్యమునుంచి విడిపించబడి
దేవుని పిల్లలయొక్క మహిమగల విడుదల పొందు
ననే నిరీక్షణతో సృష్టి స్వేచ్ఛవల్ల కాక దాని లో
౨౨ పరిచిన వాని వల్లనే వ్యర్థతకు లోపరచబడెను ‡
యెందుకంటే సమస్త సృష్టిన్ని యిదివరకు యేక
ముగా మూలుగుతున్న ప్రసవ వేదనపడుతున్న
౨౩ వున్నదని యెరుగుదుము. అంతే కాకుండా మనము
ఆత్మయొక్క ప్రథమార్థములు పొందినప్పటికిన్ని
మనము కూడా మన శరీరముయొక్క విమోచన
మనే కుమారస్థితి కొరకు కనిపెట్టుతూ మనలో
౨౪ మనము మూలుగుతున్నాము యెందుకంటే మనము
నిరీక్షణ వల్ల రక్షించబడితిమి అయితే కనుబడే
నిరీక్షణ నిరీక్షణ కాదు యెందుకంటే యెవడైనా
చూస్తున్నదాని కొరకు యికను యేల నిరీక్షించును.
౨౫ అయితే మనకు కనుబడని దానికొరకు నిరీక్షించి
నట్టయితే దానికొరకు ఓపికతో కనిపెట్టుదుము.
౨౬ ఆ ప్రకారము ఆత్మయున్ను మన బలహీనతలకు
అతిసహాయము చేస్తున్నది యేలాగంటే మనము
తగిన ప్రకారము దేని కొరకు ప్రార్థించ వలెనో
యెరుగము అయితే వుచ్చరించబడని మూలుగులతో
ఆ యాత్మయే మన కొరకు విజ్ఞాపనము చేస్తున్నది.
అయితే హృదయములను పరిశోధించే వాడు ఆత్మ ౨౭
యొక్క మనస్సు యేమిటో అది యెరుగును యెం
దుకంటే దేవుని (చిత్త) ప్రకారము పరిశుద్ధుల కొ
రకు విజ్ఞాపనము చేసును.

మరిన్ని దేవునియందు ప్రేమ వుంచే వారికి— ౨౮
అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన
వారికి మేలు కొరకు సమస్తమున్ను సమకూడి జరు
గునని యెరుగుదుము యెందుకంటే ఆయన యెవ ౨౯
రిని ముందుగా యెరిగి యుండెనో తన కుమా
రుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడయే కొరకు
వారిని ఆయన పోలికెతో సమ రూపముగల వార
వుటకు ముందుగా నిర్ణయించుకొనెను. మరిన్ని ౩౦
ఆయన యెవరిని ముందుగా నిర్ణయించుకొనెనో
వారిని పిలిచెను యెవరిని పిలిచెనో వారిని నీతి
మంతులని తీర్చెను యెవరిని నీతి మంతులని తీర్చె
నో వారిని మహిమ పరిచెను.

కాబట్టి వీటి విషయమై యేమి చెప్పుదము. ౩౧
దేవుడు మన పక్షమై యుంటే మనకు విరోధి
యెవడు. తన స్వకీయమైన కుమారుడని వెనుక ౩౨
తియ్యక మన యందరి కొరకు ఆయనను అప్పగిం
చిన వాడు ఆయనతో కూడా సమస్తమున్ను మనకు
యెందుకు అనుగ్రహించడు. దేవుని చేత యేర్ప ౩౩
రచబడిన వారి మీద నేరము మోపే వాడు యెవడు
నీతిమంతులని తీర్చే వాడు దేవుడే. శిక్ష విధించే ౩౪
వాడు యెవడు చనిపోయిన వాడు క్రీస్తే—అంతే
కాకుండా ఆయన లేపబడి దేవుని కుడి పార్శ్వ
మందు వుండి మన కొరకు విజ్ఞాపనము చేస్తున్నాడు.
క్రీస్తుయొక్క ప్రేమనుంచి మనలను యెడబాపే ౩౫
వాడు యెవడు—మేము నీ నిమిత్తము దినమంతా ౩౬
మరణము పొందుతూ వున్నాము వేట గొర్రెల వలె
యెంచబడుతున్నామని వ్రాయబడిన ప్రకారము
(జరిగినప్పటికీ) శ్రమయైనా బాధయైనా హింస
యైనా కరువైనా వస్త్రహీనతయైనా వుపద్రవ
మైనా ఖడ్గమైనా యెడబాపునా. అయితే మన ౩౭
యందు ప్రేమ వుంచిన వాని ద్వారా మనము

* లేక, లో. † లేక, మనలో.

‡ లేక, సృష్టి స్వేచ్ఛవల్ల కాక దాని లో పరిచిన వానివల్లనే వ్యర్థతకు లోపరచ బడెను గనుక
ఆ సృష్టిన్ని క్షయస్థితి దాసత్వమునుంచి దేవుని పిల్లల మహిమయొక్క విడుదలలోకి విడిపించబ
డుననే నిరీక్షణతో సృష్టి తేరి పారచూస్తూ దేవుని కుమాళ్ల ప్రత్యక్షత కొరకు కనిపెట్టుతున్నది.

వీటి అన్నిటిలోనున్ను అతివిజయము పొందుతు
౩౮ న్నాము యెందుకంటే మరణమైనా జీవమైనా
దూతలైనా ప్రధానులైనా అధికారులయినా వున్న
వైనా వుండబోయేవైనా యెత్తయినా లోతైనా
౩౯ మరి యే సృష్టియైనా మన ప్రభువైన యేసు క్రీస్తు
లో వున్న దేవుని ప్రేమనుంచి మనలను యెడ
బాప నేరవని రూఢిగా నమ్ముకొంటున్నాను.

## ౯ పర్వము.

౧-౩ నేను క్రీస్తు యందు నిజము చెప్పుతున్నాను
అబద్ధమాడను పరిశుద్ధాత్మ యందు నా మనస్సాక్షి
కూడా నాకు బహు దుఃఖమున్ను నా హృదయ
ములో మానని బాధయున్ను వున్నవని నా కొరకు
సాక్ష్యమిస్తున్నది యేలాగంటే మాంసప్రకారము
గా నాకు బంధువులైన నా సహోదరుల కొరకు
౪ నేను కూడా క్రీస్తు యొద్ద నుంచి* శాపగ్రస్తుడ
నవుటకు కోరియుందును.† వీరు ఇశ్రాయేలీయులై
యున్నారు. కుమారస్థితియున్ను మహిమయున్ను
నిబంధనలున్ను ఆజ్ఞాప్రమాణ దానమున్ను అర్చన
౫ యున్ను వాగ్దత్తములున్ను వీరివై యున్నవి. పితృ
లు వీరి వారు. మాంసవిషయమై క్రీస్తు వీరిలో
పుట్టెను. ఈయన యెప్పుడున్ను స్తుతి పొంద తగిన
సర్వోన్నతుడైన దేవుడై యున్నాడు. ఆమేన్.
౬ అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు
యెందుకంటే ఇశ్రాయేలులో అందరు ఇశ్రాయేలు
౭ కారు. మరిన్ని అబ్రాహాముయొక్క సంతానమై
నందున అందరున్ను పిల్లలు కారు గాని—ఈసాకు
౮ లో నీ సంతానము పిలువబడును అనగా మాంసపు
పిల్లలు దేవుని పిల్లలు కారు గాని ఆ వాగ్దత్తపు
౯ పిల్లలు సంతానముగా యెంచబడుదురు యెందుకం
టే—ఈ కాల ప్రకారము నేను వస్తాను అప్పుడు
సర్రా కుమారుని కనునదే వాక్యము దత్తమైనది.
౧౦ అంతే కాకుండా రెబెక్క ఈసాకనే మన తండ్రి
౧౧ యైన వొకనివల్ల గర్భము ధరించుకొన్నప్పుడు మరి
న్ని ఆ పిల్లలు పుట్టి మేలైనా కీడైనా చేయక ము
నుపే యేర్పాటు ప్రకారము దేవుని సంకల్పము
క్రియలవల్ల కాక పిలిచే వానివల్లనై నిలకడగా
౧౨ వుండే కొరకు ఆమెతో—అన్న తమ్ముని సేవించునని
చెప్పబడెను. ఆ ప్రకారమే—నేను యాకోబును
ప్రేమించి ఏశావు యందు ద్వేషించి యున్నానని ౧౩
వ్రాయబడి యున్నది.
కాబట్టి మనము యేమందము దేవునియందు ౧౪
అన్యాయము కలదా. ఆ వూహ కూడదు యెందు ౧౫
కంటే ఆయన—నేను యెవని యందు కృప చేతునో
వాని యందే కృప చేతును నేను కరుణించే వాని
కరుణింతునని మోశేతో చెప్పుతున్నాడు. కాబట్టి ౧౬
యిచ్ఛయించే వానివల్లనైనా పరుగెత్తే వానివల్ల
నైనా కాదు గాని కృప చేసే దేవునివల్లనవును
యెందుకంటే లేఖనము ఫరావుతో—నేను నీ యం ౧౭
దు నా బలము కనుపరచుటకున్ను నా నామము
భూమియందంతటా తెలియబడుటకున్ను యిందు
నిమిత్తమే నిన్ను నిలువబెట్టి‡ యున్నానని చెప్పు
తున్నది. కాబట్టి తన మనస్సు చొప్పున వొకని ౧౮
కనికరించి తన మనస్సు చొప్పున వొకని కఠిన
పరచును.
కాబట్టి—ఆయన యింకా నేరము యెందుకు ౧౯
మోపును యెందుకంటే ఆయన చిత్తమునకు యెవడు
యెదిరించునని నాతో చెప్పుదువు. అవును గాని ౨౦
ఓ మనుష్యుడా దేవునికి విరోధముగా ప్రత్యుత్తర
మిచ్చే నీవు యెవడవు. నన్ను యీలాగు యెం
దుకు చేసితివని నిర్మితమైనది నిర్మించినవానితో
చెప్పునా. వొక్క ముద్దలోనుంచి వొక ఘటము ౨౧
ఘనము కొరకున్ను వొకటి ఘనహీనత కొరకున్ను
చేసుటకు కుమ్మరవానికి మంటి మీద అధికారము
లేదా ఆలాగు దేవుడు తన వుగ్రతను అగుపరచు ౨౨
టకున్ను తన బలము తెలుపుటకున్ను యిచ్ఛయించి
నాశనమునకు సిద్ధపడిన వుగ్రత ఘటములను బహు
దీర్ఘశాంతము చేత సహించినట్టయితే యేమి.
ఆయన తాను మహిమకొరకు ముందు సిద్ధపరిచిన ౨౩
కృపా ఘటముల యెడల తన మహిమయొక్క ఐశ్వ
ర్యము తెలియచేయ వలెనని యుంటే యేమి.
వీరిలో మనలనున్ను యూదులలోనుంచి మాత్రమే ౨౪
కాకుండా అన్యజనులలోనుంచిన్ని ఆయన పిలి
చెను. ఆ ప్రకారమే—నా ప్రజలు కాని వారిని ౨౫
నా ప్రజలనిన్ని ప్రియురాలు కాని దానిని ప్రియు
రాలనిన్ని పిలుతును. అప్పుడు జరిగేది యేమంటే ౨౬
మీరు నా ప్రజలు కారని యే చోటను వారితో
చెప్పబడెనో అక్కడ జీవముగల దేవుని పిల్లలని

* లేక, వల్ల. † లేక, నేను కూడా క్రీస్తు యొద్దనుంచి శాపగ్రస్తుడనౌటకు కోరియుంటిని గనుక మాంస ప్రకారముగా నాకు బంధువులైన సహోదరుల కొరకు నాకు బహు దుఃఖమున్ను నా హృదయములో మానని బాధయున్ను వున్నవని నా మనస్సాక్షి కూడా నా కొరకు సాక్ష్యమిస్తున్నది. ‡ లేక, లేపి.

పిలువబడుదురని హోషేయలోనున్ను పలుకుతు
న్నాడు.
౨౭ మరిన్ని ఎషయా కూడా—ఇశ్రాయేలు కుమాళ్లు
సముద్రముయొక్క యిసుకవలె విస్తారముగా వున్న
ప్పటికిన్ని శేషమే రక్షించబడును యెందుకంటే
తన మాట కొనసాగించి నీతి యందు దాని నిర్ణ
౨౮ యించును * యెందుకంటే నిర్ణయించ బడిన
మాట దేశము మీద ప్రభువు జరిగించునని ఇశ్రా
యేలును గురించి కంఠమెత్తి చెప్పుతున్నాడు.
౨౯ మరిన్ని ఎషయా ముందుగా చెప్పిన ప్రకారము—
సైన్యములయొక్క ప్రభువు మనకు శేషము విత్తన
ముగా వుంచ నివ్వకపోతే సొదొమ వలె యుం
దుము గొమొర్రను పోలి యుందుము.
30 కాబట్టి మనము యేమందము యేమంటే నీతిని
వెతుకని అన్యజనులు నీతి పొందిరి అయితే అది
3౧ విశ్వాసమువల్లనైన నీతి. అయితే ఇశ్రాయేలు నీతి
ఆజ్ఞాప్రమాణమును వెతుకుతూ యింకా నీతి ఆజ్ఞా
3౨ ప్రమాణమును పొందలేదు. యెందుకు. యెందు
కంటే వారు విశ్వాసమువల్ల కాక ఆజ్ఞాప్రమా
ణపు క్రియలవల్లనైనట్టు వెతుకుతూ—ఇదుగో నేను
సీయోనులో ఆతంకపు రాతినిన్ని అడ్డపు బండ
నున్ను వేస్తున్నాను. ఆయన యందు నమ్మికె వుంచే
వాడెవడున్ను అవమానపరచబడడని వ్రాయబడిన
ప్రకారము వారు ఆ అభ్యంతరపు రాతిని తగిలిరి.

## ౧౦ పర్వము.

ఓ సహోదరులారా ఇశ్రాయేలు కొరకు నా
హృదయముయొక్క అభిలాషయున్ను దేవుని గూ
ర్చిన నా ప్రార్థనయున్ను వారి రక్షణ కొరకై
౨ యున్నవి యెందుకంటే వారు దేవుని యందు ఆసక్తి
గలవారని వారి కొరకు సాక్ష్యమిస్తున్నాను అయి
3 తే అది జ్ఞాన ప్రకారమైనది కాదు యెందుకంటే
వారు దేవుని నీతిని యెరుగక తమ స్వనీతిని స్థా
పించుటకు వెతికి దేవుని నీతికి లోబడి యుండ
౪ లేదు యెందుకంటే నమ్మే ప్రతివానికిన్ని నీతి కలు
గుటకు క్రీస్తు ఆజ్ఞాప్రమాణముయొక్క అంతమై
యున్నాడు.
౫ ఎందుకంటే మోశే—వీటిని చేసే మనుష్యుడు
వీటివల్ల జీవించునని ఆజ్ఞాప్రమాణము వల్లనైన నీతిని
౬ గూర్చి వ్రాస్తున్నాడు. అయితే విశ్వాసము వల్ల
నైన నీతి యీలాగు చెప్పుతున్నది—యెవడు ఆకా
శమునకు యెక్కి వెళ్లును అనగా క్రీస్తును కిందికి
తెచ్చుటకు. లేక—యెవడు అగాధములోకి దిగి ౭
వెళ్లును అనగా క్రీస్తును చనిపోయిన వారిలోనుంచి
మీదికి తెచ్చుటకు అని నీ హృదయములో అను
కొనవద్దు. అయితే అది యేమి చెప్పుతున్నది— ౮
వాక్యము నీకు సమీపమై నీ నోటిలోనున్ను నీ
హృదయములోనున్ను వున్నది అనగా మేము ప్రక ౯
టించే విశ్వాస వాక్యము. అదేమంటే నీ నోటి
తో యేసు ప్రభువని వొప్పుకొని దేవుడు ఆయనను
చనిపోయిన వారిలోనుంచి లేపినాడని నీ హృద
యములో నమ్మినట్టయితే రక్షించబడుదువు యెందు ౧౦
కంటే నీతి నిమిత్తము హృదయములో నమ్మబడును
రక్షణ నిమిత్తము నోటితో వొప్పుకొన బడును
యెందుకంటే—ఆయన యందు నమ్మికె వుంచే వాడె ౧౧
వ్వడున్ను సిగ్గుపరచబడడని లేఖనము చెప్పుతున్నది
యెందుకంటే యూదునికిన్ని హెల్లేనీయునికిన్ని ౧౨
భేదము లేదు యెందుకంటే అందరి ప్రభువైన
వొక్కడే తన్ను ప్రార్థించే వారందరి యెడల
ఐశ్వర్యవంతుడై యున్నాడు యెందుకంటే—ప్రభు ౧౩
యొక్క నామము పట్టి ప్రార్థించే వాడెవడో
వాడు రక్షించబడును.

కాబట్టి వారు నమ్మని వాని యేలాగు ప్రార్థిం ౧౪
తురు. వారు వినని వాని యేలాగు నమ్ముదురు.
ప్రకటించే వాడు లేకుంటే యేలాగు విందురు.
వారు పంపబడకపోతే యేలాగు ప్రకటింతురు. ఆ ౧౫
ప్రకారము—సమాధాన సువార్తను ప్రకటించి
మంచి నాటి సువార్తను ప్రకటించే వారి పాద
ములు యెంత చక్కనివై యున్నవని వ్రాయబడి
యున్నది.

అయినప్పటికిన్ని అందరు ఆ సువార్తకు విధే ౧౬
యులు కాలేదు యెందుకంటే ఎషయా—ఓ ప్రభు
వా మేము వినిపించినది యెవరు నమ్మెనని చెప్పు
తున్నాడు. కాబట్టి విశ్వాసము వినిపించుటవల్ల ౧౭
నున్ను వినిపించుట దేవుని మాటవల్లనున్ను కలు
గును. అయితే నేను చెప్పేది యేమంటే వారు
విన లేదా. అవును—వారి శబ్దము భూమియం ౧౮
తటానున్ను వారి మాటలు భూమి అంతముల మట్టు
కున్ను బయలు వెళ్లెను.

మరిన్ని నేను చెప్పేది యేమంటే యిః ఇశ్రా ౧౯
యేలుకు తెలియ లేదా. మొదట మోశే—నేను
జనము కాని వారివల్ల మీకు ఆసక్తి కలుగ చేతును.
అవివేక ప్రజలవల్ల మీకు కోపము తెప్పింతునని
చెప్పుతున్నాడు. అయితే ఎషయా ధైర్యపడి— ౨౦

* లేక, సంక్షేపించును.

నేను నన్ను వెతకని వారికి దొరికితిని నన్ను గురించి
విచారించని వారికి ప్రత్యక్షుడనై యున్నానని
౨౧ చెప్పుతున్నాడు. అయితే ఆయన ఇశ్రాయేలును
గూర్చి—అవిధేయులైనటువంటిన్ని యెదురాడేటటు
వంటిన్ని ప్రజలకు నేను రోజల్లా నా చేతులు
చాపితినని చెప్పుతున్నాడు.

## ౧౧ పర్వము.

ఆలాగైతే నేను చెప్పేది యేమంటే—దేవుడు
తన ప్రజలను విసర్జించెనా. ఆ వూహ కూడదు
యెందుకంటే నేనున్ను అబ్రాహాము సంతతిలో
నున్ను బెన్యామీను గోత్రములోనున్ను ఇశ్రాయే
౨ లీయుడనై యున్నాను. దేవుడు తాను మునుపు
యెరిగిన తన ప్రజలను విసర్జించ లేదు. లేఖ
నము ఏలీయాలో యేమి చెప్పుతున్నదో మీరు
౩ యెరగరా యేలాగంటే—ఓ ప్రభువా నీ ప్రవక్త
లను చంపిరి నీ బలిపీఠములను విరగదీసిరి నేను
ఒక్కడనే మిగిలితిని వారు నా ప్రాణము వెతుకు
తున్నారని ఆయన ఇశ్రాయేలీయులకు విరోధము
౪ గా దేవునితో విజ్ఞాపనము చేస్తున్నాడు. అయితే
దేవోక్తి ఆయనతో యేమి చెప్పుతున్నది—బాయ
లుకు మోకాళ్లు వంచని యేడు వేల మనుష్యులను
౫ మిగిలించుకొని యున్నాననేది. కాబట్టి ఆలాగు
యిప్పటి కాలమందున్ను కృపయొక్క యేర్పాటు
౬ చొప్పున శేషము మిగిలి యున్నది. మరిన్ని అది
కృపచేతనైతే యికను క్రియలవల్ల కాదు * లేక
పోతే కృప యికను కృప కాదు. అయితే
క్రియల వల్లనైతే † యికను కృపకాదు లేకపోతే
క్రియ యికను క్రియ కాదు.
౭ ఆలాగైతే యేమి—ఇశ్రాయేలు దేని వెదుకు
౮ తున్నాడో అది వానికి దొరకలేదు అయితే యే
ర్పాటైన వారికి దొరికెను. తక్కిన వారు అంధు
లుగా చేయబడిరి. ఆప్రకారము—ఈ నేటి దిన
ము మట్టుకు దేవుడు వారికి గాఢనిద్రగల ఆత్మను
న్ను చూడని కన్నులనున్ను వినని చెవులనున్ను
౯ యిచ్చి యున్నాడని వ్రాయబడి యున్నది. మ
రిన్ని దావీదు—వారి భోజనపు బల్ల వారికి బోను
గానున్ను చిక్కువలగానున్ను అభ్యంతరముగాను
౧౦ న్ను ప్రతిఫలముగానున్ను వుండునుగాక. వారు
చూడనట్టు వారి కన్నులకు చీకటి చేయబడును
గాక. వారి వీపును నిత్యమున్ను వంచుమని
చెప్పుతున్నాడు.

కాబట్టి నేను చెప్పేదేమంటే వారు పడే కొరకు ౧౧
అడ్డము తగిలెనా ఆ వూహ కూడదు. అయితే
వారికి ఆసక్తి‡ పుట్టించే కొరకు వారి తప్పితము§
వల్ల అన్యజనులకు రక్షణ వచ్చెను. అయితే వారి ౧౨
తప్పితము§ లోకముయొక్క భాగ్యమున్ను వారు
తగ్గిపోవుట అన్యజనులయొక్క భాగ్యమున్ను అ
య్యేంటే యెంతో అధికము గదా వారి పరిపూ
ర్ణత. యెందుకంటే నేను అన్యజనులయొక్క ౧౩
అపొస్తలుడనై యున్నాను గనుక అన్యజనులైన ౧౪
మీతో మాట్లాడుతున్నాను యే విధము చేతనైనా
నారక్త‖ సంబంధులకు ఆసక్తి‡ కలుగచేసి వారిలో
కొందరిని రక్షించే నిమిత్తము నా వుద్యోగము ఘన
పరుస్తున్నాను యెందుకంటే వారిని విసర్జించుట ౧౫
లోకమును సమాధానపరచడమైతే వారిని చేర్చు
కొనుట యేమిటి—చనిపోయిన వారిలోనుంచి జీవ
ము కాదా.

మరిన్ని మొదటి పంట పరిశుద్ధమైనదైతే ఆ ౧౬
ముద్దయున్ను వేరు పరిశుద్ధమైతే కొమ్మలున్ను ఆలా
టివే. అయితే ఆ కొమ్మలలో కొన్ని విరవబడిన ౧౭
ప్పుడు అడవి ఒలీవ చెట్టుగా వున్న నీవు వాటిలో
అంటు కట్టబడి వాటితో ఒలీవ చెట్టుయొక్క
వేరులోనున్ను రసములోనున్ను పాలు పొందినట్ట
యితే ఆ కొమ్మలకు విరోధముగా వుత్సహించకు ౧౮
ము. నీవు వుత్సహించినట్టయితే నీవు వేరును
కాదు గాని వేరు నిన్ను భరిస్తున్నది. కాబట్టి— ౧౯
నేను అంటుకట్టబడే కొరకు ఆ కొమ్మలు విరువ
బడెనని చెప్పేదువు. అవి అవిశ్వాసమువల్ల విరు ౨౦
వబడెను. నీవు విశ్వాసమువల్ల నిలిచి యున్నావు.
గర్వించక భయపడుము యెందుకంటే దేవుడు ౨౧
సహజమైన కొమ్మలను విడువక పోతే ఒక వేళ
నిన్ను కూడా విడువడేమో.

కాబట్టి దేవుని దయనున్ను కాఠిన్యమునున్ను ౨౨
చూడు—పడిన వారి మీద కాఠిన్యమున్ను నీవు ఆ
దయలో నిలిచి యుంటే నీ మీద దయయున్ను—
లేకపోతే నీవున్ను నరికివేయబడుదువు. వారు ౨౩
న్ను అవిశ్వాసములో నిలువకపోతే అంటుకట్టబ
డుదురు యెందుకంటే దేవుడు వారిని మళ్లీ అంటు
కట్టుటకు శక్తిగల వాడు యెందుకంటే నీవు స్వభా ౨౪
వమువల్ల అడవిదైన ఒలీవ చెట్టునుంచి కోయబడి
స్వభావ విరోధముగా ఆ మంచి ఒలీవ చెట్టున
అంటుకట్టబడినట్టయితే స్వాభావికమైన వీరు మరి

* లేక, పని జీతముకాదు. † లేక, పని జీతమైతే. ‡ లేక, అత్యాశ.
§ లేక, వారు తప్పిపోవుట. ‖ గ్రేకులో, మాంసము.

యెంత నిశ్చయముగా తమ స్వంతమైన ఒలీవ
చెట్టున అంటుకట్టబడుదురు.
౨౫ ఎందుకంటే సహోదరులారా మీ దృష్టికి
మీరే బుద్ధిమంతులై యుండనట్టు మీరు యీ మ
ర్మము యెరగక వుండుటకు నాకు మనస్సు లేదు
యేమంటే అన్యజనుల పరిపూర్ణత చేరే పర్యంత
మున్ను అంధత్వము* ఇశ్రాయేలుకు కొంత మట్టు
౨౬ కు సంభవించెను. అప్పుడు—వుద్ధారకుడు సీయో
నులోనుంచి వచ్చి యాకోబుయొద్దనుంచి భక్తిహీన
౨౭ తను నివారణ చేసును. మరిన్ని నేను వారి పా
పములను పరిహరించినప్పుడు నాతో వారికి కలిగే
నిబంధన యిదే అని వ్రాయబడిన ప్రకారము
౨౮ ఇస్రాయేలంతా యీలాగు రక్షించబడును. సు
వార్త విషయమై వారు మీ నిమిత్తము శత్రువులై
యున్నారు అయితే యేర్పాటు విషయమై పితృల
౨౯ నిమిత్తము ప్రియులై యున్నారు యెందుకంటే
దేవుని కృపావరములున్ను ఆయన పిలుపున్ను తిరిగీ
౩౦ పుచ్చుకొనబడవు యెందుకంటే మీరున్ను వొక
ప్పుడు దేవునికి అవిధేయులై యిప్పుడు వీరి అవి
౩౧ ధేయతవల్ల యేలాగు కరుణించబడితిరో ఆలాగే
వారున్ను కరుణించబడే కొరకు మీ కరుణవల్ల వా
౩౨ రున్ను యిప్పుడు అవిధేయులై యున్నారు యెం
దుకంటే దేవుడు అందరి యందు కరుణించే కొరకు
అందరినిన్ని అవిధేయతలో మూసి యున్నాడు.
౩౩ ఓహో దేవుని బుద్ధి జ్ఞానముల ఐశ్వర్యము
యొక్క లోతు! ఆయన న్యాయపు తీర్పులు యెం
తో అగోచరముగా వున్నవి! ఆయన మార్గములు
౩౪ తరుచుటకు అశక్యముగా వున్నవి యెందుకంటే
ప్రభువుయొక్క మనస్సును యెరిగిన వాడు యెవ
౩౫ డు ఆయనకు ఆలోచనకర్త యెవడు. ఆయనకు
ముందుగా యిచ్చి ప్రతిఫలము పొందేవాడు యె
౩౬ వడు యెందుకంటే ఆయన వల్లనున్ను ఆయన
ద్వారానున్ను ఆయన నిమిత్తమున్ను సమస్తమున్ను
వున్నది—ఆయనకు యెప్పటికిన్ని మహిమ కలుగు
నుగాక. ఆమేన్.

## ౧౨ పర్వము.

కాబట్టి సహోదరులారా మీ శరీరములను
పరిశుద్ధమైనటువంటిన్ని దేవునికి అనుకూలమైనటు
వంటిన్ని జీవము గల బలిగా సమర్పించ వలె
నని మిమ్మును దేవుని వాత్సల్యమువల్ల బతిమాలుకొం
౨ టున్నాను—అదే మీ వివేకమైన ఆరాధన. ఈ
లోక మర్యాదను అనుసరించక మంచిదిన్ని అను
కూలమైనదిన్ని పరిపూర్ణమైనదిన్నైనది యేదో ఆ
దేవుని యిష్టమును పరీక్షించె కొరకు మీ మనస్సు
నూతనపడుటవల్ల రూపాంతరులై యుండండి.
ఎందుకంటే (తన్ను) యెంచుకొన తగిన దాని ౩
కంటే యెక్కువగా యెంచుకొనక దేవుడు వొ
క్కొక్కనికి విశ్వాస విభాగము విభాగించిన ప్ర
కారము స్వస్థబుద్ధి కలుగుటకు యెంచుకొన వలె
నని నాకు యివ్వబడిన కృపవల్ల మీలో వున్న
ప్రతి మనుష్యునితోనున్ను చెప్పుతున్నాను యెం ౪
దుకంటే వొక్క శరీరములో మనకు అనేకమైన
అవయవములు వుండిన్ని ఆ యవయవములన్నిటి
కిన్ని వొక్కటే పని యేలాగు వుండదో ఆలాగే ౫
అనేకులమైన మనము క్రీస్తులో యేక శరీరముగా
వుండి వొకనికి వొకడు అవయవములమై యున్నా
ము. అయితే మనకు యివ్వబడిన కృపచొప్పున ౬
భేదముగా వున్న వరములు పొంది యున్నాము.
ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ౭
నున్ను సేవయైతే సేవలోనున్ను వుపదేశకుడైతే వుప ౮
దేశములోనున్ను బోధకుడైతే బోధలోనున్ను ధర్మ
ము† చేసే వాడైతే నిష్కపటముతోనున్ను అధికా
రియైతే జాగ్రతతోనున్ను కరుణించేవాడైతే సం
తోషముతోనున్ను వుండ వలెను.
ప్రేమ నిష్కపటముగా వుండనిమ్ము చెడ్డదాని ౯
యందు అసహ్యపడి మంచిదాని అత్తి యుం
డండి. సహోదర ప్రేమతో వొకని యందు ౧౦
వొకడు వాత్సల్యము గలవారై ఘనత యందు వొ
కనికంటే వొకని హెచ్చించండి. కదలిక యందు ౧౧
మందులు కాక ఆత్మ యందు తీవరపడి ప్రభువును
సేవించండి. నిరీక్షణ యందు సంతోషిస్తూ శ్రమ ౧౨
యందు నిశ్చలులై యుంటూ ప్రార్థన యందు నిల
కడగా వుండండి. పరిశుద్ధుల అవసరముల యందు ౧౩
సహాయము చేస్తూ ఆతిథ్యము శ్రద్ధగా చేయండి.
మిమ్మును హింసపరిచే వారిని దీవించండి—దీవిం ౧౪
చండిగాని శపించకండి. సంతోషించే వారితో ౧౫
సంతోషించండి యేడ్చేవారితో యేడ్వండి. వొ ౧౬
కని యెడల వొకడు యేకమనస్కులై యుండండి.
గొప్ప వాటి యందు మనస్కరించక దీనులతో
పొందు చేయండి.‡ మీకు మీరే బుద్ధిమంతులమని
అనుకొన వద్దు. కీడుకు ప్రతికీడు యెవనికిన్ని ౧౭
చేయవద్దు. మనుష్యులందరి దృష్టికి యోగ్యమైన
వాటిని గూర్చి ముందుగా సిద్ధపడండి. శక్య ౧౮
మైతే సమస్త మనుష్యులతో మీవల్లనైనంత మట్టుకు

* లేక, కాఠిన్యము. † లేక, పంచిపెట్టే. ‡ గ్రేకులో, కొంచపోబడండి.

౧౯ సమాధానముగా వుండండి. ప్రియులారా మీకు
మీరే న్యాయము తీర్చుకొనక వుగ్రతకు స్థలమి
వ్వండి యెందుకంటే—న్యాయము తీర్చుట నాదే
నేను ప్రతిఫలము యిస్తునని ప్రభువు చెప్పుతున్నా
౨౦ డని వ్రాయబడియున్నది. కాబట్టి—నీ శత్రువు
ఆకలిగొన్నట్టయితే అతనికి ఆహారము పెట్టుము.
అతడు దప్పిగొన్నట్టయితే అతనికి దాహమియ్యు
యెందుకంటే యీలాగు చేసి అతని తల మీద
నిప్పుల కుప్ప వేతువు. కీడువల్ల జయించబడక
కీడును మేలువల్ల జయించుము.

## ౧౩ పర్వము.

ప్రతి మనుష్యుడున్ను* పై అధికారులకు లో
బడ వలెను యెందుకంటే దేవుని వల్లనేగాని యే
అధికారమున్ను లేదు. వున్న అధికారములు దేవు
౨ నిచేత నియమించబడి యున్నవి. కాబట్టి ఆ
యధికారమును యెదిరించే వాడు దేవుని నియ
మమునకు యెదిరిస్తున్నాడు యెదిరించేవారు తమకు
౩ శిక్షావిధిని తెచ్చుకొందురు యెందుకంటే యేలే
వారు చెడ్డ కార్యములకేగాని మంచి కార్యములకు
భయంకరులు కారు. నీవు యీ అధికారమునకు
భయపడక వుండ కోరితివా మంచిదాని చేయుము
౪ అప్పుడు దానివల్ల మెప్పు పొందుదువు యెందుకం
టే నీ మేలు కొరకు ఆయన దేవుని సేవకుడై యు
న్నాడు. అయితే నీవు చెడ్డదాని చేస్తే భయప
డుము యెందుకంటే ఆయన ఖడ్గమును వూరికె
వహించడు యెందుకంటే ఆయన దేవుని సేవకుడు
న్ను చెడ్డదాని చేసే వానికి శిక్షావిధి† కొరకు న్యా
యముతీర్చే వాడున్నైయున్నాడు.
౫ కాబట్టి శిక్షాభయమువల్ల† మాత్రమే కాకుండా
మనస్సాక్షి వల్లనున్ను మీరు అగత్యముగా లోబడి
౬ యుండవలెను యెందుకంటే యిందువల్ల మీరు
పన్ను కూడా యిస్తున్నారు యెందుకంటే వారు
దేవుని సేవకులై యుండి యెప్పుడున్ను దీని నిమి
౭ త్తమే పని చేస్తున్నారు. కాబట్టి యెవనికి పన్నో
వానికి పన్నున్ను యెవనికి సుంకమో వానికి సుం
కమున్ను యెవనికి భయమో వానికి భయమున్ను
యెవనికి ఘనమో వానికి ఘనమున్ను యిచ్చి అంద
౮ రికిన్ని వారివారి ఋణములను తీర్చండి. వొకని
వొకడు ప్రేమించుట గాక మరి యేమిన్ని యెవని
కిన్ని అచ్చి యుండ వద్దు యెందుకంటే అన్యుని
ప్రేమించే వాడు ఆజ్ఞాప్రమాణము నెరవేర్చియు
౯ న్నాడు యెందుకంటే—వ్యభిచరించ వద్దు నరహత్య
చేయవద్దు దొంగిల వద్దు అబద్ధపు సాక్ష్యమివ్వ
వద్దు ఆశించ వద్దు అనేదిన్ని మరి యే ఆజ్ఞయైనా
వుంటే అదిన్ని—నీ వలె నీ పొరుగు వాని ప్రే
మించ వలెననే మాటలో సంక్షేపముగా యిమిడి
యున్నవి. ప్రేమ పొరుగువానికి హాని చేయదు ౧౦
గనుక ప్రేమ ఆజ్ఞాప్రమాణముయొక్క సంపూ
ర్తియై యున్నది.
మరిన్ని మనము నిద్ర మేలుకొనే వేళ అయిన ౧౧
దని సమయమును తెలుసుకొని ఆలాగు (చేయండి)
యెందుకంటే మనము నమ్మినప్పటికంటే మన రక్షణ
యిప్పుడు సమీపముగా వున్నది. చాలా రాత్రి ౧౨
గడిచి పగలు సమీపించెను. అందు చేతను మన
ము చీకటి పనులు వదులుకొని వెలుగుయొక్క
ఆయుధములను ధరించుకొందము. సందడియైనా ౧౩
మత్తయినా లేకనున్ను కామవిలాసములైనా పోకిరి
తనములైనా లేకనున్ను జగడమైనా మత్సరమైనా
లేకనున్ను పగటి యందు వున్నట్టు యుక్తముగా
నడుచు కొందము. అయితే మీరు ప్రభువైన ౧౪
యేసు క్రీస్తును ధరించుకొని మాంసమును గూర్చి
దాని ఆశలకొరకు ముందు విచారించుకొనకండి.

## ౧౪ పర్వము.

విశ్వాసమందు బలము లేనివాని చేర్చుకొనండి ౧
అయితే తలంపుల విషయమై తీర్పు చేయుటకు
కాదు యెందుకంటే వొకడు సమస్తమున్ను తిన ౨
వచ్చునని నమ్ముతున్నాడు అయితే బలహీనుడు కూర
లనే తినును. తినేవాడు తినని వాని కొద్దిపరచ ౩
కూడదు. తిననివాడు తినేవానికి తీర్పుచేయ‡
కూడదు యెందుకంటే దేవుడు అతని చేర్చుకొనెను.
అన్యుని సేవకునికి తీర్పుచేయుటకు నీవు యెవడవు. ౪
అతడు తన స్వంత యజమానుని కొరకు§ నిలుచును
లేక పడును. అయితే అతడు నిలుచును యెందు
కంటే దేవుడు అతని నిలువబెట్టుటకు శక్తి గలవాడు.
వొకడు వొక దినము కంటే మరియొక దినమును ౫
గొప్పగా యెంచును. మరియొకడు ప్రతి దిన
మున్ను (వొక్కలాగే) యెంచును. ప్రతివాడున్ను
తన స్వంత మనస్సులో రూఢిపరుచుకొన వలెను.
దినమును లక్ష్యపెట్టేవాడు ప్రభువు కొరకు దాని ౬
లక్ష్యపెట్టును. దినమును లక్ష్యపెట్టని వాడు
ప్రభువు కొరకు దాని నిర్లక్ష్యపెట్టును. తినేవాడు
ప్రభువు కొరకు తినును యెందుకంటే అతడు
దేవుని స్తుతించును తినని వాడు ప్రభువు కొరకు
తినక మాని దేవుని స్తుతించును యెందుకంటే మన ౭

* ప్రతులలో, జీవము. † ప్రతులలో, వుగ్రతవల్ల. ‡ లేక, దోషియని యెంచ. § లేక, విషయమై.

౮ లో యెవడున్ను తన కొరకు జీవించడు—యెవ్వ
డున్ను తన కొరకు చావడు యెందుకంటే మనము
జీవించినా ప్రభువు కొరకే జీవింతుము చనిపో
యినా ప్రభువు కొరకే చనిపోదుము. కాబట్టి
మనము జీవించినా చనిపోయినా ప్రభువు వారమై
౯ యున్నాము యెందుకంటే క్రీస్తు చనిపోయిన వారి
కిన్ని జీవించిన వారికిన్ని ప్రభువై యుండుటకు
యిందు నిమిత్తము చనిపోయి లేచి తిరిగీ జీవించెను.
౧౦ అయితే నీవు యెందుకు నీ సహోదరునికి తీర్పు
చేస్తున్నావు. లేక నీవు యెందుకు నీ సహోద
రుని కొద్దిపరుస్తున్నావు యెందుకంటే మనమంద
రమున్ను క్రీస్తుయొక్క న్యాయపీఠము యెదుట
౧౧ నిలువ వలెను యెందుకంటే—ప్రతి మోకాలున్ను
నాకు వంగును ప్రతి నాలుకయున్ను దేవునికి
వొప్పుకొనును నా జీవము తోడే అని ప్రభువు
౧౨ చెప్పుతున్నాడని వ్రాయబడి యున్నది గనుక మన
లో ప్రతివాడున్ను తన్ను గురించే దేవునికి ప్రత్యు
త్తరమివ్వ వలెను.
౧౩ కాబట్టి మనము యికమీదట వొకనికి వొకడు
తీర్పు చేయక వుందము అయితే ముఖ్యముగా సహో
దరునికి అభ్యంతరమైనా అడ్డమైనా చేసేది యేది
౧౪ న్ని వేయ కూడదని నిర్ణయించు కొనండి. ఏది
న్ని సహజమువల్ల అపవిత్రము కాదని నేను ప్రభు
వైన యేసువల్ల తెలుసుకొని రూఢిగా నమ్ముతు
న్నాను. అయితే యేదైనా అపవిత్రమని యెంచు
కొనే వానికి అది అపవిత్రమే యెందుకంటే నీ
౧౫ సహోదరుడు నీ భోజనమువల్ల దుఃఖపడినట్టయితే
యిప్పుడు నీవు ప్రేమ చొప్పున నడుచుకొంటు
న్నావు కావు. యెవని కొరకు క్రీస్తు చనిపో
౧౬ యెనో వాని నీ భోజనమువల్ల చెరపవద్దు. కాబట్టి
మీ మేలు దూషించబడనివ్వకండి యెందుకంటే
దేవుని రాజ్యము భోజనమున్ను పానమున్ను కాదు
౧౭ గాని నీతిన్ని సమాధానమున్ను పరిశుద్ధాత్మలో సం
౧౮ తోషమున్ను అయ్యున్నది యెందుకంటే క్రీస్తుకు
లోబడి వీటి యందు సేవ చేసే వాడు దేవునికి
యిష్టుడై మనుష్యుల పరీక్షకు నిలుచును.
౧౯ కాబట్టి సమాధానపు వాటినిన్ని అన్యోన్యమైన
క్షేమాభివృద్ధి కలుగ చేసే వాటినిన్ని అనుసరింతము.
౨౦ భోజనము కొరకు దేవుని కార్యము విరగదియ్య
కండి. అన్ని వస్తువులు శుద్ధిగా వున్నవి. అయి
నప్పటికిన్ని అభ్యంతరము వచ్చేలాగున భుజించే
౨౧ వానికి చెడ్డది. మాంసభోజనమే గానీ ద్రాక్షా
రసపానమే గానీ నీ సహోదరునికి అడ్డమైనా
ఆతంకమైనా బలహీనతయైనా కలుగ చేసేది యేదో
అది మాని వేయుట మంచిది. నీకు యీ విశ్వా ౨౨
సము కలదు. సరి అది దేవుని యెదుట నీ నిమి
త్తము కలుగనిమ్ము యెవడు తాను పరీక్షించి తీర్పు
చేసే దాని విషయమై తన్ను దోషిగా యెంచుకొ
నడో వాడు భాగ్యవంతుడు. అయితే అనుమా ౨౩
నించే వాడు తిన్నట్టయితే అది విశ్వాసమూలమైనది
కాదు గనుక అతడు దోషియని తీర్చబడును.
మరిన్ని విశ్వాస మూలము కానిది యేదో అది
పాపమై యున్నది.

## ౧౫ పర్వము.

అయితే బలవంతులమైన మనలను మనమే సం ౧
తోష పరుచుకొనక బలహీనుల దౌర్బల్యములను
సహించ తగును. మనలో ప్రతివాడున్ను క్షేమాభి ౨
వృద్ధి నిమిత్తము మంచి దాని విషయమై తన పొరుగు
వాని సంతోషపరుచుదము యెందుకంటే క్రీస్తు ౩
తన్ను తానే సంతోషపరుచుకొన లేదే అయితే—
నిన్ను నిందించేవారి నిందలు నా మీద పడెనని
వ్రాయబడిన ప్రకారము జరిగెను యెందుకంటే ౪
యేవి పూర్వమందు వ్రాయబడెనో అవి వోర్పు
వల్లనున్ను లేఖనముల సుబోధవల్లనున్ను మనకు నిరీ
క్షణ కలుగుటకు మన వుపదేశము కొరకు వ్రా
యబడెను. మీరు వొక్క మనస్సుతోనున్ను ౫
వొక్క నోటితోనున్ను మన ప్రభువైన యేసు ౬
క్రీస్తుయొక్క తండ్రియైన మన దేవుని మహిమ
పరిచేటందుకు క్రీస్తు యేసు చిత్త ప్రకారము
మీరు వొకనితో వొకడు యేకీభవించేటట్టు వో
ర్పున్ను సుబోధయున్ను యిచ్చే దేవుడు మీకు
దయచేయునుగాక. అందుచేతను దేవుని మహిమ ౭
కొరకు క్రీస్తున్ను మనలను చేర్చుకొనిన ప్రకార
ము మీరు వొకని వొకడు చేర్చుకొనండి యెందు ౮
కంటే నేను చెప్పేదేమంటే పితృలకు చేయబడిన
వాగ్దత్తములను స్థిరపరుచుటకున్ను దేవుని సత్యము ౯
కొరకు యేసుక్రీస్తు సున్నతియొక్క సేవకుడై యుం
డెను గాని అన్యజనులు కృప నిమిత్తము దేవుని
మహిమ పరుచుటకున్ను (వచ్చెను.) ఆ ప్రకార
మే—ఇందు నిమిత్తము నిన్ను గూర్చి అన్యజనులలో
వొప్పుకొందును నీ నామమును గూర్చి కీర్తన పా
డుదునని వ్రాయబడి యున్నది. మరిన్ని ఆయన ౧౦
చెప్పుతున్నదేమంటే—ఓ అన్యజనులారా ఆయన
ప్రజలతో ఆనందించండి. మరిన్ని—సమస్తమైన ౧౧
అన్యజనులారా ప్రభువును కొనియాడండి. ఓ
సకల దేశస్థులారా ఆయనను స్తుతించండి. మరి ౧౨
న్ని ఎషయా చెప్పుతున్నాడు—యెస్సైయొక్క
వేరు అనగా అన్యజనులను యేలుటకు లేచేవాడు

పుట్టును ఆయన యందు అన్యజనులు నిరీక్షింతురు.
౧౩ అయితే పరిశుద్ధాత్మయొక్క బలముచేత మీరు నిరీ
క్షణయందు విస్తరించే నిమిత్తము నమ్ముటవల్ల సమస్త
సంతోషముతోనున్ను క్షేమముతోనున్ను నిరీక్షణ
దేవుడు మిమ్మును నింపునుగాక.
౧౪ అయితే నా సహోదరులారా మీరున్ను మం
చితనముతో నిండుకొని సమస్త జ్ఞానము చేత నింప
బడి వొకనికి వొకడు బుద్ధి చెప్పుటకు శక్తి గలవా
రని నేనున్ను మిమ్మును గురించి నమ్ముకొంటున్నా
౧౫ ను. అయినప్పటికిన్ని సహోదరులారా అన్యజ
నులనే సమర్పణ పరిశుద్ధాత్మవల్ల పరిశుద్ధపరచబడి
౧౬ అనుకూలమయే కొరకు నేను దేవుని సువార్త
విషయమై యాజకత్వము జరిగిస్తూ అన్యజనుల
నిమిత్తము యేసు క్రీస్తుయొక్క సేవకుడనై యుండు
టకు దేవునిచేత నాకు యివ్వబడిన కృపవల్ల మీకు
జ్ఞాపకము చేయుటకు కొన్ని చోట్లను యెక్కువగా
౧౭ తెగించి మీకు వ్రాసియున్నాను. కాబట్టి దేవుని
సంబంధమైన వాటి విషయమై యేసు క్రీస్తు యందు
౧౮ వుత్సహించుటకు నాకు కారణముకలదు యెందు
కంటే వాక్యమందున్ను క్రియయందున్ను అన్యజ
౧౯ నుల విధేయత నిమిత్తము గురుతుల బలము వల్లను
న్ను అద్భుతముల బలము వల్లనున్ను పరిశుద్ధాత్మ
బలము వల్లనున్ను క్రీస్తు (నా చేత చేయించిన వా
టినే గాని) నా చేత చేయించకుండిన వాటిలో
దేని గురించిన్ని మాట్లాడ తెగించను. అది గనుక
నేను యెరూశలేము మొదలుకొని ఇల్లురికు పర్యం
తమున్ను చుట్టూవున్న ప్రాంతముల యందు క్రీస్తు
౨౦ సువార్త ప్రకటన నెరవేర్చితిని. అయితే నేను
మరియొకని పునాది మీద కట్టక వుండే కొరకు
౨౧ క్రీస్తు నామము తెలియబడిన చోట్లను కాదు అయి
తే—ఆయనను గురించి యెవరికి సమాచారము
చెప్పబడ లేదో వారు చూతురు వినని వారు
గ్రహించుకొందురని వ్రాయబడినప్రకారము సు
వార్తను ప్రకటించుటకు ఆసక్తితో ప్రయత్నము
చేసి యున్నాను.
౨౨ ఈ హేతువు చేతను నేను మీ యొద్దికి రాకుం
డా అనేక పర్యాయములు ఆతంకపరచబడితిని.
౨౩ అయితే యీ ప్రాంతములయందు యికమీదట
నాకు స్థలము లేదు గనుక అనేకమైన సంవత్సర
ములనుంచి మీ యొద్దికి రావలెనని మిక్కిలీ అపేక్ష
కలిగినందున నేను స్పానియలోకి వెళ్లేటప్పుడు
౨౪ మీ యొద్దికి వత్తును యెందుకంటే ప్రయాణములో
మిమ్మును చూచుటకున్ను మొదట మీ సహవాస
ము వల్ల కొంతమట్టుకు తృప్తిపొందినట్టయితే మీ
వల్ల అక్కడికి సాగనంపించబడుటకున్ను నిరీక్షిస్తు
న్నాను. అయితే యిప్పుడు పరిశుద్ధుల కొరకు ౨౫
వొక పని మీద యెరూశలేముకు వెళ్లుతున్నాను
యెందుకంటే యెరూశలేములో వున్న పరిశుద్ధుల ౨౬
లో బీదలైన వారి నిమిత్తము మకెదొనియ అఖా
యియ దేశస్థులు యిష్టము వచ్చి వొక చందా చేసి
యున్నారు. అవును వారికి యిష్టమే యెందు ౨౭
కంటే వీరు వారికి ఋణస్థులై యున్నారు యెందు
కంటే అన్యజనులు వారి ఆత్మ సంబంధమైన వాటి
లో పాలు పొందినట్టయితే శరీర సంబంధమైన
వాటి విషయమై వారికి సహాయము చేయతగును.
కాబట్టి నేను యీ పని నెరవేర్చి యీ ఫలము ౨౮
వారికి ముద్రవేసి మీ వైపుగా స్పానియకు ప్రయా
ణము చేతును. మరిన్ని నేను మీ యొద్దికి వచ్చి ౨౯
క్రీస్తు సువార్తయొక్క ఆశీర్వాద పరిపూర్ణతతో
వత్తునని యెరుగుదును.
మరిన్ని సహోదరులారా నేను యూదైయ ౩౦-
లో అవిధేయులనుంచి తప్పించబడే నిమిత్తమున్ను
యెరూశలేము కొరకైన నా సేవ ఆ పరిశుద్ధులకు ౩౧
అనుకూలమయేటందుకున్ను నేను దేవుని చిత్తము
వల్ల సంతోషముతో మీ యొద్దికి వచ్చి మీ మధ్య
ను విశ్రమించేటందుకున్ను మీరు నా కొరకు
దేవుని గురించి ప్రార్థనల యందు నాతోకూడా
ప్రయత్నము చేయ వలెనని మన ప్రభువైన యేసు
క్రీస్తు నిమిత్తమున్ను ఆత్మయొక్క ప్రేమ నిమిత్తము
న్ను మిమ్మును బతిమాలుకొంటున్నాను. సమా ౩౩
ధానముయొక్క దేవుడు మీ అందరికి తోడై యుం
డును గాక. ఆమేన్.

## ౧౬ పర్వము.

కెంక్రెయలో వున్న సంఘపు పరిచారకురా ౧-౨
లైన ఫేబే అనే మన సహోదరిని మీరు పరిశు
ద్ధులకు తగినట్టుగా ప్రభువులో చేర్చుకొని యే
పనిలోనైనా ఆమెకు మీ వల్ల సహాయము కావ
లసియుంటే ఆమెకు సహాయము చేసే కొరకు
ఆమెను మీకు సిఫారసు చేస్తున్నాను యెందుకం
టే ఆమె అనేకులకున్ను నాకున్ను సహాయకురాలై
యుండెను.
క్రీస్తు యేసు యందు నాతోటి పనివారైన ౩-౪
ప్రిస్కిల్లనున్ను అకులనున్ను వారి యింట్లో వున్న
సంఘమునున్ను కాగిలించండి వీరు నా ప్రాణము
కొరకు తమ మెడలను వంచుకొనిరి. నేను మా
త్రమే కాదు అన్యజనుల సంఘములన్నిన్ని వీరిని
స్తోత్రము చేస్తున్నవి. అఖాయియలో క్రీస్తుకు ౫
ప్రథమఫలమై యున్న నా ప్రియుడైన ఎపైనెటును

౬ కాగిలించండి. మన కొరకు బహు ప్రయాస
పడిన మరియను కాగిలించండి. నా బంధువులు
న్ను నాతో కూడా ఖయిదీలున్నైన అంద్రొనీకు
౭ నున్ను యూనియనున్ను కాగిలించండి. వీరు
అపొస్తలులలో ప్రసిద్ధికెక్కిరి. నాకంటే ముం
౮ దుగా క్రీస్తు యందు వుండిరి. ప్రభువు యందు
౯ నా ప్రియుడైన అంప్లియను కాగిలించండి. క్రీస్తు
యందు నాతోటి పనివాడైన ఉర్బానునున్ను నా
౧౦ ప్రియుడైన స్తఖునున్ను కాగిలించండి. క్రీస్తు
యందు పరీక్షించబడిన అపెల్లేను కాగిలించండి అరి
౧౧ స్తొబూలు యింటి వారిని కాగిలించండి. నా బం
ధువైన హేరోదియోనును కాగిలించండి. నర్కి
స్సు యింటి వారిలో ప్రభువు యందున్న వారిని
౧౨ కాగిలించండి. ప్రభువు యందు ప్రయాసపడే
త్రుఫైనన్ను త్రుఫోసనున్ను కాగిలించండి.
ప్రియురాలైన పెర్సిని కాగిలించండి. ఆమె
౧౩ ప్రభువు యందు బహు ప్రయాసపడెను ప్రభువు
యందు యేర్పరచబడిన రూఫునున్ను అతని తల్లి
నిన్ని నా తల్లినిన్ని కాగిలించండి.

౧౪ అసుంక్రితునున్ను ప్లెగోనునున్ను హెర్మా
నున్ను పత్రొబనున్ను హెర్మేనున్ను వారితో వున్న
౧౫ సహోదరులనున్ను కాగిలించండి. ఫిలొలొగు
నున్ను యూలియనున్ను నేరైనిన్ని యితని సహో
దరినిన్ని ఒలుంపనున్ను వారితో వున్న పరిశుద్ధులం
౧౬ దరినిన్ని కాగిలించండి. పరిశుద్ధమైన ముద్దుతో
వొకని వొకడు కాగిలించండి క్రీస్తుయొక్క సంఘ
ములన్నిన్ని మిమ్మును కాగిలించును.

౧౭ మరిన్ని సహోదరులారా మీరు నేర్చుకొన్న
బోధకు విరోధముగా భేదములనున్ను అడ్డములను
న్ను కలుగచేసే వారిని గుర్తెరిగి వారిని విడిచి
౧౮ పెట్టండి యెందుకంటే అటువంటి వారు తమ
కడుపునే గాని మన ప్రభువైన యేసు క్రీస్తును
కొలువక నయమైన మాటల* వల్లనున్ను యిచ్చక
ములవల్లనున్ను నిష్కపటులయొక్క మనస్సులను
మోసపరుచుదురు యెందుకంటే మీ విధేయత అం ౧౯
దరికిన్ని ప్రచురమైనది. కాబట్టి నేను మిమ్మును
గురించి సంతోషిస్తున్నాను. అయితే మంచి దాని
విషయమై మీరు బుద్ధిమంతులై చెడ్డదాని విషయమై
నిష్కపటులై యుండ వలెనని కోరుతున్నాను.
సమాధానపు దేవుడు శీఘ్రముగా సైతానును మీ ౨౦
పాదములకింద చితక త్రొక్కించును. మన ప్రభు
వైన యేసు క్రీస్తుయొక్క కృప మీకు కలుగును
గాక. ఆమేన్.

నా తోటి పనివాడైన తీమొథెయున్ను నా ౨౧
బంధువులైన లూకియు యాసోను సోసిపతెరు అనే
వారు మిమ్మును కాగిలిస్తున్నారు.

ఈ వుత్తరము వ్రాసిన తెర్తియు అనే నేను ౨౨
ప్రభువు యందు మిమ్మును కౌగిలిస్తున్నాను. నా
కున్ను యీ యావత్సంఘమునకున్ను ఆతిథ్యము
చేసే గాయియు మిమ్మును కాగిలిస్తున్నాడు. ఈ ౨౩
పట్టణపు వుగ్రాణికుడైన యెరస్తున్ను సహోదరు
డైన క్వర్తున్ను మిమ్మున్ను కాగిలిస్తున్నారు.

మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క కృప మీ ౨౪
యందరికి తోడైయుండును గాక. ఆమేన్.

మరిన్ని పూర్వకాలములయందు దాచబడి యి ౨౫
ప్పుడు బయిలు పరచబడి ప్రవక్తల లేఖనములవల్ల
శాశ్వతమైన దేవుని నిర్ణయము చొప్పున విశ్వాస ౨౬
విధేయత నిమిత్తము సమస్త దేశస్థులకున్ను తెలుప
బడిన మర్మముయొక్క ప్రత్యక్షత ప్రకారముగా
నున్న యేసు క్రీస్తు ప్రకటన అనగా నా సువార్త
ప్రకారము మిమ్మును స్థిరపరచుటకు శక్తిమంతుడు
న్ను అద్వితీయ జ్ఞానము గలవాడున్నైన దేవునికి ౨౭
యేసు క్రీస్తు ద్వారా మహిమ యెప్పటికిన్ని కలిగి
యుండునుగాక. ఆమేన్.

* లేక, స్తోత్రముల.

# FIRST EPISTLE TO THE CORINTHIANS.

అపొస్తలుడైన పౌలు

# కొరింథీయులకు పంపిన మొదటి పత్రము.

## ౧ పర్వము.

దేవుని చిత్తమువల్ల యేసు క్రీస్తుయొక్క అపొస్త
లవుటకు పిలువబడిన పౌలున్ను సహోదరుడైన
సోస్థెనెయున్ను క్రీస్తు యేసు యందు పరిశుద్ధపరచ
౨ బడి పరిశుద్ధులవుటకు పిలువబడిన కొరింథులో వున్న
దేవుని సంఘమునకున్ను వారిదైనా మనదైనా ప్రతి
స్థలములోను ప్రభువైన * యేసు క్రీస్తు పేరు పట్టి
౩ పిలిచే వారందరికిన్ని—మన తండ్రియైన దేవుని
వల్లనున్ను ప్రభువైన యేసు క్రీస్తు వల్లనున్ను మీకు
కృపయున్ను సమాధానమున్ను కలుగును గాక.

౪ యేసు క్రీస్తుయందు మీకు యివ్వబడిన దేవుని
కృప కొరకు మిమ్మును గూర్చి నా దేవుని యెప్పుడు
౫-౬ న్ను స్తుతిస్తున్నాను యెందుకంటే క్రీస్తు సాక్ష్యము
మీలో స్థిరపరచబడిన ప్రకారము ఆయన యందు
మీరు సమస్త వాక్యములోనేమి † సమస్త జ్ఞానము
లోనేమి అన్నిటిలోనున్ను ఐశ్వర్యము పొందితిరి
౭ గనుక యే వరమందున్ను తక్కువగా వుండక మన
ప్రభువైన యేసు క్రీస్తుయొక్క ప్రత్యక్షత కొరకు
౮ యెదురుచూస్తూ వున్నారు. మన ప్రభువైన
యేసు క్రీస్తు దినమందు మీరు నిరపరాధులై
యుండుటకు అంతము వరకున్ను ఆయన మిమ్మును
౯ స్థిరపరచును. మన ప్రభువైన యేసు క్రీస్తనే
తన కుమారునితో పాలు ‡ పొందుటకు మిమ్మును
పిలిచిన దేవుడు నమ్మ తగినవాడై యున్నాడు.

౧౦ మరిన్ని సహోదరులారా మీరందరు ఐక్య
విధముగానే పలుక వలెననిన్ని మీలో భేదములు
లేకుండా యేక మనస్సుతోనున్ను యేకాలోచన
తోనున్ను సరిగా కుదుర్చబడి వలెననిన్ని మన
ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొం
టున్నాను యెందుకంటే నా సహోదరులారా ౧౧
మీలో జగడములు కలవని మిమ్మును గురించి క్లోవే
యింటి వారి చేత నాకు తెలుపబడెను. అయితే ౧౨
నేను చెప్పేదేమంటే మీలో ప్రతివాడున్ను—నేను
పౌలు వాడను నేను అపొల్లో వాడను నేను కేఫా
వాడను నేను క్రీస్తు వాడను అని చెప్పుతున్నాడు.
క్రీస్తు భేదించబడి యున్నాడా. పౌలు మీ ౧౩
కొరకు శిలువవేయబడెనా. లేక పౌలు పేరట
స్నానము పొందితిరా. నా స్వంతమైన పేరట ౧౪
స్నానమిస్తినని యెవరైనా చెప్పక వుండే కొరకు ౧౫
క్రిస్పుకున్ను గాయుకున్ను దప్ప మరి యెవనికిన్ని
స్నానమివ్వనందున దేవుని స్తుతిస్తున్నాను. స్తెఫనా ౧౬
యింటివారికిన్ని స్నానమిస్తిని. అయితే మరి య
వనికైనా నేను స్నానమిచ్చితినేమో నేనెరుగను
యెందుకంటే స్నానమిచ్చుటకు కాదు సువార్త ౧౭
ప్రకటించుటకు యేసు నన్ను పంపెను. అయితే
క్రీస్తు శిలువ వ్యర్థము కాకుండే కొరకు వాక్య§
జ్ఞానమువల్ల కాదు యెందుకంటే నశించే వారికి ౧౮
శిలువను గూర్చిన వాక్యము వెర్రితనమై యున్నది
అయితే రక్షించబడే మనకు అది దేవుని బలమై
యున్నది యెందుకంటే—జ్ఞానుల జ్ఞానమును నాశ ౧౯
ము చేతుననిన్ని వివేకుల వివేకము కొట్టివేతుననిన్ని
వ్రాయబడి యున్నది.

జ్ఞాని యెక్కడ. శాస్త్రి యెక్కడ. ఈ ౨౦
యుగపు తర్కవాది యెక్కడ. ఈ లోకపు
జ్ఞానమును దేవుడు వెర్రితనముగా చేసి యున్నాడు
గదా యెందుకంటే దేవుని జ్ఞానమందు || లోకము ౨౧

* లేక, ప్రతి స్థలములో వారికిన్ని మనకున్ను ప్రభువైన. † లేక, ఉచ్చారణలోనేమి.
‡ లేక, కుమారుని సహవాసము. § లేక, తర్క. || లేక, జ్ఞానము చొప్పున.

జ్ఞానముచేత దేవుని యెరగక వున్నప్పుడు ఆ ప్రక
టనయొక్క వెర్రితనమువల్ల నమ్మే వారిని రక్షిం
౨౨ చుట దేవునికి యిష్టమై యుండెను యేలాగంటే
యూదులు అద్భుతములను అడుగుతున్నారు హె
ల్లేనీయులు జ్ఞానమును వెతుకుతున్నారు అయితే
౨౩ మేము శిలువవేయబడిన క్రీస్తును అనగా యూదు
లకు ఆతంకమున్ను అన్యజనులకు వెర్రితనమున్ను
౨౪ అయినప్పటికిన్ని యూదులకేమి హెల్లేనీయులకేమి
పిలువబడిన వారికి దేవుని బలమున్ను దేవుని జ్ఞాన
౨౫ మున్నైన క్రీస్తునే ప్రకటిస్తున్నాము యెందుకంటే
దేవుని వెర్రితనము మనుష్యులకంటే జ్ఞానము గలదై
యున్నది మరిన్ని దేవుని బలహీనత మనుష్యులకం
టే బలమై యున్నది. సహోదరులారా మీ
౨౬ పిలుపును చూడండి * యేమంటే (మీలో) మాంస
ప్రకారము జ్ఞానులు అనేకులు లేరు బలవంతులు
౨౭ అనేకులు లేరు కులీనులు అనేకులు లేరు. అయితే
యే మాంసధారియైనా దేవుని యెదుట వుత్సహిం
౨౯ చకుండే నిమిత్తము జ్ఞానులను సిగ్గుపరుచుటకు లో
కపు వెర్రివైన వాటిని దేవుడు యేర్పరుచుకొని
యున్నాడు. మరిన్ని బలమైన వాటిని సిగ్గుపరు
చుటకు లోకముయొక్క బలహీనమైన వాటిని
దేవుడు యేర్పరుచుకొని యున్నాడు. మరిన్ని
వున్నవాటిని వ్యర్థము చేసుటకు లోకముయొక్క
కులహీనమైన వాటినిన్ని తృణీకరించబడిన వాటి
నిన్ని వుండని వాటినిన్ని దేవుడు యేర్పరుచుకొని
౩౦ యున్నాడు. అయితే క్రీస్తు యేసు యందు
౩౧ మీరు ఆయనవల్లనై యున్నారు. మరిన్ని—వుత్స
హించే వాడు ప్రభువుయందే వుత్సహించ వలె
నని వ్రాయబడిన ప్రకారముఆయన దేవునిచేత
మనకు జ్ఞానముగానున్ను నీతిగానున్ను పరిశుద్ధత
గానున్ను విమోచనముగానున్ను చేయబడెను.

## ౨ పర్వము.

మరిన్ని సహోదరులారా నేను మీ యొద్దికి
వచ్చినప్పుడు వాక్య చాతుర్యమైనా జ్ఞాన చాతు
ర్యమైనా లేకుండా దేవుని సాక్ష్యమును మీకు
౨ తెలుపుతూ వచ్చితిని యెందుకంటే నేను యేసు
క్రీస్తును—అనగా శిలువవేయబడిన వాని దప్ప దేని
న్ని మీలో యెరిగిన వాడనవుటకు నిర్ణయించు
౩ కొన లేదు. మరిన్ని బలహీనతతోనున్ను భయము
తోనున్ను చాలా వణుకుతోనున్ను మీ యొద్ద
౪ వుంటిని. అప్పుడు మీ విశ్వాసము మనుష్య జ్ఞాన
మందు కాక దేవుని బలమందే వుండుటకు నా ౫
వాక్యమున్ను ప్రకటనయున్ను మనుష్య జ్ఞాన
ప్రేరేపణలచేత కాక ఆత్మ యొక్కయున్ను బల
ముయొక్కయున్ను దృష్టాంతము చేత వుండెను.

అయినప్పటికిన్ని పరిపూర్ణులలో జ్ఞానము ౬
చెప్పుతున్నాము అయితే అది యీ యుగపు జ్ఞా
నమున్ను వ్యర్థులయే యీ యుగపు అధికారుల
జ్ఞానమున్ను కాదు అయితే దేవుడు యుగముల కం ౭
టే మునుపు మన మహిమ కొరకు నియమించినటు
వంటిన్ని మర్మమందు మరుగై యున్నటువంటి
న్ని దేవుని జ్ఞానము చెప్పుతున్నాము. ఈ యు ౮
గపు అధికారులలో అది యెవనికిన్ని తెలియ
లేదు యెందుకంటే వారికి తెలిసిన పక్షమందు
మహిమ గల ప్రభువును శిలువవేయక పోదురు.
అయితే వ్రాయబడిన ప్రకారము—దేవుడు తన్ను ౯
ప్రేమించే వారి కొరకు సిద్ధపరిచినవి కంటికి కను
బడ లేదు చెవికి వినబడ లేదు మనుష్య హృదయ
ములో ప్రవేశించ లేదు అయితే దేవుడు వాటిని ౧౦
తన ఆత్మవల్ల మనకు బయలుపరిచి యున్నాడు యెం
దుకంటే ఆత్మ అన్నిటినిన్ని దేవుని అగాధమైన
వాటిని కూడా శోధిస్తున్నది యేలాగంటే వొక ౧౧
మనుష్యుని సంగతులు ఆతనిలో వుండే మనుష్యా
త్మకేగాని మనుష్యులలో మరి యెవనికి తెలుసును.
ఆలాగే దేవుని సంగతులున్ను దేవుని ఆత్మకే గాని
యెవనికిన్ని తెలియవు. అయితే దేవునివల్ల మనకు ౧౨
దయ చేయబడిన వాటిని మనము తెలుసుకొనే
కొరకు లోకపు ఆత్మను కాదు దేవునినుంచి వచ్చే†
ఆత్మను పొంది యున్నాము. వీటినే మనుష్య జ్ఞా ౧౩
నము నేర్పే మాటలవల్ల కాక ఆత్మ సంబంధమైన
వాటిని ఆత్మ సంబంధమైన వాటితో పోల్చుతూ‡
పరిశుద్ధాత్మ నేర్పే మాటలవల్లనే చెప్పుతున్నాము.
అయితే ప్రాణ సంబంధియైన మనుష్యుడు దేవుని ౧౪
ఆత్మయొక్క వాటిని అంగీకరించడు యెందుకంటే
అవి అతనికి వెర్రితనముగా వున్నవి మరిన్ని అవి
ఆత్మప్రకారముగా వివేచించబడును గనుక వాటిని
గ్రహించ లేడు. అయితే ఆత్మ సంబంధి అన్ని ౧౫
టిని వివేచించును అయినప్పటికిన్ని అతడు యెవని
చేతనైనా వివేచించబడడు యెందుకంటే ప్రభు ౧౬
వుకు బోధించుటకు అతని మనస్సును యెరిగిన
వాడెవడు అయితే మనము క్రీస్తు మనస్సు గల
వారము.

* చూస్తున్నారు. † లేక, సంబంధమైన. ‡ లేక, వారికి విశదపరుస్తూ.

## ౩ పర్వము.

మరిన్ని సహోదరులారా మీరు మాంస
సంబంధులైనట్టున్ను క్రీస్తు విషయమై పసిపిల్లలైనట్టు
న్ను గాని ఆత్మ సంబంధులైనట్టు నేను మీతో మా
౨ ట్లాడ లేకపోతిని. పాలతోనే గాని భోజన
ముతో మిమ్మును పెంచ లేదు యెందుకంటే మీరు
యింతకు మునుపు బలహీనులైతిరి యిప్పుడున్ను బల
౩ హీనులై యున్నారు యెందుకంటే మీరు యింకా
మాంస సంబంధులై యున్నారు యేలాగంటే మీ
లో అసూయయున్ను జగడమున్ను భేదములున్ను
కలిగినప్పుడు మాంస సంబంధులై యుండి మనుష్య
౪ రీతిగా నడుస్తున్నారు గదా యెందుకంటే వొక
డు—నేను పౌలు వాడను మరి యొకడు—నేను
అపొల్లో వాడను అని చెప్పేటప్పుడు మాంస సం
౫ బంధులై యున్నారు గదా కాబట్టి పౌలు యెవడు
అపొల్లో యెవడు. వారు సేవకులే. ప్రతివా
నికిన్ని ప్రభువు యిచ్చిన ప్రకారమే వారివల్ల
౬ మీరు విశ్వసించితిరి. నేను నాటితిని అపొల్లో
౭ నీళ్లు పోసెను అయితే దేవుడు యెదిగించెను. కా
బట్టి యెదిగించే దేవునిలోనేగాని నాటే వానిలో
నైనా నీళ్లు పోసే వానిలోనైనా యేమిన్ని లేదు.
౮ అయినప్పటికిన్ని నాటే వాడున్ను నీళ్లు పోసేవా
డున్ను వొక్కటే. మరిన్ని ప్రతి మనుష్యుడు
న్ను స్వకీయ కష్టము చొప్పున స్వకీయమైన జీతము
౯ పుచ్చుకొనును యెందుకంటే దేవుని తోటి పనివా
రమై యున్నాము మీరు దేవుని వ్యవసాయము
న్ను దేవుడు కట్టే గృహమున్నై యున్నారు.
౧౦ నాకు యివ్వబడిన దేవుని కృప చొప్పున నేను
బుద్ధిగల శిల్పకారుని వలె పునాది వేసి యున్నాను
మరియొకడు దాని మీద కట్టుతున్నాడు అయితే
ప్రతివాడున్ను దాని మీద యేలాగు కట్టుతున్నా
౧౧ డో బాగా చూచుకొన వలెను యెందుకంటే యేసు
క్రీస్తనే వేయబడిన పునాది గాక మరియొకటి
౧౨ యెవడున్ను వేయ జాలడు. మరిన్ని యెవడైనా
యీ పునాది మీద బంగారము వెండి వెలగల
రాళ్లు కట్టెలు గడ్డి కొయ్యకాళ్లు మొదలైన వాటిని
౧౩ కట్టినట్టయితే వాని వాని పని కనుబడును యెందు
కంటే ఆ దినము దాని తేటపరుచును యెందుకం
టే అది అగ్నితో బయిలుపరచబడును మరిన్ని
వాని వాని పని యెటువంటిదో దాని ఆ అగ్ని
౧౪ పరీక్షించును. దాని మీద కట్టిన వొకని పని
౧౫ నిలిచినట్టయితే జీతము పుచ్చుకొనును. వొకని
పని కాలిపోతే నష్టమౌను గాని అతడు రక్షించబ
డును—అయితే అగ్ని ద్వారా అయినట్టుగానే.
మీరు దేవుని ఆలయమై యున్నారనిన్ని దేవుని ౧౬
ఆత్మ మీలో నివసిస్తున్నదనిన్ని మీకు తెలియదా
యెవడైనా దేవుని ఆలయమును చెరిపితే దేవుడు ౧౭
అతని చెరుపును యెందుకంటే దేవుని ఆలయము
పరిశుద్ధమై యున్నది. అది మీరే. ఎవడున్ను ౧౮
తనకు తాను మోసపరుచుకొన కూడదు యీ యు
గమందు జ్ఞాని అని మీలో యెవడైనా అనుపడితే
జ్ఞాని అయే కొరకు వెర్రివాడు కావలెను యెందు ౧౯
కంటే యీ లోకపు జ్ఞానము దేవుని యెదుట
వెర్రితనమై యున్నది యేలాగంటే—ఆయన జ్ఞాను
లను వారి యుక్తిలో చిక్కపట్టును. మరిన్ని— ౨౦
జ్ఞానుల తలంపులు వ్యర్థమై యున్నవని ప్రభు
వుకు తెలుసునని వ్రాయబడి యున్నది. కాబట్టి ౨౧
యెవడున్ను మనుష్యులను గురించి వుత్సహించ
కూడదు. యెందుకంటే సమస్తమైనవి మీవి.
పౌలైనా అపొల్లోయైనా కేఫాయైనా లోకమైనా ౨౨
జీవమైనా మరణమైనా వుండేవియైనా రాబోయేవి
యైనా అవన్ని మీవే. మీరు క్రీస్తు వారు. ౨౩
క్రీస్తు దేవుని వాడు.

## ౪ పర్వము.

ఈలాగు క్రీస్తు సేవకులమనిన్ని దేవుని మర్మ ౧
ముల గృహనిర్వాహకులమనిన్ని (ప్రతి) మనుష్య
డు మమ్మును యెంచ వలెను. మరిన్ని నిర్వాహ ౨
కులలో ప్రతివాడున్ను నమ్మకముగా వుండుట అగ
త్యమని యెంచబడును. అయితే నేను మీ వల్ల ౩
నైనా మనుష్య విచారణవల్లనైనా తీర్పు పొందుట
నాకు మిక్కిలీ కొంచెమైనది. అదిన్నిగాక నాకు ౪
నేనే తీర్పు చేసుకొనను యెందుకంటే నా మన
స్సాక్షికి (దోషము) యేమిన్ని తెలియదు అయి
నప్పటికిన్ని యిందువల్ల నీతిమంతుడనని యెంచ
బడను అయితే నాకు తీర్పు చేసేవాడు ప్రభువే.
కాబట్టి ప్రభువు వచ్చేపర్యంతము సమయము కాక ౫
మునుపు దేని గురించియైనా తీర్పు చేయకండి.
ఆయన అంధకారపు రహస్యములను వెలుగులోకి
తెచ్చి హృదయాలోచనలను బయిలుపరుచును.
అప్పుడు దేవునివల్ల మెప్పు ప్రతివానికిన్ని కలు
గును.

మరిన్ని సహోదరులారా వ్రాయబడిన వాటి ౬
కంటే మీరు యెక్కువగా (వుత్సహించ) కూడద
నేది మీరు మావల్ల నేర్చుకొనే నిమిత్తమున్ను
వొకని కొరకు వొకడు మరి యొకనికి విరోధముగా
వుప్పొంగకుండే నిమిత్తమున్ను వీటిని నన్ను గురిం
చిన్ని అపొల్లోను గురించిన్ని మీ నిమిత్తము దృ
ష్టాంతముగా చెప్పియున్నాను. యెందుకంటే ౭

నీకు తారతమ్యము కలుగచేసే వాడెవడు. నీకు
కలిగిన వాటిలో నీవు దేని పొందలేదు. అయితే
పొందినప్పటికిన్ని పొందనట్టుగా వుత్సహించుట
౮ యెందుకు. ఇప్పుడు మీరు తృప్తిపొందియున్నా
రు ఇప్పుడు ఐశ్వర్యవంతులైతిరి. మేము లేకుం
డా రాజులైతిరి. మెట్టుకు మేమున్ను మీతో
కూడా రాజులమయే కొరకు మీరు రాజులవుటకు
౯ కోరుతున్నాను. యెందుకంటే అపొస్తలులమైన
మమ్మును దేవుడు చావుకు నియమించబడిన వారి
వలె కడపటి వారినిగా కనుపరిచి యున్నాడు
యెందుకంటే లోకమునకున్ను దూతలకున్ను మను
ష్యులకున్ను వేడుకగా చేయబడి యున్నామని
౧౦ నాకు తోస్తున్నది. మేము క్రీస్తు కొరకు వెర్రి
వారము మీరు క్రీస్తు యందు వివేకులు—మేము
బలహీనులము మీరు బలవంతులు—మీరు ఘనులు
౧౧ మేము నీచులము. ఈ గడియ మట్టుకూ ఆకలి
గొన్న వారము దప్పి గొన్న వారము. దిగంబరు
౧౨ లము. గుద్దబడుతున్నాము. వునికి పట్టులేని వార
ము స్వకీయమైన చేతులతో పనిచేసి కష్టపడుతు
౧౩ న్నాము. నిందించబడి దీవిస్తున్నాము. హింసపర
చబడి వోర్చుకొంటున్నాము. దూషించబడి వేడు
కొంటున్నాము. లోకపు మైలగానున్న అన్నిటి
పెంటగానున్న యిదివరకు యెంచబడి యున్నా
౧౪ ము. మిమ్మును సిగ్గుపరచుటకు వీటిని వ్రాయ
లేదు అయితే నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి
౧౫ చెప్పుతున్నాను యెందుకంటే క్రీస్తు విషయమై
మీకు వుపాధ్యాయులు పదివేలు వున్నప్పటికిన్ని
తండ్రులు అనేకులు లేరు యేలాగంటే సువార్త
మూలముగా క్రీస్తు యేసు యందు మిమ్మును నేనే
౧౬ కంటిని గనుక నన్ను అనుసరించే వారైయుండండని
౧౭ మిమ్మును వేడుకొంటున్నాను. ఇందు నిమిత్తము
ప్రభువుయందు నమ్మ తగినటువంటిన్ని నా ప్రియ
కుమారుడైనటువంటిన్ని తీమొథెయును మీ యొద్దికి
పంపితిని. నేను అంతటా సంఘములన్నిటిలో
నున్ను బోధించే ప్రకారము అతడు క్రీస్తు యం
దున్న నా మార్గములను మీకు జ్ఞాపకము చేసును.
౧౮ నేను మీ యొద్దికి రానని కొందరు వుప్పొంగుతు
౧౯ న్నారు. అయినప్పటికిన్ని ప్రభువుకు యిష్టమైతే
త్వరగా మీ యొద్దికి వచ్చి వుప్పొంగుతున్న వారి
సామర్థ్యమునే గాని వారి మాటను తెలుసుకొ
౨౦ నను యెందుకంటే దేవుని రాజ్యము మాట యందు
కాదు సామర్థ్యమందే యున్నది. మీరు యేది
కోరుతున్నారు. బెత్తముతో నేను మీ యొద్దికి ౨౧
రావలెనా లేక ప్రేమతోనున్న సాత్వికపు ఆత్మతో
నున్న మీ యొద్దికి రావలెనా.

## ౫ పర్వము

మీలో జారత్వమున్నదని అంతటా వినికిరి ౧
కలదు యేమంటే వొకడు తన తండ్రి భార్యను వుం
చుకొన్నాడనేదే. ఇటువంటి జారత్వము అన్య
జనులలో వుచ్చరించ బడుటయైనా లేదు. అయి ౨
నప్పటికిన్ని మీరు పొంగుతున్నారు యీలాటి
కార్యము చేసిన వాడు మీ మధ్యనుంచి వెలివే
యబడుటకు యెంతమాత్రమున్ను దుఃఖపడలేదు.
నేనైతే దేహవిషయమై దూరముగానున్న ఆత్మవిష ౩
యమై సమీపముగానున్న వుండి యిప్పుడే సమీ
పించి యున్నట్టు యీ కార్యము యీలాగు చేసిన
వాని గురించి తీర్పు చేసి యున్నాను యేలాగంటే ౪
ప్రభువైన యేసు దినమందు ఆత్మ రక్షించబడేలా
గున మాంసపు వినాశము కొరకు మన ప్రభువైన ౫
యేసు క్రీస్తు పేరట మీరున్ను నా యాత్మయున్ను
మన ప్రభువైన యేసు క్రీస్తు బలముతో కూడిన
ప్పుడు యిటువంటి వాని సైతానుకు అప్పగించ
వలెను. మీ వుత్సాహము మంచిది కాదు.— ౬
పులిసిన కొంచెపుది ముద్దంతా పులిసేటట్టు చేసు
నని యెరగరా. మీరు పులియని* వారై యున్న
ప్రకారము కొత్త ముద్దవుటకు పాతదైన పులిసినది ౭
లేకుండా చేయండి. యెందుకంటే క్రీస్తనే మన
పస్కాయున్ను మన కొరకు అర్పించబడి యున్నది
గనుక పాతదైన పులిసిన దానితోనైనా దుర్మార్గత ౮
యున్ను చెడ్డతనమున్ను అనే పులిసిన దానితో
నైనా కాకుండా నిష్కపటమున్ను సత్యమున్ను
అనే పులియని వాటితో పండుగను ఆచరింతము.
జారులతో కూడుకొన వద్దని నా వుత్తరములో మీ ౯
కు వ్రాసితిని. అయితే బొత్తిగా యీ లోకపు జా ౧౦
రులతోనైనా లోభులతోనైనా దోచుకొనే వారి
తోనైనా విగ్రహారాధకులతోనైనా కాదు. ఈ
లాగైతే మీరు లోకమునుంచి వెళ్ల వలెను. అ
యితే యిప్పుడు సహోదరుడని పిలువబడిన వా ౧౧
డెవడైనా జారుడైనా లోభియైనా విగ్రహారాధకు
డైనా తిట్టేవాడైనా తాగుబోతైనా దోచుకొనే
వాడైనా అయి యుంటే అటువంటి వానితో కలు
సుకొన కూడదు—భుజించనున్ను కూడదని మీకు ౧౨
వ్రాసితిని యెందుకంటే వెలపటి వారికి తీర్పు
చేసుటకు నాకేమి. లోపటి వారికి మీరు తీర్పు

* లేక, పులిసినది లేని.

౧౩ చేస్తున్నారు గదా. అయితే వెలపటి వారికి దేవు
డు తీర్పు చేసును గనుక—దుర్మార్గుని మీలోనుంచి వెలివేయండి.

## ౬ పర్వము.

మీలో యెవనికైనా మరియొకని మీద వ్యా
జ్యముంటే పరిశుద్ధుల యెదుట కాకుండా అనీతి
మంతుల యెదుట తీర్పు పొందుటకు ధైర్యము
౨ తెచ్చుకొనునా. పరిశుద్ధులు లోకమునకు తీర్పు
చేతురని మీకు తెలియదా మీవల్ల లోకమునకు
తీర్పు చేయబడినట్టయితే అన్నిటికంటే తక్కు
వైన వాటిని గురించి తీర్పు చేయుటకు అయో
౩ గ్యులై యున్నారా. దూతలకు తీర్పు చేయుదు
మని యెరుగరా ఈ జీవ సంబంధమైన వాటిని
౪ గురించి మరీ యెక్కువగా చేయ రాదా. కాబట్టి
యీ జీవ సంబంధమైన వ్యాజ్యములు మీకు కలిగి
యుంటే సంఘములో చులకనగా యెంచబడిన
౫ వారిని (తీర్చుటకు) కూర్చుండబెట్టండి.* మీ
సిగ్గు కొరకు చెప్పుతున్నాను. యేమీ తన సహో
దరునికి తీర్పుచేయగల బుద్ధిమంతుడు మీలో వొక
౬ డున్ను లేడా. అయితే సహోదరుడు సహో
దరునిమీద వ్యాజ్యము జరిగిస్తున్నాడు మరిన్ని అవి
౭ శ్వాసుల యెదుటనే. కాబట్టి కేవలము మీ
యందు తప్పితమున్నది యేమంటే మీలో వొకని
మీద వొకనికి వ్యాజ్యములు కలవు. దానికంటే
అన్యాయము పొందుట మంచిది గదా. దాని
కంటే మీ ఆస్తి అపహరించబడుట మంచిది గదా.
౮ అయితే మీరు అన్యాయము చేస్తున్నారు. అప
౯ హరిస్తున్నారు. మీ సహోదరులకున్ను అలాగు
చేస్తున్నారు. అన్యాయస్థులు దేవుని రాజ్యమును
బాధ్యులై పొందరని మీకు తెలియదా. మోస
పోకండి వేశ్యాసంగులైనా విగ్రహారాధకులైనా
వ్యభిచారులైనా ఆడుతనము గల వారైనా పురుష
౧౦ సంయోగులైనా దొంగలైనా లోభులైనా తాగుబో
తులైనా దూషకులైనా దోచుకొనేవారైనా దేవుని
౧౧ రాజ్యమును బాధ్యులై పొందరు. మరిన్ని మీలో
కొందరు అటువంటివారై యుండిరి. అయితే
ప్రభువైన యేసు నామము వల్లనున్ను మన దేవుని
ఆత్మవల్లనున్ను కడుగుకొంటిరి—పరిశుద్ధపరచబడి
యున్నారు—నీతిమంతులని తీర్చబడి యున్నారు.
౧౨ అన్నిటికి నాకు అధికారము కలదు అయితే
అన్నీ ప్రయోజనమైనవి కావు అన్నిటికి నాకు
అధికారము కలదు అయితే నేను దేనివల్లనున్ను
లోపరచబడను. ఆహారములు కడుపుకున్ను ౧౩
కడుపు ఆహారములకున్ను—అయితే దేవుడు దా
నిన్ని వాటినిన్ని నాశము చేసును. మరిన్ని శరీ
రము ప్రభువు కొరకే గాని జారత్వము కొరకు
కాదు. మరిన్ని ప్రభువు శరీరము కొరకు. ఇది ౧౪
న్నిగాక దేవుడు ప్రభువును లేపెను గనుక మమ్ము
ను కూడా తన శక్తివల్ల లేపును.

మీ శరీరములు క్రీస్తు అంగములై యున్నవని ౧౫
మీకు తెలియదా. కాబట్టి నేను క్రీస్తుయొక్క ౧౬
అంగములను తీసుకొని వేశ్యయొక్క అంగములు
గా చేతునా. ఆ వూహ కూడదు. వేశ్యను
హత్తుకొనేవాడు యేక శరీరమై యున్నాడని మీరు
యెరుగరా యెందుకంటే—వారిద్దరున్ను వొక్క
మాంసమై యుందురని చెప్పి యున్నాడు. అ ౧౭
యితే ప్రభువును హత్తుకొనేవాడు వొక్క ఆత్మయై
యున్నాడు. వేశ్యాగమనమును తప్పించుకొనండి. ౧౮
మనుష్యుడు చేసే పాపములన్నిన్ని శరీరమునకు వెల
పట వున్నవి. అయితే వేశ్యాగమనము చేసే
వాడు తన శరీమునకు విరోధముగా పాపము చేస్తు
న్నాడు. మీ శరీరము మీకు దేవుని వల్ల కలిగి ౧౯
మీలో వుండే పరిశుద్ధాత్మయొక్క ఆలయమై యు
న్నదనిన్ని మీరు విలువతో కొనబడితిరి గనుక మీ
స్వంతమైన వారు కారనిన్ని మీకు తెలియదా.
కాబట్టి దేవునివై యుండే మీ శరీరముతోనున్న ౨౦
మీ ఆత్మతోనున్న దేవుని మహిమపరచండి.

## ౭ పర్వము.

మరిన్ని మీరు నాకు వ్రాసిన వాటి విషయ ౧
మై—స్త్రీని ముట్టకుండుట పురుషునికి మంచిది.
అయినప్పటికిన్ని జారత్వములు వుండుటవల్ల ప్రతి ౨
వానికిన్ని తన భార్య వుండ వలెను ప్రతి స్త్రీకిన్ని
తన స్వంతమైన పెనిమిటి వుండవలెను. పెనిమిటి ౩
భార్యకున్ను అలాగు భార్య పెనిమిటికిన్ని తగినది
చెల్లించ వలెను. పెనిమిటికే గాని భార్యకు తన ౪
శరీరము పైని స్వతంత్రము లేదు ఆలాగున భార్యకే
గాని పెనిమిటికి తన శరీరము పైని స్వతంత్రము
లేదు. వుపవాసము కొరకున్ను ప్రార్థన కొర ౫
కున్ను మీకు తీరుబడి కలిగేటందుకు కొంత కాల
ము పర్యంతము వుభయ సమ్మతి వల్లనే గాక వొక
రిది వొకరు అపహరించకండి. మరిన్ని మీరు
మనస్సు పట్టలేకుండుటవల్ల సైతాను మిమ్మును శో
ధించక వుండుటకు తిరిగీ కలుసుకొనండి. అయితే ౬

* లేక, బెట్టుదురా.

యిది అనుమతి ప్రకారముగా చెప్పుతున్నాను
౬ ఆజ్ఞప్రకారము కాదు. యెందుకంటే మనుష్య
లందరున్ను నావలె వుండ గోరుతున్నాను అయితే
ప్రతి మనుష్యుడున్ను వొకడు యీలాగున వొకడు
ఆలాగున దేవునివల్ల తన తన స్వవరమును పొంది
౭ యున్నాడు. అయితే నావలె వుండుట వారికి
మంచిదని పెండ్లి లేని వారితోనున్ను విధవలతో
౮ నున్ను చెప్పుతున్నాను. అయితే మనస్సు పట్ట
లేకుంటే పెండ్లాడ వచ్చును యెందుకంటే కామ
౯ తప్తులవుటకంటే పెండ్లాడుట మంచిది. మరిన్ని
పెండ్లాడిన వారికి నేను కాదు ప్రభువు ఆజ్ఞాపిం
చేది యేదంటే—భార్య పెనిమిటిని యెడబాయ
౧౦ కూడదు యెడబాసినట్టయితే పెండ్లి లేక వుండ
వలెను లేక తన పెనిమిటితో సమాధానపడ వలెను.
మరిన్ని పెనిమిటి తన భార్యను యెడబాయ కూ
౧౧ డదు. ప్రభువు కాదు నేను తక్కిన వారితో
చెప్పేదేమంటే—యే సహోదరునికైనా విశ్వాస
ములేని భార్య కలిగినప్పుడు ఆమెకు అతనితో
కాపురముండుటకు యిష్టమైతే అతడు ఆమెను యె
౧౨ డబాయ కూడదు. మరిన్ని యే స్త్రీకైనా విశ్వా
సము లేని పెనిమిటి కలిగి యున్నప్పుడు ఆమెతో
కాపురముండుటకు అతనికి యిష్టమైతే ఆమె అతని
౧౩ యెడబాయకూడదు యెందుకంటే విశ్వాసములేని
పెనిమిటి భార్యవల్ల పరిశుద్ధపరచబడి యున్నాడు.
మరిన్ని విశ్వాసములేని భార్య పెనిమిటివల్ల పరిశు
ద్ధపరచబడి యున్నది. లేకపోతె మీ పిల్లలు
అపవిత్రులై యుందురు అయితే యిప్పుడు పవి
౧౪ త్రులై యున్నారు. అయినప్పటికిన్ని విశ్వసించని
వాడు యెడబాసినట్టయితే యెడబాయ వచ్చును
ఆలాటి వాటిలో సహోదరుడైనా సహోదరి
యైనా కట్టబడేది లేదు అయితే సమాధానమందు
(వుండుటకు) దేవుడు మనలను పిలిచి యున్నాడు
౧౫ యెందుకంటే—ఓ స్త్రీ నీ పెనిమిటిని రక్షింతువో
లేదో అది యేలాగు తెలుసును లేక ఓ పురుషుడా
నీ భార్యను రక్షింతువో లేదో అది యేలాగు
౧౬ తెలుసును. అయితే దేవుడు ప్రతివానికి యేలాగు
పంచిపెట్టెనో ప్రభువు ప్రతివాని యేలాగు పిలి
చెనో ఆలాగే నడువ వలెను. మరిన్ని సం.
ఘములన్నిటిలో యీలాగున నియమిస్తున్నాను
౧౭ సున్నతి గలవాడెవడైనా పిలువబడెనా సున్నతి
మానవ వద్దు. సున్నతి లేని వాడెవడైనా పిలువ
బడెనా అతనికి సున్నతి చేయవద్దు. సున్నతిలో ౧౮
యేమిన్ని లేదు అసున్నతిలో యేమిన్ని లేదు అయితే
దేవుని ఆజ్ఞలు గైకొనడమే. ప్రతి వాడున్ను యే ౨౦
స్థితిలో* పిలువబడెనో అందులోనే వుండ వలె
ను. దాసుడవై పిలువబడితివా చింతపడ వద్దు. ౨౧
అంతే కాదు† స్వతంత్రుడవౌటకు శక్తి కలిగినప్పటి
కిన్ని‡ ఆలాగుండుట మరీ మంచిది. యెందుకంటే ౨౨
ప్రభువు యందు పిలువబడినదాసుడు ప్రభువు
యొక్క స్వతంత్రుడై యున్నాడు. ఆ ప్రకా
రమే స్వతంత్రుడై యుండి పిలువబడిన వాడు
క్రీస్తు దాసుడై యున్నాడు. మీరు విలువతో ౨౩
కొనబడి యున్నారు గనుక మనుష్యులకు దాసులై
యుండకండి. సహోదరులారా ప్రతి మనుష్య ౨౪
డున్ను దేనిలో పిలువబడునో దానిలోనే దేవుని
యొద్ద వుండ వలెను.

మరిన్ని కన్యకలను గురించి ప్రభువుయొక్క ౨౫
ఆజ్ఞ నాకు లేదు అయితే నమ్మకమైన వాడవుటకు
ప్రభువువల్ల కనికరము పొందిన వానివలె ఆలో
చన చెప్పుతున్నాను. కాబట్టి యిప్పటి యిరుకు ౨౬
నిమిత్తము యిది మంచిదని తలస్తున్నాను యేమంటే
యీలాగు వుండుట మనుష్యునికి మంచిది. భార్యకు ౨౭
బద్ధుడవై యుంటివా విడుదల వెతుక వద్దు. భార్య
లేక విడిగా వుంటివా భార్యను వెతుక వద్దు. అ ౨౮
యితే నీవు పెండ్లాడినప్పటికిన్ని నీకు పాపము
లేదు. మరిన్ని కన్యక పెండ్లాడితే ఆమెకు పా
పము లేదు. అయితే అటువంటి వారికి మాంస
మందు కష్టమౌను. అయితే నేను దానినుంచి మి
మ్మును తప్పిస్తున్నాను. అయినప్పటికిన్ని సహో ౨౯
దరులారా నేను చెప్పుతున్నది యేమంటే కాలము
సంకుచితమైనది గనుక ఇకమీదట భార్యలు కలి
గిన వారు కలగనట్టున్ను యేడ్చేవారు యేడవన ౩౦
ట్టున్ను సంతోషపడే వారు సంతోషపడనట్టున్ను
కొనేవారు కలుగనట్టున్ను యీ లోకమును అను ౩౧
భవించే వారు దురనుభవము లేనట్టున్ను వుండ
వలెను యెందుకంటే యీ లోకపు ఆకారము గతి
స్తున్నది. అయితే మీరు చింతలేని వారై యుం ౩౨
డుటకు కోరుతున్నాను. పెండ్లి లేనివాడు ప్రభు
వును యేలాగు సంతోషపరచ వచ్చునని ప్రభువు
యొక్క వాటిని గురించి చింతిస్తున్నాడు. పెండ్లి ౩౩
యైన వాడు భార్యను యేలాగు సంతోషపరచ
వచ్చునని లోకపు వాటిని గురించి చింతిస్తున్నాడు.
ఆలాగు భార్యకున్ను కన్యకకున్ను వ్యత్యాసము ౩౪

* లేక, పిలుపులో. † లేక, అయితే. ‡ లేక, కలిగితే.

కలదు. పెండ్లి లేనిది శరీరమందున్ను ఆత్మ యం
దున్ను పరిశుద్ధురాలై యుండుటకు ప్రభువుయొక్క
౩౫ వాటిని గురించి చింతిస్తున్నది. పెండ్లియైనది పెని
మిటిని యేలాగు సంతోషపరచ వచ్చునని లోకపు
వాటిని గురించి చింతిస్తున్నది. మీ మీదికి వురి
వొడ్డుటకు కాదు అయితే తగిన దాని నిమిత్తము
న్ను మీరు తొందర లేక ప్రభువును కొలిచే నిమి
త్తమున్ను యిది మీ స్వంత ప్రయోజనము కొరకు
౩౬ చెప్పుతున్నాను. అయినప్పటికిన్ని యెవడైనా
తన కన్యకకు యీడు మిగిలియున్న పక్షమందు
ఆమె యెడల తాను జరిగించే రీతి తగినది కాదని
తలంచినట్టయితే మరిన్ని యీలాగు వుండ వలసి
యుంటే తన యిష్టము చొప్పున చేయ వచ్చును
౩౭ పాపము లేదు. వారు పెండ్లాడ వచ్చును. అ
యితే అవసరము లేక తన యిచ్ఛను గూర్చి అధి
కారము గలవాడై తన కన్యకను యథాస్థితిగా
వుంచుకొనుటకు తన హృదయములో నిర్ణయిం
చుకొని తన హృదయ స్థిరత కలిగిన వాడు బాగా
౩౮ చేస్తున్నాడు. కాబట్టి పెండ్లికి యిచ్చేవాడు
బాగా చేస్తున్నాడు పెండ్లికి యివ్వని వాడున్ను
మరింత బాగా చేస్తున్నాడు.
౩౯ భార్య తన పెనిమిటి బ్రతికినంత కాలము ఆజ్ఞా
ప్రమాణమువల్ల బద్ధురాలై యున్నది. అయితే
పెనిమిటి దీర్ఘనిద్ర పొందితే ప్రభువు యందు
మాత్రమే గాని ఆమెకు యిష్టమైన వాని పెండ్లా
౪౦ డుటకు స్వతంత్రురాలై యున్నది. అయినప్పటి
కిన్ని ఆమె యీలాగున వుంటే నా యాలోచన
ప్రకారము మరింత భాగ్యవతియై యుండును.
మరిన్ని దేవుని ఆత్మ నాకున్ను కలిగి యున్నదని
తలంచుకొంటున్నాను.

## ౮ పర్వము.

విగ్రహార్పితమైన వాటిని గురించియైతే మన
మందరము తెలివిగల వారమని యెరుగుదుము.
తెలివి వుప్పొంగించును అయితే ప్రేమ క్షేమాభి
౨ వృద్ధి కలుగ చేసును. వొకడు యేమైనా యెరు
గుదునని తలంచినట్టయితే తాను తెలుసుకొన తగి
౩ నట్టు యింకా యేమిన్ని తెలుసుకొన లేదు. అ
యితే వొకడు దేవుని యందు ప్రేమ వుంచినట్ట
౪ యితే యితడు ఆయనవల్ల తెలియబడును. కాబట్టి
విగ్రహార్పితమైన వాటి భోజనమును గురించి లోక
మందు విగ్రహము యేదిన్ని* లేదనిన్ని వొకడే
౫ గాక వేరే దేవుడు లేడనిన్ని యెరుగుదుము. యెం
దుకంటే ఆకాశమందైనా భూమి మీదనైనా
దేవుండ్లని పిలువబడినవి యున్నప్పటికిన్ని అనేక
దేవుండ్లున్ను అనేక ప్రభువులున్ను వున్నారు గదా
అయితే మనకు తండ్రియైన దేవుడు వొకడే వున్నా ౬
డు. ఆయననుంచి సమస్తమున్ను (పుట్టెను) మన
ము ఆయన కొరకే. మరిన్ని యేసు క్రీస్తనే
వొక్కడే ప్రభువు. ఆయన వల్ల సమస్తమున్ను
(కలిగెను) మనము ఆయన వల్లనే. అయితే ఆ ౭
తెలివి అందరిలో లేదు గాని కొందరు యిది వర
కున్ను విగ్రహమందు మనస్కరించి విగ్రహార్పిత
మని భోజనము చేస్తున్నారు. ఈలాగు వారి మ
నస్సు బలహీనమైనదై అపవిత్రమౌతున్నది. అ ౮
యితే భోజనమువల్ల దేవుని యెదుట మన స్థితి
మార్చబడదు. యెందుకంటే తినకపోతే మనకు
తక్కువ లేదు తిన్నట్టయితే మనకు యెక్కువ లేదు.
అయితే యీ మీ అధికారము వల్ల వొకవేళ ౯
బలహీనులకు అడ్డము కలుగకుండా చూచుకొనండి
యెందుకంటే తెలివి గల నీవు విగ్రహాలయమందు ౧౦
పఙ్త్తిలో కూర్చుండుటను వొకడు చూచినట్టయితే
బలహీనుడైయున్న వానిమనస్సు విగ్రహార్పితమైన
వాటిని తినుటకు ధైర్యము తెచ్చుకొనదా. అప్పు ౧౧
డు యే సహోదరుని కొరకు క్రీస్తు చనిపోయె
నో ఆ బలహీనుడు నీ తెలివి చేత నశించును.
అయితే యీలాగు సహోదరులకు విరోధముగా ౧౨
పాపము చేస్తూ వారి బలహీనమైన మనస్సు హిం
సిస్తూ మీరు క్రీస్తుకు విరోధముగా పాపము చేస్తు
న్నారు. కాబట్టి భోజనము నా సహోదరునికి ౧౩
అడ్డము కలగచేసినట్టయితే నా సహోదరునికి
అడ్డము కలగచేయక వుండుటకు నేను యెన్నటికి
న్ని మాంసము తినను.

## ౯ పర్వము.

నేను అపొస్తలును కానా—నేను స్వతంత్రు ౧
డను కానా—మన ప్రభువైన యేసు క్రీస్తును నేను
చూడ లేదా. ప్రభువుయందు నా పని మీరు
కారా. ఇతరులకు నేను అపొస్తలును కాక పో ౨
యినప్పటికిన్ని మెట్టుకు మీకై యున్నాను యెం
దుకంటే ప్రభువుయందు నా అపొస్తలుత్వమునకు
మీరు ముద్రగా వున్నారు. నన్ను విచారించే ౩
వారికి నా ప్రత్యుత్తరము యిదే. భుజించుటకు ౪
న్ను పానము చేయుటకున్ను మాకు అధికారము
లేదా. తక్కిన అపొస్తలుల వలెనున్ను ప్రభువు ౫
యొక్క సహోదరుల వలెనున్ను కేఫా వలెనున్ను

* లేక, విగ్రహములో యేమిన్ని లేదనిన్ని.

సహోదరియైన భార్యను వెంటబెట్టుకొని తిరుగు
౬ టకు మాకు అధికారము లేదా. మరిన్ని పని చేయ
కుండుటకు నాకున్ను బర్నబాకున్ను మాత్రమే
౭ అధికారము లేదా. తన స్వంతమైన వెచ్చము
వల్ల యెప్పుడైనా దండు కొలువు చేసేవాడెవడు.
ద్రాక్షావనము నాటి దాని ఫలము తినని వాడెవడు
లేక మందను మేపి ఆ మంద పాలు తాగని వాడె
౮ వడు. వీటిని మనుష్య ప్రకారము చెప్పుతున్నా
నా ఆజ్ఞాప్రమాణమున్ను వీటిని చెప్పుతున్నదిగదా
౯ యెందుకంటే మోశేయొక్క ఆజ్ఞాప్రమాణములో—
కళ్లము త్రొక్కుతున్న యెద్దు మూతికి బుట్ట
౧౦ వేయ వద్దని వ్రాయబడి యున్నది. దేవుడు
యెడ్లకొరకు విచారిస్తున్నాడా లేక కేవలము మన
కొరకు దీని చెప్పుతున్నాడా. అవును యెందు
కంటే దున్నేవాడు నిరీక్షణతో దున్న తగినదనిన్ని
మరిన్ని కళ్లము తొక్కించే వాడు (పంటలో)
పాలు పొందుటకు నిరీక్షణతో తొక్కించ తగిన
౧౧ దనిన్ని అది మన కొరకు వ్రాయబడెను. మీ
కొరకు ఆత్మ సంబంధమైన వాటిని మేము విత్తి
యున్నట్టయితే మీ పైన మాంసపు వాటి పంట
౧౨ మేము కోసుకొనుట గొప్పదా. ఇతరులకు మీ
పైనియున్న యీ అధికారములో పాలు కలిగితే
మాకు యెక్కువ కలగదా. అయినప్పటికిన్ని మే
ము యీ అధికారమును వాడుకొనలేదు. అయితే
క్రీస్తుయొక్క సువార్తకు యే ఆతంకమైనా చేయ
౧౩ కుండే నిమిత్తము అన్నిటిని సహిస్తున్నాము. గుడి
పనులు జరిగించే వారు గుడినుంచి జీవిస్తున్నారని
న్ని బలిపీఠమును కాచుకొనేవారు బలిపీఠముతో
పాలివాండ్లై యున్నారనిన్ని మీరు యెరుగరా.
౧౪ ఆలాగున సువార్తను ప్రకటించే వారికి సువార్త
వల్ల జీవించుటకు ప్రభువు నియమించి యున్నాడు.
౧౫ అయితే నేను వీటిలో వొక్కటిన్ని వాడుకొన లేదు.
మరిన్ని ఆలాగున నాయెడల చేయబడుటకు వీటిని
వ్రాయలేదు యెందుకంటే యెవడైనా నా వుత్సా
హము వ్యర్థము చేయుట కంటే చావడము నాకు
౧౬ మరీ మంచిది యెందుకంటే సువార్తను ప్రకటిస్తూ
వున్నప్పటికిన్ని నాకు వుత్సాహము లేదు యెందు
కంటే ఈ భారము నా మీద మోపబడి యు
న్నది. మరిన్ని సువార్తను ప్రకటించక పోతే
౧౭ నాకు శ్రమ యెందుకంటే యిది స్వేచ్ఛగా* చేసి
నట్టయితే నాకు జీతము కలుగును. స్వేచ్ఛ లేని
వాడనైతే నాకు గృహనిర్వాహకత్వము అప్పగిం
చబడి యున్నది. ఆలాగైతే సువార్త విషయమైన ౧౮
నా పూర్ణాధికారము వినియోగపరచక వుండుటకు
నేను సువార్తను ప్రకటిస్తూ క్రీస్తు సువార్తను
వుచితమైనదిగా చేసే కొరకు నాకు యేపాటి జీత
మున్నది. యెందుకంటే నేను అందరి విషయమై ౧౯
స్వతంత్రుడనై యున్నప్పటికిన్ని యెక్కువమందిని
సంపాదించే నిమిత్తము అందరికిన్ని నన్ను దాసుని
గా చేసుకొని యున్నాను. యూదులను సంపా ౨౦
దించే నిమిత్తము యూదుల కొరకు యూదుని వలె
నున్ను ఆజ్ఞాప్రమాణమునకు లోబడిన వారిని సం
పాదించే నిమిత్తము ఆజ్ఞాప్రమాణమునకు లోబడిన
వారి కొరకు ఆజ్ఞాప్రమాణమునకు లోబడిన వాని
వలెనున్ను—దేవుని విషయమై ఆజ్ఞాప్రమాణము ౨౧
లేనివాడనై యుండక క్రీస్తు విషయమై ఆజ్ఞాప్ర
మాణమునకు లోబడిన వాడనై యుండి—ఆజ్ఞాప్ర
మాణము లేని వారిని సంపాదించే నిమిత్తము ఆజ్ఞా
ప్రమాణము లేని వారి కొరకు ఆజ్ఞాప్రమాణము
లేని వాని వలెనున్ను అయితిని. బలహీనులను ౨౨
సంపాదించుటకు బలహీనుల కొరకు బలహీనుని
వలె అయితిని యేలాగైనా కొందరిని రక్షించే
నిమిత్తము అందరికొరకున్ను అన్ని విధములైతిని. ౨౩
మరిన్ని నేను సువార్తలో పాలివాడనయే నిమిత్త
ము దాని కొరకు దీని చేస్తున్నాను.

పందెపు రంగమందు పరుగెత్తే వారందరూ ౨౪
పరుగెత్తుదురు. అయితే (వారిలో) వొక్కడు
బహుమానము పొందునని మీకు తెలియదా. అటు
వలె మీరు పుచ్చుకొనే కొరకు పరుగెత్తండి.
మరిన్ని జెట్టీలందరు అన్నిటి విషయమై మితముగా ౨౫
వుందురు. అయితే వారు క్షయమయే కిరీటము
న్ను మనము అక్షయమయే కిరీటమున్ను పొందు
టకు (చేస్తున్నాము.) కాబట్టి నేను ఆలాగున పరు ౨౬
గెత్తుతున్నాను. నిశ్చయము లేని వానివలె కాదు
ఆలాగున పోరాడుతున్నాను గాలిని కొట్టేవాని
వలెకాదు. అయితే వొక వేళ యితరులకు ప్రక ౨౭
టించిన తర్వాత నేను విసర్జనకు నిలువని వాడనై
యుందునేమో అని నా శరీరము అణిపివేసి దాని
నాకు లోపరుచుకొంటున్నాను.

### ౧౦ పర్వము.

ఎందుకంటే సహోదరులారా యిది మీకు ౧
తెలియక వుండుటకు నాకు మనస్సు లేదు అది యే
దంటే—మన పితృలందరు మేఘము కింద వుండిరి

* లేక, స్వతంత్రుడనై.

అందరున్ను సముద్రము ద్వారా నడిచి వెళ్లిరి.
౨ అందరున్ను మోశేకు మేఘములోనున్న సముద్ర
ములోనున్న స్నానము పొందిరి. అందరున్ను
౩ ఆత్మసంబంధమైన ఒక్క ఆహారము తినిరి అంద
రున్ను ఆత్మసంబంధమైన ఒక్క పానము చేసిరి
౪ యేలాగంటే వెంబడించిన ఆత్మసంబంధమైన బండ
౫ లోనిది తాగిరి—ఆ బండ క్రీస్తే. అయినప్పటి
కిన్ని వారిలో యెక్కువ మంది దేవునికి యిష్టులై
యుండలేదు యెందుకంటే వారు అరణ్యములో
౬ సంహరించబడిరి. అయితే వారు కూడా ఆశిం
చిన ప్రకారము మనము చెడ్డవాటిని ఆశించక
వుండేకొరకు యివి మనకు ముంగురుతులుగా వు
౭ న్నవి. మరిన్ని—జనులు తినుటకున్ను తాగుట
కున్ను కూచున్నారని ఆడుటకు లేచిరని వ్రాయబడిన
ప్రకారము వారిలో కొందరి వలె మీరు విగ్రహా
౮ రాధకులై యుండకండి. మరిన్ని వారిలో కొం
దరు వ్యభిచరించి ఒక్క దినమున యిరువైమూడు
వేల మంది పడినలాగున మనము వ్యభిచరించక
౯ వుందము. మరిన్ని వారిలో కొందరు శోధించి
సర్పముల చేత నశించినలాగున మనము క్రీస్తును
౧౦ చాలా శోధించక వుందము. మరిన్ని వారిలో
కొందరు సణిగి సంహారకుని చేత నశించిన లాగున
౧౧ మీరు సణగకండి. ఇవి యన్నిన్ని ముంగురుతు
లుగా వారికి సంభవించి యుగాంతములందు చేరిన
౧౨ మన బోధ కొరకు వ్రాయబడెను. కాబట్టి తాను
నిలుస్తున్నానని తలంచే వాడు పడక వుండుటకు
౧౩ జాగ్రతగా వుండవలెను. మనుష్య సంబంధమైన
శోధనగాక మరి యేదిన్ని మీకు సంభవించ లేదు.
మరిన్ని దేవుడు నమ్మతగిన వాడే. ఆయన మీ
శక్తి కంటే యెక్కువగా మిమ్మును శోధించబడనీ
వ్వడు. అయితే మీరు సహించే కొరకు శోధన
తో బయిలు వెళ్లే మార్గమున్ను చేసును.

౧౪ కాబట్టి నా ప్రియులారా విగ్రహారాధనకు
౧౫ దూరస్థులై యుండండి. బుద్ధిమంతులని యెంచి
మీతో పలుకుతున్నాను నేను చెప్పేదాని మీరే
౧౬ విచారించండి. మనము దీవించే దీవన* గిన్నె క్రీస్తు
రక్తములో పాలు పుచ్చుకొనుట గదా. మనము
విరిచే రొట్టె క్రీస్తుయొక్క శరీరములో పాలు
౧౭ పుచ్చుకొనుట గదా. యేలాగంటే అనేకులమైన
మనము ఒక్క రొట్టెయున్ను ఒక్క శరీరమున్నై
యున్నాము యెందుకంటే అందరము ఆ ఒక్క
రొట్టెలో పాలు పుచ్చుకొంటున్నాము. మాంస ౧౮
ప్రకారమైన ఇశ్రాయేలును చూడండి. బలులు
తినేవారు బలిపీఠముతో పాలివారై యున్నారు
గదా. ఆలాగైతే యేమి చెప్పుతున్నాను. విగ్ర ౧౯
హములో యేమైనా వున్నదనిన్ని విగ్రహార్పిత
ములో యేమైనా వున్నదనిన్ని చెప్పుతున్నానా.
అయితే అన్యజనులు అర్పించేవి దేవునికి కాదు ౨౦
దయ్యములకే సమర్పిస్తున్నారని చెప్పుతున్నాను.
అయితే మీరు దయ్యములతో పాలివారవుటకు
నాకు మనస్సులేదు. ప్రభువుయొక్క గిన్నెలోని ౨౧
దిన్ని దయ్యముల గిన్నెలోనిదిన్ని తాగ నేరరు.
ప్రభువుయొక్క బల్ల మీదిదానిలోనున్న దయ్య
ముల బల్ల మీదిదానిలోనున్న పాలు పుచ్చుకొన
నేరరు. ప్రభువును మండిపడేలాగున చేస్తున్నా
మా. ఆయన కంటే శక్తిమంతులమై యున్నామా. ౨౨
అన్నిటికి నాకు అధికారమున్నది అయితే ౨౩
అన్నిన్ని ప్రయోజనమైనవి కావు. అన్నిటికి నాకు
అధికారమున్నది అయితే అన్నిన్ని క్షేమాభివృద్ధి
కలగచేయవు. యెవడున్ను తన కొరకు గాక ౨౪
పరుని కొరకు మేలు వెతక వలెను.

మనస్సాక్షి నిమిత్తము యేమిన్ని అడగకుండా ౨౫
కటికె వారి దుకాణములో అమ్మేది యేదో దాని
తినండి యెందుకంటే—భూమిన్ని దాని పరిపూ ౨౬
ర్ణతయున్ను ప్రభువువై యున్నవి. అవిశ్వాసు
లలో ఒకడు మిమ్మును (విందుకు) పిలిచేటప్పుడు
వెళ్లుటకు మనస్సు కలిగి యుంటే మీ యెదుట ౨౭
పెట్టినది యేదో దాని మనస్సాక్షి నిమిత్తము యే
మిన్ని అడగక తినండి. అయితే ఒకడు మీతో ౨౮
ఇది విగ్రహార్పితమని చెప్పితే తెలిపిన వాని నిమిత్త
మున్ను మనస్సాక్షి నిమిత్తమున్ను తినకండి యెందు ౨౯
కంటే భూమిన్ని దాని పరిపూర్ణతయున్ను
ప్రభువువై యున్నవి. అయితే స్వకీయ మనస్సా
క్షిని కాదు ఆ మరియొకని దాని గురించి చెప్పు
తున్నాను యెందుకంటే వేరొకని మనస్సాక్షి వల్ల
నా స్వతంత్రమును గురించి తీర్పు చేయబడుట
యెందుకు నేను కృతజ్ఞతతో పుచ్చుకొంటే నేను ౩౦
దేనికొరకు స్తోత్రము చేస్తున్నానో దాని నిమిత్తము
నేను దూషించబడుట యెందుకు. కాబట్టి మీరు ౩౧
పానమైనా భోజనమైనా మరియేమైనా చేసినప్ప
టికిన్ని దేవుని మహిమ కొరకు సమస్తమున్ను జరి
గించండి. యూదులకున్ను హెల్లేనీయులకున్ను ౩౨
దేవుని సంఘమునకున్ను ఆతంకపరచనివారై యుం

*లేక, స్తుతించే స్తుతి.

౩౩ డండి. ఈలాగు నేనున్ను నా స్వంత ప్రయోజ
నమును గాక అనేకుల ప్రయోజనమును వారు
రక్షించబడే నిమిత్తము వెతికి అందరినిన్ని అన్నిటి
౩౪ లో సంతోష పెట్టుతున్నాను. నేనున్ను క్రీస్తును
అనుసరించే ప్రకారము మీరు నన్ను అనుస
రించండి.

## ౧౧ పర్వము.

అయితే సహోదరులారా మీరు నా వాటి
౨ నన్నిటిని జ్ఞాపకము చేసుకొనుట వల్లనున్ను నేను
మీకు అప్పగించిన ప్రకారము కట్టడలను పైకొ
నుట వల్లనున్ను మిమ్మును కొనియాడుతున్నాను.
౩ అయితే ప్రతి పురుషునికి తల క్రీస్తనిన్ని స్త్రీకి
తల పురుషుడనిన్ని క్రీస్తుకు తల దేవుడనిన్ని మీరు
౪ తెలుసుకొన వలెనని కోరుతున్నాను. తల మీద
ముసుకు వేసుకొని యే పురుషుడైనా ప్రార్థించి
నట్టయితే లేక ప్రవచించినట్టయితే తన తలను అవ
౫ మానపరుస్తున్నాడు. అయితే తల మీద ముసుకు
వేసుకొనక యే స్త్రీ యైనా ప్రార్థించినట్టయితే
లేక ప్రవచించినట్టయితే తన తలను అవమానపరు
స్తున్నది యెందుకంటే ఆమెకు క్షౌరము చేయబడి
౬ నట్టుగానే వుండును యేలాగంటే స్త్రీ ముసుకు
వేసుకొనకపోతే ఆమె కత్తెరించుకొన వచ్చును.
అయితే కత్తెరించబడుటయైనా క్షౌరము చేయబ
డుటయైనా స్త్రీకి అవమానమైతే ముసుకు వేసు
౭ కొన వలెను యెందుకంటే పురుషుడు దేవుని పోలి
కెయున్ను మహిమయున్నై యుండి తల మీద
౮ ముసుకు వేసుకొన కూడదు. అయితే స్త్రీ పురు
షుని మహిమయై యున్నది యెందుకంటే స్త్రీ
పురుషునినుంచే గాని పురుషుడు స్త్రీనుంచి వుండ
౯ లేదు. మరిన్ని స్త్రీ పురుషునికొరకే గాని పురు
౧౦ షుడు స్త్రీ కొరకు సృష్టించబడలేదు. ఇందువల్ల
స్త్రీకి మాతల నిమిత్తము తల మీద అధికారము
౧౧ వుండ వలెను. అయినప్పటికిన్ని ప్రభువు యందు
౧౨ స్త్రీ లేకుండా పురుషుడు లేడు పురుషుడులేకుండా
స్త్రీ లేదు యెందుకంటే స్త్రీ పురుషుని నుంచి
యేలాగో ఆలాగే పురుషుడు స్త్రీవల్ల వున్నాడు
౧౩ అయితే దేవునినుంచి సమస్తమైనవి కలవు. మీ
లో మీరే తీర్పు చేయండి. స్త్రీ ముసుకు లేక ౧౪
దేవుని ప్రార్థించుట తగునా. పురుషుడు తల
వెంట్రుకలు పెంచుకొనుట అతనికి అవమానము
నిన్ని స్త్రీకి తల వెంట్రుకలు ముసుకుగా యివ్వ
బడినందున ఆమె తల వెంట్రుకలు పెంచుకొనుట ౧౫
ఆమెకు ఘనమనిన్ని నైజ స్వభావమే * మీకు
బోధించదా. అయితే యెవడైనా కలహప్రియు ౧౬
డుగా కనుబడితే మాకైనా దేవుని సంఘములకైనా
యిటువంటి మర్యాద లేదు.

అయితే మిమ్మును మెచ్చక దీని విధిస్తున్నాను ౧౭
యెందుకంటే యెక్కువ కీడు నిమిత్తమేగాని యె
క్కువ మేలు నిమిత్తము మీరు కూడి వస్తున్నారు
కారు యేలాగంటే మొదటిది మీరు సంఘమందు ౧౮
కూడి వచ్చేటప్పుడు మీలో భేదములు కలవని
వింటున్నాను మరిన్ని దాని కొంత మట్టుకు నమ్ము ౧౯
తున్నాను యెందుకంటే మీలో పరీక్షితులు కను
బడే నిమిత్తము మీలో భేదములు వుండక విధి
లేదు. కాబట్టి మీరు వొక్క చోటను కూడేట ౨౦
ప్పుడు ప్రభువుయొక్క రాత్రి భోజనము చేయు
టకు కాదు యెందుకంటే భోజనము చేసేటప్పుడు ౨౧
ప్రతి వాడున్ను స్వంత భోజనము ముందుగా
పుచ్చుకొంటున్నాడు. మరిన్ని వొకడు ఆకలి
గొనును మరియొకడు మత్తుడవును. ఇదేమీ! ౨౨
అన్న పానములు పుచ్చుకొనుటకు మీకు యిండ్లు
లేవా. లేక దేవుని సంఘమును తిరస్కరించి
(యిండ్లు) లేని వారిని సిగ్గుపరుస్తున్నారా. మీ
తో యేమి చెప్పుదును దీని గురించి మిమ్మును
మెచ్చుదునా. మెచ్చను యెందుకంటే నేను ౨౩
మీకు అప్పగించిన దాని ప్రభువల్ల పొందితిని
యేమంటే ప్రభువైన యేసు అప్పగించబడిన రాత్రి
యందు వొక రొట్టెను పుచ్చుకొని స్తోత్రము చేసి
దాని విరిచి—తీసుకొని తినండి ఇది మీ కొరకు ౨౪
విరువబడిన నా శరీరమై యున్నది నన్ను జ్ఞాపకము
చేసుకొనుటకు దీని చేయండని చెప్పెను. ఆ ౨౫
ప్రకారమే ఆ భోజనమైన తరువాత ఆయన గిన్నె
యున్ను పుచ్చుకొని—ఈ గిన్నె నా రక్తము వల్ల
నైన కొత్త నిబంధనయై యున్నది. మీరు యిది
తాగేటప్పుడెల్లా నన్ను జ్ఞాపకము చేసుకొనుటకు
దీని చేయండి యెందుకంటే మీరు యీ రొట్టెను ౨౬
తిని యీ గిన్నెతో తాగేటప్పుడెల్లా ప్రభువు
యొక్క మరణమును ఆయన వచ్చే పర్యంతమూ

* లేక, సృష్టి క్రమము.

౨౮ అగుపరుస్తున్నారని పలికెను. కాబట్టి యెవడు
అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో
లేక గిన్నెతో తాగునో అతడు ప్రభువుయొక్క
శరీర విషయమైయున్ని రక్త విషయమైయున్ని అప
౨౭ రాధియై యుండును. అయితే ఒక మనుష్యుడు
తన్ను తాను పరీక్షించుకొన వలెను. ఆలాగు చేసి
౨౮ ఆ రొట్టెను తిని ఆ గిన్నెతో తాగవచ్చును యెం
దుకంటే అయోగ్యముగా తిని తాగే వాడు ప్రభు
వుయొక్క శరీరమును వివేచించక తనకు శిక్షావిధి
౩౦ అయేలాగున తిని తాగుతున్నాడు. ఇందువల్ల
మీలో అనేకులు బలహీనులున్ను రోగులున్నై
యున్నారు మరిన్ని చాలా మంది నిద్రిస్తున్నారు.
౩౧ అయితే మనకు మనమే తీర్పు చేసుకొంటే తీర్పు
౩౨ పొందము అయితే మనము తీర్పు పొంది లోకము
తో నశింప విధించబడక వుండే నిమిత్తము ప్రభువు
౩౩ చేత శిక్షించబడుతున్నాము. కాబట్టి నా సహో
దరులారా మీరు భోజనము చేయుటకు కూడి
వచ్చేటప్పుడు ఒకని కొరకు ఒకడు కనిపెట్టి
౩౪ యుండండి. శిక్షావిధి అయేలాగున మీరు కూడి
రాక వుండే కొరకు యెవనికైనా ఆకలియుంటే
యింటిలో భోజనము చేయ వలెను. మిగిలిన
వాటిని నేను వచ్చినప్పుడు క్రమపరుతును.

## ౧౨ పర్వము.

మరిన్ని సహోదరులారా ఆత్మసంబంధమైన
వాటిని గురించి మీకు తెలివి లేకుండుటకు నాకు
౨ మనస్సు లేదు. మీరు అన్యజనులై యున్నప్పుడు
మీరు నడిపించబడిన ప్రకారము మూగవైన విగ్ర
హముల యొద్దికి తీసుకొని పోబడితిరని మీకు
౩ తెలుసును. కాబట్టి దేవుని ఆత్మ వల్ల పలికే వా
డెవడున్ను యేసు శాపగ్రస్తుడని చెప్పడు. మరి
న్ని పరిశుద్ధాత్మ వల్లనే గాని యెవడున్ను యేసు
ప్రభువని చెప్ప లేడని నేను మీకు తెలియచేస్తు
న్నాను.
౪ అయినప్పటికిన్ని వరముల విధములు కలవు.
౫ అయితే ఆత్మ ఒక్కటే. మరిన్ని సేవల విధములు
౬ కలవు అయితే ప్రభువు ఒక్కడే. మరిన్ని లో
పటి క్రియల విధములు కలవు అయితే అందరిలో
౭ అన్నిటినిన్ని జరిగించే దేవుడు ఒక్కడే. అయితే
౮ ఆత్మ ప్రత్యక్షత ప్రతి మనుష్యునికిన్ని ప్రయోజన
౯ ము కొరకు యివ్వబడుతున్నది. యేలాగంటే
ఒకనికి ఆత్మవల్ల బుద్ధి వాక్యమున్ను మరి యొకనికి
౧౦ ఆ యాత్మవల్లనే జ్ఞాన వాక్యమున్ను మరి యొకనికి
ఆ యాత్మ ప్రకారమే విశ్వాసమున్ను మరి యొకనికి
ఆ యాత్మ వల్లనే స్వస్థపరిచే వరములున్ను మరి
యొకనికి అద్భుతములను చేసే శక్తులున్ను మరి యొ
కనికి ప్రవచనమున్ను మరి యొకనికి ఆత్మల వివే
చనలున్ను మరి యొకనికి భాషల విధములున్ను
మరి యొకనికి భాషల అర్థము చెప్పుటయున్ను
యివ్వబడి యున్నవి. అయితే వీటినన్నిటినిన్ని ౧౧
ఆ ఒక్క ఆత్మయే తన చిత్తముచొప్పున ప్రతి వాని
కిన్ని ప్రత్యేకముగా పంచి జరిగిస్తున్నది. యెం ౧౨
దుకంటే యేలాగు శరీరము యేకమై అనేక అవ
యవములు కలదై యున్నదో మరిన్ని యేలాగు ఆ
శరీరముయొక్క అవయవములన్నిన్ని అనేకములై
ఒక్క శరీరమై యున్నవో ఆలాగే క్రీస్తు. యెం ౧౩
దుకంటే యూదులమైనా హెల్లేనీయులమైనా
దాసులమైనా స్వతంత్రులమైనా ఒక్క ఆత్మ
యందు మనమందరమున్ను ఒక్క శరీరమౌటకు
స్నానము పొందితిమి. మరిన్ని మనమందరమున్ను
ఒక్క ఆత్మను తాగించబడితిమి యెందుకంటే శరీ ౧౪
రము ఒక్క అవయవమే కాదు అయితే అనేక
ములై యున్నది.—నేను చేతిని కాను గనుక నేను ౧౫
శరీరములోనిదానను కానని పాదము చెప్పితే అం
దువల్ల శరీరములోనిది కాదా. మరిన్ని—నేను ౧౬
కన్ను కాను గనుక నేను శరీరములోనిదానను
కానని చెవి చెప్పితే అందువల్ల శరీరములోనిది
కాదా. శరీరమంతా కన్నైతే వినుట యెక్కడ. ౧౭
అంతా వినుటయైతే వాసనచూచుట యెక్కడ. ౧౮
అయితే దేవుడు అవయవములలో ప్రతిదానినిన్ని
తన చిత్త ప్రకారము శరీరమందు వుంచెను. మరి ౧౯
న్ని అవన్నీ ఒక్క అవయవమైతే శరీరము యె
క్కడ. అయితే అవయవములు అనేకములైన ౨౦
వైనప్పటికిన్ని శరీరము ఒక్కటే గనుక కన్ను ౨౧
చేతితో—నీవు నాకు అక్కర లేదనిన్ని తల పాద
ములతో—మీరు నాకు అక్కర లేదనిన్ని చెప్పకూ
డదు. అయితే శరీరముయొక్క అవయవములలో ౨౨
యేవి బలహీనములై అగుపడునో అవి మరీ యె
క్కువగా అవశ్యములై యున్నవి. మరిన్ని శరీరము ౨౩
లో వేటిని ఘనహీనములని తలంతుమో వాటి మీద
మరీ యెక్కువ ఘనము వుంచుకొంటున్నాము
గనుక మన కురూపమైన వాటికి యెక్కువ సురూ
పము కలుగుతున్నది. అయితే మన సురూప ౨౪
మైన వాటికి అక్కర లేదు. అయితే శరీరములో ౨౫
భేదము వుండకుండుటకు అవయవములు ఒకదాని
కొరకు ఒకటి అన్యోన్యము జాగ్రత పడేలాగున
దేవుడు తక్కువ దానికి యెక్కువ ఘనమిచ్చి శరీ
రమును అమర్చి యున్నాడు. అది గనుక ఒక ౨౬

అవయవము శ్రమపడితే అవయవములన్నిన్ని దా
నితో శ్రమపడుతున్నవి ఒక అవయవము ఘనము
పొందితే అవయవములన్నిన్ని దానితో సంతోష
౨౬ పడుతున్నవి. అయితే మీరు క్రీస్తుయొక్క శరీ
రమున్ను వేరువేరుగా అవయవములున్నై యు
౨౮ న్నారు. మరిన్ని దేవుడు సంఘములో మొదటిది
అపొస్తలులుగానున్ను రెండోది ప్రవక్తలుగానున్ను
మూడోది బోధకులుగానున్ను కొందరినిన్ని తరు
వాత శక్తులనున్ను అటు పిమ్మట స్వస్థపరిచే వరము
లనున్ను సహాయములనున్ను దొరతనములనున్ను
౨౯ భాషావిధములనున్ను నియమించియున్నాడు. అం
దరున్ను అపొస్తలులా. అందరున్ను ప్రవక్తలా.
౩౦ అందరున్ను బోధకులా. అందరున్ను శక్తులా.
అందరున్ను స్వస్థపరిచే వరములు గలవారా. అం
౩౧ దరున్ను భాషలతో మాట్లాడుతున్నారా. అంద
రున్ను అర్థము చెప్పేవారా. అయితే వరము
లలో గొప్ప వాటి మీద ఆసక్తిపడండి. మరిన్ని
యింకా అత్యధికముగా శ్రేష్ఠమైన మార్గము మీకు
అగుపరుస్తున్నాను.

## ౧౩ పర్వము.

మనుష్యుల భాషలతోనున్ను దూతల భాషల
తోనున్ను నేను మాట్లాడినప్పటికిన్ని ప్రేమలేని
వాడనైతే మోగే కంచున్ను గణ గణలాడే తాళ
౨ మున్నై యుందును. మరిన్ని ప్రవచన వరముగల
వాడనున్ను మర్మములన్నిటినిన్ని జ్ఞానమంతటినిన్ని
యెరిగిన వాడనున్నై యున్నప్పటికిన్ని కొండలను
పెకలించి వుంచేలాగున విశ్వాసముగల వాడనై
యున్నప్పటికిన్ని ప్రేమలేని వాడనైతే నాలో
౩ యేమిన్ని లేదు. మరిన్ని నావన్నీ బీదల పోషణ
కొరకు యిచ్చినప్పటికిన్ని కాల్చబడుటకు నా శరీ
రము అప్పగించినప్పటికిన్ని ప్రేమ లేని వాడనైతే
౪ నాకు ప్రయోజనమేమిన్ని లేదు. ప్రేమ దీర్ఘ
శాంతమై యున్నది దయను చేస్తున్నది. ప్రేమ
౫ మత్సరపడదు. ప్రేమ డంబము చేయదు వు
బ్బొంగదు అమర్యాదగా నడవదు స్వంతమైన వా
టిని వెతకదు త్వరగా కోపపడదు చెడ్డతనము తలం
౬ చదు అన్యాయమును గురించి సంతోషపడక సత్య
౭ ముతో సంతోషిస్తున్నది అన్నిటిని గూర్చి తాళు
కొంటున్నది అన్నిటిని నమ్ముతున్నది అన్నిటిని నిరీ
౮ క్షిస్తున్నది అన్నిటిని ఓర్చుతున్నది. ప్రేమ
యెప్పుడున్ను పడిపోదు అయితే ప్రవచనములైనా
యెత్తి వేయబడును. భాషలైనా మానును. తెలి
విడైనా యెత్తివేయబడును యెందుకంటే కొంత ౯
మట్టుకు యెరుగుదుము కొంత మట్టుకు ప్రవచిస్తు
న్నాము. అయితే పూర్ణమైనది వచ్చినప్పుడు ౧౦
అపూర్ణమైనది కొట్టివేయబడును. నేను పిల్లనై ౧౧
యున్నప్పుడు పిల్ల వలె మాట్లాడితిని. పిల్ల వలె
తలంచితిని. పిల్ల వలె ఆలోచించితిని. అయితే
పెద్దవాడనై యున్నప్పుడు పిల్ల వాటిని మానివేసి
తిని. ఎందుకంటే యిప్పుడు అద్దము ద్వారా ౧౨
సూచనలో చూస్తున్నాము అయితే అప్పుడు ము
ఖాముఖిగా చూతుము. ఇప్పుడు కొంత మట్టుకు
తెలుసుకొంటున్నాను అయితే అప్పుడు నేను పూ
ర్తిగా తెలియబడే ప్రకారము పూర్తిగా తెలుసు
కొందును. కాబట్టి విశ్వాసమున్ను నిరీక్షణయు ౧౩
న్ను ప్రేమయున్ను యీ మూడు నిలుచును అయి
తే వీటిలో గొప్పది ప్రేమ.

## ౧౪ పర్వము.

ప్రేమను ఆసక్తిగా వెంబడించండి. అయిన ౧
ప్పటికిన్ని ఆత్మ సంబంధమైన వాటి కొరకున్ను
విశేషముగా మీరు ప్రవచించేకొరకున్ను ఆసక్తిప
డండి యెందుకంటే భాషతో మాట్లాడేవాడు మను ౨
ష్యులతో కాదు దేవునితోనే మాట్లాడుతున్నాడు
యెందుకంటే యెవడున్ను గ్రహించడు.* అయి
నప్పటికిన్ని ఆత్మలో† మర్మములను పలుకుతున్నాడు.
అయితే ప్రవచించేవాడు అభివృద్ధిన్ని బుద్ధిన్ని ఆద ౩
రణయున్ను కలిగేటట్టు మనుష్యులతో మాట్లాడు
తున్నాడు. భాషతో మాట్లాడేవాడు తనకు క్షే ౪
మాభివృద్ధి కలుగచేసుకొంటున్నాడు. అయితే
ప్రవచించేవాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగ
చేస్తున్నాడు. మీరందరు భాషలతో మాట్లాడు ౫
టకున్ను విశేషముగా ప్రవచించుటకున్ను కోరు
తున్నాను యెందుకంటే సంఘము క్షేమాభివృద్ధి
పొందే కొరకు భాషలతో మాట్లాడేవాడు అర్థ
ము చెప్పితేనే గాని అతనికంటే ప్రవచించేవాడు
అధికుడు. కాబట్టి సహోదరులారా భాషలతో ౬
మాట్లాడుతూ నేను మీ యొద్దికి వచ్చి బయలుపరు
చుట వల్లనైనా తెలివివల్లనైనా ప్రవచనము వల్ల
నైనా బోధ వల్లనైనా మీతో మాట్లాడకపోతే
మీకు ప్రయోజనమేమి. ఆ ప్రకారము శబ్దమిచ్చే ౭
నిర్జీవమైనవి పిల్లంగ్రోవి కానీ వీణ కానీ స్వర
ములలో భేదము చేయకుంటే వూదబడేది యేదో

* గ్రేకులో, వినడు. † లేక, ఆత్మవల్ల.

మాట బడేది యేదో యేలాగు తెలియబడును.
౮ మరిన్ని బూరు స్పష్టము కాని శబ్దమిచ్చినట్టయితే
౯ యుద్ధమునకు సిద్ధపడే వాడెవడు. ఆలాగే మీరు
అర్థమిచ్చే మాటలు నాలుకతో పలికితేనే గాని
పలికినది యేలాగు తెలియబడును యెందుకంటే
౧౦ మీరు గాలితో మాట్లాడుతూ వుందురు. లోక
మందు యెన్ని భాషావిధములు కలవో వాటిలో
౧౧ అర్థము లేనిది వొకటిన్ని లేదు గనుక శబ్దార్థ
ము నాకు తెలియకుంటే మాట్లాడే వానికి నేను
పరదేశినిగా వుందును మరిన్ని మాట్లాడేవాడు నాకు
౧౨ పరదేశిగా వుండును. ఈలాగున మీరు కూడా
ఆత్మసంబంధమైన వాటి మీద ఆసక్తి గలవారై యు
న్నారు గనుక సంఘముయొక్క క్షేమాభివృద్ధి కొ
౧౩ రకు మీరు అధికులయేలాగున వెతకండి. కాబట్టి
భాషతో మాట్లాడే వాడు అర్థము చెప్పే నిమిత్తము
౧౪ ప్రార్థించ వలెను. యెందుకంటే నేను భాష
తో ప్రార్థించితే నా యాత్మ ప్రార్థించును అయితే
౧౫ నా మనస్సు నిష్ఫలమై యున్నది. ఆలాగైతే యే
మి. ఆత్మతో ప్రార్థింతును మనస్సుతోనున్ను
ప్రార్థింతును. ఆత్మతో పాడుదును మనస్సుతో
౧౬ నున్ను పాడుదును. లేకపోతే నీవు ఆత్మతో కృత
జ్ఞత తెలిపినప్పుడు విద్యలేని వాని స్థలములో వుం
డేవాడు నీవు చెప్పేదాని గ్రహించనందున నీవు
తెలిపే కృతజ్ఞతకు ఆమేనని యేలాగు చెప్పును.
౧౭ యెందుకంటే నీవు బాగా కృతజ్ఞత తెలుపుతు
న్నావు అయితే మరియొకడు క్షేమాభివృద్ధి పొం
౧౮ దడు. మీయందరి కంటే నేను యెక్కువగా
భాషలతో మాట్లాడుతూ వున్నందున దేవుని స్తుతి
౧౯ స్తున్నాను. అయినప్పటికిన్ని సంఘములో భాష
తో పది వేల మాటలు పలుకుట కంటే యితరుల
కున్ను బోధించే కొరకు నా మనస్సులో అయిదు
మాటలు పలుకుట నాకు యిష్టమై యుండును.
౨౦ సహోదరులారా మీ మనస్సులలో పిల్లలు కాక
చెడ్డతనము విషయమై పిల్లలై యుండండి అయితే
౨౧ మనస్సులలో సంపూర్ణులై యుండండి.—అన్య
భాషలతోనున్ను వేరే పెదవులతోనున్ను యీ
జనముతో మాట్లాడుదును అయినప్పటికిన్ని ఆలా
గే నా మాట వినక పోదురని ప్రభువు చెప్పుతు
న్నాడని ఆజ్ఞాప్రమాణములో వ్రాయబడి యు
౨౨ న్నది. కాబట్టి భాషలు విశ్వసించేవారికి కాదు
అవిశ్వాసులకే గురుతై యున్నవి. అయితే ప్రవ
చించుట అవిశ్వాసుల కొరకు కాదు విశ్వసించే
వారి కొరకే గురుతై యున్నది.

కాబట్టి సంఘమంతా వొక్క చోట కూడిన ౨౩
ప్పుడు అందరు భాషలతో మాట్లాడినట్టయితే విద్య
లేనివారైనా అవిశ్వాసులైనా లోపటికి వచ్చిన
ప్పుడు మీరు వెర్రివారై యున్నారని చెప్పుదురు
గదా. అయితే అందరు ప్రవచించినట్టయితే అవి ౨౪
శ్వాసియైనా విద్య లేని వాడైనా లోపటికి వచ్చి
నప్పుడు అందరి వల్ల వొప్పుకొనేటట్టు చేయబడును
అందరి వల్ల పరిశోధించబడును. అప్పుడు అతని ౨౫
హృదయపు రహస్యములు బయలుపరచబడును.
ఇందువల్ల అతడు సాగిలపడి దేవునికి నమస్కరించి
దేవుడు నిజముగా మీలో వున్నాడని తెలియ
చేసును.

ఆలాగైతే యేమి. సహోదరులారా మీరు ౨౬
కూడేటప్పుడు మీలో ప్రతివానికిన్ని కీర్తన
కలదు బోధ కలదు భాష కలదు బయలుపరచుట
కలదు అర్థము చెప్పుట కలదు. సమస్తమున్ను
క్షేమాభివృద్ధి కొరకు జరగనివ్వండి. భాషతో ౨౭
యెవడైనా మాట్లాడితే యెక్కువ లేకుండా యిద్ద
రైనా ముగ్గురైనా వంతుచొప్పున మాట్లాడ వలెను.
మరియొకడు అర్థము చెప్ప వలెను. అయితే ౨౮
అర్థము చెప్పుటకు యెవడున్ను లేకుంటే సంఘ
ములో మౌనియై యుండ వలెను. అయితే తనతో
నున్ను దేవునితోనున్ను మాట్లాడ వచ్చును. ప్రవ ౨౯
క్తలు యిద్దరైనా ముగ్గురైనా మాట్లాడ వచ్చును
యితరులు వివేచించ వలెను. అయితే కూర్చున్న ౩౦
మరియొకనికి యేదైనా బయలుపరచబడి యుంటే
మొదటి వాడు మౌనియై యుండ వలెను యెందు ౩౧
కంటే అందరు నేర్చుకొనుటకున్ను అందరు
బోధించబడుటకున్ను వొక్కొక్కడు మీరందరు
ప్రవచించ వచ్చును. మరిన్ని ప్రవక్తల ఆత్మలు ౩౨
ప్రవక్తలకు లోబడి యున్నవి యెందుకంటే దేవుడు ౩౩
పరిశుద్ధుల సంఘములన్నిటిలో వున్న ప్రకారము
సమాధానమునకే గాని క్రమహీనతకు కర్త కాడు.
మీ స్త్రీలు సంఘములలో మౌనముగా వుండవలెను. ౩౪
యెందుకంటే లోబడుటకే గాని మాట్లాడుటకు
వారికి సెలవు లేదు. ఆలాగే ఆజ్ఞాప్రమాణమున్ను
చెప్పుతున్నది. అయితే వారు యేమైనా నేర్చు ౩౫
కొనుటకు కోరితే యింటిలో తమ పెనిమిటులను
అడుగవలెను యెందుకంటే సంఘములో మాట్లా
డుట స్త్రీలకు అవమానమై యున్నది. మీ యొద్ద ౩౬
నుంచి దేవుని వాక్యము బయలు వెళ్లెనా లేక
మీ యొద్దికి మాత్రమే చేరెనా. ఎవడైనా తాను ౩౭
ప్రవక్తనని యైనా లేక ఆత్మ సంబంధినని యైనా

తలంచుకొంటే నేను మీకు వ్రాస్తూవున్నవి ప్ర
భువు యొక్క ఆజ్ఞలని అతడు ఒప్పుకొన వలెను.
౩౮ అయితే యెవడైనా తెలివి లేనివాడైతే తెలివిలేని
౩౯ వాడై యుండనిమ్ము. కాబట్టి సహోదరులారా
ప్రవచించుటకు ఆసక్తి పడండి మరిన్ని భాషల
తో మాట్లాడుటకు నిషేధించకండి సమస్తమున్ను
మర్యాదగానున్ను క్రమముగానున్ను చేయబడ
నివ్వండి.

## ౧౫ పర్వము.

మరిన్ని సహోదరులారా నేను మీకు ప్రక
టించిన సువార్త మీకు తెలుపుతున్నాను. మీరు
౨ దాని అంగీకరించితిరి. దాని యందు నిలిచి
యున్నారు. మరిన్ని మీరు ఒకవేళ వ్యర్థముగా
విశ్వసించక పోయిన పక్షమందు నేను మీకు యే
వాక్యముతో సువార్త ప్రకటించితినో గట్టిగా
పట్టుకొని యుంటే దానివల్ల రక్షించబడుతూ
౩ వున్నారు యెందుకంటే నేనున్ను పొందిన దాని
అన్నిటికంటే మొదట మీకు అప్పగించితిని యే
మంటే—క్రీస్తు లేఖనముల ప్రకారము మన పాప
ముల కొరకు చనిపోయెను. మరిన్ని పాతిపెట్టబ
౪ డెను. మరిన్ని లేఖనముల ప్రకారము మూడవ
౫ దినమందు లేపబడెను. మరిన్ని కేఫకున్ను తరు
౬ వాత పన్నెండుగురికిన్ని అగుపడెను. అటుపిమ్మట
యేనూటికి యెక్కువైన సహోదరులకు ఒక్క
కాలమందు కనబడెను. వీరిలో చాలా మంది
యిదివరకు నిలిచి యున్నారు అయితే కొందరు
౭ నిద్రించిరి. తరువాత యాకోబుకున్ను ఆటుతరు
౮ వాత అపొస్తలులందరికిన్ని అగుపడెను. కడపట
గర్భ స్రావము వలెనైన నాకున్ను కనబడెను.
౯ యెందుకంటే నేను అపొస్తలులందరిలో తక్కు
వైన వాడను. దేవుని సంఘమును తరిమినందు వల్ల
అపొస్తలుడనని పిలువబడుటకు యోగ్యుడను కాను.
౧౦ అయితే యేలాగు వున్నానో ఆలాగు దేవుని కృప
చేతనే వున్నాను. మరిన్ని నా యెడల వున్న
ఆయన కృప వ్యర్థము కాలేదు అయితే వారం
దరికంటే యెక్కువగా ప్రయాసపడితిని—నేను
కాదు అయితే నా తోడైయున్న దేవుని కృపయే.
౧౧ కాబట్టి నేనే కానీ వారే కానీ యీలాగు మేము
ప్రకటించితిమి యీలాగున్ను మీరు విశ్వసించితిరి.
౧౨ అయితే క్రీస్తు చనిపోయిన వారిలోనుంచి లేప
బడెనని ప్రకటించబడితే మీలో కొందరు—చని
పోయిన వారి పునరుత్థానము లేదని యేలాగు చెప్ప
తున్నారు. అయితే చనిపోయిన వారి పునరుత్థా ౧౩
నము లేకుంటే క్రీస్తున్ను లేపబడ లేదు. మరిన్ని ౧౪
క్రీస్తు లేపబడకుంటే మా ప్రకటన వ్యర్థమే.
మీ విశ్వాసమున్ను వ్యర్థమే. మరిన్ని దేవుని ౧౫
విషయమై అబద్ధ సాక్షులమని అగుపడుతున్నాము
యెందుకంటే దేవుని గురించి ఆయన క్రీస్తును లేపె
నని సాక్ష్యమిచ్చి యున్నాము. అయితే చనిపో
యిన వారు లేపబడని పక్షమందు ఆయనను లేప
లేదు. యెందుకంటే చనిపోయిన వారు లేపబడ ౧౬
కుంటే క్రీస్తున్ను లేపబడ లేదు. మరిన్ని క్రీస్తు ౧౭
లేపబడకుంటే మీ విశ్వాసము వ్యర్థమే—మీరు
యింకా మీ పాపములలోనే వున్నారు. ఆలా ౧౮
నైతే క్రీస్తుయందు నిద్రించిన వారున్ను నశించిరి.
ఈ జీవములో మనము క్రీస్తుయందు నిరీక్షించి ౧౯
యుండుట మాత్రమేయుంటే మనుష్యులందరికం
టే దౌర్భాగ్యులమై యున్నాము. అయితే క్రీస్తు ౨౦
నిద్రించే వారిలో ప్రథమ ఫలముగా చనిపోయిన
వారిలోనుంచి లేపబడి యున్నాడు. యెందుకం ౨౧
టే మనుష్యుని వల్ల మరణము వచ్చెను గనుక
మనుష్యుని వల్ల చనిపోయిన వారి పునరుత్థానము
న్ను వచ్చెను. యేలాగంటే యే ప్రకారము ఆదా ౨౨
ము యందు అందరు చనిపోతున్నారో ఆ ప్రకా
రమే క్రీస్తుయందు అందరున్ను బ్రతికించబడుదు
రు. అయితే ప్రతివాడున్ను స్వంతమైన తెగ ౨౩
లోనే.* ప్రథమ ఫలము క్రీస్తు. తరువాత క్రీస్తు
రావడమందు ఆయన వారు. ఆ తరువాత అంత ౨౪
ము. అప్పుడు ఆయన సమస్తమైన దొరతనమును
న్ను సమస్తమైన అధికార బలములనున్ను కొట్టివే
సిన తరువాత తండ్రియైన దేవునికి రాజ్యమును
అప్పగించును యెందుకంటే—శత్రువులనందరినిన్ని ౨౫
ఆయన పాదముల కింద వుంచి యుండే పర్యంత
ము ఆయన రాజ్యపరిపాలన చేస్తూ వుండ వలెను.
అంత్య శత్రువైన మరణము నశించబడును. యెం ౨౬
దుకంటే—సమస్తమునున్ను ఆయన పాదముల కింద ౨౭
వుంచి యున్నాడు. అయితే—సమస్తమున్ను లో
బరచబడి యున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమ
స్తమున్ను లోపరిచిన వాడు గాక (లోబరచబడి
యున్నదని) విశదమైనది. మరిన్ని సమస్తమున్ను ౨౮
ఆయనకు లోబరచబడి యుండేటప్పుడు దేవుడు
సర్వములో సర్వము అయే నిమిత్తము కుమారుడు
తానే తనకు సమస్తమున్ను లోపరిచిన ఆయనకు
లోబడును.

* లేక, క్రమముచొప్పున.

౨౯ మరిన్ని చనిపోయిన వారు యెంత మాత్రము
న్ను లేపబడకుంటే చనిపోయిన వారి కొరకు స్నా
నము పొందే వారు యేమిచేతురు. యింకా వారి
౩౦ కొరకు స్నానము పొందుట యెందుకు. మరిన్ని
మనము గడియ గడియకు అపాయములో వుం
౩౧ డుట యెందుకు. మన ప్రభువైన క్రీస్తు యేసు
యందు మిమ్మును గూర్చి నాకు కలిగిన వుత్సాహ
౩౨ ముతోడు దిన దినమున్ను చనిపోతున్నాను. నేను
మనుష్య ప్రకారమే* ఎఫెసులో మృగములతో
పోరాడినట్లయితే చనిపోయిన వారు లేపబడని
పక్షమందు నాకు లాభమేమి—రేపు చస్తున్నాము
౩౩ గనుక తిందాము తాగుదాము. మోసపోకండి—
దుష్ట సాంగత్యములు మంచి నడతలను చెరుపుతు
౩౪ న్నవి. తగిన ప్రకారము మేల్కొని జాగ్రతపడి
పాపము చేయకండి యెందుకంటే కొందరికి దేవుని
గురించి అజ్ఞానము కలదు. మీకు సిగ్గు కలుగు
టకు మాట్లాడుతున్నాను.

౩౫ అయితే వొకడు—చనిపోయిన వారు యేలాగు
లేపబడుతున్నారు అనగా వారు యే శరీరముతో
వస్తున్నారని పలుకును. ఓ అవివేకీ నీవు విత్తేది
౩౬ చస్తేనే గాని జీవింప చేయబడదు. మరిన్ని నీవు
విత్తే దాని చూస్తే వొక వేళ గోధుమ యొక్క
౩౭ యైనా తక్కిన విత్తనములలో దేనియొక్కయైనా
వట్టి గింజనే గాని పుట్టబోయే శరీరము విత్తుతు
౩౮ న్నావు కావు. అయితే దేవుడు తాను యిచ్ఛ
యించిన ప్రకారము దానికి శరీరమున్ను విత్తన
ములలో ప్రతి దానికిన్ని స్వంత శరీరమునున్ను
౩౯ యిస్తూవున్నాడు. మాంసమంతా వొక్క మాం
సమేకాదు. అయితే మనుష్యుల మాంసము వేరు
పశువుల మాంసము వేరు చేపలది వేరు పక్షులది
౪౦ వేరు. మరిన్ని ఆకాశ శరీరములు కలవు భూ
శరీరములున్ను కలవు. అయితే ఆకాశపు వాటి
మహిమ వేరు. భూమి వాటిది వేరు. సూర్యుని
౪౧ మహిమ వేరు. చంద్రుని మహిమ వేరు. నక్ష
త్రముల మహిమ వేరు. యెందుకంటే మహిమ
యందు యీ నక్షత్రమునకున్ను ఆ నక్షత్రమున
౪౨ కున్ను భేదము కలదు. అలాగే చనిపోయిన వారి
పునరుత్థానము. క్షయమందు విత్తబడి అక్షయ
౪౩ మందు లేపబడును. ఘనహీనత యందు విత్తబడి
మహిమ యందు లేపబడును. బలహీనత యందు
౪౪ విత్తబడి బలమందు లేపబడును. ప్రాణసంబంధ
మైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధమైన శరీర
ముగా లేపబడును. ప్రాణ సంబంధమైన శరీర
ము వుంటే ఆత్మసంబంధమైన శరీరమున్ను వున్నది.
అలాగున ఆదామనే మొదటి—మనుష్యుడు జీవము ౪౫
గల ప్రాణమాయెనని వ్రాయబడి యున్నది. కడ ౪౬
పటి ఆదాము జీవమిచ్చే ఆత్మ ఆయెను. అయి
నప్పటికిన్ని ఆత్మ సంబంధమైనది మొదటిది కాదు
అయితే ప్రాణ సంబంధమైనదే. తరువాత ఆత్మ
సంబంధమైనది. మొదటి మనుష్యుడు భూసం ౪౭
బంధమైన మంటివాడు. రెండవ మనుష్యుడు ఆ
కాశ సంబంధియైన ప్రభువు. మంటివాడు యే ౪౮
లాటివాడో ఆలాటివారే మంటివారు. ఆకాశపు
వాడు యేలాటి వాడో ఆలాటి వారే ఆకాశపు
వారు. మరిన్ని మనము మంటివాని పోలికను ౪౯
వహించిన ప్రకారము ఆకాశపు వాని పోలిక
యున్ను వహింతుము.

అయితే సహోదరులారా నేను చెప్పేదేమం ౫౦
టే రక్తమాంసములు దేవుని రాజ్యమునకు బాధ్య
ములై యుండ నేరవు. మరిన్ని క్షయము అక్ష
యమునకు బాధ్యమై యుండదు. ఇదిగో మీకు ౫౧
వొక మర్మము తెలుపుతున్నాను యేమంటే—మన ౫౨
మందరము నిద్రించము అయితే నిమిషములో వొక
రెప్పపాటున కడబూరయొక్క ధ్వనికి మన మం
దరము మార్చబడుదుము. యెందుకంటే బూర
ధ్వని చేసును. అప్పుడు చనిపోయిన వారు అక్ష
యులై లేపబడుదురు మరిన్ని మనము మార్చబడు ౫౩
దుము యెందుకంటే యీ క్షయమైనది అక్షయ
మును ధరించుకొన వలెను. ఈ మర్త్యమైనది
అమర్త్యతను ధరించుకొనవలెను. అయితే యీ ౫౪
క్షయమైనది అక్షయమును ధరించుకొన్నప్పుడున్ను
యీ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొన్న
ప్పుడున్ను—విజయము కలుగుటకు మరణము మిం
గబడెనని వ్రాయబడిన వాక్యము నెరవేరును. ఓ ౫౫
మరణమా నీ ముల్లు యెక్కడ—ఓ అదృశ్యలోక
మా నీ విజయము యెక్కడ. మరణపు ముల్లు ౫౬
పాపమే పాపపు బలము ఆజ్ఞాప్రమాణమే. అ
యితే మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా ౫౭
మనకు జయమిచ్చే దేవునికి స్తోత్రము కలుగును
గాక. కాబట్టి నా ప్రియ సహోదరులారా మీ ౫౮
ప్రయాసము ప్రభువు యందు వ్యర్థము కాదని
తెలుసుకొని స్థిరులున్ను కదలని వారున్ను ప్రభు
వుయొక్క పనియందు యెప్పటికిన్ని విస్తరించే
వారున్నై యుండండి.

* లేక, మనుష్య తాత్పర్యము చొప్పున.

## ౧౬ పర్వము.

అయితే పరిశుద్ధుల కొరకు చందా చేయడ
మును గురించి గలతియయొక్క సంఘములకు యే
లాగు నియమించితినో ఆలాగే మీరున్ను చేయం
౨ డి. నేను వచ్చినప్పుడు చందా చేయబడకవుండే
కొరకు ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడున్ను
తాను వర్ధిల్లిన కొద్దీ తన యొద్ద వుంచుకొన వలెను.
౩ మరిన్ని నేను వచ్చేటప్పుడు మీరు యెవరిని యో
గ్యులని చెప్పుదురో వారిని మీ ధర్మమును యెరూ
శలేముకు తీసుకొని వెళ్లుటకు వుత్తరములతో పంపు
౪ దును. అయితే నేనున్ను వెళ్లుటకు తగినదై యుం
౫ టే నాతో కూడా వారు వత్తురు. అయితే
మకెదొనియ ద్వారా వెళ్లేటప్పుడు మీ యొద్దికి
వత్తును యెందుకంటే మకెదొనియ ద్వారా వెళ్ల
౬ వలెను. మరిన్ని నేను యెక్కడికి వెళ్లుదునో
అక్కడికి మీరు నన్ను సాగనంపే నిమిత్తము మీ
యొద్ద వొక వేళ దిగి యుండుట మాత్రమే కాకుం
౭ డా మీ యొద్ద చలికాలము గడుపుదును యెందు
కంటే ప్రభువు సెలవిచ్చినట్టయితే మీ యొద్ద
కొంత కాలము వుండుటకు నిరీక్షిస్తున్నాను గనుక
యిప్పుడు మార్గములో మిమ్మును చూచుటకు
౮ నాకు మనస్సు లేదు. అయితే పెంతెకొస్తు మ
౯ ట్టుకు ఏఫెసులో నిలిచి యుందును యెందుకంటే
కార్యసాధకమైన గొప్పద్వారము నాకు తెరవబ
డెను. మరిన్ని యెదిరించే అనేకులు వున్నారు.
౧౦ మరిన్ని తిమొథెయు వచ్చినట్టయితే అతడు
నిర్భయుడై మీ యొద్ద వుండుటకు చూచుకొనండి
యెందుకంటే నా వలె ప్రభువుయొక్క పని జరి
౧౧ గిస్తున్నాడు. కాబట్టి యెవడైనా అతని తృణీక
రించవద్దు. అయితే నా యొద్దికి వచ్చుటకు అతని
సమాధానముతో సాగనంపండి యెందుకంటే అత
డు సహోదరులతో కూడా వచ్చుటకు యెదురు
౧౨ చూస్తున్నాను. మన సహోదరుడైన అపొ
ల్లోను గురించినదేమంటే—అతడు సహోదరులతో
కూడా మీ యొద్దికి రావలెనని ఆయనను చాలా
వేడుకొంటిని అయితే యిప్పుడు వచ్చుటకు అతనికి
యెంత మాత్రమున్ను మనస్సు లేదు అయినప్పటి
కిన్ని అతనికి మంచి సమయమైనప్పుడు వచ్చును.
మెలకువగా వుండండి. విశ్వాసమందు నిలు ౧౩
కడగా వుండండి. పౌరుషము గలవారై యుం ౧౪
డండి. బలవంతులై యుండండి. మీవన్నిన్ని
ప్రేమతో జరగ నివ్వండి. స్తెఫన యింటివారు ౧౫
అఖాయియొక్క ప్రథమ ఫలమై యున్నారనిన్ని
పరిశుద్ధుల నిమిత్తము సేవ చేయుటకు తమ్మును
అప్పగించుకొని యున్నారనిన్ని మీకు తెలుసును
సహోదరులారా యిలాటి వారికిన్ని మాతో ౧౬
కూడా పని చేసి ప్రయాసపడే వారందరికిన్ని
మీరున్ను విధేయులై యుండ వలెనని మిమ్మును
వేడుకొంటున్నాను. స్తెఫన ఫొర్తునాతు అఖా ౧౭
యికు అనే వారు వచ్చినందున సంతోషపడుతు
న్నాను యెందుకంటే వారు మిమ్మును గురించి నా
అక్కర పూర్ణము చేసి యున్నారు యెందుకంటే ౧౮
నా యాత్మకున్ను మీ దానికిన్ని విశ్రాంతి కలుగ
చేసిరి గనుక అటువంటి వారిని లక్ష్యపెట్టండి.
అసియలో వున్న సంఘములు మిమ్మును కౌగిలి ౧౯
స్తున్నవి. అకుల ప్రిస్కిల్ల అనేవారు వారి యిం
టిలో వున్న సంఘముతో కూడా ప్రభువుయందు
మిమ్మును చాలా కౌగిలిస్తున్నారు సహోదరు ౨౦
లందరు మిమ్మును కౌగిలిస్తున్నారు. మీరు వొకని
వొకడు పరిశుద్ధమైన ముద్దుతో కౌగిలించండి.
పౌలు అనే నేను నా చేతి వ్రాత వల్ల వంద ౨౧
నము చేస్తున్నాను ప్రభువైన యేసు క్రీస్తుయందు ౨౨
యెవడైనా ప్రేమ వుంచకుంటే శపించబడును
గాక. ప్రభువు వస్తున్నాడు. ప్రభువైన యేసు ౨౩
క్రీస్తు కృప మీకు తోడైయుండును గాక. క్రీస్తు ౨౪
యేసు యందున్న నా ప్రేమ మీ మీద వుండును
గాక. ఆమేన్.

# THE SECOND EPISTLE TO THE CORINTHIANS.

## అపొస్తలుడైన పౌలు

# కొరింథీయులకు పంపిన రెండవ పత్రము.

### ౧ పర్వము.

దేవుని చిత్తమువల్ల యేసు క్రీస్తుయొక్క అపొ
స్తలుడైన పౌలున్ను సహోదరుడైన తిమొథెయున్ను
కొరింథులో వున్న దేవుని సంఘమునకున్ను అఖా
యి యందంతటా వున్న సమస్త పరిశుద్ధులకున్ను
౨ మన తండ్రియైన దేవుని వల్లనున్ను ప్రభువైన యేసు
క్రీస్తు వల్లనున్ను కృపయున్ను సమాధానమున్ను
౩ మీకు కలుగును గాక. మన ప్రభువైన యేసు
క్రీస్తు తండ్రిన్ని కనికరముల తండ్రిన్ని పూర్ణ
మైన ఆదరణగల దేవుడున్నైన దేవుడు స్తుతించబ
౪ డును గాక. మేము యే ఆదరణ ద్వారా దేవుని
వల్ల ఆదరణ పొందుతున్నామో ఆ యాదరణ
ద్వారా యే వుపద్రవములోనైనా వున్నవారిని
మేము ఆదరించుటకు శక్తి గలవారమయేలాగున
మా వుపద్రవమంతటిలో ఆయన మమ్మును ఆదరిస్తూ
౫ వున్నాడు యెందుకంటే క్రీస్తుయొక్క శ్రమలు
మా యెడల యేలాగు విస్తారమై యున్నవో ఆ
లాగే క్రీస్తువల్ల మా యాదరణయున్ను విస్తారమవు
౬ తూ వున్నది. మరిన్ని మేము బాధపడినట్టయితే
అది మేమున్ను యే శ్రమలను పొందుతున్నామో
ఆ శ్రమలనే మీరు సహించుటవల్ల జరుగుతున్న
మీ రక్షణ కొరకున్ను ఆదరణ కొరకున్నైన్ని యు
౭ న్నది. మరిన్ని మిమ్మును గూర్చిన మా నిరీక్షణ
స్థిరమై యున్నది—లేక మేము ఆదరించబడినట్ట
యితే అది మీ ఆదరణ కొరకున్ను రక్షణకొరకు
నైన్ని యున్నది. యేలాగంటే మీరు శ్రమలలో
యేలాగు పాలివారై యున్నారో ఆలాగే ఆదరణ
౮ లోనున్ను వుందురని యెరుగుదుము. యెందుకంటే
సహోదరులారా అసియలో మాకు కలిగిన బా
ధను గురించి—మేము ప్రాణమును గురించి కేవల
ము సందేహపడేలాగున శక్తికి మించిన అత్యధిక
భారమువల్ల అణగగొట్టబడితిమని మీకు తెలియక
వుండుటకు మాకు మనస్సు లేదు. మరిన్ని మేము ౯
చనిపోయిన వారిని లేపే దేవుని యందే గాని
మాయందు నమ్మిక వుంచకుండే నిమిత్తము మర
ణపు తీర్పు* మాలో కలిగి యుండెను. ఆయన ౧౦
ఆలాటి గొప్ప మరణమునుంచి మమ్మును తప్పించి
యిప్పుడున్ను తప్పిస్తున్నాడు. మరిన్ని అనేకుల
(ప్రార్థన) వల్ల మాకు కలిగిన దయ కొరకు అనే
కులవల్ల మా నిమిత్తము కృతజ్ఞత కలిగే నిమిత్తము
మీరున్ను మాకొరకు ప్రార్థనవల్ల సహాయము ౧౧
చేస్తూ వుండగా ఆయన యికమీదటనున్ను మమ్ము
ను తప్పించునని ఆయనయందు విశ్వాసముంచి నిరీ
క్షిస్తున్నాము. యెందుకంటే మాంసపు జ్ఞానము ౧౨
వల్ల కాదు అయితే దేవుని కృపవల్ల దేవుని యె
దుట నిష్కపటముతోనున్ను పరిశుద్ధతతోనున్ను
లోకములో విశేషముగా మీ యెడల నడుచు
కొంటిమని మాకు మనస్సాక్ష్యము కలదు యెందు ౧౩
కంటే మీరు యేవి చదువుతున్నారో మరిన్ని
మీరు యేవి ఒప్పుకొంటున్నారో అవి గాక వేరే
యేవిన్ని మీకు వ్రాయము. మరిన్ని ప్రభువైన ౧౪
యేసుయొక్క దినమందు మీరు మాకు యేలాగో
ఆలాగే మేమున్ను మీకు వుత్సాహకారణ మవుదు
మని మీలో కొందరు మమ్మును ఒప్పుకొన్న ప్రకా
రము అంతము మట్టుకున్ను మీరు ఒప్పుకొందు
రని నిరీక్షిస్తున్నాను. మరిన్ని ఈ నమ్మిక యందు ౧౫
మీరు రెండవ వుపకారము పొందే నిమిత్తము
మొదట మీ యొద్దికి వచ్చి మీ యొద్దనుంచి మకె ౧౬

* లేక, మరణమనే ప్రత్యుత్తరము.

దోనియలోకి వెళ్లి మకెదోనియనుండి మళ్లీ మీ
యొద్దకి వచ్చి మీ వల్ల యూదయకు సాగనంప
౧౭ బడ వలెనని యోచించితిని. కాబట్టి నేను ఈ
లాగు యోచించి చపలతగా నడుచుకొంటినా లేక
అవును అవును కాదు కాదు అనేవి నా యందు
వుండుటకు నేను యోచించిన వాటిని మాంస ప్ర
౧౮ కారముగా యోచిస్తున్నానా. అయితే మీ
యెడల వున్న మా వాక్యము అవును కాదు అనేది
కాలేదనుటకు దేవుడు నమ్మ తగినవాడై యున్నాడు
౧౯ యెందుకంటే మా వల్ల అనగా నా వల్లనున్ను
సిల్వాను తిమొథెయు అనే వారి వల్లనున్ను మీ
మధ్య ప్రకటించబడిన యేసు క్రీస్తనే దేవుని
కుమారుడు అవును కాదు అనేది కాలేదు. అ
యితే ఆయన యందు అవుననేదై యుండెను.
౨౦ ఏలాగంటే దేవుని సమస్త వాగ్దత్తములు మా* చేత
దేవుని మహిమ కొరకు ఆయన యందు అవుననే
దిన్ని ఆయన యందు ఆమేననేదిన్నై యున్నవి.
౨౧ అయితే మీతో కూడా మమ్మును క్రీస్తు యందు
స్థిరపరుస్తూ మనలను అభిషేకించిన వాడు దేవుడే.
౨౨ మరిన్ని ఆయన మనకు ముద్రవేసి మన హృదయ
ములలో పరిశుద్ధాత్మ అనే సంచకరువును యిచ్చి
౨౩ యున్నాడు. అయితే మిమ్మును కనికరిస్తూ నేను
యిదివరకు కొరింథుకు రావడము లేదని నా
ప్రాణము మీద సాక్షిగా దేవుని పిలుస్తున్నాను.
౨౪ మీ విశ్వాసము మీద ప్రభుత్వము చేయుటవల్ల
కాదు అయితే మీ సంతోషమునకు సహాయకులమై
యుండుటవల్లనే. యెందుకంటే విశ్వాసమందు
మీరు నిలుకడగా వున్నారు.

## ౨ పర్వము.

అయితే నేను దుఃఖముతో మీ యొద్దికి తిరిగీ
౨ రానని నాకు నేనే† దీని నిర్ణయించుకొంటిని
యెందుకంటే మిమ్మును నేను దుఃఖపరిచినట్టయితే
అప్పుడు నా వల్ల దుఃఖపరచబడిన వాడు గాక
౩ మరి యెవడు నన్ను సంతోషపరుచును. మరిన్ని
నా సంతోషము మీ అందరిదని మీ యందరి యం
దు విశ్వాసముంచి నేను వచ్చేటప్పుడు నేను యెవ
రివల్ల సంతోషము పొంద తగినదో వారి వల్ల నాకు
దుఃఖము కలుగక వుండుటకు ఆ సంగతి మీకు
౪ వ్రాసితిని. యెందుకంటే మీరు దుఃఖపడుటకు
కాదు అయితే మీ యెడల అత్యధికముగా నాకు
కలిగి యున్న ప్రేమను మీరు తెలుసుకొనుటకు
నిండా బాధలోనుంచిన్ని హృదయపు వేదనలో
నుంచిన్ని చాలా కన్నీళ్లతో మీకు వ్రాసితిని.
అయితే యెవడైనా దుఃఖము కలుగచేసినట్టయితే ౫
నాకు కాదు గాని నేను నిండా భారము మోప
కుండే నిమిత్తము కొంత మట్టుకు మీకందరికిన్ని‡
దుఃఖము కలుగ చేసెను.

ఆలాటి వానికి యెక్కువమంది వల్ల కలిగిన ౬
యీ శిక్ష చాలును గనుక దాని వినాయించి వొక ౭
వేళ ఆలాటి వాడు అత్యధికమైన దుఃఖమువల్ల
మునిగిపోకుండుటకు మీరు అతని క్షమించి ఆద
రించినట్టయితే మంచిది. కాబట్టి అతని యెడల ౮
ప్రేమను స్థిరపరుచుటకు మిమ్మును బతిమాలుకొం
టున్నాను యెందుకంటే మీరు అన్నిటి యందు ౯
విధేయులై యున్నారేమో మీ పరిక్షను తెలుసు
కొనే నిమిత్తమే (పూర్వము) వ్రాసితిని. మీరు ౧౦
యెవని గురించి యేమైనా క్షమిస్తున్నారో నేను
న్ను క్షమిస్తున్నాను యెందుకంటే నేను యేమైనా ౧౧
క్షమించినప్పటికిన్ని దేని క్షమించితినో సైతాను
మమ్మును§ మోసపరచక వుండే కొరకు మీ నిమిత్త
ము క్రీస్తు సముఖమందు (క్షమించి యున్నాను.)
యెందుకంటే దాని తంత్రములను యెరగనివార
ము కాము.

అయితే క్రీస్తుయొక్క సువార్త (ప్రకటించే) ౧౨
నిమిత్తము నేను త్రోయకు వచ్చినప్పుడు ప్రభువు
యందు నాకు ద్వారము తెరవ బడినందున నేను ౧౩
నా సహోదరుడైన తీతును కనుగొనకుండుటవల్ల
నా యాత్మలో నెమ్మది పొందని వాడనై వారివల్ల
సెలవు పుచ్చుకొని అక్కడనుంచి మకెదోనియకు
వైలు వెళ్లితిని. అయితే క్రీస్తు యందు యెల్లప్పు ౧౪
డున్ను మమ్మును జయోత్సవముగా వూరేగించి|| మా
వల్ల ప్రతి స్థలమందున్ను ఆయన తెలివి యనే సు
వాసన అగుపరిచే దేవునికి స్తోత్రము. యెందు ౧౫
కంటే రక్షించబడే వారి యందున్ను నశించే వారి
యందున్ను మేము దేవునికి క్రీస్తుయొక్క సువాస
నగాను యున్నాము. వీరికి మరణార్థమైన మర ౧౬
ణపు వాసనగానున్ను వారికి జీవార్థమైన జీవపు
వాసనగానున్ను వున్నాము. మరిన్ని వీటికి చా ౧౭
లిన వాడెవడు యెందుకంటే దేవుని వాక్యమును
కలిపి చెరిపే అనేకుల వలె వుండక నిష్కపటము
తోనున్ను దేవభక్తితోనున్ను మేము దేవుని యెదుట
క్రీస్తుయందు పలుకుతున్నాము.

* లేక, మన. † లేక, నా నిమిత్తము. ‡ లేక, అందరిమీద నిండా భారము మోపకుండే నిమిత్తము మీలో కొందరికి. § లేక, మనలను. || లేక, మాకు విజయము కలుగచేసి.

## ౩ పర్వము.

తిరిగి మమ్మును మేమే మెచ్చుకొన మొదలు
బెట్టుతున్నామా లేక మరి కొందరి వలె మీ యొద్ది
కైనా మీ యొద్దనుంచియైనా యోగ్యతా పత్రి
౨ కలు మాకు కావలెనా. మా హృదయములలో
వ్రాయబడి మనుష్యులందరి చేత చదివి తెలుసుకొ
౩ నబడిన మా పత్రికయై మీరు వున్నారు. యెందు
కంటే మా చేత సేవించబడిన క్రీస్తు పత్రికయై
యున్నారని మీరు తేటపరచబడి యున్నారు.
అది రాతి పలకల మీద కాకుండా మాంసపు పల
కలనే హృదయముల మీద శిరాతో కాదు అయి
తే జీవముగల దేవుని ఆత్మవల్ల వ్రాయబడి యు
౪ న్నది. మరిన్ని క్రీస్తు ద్వారా దేవుని గురించి
౫ మాకు అటువంటి నమ్మిక కలదు. అయితే మేము
మా వల్ల కలిగినట్టుగా యేమైనా ఆలోచించుటకు
మాకు మేమే సమర్థులమని కాదు అయితే మా
౬ సామర్థ్యము దేవునివల్ల కలిగి యున్నది. ఆయ
నే కొత్త నిబంధనకు అనగా అక్షరమునకు కాదు
అయితే ఆత్మకే సేవకులమవుటకు మాకు సామర్థ్య
మిచ్చి యున్నాడు యెందుకంటే అక్షరము చావ
౭ చేస్తున్నది అయితే ఆత్మ జీవింప చేస్తున్నది. అ
యితే మోశే ముఖముయొక్క గతించే మహిమ
వల్ల ఇశ్రాయేలు పుత్రులు ఆయన ముఖమును
తేరి చూడలేక వుండేటట్టు అక్షరములతో రాళ్ల
మీద చెక్కబడిన మరణవిషయమైన సేవ మహి
౮ మ* తో జరిగి యుంటే ఆత్మయొక్క సేవ మరీ
యెక్కువగా మహిమ * తో వుండును గదా.
౯ యెందుకంటే శిక్షావిధి విషయమైన సేవ మహిమ*
యై యుంటే మరీ యెక్కువగా నీతి విషయమైన
౧౦ సేవ మహిమ * యందు విస్తరించును. యెందు
కంటే మహిమ పొందినది అత్యధికమైన మహిమ*
వల్ల యీ విషయమందు మహిమ* లేక పోయెను
౧౧ యెందుకంటే గతించబోతూ వున్నది మహిమ
గలదై యుంటే నిలిచేది మరీ యెక్కువగా మహి
౧౨ మ యందు వున్నది. కాబట్టి మేము యీలాటి
నిరీక్షణపొంది ఇశ్రాయేలు పుత్రులు గతించ
౧౩ బోయే దాని అంతము వట్టుకు తేరి చూడక వుం
డుటకు మోశే తన ముఖము మీద ముసుకు వేసు
కొన్న ప్రకారము కాదు అయితే బహు ధైర్యము
౧౪ గా† పలుకుతున్నాము. మరిన్ని వారి మనస్సులు
కఠినపరచబడెను యెందుకంటే నేటి వరకు పాత
నిబంధన చదువబడేటప్పుడు ఆది క్రీస్తు యందు
కొట్టివేయబడెనని వారికి బయలుపరచబడలేదు
గనుక ఆ ముసుకే నిలుస్తున్నది. అయితే నేటి ౧౫
వరకున్ను మోశే (గ్రంథము) చదువబడేటప్పుడు
ముసుకు వారి హృదయములమీద వున్నది. అయి ౧౬
నప్పటికిన్ని అది ప్రభువు తట్టు తిరిగేటప్పుడు ఆ
ముసుకు తీసివేయబడును. మరిన్ని ఆ ప్రభువే ౧౭
ఆత్మ. మరిన్ని ప్రభువుయొక్క ఆత్మ యెక్కడ
నో అక్కడనే విడుదల. అయితే మనమందర ౧౮
మున్ను ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క
మహిమను‡ అద్దములో చూస్తూ ఆత్మయనే ప్రభువు
వల్లనైనట్టు ఆ పోలికెగానే మహిమనుంచి మహి
మకు మార్చబడుతున్నాము.

## ౪ పర్వము.

కాబట్టి యీ సేవ మాకు కలిగినందున మేము ౧
కరుణించబడిన ప్రకారము అధైర్యపడము. అ ౨
యితే సిగ్గు గల రహస్యమైనవి విసర్జించి కృత్రి
మమందు నడవకనున్ను దేవుని వాక్యమును గురించి
వంచించకనున్ను సత్యము బయలుపరుచుటవల్ల
మనుష్యుల ప్రతి మనస్సాక్షిలో మమ్మును మేమే
దేవుని సముఖమందు మెప్పించుకొంటున్నాము.
అయితే మా సువార్త ముసుకు వల్ల మరుగు ౩
చేయబడినప్పటికిన్ని నశించే వారిలో అలాగు
మరుగై యున్నది. దేవుని పోలికయై యున్న క్రీస్తు ౪
మహిమ గల సువార్త యొక్క వెలుగు వారికి
ప్రకాశించక వుండే నిమిత్తము యీ లోకపు దేవు
డు అవిశ్వాసులైన వారి మనస్సులకు గుడ్డితనము
కలగచేసి యున్నాడు. యెందుకంటే మేము ౫
మమ్మును కాదు యేసు క్రీస్తును ప్రభువు యనిన్ని
మమ్మును యేసు నిమిత్తము మీ సేవకులమనిన్ని ప్రక
టిస్తున్నాము యెందుకంటే అంధకారమునుంచి ౬
వెలుగు ప్రకాశించుటకు ఆజ్ఞాపించిన దేవుడే యే
సుక్రీస్తు ముఖమందున్న దేవుని మహిమయొక్క
తెలివి వెలుగుటకు మా హృదయములలో ప్రకా
శించెను. అయితే బలముయొక్క అధికత్వము ౭
మాది కాక దేవునిదై యుండుటకు మంటి ఘటము
లలో యీ ఐశ్వర్యము మాకు కలిగి యున్నది.
ప్రతిపక్కను శ్రమపడుతూ వున్నప్పటికిన్ని యిరు ౮
కించబడము. అపాయములో వున్నప్పటికిన్ని
కేవలము వుపాయము లేని వారము కాము తరుమ
బడుతూ వున్నప్పటికిన్ని విడవబడము. పడద్రో ౯
యబడినప్పటికిన్ని నశించము. యేసుయొక్క ౧౦
జీవమున్ను మా శరీరమందు అగుపరచబడుటకు

* లేక, తేజస్సు. † లేక, సమస్తమున్ను తేటపడుటకు. ‡ లేక, తేజస్సు.

ప్రభువైన యేసుయొక్క మరణప్రాప్తిని మా శరీర
మందు యెల్లప్పుడున్ను వహించి తిరుగుతున్నాము
యెందుకంటే యేసుయొక్క జీవమున్ను చనిపోయే
౧౧ మా మాంసమందు అనుసరచబడుటకు జీవించే
మేము మరణమునకు యేసు నిమిత్తము యెల్లప్పుడు
౧౨ న్ను అప్పగించ బడుతూ వున్నాము. కాబట్టి
మాలో మరణమున్ను మీలో జీవమున్ను బలముగా
౧౩ జరుగుతున్నవి. మరిన్ని—విశ్వసించితిని గనుక
మాట్లాడితినని వ్రాయబడిన ప్రకారము ఆ విశ్వా
సపు ఆత్మనే పొంది మేమున్ను విశ్వసిస్తున్నాము
౧౪ గనుక మాట్లాడుతున్నాము. యేలాగంటే ప్రభు
వైన యేసును లేపిన వాడు యేసు మూలముగా
మమ్మున్ను లేపి మీతో కూడా తన యెదుట నిలు
౧౫ వబెట్టునని యెరుగుదుము యెందుకంటే యెక్కు
వైన కృప యెక్కువమంది కృతజ్ఞత వల్ల దేవుని
మహిమ నిమిత్తము విస్తరించుటకు అన్నియున్ను మీ
౧౬ కొరకై యున్నవి. కాబట్టి అధైర్యపడము అయితే
మా బయిటి మనుష్యుడు కృశించినప్పటికిన్ని లో
పటి మనుష్యుడు దినదినమున్ను నూతనపరచబడు
౧౭ తున్నాడు యెందుకంటే క్షణమాత్రము* వుండే మా
చులకని శ్రమ మా కొరకు అత్యధికమున్ను నిత్య
మైన్ని యుండే మహిమ భారము కలుగ చేస్తు
౧౮ న్నది. ఈ మధ్యను మేము దృశ్యమైన వాటిని
గాక అదృశ్యమైన వాటిని నిదానించి చూస్తూ
వున్నాము. యెందుకంటే దృశ్యమైనవి అనిత్య
మైనవి అదృశ్యమైనవి నిత్యమైనవి.

## ౫ పర్వము.

యెందుకంటే భూ సంబంధమైన గుడారమనే
మన యిల్లు విప్పబడినప్పటికిన్ని దేవునివల్ల కట్టబ
డిన యిల్లు అనగా చేతి పని కానటువంటిన్ని నిత్య
మైనటువంటిన్ని యిల్లు ఆకాశమందు మనకు కల
౨ దని యెరుగుదుము. యెందుకంటే ఆకాశ సం
బంధమైన మన నివాసము ధరించుకొని దిగంబ
౩ రులమై అగుపడము గదా అని అనుకొని† పైని
ధరించుకొనుటకు మిక్కిలీ కోరుతూ దీనిలో మూ
౪ ల్గుతున్నాము యెందుకంటే యీ గుడారములో
వున్న మనము భారమును మోసుకొని మూల్గుతు
న్నాము యెందు నిమిత్తమంటే యిది తీసివేయ
వలెనని కాదు అయితే మరణము జీవమువల్ల మింగ
బడే నిమిత్తము అది (దీని) పైని ధరించుకొనుటకు
కోరుతున్నాము. అయితే దీని కొరకే మనలను ౫
సిద్ధపరిచిన వాడు దేవుడే మరిన్ని ఆయన యాత్మ
అనే సంచకరువు మాకు యిచ్చి యున్నాడు.
కాబట్టి శరీరములో నివసిస్తూ ప్రభువుకు పరవా ౬
సులమని యెరిగి యెల్లప్పుడున్ను ధైర్యము తెచ్చు
కొంటున్నాము యెందుకంటే ప్రత్యక్షస్థితి వల్ల ౭
గాక విశ్వాసము వల్లనే నడుచుకొంటున్నాము.
అవును ధైర్యపడుతూ శరీర పరవాసులమై ప్రభు ౮
వుయొద్ద నివసించుట మిక్కిలీ మంచిదని తలంచు
కొంటున్నాము. కాబట్టి నివాసులమైనా పరవా ౯
సులమైనా ఆయనకు యిష్టులమై యుండుటకు
ప్రయాసపడుతున్నాము‡ యెందుకంటే ప్రతివా ౧౦
డున్ను జరిగించిన వాటి చొప్పున మంచిదేగానీ
చెడ్డదేగానీ శరీరము ద్వారా (జరిగిన) వాటిని
పొందే నిమిత్తము మనమందరమున్ను క్రీస్తు న్యా
యాసనము యెదుట కనబడ వలెను.

కాబట్టి ప్రభువుయొక్క భయము తెలుసుకొని ౧౧
మనుష్యులను ప్రేరేపిస్తూ వున్నాము. అయితే
దేవునికి కనుబడి యున్నాము మరిన్ని మీ మన
స్సాక్ష్యములలోనున్ను కనుబడి యున్నామని నమ్మ
కొంటున్నాను యెందుకంటే మమ్మును మేమే మీ ౧౨
వల్ల తిరిగీ మెప్పించుకొనము అయితే హృదయ
మందు కాదు ముఖమందు వుత్సహించే వారి మీద
(వుత్సాహము) మీకు కలిగేలాగున మాయెడల
వుత్సాహకారణము మీకు యిస్తూ వున్నాము యెం ౧౩
దుకంటే మేము పరవశులమై యుంటిమా దేవుని
కొరకే లేక స్వస్థబుద్ధి గల వారమై యుంటిమా మీ
కొరకే. యెందుకంటే క్రీస్తు ప్రేమ మమ్మును ౧౪
బలవంతము చేస్తున్నది యేలాగంటే అందరినిమిత్త
ము వొకడు చనిపోయినట్టయితే అందరున్ను చని
పోయిరనిన్ని జీవించే వారు యికమీదట తమ
కొరకు కాదు అయితే తమ నిమిత్తము చనిపోయి ౧౫
తిరిగీ లేచిన ఆయన కొరకే జీవించే నిమిత్తము ఆ
యన అందరి నిమిత్తము చనిపోయెననిన్ని తీర్పు
చేసితిమి.§ కాబట్టి మేము యిక మీదట యెవని ౧౬
నైనా మాంస ప్రకారము యెరుగము. క్రీస్తునై
నా మాంస ప్రకారము యెరిగినప్పటికిన్ని యిక
మీదట ఆయనను యెరగము. కాబట్టి యెవడైనా ౧౭

* లేక, ప్రస్తుతమై. † లేక, అగుపడము గనుక. ‡ లేక, మిక్కిలీ అపేక్షిస్తున్నాము.
§ లేక, చనిపోయిరని తీర్పు చేసితిమి మరిన్ని జీవించేవారు యిక మీదట తమ కొరకు కాదు అయితే వారి నిమిత్తము చనిపోయి తిరిగీ లేచినవాని కొరకే జీవించే నిమిత్తము అందరి నిమిత్తము చనిపోయెను.

నా క్రీస్తుయందు వున్నట్టయితే నూతన సృష్టియై
యున్నాడు. పాతవి గతించెను యిదుగో సమ
౧౮ స్తమైనవి క్రొత్తవై యున్నవి. అయితే సమస్తమై
నవి దేవుని వల్లనైనవి. యేలాగంటే ఆయన మన
లను యేసు క్రీస్తు మూలముగా తనకు సమాధాన
పరుచుకొని మాకు సమాధాన విషయమైన సేవ
౧౯ యిచ్చి యున్నాడు. అదేమంటే దేవుడు వారి
అపరాధములను వారికి యెంచక క్రీస్తు యందు*
లోకమును తనకు సమాధాన పరుచుకొంటూ సమా
౨౦ ధాన వాక్యము మాలో† వుంచెను. కాబట్టి దేవు
డు మా ద్వారా వేడుకొన్నట్టు క్రీస్తుకొరకు రాయ
భారులమై యుండి—దేవునికి సమాధానముగా వుం
డండని క్రీస్తుకు ప్రతిగా బతిమాలుకొంటున్నాము
౨౧ యెందుకంటే మనము ఆయన యందు దేవుని
నీతియై యుండుటకు పాపము యెరుగని వాని మన
కొరకు పాపముగా చేసెను.

## ౬ పర్వము.

మరిన్ని మేము (ఆయన) తోటి పని వారమై
యుండి మీరు వ్యర్థముగా దేవుని కృప పొం
దక వుండుటకు మిమ్మును వేడుకొంటున్నాము.
౨ యెందుకంటే—అనుకూల సమయమందు నీ మనవి
ఆలకించితిని రక్షణ దినమందు నీకు సహాయము
చేసితినని చెప్పుతున్నాడు. ఇదుగో యిప్పుడు
అనుకూలమైన మంచి సమయము యిదుగో యిప్పు
౩ డు రక్షణ దినము. ఈ సేవ నిందించబడకుండే
నిమిత్తము యే విషయమందైనా అడ్డమేమిన్ని చేయక
౪ మిక్కిలీ ఓర్పుతో శ్రమల యందున్ను యి
౫ బ్బందులయందున్ను యిరుకుల యందున్ను దెబ్బల
యందున్ను చెరసాలల లోనున్ను అల్లరల లోనున్ను
ప్రయాసముల లోనున్ను జాగరముల లోనున్ను
౬ వుపవాసముల లోనున్ను నిర్మలత్వము వల్లనున్ను
తెలివి వల్లనున్ను దీర్ఘశాంతము వల్లనున్ను దయ
వల్లనున్ను పరిశుద్ధాత్మ వల్లనున్ను నిష్కపటమైన
౭ ప్రేమ వల్లనున్ను సత్య వాక్యము వల్లనున్ను దేవుని
బలము వల్లనున్ను కుడి యెడమల నీతియొక్క
ఆయుధముల వల్లనున్ను ఘనతొఘనతల వల్లనున్ను
౮ సుకీర్తి దుష్కీర్తుల వల్లనున్ను అన్నిటిలో దేవుని
సేవకులమని మమ్మును మెప్పించుకొంటున్నాము.
మోసకాండ్లవలె వుండిన్ని సత్యవంతులమున్ను తెలి
యబడని వారి వలె వుండిన్ని బాగా తెలియబడిన
౯ వారమున్ను చనిపోయే వారి వలె వుండిన్ని యిదు
గో బ్రతికే వారమున్ను శిక్షించబడిన వారి వలె
వుండిన్ని చంపబడని వారమున్ను దుఃఖపడిన వారి ౧౦
వలె వుండిన్ని యెల్లప్పుడూ సంతోషించే వారము
న్ను దరిద్రులవలె వుండిన్ని అనేకులకు ఐశ్వర్య
మిచ్చే వారమున్ను యేమీ లేని వారివలె వుండిన్ని
సమస్తమున్ను కలిగిన వారమునైన్ని యున్నాము.

ఓ కొరింథీయులారా మా నోరు మీ యెడల ౧౧
తెరవబడి యున్నది మా హృదయము విశాలమా
యెను. మీరు మా యందు యిరుకించబడ లేదు ౧౨
అయితే మీ కరుణలయందే యిరుకించబడి యు
న్నారు. దానికి ప్రతి ఫలార్థముగా మీరున్ను ౧౩
విశాలమై యుండండి నా పిల్లలని మాట్లాడుతు
న్నాను.

మీరు అవిశ్వాసులతో యిజ్జోడుగా కాడి కింద ౧౪
వుండకండి యెందుకంటే నీతికి అనీతితో యేమి
సంబంధము వెలుగుకు చీకటితో యేమి సహవాస
ము. క్రీస్తుకు బెలియాలుతో‡ యేమి సందర్భ ౧౫
ము. అవిశ్వాసితో విశ్వాసికి పాలు యెక్కడిది. ౧౬
మరిన్ని దేవుని ఆలయమునకు విగ్రహములతో
యేమి పొందికె యెందుకంటే—నేను వారిలో
నివసిస్తూ సంచరింతును నేను వారి దేవుడనై యుం
దును వారు నాజనులై యుందురని దేవుడు చెప్పిన
ప్రకారము మీరు జీవము గల దేవుని ఆలయమై
యున్నారు. కాబట్టి ప్రభువు చెప్పేదేమంటే—
మీరు వారి మధ్యనుంచి బైలుదేరి ప్రత్యేకముగా ౧౭
వుండండి అపవిత్రమైన దాని ముట్టకండి అప్పుడు ౧౮
నేను మిమ్మును చేర్చుకొందును మరిన్ని మీకు
తండ్రినై యుందును మీరు నాకు కుమారులున్ను
కుమార్తెలున్నై యుందురని సర్వశక్తిగల ప్రభువు
చెప్పుతున్నాడు.

## ౭ పర్వము.

కాబట్టి ప్రియులారా మనకు అటువంటి వా ౧
గ్దత్తములు కలిగినందున మాంసముయొక్కయున్ను
ఆత్మయొక్కయున్ను సమస్త కల్మషమునుంచి మన
లను పవిత్రము చేసుకొని దేవుని భయమందు పరి
శుద్ధతను సంపూర్తి చేతాము.

మీరు మమ్మును చేర్చుకొనండి. మేము యె ౨
వనికిన్ని అన్యాయము చేయ లేదు యెవనిన్ని నష్ట
పరచ లేదు యెవనిదిన్ని అపహరించుకొన లేదు.
శిక్షావిధికి నేను (యీలాగు) మాట్లాడను యెందు ౩
కంటే మీతో కూడా చనిపోవుటకున్ను జీవించు
టకున్ను మీరు మా హృదయములలో వున్నారని
నేను మునుపు చెప్పియున్నాను. మీతో బహు ౪

* లేక, వల్ల. † లేక, మాకు అప్పగించెను. ‡ లేక, బెలియాలు.

ధైర్యముగా పలుకుచున్నాను. మీ యెడల నాకు
చాలా ఉత్సాహము కలదు. ఆదరణతో నిండు
కొని యున్నాను. మా సమస్తమైన శ్రమలో
౫ అత్యధికమైన సంతోషము నాకు కలదు యెందు
కంటే మేము మకెదోనియలోకి వచ్చినప్పుడు మా
మాంసము యెంత మాత్రమున్ను విశ్రాంతి పొంద
లేదు అయితే అంతట బాధపడితిమి. వెలపట
పోరాటములున్ను లోపట భయములున్ను వుండెను.
౬ అయినప్పటికిన్ని దీనులను ఆదరించే దేవుడు తీతు
వచ్చుటవల్లనున్ను అతడు వచ్చుటవల్ల మాత్రమే
౭ కాకుండా అతడు మీ అపేక్షనున్ను మీ అం
గలాపుణున్ను నా కొరకైన మీ అత్యాసక్తినిన్ని
మాకు తెలుపుతూ మీ విషయమై యే ఆదరణతో
ఆదరించబడెనో ఆ యాదరణ వల్లనున్ను మమ్మును
౮ ఆదరించెను గనుక నేను మరీ యెక్కువగా సంతో
షించితిని. యెందుకంటే ఆ వుత్తరమువల్ల నేను
మిమ్మును దుఃఖపరిచినప్పటికిన్ని విచారపడను అ
యినప్పటికిన్ని విచారపడితిని యెందుకంటే ఆ
వుత్తరము గడియ మట్టుకే కానీ మిమ్మును దుఃఖపరి
౯ చెనని చూస్తున్నాను. మీరు దుఃఖపడుట వల్ల
కాదు అయితే మారు మనస్సు కలుగుటకు దుఃఖ
పడుటవల్లనే యిప్పుడు సంతోషిస్తున్నాను. యెం
దుకంటే యే విషయమందున్ను మావల్ల మీరు నష్ట
ము పొందకుండే నిమిత్తము దేవుని (చిత్త) ప్రకా
౧౦ రము దుఃఖపరచబడితిరి. యెందుకంటే దేవుని
ప్రకారమైన దుఃఖము పశ్చాత్తాపము లేని రక్షణ
కొరకు మారుమనస్సు కలుగ చేస్తున్నది అయితే
లోకముయొక్క దుఃఖము మరణము కలుగ చేస్తు
౧౧ న్నది యేలాగంటే యిదే చూడండి మీరు దేవుని
ప్రకారమై పొందిన దుఃఖము యిదుగో యేలాటి
జాగ్రతనున్ను యేలాటి ప్రతివాదించుటనున్ను
యేలాటి ఆగ్రహమునున్ను యేలాటి భయమును
న్ను యేలాటి అపేక్షనున్ను యేలాటి అత్యాసక్తి
నిన్ని యేలాటి ప్రతిశిక్షనున్ను మీలో పుట్టిం
చెను. ఆ కార్యమును గురించి సమస్త విషయ
ముల యందు నిర్దోషులై యున్నారని మిమ్మును
౧౨ మీరే మెప్పించుకొని యున్నారు. కాబట్టి నేను
మీకు వ్రాసినప్పటికిన్ని అన్యాయము చేసిన వాని
నిమిత్తమే కాదు అన్యాయము పొందిన హాని నిమి
త్తమే కాదు అయితే దేవుని యెదుట మా కొర
కైన మా జాగ్రత మీ మధ్యను అగుపరచబడుటకు
౧౩ వ్రాసితిని. ఇందువల్ల మేము ఆదరించబడితిమి.
అయితే మాకు యీ ఆదరణ కలిగినప్పుడు తీతు
సంతోషము మీదనున్ను మరీ యెక్కువగా సం
తోషపడితిమి యెందుకంటే అతని ఆత్మ మీ అం
దరివల్ల విశ్రాంతి పొందెను—యెందుకంటే నేను ౧౪
అతని యెదుట మిమ్మును గురించి యే మాత్రమైనా
వుత్సహించినప్పటికీ సిగ్గుపరచబడలేదు. అయితే
మేము యేలాగు అన్నిటినిన్ని మీతో నిజముగా
మాట్లాడితిమో అలాగే మేము తీతు యెదుట మి
మ్మును గురించిన మా వుత్సాహమున్ను నిజమాయెను.
మరిన్ని మీరు భయముతోనున్ను వణుకుతోనున్ను ౧౫
అతని చేర్చుకొంటిరని మీ అందరి విధేయతను
అతడు జ్ఞాపకము చేసుకొన్నందున అతని హృద
యము మరీ యెక్కువగా మీ యెడల వున్నది.
కాబట్టి అన్నిటిలోనున్ను మీ వల్ల నాకు ధైర్యము ౧౬
కలిగినందున సంతోషిస్తున్నాను.

## ౮ పర్వము.

మరిన్ని సహోదరులారా మకెదోనియ సం ౧
ఘములలో యివ్వబడిన దేవుని కృపను గురించి
మీకు తెలియ చేస్తున్నాము యేలాగంటే బహు ౨
శ్రమవల్లనైన పరీక్ష యందు వారి సంతోషము
అధికమైనది వారి అగాధమైన దరిద్రతయందు
వారి దాతృత్వపు ఐశ్వర్యము బహుగా విస్తరించెను.
యెందుకంటే నేను సాక్ష్యమిచ్చేదేమంటే వారు ౩-౪
తమకు సామర్థ్యము వున్నంతమట్టుకే గాక
సామర్థ్యమును మించి తమంతట తామే సిద్ధపడి
పరిశుద్ధుల కొరకైన సేవయొక్క కృపయున్ను సహ
భాగమున్ను పొందుటకు మిక్కిలీ విన్నపముతో
మమ్మును వేడుకొనిరి. మేము నిరీక్షించిన ప్రకా ౫
రము కాదు అయితే తమ్మును తామే మొదట ప్రభు
వుకున్ను దేవుని చిత్తమువల్ల మాకున్ను యిచ్చిరి.
కాబట్టి తీతు యేలాగు పూర్వము మొదలుపెట్టెనో ౬
అలాగున యీ కృపనున్ను మీలో కొనసాగించు
టకు మేము ఆయనను వేడుకొంటిమి. అయితే ౭
విశ్వాసమందున్ను వాక్యమందున్ను* తెలివియం
దున్ను సమస్త జాగ్రత యందున్ను మా మీద
వుండే మీ ప్రేమ యందున్ను అన్నిటి యందున్ను
విస్తరించేలాగున మీరు యీ కృపయందున్ను విస్త
రించుటకు (చూచుకొనండి.) ఆజ్ఞగా కాదు అయి ౮
తే యితరుల జాగ్రతవల్ల మీ ప్రేమ యథార్థ
తయున్ను పరీక్షించే నిమిత్తము దీని చెప్పుతున్నా
ను యెందుకంటే మీరు మన ప్రభువైన యేసు ౯
క్రీస్తు కృపను యెరుగుదురు యేమంటే ఆయన ధన

* లేక, వుచ్చారణ.

వంతుడై యుండి మీరు ఆయన దరిద్రతవల్ల ధన
వంతులవుటకు మీ నిమిత్తము దరిద్రుడాయెను.
౧౦ మరిన్ని యిందును గూర్చి నా యాలోచన చెప్పు
తున్నాను యెందుకంటే సంవత్సరమునుంచి మీరు
చేయుటకు మాత్రము కాదు అయితే యోచించు
టకున్ను మొదలుబెట్టితిరి గనుక మీకు యిది తగి
౧౧ నదై యున్నది. కాబట్టి యోచించుటకు సిద్ధ
మనస్సు యేలాగు కలిగెనూ ఆలాగే మీ కలిమి
కొలది కొనసాగించుటయున్ను అయే కొరకు మీరు
౧౨ చేయుటనున్ను కొనసాగించండి యెందుకంటే
మొదట సిద్ధ మనస్సు వుంటే వొకని లేమి చొ
౧౩ ప్పన కాక తన కలిమి చొప్పననే అది హితమౌను
యేలాగంటే యితరులకు విశ్రమమున్ను మీకు
౧౪ శ్రమయున్ను కలుగుటకు కాదు అయితే—నిండా
కూర్చిన వానికి యెక్కువ లేదనిన్ని కొంచెము
౧౫ కూర్చిన వానికి తక్కువ లేదనిన్ని వ్రాయబడిన
ప్రకారము సమత్వము కలిగే నిమిత్తము యీదుకు
యీడుగా యిప్పటి సమయమందు మీ సమృద్ధి
వారి వెల్తికిన్ని (మరియొకప్పుడు) వారి సమృద్ధి
మీ వెల్తికిన్ని సహాయమవుటకు చేయబడును.
౧౬ అయితే మీ కొరకు (నాకు కలిగే) జాగ్రతనే
తీతు హృదయములో పుట్టించిన దేవునికి స్తోత్రము
యెందుకంటే అతడు నా విన్నపము అంగీకరించె
౧౭ ను. అయితే అతనికి నిండా ఆతురత కలిగినం
దున అతడు స్వచిత్తము వల్ల మీ యొద్దికి బయలు
౧౮ దేరెను. మరిన్ని సువార్త విషయమై సంఘము
లన్నిటిలో కీర్తిగల సహోదరుని అతనితో కూడా
౧౯ పంపితిమి. అంతే కాకుండా మన ప్రభువుయొక్క
మహిమ నిమిత్తమున్ను మా సిద్ధ మనస్సు నిమిత్త
మున్ను ఆయన మా వల్ల జరిగించబడే యీ దాన
ద్రవ్యమును గూర్చి మాతో ప్రయాణము చేయు
౨౦ టకు సంఘముల వల్ల యేర్పరచబడెను. యెందు
కంటే మావల్ల జరిగించబడే యీ బాహుళ్యమును
గురించి మా మీద యెవడైనా తప్పు మోపక
౨౧ వుండే కొరకు జాగ్రతపడుతున్నాము. యెందు
కంటే ప్రభువుయొక్క సముఖమందు మాత్రము
కాదు అయితే మనుష్యుల సముఖమందున్ను యో
౨౨ గ్యమైన వాటిని సిద్ధపరుస్తున్నాము. మరిన్ని వా
రితో కూడా మేము మా* సహోదరుని పంపితిమి
ఆయనను అనేక (పరీక్షలలో) అనేక పర్యాయ
ములు పరీక్షించి ఆసక్తుడనిన్ని యిప్పుడున్ను మీ
యెడల ఆయనకు కలిగే మిక్కిలి నమ్మికె వల్ల మరీ

యెక్కువైన ఆసక్తి గలవాడై యున్నాడనిన్ని కను
గొని యున్నాము. తీతును గురించి అయితే ౨౩
నూ—ఆయన నా పాలివాడున్ను మీ నిమిత్తము
నా జతపనివాడునై యున్నాడు. మన సహోా
దరులను గురించి అయితేనూ—వారు సంఘముల
మాతలున్ను † క్రీస్తుయొక్క మహిమయునై యు
న్నారు. కాబట్టి మీ ప్రేమయొక్కయున్ను మీ ౨౪
విషయమైన మా వుత్సాహము యొక్కయున్ను
దృష్టాంతము వారికి సంఘముల యెదుట అగుప
రచండి.

## ౯ పర్వము.

యెందుకంటే పరిశుద్ధుల కొరకైన యీ సేవను ౧
గురించి మీకు వ్రాయుటకు అవసరము లేదు యెం ౨
దుకంటే మీ సిద్ధమనస్సు నాకు తెలుసును. అం
దువల్ల—సంవత్సరమునుంచి అఖాయియ సిద్ధమై
యుండెనని చెప్పుతూ నేను మిమ్మును గూర్చి మకె
దొనియ వారి యెదుట వుత్సహిస్తున్నాను. మరి
న్ని మీవల్లనైన ఆసక్తి అనేకులను ప్రేరేపించెను.
అయినప్పటికిన్ని యీ విషయమందు మిమ్మును గూ ౩
ర్చిన మా వుత్సాహము వ్యర్థము కాకుండే నిమి
త్తము నేను చెప్పిన ప్రకారము మీరు సిద్ధపడు
టకు నేను సహోదరులను పంపితిని. లేక పోతే ౪
వొకవేళ మకెదొనియ వారు నాతో కూడా వచ్చి
మిమ్మును సిద్ధపడని వారినిగా కనుగొన్నట్టయితే
యీ దృఢ నిరీక్షణ వల్ల—మిమ్మును చెప్పనేల
మేము సిగ్గుపరచబడుదుము. కాబట్టి ముందుగా ౫
తెలుపబడిన యీ మీ దీవెన లోభ్యము వల్లనైనట్టు
కాక దీవెన రీతి వలెనే సిద్ధమయే నిమిత్తము
సహోదరులు ముందుగా మీ యొద్దికి వచ్చి దాని
ముందుగా సమకూర్చ వలెనని వారిని వేడుకొనుట
అవసరమని నాకు తోచినది. అయితే—కొంచెము ౬
విత్తే వాడు కొంచెము కోసును. దీవెనలతో విత్తే
వాడు దీవెనలతో కోసుననే మాట (నిజమే.)
ప్రతివాడున్ను తన హృదయములో నిర్ణయించు ౭
కొన్న ప్రకారము దుఃఖము వల్లనైనా అవసరము
వల్లనైనా కాకుండా (యివ్వండి) యెందుకంటే
దేవుడు సంతోషముతో యిచ్చేవాని ప్రేమించును.
మరిన్ని మీరు అన్నిటి యందు యెల్లప్పుడున్ను ౮
సర్వ సమృద్ధి పొంది వుత్తమమైన ప్రతి కార్యము
కొరకు విస్తరించుటకు దేవుడు మీ యెడల సమస్త
కృపను విస్తరింప చేయ గలడు. ఆ ప్రకారమే— ౯
అతడు వెదజల్లెననిన్ని దరిద్రులకు యిచ్చెననిన్ని

* లేక, మన. † లేక, అపొస్తలులున్ను.

అతని నీతి నిరంతరమున్ను నిలుచుననిన్ని వ్రాయ
౧౦ బడి యున్నది. మరిన్ని—విత్తే వానికి విత్తనము
న్ను తినుటకు ఆహారమున్ను దయచేసే వాడు మీ
విత్తనము యెదెగించి మీ నీతి ఫలములు అభివృద్ధి
౧౧ చేసును. అప్పుడు మా ద్వారా దేవునికి కృత
జ్ఞత అనుపజేటట్టు చేసే సర్వ దాతృత్వ నిమిత్తము
౧౨ ధనవంతులవుదురు. యెందుకంటే యీ సేవ జరి
గించుట పరిశుద్ధుల అక్కరలను పరిపూర్ణము
చేయుట మాత్రమే కాకుండా చాలా మట్టుకు
దేవునికి కృతజ్ఞత అనుపనుట యందున్ను విస్తరిం
౧౩ చును యేలాగంటే క్రీస్తు సువార్త విషయమై
మీరు వొప్పుకొన్న విధేయత చేతనున్ను వారి కొర
కున్ను అందరి కొరకున్ను జరిగే మీ దాతృత్వము
౧౪ చేతనున్ను మరిన్ని మీ యెడల వున్న దేవుని అత్య
ధిక కృపవల్ల మిమ్ము వాంఛించేవారు మీకొరకు
ప్రార్థించుట చేతనున్ను యీ దాన వ్యాపారపు
పరీక్ష మూలముగా దేవుని మహిమ పరుస్తున్నారు.
౧౫ ఆయనయొక్క చెప్పనశక్యమైన దానము వల్ల దేవు
నికి కృతజ్ఞత (అనుపరచబడును గాక.)

## ౧౦ పర్వము.

మరిన్ని పౌలు అనే నేను యేసు క్రీస్తుయొక్క
సాత్వికత్వము వల్లనున్ను మృదుత్వము వల్లనున్ను
౨ మిమ్మును బతిమాలుకొంటున్నాను. నేను ముఖా
ముఖిగా వున్నప్పుడు మీలో అణుకువ గలవాడ
నున్ను దూరముగా వున్నప్పుడు మీ యెడల ధైర్య
ము గలవాడనున్నై యున్నాను అయితే మాంస
ప్రకారము నడుచుకొనే వారమని మమ్మును యెం
చే కొందరి మీద యే దృఢమనస్సుతో ధైర్యపడ
వలెనని నేను తలంచుకొంటున్నానో ఆ దృఢమ
నస్సుతో నేను వచ్చి ధైర్యపడకుండుటకు మిమ్మును
౩ వేడుకొంటున్నాను యెందుకంటే మేము మాంస
మందు నడుచుకొన్నప్పటికిన్ని మాంసప్రకారము
౪ యుద్ధము చేయము యెందుకంటే మేము చేసే
యుద్ధపు ఆయుధములు మాంస సంబంధమైనవి
కావు. అయితే దుర్గములను పడదోయుటకు
౫ దేవునివల్ల బలము కలవై యున్నవి యేలాగంటే
మేము వితర్కములనున్ను దేవుని జ్ఞానమునకు విరో
ధముగా లేచే వున్నతమైన ప్రతిదానిన్ని పడద్రోసి
౬ ప్రతి తలంపునున్ను క్రీస్తు విధేయతకు చెరబట్టి
మీయొక్క విధేయత సంపూర్తి చేయబడినప్పుడు
సమస్తమైన అవిధేయతకు ప్రతిదండన చేయుటకు
సిద్ధమై యున్నాము.

బహిరంగమైన వాటిని చూస్తున్నారా.* యె ౭
వడైనా తాను క్రీస్తు వాడనని నమ్ముకొన్నట్టయితే
అతడు యేలాగు క్రీస్తు వాడైయున్నాడో ఆలాగే
మేమున్ను క్రీస్తు వారమై యున్నామని తిరిగీ తనం
తట తానే దీని తలంచుకొన వలెను. యెందు ౮
కంటే మీ నాశము కొరకు కాక మీ క్షేమాభి
వృద్ధి కొరకే ప్రభువు మాకు యిచ్చిన అధికార
మును గురించి నేను మరీ యెక్కువగా కొంచెము
వుత్సహించినప్పటికిన్ని సిగ్గుపడను. నేను వుత్తర ౯
ములవల్ల మిమ్మును భయపరిచేటట్టు కనుపడకుండే
కొరకు (దీని చెప్పుతున్నాను) యెందుకంటే— ౧౦
అతని వుత్తరములు భారమైనవిన్ని బలమైనవిన్నై
యున్నవి అయితే అతని శరీరసన్నిధి బలహీనమైన
దనిన్ని అతని వాక్యము నీచమైనదనిన్ని చెప్పుతు
న్నారు. అయినప్పటికిన్ని మేము దూరస్థులమై ౧౧
యుండి వుత్తరముల వల్ల వాక్యమందు యేలాటి
వారమై యున్నామో సమీపస్థులమై యుండి కా
ర్యమందున్ను ఆలాటి వారమై యుందుమని ఆలాటి
వాడు తలంచుకొన వలెను యెందుకంటే తమ్మును ౧౨
తామే మెచ్చుకొనే కొందరిలో వారమని మేము
యెంచుకొనుటకైనా వారితో పోల్చుకొనుటకైనా
మేము ధైర్యము తెచ్చుకొనము అయితే వారు తమ
వల్ల తమ్మును యెన్నిక చేసుకొని తమతో తమ్మును
పోల్చుకొని బుద్ధిహీనులై యున్నారు.†

అయితే మీ పర్యంతమున్ను చేరుటకు దేవుడు ౧౩
మాకు యేర్పరిచిన పొలిమేర కొల ప్రకారమే
గాని కొలలేని వాటిని గురించి వుత్సహించము
యేలాగంటే మీ యొద్దికి చేర రాని వారమైనట్టు ౧౪
మేము మా పొలిమేర దాటి వెళ్లుతున్నాము కాము
యెందుకంటే మేము క్రీస్తు సువార్తను(ప్రకటిస్తూ)
మీ మట్టుకున్ను వచ్చితిమి. ఇతరుల ప్రయాస ౧౫
ముల యందు కొలవని వాటిని గురించి వుత్స
హించము. అయితే యితరుల పొలిమేరలో సిద్ధ ౧౬
మైన వాటి విషయముగా వుత్సహించుటకు కాదు
అయితే మీ అవలి ప్రాంతములలో సువార్తను
ప్రకటించుటకు మీ విశ్వాసము అభివృద్ధియైన
ప్పుడు మా పొలిమేర ప్రకారము మీ వల్ల అధిక
ముగా విశాలపరచబడుదుమని నిరీక్షిస్తున్నాము.
అయితే వుత్సహించే వాడు ప్రభువుయందు వుత్స ౧౭
హించునుగాక యెందుకంటే ప్రభువు మెచ్చేవా ౧౮
డెవడో వాడే గాని తన్ను మెచ్చుకొనే వాడు
పరీక్షితుడు కాడు.

* లేక, చూడండి. † లేక, గ్రహించరు.

## ౧౧ పర్వము.

నా బుద్ధిహీనత యందు మీరు కొంత మట్టుకు
నన్ను గురించి సహించ వలెనని కోరుతున్నాను.
అయితే నన్ను గురించి యిదివరకు సహిస్తున్నారు.
౨ యెందుకంటే దేవాసక్తితో మీయందు ఆసక్తిపడు
తున్నాను యెందుకంటే నిర్మలమైన కన్యకను క్రీస్తు
యెదుట నిలువబెట్టుటకు మిమ్మును వొక పురుషు
౩ నికి ప్రధానము చేసితిని అయితే సర్పము తన
తంత్రము చేత ఏవను యేలాగు మోసపరిచెనో
ఆలాగే మీ మనస్సులున్ను చెరపబడి క్రీస్తుయెడల
వున్న సరళతను విడిచి పోవునేమో అని భయప
౪ డుతున్నాను యెందుకంటే మేము ప్రకటించని
మరియొక యేసును వచ్చిన వాడు ప్రకటించినట్ట
యితే లేక మీరు పొందని వేరే ఆత్మనైనా మీరు
అంగీకరించని వేరే సువార్తనైనా మీరు పొందుతూ
౫ వున్నట్టయితే యుక్తము చొప్పున సహింతురు యెం
దుకంటే నేను యీ అతివిశేషమైన అపొస్తలుల
కంటే యే మాత్రమున్ను తక్కువ వాడను కానని
౬ తలుస్తున్నాను. అయితే మాట యందు నేను
విద్యాహీనుడనై యున్నప్పటికిన్ని తెలివి యందు
(ఆలాటివాడను) కాను అయితే ప్రతి విషయ
మందు మేము అందరి మధ్యను మీ నిమిత్తము
౭ అగుపరచబడితిమి. మీరు హెచ్చించబడేకొరకు
నన్ను నేనే తగ్గించుకొని మీకు దేవుని సువార్తను
వుచితముగా ప్రకటించుటవల్ల పాపము చేసి యు
౮ న్నానా. మీ సేవ నిమిత్తము నేను అన్య సంఘ
ములవల్ల జీతము పుచ్చుకొని వారి ధనము దొంగి
౯ లితిని. మరిన్ని నేను మీయొద్ద వున్నప్పుడు నాకు
అక్కర కలిగినప్పటికిన్ని నేను యెవనికైనా భార
ముగా వుండలేదు యెందుకంటే సహోదరులు
మకెదొనియనుంచి వచ్చినప్పుడు నా అక్కర సం
పూర్ణము చేసిరి మరిన్ని ప్రతి విషయమందు
నేను మీకు భారముగా వుండకుండే నిమిత్తము
జాగ్రతపడితిని మరిన్ని యింకా జాగ్రతపడుదును.
౧౦ క్రీస్తుయొక్క సత్యము నాలో వున్న ప్రకారము
అఖాయియ ప్రాంతములలో యీ వుత్సాహము
౧౧ నా విషయమై అణపబడదు. యెందువల్ల—నేను
౧౨ మిమ్మును ప్రేమించనందు వల్లనా. (నా ప్రేమ)
దేవునికి తెలుసును అయితే వారు యే విషయమం
దు వుత్సహిస్తున్నారో ఆ విషయమందు మావలెనే
వారున్ను కనుగొనబడే నిమిత్తము కారణమును
వెతికే వారి కారణమును కొట్టివేయుటకు నేను
౧౩ చేసే దాని యింకా చేతును యెందుకంటే ఆలాటి
వారు అబద్ధమైన అపొస్తలులున్ను కపట ప్రవర్త
కులున్ను క్రీస్తుయొక్క అపొస్తలుల వేషమును
ధరించుకొనే వారునైన్ని యున్నారు. అందుకు
ఆశ్చర్యము లేదు యెందుకంటే సైతానున్ను వెలు
గుయొక్క దూత వేషము ధరించుకొనును. కా ౧౪
బట్టి దాని సేవకులున్ను నీతి సేవకుల వేషము ధరిం ౧౫
చుకొన్నట్టయితే అది గొప్పది కాదు. వారి అం
తము వారి క్రియల చొప్పున కలుగును. తిరిగీ ౧౬
నేను చెప్పేదేమంటే—నేను బుద్ధిహీనుడనని యె
వడున్ను తలంచ కూడదు. ఆలాగైతే నేనున్ను
కొంచెము అతిశయపడే కొరకు నన్ను బుద్ధిహీను
నిగా చేర్చుకొనండి యేది పలుకుదునో అది ౧౭
ప్రభువు ప్రకారము కాదు అయితే యీ అతిశ
యాస్పదమందు బుద్ధిహీనతతో వున్నట్టు చెప్తు
న్నాను. అనేకులు మాంస ప్రకారము అతిశయ ౧౮
పడుతున్నారు గనుక నేనున్ను అతిశయపడుదును.
యెందుకంటే మీరు బుద్ధిమంతులై యుండి సం ౧౯
తోషముతో బుద్ధిహీనులను సహిస్తున్నారు యేలా ౨౦
గంటే వొకడు మిమ్మును దాస్యమునకు లోపరిచినా
వొకడు మిమ్మును భక్షించినా వొకడు మిమ్మును
పట్టుకొనినా వొకడు తన్ను గొప్ప చేసుకొనినా
వొకడు ముఖము మీద మిమ్మును కొట్టినా మీరు
సహిస్తున్నారు. మేము బలహీనులమైనట్టు అవ ౨౧
మానమును గురించి మాట్లాడుతున్నాను. అయిన
ప్పటికిన్ని దేని విషయమై యెవడు ధైర్యము తెచ్చు
కొనునో దాని విషయమై నేనున్ను ధైర్యము గల
వాడను. బుద్ధిహీనతగా మాట్లాడుతున్నాను. ౨౨
వారు హెబ్రీయులై యున్నారా నేనున్ను—వారు
ఇశ్రాయేలీయులై యున్నారా నేనున్ను—వారు
అబ్రాహాము సంతానమై యున్నారా నేనున్ను—
వారు క్రీస్తు సేవకులై యున్నారా-బుద్ధిహీనుని వలె ౨౩
మాట్లాడుతున్నాను—యెక్కువ వాడను యెందు
కంటే కష్టముల యందు మరీ విస్తారముగానున్ను
దెబ్బలయందు అపరిమితముగానున్ను చెరసాలల
లో అత్యధికముగానున్ను మరణముల యందు
అనేక పర్యాయములున్ను వుంటిని. యూదుల ౨౪
వల్ల అయిదుమార్లు వొకటి తక్కువ నలుభై
దెబ్బలు పొందితిని. ముమ్మారు బెత్తములతో
కొట్టబడితిని. వొకసారి రాళ్లతో కొట్టబడితిని. ౨౫
ముమ్మారు వోడ విచ్చి శ్రమపడితిని. వొక దివా
రాత్రము సముద్రములో గడిపితిని. అనేక ౨౬
పర్యాయములు ప్రయాణముల యందున్ను నదుల
వల్లనైన ఆపదల యందున్ను దొంగలవల్లనైన ఆప
దల యందున్ను నా స్వజనులవల్లనైన ఆపదల యం
దున్ను అన్యజనులవల్లనైన ఆపదల యందున్ను పట్ట

ణములో ఆపదల యందున్ను అరణ్యములో ఆప
దల యందున్ను సముద్రములో ఆపదల యందు
న్ను అబద్ధ సహోదరులలో ఆపదల యందున్ను
౨౭ అలసట యందున్ను శ్రమయందున్ను జాగరణముల
యందున్ను ఆకలి దప్పుల యందున్ను తరుచుగా
వుపవాసముల యందున్ను చలి యందున్ను దిగం
బరత్వమందున్ను (వుంటిని.) పైవి గాక దినదినము
౨౮ నాకు కలిగే భారము అనగా సంఘములన్నిటిని
గురించిన విచారము కలదు. యెవడు బలహీను
౨౯ డైతే నేను బలహీనుడను కాను యెవడు ఆతంక
౩౦ పరచబడితే నేను మండిపడను. అతిశయపడ
వలసి యుంటే నా బలహీనతల విషయమైన వా
౩౧ టిని గురించి అతిశయపడుదును. నిరంతరమున్ను
స్తోత్రార్హుడైన యేసు క్రీస్తనే మన ప్రభువు
యొక్క తండ్రియైన దేవుడు నేను అబద్ధమాడనని
౩౨ యెరుగును. దమస్కులో అరెతా అనే రాజు
కింద వున్న అధిపతి నన్ను పట్టుటకు కోరి కావలి
వారిని వుంచి దమస్కీయుల పట్టణమును భద్రము
౩౩ చేసెను. అప్పుడు నేను కిటికీ ద్వారా గోడనుంచి
గంపలో దింపబడి వాని చేతులలోనుంచి తప్పిం
చుకొని పోతిని.

## ౧౨ పర్వము.

అతిశయపడుట యేలాగైనా నాకు తగదు
యెందుకంటే ప్రభువుయొక్క దర్శనములనున్ను
బయిలుపరచబడిన వాటినిన్ని చెప్పసాగుతున్నాను.
౨ యేసు క్రీస్తు యందున్న వొక మనుష్యుని యెరుగు
దును కొంచెము యెక్కువ తక్కువ పదునాలుగు
సంవత్సరముల కిందట—ఆయన శరీరమందు వుం
డెనో లేదో నేనెరుగను శరీరమునకు వెలపట వుం
డెనో లేదో నేనెరుగను. దేవునికే తెలుసును.
ఆలాటివాడు మూడో ఆకాశమునకు కొంచుపో
౩ బడెను. అవును ఆలాటి మనుష్యుని యెరుగుదును
శరీరమందు వుండెనో శరీరమునకు వెలపట వుం
౪ డెనో నేనెరుగను అది దేవునికే తెలుసును. ఆ
యన పరదైసులోకి కొంచుపోబడి మనుష్యుడు
అనరానివిన్ని పలుకనశక్యమైనవిన్నైన మాటలు
౫ వినెను. ఆలాటివాని గురించి వుత్సహింతును
అయితే నా బలహీనతల యందేగాని నన్ను గురించి
౬ నేను వుత్సహించను యెందుకంటే నేను వుత్సహిం
చుటకు యిచ్ఛయించినప్పటికిన్ని బుద్ధిహీనుడను
కాకపోదును యెందుకంటే నేను సత్యమే చెప్పు
దును. అయితే నా యందు యెవడైనా చూచే
దానికన్నా లేక నావల్ల వినే దానికన్నా నన్ను
గురించి యెక్కువగా యెంచునేమో అని మాను
కొంటున్నాను. మరిన్ని బయిలుపరచబడిన వాటి ౭
బాహుళ్యమువల్ల నేను అత్యధికముగా హెచ్చించ
బడకుండే నిమిత్తము నాకు మాంసములో ముల్లు—
అనగా నేను అత్యధికముగా హెచ్చించబడకుండే
నిమిత్తము నన్ను కొట్టుటకు సైతానుయొక్క దూత
యివ్వబడెను. దాని గురించి అది నాయొద్దనుంచి ౮
తొలగిపోవుటకు ముమ్మారు ప్రభువును వేడుకొం
టిని. అప్పుడు ఆయన—నీకొరకు నా కృప ౯
చాలును యెందుకంటే బలహీనతయందు నా శక్తి
పరిపూర్ణము చేయబడుననిౘ నాతో చెప్పెను గనుక
క్రీస్తు శక్తి నా మీద నిలిచే కొరకు విశేషముగా
నా బలహీనతల యందు బహు సంతోషముతో
వుత్సహింతును. కాబట్టి క్రీస్తు నిమిత్తము బలహీ ౧౦
నతల యందున్ను నిందల యందున్ను యిబ్బందుల
యందున్ను హింసలయందున్ను వుపద్రవముల యం
దున్ను నేను వుత్సహిస్తున్నాను. యెందుకంటే నేను
యెప్పుడు బలహీనుడనై యుందునో అప్పుడు
బలవంతుడనై యున్నాను.

వుత్సహించుట విషయమై నేను బుద్ధిహీనుడనై ౧౧
తిని. మీరు నన్ను బలవంతము చేసితిరి. యెం
దుకంటే నేను మీ వల్ల మెచ్చబడ తగినది. యెం
దుకంటే యేపాటివాడను కానప్పటికిన్ని యీ
అతివిశేషమైన అపొస్తలులకంటే యే విషయమం
దున్ను తక్కువ వాడను కాను. గురుతుల వల్ల ౧౨
నున్ను అద్భుతముల వల్లనున్ను గొప్ప కార్యముల
వల్లనున్ను అపొస్తలుయొక్క ఆనవాళ్లు పూర్ణమైన
వోరిమితో మీ మధ్యను జరిగించబడినవి గదా
యెందుకంటే నేను మీకు భారముగా వుండక పో ౧౩
వుటయందు మాత్రమే గాక మీరు యే విషయ
మందు యితర సంఘముల కంటే తక్కువ వారైతిరి.
ఈ అన్యాయమును గురించి నన్ను క్షమించండి.
ఇదుగో యీ మూడవ సారి మీ యొద్దికి వచ్చుటకు ౧౪
సిద్ధమై యున్నాను. మరిన్ని మీకు భారముగా
వుండను యెందుకంటే మీ వాటిని కాదు మిమ్మునే
వెతుకుతున్నాను యేలాగంటే పిల్లలు తల్లిదండ్రుల
కొరకు కాదు తల్లిదండ్రులు పిల్లల కొరకే ఆస్తి
యుంచుట తగినదై యున్నది. మరిన్ని నేను ౧౫
మిమ్మును యెక్కువగా ప్రేమించి మీ వల్ల తక్కు
వగా ప్రేమించబడినప్పటికిన్ని మీ ప్రాణముల

* లేక, కొనసాగునని.

కొరకు బహు సంతోషముతో వ్యయపరిచి వ్యయ
పరచబడుదును.
౧౬ అలాగుండనీ. నేను మీకు భారముగా వుండ
లేదు. అయినప్పటికిన్ని యుక్తిమంతుడనై మిమ్మును
౧౭ తంత్రమువల్ల పట్టుకొంటిని. నేను మీ యొద్దికి
పంపిన వారిలో యెవని మూలముగానైనా మిమ్మును
౧౮ మోసపుచ్చి ఆర్జించుకొంటినా. తీతును వేడు
కొని అతనితో కూడా వొక సహోదరుని పంపి
తిని. తీతు యేలాగైనా మిమ్మును మోసపుచ్చి
ఆర్జించుకొనెనా. మేము ఆ యాత్మయందే ఆ
యడుగు జాడల యందే నడుచుకొన లేదా.
౧౯ ఇందాక మేము మీ యొద్ద (మా యోగ్యత)
చెప్పుకొంటున్నామని మీకు తోస్తున్నది. దేవుని
యెదుట క్రీస్తుయందు పలుకుతున్నాము అయితే
ప్రియులారా మీ క్షేమాభివృద్ధి కొరకు యివన్నిన్ని
౨౦ జరుగుతున్నవి. యెందుకంటే వొకవేళ నేను
వచ్చినప్పుడు మిమ్మును నాకు యిష్టులనుగా కను
గొననేమో అనిన్ని నేను మీకు యిష్టుడనుగా మీ
వల్ల కనుగొనబడనేమో అనిన్ని వొకవేళ జగడము
లున్ను అసూయలున్ను కోపములున్ను స్వార్థా
పేక్షలున్ను కొండెములున్ను గుసగుసలాడుటలు
న్ను వుప్పొంగుటలున్ను కలహములున్ను వుండు
౨౧ నేమో అనిన్ని నేను తిరిగీ వచ్చినప్పుడు నా దేవు
డు మీ మధ్య నన్ను తగ్గించునేమో అనిన్ని
మునుపు పాపము చేసి తాము జరిగించిన అపవి
త్రతా జారత్వ కామవికారములకొరకు పశ్చాత్తా
పపడని అనేకులను గూర్చి అంగలార్చుతున్నానేమో
అనిన్ని భయపడుతున్నాను.

## ౧౩ పర్వము.

మూడవ సారి నేను మీ యొద్దికి వస్తున్నాను.
ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాటయు
౨ న్ను స్థిరపరచబడును. నేను మునుపు చెప్పి రెం
డవ మారు మీ యొద్ద వున్నప్పుడు యేలాగో
ఆలాగే యిప్పుడు నేను దూరముగా వుండి మును
పు పాపము చేసిన వారికిన్ని మిగిలిన వారికందరి
కిన్ని ముందు తెలిపేదేమంటే నేను తిరిగి వచ్చినట్ట
౩ యితే శిక్షించక విడువను యెందుకంటే మీరు
యేసు క్రీస్తు నాలో మాట్లాడుటకు సాక్ష్యము
అడుగుతున్నారు. ఆయన మీ యెడల బలహీ
నుడు కాడు అయితే మీ యందు శక్తిమంతుడై
యున్నాడు యెందుకంటే ఆయన బలహీనతవల్ల ౪
శిలువవేయబడెను అయితే దేవుని శక్తివల్ల బ్రతుకు
తున్నాడు. అటువలె మేమున్ను ఆయన యందు
బలహీనులమైనప్పటికిన్ని మీ యెడల దేవుని శక్తి
వల్ల ఆయనతో కూడా బ్రతుకుదుము. మీరు ౫
విశ్వాసమందు వున్నారేమో మిమ్మును మీరే శోధం
చుకొనండి మిమ్మును మీరే పరీక్షించుకొనండి. మీ
రు పరీక్షకు నిలువనివారై యుండకపోతే యేసు
క్రీస్తు మీలో వున్నాడని మిమ్మును మీరే యెరు
గరా. అయితే మేము పరీక్షకు నిలువని వారము ౬
కామని మీరు యెరుగుదురని నిరీక్షిస్తున్నాను.
ఇప్పుడు మీరు యే దుష్కార్యమైనా చేయకుండు ౭
టకు దేవుని గూర్చి ప్రార్థిస్తున్నాను—మేము పరీ
క్షితులమై కనుబడే నిమిత్తము కాదు అయితే మేము
పరీక్షకు నిలువని వారమైనట్టు వున్నప్పటికిన్ని
మీరు యుక్తముగా చేసే నిమిత్తమే యెందుకంటే ౮
మేము సత్యము కొరకే గాని సత్యమునకు విరోధ
ముగా యేమిన్ని చేయ నేరము యెందుకంటే ౯
మేము బలహీనులమున్ను మీరు బలవంతులునైన్ని
యుండేటప్పుడు సంతోషపడుతున్నాము. అయి
తే దీని కొరకు అనగా మీ సంపూర్ణత కొరకు*
ప్రార్థిస్తున్నాము. కాబట్టి నాశము కొరకు గాక ౧౦
క్షేమాభివృద్ధి కొరకే ప్రభువు నాకు యిచ్చిన అధి
కారము చొప్పున నేను మీ యొద్ద వుండి (మీ
యెడల) కఠినముగా జరిగించకుండే నిమిత్తము దూ
రముగా వుండి వీటిని వ్రాస్తున్నాను.
తుదకు సహోదరులారా మీరు సంతోషిం ౧౧
చండి సంపూర్ణులై యుండండి. ఆదరణ పొం
దండి. యేకమనస్సు గలవారై యుండండి.
సమాధానముగా వుండండి. అప్పుడు ప్రేమ
సమాధానముల దేవుడు మీకు తోడై యుండును.
పరిశుద్ధమైన ముద్దుతో వొకని వొకడు కౌగిలించు ౧౨
కొనండి. పరిశుద్ధులందరు మిమ్మును కౌగిలించు ౧౩
కొంటున్నారు. ప్రభువైన యేసు క్రీస్తుయొక్క ౧౪
కృపయున్ను దేవునియొక్క ప్రేమయున్ను పరిశు
ద్ధాత్మయొక్క సహవాసమున్ను మీ అందరికిన్ని
తోడై యుండును గాక. ఆమేన్.

* లేక, కుదురుబాటు కొరకు.

# THE EPISTLE TO THE GALATIANS.

అపొస్తలైన పౌలు

# గలతియలో వున్న సంఘములకు పంపిన వుత్తరము.

## ౧ పర్వము.

మనుష్యుల యొద్దనుంచియైనా మనుష్యుని చేత
నైనా కాక యేసు క్రీస్తు చేతనున్ను ఆయనను
చనిపోయిన వారిలోనుంచి లేపిన తండ్రియైన
దేవుని చేతనున్ను అపొస్తలైన పౌలున్ను నాతో
౨ కూడా వున్న సహోదరులందరున్ను గలతియలో
వున్న సంఘములకు—
౩ మన తండ్రియైన దేవునివల్లనున్ను మన ప్రభువైన
యేసు క్రీస్తువల్లనున్ను మీకు కృపయున్ను సమా
౪ ధానమున్ను కలుగును గాక. ఆయన మన తండ్రి
యైన దేవుని యిష్ట ప్రకారము ప్రస్తుతమందున్న
యీ చెడ్డ లోకమునుంచి మనలను తప్పించుటకు
మన పాపములను గూర్చి తన్ను అప్పగించెను.
౫ ఆయనకు యుగ యుగములకున్ను మహిమ కలు
గును గాక. ఆమేన్
౬ మిమ్మును క్రీస్తు కృపయందు పిలిచిన వాని*
యొద్దనుంచి వేరే సువార్తకు మీరు యింత త్వరి
తముగా మళ్లుకొంటిరని ఆశ్చర్యపడుతున్నాను.
౭ అది మరి యొకటి కాదు అయితే మిమ్మును కలత
పరుస్తూ క్రీస్తు సువార్తను చెరుపుటకు కోరే వారు
౮ కొందరు వున్నారు. అయితే మేము మీకు ప్రక
టించిన సువార్తకంటే వేరొకటి మేమైనా ఆకా
శపు దూతయైనా మీకు ప్రకటించినట్టయితే అతడు
౯ శపించబడిన వాడవును గాక. మేము మును పు
చెప్పిన ప్రకారము యిప్పుడున్ను మళ్లీ చెప్పుతు
న్నాను—మీరు అంగీకరించిన సువార్త కంటే
యెవడైనా మీకు వేరొకటి ప్రకటించినట్టయితే
౧౦ శపించబడినవాడవును గాక యెందుకంటే యిప్పు
డు నేను మనుష్యులను అనుకూలపరుచుకొంటు
న్నానా లేక దేవుని అనుకూలపరుచుకొంటున్నా
నా నేను మనుష్యులను సంతోష పరుచుకొనుటకు
వెతుకుతున్నానా యెందుకంటే నేను యింకా
మనుష్యులను సంతోషపరుచుకొన్నట్టయితే క్రీస్తు
సేవకుడనై యుండను.

అయితే సహోదరులారా నావల్ల ప్రకటించ ౧౧
బడిన సువార్త మనుష్యుని ప్రకారమైనది కాదని
మీకు తెలియ చెప్పుతున్నాను యెందుకంటే యేసు ౧౨
క్రీస్తు బయలుపరుచుట వల్లనే గాని మనుష్యుని
వల్ల అది నాకున్ను ప్రాప్తించ లేదు—బోధించబడ
లేదు యెందుకంటే పూర్వమందు యూదుడనై ౧౩
యున్నప్పుడు నేను దేవుని సంఘమును అత్యధిక
ముగా తరిమి దాని పాడుచేస్తూ నా పిత్రుల పరం
పరాగతబోధ యందు అత్యధికమైన ఆసక్తి గలవా ౧౪
డనై నా దేశస్థులలో నా సమానవయస్కులైన
అనేకుల కంటే యూదుల మతమందు పరిశ్రమ
చేసితినని నా నడువడిని గురించి వింటిరి. అయితే ౧౫
నా తల్లి గర్భమునుంచి నన్ను యేర్పరిచి తన కృప
వల్ల పిలిచిన దేవుడు నేను అన్యజనులలో తన కుమా
రుని ప్రకటించే కొరకు ఆయనను నాలో బయలు
పరుచుటకు అనుగ్రహించినప్పుడు వెంటనే మాంస ౧౬
రక్తములతో నేను ఆలోచించుకొన లేదు. మరి ౧౭
న్ని నాకంటే ముందుగా అపొస్తలులైన వారియొ
ద్దకి యెరూశలేముకు వెళ్లలేదు అయితే అరబ్బీ
దేశములోకి వెళ్లిన తరువాత దమస్కులోకి తిరిగీ
వచ్చితిని. అంతట మూడు సంవత్సరములైన ౧౮
తరువాత పేతురు పరిచయము చేసుకొనుటకు యె
రూశలేముకు తిరిగీ వచ్చి ఆయనతో కూడా పది
హేను దినములు వుంటిని. అయితే నేను ప్రభు ౧౯

* లేక, కృపవల్ల పిలిచిన క్రీస్తు.

వుయొక్క సహోదరుడైన యాకోబునే గాని
అపొస్తలులలో మరి యెవనినిన్ని చూడ లేదు.
౨౦ నేను మీకు వ్రాస్తున్న వాటి విషయమై యిదుగో
దేవుని యెదుట అబద్ధములాడను.
౨౧ తరువాత సురియా కిలికియా ప్రాంతములలోకి
వచ్చితిని. అయితే క్రీస్తు యందున్న యూదై
౨౨ య సంఘములతో నాకు ముఖపరిచయము లేదు.
౨౩ అయితే—మునుపు మనలను హింసపెట్టిన వాడు
తాను పూర్వమందు పాడుచేస్తూ వున్న సువార్తా
విశ్వాసము ప్రకటిస్తున్నాడనే సంగతి మాత్రమే
౨౪ వింటూ వుండిరి. అప్పుడు వారు నాయందు
దేవుని మహిమపరిచిరి.

## ౨ పర్వము.

అంతట పదునాలుగు సంవత్సరములైన తరు
వాత తీతును వెంటబెట్టుకొని బర్నబాతో కూడా
౨ యెరూశలేముకు తిరిగీ వెళ్లితిని. అయితే నేను
దేవాదేశమువల్ల వెళ్లి అన్యజనులలో నేను ప్రక
టిస్తున్న సువార్తను వారికి వివరించితిని. అయితే
నా పరుగు వ్యర్థమైనదేమో లేక వ్యర్థమవునే
మో అని యెన్నికైన వారితో ప్రత్యేకముగా వివ
౩ రించితిని. అయినప్పటికిన్ని నాతో కూడా వున్న
హెల్లేనీయుడైన తీతైనా సున్నతి పొందుటకు బల
౪ వంతము చేయబడలేదు. అయితే మనలను దాసు
లుగా చేసుకొనే కొరకు క్రీస్తు యేసువల్ల మనకు
మన విడుదలను వేగుచూచుటకు రహస్యముగా
చేర్చబడి యేమరిపాటుగా ప్రవేశించిన అన్యత
౫ సహోదరుల నిమిత్తమే (వెళ్లితిని.) సువార్తా
సత్యము మీ మధ్యను నిలిచే నిమిత్తము మేము
వారికి వొక గడియయైనా (ఆలాగు) లోబడుటకు
వొప్పుకొనలేదు.
౬ అయితే యెన్నికైన వారివల్ల—వారు యేపాటి
వారైనా నాకు అక్కర లేదు దేవుడు యెవరి
యెడలనున్ను పక్షపాతము చేయడు యెందుకంటే
యెన్నికైనవారు నాకు యేమిన్ని ఆనతివ్వలేదు.
౭ అంతేకాకుండా సున్నతి గలవారి కొరకైన సువార్త
పేతురుకు యేలాగో ఆలాగు సున్నతి లేనివారి
కొరకైనది నాకున్ను అప్పగించబడెనని వారు చూ
౮ చినప్పుడు—యెందుకంటే సున్నతి గలవారి కొరకు
అపొస్తలవుటకు పేతురుకు సామర్థ్యము పుట్టిం
చిన వాడే అన్యజనుల కొరకు నాకున్ను సామ
౯ ర్థ్యము పుట్టించెను—మరిన్ని వారు నాకు యివ్వ
బడిన కృపను తెలుసుకొన్నప్పుడు స్తంభములని
యెంచబడిన యాకోబున్ను కేఫాయున్ను యోహా
నున్ను మేము అన్యజనుల యొద్దికిన్ని తాము సున్నతి
గలవారి యొద్దికిన్ని (వెళ్ల) వలెనని నాకున్ను
బర్నబాకున్ను సహవాసపు కుడిచేతులను యిచ్చిరి.
మేము బీదలను జ్ఞాపకము చేసుకొన వలెనని మా ౧౦
త్రమే కోరిరి. నేనున్ను ఆలాగున చేయుటకు
ఆతురపడి యుంటిని.
అయితే కేఫా అంతియొఖయియకు వచ్చినప్పు ౧౧
డు నేను ముఖాముఖిగా ఆయనను యెదిరించితిని
యెందుకంటే ఆయన నిందించబడెను. యెందు ౧౨
కంటే యాకోబు యొద్దనుంచి కొందరు రాక ము
నుపు అన్యజనులతో భోజనము చేస్తూ వుండెను.
అయితే వారు వచ్చినప్పుడు ఆయన సున్నతి గల
వారికి భయపడి యెడబాసి వేరే వుండెను. తక్కిన ౧౩
యూదులున్ను ఆయనతో మాయవేషము వేసుకొ
నిరి గనుక బర్నబా కూడా వారి వేషధారణమువల్ల
కొంచుపోబడెను.
అయితే వారు సువార్తా సత్యము చొప్పున ౧౪
సరిగా నడుచుకొన లేదని నేను చూచినప్పుడు అం
దరి యెదుట కేఫాతో నేను చెప్పినదేమంటే—
నీవు యూదుడవై యుండి యూదుల వలె కాక
అన్యజనుల వలెనే జీవించినట్టయితే అన్యజనులు
యూదుల వలె వుండుటకు బలవంతము చేయడ
మెందుకు. మనము సహజమువల్ల యూదులమై ౧౫
అన్యజనులలో పాపులము కాకపోయినప్పటికిన్ని
మనుష్యుడు యేసుక్రీస్తు విశ్వాసమువల్లనే గాని
ఆజ్ఞాప్రమాణ క్రియల మూలముగా నీతిమంతుడని ౧౬
తీర్చబడడనేది యెరిగి మనమున్ను ఆజ్ఞాప్రమాణ
క్రియల మూలము కాక క్రీస్తు విశ్వాసమూలముగా
నీతిమంతులమని తీర్చబడుటకు యేసుక్రీస్తుయందు
విశ్వాసముంచి యున్నాము యెందుకంటే ఆజ్ఞా
ప్రమాణ క్రియల మూలముగా యే మాంస ధారి
యున్ను నీతిమంతుడని తీర్చబడడు. అయితే ౧౭
మనము క్రీస్తుయందు నీతిమంతులమని తీర్చబడు
టకు వెతుకుతూ వున్నప్పుడు మనమున్ను పాపు
లమై కనుబడినట్టయితే ఆ పక్షమందు క్రీస్తు గదా
పాపముయొక్క సేవకుడై యున్నాడు. ఆ వూహ ౧౮
కూడదు యెందుకంటే నేను విరగదీసిన వాటినే
తిరిగీ కట్టినట్టయితే నాకు నేనే అపరాధినని అగు
పరుచుకొందును. నేనైతే దేవుని గూర్చి జీవించే ౧౯
నిమిత్తము ఆజ్ఞాప్రమాణమువల్ల ఆజ్ఞాప్రమాణ విష
యమై చనిపోతిని. నేను క్రీస్తుతో శిలువవేయ ౨౦
బడితిని అయితే జీవిస్తున్నవాడను యికను నేను
కాను అయితే క్రీస్తు నాలో జీవిస్తున్నాడు.
మరిన్ని నేను యిప్పుడు మాంసమందు జీవించుట
విషయమైతే నన్ను ప్రేమించి నా కొరకు తన్ను

అప్పగించిన దేవుని కుమారుని విశ్వాసమందు జీవి
౨౧ స్తున్నాను. నేను దేవుని కృపను నిరాకరించను
యెందుకంటే నీతిమత్వము అజ్ఞాప్రమాణము వల్ల
నైతే ఆ పక్షమందు క్రీస్తు వూరకనే చనిపోయెను.

## 3 పర్వము.

ఓ అవివేకులైన గలతీయులారా శిలువ వేయ
బడిన యేసు క్రీస్తు యెవరి కన్నుల యెదుట
మునుపు మీ మధ్యమందు విశద పరచబడెనో ఆ
మిమ్మును సత్యమునకు అవిధేయులవుటకు యెవడు
౨ భ్రమపెట్టెను. ఇది మాత్రమే మీవల్ల తెలుసు
కొనుటకు కోరుతున్నాను యేదంటే—అజ్ఞా ప్ర
మాణ క్రియలవల్ల ఆత్మను పొందితిరా లేక విశ్వాస
3 శ్రవణము వల్లనా.* మీరు యింత అవివేకులై
యున్నారా. ఆత్మను మొదలుబెట్టి యిప్పుడు
మాంసమున సంపూర్తి చేసుకొంటున్నారా.
౪ వ్యర్థముగానే యివన్నిన్ని అనుభవించితిరా—
౫ ఆ పక్షమందు వ్యర్థమే గదా కాబట్టి ఆత్మను
మీకు యిచ్చి మీలో అద్భుతములను చేసే వాడు
అజ్ఞాప్రమాణ క్రియల వల్లనా లేక విశ్వాస శ్రవ
౬ ణము వల్లనా* (అలాగుచేస్తున్నాడు).—అబ్రాహా
ము దేవుని విశ్వసించినప్పుడు అది ఆయనకు నీతి
౭ నిమిత్తము యెంచబడిన ప్రకారమైనదే. కాబట్టి
విశ్వాసమూలమైనవారే అబ్రాహాముయొక్క పిల్లలై
౮ యున్నారని తెలుసుకొనండి. మరిన్ని దేవుడు
విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులగా
తీర్చునని లేఖనము ముందుగా చూచి—నీ యందు
అన్యజనులందరు ఆశీర్వదించబడుదురని అబ్రాహా
౯ ముకు సువర్తమానము ముందు తెలిపెను. కాబట్టి
విశ్వాసమూలమైనవారే విశ్వాసముగల అబ్రాహా
ముతో ఆశీర్వదించబడుదురు.
౧౦ మరిన్ని అజ్ఞాప్రమాణ క్రియల మూలమైన
వారందరున్ను శాపము కింద వున్నారు యెందు
కంటే—అజ్ఞాప్రమాణ గ్రంథమందు వ్రాయబడిన
వన్నిన్ని చేయుటకు వాటి యందు నిలువని ప్రతి
వాడున్ను శాపగ్రస్తుడని వ్రాయబడి యున్నది.
౧౧ అయితే అజ్ఞాప్రమాణమందు యెవడున్ను దేవుని
యెదుట నీతిమంతుడని తీర్చబడడనేది పరిష్కా
రమే యెందుకంటే—విశ్వాసమూలముగా† నీతి
౧౨ మంతుడు జీవించును. అయితే అజ్ఞా ప్రమాణము
విశ్వాసమూలము కాదు గాని—వాటిని చేసేవాడు
౧౩ అందులో జీవించును. అబ్రాహాము యొక్క
ఆశీర్వచనము యేసు క్రీస్తు యందు అన్యజనులకు
కలుగుటకు—మనము ఆత్మను గూర్చిన వాగ్దత్తము ౧౪
విశ్వాసమువల్ల పొందుటకు క్రీస్తు మా కొరకు
శాపగ్రస్తుడై మమ్మును అజ్ఞాప్రమాణ శాపమునుంచి
క్రయమిచ్చి తప్పించెను. యెందుకంటే—మాను
మీద వ్రేలాడిన ప్రతివాడున్ను శాపగ్రస్తుడని
వ్రాయబడి యున్నది.
సహోదరులారా—మనుష్యుని వలె పలుకుతు ౧౫
న్నాను—మనుష్యుని నిబంధన అయినప్పటికీ నిర్ణ
యించబడినట్టయితే యెవడున్ను దాని కొట్టివే
యడు దానికి మరేమిన్ని కలపడు. అయితే అబ్రా ౧౬
హాముకున్ను ఆయన సంతానమునకున్ను వాగ్దత్త
ములు చేయబడెను. ఆయన అనేకులను గూర్చి
నట్టు—సంతానములకున్ను అని చెప్పక వొకని
గూర్చినట్టు—నీ సంతానమునకున్ను అనెను. ఈ ౧౭
యన క్రీస్తు. అయితే నేను చెప్పేది యేమంటే—
ఆ వాగ్దత్తమును వ్యర్థము చేయుటకు పూర్వ
మందు దేవునివల్ల క్రీస్తు విషయమై నిర్ణయించ
బడిన నిబంధనను నన్నూట ముప్పై సంవత్సరము
లైన తరువాత కలిగిన అజ్ఞాప్రమాణము కొట్టివేయ
నేరదు యెందుకంటే ఆ స్వాస్థ్యము అజ్ఞాప్రమాణ ౧౮
మూలమైనదైతే యికను వాగ్దత్త మూలమైనదికాదు.
అయితే దేవుడు అబ్రాహాముకు వాగ్దత్తము వల్లనే
దాని అనుగ్రహించెను.
అలాగైతే అజ్ఞాప్రమాణము యెందుకు. అది ౧౯
అతిక్రమముల నిమిత్తము కూర్చబడెను. యెవని
విషయమై ఆ వాగ్దత్తము చేయబడెనో ఆ సంతా
నము వచ్చే పర్యంతమున్ను అది మధ్యవర్తి
చేత దూతల ద్వారా యేర్పరచబడెను. అయితే ౨౦
మధ్యవర్తి వొకని వాడు కాడు అయితే దేవుడు
వొక్కడై యున్నాడు.
కాబట్టి అజ్ఞాప్రమాణము దేవుని వాగ్దత్తము ౨౧
లకు విరోధమైనదా. ఆ వూహ కూడదు. యెం
దుకంటే జీవింప చేయుటకు శక్తి గల అజ్ఞాప్రమా
ణము యివ్వబడినట్టయితే వాస్తవముగా నీతి మత్వ
ము అజ్ఞాప్రమాణ మూలముగా వుండును. అయి ౨౨
తే యేసు క్రీస్తు విశ్వాసమూలమైన వాగ్దత్తము
విశ్వసించే వారికి యివ్వబడే కొరకు లేఖనము అం
దరినిన్ని యేకముగా పాపము కింద మూసి పెట్టె
ను. అయితే ఆ విశ్వాసము రాక మునుపు మేము ౨౩
బయిలుపరచబడబోయే విశ్వాస పర్యంతమున్ను
మూయబడి దుర్గములో వున్నట్టు అజ్ఞాప్రమాణ
ము కింద వేయబడితిమి.

* లేక, వినిపించబడుట వల్లనా. † లేక, మూలమైన.

౨౪ కాబట్టి మేము విశ్వాసమూలముగా నీతిమంతుల
మని తీర్చబడుటకు ఆజ్ఞాప్రమాణము క్రీస్తు పర్యం
తమున్ను* మాకు బాలశిక్షకుని వలె యుండెను.
౨౫ అయితే ఆ విశ్వాసము వచ్చిన తరువాత యికను
౨౬ ఆ బాలశిక్షకుని కింద వుండము యెందుకంటే
క్రీస్తు యేసు యందు విశ్వాసమువల్ల మీరందరు
౨౭ న్ను దేవుని పిల్లలై యున్నారు యెందుకంటే మీ
లో క్రీస్తుకు స్నానము పొందిన వారెవరో వారు
౨౮ క్రీస్తును ధరించుకొనిరి. ఇందులో యూదుడని
హెల్లేనీయుడని లేదు దాసుడని స్వతంత్రుడని
లేదు మొగవాడని ఆడుదని లేదు యెందుకంటే
మీరందరున్ను క్రీస్తు యేసులో యేకముగా వున్నా
౨౯ రు. అయితే మీరు క్రీస్తు వారైతే ఆ పక్షమందు
అబ్రాహాముయొక్క సంతానమై వాగ్దత్తము చొ
ప్పున బాధ్యులై యున్నారు.

౪ పర్వము.

మరిన్ని నేను చెప్పేది యేమంటే బాధ్యుడు
అన్నిటికిన్ని కర్తయై యున్నప్పటికిన్ని బాలుడై యు
న్నంత కాలము అతనికిన్ని దాసునికిన్ని యే భేద
౨ మున్ను లేదు. తండ్రిచేత ముందు నిర్ణయించ
బడిన దినము పర్యంతమున్ను పాలకులకున్ను గృహ
౩ నిర్వాహకులకున్ను లోబడి యుండును. అటు
వలె మేమున్ను బాలురమై యున్నప్పుడు యీ
లోకపు మూల పాఠములకు లోబడిన దాసులమై
౪ యుంటిమి. అయితే కాలపు పరిపూర్ణత వచ్చి
౫ నప్పుడు మనము కుమారస్థితి పొందుటకు దేవుడు
ఆజ్ఞాప్రమాణము కింద వుండే వారిని క్రయమిచ్చి
తప్పించే కొరకు స్త్రీనుంచి పుట్టి ఆజ్ఞాప్రమాణము
౬ కింద పుట్టిన తన కుమారుని పంపెను. మరిన్ని
మీరు కుమారులై యున్నందున అబ్బా తండ్రీ†
అని మొరబెట్టే తన కుమారుని ఆత్మను మీ హృద
౭ యము లోకి పంపెను. కాబట్టి యికను నీవు
కుమారుడవే గాని దాసుడవు కావు. మరిన్ని
కుమారుడవైతే క్రీస్తు ద్వారా దేవుని బాధ్యుడవై
యున్నావు.
౮ అయినప్పటికిన్ని అప్పుడు మీరు దేవుని యెరు
గక సహజముగా వుండని దేవుండ్లకు దాసులై
౯ యుంటిరి. అయితే యిప్పుడు మీరు దేవుని
తెలుసుకొని—విశేషముగా దేవునిచేత తెలియబడి-
మీరు వేటికి మునుపటి వలె తిరిగీ దాసులైయుండ
కోరుతున్నారో ఆ బలహీనమైనటువంటిన్ని అర్థ
హీనమైనటువంటిన్ని మూలపాఠముల తట్టు తిరిగీ
యేలాగు తిరుగుతున్నారు. మీరు దినములనున్న ౧౦
మాసములనున్ను కాలములనున్ను సంవత్సరముల
నున్ను ఆచరిస్తున్నారు. వ్యర్థముగా మీ యె ౧౧
డల కష్టపడితినేమో అని మిమ్మును గూర్చి భయ
పడుతున్నాను.
సహోదరులారా మీరు నా వలె యుండం ౧౨
డని మిమ్మును వేడుకొంటున్నాను యెందుకంటే
నేను మీవలె యున్నాను. మీరు నాకు హాని
చేయలేదు. మొదట నేను శరీర బలహీనతవల్ల ౧౩
సువార్తను మీకు ప్రకటించితినని మీరు యెరుగు
దురు. అప్పుడు నా శరీరములో వున్న నా శోధ ౧౪
నను తృణీకరించడమైనా నిర్లక్ష్యపెట్టడమైనా లేదు
అయితే దేవుని దూతను వలె—క్రీస్తు యేసును వలె
నన్ను అంగీకరించితిరి. కాబట్టి మీరు చెప్పుకొ ౧౫
నిన భాగ్యము యేమిటి యెందుకంటే శక్యమైతే
మీ కండ్లను వూడదీసి నాకు యిచ్చివేతురని మీకు
సాక్షినై యున్నాను. కాబట్టి నేను మీతో నిజ ౧౬
మాడి మీ శత్రువునైతినా. వారు మిమ్మును అ ౧౭
యుక్తమైన ఆసక్తితో వెతుకుతున్నారు. మరేమి
లేదు అయితే మీరు వారిని ఆసక్తితో వెతికే కొ
రకు మిమ్మును వెలివేయ కోరుతున్నారు. అయితే ౧౮
నేను మీయొద్ద వున్నప్పుడే కాక యెల్లప్పుడున్ను
యుక్తమైన దాని విషయమై ఆసక్తితో వెతకబడుట
యుక్తమే. క్రీస్తు స్వరూపము మీలో పుట్టే ౧౯
పర్యంతమున్ను తిరిగీ నాకు ప్రసవవేదనలు కలుగ
చేసే నా పిల్లలారా యిప్పుడు మీ మధ్యనువుండి ౨౦
నా శబ్దము మార్చ కోరుదును యెందుకంటే
మిమ్మును గూర్చి కలవరపడుతున్నాను.
ఆజ్ఞాప్రమాణమునకు లోబడి యుండ కోరే ౨౧
వారలారా మీరు ఆజ్ఞాప్రమాణమును విన లేదా
నాతో చెప్పండి యెందుకంటే అబ్రాహామునకు ౨౨
దాసినుంచి వొకడున్ను స్వతంత్రురాలినుంచి వొక
డున్ను యిద్దరు కుమారులు కలిగిరి. అయితే దాసి ౨౩
నుంచి పుట్టిన వాడు మాంసము చొప్పున పుట్టెను.
స్వతంత్రురాలినుంచి పుట్టిన వాడు వాగ్దత్తమువల్ల
పుట్టెను. ఇవి రూపకార్థముగా చెప్పబడుతు
న్నవి. యేలాగంటే—యివి రెండు నిబంధనలై ౨౪
యున్నవి. దాస్యము కొరకు కనే వొకటి సీనా
కొండనుంచి కలిగెను. ఇది హాగరు. అయితే ౨౫
యీ హాగరనేది అరబ్బీలో వున్న సీనా కొండ.
మరిన్ని అది‡ యిప్పటి యెరూశలేముకు సరిపడి

* లేక, యెద్దికి. † లేక, మా తండ్రీ. ‡ లేక, ఆమె.

యున్నది. యెందుకంటే అది దాని పిల్లలతో
౨౬ దాస్యములో వున్నది. అయితే పైనున్న యెరూ
శలేము స్వతంత్రముగా వున్నది. అది మనకంద
రికి తల్లియైయున్నది.
౨౭ యేలాగంటే—కనని గొడ్రాలా సంతోషించు
ము ప్రసవ వేదనపడనిదానా కంఠమెత్తి కేకలు
వేయుము యెందుకంటే పెనిమిటి గలదాని కంటే
యేకాంగిని పిల్లలు బహువిస్తారముగా వున్నారని
౨౮ వ్రాయబడి యున్నది. అయితే సహోదరులా
రా ఈసాకువలె మనము వాగ్దత్తపు పిల్లలమై యు
౨౯ న్నాము. అయినప్పటికిన్ని అప్పుడు మాంసము
చొప్పున పుట్టిన వాడు ఆత్మ చొప్పున పుట్టినవాని
యేలాగు హింసపెట్టెనో యిప్పుడున్ను అలాగే
౩౦ వున్నది. అయితే లేఖనము యేమి చెప్పుతున్నది-
దాసినిన్ని ఆమెయొక్క కుమారునిన్ని వెకిలోలి
వేయుము యెందుకంటే దాసి కుమారుడు స్వతం
త్రురాలి కుమారునితో స్వాస్థ్యము పొందడు.*
౩౧ కాబట్టి సహోదరులారా మనము స్వతంత్రు
రాలి కుమారులమేగాని దాసి వారము కాము.

## ౫ పర్వము.

కాబట్టి క్రీస్తు మనలను విడిపించిన విడుదలలో
మీరు నిలిచి మళ్లీ దాస్యపు కాడికి కట్టబడకండి
౨ ఇదుగో మీరు సున్నతి పొందుతూ వుంటే
క్రీస్తు మీకు నిష్ప్రయోజనముగా వుండుననిపౌలు
౩ అనే నేను మీతో చెప్పుతున్నాను. మరిన్ని ఆ
జ్ఞాప్రమాణము యావత్తున్ను గైకొనుటకు ఋణస్థు
డవై యున్నావని సున్నతి పొందే ప్రతి మనుష్యుని
౪ కిన్ని నేను మళ్లీ సాక్ష్యమిస్తున్నాను. మీలో
యెవరు ఆజ్ఞాప్రమాణమందు నీతిమంతులని తీర్చ
బడుదురో వారు క్రీస్తును యెడబాసి వ్యర్థులైరి
౫ కృపను తప్పిపోయిరి. యెందుకంటే మేము ఆత్మ
వల్ల విశ్వాస మూలముగా నీతియొక్క నిరీక్షణ
౬ కొరకు యెదురుచూస్తున్నాము యెందుకంటే ప్రే
మను పుట్టించే † విశ్వాసమే గాని సున్నతియైనా
అసున్నతియైనా యేసు క్రీస్తులో యే మాత్ర
మున్ను పనికిరాదు.
౭ మీరు బాగా పరుగెత్తుతూ వుంటిరి. మీరు
సత్యమునకు విధేయులు కాకుండా మిమ్మును యెవ
౮ డు అడ్డుకొనెను. ఈ ప్రేరేపణ మిమ్మును పిలిచే
౯ వానివల్ల కలుగ లేదు. పులిసిన కొంచెము పిండి
ముద్దంతా పులియ చేయును. మీరు యెంత మాత్ర ౧౦
మున్ను వేరుగా తలంచుకొనరని ప్రభువు యందు
మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముకొంటున్నాను.
అయితే మిమ్మును కలతపెట్టే వాడు యెవడైనప్పటి
కిన్ని తన తీర్పును భరించును. మరిన్ని సహో ౧౧
దరులారా నేను సున్నతి (కావలెనని) యింకా
ప్రకటిస్తూ వున్నట్టయితే నేను యింకా తరుమబ
డుట యెందుకు. ఆలాగైతే శిలువయొక్క ఆతం
కము కొట్టివేయబడును. మిమ్మును కలతపెట్టే ౧౨
వారు తమ్మును ఛేదించుకొనుటకున్ను కోరుదును.
ఎందుకంటే సహోదరులారా మీరు విడుదల ౧౩
లోకి పిలువబడితిరి. అయితే వొకటి—ఆ విడుద
లను మాంసము కొరకు హేతువు చేసుకొనక ప్రే
మవల్ల వొకనికి వొకడు దాసులై యుండండి యెం ౧౪
దుకంటే ఆజ్ఞాప్రమాణమంతా—నీ వలె నీ పొరు
గువాని ప్రేమించుమనే వొక్క వాక్యమందు సం
పూర్తియై యున్నది. అయితే మీరు వొకని ౧౫
వొకడు కరిచి భక్షించినట్టయితే మీరు వొకనివల్ల
వొకడు బొత్తిగా నశింతురేమో చూచుకొనండి.
అయితే నేను చెప్పేది యేమంటే ఆత్మవల్ల నడు ౧౬
చుకొనండి అప్పుడు మీరు మాంసముయొక్క అపే
క్షను నెరవేర్చరు యెందుకంటే మాంసము ఆత్మ ౧౭
కున్ను ఆత్మ మాంసమునకున్ను విరోధముగా అపే
క్షించును. మీరు వేటిని యిచ్ఛయింతురో వా
టిని చేయక వుండే కొరకు యివి వొక దానికొకటి
వ్యతిరిక్తముగా వున్నవి. అయితే మీరు ఆత్మ వల్ల ౧౮
నడిపించబడినట్టయితే ఆజ్ఞాప్రమాణము కింద వుం
డరు. అయితే మాంసపు కార్యములు స్పష్టమై ౧౯
నవై యున్నవి. అవి యేవంటే—వ్యభిచారము
వేశ్యాగమనము అపవిత్రత కామాతురత విగ్రహా
రాధన అభిచారము ద్వేషములు వివాదము మత్స ౨౦
రములు క్రోధములు స్వార్థ ప్రయత్నములు ద్రో
హకూటములు విమతములు అసూయలు నరహత్య ౨౧
లు మత్తతలు సంభ్రమములు‡ యిటువంటివి. వీటిని
గురించి నేను మునుపున్ను చెప్పిన ప్రకారము యి
టువంటి వాటిని చేసేవారు దేవుని రాజ్యమును
స్వతంత్రించుకొనరని మీతో ముందుగా చెప్పు
తున్నాను.
అయితే ఆత్మ ఫలములు యేవంటే ప్రేమ సం ౨౨
తోషము సమాధానము దీర్ఘశాంతము మృదు
త్వము మంచితనము విశ్వాసము సాత్వికము ఆశా

* లేక, బాధ్యుడై యుండడు. † లేక, ప్రేమార్థముగా జరిగించే.
‡ లేక, తిని తాగి తుల్లుటలు.

౨౩ నిగ్రహము. ఇటువంటి వాటికి విరోధమైన ఆజ్ఞ
౨౪ యేదిన్ని లేదు. మరిన్ని క్రీస్తు వారు యిచ్ఛలతో
నున్ను ఆశలతోనున్ను మాంసమును శిలువవేసి
యున్నారు.
౨౫ మనము ఆత్మవల్ల జీవించినట్టయితే ఆత్మవల్ల నడు
౨౬ చుకొంటున్ను వుండాము. ఒకని వొకడు వివా
దమునకు రేపుతూ వొకనియందు ఒకడు అసూయ
పడుతూ వ్యర్థకీర్తికాములమై యుండక వుండాము.

## ౬ పర్వము.

సహోదరులారా వొక మనుష్యుడు యే తప్పి
తములోనైనా చిక్కుబడినప్పటికిన్ని ఆత్మ సంబం
ధులైన మీరు—నీవున్ను శోధించబడుదువేమో అని
నీకున్ను నీవే చూచుకొని సాత్వికమైన మనస్సుతో
౨ అటువంటివాని కుదర్చండి. వొకని భారములను
వొకడు మోసుకొని యీలాగు క్రీస్తుయొక్క
౩ ఆజ్ఞను బాగా నెరవేర్చండి యెందుకంటే యెవ
డైనా తన్ను గొప్పగా యెంచుకొన్నట్టయితే నట్టి
౪ వాడై తనకు తానే మోసపరుచుకొనును. అయితే
ప్రతివాడున్ను తన కార్యమును పరీక్షించవలెను
అప్పుడు యితరుని యెడల కాక తన యెడల మా
౫ త్రమే అతనికి వుత్సాహము* కలుగును. యెందు
కంటే ప్రతివాడున్ను తన బరువు తానే మోసు
కొనును.
౬ మరిన్ని వాక్యమును బోధపరచబడే వాడు
బోధపరిచే వానికి మంచి పదార్థములన్నిటిలో
౭ భాగమివ్వవలెను. మోసపోకండి దేవుడు వెక్కి
రించబడేది లేదు. మనుష్యుడు యేమి విత్తునో
౮ ఆ పంటనే కోసును యేలాగంటే తన మాంస
మందు† విత్తేవాడు మాంసములోనుంచి కుళ్లనే
పంట కోసును. ఆత్మ యందు విత్తేవాడు ఆత్మలో
నుంచి నిత్యజీవమనే పంట కోసును.

మరిన్ని మనము విసుకక మేలు చేస్తూ వుం ౯
దాము. యెందుకంటే మనము అలసటపడక
వుంటే తగిన సమయమందు పంటకోతుము గనుక
యిప్పుడు మనకు సమయము కలిగినప్పుడు అందరి ౧౦
యెడలనున్ను విశేషముగా విశ్వాస సంబంధుల యె
డలనున్ను మేలు చేతాము.

నా చేతితో మీకు యేపాటి అక్షరములతో ౧౧
వ్రాసితినో చూడండి.

మాంసమందు చక్కగా అగుపడ కోరే వారె ౧౨
వరో వారు క్రీస్తుయొక్క శిలువవల్ల తరముబడక
వుండేకొరకు మాత్రమే మిమ్మును సున్నతి పొందు
టకు బలవంతము చేస్తున్నారు యెందుకంటే సున్న ౧౩
తిపొందే వారున్ను ఆజ్ఞాప్రమాణమును గైకొనరు.
అయితే తాము మీ మాంసమందు వుత్సహించే
కొరకు మీరు సున్నతి పొంద వలెనని కోరుతు
న్నారు. నేనైతే మన ప్రభువైన యేసు క్రీస్తు ౧౪
యొక్క శిలువ యందు గాక వుత్సహించుట నాకు
దూరమై యుండును గాక. అందువల్ల లోకము
నాకున్ను నేను లోకమునకున్ను శిలువ వేయబడి
యున్నాము. యెందుకంటే యేసుక్రీస్తులో కొత్త ౧౫
సృష్టియే గాని సున్నతియైనా అసున్నతియైనా
పనికి రాదు. ఈ పద్ధతి చొప్పున నడుచుకొనే ౧౬
వారెవరో వారి యందున్ను దేవుని ఇశ్రాయేలు
యందున్ను సమాధానమున్ను కృపయున్ను వుం
డును గాక.

ఇక మీదట యెవడున్ను నన్ను శ్రమపెట్ట ౧౭
వద్దు యెందుకంటే నేను ప్రభువైన యేసు మచ్చ
లు నా శరీరములో భరిస్తున్నాను.

సహోదరులారా మన ప్రభువైన యేసు క్రీస్తు ౧౮
కృప మీ ఆత్మతో వుండును గాక. ఆమేన్.

* లేక—సంతోషపడుట. † లేక, కొరకు.

## THE EPISTLE TO THE EPHESIANS.

అపొస్తలైన పౌలు

# ఎఫెసులో వున్న పరిశుద్ధులకు పంపిన పుత్తరము.

## ౧ పర్వము.

దేవుని యిష్టమువల్ల యేసు క్రీస్తుయొక్క
అపొస్తలైన పౌలు ఎఫెసులో వున్న పరిశుద్ధులున్ను
క్రీస్తు యేసు యందు విశ్వాసులున్నైన వారికి—
౨ మన తండ్రియైన దేవునినుంచిన్ని ప్రభువైన
యేసుక్రీస్తునుంచిన్ని మీకు కృపయున్ను సమాధా
నమున్ను కలుగును గాక.
౩ మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియైన
దేవుడు స్తుతించబడును గాక. ఆయన క్రీస్తు
యందు ఆకాశ స్థలములలో ఆత్మీయమైన సమ
స్తాశీర్వాదములతోనున్ను మనలను ఆశీర్వదించెను.
౪ యేలాగంటే—ప్రియుని యందు ఆయన మనకు
అనుగ్రహించిన తన కృపా మహిమయొక్క కీర్తి
౫ నిమిత్తమై తన యిష్టముయొక్క దయాలోచన ప్రకా
౬ రము తనకు యేసు క్రీస్తు ద్వారా కుమారులమవు
టకు మనలను ముందుగా నిర్ణయించి మనము
ప్రేమయందు తన యెదుట పరిశుద్ధులమున్ను నిర్దో
షులమున్నై యుండుటకు జగత్తు పునాది వేయ
బడక మునుపే ఆయన యందు మనలను యేర్ప
రుచుకొనెను.
౭ ఆయన కృపయొక్క ఐశ్వర్యము చొప్పున
యీయన యందు యీయన రక్తమువల్ల మనకు
విమోచనము—అనగా అపరాధముల క్షమము కలిగి
౮ యున్నది. ఆ కృపను పరిపూర్ణ బుద్ధితోను
న్ను పరిపూర్ణ వివేకముతోనున్ను మనయెడల
౯ విస్తరింపచేసెను. యేలాగంటే ఆకాశము మీదివే
కానీ భూమి మీదివే కానీ సమస్తమున్ను క్రీస్తు
౧౦ యందు యేకముగా కూర్చుటకు కాలముల పరి
౧౧ పూర్ణతయొక్క యేర్పాటు నిమిత్తము ఆయన తన
లో తానే సంకల్పించిన తన దయాలోచన ప్రకా ౧౨
రము తన యిష్టముయొక్క మర్మమును మనకు
తెలియ చేసెను. ఆయనయందే—మరిన్ని క్రీస్తు
యందు మునుపు నిరీక్షించిన మేము ఆయన మహి
మయొక్క కీర్తి నిమిత్తమై యుండేకొరకు తన
యిష్టముయొక్క ఆలోచన ప్రకారము సమస్త
మున్ను జరిగించేవాని సంకల్పము చొప్పున ముం
దుగా నిర్ణయించబడి ఆయన యందు స్వాస్థ్యము
పొందితిమి.* మీరున్ను సత్యవాక్యమును—అనగా ౧౩
మీ రక్షణ సువార్తను విని ఆయన యందు
(వున్నారు). మరిన్ని ఆయన యందు మీరు విశ్వ
సించి వాగ్దత్తము చేయబడిన పరిశుద్ధుడైన యాత్మ
వల్ల ముద్రించబడితిరి. ఆయన మహిమ కీర్తి ౧౪
నిమిత్తమై ప్రాప్తించిన దాని విమోచనము పర్యం
తమున్ను యీయన మన స్వాస్థ్యమునకు సంచకరు
వుగా వున్నాడు.

అందుచేతను మీలో ప్రభువైన యేసు యం ౧౫
దున్న విశ్వాసమున్ను సమస్త పరిశుద్ధుల యెడల
నున్న ప్రేమయున్ను నాకు వినబడినప్పుడు నే
నున్ను మిమ్మును గూర్చి విడువక కృతజ్ఞత అగు ౧౬
పరుస్తూ మన ప్రభువైన యేసు క్రీస్తుయొక్క
దేవుడు—అనగా మహిమ తండ్రి ఆయనను గూ ౧౭
ర్చిన తెలివి యందు మీకు జ్ఞానమున్ను దేవాదేశ
మున్ను గల ఆత్మను దయచేయ వలెనని నా ప్రా
ర్థన యందు మిమ్మును జ్ఞాపకము చేసుకొంటున్నా
ను. యేలాగంటే మీరు ఆయన పిలుపు నిరీక్షణ ౧౮
యెట్టిదో పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యముయొక్క ౧౯
మహిమ యైశ్వర్యము యెట్టిదో ఆయన క్రీస్తును ౨౦

* లేక, ఆయనకు స్వాస్థ్యముగా చేయబడితిమి.

౨౧ చనిపోయిన వారిలోనుంచి లేపి సమస్తమైన దొర
౨౨ తనము మీదనున్న అధికారము మీదనున్న శక్తి
౨౩ మీదనున్న ప్రభుత్వము మీదనున్న యీ లోక
మందు మాత్రమే కాకుండా వచ్చేదానిలోనున్న
పిలువబడిన ప్రతి నామము మీదనున్న ఆకాశ
స్థలములలో ఆయనను తన కుడి పార్శ్వమందు
కూర్చుండ బెట్టుకొని—ఆయన పాదముల కింద
సమస్తమున్ను లోపరిచి సర్వములో సర్వమున్ను
నింపే వాని సంపూర్తి అనగా తన శరీరమై
యున్న సంఘము కొరకు ఆయనను అన్నిటి పైని
శిరస్సుగా దయచేసి ఆయన యెడల జరిగించిన
తన త్రాణ బలము జరుగుట చొప్పున విశ్వసించే
మన యెడల ఆయన శక్తియొక్క అత్యధిక మహా
త్వము యెంతో మీరు తెలుసుకొనేటందుకు మీ
హృదయ నేత్రముల విషయమై మీకు వెలుగిచ్చే
లాగున (ప్రార్థిస్తున్నాను.)

## ౨ పర్వము.

అపరాధ పాపములచేత చచ్చిన మిమ్మును
౨ కూడా (లేపెను). వాటిలో మీరు యీ లోకము
యొక్క క్రమము చొప్పున వాయువుయొక్క
అధికారమును—అనగా అవిధేయత కుమారుల యం
దు యిప్పుడు క్రియ జరిగించే ఆత్మను యేలేవాని
౩ అనుసరించి మునుపు నడుచుకొంటిరి. అందులో
మనమందరమున్ను మునుపు మాంసముయొక్కయు
న్ను మనస్సుయొక్కయున్ను యిచ్ఛలను తీర్చుకొం
టూ మన మాంసపు ఆశలయందు ప్రవర్తించే
వారమై కడమవారి వలె స్వభావముచేత వుగ్రత
పిల్లలమై యుంటిమి.
౪ అయితే దేవుడు కరుణాసంపన్నుడై యుండి
తాను క్రీస్తు యేసు ద్వారా మనకు చేసిన వుపకా
౫ రమువల్ల తన కృపయొక్క అత్యధికమైన యైశ్వర్య
౬ మును వచ్చే యుగములలో అగుపరిచే నిమిత్తము
౭ తాను మన యందు ప్రేమించిన మహా ప్రేమవల్ల
అపరాధములచేత చచ్చిన మనలను క్రీస్తుతో కూ
డా బ్రతికించెను. కృపచేతనే మీరు రక్షించబడి
యున్నారు. మరిన్ని క్రీస్తు యేసు యందు మన
లను ఆయనతో లేపి ఆకాశ స్థలములలో ఆయ
నతో కూర్చుండ బెట్టెను.
౮ యెందుకంటే మీరు కృపచేత (మీ) విశ్వాస
మువల్ల రక్షించబడి యున్నారు. మరిన్ని ఇది
౯ మీవల్ల కాదు దేవుని దానమే. యెవడున్ను అతి
శయపడక వుండే నిమిత్తము అది క్రియలవల్ల కా
దు. యెందుకంటే మనము వేటిలో నడుచుకొనే ౧౦
కొరకు దేవుడు ముందు సిద్ధపరిచెనో* ఆ మంచి
క్రియల నిమిత్తము మనము క్రీస్తు యేసు యందు
సృష్టించబడి ఆయన నిర్మాణమై యున్నాము.

కాబట్టి మునుపు మీరు మాంసమందు అన్య ౧౧
జనులై యుండి చేతితో మాంసములో చేయబడిన
సున్నతి గలవారనబడిన వారిచేత సున్నతి లేని
వారనబడి ఆ కాలమందు క్రీస్తు లేకుండా వుండి ౧౨
ఇశ్రాయేలుయొక్క పౌరపాలన లేని పరదేశులై
వాగ్దత్త నిబంధనలు లేని అన్యులై యుండి నిరీక్షణ
లేనివారై లోకమందు నిర్దేవులై యుంటిరి.

అయితే యిప్పుడు క్రీస్తు యేసు యందు ము ౧౩
నుపు దూరస్థులైన మీరు క్రీస్తు రక్తమువల్ల దగ్గిరికి
తేబడి యున్నారు. యెందుకంటే ఆయనే మన ౧౪
సమాధానమై యున్నాడు యేలాగంటే ఆయన ౧౫
సమాధానము చేస్తూ వీరిద్దరిని తన యందు వొక ౧౬
నూతన మనుష్యునిగా నిర్మించుటకున్ను తన
శిలువ మీద ద్వేషము చంపి దాని వల్ల వీరిద్దరినిన్ని
వొక్క శరీరములో దేవునికి సమాధానపరుచుట
కున్ను ఆయన నిర్ణయ విధులలో కట్టడలు గల
ఆజ్ఞాప్రమాణమును తన మాంసమువల్ల కొట్టివేసి ఆ
వరణపు అడ్డుగోడను అనగా ఆ ద్వేషమును విరగ
దీసి ఆ రెండున్ను వొక్కటిగా చేసెను. మరిన్ని ౧౭
ఆయన వచ్చి దూరస్థులైన మీకు సమాధానమున్ను
సమీపస్థులైన వారికి సమాధానమున్ను ప్రకటిం
చెను. యెందుకంటే ఆయన ద్వారా మనమిద్దర ౧౮
మున్ను వొక్క ఆత్మవల్ల తండ్రియొద్ద ప్రవేశము
పొంది యున్నాము.

కాబట్టి మీరు యికమీదట అతిథులున్ను పర ౧౯
కుటుంబస్థులున్నై యుండక పరిశుద్ధుల యేక పట్ట
ణస్థులున్ను దేవుని యింటి వారున్నైయుండి అపొ
స్తలులయొక్కయున్ను ప్రవక్తల యొక్కయున్ను ౨౦
పునాది మీద కట్టబడి యున్నారు. యేసు క్రీస్తే ౨౧
మూలకు ముఖ్య శిలయై యుండగా కట్టబడేది
యావత్తున్ను ఆయనలో చక్కగా సంయుక్తపరచ
బడి ప్రభువులో పరిశుద్ధమైన దేవాలయమవు
టకు అభివృద్ధి పొందుతున్నది. అందులో మీ ౨౨
రున్ను ఆత్మయందు దేవునికి నివాసస్థలముగా కట్ట
బడుతున్నారు.

* లేక—నియమించెనో.

## ౩ పర్వము.

ఈ హేతువు చేతను అన్యజనులైన మీ కొరకు
౨ క్రీస్తు యేసుయొక్క ఖైదినైన పౌలనే నేను—మీ
కొరకు నాకు యివ్వబడిన దేవుని కృప యేర్పా
౩ టును గూర్చి మీరు విని యున్నారు గదా యేలా
గంటే నేను పైని కొంతమట్టుకు వ్రాసిన ప్రకా
రము ఆయన ఆ మర్మము దేవాదేశమువల్ల నాకు
౪ తెలియచేసెను. అందువల్ల మీరు బాగా చదు
వుతూ క్రీస్తు మర్మమును గూర్చిన నా తెలివి గ్రహిం
౫ చుకొన గలరు. అన్యజనులు సువార్తవల్ల క్రీస్తు
౬ యందు ఆయన వాగ్దత్తములో భాగరులున్ను యేక
శరీరులున్ను స్వాస్థ్యభాగులున్నై యుందురనే (ఆ
మర్మము) యిప్పుడు ఆత్మ యందు ఆయన పరి
శుద్ధులైన అపొస్తలులకున్ను ప్రవక్తలకున్ను బయలు
పరచబడినలాగున యితరమైన తరములలో మను
౭ ష్యుల కుమారులకు తెలపబడలేదు. దాని గూర్చి
నేను (నా) యందు ఆయన జరిగించిన బలము
చొప్పున నాకు యివ్వబడిన దేవుని కృపావరము
చొప్పున సేవకుడనైతిని.
౮ దేవుడు మన ప్రభువైన యేసు క్రీస్తుయందు
౯ చేసిన యుగముల సంకల్పము చొప్పున ఆకాశ
స్థలములలో ప్రధానులకున్ను అధికారులకున్ను
౧౦ సంఘము ద్వారా ఆయనయొక్క నానా విధమైన
౧౧ జ్ఞానము యిప్పుడు తెలియబడే కొరకు అన్యజను
లలో క్రీస్తుయొక్క అగోచరమైన ఐశ్వర్యమును
ప్రకటించుటకున్ను యేసు క్రీస్తువల్ల సమస్తమున్ను
సృష్టించిన దేవుని యందు పూర్వకాలమునుంచి
మరుగై యున్న మర్మముయొక్క యేర్పాటు యెట్టి
దో అది అందరికిన్ని తేటపరుచుటకున్ను పరిశుద్ధు
లందరిలో నీచాతినీచుడనైన నాకు యీ కృప
౧౨ యివ్వబడెను. ఆయన యందు ఆయన యందలి
విశ్వాసమువల్ల ధైర్యమున్ను నిర్భయమైన ప్రవేశ
మున్ను* ఆయన ద్వారా మనకు కలిగి యున్నవి.
౧౩ కాబట్టి మీకొరకు నాకు వచ్చిన శ్రమలవల్ల మీరు
విసుక కొన వద్దని వేడుకొంటున్నాను యెందు
కంటే అవి మీ మహిమయై యున్నవి.
౧౪ ఈ హేతువు చేతను ఆకాశమందున్న భూమి
౧౫ మీదనున్న వున్న ప్రతి† కుటుంబమున్ను యెవని
పేరట పిలువబడుతున్నదో ఆ మన ప్రభువైన
౧౬ యేసు క్రీస్తు తండ్రి యొద్ద నేను మోకాళ్లూని క్రీస్తు
౧౭ మీ హృదయములలో విశ్వాసమువల్ల నివసించు
౧౮ టకు మీరు లోపటి మనుష్యునిలో బలముతో
తన ఆత్మ వల్ల బలపరచబడేటట్లు తన మహిమ
యొక్క ఐశ్వర్యము చొప్పున మీకు దయచేసే ౧౯
టందుకున్ను మీకు ప్రేమ యందు మూలమున్ను
పునాదిన్ని కలిగి సమస్త పరిశుద్ధులతో వెడల్పు
న్ను పొడుగున్ను లోతున్ను యెత్తున్ను యెంతో
గ్రహించుకొనుటకు—తెలివికి మించే క్రీస్తు ప్రే
మను తెలుసుకొనుటకు అతి శక్తి గలవారయేటందు
కున్ను మీరు దేవుని సర్వ సంపూర్ణత చేత
నింపబడేటందుకున్ను (ప్రార్థిస్తున్నాను).
మరిన్ని మనలో జరిగించే శక్తి చొప్పున మనము ౨౦
అడిగేవి యేవో—తలంచుకొనేవి యేవో వాటి
అన్నిటి కంటే మిక్కిలీ అత్యధికముగా చేయుటకు
శక్తిగల ఆయనకు క్రీస్తు యేసు యందు సంఘము ౨౧
ద్వారా యుగయుగములయొక్క తరములన్నిటి
పర్యంతమున్ను మహిమ కలుగును గాక. ఆమేన్.

## ౪ పర్వము.

కాబట్టి మీరు పిలువబడిన పిలుపుకు తగిన రీతి ౧
గా మీరు సంపూర్ణమైన వినయమనస్సుతోను
న్ను సాత్వికముతోనున్ను దీర్ఘశాంతితోనున్ను ౨
నడుచుకొంటూ ప్రేమవల్ల వొకని వొకడు సహి ౩
స్తూ సమాధానపు అనుబంధమందు ఆత్మ యేకత్వము
కాపాడుటకు ఆతురపడుతూ వుండవలెనని ప్రభు
వుయొక్క ఖైదినైన నేను మిమ్మును బతిమాలుకొం
టున్నాను. మీరు మీ పిలుపుయొక్క యేక నిరీ ౪
క్షణయందు పిలువబడిన ప్రకారము శరీరము వొ
క్కటే ఆత్మయున్ను వొక్కటే వున్నది. ప్రభువు ౫
వొక్కడే విశ్వాసము వొక్కటే స్నానము వొక్కటే
అందరి తండ్రియైన దేవుడు వొక్కడే. ఈయన ౬
అందరి మీదనున్ను అందరి ద్వారానున్ను అందరి
లోనున్ను వున్నాడు. అయితే మనలో ప్రతివా
నికిన్ని క్రీస్తు వరముయొక్క మితి చొప్పున కృప
యివ్వబడెను. కాబట్టి—ఆయన పైకి యెక్కి ౭
నప్పుడు చెరను చెరగా పట్టుకొనివెళ్లి మనుష్యు ౮
లకు యీవులను యిచ్చెను. అయితే—యెక్కెను ౯
అనేది ఆయన మొదట భూమియొక్క కింది భాగ
ములకు దిగెననిన్ని అర్థమిస్తున్నది గదా. దిగిన ౧౦
వాడు సమస్తమున్ను నింపేకొరకు ఆకాశములన్ని
టికంటే మహోన్నతముగా యెక్కినవాడునైన్ని
యున్నాడు. మరిన్ని మోసమును క్రమముగా ౧౧-
జరిగించుటకు కుయుక్తి గల మనుష్యుల మాయోపా ౧౫
యమువల్ల మనము యిక మీదట యిటు అటు
కొట్టుకొని ప్రతి వుపదేశపు గాలిచేత చుట్టూ

* లేక, ప్రవేశాధికారమున్ను. † లేక, సర్వ.

మోయబడిన పిల్లలమై యుండక ప్రేమ యందు
నిజమాడి క్రీస్తనే శిరస్సైన ఆయన (ప్రమాణ
మునకు) అన్ని విషయములలో యెదిగే నిమిత్తము
మనమందరమున్ను దేవుని కుమారునియొక్క జ్ఞాన
విశ్వాసముల ఐక్యమునకు పరిపూర్ణ మనుష్యుడవు
టకు క్రీస్తుయొక్క పరిపూర్ణ వయః ప్రమాణము
నకు చేరే పర్యంతమూ పరిశుద్ధులను సన్నద్ధపరు
చుట కొరకు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి పొందు
టకున్ను సేవ చేయుటకున్ను ఆయన కొందరిని
అపొస్తలులగానున్ను కొందరిని ప్రవక్తలగానున్ను
కొందరిని సువార్తికులగానున్ను కొందరిని కాపరు
౧౬ లగానున్ను వుపదేశకులగానున్ను యిచ్చెను. ఈ
యననుంచి సర్వ శరీరమున్ను చక్కగా సంయుక్త
పరచబడి వొక్కొక్క భాగముయొక్క ప్రమాణ
ములో జరిగే బలము చొప్పున సహాయము చేసే
ప్రతి నరమువల్ల* అతకబడి తాను ప్రేమలో
కట్టబడే కొరకు శరీరాభివృద్ధిని చేసుకొంటున్నది.
౧౭ కాబట్టి మిగిలిన అన్యజనులున్ను వివేకమందు
అంధులై వారి హృదయములు కఠినముగా వున్నం
౧౮ దున వారిలో వున్న అజ్ఞానమువల్ల దేవుని జీవ విష
యమైన అన్యులై యుండీ తమ మనస్సుయొక్క
వ్యర్థత యందు నడుచుకొనేలాగున యిక మీదట
మీరు నడుచుకొన వద్దని నేను దీని చెప్పి ప్రభువు
౧౯ యందు సాక్ష్యమిస్తున్నాను. వీరు సిగ్గు లేనివారై
అత్యాశతో సమస్తవిధమైన అపవిత్రత చేయు
టకు తమ్మును తామే కాముకత్వమునకు అప్పగిం
చుకొనిరి.
౨౦ అయితే మీరు ఆలాగు క్రీస్తును నేర్చుకొన
లేదు—అనగా యేసులో సత్యము వున్న ప్రకా
౨౧ రము మీరు ఆయన మాట విని ఆయనవల్ల నేర్ప
౨౨ బడి యుంటే. యేలాగంటే మునుపటి ప్రవ
ర్తన విషయమై మోసము యొక్క ఆశల ప్రకా
౨౩ రము చెడిపోయే పాత మనుష్యుని విడిచి మీ
మనస్సుయొక్క ఆత్మయందు నూతన పరచబడి
౨౪ సత్యముయొక్క నీతిలోనున్ను పరిశుద్ధతలోనున్ను
దేవుని పోలికెగా సృష్టించబడిన క్రొత్త మనుష్యుని
ధరించుకొనవలెను.
౨౫ కాబట్టి మీరు అబద్ధమాడుట మాని ప్రతివా
డున్ను తన పొరుగువానితో నిజమే చెప్పండి
యెందుకంటే మనము వొకనికి వొకడు అన్యోన్య
మున్ను అవయవములమై యున్నాము.

కోపపడండి అయితే పాపము చేయకండి. ౨౬
సూర్యుడు అస్తమించిన పైని మీ కోపము నిలిచి
యుండకూడదు. పిశాచమునకు చోటు యివ్వ ౨౭
కండి.
దొంగిలే వాడు యిక మీదట దొంగిలక అక్క ౨౮
రగల వానికి పంచిపెట్టుటకు కలిగే కొరకు చేతు
లతో కష్టపడి మంచి దాని చేయవలెను.
వినే వారికి కృపను పుట్టించే కొరకు కావల ౨౯
సిన అభివృద్ధి నిమిత్తము మంచిదానినే గాని యే
చెడ్డమాటనున్ను మీ నోటనుంచి రానివ్వకండి.
మీరు యెవనివల్ల విమోచన దినముమట్టుకు ముద్రిం ౩౦
చబడి యున్నారో ఆ దేవుని పరిశుద్ధాత్మను దుఃఖ
పరచకండి.
సమస్తమైన చేదుతనమున్ను కోపమున్ను వుగ్ర ౩౧
మున్ను అరుపున్ను దూషణయున్ను సకలమైన యీ
ర్ష్యతో కూడా మీ యొద్దనుంచి తీసివేయబడి
వొకనికి వొకడు వుపకారులై కరుణాహృదయులై ౩౨
క్రీస్తు యందు దేవుడున్ను మిమ్మును క్షమించిన
ప్రకారము వొకని వొకడు క్షమించండి.

## ౫ పర్వము.

కాబట్టి ప్రియులైన పిల్లల వలె దేవుని పోలి ౧
యుండండి. క్రీస్తు మనలను ప్రేమించి మనకొ
రకు తన్ను దేవునికి పరిమళ వాసనార్థమైన కాను ౨
కగానున్ను బలిగానున్ను అప్పగించుకొనిన ప్రకా
రము మీరున్ను ప్రేమలో నడుచుకొనండి.
అయితే పరిశుద్ధులకు యుక్తమైనట్టు వ్యభిచార ౩
మున్ను సకలాపవిత్రతయున్ను లేక అత్యాశ
యున్ను మీలో వుచ్చరించబడుటయైనా కూడదు.
మరిన్ని కృతజ్ఞతావచనమే గాని తగనటువంటి ౪
బూతులున్ను అపహాస్యపు మాటలున్ను లేక సర
సోక్తులున్ను వుండకూడదు. యెందుకంటే వ్యభి ౫
చారియైనా అపవిత్రుడైనా విగ్రహారాధకుడై
యున్న లోభియైనా దేవుడైన క్రీస్తుయొక్క రాజ్య
ములో స్వాస్థ్యము పొందడని మీరు తెలుసుకొని
యెరుగుదురు. వీటివల్ల దేవుని వుగ్రత అవిధే ౬
యత కుమారుల మీదికి వచ్చును గనుక వట్టి మాట
లవల్ల యెవడున్ను మిమ్మును మోసపరచనివ్వకండి.
కాబట్టి మీరు వారితో పాలివారై యుండకండి. ౭
యెందుకంటే మీరు వొకప్పుడు చీకటియై యుండి
యిప్పుడు ప్రభువు యందు వెలుగైయున్నారు. ౮
ప్రభువుకు యేది అనుకూలమైనదో దాని పరీ ౯

* లేక, కీలు వల్ల.

౧౦ క్షిస్తూ వెలుగు పిల్లల వలె నడుచుకొనండి యెందు
కంటే ఆత్మ ఫలము కేవలము మంచితనములోనున్న
న్యాయములోనున్న సత్యములోనున్న వున్నది.
౧౧ మరిన్ని చీకటియొక్క నిష్ఫలమైన కార్యము
౧౨ లలో పాలివారై యుండకండి అయితే వాటిని
వెల్లడిపరిచి గద్దించండి యెందుకంటే వారిచేత
రహస్యమందు చేయబడే వాటిని గురించి మాట్లా
౧౩ డుటకైనా అవమానకరమై యున్నది. అయితే
వెల్లడి చేయబడేవియన్నిన్ని వెలుగుచేత అగుపరచ
బడును యెందుకంటే అగుపరచబడేది* యేదో
౧౪ అది వెలుగు. అందుచేతను—నిద్రించే నీవు మేలు
కొని చచ్చినవారిలోనుంచి లెమ్ము క్రీస్తు నీకు వెలు
గిచ్చునని ఆయన చెప్పుతున్నాడు.
౧౫ కాబట్టి దినములు చెడ్డవై యున్నవి గనుక
మీరు సమయమును కొంటూ బుద్ధిహీనుల వలె
౧౬ కాక బుద్ధిమంతులవలె జాగ్రతగా నడుచుకొను
౧౭ టకు చూచుకొనండి. ఇందు నిమిత్తము మీరు
అవివేకులు కాక ప్రభువుయొక్క యిష్టము యే
౧౮ మిటో గ్రహించుకొంటూ వుండండి. మరిన్ని
మద్యముతో మత్తుగా వుండకండి. అందులో
౧౯ భ్రష్టత్వము కలదు. అయితే ఆత్మచేత నింపబడి
వొకనితో వొకడు కీర్తనలతోనున్న సంగీతముల
తోనున్న ఆత్మీయమైన పాటలతోనున్న మాట్లాడి
మీ హృదయములతో ప్రభువును గూర్చి పాడు
౨౦ తున్న వాయిస్తున్న మన ప్రభువైన యేసు క్రీస్తు
పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి
౨౧ యెల్లప్పుడున్ను కృతజ్ఞత అగుపరుస్తున్న దేవుని
భయభక్తిలో వొకనికి వొకడు లోబడి వుండండి.
౨౨ స్త్రీలారా ప్రభువుకు వలె మీ స్వపురుషులకు
౨౩ లోబడి యుండండి యెందుకంటే క్రీస్తు సంఘ
మునకు శిరస్సై యున్నలాగు పురుషుడు భార్యకు
౨౪ శిరస్సై యున్నాడు. ఆయన శరీరమునకు రక్ష
కుడై యున్నాడు. అయితే సంఘము క్రీస్తుకు
యేలాగో ఆలాగు భార్యలున్ను అన్నిటి యం
దున్ను తమ పురుషులకు లోబడవలెను.
౨౫ పురుషులారా క్రీస్తున్ను సంఘమును ప్రేమించి
వాక్యమువల్ల వుదక స్నానములో దాని పవి
౨౬ త్రము చేసి పరిశుద్ధపరుచుటకున్ను దానికి మచ్చ
౨౭ యైనా ముడతయైనా అటువంటి వాటిలో యేదైనా
లేకుండా అది పరిశుద్ధమైనదిన్ని నిర్దోషమైనదిన్నై
యుండుటకు దాన్ని మహిమ గల సంఘముగా
తాను తన యెదుట నిలువబెట్టుకొనుటకున్ను దాని
కొరకు తన్ను అప్పగించుకొన్న ప్రకారము మీరు
మీ భార్యల యందు ప్రేమ వుంచండి.

పురుషులు తమ శరీరములను యేలాగో ఆలాగు ౨౮
తమ భార్యలను ప్రేమించ తగినది. తన భార్యను
ప్రేమించేవాడు తన్ను ప్రేమించుకొంటున్నాడు.
యెందుకంటే యెవడున్ను తన స్వమాంసమందు ౨౯
యెప్పుడైనా ద్వేషించ లేదు అయితే ప్రభువు
సంఘమును యేలాగో ఆలాగు దాని పోషించి
సంరక్షిస్తున్నాడు. యెందుకంటే మనము ఆయన ౩౦
మాంసములోనుంచిన్ని ఆయన యెముకలలోనుం
చిన్ని ఆయన శరీరముయొక్క అవయవములమై
యున్నాము.—ఈ హేతువుచేతను మనుష్యుడు తన ౩౧
తండ్రినిన్ని తల్లినిన్ని విడిచి తన భార్యతో కలు
సుకొనును అప్పుడు నారద్దరున్ను వొక్క మాంస
మై యుందురు. ఇది గొప్ప మర్మమై యున్నది. ౩౨
అయితే నేను క్రీస్తును గూర్చిన్ని సంఘమును
గూర్చిన్ని పలుకుతున్నాను. అయితేనేమి ప్రత్యే ౩౩
కముగా మీలో ప్రతి మనుష్యుడున్ను తన్ను వలె
తన భార్యను ప్రేమించండి. అయితే భార్య తన
పెనిమిటి యందు భయభక్తులు వుంచ వలెను.

## ౬ పర్వము.

పిల్లలారా ప్రభువు యందు మీ తలిదండ్రు ౧
లకు విధేయులై యుండండి యెందుకంటే యిది
న్యాయమే.—నీకు మేలు కలుగుటకున్ను భూమి ౨
మీద నీకు దీర్ఘాయువు కలుగుటకున్ను నీ తం ౩
డ్రినిన్ని తల్లినిన్ని సన్మానించుమనేది వాగ్దత్తము
గల మొదటి ఆజ్ఞ.

తండ్రులారా మీ పిల్లలకు కోపము పుట్టించక ౪
ప్రభువుయొక్క శిక్షలోనున్న బోధలోనున్న
వారిని పోషించండి.

దాసులారా మనుష్యులను యిష్టపరుచుకొనే ౫
వారివలే దృష్టి సేవతో కాక క్రీస్తుయొక్క సేవ
కుల వలె దేవుని యిష్టము మనస్సుతో జరిగిస్తూ ౬
మనుష్యులకు కాక ప్రభువుకు అయినట్టు సంతో
షముగా సేవ చేస్తూ దాసుడు గానీ స్వతంత్రుడు
గానీ ప్రతివాడున్ను యే సత్క్రియను చేసునో
దాని ప్రభువువల్ల పొందునని యెరిగి శరీర విష
యమై మీ యజమానులకు క్రీస్తుకు వలె భయకం
పములతోనున్న మీ హృదయసరళతతోనున్న
విధేయులై యుండండి.

* లేక, అగుపరిచేది.

౯ మరిన్ని యజమానులారా మీయొక్కయున్ను
వారియొక్కయున్ను ప్రభువు ఆకాశమందు వున్నా
డనిన్ని ఆయనకు పక్షపాతము లేదనిన్ని యెరిగి
వారి యెడల బెదిరింపు మాని వీటినే చేయండి.
౧౦ తుదకు నా సహోదరులారా ప్రభువువల్ల
నున్ను ఆయన త్రాణ యొక్క బలము యందున్ను
శక్తిమంతులై యుండండి.
౧౧ మీరు సైతానుయొక్క తంత్రములకు విరోధ
ముగా నిలుచుటకు శక్తిమంతులయే కొరకు దేవుని
౧౨ సర్వకవచమున్ను వేసుకొనండి. యెందుకంటే
రక్తమాంసములకు విరోధము కాక మనము ప్రభా
నులకున్ను అధికారులకున్ను ఈ కాలపు చీకటి
యొక్క లోకనాథులకున్ను ఆకాశ స్థలముల యం
దలి దుష్టత్వముయొక్క ఆత్మల సేనకున్ను విరోధ
౧౩ ముగానే పోట్లాడుతున్నాము. ఇందుచేతను మీరు
దుర్దినమందు యెదిరించుటకున్ను సమస్తమును గెలిచి
నిలుచుటకున్ను శక్తిమంతులయేటట్టు దేవుని కవచ
మంతా పట్టుకొనండి.
౧౪ కాబట్టి మీ నడుమును సత్యముతో కట్టుకొని
౧౫ నీతి అనే మైమరువు తొడుగుకొని కాళ్లను సమా
ధాన సువార్త సిద్ధమనే జోడు తొడుగుకొని
౧౬ మీరు దుష్టుని అగ్ని బాణములన్ని ఆర్పుటకు శక్తి
మంతులయే కొరకు అన్నిటి పైని విశ్వాసమనే
౧౭ డాలు పట్టుకొని నిలువండి. మరిన్ని రక్షణ అనే
శిరస్త్రాణమునున్ను దేవుని వాక్యమనే ఆత్మ ఖడ్గము
నున్ను పుచ్చుకొనండి. యెల్లప్పుడున్ను ఆత్మ ౧౮
యందు సకల ప్రార్థనతోనున్ను యాచనతోనున్ను
ప్రార్థించుస్తూ అందు కొరకు సమస్త పరిశుద్ధుల
నిమిత్తమున్ను నేను సంకెళ్లలో దేని నిమిత్తము ౧౯
రాయభారినై యున్నానో ఆ సువార్త మర్మము ౨౦
తెలియచేసుటకు ధైర్యముగా నా నోరు తెరిచి
నప్పుడు వాక్యము నాకు యివ్వబడేటట్టున్ను
దాని గూర్చి నేను మాట్లాడ తగినట్టుగా తెగించి
మాట్లాడేటట్టున్ను నా నిమిత్తమున్ను పూర్ణమైన
పట్టుదలతోనున్ను యాచనతోనున్ను మెళుకువగా
వుండండి.
అయితే నన్ను గూర్చినవిన్ని నేను యేలాగు ౨౧
వున్నానో అది మీకున్ను తెలియబడుటకు ప్రియ
సహోదరుడున్ను ప్రభువుయందు నమ్మకమైన సేవ
కుడున్నైన తిఖికు మీకు ఈ సమస్తమున్ను తెలి
యచేసును. ఇందు నిమిత్తమే మీరు మమ్మును ౨౨
గూర్చినవి తెలుసుకొనుటకున్ను ఆయన మీ
హృదయములను ఓదార్చుటకున్ను ఆయనను మీ
యొద్దకి పంపితిని.
తండ్రియైన దేవునివల్లనున్ను ప్రభువైన యేసు ౨౩
క్రీస్తు వల్లనున్ను సమాధానమున్ను విశ్వాసముతో
ప్రేమయున్ను సహోదరులకు కలుగును గాక.
అక్షయత యందు మన ప్రభువైన యేసు ౨౪
క్రీస్తును ప్రేమించే వారందరికిన్ని కృప కలు
గునుగాక. ఆమేన్.

# THE EPISTLE TO THE PHILIPPIANS.

అపొస్తలుడైన పౌలు

# ఫిలిప్పీయులకు పంపిన పత్రము.

## ౧ పర్వము.

యేసుక్రీస్తు సేవకులైన పౌలున్ను తిమొథె
యున్ను ఫిలిప్పిలోవున్న క్రీస్తు యేసు యందలి
సకల పరిశుద్ధులకున్ను అధ్యక్షులకున్ను పరిచార
కులకున్ను—
౨ మన తండ్రియైన దేవునివల్లనున్ను ప్రభువైన
యేసుక్రీస్తువల్లనున్ను మీకు కృపయున్ను సమా
౩ ధానమున్ను కలుగును గాక. నేను యెల్లప్పుడు
న్ను నాయొక్క ప్రతి ప్రార్థనలోనున్ను మీ
౪ అందరికొరకు సంతోషముతో ప్రార్థన చేస్తూ
మొదటి దినమునుంచి యిది వరకు సువార్త విష
౫ యమై మీరు పాలివారైనందున మీ విషయమైన
సర్వజ్ఞాపకమందు నా దేవునికి కృతజ్ఞత అగుపరు
౬ స్తున్నాను. యెందుకంటే మీలో సత్క్రియను
ఆరంభించిన వాడు యేసు క్రీస్తు దినము వరకు
దాని కొనసాగించునని దీని గూర్చి రూఢిగా
౭ నమ్ముతున్నాను. యెందుకంటే మీరందరున్ను
నాతో * కృపలో పాలివారై యున్నారు గనుక
నా బంధములయందున్ను సువార్త విషయమై
ప్రత్యుత్తరమిచ్చుట యందున్న దృఢపరుచుట
యందున్ను మిమ్మును నేను † నా హృదయములో
వుంచుకొన్నందున మిమ్మునందరిని గూర్చి యీలాగు
౮ తలంచుట నాకు న్యాయమై యున్నది. యెందు
కంటే యేసు క్రీస్తుయొక్క అంతఃకరుణలో మిమ్ము
నందరినిన్ని నేను యెంతగా వాంఛిస్తున్నానో
దేవుడు నా సాక్షియై యున్నాడు.
౯ మరిన్ని మీరు భేదమైన వాటిని పరీక్షించుటకు
౧౦ జ్ఞానములోనున్ను సమస్త వివేకములోనున్ను మీ
ప్రేమ అంతకంతకు అభివృద్ధి అయ్యే కొరకున్ను
౧౧ దేవునికి మహిమయున్ను స్తోత్రమున్ను కలుగుటకు
మీరు యేసు క్రీస్తువల్లనైన నీతి ఫలముచేత నింప
బడి క్రీస్తుదినము వరకు నిష్కపటులున్ను నిర్దోషు
లున్నయ్యే కొరకున్ను ఆలాగున ప్రార్థిస్తున్నాను.

అయితే సహోదరులారా నన్ను గూర్చినవి ౧౨
సువార్తకు అనుకూలముగా సంభవించెను గాని
మరేమి లేదని మీరు తెలుసుకొన కోరుతున్నా
ను. యేలాగంటే ప్రేతోర్యమందంతటానున్ను ౧౩
తక్కిన వారందరికిన్ని నా బంధములు క్రీస్తుయందు
అగుపరచబడెను. మరిన్ని ప్రభువు యందున్న ౧౪
సహోదరులలో యెక్కువమంది నా బంధముల
చేత దృఢవిశ్వాసము పొంది నిర్భయముగా వా
క్యము చెప్పుటకు మరీ అతిధైర్యము తెచ్చుకొనిరి.
కొందరు మత్సరముచేతనున్ను కలహముచేత ౧౫
నున్ను మరి కొందరు దయాలోచనచేతనున్ను క్రీస్తు
ను ప్రకటిస్తున్నారు. వారు నా బంధములతో ౧౬
శ్రమ కలప వలెనని తలంచి శుద్ధ మనస్సుతో
గాక స్వార్థప్రయత్నముచేతనున్ను—వీరు నేను ౧౭
సువార్త విషయమైన ప్రత్యుత్తరము కొరకు వుంచ
బడి యున్నానని యెరిగి ప్రేమచేతనున్ను క్రీస్తు
ను ప్రకటిస్తున్నారు. అయితేనేమి మిషచేతనే ౧౮
కానీ సత్యముచేతనే కానీ యే విధముచేతనైనా
క్రీస్తు ప్రకటించబడుతున్నాడు. అందువల్ల నేను
సంతోషిస్తున్నాను మరిన్ని యింకా సంతోషింతు ౧౯
ను. యెందుకంటే నేను దేనిలోనున్ను సిగ్గుపడక ౨౦
యెప్పటివలె యిప్పుడున్ను సమస్త ధైర్యముతో
పలుకుటవల్ల క్రీస్తు జీవము వల్లనే కానీ మరణము
వల్లనేకానీ నా శరీరమందు మహిమపరచబడు
నని నేను నిరీక్షించి కనిపెట్టుతూ వున్న ప్రకా
రము మీ ప్రార్థన వల్లనున్ను యేసు క్రీస్తు ఆత్మ
యిప్పించుట వల్లనున్ను యిది నా రక్షణార్థమై
సంభవించునని యెరుగుదును యెందుకంటే నాకు
జీవించుట క్రీస్తు—చచ్చియుండుట లాభమునై ౨౧
యున్నది. అయితే మాంసములో జీవించడమైతే ౨౨
అదే నాకు కార్యముయొక్క ఫలము. నేను
యెంచుకొన వలెననేది యేదో యెరుగను. యెం ౨౩
దుకంటే రెంటివల్ల యిరుకునబడి యున్నాను.
నేను వెళ్లిపోయి క్రీస్తుతో వుండుటకు ఆశ నాకు

* లేక, నాయొక్క. † లేక, నన్ను మీరు.

౨౪ కలిగియున్నది. యెందుకంటే అది అత్యధికము
గా మంచిది. అయితే మాంసములో వుండుట
మీ కొరకు యెక్కువగా అవసరమై యున్నది.
౨౫ మరిన్ని యిది రూఢిగా నమ్మి నేను వస్తే మీలో
౨౬ ప్రవేశించనందున నన్ను గూర్చి మీ వుత్సాహము
క్రీస్తు యేసు యందు అధికమయే కొరకు మీ
విశ్వాసముయొక్క అభివృద్ధి నిమిత్తమున్ను సంతోష
నిమిత్తమున్ను నేను నిలిచి మీ అందరితో కూడా
వుందునని యెరుగుదును.
౨౭ అయితే వొకటి— నేను వచ్చి మిమ్మును చూచి
నా లేక రాకపోయినా మీరు దేనిలోనున్ను
౨౮ యెదిరించేవారివల్ల జంకక వొక్క ప్రాణముతో నే
సువార్తా విశ్వాస నిమిత్తము పోరాడుతూ వొక్క
ఆత్మలోనే నిలిచి యున్నారని నేను మిమ్మును
గూర్చి వినేకొరకు మీరు క్రీస్తు సువార్తకు తగిన
రీతిగా ప్రవర్తించండి. ఇది వారికి నాశనమున
కున్ను మీకు రక్షణకున్ను ఆనవాలై యున్నది.
౨౯ అది దేవుని వల్లనైనది యెందుకంటే క్రీస్తు నిమిత్త
మై ఆయన యందు విశ్వాసముంచుట మాత్రమే
కాక ఆయన నిమిత్తము బాధపడుటయున్ను మీకు
౩౦ అనుగ్రహించబడెను. యేలాగంటే మీరు నా
యందు చూచినటువంటిన్ని యిప్పుడు నా యందు
వున్నదని వింటున్నటువంటిన్ని పోరాటము మీకు
కలిగి యున్నది.

## ౨ పర్వము.

కాబట్టి క్రీస్తులో యే బోధనైనా ప్రేమ
యొక్క యే ఆదరణయైనా ఆత్మయొక్క యే సహ
వాసమైనా యే కరుణా వాత్సల్యములైనా వుంటే
౨ మీరు యేక మనస్కులై యేక ప్రేమ కలిగి యేక
ప్రాణులై వొక్క దాని యందే మనస్కరించుటకు
౩ నా సంతోషము సంపూర్ణము చేయండి స్వా
ర్థబుద్ధి చేతనైనా వ్యర్థాతిశయము చేతనైనా
యేమిన్ని జరగనివ్వక వినయమనస్సుతో వొకని
౪ వొకడు తనకంటే యోగ్యుడని యెంచి ఒక్కొకడు
తన స్వంతమైన సంగతులనే కాక ప్రతివాడున్ను
౫ యితరుల వాటిని కూడా చూడండి. యెందుకం
టే క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సు మీకున్ను
౬ వుండనివ్వండి. ఆయన దేవుని రూపమందు వుండి
దేవునితో సమానముగా వుండుట అపహరణమని*
౭ యెంచుకొన లేదు. అయితే ఆయన మనుష్యుల
పోలికగా పుట్టి దాసుని రూపమును ధరించుకొని
౮ తన్ను రిక్తుని చేసుకొనెను. మరిన్ని ఆయన ఆకా
రమందు మనుష్యునివలె వుండి శిలువ మరణమైనా
మరణ పర్యంతము విధేయుడై తన్ను తాను తగ్గిం
చుకొనెను. అందుచేతను ఆకాశమందు వున్నవే ౯
కానీ భూమి యందు వున్నవే కానీ భూమి ౧౦
కింద వున్నవే కానీ వాటియొక్క ప్రతి మోకా
లున్ను యేసుయొక్క నామమున వంగే కొరకున్ను ౧౧
ప్రతి నాలుకయున్ను తండ్రియైన దేవుని మహిమ
నిమిత్తము యేసు క్రీస్తు ప్రభువు అని వొప్పుకొనే
కొరకున్ను దేవుడు ఆయనను మిక్కిలీ హెచ్చించి
ప్రతి నామమునకు పై నామము ఆయనకు అను
గ్రహించెను.
కాబట్టి నా ప్రియులారా మీరు యెల్లప్పు ౧౨
డున్ను నా సముఖమందు వున్నట్టు మాత్రమే
కాకుండా యిప్పుడు నేను లేకనే మరీ యెక్కువగా
విధేయులై యున్న ప్రకారము భయముతోనున్ను
వణుకుతోనున్ను మీ స్వరక్షణ కొనసాగించుకొం
టూ వుండండి. యెందుకంటే తన దయాలోచన ౧౩
నిమిత్తము యిచ్ఛయించుటకున్ను జరిగించుటకున్ను
మీ లోపల జరిగించే వాడు దేవుడు.
మీరు దుర్మార్గమైన వంకర తరముయొక్క ౧౪
మధ్యను నిరపరాధులున్ను నిష్కళంకులున్ను దేవుని ౧౫
అనింద్యమైన కుమారులున్నై యుండే కొరకు
గొణుగుటలున్ను వివాదములున్ను మాని సమస్త
మున్ను చేయండి. నేను వ్యర్థముగా పరుగెత్త ౧౬
లేదనిన్ని వ్యర్థముగా కష్టపడ లేదనిన్ని క్రీస్తు దిన
మందు నాకు సంతోషము కలుగుటకు వారిలో
మీరు జీవవాక్యము యెత్తుకొని లోకమందు జ్యో
తులవలె ప్రకాశిస్తున్నారు.
అదిన్ని గాక నేను మీ విశ్వాసమనే బలి ౧౭
స్థాన మీదనున్ను పూజ మీదనున్ను పోయబడి
నప్పటికిన్ని నేను సంతోషించి మీ అందరితో
కూడా సంతోషిస్తున్నాను. ఈ హేతువుచేతనే ౧౮
మీరున్ను సంతోషించి నాతో కూడా సంతో
షించండి.
మరిన్ని నేనున్ను మీ సంగతులు తెలుసుకొని ౧౯
ధైర్యపడే కొరకు తిమోతియును శీఘ్రముగా మీ
యొద్దకి పంపుటకు ప్రభువైన యేసు యందు నిరీ
క్షిస్తున్నాను. యెందుకంటే మీ వాటిని గూర్చి ౨౦
నిజముగా శ్రద్ధచేసే సమాన మనస్కుడు యెవ
డున్ను నా యొద్ద లేడు. యెందుకంటే అంద ౨౧
రున్ను తమ స్వంతమైన వాటినే గాని యేసు క్రీస్తు
వాటిని వెతకరు. అయితే తండ్రిని కుమారుడు ౨౨

* లేక —దోపుడని.

యేలాగో ఆలాగే ఆయన నాతో కూడా సువార్త
నిమిత్తము సేవ చేసెనని ఆయన పరీక్ష మీకు తెలు
౨౩ సును. కాబట్టి నన్ను గూర్చినవి యేలాగు జరు
గునో చూచి వెంటనే ఆయనను పంపుటకు నిరీ
౨౪ క్షిస్తున్నాను. అయితే నేనున్ను శీఘ్రముగా
వచ్చెదనని ప్రభువు యందు నమ్ముకొంటున్నాను.
౨౫ అయితే నా సహోదరుడున్ను జత పనివా
డున్ను నాతోటి రాణువవాడున్ను మీయొక్క
దూతయున్ను నా అవసరమునకు ఉపచరించే వా
డున్నైన ఎపఫ్రొదితును మీ యొద్దికి పంపుట
౨౬ అగత్యమని యెంచుకొన్నాను. యెందుకంటే
ఆయన మీ అందరియందున్ను వాంఛించి తాను
రోగియై యుండెనని మీరు విన్నందున మిక్కిలి
౨౭ విచారపడుతూ వుండెను. యెందుకంటే ఆయన
రోగియై మరణమునకు సమీపించెను. అయితే
దేవుడు ఆయన యందున్ను ఆయన యందు మాత్ర
మే కాక నాకు విచారము మీద విచారము లేక
౨౮ పోయే కొరకు నా యందున్ను కరుణించెను. కా
బట్టి మీరు ఆయనను తిరిగీ చూచి సంతోషించే
కొరకున్ను నాకు కూడా విచారము తక్కువయే
కొరకున్ను ఆయనను మరీ శీఘ్రముగా పంపితిని.
౨౯ కాబట్టి పూర్ణ సంతోషముతో ప్రభువు యందు
ఆయనను చేర్చుకొని అటువంటి వారిని ఘనులని
౩౦ యెంచుకొనండి. యెందుకంటే ఆయన నా యె
డల మీ సేవలో వున్న కొదువను సంపూర్తి
చేయుటకు తన జీవము లక్ష్యపెట్టక క్రీస్తుయొక్క
పని కొరకు మరణమునకు సమీపించెను.

## ౩ పర్వము.

తుదకు నా సహోదరులారా ప్రభువుయందు
సంతోషించండి. ఆ సంగతులనే మీకు వ్రా
యుట నాకు కష్టము కాదు అయితే అది మీకు
౨ క్షేమకరమై యున్నది. కుక్కలను చూచుకొనండి
దుష్కర్మకులను చూచుకొనండి. ఈ పరిచ్ఛేద
౩ మును చూచుకొనండి. యెందుకంటే ఆత్మతో
దేవుని ఆరాధించి క్రీస్తు యేసు యందు ఉత్స
హించి మాంసమందు విశ్వాసముంచని మనమే
౪ సున్నతి గల వారమై యున్నాము. అయినప్పటి
కిన్ని నేను మాంసమందున్ను విశ్వాసముంచ వచ్చు
ను. మరి యెవడైనా మాంసమందు విశ్వసించు
టకు తలంచుకొన్నట్టయితే—నాకు అధికమవును.
౫ యెనిమిదో రోజున సున్నతి పొంది ఇశ్రాయేలు
వంశములోనున్ను బెన్యామీను గోత్రములోనున్ను
పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై
ఆజ్ఞాప్రమాణ విషయమై ఫరిసైయుడనై ఆసక్తి విష ౬
యమై సంఘమును తరుముతూ ఆజ్ఞాప్రమాణము
వల్లనైన నీతి విషయమై నిర్దోషినై (యుంటిని.)
అయితేనేమి యేవి నాకు లాభములై యుండెనో ౭
అవి క్రీస్తు నిమిత్తము నష్టమని యెంచుకొంటిని.
అంతే కాకుండా నా ప్రభువైన క్రీస్తు యేసు ౮
తెలివియొక్క శ్రేష్ఠత నిమిత్తము సమస్తమున్ను నష్ట
మని యెంచుకొంటున్నాను. క్రీస్తునే లాభము ౯
పొంది ఆజ్ఞాప్రమాణమువల్లనైన నా నీతి కాక
క్రీస్తు విశ్వాసమువల్లనైనది అనగా విశ్వాసము
మీద దేవుని వల్లనైన నీతి గలవాడనై ఆయన
యందు అగుపడే నిమిత్తమై—ఆయననున్ను ఆయన ౧౦
పునరుత్థాన బలమునున్ను ఆయన శ్రమల సాంగ
త్యమునున్ను * యెరిగి యేలాగైనా చనిపోయిన ౧౧
వారిలోనుంచి పునరుత్థానము పొందుదునేమో అని
ఆయన మరణమునకు పోల్పబడుటకు సమస్తమున్ను
నష్టపరుచుకొని అవి చెత్త అని యెంచుకొంటు
న్నాను. ఇప్పుడు నేను పొందితినని అయినా ౧౨
యిప్పుడు సంపూర్ణుడనని అయినా కాదు గాని
నేను దేని నిమిత్తము క్రీస్తు యేసువల్ల పట్టబడితి
నో దాని పట్టుకొందునేమో అని పరుగెత్తుతు
న్నాను. సహోదరులారా నేను పట్టుకొంటినని ౧౩
తలంచుకొన లేదు. అయితే ఒకటి—వెనుకను
న్నవి లక్ష్యపెట్టక ముందటనున్న వాటికి వేగిరపడి
క్రీస్తు యేసు యందు దేవునిపై పిలుపుయొక్క ౧౪
బహుమానము నిమిత్తము గురి యొద్దికి పరుగెత్తు
తున్నాను.

కాబట్టి మనలో యెందరము సంపూర్ణులమై ౧౫
యున్నామో అందరము దీని యందు మనస్కరింత
ము. అప్పటికి దేని యందైనా మీకు వేరే మన
స్సు కలిగితే అదెన్ని దేవుడు మీకు బయలుపరు
చును. అయితే యిదివరకు మనము వచ్చిన మ ౧౬
ట్టుకు ఒక్క పద్ధతిచేత నడుచుకొందాము యేక
మనస్కులమై యుందాము.

సహోదరులారా యేకీభవించి నన్ను పోలి ౧౭
యుండి మేము మీకు దృష్టాంతమై యున్న ప్రకా
రము ఆలాగు నడుచుకొనే వారిని గురి పెట్టి చూ
డండి. యెందుకంటే అనేకులు (వేరుగా) నడు ౧౮
చుకొంటున్నారు. వారు క్రీస్తుయొక్క శిలువకు
శత్రువులని వీరిని గురించి మీతో అనేకావృత్తులు
చెప్పి యిప్పుడు యేడుస్తూ చెప్పుతున్నాను. నాశ ౧౯

* లేక—పాలు పుచ్చుకొనుట.

నము వారి అంతము. కడుపు వారి దేవుడు. వారి
మహిమ వారి అవమానములో వున్నది. వారు భూ
౨౦ సంబంధమైన వాటినే మనస్కరింతురు. యెందు
కంటే మా పౌరస్థితి ఆకాశములో వున్నది. మరిన్ని
అక్కడనుంచి ప్రభువైన యేసు క్రీస్తనే రక్షకుని
౨౧ నిమిత్తము యెదురుచూస్తున్నాము. ఆయన సమస్త
మున్ను తనకు లోపరచుకొనుటకు జరిగే శక్తి ప్రకా
రము మన నీచస్థితి శరీరమును తన మహిమ శరీర
మునకు సమరూపముగా వుండుటకు మార్చును.

## ౪ పర్వము.

కాబట్టి ప్రేమించబడి వాంఛించబడి నా సం
తోషమున్ను నా కిరీటమున్నైన్ని యున్న నా సహో
దరులారా నా ప్రియులారా యీలాగు ప్రభువు
యందు నిలుకడగా వుండండి.
౨ ప్రభువు యందు యేక మనస్సు గలవారై యుం
డుటకు ఎవుదియను బతిమాలుకొంటున్నాను—
౩ సుంతుఖెను బతిమాలుకొంటున్నాను. అవును
నిజమైన సహకారీ ఆ స్త్రీలకు సహాయము చేయు
టకు నిన్నున్ను వేడుకొంటున్నాను యెందుకంటే
వారు సువార్తలో నాతోనున్ను క్లేమెంతుతో
నున్ను జీవగ్రంథమందు యెవరి నామములు వున్న
వో ఆ తక్కిన నా సహకారులతోనున్ను ప్రయా
సపడిరి.
౪ యెల్లప్పుడున్ను ప్రభువు యందు సంతోషిం
౫ చండి. మళ్లీ చెప్పేదును—సంతోషించండి. మీ
మృదుత్వము సకల మనుష్యులకున్ను తెలియబడ
౬ నివ్వండి. ప్రభువు సమీపముగా వున్నాడు.
దేని గూర్చిన్ని చింతించక ప్రార్థనచేతనున్ను మీ
వేడుకొనుటచేతనున్ను కృతజ్ఞతతో అన్నిటిలోను
న్ను మీ మనవులు దేవునికి తెలియచేయండి.
౭ అప్పుడు సకల జ్ఞానమునకు మించే దేవుని నెమ్మది*
క్రీస్తు యేసువల్ల మీ హృదయములనున్ను మీ
తలంపులనున్ను భద్రముచేసును.
౮ తుదకు సహోదరులారా యేవి సత్యమైనవో
యేవి గౌరవమైనవో యేవి న్యాయమైనవో యేవి
నిర్మలమైనవో యేవి మనోహరమైనవో యేవి
సుకీర్తి గలవో—యే యోగ్యతయైనా యే స్తుతి
౯ యైనా వుంటే వీటిని తలంచుకొనండి. మరిన్ని
నా యందు మీరు నేర్చుకొన్నటువంటిన్ని అంగీ
కరించినటువంటిన్ని విన్నటువంటిన్ని చూచినటు
వంటిన్ని వాటిని జరిగించండి అప్పుడు సమాధాన†
దేవుడు మీకు తోడై యుండును.
అయితే నా స్థితిని గూర్చిన మీ యోచన ౧౦
యిన్నాళ్లకు మళ్లీ చిగిరించెనని ప్రభువు యందు
మిక్కిలీ సంతోషించితిని. అందుకు మీకు యో
చన కలిగెను అయితే సమయము లేకపోయెను.
కొదువ కలిగినందున నేను చెప్పుతున్నానని కాదు ౧౧
యెందుకంటే నేను యే స్థితిలో వున్నానో అం
దులో సంతుష్టిగా వుండ నేర్చుకొన్నాను. దీన ౧౨
డనవుటను యెరుగుదును. సర్వసంపన్నుడనవుట
ను యెరుగుదును. అంతటిలోనున్ను అన్నిటిలో
నున్ను ‡ తృప్తిపడుటకున్ను ఆకలిగొనుటకున్ను
సమృద్ధి పొందుటకున్ను వెల్తిపడుటకున్ను నేర్ప
బడి యున్నాను. నా యందు బలము పుట్టించే ౧౩
క్రీస్తుయందు సమస్తమున్ను చేయ గలను. అయి ౧౪
నప్పటికిన్ని నా శ్రమలో మీరు పాలు పుచ్చుకొని
యుక్తముగా చేసితిరి.
అయితే ఫిలిప్పీయులారా సువార్త ఆరంభ ౧౫
మందు నేను మకెదోనియలోనుంచి వచ్చినప్పుడు
యిచ్చుట పుచ్చుకొనుటల విషయమందు మీరు
మాత్రమే గాని మరి యే సంఘమున్ను నాతో
పాలు పుచ్చుకొనలేదని§ మీరున్ను తెలుసును.
యేలాగంటే థెస్సలొనీకలో కూడా మీరు ౧౬
వొకటి రెండు సారెలు నా అవసరము కొరకు*
పంపితిరి. నేను దానము అపేక్షించుటవల్ల కాదు ౧౭
గాని మీ లెక్కకు విస్తరించే ఫలము అపేక్షిస్తు
న్నాను. అయితే సమస్తమున్ను కలిగి నాకు ౧౮
సమృద్ధి కలదు. పరిమళ సువాసనయున్ను మెచ్చ
బడి దేవునికి అనుకూలమైన బలియున్నైన మీ
యీవులు ఎపఫ్రొదితు ద్వారా పుచ్చుకొని తృప్తి
పొంది యున్నాను. అయితే నా దేవుడు క్రీస్తు ౧౯
యేసు యందు మహిమలో తన ఐశ్వర్యము
చొప్పున మీ అవసరమంతా సంపూర్తి చేసును.
అయితే మన తండ్రియైన దేవునికి యెన్నటెన్నటి ౨౦
కిన్ని మహిమ కలుగును గాక. ఆమేన్.
క్రీస్తు యేసు యందు ప్రతి పరిశుద్ధునిన్ని కౌగి ౨౧
లించండి. నాతో వున్న సహోదరులందరున్ను
మిమ్మును కౌగిలింతురు పరిశుద్ధులందరున్ను విశేష ౨౨
ముగా కైసరు యింటివారు మిమ్మును కౌగిలింతురు.
ప్రభువైన యేసు క్రీస్తుయొక్క కృప మీ అంద ౨౩
రితోనున్ను || వుండును గాక. ఆమేన్.

---

* లేక, సమాధానము. † లేక, నెమ్మది. ‡ లేక, అందరిలోనున్ను. § లేక, సాంగత్యము చేయలేదని.
|| లేక, మీ యాత్మలతోనున్ను.

# THE EPISTLE TO THE COLOSSIANS.

అపొస్తలుడైన పౌలు

# కొలొస్సయులకు పంపిన పత్రము.

## ౧ పర్వము.

దేవుని యిష్టమువల్ల యేసు క్రీస్తుయొక్క అపొ
స్తలుడైన పౌలున్ను సహోదరుడైన తిమొథెయున్ను
౨ కొలొస్సైలో వున్న పరిశుద్ధులకున్ను క్రీస్తు యం
దు నమ్మకమైన సహోదరులకున్ను—
మన తండ్రియైన దేవుని వల్లనున్ను ప్రభువైన
యేసు క్రీస్తు వల్లనున్ను మీకు కృపయున్ను సమా
ధానమున్ను కలుగును గాక.
౩ మేము క్రీస్తు యేసు యందున్న మీ విశ్వాస
మునున్ను పరిశుద్ధులందరి మీదనున్న మీ ప్రేమ
౪ నున్ను విని యెల్లప్పుడున్ను మీ నిమిత్తము ప్రార్థి
౫ స్తూ ఆకాశమందు మీకు వుంచబడిన నిరీక్షణ
కొరకు మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన
౬ దేవునికి కృతజ్ఞత అగుపరుస్తున్నాను. సర్వలోక
మందు (చేరిన) ప్రకారము మీ యొద్ద చేరి
యున్న సువార్తా సత్యముయొక్క వాక్యమువల్ల
అది మీరు పూర్వము వింటిరి. మరిన్ని మీరు
ఆ (సువార్త) విని సత్యమందు దేవుని కృపను
తెలుసుకొన్న నాటినుంచి అది మీలోనున్న యే
లాగో ఆలాగు (అంతటా) ఫలమిస్తూ వున్నది.
౭ ఆలాగే ఎపఫ్రా యనే మా ప్రియమైన తోటి పని
౮ వానివల్ల మీరు నేర్చుకొంటిరి. ఆయన మీ
కొరకు క్రీస్తు నమ్మకమైన సేవకుడున్ను ఆత్మ యందు
మీ ప్రేమను మాకు తెలిపినవాడున్నై యున్నా
౯ డు. ఇందువల్ల మేమున్ను విన్న నాటినుంచి మీ
కొరకు ప్రార్థించుట మానక మీరు ప్రతి సత్క్రి
౧౦ య యందున్ను ఫలిస్తూ దేవుని జ్ఞానమున అభివృద్ధి
౧౧ పొందుతూ సంతోషము గల నిండైన ధైర్యమున్ను
దీర్ఘశాంతమునున్ను ఆయన మహిమ శక్తి చొప్పున
సర్వబలముతో బలపరచబడుతూ వెలుగు యందు ౧౨
పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలు పొందుటకు మనకు
సామర్థ్యమిచ్చిన తండ్రికి కృతజ్ఞత అగుపరుస్తూ
అన్నిటిలో సంతోషపరిచే కొరకు ప్రభువుకు
తగిన రీతిగా నడుచుకొనుటకు సమస్త జ్ఞానములో
నున్ను ఆత్మ సంబంధ వివేకముతోనున్ను ఆయన
యిష్టమును గూర్చిన తెలివి చేత నింపబడే నిమిత్త
ము వేడుకొంటున్నాము. ఆయన చీకటియొక్క ౧౩
అధికారములోనుంచి మనలను విడిపించి తన ప్రేమ
కుమారుని రాజ్యములో ప్రవేశపెట్టెను. ఆయన ౧౪
యందు ఆయన రక్తము వల్ల విమోచనము అనగా
పాపక్షమను పొందుతున్నాము. ఆయన అదృశ్య ౧౫
దేవుని సాదృశ్యమున్ను సర్వ సృష్టి కంటే మొ
దట పుట్టిన వాడున్నై యున్నాడు యెందుకంటే ౧౬
ఆకాశమందు వున్నవిన్ని భూమి యందు వున్న
విన్ని దృశ్యమైనవిన్ని అదృశ్యమైనవిన్ని సింహాస
నములైనవే గానీ ప్రభుత్వములైనవే గానీ దొర
తనములైనవే గానీ అధికారములైనవే గానీ సమస్త
మున్ను ఆయన యందు సృష్టించబడెను. సమస్త
మున్ను ఆయనవల్లనున్ను ఆయన కొరకున్ను సృష్టిం
చబడెను. మరిన్ని ఆయన అన్నిటికంటే ముం ౧౭
దుగా వున్నాడు. ఆయన యందు సమస్తమున్ను
నిలుస్తున్నది.* ఆయన సంఘమనే శరీరమునకు ౧౮
శిరస్సై యున్నాడు. (యెందుకంటే) ఆయనే
అన్నివిషయముల యందు ప్రథముడయే నిమిత్తము
ఆయన మొదలున్ను చనిపోయిన వారిలోనుంచి
మొదట పుట్టినవాడున్నై యున్నాడు యెందుకంటే ౧౯
ఆయనలో సర్వపరిపూర్ణత నివసించుటకున్ను

* లేక, సమస్తమునకున్ను ఆధారమున్నది.

౨౦ ఆయన శిలువయొక్క రక్తమువల్ల సమాధానముచేసి
ఆయన ద్వారా సమస్తమున్ను అనగా భూమి
యందు వున్నవే గానీ ఆకాశమందు వున్నవే గానీ
వాటిని ఆయనవల్ల తనతో అనుకూలపరుచుకొను
టకున్ను దేవుడు యిచ్ఛయించెను.
౨౧ మరిన్ని మునుపు అన్యులున్ను చెడ్డ క్రియల
యందు మనస్సుతో శత్రువులున్నై యుండిన
౨౨ మిమ్మును కూడా పరిశుద్ధులగానున్ను నిర్దోషుల
గానున్ను అనింద్యులగానున్ను తన దృష్టి యెదుట
నిలువబెట్టుటకు ఆయన మాంస శరీరమందు మరణ
మువల్ల యిప్పుడు సమాధానపరిచి యున్నాడు—
౨౩ అనగా మీరు విన్నటువంటిన్ని ఆకాశము కింద
వుండే సమస్త సృష్టికిన్ని ప్రకటించబడినటువంటిన్ని
సువార్తయొక్క నిరీక్షణనుంచి తొలగించబడక
విశ్వాసమందు నిలిచి పునాది కలిగి నిలకడగా
వుంటే ఆ సువార్త విషయమై పౌలుననే నేను
౨౪ సేవకుడనైతిని. ఇప్పుడు మీ కొరకైన నా శ్రమల
యందు సంతోషిస్తూ ఆయన సంఘమై యున్న
క్రీస్తు శరీరము కొరకు నా మాంసమందు ఆయన
బాధలలో కొదువలు సంపూర్ణము చేస్తున్నాను.
౨౫ అనగా యుగములనుంచిన్ని తరతరములనుంచిన్ని
౨౬ మరుగై ఆయన పరిశుద్ధులకు యిప్పుడు బైలు పర
చబడిన మర్మమై యున్న దేవుని వాక్యమును
నెరవేర్చుటకు మీ యెడల నాకు యివ్వబడిన దేవుని
వుద్యోగము చొప్పున ఆ (విషయమై) నేను సేవ
౨౭ కుడనైతిని. వారికి అన్యజనులలో యీ మర్మపు
మహిమయొక్క ఐశ్వర్యము యెట్టిదో తెలియ
చేయుటకు దేవుడు యిచ్ఛయించెను. అదేమంటే
మహిమయొక్క నిరీక్షణయైన క్రీస్తు మీలో వున్నా
౨౮ డు. ప్రతి మనుష్యునిన్ని క్రీస్తు యేసు యందు
సంపూర్ణునిగా ఆయన యెదుట నిలువబెట్టుటకు
సమస్త జ్ఞానము చేతనున్ను మేము ప్రతి మనుష్యు
నితో బుద్ధి చెప్పుతూ ప్రతి మనుష్యునికిన్ని బోధి
౨౯ స్తూ ఆయనను ప్రకటిస్తున్నాము. మరిన్ని నేను
నా యందు బలముతో జరిగించే వాని లోపటి
క్రియ ప్రకారము దీని నిమిత్తము పోరాడుతూ
ప్రయాసపడుతున్నాను.

## ౨ పర్వము.

ఏలాగంటే మీ కొరకున్ను లవొదికైయ వారి
కొరకున్ను మాంసమందు నా ముఖమును చూడక
౨ వున్న వారందరి కొరకున్ను వారు పూర్ణ నిశ్చ
యత గల తెలివియొక్క సర్వైశ్వర్యము నిమిత్తము
తండ్రియొక్కయున్ను క్రీస్తుయొక్కయున్ను అన
గా దేవునియొక్క మర్మమును గూర్చిన నిండు
తెలివి నిమిత్తము వారి హృదయములు ప్రేమ
యందు అతకబడి నెమ్మది పొందే కొరకు రయింతో
పోరాటము నాకు కలదని మీకు తెలియ బడుటకు
కోరుతున్నాను. అందులో బుద్ధి జ్ఞానముల సమస్త ౩
నిధులున్ను దాచబడి యున్నవి. అయితే యెవ ౪
డైనా యిచ్ఛకపు మాటలవల్ల మిమ్మును మోసపర
చక వుండే కొరకు దీని చెప్పుతున్నాను. యెందు ౫
కంటే నేను మాంస విషయమై దూరముగా వున్న
ప్పటికిన్ని ఆత్మ విషయమై మీ మధ్యను వుండి
సంతోషిస్తూ మీ క్రమమున్ను క్రీస్తుయందున్న
మీ విశ్వాసముయొక్క స్థిరతనున్ను చూస్తున్నాను.
కాబట్టి మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీ ౬
కరించిన ప్రకారము ఆయన యందు నడువండి
యేలాగంటే ఆయన యందు వేరు పారి (ఆయన) ౭
మీద కట్టబడుతూ మీరు నేర్పబడిన ప్రకారము
విశ్వాసమందు స్థిరపరచబడి అందులో విస్తరించి
కృతజ్ఞత అగుపరుస్తూ వుండండి. మనుష్యులు ౮
అప్పగించిన ప్రకారము పట్టి మోసమైన విద్యవల్ల
మిమ్మును దోచుకొనేవాడు యెవడైనా వుండునే
మో అని చూచుకొనండి. అది ఈ లోకపు
మూలపాఠముల ప్రకారమే గాని క్రీస్తు ప్రకార ౯
ము కాదు యెందుకంటే ఆయనలో దేవత్వము
యొక్క సర్వపరిపూర్ణత శరీరాకారముగా నివ
సిస్తూ వున్నది. మరిన్ని సమస్తమైన దొరతనమున ౧౦
కున్ను అధికారమునకున్ను శిరస్సై యున్న ఆయన
యందు మీరు సంపూర్ణులై యున్నారు.

మీరు స్నానమందు ఆయనతో పాతిపెట్టబడి ౧౧
క్రీస్తు సున్నతి వల్ల అనగా మాంస పాపముల శరీ
రమును తీసివేయుటవల్ల ఆయన యందు చేతివల్ల
చేయబడని సున్నతియున్ను పొందితిరి. ఆయన ౧౨
యందు * చనిపోయిన వారిలోనుంచి ఆయనను
లేపిన దేవుని క్రియ యందలి విశ్వాసముచేత ఆయ
నతో కూడా మీరు పునరుత్థానమున్ను పొందితిరి.
మరిన్ని మిమ్మును అపరాధముల యందున్న మీ ౧౩
మాంసపు అసున్నతి యందున్ను మృతులైన మిమ్ము
ను కూడా ఆయనతో జీవింపచేసెను యేలాగంటే ౧౪
ఆయన మీ అపరాధములన్నిటినిన్ని క్షమించి
మనకు అడ్డముగా వుండి కట్టడలవల్ల మనకు విరోధ
మైన చేవ్రాతను తుడిచివేసి శిలువకు మేకులతో
దాని కొట్టి మధ్యనుంచి దాని యెత్తుకొని పోయె

* లేక, అందులో.

౧౫ ను. ఆయన దొరతనములనున్ను అధికారముల
నున్ను తప్పించివేసి ఆయన యందు వాటిని జయో
త్సవముగా వూరేగించి వాటిని బహిరంగముగా
అగుపరిచెను.
౧౬ కాబట్టి అన్న పానముల యందైనా పండుగ
అమావాస్య సబ్బాతులు మొదలైన వాటిలో దేని
విసయమందైనా యెవడున్ను మీకు తీర్పు చేయ
౧౭ నివ్వకండి. ఇవి రాబోయే వాటి నీడై యున్నవే
౧౮ గాని శరీరము క్రీస్తుదై యున్నది. ఎవడైనా
వినయమందున్ను దూతారాధన యందున్ను యిచ్ఛ
యించి తాను చూడని వాటిమీద నిలువుండి తన
మాంసపు మనస్సువల్ల వూరికే వుప్పొంగుతూ శిర
౧౯ స్సును పట్టుకొనినవాడై మిమ్మును మోసపరచనివ్వ
కండి. ఆయనవల్ల సర్వశరీరమున్ను కీళ్ల చేతనున్ను
బంధకములచేతనున్ను కావలసిన వాటిని పొంది
అతకబడి దేవుని అభివృద్ధితో అభివృద్ధి పొందు
౨౦ తున్నది. మీరు క్రీస్తుతో కూడా చనిపోయి
లోకముయొక్క మూలపాఠములను విడిచినట్టయితే
లోకములో బ్రతుకుతూ వున్నట్టుగా మనుష్యుల
౨౧ ఆజ్ఞలనున్ను బోధలనున్ను పట్టి—ముట్ట వద్దు రుచి
చూడ వద్దు చేత పట్టుకొన వద్దు అనే కట్టడలకు
౨౨ యెందుకు లోబడుతున్నారు. అవి యన్నీ వాడికే
౨౩ చేయుటవల్ల చెడిపోవుటకై యున్నవి అటువంటి
(కట్టడలు) స్వేచ్ఛారాధనలోనున్ను వినయములో
నున్ను శరీర శిక్షలోనున్ను జ్ఞాన రూపకమైనవని
యెంచబడుతున్నప్పటికిన్ని మాంస తృప్తి నిమిత్త
మై యే మాత్రమున్ను పనికి రావు.

## ౩ పర్వము.

కాబట్టి మీరు క్రీస్తుతో కూడా లేపబడినట్ట
యితే మీది వాటిని వెతకండి. అక్కడ క్రీస్తు
దేవుని కుడి పార్శ్వమందు కూర్చుని యున్నాడు.
౨ మీద వున్నవాటినే గాని భూ సంబంధమైన వా
౩ టిని మనస్కరించకండి యెందుకంటే మీరు చని
పోతిరి మీ జీవము క్రీస్తుతో దేవుని యందు దాచ
౪ బడి యున్నది. మన జీవమై యున్న క్రీస్తు కన
బడేటప్పుడు మీరున్ను ఆయనతో మహిమయందు
కనుపరచబడుదురు.
౫ కాబట్టి భూమి మీదనున్న మీ అవయవముల
నగా వ్యభిచారమున్ను అపవిత్రతయున్ను అతి
మోహమున్ను దురాశయున్ను విగ్రహారాధనయై
యున్న కామాతురత్వమున్ను చావుకు లోపర
౬ చండి. వీటి వల్ల దేవుని కోపము అవిధేయత
౭ కుమాళ్ల మీద వస్తున్నది. వారిలో మీరున్ను వీటి
యందు బ్రతికినప్పుడు నడుచుకొంటూ వుంటిరి.
అయితే యిప్పుడు మీరున్ను కోపము ఆగ్రహము రా
యీ ప్యత్ణ నోటిలోనుంచి రాకుండా దూషణ
దుర్వచనము (మొదలైన) వాటినన్నిటినిన్ని విడిచి
పెట్టండి. పాత మనుష్యుని వాని క్రియలతో ౯
కూడా విడిచి (కొత్త) వాని సృష్టించిన వాని పో ౧౦
లికె చొప్పున పూర్ణ జ్ఞానము కొరకు నూతన
పరచబడుతూ వున్న కొత్త మనుష్యుని ధరించు
కొంటిరి గనుక వొకనితో వొకడు అబద్ధమాడ
కండి. అందులో హెల్లేనీయుడనిన్ని యూదు ౧౧
డనిన్ని లేదు సున్నతియనిన్ని అసున్నతియనిన్ని
లేదు బర్బరస్థుడనిన్ని స్కూథాయుడనిన్ని స్వతం
త్రుడనిన్ని లేదు అయితే క్రీస్తు సమస్తమున్నై ౧౨
యుండి అన్నిటిలోనున్ను వున్నాడు. కాబట్టి
దేవునివల్ల యేర్పరచబడి పరిశుద్ధులున్ను ప్రియు
లున్నై యున్న వారివలె మీరు కరుణా హృదయ
మునున్ను దయనున్ను వినయమునున్ను సాత్వికము
నున్ను దీర్ఘశాంతినిన్ని ధరించుకొని వొకని గూ ౧౩
ర్చి వొకడు తాళుకొని వొకనికి మరియొకని యందు
తప్పు మోపుటకు హేతువు కలిగితే వొకని వొకడు
క్షమించండి. క్రీస్తు యేలాగు మిమ్మును క్షమిం ౧౪
చెనో ఆలాగే మీరున్ను క్షమించండి. అయితే
వీటి అన్నిటి పైని పరిపూర్ణతయొక్క బంధకమైన
ప్రేమను వేసుకొనండి. మరిన్ని దేవుని సమా ౧౫
ధానము మీ హృదయములలో యేలికగా వుండ
నివ్వండి యెందుకంటే దానికి వొక్క శరీరమందు
పిలువబడితిరి. మరిన్ని కృతజ్ఞులై యుండండి.
క్రీస్తు వాక్యము మీలో ఐశ్వర్యముగా నివసించ ౧౬
నివ్వండి. సమస్త జ్ఞానముతో వొకనికి వొకడు
నేర్పుతూ బుద్ధి చెప్పండి. కీర్తనలనున్ను సంగీత
ములనున్ను ఆత్మ సంబంధమైన పాటలనున్ను మీ
హృదయములలో దేవుని గూర్చి కృపతో పాడండి.
మరిన్ని వాక్యమందైనా క్రియయందైనా మీరు ౧౭
యేమి చేసినప్పటికీ చేసేది యేదో సమస్తమున్ను
ప్రభువైన యేసు పేరట చేస్తూ ఆయన ద్వారా తం
డ్రియైన దేవుని యెడల కృతజ్ఞత అగుపరచండి.
స్త్రీలారా ప్రభువుయందు తగిన ప్రకారము ౧౮
మీ పురుషులకు విధేయులై యుండండి.
పురుషులారా మీ భార్యలను ప్రేమించండి ౧౯
వారి యెడల నిష్ఠురపడకండి.
పిల్లలారా మీ తలిదండ్రులకు అన్నిటిలో విధే ౨౦
యులై యుండండి. ప్రభువు యందు యిది యిష్ట
ముగా వున్నది.

౨౧ తండ్రులారా మీ పిల్లల మనస్సు కుంగుచేమో
వారికి కోపము పుట్టించ వద్దు.
౨౨ దాసులారా మనుష్యులనే సంతోషపరిచే వారి
వలె దృష్టి సేవ చేయక దేవునికి భయపడుతూ
హృదయ నిష్కాపట్యముతో మాంసము చొప్పున
మీ యజమానులైన వారికి అన్నిటిలో విధేయులై
౨౩ యుండండి. మరిన్ని మీరు ప్రభువువల్ల స్వా
స్థ్యమనే ప్రతిఫలము పొందుదురని యెరిగి మీరు
౨౪ యేమి చేతురో అది మనుష్యులకు కాకుండా
ప్రభువుకు అయినట్టు మనస్ఫూర్తిగా చేయండి.
౨౫ మీరు ప్రభువైన క్రీస్తుకు దాసులై యుండండి.
అయితే అన్యాయము చేసేవాడు తాను చేసిన
అన్యాయమునకు తగిన దాని పొందును. మరిన్ని
పక్షపాతము వుండదు.
౨౬ యజమానులారా మీరు కూడా ఆకాశములో
యజమానుడు వున్నాడని తెలుసుకొని న్యాయ
మైన దానిన్ని సరియైన దానిన్ని మీ దాసులకు
యివ్వండి.

## ౪ పర్వము.

౧-౨ ప్రార్థనయందు యెడతెగక వుండి అందులో
౩ కృతజ్ఞతతో మెలకువపడండి. మరిన్ని నేను
బంధించబడుటకు హేతువై యున్న క్రీస్తుయొక్క
౪ మర్మమును నేను పలుక తగినట్టు అగుపరిచే
నిమిత్తము దాని పలుకుటకు దేవుడు మాకు వాక్యపు
ద్వారము తెరవ వలెనని మా కొరకున్ను ప్రార్థిం
చండి. సమయమును స్వాధీనపరుచుకొని వెలప
౫ టివారి యెడల జ్ఞానమందు నడుచుకొనండి. ప్రతి
మనుష్యునికిన్ని యేలాగు ప్రత్యుత్తరమివ్వవలెనో
౬ అది మీకు తెలియబడేలాగున మీ వాక్యము
యెల్లప్పుడున్ను వుప్పు రుచి గలదై కృపా సహిత
ముగా వుండనివ్వండి.
౭ ప్రియ సహోదరుడున్ను నమ్మకమైన పరిచా
రకుడున్ను ప్రభువు యందు నాతోటి సేవకుడునై
యున్న తుఖికు నన్ను గూర్చినవాటినన్నిటినిన్ని
మీకు తెలియచేసును. ఆయన మిమ్మును గూర్చిన
వాటిని తెలుసుకొనుటకున్ను మీ హృదయములను
ఆదరించుటకున్ను యీ హేతువు చేతనే ఆయన ౮
నున్ను ఆయనతో కూడా నమ్మిక గల ప్రియ
సహోదరుడున్ను మీలో వొకడునైన ఒనేసి
మున్ను మీ యొద్దికి పంపియున్నాను. వీరు ౯
యిక్కడి సంగతులన్నీ మీకు తెలియచేతురు.
నాతో కూడా చెరలోవున్న అరిస్తర్ఖున్ను బర్న ౧౦
బా బావమరిదియైన * మార్కున్ను మిమ్మును కౌగిలి
స్తున్నారు. ఈయనను గురించి ఆజ్ఞలను పొంది
తిరి ఆయన మీ యొద్దికి వచ్చినట్టయితే ఆయనను
చేర్చుకొనండి. యూస్తు అనే యేసుకూడా మిమ్ము ౧౧
ను (కౌగిలిస్తున్నాడు). సున్నతీ వారిలో వీరు
మాత్రమే దేవుని రాజ్యము కొరకు నా తోటి పని
వారై యున్నారు. వారు నాకు ఆదరణగా వుం ౧౨
డిరి. మీలో వొకడున్ను క్రీస్తుయొక్క సేవకుడు
నైన ఎపఫ్రా మిమ్మును కౌగిలిస్తున్నాడు. మీరు
దేవుని యిష్టమంతటి యందు సంపూర్ణులున్ను పూ
ర్ణ నిశ్చయతగల వారునైన నిలుకడగా వుండ
వలెనని యితడు యెల్లప్పుడున్ను మీ కొరకు ప్రా
ర్థనలవల్ల పోరాడుతున్నాడు యెందుకంటే మీ ౧౩
కొరకున్ను లవొదికైయ వారి కొరకున్ను హియర
పొలి వారి కొరకున్ను ఆయన బహు ఆసక్తి గల
వాడని అతని గురించి సాక్ష్యమిస్తున్నాను. లూకా ౧౪
అనే ప్రియ వైద్యుడున్ను దేమయున్ను మిమ్మును
కౌగిలిస్తున్నారు.
లవొదికైయలో వున్న సహోదరులనున్ను నుం ౧౫
ఫానున్ను అతని యింటిలో వున్న సంఘమునున్ను
కౌగిలించండి.
మరిన్ని యీ వుత్తరము మీలో చదవబడిన తరు ౧౬
వాత లవొదికైయ వారి సంఘములోనున్ను అది
చదవబడేటట్టున్ను లవొదికైయనుంచి (వచ్చే) దాని
మీరున్ను చదివేటట్టున్ను చేయండి. మరిన్ని— ౧౭
నీవు ప్రభువుయందు పొందిన సేవను కొనసాగిం
చుటకు దాని మీద జాగ్రతపడుమని అర్ఖిప్పుతో
చెప్పండి.
పౌలునవే నా చే వ్రాతవల్ల వందనము. నా ౧౮
బంధకములను జ్ఞాపకము చేసుకొనండి. కృప
మీకు తోడై యుండును గాక. ఆమేన్.

* లేక, జ్ఞాతియైన.

# FIRST EPISTLE TO THE THESSALONIANS.

## అపొస్తలుడైన పౌలు

# థెస్సలొనీకైయులకు పంపిన మొదటి పత్రము.

### ౧ పర్వము.

పౌలున్ను సిల్వానున్ను తిమొథెయున్ను తండ్రి
యైన దేవునియందున్ను ప్రభువైన యేసు క్రీస్తు
యందున్ను వుండే థెస్సలొనీకైయుల సంఘమునకు–
మన తండ్రియైన దేవుని వల్లనున్ను ప్రభువైన
యేసు క్రీస్తు వల్లనున్ను కృపయున్ను సమాధాన
మున్ను మీకు కలుగునుగాక.
౨ మీ విశ్వాస క్రియనున్ను ప్రేమ ప్రయాసము
నున్ను మన ప్రభువైన యేసు క్రీస్తు విషయమైన
౩ మీ నిరీక్షణ ఓర్పునున్ను మన తండ్రియైన దేవుని
యెదుట మానక జ్ఞాపకము చేసుకొంటూ మా
ప్రార్థనల యందు మీ పేరెత్తి మీ అందరి కొరకు
యెల్లప్పుడున్ను దేవుని యెడల కృతజ్ఞత అనుసరి
౪ స్తున్నాము. యెందుకంటే దేవునివల్ల ప్రేమించ
బడిన సహోదరులారా మీరు యేర్పరచబడుట
౫ మాకు తెలుసును యెందుకంటే మా సువార్త మీ
యొద్దికి వాక్యముతో మాత్రమే కాదు అయితే
శక్తితోనున్ను పరిశుద్ధాత్మతోనున్ను సంపూర్ణ
నిశ్చయతతోనున్ను తేబడెను. ఆ ప్రకారము
మేము మీ మధ్యను మీ కొరకు యేలాటి వారమై
౬ యుంటిమో దాని మీరు యెరుగుదురు. మరిన్ని
మీరు మిక్కిలీ వుపద్రవమందు పరిశుద్ధాత్మ సంతో
షముతో వాక్యము నైకొని మమ్మునున్ను ప్రభువు
౭ నున్ను అనుసరించిన వారైతిరి గనుక మకెదొనియ
లోనున్ను అఖాయలోనున్ను విశ్వసించేవారందరి
౮ కిన్ని మచ్చుగా వుంటిరి. యెందుకంటే మీ
యొద్దనుంచి ప్రభువుయొక్క వాక్యము మకెదొని
యలోనున్ను అఖాయలోనున్ను మ్రోగెను. అక్క
డనే కాదు అయితే ప్రతి స్థలమందున్ను దేవుని
గూర్చిన మీ విశ్వాసము బయిలువెళ్లెను గనుక యే
౯ మైనా చెప్పుటకు మాకు అవసరము లేదు యెందు
కంటే మీ యొద్ద యేలాటి ప్రవేశము మాకు కలి
గెనో అదిన్ని జీవముగల నిజ దేవుని సేవించుట ౧౦
కున్ను ఆయన చనిపోయిన వారిలోనుంచి లేపిన
తన కుమారుడు—అనగా రాబోయే వుగ్రతనుంచి
మనలను తప్పించే యేసు ఆకాశమునుంచి వచ్చు
టకు యెదురుచూచుటకున్ను మీరు విగ్రహము
లను విడిచి దేవునితట్టు యేలాగు తిరిగితిరో అది
న్ని వారు తామే మమ్మును గురించి తెలియచేస్తు
న్నారు.

### ౨ పర్వము.

యెందుకంటే సహోదరులారా మీ యొద్ద మా ౧
ప్రవేశము వ్యర్థము కాలేదని మీకు తెలుసును.
అయితే మీకు తెలిసే ప్రకారము మేము పూర్వము ౨
ఫిలిప్పీలో శ్రమపడి అవమానము పొంది చాలా
పోరాటముతో దేవుని సువార్తను మీతో చెప్పు
టకు మా దేవుని యందు ధైర్యము తెచ్చుకొంటిమి
యెందుకంటే మేము చెప్పే బోధ కపటము వల్ల ౩
నైనా అపవిత్రత వల్లనైనా మోసముతోనైనా
కాదు అయితే సువార్త మాకు అప్పగించబడుటకు
మేము దేవునివల్ల యోగ్యులమని యెంచబడిన ౪
ప్రకారము మనుష్యులకు కాదు మా హృదయము
లను పరీక్షించే దేవునికే యిష్టులమవుటకు మాట్లా
డుతున్నాము యెందుకంటే మీరు యెరిగి యున్న ౫
ప్రకారము మేము యిచ్చకపు మాటలనైనా లోభ
వేషమునైనా యెన్నడున్ను వాడుకొనలేదు. ఇం
దుకు దేవుడు సాక్షి. మరిన్ని మేము క్రీస్తుయొ ౬
క్క అపొస్తలులమైనందున భారముగా వుండుటకు
అధికారము కలిగినప్పుడు మీ వల్లనే గానీ యిత
రులవల్లనే గానీ మనుష్యులవల్ల మేము ఘనము వెత
కలేదు. అయితే మీ మధ్యను మృదువైనవా ౭
రమై యుంటిమి. దాది తన శిశువులను యేలాగు

౮ పెంచునో ఆలాగే మేమున్ను మిమ్మును వాంఛించి
మీరు మాకు ప్రియులైనందున దేవుని సువార్తను
మాత్రమే కాదు మా ప్రాణములనున్ను మీకు
౯ యిచ్చుటకు మనస్సుగలవారమై యుంటిమి యెం
దుకంటే సహోదరులారా మా ప్రయాసమున్ను
కష్టమున్ను మీరు జ్ఞాపకము చేసుకొంటున్నారు
గదా యేలాగంటే మేము మీలో యెవనికైనా
భారముగా వుండకుండే నిమిత్తము దివారాత్రులు
పని చేస్తూ మీకు దేవుని సువార్తను ప్రకటించి
౧౦ తిమి. విశ్వాసులైన మీ మధ్యను యెంత పరిశుద్ధ
ముగానున్ను న్యాయముగానున్ను నిరపరాధము
గానున్ను ప్రవర్తించితిమో అందుకు మీరున్ను
౧౧ దేవుడున్ను సాక్షులై యున్నారు. అటువలె తన
రాజ్యమునకున్ను మహిమకున్ను మిమ్మును పిలిచిన
౧౨ దేవునికి తగిన రీతిగా మీరు నడిచే కొరకు వొక
తండ్రి తన పిల్లలను యేలాగో ఆలాగే మేమున్ను
మీలో ప్రతివానికిన్ని బుద్ధి చెప్పి బతిమాలుకొని
౧౩ సాక్ష్యమిచ్చితిమని మీకు తెలుసును. కాబట్టి
మీరు మావల్ల వినిన దేవవాక్యము పొందినప్పుడు
దాని మనుష్యుల వాక్యముగా కాదు అది నిజ
ముగా వున్నట్టు విశ్వసించే మీలో కార్యసాధక
మైన దేవుని వాక్యముగా అంగీకరించితిరి గనుక
మేమున్ను యెడతెగక దేవునికి కృతజ్ఞత అగు
౧౪ పరుస్తున్నాము. యేలాగంటే సహోదరులారా
మీరు యూదైయలో క్రీస్తు యేసు యందున్న
దేవుని సంఘములను అనుసరించే వారైతిరి యెం
దుకంటే వారు యూదులవల్ల యేలాటివో ఆలా
టివే మీరున్ను మీ స్వజనులవల్ల అనుభవించితిరి.
౧౫ వారు ప్రభువైన యేసునున్ను తమ ప్రవక్తల
నున్ను చంపిరి. మమ్మును తరిమిరి. దేవునికి
యిష్టులు కారు. మనుష్యులందరికిన్ని విరోధులై
౧౬ యున్నారు. వారు తమ పాపములను యెల్లప్పు
డున్ను నిండ చేసే కొరకు అన్యజనులు రక్షణ
పొందే నిమిత్తము వారితో మాట్లాడుటకు మమ్మును
నిషేధిస్తున్నారు. అయితే తుద ముట్టిన కోపము
వారి మీదికి వచ్చెను.
౧౭ అయితే సహోదరులారా మేము హృదయము
చేత కాదు ముఖము చేతనే కొంత కాలము మ
ట్టుకు మీ యొద్దనుంచి వేరు చేయబడి చాలా కోరి
కెతో మీ ముఖమును చూచుటకు మరీ యెక్కు
౧౮ వగా ప్రయత్న పడితిమి గనుక మేము అనగా
పౌలననే నేను వొకటి రెండు మార్లు మీ యొద్దికి
౧౯ రావలెనని యిచ్ఛయించుకొంటిమి అయితే సైతా
ను మమ్మును అడ్డుపరచెను యెందుకంటే మా నిరీ
క్షణయైనా సంతోషమైనా వుత్సాహ కిరీటమైనా
యేది—మన ప్రభువైన యేసు క్రీస్తు వచ్చేటప్పుడు
ఆయన యెదుట మీరేగదా. నిశ్చయముగా మీరు ౨౦
మా మహిమయున్ను సంతోషమున్నై యున్నారు.

## ౩ పర్వము.

కాబట్టి యికను సహించ లేనందున అథేనైలో ౧
వొంటిగా విడువబడుటకు ఆలోచించి యీ శ్రమ ౨
లలో యెవడున్ను కదలకుండే నిమిత్తము మిమ్మును ౩
స్థిరపరుచుటకున్ను మీ విశ్వాస విషయమై మీకు
బోధపరుచుటకున్ను మన సహోదరుడున్ను దేవుని
సేవకుడున్ను క్రీస్తు సువార్తలో మా జతపనివా
డున్నైన తిమొథెయును పంపితిమి. ఆ శ్రమ
లకు మనము నియమించబడితిమని మీరున్ను యెరు
గుదురు. యెందుకంటే మేము మీ యొద్ద వున్న ౪
ప్పుడు మనము శ్రమపడ బోదుమని మీతో ముం
దర చెప్పితిమి. ఆలాగున కలిగినది. అది మీ
కున్ను తెలుసును. ఇందువల్ల నేనున్ను యికను ౫
సహించ లేకపోయినప్పుడు శోధకుడు మిమ్మును
శోధించుటవల్ల మా ప్రయాసము వొక వేళ వ్యర్థ
మై పోవునేమో అని మీ విశ్వాసమును గూర్చి
తెలుసుకొనే కొరకు పంపితిని. అయితే తిమొ ౬
థెయు యిప్పుడు మీ యొద్దనుంచి మా యొద్దికి
వచ్చి మీ విశ్వాసమును గురించిన్ని మీ ప్రేమను
గురించిన్ని మేము మిమ్మును చూచుటకు యేలాగో
ఆలాగే మీరున్ను మమ్మును చూచుటకు అపేక్షించి
యెల్లప్పుడున్ను మమ్మును బాగా జ్ఞాపకము చేసు
కొనుటను గురించిన్ని మంచి సమాచారము తెలియ
చేసినందున సహోదరులారా మా సమస్తమైన ౭
యిబ్బందిలోనున్ను శ్రమలోనున్ను మీ విశ్వాస
మువల్ల మీ విషయమై ఆదరించబడితిమి యెందు ౮
కంటే యిప్పుడు మీరు ప్రభువు యందు స్థిరపడి
నట్టయితే మేము జీవిస్తున్నాము యేలాగంటే మన ౯
దేవుని యెదుట మేము మీ యెడల యే సంతో
షము పొందుతున్నామో ఆ సమస్త సంతోష
నిమిత్తము దేవునికి యేమి కృతజ్ఞత అగుపరచ గలము.
యెందుకంటే మేము మీ ముఖమును చూచుట ౧౦
కున్ను మీ విశ్వాసముయొక్క తక్కువలను సంపూ
ర్ణము చేయుటకున్ను దివారాత్రులు అత్యధిక
ముగా వేడుకొంటున్నాము.
అయితే మన తండ్రియైన దేవుడున్ను మన ౧౧
ప్రభువైన యేసు క్రీస్తున్ను మీ యొద్దికి మా మా
ర్గమును సరాళము చేతురు గాక. మరిన్ని ౧౨

మేమున్ను మీ యెడల యేలాగో అలాగే మీరు
౧౩ అన్యోన్య ప్రేమయందున్ను మనుష్యులందరి యెడ
లనున్న ప్రేమయందున్ను విస్తరించి క్షేమాభివృద్ధి
పొందుటకు ప్రభువు చేసును గాక. ఆలాగున మన
ప్రభువైన యేసు క్రీస్తు తన పరిశుద్ధులందరితో
వచ్చేటప్పుడు ఆయన మన తండ్రియైన దేవుని
యెదుట మీ హృదయములను పరిశుద్ధత యందు
నిర్దోషమైనవిగా స్థిరపరుచును గాక.

## ౪ పర్వము.

తుదకు సహోదరులారా మేము ప్రభువైన
యేసువల్ల మీకు యిచ్చిన ఆజ్ఞలను మీరు యెరుగు
౨ దురు గనుక మీరు యేలాగు నడుచుకొని దేవుని
సంతోషపరచవలెనో అది మా వల్ల గైకొన్న
ప్రకారము మీరు అంతకంతకు విస్తరించే నిమిత్తము
మిమ్మును వేడుకొని ప్రభువైన యేసు ద్వారా బుద్ధి
౩ చెప్పుతున్నాము యెందుకంటే యిది దేవుని యిష్ట
౪ మే అనగా మీ పరిశుద్ధత. యేలాగంటే మీరు
౫ జారత్వమునకు దూరస్థులై యుండుటయున్ను మీ
లో ప్రతివాడున్ను దేవుని యెరుగని అన్యజనుల
వలె కామాభిలాషయందు కాదు అయితే పరిశుద్ధత
యందున్ను ఘనత యందున్ను తన తన ఘటము
౬ సంపాదించుటకు తెలుసుకొని యీ విషయమందు
అతిక్రమించకనున్న తన సహోదరునికి మోసము
చేయకనున్న వుండవలెను యెందుకంటే మేము
ముందట చెప్పి మీకు సాక్ష్యమిచ్చిన ప్రకారము
ప్రభువు వీటియన్నిటి విషయమై న్యాయము
౭ తీర్చేవాడై యున్నాడు యెందుకంటే పరిశుద్ధత
యందే గాని అపవిత్రతకు దేవుడు మనలను పిలువ
౮ లేదు. కాబట్టి వుపేక్షించే వాడు మనుష్యుని
కాదు తన పరిశుద్ధాత్మను మాకు యిచ్చిన దేవుని
వుపేక్షిస్తున్నాడు.
౯ అయితే సహోదర ప్రేమను గూర్చి నేను
మీకు వ్రాయుట అక్కర లేదు యెందుకంటే
మీరు వొకని వొకడు ప్రేమించుటకు దేవునివల్ల
౧౦ నేర్పబడి యున్నారు. అదిన్నిగాక మకెదో
నియ అంతటిలో వున్న సహోదరులందరి యెడ
౧౧ లనున్ను మీరు అలాగున చేస్తున్నారు. అయిన
ప్పటికిన్ని సహోదరులారా మరీ యెక్కువగా
౧౨ విస్తరించ వలెననిన్ని మీరు వెలపటి వారి యెడల
మర్యాదగా నడిచి మీకు దేని యందైనా తక్కువ
లేకుండే కొరకు మీరు శాంతులై యుండి మేము
మీకు ఆజ్ఞాపించిన ప్రకారము మీ స్వకార్యము
లను జరిగిస్తూ మీ స్వంతమైన చేతులతో పనిచే
యుటకు ఆసక్తిపడ వలెననిన్ని మీకు బుద్ధి చెప్పు
తున్నాము.
అయితే సహోదరులారా నిరీక్షణ లేని యిత ౧౩
రుల వలె మీరు దుఃఖపడక వుండే నిమిత్తము
నిద్రించే వారిని గురించి మీరు యెరుగక వుండు
టకు నాకు మనస్సు లేదు యేలాగంటే యేసు చని ౧౪
పోయి తిరిగీ లేచెనని మనము నమ్మినట్టయితే ఆ
ప్రకారమే దేవుడు యేసు ద్వారా నిద్రించే వారి
నిన్ని ఆయనతో కూడా తీసుకొని వచ్చును.
యెందుకంటే మేము ప్రభువు మాటవల్ల మీతో ౧౫
చెప్పేదేమంటే ప్రభువుయొక్క రాకడ పర్యం
తము సజీవులమై నిలిచియుండే మనము నిద్రించిన
వారికంటే ముందుగా వెళ్లము యెందుకంటే ప్ర ౧౬
భువు తాను ఆర్భాటముతోనున్ను ప్రధానదూత
యొక్క శబ్దముతోనున్ను దేవుని బూరతోనున్ను
ఆకాశమునుంచి దిగివచ్చును. అప్పుడు క్రీస్తు
యందు చనిపోయిన వారు ముందుగా లేతురు.
ఆ మీదట సజీవులమై నిలిచి యున్న మనము వారి ౧౭
తో యేకముగా ప్రభువును యెదురుకొనుటకు
మేఘములలో పైకి కొంచుపోబడుదుము. ఈ
లాగు మనము యెల్లప్పుడున్ను ప్రభువుతో కూడా
వుందుము. కాబట్టి మీరు యీ మాటలవల్ల వొకని ౧౮
వొకడు ఆదరించండి.

## ౫ పర్వము.

అయితే సహోదరులారా ఆ కాలములను ౧
గురించిన్ని ఆ సమయములను గురించిన్ని మీకు
వ్రాయుట అక్కర లేదు యెందుకంటే రాత్రి ౨
వేళ దొంగ యేలాగో అలాగే ప్రభువుయొక్క
దినము వచ్చునని మీకు పరిష్కారముగా తెలుసును.
యెందుకంటే వారు క్షేమమున్ను నిర్భయమున్ను ౩
అని చెప్పేటప్పుడు గర్భవతియైన స్త్రీకి ప్రసవ
వేదన వచ్చే ప్రకారము ఆకస్మికమైన నాశము వా
రికి సంభవించును గనుక వారు తప్పించుకొన లేరు.
అయితే సహోదరులారా ఆ దినము దొంగ వలె ౪
మీ మీద పడుటకు మీరు చీకటిలో వుండరు.
మీరందరున్ను వెలుగు పిల్లలున్ను పగటి పిల్లలున్నై ౫
యున్నారు. మనము రాత్రి వారమున్ను చీకటి
వారమున్ను కాము. కాబట్టి యితరుల వలె ౬
నిద్రించక మెలకువపడి మితముగా వుండవలెను
యెందుకంటే నిద్రించేవారు రాత్రివేళ నిద్రిం ౭
తురు మత్తుగా వుండేవారు రాత్రివేళ మత్తుగా
వుందురు. అయితే పగటివారమైన మనము మిత ౮
ముగా వుండి విశ్వాస ప్రేమలనే మైమరువునున్న

రక్షణయొక్క నిరీక్షణయనే శిరస్త్రాణమున్ను
ధరించుకొందాము యెందుకంటే మనము మెళు
౯ కువపడినా నిద్రించినా ఆయనతో కూడా యేక
ముగా జీవించేలాగున మన కొరకు చనిపోయిన
౧౦ మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా రక్షణ
పొందుటకే గాని కోపమునకు దేవుడు మనలను
౧౧ నియమించ లేదు. కాబట్టి మీరు యిప్పుడు
చేస్తూ వున్న ప్రకారము వొకని వొకడు ఆదరించి*
వొకనికి వొకడు క్షేమాభివృద్ధి కలుగ చేయండి.
౧౨ మరిన్ని సహోదరులారా మీ మధ్యను ప్రయా
సపడి ప్రభువు యందు మీ పైని వుండి మీకు
బుద్ధి చెప్పేవారిని యెరిగి వారి పని నిమిత్తము
౧౩ వారిని ప్రేమతో మిక్కిలీ గొప్పగా యెంచుటకు
వేడుకొంటున్నాము. మరిన్ని వొకనితో వొకడు
సమాధానపడండి.
౧౪ అయితే సహోదరులారా మేము మీకు
బోధించేది యేమంటే—అక్రమముగా నడిచే వా
రికి బుద్ధి చెప్పండి. కుంగిన మనస్సుగల వారిని
ధైర్యపరచండి. బలహీనులకు వూత యివ్వండి.
అందరి యెడల దీర్ఘశాంతులై యుండండి.
కీడుకు ప్రతికీడు యెవడున్ను యెవనికైనా చేయ
౧౫ కుండా చూడండి. అయితే మీరు వొకనియెడల
వొకడున్ను అందరి యెడలనున్ను మంచిదాని యెల్ల
ప్పుడున్ను వెంబడించండి. యెల్లప్పుడున్ను సం ౧౬-
తోషించండి. యెడతెగక ప్రార్థన చేయండి. ౧౮
అన్నిటి యందు కృతజ్ఞత అగుపరచండి యెందు ౧౯
కంటే యిది క్రీస్తు యేసుయందు మిమ్మును గురించి
దేవుని యిష్టమై యున్నది. ఆత్మను ఆర్పకండి. ౨౦
ప్రవచనములను తిరస్కరించకండి. సమస్తమును ౨౧
న్ను పరీక్షించి యుక్తమైన దాని చేపట్టండి. ప్రతి ౨౨
విధమైన చెడ్డదానికి † దూరముగా వుండండి.
అయితే సమాధాన దేవుడు తాను మిమ్మును సం ౨౩
పూర్ణముగా పరిశుద్ధపరుచును గాక. మరిన్ని
ఆత్మ ప్రాణ శరీరములనే మీ సర్వాంగమున్ను మన
ప్రభువైన యేసు క్రీస్తు వచ్చినప్పుడు నిర్దోషముగా
కాపాడబడును గాక. మిమ్మును పిలిచిన వాడు ౨౪
నమ్మకమైన వాడు గనుక ఆలాగు చేసును. సహో ౨౫
దరులారా మా కొరకు ప్రార్థించండి. సహోద ౨౬
రులందరినిన్ని పరిశుద్ధమైన ముద్దుతో కాగిలించండి.
పరిశుద్ధ సహోదరులందరి యెద్ద యీ వుత్తరము ౨౭
చదువబడుటకు ప్రభువు పేరట మీకు ఆనబెట్టు
తున్నాను.
మన ప్రభువైన యేసు క్రీస్తు కృప మీకు తోడై ౨౮
యుండును గాక.

* లేక, వొకనికి వొకడు బోధించి. † లేక, యేది చెడ్డదై కనుబడునో దానికి.

# SECOND EPISTLE TO THE THESSALONIANS.

అపొస్తలుడైన పౌలు

# థెస్సలొనీకైయులకు పంపిన రెండవ పుత్రరము.

## ౧ పర్వము.

పౌలున్ను సిల్వానున్ను తిమొథెయున్ను మన
తండ్రియైన దేవుని యందున్ను ప్రభువైన యేసు
క్రీస్తుయందున్ను వుండే థెస్సలొనీకైయుల సంఘ
మునకు—
౨ మన తండ్రియైన దేవుని వల్లనున్ను ప్రభువైన
యేసు క్రీస్తు వల్లనున్ను కృపయున్ను సమాధాన
మున్ను మీకు కలుగును గాక.
౩ సహోదరులారా తగిన ప్రకారము మేము
యెల్లప్పుడున్ను మీ నిమిత్తము దేవునికి కృతజ్ఞత
౪ అగుపరుచుటకు బాధ్యపడి యున్నాము యెందు
కంటే మీ విశ్వాసము మిక్కిలీ అభివృద్ధి పొం
దుట వల్లనున్ను మీ అందరిలో ప్రతివాని ప్రేమ
అన్యోన్యము విస్తరించుట వల్లనున్ను మీరు అను
భవించే మీ సమస్తమైన హింసాబాధలలో మీ
యోపుణ కొరకున్ను విశ్వాసము కొరకున్ను మేము
దేవుని సంఘములలో మిమ్మును గూర్చి వుత్సహిస్తు
౫ న్నాము. దేని కొరకు మీరు యిప్పుడు శ్రమప
డుతున్నారో ఆ దేవుని రాజ్యమునకు మీరు యో
గ్యులని యెంచబడే నిమిత్తము యిది దేవుని న్యా
౬ యమైన తీర్పుకు దృష్టాంతమై యున్నది. యేలా
౭ గంటే దేవుని యెరగని వారికిన్ని మన ప్రభువైన
యేసు క్రీస్తు సువార్తకు లోబడని వారికిన్ని దం
౮ డన యిచ్చే ప్రభువైన యేసు తన శక్తిగల దూతలతో
ఆకాశమునుంచి అగ్నిజ్వాలలో ప్రత్యక్షుడయేట
ప్పుడు మిమ్మును బాధపరిచే వారికి ప్రతిబాధనున్ను
బాధపడే మీకు మాతో కూడా విశ్రాంతినిన్ని
౯ యిచ్చుట దేవునికి న్యాయమైనదై యున్నది. ఆ
దినమున తన పరిశుద్ధుల యందు మహిమపరచబడు
౧౦ టకున్ను విశ్వసించే వారందరి యందున్ను మా సా
క్ష్యము మీవల్ల నమ్మబడినందున (మీ యందున్ను)
ఆశ్చర్యపడుటకున్ను ప్రభువు వచ్చేటప్పుడు అ
టువంటి వారు ఆయన సముఖమునుంచిన్ని ఆయన
పరాక్రమముగల మహిమనుంచిన్ని శాశ్వత నాశ
నమనే న్యాయ శిక్షను పొందుదురు. మరిన్ని ౧౧
ఇందు నిమిత్తము మన దేవుడు యీ పిలుపుకు
మిమ్మును యోగ్యులని యెంచి మంచితనముయొక్క ౧౨
ప్రతి యోగ్యాలోచనను విశ్వాస క్రియనున్ను
బలముతో నెరవేర్చ వలెనని మీ కొరకు యెల్లప్పు
డున్ను ప్రార్థిస్తున్నాము. అందువల్ల మన దేవుని
యొక్కయున్ను ప్రభువైన యేసుయొక్కయున్ను
కృపచొప్పున మీ యందు మన ప్రభువైన యేసు
క్రీస్తు నామమునకున్ను ఆయన యందు మీకున్ను
మహిమ కలుగుడు.

## ౨ పర్వము.

అయితే సహోదరులారా మన ప్రభువైన ౧
యేసుక్రీస్తు రాకడను గురించిన్ని మనము ఆయన ౨
యొద్ద కూడుకొనుటను గురించిన్ని క్రీస్తుయొక్క
దినము సమీపమైనట్టు ఆత్మవల్లనైనా మాట వల్లనైనా
మా యొద్దనుంచి వచ్చినదనిన వుత్తరము వల్లనైనా
మీరు త్వరగా చంచలమనస్కులై కలతపడక వుం
డుటకు మిమ్మును వేడుకొంటున్నాము. యే విధ ౩
ముగానైనా యెవడున్ను మిమ్మును మోసపరచనివ్వ
కండి యెందుకంటే మొదట ఆ సత్యత్యాగము
వచ్చుటయున్ను ఆ పాప మనుష్యుడు—అవగా ౪
యెవడు యెదిరించి దేవుని మందిరములో దేవుని
వలె కూర్చుండి తానే దేవుడనని తన్ను అగుపరు
చుటవల్ల యేది దేవుడనబడునో యేది పూజ్యము
వునో దానియంతటి మీద తన్ను తానే హెచ్చిం
చుకొనునో ఆ నాశన కుమారుడు బయిలుపడుట
యున్ను కలిగితేనే గాని (ఆ దినము రాదు.)
నేను మీ యొద్ద వున్నప్పుడు వీటిని మీతో చెప్పు ౫
తూ వుంటినని మీకు జ్ఞాపకము లేదా. కాబట్టి ౬
వాడు తన స్వకాలమందు బయిలుపరచబడే కొరకు
అడ్డగించే దాని మీరు యెరుగుదురు యేలాగంటే ౭
ఆజ్ఞావిరుద్ధమనే మర్మము యిప్పుడు జరుగుతు

న్నది అయితే అడ్డగించే వాడు మధ్యనుంచి తియ్య
౮ బడే పర్యంతమే. అప్పుడు ఆ ఆజ్ఞావిరోధి
బయిలుపరచబడును. ప్రభువు తన ముఖ నిశ్వా
సమువల్ల వాని క్షీణింపచేసి తన రాకడయొక్క
౯ ప్రకాశమువల్ల సంహరించును. ఆ (ఆజ్ఞావిరోధి)
రాకడ అబద్ధముయొక్క సమస్తమైన బలముతోను
న్ను లక్షణములతోనున్ను అద్భుతములతోనున్ను
౧౦ అన్యాయముయొక్క సమస్తమైన మోసముతోను
న్ను నశించేవారిలో సైతాను జరిగించే* ప్రకా
రము వుండును యెందుకంటే వారు రక్షించబడు
టకు సత్యమును గూర్చిన ప్రేమను అంగీకరించ
౧౧ లేదు. ఇందువల్ల సత్యమును నమ్మక అన్యాయ
౧౨ మందు సంతోషించేవారందరున్ను శిక్షావిధి పొందే
కొరకు వారు ఆ అబద్ధమును నమ్ముటకు మోసము
జరుగుట దేవుడు వారికి పంపుతున్నాడు.
౧౩ అయితే ప్రభువువల్ల ప్రేమించబడిన సహో
దరులారా ఆత్మ పరిశుద్ధపరుచుటవల్లనున్ను సత్యము
నమ్ముటవల్లనున్ను రక్షణ కొరకు దేవుడు ఆదినుంచి
మిమ్మును యేర్పరిచెను గనుక మేము మీ నిమిత్తము
యెల్లప్పుడు దేవునికి కృతజ్ఞత అగుపరుచుటకు
౧౪ బాధ్యులమై యున్నాము. అందు నిమిత్తము
మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు మహిమ పొం
దుటకు ఆయన మా సువార్తవల్ల మిమ్మును పిలి
౧౫ చెను. కాబట్టి సహోదరులారా నిలుకడగా
వుండి మా మాట వల్లనైనా మా పుత్తరము వల్లనైనా
౧౬ మీకు నేర్పబడిన బోధలను పట్టుకోనండి. అయి
తే మన ప్రభువైన యేసు క్రీస్తు తానున్ను మన
లను ప్రేమించి కృపవల్ల శాశ్వతమైన ఆదరణను
న్ను మంచి నిరీక్షణనున్ను యిచ్చిన మన తండ్రి
౧౭ యైన దేవుడున్ను మీ హృదయములకు నెమ్మది
కలగచేసి ప్రతి సద్వాక్యమందున్ను ప్రతి సత్కా
ర్యమందున్ను మిమ్మును స్థిరపరుతురు గాక.

## ౩ పర్వము.

తుదకు సహోదరులారా మీలో వున్న
ప్రకారము ప్రభువుయొక్క వాక్యము వ్యాపించి
పరుగెత్తి మహిమ పొందే నిమిత్తమున్ను మేము
౨ మూర్ఖులైన దుష్టమనుష్యులనుంచి తప్పించబడే
నిమిత్తమున్ను మా కొరకు ప్రార్థించండి యెందు
౩ కంటే విశ్వాసము అందరిది కాదు. అయితే
ప్రభువు నమ్మకముగా వున్నాడు. ఆయన మిమ్మును
౪ స్థిరపరిచి కీడునుంచి కాపాడును. మరిన్ని మేము
మీకు ఆజ్ఞాపించే వాటిని మీరు చేస్తున్నారనిన్ని
చేతురనిన్ని ప్రభువు యందు మిమ్మును గురించి
నమ్ముతున్నాము. అయితే ప్రభువు దేవుని ప్రేమ
కున్ను క్రీస్తు ఓరుపుకున్ను మీ హృదయములను ౫
నడిపించును గాక.
మరిన్ని సహోదరులారా క్రమము తప్పి ౬
మేము అప్పగించిన పద్ధతుల ప్రకారము నడువని
ప్రతి సహోదరుని యొద్దనుంచి తొలిగిపో వలె
నని మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మీకు
ఆజ్ఞాపిస్తున్నాము యెందుకంటే మమ్మును యేలాగు ౭
వెంబడించ వలెనో అది మీకు తెలుసును. యే
లాగంటే మేము మీ మధ్యను అక్రమముగా
నడువ లేదు మరిన్ని యెవని యొద్దనున్ను వుచిత ౮
ముగా ఆహారము తినక మేము మీలో యెవని
మీదనున్ను భారము మోపకుండే కొరకు ప్రయా
సముతోనున్ను కష్టముతోనున్ను దివారాత్రులు
పని చేస్తూ వుంటిమి. మీరు మమ్మును అనుస ౯
రించే కొరకు మమ్మును మేము మచ్చుగా అగుపరు
చుటకే గాని మాకు అధికారము లేనందున కాదు
యెందుకంటే మేము మీ యొద్ద వున్నప్పుడు యెవ ౧౦
డైనా పని చేయనొల్లక పోతే తిన కూడదని మీకు
ఆజ్ఞాపించితిమి. యెందుకంటే పని యేమిన్ని ౧౧
చేయక పరుల జోలికి పోయి అక్రమముగా నడిచే
కొందరు మీలో వున్నారని వింటున్నాము. అటు ౧౨
వంటి వారు నిమ్మళముగా పని చేస్తూ తమ స్వకీ
యమైన ఆహారము తిన వలెనని మన ప్రభువైన
యేసు క్రీస్తు పేరట వారికి ఆజ్ఞాపించి బోధిస్తు
న్నాము. అయితే సహోదరులారా యుక్తము ౧౩
గా† చేయుట యందు విసక వద్దు. ఈ పుత్త ౧౪
రము వల్లనైన మా మాటకు యెవడైనా లోబడనట్ల
యితే అతనికి గురుతు వేసి అతడు సిగ్గుపడే కొరకు
అతనితో సహవాసము చేయవద్దు. అయినప్పటి ౧౫
కిన్ని అతని శత్రువుడని యెంచక సహోదరుడని
అతనికి బుద్ధి చెప్పండి. సమాధాన ప్రభువు ౧౬
తాను మీకు యెల్లప్పుడున్ను ప్రతి విధముల చేతను
సమాధానము యిచ్చును గాక. ప్రభువు మీ
అందరికి తోడై యుండును గాక.
పౌలునైన నా చేవ్రాత వల్లనైన ఆశీర్వచనము ౧౭
చూడండి. ఇది ప్రతి వుత్తరమందున్ను నా గురుతై
యున్నది. ఆలాగు వ్రాస్తున్నాను. మన ప్రభు ౧౮
వైన యేసు క్రీస్తుయొక్క కృప మీకందరికి తోడై
యుండును గాక.

* లేక, శక్తి ప్రకారము. † లేక, మేలు.

# FIRST EPISTLE TO TIMOTHY.

అపొస్తలుడైన పౌలు

# తిమొథెయుకు పంపిన మొదటి పత్రము.

## ౧ పర్వము.

మన రక్షకుడైన దేవుని యొక్కయున్ను మన
నిరీక్షణయైన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క
యున్ను నిర్ణయమువల్ల యేసు క్రీస్తు అపొస్తలుడై
యున్న పౌలు విశ్వాసమందు నా నిజ కుమారుడైన
తిమొథెయుకు—
౨ మన తండ్రియైన దేవుని వల్లనున్ను మన ప్రభు
వైన యేసు క్రీస్తు వల్లనున్ను కృపయున్ను కరుణ
యున్ను సమాధానమున్ను కలుగును గాక.
౩ నేను మకెదోనియకు ప్రయాణమైనప్పుడు నీవు
కొందరికి వారు యితర బోధ చేయ వద్దనిన్ని
౪ విశ్వాసమందున్న దేవుని నిర్వాహకత్వము కంటె
తర్కములను యెక్కువగా జరిగించే కథలనున్ను
తీరని వంశావళులనున్ను లక్ష్యపెట్ట వద్దనిన్ని ఆజ్ఞా
పించే నిమిత్తము ఎఫెసులో నిలువ వలెనని నిన్ను
౫ వేడుకొనిన ప్రకారము (చేయుము.) అయితే ఆజ్ఞ
యొక్క అభిప్రాయము యేదంటే పవిత్ర హృదయ
మునుంచిన్ని మంచి మనస్సాక్షినుంచిన్ని నిష్కపట
౬ మైన విశ్వాసమునుంచిన్ని కలిగే ప్రేమ. వీటిని
కొందరు తప్పి ఆజ్ఞాప్రమాణపు బోధకులై యుండ
౭ గోరి తాము చెప్పే వాటినైనా వేటిని గురించి
దృఢిగా పలుకుదురో వాటినైనా గ్రహించక
౮ వట్టి పేలుటల తట్టు తిరిగిరి. అయినప్పటికిన్ని
నాకు అప్పగించబడిన శ్రీమంతుడైన దేవుని మహి
౧౦ మ గల సువార్త చొప్పున అనీతిమంతులకున్ను
౧౧ అవిధేయులకున్ను భక్తిహీనులకున్ను పాపులకున్ను
అపవిత్రులకున్ను మతదూషకులకున్ను పితృహంత
కులకున్ను మాతృహంతకులకున్ను నరహంతకులకు
న్ను వ్యభిచారులకున్ను పురుషసంయోగులకున్ను
మనుష్యచోరులకున్ను అబద్ధికులకున్ను అప్రమాణి
కులకున్ను స్వస్థ బోధకు విరోధమైనది మరి యే
దైనా వుంటే (దానికిన్ని) ఆజ్ఞాప్రమాణము నియ
మించబడెను గాని నీతిమంతుని కొరకు కాదని
యెవడైనా యెరిగి ఆజ్ఞాప్రమాణమునకు అనుకూల
ముగా దాని వాడుకొంటే అది మంచిదని యెరు
గుదుము. మరిన్ని పూర్వము దూషకుడనున్ను ౧౨
తరిమే వాడనున్ను హింసకుడనున్నైన నన్ను సేవలో
వుంచి నన్ను నమ్మకమైన వానిగా యెంచినందున ౧౩
నన్ను బలపరిచిన మన ప్రభువైన క్రీస్తు యేసును
గూర్చి కృతజ్ఞుడనై యున్నాను. అయితే తెలివి
లేక అవిశ్వాసమందు చేస్తిని గనుక కనికరము
పొందితిని. మరిన్ని మన ప్రభువుయొక్క కృప ౧౪
క్రీస్తు యేసు యందున్న విశ్వాసముతోనున్ను ప్రే
ముతోనున్ను అత్యధికముగా విస్తరించెను. పాపు ౧౫
లను రక్షించుటకు క్రీస్తు యేసు యీ లోకము
నకు వచ్చెననే వాక్యము నమ్మతగినదిన్ని పూర్ణాంగీ
కారమునకు యోగ్యమైనదిన్నై యున్నది. వారి
లో నేను మొదటి వాడనై యున్నాను. అయితే ౧౬
యేసుక్రీస్తు తన యందు నిత్య జీవ నిమిత్తమై
విశ్వసించబోయే వారికి మచ్చుగా ఆ పూర్ణ
దీర్ఘశాంతమును మొదటివాడనైన నా యందు
అగుపరిచే కొరకు నేను కనికరము పొందితిని.
నిత్యుడైన రాజుకు అనగా అక్షయుడున్ను అదృ ౧౭
శ్యుడున్ను అద్వితీయుడున్నైన జ్ఞానముగల దేవు
నికి ఘనమున్ను మహిమయున్ను యుగ యుగ
ముల పర్యంతము కలుగును గాక. ఆమేన్.
కుమారుడవైన తిమొథెయూ నిన్ను గురించి ౧౮
ముందర చెప్పబడిన ప్రవచనముల చొప్పున నీవు
వాటివల్ల యీ మంచి యుద్ధము జరిగించే కొరకు
యీ యాజ్ఞను నీకు అప్పగిస్తున్నాను. (ఇందుకు) ౧౯
విశ్వాసమున్ను మంచి మనస్సాక్షిన్ని గైకొన
వలెను. దీని కొందరు తొలగించి విశ్వాస విష

౨౦ యమై వ్రాడ బద్ధులై నశించిన వారైరి. వారిలో
హుమెనైయున్ను అలెక్సంద్రున్ను వున్నారు.
వీరు దూషించక వుండుటకు శిక్షించబడే నిమిత్తము
వీరిని సైతానుకు అప్పగించితిని.

## ౨ పర్వము.

కాబట్టి మనము పూర్ణ భక్తితోనున్ను గాంభీర్య
ముతోనున్ను నెమ్మదిగానున్ను సుఖముగానున్ను
౨ జీవితకాలము గడిపే నిమిత్తము మనుష్యులందరి
కొరకున్ను రాజుల కొరకున్ను అధికారము గల
వారందరి కొరకున్ను వేడుకొనుటలున్ను ప్రార్థ
నలున్ను విజ్ఞాపనములున్ను కృతోపకార స్తోత్ర
ములున్ను చేయబడ వలెనని అన్నిటికంటే ముందు
౩ గా బోధిస్తున్నాను యెందుకంటే మనుష్యులందరు
౪ రక్షణ పొందుటకున్ను సత్యముయొక్క నిండు తెలి
వికి వచ్చుటకున్ను యిచ్ఛయించే మన రక్షకుడైన
దేవుని యెదుట యిది మంచిదిన్ని యిష్టమైనదిన్ని
౫ యున్నది. యెందుకంటే దేవుడొక్కడున్ను దేవు
నికిన్ని మనుష్యులకున్ను మనుష్యుడైన యేసుక్రీ
౬ స్తనే మధ్యవర్తి యొక్కడున్ను వున్నారు. ఈ
యన అందరికొరకు తన్ను తానే విమోచన క్రయ
ధనముగా యిచ్చెను యిది స్వకాలముల యందు
౭ సాక్ష్యము పొందేది. అందునిమిత్తము నేను ప్రక
టించే వాడగానున్ను అపొస్తలుగానున్ను—క్రీస్తు
యందు నిజము చెప్పుతున్నాను అబద్ధమాడను—
విశ్వాస సత్యముల యందు అన్యజనులకు బోధకు
డగానున్ను నియమించబడితిని.
౮ కాబట్టి ప్రతి స్థలమందున్ను పురుషులు కోప
మున్ను వాగ్వాదములున్ను విడిచి పవిత్రమైన
చేతులెత్తి ప్రార్థించ వలెనని కోరుతున్నాను.
౯ ఆలాగు స్త్రీలున్ను సిగ్గుతోనున్ను స్వస్థచిత్తముతో
నున్ను తగిన వస్త్రములచేతనేగాని జడ వెంట్రు
కలతోనైనా బంగారముతోనైనా ముత్యములతో
నైనా మిక్కిలి వెలగల వస్త్రములతోనైనా కాదు
౧౦ అయితే దైవ భక్తిగలవారమని చెప్పుకొనే స్త్రీ
లకు తగిన ప్రకారముగా మంచి క్రియలవల్ల తమ్ము
౧౧ తామే అలంకరించుకొనవలెను. స్త్రీలు మౌన
ముగా వుండి పూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను.
౧౨ అయితే బోధించుటకైనా పురుషుని మీద అధికా
రము చేయుటకైనా స్త్రీకి సెలవివ్వను. ఆమె
౧౩ మౌనముగా వుండ వలెను. యెందుకంటే మొదట
ఆదామున్ను తరువాత ఏవయున్ను నిర్మించబడిరి.
మరిన్ని ఆదాము మోసపరచబడ లేదు అయితే ౧౪
స్త్రీ మోసపరచబడి అపరాధములో పడెను. అ ౧౫
యినప్పటికిన్ని స్వస్థ చిత్తముతో వారు విశ్వాస
ప్రేమ పరిశుద్ధతల యందు నిలకడగా వున్నట్ట
యితే పిల్లల కానుపువల్ల ఆమె రక్షించబడును.

## ౩ పర్వము.

ఎవడైనా అధ్యక్షతను ఆశించినట్టయితే దొడ్డ ౧
పని కోరుతున్నాడనే మాట నమ్మ తగినదై యున్నది.
కాబట్టి అధ్యక్షుడు నిందా రహితుడున్ను వొక్క ౨
భార్య గల పురుషుడున్ను జాగ్రతగల వాడున్ను
స్వస్థచిత్తుడున్ను మర్యాదాస్థుడున్ను అతిథ్యప్రి
యుడున్ను బోధించుటకు తగిన వాడున్నై యుండ
వలెను. మద్యపానియున్ను కొట్టేవాడున్ను లాభ ౩
ము అపేక్షించే వాడున్ను కాక సాత్వికుడున్ను
పోట్లాడని వాడున్ను ధనాపేక్ష లేని వాడున్నై
యుండ వలెను. మరిన్ని పూర్ణ మాన్యతతో ౪
లోబడిన పిల్లలు గలవాడై తన యింటివారిని బాగా
యేలే వాడై యుండ వలెను. అయితే యెవడైనా ౫
తన యింటివారిని యేలుట తెలియక పోతే దేవుని
సంఘమును యేలాగు జాగ్రత చేయ గలడు.
అతడు గర్వముతో వుప్పొంగి సైతానుయొక్క ౬
శిక్షావిధికి లోబడకుండే కొరకు కొత్తగా చేరినవాడై
యుండ కూడదు. మరిన్ని సైతానుయొక్క నిం ౭
దలోనున్ను వురిలోనున్ను పడకుండే నిమిత్తము
పైవారివల్ల మంచి సాక్ష్యము పొందినవాడై యుండ
వలెను. ఆ ప్రకారము పరిచారకులు మాన్యులై ౮
ద్విజిహ్వులున్ను చాలా మద్యపానాసక్తులున్ను
లాభము అపేక్షించే వారున్నై యుండక విశ్వాస ౯
మర్మమును పవిత్ర మనస్సాక్షితో గైకొనే వారై
యుండ వలెను. మరిన్ని వారున్ను మొదట పరీ ౧౦
క్షించబడిన తరువాత నిరపరాధులైతే పరిచారక
త్వము పొందనిమ్ము. ఆలాగు భార్యలు మాన్యలై ౧౧
కొండెములు చెప్పని వారున్ను స్వస్థచిత్తలున్ను
అన్నిటి యందు నమ్మకమైన వారున్నై యుండ
వలెను. పరిచారకులు వొక్కొక్క భార్యగల ౧౨
వారై పిల్లలనున్ను తమ స్వకీయమైన యింటి వారి
నిన్ని బాగా యేలేవారై యుండవలెను. యెందు ౧౩
కంటే పరిచారకత్వము బాగా జరిగించిన వారు
తమకు మంచి స్థితినిన్ని క్రీస్తు యేసు యందున్న
విశ్వాస విషయమై బహు ధైర్యమున్ను పొందు
దురు. శీఘ్రముగా నీ యొద్దికి వచ్చుటకు నిరీక్షి ౧౪
స్తున్నాను అయితే నేను ఆలస్యము చేసే పక్ష ౧౫
మందు దేవుని యింటిలో నీవు యేలాగు ప్రవర్తించ

వలెనో అది నీవు యెరిగే కొరకు వీటిని నీకు
వ్రాస్తున్నాను. యెందుకంటే అది జీవించే దే
వుని సంఘమై సత్యముయొక్క స్తంభమున్ను ఆధా
౧౬ రమున్నై యున్నది. మరిన్ని దైవ భక్తియొక్క
మర్మము నిరాక్షేపముగా గొప్పదై యున్నది యె
మంటే—దేవుడు మాంసమందు ప్రత్యక్షుడాయెను.
ఆత్మ యందు నీతిమంతుడని తీర్పబడెను. దూత
లకు అగుపడెను. ప్రజలలో ప్రకటించబడెను.
లోకమందు నమ్మబడెను. మహిమలోకి యెత్తబడెను.

## ౪ పర్వము.

అయితే అంత్యదినములలో అబద్ధమాడేవారి
వేషధారణ యందు కొందరు మోసపరచే ఆత్మల
యందున్ను దయ్యముల బోధయందున్ను శ్రద్ధచేసి
విశ్వాసత్యాగము చేతురని ఆత్మ తేటగా చెప్పుతు
౨ న్నది. వారు తమ మనస్సాక్షి విషయమై వాత
వేయబడి పెండ్లాడుటకు నిషేధిస్తూ సత్యమును
౩ యెరిగిన విశ్వాసుల చేత కృతజ్ఞతతో పుచ్చుకొన
బడే కొరకు దేవుడు సృష్టించిన ఆహారములను
౪ మానవలెనని చెప్పుతూ వుందురు. యెందుకంటే
దేవుని ప్రతి సృష్టియున్ను మంచిది. మరిన్ని
కృతజ్ఞతతో పుచ్చుకొంటే విసర్జించ వలసినది యే
౫ దిన్ని లేదు యెందుకంటే దేవుని వాక్యమువల్లను
న్ను ప్రార్థన వల్లనున్ను అది పరిశుద్ధపరచబడి
యున్నది.
౬ వీటిని నీవు సహోదరులకు బోధిస్తూ నీవు
అనుసరించిన సుబోధయొక్కయున్ను విశ్వాసము
యొక్కయున్ను వాక్యములయందు పెంచబడుతూ
యేసు క్రీస్తుయొక్క మంచి సేవకుడవై యుందువు.
౭ అయితే వృద్ధ స్త్రీల పేలుటలైన కథలను విస
ర్జించి దేవభక్తి నిమిత్తము నీకు నీవే అభ్యసించుకొ
౮ నుము యెందుకంటే శరీరము అభ్యసించుట కొంత
మట్టుకే ప్రయోజనమై యున్నది అయితే దేవభక్తికి
యిప్పటి జీవమును గురించిన్ని రాబోయే దాని
గురించిన్ని వాగ్దత్తము కలిగి యున్నందున అది
౯ అన్నిటికిన్ని ప్రయోజనమై యున్నది. ఇది నమ్మ
తగినదిన్ని పూర్ణాంగీకారమునకు తగినదిన్నైన
౧౦ వాక్యము—యెందుకంటే మనుష్యులందరికిన్ని విశే
షముగా విశ్వాసులకున్ను రక్షకుడై యున్న సజీవ
దేవుని యందు నిరీక్షణ వుంచి యున్నాము గనుక
యిందు నిమిత్తము ప్రయాసపడుతూ అవమాన
మున్ను పొందుతున్నాము.
౧౧ వీటిని ఆజ్ఞాపించి బోధించుము. నీ యౌవన
౧౨ మును యెవనినిన్ని వుపేక్షించనివ్వకుము. అయితే
మాట యందున్ను నడత యందున్ను ప్రేమ యం
దున్ను ఆత్మయందున్ను విశ్వాసమందున్ను పవిత్రత
యందున్ను విశ్వాసులకు మచ్చుగా వుండుము.
నేను వచ్చేపర్యంతము చదువుట యందున్ను బుద్ధి ౧౩
చెప్పుట యందున్ను బోధించుట యందున్ను జాగ్ర
తపడుము. పెద్దలు చేతులుంచుటతో ప్రవచనము ౧౪
ద్వారా నీకు యివ్వబడి నీలో వున్న వరమును
గురించి అలక్ష్యము చేయవద్దు. నీ అభివృద్ధి అం ౧౫
దరికిన్ని తేటపడే నిమిత్తము వీటి యందు నసస్క
రించి వీటిలో పూర్తిగా వుండుము. నిన్ను గురిం ౧౬
చిన్ని నీ బోధను గురించిన్ని చూచుకొనుము.
వీటిలో నిలిచి యుండుము యెందుకంటే ఆలాగు
చేసి నీవు నిన్నున్ను నీ మాట వినే వారినిన్ని
రక్షింతువు.

## ౫ పర్వము.

వృద్ధుని గద్దించక తండ్రివలెనున్ను యౌవనస్థు ౧
లను అన్నదమ్ముల వలెనున్ను వృద్ధ స్త్రీలను తల్లుల ౨
వలెనున్ను యౌవన స్త్రీలను పూర్ణ పవిత్రతతో
అక్క చెల్లెండ్ర వలెనున్ను చూచి వారికి బుద్ధి
చెప్పుము. నిజముగా విధవలై యుండే విధవలను ౩
సన్మానించుము. అయితే యే విధవకైనా పిల్లలు ౪
గానీ మనుమలు గానీ వుంటే వీరు మొదట తమ
యింటివారి విషయమై భక్తిగా నడుచుటయున్ను
తమ తలిదండ్రులకు ప్రత్యుపకారము చేయుట
యున్ను నేర్చుకొన వలెను యెందుకంటే యిది
దేవుని యెదుట మంచిదిన్ని యిష్టమైనదిన్నై యు
న్నది. అయితే వొంటిగా వుండే నిజమైన విధవ ౫
దేవుని యందు నిరీక్షించి వేడుకొనుటల యందున్ను
ప్రార్థనల యందున్ను దివారాత్రము నిలకడగా
వుండును. అయితే సుఖభోగముల యందు ప్రవ ౬
ర్తించినది జీవిస్తూ చనిపోయినదై యున్నది. వారు ౭
నిర్దోషులై యుండుటకు వీటిని ఆజ్ఞాపించుము.
అయితే యెవడైనా స్వకీయులనున్ను విశేషముగా ౮
తన యింటి వారినిన్ని సంరక్షించక పోతే వాడు
విశ్వాసము విడిచి అవిశ్వాసి కంటే దుష్టుడై యుం
డును. అరువై యేండ్లకంటే తక్కువ కాక ౯
వొక్క పురుషునికి భార్యయై మంచి క్రియలవల్ల ౧౦
పేరు పొందిన విధవ పిల్లలను పెంచి ఆతిథ్యము
చేసి పరిశుద్ధుల పాదములు కడిగి బాధపడిన వారికి
సహాయము చేసి ప్రతి సత్కార్యమునున్ను వెంబ
డించినదైతే ఆమె విధవల లెక్కలో చేర్చబడ
నిమ్ము. అయితే తక్కువ వయస్సు గల విధవలను ౧౧
చేర్చవద్దు యెందుకంటే వారు క్రీస్తుకు విరోధ

౧౨ ముగా నిరంకుశలైనప్పుడు పెండ్లాడుటకు కోరి తమ
మొదటి విశ్వాసము విడుచుటవల్ల తీర్పు పొందు
౧౩ దురు. మరిన్ని వారు యింటింటికి తిరుగుతూ
బద్ధకురాండ్లవుటకు నేర్చుకొందురు. బద్ధకురాండ్లు
మాత్రమే గాక వదరే వారున్ను పరుల జోలికి
౧౪ వచ్చే వారున్నై పలుకరానివి పలుకుదురు. కా
బట్టి యౌవన స్త్రీలు వివాహము చేసుకొని పిల్ల
లను కని గృహపరిపాలన జరిగించి నింద నిమిత్తము
విరోధికి యే హేతువున్ను యివ్వకుండ వలెనని
౧౫ కోరుతున్నాను యెందుకంటే యిందాక కొందరు
౧౬ తోవ తప్పి సైతాను వెనుకకు వెళ్లిరి. విశ్వ
సించే పురుషునికైనా స్త్రీకైనా విధవలు వుంటే
సంఘము నిజ విధవలకు సహాయము చేసే కొరకు
దానిమీద భారము వుంచక వారే వీరికి సహాయము
చేయ వలెను.
౧౭ బాగా అధికారము చేసే పెద్దలు—వాక్యమందు
న్ను బోధించుట యందున్ను ప్రయాసపడే వారు
విశేషముగా రెట్టింపు ఘనమునకు పాత్రులని యెం
౧౮ చబడనిమ్ము యెందుకంటే—నూర్చేడా యెద్దు మూ
తికి బుట్ట వేయ వద్దనిన్ని మరిన్ని పనివాడు తన
జీతమునకు పాత్రుడనిన్ని లేఖనము చెప్పుతున్నది.
౧౯ ఇద్దరు ముగ్గురు సాక్షులు వుంటేనే గాని పెద్దకు
విరోధముగా దోషారోపణ అంగీకరించ వద్దు.
౨౦ ఇతరులు భయపడే కొరకు పాపము చేసేవారిని
౨౧ అందరి యెదుట గద్దించుము. యేదిన్ని పక్షపా
తముతో చేయక వీటిని గైకొన వలెనని దేవుని
యెదుటనున్ను ప్రభువైన యేసు క్రీస్తు యెదుట
నున్ను యేర్పరచబడిన దూతల యెదుటనున్ను నీకు
ఆనబెట్టుతున్నాను.
౨౨ ఎవని మీదనైనా చేతులు త్వరగా వుంచకుము.
పరుల పాపములలో పాలివాడవై యుండ వద్దు.
నిన్ను నీవే పవిత్రునిగా కాపాడుకొనుము.
౨౩ ఇకను నీళ్లు మాత్రము తాగక నీ కడుపు కొర
కున్ను తరుచుగా వచ్చే నీ బలహీనతల కొరకున్ను
కొంచెము ద్రాక్షారసము పుచ్చుకొనుము.
౨౪ కొందరు మనుష్యుల పాపములు తేటగా బయి
లుపడి న్యాయపు తీర్పునకు ముందట నడుస్తున్నవి.
౨౫ మరి కొందరిని వెంబడిస్తున్నవి. ఆ ప్రకారమే
కొందరి మంచి క్రియలున్ను తేటగా బయిటబడు
తున్నవి. ఆలాగు కానివి దాచబడ నేరవు.

## ౬ పర్వము.

దేవుని నామమున్ను ఆయన బోధయున్ను
దూషించబడక వుండే కొరకు యెందరు కాడి
కింది దాసులై యున్నారో వారు తమ స్వకీయ
యజమానులు సమస్త ఘనమునకు పాత్రులని యెం
చవలెను. మరిన్ని విశ్వాసులైన యజమానులు ౨
గలవారు వారు సహోదరులుగదా అని వారిని
నిర్లక్ష్యపెట్టక మరీ యెక్కువగా వారికి సేవ చేయ
వలెను. యెందుకంటే యీ వుపకారము పొందే
వారు విశ్వాసులున్ను ప్రియులున్నై యున్నారు.
వీటిని బోధించి బుద్ధి చెప్పుము.
యెవడైనా మన ప్రభువైన యేసు క్రీస్తుయొ ౩
క్క స్వస్థ వాక్యములనున్ను దైవభక్తికి అనుగుణ
మైన బోధనున్ను లక్ష్యపెట్టక వేరే రీతిగా బోధిం
చితే ఆయన అహంకరించి యేమిన్ని యెరుగక ౪
తర్కములను గురించిన్ని వాగ్వాదములను గురిం
చిన్ని వ్యాధిపడి యున్నాడు. వాటివల్ల అసూయ
యున్ను జగడమున్ను దూషణాలున్ను దురనుమాన
ములున్ను మనస్సు చెరపబడి సత్యహీనులై దైవ ౫
భక్తి లాభ వ్యాపారమని యెంచుకొనే మనుష్యుల
యొక్క వ్యర్థ వివాదములున్ను కలుగుతున్నవి.
అట్టివారికి దూరముగా వుండుము. అయితే సం ౬
తుష్టి సహితమైన దైవభక్తి బహు లాభ వ్యాపారమై
యున్నది. యేలాగంటే మనము యీ లోకము ౭
లోకి యేమిన్ని తేలేదు. దీనిలోనుంచి యేమిన్ని
తీసుకొని వెళ్లలేమని స్పష్టమై యున్నది. అయితే ౮
అన్న వస్త్రములు గలవారమై వాటివల్ల తృప్తి
పొందుదుము. అయితే ధనవంతులౌటకు అపే ౯
క్షించే వారు శోధనలోనున్ను వురిలోనున్ను వివే
కము లేనటువంటిన్ని హానికరమైనటువంటిన్ని అ
నేక దురాశలలోనున్ను పడుదురు. ఇవి మను ౧౦
ష్యులను నాశన ప్రళయములలో ముంచి వేసు
ను యెందుకంటే ధనాపేక్ష సమస్తమైన కీడులకు
మూలమై యున్నది. కొందరు దాని వాం
ఛించి విశ్వాసమునుంచి తొలగి నానా దుఃఖము
లతో తమ్మును తామే పొడుచుకొనిరి. అయితే
ఓ దేవుని మనుష్యుడా నీవు వీటిని విడిచి నీతినిన్ని
భక్తినిన్ని విశ్వాసమునున్ను ప్రేమనున్ను వోర్పు ౧౧
నున్ను సాత్వికమునున్ను వెంబడించుము. విశ్వా ౧౨
సముయొక్క మంచి పోరాటముతో పోరాడుము.
నిత్య జీవమును పట్టుకొనుము. దానికై నీవు
పిలువబడి అనేక సాక్షుల యెదుట మన మంచి
వొప్పుకొనుట వొప్పుకొంటివి. సమస్తమున్ను జీవిం ౧౩
పజేసే దేవుని యెదుటనున్ను పొంతిపిలాతు యొద్ద
మంచి వొప్పుకొనుటకు సాక్ష్యమిచ్చిన యేసుక్రీస్తు
యెదుటనున్ను నీవు నిష్కళంకముగానున్ను అనిం ౧౪

ద్యముగానున్న యీ ఆజ్ఞను మన ప్రభువైన యేసు
క్రీస్తు ప్రత్యక్షత పర్యంతము గైకొన వలెనని
౧౫ నీకు ఆజ్ఞాపిస్తున్నాను. అది తన స్వకాలముల
యందు శ్రీమంతుడైన అద్వితీయ నాథుడు అగు
పరచును. ఆయన రాజులకు రాజున్ను ప్రభు
౧౬ వులకు ప్రభువున్నై యున్నాడు. ఆయన మా
త్రమే అమరత్వము గలవాడై దురవగాహమైన
వెలుగులో నివాసియై యున్నాడు. ఆయనను
మనుష్యులలో యెవడున్ను చూడలేదు—యెవడు
న్ను చూడ నేరడు. ఆయనకు శాశ్వతమైన ఘన
మున్ను బలమున్ను వుండును గాక. ఆమేన్.
౧౭ ఇప్పటి లోకమందు ధనవంతులైన వారు గర్వ
మనస్కులు కాక అనుభవించుటకు సమస్తమున్ను
మనకు పరిపూర్ణముగా దయచేసే సజీవ దేవుని
యందే గాని ధనాస్థిరత యందు నిరీక్షణ వుంచక
మేలు చేసి మంచి క్రియలనే ధనము గలవారున్ను
దాతృత్వము గలవారున్ను పంచిపెట్టుటకు సిద్ధప ౧౮
డిన వారున్నై * యుండి యథార్థ జీవము పట్టు
కొనే నిమిత్తము రాబోయే కాలము కొరకు తమకు ౧౯
మంచి పునాది కూర్చుకొన వలెనని వారికి ఆజ్ఞా
పించుము.

ఓ తిమొథెయా నీకు అప్పగించబడిన దాని ౨౦
కాపాడి పేలుటలైన వట్టి మాటలకున్ను జ్ఞానమని
అబద్ధముగా పిలువబడిన దాని విపరీతములకున్ను
దూరముగా వుండుము. అది పొందితిమని కొం ౨౧
దరు చెప్పుకొని విశ్వాస విషయమై తప్పిపోయిరి.

కృప నీకు తోడై యుండును గాక.

* లేక, అన్యోన్య సహవాసులున్నై.

SECOND EPISTLE TO TIMOTHY.

అపొస్తలుడైన పౌలు

# తిమొథెయుకు పంపిన రెండవ పత్రికము.

## ౧ పర్వము.

క్రీస్తు యేసు యందున్న జీవ వాగ్దత్తము చొ
ప్పున దేవుని చిత్తమువల్ల యేసు క్రీస్తుయొక్క అపొ
౨ స్తలుడైన పౌలు నా ప్రియ కుమారుడైన తిమొథె
యుకు—తండ్రియైన దేవుని వల్లనున్ను మన ప్రభు
వైన క్రీస్తు యేసు వల్లనున్ను కృపా కరుణా
సమాధానములు కలుగును గాక.
౩ నేను యెడతెగక దివారాత్రులు నా ప్రార్థ
నల యందు నిన్ను యేలాగు జ్ఞాపకము చేసుకొం
టున్నానో నేను శుద్ధ మనస్సుతో నా పూర్వి
కుల రీతిగా సేవించే దేవుని గూర్చి నాకు కృత
౪ జ్ఞత కలదు. యెందుకంటే నీ కన్నీళ్లు జ్ఞాపకము
చేసుకొని నేను సంతోషముతో నిండుకొనే కొ
౫ రకు నిన్ను చూచుటకు మిక్కిలీ కోరుతూ నీలో
వున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము
తెచ్చుకొంటున్నాను. అది మొదట లోయి అనే
నీ అవ్వలోనున్ను ఐనీకే అనే నీ తల్లిలోనున్ను
నివసించెను అయితే అది నీలోనున్ను వున్నదని
నిశ్చయించుకొంటున్నాను.
౬ కాబట్టి నా చేతులు వుంచుటవల్ల నీలో వున్న
దేవుని కృపావరము ప్రజ్వలింప చేయ వలెనని నీకు
౭ జ్ఞాపకము చేస్తున్నాను. యెందుకంటే దేవుడు
మనకు శక్తిన్ని ప్రేమయున్ను స్వస్థబోధయున్ను
గల యాత్మనే గాని పిరికితనము గల యాత్మను యి
౮ వ్వలేదు. కాబట్టి నీవు ప్రభువుయొక్క సాక్ష్య
మును గురించియైనా ఆయన ఖైదినైన నన్ను గురిం
చియైనా సిగ్గుపడక దేవుని శక్తి ప్రకారము నీవు
సువార్త నిమిత్తమైన శ్రమానుభవములో పాలివా
౯ డవై యుండుము యెందుకంటే ఆయన మన క్రి
యల ప్రకారము కాదు అయితే తన స్వనిర్ణయ
ప్రకారముగానున్ను దయ ప్రకారముగానున్ను
మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో మనలను
పిలిచెను. ఆ (దయ) యుగముల కాలములకంటే
మునుపు క్రీస్తు యేసు యందు మనకు యివ్వబడెను.
అయితే మరణమును కొట్టివేసి జీవమునున్ను అక్ష ౧౦
యతనున్ను సువార్తవల్ల వెలుగులోకి తెచ్చిన
మన రక్షకుడైన యేసు క్రీస్తు ప్రత్యక్షత వల్ల అది
తేటపరచబడి యున్నది. అందుకు నేను అన్య ౧౧
జనులకు ప్రకటించే వాడగానున్ను అపొస్తలుగా
నున్ను బోధకుడగానున్ను నియమించబడితిని. ఆ ౧౨
హేతువు చేతను యీ శ్రమలనున్ను పొందుతు
న్నాను. అయినప్పటికిన్ని సిగ్గుపడను యెందు
కంటే నేను నమ్మిన వాని యెరుగుదును. మరిన్ని
నేను ఆయనకు అప్పగించినదాని ఆ దిన నిమిత్తము
ఆయన కాపాడ గలడని నమ్ముకొంటున్నాను.
క్రీస్తు యేసు యందైన విశ్వాస ప్రేమలతో నీవు ౧౩
నావల్ల వినిన స్వస్థ వాక్యముల పద్ధతిని గైకొనుము.
మనలో నివసించే పరిశుద్ధాత్మ వల్ల నీకు అప్పగించ ౧౪
బడిన ఆ మంచి పదార్థము కాపాడుము.
అసియలో వారందరు నన్ను విడిచి తొలగిపో ౧౫
యిరని నీకు తెలుసును. ఫుగెల్లు హెర్మొగెనే
అనే వారు వీరిలో వున్నారు. ఒనేసిఫొరు యిం ౧౬
టివారి యందు ప్రభువు కృప చేయును గాక యెం
దుకంటే ఆయన అనేక పర్యాయములు నా యల
సట తీర్చి నా సంకెళ్లను గురించి సిగ్గుపడక
రోమాలో వుండి నన్ను మిక్కిలీ జాగ్రతగా వెతికి ౧౭
కనుగొనెను. ఆ దినమందు ఆయన ప్రభువు వల్ల ౧౮
కృప పొందుటకు ప్రభువు ఆయన యందు దయ
చేయును గాక. మరిన్ని ఆయన ఎఫెసులో యెంత
పరిచర్య చేసెనో అది నీకు మరీ బాగా తెలుసును.

## ౨ పర్వము.

కాబట్టి నా కుమారుడా క్రీస్తు యేసు యం
౨ దైన కృప యందు నీవు బలపరచబడుము. మరి
న్ని అనేక సాక్షుల ద్వారా నీవు నావల్ల వేటిని
వింటివో యితరులకు బోధించుటకు సమర్థులయే
నమ్మకమైన మనుష్యులకు వాటిని అప్పగించుము.
౩ నీవు యేసు క్రీస్తుయొక్క మంచి రాణువవాని
౪ వలె కష్టములలో పాలుపుచ్చుకొనుము. రాణు
వకు అధిపతియైన వాని సంతోషపెట్టే కొరకై
యుద్ధము చేస్తూ వున్న వాడెవడున్ను జీవన వ్యా
పారములలో తన్ను తానే చిక్కుపరుచుకొనడు.
౫ మరిన్ని యే జెట్టియైనా పోరాడేటప్పుడు న్యా
యముగా పోరాడితేనేగాని కిరీటము పొందడు.
౬ ప్రయాసపడే వ్యవసాయకుడు మొదట ఫలము
౭ లలో పాలు పుచ్చుకొనవలెను. నేను చెప్పిన
వాటిని తలంచుకొనుము యెందుకంటే అన్నిటి
యందున్ను ప్రభువు నీకు తెలివి యిచ్చును.
౮ దావీదు సంతానమునుంచి పుట్టిన యేసు క్రీస్తు
చనిపోయిన వారిలోనుంచి నా సువార్త ప్రకా
౯ రము లేపబడెనని జ్ఞాపకము తెచ్చుకొనుము. అం
దులో నేను దుర్మార్గుడనై యున్నట్టు బంధక
ముల మట్టుకున్ను శ్రమపడుతున్నాను. అయిన
ప్పటికిన్ని దేవుని వాక్యము బంధించబడ లేదు.
౧౦ ఇందువల్ల యేర్పరచబడిన వారున్ను శాశ్వతమైన
మహిమతో క్రీస్తు యేసు యందలి రక్షణ పొందే
కొరకు నేను వారి నిమిత్తము సమస్తమున్ను ఓర్చు
౧౧ కొంటున్నాను. ఈ మాట నమ్మతగినది యేదంటే—
మనము ఆయనతో కూడా చనిపోయిన వారమైతే
౧౨ ఆయనతో కూడా బ్రతుకుదుము. (ఆయనతో)
ఓర్చినట్టయితే ఆయనతో కూడా యేలుదుము.
ఆయనను యెరుగమంటే ఆయన మనలను గూర్చి
౧౩ యెరుగననును. మనము అవిశ్వాసులమైనప్పటికి
న్ని ఆయన నమ్మకమైనవాడై యుండును. ఆయన
తన మాటను గూర్చి యెరుగనన లేడు.
౧౪ వినే వారిని చెరుపుటకే గాని మరి దేనికిన్ని
పనికిరాని వాగ్వాదము చేయ వద్దని వీటిని జ్ఞాప
కముచేసి వారికి ప్రభువు యెదుట సాక్ష్యమివ్వు.
౧౫ దేవుని యెదుట నిన్ను నీవే పరీక్షితునిగానున్ను
సిగ్గుపడని వానిగానున్ను సత్య వాక్యమును సరిగా
విభాగించే పనివానిగానున్ను అగుపర్చుకొనుటకు
౧౬ జాగ్రతపడుము. అయితే పేలుటలైన వట్టి మా
టలకు దూరముగా వుండుము. యెందుకంటే
వారు మరీ యెక్కువైన భక్తిహీనతకు సాగుదురు
మరిన్ని వారి మాటలు కుళ్లు పుండు వలె తినును. ౧౭
వీరిలో హుమెనైయు ఫిలేతుఅనే వారు వున్నారు.
వీరు పునరుత్థానము గతించెనని చెప్పటవల్ల సత్య ౧౮
విషయమై తప్పిపోయి కొందరి విశ్వాసమును చెరు
పుతున్నారు. అయినప్పటికిన్ని దేవునియొక్క ౧౯
స్థిరమైన పునాది నిలకడగా వున్నది.—ప్రభువు
తనకు కలిగిన వారిని యెరుగుననేదిన్ని మరిన్ని—
క్రీస్తుయొక్క పేరు పలికే ప్రతివాడున్ను దుర్నీ
తికి దూరముగా వుండ వలెననేదిన్నైన ముద్ర
దానికి కలిగి యున్నది. అయితే గొప్ప యింటి ౨౦
లో వెండి బంగారముల పాత్రలు మాత్రమే గాక
మానువిన్ని మంటివిన్ని వున్నవి. వీటిలో కొన్ని
ఘనతకున్ను కొన్ని ఘనహీనతకున్ను అవును గనుక ౨౧
యెవడైనా వాటిని విడిచి తన్నుతాను పవిత్రపరు
చుకొన్నట్టయితే వాడు పరిశుద్ధపరచబడి యజమా
నునికి ప్రయోజనమై ప్రతి సత్కార్యమునకున్ను
సిద్ధపరచబడి ఘనత నిమిత్తమైన పాత్రయై యుం
డును. అయితే నీవు యౌవనేచ్ఛలను విడిచి పవి ౨౨
త్ర హృదయమునుంచి ప్రభువును గూర్చి ప్రా
ర్థించే వారితో కూడా నీతి విశ్వాస ప్రేమ
సమాధానములను వెంబడించుము. అయితే నేర్పు ౨౩
లేని అవివేక తర్కములను విడిచిపెట్టుము యెందు
కంటే వీటివల్ల జగడములు పుట్టునని తెలుసును.
అయితే ప్రభువుయొక్క సేవకుడు జగడమాడ కూ ౨౪
డదు అయితే అందరి యెడల శాంతుడున్ను బోధిం
చతగిన వాడున్ను శ్రమ సహించేవాడున్ను యెది ౨౫
రించే వారికి సాత్వికముగా వుపదేశించేవాడున్నై
యుండవలెను యెందుకంటే సత్యమును బాగా
తెలుసుకొనే కొరకు దేవుడు వొకవేళ వారికి మారు
మనస్సు యిచ్చునేమో అప్పుడు వారు అతని యిష్ట
ము (నెరవేర్చే) కొరకు తమ్మును చిక్కుపరిచి ౨౬
పట్టుకొనిన పిశాచియొక్క వురిలోనుంచి తప్పించు
కొందురేమో.

## ౩ పర్వము.

మరిన్ని అంత్యదినములలో కఠిన కాలములు ౧
కలుగుననే సంగతి తెలుసుకొనుము యేలాగంటే ౨
మనుష్యులు స్వార్థప్రియులున్ను ధనాపేక్షులున్ను
బింకములాడేవారున్ను గర్విష్ఠులున్ను దూషకులు
న్ను తలిదండ్రులకు అవిధేయులున్ను కృతజ్ఞత
లేనివారున్ను అపవిత్రులున్ను వాత్సల్యరహితులు ౩
న్ను అసంధితులున్ను అపవాదకులున్ను అజితేం
ద్రియులున్ను క్రూరులున్ను సజ్జనద్వేషకులున్ను
ద్రోహులున్ను ఆతురులున్ను వుప్పొంగేవారున్ను ౪

## ౨ పర్వము.

కాబట్టి నా కుమారుడా క్రీస్తు యేసు యం
౨ దైన కృప యందు నీవు బలపరచబడుము. మరి
న్ని అనేక సాక్షుల ద్వారా నీవు నావల్ల వేటిని
వింటివో యితరులకు బోధించుటకు సమర్థులయే
నమ్మకమైన మనుష్యులకు వాటిని అప్పగించుము.
౩ నీవు యేసు క్రీస్తుయొక్క మంచి రాణువవాని
౪ వలె కష్టములలో పాలుపుచ్చుకొనుము. రాణు
వకు అధిపతియైన వాని సంతోషపెట్టే కొరకై
యుద్ధము చేస్తూ వున్న వాడెవడున్ను జీవన వ్యా
పారములలో తన్ను తానే చిక్కుపరచుకొనడు.
౫ మరిన్ని యే జెట్టీయైనా పోరాడేటప్పుడు న్యా
యముగా పోరాడితేనేగాని కిరీటము పొందడు.
౬ ప్రయాసపడే వ్యవసాయకుడు మొదట ఫలము
౭ లలో పాలు పుచ్చుకొనవలెను. నేను చెప్పిన
వాటిని తలంచుకొనుము యెందుకంటే అన్నిటి
యందున్ను ప్రభువు నీకు తెలివి యిచ్చును.
౮ దావీదు సంతానమునుంచి పుట్టిన యేసు క్రీస్తు
చనిపోయిన వారిలోనుంచి నా సువార్త ప్రకా
౯ రము లేపబడెనని జ్ఞాపకము తెచ్చుకొనుము. అం
దులో నేను దుర్మార్గుడనై యున్నట్టు బంధక
ముల మట్టుకున్ను శ్రమపడుతున్నాను. అయిన
ప్పటికిన్ని దేవుని వాక్యము బంధించబడ లేదు.
౧౦ ఇందువల్ల యేర్పరచబడిన వారున్ను శాశ్వతమైన
మహిమతో క్రీస్తు యేసు యందలి రక్షణ పొందే
కొరకు నేను వారి నిమిత్తము సమస్తమున్ను వోర్చు
౧౧ కొంటున్నాను. ఈ మాట నమ్మతగినది యేదంటే—
మనము ఆయనతో కూడా చనిపోయిన వారమైతే
౧౨ ఆయనతో కూడా బ్రతుకుదుము. (ఆయనతో)
వోర్చినట్టయితే ఆయనతో కూడా యేలుదుము.
ఆయనను యెరుగమంటే ఆయన మనలను గూర్చి
౧౩ యెరుగననును. మనము అవిశ్వాసులమైనప్పటికి
న్ని ఆయన నమ్మకమైనవాడై యుండును. ఆయన
తన మాటను గూర్చి యెరుగనన లేడు.
౧౪ వినే వారిని చెరుపుటకే గాని మరి దేనికిన్ని
పనికిరాని వాగ్వాదము చేయ వద్దని వీటిని జ్ఞాప
కముచేసి వారికి ప్రభువు యెదుట సాక్ష్యమిమ్ము.
౧౫ దేవుని యెదుట నిన్ను నీవే పరీక్షితునిగానున్ను
సిగ్గుపడని వానిగానున్ను సత్య వాక్యమును సరిగా
విభాగించే పనివానిగానున్ను అగుపర్చుకొనుటకు
౧౬ జాగ్రతపడుము. అయితే పేలుటలైన వట్టి మా
టలకు దూరముగా వుండుము. యెందుకంటే
వారు మరీ యెక్కువైన భక్తిహీనతకు సాగుదురు
మరిన్ని వారి మాటలు కుళ్లు పుండు వలె తినును. ౧౭
వీరిలో హుమెనైయు ఫిలేతుఅనే వారు వున్నారు.
వీరు పునరుత్థానము గతించెనని చెప్పుటవల్ల సత్య ౧౮
విషయమై తప్పిపోయి కొందరి విశ్వాసమును చెరు
పుతున్నారు. అయినప్పటికిన్ని దేవునియొక్క ౧౯
స్థిరమైన పునాది నిలకడగా వున్నది.—ప్రభువు
తనకు కలిగిన వారిని యెరుగుననేదిన్ని మరిన్ని—
క్రీస్తుయొక్క పేరు పలికే ప్రతివాడున్ను దుర్నీ
తికి దూరముగా వుండ వలెననేదిన్నైన ముద్ర
దానికి కలిగి యున్నది. అయితే గొప్ప యింటి ౨౦
లో వెండి బంగారముల పాత్రలు మాత్రమే గాక
మానువిన్ని మంటివిన్ని వున్నవి. వీటిలో కొన్ని
ఘనతకున్ను కొన్ని ఘనహీనతకున్ను అవును గనుక ౨౧
యెవడైనా వాటిని విడిచి తన్నుతాను పవిత్రపరు
చుకొన్నట్టయితే వాడు పరిశుద్ధపరచబడి యజమా
నునికి ప్రయోజనమై ప్రతి సత్కార్యమునకున్ను
సిద్ధపరచబడి ఘనత నిమిత్తమైన పాత్రయై యుం
డును. అయితే నీవు యౌవనేచ్ఛలను విడిచి పవి ౨౨
త్ర హృదయమునుంచి ప్రభువును గూర్చి ప్రా
ర్థించే వారితో కూడా నీతి విశ్వాస ప్రేమ
సమాధానములను వెంబడించుము. అయితే నేర్పు ౨౩
లేని అవివేక తర్కములను విడిచిపెట్టుము యెందు
కంటే వీటివల్ల జగడములు పుట్టునని తెలుసును.
అయితే ప్రభువుయొక్క సేవకుడు జగడమాడ కూ ౨౪
డదు అయితే అందరి యెడల శాంతుడున్ను బోధిం
చతగిన వాడున్ను శ్రమ సహించేవాడున్ను యెది ౨౫
రించే వారికి సాత్వికముగా వుపదేశించేవాడునై
యుండవలెను యెందుకంటే సత్యమును బాగా
తెలుసుకొనే కొరకు దేవుడు వొకవేళ వారికి మారు
మనస్సు యిచ్చునేమో అప్పుడు వారు అతని యిష్ట
ము (నెరవేర్చే) కొరకు తమ్మును చిక్కుపరిచి ౨౬
పట్టుకొనిన పిశాచియొక్క వురిలోనుంచి తప్పించు
కొందురేమో.

## 3 పర్వము.

మరిన్ని అంత్యదినములలో కఠిన కాలములు ౧
కలుగుననే సంగతి తెలుసుకొనుము యేలాగంటే ౨
మనుష్యులు స్వార్థప్రియులున్ను ధనాపేక్షులున్ను
బింకములాడేవారున్ను గర్విష్ఠులున్ను దూషకులు
న్ను తలిదండ్రులకు అవిధేయులున్ను కృతజ్ఞత
లేనివారున్ను అపవిత్రులున్ను వాత్సల్యరహితులు 3
న్ను అసంధితులున్ను అపవాదకులున్ను అజితేం
ద్రియులున్ను క్రూరులున్ను సజ్జనద్వేషకులున్ను
ద్రోహులున్ను ఆతురులున్ను వుప్పొంగేవారున్ను ౪

# SECOND EPISTLE TO TIMOTHY.

అపొస్తలైన పౌలు

# తిమొథెయుకు పంపిన రెండవ వుత్తరము.

## ౧ పర్వము.

క్రీస్తు యేసు యందున్న జీవ వాగ్దత్తము చొ
ప్పున దేవుని చిత్తమువల్ల యేసు క్రీస్తుయొక్క అపొ
౨ స్తలైన పౌలు నా ప్రియ కుమారుడైన తిమొథె
యుకు—తండ్రియైన దేవుని వల్లనున్ను మన ప్రభు
వైన క్రీస్తు యేసు వల్లనున్ను కృపా కరుణా
సమాధానములు కలుగును గాక.
౩ నేను యెడతెగక దివారాత్రులు నా ప్రార్థ
నల యందు నిన్ను యేలాగు జ్ఞాపకము చేసుకొం
టున్నానో నేను శుద్ధ మనస్సుతో నా పూర్వి
కుల రీతిగా సేవించే దేవుని గూర్చి నాకు కృత
౪ జ్ఞత కలదు. యెందుకంటే నీ కన్నీళ్లు జ్ఞాపకము
చేసుకొని నేను సంతోషముతో నిండుకొనే కో
౫ రకు నిన్ను చూచుటకు మిక్కిలీ కోరుతూ నీలో
వున్న నిష్కపటమైన విశ్వాసమును జ్ఞాపకము
తెచ్చుకొంటున్నాను. అది మొదట లోయి అనే
నీ అవ్వలోనున్ను ఐనీకే అనే నీ తల్లిలోనున్ను
నివసించెను అయితే అది నీలోనున్ను వున్నదని
నిశ్చయించుకొంటున్నాను.
౬ కాబట్టి నా చేతులు వుంచుటవల్ల నీలో వున్న
దేవుని కృపావరము ప్రజ్వలింప చేయ వలెనని నీకు
౭ జ్ఞాపకము చేస్తున్నాను. యెందుకంటే దేవుడు
మనకు శక్తిన్ని ప్రేమయున్ను స్వస్థబోధయున్ను
గల యాత్మనే గాని పిరికితనము గల యాత్మను యి
౮ వ్వలేదు. కాబట్టి నీవు ప్రభువుయొక్క సాక్ష్య
మును గురించియైనా ఆయన ఖైదినైన నన్ను గురిం
చియైనా సిగ్గుపడక దేవుని శక్తి ప్రకారము నీవు
సువార్త నిమిత్తమైన శ్రమానుభవములో పాలివా
౯ డవై యుండుము యెందుకంటే ఆయన మన క్రి
యల ప్రకారము కాదు అయితే తన స్వనిర్ణయ
ప్రకారముగానున్ను దయ ప్రకారముగానున్ను
మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో మనలను
పిలిచెను. ఆ (దయ) యుగముల కాలములకంటే
మునుపు క్రీస్తు యేసు యందు మనకు యివ్వబడెను.
అయితే మరణమును కొట్టివేసి జీవమునున్ను అక్ష ౧౦
యతనున్ను సువార్తవల్ల వెలుగులోకి తెచ్చిన
మన రక్షకుడైన యేసు క్రీస్తు ప్రత్యక్షత వల్ల అది
తేటపరచబడి యున్నది. అందుకు నేను అన్య ౧౧
జనులకు ప్రకటించే వాడగానున్ను అపొస్తలుగా
నున్ను బోధకుడగానున్ను నియమించబడితిని. ఆ ౧౨
హేతువు చేతను యీ శ్రమలనున్ను పొందుతు
న్నాను. అయినప్పటికిన్ని సిగ్గుపడను యెందు
కంటే నేను నమ్మిన వాని యెరుగుదును. మరిన్ని
నేను ఆయనకు అప్పగించినదాని ఆ దిన నిమిత్తము
ఆయన కాపాడ గలడని నమ్ముకొంటున్నాను.
క్రీస్తు యేసు యందైన విశ్వాస ప్రేమలతో నీవు ౧౩
నావల్ల వినిన స్వస్థ వాక్యముల పద్ధతిని గైకొనుము.
మనలో నివసించే పరిశుద్ధాత్మ వల్ల నీకు అప్పగించ ౧౪
బడిన ఆ మంచి పదార్థము కాపాడుము.

అసియలో వారందరు నన్ను విడిచి తొలగిపో ౧౫
యిరని నీకు తెలుసును. ఫుగెల్లు హెర్మొగెనే
అనే వారు వీరిలో వున్నారు. ఒనేసిఫోరు యిం ౧౬
టివారి యందు ప్రభువు కృప చేయును గాక యెం
దుకంటే ఆయన అనేక పర్యాయములు నా యల
సట తీర్చి నా సంకెళ్లను గురించి సిగ్గుపడక
రోమాలో వుండి నన్ను మిక్కిలీ జాగ్రతగా వెతికి ౧౭
కనుగొనెను. ఆ దినమందు ఆయన ప్రభువు వల్ల ౧౮
కృప పొందుటకు ప్రభువు ఆయన యందు దయ
చేయును గాక. మరిన్ని ఆయన ఎఫెసులో యెంత
పరిచర్య చేసెనో అది నీకు మరీ బాగా తెలుసును.

దేవుని కంటే సుఖభోగములను యెక్కువగా స్నే
౫ హించే వారున్ను భక్తియొక్క ఆకారము పట్టి దాని
శక్తిని విసర్జించే వారున్నై యుందురు. అటు
౬ వంటి వారికి దూరముగా వుండుము. యెందు
కంటే పాపభరితలై నానా విధములైన ఆశలవల్ల
౭ నడిపించబడి యెల్లప్పుడున్ను నేర్చుకొంటూ సత్య
మును గూర్చిన తెలివికి యెప్పుడున్ను రానేరని
అవివేక స్త్రీలను యిండ్లలో చొచ్చి చెరపట్టుకొని
౮ పోయేవారు వీరిలో వున్నారు. అయితే యన్నే
యంబ్రే అనే వారు మోశేకు యేలాగు యెదురాడి
రో ఆలాగు వీరున్ను భ్రష్టమనస్సు కలిగి విశ్వాస
విషయమై అపరీక్షితులైన మనుష్యులై సత్యమునకు
౯ యెదురాడుదురు. అయినప్పటికిన్ని వీరు యిం
కా ముందటికి సాగరు యెందుకంటే వారి బుద్ధి
హీనత యేలాగో ఆలాగే వీరిదిన్ని అందరికి తేట
పరచబడును.
౧౦ అయితే నీవు నా బోధనున్ను ప్రవర్తనన్ను
వుద్దేశమునున్ను విశ్వాసమునున్ను దీర్ఘశాంతము
నున్ను ప్రేమనున్ను ఓర్పునున్ను అంతియొ
కైయ ఈకొనియ లుస్త్ర అనే పట్టణములలో నాకు
యేలాటి హింసలున్ను శ్రమలున్ను కలిగెనో
౧౧ వాటినిన్ని అనుసరించి యున్నావు. నేను యే
లాటి శ్రమలు పొందితినో (అది నీకు తెలుసును)
అయినప్పటికిన్ని వాటి అన్నిటిలోనుంచి ప్రభువు
౧౨ నన్ను తప్పించెను. అయితే క్రీస్తు యేసు యందు
భక్తిగా జీవించుటకు మనస్సు గలవారందరున్ను
౧౩ హింసపరచబడుదురు. అయితే దుష్ట మనుష్య
లున్ను వంచకులున్ను మోసపరుస్తూ మోసపరచ
బడుతూ మరీ యెక్కువ చెడుతనమునకు సాగు
౧౪ దురు. అయితే యెవరివల్ల నీవు నేర్చుకొంటివో
౧౫ అదిన్ని యేసు క్రీస్తు యందున్న విశ్వాసమువల్ల
రక్షణార్థమైన జ్ఞానము నీకు యివ్వగల పరిశుద్ధ
లేఖనములను బాల్యమునుంచి యెరిగి యుండుట
యున్ను నీకు తెలుసును గనుక నీవు వేటిని నేర్చు
కొని రూఢిగా నమ్మితివో వాటియందు నిలిచి
౧౬ యుండుము. దేవుని మనుష్యుడు సన్నద్ధుడై ప్రతి
సత్కార్యము కొరకు పూర్ణముగా సిద్ధపడి యుండు
౧౭ టకు ప్రతి లేఖనమున్ను దైవాత్మవల్ల కలిగి బోధిం
చుటకున్ను ఖండించుటకున్ను * కుదుర్చుటకున్ను
నీతి యందు శిక్ష చేసుటకున్ను ప్రయోజనమై
యున్నది.

## ౪ పర్వము.

దేవుని యెదుటనున్ను జీవించే వారికిన్ని చని ౧
పోయిన వారికిన్ని తీర్పు చేయబోయే ప్రభువైన
యేసు క్రీస్తు యెదుటనున్ను నేను ఆయన ప్రత్య
క్షతయున్ను ఆయన రాజ్యమున్ను సాక్ష్యము పెట్టి
ఆనబెట్టేదేమంటే — వాక్యమును ప్రకటించుము.
సమయమందున్ను అసమయమందున్ను ప్రయాస ౨
పడుము. సమస్తమైన దీర్ఘశాంతముతోనున్ను
బోధతోనున్ను ఖండించుము గద్దించుము బుద్ధి
చెప్పుము యెందుకంటే వారు స్వస్థబోధ సహిం ౩
చక దురద చెవులు గలవారై తమ స్వేచ్ఛల
చొప్పున బోధకులను తమ కొరకు పోగుచేసుకొని
సత్యమునుంచి చెవులు తిప్పుకొని అబద్ధపు కథలకు ౪
తిరిగి వెళ్లే కాలము వచ్చును.

అయితే నీవు అన్నిటియందున్ను మితముగా ౫
వుండుము. శ్రమను సహించుము. సువార్తి
కుని పని చేయుము. నీ సేవను సంపూర్తిగా జరి
గించుము. యెందుకంటే నేను యిప్పుడు అర్పిం ౬
చబడనై యున్నాను నా విడుదల కాలము సమీ
పించెను. మంచి పోరాటము నెరవేర్చితిని. నా ౭
పరుగు కడ ముట్టించితిని. విశ్వాసమును చేపట్టి
తిని. ఇకమీదట నా కొరకు నీతి కిరీటము వుంచ ౮
బడి యున్నది. నీతి గల న్యాయాధిపతియైన
ప్రభువు దాని నాకున్ను నాకు మాత్రమే కాదు
అయితే తన ప్రత్యక్షతను ప్రేమించే వారందరి
కిన్ని ఆ దినమందు యిచ్చును.

నా యొద్దికి త్వరగా వచ్చుటకు జాగ్రతపడుము ౯
యెందుకంటే దేమా యిప్పటి లోకమును ప్రే
మించి నన్ను విడిచి థెస్సలొనీకేకున్ను క్రేస్కే ౧౦
గలతియకున్ను తీతు దల్మతియకున్ను వెళ్లిరి. లూ ౧౧
కా మాత్రము నా యొద్ద వున్నాడు. మార్కు
సేవ కొరకు నాకు ప్రయోజనమైన వాడు గనుక
అతని వెంటబెట్టుకొని రమ్ము. తుఖికును ఎఫెసుకు ౧౨
పంపితిని. నీవు వచ్చేటప్పుడు నేను త్రోయలో ౧౩
కర్పుయొద్ద విడిచిన అంగవస్త్రమునున్ను పుస్తక
ములనున్ను విశేషముగా తోలు కాగితములనున్ను
తీసుకొని రావలెను. అలెక్సంద్రు అనే కంచరి ౧౪
వాడు నాకు చాలా కీడు చేసెను. అతని క్రియ
లచొప్పున ప్రభువు అతనికి ప్రతి ఫలమిచ్చును.
అతడు మా మాటలకు మిక్కిలీ విరోధించెను గనుక ౧౫
నీవున్ను అతని గురించి జాగ్రతపడుము. నా ౧౬

* లేక, గద్దించుటకున్ను.

మొదటి ప్రత్యుత్తరమందు యెవడున్ను నా పక్ష
ముగా నిలుచుండ లేదు అయితే అందరున్ను నన్ను
విడిచిపెట్టిరి. ఇది వారికి యెంచబడకుండును
౧౭ గాక. అయినప్పటికిన్ని నా వల్ల సువార్త ప్రక
టన నెరవేర్చబడే కొరకున్ను అన్యజనులందరూ
వినేకొరకున్ను ప్రభువు నాయొద్ద నిలిచి నన్ను
బలపరిచెను మరిన్ని సింహాము నోటినుంచి విడిపిం
౧౮ చబడితిని. మరిన్ని ప్రభువు నన్ను ప్రతిదుష్కా
ర్యమునుంచిన్ని విడిపించి ఆకాశమందున్న తన
రాజ్యము పొందే నిమిత్తము రక్షించును. ఆయ
నకు యుగయుగములకు మహిమ కలుగును గాక.
ఆమేన్.

ప్రిస్క అకుల అనే వారినిన్ని వొనేసిఫొరు ౧౯
యింటివారినిన్ని కాగిలించుము. ఎరస్తు కొరిం ౨౦
థులో నిలిచి యున్నాడు. త్రొఫిము రోగపడి
నందున అతని మిలేతులో విడిచి వచ్చినాను. చలి ౨౧
కాలము రాక మునుపు నీవు వచ్చుటకు జాగ్రతప
డుము. యిబూలు పూదే లీను క్లౌదియ అనేవా
రున్ను సహోదరులందరున్ను నిన్ను కాగిలిస్తు
న్నారు.

ప్రభువైన యేసు క్రీస్తు నీ ఆత్మకు తోడై ౨౨
యుండును గాక. మీకు దయ కలుగును గాక.
ఆమేన్.

# THE EPISTLE TO TITUS.

## అపొస్తలైన పౌలు

# తీతుకు వ్రాసిన పుత్తరము.

### ౧ పర్వము.

౧-౪ దేవుడు యేర్పరిచిన వారు విశ్వసించుట కొర
కున్ను నిత్యజీవమును గూర్చిన నిరీక్షణ యందు
భక్తి నిమిత్తమైన సత్యమును యెరిగి అంగీకరించు
ట కొరకున్ను దేవుని సేవకుడనున్ను యేసు క్రీస్తు
యొక్క అపొస్తలుడనున్నైన పౌలుననే నేను సా
ధారణ విశ్వాసము చొప్పున నా నిజకుమారుడైన
తీతుకు—

తండ్రియైన దేవునివల్లనున్ను మన రక్షకుడైన
యేసు క్రీస్తనే ప్రభువువల్లనున్ను కృపయున్ను కని
కరమున్ను సమాధానమున్ను నీకు కలుగును గాక.
ఆ (నిత్యజీవమును) అబద్ధమాడని దేవుడు అనాది
కాలములకంటే మునుపు వాగ్దత్తము చేసెను అయితే
మన రక్షకుడైన దేవుని ఆజ్ఞప్రకారము నాకు అప్ప
గించబడిన ప్రకటనవల్ల ఆయన తన వాక్యమును
౫ స్వకాలముల యందు బయిలుపరిచెను. ఇందు
నిమిత్తము నేను నీకు ఆజ్ఞాపించిన ప్రకారము నీవు
తక్కినవాటిని యింకా కుదుర్చుటకున్ను ప్రతి పట్ట
ణములో పెద్దలను నియమించుటకున్ను నిన్ను
౬ క్రేతేలో విడిచితిని. ఎవడైనా అనింద్యుడున్ను
ఒక్క భార్యకు పెనిమిటియున్ను దుష్ప్రవర్తనవల్ల
అపకీర్తి పొందనటువంటిన్ని అవిధేయులు కానటు
వంటిన్ని విశ్వాసులైన పిల్లలు గలవాడున్నై యుం
౭ టే (ఆయనచే నియమించ వచ్చును) యెందుకంటే
అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకుడు గనుక అ
నింద్యుడై యుండ వలెను. ఆయన స్వేచ్ఛాపరు
డున్ను కోపచిత్తుడున్ను మద్యపానాసక్తుడున్ను
౮ కొట్టేవాడున్ను ధనాపేక్షుడున్ను కాక ఆతిథ్య
ప్రియుడున్ను సజ్జనప్రియుడున్ను స్వస్థచిత్తుడు
న్ను న్యాయస్థుడున్ను పవిత్రుడున్ను మితానుభ
వుడున్నై యుండి తాను స్వస్థ బోధవల్ల బుద్ధి
చెప్పుటకున్ను యెదురాడే వారి మాట ఖండించు ౯
టకున్ను శక్తిగల వాడయే కొరకు (తనకు) నేర్పబ
డిన ప్రకారము నమ్మతగిన వాక్యమును పట్టుకొన
వలెను యెందుకంటే అనేకులు—విశేషముగా సు ౧౦
న్నతివారు విధేయులు కాని వ్యర్థభాషణులున్ను
మోసపుచ్చేవారున్నై యున్నారు. వారి నోళ్లు ౧౧
మూయ్యబడ వలెను వీరు దుర్లాభము కొరకు
తగని వాటిని బోధిస్తూ పూర్ణ కుటుంబములను
నష్టపరుస్తున్నారు. వారిలో ఒకడు అనగా వారి ౧౨
స్వకీయ ప్రవక్త—క్రేతీయులు యెల్లప్పుడు అబద్ధి
కులున్ను దుష్ట మృగములున్ను సోమరి తిండిబోతు
లున్నై యున్నారని చెప్పెను. ఈ సాక్ష్యము ౧౩
నిజమైనది. ఆ హేతువుచేతను వారు యూదుల
కథలనున్ను సత్యమునుంచి తిప్పివేసే మనుష్యుల ౧౪
ఆజ్ఞలనున్ను లక్ష్య పెట్టక విశ్వాసమందు స్వస్థు
లయే కొరకు వారిని కఠినముగా గద్దించుము. పవి ౧౫
త్రులకు అన్నిన్ని పవిత్రమైనవి గాని అపవిత్రు
లకున్ను అవిశ్వాసులకున్ను యేదిన్ని పవిత్రమైనది
కాదు అయితే వారి బుద్ధిన్ని మనస్సాక్షిన్ని అప
విత్రమాయెను. దేవుని యెరుగుదుమని చెప్పకొం ౧౬
టున్నారు గాని అసహ్యులున్ను అవిధేయులున్ను
ప్రతి మంచి క్రియ విషయమై అపరీక్షితులున్నై
యుండి క్రియలవల్ల ఆయనను విసర్జిస్తున్నారు.*

### ౨ పర్వము.

అయితే నీవు స్వస్థ బోధకు తగిన వాటిని ౧
చెప్పుము యేలాగంటే వృద్ధులు జాగ్రత గలవా
రున్ను మాన్యులున్ను స్వస్థ చిత్తులున్ను విశ్వాస ౨
ప్రేమ సహనముల యందు స్వస్థులున్నై యుండ
వలెననిన్ని—మరిన్ని వృద్ధ స్త్రీలు ప్రవర్తనయందు ౩

* లేక, యెరుగమని అంటున్నారు.

భక్తికి అనుగుణులై కొండెకత్తెలున్ను అతిమద్య
పానాసక్తలున్ను కాక దేవుని వాక్యము దూషించ
౪ బడక వుండే కొరకు యౌవన స్త్రీలు పతిప్రియ
౫ లున్ను శిశుప్రియలున్ను స్వస్థ చిత్తలున్ను పవిత్ర
లున్ను గృహ సంరక్షకురాండ్లున్ను మంచివారున్ను
తమ పెనిమిట్లకు లోబడే వారున్నై యుండుటకు
వారికి బుద్ధి చెప్పేనిమిత్తము అలాగు (బోధించ)
వలెనన్ని చెప్పుము.
౬ ఆ ప్రకారమే స్వస్థచిత్తులై యుండవలెనని
౭ యౌవనస్థులకున్ను బుద్ధి చెప్పుము. అన్నిటియందు
న్ను నిన్ను నీవే మంచి క్రియల విషయమై మచ్చుగా
౮ అగుపరచుకొనుము. పరపక్షమందు వుండేవాడు
మనలను గూర్చి చెడ్డది యేదిన్ని చెప్పలేక సిగ్గుపడే
కొరకు నీవు బోధయందు నిర్మలత్వమున్ను మాన్యత
నున్ను యథార్థతనున్ను యెవరైనా విరోధించ
కూడని స్వస్థవచనమునున్ను (అగుపరచుము.)
౯ దాసులు అన్నిటియందు మన రక్షకుడైన దేవునియొ
౧౦ క్క బోధను అలంకరించే కొరకు తమ యజమాను
లకు లోబడి వారితో యెదిరించి మాట్లాడక అన్ని
టియందు వారిని సంతోషపరచి యేదిన్ని అపహ
రించక నిండైన మంచి నమ్మకమును అగుపరచవలె
౧౧ నని బుద్ధి చెప్పుము యెందుకంటే మనుష్యులందరి
౧౨ కిన్ని రక్షణకరమైన దేవుని కృప అగుపడి శుభ
ముగల నిరీక్షణకొరకు అనగా ఘన దేవుని యొక్క
౧౩ యున్ను మన రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క
యున్ను మహిమ అగుపడుట కొరకు మనము యె
దురుచూస్తూ భక్తిహీనతనున్ను లోకేచ్ఛలనున్ను
విసర్జించి యిప్పటి యుగమందు మితముగాను
న్ను న్యాయముగానున్ను భక్తిగానున్ను బ్రతుకుతూ
౧౪ వుండ వలెనని మనకు నేర్పుతున్నది. ఆయన
యావద్దుర్ణీతినుంచి మనలను విమోచించుటకున్ను
మంచి క్రియలయందు ఆసక్తి గల స్వకీయ ప్రజ
లను తన నిమిత్తము పవిత్రపరచుటకున్ను తన్ను
౧౫ తానే మన కొరకు సమర్పించెను. వీటిని పలికి
పూర్ణాధికారముతో బుద్ధి చెప్పి గద్దించుము
యెవడున్ను నిన్ను తిరస్కరించనివ్వకుము.

## 3 పర్వము.

ఏలే వారికిన్ని అధికారులకున్ను లోబడి శాసన
కర్తలకు విధేయులై ప్రతి మంచి క్రియకున్ను
౨ సిద్ధపడి యెవనినైనా దూషించకనున్ను జగడమాడక
నున్ను మనుష్యులందరి యెడల పూర్ణ సాత్వికమును
అగుపరచి శాంతులై యుండవలెనని వారికి జ్ఞాప
౩ కము చేయుము యెందుకంటే మనము కూడా
మునుపు అవివేకులమున్న అవిధేయులమున్ను తోవ
తప్పిన వారమున్ను నానా విధమైన ఆశలకున్ను
భోగములకున్ను దాసులమున్నై పగ యందున్ను
అసూయ యందున్ను జీవిస్తూ అసహ్యులమై వొకని
యందు వొకడు ద్వేషిస్తూ వుంటిమి. అయితే మన ౪
రక్షకుడైన దేవుని అనుగ్రహమున్ను మనుష్యుల
యెడల వున్న ప్రేమయున్ను ప్రత్యక్షమైనప్పుడు ౫
మనము చేసిన నీతిగల క్రియలవల్ల కాదు గాని
తన కనికరము చొప్పున పునర్జన్మమనే కడుగుట
వల్లనున్ను పరిశుద్ధాత్మ నూతనపరచుట వల్లనున్ను
మనలను రక్షించెను. మనము ఆయన కృపవల్ల ౬
నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవ నిరీక్షణ ప్రకా ౭
రము బాధ్యులమయే కొరకు ఆయన మన రక్షకు
డైన యేసు క్రీస్తు ద్వారా ఆ పరిశుద్ధాత్మను మన
మీద విస్తారముగా కుమ్మరించెను. ఈ వాక్యము ౮
నమ్మ తగినదై యున్నది. మరిన్ని దేవుని యందు
విశ్వాసముంచిన వారు మంచి క్రియల యందు
ప్రధానులవుటకు జాగ్రతపడే కొరకు నీవు వీటిని
దృఢముగా చెప్పవలెనని కోరుతున్నాను. ఇవి
మనుష్యులకు ప్రయోజనమైనవిన్ని మంచివిన్నై
యున్నవి అయితే అవివేక తర్కములకున్ను వంశా ౯
వళులకున్ను జగడములకున్ను ఆజ్ఞాప్రమాణమును
గూర్చిన పోరాటములకున్ను దూరముగా వుండుము
యెందుకంటే యివి నిష్ప్రయోజనమైనవిన్ని వ్యర్థ
మైనవిన్నై యున్నవి. మతభేదియైన మనుష్యు ౧౦
నికి వొకటి రెండు మార్లు బుద్ధి చెప్పిన తరువాత
వెలివేయుము యెందుకంటే అటువంటివాడు చెరప ౧౧
బడి తనకు తానే విరోధమైన తీర్పు విధించుకొని
పాపము చేస్తున్నాడని నీకు తెలుసును.
అర్తెమనైనా తుఖికునైనా నేను నీ యొద్దకి ౧౨
పంపేటప్పుడు నీకొపొలిలో వున్న నా యొద్దకి
వచ్చుటకు త్వరపడుము యెందుకంటే అక్కడ ౧౩
చలి కాలము గడుపుటకు నిర్ణయించుకొన్నాను.
న్యాయశాస్త్రియైన జేనాకున్ను అపొల్లోకున్ను
యేమిన్ని తక్కువ లేకుండా వారిని జాగ్రతగా ౧౪
సాగనంపుము. మరిన్ని మన వారు నిష్ఫలులు
కాకుండా కావలసిన అక్కరల కొరకు మంచి
క్రియలయందు ప్రధానులవుటకు నేర్చుకొందురు
గాక. నా యొద్ద వున్న వారందరు నిన్ను కౌగి ౧౫
లిస్తున్నారు విశ్వాసమందు మమ్మును ప్రేమించే
వారిని కౌగిలించుము.

మీకందరికిన్ని దయ కలుగును గాక.

భక్తికి అనుగుణలై కొండెకత్తెలున్ను అతిమద్య
పానాసక్తలున్ను కాక దేవుని వాక్యము దూషించ
౪ బడక వుండే కొరకు యౌవన స్త్రీలు పతిప్రియ
౫ లున్ను శిశుప్రియలున్ను స్వస్థ చిత్తలున్ను పవిత్ర
లున్ను గృహ సంరక్షకురాండ్లున్ను మంచివారున్ను
తమ పెనిమిట్లకు లోబడే వారున్నై యుండుటకు
వారికి బుద్ధి చెప్పేనిమిత్తము ఆలాగు (బోధించ)
వలెననిన్ని చెప్పుము.
౬ ఆ ప్రకారమే స్వస్థచిత్తులై యుండవలెనని
౭ యౌవనస్థులకున్ను బుద్ధి చెప్పుము. అన్నిటియందు
న్ను నిన్ను నీవే మంచి క్రియల విషయమై మచ్చుగా
౮ అగుపరుచుకొనుము. పరపక్షమందు వుండేవాడు
మనలను గూర్చి చెడ్డది యేదిన్ని చెప్పలేక సిగ్గుపడే
కొరకు నీవు బోధయందు నిర్మలత్వమున్ను మాన్యత
నున్ను యథార్థతనున్ను యెవరైనా విరోధించ
కూడని స్వస్థవచనమునున్ను (అగుపరుచుము.)
౯ దాసులు అన్నిటియందు మన రక్షకుడైన దేవునియొ
౧౦ క్క బోధను అలంకరించే కొరకు తమ యజమాను
లకు లోబడి వారితో యెదిరించి మాట్లాడక అన్ని
టియందు వారిని సంతోషపరిచి యేదిన్ని అపహ
రించక నిండైన మంచి నమ్మకమును అగుపరచవలె
౧౧ నని బుద్ధి చెప్పుము యెందుకంటే మనుష్యులందరి
౧౨ కిన్ని రక్షణకరమైన దేవుని కృప అగుపడి శుభ
ముగల నిరీక్షణకొరకు అనగా ఘన దేవుని యొక్క
౧౩ యున్ను మన రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క
యున్ను మహిమ అగుపడుట కొరకు మనము యె
దురుచూస్తూ భక్తిహీనతనున్ను లోకేచ్ఛలనున్ను
విసర్జించి యిప్పటి యుగమందు మితముగాను
న్ను న్యాయముగానున్ను భక్తిగానున్ను బ్రతుకుతూ
౧౪ వుండ వలెనని మనకు నేర్పుతున్నది. ఆయన
యావద్దుర్నీతినుంచి మనలను విమోచించుటకున్ను
మంచి క్రియలయందు ఆసక్తి గల స్వకీయ ప్రజ
లను తన నిమిత్తము పవిత్రపరుచుటకున్ను తన్ను
౧౫ తానే మన కొరకు సమర్పించెను. వీటిని పలికి
పూర్ణాధికారముతో బుద్ధి చెప్పి గద్దించుము
యెవడున్ను నిన్ను తిరస్కరించనివ్వకుము.

## 3 పర్వము.

ఏలే వారికిన్ని అధికారులకున్ను లోబడి శాసన
కర్తలకు విధేయులై ప్రతి మంచి క్రియకున్ను
౨ సిద్ధపడి యెవనినైనా దూషించకనున్ను జగడమాడక
నున్ను మనుష్యులందరి యెడల పూర్ణ సాత్వికమును
అగుపరిచి శాంతులై యుండవలెనని వారికి జ్ఞాప
౩ కము చేయుము యెందుకంటే మనము కూడా
మునుపు అవివేకులమున్ను అవిధేయులమున్ను తోవ
తప్పిన వారమున్ను నానా విధమైన ఆశలకున్ను
భోగములకున్ను దాసులమున్నై పగ యందున్ను
అసూయ యందున్ను జీవిస్తూ అసహ్యులమై వొకని
యందు వొకడు ద్వేషిస్తూ వుంటిమి. అయితే మన ౪
రక్షకుడైన దేవుని అనుగ్రహమున్ను మనుష్యుల
యెడల వున్న ప్రేమయున్ను ప్రత్యక్షమైనప్పుడు ౫
మనము చేసిన నీతిగల క్రియలవల్ల కాదు గాని
తన కనికరము చొప్పున పునర్జన్మమనే కడుగుట
వల్లనున్ను పరిశుద్ధాత్మ నూతనపరుచుట వల్లనున్ను
మనలను రక్షించెను. మనము ఆయన కృపవల్ల ౬
నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవ నిరీక్షణ ప్రకా ౭
రము బాధ్యులమయ్యే కొరకు ఆయన మన రక్షకు
డైన యేసు క్రీస్తు ద్వారా ఆ పరిశుద్ధాత్మను మన
మీద విస్తారముగా కుమ్మరించెను. ఈ వాక్యము ౮
నమ్మ తగినదై యున్నది. మరిన్ని దేవుని యందు
విశ్వాసముంచిన వారు మంచి క్రియల యందు
ప్రధానులవుటకు జాగ్రతపడే కొరకు నీవు వీటిని
దృఢముగా చెప్పవలెనని కోరుతున్నాను. ఇవి
మనుష్యులకు ప్రయోజనమైనవిన్ని మంచివిన్నై
యున్నవి అయితే అవివేక తర్కములకున్ను వంశా ౯
వళులకున్ను జగడములకున్ను ఆజ్ఞాప్రమాణమును
గూర్చిన పోరాటములకున్ను దూరముగా వుండుము
యెందుకంటే యివి నిష్ప్రయోజనమైనవిన్ని వ్యర్థ
మైనవిన్నై యున్నవి. మతభేదియైన మనుష్యు ౧౦
నికి వొకటి రెండు మాలు బుద్ధి చెప్పిన తరువాత
వెలివేయుము యెందుకంటే అటువంటివాడు చెరప ౧౧
బడి తనకు తానే విరోధమైన తీర్పు విధించుకొని
పాపము చేస్తున్నాడని నీకు తెలుసును.
అర్తెమానైనా తుఖికునైనా నేను నీ యొద్దికి ౧౨
పంపేటప్పుడు నీకొపాలిలో వున్న నా యొద్దికి
వచ్చుటకు త్వరపడుము యెందుకంటే అక్కడ ౧౩
చలి కాలము గడుపుటకు నిర్ణయించుకొన్నాను.
న్యాయశాస్త్రియైన జేనాకున్ను అపొల్లోకున్ను
యేమిన్ని తక్కువ లేకుండా వారిని జాగ్రతగా ౧౪
సాగనంపుము. మరిన్ని మన వారు నిష్ఫలులు
కాకుండా కావలసిన అక్కరల కొరకు మంచి
క్రియలయందు ప్రధానులవుటకు నేర్చుకొందురు
గాక. నా యొద్ద వున్న వారందరు నిన్ను కౌగి ౧౫
లిస్తున్నారు విశ్వాసమందు మమ్మును ప్రేమించే
వారిని కౌగిలించుము.

మీకందరికిన్ని దయ కలుగును గాక.

# THE EPISTLE TO PHILEMON.

## అపొస్తలుడైన పౌలు

# ఫిలేమోనుకు వ్రాసిన పత్రము.

### ౧ పర్వము.

యేసు క్రీస్తు నిమిత్తము బంధించబడిన పౌలు
న్ను సహోదరుడైన తిమొతెయున్ను—ప్రియు
డున్ను మా జత పనివాడున్నైన ఫిలేమోనుకున్ను
౨ ప్రియమైన అప్పియకున్ను మా జత రాణువవాడైన
అర్ఖిప్పుకున్ను నీ యింటిలో వున్న సంఘమున
కున్ను—
౩ మన తండ్రియైన దేవునినుంచిన్ని ప్రభువైన
యేసు క్రీస్తునుంచిన్ని కృపా సమాధానములు
మీకు కలుగును గాక.
౪ ప్రభువైన యేసు యెడలనున్ను సమస్త పరిశు
౫ ద్ధుల యెడలనున్ను నీకు కలిగి యున్న విశ్వాస
౬ మును గూర్చిన్ని నీ ప్రేమను గూర్చిన్ని విని నీ
విశ్వాసముయొక్క అన్యోన్యము మీలో వున్న
ప్రతి మంచిదాని నిండు తెలివి యందు క్రీస్తు
యేసు నిమిత్తమై కార్యార్థమైనదై యుండ వలెనని
నా ప్రార్థనల యందు నిన్ను జ్ఞాపకము చేసు
కొని యెల్లప్పుడు నా దేవునికి కృతజ్ఞత అనుపరుస్తు
౭ న్నాను యెందుకంటే సహోదరుడా పరిశుద్ధుల
హృదయములు నీ వల్ల విశ్రమించబడి యున్నవి
గనుక నీ ప్రేమవల్ల మాకు చాలా సంతోషమున్ను
౮ ఆదరణయున్ను కలుగుతున్నవి. కాబట్టి తగిన
దాని నీకు ఆజ్ఞాపించుటకు క్రీస్తు యందు నాకు
౯ బహు ధైర్యము కలిగినప్పటికీ ప్రేమ నిమిత్తము
వేడుకొనుట నాకు మరీ యిష్టము. వృద్ధుడనున్ను
యిప్పుడు యేసు క్రీస్తు నిమిత్తము బంధించ బడిన
౧౦ వాడనున్నైనటువంటి పౌలననే నేను నా బంధ
కములలో కనిన నా కుమారుడైన ఒనేసిము కొరకు
౧౧ నిన్ను వేడుకొంటున్నాను. అతడు పూర్వము నీకు
నిష్ప్రయోజనమైన వాడైనప్పటికిన్ని యిప్పుడు
నీకున్ను నాకున్ను ప్రయోజనమైన వాడాయెను.
౧౨ అతని తిరిగి పంపితిని గనుక నీవు నా రక్తసంబం
ధిగా అతని చేర్చుకొనుము. సువార్త విషయ ౧౩
మైన బంధకముల యందు నీకు ప్రతిగా నాకు సేవ
చేసే కొరకు నా యొద్ద అతని వుంచుకొనుటకు
కోరుదును. అయితే నీ వుపకారము బలవంతము ౧౪
చేత కాకుండా స్వేచ్ఛాప్రకారమయే కొరకు నీ
సమ్మతి లేక యేమిన్ని చేయుటకు నాకు మనస్సు
వుండ లేదు యెందుకంటే యికను దాసుడైనట్టు ౧౫
కాదు గాని దాసుని కంటే గొప్పవాని వలె—
అనగా విశేషముగా నాకున్ను అయితే మాంసమం ౧౬
దున్ను ప్రభువు యందున్ను యెంతో యెక్కువగా
నీకున్ను ప్రియుడైన సహోదరుని వలె నీవు అతని
నిరంతరమున్ను చేర్చుకొనేటందుకు అతడు వొక
వేళ కొంత కాలము వేరు చేయబడెనేమో. కాబట్టి ౧౭
నీవు నన్ను పాలివానిగా యెంచినట్టయితే నన్నుగా
అతని చేర్చుకొనుము. అయితే అతడు యే విష ౧౮
యమందు నీకు హాని చేసినా ఋణపడినా అది
నా లెక్కలో చేర్చుము. పౌలననే నేను యిది ౧౯
నా చేతితో వ్రాస్తిని అది నేను తీర్తును. యెం
దుకంటే నీ ప్రాణము నాకు ఋణమై యున్నదని
నేను చెప్పనేల. అవును సహోదరుడా నేను ౨౦
ప్రభువుయందు నిన్ను గురించి ఆనందపడనిమ్ము
క్రీస్తుయందు నా హృదయము విశ్రమింప చేయు
ము. నేను చెప్పినదానికంటే నీవు యెక్కువగా ౨౧
చేతువని యెరిగి నీ విధేయతను నమ్మి నీకు వ్రాస్తిని.
అంతే కాకుండా నా కొరకు బసగది సిద్ధపరచుము ౨౨
యెందుకంటే మీ ప్రార్థనలవల్ల నేను మీకు అను
గ్రహించబడుదునని నేను నిరీక్షిస్తున్నాను. క్రీస్తు ౨౩
యేసు నిమిత్తము నాతో కూడా బంధకముల యం
దున్న ఎపఫ్రాయున్ను నా జతపనివారైన మార్కు ౨౪
న్ను అరిస్తర్ఖున్ను దేమయున్ను లూకాయున్ను
నిన్ను కౌగిలిస్తున్నారు. మన ప్రభువైన యేసు ౨౫
క్రీస్తు దయ మీ ఆత్మతో కూడా యుండును గాక.

# THE EPISTLE TO THE HEBREWS.

## అపొస్తలైన పౌలు

# హెబ్రీయులకు వ్రాసిన వుత్తరము.

### ౧ పర్వము.

పూర్వమందు అనేకాంశములుగానున్న అనేక
విధములుగానున్న మన పితృలతో ప్రవక్తలచేత పలి
౨ కించిన దేవుడు తన కుమారుని చేత యీ దినముల
అంతమందు మనతో పలికించి యున్నాడు. ఆ
యనను అన్నిటికిన్ని బాధ్యునిగా నియమించెను
౩ ఆయన వల్లనే లోకములను చేసెను. ఈయన
ఆయన మహిమయొక్క ప్రకాశమున్ను ఆయన
స్వభావముయొక్క ముద్రయున్నై యుండి తన
శక్తి వాక్యమువల్ల సమస్తమున్ను కాపాడుతూ తన
వల్ల మన పాపములను శుద్ధిచేసి దూతల కంటే
౪ యెంత శ్రేష్ఠమైన నామమును పొందెనో వారి
కంటే అంత అధికుడై యుండి వూర్ధ్వమందు
మాహాత్మ్యముయొక్క కుడి పక్కను కూర్చుండెను.
౫ ఎందుకంటే—నీవు నా కుమారుడవై యున్నావు
యీ దినమందు నిన్ను కని యున్నాననిన్ని మరిన్ని—
నేను ఆయనకు తండ్రినై యుందును ఆయన నాకు
కుమారుడై యుండుననిన్ని ఆ దూతలలో యెవ
౬ నితో చెప్పెను. మరిన్ని ఆయన ప్రథమ జాతుని
మళ్లీ భూలోకమునకు తీసుకొని వచ్చేటప్పుడు—
మరిన్ని దేవుని దూతలందరు ఆయనకు నమస్కా
రించ వలెనని చెప్పుతున్నాడు.
౭ మరిన్ని దూతలను గురించి—తన దూతలను వా
యువులుగానున్న తన పరిచారకులను అగ్ని జ్వాల
౮ గానున్న చేసేవాడు అని చెప్పుతున్నాడు. అ
యితే కుమారుని గురించి—ఓ దేవుడా నీ సింహాస
నము యుగ యుగమునకున్ను వున్నది నీ రాజ్య ము
ద్రాదండము న్యాయ ముద్రాదండమై యున్నది.
౯ నీవు న్యాయమును ప్రేమించి అధర్మమును ద్వే
షించితివి అందువల్ల ఓ దేవుడా నీ దేవుడు నీ
పాలివారి కంటే నిన్ను అధికముగా ఆనంద తైల
౧౦ ముతో అభిషేకించెననిన్ని మరిన్ని—ప్రభువా నీవు
ఆది యందు భూమియొక్క పునాది వేసితివి ఆకా
శస్థలములు నీ చేతుల కార్యములై యున్నవి. అవి ౧౧
నశించును అయితే నీవు నిలిచి యుందువు అవన్ని
వస్త్రమువలె పాతవై పోవును. అంగవస్త్రము ౧౨
వలె వాటిని మడిచివేతువు అప్పుడు అవి మార్చ
బడును. అయితే నీవు యేక రీతిగానే వున్నావు
నీ సంవత్సరములు మానవనిన్ని చెప్పుతున్నాడు.
అయితే—నేను నీ శత్రువులను నీ పాదముల ౧౩
పాదపీఠముగా వుంచే పర్యంతము నా కుడి పా
ర్శ్వమందు కూర్చుండుమని దూతలలో యెవని
గురించి యెప్పుడైనా చెప్పెను. వీరందరు రక్షణ ౧౪
మనే స్వాస్థ్యము పొందబోయే వారి నిమిత్తము
సేవ చేసుటకు పంపబడిన పరిచారకాత్మలు కారా.

### ౨ పర్వము.

కాబట్టి మనము వొకవేళ వాటిని విడిచి జారి ౧
పోకుండా వినబడిన వాటి యందు మరీ జాగ్రతగా
మనస్కరించ వలెను. యెందుకంటే దూతలచేత ౨
పలికించబడిన వాక్యము స్థిరపరచబడెను గనుక
నున్ను సమస్తమైన అతిక్రమమున్ను అవిధేయత
యున్ను న్యాయమైన ప్రతిఫలమును పొందెను
గనుకనున్ను మనము యింత గొప్ప రక్షణమును ౩
అలక్ష్యపెట్టినట్టయితే యేలాగు తప్పించుకొన గల
ము. యేమంటే అది ప్రభువువల్ల చెప్పబడుటకు
మొదలై వినిన వారిచేత మనకు దృఢపరచబడెను.
అప్పుడు దేవుడు సూచకములచేతనున్ను అద్భుతముల ౪
చేతనున్ను నానా విధములైన శక్తులచేతనున్ను తన
యిష్టప్రకారముగా పరిశుద్ధాత్మ వరవిభాగములచేత
నున్ను సాక్ష్యమిస్తూ వుండెను. యెందుకంటే ౫
మనము దేని గురించి పలుకుతున్నామో ఆ వచ్చే
లోకమును దూతలకు ఆయన లోపరచ లేదు.
అయితే వొకడు వొక చోటను సాక్ష్యమిచ్చి—నీవు ౬

మనుష్యుని తలంచుటకున్ను లేక మనుష్యుని కుమా
రుని కటాక్షించుటకున్ను వాడు యే మాత్రుడై
౭ యున్నాడు. దూతలకంటే ఆయనను కొంత
కాలము* తక్కువగా చేసితివి—ఘన మహిమలనే
కిరీటము ఆయనకు వేసి నీ చేతి కార్యములమీద
౮ ఆయనకు అధికారమిచ్చి ఆయన పాదముల కింద
సమస్తమున్ను లోపరిచితివని పలుకుతున్నాడు.
యెందుకంటే సమస్తమున్ను ఆయనకు లోపరచుట
యందు ఆయనకు లోపరచబడకుండా యేదిన్ని విడి
చిపెట్ట లేదు అయితే మనము సమస్తమున్ను ఆయ
నకు లోపరచబడి యుండుట యింకా చూడలేదు.
అయితే దేవుని కృపవల్ల ప్రతి మనుష్యుని కొరకు
౯ మరణము అనుభవించుటకు దూతల కంటే కొంత
కాలము* తక్కువగా చేయబడిన యేసుకు మర
ణము పొందినందున ఘన మహిమలనే కిరీటము
౧౦ వేయబడి యుండుట చూస్తున్నాము యెందుకంటే
అన్నిన్ని యెవని నిమిత్తమున్ను అన్నిన్ని యెవని
వల్లనున్ను కలుగునో వాడు అనేకులైన కుమా
ళ్లను మహిమకు తెస్తూ వారి రక్షణ కర్తను శ్రమల
వల్ల పరిపూర్ణుని చేయుట ఆయనకు యుక్తమై
యుండెను.
౧౧ ఎందుకంటే పరిశుద్ధపరిచే వాడున్ను పరిశుద్ధ
పరచబడే వారున్ను ఒక్కని సంతానమై యు
న్నారు. ఈ హేతువుచేతను వారిని సహోద
౧౨ రులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక—నీ నామము
నా సహోదరులకు తెలియ చెప్పుదును సంఘము
౧౩ మధ్యను నిన్ను కీర్తించుదుననిన్ని ఇంకా—నేను
ఆయనను నమ్ముకొని యుందుననిన్ని మరిన్ని—
ఇదుగో నేనున్ను దేవుడు నాకు యిచ్చిన పిల్లలున్ను
౧౪ అనిన్ని చెప్పుతున్నాడు. కాబట్టి ఆ పిల్లలు
మాంస రక్తములు గలవారైనందున ఆ ప్రకారమే
వాటిలో ఆయన కూడా మరణముయొక్క బలము
౧౫ గల వాని—అనగా సైతాను నాశము చేసుటకున్ను
జీవిత కాలమంతా మరణ భయముచేత దాస్యము
నకు లోబడిన వారిని తప్పించుటకున్ను పాలు
౧౬ పుచ్చుకొన్నాడు యెందుకంటే ఆయన యెంత
మాత్రమున్ను దూతలకు సహాయము చేయక అబ్రా
హాముయొక్క సంతతికి సహాయము చేస్తున్నాడు.
౧౭ కాబట్టి ప్రజల పాపములను గురించి ప్రాయ
శ్చిత్తము పొందుటకు దేవుని విషయముల యందు
కనికరము కలిగినటువంటిన్ని నమ్మకమైనటువం
టిన్ని ప్రధానయాజకుడయ్యే కొరకు అన్నిటిలో
సహోదరులతో పోల్చబడ వలసి యుండెను.
యెందుకంటే తాను శోధించబడి శ్రమ పొందెను ౧౮
గనుక శోధించబడే వారికి సహాయము చేయగలడు.

## ౩ పర్వము.

కాబట్టి ఆకాశ సంబంధమైన పిలుపులో పాలు ౧
పొందిన పరిశుద్ధ సహోదరులారా మనము ఒప్పు
కొనిన అపొస్తలున్ను ప్రధానయాజకుడున్నైన
క్రీస్తు యేసును శ్రద్ధగా తలంచుకొనండి. ఆయ ౨
నయొక్క యిల్లంతటిలో మోషేవలె ఆయనయున్ను
ఆయనను నియమించిన వానికి నమ్మకముగా వుం
డెను. యెందుకంటే యింటికంటే దాని కట్టిన ౩
వానికి యెక్కువ ఘనము కలిగే ప్రకారముగా
యీయన మోషే కంటే యెక్కువ ఘనమునకు
తగినవాడై యున్నాడు యెందుకంటే ప్రతి యిల్లు ౪
న్ను ఒకని వల్ల కట్టబడును అయితే అన్నిటినిన్ని
కట్టినవాడు దేవుడు. మరిన్ని చెప్పబడబోయే ౫
వాటి సాక్ష్యము కొరకై మోషే ఆయన యిల్లంతటి
లో పరిచారకుని వలెనున్ను అయితే క్రీస్తు ఆయన
యింటి మీద కుమారుని వలెనున్ను నమ్మకముగా ౬
వున్నారు. మనము నిరీక్షణయొక్క ధైర్యము
నున్ను సంతోషమునున్ను అంతము మట్టుకు స్థిర
ముగా పట్టుకొంటే ఆయన యిల్లు మనమే—
కాబట్టి పరిశుద్ధాత్మ చెప్పుతున్న ప్రకారము—౭
నేడు మీరు ఆయన శబ్దమును వినినట్టయితే అర ౮
ణ్యములో శోధన దినమందు కోపము † పుట్టించు
టలో వున్నట్టు మీ హృదయములను కఠినపరుచు
కొనండి. అప్పుడు మీ పితృలు నన్ను శోధించిరి ౯
నలభై సంవత్సరములు నన్ను పరీక్షించి నా కార్య ౧౦
ములను చూచిరి గనుక నేను ఆ తరమందు కోప
గించి చెప్పినదేమంటే—వీరు యెల్లప్పుడున్ను హృ
దయమందు తప్పిపోతున్నారు నా మార్గములను
తెలుసుకొన లేదు. కాబట్టి వారు నా విశ్రాం ౧౧
తిలో ప్రవేశించరని నా కోపములో ప్రమాణము
చేసితిని. సహోదరులారా జీవము గల దేవుని ౧౨
విడుచుట యందు అవిశ్వాసమైన చెడ్డ హృదయము
మీలో యెవనికైనా ఒకవేళ వుండునేమో అని
చూచుకొనండి. అయితే భ్రమ పెట్టే పాపము ౧౩
వల్ల మీలో యెవడున్ను కఠినపరచబడక వుండే
కొరకు—నేడు అని పిలువబడిన సమయములో
ప్రతి దినమున్ను ఒకనితో ఒకడు బుద్ధి చెప్పుకొ
నండి. యెందుకంటే మనము దృఢ నిరీక్షణ మూల ౧౪
మును అంతము మట్టుకు స్థిరముగా పట్టుకొంటే

* లేక, కొంచెము. † లేక, వివాదము.

౧౪ క్రీస్తుతో పాలివారమై యున్నాము.—నేడు మీరు
ఆయన శబ్దమును వింటే కోపము* పుట్టించుట
లో వున్నట్టు మీ హృదయములను కఠినపరచు
౧౫ కొనకండి అని చెప్పినప్పుడు వినిన్ని కోపము
౧౬ పుట్టించినవారు యెవరు. మోశేవల్ల ఐగుప్తులో
నుంచి బయిలుదేరి వచ్చిన వారందరు గదా. మరి
న్ని యెవరి యందు నలభై సంవత్సరములు కోప
గించెను. అరణ్యములో శవములై పడియున్న
౧౭ ఆ పాపుల యందే కదా. మరిన్ని అవిధేయు
లైన వారిని గురించే గాని మరి యెవరిని గురించి
తన విశ్రాంతిలో ప్రవేశించరని ప్రమాణము చే
౧౮ సెను. కాబట్టి అవిశ్వాసము వల్ల వారు ప్రవే
శించ లేకపోయిరని చూస్తున్నాము.

## ౪ పర్వము.

కాబట్టి ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశిం
చుటకు వాగ్దత్తము యింకా నిలిచి యుండగా
మీలో యెవడైనా వొక వేళ తప్పిపోవునేమో అని
౨ భయపడుదాము. యెందుకంటే వారి వలె మన
కున్ను వొక శుభవర్తమానము ప్రకటించబడెను.
అయితే వినబడిన వాక్యము వినినవారి యందు
విశ్వాసముతో కలపబడలేదు గనుక వారికి నిష్ప్ర
౩ యోజనమైనదై యుండెను. యెందుకంటే—వారు
నా విశ్రాంతిలో—అనగా జగత్తు పునాది వేసిన
ప్పుడు చేయబడిన కార్యములనుంచి (విశ్రాంతి
లో)† ప్రవేశించరని నేను కోపముతో ప్రమాణ
ము చేసితినని ఆయన చెప్పిన ప్రకారముగా నమ్మిన
౪ మనము ఆ విశ్రాంతిలో ప్రవేశిస్తున్నాము. యెం
దుకంటే ఆయన యేడవ దినమును గురించి వొక
చోటున—అప్పుడు దేవుడు యేడవ దినమందు తన
కార్యములన్నిటినుంచి విశ్రమించెననిన్ని మరిన్ని
౫ యీ చోటున—వారు నా విశ్రాంతిలో ప్రవేశిం
చరనిన్ని చెప్పి యున్నాడు.
౬ కాబట్టి కొందరు దానిలో ప్రవేశించుటకు యిం
కా అది నిలువబడి యున్నది గనుకనున్ను ఆ శుభ
వర్తమానమును ముందుగా వినిన వారు అవిధే
౭ యత చేతను ప్రవేశించ లేదు గనుకనున్ను—నేడు
మీరు ఆయన శబ్దమును వింటే మీ హృదయము
లను కఠినపరచుకొనకండి అని చెప్పబడిన ప్రకా
రము యింత కాలమైన తర్వాత దావీదువల్ల—నేడు
౮ అని పలుకుతూ మళ్లీ వొక దినమును నిర్ణయిస్తు
న్నాడు. యెందుకంటే యెహోషువ వారికి విశ్రాంతి
కలుగచేసినట్టయితే ఆటుతర్వాత మరియొక దిన
మును గురించిచెప్పక పోవును. కాబట్టి దేవుని ౯
ప్రజల కొరకు సబ్బాతుపంటి విశ్రాంతి నిలువబడి
యున్నది యెందుకంటే దేవుడు తన స్వకార్యము ౧౦
లనుంచి విశ్రమించిన ప్రకారము ఆయన విశ్రాం
తిలో ప్రవేశించిన వాడు కూడా తన కార్యము
లనుంచి విశ్రమించి యుండెను.
కాబట్టి యెవడైనా ఆ యవిధేయత నిదర్శన ౧౧
ప్రకారముగా పడకుండే కొరకు ఆ విశ్రాంతి
లో ప్రవేశించుటకు త్వరపడుదాము యెందుకంటే ౧౨
దేవుని వాక్యము జీవించి బలముగలదై రెండంచులు
గల ప్రతి ఖడ్గముకంటే వాడిగా వుండి ప్రాణా
త్మలనున్ను కీళ్లు మూలుగలనున్ను విభజించుట కొ
రకు దూరుతూ హృదయముయొక్క తలంపులనున్ను
ఆలోచనలనున్ను విమర్శిస్తున్నది. మరిన్ని ఆయన ౧౩
దృష్టికి ప్రత్యక్షముకాని సృష్టి యేదిన్ని లేదు
అయితే మనకు యెవనితో పని కలుగునో ఆయన
కన్నులకు సమస్తమున్ను దిగంబరముగానున్ను తేట
గానున్ను వున్నది.
కాబట్టి ఆకాశము ద్వారా వెళ్లిన గొప్ప ప్రధా ౧౪
నయాజకుడు—అనగా దేవుని కుమారుడైన యేసు
మనకు కలిగినందున వొప్పుకొనినదాని గట్టిగా పట్టు
కొందము. యెందుకంటే మన బలహీనతల యందు ౧౫
మనతో శ్రమానుభవము పొందని ప్రధానయాజ
కుడు మనకు కలుగ లేదు అయితే పాపము లేకనే
సమస్త విషయముల యందు మనవలె శోధించబడెను
గనుక మనము కరుణించబడి సమయోచితమైన ౧౬
సహాయము కొరకు కృప పొందుటకు ధైర్యముతో
కృపాసింహాసనము యొద్దికి వత్తము.

## ౫ పర్వము.

యెందుకంటే ప్రతి పెద్ద యాజకుడున్ను మను ౧
ష్యులలోనుంచి యేర్పరచబడి పాపములను గురించి
బలులనున్ను కానుకలనున్ను అర్పించుటకు దేవుని
విషయముల యందు మనుష్యుల నిమిత్తము నియ
మించబడును తాను కూడా బలహీనత చేత చుట్ట ౨
బడి యున్నందున ఆయన అజ్ఞానులకున్ను త్రోవ
తప్పిన వారికిన్ని మృదువు చూపుటకు శక్తిమంతుడై
ఆ బలహీనతవల్ల ప్రజల కొరకు యేలాగో ఆలాగే ౩
తన కొరకున్ను పాపముల నిమిత్తము అర్పణచేయ
తగినది. మరిన్ని అహరోను యేలాగో ఆలాగే ౪

* లేక, వివాదము. † లేక, జగత్తు పునాది వేసినప్పుడు ఆయన కార్యములు
చేయబడినప్పటికిన్ని నా విశ్రాంతిలో.

దేవుని చేత పిలువబడితేనే గాని యెవడున్ను యీ
౫ ఘనము తనకు తానే పుచ్చుకొనడు. అటువలె
క్రీస్తున్ను ప్రధానయాజకుడవుటకు తన్ను తానే
ఘనపరుచుకొన లేదు అయితే ఆయనతో—నీవు
నా కుమారుడవు నేడు నిన్ను కని యున్నానని
౬ చెప్పిన వాడే. ఆ ప్రకారమే—నీవు మెల్కీసెదెకు
యొక్క క్రమము చొప్పున యెల్లప్పుడున్ను యాజ
కుడవై యున్నావని మరి యొక చోటున చెప్పు
౭ తున్నాడు. ఈయన తన మాంసముయొక్క దిన
ములలో మహా శబ్దముతోనున్ను కన్నీళ్లతోనున్ను
తన్ను మరణమునుంచి రక్షించుటకు శక్తిగల వాని
గురించి ప్రార్థనలనున్ను యాచనలనున్ను అర్పించి
౮ భక్తి కలిగినందున వినబడెను.* ఆయన కుమారుడై
యుండిన్ని పొందిన శ్రమలవల్ల విధేయతను నేర్చు
౯ కొనెను. మరిన్ని ఆయన పరిపూర్ణత పొంది
౧౦ నప్పుడు—మెల్కీసెదెకుయొక్క క్రమము చొప్పున
ప్రధానయాజకుడని దేవుని చేత పిలువబడి తనకు
విధేయులైన వారందరికిన్ని నిత్య రక్షణకు హేతు
వైన వాడాయెను.

౧౧ ఈయనను గురించి చెప్పుటకు మాకు కలిగిన
వాక్యము విస్తారముగానున్ను మీరు గ్రహించుట
యందు మందులై యున్నందున బోధించుటకు దు
౧౨ ష్కరముగానున్ను వున్నది. యెందుకంటే కాలము
చూస్తే మీరు బోధకులై యుండ వలసినప్పటికిన్ని
దేవోక్తుల ఆదియొక్క మూలపాఠములు యేవో
వాటిని వొకడు మళ్లీ మీకు బోధించుటకు అక్కర
గలవారై యున్నారు. పాలు మాత్రమే గాని
౧౩ బలమైన ఆహారము అక్కర లేని వారైతిరి. మ
రిన్ని పాలు పుచ్చుకొనే ప్రతివాడున్ను శిశువే
గనుక నీతి వాక్యములో అప్రవీణుడై యున్నా
౧౪ డు. అయితే బలమైన ఆహారము మేలు కీడులను
వివేచించుటకు అలవాటుచేత సాధకము చేయబడిన
బుద్ధీంద్రియములు గల పూర్ణులదై యున్నది.

## ౬ పర్వము.

కాబట్టి మృతమైన క్రియలనుంచి మనస్సు
తిప్పుకొనుటయున్ను దేవుని యందలి విశ్వాసము
౨ న్ను స్నానములను గురించినదిన్ని చేతులు వుంచు
టను గురించినదిన్ని చనిపోయిన వారి పునరుత్థాన
మును గురించినదిన్ని శాశ్వతమైన తీర్పును గురించి
నదిన్నైన బోధ అనే పునాది తిరిగీ వేయక క్రీస్తు
యొక్క ఆది వాక్యము విడిచి పరిపూర్ణతకు
౩ సాగుదము. దేవుడు సెలవిచ్చినట్టయితే యీలాగు
చేతుము. యెందుకంటే వొకసారి వెలిగించబడి ౪
ఆకాశ దానము అనుభవించి† పరిశుద్ధాత్మలో పాలు ౫
పొందించబడి దేవుని వుత్తమ వాక్యము యొక్క
యున్ను వచ్చే యుగ శక్తుల యొక్కయున్ను రుచి
చూచి తప్పిపోయిన వారు తమ కొరకు దేవుని ౬
కుమారుని శిలువవేసి బాహాటముగా అవమాన పరు
స్తున్నారు గనుక పశ్చాత్తాపమునకు వారిని తిరిగీ
నూతనపరుచుట అశక్యమై యున్నది. ఏలాగంటే ౭
యే భూమి తన మీదికి తరుచుగా వచ్చే వర్షము
తాగి యెవరి కొరకు వ్యవసాయము చేయబడునో
వారికి అనుకూలమైన కూరలను పుట్టించునో అది
దేవుని వల్ల ఆశీర్వచనములు పొందుతున్నది. అ ౮
యితే ముండ్ల పొదలున్ను గచ్చతీగెలున్ను పుట్టిం
చేది అపరీక్షితమై శాప సమీపముగా వున్నది.
దాని అంతము దహనమునకై యున్నది.

అయితే ప్రియులారా మేము యీలాగు మా ౯
ట్లాడుతున్నప్పటికిన్ని మిమ్మును గురించి (వీటికంటే)
మంచివిన్ని రక్షణగలవిన్నైన వాటిని నిరీక్షిస్తున్నా
ము యెందుకంటే దేవుడు మీ కార్యమునున్ను ౧౦
మీరు పరిశుద్ధులకు సేవచేసి యింకా సేవ చేస్తూ
ఆయన నామము కొరకు చూపిన ప్రేమనున్ను
మరిచే అన్యాయస్థుడు కాడు.

మరిన్ని మీరు మందులుకాక విశ్వాసము వల్ల ౧౧
నున్ను దీర్ఘ సహనము వల్లనున్ను వాగ్దత్తములను ౧౨
అనుభవించే వారిని అనుసరించే నిమిత్తము మీలో
ప్రతివాడున్ను అంతము మట్టుకు నిరీక్షణ పరిపూ
ర్ణత నిమిత్తము ఆ చురుకునే అగుపరచ వలెనని
అపేక్షిస్తున్నాము. యేలాగంటే దేవుడు అబ్రా ౧౩
హాముకు వాగ్దత్తము చేసినప్పుడు తన కంటే యే
గొప్పవాని తోడను ప్రమాణము చేయలేదు గనుక
నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదించి ఆశీర్వదిం ౧౪
తును నిన్ను అభివృద్ధి పొందించి అభివృద్ధి పొం
దింతునని చెప్పి తన తోడ ప్రమాణము చేసెను.
ఆ చొప్పున ఆయన సహనపెట్టి ఆ వాగ్దత్తము ౧౫
పొందెను. యెందుకంటే మనుష్యులు (తమకంటే) ౧౬
గొప్పవాని తోడ ప్రమాణము చేతురు. అప్పుడు
స్థిరత కొరకై ప్రమాణము వారిలో సమస్త వివాద
మునకు అంతమై యున్నది. అందుచేతను దేవుడు ౧౭
అబద్ధమాడుటకు అశక్యమైన రెండు నిశ్చల యథా
ర్థములవల్ల యెదుట వుండే నిరీక్షణ పట్టుకొనుటకు ౧౮
శరణాగతులమైన మనకు స్థిరమైన ఆదరణ కలిగే

* లేక, ఆ భయమునుంచి విడిపించబడెను. † లేక, రుచిచూచి.

నిమిత్తము దేవుడు ఆ వాగ్దత్తమునకు బాధ్యులైన
వారికి తన సంకల్పముయొక్క నిశ్చలత్వమును మరీ
అధికముగా అగుపరుచుటకు సంకల్పించి ప్రమాణ
౧౯ మును మధ్యస్థము చేసెను. ఆ నిరీక్షణ ఆత్మకు
స్థిరమైనటువంటిన్ని జారనటువంటిన్ని తెరలోప
లికి చేరేటటువంటిన్ని లంగరు వలె మనకు కలిగి
౨౦ యున్నది. అందులో మెల్కీసెదెకుయొక్క క్రమ
ము చొప్పున యెప్పటికిన్ని ప్రధానయాజకుడుగా
చేయబడిన యేసు అగ్రేసరుడై మన నిమిత్తము
ప్రవేశించెను.

## ౭ పర్వము.

ఎందుకంటే ఆ రాజుల సంహారమునుంచి తిరిగి
వస్తున్న అబ్రాహామును యెవడు కలుసుకొని ఆయ
నను ఆశీర్వదించెనో యెవనికి అబ్రాహాము అన్ని
౨ టిలో దశమాంశమును యిచ్చెనో వాడైన యీ
మెల్కీసెదెకు సాలేముయొక్క రాజున్ను మహో
న్నతుడైన దేవుని యాజకుడున్నై యున్నాడు.
భాషాంతరమువల్ల ఆయన మొదట నీతి రాజున్ను
తరువాత సమాధానపు రాజున్ననే అర్థమిచ్చే
౩ సాలేముయొక్క రాజున్నై తండ్రి లేనివాడున్ను
తల్లి లేనివాడున్ను వంశావళి లేనివాడున్ను దినముల
ఆదియైనా జీవాంతమైనా లేనివాడున్నై యుండి
దేవుని కుమారుని పోలి నిత్యమున్న యాజకుడై
యున్నాడు.
౪ మరిన్ని పితామహుడైన అబ్రాహాము యెవనికి
కొల్లలో దశమాంశమును యిచ్చెనో యీయన
౫ యెంతటి వాడో చూడండి. యెందుకంటే లేవి
కుమాళ్లలో యెవరు యాజకత్వము పొందుదురో
వారు ఆజ్ఞాప్రమాణము చొప్పున ప్రజల యొద్ద—
అనగా అబ్రాహాముయొక్క నడుములోనుంచి
బయలుదేరిన తమ సహోదరుల యొద్ద దశమాం
శమును పుచ్చుకొనుటకు ఆజ్ఞగలవారై యున్నారు.
౬ అయితే వారిలో వంశావళి లేనివాడు అబ్రాహాము
యొద్ద దశమాంశమును పుచ్చుకొని వాగ్దత్తములను
౭ పొందిన వాని ఆశీర్వదించెను. అయితే యే వివా
దమున్ను లేకుండా తక్కువ వాడు యెక్కువవాని
చేత ఆశీర్వదించబడును.
౮ మరిన్ని యిక్కడ దశమాంశములను మృతి
పొందే మనుష్యులు పుచ్చుకొంటున్నారు అక్కడ
నైతే జీవిస్తున్నాడని సాక్ష్యముపొందిన వాడు
౯ (పుచ్చుకొంటున్నాడు.) అంతే కాకుండా వొకలా
గున పలికితే దశమాంశములను పుచ్చుకొనే లేవి
యున్ను అబ్రాహాము ద్వారా దశమాంశములను
౧౦ యిచ్చెను. యెందుకంటే మెల్కీసెదెకు అతని తం
డ్రిని కలుసుకొనినప్పుడు ఆయన నడుములో వుం
డెను.
కాబట్టి లేవీయుల యాజకత్వమువల్ల సంపూ ౧౧
ర్ణసిద్ధి కలిగిన పక్షమందు—యెందుకంటే ప్రజలు
దాని కింద ఆజ్ఞాప్రమాణమునకు లోపరచబడిరి—
అహరోను క్రమము చొప్పున పిలువబడక మెల్కీ
సెదెకు క్రమము చొప్పున వేరొక యాజకుడు
పుట్టుటకు యికనేమి అక్కర కలదు. సరేగదా ౧౨
యాజకత్వము మార్చబడినట్టయితే అవశ్యముగా
ఆజ్ఞాప్రమాణములోనున్న మార్పు కలుగును యెం ౧౩
దుకంటే యెవని గూర్చి యివి చెప్పబడెనో ఆ
యన వేరే గోత్రములో పుట్టెను. దానిలో యెవ
డున్ను బలిపీఠముయొద్ద పరిచర్యను చేయడు యెం ౧౪
దుకంటే మన ప్రభువు యూదా సంతానమందు
పుట్టెనని పరిష్కారమై యున్నది. ఆ గోత్రవిష
యమై మోశే యాజకత్వమును గురించి యేమిన్ని
చెప్పలేదు.
మరిన్ని మాంసపద్ధతి ఆజ్ఞాప్రమాణ ప్రకారము ౧౫
కాక వదలని జీవముయొక్క శక్తి ప్రకారముగా
నియమించబడిన మరియొక యాజకుడు మెల్కీసెదెకు ౧౬
పోలికె చొప్పున పుట్టినందున మరింత పరిష్కారమై
యున్నది యెందుకంటే—నీవు మెల్కీసెదెకు క్రమ ౧౭
ము చొప్పున యెప్పటికిన్ని యాజకుడవై యున్నా
వని సాక్ష్యము పొందెను. యెందుకంటే ముందు ౧౮
కలిగిన ఆజ్ఞ దాని బలహీనతవల్లనున్ను ప్రయోజన
హీనతవల్లనున్ను నివారణ చేయబడెను. యెందు ౧౯
కంటే ఆ యాజ్ఞాప్రమాణము దేనికిన్ని పరిపూర్ణ
సిద్ధి కలుగ చేయలేదు. అయితే మరీ శ్రేష్ఠమైన
నిరీక్షణ ప్రవేశింప చేయబడెను దీనివల్ల దేవుని
యొద్దికి సమీపిస్తున్నాము. మరిన్ని ప్రమాణము ౨౦
లేకనే జరగనిది యేలాగో అలాగే యేసు మరీ ౨౧
శ్రేష్ఠమైన నిబంధనయొక్క మధ్యవర్తియై యున్నా
డు. యెందుకంటే వీరైతే ప్రమాణము లేకుండా
యాజకులయేవారు. ఇతడైతే—నీవు మెల్కీసెదెకు ౨౨
యొక్క క్రమము చొప్పున యెప్పటికిన్ని యాజ
కుడవై యున్నావని ప్రభువు ప్రమాణము చేసి
మనస్సు తిప్పుకొనడని యీయనతో చెప్పిన వాని
వల్ల ప్రమాణముతో నియమించబడెను.
మరిన్ని ఆ యాజకులు నిలుచుటకు మరణము ౨౩
చేత ఆతంకపరచ బడినందున అనేకులై యున్నారు.
అయితే ఈయన యెల్లప్పుడున్ను నిలిచి యున్నం ౨౪
దున పరునికి జెందని యాజకత్వము ఆయనకు కలిగి
యున్నది. కాబట్టి తన ద్వారా దేవుని యొద్దికి ౨౫

వచ్చే వారిని నిరంతరమున్ను రక్షించుటకు శక్తిమం
తుడై యున్నాడు యెందుకంటే వారి కొరకు మధ్య
౨౬ స్థుడవుటకు యెల్లప్పుడున్ను జీవిస్తున్నాడు. యెం
దుకంటే పరిశుద్ధుడైనటువంటిన్ని నిర్దోషియైనటు
వంటిన్ని నిష్కళంకుడైనటువంటిన్ని పాపులనుంచి
ప్రత్యేకించబడినటువంటిన్ని ఆకాశముకంటే హె
చ్చించబడినటువంటిన్ని ప్రధానయాజకుడు మనకు
౨౭ తగి యుండెను. ఈయన ఆ ప్రధానయాజకుల
వలె మొదట తన పాపముల కొరకున్ను తరువాత
ప్రజల వాటి కొరకున్ను దినదినమున్ను బలులను
అర్పించుటకు అక్కరగలవాడు కాడు యెందు
కంటే తన్ను వొక్కసారే అర్పించి దీని చేసెను.
౨౮ యెందుకంటే ఆజ్ఞాప్రమాణము బలహీనతగల మను
ష్యులను యాజకులగా నియమించును అయితే ఆజ్ఞా
ప్రమాణమునకు తర్వాత కలిగిన ప్రమాణముయొ
క్క వాక్యము యెల్లప్పటికిన్ని సంపూర్ణము చేయ
బడిన కుమారుని (నియమించెను.)

## ౮ పర్వము.

అయితే చెప్పబడినవాటి విషయమై ముఖ్యమై
నది యేదంటే మనకు అటువంటి ప్రధానయాజ
౨ కుడు కలిగి యున్నాడు ఆయన అతి పరిశుద్ధ స్థల
ముయొక్కయున్ను—ప్రభువే గాని మనుష్యులు
స్థాపించని నిజమైన గుడారముయొక్కయున్ను వు
ద్యోగస్థుడై ఆకాశమందు మాహాత్మ్యముయొక్క సిం
హాసనపు కుడి పార్శ్వమందు కూచుండని యున్నా
౩ డు యెందుకంటే ప్రతి ప్రధానయాజకుడు కానుక
లనున్ను బలులనున్ను అర్పించుటకు నియమించ
బడును గనుక అర్పించుటకు యీయనకున్ను యే
౪ మైనా కలిగి యుండవలెను. యెందుకంటే ఆజ్ఞా
ప్రమాణము చొప్పున కానుకలను అర్పించే యాజ
కులు వుండగా ఆయన భూమి యందు వుంటే
౫ యాజకుడై యుండడు. వీరు ఆకాశమందలి వాటి
ఛాయారూపకమైన పోలికె యందే ఆరాధనచేస్తు
న్నారు. ఆ ప్రకారము మోశే గుడారమును కొన
సాగించ బోయినప్పుడు దేవునివల్ల బోధపరచబడెను
యేలాగంటే—కొండమీద నీకు చూపబడిన మాదిరి
చొప్పున సమస్తమున్ను చేయుటకు జాగ్రత పడు
మని చెప్పెను.
౬. అయితే యిప్పుడు మరీ మంచి వాగ్దత్తముల
మీద విధించబడియున్న మరీ మంచి నిబంధనయొ
క్క మధ్యవర్తియై యున్న కొలదీ మరీ శ్రేష్ఠమైన
౭ వుద్యోగము పొంది యున్నాడు యెందుకంటే ఆ
మొదటిది అనింద్యముగా వుంటే రెండోదానికి స్థల
ము వెతకబడదు. యెందుకంటే ఆయన నిందించి ౮
వారితో చెప్పుతున్న దేమంటే—ఇదుగో ప్రభువు
చెప్పుతున్న దేమంటే నేను ఇశ్రాయేలు యింటివారి
కిన్ని యూదా యింటివారికిన్ని కొత్త నిబంధనను
నియమింతును. వారి పితృలను ఐగుప్తు దేశమునుంచి ౯
వెలపటికి నడిపించుటకు నేను వారి చెయ్యి పట్టు
కొనిన దినమందు నేను వారికి చేసిన నిబంధన ప్ర
కారము కాదు యెందుకంటే వారు నా నిబంధన
యందు నిలువ లేదు గనుక నేను వారిని గూర్చి
నిర్లక్ష్యము చేసితినని ప్రభువు చెప్పుతున్నాడు.
యెందుకంటే ఆ దినములైన తరువాత నేను ఇశ్రా ౧౦
యేలు యింటివారికి నియమించ బోయే నిబంధన
యేదంటే—నా ఆజ్ఞలను వారి మనస్సులో వుంచు
దును వారి హృదయముల మీద వాటిని వ్రాయు
దును మరిన్ని వారికి దేవుడనై యుందును వారు
నాకు ప్రజలై యుందురు. అప్పుడు—ప్రభువును ౧౧
తెలుసుకొనండని ప్రతివాడు తన పట్టణస్థునికిన్ని
ప్రతివాడు తన సహోదరునికిన్ని వుపదేశిం
చడు యెందుకంటే వారిలో చిన్నలు మొదలుకొని
పెద్దల పర్యంతమున్ను అందరూ నన్ను యెరుగు
దురు యెందుకంటే వారి అన్యాయముల విష ౧౨
యమై కనికరముగలవాడనై వారి పాపములనున్ను
వారి ఆజ్ఞాతిక్రమములనున్ను యిక మీదట జ్ఞాప
కము చేసుకొనడని ప్రభువు చెప్పుతున్నాడు.
కొత్త నిబంధన చెప్పుటవల్ల మొదటి దాని పాత ౧౩
గిలినదిగా చేస్తున్నాడు. అయితే యేది పాతగిలి
ప్రాచీనమైనదో అది అదర్శనమవుటకు సమీప
ముగా వున్నది.

## ౯ పర్వము.

మరిన్ని మొదటి దానికిన్ని ఆరాధన నిర్ణయ ౧
ములు కలిగెను దాని పరిశుద్ధ స్థలము లౌకికమైనది.
యేలాగంటే వొక గుడారము చేయబడెను. అం ౨
దులో మొదటి భాగము పరిశుద్ధ స్థలమని చెప్పబ
డెను. దానిలో దీపస్తంభమున్ను బల్లయున్ను
సముఖపు రొట్టెలున్ను వుండెను. రెండో తెర ౩
వెనుక * పరిశుద్ధమైన వాటిలో పరిశుద్ధమైనదని
చెప్పబడిన గుడారము వుండెను. దానికి బంగా ౪
రపు ధూపార్తియున్ను † అంతటా బంగారము
చేత కప్పబడిన నిబంధన పెట్టెయున్ను వుండెను.
దీనిలో మన్నాగల బంగారపు గిన్నెయున్ను చిగి
రించిన అహరోను చేతి కర్రయున్ను నిబంధనపు

* లేక, లోపల. † లేక, ధూపపీఠమున్ను.

౫ పలకలున్ను వుండెను. దాని పైని ప్రాయశ్చిత్తా
ర్థ పీఠమును కమ్ముకొంటున్న మహిమ ఖెరూబీ
ములు వుండెను వీటిని గూర్చి యిప్పుడు వివర
౬ ముగా పలుక లేము. అయితే యివి యీలాగు
కుదర్చబడినప్పుడు యాజకులు ఆరాధనలను కొన
సాగిస్తూ యెడతెగక మొదటి గుడారములోకి
౭ వెళ్లుతున్నారు. అయితే సంవత్సరమునకు వొక్క
సారే ప్రధానయాజకుడు మాత్రమే తన కొరకున్ను
ప్రజల అజ్ఞానకృతముల కొరకున్ను తాను అర్పించే
రక్తముతోనే రెండో దానిలోకి(ప్రవేశిస్తున్నాడు.)
౮ అందువల్ల ఆ మొదటి గుడారము యింకా నిలిచే
టప్పుడు అతిపరిశుద్ధ స్థలములో ప్రవేశించే మా
ర్గము కనపరచబడ లేదని పరిశుద్ధాత్మ తెలియచేస్తు
౯ న్నది. అయితే యిప్పటి కాలమునకు అది వుప
మానమై యున్నది. దీని ప్రకారము కానుకలు
౧౦ న్ను బలులున్ను అర్పించబడుతున్నవి. అయితే
అవి అన్నపానముల మీదనున్ను నానా స్నానముల
మీదనున్ను కుదురుబాటు కాలపర్యంతము విధించ
బడిన మాంసాచారములై మనస్సాక్షి ప్రకారము
ఆరాధకుని కొనసాగించ లేవు.
౧౧ అయితే రాబోయే మంచివాటి విషయమై
ప్రధానయాజకుడైన క్రీస్తు వచ్చి చేతివల్ల చేయ
బడని అనగా యీ సృష్టి సంబంధము కానటువం
టిన్ని మరీ గొప్పదిన్ని పరిపూర్ణ మైనదిన్నైనటు
౧౨ వంటిన్ని గుడారము ద్వారా యెడ్లయొక్కయున్ను
మేకలయొక్కయున్ను రక్తమువల్ల కాక తన స్వరక్త
మువల్లనే—నిత్యమైన విడుదల సంపాదించి వొక్క
సారి అతిపరిశుద్ధ స్థలములోకి వెళ్లి యున్నాడు
౧౩ యెందుకంటే యెడ్లయొక్కయున్ను మేకలయొక్క
యున్ను రక్తమున్ను మైలగా వుండే వారి మీద
చల్లుతున్న దూడ బూడిదెయున్ను మాంస శుద్ధి
౧౪ విషయమై పరిశుద్ధపరిచినవైనట్టయితే—శాశ్వతమైన
ఆత్మవల్ల తన్ను దేవునికి మచ్చ లేని వానిగా అర్పిం
చిన క్రీస్తుయొక్క రక్తము సజీవ దేవుని ఆరాధించు
టకు మన మనస్సాక్షిని మృత క్రియలనుంచి
యెంతో యెక్కువగా శుద్ధి చేసును.
౧౫ మరిన్ని యీ హేతువు చేతను మొదటి నిబం
ధన కింద జరిగిన అపరాధములనుంచి విడుదల నిమి
త్తము మరణము కలిగినప్పుడు నిత్యమైన స్వాస్థ్య
మును గూర్చిన వాగ్దత్తమును పిలువబడిన వారు
సంపాదించే కొరకు ఆయన కొత్త నిబంధనయొక్క
౧౬ మధ్యవర్తియై యున్నాడు. యెందుకంటే నిబం
ధన * యెక్కడ వుండునో అక్కడ నిబంధన
బలియొక్క † మరణము సంభవించ వలెను యెందు ౧౭
కంటే నిబంధన* చనిపోయిన వారి మీద దృఢ
ముగా వుండును యేమంటే నిబంధనబలి ‡ జీవించే
టప్పుడు అది యింకా దృఢముగా వుండదు.
కాబట్టి మొదటిదిన్ని రక్తము లేకుండా ప్రతిష్ఠిం ౧౮
చబడ లేదు యేలాగంటే ఆజ్ఞాప్రమాణము చొప్పున ౧౯
ప్రతి ఆజ్ఞయున్ను మోశే చేత ప్రజలతో పలుక
బడినప్పుడు ఆయన నీళ్లతోనున్న రక్త వర్ణముగల
గొర్రెబొచ్చుతోనున్న హిస్సోపుతోనున్న యెడ్ల
యొక్కయున్ను మేకలయొక్కయున్ను రక్తము పు
చ్చుకొని ఆ గ్రంథము మీదనున్ను ప్రజలందరి మీ
దనున్ను చల్లి—దేవుడు మీకు విధించిన నిబంధన ౨౦
యొక్క రక్తము యిదే అని చెప్పెను. మరిన్ని ౨౧
ఆయన గుడారము మీదనున్ను ఆరాధన సామగ్రు
లన్నిటి మీదనున్ను రక్తమును ఆలాగు చల్లెను.
మరిన్ని ఆజ్ఞాప్రమాణము చొప్పున దాదాపుగా సమ ౨౨
స్తమున్ను రక్తముచేత శుద్ధిచేయబడును. మెట్టుకు
రక్తము చిందకుండా క్షమాపణ లేదు. కాబట్టి ౨౩
ఆకాశములో వున్న వాటి మాదిరులు వీటివల్లనున్న
అయితే ఆ యాకాశ సంబంధమైనవి వీటికంటే
శ్రేష్ఠమైన బలులవల్లనున్ను శుద్ధి చేయ బడుటకు
అవసరమై యుండెను యెందుకంటే నిజమైన అతి ౨౪
పరిశుద్ధ స్థలముయొక్క మాదిరి చొప్పున చేతివల్ల
చేయబడిన అతి పరిశుద్ధ స్థలములో క్రీస్తు ప్రవే
శించక మన కొరకు దేవుని సముఖమందు అగుపడు
టకు ఆకాశమందే ప్రవేశించెను. అయితే ప్రధా ౨౫
నయాజకుడు ప్రతి సంవత్సరమున్ను అన్యరక్తముతో
అతిపరిశుద్ధ స్థలములోకి వెళ్లే ప్రకారము ఆయన
అనేక పర్యాయములు తన్ను అర్పించుటకు కాదు
యెందుకంటే జగత్తు పునాది (వేయబడినది) మొద ౨౬
లుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడ
వలసి యుండును అయితే ఆయన యీ యుగముల
అంతమందు తన్ను బలిగా అర్పించుటవల్ల పాపము
పరిహరించే నిమిత్తము వొక్కసారి అగుపరచబడెను.
మరిన్ని వొక సారి మృతి పొందుటయున్ను తర్వాత ౨౭
న్యాయపు తీర్పున్ను మనుష్యులకు నియమించబడిన
ప్రకారము క్రీస్తు కూడా అనేకుల పాపములను ౨౮
మోసుకొనుటకు వొక్క సారి అర్పించబడి ఆయన
కొరకు కనిపెట్టుతూ వున్న వారికి రక్షణ నిమిత్తము
రెండవ సారి పాపము లేకుండా అగుపడును.

* లేక, మరణకాల శాసనము. † లేక, ఆ శాసనము చేసేవాని. ‡ లేక, శాసనము చేసేవాడు.

## ౧౦ పర్వము.

ఎందుకంటే రాబోయే మంచి వాటి నీడయే
గాని ఆ వస్తువుల నైజ స్వరూపము లేని ఆజ్ఞా
ప్రమాణము—వారు ప్రతి సంవత్సరమున్ను యెడ
తెగక అర్పించే యేక విధమైన బలులవల్ల వచ్చే
వారిని యెన్నడున్ను పరిపూర్ణము చేయ నేరదు
౨ యెందుకంటే ఆ పక్షమందు వొకసారి శుద్ధిపరచ
బడిన ఆరాధకులు ఆ తర్వాత పాపముగల మన
స్సాక్షి లేనివారైనందున అవి అర్పించ బడుట మా
౩ నవా. అయితే వాటిలో ప్రతి సంవత్సరమున్ను
౪ పాపముల జ్ఞాపకము తిరిగీ చేయబడుతున్నది యెం
దుకంటే యెడ్లయొక్కయున్ను మేకలయొక్కయు
న్ను రక్తము పాపములను పరిహరించుట అసాధ్య
౫ ము. కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశిస్తూ
వున్నప్పుడు—బలినిన్ని కానుకనున్ను నీవు యిచ్ఛ
యించుకొన లేదు అయితే నాకు వొక శరీరమును
౬ సిద్ధపరిచితివి. దహనబలులున్ను పాపమును గురిం
౭ చినవిన్ని నీకు యిష్టమైనవి కావు. అప్పుడు నేను—
ఓ దేవుడా నీ యిష్టము జరిగించే కొరకు యిదుగో
వస్తున్నాను గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి
వ్రాయబడి యున్నదని పలికితినని చెప్పుతున్నా
౮ డు.—బలినిన్ని కానుకనున్ను దహనబలినిన్ని పాప
మును గురించిన వాటినిన్ని, అనగా ఆజ్ఞాప్రమా
ణము చొప్పున అర్పించబడే వాటినిన్ని నీవు యిచ్ఛ
యించుకొన లేదనిన్ని అవి నీకు యిష్టమైనవి కావ
౯ నిన్ని పైని చెప్పిన తర్వాత—ఓ దేవుడా యిదుగో
నీ యిష్టము జరిగించుటకు నేను వస్తున్నానని చెప్పు
తున్నాడు. ఆ రెండవదాని స్థిరపరుచుటకు మొద
౧౦ టిదాని కొట్టివేస్తున్నాడు. యేసు క్రీస్తుయొక్క
శరీరము వొక్కసారే అర్పించబడుటవల్ల ఆ యిష్ట
ములో మనము పరిశుద్ధపరచబడి యున్నాము.
౧౧ మరిన్ని ప్రతియాజకుడున్ను నిలిచి అనుదిన
మున్ను ఆరాధిస్తూ యెప్పుడున్ను పాపములను పరి
హరించ లేని ఆ బలులనే అనేక పర్యాయములు
౧౨ అర్పిస్తున్నాడు. అయితే ఆయన పాపముల కొ
రకు వొక్క బలినే అర్పించి నిరంతరమున్ను* దేవుని
౧౩ కుడిపక్కను కూర్చుండి అప్పటినుంచి తన శత్రు
వులు తన పాదములకు పాదపీఠముగా వేయబడే
౧౪ పర్యంతము కనిపెట్టుతున్నాడు యెందుకంటే పరి
శుద్ధపరచబడే వారిని వొక్క బల్యర్పణవల్ల నిరం
తరమున్ను పరిపూర్ణులుగా చేసి యున్నాడు.†

అయితే పరిశుద్ధాత్మయున్ను మనకు సాక్ష్యమి ౧౫
స్తున్నది యేలాగంటే—ఆ దినములైన తరువాత నేను ౧౬
వారికి నియమించబోయే నిబంధన యేదంటే నా
ఆజ్ఞలను వారి హృదయముల మీద యిచ్చి వారి
మనస్సుల మీద వాటిని వ్రాయుదునని ప్రభువు
చెప్పుతున్నాడని ముందు పలికిన తరువాత—యిక ౧౭
మీదట వారి పాపములనున్ను అక్రమములనున్ను
జ్ఞాపకము చేసుకొననునిన్ని (పలుకుతున్నాడు.)
అయితే వాటి క్షమ యెక్కడ కలుగునో అక్కడ ౧౮
పాపమును గూర్చిన బల్యర్పణ యికనేమిన్ని
వుండదు.

కాబట్టి సహోదరులారా తెర ద్వారా అనగా ౧౯
తన మాంసము ద్వారా ఆయన మన కొరకు తెరి ౨౦
చిన కొత్త జీవమార్గమున యేసు రక్తమువల్ల అతి
పరిశుద్ధ స్థలములో ప్రవేశించుటకు ధైర్యమున్ను
దేవుని యింటి మీది గొప్ప యాజకుడున్ను మనకు ౨౧
కలిగినందున మన హృదయములు దుష్టమనస్సాక్ష్య ౨౨
మునుంచి చల్లబడెను గనుకనున్ను మన శరీరములు
శుభ్రమైన నీళ్లతో కడుగబడెను గనుకనున్ను
విశ్వాస పరిపూర్ణత యందు నిజమైన హృదయ
ముతో దగ్గిరికి చేరుదము. వాగ్దత్తము చేసినవాడు ౨౩
నమ్మ తగినవాడు గనుక మనము వొప్పుకొనిన నిరీక్ష
ణను నిశ్చలముగా పట్టుకొని ప్రేమనున్ను సత్క్రి
యలనున్ను రేపే నిమిత్తము వొకని వొకడు తలంచు ౨౪
కొందము. కొందరి మర్యాదచొప్పున సంఘ ౨౫
ములో కూడుకొనుట మానక వొకనికి వొకడు బుద్ధి
చెప్పుతూ దినము సమీపించుట చూచిన కొద్దీ మరీ
యెక్కువగా (ఆలాగు చేయండి) యెందుకంటే ౨౬
మనము సత్యమును గూర్చిన జ్ఞానము పొందిన
తర్వాత స్వేచ్ఛగా పాపము చేస్తే పాపములను గూ
ర్చిన బల్యర్పణ యికనేమిన్ని నిలువదు. అయితే ౨౭
న్యాయపు తీర్పు కొరకు భయముతో యెదురు
చూచుటయున్ను విరోధులను దహించబోయే అగ్ని
యుద్రేకమున్ను వుండును. మోశే ఆజ్ఞను నిరా ౨౮
కరించిన వాడు యెవడైనప్పటికిన్ని యిద్దరు ము
గ్గురు సాక్షులు వుంటే కనికరము లేకుండా మృతి
పొందును. దేవుని కుమారుని మీద త్రొక్కి ౨౯
తాను పరిశుద్ధపరచబడిన నిబంధన రక్తము సాధార
ణమైనదిగా యెంచి కృపగల ఆత్మను తిరస్కరించిన
వాడు యెంతో యెక్కువైన దండనకు పాత్రుడు
గా యెంచబడునని మీకు తోస్తున్నది. యెందు ౩౦

* లేక, నిరంతరమున్ను అర్పించి. † లేక, వారికి కావలసిన దాని కొనసాగించి యున్నాడు.

కంటే—దండన నాది నేను ప్రతిఫలమిత్తునని
ప్రభువు చెప్పుతున్నాడనిన్ని మళ్లీ—ప్రభువు తన
ప్రజలకు న్యాయమును తీర్చుననిన్ని చెప్పినవాని
౩౧ యెరుగుదుము. జీవించే దేవుని చేతులలోపడి
యుండుట భయంకరమైనదై యున్నది.
౩౨ అయితే మీరు వెలిగించబడి శ్రమలతో గొప్ప
పోరాటము సహించిన మునపటి దినములు జ్ఞాపక
మునకు తెచ్చుకొనండి యేలాగంటే కొంత మట్టుకు
౩౩ మీరు నిందల చేతనున్ను బాధల చేతనున్ను బహి
రంగపరచబడి కొంత మట్టుకు అటువంటి వాటిని
౩౪ అనుభవించిన వారితో సహవాసులైతిరి యెందు
కంటే మీరు నా బంధములను కరుణించి ఆకాశ
మందు మీకు మరీ శ్రేష్ఠమైనటువంటిన్ని నిలిచే
టటువంటిన్ని పదార్థము కలుగుతున్నదని యెరిగి మీ
పదార్థముల దోపును సంతోషముగా వొప్పుకొంటిరి.
౩౫ కాబట్టి మీ ధైర్యమును పారవేయకండి దానికి
౩౬ గొప్ప బహుమాన దానము కలిగియున్నది యెందు
కంటే మీరు దేవుని యిష్టము చేసి వాగ్దత్తము
పొందే కొరకు వోరిమి మీకు అవసరమై యున్నది.
౩౭ యెందుకంటే యిక కొంచెమే కాలమున్నది. వచ్చే
౩౮ వాడు ఆలస్యము చేయక వచ్చును. అయితే—
నీతిమంతుడు విశ్వాసము వల్ల జీవించును. మరి
న్ని—వెనుక తీసినట్టయితే వాని యందు నా ప్రాణ
౩౯ మునకు యిష్టము వుండదు. అయితే మనము నశిం
చుట కొరకు వెనుక తీసేవారిలో వుండక జీవ
సంపాద్యము కొరకు విశ్వాసము గలవారమై యు
న్నాము.

## ౧౧ పర్వము.

మరిన్ని విశ్వాసము నిరీక్షించబడే వాటి వాస్త
వ్యమున్ను చూడ బడని వాటి దృష్టాంతమున్నై
౨ యున్నది యెందుకంటే దానిలో పెద్దలు సాక్ష్య
ము* పొందిరి.
౩ లోకములు దేవుని వాక్యము చేత నిర్మించ
బడెను గనుక చూడబడేవి అగుపడే వాటినుంచి
పుట్ట లేదని విశ్వాసమువల్ల గ్రహించుకొంటు
న్నాము.
౪ విశ్వాసమువల్ల—ఆబేలు కయీను కంటే శ్రేష్ఠ
మైన బలిని దేవునికి అర్పించెను. అందువల్ల ఆ
యన నీతిమంతుడని సాక్ష్యము * పొందెను యెం
దుకంటే దేవుడు ఆయన కానుకలను గూర్చి సాక్ష్య
మిచ్చెను. మరిన్ని దానివల్ల ఆయన మృతి పొంది
యింకా పలుకుతున్నాడు.

విశ్వాసమువల్ల—ఏనోఖు మరణము చూడకుం ౫
డా కొంచుపోబడెను. అప్పుడు ఆయన కనుబడ
లేదు. యెందుకంటే దేవుడు ఆయనను కొంచు
పోయెను. అయితే ఆయన కొంచుపోబడక ము
నుపు దేవునికి యిష్టుడై యుండెనని సాక్ష్యము*
పొందెను. అయితే విశ్వాసము లేకుండా దేవు ౬
నికి యిష్టుడై యుండుట అసాధ్యము యెందుకంటే
దేవుని యొద్దికి వచ్చేవాడు ఆయన వున్నాడనిన్ని
తన్ను జాగ్రతగా వెతికే వారికి ఫలము దయ చేసు
ననిన్ని నమ్మ వలెను.
విశ్వాసమువల్ల—నోవహు అది వరకు చూడ ౭
బడని వాటిని గురించి దేవ వాక్యము పొంది భయ
భక్తులు గలవాడై తన యింటి వారి రక్షణ కొరకు
వొక నావను సిద్ధము చేసెను. అందువల్ల ఆయన
లోకమునకు న్యాయశిక్ష విధించి విశ్వాసము వల్ల
నైన నీతిమత్వము పొందెను.
విశ్వాసమువల్ల—అబ్రాహాము తాను స్వాస్థ్యము ౮
కొరకు పొందబోయిన స్థలమునకు బయిలు వెళ్లు
టకు పిలువబడి మన్నించి యెక్కడికి వెళ్లుతూ
వుండెనో అది తెలియక బయిలు వెళ్లెను. విశ్వా
సమువల్ల—ఆయన అప్పటికి అన్యులదైన వాగ్ద ౯
త్తపు దేశమందు పర నివాసియై ఆయనతో ఆ
వాగ్దత్తమునకు బాధ్యులైన ఈసాకు యాకోబు అనే
వారితో కూడా గుడారములలో నివసించెను.
యెందుకంటే దేవుడు దేనికి శిల్పియున్ను నిర్మాణి ౧౦
కుడున్నై యున్నాడో పునాదులు గల ఆ పట్టణము
కొరకు యెదురుచూచెను.
విశ్వాసమువల్ల—శారాయున్ను తనకు పూర్ణ ౧౧
వయస్సు గతించినదైనప్పటికిన్ని గర్భము ధరించు
టకు శక్తిపొందెను యెందుకంటే వాగ్దత్తము చేసి
నవాడు నమ్మతగిన వాడని యెంచుకొనెను. అందు ౧౨
చేతను—వీటి విషయమై చనిపోయిన వాడైనప్పటి
కిన్ని ఆ వొకనికి ఆకాశ నక్షత్రముల వలె విస్తార
ముగానున్ను లెక్కించ లేని సముద్ర తీరమందలి
యిసుక వలెనున్ను సంతానము పుట్టెను.
వీరందరున్ను ఆ వాగ్దత్తములను పొందక వాటిని ౧౩
దూరముగాచూచి వాటిని సంతోషముగా నైకొని
తాము భూమి మీద అతిథులమున్ను పరదేశుల
మున్నై యున్నామని వొప్పుకొని విశ్వాసమందు
చనిపోయిరి యెందుకంటే అలాటివి చెప్పే వారు ౧౪
స్వదేశమును వెతుకుతున్నామని విశదపరుస్తున్నా
రు అయితే వారు యే దేశములోనుంచి వచ్చిరో ౧౫

* లేక, మెప్పును.

దాని జ్ఞాపకము చేసుకొంటే* తిరిగి వెళ్లుటకు
౧౬ సమయము వారికి కలిగి యుండును. అయితే
యిప్పుడు మరీ శ్రేష్ఠమైన దాని—అనగా ఆకాశ
సంబంధమైన దాని వారు వాంఛిస్తున్నారు. అం
దువల్ల దేవుడు వారి దేవుడని పిలువబడుటకు వా
రిని గూర్చి సిగ్గుపడడు యెందుకంటే వారి కొరకు
ఆయన వొక పట్టణము సిద్ధపరిచెను.
౧౭ విశ్వాసమువల్ల—అబ్రాహాము శోధించబడి ఈ
౧౮ సాకును అర్పించెను. యెవడు ఆ వాగ్దత్తములు
అంగీకరించెనో—ఈసాకు యందు నీ సంతానము
౧౯ పిలువబడునని యెవనితో చెప్పబడెనో వాడు
చనిపోయిన వారిలోనుంచిన్ని వాని లేపుటకు
దేవుడు శక్తిమంతుడని యెంచుకొని తన జనితైక
కుమారుని అర్పిస్తూ వుండెను. వారిలోనుంచిన్ని
అతని వుపమానముగా పుచ్చుకొనెను.
౨౦ విశ్వాసమువల్ల—ఈసాకు రాబోయే వాటిని
గూర్చి యాకోబునున్ను ఏసావునున్ను ఆశీర్వదిం
చెను.
౨౧ విశ్వాసమువల్ల—యాకోబు చనిపోతూవున్న
ప్పుడు యోసేపుయొక్క కుమాళ్లలో ప్రతివానిని
న్ని ఆశీర్వదించి తన చేతికర్ర కొన మీద వంగి
నమస్కరించెను.
౨౨ విశ్వాసమువల్ల—యోశేపు చనిపోతూ వున్నప్పు
డు ఇశ్రాయేలు కుమాళ్లు బయిలుదేరుటను గూర్చి
మాట్లాడుతూ తన యెముకలను గూర్చి వారికి
ఆజ్ఞాపించెను.
౨౩ విశ్వాసమువల్ల—మోశే పుట్టినప్పుడు తన తలిదం
డ్రులచేత మూడు మాసములు దాచబడెను యెందు
కంటే ఆ శిశువు సుందరుడై యుండుటచూచిరి.
మరిన్ని వారు రాజు ఆజ్ఞకు భయపడలేదు.
౨౪ విశ్వాసమువల్ల-మోశే పెద్దవాడైనప్పుడు కొంత
౨౫ కాలమువట్టుకు పాపముయొక్క లాభము† పొం
దుటకంటే దేవుని ప్రజలతో శ్రమానుభవమును
౨౬ యేర్పరుచుకొని ఐగుప్తుయొక్క ధనముకంటే క్రీస్తు
యొక్క నింద గొప్ప భాగ్యమని యెంచుకొని
ఫారావు కొమార్తెయొక్క కుమారుడని పిలువ
బడుటకు వొప్పుకొనలేదు యెందుకంటే ఆయన
౨౭ బహుమతీ వైపు చూచెను. విశ్వాసమువల్ల—
ఆయన రాజు కోపమునకు భయపడక ఐగుప్తును
విడిచెను యెందుకంటే ఆయన అదృశ్యుని చూస్తూ
౨౮ వున్నట్టు నిలుకడగా వుండెను. విశ్వాసమువల్ల—
మొదట పుట్టిన జీవులను నాశము చేసిన దూత
వారిని ముట్టకుండే కొరకు ఆయన పస్కానున్ను రక్త
ప్రోక్షణమునున్ను నియమించెను.
విశ్వాసమువల్ల—వారు యెండిన భూమి మీద ౨౯
వలె యెర్ర సముద్రములోబడి వెళ్లిరి. ఐగుప్తీ
యులు ఆ ప్రయత్నము చేసి మునిగి పోయిరి.
విశ్వాసమువల్ల—యెరిఖో గోడలు యేడు దిన ౩౦
ములు చుట్టబడిన తరువాత పడెను.
విశ్వాసమువల్ల—రాహాబనే వేశ్య వేగులవారిని ౩౧
సమాధానముగా చేర్చుకొనినందున అవిధేయులతో
నశించ లేదు.
అయితే యికనేమి చెప్పుదును—యెందుకంటే ౩౨
గెద్యోను బారాకు సంసోను యెఫ్తా దావీదు
సమూయేలు అనే వారిని గురించిన్ని ప్రవక్తలను
గురించిన్ని పలుకుటకు కాలము చాలదు. వారు ౩౩
విశ్వాసమువల్ల రాజ్యములను జయించిరి—న్యా
యము జరిగించిరి—వాగ్దత్తములను పొందిరి—సింహ
ముల నోళ్లను మూసిరి—అగ్నిబలము చల్లార్చిరి— ౩౪
ఖడ్గధారను తప్పించుకొనిరి—బలహీనతవల్ల బలపరచ
బడిరి—యుద్ధములో సాహసించినవారైరి—అన్యుల
సేనలను పారజేసిరి. స్త్రీలు తమ మృతులను పున ౩౫
రుత్థానమువల్ల పొందిరి. అయితే కొందరు మరీ
మంచి పునరుత్థానము పొందేకొరకు విడుదల పొం
దనొల్లక యాతన పెట్టబడిరి. మరికొందరు తిర
స్కారముల చేతనున్ను కొరడా దెబ్బల చేతనున్ను ౩౬
యింకా బంధముల చేతనున్ను ఖైదులో వేయబ
డుట చేతనున్ను శోధించబడిరి. రాళ్లతో కొట్ట ౩౭
బడిరి. రంపముతో కోయబడిరి. శోధించబడిరి.
ఖడ్గముచేత చంపబడిరి. గొర్రె చర్మముల
నున్ను మేక చర్మములనున్ను వేసుకొని తిరుగు
లాడుతూ దరిద్రులై యుండి శ్రమపడి హింస
పొందుతూ వుండిరి—లోకము వారికి పాత్రమై ౩౮
నది కాదు—అడవులలోనున్న కొండల మీద
నున్ను భూమియొక్క గుహలలోనున్ను రంధ్రము
లలోనున్ను సంచరించేవారు.
వీరందరున్ను విశ్వాసమువల్ల సాక్ష్యము‡ పొంది ౩౯
వాగ్దత్తమును అనుభవించలేదు (యెందుకంటే) ౪౦
వారు మనము లేకుండా పరిపూర్ణులు కాకుండే
కొరకు దేవుడు మనకు మరీ శ్రేష్ఠమైన దాని ముం
దుగా సిద్ధపరిచెను.

* లేక, దాని గూర్చి చెప్పితే. † లేక, భోగము. ‡ లేక, మెప్పును.

## ౧౨ పర్వము.

కాబట్టి సాక్షులనే యింత గొప్ప మేఘము
మనలను చుట్టుకొని యున్నందున మనము కూడా
౨ ప్రతి మోపునున్ను సులువుగా చిక్కులబెట్టే పాప
మునున్ను విడిచి విశ్వాసమునకు అగ్రేసరుడున్ను
దాని కొనసాగించే వాడున్నైన యేసు వైపు చూచి
మన ముందట వేయబడిన పందెమందు నిలుకడగా
పరుగెత్తుదము. ఆయన తన ముందట వేయబడిన
సంతోషము నిమిత్తము శిలువను సహించి అవమాన
మును నిర్లక్ష్యపెట్టి దేవుని సింహాసనముయొక్క
౩ కుడిపక్కను కూర్చుండియున్నాడు. యెందుకంటే
మీరు మీ ప్రాణముల యందు అలసటపడి విసుక
కుండే కొరకు తనకు విరోధముగా పాపులుచేసినంత
తిరుగుబాటుకు వోర్చిన వాని తలంచుకొనండి.
౪ మీరు పాపమునకు విరోధముగా పోరాడి
౫ రక్తము మట్టుకు యింకా యెదిరించ లేదు. మరి
న్ని—నా కుమారుడా ప్రభువుయొక్క శిక్షను
నిర్లక్ష్యపెట్ట వద్దు ఆయనచేత గద్దించబడిన
౬ ప్పుడు విసుక వద్దు. యెందుకంటే ప్రభువు
ప్రేమించేవాని శిక్షించి తాను అంగీకరించే* ప్రతి
కుమారునిన్ని దండించునని కుమారులవలె మీతో
౭ సంభాషించే బోధను మరిచితిరా. మీరు శిక్షకు
వోర్చినట్టయితే దేవుడు కుమారుల యెడల వలె
౮ మీ యెడల జరిగించును. యెందుకంటే తండ్రి
శిక్షించని కుమారుడు యెవడు. దేనిలో వారంద
రున్ను పాలుపొందిరో ఆ శిక్ష లేకుండా వుంటే
౯ మీరు దుర్బీజులే గాని కుమార్లు కారు. మరిన్ని
శిక్షకులైన మన మాంసపు తండ్రులు మనకు కలిగి
యుండిరి వారి యందు భక్తి వుంచే వారము. మరీ
యెక్కువగా మన ఆత్మల తండ్రికి లోబడి జీవించ
౧౦ మా యెందుకంటే వారు కొన్ని దినములు తమ
చిత్తము చొప్పున మనలను శిక్షించే వారు అయితే
మనము ఆయన పరిశుద్ధతలో పాలు పొందుటకై
మన మేలు కొరకు (ఆయన శిక్షిస్తున్నాడు.)
౧౧ మరిన్ని ప్రస్తుతమందు సమస్త శిక్షయున్ను దుః
ఖకరమే గాని సంతోషకరమైనట్టు అగుపడదు.
అయినప్పటికిన్ని దానివల్ల సాధకము చేయబడే
వారికి అది నీతియొక్క సమాధాన ఫలమిస్తున్నది.
౧౨ కాబట్టి వడలిన చేతులనున్ను సడలిన మోకాళ్ల
౧౩ నున్ను కుదర్చండి. మరిన్ని కుంటి కాలు బెణ
కించబడక స్వస్థత పొందేకొరకు మీ పాదములకు
మార్గములను సరళము చేయండి.

అందరితో సమాధానమునున్ను యేది లేకుంటే ౧౪
యెవడున్ను ప్రభువును చూడడో ఆ పరిశుద్ధత
నున్ను వెంబడించండి. ఎవడైనా దేవుని కృప ౧౫
లేకుండా వుండకుండేటట్టున్ను యే చేదు వేరైనా
మొలిచి కలతపరచుటవల్ల అనేకులు అపవిత్రపరచ
బడకుండేటట్టున్ను వొక్క భోజనము కొరకు తన ౧౬
జ్యేష్ఠత్వము అమ్మిన ఏసావు వలె యే నాస్తికుడైనా
యే వ్యభిచారియైనా వుండకుండేటట్టున్ను జాగ్ర
తగా చూచుకొనండి. యెందుకంటే ఆ తరువాత ౧౭
ఆయన ఆశీర్వాదము పొందుటకు కోరినప్పటికి
విసర్జించబడెనని మీరు యెరుగుదురు యేలాగంటే
ఆయన చాలా మట్టుకు కన్నీళ్లతో దాసి వెతికిన
ప్పటికిన్ని మారుమనస్సుకు సందు కనుగొన లేదు.
ఎందుకంటే స్పర్శ తగిలే కొండకున్ను మం ౧౮
డిన అగ్నికిన్ని మేఘమునకున్ను చీకటికిన్ని తుఫా
నుకున్ను బూర ధ్వనికిన్ని మాటల శబ్దమునకున్ను ౧౯
మీరు చేర లేదు. దాని వినిన వారు మరి యే
వాక్యమున్ను తమతో చెప్ప కూడదని బతిమాలు
కొనిరి. యెందుకంటే—వొక జంతువైనా కొం ౨౦
డను ముట్టినట్టయితే రాళ్లతో కొట్టబడ వలెను
లేక యీటెతో పొడవబడ వలెనని ఆజ్ఞాపించ
బడిన దానికి వోర్వ లేక పోయిరి. మరిన్ని మో ౨౧
శే—నేను మిక్కిలీ భయపడి వణకుతున్నానని
చెప్పెను. అగుపడినది అంత భయంకరమైనదై ౨౨
యుండెను. అయితే మీరు సీయోననే కొండ
కున్ను జీవించే దేవుని పట్టణమనగా ఆకాశమందలి
యెరూశలేముకున్ను ఆనందసంఘమందలి దూతల
దశసహస్రములకున్ను ఆకాశమందు వ్రాయబడిన
జ్యేష్ఠుల సంఘమునకున్ను అందరి దేవుడైన న్యా ౨౩
యాధిపతి యొద్దికిన్ని పరిపూర్ణులుగా చేయబ
డిన నీతిమంతుల యాత్మల యొద్దికిన్ని కొత్త నిబం ౨౪
ధనయొక్క మధ్యవర్తియైన యేసు యొద్దికిన్ని
ఆబేలు దానికంటే మంచి వాటిని పలికే ప్రోక్షణ
రక్తమునకున్ను వచ్చియున్నారు.
పలుకుతున్న వాని వుపేక్షించకుండేటట్టు చూ ౨౫
చుకొనండి యెందుకంటే భూమి మీద దేవ వా
క్యము పలికిన వాని వుపేక్షించిన వారు తప్పించు
కొనకపోతే ఆకాశమునుంచి పలికే వాని విడిచే
మనము మరీ నిశ్చయముగా తప్పించుకొన లేము
గదా. అప్పుడు ఆయన శబ్దము భూమిని చలింప ౨౬
చేసెను. అయితే యిప్పుడు—నేను యింకొక
సారి భూమిని మాత్రమే కాకుండా ఆకాశము

* లేక, చేర్చుకొనే.

౨౭ నన్ను చలింప చేతునని వాగ్దత్తము చేసియున్నాడు.
అయితే—యింకొక సారి అనేమాట చలింప చేయ
బడనివి నిలుకడగా వుండే కొరకు చేయబడిన
౨౮ వాటి వలె చలింప చేయబడిన వాటి నివారణ
తెలియ చేస్తున్నది. కాబట్టి మనము నిశ్చలమైన
రాజ్యమును పొందినందున దేనివల్ల వినయభయభక్తు
లతో దేవుని అనుకూలముగా ఆరాధించ గలమో
౨౯ ఆ కృప* గలవారమై యుందము యెందుకంటే
మన దేవుడున్న దహించే అగ్నియై యున్నాడు.

## ౧౩ పర్వము.

సహోదర ప్రేమ నిలువనివ్వండి. అతిథిక్రియ
౨ చేయుట మానకండి యెందుకంటే దానివల్ల కొం
౩ దరు తెలియక దూతలకు అతిథిక్రియచేసిరి. మీ
రు వారితో బంధించబడినట్టు బంధించబడిన వారి
నిన్ని మీరు కూడా శరీరములో వున్నారు గనుక
బాధపడే వారినిన్ని జ్ఞాపకము చేసుకొనండి.
౪ అందరిలోనున్న † పెండ్లి ఘనమైనదిన్ని పెండ్లి
పానుపు నిష్కళంకమైనదిన్నై యుండవలెను. అ
యితే వేశ్యాగమనులకున్న వ్యభిచారులకున్న దేవు
౫ డు న్యాయపు తీర్పు చేసును. ధనాపేక్ష లేని
నడువడిగలవారై మీకు కలిగినవాటి చేత తృప్తి
పొందండి. యెందుకంటే ఆయన—నిన్ను యే
మాత్రమున్న విడువను నిన్ను యెన్నడున్న యెడ
౬ బాయనని చెప్పెను. కాబట్టి—ప్రభువు నా సహా
యకుడు గనుక నేను భయపడను నరుడు నాకు
యేమి చేయగలడని చెప్పుకొనుటకు ధైర్యము తె
చ్చుకొన వచ్చును.
౭ మీతో దేవుని వాక్యమును పలికిన మీ అగ్రేస
రులను జ్ఞాపకము చేసుకొని వారి నడువడి అంతము
శ్రద్ధగా తలంచుకొంటూ వారి విశ్వాసమును అను
౮ సరించండి. యేసుక్రీస్తు నిన్న నేడు నిరంతరము
౯ న్న వొక్కలాగే వున్నాడు. నానా విధములైన
అన్యబోధలచేత కొంచుపోబడకండి. యెందు
కంటే వేటి యందు ప్రవర్తించినవారు ప్రయో
జనము పొందలేదో ఆ భోజనములవల్ల కాక కృప
వల్లనే హృదయము స్థిరపరచబడుట మంచిది.
౧౦ మనకు వొక బలిపీఠము వున్నది దాని మీదివి తిను
టకు గుడారమునకు ఆరాధన చేసే వారికి అధికా
౧౧ రము లేదు. యెందుకంటే యే జంతువుల రక్తము
పాపమును గూర్చి పరిశుద్ధ స్థలములోకి ప్రధాన
యాజకునివల్ల తేబడునో వాటి శరీరములు గుడా
౧౨ రములకు వెలపట దహించబడును. అందువల్ల
యేసు కూడా తన స్వరక్తమువల్ల ప్రజలను పరిశుద్ధ
పరిచే కొరకు గుమ్మము వెలపట శ్రమపడెను.
కాబట్టి మనము ఆయన నిందను మోసుకొంటూ ౧౩
గుడారముల వెలపట వున్న ఆయన యొద్దికి బయిలు
వెళ్లుదము. యెందుకంటే యిక్కడ మనకు నిత్య ౧౪
మైన పట్టణము లేదు అయితే రాబోయేదాని వెతు
కుతున్నాము. కాబట్టి మనము దేవునికి యెల్లప్పు ౧౫
డున్న స్తోత్రబలిని అనగా ఆయన నామమును వొ
ప్పుకొనే పెదవుల ఫలమును అర్పింతము. మరిన్ని ౧౬
వుపకారమునున్న దాతృత్వమునున్న మరిచి పో
కండి యెందుకంటే అటువంటి బలులు దేవునికి
యిష్టమైనవి.
ప్రత్యుత్తరమివ్వ వలసిన వారి వలె మీ అగ్రే ౧౭
సరులు మీ ప్రాణముల నిమిత్తము మెళుకువపడు
తున్నారు గనుక వారు సంతోషముతోనేగాని
దుఃఖముతో దాని చేయకుండే కొరకు వారికి విధే
యులై లోబడి యుండండి యెందుకంటే అది
మీకు నిష్ప్రయోజనమైనదై యుండును.
మా నిమిత్తము ప్రార్థించండి యెందుకంటే ౧౮
మేము అన్నిటిలోనున్న యోగ్యముగా ప్రవర్తిం
చుటకు యిచ్ఛయించి మంచి మనస్సాక్షి గలవార
మని నమ్ముకొంటున్నాము. అయితే మేము మరీ ౧౯
త్వరగా మీకు తిరిగి అప్పగించబడే కొరకు యీ
లాగు చేయవలెనని మరీ యెక్కువగా బతిమాలు
కొంటున్నాను.
శాశ్వతమైన నిబంధనయొక్క రక్తమువల్ల గొ ౨౦
ర్రెల గొప్ప కాపరియైన యేసనే మన ప్రభువును
చనిపోయిన వారిలోనుంచి లేపిన సమాధాన దేవు
డు యేసు క్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూల ౨౧
మైన దాని మీలో జరిగిస్తూ ప్రతి మంచి క్రియ
యందున్న మిమ్మును కుదుర్చునుగాక. ఆయనకు
యుగయుగములకున్న మహిమ కలుగును గాక.
ఆమేన్.
మరిన్ని సహోదరులారా మీకు సంక్షేపము ౨౨
గా వ్రాసి యున్నాను గనుక యీ బోధ వాక్య
మును సహించండి.
సహోదరుడైన తిమొథెయు విడిపించబడెనని ౨౩
తెలుసుకొనండి ఆయన శీఘ్రముగా వస్తే ఆయన
తో మిమ్మును చూతును. మీ అగ్రేసరులైన వారి ౨౪
నందరినిన్ని పరిశుద్ధులనందరినిన్ని కౌగిలించండి.
ఈతలి వారు మిమ్మును కౌగిలిస్తున్నారు.
కృప మీ అందరితోనున్న వుండును గాక. ౨౫

---

* లేక, కృతజ్ఞత. † లేక, అన్నిటిలోనున్న.

# THE EPISTLE OF JAMES.

అపొస్తలుడైన

# యాకోబు వ్రాసిన పత్రము.

## ౧ పర్వము.

దేవుని యొక్కయున్ను ప్రభువైన యేసుక్రీస్తు
యొక్కయున్ను సేవకుడైన యాకోబు చెదిరియున్న
౨ పన్నెండు గోత్రములకు—
౩ నా సహోదరులారా మీ విశ్వాసముయొక్క
పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి నానా విధ
ములైన శోధనలలో పడేటప్పుడు అది కేవలము సం
౪ తోషమని యెంచుకొనండి. అయితే మీరు సం
పూర్ణులున్ను అనూనాంగులున్ను దేనిలోనైనా
కొదువ లేని వారున్నైయుండుటకు ఓరిమి క్రియ
కొనసాగనివ్వండి.
౫ మీలో యెవనికైనా జ్ఞానము కొదువగా వుంటే
దేవుని అడుగవలెను అప్పుడు అది వానికి యివ్వ
బడును. ఆయన నిందించక అందరికిన్ని ధారాళ
౬ ముగా దయ చేస్తున్నాడు. అయితే ఆయన
యెంత మాత్రమున్ను సందేహించక విశ్వాసముతో
అడుగ వలెను. యెందుకంటే సందేహించే వాడు
గాలిచేత కొట్టబడి చంచలించే సముద్ర తరంగ
౭ ములను పోలి యున్నాడు. అయితే ప్రభువువల్ల
తనకు యేమైనా దొరుకునని ఆ మనుష్యుడు తలంచ
౮ కూడదు. ద్విమనస్కు మనుష్యుడు తన సమస్త
మార్గముల యందు అస్థిరుడై యున్నాడు.
౯ సహోదరుడైన దీనుడు తన ఔన్నత్యమందు
న్ను అయితే ధనవంతుడు తన దీనతయందున్ను
౧౦ సంతోషించ వలెను యెందుచేతనంటే ఆయన గడ్డి
౧౧ పువ్వు వలె గతించి పోవును. యేలాగంటే సూ
ర్యుడు వేండ్రముతో వుదయించి గడ్డిని యెండ
జేసెను దాని పువ్వు రాలెను దాని ఆకార సౌంద
ర్యమున్ను నశించెను. అలాగే ధనవంతుడున్ను
౧౨ తన మార్గములలో వాడును. శోధన సహించే
మనుష్యుడు భాగ్యవంతుడు యెందుకంటే ఆయన
పరీక్షకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించే
వారికి వాగ్దత్తము చేసిన జీవ కిరీటము పొందును.
ఎవడున్ను శోధించబడి—నేను దేవుని చేత ౧౩
శోధించబడుతున్నానని అనుకొన కూడదు. యెం
దుకంటే దేవుడు చెడ్డ వాటివల్ల శోధించబడని
వాడై యెవనిన్ని (అలాగు) శోధించడు. అయితే ౧౪
ప్రతివాడున్ను తన స్వకీయమైన ఆశ చేత యీ
డ్చబడి మరులుకొల్పబడి శోధించబడును. అప్పు ౧౫
డు ఆ యాశ గర్భము ధరించినదై పాపమును
కనును. ఆ పాపము పరిపూర్ణమైనదై మరణ
మును కనును.
నా ప్రియ సహోదరులారా మోసపోకండి. ౧౬
మంచిదైన ప్రతిదానమున్ను సంపూర్ణమైన ప్రతి ౧౭
వరమున్ను పైనుంచి వచ్చి జ్యోతుల తండ్రి యొద్ద
నుంచి దిగుతున్నవి. ఆయన యందు యే చంచ
లత్వమైనా గమనాగమనపు నీడైనా లేదు. ఆయన ౧౮
వుద్దేశించి తాను సృష్టించిన వాటిలో మనము వొక
విధమైన ప్రథమ ఫలములమయే కొరకు సత్యము
గల వాక్యమువల్ల మనలను పుట్టించెను.
కాబట్టి నా ప్రియ సహోదరులారా ప్రతి ౧౯
మనుష్యుడు వినుటకు శీఘ్రుడున్ను మాట్లాడుటకు
మందుడున్ను కోపించుటకు మందుడున్నై యుం
డవలెను. యెందుకంటే నరుని కోపము దేవుని ౨౦
నీతిని కలుగ చేయదు. అందుచేతను సమస్త కల్మ ౨౧
షమున్ను చెడుతనముయొక్క సమృద్ధినిన్ని మాని
లోపట నాటబడినదిన్ని మీ ప్రాణములను రక్షిం
చుటకు శక్తి గలదిన్నైన వాక్యమును సాత్వికమం
దు గైకొనండి. అయితే మిమ్మును మీరే మోస ౨౨
పుచ్చుకొనక వినే వారవుట మాత్రమే కాకుండా
వాక్యము చొప్పున ప్రవర్తించేవారున్నై యుం
డండి యెందుకంటే యెవడైనా వాక్యమును వినే ౨౩
వాడై అలాగు ప్రవర్తించక పోతే అతడు అద్ద
ములో తన సహజ ముఖమును చూచుకొనే మను

౨౪ ష్యుని పోలియున్నాడు. యేలాగంటే అతడు
తన్ను చూచుకొని వెళ్లి తాను యెటువంటి వాడో
౨౫ వెంటనే మరిచి పోవును. అయితే విముక్తి గల
సంపూర్ణమైన ఆజ్ఞాప్రమాణము వైపు తేరి చూచి
నిలుకడగా వుండేవాడెవడో వాడు విని మరిచే
వాడు కాక క్రియను చేసే వాడై తన క్రియలో
భాగ్యవంతుడవును.
౨౬ మీలో యెవడైనా తన నాలుకకు కళ్లెము పెట్టు
కొనక తన హృదయమును మోసపరుచుకొని భక్తి*
గలవాడనని యెంచుకొంటే వాని భక్తి* వ్యర్థమే.
౨౭ తండ్రియైన దేవుని యెదుటపవిత్రమైనదిన్ని నిష్క
ళంకమైనదిన్నైన భక్తి* యేదంటే దిక్కులేని పిల్లల
నున్ను విధవలనున్ను వారి యిబ్బందిలో పరామ
ర్శించుటయున్ను లోకమువల్ల మరక తగలకుండా
తన్ను తాను కాపాడుకొనుటయున్ను.

## ౨ పర్వము.

నా సహోదరులారా మహిమ గల మన ప్రభు
వైన యేసు క్రీస్తుయొక్క విశ్వాసమును పక్షపాత
౨. ములో చేకొనకండి యేలాగంటే బంగారపు వుం
గరము గల మనుష్యుడు ప్రశస్త వస్త్రముతో మీ
సునగోగులోకి వచ్చినప్పుడు వొక దరిద్రుడున్ను
మురికి బట్టలతో లోపటికి వస్తే మీరు ప్రశస్త
౩ వస్త్రము ధరించుకొనే వాని వైపు చూచి—నీవు
యిక్కడ ఘనముగా కూచుండుమని చెప్పి ఆ
దరిద్రునితో—నీవు అక్కడ నిలువుము లేక యి
క్కడ నా పాదపీఠమునకు దిగువను కూచుండు
౪ మని చెప్పే పక్షమందు అప్పుడు మీలో మీరు భేద
పరిచి దురాలోచనలు గల విమర్శకులైతిరి గదా.
౫ నా ప్రియ సహోదరులారా ఆలకించండి—
విశ్వాసభాగ్యవంతులున్ను తన్ను ప్రేమించే వారికి
తాను వాగ్దత్తము చేసిన రాజ్యమునకు బాధ్యు
లున్నైన యీ లోక దరిద్రులను దేవుడు యేర్ప
౬ ర్చుకొన లేదా. అయితే మీరు దరిద్రుని అవమా
నించితిరి. ధనవంతులు మిమ్మును హింసపెట్టరా
౭ మిమ్మును న్యాయసభలకు వారే యీడ్చరా. మీకు
పెట్టబడిన ఆ యోగ్య నామమును వారు దూషిం
౮ చరా. మెట్టుకు—నీ వలె నీ పొరుగువాని ప్రే
మించుమనే లేఖనము చొప్పున రాజాజ్ఞను నెర
౯ వేర్చినట్టయితే బాగా చేసే వారవుదురు అయితే
మీరు పక్షపాతులైతే అపరాధులని ఆ యాజ్ఞవల్ల
౧౦ తీర్చబడి పాపము చేసే వారవుదురు యెందుకంటే
యెవడైనా ఆజ్ఞా ప్రమాణమంతా గైకొని వొక
దానిలోనే దోషము చేస్తే అన్నిటి విషయమై అప
రాధి అవును. యెందుకంటే—వ్యభిచరించ వద్దని ౧౧
చెప్పేవాడు † నరహత్య చేయ వద్దనిన్ని చెప్పెను
గనుక నీవు వ్యభిచరించక పోయినప్పటికిన్ని నర
హత్య చేస్తే ఆజ్ఞాప్రమాణము అతిక్రమించిన వాడ
వైతివి. విముక్తి గల ఆజ్ఞాప్రమాణము చొప్పున ౧౨
తీర్పు పొందబోయే వారి వలె ఆలాగు పలికి ఆ
లాగు ప్రవర్తించండి యెందుకంటే కృప చేయని ౧౩
వాడు కృప లేని తీర్పు పొందును. కనికరము
న్యాయపు తీర్పును గూర్చి అతిశయపడును.
నా సహోదరులారా యెవడైనా క్రియలు ౧౪
లేకనే తనకు విశ్వాసము కలదని చెప్పితే యేమి
ప్రయోజనము. ఆ విశ్వాసము అతని రక్షించ
గలదా. సహోదరుడైనా సహోదరియైనా ౧౫
దిగంబరులై దినాహారము లేకుండా వున్నప్పుడు
మీలో యెవడైనా శరీరమునకు కావలసిన వాటిని ౧౬
దయ చేయక—సమాధానముగా వెళ్లండి—చలి కా
చుకొనండి—తృప్తి పొందండి అని చెప్పితే యేమి
ప్రయోజనము. ఆలాగే విశ్వాసమున్ను క్రియలు ౧౭
లేకుండా వుంటే అది వొంటిగా వుండి మృతమై
యున్నది. అయితే యెవడైనా—నీకు విశ్వాసము ౧౮
వున్నది నాకు క్రియలు వున్నవని చెప్పునేమో.
నీ క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు అగు
పరుచుము అప్పుడు నా క్రియలవల్ల నా విశ్వాస
మును నీకు అగుపరుతును. దేవుడొక్కడే వున్నా
డని నమ్ముతున్నావు. ఇది మంచిది. దయ్యము ౧౯
లున్ను నమ్మి వణుకుతున్నవి. అయితే ఓ బుద్ధి ౨౦
హీన మనుష్యుడా క్రియలు లేని విశ్వాసము మృత
మైనదని తెలుసుకొనుటకు కోరుతున్నావా. మన ౨౧
పితృడైన అబ్రాహాము తన కుమారుడైన ఈసాకును
బలిపీఠము మీద అర్పించినప్పుడు క్రియలవల్ల నీతి
మంతుడని తీర్పు పొంద లేదా. విశ్వాసము ఆయన ౨౨
క్రియలతో జరిగించెననిన్ని క్రియలవల్ల ఆయన
విశ్వాసము సంపూర్ణము చేయబడెననిన్ని చూస్తు
న్నావు గదా. అప్పుడు—మరిన్ని అబ్రాహాము ౨౩
దేవుని నమ్మెను అది అతనికి నీతి నిమిత్తము యెంచ
బడెనని చెప్పే లేఖనము నెరవేర్చబడెను. అప్పుడు
ఆయన దేవుని స్నేహితుడని పిలువబడెను. కా ౨౪
బట్టి మనుష్యుడు విశ్వాస మాత్రము వల్లనే కాక
క్రియలవల్ల నీతిమంతుడని యెంచబడునని మీరు
చూస్తున్నారు.

* లేక, ఆరాధన. † లేక, చెప్పేది.

౨౫ అటువలె రాహాబనే వేశ్య కూడా దూతలను
రహస్యముగా చేర్చుకొని వేరే మార్గమున వారిని
వెలపటికి పంపినప్పుడు క్రియలవల్ల నీతిమంతురా
౨౬ లని యెంచ బడలేదా. యెందుకంటే ప్రాణము
లేని శరీరము యేలాగు మృతమైయున్నదో ఆలాగే
క్రియలులేని విశ్వాసమున్ను మృతమై యున్నది.

## ౩ పర్వము.

నా సహోదరులారా మీరు అనేకులైన వుప
దేశకులై యుండకండి యెందుకంటే మేము మరీ
కఠినమైన తీర్పు పొందుదుమని యెరుగుదురు.
౨ యెందుకంటే అనేక విషయముల యందు మనమం
దరమున్ను తప్పిపోతున్నాము. యెవడైనా వాక్య
మందు తప్పకపోతే ఆయన పరిపూర్ణ మనుష్యు
డై సర్వశరీరమునకున్ను కళ్లెము పెట్టుకొనుటకు
౩ శక్తిగలవాడు. ఇదుగో గుర్రములు మనకు లోబడే
కొరకు కళ్లెములు వాటి నోళ్లలోనే పెట్టి వాటి
శరీరమంతా తిప్పుదుము. వోడలనున్ను చూడు
౪ ము. అవి యెంత గొప్పవై యుండి ఘోరమైన
గాలి చేత కొట్టుకొని పోబడినప్పటికిన్ని నావికుని
మనస్సుయొక్క వుద్దేశము చొప్పున మిక్కిలీ చిన్న
౫ చుక్కాని చేత తిప్పబడును. ఆలాగు నాలుక
యున్ను చిన్న అవయవమై బహుగా అతిశయ
పడును. ఇదుగో కొంచెము నిప్పు యెంతో
౬ విస్తారమైన కట్టెలను తగలబెట్టును. నాలుక అగ్ని
యున్ను అన్యాయముయొక్క లోకమున్నై యు
న్నది. నాలుక మన అవయవములలో వుంచబడి
యున్నది యేలాగంటే అది సర్వ శరీరమునకున్ను
మాలిన్యము కలుగ చేసును. ప్రకృతి చక్రమును
౭ రవులుకొల్పను. అది గహెన్నచేత రవులుకొల్ప
బడును ఏలాగంటే మృగ పక్షుల యొక్కయున్ను
సర్ప జలచరముల యొక్కయున్ను ప్రతిజాతిన్ని
మనుష్య జాతివల్ల సాదు చేయబడును మరిన్ని
౮ సాదుచేయబడెను. అయితే మనుష్యులలో యెవ
డున్ను నాలుకను సాదు చేయ నేరడు. అది మర
ణకరమైన విషముతో నింపబడి నిరర్గళమైన దుష్ట
౯ త్వమై యున్నది. దానివల్ల తండ్రియైన దేవుని
స్తుతించి దానివల్ల దేవుని పోలిక చొప్పున పుట్టిం
౧౦ చబడిన మనుష్యులను శపిస్తున్నాము. వొక్క
నోటిలోనుంచే ఆశీర్వచనమున్ను శాపవచనము
న్ను బయిలువెళ్లును. నా సహోదరులారా అవి
౧౧ ఆలాగు వుండ కూడదు. ఊట వొక్క రంధ్ర
ములోనుంచే తియ్యనిదిన్ని చేదైనదిన్ని వూరేటట్టు
చేసునా. నా సహోదరులారా అంజూరపు ౧౨
చెట్టున ఒలీవ పండ్లయినా ద్రాక్ష తీగెను అంజూ
రపు పండ్లయినా పుట్ట గలవా. అటువలె వుప్పు
నీళ్లతో తియ్యని నీళ్లున్ను పుట్టవు.
మీలో తెలివిన్ని బుద్ధిన్ని గలవాడు యెవడు. ౧౩
ఆయన యుక్త ప్రవర్తనవల్ల బుద్ధియొక్క సాత్విక
ముతో తన క్రియలను అగుపరచవలెను. అయితే ౧౪
మీ హృదయములో చేదైన మత్సరమున్ను స్వా
ర్థాపేక్షయున్ను మీరు వుంచుకొంటే అతిశయ
పడకండి సత్యమునకు విరోధముగా అబద్ధమాడ
కండి. అది పైనుంచి దిగి వచ్చేబుద్ధి కాక భూ ౧౫
సంబంధమైనదిన్ని ప్రాణవిషయమైనదిన్ని దయ్య
ములదిన్నై యున్నది. యెందుకంటే మత్సరము ౧౬
న్ను స్వార్థాపేక్షయున్ను యెక్కడ వుండునో
అక్కడ అల్లరియున్ను ప్రతి దుష్కార్యమున్ను
వుండును. అయితే పైనుంచి వచ్చే బుద్ధి మొదట ౧౭
పవిత్రమైనదిన్ని తర్వాత సమాధానమైనదిన్ని మృ
దువైనదిన్ని సులభమైనదిన్ని కనికరముతోనున్ను
మంచి ఫలములతోనున్ను నింపబడినదిన్ని పక్షపా
తమైనా వేషధారణమైనా లేనిదిన్నై యున్నది.
అయితే నీతియొక్క ఫలము సమాధానము చేసే ౧౮
వారివల్ల * సమాధానమందు విత్తబడును.

## ౪ పర్వము.

మీలో యుద్ధములున్ను పోరాటములున్ను ౧
యెక్కడనుంచి వస్తున్నవి. ఇక్కడనుంచే గదా
అనగా మీ అవయవములలో పోరాడే మీ భోగము
లనుంచే. మీరు ఆశిస్తున్నారు అయితే అది మీకు ౨
దొరకదు. మీరు సంహరించి ఆసక్తిపడుతున్నారు
అయితే సంపాద్యము చేసుకొనలేరు. మీరు పో
ట్లాడుతూ యుద్ధము చేస్తున్నారు అయితే మీరు
అడుగనందున మీకు (యేమిన్ని) దొరకదు. మీరు ౩
అడిగినప్పటికిన్ని మీ భోగముల కొరకు వ్రయము
చేసుటకు దుష్టత్వముతో అడుగుతున్నారు గనుక
మీరు (యేమిన్ని) పొందరు. వ్యభిచారులారా ౪
వ్యభిచారిణులారా ఈ లోక స్నేహము దేవశత్రు
త్వమని యెరుగరా. కాబట్టి యెవడైనా యీ
లోకముయొక్క స్నేహితుడవుటకు వుద్దేశించితే
దేవుని శత్రువని వుంచబడును. మనలో నివసిం ౫
చిన ఆత్మ అసూయగా అపేక్షిస్తున్నదని లేఖనము
వ్యర్థముగా పలుకుతున్నదని మీకు తోస్తున్నదా.
అయితే ఆయన యెక్కువ కృపను యిచ్చును. ౬
అందువల్ల—దేవుడు గర్విష్ఠులను యెదిరించి దీన

* లేక, వారి కొరకు.

౭ లకు కృపను దయచేసునని చెప్పుతున్నది. కా
బట్టి దేవునికి లోబడి యుండండి. సైతానును
యెదిరించితే అది మీ యొద్దనుంచి పారిపోవును.
౮ దేవుని యొద్దికి సమీపించండి అప్పుడు ఆయన మీ
యొద్దికి సమీపించును. పాపులారా మీ చేతు
లను శుభ్రము చేసుకొనండి. ద్విమనస్కులారా
మీ హృదయములను పవిత్రపరచుకొనండి బాధ
౯ పరచుకొనండి దుఃఖపడండి యేడువండి. మీ
నవ్వు దుఃఖమునకున్ను మీ సంతోషము చింతకున్ను
౧౦ మళ్లి నివ్వండి. ప్రభువు దృష్టికి దీనులై యుం
డండి అప్పుడు ఆయన మిమ్మును హెచ్చించును.

౧౧ సహోదరులారా వొకనికి విరోధముగా వొకడు
మాట్లాడకండి. తన సహోదరునికి విరోధముగా
మాట్లాడి తన సహోదరునికి తీర్పు చేసే వాడు
ఆజ్ఞాప్రమాణమునకు విరోధముగా మాట్లాడి ఆజ్ఞా
ప్రమాణమునకు తీర్పు చేస్తున్నాడు. అయితే
నీవు ఆజ్ఞాప్రమాణమునకు తీర్పు చేస్తే ఆజ్ఞాప్రమా
ణము నెరవేర్చే వాడవు కాక న్యాయకర్తవైతివి.
౧౨ రక్షించుటకున్ను నాశము చేయుటకున్ను శక్తిమం
తుడైన ఆజ్ఞాప్రమాణమిచ్చే వాడు వొక్కడే వున్నా
౧౩ డు. అయితే పరునికి తీర్పు చేసే నీవు యెవడవు.
ఆలకించండి—నేడైనా రేపైనా యేదో వొక పట్ట
ణమునకు వెళ్లి అక్కడ వొక సంవత్సరము వుండి
క్రయవిక్రయములు చేసి లాభము కలుగ చేసుకొం
౧౪ దుమని పలికే వారలారా రేపు యేమి సంభవిం
చునో అది మీకు తెలియదు గదా. యెందు
కంటే మీ జీవము యేపాటిది. కొంత సేపు అగు
౧౫ పడిన తరువాత కనుబడని ఆవిరిగదా. మీరు ఆ
లాగు పలుకవుండా—ప్రభువుకు యిష్టమైతే మేము
జీవించి యిదియైనా అదియైనా చేతుమన వలెను.
౧౬ అయితే యిప్పుడు మీ డంబముల యందు అతిశయ
పడుతున్నారు. ఈలాటి అతిశయమంతా చెడ్డది
౧౭ కాబట్టి యుక్తముగా ప్రవర్తించుటకు యెరిగి
ఆలాగు చేయని వానికి పాపము వున్నది.

## ౫ పర్వము.

ఇదుగో ధనవంతులారా మీ మీదికి వస్తున్న
వుపద్రవముల నిమిత్తము యేడ్చి ప్రలాపించండి.
౨ మీ ధనము కుళ్లిపోయెను మీ వస్త్రములను చిమ్మె
౩ టలు కొట్టినవాయెను. మీ బంగారమున్ను మీ
వెండియున్ను తుప్పు పట్టినవి. వాటి తుప్పు
మీకు విరోధమైన సాక్ష్యముగా వుండి అగ్నివలె
మీ మాంసములను భక్షించును. అంత్య దినముల ౪
యందు ధనము కూర్చుకొంటిరి. ఇదుగో మీ
చేలు కోసిన పనివారి కూలి మీ వల్ల బిగపట్టబడి
కేకలు వేస్తున్నది. మీ కోతవారి కేకలు సైన్య
ముల ప్రభువుయొక్క చెవులలో ప్రవేశించెను.
మీరు భూమి మీద భోగముగా జీవించి కాము ౫
కులై సంహార దినము కొరకు వున్నట్టు మీ హృద
యములను పోషించుకొంటిరి. మీరు న్యాయ ౬
స్థుని శిక్ష విధించి చంపితిరి ఆయన మిమ్మును యెది
రించ లేదు.

కాబట్టి సహోదరులారా ప్రభువుయొక్క ౭
రాకడ పర్యంతమున్ను దీర్ఘసహనులై* యుం
డండి. ఇదుగో వ్యవసాయకుడు తొలకరి వర్ష
మున్ను కడవరి వర్షమున్ను సమకూడే పర్యంత
మున్ను భూమియొక్క విలువైన ఫలముల కొరకు
కనిపెట్టుతూ వాటి నిమిత్తము దీర్ఘసహనుడై
యుండును. ప్రభువుయొక్క రాకడ సమీపిస్తు ౮
న్నది గనుక మీరున్ను దీర్ఘసహనులై యుండి
మీ హృదయములను స్థిరపరచుకొనండి.

సహోదరులారా మీరు శిక్షావిధి పొందక ౯
వుండే కొరకు వొకనికి విరోధముగా వొకడు సణగ
కండి. యిదుగో న్యాయకర్త తలుపుల యెదుట
నిలిచి యున్నాడు. నా సహోదరులారా ప్రభు ౧౦
వుయొక్క పేరట పలికిన ప్రవక్తలను శ్రమానుభవ
మునకున్ను దీర్ఘసహనమునకున్ను దృష్టాంతముగా
గైకొనండి. ఇదుగో సహించే వారిని భాగ్యవం ౧౧
తులని అనుకొంటున్నాము. మీరు యోబుయొ
క్క సహనమును గూర్చి విని ప్రభువుయొక్క అం
తము చూచితిరి యెందుకంటే ప్రభువు బహు
వాత్సల్యమున్ను అతికరుణయున్ను గలవాడై యు
న్నాడు.

అయితే నా సహోదరులారా ముఖ్యమైనది ౧౨
యేదంటే—ఆకాశముతోడనేగాని భూమితోడనే
గాని మరి యే వొట్టున్ను పెట్టుకొనక మీరు శిక్షా
విధిలో పడక వుండే కొరకు మీయొక్క అవున
నేది అవుననేదిన్ని మీయొక్క కాదనేది కాదనే
దిన్ని యుండవలెను.

మీలో యెవనికైనా దురనుభవము కలిగి యుం ౧౩
టే ప్రార్థించ వలెను. యెవడైనా వుల్లాసియై
యుంటే కీర్తనలను పాడ వలెను. మీలో యెవ ౧౪
డైనా రోగియై యుంటే సంఘపు పెద్దలను పిలి

* లేక. దీర్ఘశాంతులై.

పించ వలెను. వారు ప్రభువుయొక్క పేరట ఆయ
నకు చమురు రాచి ఆయన కొరకు ప్రార్థించ
౧౫ వలెను. అప్పుడు విశ్వాస ప్రార్థన ఆ రోగిని
స్వస్థపరచును ప్రభువు ఆయనను లేపును. ఆయన
పాపములను చేసి యున్నప్పటికిన్ని అవి క్షమించ
౧౬ బడును. మీరు స్వస్థత పొందే కొరకు మీరు
మీ అపరాధములను ఒకనికి ఒకడు ఒప్పుకొని
ఒకని కొరకు ఒకడు ప్రార్థించండి. న్యాయ
స్థునియొక్క దృఢమైన ప్రార్థన బహు ఫలము కల
౧౭ దైయున్నది. ఏలీయా మన వలె సమానుభవము
గల మనుష్యుడు. వర్షించక వుండే కొరకు
ఆయన పూర్ణ మనస్సుతో ప్రార్థించినప్పుడు
మూడు సంవత్సరముల ఆరు నెలల పర్యంతము
భూమి మీద వర్షించ లేదు. ఆయన తిరిగీ
ప్రార్థించినప్పుడు ఆకాశము వర్షమిచ్చెను ౧౮
గనుక భూమి తన ఫలములు పుట్టించెను.

సహోదరులారా మీలో యెవడైనా సత్యము ౧౯
నుంచి తిప్పబడినప్పుడు మరి యొక్కడు ఆయనను
దాని తట్టు మళ్లించితే పాపిని వాని వంకర మార్గ
మునుంచి మళ్లించేవాడు మరణమునుంచి ప్రాణ ౨౦
మును రక్షించి అనేక పాపములను కప్పివేసునని
తెలుసుకొన వలెను.

# THE FIRST EPISTLE OF PETER.

అపొస్తలుడైన

# పేతురు వ్రాసిన మొదటి పత్రము.

## ౧ పర్వము.

యేసు క్రీస్తు అపొస్తలుడైన పేతురు పొంతు గల
తియ కప్పదొకియ అసియ బిథునియ (అనే దేశ
ముల యందు) చెదిరి వారిలో తండ్రియైన దేవుని
౨ ముందెఱివి చొప్పున ఆత్మ పరిశుద్ధీకరణమందు విధే
యతకున్ను యేసు క్రీస్తు రక్త ప్రోక్షణమునకున్ను
యేర్పరచబడిన పరదేశులకు—
మీకు కృపయున్ను సమాధానమున్ను విస్తరింప
చేయబడును గాక.
౩ మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దే
వుడు స్తుతించబడును గాక. మృతులలోనుంచి
యేసు క్రీస్తు తిరిగి లేచుటవల్ల జీవము గల నిరీ
౪ క్షణ కొరకు అనగా చెడనిదిన్ని నిర్మలమైనదిన్ని
వాడబారనిదిన్నైన స్వాస్థ్యము కొరకు ఆయన తన
కరుణ బాహుళ్యము చొప్పున మనలను తిరిగీ పుట్టిం
౫ చెను. అది కడవరి కాలమందు బయిలుపరచబ
డుటకు సిద్ధమైన రక్షణ పర్యంతము* విశ్వాసము
వల్ల దేవుని శక్తిచేత భద్రము చేయబడిన మీ కొరకు
౬ ఆకాశమందు కాపాడబడి యున్నది. అందులో
౭ మీరు మిక్కిలీ సంతోషిస్తున్నారు. అయితే అగ్ని
వల్లనైన పరీక్షకు నిలిచినప్పటికిన్ని నశించే సువర్ణ
(పరీక్ష) కంటే మీ విశ్వాస పరీక్ష మిక్కిలీ అమూ
ల్యమైనదై యుండి యేసు క్రీస్తు ప్రత్యక్షతలో
స్తోత్రఘన మహిమలకు కారణమయే నిమిత్తము
కొంత కాలము మట్టుకు అక్కర వున్నందున నానా
౮ విధములైన శోధనలవల్ల దుఃఖపడుతున్నారు. మీ
రు ఆయనను చూడనప్పటికిన్ని ప్రేమిస్తున్నారు.
ఇప్పుడు ఆయనను కన్నుల చూడక విశ్వసించి మీ
౯ విశ్వాసముయొక్క అంతమైయున్న మీ ప్రాణముల
రక్షణను పొంది చెప్పనశక్యమై నటువంటిన్ని మ
హిమ కలిగినటువంటిన్ని ఆనందముతో ఆయన
యందు సంతోషిస్తున్నారు. మీ యెడల వున్న ౧౦
యీ కృపను గూర్చి ముందుగా ప్రవచించిన
ప్రవక్తలు తమలో వున్న క్రీస్తు ఆత్మ క్రీస్తు మట్టు
కైనా† శ్రమలను గూర్చిన్ని వాటి తర్వాత అధిక
మహిమను గూర్చిన్ని ముందుగా సాక్ష్యమిచ్చిన
ప్పుడు అది యెవని‡ విషయమై యెటువంటి కాల ౧౧
విషయమై సూచించెనో దాని పరిశోధిస్తూ ఆ
రక్షణ విషయమై లెస్సగా విచారణచేసి పరిశో
ధించిరి. అయితే ఆకాశమునుంచి పంపబడిన ౧౨
పరిశుద్ధాత్మవల్ల మీకు సువర్తమానమును ప్రకటిం
చిన వారిచేత మీకు తెలుపబడిన వాటిని గురించి—
తమ కొరకు కాదు గాని మన కొరకు తాము సేవ
చేసిరని వారికి బయిలుపరచబడెను. దేవదూతలు
వాటిని తొంగిచూచుటకు అపేక్షిస్తున్నారు.
కాబట్టి మీ మనస్సుయొక్క నడుము కట్టుకొని ౧౩
జాగ్రత గలవారై యేసు క్రీస్తు ప్రత్యక్షతలో
మీకు తేబడే ఆ కృపనిమిత్తము తుద మట్టుకు నిరీ
క్షించండి. పూర్వము మీ అజ్ఞానములోవున్న ౧౪
మీ ఆశల ప్రకారము నడుచుకొనక మిమ్మును పిలి ౧౫
చిన పరిశుద్ధుని ప్రకారము మీరున్ను విధేయత
పిల్లల వలె సమస్త ప్రవర్తనలో పరిశుద్ధులై యుం
డండి. యెందుకంటే—నేను పరిశుద్ధుడనై యు ౧౬
న్నాను గనుక మీరున్ను పరిశుద్ధులై యుండండని
వ్రాయబడియున్నది. మరిన్ని పక్షపాతములేకుం ౧౭
డా ప్రతివాని క్రియ ప్రకారము తీర్పు చేసే తం
డ్రిని ప్రార్థిస్తున్నారు గనుక మీరు పరదేశులై
యున్న కాలమును భయభక్తులతో గడపండి. యెం ౧౮
దుకంటే మీరు పితృ పారంపర్యమైన మీ వ్యర్థ
ప్రవర్తనలోనుంచి అనింద్యమైనదిన్ని నిష్కళంక ౧౯

* లేక, కొరకు. † లేక, క్రీస్తు కొరకైన. ‡ లేక, యేకాల.

మైనదియైన్న గొఱ్ఱెపిల్ల రక్తము వలె క్రీస్తుయొక్క
అమూల్య రక్తము చేతనే గాని వెండి బంగారముల
వంటి క్షయ వస్తువులచేత విమోచించ బడలేదు.
౨౦ ఆయన జగత్తు పునాది వేయబడక మునుపు నియ
౨౧ మించబడెను. అయితే మీ విశ్వాసమున్ను నిరీ
క్షణయున్ను దేవుని యందు వుంచబడేలాగున మృ
తులలోనుంచి ఆయనను లేపి ఆయనకు మహిమ
యిచ్చిన దేవుని యందు ఆయన ద్వారా విశ్వాస
ముంచే మీ నిమిత్తము ఆయన యీ కడవరి కాల
౨౨ ముల యందు కనుపరచబడెను. శుద్ధహృదయము
నుంచి నిష్కపటమైన సహోదర ప్రేమనిమిత్తమై
మీరు ఆత్మవల్ల సత్యపు విధేయత యందు మీ
ప్రాణములను పవిత్రపరచుకొంటిరి గనుక వొ
కని యందు వొకడు మిక్కుటమైన ప్రేమ వుం
౨౩ చండి. యెందుకంటే మీరు క్షయమయే బీజము
నుంచి కాదు అయితే జీవించి యెల్లప్పుడున్ను
నిలిచే దేవుని వాక్యమువల్ల అక్షయ బీజమునుంచి
౨౪ తిరిగీ పుట్టించబడితిరి. యెందుకంటే సర్వ మాం
సమున్ను గడ్డివలె వున్నది దాని సర్వ మహిమ
యున్ను గడ్డి పువ్వు వలె వున్నది. గడ్డి వాడును
౨౫ దాని పువ్వున్ను రాలును. అయితే ప్రభువుయొ
క్క వాక్యము యెల్లప్పుడున్ను నిలుచును. మరి
న్ని మీకు ప్రకటించబడిన సువార్త అనే వా
క్యమిదే.

## ౨ పర్వము.

కాబట్టి సమస్త దుష్టత్వమున్ను సమస్త కపట
మున్ను వేషధారణలున్ను అసూయలున్ను సమస్త
దుర్వచనములున్ను మాని మీరు ప్రభువుయొక్క
౨ దయాళుత్వపు రుచి చూచినట్టయితే* కొత్తగా
౩ పుట్టిన శిశువుల వలె నిర్మలమైన† వాక్యమనే పాల
వల్ల[రక్షణ పర్యంతము] యెదిగే నిమిత్తము ఆ పాలు
౪ వాంఛించండి. మనుష్యులచేత మెచ్చ బడక దే
వుని యెదుట యేర్పరచబడినదిన్ని ఘనమైనదిన్ని
౫ జీవముగల రాయియైన్న ఆయన యొద్దకి వచ్చే
మీరున్ను జీవముగల రాళ్ల వలె యేసు క్రీస్తు
ద్వారా దేవునికి యిష్టమైన ఆత్మీయ బలులను అర్పిం
చుటకు పరిశుద్ధ యాజకులుగానున్ను ఆత్మీయమైన
౬ మందిరముగానున్ను కట్టబడి యున్నారు. ఆ
ప్రకారము—ఇదుగో నేను మూలకు ముఖ్యమైన
దిన్ని యేర్పరచబడినదిన్ని ఘనమైనదియైన్న రాతిని
సీయోనులో వేస్తున్నాను. ఆయన యందు విశ్వా
సముంచేవాడు అవమానపరచబడడనేది లేఖనమం
దు యిమిడి యున్నది. కాబట్టి విశ్వసించే మీకు ౭
యీ ఘనము కలదు. అవిశ్వాసులకు‡ అయితే—
యిల్లు కట్టేవారు యే రాతిని వుపేక్షించిరో అదే
మూలకు ముఖ్యమైనదిగానున్ను అభ్యంతరపు రా ౮
యిగానున్ను ఆతంకపు బండగానున్ను చేయబ
డెను. ఆ వాక్యమునకు వారు అవిధేయులై అ
భ్యంతరపడుతున్నారు. దానికే వారు నియమిం
చబడిరి. అయితే చీకటిలోనుంచి ఆశ్చర్యమైన ౯
తన వెలుగులోకి మిమ్మును పిలిచినవాని సద్గుణము
లను ప్రచురము చేసే నిమిత్తము మీరు యేర్పరచ
బడిన సంతానమున్ను రాజకమైన యాజక సమూ
హమున్ను పరిశుద్ధ జనమున్ను స్వకీయార్థమైన
ప్రజలున్నై యున్నారు. వొకప్పుడు ప్రజలు ౧౦
కాక యిప్పుడు దేవుని ప్రజలైతిరి—కరుణించబ
డక యిప్పుడు కరుణించబడినవారైతిరి.

ప్రియులారా పరవాసులున్ను పరదేశులున్నైన ౧౧
వారివలె ప్రాణమునకు విరోధముగా పోట్లాడే
మాంసపు ఆశలను విసర్జించుకొని మిమ్మును యే
విషయమై దుర్మార్గులని దూషింతురో ఆ విష ౧౨
యమై మీ సత్క్రియలవల్ల వారు చూచి దర్శన
దినమున దేవుని మహిమపరిచే కొరకు వారి మధ్యను
మంచి ప్రవర్తన గలవారైయుండ వలెనని మిమ్మును
బతిమాలుకొంటున్నాను.

కాబట్టి ముఖ్యుడని రాజుకే గాని దుర్మార్గుల ౧౩
దండనకొరకున్ను సన్మార్గుల మెప్పు కొరకున్ను
ఆయనవల్ల పంపబడిరని అధిపతులకే గాని మను ౧౪
ష్యుల ప్రతికట్టడకున్ను ప్రభువు నిమిత్తము లో
బడి యుండండి. యెందుకంటే మీరు మంచి ౧౫
క్రియలు చేసి ఆలాగు బుద్ధిహీన మనుష్యులయొ
క్క అజ్ఞానమునకు చిక్కము వేయుటకు దేవునికి
యిష్టమై యున్నది. స్వేచ్ఛ గలవారి వలెనే గాని ౧౬
దుష్టత్వము వైని వేషము వలె మీ స్వేచ్ఛను వాడు
కొనక దేవుని దాసుల వలె అందరినిన్ని సన్మానించి
సహోదరులను ప్రేమించి దేవునికి భయపడి ౧౭
రాజును సన్మానించండి.

నౌకరులారా మంచివారున్ను సాధులున్నైన ౧౮
వారికే మాత్రమే కాకుండా ముష్కరులున్నైన మీ
యజమానులకు పూర్ణభయముతో లోబడి యుం
డండి. యెందుకంటే యెవడైనా అన్యాయముగా ౧౯
శ్రమపడేటప్పుడు దేవుని గూర్చిన మనస్సాక్షినిమిత్త
ము దుఃఖమును సహించినట్టయితే అది హితమైన

* లేక, చూచితిరి గనుక. † లేక, నిష్కపటమైన. ‡ లేక, అవిధేయులకు.

౨౦ దవును. అయితే మీరు తప్పితము చేసినందున
దండించబడేటప్పుడు సహించినట్టయితే యేమి
ఖ్యాతి. అయితే మీరు మంచి క్రియలు చేస్తూ
శ్రమపడేటప్పుడు సహించినట్టయితే అది దేవుని
౨౧ యెదుట హితమైనదవును. యెందుకంటే మీరు
అందు నిమిత్తము పిలువబడితిరి యెందుకంటే క్రీస్తు
న్ను మన కొరకు శ్రమపడి మీరు ఆయన అడుగు
లను పట్టి వెంబడించే కొరకు మీకు జాడలు వుం
౨౨ చెను. ఆయన పాపము చేయ లేదు. ఆయన
౨౩ నోట యే కపటమున్ను అగుపడ లేదు. ఆయన
దూషించబడినప్పుడు తిరిగి దూషించలేదు శ్రమప
డినప్పుడు బెదిరించక న్యాయముగా తీర్పు చేసే
౨౪ వానికి తన్ను తాను అప్పగించెను. మనము పాప
ములనుంచి తొలిగిపోయి నీతివిషయములవల్ల జీవించే
కొరకు ఆయన తన శరీరమందు మన పాపములను
మాను మీదికి తానే మోసుకొనెను. ఆయన
౨౫ దెబ్బలవల్ల మీరు స్వస్థపరచబడితిరి యెందుకంటే
మీరు తప్పిపోయిన గొర్రెలవలె యుంటిరి అయితే
యిప్పుడు మీ ప్రాణముల కాపరియున్ను అధ్య
క్షుడున్నైన వానియొద్దికి మళ్లియున్నారు.

## ౩ పర్వము.

అటువలె స్త్రీలారా మీరు మీ స్వపురుషులకు
లోబడి యుండండి. అప్పుడు వారిలో యెవ
రైనా వాక్యమునకు అవిధేయులయితే వారు భక్తి
౨ సహితమైన మీ పవిత్ర ప్రవర్తన చూచి వాక్య
ము లేక స్త్రీల నడువడివల్ల రాబట్టబడ వచ్చును.
౩ వెంట్రుకలను అల్లుటయున్ను సువర్ణము చుట్టబెట్టు
కొనుటయున్ను వస్త్రములను వేసుకొనుటయు
న్నైన వెలపటి అలంకారము మీ అలంకారమై
౪ యుండకూడదు. అయితే హృదయమనే రహస్య
మనుష్యుడు సాధువైనటువంటిన్ని నిమ్మళమైనటు
వంటిన్ని ఆత్మ యనే అక్షయాలంకారముతో (అలం
కరించబడవలెను) అది దేవుని దృష్టికి మిక్కిలి
౫ విలువ గలది. యెందుకంటే మీరు యెవతె పిల్ల
లైతిరో ఆ సారా అబ్రాహామును ప్రభువని పిలిచి
౬ ఆయనకు లోబడిన ప్రకారము పూర్వమందు దేవుని
ఆశ్రయించిన పరిశుద్ధ స్త్రీలున్ను తమ స్వపురుషు
లకు లోబడి మంచి క్రియలు చేస్తూ యే భయము
వల్లనున్ను బెదరనివారై ఆలాగున తమ్మును తాము
అలంకరించుకొనిరి.

అటువలె పురుషులారా మీ ప్రార్థనలకు అభ్యం ౭
తరము రాకవుండే కొరకు జ్ఞానము చొప్పున వా
రితో నివసిస్తూ జీవమనే కృపావరములో మీరు
పాలివారైతిరి గనుక యెక్కువ బలహీనతగలదని
స్త్రీఘటమును సన్మానించండి.

తుదకు మీరందరున్ను యేకమనస్కులై వొకని ౮
సుఖదుఃఖములకు వొకడు పాలుపడి సహోదర
ప్రియులై కరుణాచిత్తులై వినయమనస్కులై యుం
డండి. కీడుకు ప్రతికీడైనా దూషణకు ప్రతి దూ ౯
షణమైనా చేయక దానికి ప్రతిగా దీవించండి.
యెందుకంటే మీరు దీవెన సంపాదించే కొరకు
యిందు నిమిత్తము మీరు పిలువబడితిరని యెరుగు
దురు యేలాగంటే జీవానందము పొందుటకున్ను ౧౦
మంచి దినములను చూచుటకున్ను కోరేవాడు కీడు
నుంచి తన నాలుకనున్ను కపటము చెప్పకుండా
తన పెదవులనున్ను ఆతంకపరచ వలెను కీడునుంచి ౧౧
తొలిగి మేలు చేయవలెను సమాధానము వెతికి
దాని వెంబడించ వలెను. యెందుకంటే ప్రభువు ౧౨
కన్నులు నీతిమంతుల మీదనున్ను ఆయన చెవులు
వారి ప్రార్థనలయందున్ను వున్నవి అయితే ప్రభు
వుయొక్క ముఖము కీడు చేసేవారికి విరోధముగా
వున్నది. మరిన్ని మీరు మంచివాని* అనుసరించే ౧౩
వారైతే మీకు హాని చేసేవాడు యెవడు. అయితే ౧౪
మీరు నీతి నిమిత్తము శ్రమపడితేనేమి మీరు శుభు
లు. అయితే వారి బెదరింపునకు భయపడకండి
కలతపడకండి అయితే మీ హృదయముల యందు ౧౫
ప్రభువైన దేవుని పరిశుద్ధపరచండి. మరిన్ని మీలో
వున్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువును
అడిగే ప్రతివానికిన్ని సాత్వికముతోనున్ను భక్తి
తోనున్ను ప్రత్యుత్తరమిచ్చుటకు యెల్లప్పుడున్ను
సిద్ధముగా వుండండి వారు దేని విషయమై మిమ్మును ౧౬
దుర్మార్గులని దూషింతురో దాని విషయమై క్రీస్తు
యందున్న మీ మంచి ప్రవర్తన మీద అపనింద
వేసేవారు సిగ్గుపడేటందుకు మంచి మనస్సాక్ష్యము
గలవారై యుండండి. యెందుకంటే దేవుని ౧౭
చిత్తము నియమించినట్టయితే కీడు చేసి శ్రమ
పడుటకంటే మేలు చేసి శ్రమ పడుట మిక్కిలీ
మంచిది. యెందుకంటే మనలను దేవుని యొద్దికి ౧౮
తెచ్చుటకు అనీతిమంతులకు ప్రతిగా నీతిమంతు
డైన క్రీస్తున్ను వొక సారే పాపములను గూర్చి
శ్రమపడెను యేలాగంటే ఆయన మాంస విష
యమై చంపబడి ఆత్మ విషయమై బ్రతికించబడెను.

* లేక, దాని.

౧౯ దీని యందు ఆయన వెళ్లి చెరలో వున్న ఆత్మలకున్ను
౨౦ ప్రకటించెను. అవి పూర్వమందు నావ నిర్మించ
బడుతూ వున్న నోవహు దినములలో దేవుని
దీర్ఘ శాంతము యింకా కనిపెట్టుతూ వున్నప్పు
డు అవిధేయములై యుండెను. దానిలో కొన్ని
అనగా యెనిమిది ప్రాణములు నీటి ద్వారా సంర
౨౧ క్షణ పొందెను. దీనికి సాదృశ్యమైన స్నానము
అనగా మాంసమాలిన్యము తీసివేయుట కాదు గాని
యేసుక్రీస్తు పునరుత్థానమువల్ల దేవుని గూర్చిన
మంచి మనస్సాక్షి ప్రత్యుత్తరమిచ్చుట మనలను
౨౨ రక్షిస్తున్నది. ఆయన ఆకాశమునకు వెళ్లి దేవుని
కుడిపక్కను వున్నాడు. మరిన్ని దూతలున్ను
అధికారులున్ను శక్తులున్ను ఆయనకు లోపరచబడి
యున్నారు.

## ౪ పర్వము.

కాబట్టి క్రీస్తు మన కొరకు మాంస విషయమై
౨ శ్రమపడెను గనుక మాంస విషయమై శ్రమపడిన
వాడు యికమీదట దేవుని యిష్టప్రకారమే గాని
మనుష్యుల ఆశల ప్రకారము మాంసమందు తక్కిన
కాలము జీవించక వుండే నిమిత్తము పాపము మా
నుకొని యున్నాడనే ఆ తాత్పర్యముచేత ఆయు
౩ ధస్థులై యుండండి. యెందుకంటే మనము కా
మవికారములు దురాశలు అధిక మద్యపానము
దుస్సంభ్రమములు తాగుబోతుల విందులు అన్యా
యమైన విగ్రహపూజలు మొదలైన వాటి యందు
నడుచుకొంటూ వున్నప్పుడు అన్యజనుల యిష్టము
నెరవేర్చుటకు గతించిన జీవిత కాలము మనకు
౪ చాలును. అందువల్ల వారు దూషిస్తూ ఆ దుర్మా
గతత ప్రవాహములోకి మీరు వారితో కూడా
పరుగెత్తక వుండేటప్పుడు ఆశ్చర్యపడుతున్నారు.
౫ జీవించే వారికిన్ని చచ్చినవారికిన్ని న్యాయపు తీర్పు
చేయుటకు సిద్ధముగా వున్న ఆయనకు వీరు ప్రత్యు
౬ త్తరమివ్వ వలెను. మరిన్ని యిందు నిమిత్తమే మ
నుష్యుల ప్రకారము మాంసమందు తీర్పు పొందు
టకున్ను దేవుని ప్రకారము ఆత్మ యందు జీవించు
టకున్ను చనిపోయిన వారికిన్ని సువార్త ప్రక
టించబడెను.
౭ అయితే అన్నిటి అంతము సమీపమై యున్నది
గనుక మీరు స్వస్థచిత్తులై ప్రార్థనల నిమిత్తము
౮ మెళుకువగా వుండండి. అన్నిటికంటే విశేషము
గా వొకని యెడల వొకడు మిక్కుటమైన ప్రేమ
గలవారై యుండండి. యెందుకంటే ప్రేమ
విస్తార పాపములను కప్పివేసును. గొణుగులు ౯
లేకుండా వొకని యెడల వొకడు ఆతిథ్యప్రియులై
యుండండి. దేవుని నానా విధమైన కృపను ౧౦
గూర్చిన మంచి నిర్వాహకుల వలె ప్రతివాడున్ను
కృపావరము పొందిన ప్రకారము దానితో వొకని
వొకడు సేవించండి. వొకడు పలికితే దేవుని ౧౧
ప్రవచనముల వలె పలుక వలెను. వొకడు సేవ
చేస్తే దేవుడు యిచ్చే సామర్థ్యము చొప్పున చేయ
వలెను. యెందునిమిత్తమంటే దేవుడు అన్నిటిలో
నున్ను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడుటకే.
ఆయనకు మహిమయున్ను శక్తిన్ని యుగయుగముల
పర్యంతము వున్నవి. ఆమేన్.

ప్రియులారా మీకు వింత సంభవించినట్టు ౧౨
మీలో శోధనకొరకు మీకు జరుగుతూ వున్న మా
ర్పుటను గురించి ఆశ్చర్యపడకండి. అయితే ౧౩
మీరు క్రీస్తు శ్రమలలో పాలు పుచ్చుకొంటూ
వున్న ప్రకారము ఆయన మహిమ ప్రత్యక్షతలో
నున్ను మీరు వుత్సహిస్తూ సంతోషించే కొరకు
సంతోషించండి.

మీరు క్రీస్తు నామమందు నిందించబడితే మీరు ౧౪
శుభవంతులు యెందుకంటే మహిమగల దేవుని ఆత్మ
మీ మీద నిలిచి యున్నది. వారివల్ల* దూషించ
బడును మీ వల్ల* మహిమపరచబడును. యెందు ౧౫
కంటే మీలో యెవడున్ను నరహంతకుడవుట వల్ల
నైనా దొంగ అవుట వల్లనైనా దుర్మార్గుడవుట వల్ల
నైనా పరుల జోలికి వెళ్లుటవల్లనైనా శ్రమపడ
నద్దు. అయితే యెవడైనా క్రైస్తవుడవుటవల్ల ౧౬
శ్రమపడితే యీ విషయమందు దేవుని మహిమప
రచ వలెను గాని సిగ్గుపడకూడదు. యెందుకంటే ౧౭
న్యాయపు తీర్పు దేవుని యింటి యొద్ద ఆరంభ
మయే కాలము వచ్చెను అయితే మనయొద్ద ఆరం
భించితే దేవుని సువార్తకు అవిధేయులైన వారి
విషయమై అంతము యెట్టిది. మరిన్ని నీతిమం ౧౮
తుడు రక్షించబడుట దుర్లభమైతే పాపియున్ను
భక్తిహీనుడున్ను యెక్కడ అగుపడుదురు. కాబట్టి ౧౯
దేవుని యిష్ట ప్రకారము శ్రమ పొందేవారున్ను
నమ్మకమైన సృష్టికర్త అని ఆయనకు తమ ప్రాణ
ములను మంచి ప్రవర్తనలో అప్పగించ వలెను.

## ౫ పర్వము.

తోటి పెద్దనున్ను క్రీస్తు శ్రమలను గురించిన ౧
సాక్షినిన్ని బయలుపరచబడ బోయే మహిమలో

* లేక, ప్రకారము.

పాలివాడనునైన నేను మీలో వున్న పెద్దలకు
౨ బోధిస్తున్నాను. మీలో వున్న దేవుని మందను
మేపండి యేలాగంటే బలిమిని కాక స్వేచ్ఛగా
నున్ను లోభిత్వమువల్ల కాక సిద్ధమనస్సుతోనున్ను
౩ అధ్యక్షులై యుండండి. దేవుని పాళ్లపైని ప్రభు
౪ వులు కాక మందకు మాదిరులై యుండండి. అ
ప్పుడు కాపరుల ప్రధాని అగుపడేటప్పుడు మీరు
వాడబారని మహిమ కిరీటము పొందుదురు.

౫ ఆ ప్రకారమే చిన్నలారా మీరు పెద్దలకు
లోబడి యుండండి. మీరందరు ఒకనికి ఒకడు
లోబడి దీనమనస్సు అనే నడికట్టు కట్టుకొనండి
యెందుకంటే దేవుడు గర్విష్ఠులకు యెదిరించి దీనుల
౬ యందు కృప చేసును. కాబట్టి ఆయన తగిన సమ
యమందు మిమ్మును హెచ్చించేకొరకు దేవుని బలిష్ఠ
౭ మైన చేతికింద దీనులై యుండండి. ఆయన మి
మ్మును గూర్చి విచారణచేస్తున్నాడు గనుక మీ
౮ చింత యావత్తున్ను ఆయన మీద వేయండి. మీ
విరోధియైన సైతాను గర్జించే సింహము వలె తిరు
గుతూ యెవనినైనా తాను భక్షించుటకు వెతుకుతు
న్నది గనుక మీరు స్వస్థబుద్ధిగలవారై మెళుకువ
గా వుండండి. లోకమందున్న మీ సహోదర ౯
రుల మీద యీ విధమైన శ్రమలే నెరవేర్చబడు
తున్నవి గనుక మీరు విశ్వాసమందు స్థిరులై దానికి
యెదిరించండి. అయితే క్రీస్తు యేసుయందు మన ౧౦
లను తన నిత్యమహిమ కొరకు పిలిచిన సర్వకృప
గల దేవుడు కొంత మట్టుకు శ్రమపడిన మిమ్మును
సంపూర్ణులగా చేసి స్థిరపరిచి బలపరిచి స్థాపించు
ను. మహిమయున్ను బలమున్ను యుగయుగముల ౧౧
పర్యంతమున్ను ఆయనపై యున్నవి. ఆమేన్.

మిమ్మును బోధించుటకున్ను మీరు దేని యందు ౧౨
నిలిచియుందురో అది దేవుని సత్యకృప యని
సాక్ష్యమిచ్చుటకున్ను మీకు నమ్మకమైన సహో
దరుడని నేను వూహించే సిల్వానుచేత (పంపుటకు)
కొద్దిగా వ్రాసి యున్నాను.

బబులోనులో మీవలె యేర్పరచబడినదిన్ని నా ౧౩
కుమారుడైన మార్కున్ను మిమ్మును కౌగిలింతురు.
ప్రేమగల ముద్దుతో ఒకని ఒకడు కౌగిలించండి. ౧౪
క్రీస్తు యేసు యందున్న మీకందరికిన్ని నెమ్మది
వుండును గాక. ఆమేన్.

THE SECOND EPISTLE OF PETER.

అపొస్తలుడైన

# పేతురు వ్రాసిన రెండవ పత్రము.

## ౧ పర్వము.

యేసుక్రీస్తు దాసుడున్ను అపొస్తలుడున్నైన
సుమెయోను పేతురు మన దేవుడున్ను రక్షకుడు
న్నైన యేసుక్రీస్తు నీతిమత్వమందు మావలె మిక్కిలీ
విలువైన విశ్వాసము పొందిన వారికి—
౨ దేవుని గురించినదిన్ని మన ప్రభువైన యేసును
గురించినదిన్నైన తెలివి యందు మీకు కృపయు
౩ న్ను సమాధానమున్ను విస్తరించును గాక. మహిమ
వల్లనున్ను సమర్థత వల్లనున్ను మనలను పిలిచిన వాని
గూర్చిన తెలివి చేతను ఆయన దైవశక్తి జీవమున
కున్ను సుభక్తికిన్ని కావలసిన వాటినన్నిటినిన్ని
౪ మనకు దయచేసినందున మీరు ఆశ వల్ల లోక
మందున్న భ్రష్టత్వమును తప్పించుకొని వీటివల్ల
దేవ స్వభావమందు పాలివారై యుండే నిమిత్తము
ఆయన ఆ (మహిమ సమర్థతల) వల్ల మనకు అత్య
ధికమైనవిన్ని అమూల్యమైనవిన్నైన వాగ్దత్తములు
౫ అనుగ్రహించి యున్నాడు. అయితే అందుచేత
నున్ను మీరు సమస్త జాగ్రత పెట్టి మీ విశ్వాస
ముతో దృఢమతియున్ను దృఢమతితో జ్ఞానము
న్ను జ్ఞానముతో ఆత్మస్వాధీనతయున్ను ఆత్మస్వాధీన
౬ తతో సహనమున్ను సహనముతో సుభక్తిన్ని సుభ
౭ క్తితో సహోదర ప్రేమయున్ను సహోదర
౮ ప్రేమతో దయయున్ను సమకూర్చండి. యెం
దుకంటే యివి మీకు కలిగి విస్తరిస్తూ వుంటే మన
ప్రభువైన యేసుక్రీస్తును గురించిన జ్ఞాన విషయమై
మీరు సోమరివారైనా నిష్ఫలులైనా కాకుండా
౯ చేసును. యెందుకంటే యివి యెవనికి వుండవో
వాడు గుడ్డివాడున్ను దూరదృష్టిలేని వాడున్నై
యుండి తన పూర్వపాపముల పరిశుద్ధిని మరిచెను.

కాబట్టి సహోదరులారా విశేషముగా మీ ౧౦
పిలుపునున్ను యేర్పాటునున్ను స్థిరపరుచుకొను
టకు జాగ్రతపడండి యెందుకంటే మీరు వీటిని
చేస్తూ యెప్పుడున్ను తప్పిపోరు. యెందుకంటే ౧౧
మన ప్రభువున్ను రక్షకుడున్నైన యేసు క్రీస్తు
నిత్య రాజ్యములో ఆలాగు ప్రవేశము మీకు అధి
కముగా అనుగ్రహించబడును. కాబట్టి మీరు ౧౨
తెలుసుకొని ప్రస్తుత సత్యమందు స్థిరపరచబడిన
ప్పటికిన్ని వీటిని గూర్చి యెల్లప్పుడున్ను మీకు
జ్ఞాపకము చేయుటకు అజాగ్రతగా వుండను. మ ౧౩
రిన్ని నేను యీ గుడారములో వున్నంత కాలము
జ్ఞాపకము చేయుటవల్ల మిమ్మను రేపుట న్యాయ
మని యెంచుకొంటున్నాను యెందుకంటే మన ౧౪
ప్రభువైన యేసుక్రీస్తు నాకు సూచించిన ప్రకార
మున్ను నా గుడారము విడిచిపెట్టుట తటస్థమై
యున్నదని యెరుగుదును. అయితే నా బహిర్గమ ౧౫
నమైన* తర్వాత మీరు నిత్యమున్ను కూడా వీటిని
జ్ఞాపకము చేసుకొనే కొరకు జాగ్రతపడుదును.
యెందుకంటే చమత్కారముగా కల్పించబడిన కథ ౧౬
లను అనుసరించిన వారముకాక ఆయన మాహా
త్మ్యమును చూచిన వారమై మన ప్రభువైన యేసు
క్రీస్తు శక్తిన్ని రాకడనున్ను మీకు తెలిపితిమి.
యెందుకంటే—ఈయన ప్రియుడైన నా కుమారుడు ౧౭
యీయనయందు నేను ఆనందిస్తున్నానసే శబ్దము
ఆయనకు మహా దివ్య మహిమలోనుంచి తేబడి
తండ్రియైన దేవుని వల్ల ఘనమున్ను మహిమయు
న్ను ఆయన పొందినప్పుడు మేము ఆ పరిశుద్ధ పర్వ ౧౮
తము మీద ఆయనతో కూడా వుండి ఆ శబ్దము
ఆకాశమునుంచి తేబడుట వింటిమి. మరిన్ని ౧౯
ప్రవచన వాక్యము మరీ స్థిరమైనదై మనకు కలిగి

* లేక, నేను బయివెళ్లిన.

యున్నది. తెల్లవారే పర్యంతమున్ను వేకువ చుక్క
మీ హృదయముల మీద వుదయించే పర్యంతము
న్ను ఆ వాక్యమును చీకటి గల చోటున వెలు
గిచ్చే దీపమని లక్ష్యపెట్టుట మీకు యుక్తముగా
౨౦ వున్నది. అయితే లేఖనములో యే ప్రవచనము
న్ను వొకడు స్వతాత్పర్యము చెప్పుటవల్ల కలుగ
౨౧ దని* మొదట గ్రహించుకొన వలెను. యెందు
కంటే ప్రవచనము యెప్పుడైనా మనుష్యుని యిచ్ఛ
వల్ల తేబడ లేదు అయితే దేవుని పరిశుద్ధమనుష్యు
లు పరిశుద్ధాత్మవల్ల నడిపించబడి పలికిరి.

## ౨ పర్వము.

అయితే అబద్ధికులైన ప్రవక్తలున్ను ప్రజలలో
వుండిరి. ఆలాగు మీలోనున్ను అబద్ధికులైన బో
ధకులు వుందురు. వారు నాశము చేసే మతభేద
ములను రహస్యముగా ప్రవేశపెట్టి తమ్మును కొనిన
వాడు యజమానుడని † వొప్పుకొనక తమకు తామే
౨ తటస్థమైన నాశము కలుగజేసుకొందురు. మరిన్ని
అనేకులు వారి కామాతురత్వములను‡ వెంబడింతు
రు. వారి ద్వారా సత్యమార్గము దూషించబడును.
౩ అధికలోభిత్వమువల్ల వారు కల్పనా వాక్యములతో
మిమ్మును వర్తకము చేసుకొందురు. అయితే
వారికి పూర్వమునుంచి విధించబడిన తీర్పు ఆల
౪ స్యము చేయదు వారి నాశము నిద్రపోదు. యెం
దుకంటే దేవుడు పాపము చేసిన దూతలను వదలక
వారిని నరకములో వేసి అంధకారపు సంకెళ్లలో
న్యాయపు తీర్పు పర్యంతము కావలిలో వుంచ
౫ బడుటకు అప్పగించెను. మరిన్ని ఆయన పాత
లోకమును వదలక నీతిమత్వమును ప్రకటించిన
నోవహునున్ను మరి యేడుగురినిన్ని కాపాడి భక్తి
హీనుల లోకము మీదికి ప్రళయము రాజేసెను.
౬ మరిన్ని సొదొమ గొమొర్ర అనే పట్టణములను
బూడిదె చేసి నాశమునకు వాటిని విధించి భక్తిహీ
నులై యుండబోయే వారికి సాదృశ్యముగా వాటిని
౭ వుంచినప్పుడు ఆయన దుర్మార్గుల నడువడియొక్క
కామాతురమువల్ల ప్రయాసపడిన నీతిగల లోతును
౮ తప్పించెను. యెందుకంటే ఆ నీతిమంతుడు వారి
మధ్యను కాపురముండి చూపువల్లనున్ను వినికిడివల్ల
నున్ను వారి అక్రమమైన క్రియల చేత దినదిన
మున్ను తన న్యాయమైన ప్రాణమును బాధపరుచు
౯ కొంటూ వుండెను. కాబట్టి భక్తి గలవారిని శోధ
నలోనుంచి తప్పించుటకున్ను న్యాయపు తీర్పు
దినము పర్యంతము దండించబడే అన్యాయస్థుల
నున్ను విశేషముగా మాంసము చొప్పున మాలిన్య ౧౦
దురాశలో నడుచుకొంటూ ప్రభుత్వమును వుపే
క్షించే వారినిన్ని కావలిలో వుంచుటకున్ను ప్ర
భువు తెలివి గలవాడై యున్నాడు. వీరు దుడు
కువారై స్వేచ్ఛాసక్తులై మాన్యతలను దూషించు
టకు భయపడని వారై యున్నారు. అయితే ౧౧
బలిమి యందున్ను శక్తి యందున్ను మరీ అధికులై
యున్న దూతలు ప్రభువు యెదుట వారికి విరోధ
ముగా దూషణ తీర్పు చేయరు. వీరైతే వేటకో ౧౨
రకున్ను నాశము కొరకున్ను పుట్టి స్వభావము
చొప్పున బుద్ధి లేని జంతువుల వలె తమకు తెలియ
బడని వాటియందు దూషిస్తూ తమ నాశనములో
కేవలము నశించి పోదురు. యేలాగంటే వారు ౧౩
దుర్నీతి జీతము పుచ్చుకొందురు. పగటి భోగ
వృత్తి ఆనందమని యెంచుకొందురు వారు మచ్చ
లున్ను నింద్యములున్నైన్ని మీ విందులకు వస్తూ తమ
మాయలలో భోగవృత్తి పొందుతున్నారు. వారు ౧౪
వ్యభిచారిణితో నిండుకొని పాపము మానని కన్ను
లు గలవారై యుండి అస్థిరములైన ప్రాణములను
మరులు కొల్పుతూ లోభిత్వమందు సాధకము చేయ
బడే హృదయము గలవారై శాపసంతానమై తిన్నని
మార్గము విడిచి బోసొరు కుమారుడైన బలయ ౧౫
ముయొక్క మార్గము పట్టి వెంబడించి తోవతప్పి
పోయిరి. ఇతడు దుర్నీతి జీతము ప్రేమించెను ౧౬
అయితే తన స్వకీయమైన అక్రమమువల్ల నింద
పొందెను. యేలాగంటే నోరులేని వాహనప
శువు మనుష్యుని శబ్దముతో వుచ్చరించి ఆ ప్రవక్త
యొక్క పరవశత్వము నిషేధించెను. వీరు నీళ్లు ౧౭
లేని నూతులున్ను తుఫానుచేత కొట్టబడుతూ వుండే
మేఘములున్నైన్ని యున్నారు. వారి కొరకు చీకటి
యొక్క మబ్బు నిరంతరమున్ను నిలువబడి యున్నది.
యెందుకంటే వారు శూన్యపు డంబమైన వాటిని ౧౮
పలుకుతూ తప్పితమందు నడిచేవారిని దాదాపుగా
§ తప్పించుకొనిన వారిని మాంసపు దురాశలలో
కామప్రవర్తనలవల్ల మరులుకొల్పుతున్నారు. యే ౧౯
లాగంటే వారికి స్వాతంత్ర్యమును వాగ్దత్తముచేస్తూ
వారు తామే చెడుతనమునకు దాసులై యున్నారు.
యెందుకంటే వొకడు దేనికి‖ లోకువ చేయబ
డునో దానికి అతడు దాసుడై యున్నాడు. యెం ౨౦
దుకంటే వారు ప్రభువున్ను రక్షకుడున్నైన యేసు

* లేక, తన అర్థము విప్పి చెప్పదని. † లేక, కొనిన యజమానుని. ‡ కొన్ని ప్రతులలో, నాశ
కరమైన వాటిని. § కొన్ని ప్రతులలో, కేవలము. ‖ లేక, దేనివల్ల జయించబడునో.

క్రీస్తు తెలివి చేతను యీ లోక మాలిన్యములను
తప్పించుకొనినప్పటికిన్ని వారు తిరిగీ వాటిలో
చిక్కుబడి లోకువ చేయబడితే వారి కడవరివి మొ
౨౧ దటివాటి కంటే మరీ చెడ్డవై యుండును. యెందు
కంటే వారు నీతి మార్గమును తెలుసుకొని వారికి
అప్పగించబడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుంచి తొలిగి
పోవుట కంటే ఆ మార్గము తెలియకనే వుండుట
౨౨ వారికి మంచిది. అయితే—దాని స్వంతమైన
వాంతి తట్టు తిరిగిన కుక్క—కడుగబడి బురదలో
దొర్లే చోటుకు తిరిగిన పంది యనే నిజమైన
సామితె వారికి సంభవించెను.

## 3 పర్వము.

౧-౨ ప్రియులారా యిప్పుడు యీ రెండో వుత్తరము
మీకు వ్రాస్తున్నాను. పరిశుద్ధ ప్రవక్తలవల్ల పూ
ర్వమందు పలుకబడిన మాటలనున్ను ప్రభువైన రక్ష
కుని అపొస్తలులమైన మా యొక్క ఆజ్ఞనున్ను మీరు
జ్ఞాపకము చేసుకొనే కొరకు యీ వుత్తరములవల్ల
నిర్మలమైన మీ మనస్సులను జ్ఞాపకము చేసి రేపుతు
౩ న్నాను. మొదట మీరు తెలుసుకొనేది యేదం
టే దినముల అంతమందు అపహాసకులు వచ్చి తమ
స్వకీయ దురాశల చొప్పున నడుచుకొంటూ—
౪ ఆయన రాకడ విషయమైన వాగ్దత్తము యెక్కడ
యెందుకంటే పితృలు నిద్రించినది మొదలుకొని
సమస్తమున్ను సృష్టి ఆరంభమునుంచి యీలాగే
౫ నిలిచి యున్నదని చెప్పుదురు యెందుకంటే వారు
పూర్వమునుంచి ఆకాశములున్ను నీళ్లనుంచిన్ని నీళ్ల
వల్లనున్ను సమకూర్చబడిన భూమిన్ని దేవుని వాక్య
మువల్ల కలిగెనని జ్ఞాపకమందు వుంచుకొనరు.
౬ వాటివల్ల అప్పుడున్న లోకము నీళ్ల వరదవల్ల ముం
౭ చబడి నశించెను. అయితే యిప్పుడున్న ఆకాశ
ములున్ను భూమిన్ని ఆయన వాక్యమువల్ల కూడ
బెట్టబడి భక్తిలేని మనుష్యుల నాశమున్ను న్యాయపు
తీర్పున్ను వుండే దినము వరకు అగ్ని కొరకు నిలువ
౮ బడి యున్నవి. అయితే ప్రియులారా యీ
వొక సంగతి మరిచిపోకండి యేదంటే ప్రభువు
దృష్టికి వొక దినము వెయి సంవత్సరముల వలెను
న్ను వెయి సంవత్సరములు వొక దినము వలెనున్ను
౯ వున్నవి. కొందరు ఆలస్యమని యెంచుకొన్నట్టు
ప్రభువు తన వాగ్దత్తమును గూర్చి ఆలస్యము
చేయడు. అయితే మనస్సు తిప్పుకొనే కొరకు
అందరికిన్ని సమయము దొరుకుటకేగాని యెవడు
న్ను నశించుటకు యిచ్ఛయించక మన యెడల దీర్ఘ
శాంతము గలవాడై యున్నాడు. అయితే ప్రభు ౧౦
వు దినము రాత్రి దొంగ వలె వచ్చును. అందులో
ఆకాశము పెద్ద ధ్వనితో గతించిపోవును భూత
ములు రవులుతూ కరిగించబడును. భూమిన్ని
దాని మీద వున్న పనులున్ను కాల్చివేయబడును.
కాబట్టి యివి యన్నిన్ని విడిపోతున్నవి గనుక ౧౧
మీరు పరిశుద్ధమైన ప్రవర్తనలలోనున్ను నానా ౧౨
భక్తులలోనున్ను దేవుని దినము వచ్చుట కొరకు కని
పెట్టుతూ దాని త్వరపెట్టుతూ యెటువంటివారై
యుండ వలెను. యెందుకంటే దానివల్ల ఆకా
శము రవులుతూ విడిపోవును. భూతములు కాల్చ ౧౩
బడి కరుగును అయితే మనము ఆయన వాగ్దత్తము
చొప్పున నీతిమత్వము కాపురమున్న కొత్త ఆకాశ
ముల కొరకున్ను కొత్త భూమి కొరకున్ను కనిపెట్టు
తున్నాము. కాబట్టి ప్రియులారా వాటి కొరకు ౧౪
మీరు కనిపెట్టుతున్నారు గనుక సమాధానమందు
ఆయనకు నిష్కళంకులుగానున్ను నిర్దోషులుగాను
న్ను అగుపడే కొరకు జాగ్రతపడి మన ప్రభువు ౧౫
యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచు
కొనండి. ఆలాగున మా ప్రియ సహోదరుడైన ౧౬
పౌలున్ను తనకు యివ్వబడిన జ్ఞానము చొప్పున
తన వుత్తరములన్నిటిలోనున్ను వీటిని గూర్చి పలు
కుతూ వున్న ప్రకారము మీకు వ్రాసెను వాటిలో
కొన్ని గ్రహించుటకు కఠినమైనవి వీటిని విద్యా
హీనులున్ను అస్థిరులున్ను యితర లేఖనములను
వలెనున్ను తమ స్వకీయ నాశమునకు అపార్థము
చేస్తున్నారు.
కాబట్టి ప్రియులారా మీరు వీటిని ముందు ౧౭
తెలుసుకొంటిరి గనుక మీరున్ను అన్యాయస్థుల
తప్పితమువల్ల తొలిగించబడి మీ స్వకీయ స్థిరత
నుంచి పడిపోకుండా కాచుకొని యుండండి అ ౧౮
యితే మన ప్రభువైన యేసు క్రీస్తనే రక్షకుని
జ్ఞానమందున్ను కృప యందున్ను అభివృద్ధి పొం
దండి. ఆయనకు మహిమ యిప్పుడున్ను నిత్య
దినము వరకున్ను వుండును గాక. ఆమేన్.

# THE FIRST EPISTLE OF JOHN.

అపొస్తలైన

# యోహాను మొదటి వుత్తరము.

## ౧ పర్వము.

ఆదినుంచి యేమి వుండెనో మేము యేది విం
టిమో మా కన్నులతో యేది చూచితిమో యేది
నిదానించితిమో మా చేతులు యేది ముట్టెనో
౨ జీవముయొక్క వాక్యమును గూర్చి—జీవము కను
పరచబడెను సుమండి తండ్రియొద్ద వుండి మాకు
కనుపరచబడిన ఆ నిత్యజీవమును మేము చూచి
౩ సాక్ష్యమిస్తూ మీకు తెలుపుతున్నాము—మీకున్ను
మాతో సహవాసము కలిగే నిమిత్తను మేము యేది
చూచి విని యున్నామో దాని మీకు తెలుపుతు
౪ న్నాము. అదిన్ని గాక మా సహవాసము తండ్రి
తోనున్ను ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో
నున్ను కలిగి యున్నది. మీ సంతోషము పరి
పూర్ణమయే నిమిత్తము వీటిని మీకు వ్రాస్తున్నాము.
౫ మరిన్ని మేము ఆయనవల్ల విని మీకు తెలిపే
వర్తమానము యేదంటే—దేవుడు వెలుగై యు
౬ న్నాడు ఆయన యందు యే చీకటిన్ని లేదు. ఆయ
నతో సహవాసము గల వారమని అనుకొని చీక
టిలో నడిచినట్టయితే అబద్ధమాడి సత్య ప్రకార
౭ ము జరిగించక వుందుము. అయితే ఆయన వెలు
గులోవున్న ప్రకారము మనము వెలుగులో నడిచి
నట్టయితే అన్యోన్య సహవాసము గలవారమవు
దుము మరిన్ని ఆయన కుమారుడైన యేసు క్రీస్తు
రక్తము మనలను సమస్త పాపములనుంచిన్ని పవి
౮ త్రము చేస్తున్నది. మనము పాపము లేని వార
మని అనుకొంటే మనలను మనమే మోసపుచ్చు
౯ కొందుము సత్యము మన యందు లేదు. మన
పాపములను వొప్పుకొంటే ఆయన మన పాపము
లను క్షమించి సమస్త దుర్నీతినుంచిన్ని మనలను
పవిత్రము చేయుటకు న్యాయస్థుడున్ను నమ్మతగిన
౧౦ వాడున్నై యున్నాడు. మనము పాపము చేయ
లేదని అనుకొంటే ఆయనను అబద్ధికుని చేతుము
ఆయన వాక్యము మన యందు వుండదు.

## ౨ పర్వము.

నా పిల్లలారా మీరు పాపము చేయక వుండే ౧
కొరకు వీటిని మీకు వ్రాస్తున్నాను. యెవడైనా
పాపము చేసియుంటే న్యాయస్థుడైన యేసుక్రీస్త
నే సహాయకుడు తండ్రియొద్ద మనకు కలిగి యు
న్నాడు ఆయనే మన పాపముల కొరకు ప్రాయ ౨
శ్చిత్తమై యున్నాడు అయితే మన వాటి కొరకే
కాకుండా సర్వలోకముయొక్క పాపముల కొ
రకున్ను.
మరిన్ని మనము ఆయన ఆజ్ఞలను గైకొన్నట్ట ౩
యితే ఆయనను యెరిగి యున్నామని దీని వల్ల
యెరుగుదుము. ఆయనను యెరిగి యున్నామని ౪
చెప్పి ఆయన ఆజ్ఞలను గైకొనని వాడు అబద్ధికుడు
వాని యందు సత్యము లేదు. అయితే ఆయన ౫
వాక్యము చొప్పున యెవడు జరిగించునో వాని
యందు దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణము
చేయబడి యున్నది. మనము ఆయన యందు
వున్నామని దీనివల్ల యెరుగుదుము. ఆయన యం ౬
దు నిలిచి యున్నానని చెప్పే వాడు ఆయన యే
లాగు నడుచుకొనెనో ఆలాగే తానున్ను నడుచు
కొన వలెను.
ప్రియులారా మొదటినుంచి మీకు కలిగి యు ౭
న్న పాత ఆజ్ఞనేగాని నేను కొత్త ఆజ్ఞను మీకు
వ్రాయ లేదు. ఈ పాత ఆజ్ఞ మీరు మొదటి
నుంచి వినిన వాక్యమై యున్నది. మరిన్ని కొత్త
ఆజ్ఞను మీకు వ్రాస్తున్నాను. ఈ సంగతి ఆయన ౮
యందున్ను మీ యందున్ను సత్యమైయున్నది
యెందుకంటే చీకటి గతించి నిజమైన వెలుగు
యిప్పుడు ప్రకాశిస్తున్నది.

౯ వెలుగులో వున్నానని చెప్పి తన సహోదరుని
ద్వేషించే వాడు యిదివరకు చీకటిలో వున్నాడు.
౧౦ తన సహోదరుని ప్రేమించేవాడు వెలుగులో
నిలుస్తున్నాడు అతని యందు ఆతంకపరిచేది యే
౧౧ దిన్ని లేదు. అయితే తన సహోదరుని ద్వేషించే
వాడు చీకటిలో వుండి చీకటిలో నడుస్తున్నాడు.
చీకటి అతని కండ్లకు అంధత్వము చేసెను గనుక
తాను యెక్కడికి పోవుటయున్ను యెరుగడు.
౧౨ పిల్లలారా ఆయన నామము నిమిత్తము మీ పాప
ములు క్షమించబడినందున మీకు వ్రాస్తున్నాను.
౧౩ తండ్రులారా మొదటినుంచి యున్న ఆయనను
తెలుసుకొంటిరి గనుక మీకు వ్రాస్తున్నాను. పడు
చువారలారా దుష్టుని జయించితిరి గనుక మీకు
వ్రాస్తున్నాను. చిన్నవారలారా తండ్రిని తెలు
సుకొంటిరి గనుక మీకు వ్రాస్తున్నాను.
౧౪ తండ్రులారా మొదటినుంచి యున్న ఆయనను
తెలుసుకొంటిరి గనుక మీకు వ్రాసితిని. పడు
చువారలారా మీరు బలవంతులై యున్నారు దేవుని
వాక్యము మీ యందు నిలుస్తున్నది దుష్టుని జయిం
చితిరి గనుక మీకు వ్రాసితిని.
౧౫ ఈ లోకమునైనా లోకములో వున్న వాటి
నైనా ప్రేమించకండి యెవడైనా లోకము ప్రే
మించినట్టయితే తండ్రి ప్రేమ అతని యందు లేదు
౧౬ యెందుకంటే లోకములో వున్నదంతా అనగా
మాంసపు ఆశయున్ను కన్నుల ఆశయున్ను జీవపు
డంబమున్ను తండ్రినుంచి కావు అయితే లోకము
౧౭ నుంచే. లోకమున్ను దాని ఆశయున్ను గతిం
చును అయితే దేవుని యిష్టమైనది చేసేవాడు నిరం
తరమున్ను నిలుకడగా వుండును.
౧౮ చిన్న వారలారా యిది కడవరి గడియ. క్రీస్తు
విరోధి వచ్చునని వింటిరి గదా యిప్పుడున్ను అనే
కులైన క్రీస్తు విరోధులు వున్నారు. ఇది కడవరి
౧౯ గడియయని దీనివల్ల తెలుసుకొంటున్నాము. మన
లోనుంచి వారు బయిలు వెళ్లిరి అయితే మన సం
బంధులు కారు యెందుకంటే వారు మన సంబంధు
లైతే మనతో కూడా నిలిచియుందురు గదా. అయి
తే వారందరు మన సంబంధులు కారని కనుపరచ
౨౦ బడే కొరకు బయిలు వెళ్లిరి. అయితే మీకు పరిశు
ద్ధునివల్ల అభిషేకము పొంది సమస్తమున్ను యెరుగు
౨౧ దురు. మీరు సత్యమును యెరగరని కాదు గాని
మీరు దానిన్ని యే అబద్ధమున్ను సత్యమునుంచి
కాదనిన్ని యెరిగినందున మీకు వ్రాసియున్నాను.
యేసు క్రీస్తని వొప్పుకొనని వాడు గాక యెవడు ౨౨
అబద్ధికుడై యున్నాడు. తండ్రినిన్ని కుమారు
నిన్ని వొప్పుకొనక వుండే వాడు క్రీస్తు విరోధియై
యున్నాడు. కుమారుని వొప్పుకొనని ప్రతివా ౨౩
డున్ను తండ్రిన్ని లేకుండా వున్నాడు. కుమా
రుని వొప్పుకొనే వాడు తండ్రిన్ని గలవాడై యు
న్నాడు.
కాబట్టి మీరయితే మొదటినుంచి దేని వింటిరో ౨౪
అది మీయందు నిలువనివ్వండి. మీరు మొదటి
నుంచి విన్నది మీ యందు నిలిచి యుంటే మీరు
కూడా కుమారుని యందున్ను తండ్రియందున్ను
నిలుతురు. మరిన్ని నిత్యజీవమిత్తునని ఆయనే ౨౫
మనకు చేసిన వాగ్దత్తము యిదే. మిమ్మును మోస ౨౬
పరిచే వారిని గూర్చి వీటిని మీకు వ్రాసి యు
న్నాను. మరిన్ని మీరు ఆయనవల్ల పొందిన అభి ౨౭
షేకము మీ యందు నిలుస్తున్నది. యెవడున్ను
మీకు బోధించుట మీకు అక్కర లేదు. అయితే
ఆ యభిషేకమే అన్నిటిని గూర్చిన్ని మీకు బో
ధిస్తున్నది. అది సత్యమై యున్నది. అది అబ
ద్ధము కాదు గనుక మీకు బోధించిన ప్రకారము
దాని యందు నిలువండి.
కాబట్టి పిల్లలారా ఆయన కనుపరచ బడేట ౨౮
ప్పుడు మనము ధైర్యము తెచ్చుకొని ఆయన వచ్చు
టయందు ఆయన యెదుటనుంచి సిగ్గుపడక వుండే
కొరకు ఆయన యందు నిలువండి.
ఆయన నీతిమంతుడని మీకు తెలిసి యుంటే ౨౯
నీతి చేసే ప్రతివాడున్ను ఆయనవల్ల పుట్టి యు
న్నాడని మీరు యెరుగుదురు.

## ౩ పర్వము.

మనము దేవుని పిల్లలమని పిలువబడుటకు తండ్రి ౧
మన యందు యెటువంటి ప్రేమ వుంచెనో చూ
డండి. ఇందువల్ల లోకము ఆయనను తెలుసుకొన
లేదు గనుక మనలను తెలుసుకొనదు. ప్రియులారా ౨
యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము.
మనము యేమవుదుమో అది యింకా కనబడ లేదు
అయితే (అది*) కనుపరచబడేటప్పుడు ఆయన
వున్న ప్రకారము ఆయనను చూతుము గనుక ఆయ
నను పోలి యుందుమని యెరుగుదుము. మరిన్ని ౩
ఆయన యందు యీ నిరీక్షణ కలిగిన ప్రతివాడు
న్ను ఆయన పవిత్రుడై యున్న ప్రకారము తన్ను
పవిత్రము చేసుకొనును. పాపము చేసే ప్రతివా ౪
డున్ను ఆజ్ఞాతిక్రమము చేస్తున్నాడు. మరిన్ని

* లేక, ఆయన.

౫ ఆజ్ఞాతిక్రమమే పాపము. ఆయన మన పాపము
లను పరిహరించుటకు కనుపరచ బడెనని మీకు
తెలుసును. ఆయనయందు పాపమేమిన్ని లేదు.
౬ అయన యందు నిలిచేవాడెవడున్ను పాపము చేయ
డు. పాపము చేసే వాడెవడున్ను ఆయనను చూడ
లేదు ఆయనను తెలుసుకొన లేదు.

౭ పిల్లలారా యెవడున్ను మిమ్మను మోసపరచనివ్వ
కండి ఆయన నీతిమంతుడై యున్న ప్రకారము
౮ నీతి చేసే ప్రతివాడున్ను నీతిమంతుడు. పాపము
చేసే వాడు సైతాను సంబంధియై* యున్నాడు
యెందుకంటే సైతాను మొదటినుంచి పాపము చేస్తు
న్నది. ఇందు నిమిత్తము అనగా సైతాను క్రియ
లను లయపరుచుటకు దేవుని కుమారుడు కనుపరచ
౯ బడెను. దేవుని వల్ల పుట్టించబడిన ప్రతి వాడు
న్ను పాపము చేయడు యెందుకంటే ఆయన బీజ
ము ఆయన యందు నిలుచును. ఆయన దేవుని
వల్ల పుట్టి యున్నాడు గనుక పాపము చేయ లేదు.
౧౦ దీనివల్ల దేవుని పిల్లలున్ను సైతాను పిల్లలున్ను
తేటపడుదురు నీతి ప్రవర్తనలేని వాడున్ను తన
సహోదరుని ప్రేమించని వాడున్ను దేవుని సం
౧౧ బంధులు* కారు. యెందుకంటే మొదటినుంచి
మీరు వినిన వర్తమానము యేదంటే—మనము
౧౨ ఒకని ఒకడు ప్రేమించ వలెననేదే. కయీను
దుష్టుని సంబంధియై* తన సహోదరుని చంపిన
ప్రకారము కాదు. ఆయనను యెందుకు చంపెను.
యెందుకంటే అతని క్రియలు చెడ్డవిన్ని అతని
౧౩ సహోదరునివి నీతి గలవిన్నై యుండెను. నా
సహోదరులారా లోకము మిమ్మను ద్వేషించినట్ట
౧౪ యితే ఆశ్చర్యపడకండి. మనము సహోదరు
లను ప్రేమిస్తున్నాము గనుక మరణమునుంచి జీవ
మునకు దాటి యున్నామని యెరుగుదుము. తన
సహోదరుని ప్రేమించని వాడు మరణమందు
౧౫ నిలుస్తున్నాడు. తన సహోదరుని ద్వేషించే
వాడు నరహంతకుడై యున్నాడు. యే నరహంత
కుని యందున్ను నిత్యజీవము నిలువదని మీరు
యెరుగుదురు.
౧౬ ఆయన మన కొరకు తన ప్రాణము పెట్టెను
గనుక యిందువల్లనే ప్రేమను తెలుసుకొంటిమి.
మనమున్ను సహోదరుల కొరకు మన ప్రాణము
౧౭ లను పెట్టుటకు బాధ్యపడి యున్నాము. అయితే
యీ లోకపు జీవనము గల వాడై తన సహోద
రునికి లేమి కలుగుట చూచిన్ని అతని విషయమై
తన హృదయమును మూసుకొనేవానిలో దేవుని
ప్రేమ యేలాగు నిలుచును. నా పిల్లలారా మాట ౧౮
తోనైనా నాలుకతోనైనా కాదు అయితే క్రియ
తోనున్ను సత్యముతోనున్ను ప్రేమింతము.
ఇందువల్ల మనము సత్య సంబంధులమని యె ౧౯
రిగి ఆయన యెదుట మన హృదయములను దృఢ
పరుచుకొందుము యెందుకంటే (మన) హృదయ ౨౦
ము మన యందు దోషారోపణ చేస్తే దేవుడు మన
హృదయము కంటే అధికుడై సమస్తమున్ను యెరిగి
యున్నాడని (యెరుగుదుము.) ప్రియులారా మన ౨౧
హృదయము మన యందు దోషారోపణ చేయక
పోతే దేవుని యెదుట ధైర్యము గలవారమై యుం
దుము. మరిన్ని మనము ఆయన ఆజ్ఞలను గైకొం ౨౨
టూ ఆయన దృష్టికి యిష్టమైన వాటిని చేస్తూ
వున్నందున మనము యేమి అడుగుదుమో దాని
ఆయనవల్ల పొందుతున్నాము. ఆయన ఆజ్ఞ యే ౨౩
దంటే ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమం
దు విశ్వాసముంచి ఆయన మనకు యిచ్చిన ఆజ్ఞా
ప్రకారముగా ఒకని ఒకడు ప్రేమించ వలెన
నేదే. ఆయన ఆజ్ఞలను గైకొనే వాడు ఆయన ౨౪
యందున్ను ఆయన వాని యందున్ను నిలుతురు.
ఆయన మనలో నిలుస్తున్నాడని దీనివల్ల అనగా
ఆయన మనకు యిచ్చిన ఆత్మవల్ల తెలుసుకొంటు
న్నాము.

## ౪ పర్వము.

ప్రియులారా ప్రతి ఆత్మను నమ్మక దేవుని సం ౧
బంధమైనవో కావో ఆత్మలను పరీక్షించండి యెం
దుకంటే అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోకి
బయిలువెళ్లిరి. దేవుని ఆత్మను దీనివల్ల మీరు యె ౨
రుగుదురు. మాంసధారియై వచ్చిన యేసుక్రీస్తును
ఒప్పుకొనే ప్రతి ఆత్మయున్ను దేవుని సంబంధమై
నది. మాంసధారియై వచ్చిన యేసుక్రీస్తును ఒప్పు ౩
కొనని ప్రతి ఆత్మయున్ను దేవుని సంబంధమైనది
కాదు. మరిన్ని వచ్చునని మీరు వినినటువంటిన్ని
యిప్పుడున్ను లోకములో వున్నటువంటిన్ని క్రీస్తు
విరోధి (ఆత్మ) యిదే.
పిల్లలారా మీరు దేవుని సంబంధులై* యుండి ౪
వారిని జయించితిరి యెందుకంటే మీలో వున్న
వాడు లోకములో వున్న వానికంటే గొప్ప వాడై
యున్నాడు. వారు లోక సంబంధులై* యు ౫
న్నారు గనుక లోక సంబంధమైనవి మాట్లాడు
దురు. లోకము వారి మాట వినును. మనము ౬

* లేక, సంతానమై.

దేవుని సంబంధులమై* యున్నాము. దేవుని యె
రిగిన వారు మన (మాట) విందురు. దేవుని సం
బంధి* కాని వాడు మన (మాట) వినడు. దీనివల్ల
సత్యపు ఆత్మనున్ను మోసపు ఆత్మనున్ను యెరుగు
దుము.

౭ ప్రియులారా మనము వొకని వొకడు ప్రేమిం
తము యెందుకంటే ప్రేమ దేవుని సంబంధమై
యున్నది. ప్రేమించే ప్రతివాడున్ను దేవునివల్ల
౮ పుట్టి దేవుని తెలుసుకొంటున్నాడు. ప్రేమిం
చని వాడు దేవుని యెరుగడు యెందుకంటే
౯ దేవుడు ప్రేమయై యున్నాడు. మనము ఆయన
వల్ల జీవించేకొరకు దేవుడు జనితైకుడైన† తన కుమా
రుని లోకములోకి పంపెను గనుక దేవుడు మన
౧౦ యందు వుంచిన ప్రేమ దీనివల్ల కనుబడెను. యే
మంటే మనము దేవుని ప్రేమించితిమని కాదు
ఆయన మనలను ప్రేమించి తన కుమారుని మన
పాపములను గురించి ప్రాయశ్చిత్తముగా పంపెను
౧౧ గనుక దీనిలో ప్రేమ యున్నది. ప్రియులారా
దేవుడు మనలను యీలాగు ప్రేమించినట్టయితే
మనమున్ను వొకని వొకడు ప్రేమించుటకు బాధ్య
౧౨ పడి యున్నాము. యెవడున్ను దేవుని యెప్పు
డైనా చూడ లేదు. మనము వొకని వొకడు ప్రే
మించినట్టయితే దేవుడు మన యందు నిలుస్తున్నా
డు ఆయన ప్రేమ మన యందు సంపూర్తి చేయ
౧౩ బడి యున్నది. ఆయన మనకు తన ఆత్మలో
(పాలు) దయచేసెను గనుక మనము ఆయన యం
దున్ను ఆయన మన యందున్ను నిలుస్తున్నామని
దీనివల్ల తెలుసుకొంటున్నాము.

౧౪ మరిన్ని తండ్రి లోకరక్షకునిగా కుమారుని
పంపెనని మనము చూచి సాక్ష్యమిస్తున్నాము.
౧౫ యేసు దేవుని కుమారుడని యెవడు వొప్పుకొనునో
దేవుడు వాని యందున్ను వాడు దేవుని యందున్ను
౧౬ నిలుస్తున్నారు. మరిన్ని దేవుడు మన యందు
వుంచే ప్రేమను మనము యెరిగి నమ్మి యున్నాము.
దేవుడు ప్రేమయై యున్నాడు. ప్రేమ యందు
నిలిచే వాడు దేవుని యందున్ను దేవుడు వాని
౧౭ యందున్ను నిలుస్తున్నారు. న్యాయపు తీర్పు
దినమందు మనకు ధైర్యము కలిగే నిమిత్తము దీని
యందు మనతో ప్రేమ పరిపూర్ణము చేయబడి
యున్నది యెందుకంటే ఆయన యేలాగు వున్నా
డో ఆలాగే మనమున్ను యీ లోకములో వున్నా
౧౮ ము. భయము ప్రేమలో వుండదు అయితే పరి
పూర్ణ ప్రేమ భయమును బయటికి వెళ్లగొట్టును
యెందుకంటే భయము శిక్ష కలది. భయపడే
వాడు ప్రేమవిషయమై పరిపూర్ణము చేయబడి
యుండలేదు. ఆయన మొదట మనలను ప్రేమిం ౧౯
చెను గనుక మనము ఆయనను ప్రేమిస్తున్నాము.
దేవుని ప్రేమిస్తున్నానని యెవడైనా అను ౨౦
కొని తన సహోదరుని ద్వేషించితే అబద్ధికుడై
యున్నాడు యెందుకంటే తాను చూచిన తన
సహోదరుని ప్రేమించని వాడు తాను చూడని
దేవుని యేలాగు ప్రేమించ గలడు. ఈ ఆజ్ఞను ౨౧
మనము ఆయనవల్ల పొంది యున్నాము యేదంటే—
దేవుని ప్రేమించే వాడు తన సహోదరునిన్ని
ప్రేమించ వలెననేదే.

## ౫ పర్వము.

యేసు క్రీస్తై యున్నాడని నమ్మే ప్రతివాడు ౧
న్ను దేవునివల్ల పుట్టియున్నాడు. పుట్టించిన వాని
ప్రేమించే ప్రతివాడున్ను ఆయనవల్ల పుట్టిన
వానిన్ని ప్రేమించును. మనము దేవుని ప్రేమించి ౨
ఆయన ఆజ్ఞలను గైకొనేటప్పుడు దీనివల్ల దేవుని
పిల్లలను ప్రేమిస్తున్నామని యెరుగుదుము యెందు ౩
కంటే మనము ఆయన ఆజ్ఞలను గైకొనుటనేది
దేవుని ప్రేమయై యున్నది. ఆయన ఆజ్ఞలు భార
మైనవి కావు యెందుకంటే దేవునివల్ల పుట్టించ ౪
బడినదంతా లోకమును జయిస్తున్నది. అది అన
గా మన విశ్వాసము లోకమును జయించే విజ
యమై యున్నది. యేసు దేవుని కుమారుడని ౫
నమ్మేవాడు గాక లోకమును జయించే వాడు
యెవడు.

నీళ్లవల్లనున్ను రక్తమువల్లనున్ను—నీళ్ల వల్ల మాత్ర ౬-౭
మే కాక నీళ్ల వల్లనున్ను రక్తమువల్లనున్ను వచ్చిన
వాడు యీయనే అనగా యేసు క్రీస్తు. మరిన్ని
సాక్ష్యమిచ్చేది ఆత్మ యెందుకంటే ఆత్మ సత్యమై
యున్నది యెందుకంటే ఆకాశమందు సాక్ష్యమిచ్చే
ముగ్గురు వున్నారు వారెవరంటే తండ్రిన్ని వాక్య
మున్ను పరిశుద్ధాత్మయున్ను యీ ముగ్గురు యేకము
గా వున్నారు. భూమి మీద సాక్ష్యమిచ్చే వారు ౮
ముగ్గురు వున్నారు (వారెవరంటే) ఆత్మయున్ను నీళ్లు
న్ను రక్తమున్ను. యీ ముగ్గురున్ను యేకీభవిస్తు
న్నారు. మనము మనుష్యుల సాక్ష్యము అంగీకరిం ౯
చితే దేవుని సాక్ష్యము మరీ గొప్పదై యున్నది
యెందుకంటే దేవుడు తన కుమారుని గూర్చి

* లేక, సంతానమై. † అనగా, వొక్కడే పుట్టిన.

౧౦ చెప్పిన సాక్ష్యము యిదే. దేవుని కుమారుని యందు
విశ్వాసముంచే వానికి తనలో యీ సాక్ష్యము
కలిగి యున్నది. దేవుని విశ్వసించని వాడు ఆయ
నను అబద్ధికుని చేసెను యెందుకంటే దేవుడు
తన కుమారుని గురించి చెప్పిన సాక్ష్యము విశ్వ
౧౧ సించ లేదు ఆ సాక్ష్యము యేదంటే—దేవుడు
మనకు నిత్యజీవమును దయచేసెననేదే. ఈ జీవము
౧౨ ఆయన కుమారుని యందు వున్నది. కుమారుడు
యెవనికి కలిగి యున్నాడో వానికి ఆ జీవము
కలిగి యున్నది. దేవుని కుమారుడు యెవనికి
కలగడో వానికి జీవము కలుగదు.

౧౩ దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచే
మీకు నిత్య జీవము కలిగి యున్నదని మీరు యెరిగే
నిమిత్తమున్ను దేవుని కుమారుని నామమందు విశ్వా
సముంచే నిమిత్తమున్ను వీటిని మీకు వ్రాసి యు
౧౪ న్నాను. మనము ఆయన యిష్టప్రకారము యేదై
నా అడిగితే ఆయన మన మనవి వింటున్నాడు
గనుక యిదే ఆయనను గురించి మనకు కలిగిన
౧౫ ధైర్యమై యున్నది. మరిన్ని మనము యేమి అడి
గినా ఆయన మన మనవి వింటున్నాడని మనము
యెరిగి యుంటే మనము ఆయనను అడిగేవి మనకు
కలిగి యున్నవని యెరుగుదుము. ఎవడైనా తన ౧౬
సహోదరుడు మరణార్థము కాని పాపము చేయు
ట చూచేటప్పుడు అతడు అడిగి అతనికి (అనగా)
మరణార్థము కాని పాపము చేసే వారికి జీవము
దయ చేసును. మరణార్థమైన పాపమున్నది.
దాని గూర్చి వేడుకొన వలెనని నేను చెప్పలేదు.
సకల దుర్నీతియున్ను పాపమైయున్నది అయితే ౧౭
మరణార్థము కాని పాపము వున్నది.

దేవునివల్ల పుట్టిన వాడైనవాడున్ను పాపము చేయ ౧౮
డని యెరుగుదుము అయితే దేవునివల్ల పుట్టినవాడు
తన్ను తాను కాపాడుకొంటున్నాడు. అప్పుడు ౧౯
ఆ దుష్టుడు అతని ముట్టడు. మనము దేవుని సం
బంధులమై * యున్నామనిన్ని సర్వలోకమున్ను
దుష్టుని యందు పడి యున్నదనిన్ని యెరుగుదుము.
అయితే మనము సత్యవంతుని తెలుసుకొనేకొరకు ౨౦
దేవుని కుమారుడు వచ్చి మనకు జ్ఞానము యిచ్చె
నని యెరిగి యున్నాము. సత్యవంతుని యందు—
ఆయన కుమారుడైన యేసు క్రీస్తు యందు వున్నా
ము. ఈయనే నిజమైన దేవుడున్ను నిత్యజీవ
మున్ను యున్నాడు. పిల్లలారా విగ్రహములకు ౨౧
దూరస్థులై యుండండి.

* లేక, సంతానమై.

# THE SECOND EPISTLE OF JOHN.

అపొస్తలుడైన

# యోహాను రెండవ పత్రము.

పెద్దవాడు మనలో నిలిచి మనతో యెల్లప్పు
౨ డున్ను వుండగల సత్యము కొరకు నేనున్ను నేను
మాత్రమే కాకుండా సత్యము యెరిగిన వారంద
రున్ను సత్యమందు ప్రేమించేటటువంటి యేర్పర
౩ చబడిన కురియకున్ను* ఆమె పిల్లలకున్ను—మీకు
తండ్రియైన దేవునివల్లనున్ను తండ్రి కుమారుడైన
యేసు క్రీస్తనే ప్రభువువల్లనున్ను సత్య ప్రేమల
యందు దయయున్ను కనికరమున్ను సమాధానము
న్ను కలుగును.
౪ మనము తండ్రివల్ల ఆజ్ఞను పొందిన ప్రకారము
నీ పిల్లలైన వారు కొందరు సత్యమందు నడుచుట
౫ చూచి మిక్కిలి సంతోషించితిని. కాగా కురి
యా * మనము ఒకని ఒకడు ప్రేమించవలెనని
మాకు మొదటినుంచి కలిగిన ఆజ్ఞనే గాని కొత్త
దాని నీకు వ్రాస్తూవున్నట్టు కాదని నిన్ను బతిమా
౬ లుకొంటున్నాను. మనము ఆయన ఆజ్ఞల ప్రకా
రము నడువ వలెననేది ప్రేమయై యున్నది. మీరు
మొదటినుంచి వినిన ప్రకారము దానిలో నడువ
వలెననే ఆజ్ఞ యిదే.
౭ యేసు క్రీస్తు మాంసధారియై వచ్చుట ఒప్పు
కొనని అనేక వంచకులు లోకమందు ప్రవేశించిరి.
ఇతడు వంచకుడున్ను క్రీస్తు విరోధిన్నై యున్నా
డు కాబట్టి మనము జరిగించిన వాటిని పోగొట్టు ౮
కొనక పరిపూర్ణ ఫలము పొందేకొరకు జాగ్ర
తగా చూచుకొనండి. అతిక్రమించి క్రీస్తు బోధ ౯
యందు నిలువని ప్రతివాడున్ను దేవుడు లేనివాడు.
క్రీస్తు బోధయందు నిలిచే వాడు తండ్రి యున్ను
కుమారుడున్ను గలవాడై యున్నాడు. యెవడైనా ౧౦
మీ యొద్దికి వచ్చి యీ బోధను తేకుంటే యిం
ట్లోకి అతని చేర్చుకొన వద్దు—శుభమవును గాక
అని అతనితో చెప్పవద్దు. యెందుకంటే శుభమ ౧౧
వును గాక అని అతనితో చెప్పేవాడు అతని దుష్ట
క్రియలలో పాలివాడై యున్నాడు.

మీకు వ్రాయుటకు అనేక సంగతులు కలవు ౧౨
అయితే సిరాతోనున్ను కాగితముతోనున్ను (వ్రా
యుటకు) నాకు మనస్సులేదు యెందుకంటే మన
సంతోషము సరిపూర్ణమయే కొరకు మీ యొద్దికి
వచ్చి ముఖాముఖిగా మాట్లాడుటకు నిరీక్షిస్తున్నా
ను. యేర్పరచబడిన నీ సహోదరి పిల్లలు నిన్ను ౧౩
కాగిలింతురు.

* లేక, దొరసానికిన్ని.

# THE THIRD EPISTLE OF JOHN.

అపొస్తలైన

# యోహాను మూడో పత్రరము.

పెద్దవాడనైన నేను నిజమందు ప్రేమించే
ప్రియుడైన గాయియుకు—
౨ ప్రియుడా నీ ప్రాణము వర్ధిల్లే ప్రకారము
అన్నిటిలోనున్ను నీవు వర్ధిల్లి ఆరోగ్యముగా
౩ వుండవలెనని ప్రార్థిస్తున్నాను* యెందుకంటే నీవు
సత్యమందు నడిచే ప్రకారము సహోదరులు
వచ్చి నీ సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు
౪ మిక్కిలీ సంతోషించితిని. నా పిల్లలు సత్యమందు
నడుస్తున్నారని వినుటకంటే నాకు అధిక సంతో
షము లేదు.

౫ ప్రియుడా నీవు సహోదరులకున్ను అతిథుల
కున్ను యేమి జరిగింతువో దాని నమ్మకముగా చేస్తు
౬ న్నావు. వీరు సంఘము యెదుట నీ ప్రేమను
గూర్చి సాక్ష్యమిచ్చిరి. దేవునికి తగినట్టు వీరిని
౭ సాగనంపుటవల్ల యుక్తముగా చేతువు. యెందు
కంటే వారు [ఆయన] నామము నిమిత్తము బయలు
దేరి అన్యజనులవల్ల యేమిన్ని పుచ్చుకొన లేదు.
౮ కాబట్టి మనము సత్యమునకు సహాయకులమయే†
కొరకు అటువంటి వారిని చేర్చుకొనుటకు బాధ్య
పడి యున్నాము.

౯ నేను సంఘమునకు వ్రాసితిని అయితే వారి
లో ప్రధానత్వము కోరే దియొత్రెఫే మమ్మును
చేర్చుకొనడు. అందుచేతను అతడు మమ్మును ౧౦
గూర్చి చెడ్డ మాటలను వదరుతూ అది చాలునని
అనుకొనక తాను సహోదరులను చేర్చుకొనక
(చేర్చుకొనుటకు) మనస్సు గలవారిని ఆతంకపరిచి
సంఘములోనుంచి వెలివేస్తున్నాడు గనుక నేను
వచ్చినట్టయితే అతడు చేసే అతని క్రియలను జ్ఞాప
కము చేసుకొందును.‡

ప్రియుడా మేలునే గాని కీడును అనుసరించ ౧౧
కుము. మేలు చేసేవాడు దేవునినుంచి యున్నా
డు. కీడు చేసేవాడు దేవుని చూడ లేదు.

దేమేత్రి అందరివల్లనున్ను సత్యమువల్లనున్ను ౧౨
సాక్ష్యము పొంది యున్నాడు. అయితే మేము
న్ను సాక్ష్యమిస్తున్నాము. మా సాక్ష్యము నిజమై
యున్నదని మీరు యెరుగుదురు.

నేను వ్రాయుటకు అనేకమైనవి వుండెను ౧౩
అయితే సిరాతోనున్ను కలముతోనున్ను నీకు వ్రా
యుటకు నాకు మనస్సు లేదు. అయితే నేను
శీఘ్రముగా నిన్ను చూచుటకు నిరీక్షిస్తున్నాను.
అప్పుడు ముఖాముఖిని మాట్లాడుదము. నీకు ౧౪
సమాధానమవును గాక. స్నేహితులు నిన్ను కౌగి
లింతురు. స్నేహితులను పేరు పేరు వరసను
కౌగిలించుము.

---

* లేక, కోరుతున్నాను. † లేక, తోటిపనివారమయే. ‡ లేక, చేయుదును.

# THE EPISTLE OF JUDE.

## అపొస్తలైన

# యూదా పత్రము.

యేసు క్రీస్తు సేవకుడున్ను యాకోబు సహో
దరుడున్నైన యూదా తండ్రియైన దేవునివల్ల పరి
శుద్ధపరచబడినటువంటిన్ని యేసు క్రీస్తువల్ల కాపా
౨ డబడినటువంటిన్ని పిలువబడినవారికి—మీకు కని
కరమున్ను సమాధానమున్ను ప్రేమయున్ను విస్త
రించును గాక.

౩ ప్రియులారా సాధారణ రక్షణమును గూర్చి
మీకు వ్రాయుటకు నేను పూర్ణ జాగ్రతపడిన
ప్పుడు పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన
విశ్వాసము కొరకు మీరు మిక్కిలీ పోరాడ వలె
నని బోధించుటకు మీకు వ్రాయ వలసిన అవస
౪ రము నాకు కలిగెను. యెందుకంటే పూర్వకాల
మందు ఈ శిక్షావిధికి ముందు వ్రాయబడిన కొం
దరు మనుష్యులు రహస్యముగా జారి ప్రవేశించిరి.
వీరు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతుర
త్వమునకు దుర్వినియోగపరుస్తూ మన అద్వితీయ
నాథుడైన దేవునిన్ని మన ప్రభువైన యేసు క్రీస్తు
నున్ను ఒప్పుకొనరు.

౫ అయితే ప్రభువు ప్రజలను ఐగుప్తు దేశములో
నుంచి రక్షించి రెండో మారు నమ్మని వారిని నాశ
ము చేసెనని మీరు ఒకసారే యెరిగినప్పటికిన్ని
దీని మీకు జ్ఞాపకము చేయుటకు నాకు మనస్సు
౬ కలదు. మరిన్ని తమ ప్రధానత్వము నిలుపుకొనక
స్వనివాసస్థలము విడిచిన దూతలను మహా దినము
యొక్క తీర్పు పర్యంతము అంధకారమసే నిత్య
౭ మైన సంకెళ్లలో నిలిపెను. అటువలె సొదొమ
యున్ను గొమొర్రాయున్ను వాటి చుట్టు వున్న
పట్టణములున్ను వారితో సమానరీతిగా వ్యభిచరి
స్తూ పరమాంసము వెంట పోయినందున నిత్యమైన
అగ్నిలో న్యాయశిక్షను అనుభవిస్తూ దృష్టాంతము
గా పెట్టబడెను.

అయినప్పటికిన్ని కలలు కనే వీరున్ను ఆలాగు ౮
మాంసమును అపవిత్ర పరుస్తూ ప్రభుత్వమును నిరా
కరిస్తూ అధికారులను దూషిస్తున్నారు. అయితే ౯
మీఖాయేలనే ప్రధాన దూత సైతానుతో పోరాడి
మోశే శరీరమును గూర్చి వాదించినప్పుడు దూ
షణ తీర్పు చేయుటకు తెగించక—ప్రభువు నిన్ను
గద్దించును గాక అని చెప్పెను. అయితే వీరు
తాము యెరుగని వాటిని దూషిస్తున్నారు. అయితే ౧౦
బుద్ధి లేని జంతువుల వలె వారు వేటిని స్వాభా
వికముగా యెరుగుదురో వాటిలో తమ్ముతామే
చెరుపుకొందురు. వారికి శ్రమ! యెందుకంటే ౧౧
వారు కయీను మార్గమున పోయిరి. జీతముకొ
రకు బలాము తప్పితమున ఆతురముగా పరిగెత్తిరి.
కోరెయొక్క తిరుగుబాటున నశించిరి.

వీరు నిర్భయముగా సుభోజనము చేస్తూ తమ్ము ౧౨
తామే మేపుకొంటూ మీ ప్రేమ విందులలో
మెట్టలై * యున్నారు. వాయువులచేత యిటు
అటు కొట్టబడే నిర్జల మేఘములున్ను ఫలములు
రాలినవిన్ని ఫలములు లేనివిన్ని రెండు రెట్లు చచ్చి
నవిన్ని వేళ్లతో పెల్లగించబడినవిన్నైన చెట్లున్ను ౧౩
నురుగువలె తమ అవమానమును వెళ్లకక్కే సముద్ర
ప్రచండ తరంగములున్ను తిరిగే నక్షత్రములున్నై
యున్నారు. వీరి కొరకు చీకటియొక్క మబ్బు
నిరంతరమున్ను నిలుపబడి యున్నది.

మరిన్ని ఆదాము మొదలుకొని యేడవ వాడైన ౧౪
ఎనోఖున్ను వీరిని గూర్చి ప్రవచించి—యిదుగో ౧౫
అందరికిన్ని న్యాయపు తీర్పు చేయుటకున్ను వారి
లో భక్తిహీనులందరున్ను భక్తిహీనముగా చేసిన

* లేక, మచ్చలై.

తమ భక్తిహీనత క్రియలన్నిటిని గూర్చిన్ని భక్తిలేని
పాపులు తనకు విరోధముగా పలికిన కఠినమైన
అన్నిటిని గూర్చిన్ని వారి మీద దోషస్థాపన చేయు
టకున్ను ప్రభువు తన పరిశుద్ధుల అయుతములతో
౧౬ వచ్చెనని చెప్పెను. వీరు మూలిగేవారున్ను సణి
గేవారున్ను తమ ఆశల చొప్పున నడిచే వారున్నై
యున్నారు. వారి నోరు బహుగా వుబ్బిన వా
టిని పలుకుతున్నది. లాభము నిమిత్తము మను
ష్యులను స్తుతిస్తున్నారు.
౧౭ అయితే ప్రియులారా కడవరి కాలములో భక్తి
లేని తమ ఆశలచొప్పున నడిచే పరిహాసకులు వుం
౧౮ దురని మన ప్రభువైన యేసు క్రీస్తు అపొస్తలుల
వల్ల పూర్వము మీతో చెప్పబడిన మాటలను
౧౯ మీరు జ్ఞాపకము చేసుకొనండి. వీరు తమ్మును
తాము వేరు చేసుకొని యింద్రియాసక్తులున్ను ఆత్మ
లేనివారున్నై యున్నారు.
౨౦ అయితే ప్రియులారా మీరు మీ అతిపరిశుద్ధ
మైన విశ్వాసము మీద అభివృద్ధి కలుగ చేసుకొం
టూ పరిశుద్ధాత్మవల్ల ప్రార్థిస్తూ దేవుని ప్రేమలో
మిమ్మును నిలుపుకొని నిత్య జీవార్థముగా మన ౨౧
ప్రభువైన యేసు క్రీస్తు కనికరము నిమిత్తము కని
పెట్టుతూ వుండండి.

మరిన్ని భేదముచేసి కొందరి మీద కరుణించి ౨౨
కొందరిని అగ్నిలోనుంచి లాగి మాంసపు మచ్చలు ౨౩
గల వస్త్రమున్ను ద్వేషించి భయమువల్ల రక్షిం
చండి.

అయితే పడకుండా మిమ్మును కాపాడుటకున్ను ౨౪
తన మహిమ సముఖమందు అధిక సంతోషముతో
మిమ్మును నిర్దోషులగా నిలుపుటకున్ను శక్తిమంతు ౨౫
నికి అనగా మన రక్షకుడగు అద్వితీయుడైన జ్ఞాన
ముగల దేవునికి ఘనమున్ను మహిమయున్ను పరా
క్రమమున్ను అధికారమున్ను యిప్పుడున్ను సర్వ
యుగములకున్ను కలుగును గాక. ఆమేన్.

# THE REVELATION OF JESUS CHRIST.

# యోహాను యొక్క ప్రత్యక్షీకరణము.

## ౧ పర్వము.

యేసు క్రీస్తు ప్రత్యక్షీకరణము—యేమంటే
త్వరగా జరగవలసిన వాటిని దేవుడు తన సేవకులకు
అగుపరిచే కొరకు ఆయనకు యిచ్చినది. ఆయన
పంపి తన దూతవల్ల తన సేవకుడైన యోహానుకు
౨ సూచించెను. ఇతడు దేవుని వాక్యమును గురిం
చిన్ని యేసు క్రీస్తుయొక్క సాక్ష్యమును గురించిన్ని
తాను చూచిన వాటినన్నిటిని గురించిన్ని సాక్ష్య
౩ మిచ్చెను. ఈ ప్రవచనపు మాటలను చదువు
కొనే వాడున్ను వినేవారున్ను యిందులో వ్రాయ
బడిన వాటిని గైకొనే వారున్ను శుభవంతులు
యెందుకంటే కాలము సమీపమై యున్నది.
౪ యోహాను అసియలో వున్న యేడు సంఘము
౫ లకు—వుంటున్నటువంటిన్ని వుండినటువంటిన్ని వస్తు
న్నటువంటిన్ని ఆయననుంచిన్ని ఆయన సింహాసన
ము యెదుట వున్న యేడు ఆత్మలనుంచిన్ని నమ్మక
మైన సాక్షియున్ను చనిపోయిన వారి (లోనుంచి)
మొదట పుట్టిన వాడున్ను భూరాజులకు అధిపతి
యున్నైన యేసు క్రీస్తునుంచిన్ని మీకు కృపయు
౬ న్ను సమాధానమున్ను కలుగునుగాక. మనలను
ప్రేమించి మన పాపములనుంచి మనలను తన రక్త
ముతో కడిగినటువంటిన్ని మనలను తన తండ్రియైన
దేవునికి రాజ్యము అనగా యాజకులగా చేసినటు
వంటిన్ని ఆయనకు మహిమయున్ను బలమున్ను
యుగయుగములకున్ను కలుగునుగాక. ఆమేన్.
౭ ఇదుగో ఆయన మేఘములతో వస్తున్నాడు. ప్రతి
నేత్రమున్ను ఆయనను పొడిచిన వారున్ను ఆయ
నను చూతురు. భూమియొక్క వంశములన్నీ ఆ
యన నిమిత్తము అంగలార్చును. అవును ఆమేన్.
౮ వుంటున్నటువంటిన్ని వుండినటువంటిన్ని వస్తు
న్నటువంటిన్ని సర్వశక్తిగల ప్రభువు—నేనే అల్ఫా
నున్ను ఓమెగనున్ను ఆదియున్ను అంతమున్నై
యున్నానని చెప్పుతున్నాడు.
౯ మీ సహోదరుడున్నై యేసు క్రీస్తుయొక్క శ్రమ
యందున్ను రాజ్యమందున్ను ఓర్పుయందున్ను
పాలు పుచ్చుకొని యున్న యోహానననే నేను
దేవుని వాక్యము కొరకున్ను యేసు క్రీస్తు సాక్ష్య
ము కొరకున్ను పత్మ అనే ద్వీపములో వుంటిని.
ప్రభువు యొక్క దినమందు ఆత్మయందుండి— ౧౦
నేను అల్ఫానున్ను ఒమెగనున్ను ఆదియున్ను అం ౧౧
తమున్ను అయియున్నానని నీవు చూచే వా
టిని వొక పుస్తకమందు వ్రాసి అసియలోవున్న
యేడు సంఘములకు అనగా ఎఫెసుకున్ను స్ముర్న
కున్ను పెరగాముకున్ను థుయతైరకున్ను సర్దీ
కున్ను ఫిలదెల్ఫియకున్ను లవొదికైకున్ను పంపుమ
నిన్ని చెప్పే బూరగయొక్క ధ్వనివలె గొప్పశబ్ద
మును నా వెనుక వింటిని.
అప్పుడు నాతో పలుకుతూ వున్న శబ్దమును ౧౨
చూచుటకు తిరిగితిని. తిరిగి యేడు బంగారపు దీప ౧౩
స్తంభములన్ను ఆ యేడు దీపస్తంభముల మధ్యను
పాదముల మట్టుకైన వస్త్రము ధరించుకొని రొమ్ముకు
బంగారపు దట్టి కట్టుకొన్న మనుష్య కుమారుని
పోలిన వొకని చూస్తిని. అయితే ఆయన తలయు ౧౪
న్ను వెంట్రుకలున్ను తెల్లని బొచ్చువలె హిమమంత
తెల్లనివై యుండెను. ఆయన కన్నులు అగ్ని జ్వాల ౧౫
వంటివిన్ని ఆయన పాదములు కొలిమిలో కాలేటట్టు
మెరిసే కంచును పోలినవిన్నై యుండెను. మరిన్ని
ఆయన శబ్దము అనేక జలముల ధ్వని వలె వుండె
ను. ఆయన యేడు నక్షత్రములను తన కుడి చేత ౧౬
పట్టుకొని యుండెను. ఆయన నోటి నుంచి
వాడియైన రెండంచులు గల ఖడ్గము బయిలువెళ్లుతూ
వుండెను. ఆయన ముఖము తన బలముతో ప్రకా
శించే సూర్యుని వలె వుండెను.
ఆయనను చూచినప్పుడు నేను చచ్చిన వాని ౧౭
వలె ఆయన పాదముల యొద్ద పడితిని. అప్పుడు
ఆయన తన కుడి చెయ్యి నా మీద వుంచి నాతో
చెప్పినదేమంటే—భయపడకుము నేను మొదటి
వాడనున్ను కడపటి వాడనున్ను జీవించే వాడ

౧౮ నున్నై యున్నాను. చనిపోయి యుంటిని అయితే
యిదుగో యుగయుగములకున్ను జీవిస్తున్నాను.
మరిన్ని అదృశ్యలోకము యొక్కయున్ను మరణము
యొక్కయున్ను తాళపు చెవులు నాకు కలవు.
౧౯ కాబట్టి నీవు చూచిన వాటినిన్ని వున్న వాటినిన్ని
౨౦ వీటి తరువాత కలుగబోయే వాటినిన్ని (అనగా)
నా కుడిచేతి మీద నీవు చూచిన యేడు నక్షత్ర
ముల మర్మమునున్ను యేడు బంగారపు దీపస్తంభము
లనున్ను వ్రాయుము. ఆ యేడు నక్షత్రములు
యేడు సంఘముల దూతలై యున్నవి. నీవు చూ
చిన ఆ యేడు దీపస్తంభములు యేడు సంఘములై
యున్నవి.

## ౨ పర్వము.

ఎఫెసులో వున్న సంఘముయొక్క దూతకు
వ్రాయుము—యేడు నక్షత్రములను తన కుడిచేత
పట్టుకొని యేడు బంగారపు దీపస్తంభముల మధ్యను
౨ నడుస్తూ వున్న వాడు చెప్పేవి యేవంటే నీ క్రియ
లనున్ను నీ కష్టమునున్ను నీ ఓర్పునున్ను నీవు
దుష్టులను సహించలేక వుండుటనున్ను నేను యెరు
గుదును. అపొస్తలులుకాక తాము అపొస్తలుల
మని చెప్పుకొనే వారిని శోధించి వారు అబద్ధికులని
౩ తెలుసుకొంటివి. సహించి ఓర్పు కలిగి నా
నామము కొరకు ప్రయాసపడి అలసటపడక వున్నా
౪ వు. అయినప్పటికిన్ని నీవు నీ మొదటి ప్రేమను
౫ వదిలితివని నాకు నీ మీద విరోధము కలదు. కా
బట్టి యెక్కడనుంచి పడియున్నావో అది జ్ఞాప
కము చేసుకొని మనస్సు తిప్పుకొని ఆ మొదటి
క్రియలను జరిగించుము. లేకపోతే నీవు మనస్సు
తిప్పుకొనని పక్షమందు నేను నీ యొద్దికి త్వరగా
వచ్చి నీ దీపస్తంభమును దాని చోటునుంచి యెత్తి
౬ వేతును. అయితే నీకు వున్నది యేదంటే నీవు
నీకొలాయితుల క్రియలను ద్వేషిస్తున్నావు వీటిని
నేనున్ను ద్వేషిస్తున్నాను.
౭ చెవిగల వాడు ఆత్మ సంఘములతో చెప్పేదాని
వినును గాక. జయించే వానికి నా దేవుని పర
దైసు మధ్యను వున్న జీవవృక్షముయొక్క (ఫల
ములు) తినుటకు యిత్తును.
౮ మరిన్ని స్మర్నయందున్న సంఘముయొక్క దూ
తకు వ్రాయుము—మొదటి వాడున్ను కడపటి వా
డున్ను చనిపోయి జీవించిన వాడునైన్న వాడు
౯ చెప్పేవి యేవంటే-నీ క్రియలనున్ను నీ శ్రమనున్ను
దరిద్రతనున్ను, అయితే నీవు ధనవంతుడవు, తమ్మును
తామే యూదులమని చెప్పుకొని యూదులు కాక
సైతాను సునగోగై యున్న వారి దూషణనున్ను
నేను యెరుగుదును. నీవు పొందబోయే శ్రమ ౧౦
లకు యెంత మాత్రమున్ను భయపడకుము. ఇదు
గో మీరు శోధించబడే కొరకు పిశాచము మీలో
కొందరిని చెరసాలలో వేయ బోతున్నది. మీకు
పది దినముల శ్రమ కలుగును. నీవు మరణ పర్యం
తమున్ను నమ్మకముగా వుండుము అప్పుడు నేను
నీకు జీవపు కిరీటము యిత్తును.
చెవి గల వాడు ఆత్మ సంఘములతో చెప్పే ౧౧
దాని వినునుగాక. జయించే వాడు రెండవ మర
ణమువల్ల హాని పొందడు.
మరిన్ని పెర్గమములో వున్న సంఘముయొక్క ౧౨
దూతకు వ్రాయుము—వాడియైన రెండంచుల ఖడ్గ
ము గలవాడు చెప్పేవి యేవంటే నీ క్రియలనున్ను
నీవు యెక్కడ కాపురమున్నావో అదిన్ని నేను యె ౧౩
రుగుదును అనగా సైతాను సింహాసనమున్నచోటే.
మరిన్ని నా నామమును పట్టుకొంటున్నావు. మీ
మధ్యను సైతాను నివసించే చోట చంపబడిన అం
తిప యనే నా నమ్మకమైన సాక్షి దినములలోనున్ను
నీవు నన్ను గూర్చిన * విశ్వాసము విసర్జించ లేదు.
అయినప్పటికిన్ని నాకు నీ మీద విరోధమైనవి ౧౪
కొన్ని కలవు యేవంటే ఇశ్రాయేలు పుత్రుల
యెదుట అడ్డు వేసుటకున్ను విగ్రహార్పితములను
తినుటకున్ను జారత్వము చేసుటకున్ను బలాకు
కొరకు నేర్పిన బలాముయొక్క బోధ నైకొన్న
వారు అక్కడ నీకు కలరు. ఆలాగు నీకొలా ౧౫
యితుల బోధను నైకొనే కొందరు నీకున్ను కలరు
దీని నేను ద్వేషిస్తున్నాను. మనస్సు తిప్పుకొను ౧౬
ము లేక పోతే నీ యొద్దికి త్వరగా వచ్చి నా నోటి
ఖడ్గముతో వారికి విరోధముగా యుద్ధము చేతును.
చెవి గలవాడు ఆత్మ సంఘములతో చెప్పేది ౧౭
వినును గాక. జయించే వానికైతే మరుగైన మ
న్నాలో (పాలు) తినుటకు అతనికి యిత్తును.
మరిన్ని అతనికి తెల్ల రాతినిన్ని ఆ రాతి మీద
వ్రాయబడిన కొత్త పేరునున్ను యిత్తును. ఇది
పొందేవానికే గాని మరి యెవనికిన్ని తెలియదు.
మరిన్ని థుయతైరలో వున్న సంఘము యొక్క ౧౮
దూతకు వ్రాయుము. అగ్ని జ్వాలవంటి కన్ను
లున్ను మెరిసే కంచును పోలియున్న పాదములు
న్ను గల దేవుని కుమారుడు చెప్పేవి యేవంటే—
నీ క్రియలనున్ను ప్రేమనున్ను సేవనున్ను విశ్వా ౧౯

* గ్రేకులో, నాయొక్క.

సమునున్ను నీ ఓర్పునున్ను మొదటి క్రియలకంటే
యెక్కువైన నీ కడపటి క్రియలనున్ను నేను యెరు
౨౦ గుదును. అయినప్పటికిన్ని నాకు నీ మీద విరో
ధమైనవి కొన్ని కలవు యేవంటే—తన్ను తానే
ప్రవక్త్రినని చెప్పుకొనే యెజబేలనే ఆ స్త్రీకి
స్థలమిస్తున్నావు. జారత్వము చేయుటకున్ను విగ్ర
హార్పితములను తినుటకున్ను ఆమె నా సేవకులను
౨౧ బోధిస్తూ మోసపరుస్తున్నది. తన జారత్వమునుంచి
మనస్సు తిప్పుకొనుటకు నేను సమయము ఆమెకు
యిచ్చితిని అయితే ఆమె మనస్సు తిప్పుకొనలేదు.
౨౨ ఇదుగో నేను మంచము మీద ఆమెనున్ను ఆమె
తో వ్యభిచారము చేసేవారు ఆమె క్రియలనుంచి
మనస్సు తిప్పుకొనక పోతే చాలా శ్రమలో వారి
౨౩ నిన్ని పడవేతును. మరిన్ని ఆమె పిల్లలను మరణ
మువల్ల చంపుదును అప్పుడు నేనే అంతరింద్రియ
ములనున్ను హృదయములనున్ను పరిశోధించే వాడ
నని సంఘములన్నిన్ని యెరుగును. మరిన్ని మీలో
ప్రతివానికిన్ని మీ మీ క్రియల చొప్పున యి
త్తును.
౨౪ అయితే థుయతైరలో వున్న కడమ వారితో
అనగా యెవరికి యీ బోధ కలగదో యెవరు—
వారు చెప్పే ప్రకారము—సైతానుయొక్క అగా
ధములను యెరగరో ఆ మీతో నేను చెప్పేది యే
౨౫ మంటే మీ మీద మరి యే భారమునైనా వేయను
గాని మీకు కలిగిన దాని నేను వచ్చే పర్యంతము
పట్టుకొనండి.
౨౬ మరిన్ని జయించి అంతము వరకున్ను నా క్రియ
లను గైకొనే వాడెవడో వానికి ప్రజల మీద అధి
౨౭ కారము యిత్తును. ఆయన యినుప గదతో వా
రిని యేలును. కుమ్మరవాని కుండల వలె పగలగొ
ట్టబడుదురు. ఆలాగు నేనున్ను నా తండ్రినల్ల పొం
౨౮ దియున్నాను. మరిన్ని ఆయనకు వేగుచుక్కను
౨౯ దయచేతును. చెవిగలవాడు ఆత్మ సంఘములతో
చెప్పేది వినును గాక.

## 3 పర్వము.

మరిన్ని సర్దైలో వున్న సంఘముయొక్క
దూతకు వ్రాయుము—దేవుని యేడు ఆత్మలున్ను
యేడు నక్షత్రములున్ను గలవాడు చెప్పేవి యే
వంటే—నీవు జీవిస్తున్నావని పేరు పొందినప్పటి
కిన్ని చచ్చిన వాడవని నీ క్రియలను నేను యెరు
౨ గుదును. నీవు మెలకువపడి చావబోయిన కడమ
వాటిని స్థిరపరుచుము యెందుకంటే నీ క్రియలు
దేవుని యెదుట సంపూర్ణమైనవని నేను కనుగొన
లేదు. కాబట్టి నీవు యేలాగు పొందితివో యే ౩
లాగు వింటివో జ్ఞాపకము చేసుకొని వాటిని గై
కొని మనస్సు తిప్పుకొనుము. కాబట్టి నీవు మెలు
కువపడక పోతే నేను దొంగవలె నీమీదికి వత్తును
యే గడియకు నీ మీదికి వత్తునో అది నీకు తెలి
యక వుండును. అయితే సర్దైలో తమ వస్త్ర ౪
ములను మైల చేయని కొన్ని నామములు నీకు కల
వు వారు యోగ్యులై యున్నారు గనుక నాతో
కూడా తెల్లని వస్త్రములతో నడుతురు. జయిం ౫
చే వాడెవడో వాడు తెల్లని వస్త్రముల చేత అలం
కరించబడును. మరిన్ని జీవగ్రంథములో నుంచి
అతని పేరు తుడిచివేయక నా తండ్రి యెదుటను
న్ను ఆయన దూతల యెదుటనున్ను అతని పేరు
వొప్పుకొందును. చెవి గలవాడు ఆత్మ సంఘము ౬
లతో చెప్పేది వినును గాక.
మరిన్ని ఫిలదెల్ఫియలో వున్న సంఘముయొక్క ౭
దూతకు వ్రాయుము—పరిశుద్ధుడున్ను సత్యవంతు
డున్ను దావీదుయొక్క తాళపు చెవి గలవాడున్ను
యెవడైనా తీయ లేకుండా వేసేవాడున్ను యెవ
డైనా వేయ లేకుండా తీసేవాడున్నైన వాడు
చెప్పేవి యేవంటే—నీ క్రియలను నేను యెరుగు
దును. ఇదుగో తీయబడిన తలుపు నీ యెదుట ౮
వుంచి యున్నాను దాని యెవడున్ను వేయ నేరడు.
యెందుకంటే కొంచెము శక్తిగలవాడవై నా వాక్య
మును గైకొని నా నామము యెరుగనన లేదు.
ఇదుగో (యూదులు) కాని తమ్ము తాము యూదు ౯
లమని అబద్ధమాడి చెప్పుకొని సైతానుయొక్క సున
గోగులో వున్న వారిని అప్పగిస్తున్నాను. ఇదుగో
వారు వచ్చి నీ పాదముల యెదుట సాగిలపడి నేను
నీ యందు ప్రేమ వుంచితినని తెలుసుకొనేటట్టు
చేతును. నీవు నా ఓర్పు వాక్యము గైకొని ౧౦
యున్నావు గనుక భూమి యందు నివసించే వారిని
శోధించుటకు లోకమంతటి మీద రాబోయే శోధన
గడియలో నుంచి నేనున్ను నిన్ను రక్షింతును.
ఇదుగో నేను త్వరగా వస్తున్నాను. యెవడైనా ౧౧
నీ కిరీటమును పొందక వుండే కొరకు నీకు కలి
గిన దాని పట్టుకొనుము. జయించే వాడెవడో ౧౨
వాని నా దేవుని ఆలయములో స్తంభముగా చేయు
దును. ఆయన యికమీదట వెలపటికి పోడు.
మరిన్ని నా దేవుని పేరునున్ను ఆకాశములో వున్న
నా దేవుని యొద్దనుంచి దిగుతూ వున్న నూతనమైన
యెరూసలేమనగా నా దేవుని పట్టణముయొక్క
పేరునున్ను నా కొత్త పేరునున్ను ఆయన మీద

౧౩ వ్రాయుదును. చెవిగలవాడు ఆత్మ సంఘములతో
చెప్పేది వినునుగాక.
౧౪ మరిన్ని లవొదికైయలో వున్న సంఘముయొక్క
దూతకు వ్రాయుము—నమ్మకమైనటువంటిన్ని నిజ
మైనటువంటిన్ని సాక్షియున్ను దేవుని సృష్టియొక్క
ఆదియున్నైన ఆమేన్ (అనేవాడు) చెప్పేవి యే
౧౫ వంటే—నీకు చల్లనైనా వెచ్చనైనా లేదనుటకు నీ
క్రియలను నేను యెరుగుదును. నీకు చల్లనైనా
వెచ్చనైనా వుండ వలెనని కోరుతున్నాను కాబట్టి
౧౬ నీకు చల్లనైనా వెచ్చనైనా లేకుండా నీవు నులివెచ్చ
నగా వున్నావు గనుక నిన్ను నా నోట్లోనుంచి
౧౭ కక్కివేయబోతున్నాను. దౌర్భాగ్యుడవున్ను ది
క్కుమాలిన వాడవున్ను దరిద్రుడవున్ను గుడ్డివాడ
వున్ను దిగంబరుడవున్ను యుండే వాడవు నీవే
అని యెరుగక—నేను ధనవంతుడను ధనవృద్ధి చేసు
కొంటిని నాకు యేమిన్ని తక్కువ లేదని చెప్ప
౧౮ కొంటున్నావు గనుక నీవు ధనవంతుడవయే కొరకు
అగ్ని చేత శుద్ధపరచబడిన బంగారమున్ను నీవు
ధరించుకొనే కొరకున్ను నీ దిగంబరత్వపు సిగ్గు
అగుపడక వుండేకొరకున్ను తెల్లని వస్త్రములను
న్ను నీకు దృష్టి కలిగే నిమిత్తము నీ కన్నులకు అం
టించుకొనే కొరకు కలికమున్ను నా యొద్ద
౧౯ కొనుమని నీకు బుద్ధి చెప్పుతున్నాను. నేను యెవ
రిని ప్రేమింతునో వారిని గద్దించి శిక్షిస్తున్నాను
గనుక నీవు ఆసక్తిపడి మనస్సు తిప్పుకొనుము.
౨౦ ఇదుగో తలుపు యొద్ద నిలిచి కొట్టుతున్నాను యె
వడైనా నా శబ్దము విని తలుపు తీసినట్టయితే నేను
అతని యొద్ద ప్రవేశించి అతనితో నేనున్ను నాతో
అతడున్ను భోజనము చేతుము.
౨౧ నేను. జయించి నా తండ్రితో కూడా ఆయన
సింహాసనమందు యేలాగు కూచుండి యున్నానో
ఆలాగే జయించే వాడెవడో వానికి నాతో కూడా
౨౨ నా సింహాసనమందు కూచుండనిత్తును. చెవిగ
లవాడు ఆత్మ సంఘములతో చెప్పేది వినునుగాక.

## ౪ పర్వము.

వీటి తరువాత నేను చూచినప్పుడు యిదుగో
ఆకాశమందు వొక తలుపు తీయబడెను. మరిన్ని
నాతో మాట్లాడుతున్న బూరుగ ధ్వని వలె నేను
విన్న మొదటి శబ్దము—యిక్కడికి యెక్కిరమ్ము
వీటి తరువాత రాబోయే వాటిని నీకు అగుపరుతు
నని చెప్పెను. వెంటనే ఆత్మ యందు వుంటిని.
౨ అప్పుడు యిదుగో ఆకాశమందు సింహాసనము వుం
చబడెను ఆ సింహాసనము మీద వొకడు కూచుండెను. కూర్చున్న వాడు దృష్టికి వజ్ర పద్మరాగ ౩
ములనే రత్నములవలె వుండెను. దృష్టికి పచ్చవం
టిదైన యింద్ర ధనుస్సు సింహాసనము చుట్టూ వుం
డెను. ఆ సింహాసనము చుట్టూ యిరువై నాలుగు ౪
సింహాసనములు వుండెను. ఈ సింహాసనముల
మీద కూచుండే యిరువై నలుగురు పెద్దలను
చూస్తిని. వారు తెల్లని వస్త్రములు ధరించుకొ
నిరి. వారికి వారి తలల మీద బంగారపు కిరీట
ములు వుండెను. మరిన్ని ఆ సింహాసనములో ౫
నుంచి మెరుపులున్ను వురుములున్ను శబ్దములున్ను
బయిలు దేరుతున్నవి. ఆ సింహాసనము యెదుట
వెలుగుతూవున్న యేడు అగ్ని దీపములు (కలవు)
అవి దేవుని యేడు ఆత్మలై యున్నవి. మరిన్ని ఆ ౬
సింహాసనము యెదుట స్ఫటికమును పోలియున్న
గాజువంటి సముద్రము వున్నట్టు వున్నది. ఆ సిం
హాసన మధ్యనున్న ఆ సింహాసనము చుట్టూన్న
వెనుకముందు కన్నులతో నిండి యున్న నాలుగు
జీవులు వున్నవి. మొదటి జీవి సింహము వలెను ౭
న్ను రెండో జీవి దూడవలెనున్ను వున్నవి. మూ
డో జీవి మనుష్యునివలె ముఖము కలది. నా
లుగో జీవి యెగురుతున్న గద్దవలె వున్నది. మరిన్ని ౮
ఆ నాలుగు జీవులలో ప్రతిదానికిన్ని ఆరేసి రెక్క
లుకలిగెను. అవి లోపటను కన్నులతో నిండి
నవై దివా రాత్రము విశ్రాంతిపొందక—వుండిన
టువంటిన్ని వుంటున్నటునంటిన్ని వస్తున్నటువం
టిన్ని సర్వశక్తిగల దేవుడైన ప్రభువు పరిశుద్ధుడు
పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని పలుకుతున్నవి. మ ౯
రిన్ని ఆ సింహాసనము మీద కూచుండి 'యుగ
యుగములకున్ను జీవించే వానికి ఆ జీవులు మహి
మయున్ను ఘనమున్ను కృతజ్ఞతయున్ను అర్పించే ౧౦
టప్పుడు ఆ యిరువైనలుగురు పెద్దలు సింహాసనము
మీద కూచున్న వాని యెదుట సాగిలపడి యుగ
యుగములకున్ను జీవించే వానికి నమస్కారము
చేసి తమ కిరీటములను సింహాసనము యెదుట వేసి-
ప్రభువా నీవు యీ మహిమయున్ను ఘనమున్ను ౧౧
బలమున్ను పొందుటకు యోగ్యుడవై యున్నావు
యెందుకంటే నీవు అన్నిటినిన్ని సృష్టించితివి. నీ
యిష్టము కొరకు అవి యున్నవి అవి సృష్టించబడె
నని పలికిరి.

## ౫ పర్వము.

మరిన్ని లోపటనున్ను వెలపటనున్ను వ్రాయ ౧
బడి యేడు ముద్రలవల్ల ముద్రవేయబడిన వొక
పుస్తకము సింహాసనము మీద కూచున్న వాని

౨ కుడిచేతి యందు చూస్తిని. అప్పుడు ఆ పుస్త
కము తెరుచుటకున్ను దాని ముద్రలు విప్పుటకున్ను
యెవడు యోగ్యుడని బలిష్ఠుడైన దూత గొప్పశబ్ద
౩ ముతో ప్రకటించుట చూస్తిని. అయితే ఆకాశ
మందు గానీ భూమి మీద గానీ భూమి కింద
గానీ యెవనికిన్ని ఆ పుస్తకము విప్పుటకైనా దాని
౪ చూచుటకైనా శక్తి వుండ లేదు. ఆ పుస్తకము
విప్పి చదువుటకైనా దాని చూచుటకైనా యోగ్యు
డు యెవడున్ను అగుపడనందున నేను చాలా యే
౫ డ్చితిని. అప్పుడు ఆ పెద్దలలో వొకడు నాతో-
యేడవ వద్దు యిదుగో యూదా గోత్రమునుంచి
పుట్టిన సింహమున్ను దావీదు వేరు చిగురున్నైన
వాడు ఆ పుస్తకమున్ను దాని యేడు ముద్రలున్ను
౬ విడదీసుటకు జయము పొందెనని చెప్పెను. అప్పు
డు ఇదుగో సింహాసన మధ్యనున్ను నాలుగు జీవుల
మధ్యనున్ను పెద్దల మధ్యనున్ను చంపబడినదాని
వంటి గొర్రెపిల్ల నిలుచుట చూస్తిని. దానికి యేడు
కొమ్ములున్ను యేడు కన్నులున్ను వుండెను. ఇవి
భూమి యంతటి మీదికిన్ని పంపబడిన దేవుని
౭ యొక్క యేడు ఆత్మలై యున్నవి. అది వచ్చి సిం
హాసనము మీద కూర్చున్న వాని కుడిచేతిలోనుంచి
౮ ఆ పుస్తకము పుచ్చుకొనెను. అది ఆ పుస్తకము
పుచ్చుకొన్నప్పుడు ఆ నాలుగు జీవులున్ను యిరువై
నలుగురు పెద్దలున్ను ఆ గొర్రెపిల్ల యెదుట సాగిల
పడిరి. వారిలో ప్రతి వానికిన్ని వీణెలున్ను ధూప
ద్రవ్యములతో నిండియున్న సువర్ణ పాత్రలున్ను
వుండెను. అవి పరిశుద్ధుల ప్రార్థనలై యున్నవి.
౯ అప్పుడు వారు క్రొత్తపాట పాడుతూ—నీవు ఆ పుస్త
కము పట్టుకొని దాని ముద్రలు విడదీసుటకు యో
గ్యుడవు యెందుకంటే నీవు చంపబడి ప్రతి వంశ
౧౦ ములో నుంచిన్ని ప్రతి భాషలోనుంచిన్ని ప్రతి
జనములోనుంచిన్ని ప్రతి దేశములోనుంచిన్ని దేవుని
కొరకు మమ్మును నీ రక్తమువల్ల కొని మా దేవు
నికి మమ్మును రాజులముగానున్ను యాజకులముగా
మన్ను చేసితివి. మరిన్ని భూమి మీద యేలుదు
మని పలికిరి.
౧౧ మరిన్ని నేను చూచి సింహాసనమునున్ను జీవుల
నున్ను పెద్దలనున్ను చుట్టుకొని యుండే అనేకులైన
దూతల శబ్దము వింటిని. వీరి లెక్క అయుతా
యుతములున్ను సహస్ర సహస్రములున్నై యుం
౧౨ డెను. వారు—చంపబడిన గొర్రెపిల్ల బలమున్ను
ఐశ్వర్యమున్ను జ్ఞానమున్ను శక్తిన్ని ఘనమున్ను
మహిమయున్ను స్తోత్రమున్ను పొందుటకు యో
గ్యమై యున్నదని గొప్ప శబ్దముతో చెప్పుతూ
వుండిరి. మరిన్ని ఆకాశమందున్ను భూమియం ౧౩
దున్ను భూమి కిందనున్ను వున్న ప్రతి సృష్టిన్ని
సముద్రము మీదనున్నవిన్ని వాటిలోవున్న వన్ని
న్ని—సింహాసనము మీద కూర్చున్న వానికిన్ని గొర్రె
పిల్లకున్ను స్తోత్రమున్ను ఘనమున్ను మహిమయు
న్ను శక్తిన్ని యుగ యుగములకు కలుగును గాకని
చెప్పుట వింటిని.
అప్పుడు ఆ నాలుగు జీవులు—ఆమేన్ అనెను. ౧౪
మరిన్ని ఆ యిరువైనలుగురు పెద్దలు సాగిలపడి
యుగ యుగములకున్ను జీవించే వానికి నమస్క
రించిరి.

## ౬ పర్వము.

మరిన్ని ఆ గొర్రెపిల్ల ఆ ముద్రలలో వొక ౧
దాని విడదీసినప్పుడు నేను చూస్తూ ఆ నాలుగు
జీవులలో వొకటి వురుమువంటి శబ్దముతో—నీవు
వచ్చి చూడుమని పలుకుట వింటిని. నేను చూచిన
ప్పుడు యిదుగో తెల్లని గుర్రము. దాని మీద కూ ౨
చున్న వానికి విల్లు వుండెను. ఆయనకు వొక
కిరీటము యివ్వబడెను. అప్పుడు ఆయన జయి
స్తూ జయించే కొరకు బయిలు వెళ్లెను.
రెండో ముద్ర విడదీసినప్పుడు—వచ్చి చూడు ౩
మని రెండవ జీవి చెప్పుట వింటిని. అప్పుడు ౪
యెర్రనిదైన మరియొక గుర్రము బయిలు వెళ్లెను.
భూమి మీదనుంచి సమాధానము తీసి వేయుటకు
న్ను వారు వొకని వొకడు చంపే కొరకున్ను దాని
మీద కూచున్న వానికి అధికారము యివ్వబడె
ను. మరిన్ని ఆయనకు పెద్ద ఖడ్గము యివ్వబడెను.
మూడో ముద్ర విడదీసినప్పుడు—వచ్చి చూడు ౫
మని మూడవ జీవి చెప్పుట వింటిని. నేను చూచి
నప్పుడు యిదుగో నల్ల గుర్రము. దాని మీద ౬
కూర్చున్న వాని చేత త్రాసు వుండెను. అప్పుడు-
దీనారమునకు శేరు గోధుమలనిన్ని దీనారమునకు
మూడు శేర్లు యవలనిన్ని నూనెకున్ను ద్రాక్షారస
మునకున్ను హాని చేయ వద్దనిన్ని చెప్పే ఆ నాలుగు
జీవుల మధ్యను వొక శబ్దము వింటిని.
నాలుగో ముద్ర విడదీసినప్పుడు—వచ్చి చూడు ౭
మని చెప్పే నాలుగో జీవియొక్క శబ్దము వింటిని.
నేను చూచినప్పుడు యిదుగో పాండురమైన గుర్ర ౮
ము. దాని మీద కూర్చున్న వాని పేరు మరణము.
మరిన్ని అదృశ్యలోకము అతనితో వెంబడిస్తూ
వుండెను. మరిన్ని ఖడ్గము వల్లనున్ను కరువు వల్ల
నున్ను మరణము వల్లనున్ను భూమృగముల వల్లను
న్ను చంపుటకు భూమియొక్క నాలుగో భాగము
పైని అధికారము అతనికి యివ్వబడెను.

౯ అయిదో ముద్ర విడదీసినప్పుడు దేవుని వాక్య
ము కొరకున్ను వారికి కలిగిన సాక్ష్యము కొర
కున్ను చంపబడిన వారి ప్రాణములను బలిపీఠము
౧౦ కింద చూస్తిని. వారు గొప్ప శబ్దముతో—పరిశు
ద్ధుడవున్ను సత్యవంతుడవున్నైన ప్రభువా మా రక్త
నిమిత్తము యెందాకా తీర్పుచేసి భూ నివాసులను
న్యాయ శిక్ష చేయక వుందువని కంఠమెత్తి పలుకు
౧౧ తూవుండిరి. అప్పుడు తెల్లని వస్త్రములు వారి
లో ప్రతివానికిన్ని యివ్వబడెను. మరిన్ని వారి
వలె చంపబడబోయే వారి సహ సేవకులున్ను
సహోదరులున్ను సంపూర్ణులయే* పర్యంతము
యింకా కొంత కాలము నిమ్మళించవలెనని వారితో
చెప్పబడెను.
౧౨ ఆరో ముద్ర విడదీసినప్పుడు నేను చూచితిని
అప్పుడు ఇదుగో మహా భూకంపము కలిగెను.
సూర్యుడు వెంట్రుకల కంబళి వలె నలుపాయెను.
౧౩ చంద్రుడున్ను రక్తమువలె ఆయెను. పెద్ద గాలి
వల్ల అల్లాడే అంజూరపు చెట్టు దాని అకాలపు
కాయలు రాల్చే ప్రకారము ఆకాశ నక్షత్రములు
౧౪ భూమి మీద పడెను. మరిన్ని ఆకాశము చుట్ట
బడే చుట్టవలె ప్రత్యేకించబడెను ప్రతి పర్వతము
న్ను ప్రతి ద్వీపమున్ను వాటి చోట్లనుంచి కదిలిం
౧౫ చబడెను. మరిన్ని భూరాజులున్ను గొప్పవారు
న్ను ధనికులున్ను సహస్రాధిపతులున్ను బలిష్ఠులు
న్ను ప్రతి దాసుడున్ను ప్రతి స్వతంత్రుడున్ను
౧౬ కొండల గవులలోనున్ను బండల మధ్యనున్ను దాగి
కొండలతోనున్ను బండలతోనున్ను—మీరు మా
మీద పడి సింహాసనముమీద కూర్చున్న వాని
ముఖమునకున్ను గొర్రెపిల్ల కోపమునకున్ను మ
౧౭ మ్మును మరుగు చేయండి యెందుకంటే ఆయన
కోపముగల ఆ గొప్పదినము వచ్చెను. నిలువ
చాలిన వాడెవడని చెప్పుతున్నారు.

## ౭ పర్వము.

వీటి తరువాత భూమియొక్క నాలుగు దిక్కుల
యందు నలుగురు దూతలు నిలువబడుట చూస్తిని.
వారు భూమి మీదనైనా సముద్రము మీదనైనా
యే చెట్టు మీదనైనా గాలి విసరక వుండే కొరకు
భూమియొక్క నాలుగు వాయువులను పట్టుకొని
యుండిరి.
౨ మరిన్ని జీవించే దేవుని ముద్ర గల మరియొక
దూత సూర్యోదయ దిశనుంచి యెక్కుట చూచి
తిని. భూమికిన్ని సముద్రమునకున్ను హాని చేయు
టకు యెవరికి యివ్వబడెనో ఆ నలుగురు దూతల
తో ఈయన—మేము మా దేవుని సేవకులను వారి ౩
నొసళ్ల మీద ముద్రించే పర్యంతము భూమికైనా
సముద్రమునకైనా వృక్షములకైనా హాని చేయ ౪
వద్దని మహా శబ్దముతో చెప్పెను.
అప్పుడు ముద్రించబడిన వారి లెక్కను విం
టిని. ఇశ్రాయేలు పుత్రుల గోత్రములన్నిటిలో
ముద్రించబడిన వారు నూట నలుబది నాలుగు వేలు.
యూదా గోత్రములో ముద్రించబడిన వారు ౫
పన్నెండు వేలు. రూబేను గోత్రములో ముద్రించ
బడిన వారు పన్నెండువేలు. గాదు గోత్రములో
ముద్రించ బడిన వారు పన్నెండువేలు. ఆషేరు ౬
గోత్రములో ముద్రించ బడిన వారు పన్నెండు
వేలు. నఫ్తలీ గోత్రములో ముద్రించ బడిన వారు
పన్నెండు వేలు. మనస్సే గోత్రములో ముద్రిం
చ బడిన వారు పన్నెండు వేలు. సుమెయోను ౭
గోత్రములో ముద్రించ బడిన వారు పన్నెండు
వేలు. లేవి గోత్రములో ముద్రించ బడిన వారు
పన్నెండు వేలు. ఇశ్శాఖారు గోత్రములో ము
ద్రించ బడిన వారు పన్నెండు వేలు. జబూలోను ౮
గోత్రములో ముద్రించ బడిన వారు పన్నెండు
వేలు. యోసేపు గోత్రములో ముద్రించ బడిన
వారు పన్నెండు వేలు. బెన్యామీను గోత్రము
లో ముద్రించ బడిన వారు పన్నెండు వేలు.
అటుతరువాత నేను చూచినప్పుడు యిదుగో ౯
ప్రతి దేశమునుంచిన్ని గోత్రములలోనుంచిన్ని
ప్రజలలోనుంచిన్ని భాషలలోనుంచిన్ని యెవడైనా
లెక్కించ లేని గొప్ప సమూహము సింహాసనము
యెదుటనున్ను ఆ గొర్రెపిల్ల యెదుటనున్ను నిలు
స్తూ వుండెను. వారు తెల్లని వస్త్రములు ధరించు
కొనిరి. వారి చేతులయందు మట్టలు వుండెను.
వారు—సింహాసనము మీద కూర్చున్న మన దేవు ౧౦
నికిన్ని గొర్రెపిల్లకున్ను (మా) రక్షణ అని మహా
శబ్దముతో పలుకుతున్నారు.
మరిన్ని దూతలందరు సింహాసనమున్ను ఆ ౧౧
పెద్దలున్ను ఆ నాలుగు జీవులున్ను చుట్టుకొని
నిలిచి సింహాసనము యెదుట సాగిలపడి దేవునికి
నమస్కరించి చెప్పినదేమంటే—ఆమేన్. మన ౧౨
దేవునికి ఆశీర్వాదమున్ను మహిమయున్ను జ్ఞాన
మున్ను కృతజ్ఞతయున్ను ఘనమున్ను శక్తిన్ని బల
మున్ను యుగయుగములకు కలుగును గాక. ఆమేన్.

* లేక, నెరవేర్చబడే.

౧౩ అప్పుడు పెద్దలలో వొకడు—తెల్లని వస్త్రము
లు ధరించుకొనిన వీరు యెవరు యెక్కడనుంచి
౧౪ వచ్చిరని నాతో ప్రత్యుత్తరముగా పలికెను. అం
దుకు నేను—ప్రభువా అది నీకు తెలుసునని చెప్పి
నప్పుడు ఆయన—వీరు ఆ మిక్కిలి బాధలోనుంచి
వచ్చినవారు. వారు గొర్రెపిల్ల రక్తముతో తమ
వస్త్రములను కడిగి తెలుపుచేసి యున్నారు గనుక
౧౫ దేవుని సింహాసనము యెదుట వుండి ఆయన ఆల
యములో దివారాత్రులు ఆయనను సేవిస్తున్నారు.
మరిన్ని సింహాసనము మీద కూచున్న వాడు
౧౬ వారిపైని గుడారములో కాపురముండును. యిక
మీదట వారికి ఆకలియైనా దాహమైనా కలగదు.
సూర్యుని యెండైనా యే వేడిమియైనా వారి
౧౭ మీద పడదు. యెందుకంటే సింహాసన మధ్యను
వుండే గొర్రెపిల్ల వారిని మేపి జీవము గల నీటి
బుగ్గల యొద్దికి వారిని తీసుకొని వెళ్లును. మరిన్ని
దేవుడున్ను వారి కన్నులనుంచి ప్రతి బాష్పబిందు
వున్ను తుడిచివేసునని నాతో పలికెను.

## ౮ పర్వము.

ఏడవ ముద్ర విడదీసినప్పుడు ఆకాశమందు
కొంచెము యెక్కువ తక్కువ అరఘంట మట్టుకు
నిశ్శబ్దమాయెను.
౨ తరువాత దేవుని యెదుట నిలిచే యేడుగురు
దూతలను చూచితిని వారికి యేడు బూరగలు యి
౩ వ్వబడెను. మరిన్ని బంగారపు ధూపార్తి గల
మరియొక దూత వచ్చి ధూపపీఠము యొద్ద నిలిచెను.
అప్పుడు సింహాసనము యెదుట వున్న సువర్ణ
ధూప పీఠము మీద పరిశుద్ధులందరి ప్రార్థనలకు
పెట్టుటకు అతనికి బహు ధూప ద్రవ్యములు యివ్వ
౪ బడెను. అప్పుడు పరిశుద్ధుల ప్రార్థనలకొరకైన
ఆ ధూప ద్రవ్యముల పొగ ఆ దూత చేతిలో
౫ నుంచి దేవుని యెదటికి లేచెను. మరిన్ని ఆ
దూత ఆ ధూపార్తిని పట్టుకొని ధూప పీఠపు
నిప్పులతో దాని నింపి భూమి మీద పడవేసెను.
అప్పుడు శబ్దములున్ను వురుములున్ను మెరుపులు
న్ను భూకంపమున్ను కలిగెను. మరిన్ని యేడు
౬ బూరగలు గల ఆ యేడుగురు దూతలు వూదుటకు
తమ్మును సిద్ధపరుచుకొనిరి.
౭ మొదటి దూత వూదినప్పుడు రక్తముతో కలప
బడిన వడగండ్లున్ను అగ్నిన్ని కలిగెను. అది
భూమి మీద వేయబడెను. అప్పుడు చెట్ల మూడో
భాగమున్ను కాలిపోయెను. సమస్తమైన పచ్చని
గడ్డియున్ను కాలిపోయెను.
రెండవ దూత వూదినప్పుడు మండుతూ వున్న ౮
గొప్ప కొండవంటిది సముద్రములో వేయబడెను.
అప్పుడు సముద్రపు మూడో భాగము రక్తమా ౯
యెను. మరిన్ని సముద్రములో వున్న ప్రాణ
ముగల జంతువుల మూడోభాగము చనిపోయెను.
వోడల మూడో భాగమున్ను నాశము చేయబడెను.
మూడో దూత వూదినప్పుడు పెద్ద నక్షత్రము ౧౦
దివిటీ వలె మండుతూ ఆకాశమునుంచి పడెను.
అది నదులలో మూడో భాగము మీదనున్ను నీటి
బుగ్గల మీదనున్ను పడెను. ఆ నక్షత్రపు పేరు ౧౧
మాచిపత్తిరి అనబడుతున్నది మరిన్ని ఆ నీళ్లలో
మూడో భాగము మాచిపత్తిరి ఆయెను. ఆ నీళ్లు
చేదుగా చేయబడినందున వాటివల్ల మనుష్యులలో
అనేకులు చనిపోయిరి.
నాలుగో దూత వూదినప్పుడు వాటి మూడో ౧౨
భాగము చీకటి యవుటకున్ను పగలు దాని మూడో
భాగమందు ప్రకాశించకుండుటకున్ను రాత్రిన్ని
ఆలాగే వుండుటకున్ను సూర్యుని మూడో భాగ
మున్ను చంద్రుని మూడో భాగమున్ను నక్షత్ర
ముల మూడో భాగమున్ను హతము చేయబడెను.
మరిన్ని నేను చూచినప్పుడు ఆకాశమధ్యను ౧౩
వొక దూత యెగురుతూ— వూదబోయే ముగ్గురు
దూతల బూరగయొక్క కడమ శబ్దములవల్ల భూమి
మీద నివసించే వారికి శ్రమ శ్రమ శ్రమ అని
గొప్ప శబ్దముతో చెప్పుతూ వుండుట వింటిని.

## ౯ పర్వము.

తరువాత అయిదవ దూత వూదినప్పుడు ఆకాశ ౧
మునుంచి భూమి మీద పడిన వొక నక్షత్రమును
చూస్తిని. దానికి అబిస్సు గుండముయొక్క తా
ళపు చెవి యివ్వబడెను. అప్పుడు అబిస్సు గుం ౨
డము తెరిచెను. ఆ గుండములోనుంచి పెద్ద
కొలిమి పొగవంటి పొగ లేచెను. అప్పుడు
సూర్యునికిన్ని ఆకాశమునకున్ను ఆ గుండము పొగ
వల్ల చీకటి ఆయెను. ఆ పొగలోనుంచి మిడతలు ౩
భూమి మీదికి బయిలు వెళ్లెను భూమియొక్క
తేళ్లకు బలము వుండే ప్రకారము వాటికి బలము
యివ్వబడెను. మరిన్ని తమ నొసళ్ల మీద దేవుని ౪
ముద్రలేని మనుష్యులకే గాని భూమియొక్క గడ్డి
కైనా యే పచ్చనిదానికైనా యే చెట్టుకైనా హాని
చేయ వద్దని వాటితో చెప్పబడెను. వారిని చం ౫
పుటకు కాదు గాని అయిదు నెలల మట్టుకు వేధిం
చుటకే వీటికి అధికారము యివ్వబడెను. వీటి
వేదన మనుష్యుని కుట్టే తేలుయొక్క వేదన వంటిది.
ఆ దినముల యందు ఆ మనుష్యులు మరణము వెతికి ౬

దాని కనుగొనరు. చావ కోరుదురు అయితే మర
ణము వారి యొద్దనుంచి పారిపోవును.
౭ ఆ మిడతల పోలికెలు యుద్ధమునకు సిద్ధపరచ
బడిన గుర్రములను పోలెను. వాటి తలల మీద
బంగారమును పోలిన కిరీటముల వంటివి వుండెను.
వాటి ముఖములు మనుష్య ముఖముల వంటివి.
౮ స్త్రీల వెంట్రుకల వంటి వెంట్రుకలు వాటికి వుం
డెను. వాటి పండ్లు సింహాపు పండ్లవలె వుండెను.
౯ ఇనుప కవచములవంటి కవచములు వాటికి వుం
డెను. వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరు
గెత్తే అనేకమైన గుర్రముల రథముల ధ్వని వలె
౧౦ వుండెను. తేళ్లను పోలే తోకలు వాటికి కలవు.
వాటి తోకల యందు ముండ్లు కలవు. అయిదు
నెలల మట్టుకు ఆ మనుష్యులకు హాని చేయుటకు
౧౧ వాటికి అధికారము వుండెను. అబిస్సుయొక్క*
దూతయైన వొక రాజు వాటి పైని యున్నాడు.
హెబ్రీ భాషయందు అతని పేరు అబద్దోను.
అయితే హెల్లేని భాషయందు అతనికి అపొల్లు
౧౨ యోననే పేరు † కలదు. మొదటి శ్రమ గతిం
చెను. ఇదుగో మరి రెండు శ్రమలు వీటి తరు
వాత వస్తున్నవి.
౧౩ ఆరవ దూత వూదినప్పుడు దేవుని యెదుటవున్న
ఆ సువర్ణ ధూప పీఠముయొక్క నాలుగు కొమ్ముల
౧౪ నుంచి వొక శబ్దము—యుఫ్రాతు అనే పెద్ద నది
యొద్ద బంధించబడిన నలుగురు దూతలను వదలిం
చుమని బూరగ గల ఆరవ దూతతో చెప్పుట విం
౧౫ టిని. అప్పుడు ఆ మనుష్యుల మూడో భాగమును
చంపే కొరకు ఘంట దినము నెల సంవత్సరముల
మట్టుకు సిద్ధపరచబడిన నలుగురు దూతలు వదిలించ
౧౬ బడిరి. మరిన్ని గుర్రపు రౌతుల సైన్యముయొక్క
లెక్క రెండు అయుతాయుతములు. నేను వారి
లెక్క వింటిని.
౧౭ ఆ గుర్రములనున్ను వాటి మీద కూర్చున్న
వారినిన్ని దర్శనమందు యీలాగు చూస్తిని. వారికి
అగ్ని పద్మరాగ గంధకములవంటి కవచములు వుం
డెను. ఆ గుర్రముల తలలు సింహముల తలలవలె
వుండెను. వాటి నోళ్లలోనుంచి అగ్నిధూమ గం
౧౮ ధకములు బయిలు వెళ్లుతున్నవి. ఈ మూటివల్ల
అనగా వాటి నోళ్లలోనుంచి బయిలువెళ్లే అగ్ని
ధూమ గంధకముల వల్ల ఆ మనుష్యుల మూడో
౧౯ భాగము చంపబడెను. యెందుకంటే ఆ గుర్ర
ముల బలము వాటి నోటి యందున్ను వాటి తోకల
యందున్ను వున్నది యెందుకంటే వాటి తోకలు
తలలు కలవిన్ని సర్పములను పోలినవిన్ని యున్నవి
వాటి వల్ల హాని చేస్తున్నవి.
ఈ దెబ్బలవల్ల చంపబడని కడమ మనుష్యులు ౨౦
దయ్యములకున్ను చూచుటకైనా వినుటకైనా నడు
చుటకైనా శక్తిలేని బంగారు వెండి కంచు రాయి
కర్రల వల్లనైన విగ్రహములకున్ను నమస్కరించక
వుండుటకు తమ చేతుల పనులనుంచి మనస్సు తిప్పు
కొనలేదు. మరిన్ని తమ నరహత్యలనుంచిన్ని ౨౧
తమ గారడములనుంచిన్ని తమ జారత్వముల నుం
చిన్ని తమ దొంగతనములనుంచిన్ని మనస్సు తిప్పు
కొన లేదు,

## ౧౦ పర్వము.

మరిన్ని మేఘము ధరించుకొనిన మరియొక బలి ౧
ష్ఠుడైన దూత ఆకాశమునుంచి దిగి వచ్చుట చూస్తిని.
ఆయన తలమీద ఇంద్రధనుస్సు వుండెను. ఆయన
ముఖము సూర్యుని వంటిది. ఆయన పాదములు
అగ్ని స్తంభముల వలె వుండెను. విప్పబడిన చిన్న ౨
పుస్తకము ఆయనచేత వుండెను. ఆయన తన కుడి
పాదము సముద్రము మీదనున్ను యెడమ పాదము
భూమి మీదనున్ను వుంచి సింహము గర్జించే ౩
ప్రకారము మహా శబ్దముతో కేక వేసెను. ఆయన
కేక వేసినప్పుడు యేడు వురుములు తమ శబ్దములు
పలికెను. ఆ యేడు వురుములు పలికినప్పుడు ౪
వ్రాయబోతిని. అప్పుడు—ఆ యేడు వురుములు
పలికిన వాటిని వ్రాయక వాటికి ముద్ర వేయు
మని ఆకాశమునుంచి వొక శబ్దము నాతో చెప్పుట
వింటిని.
మరిన్ని సముద్రము మీదనున్న భూమి మీద ౫
నున్న యెవడు నిలుచుట చూచితినో ఆ దూత
తన చెయ్యి ఆకాశముతట్టు యెత్తి ఆకాశమున్ను
అందులో వుండే వాటినిన్ని భూమినిన్ని అందులో ౬
వుండే వాటినిన్ని సముద్రమున్ను అందులో వుండే
వాటినిన్ని సృష్టించి యుగయుగములకున్ను జీవించే
వాని మీద వొట్టు బెట్టుకొని—యికను ఆలస్యము‡ ౭
వుండదు అయితే యేడవ దూత శబ్దముయొక్క దిన
ములలో ఆయన వూదబోయే సమయమందు దేవుడు
తన సేవకులైన ప్రవక్తలకు సువర్తమానము తెలి
పిన ప్రకారము దేవుని మర్మము సమాప్తమై యుం
డునని పలికెను.

* లేక, అగాధ స్థలముయొక్క. † అనగా, నశింపచేసేవాడు. ‡ లేక, కాలము.

౮ ఆకాశమునుంచి నేను విన్న శబ్దము మళ్లీ నాతో
పలుకుతూ—నీవు వెళ్లి సముద్రము మీదనున్న
భూమి మీదనున్న నిలిచే ఆ దూత చేతి యందు
విప్పబడి యున్న ఆ చిన్న పుస్తకము పుచ్చుకొమ్మని
౯ చెప్పెను. అప్పుడు ఆ దూత యొద్దికి వెళ్లి—ఆ
చిన్న పుస్తకము నాకిమ్మని చెప్పితిని. అప్పుడు
ఆయన—నీవు దాని పుచ్చుకొని తినివేయుము.
అది నీ కడుపు చేదు చేసును అయితే నీ నోటికి
తేనె వలె తియ్యనిదై యుండునని నాతో చెప్పెను
౧౦ అప్పుడు ఆ దూత చేతినుంచి ఆ చిన్న పుస్తకము
పుచ్చుకొని దాని తిని వేసితిని. అది నా నోటికి
తేనె వలె తియ్యనిదై యుండెను అయితే నేను
దాని తినివేసిన తరువాత నా కడుపు చేదుగా
౧౧ చేయబడెను. మరిన్ని ఆయన—నీవు మళ్లీ అనేక
ప్రజల యెదుటనున్న దేశస్థుల యెదుటనున్న
భాషల యెదుటనున్న రాజుల యెదుటనున్న ప్రవ
చించ వలెనని నాతో చెప్పెను.

## ౧౧ పర్వము.

మరిన్ని బెత్తమువంటి రెల్లు నాకు యివ్వబడెను.
(అతడు) నాతో—నీవు లేచి దేవుని ఆలయము
నున్న బలిపీఠమునున్న అందులో ఆరాధించే వారి
౨ నిన్ని కొలువుము. అయితే ఆలయముయొక్క
వెలపటి ఆవరణము బయిట వేయుము దాని కొలవ
వద్దు. యెందుకంటే అది అన్యజనులకు యివ్వబడి
యున్నది. మరిన్ని వారు నలభై రెండు నెలల
మట్టుకు పరిశుద్ధ పట్టణము అణగ దొక్కుదురు.
౩ నా యిద్దరు సాక్షులకు యిత్తును.* అప్పుడు వారు
గోనెపట్టె వేసుకొని వెయ్యిన్ని యిన్నూట అరువై
౪ దినముల మట్టుకు ప్రవచింతురు. వీరు భూమి
యొక్క దేవుని యెదుట నిలిచే రెండు ఒలీవ చెట్లు
౫ న్ను రెండు దీపస్తంభములున్నై యున్నారు. వా
రికి హాని చేయుటకు యెవనికైనా మనస్సు వుంటే
వారి నోటినుంచి అగ్ని బయిలు వెళ్లి వారి శత్రు
వులను దహించును. మరిన్ని వారికి హాని చేయు
టకు యెవనికైనా మనస్సు వుంటే వాడు ఆలాగే
౬ చంపబడ వలెను. వారు ప్రవచించే దినముల
యందు వాన కురవకుండే నిమిత్తము ఆకాశము మూ
యుటకు వారికి అధికారము కలదు. మరిన్ని నీళ్లు
రక్తముగా చేయుటకున్ను వారికి మనస్సు వచ్చినన్ని
మార్లు భూమిని సమస్త బాధలవల్ల కొట్టుటకున్ను
వారికి అధికారమున్నది.
౭ వారు తమ సాక్ష్యమును నెరవేర్చేటప్పుడు
అబిస్సులోనుంచి పైకి వచ్చే మృగము వారితో
యుద్ధము చేసి వారిని జయించి వారిని చంపును.
మరిన్ని వారి శవములు ఆత్మీయముగా† సొదొము ౮
న్ను ఐగుప్తున్ను అని పిలువబడిన గొప్ప పట్టణము
యొక్క విశాల మార్గమున వుండును. అక్కడ
మన ప్రభువున్ను శిలువ వేయబడెను.
మరిన్ని ప్రజలలోనున్న గోత్రములలోనున్న ౯
భాషలలోనున్న దేశస్థులలోనున్న (మనుష్యులు)
వారి శవములు మూడు దినములనర మట్టుకు చూస్తూ
వారి శవములు సమాధులలో వుంచబడనివ్వరు.
ఈ యిద్దరు ప్రవక్తలు భూమి మీద నివసించే వారిని ౧౦
పీడించిరి గనుక భూమి మీద నివసించే వారు
వారిని గురించి సంతోషించి వుత్సహించి వొకనికి
వొకడు కానుకలను పంపుదురు.
ఆ మూడు దినములనర అయిన తరువాత దేవుని ౧౧
నుంచి జీవముగల ఆత్మ వారిలో ప్రవేశించెను గనుక
వారు పాదములూని నిలిచిరి. అప్పుడు వారిని
చూచే వారికి మిక్కిలీ భయము కలిగెను. మరిన్ని ౧౨
ఆకాశమునుంచి గొప్ప శబ్దము—ఇక్కడికి యెక్కి
రండని తమతో చెప్పుట వారు విని ఆ మేఘ
మందు ఆకాశమునకు యెక్కి పోయిరి. మరిన్ని ౧౩
వారి శత్రువులు వారిని చూచిరి. ఆ గడియ
లోనే మహా భూకంపము కలిగినందున ఆ పట్టణ
ము యొక్క పదో భాగము పడిపోయెను. మరిన్ని
ఆ భూకంపములో యేడు వేల మనుష్యుల నామ
ములు చంపబడెను. మిగిలిన వారు భయస్థులై
ఆకాశముయొక్క దేవుని మహిమపరిచిరి. రెండో ౧౪
శ్రమ గతించెను యిదుగో మూడో శ్రమ త్వరగా
వస్తున్నది. యేడవ దూత వూదినప్పుడు—లోక ౧౫
ముయొక్క రాజ్యములు మన ప్రభువుకున్ను ఆ
యన క్రీస్తుకున్ను కలిగినవాయెను ఆయన యుగ
యుగములకున్ను యేలునని చెప్పే గొప్ప శబ్దములు
ఆకాశమందు కలిగెను. మరిన్ని దేవుని యెదుట ౧౬
తమ సింహాసనముల మీద కూచున్న యిరువై
నలుగురు పెద్దలు తమ ముఖములు నేల మోపి దేవు
నికి నమస్కారము చేస్తూ—వుండినటువంటిన్ని వుం ౧౭
టున్నటువంటిన్ని వస్తున్నటువంటిన్ని సర్వశక్తిగల
దేవుడవైన ప్రభువా నిన్ను స్తుతిస్తున్నాము యెందు
కంటే నీవు నీ మహాబలము తెచ్చుకొని యేలిన
వాడవైతివి. దేశస్థులు కోపగించిరి అప్పుడు నీ ౧౮
కోపము వచ్చెను. మరిన్ని తీర్పు పొందుటకున్ను
నీ సేవకులైన ప్రవక్తలకున్ను పరిశుద్ధులకున్ను నీ

* లేక, అధికారమిత్తును. † లేక, వుపమానముగా.

నామమును గూర్చి భయపడే పిన్నలకున్ను పెద్దల
కున్ను వారి వారి ప్రతి ఫలము యిచ్చుటకున్ను
భూమి చెరిపే వారిని చెరుపుటకున్ను మృతుల సమ
యము వచ్చెనని చెప్పిరి.
౧౯ తరువాత ఆకాశమందు దేవుని ఆలయము తెర
వబడెను. అప్పుడు ఆయనయొక్క నిబంధన పెట్టె
ఆయన ఆలయములో అగుపడెను. మరిన్ని మెరు
పులున్ను శబ్దములున్ను పురములున్ను భూకంప
మున్ను గొప్ప వడగండ్లున్ను కలిగెను.

## ౧౨ పర్వము.

అప్పుడు ఆకాశమందు గొప్ప గురుతు కనుబ
డెను. యేదంటే సూర్యుని ధరించుకొని తన పాద
ముల కింద చంద్రుడున్ను తల మీద పన్నెండు
౨ నక్షత్రముల కిరీటమున్ను గల వొక స్త్రీ. ఆమె
గర్భిణియై ప్రసవిస్తూ కనుటకు పీడించబడి కేక
వేస్తున్నది.
౩ అప్పుడు మరియొక గురుతు ఆకాశమందు అగు
పడెను యేదంటే ఇదుగో యెర్రని పెద్ద ద్రాకోను.
దానికి యేడు తలలున్ను పది కొమ్ములున్ను దాని
౪ తలల మీద యేడు కిరీటములున్ను వున్నవి. దాని
తోక ఆకాశ నక్షత్రములలో మూడో భాగమును
యీడ్చి వాటిని భూమి మీద పడవేసెను. మరిన్ని
ఆమె కనినప్పుడు ఆమె పిల్లను మింగివేయుటకు
ఆ ద్రాకోను కనబోతున్న ఆ స్త్రీ యెదుట నిలి
౫ చెను. అప్పుడు ఆమె సమస్త దేశస్థులను యినుప
గదతో యేలబోయే మొగపిల్లను కనెను. మరిన్ని
ఆమె పిల్ల దేవుని యొద్దికిన్ని ఆయన సింహాసనము
యొద్దికిన్ని త్వరగా యెత్తబడెను. అప్పుడు ఆ స్త్రీ
౬ అరణ్యమునకు పారిపోయెను. అక్కడ వారు
వెయ్యిన్ని యిన్నూట అరువైదినముల మట్టుకు ఆ
మెను పోషించే కొరకు అక్కడ ఆమెకు దేవుని
వల్ల సిద్ధము చేయబడిన స్థలము కలదు.
౭ మరిన్ని ఆకాశమందు యుద్ధము జరిగెను. మీ
ఖయేలున్ను అతని దూతలున్ను ఆ ద్రాకోను మీద
యుద్ధము చేసిరి. ఆ ద్రాకోనున్ను దాని దూత
లున్ను యుద్ధము చేసిరి గాని అసమర్థులైయుం
౮ టిరి. మరిన్ని ఆకాశమందు ఆ మీదట వారి స్థల
౯ ము అగుపడ లేదు. అప్పుడు సర్వలోకమును
మోసపరిచే సైతానననిన్ని పిశాచమనిన్ని పిలువబడే
పాత సర్పమైన ఆ పెద్ద ద్రాకోను పడదోయ
బడెను. అతడు భూమి మీద పడదోయబడెను.
వాని దూతలున్ను వానితో కూడా పడదోయబడిరి.
మరిన్ని ఆకాశమందు మహా శబ్దము వింటిని ౧౦
అది చెప్పిన దేమంటే—ఇప్పుడు రక్షణమున్ను బల
మున్ను మన దేవుని రాజ్యమున్ను ఆయన క్రీస్తు
యొక్క అధికారమున్ను కలిగి యున్నవి యెందు
కంటే మన దేవుని యెదుట దివారాత్రులు మన
సహోదరులను నిందించే వారి అపవాదకుడు
కింద వేయబడి యున్నాడు. వారున్ను గొర్రె ౧౧
పిల్ల రక్తము వల్లనున్ను తమ సాక్ష్యపు వాక్యము
వల్లనున్ను వాని జయించిరి. వారు మరణ పర్యం
తము తమ ప్రాణములను ప్రేమించక వుండిరి.
ఇందు నిమిత్తము ఆకాశములారా అందులో నివ ౧౨
సించే వారలారా సంతోషపడండి. భూమియొ
క్కయున్ను సముద్రముయొక్కయున్ను నివాసులకు
శ్రమ—యెందుకంటే సైతాను తనకు కొంచెమే
కాలము కలదని తెలుసుకొని బహు రౌద్రత గల
దై మీయొద్దికి దిగి వచ్చెను.
ఆ ద్రాకోను తాను భూమి మీద వేయబడి ౧౩
యుండుట చూచి ఆ మొగపిల్లను కన్న స్త్రీని తరి
మెను. అప్పుడు ఆ స్త్రీ కాలము మట్టుకున్ను ౧౪
కాలముల మట్టుకున్ను అర్థకాలము మట్టుకున్ను
ఆ సర్పముయొక్క ముఖము యొద్దనుంచి పోషించ
బడే అరణ్యములో వున్న తన చోటుకు యెగిరే
కొరకు పెద్ద గద్దయొక్క రెండు రెక్కలు ఆమెకు
యివ్వబడెను. అయితే ప్రవాహమువల్ల* ఆ స్త్రీ ౧౫
కొట్టుకొని పోబడుటకు ఆ సర్పము తన నోటి
నుంచి వొక నదివలె నీళ్లు ఆమె వెనుక వెళ్లగక్కెను.
అప్పుడు భూమి ఆ స్త్రీకి సహాయము చేసెను. ౧౬
భూమి తన నోరు తెరిచి ద్రాకోను తన నోటి
నుంచి వెళ్లగక్కినవి తాగివేసెను. అప్పుడు ఆ ౧౭
ద్రాకోను స్త్రీ విషయమై కోపపడి దేవుని ఆజ్ఞలు
గైకొని యేసు క్రీస్తు సాక్ష్యము కలిగిన ఆమె సం
తానముయొక్క కడమ వారితో యుద్ధము చేయు
టకు వెళ్లి పోయెను.

## ౧౩ పర్వము.

మరిన్ని సముద్రపు యిసుక మీద నిలువబడి ౧
తిని అప్పుడు పది కొమ్ములున్ను యేడు తలలున్ను
దాని కొమ్ముల మీద పది కిరీటములున్ను దాని
తలల మీద దూషణగల పేళ్లున్ను గల వొక మృగ

* లేక, నదివల్ల.

ము సముద్రములోనుంచి పైకి వచ్చుట చూస్తిని.
౨ మరిన్ని నేను చూచిన మృగము చిరుతపులిని పో
లెను దాని పాదములు యెలుగుబంటి పాదముల
వలెనున్ను దానినోరు సింహపు నోటివలెనున్ను
వుండెను. దానికి డ్రాకోను తన బలమున్ను సిం
హాసనమున్ను గొప్ప అధికారమున్ను యిచ్చెను.
౩ మరిన్ని మరణము మట్టుకు చంపబడిన దాని వలె
దాని తలలలో వొక దాని చూస్తిని అయితే దాని
మరణపుదెబ్బ స్వస్థపరచబడెను. అప్పుడు సర్వ
లోకము ఆ మృగమును వెంబడించి ఆశ్చర్యపడెను.
౪ మరిన్ని మృగమునకు అధికారము యిచ్చిన డ్రాకో
నుకు నమస్కారించిరి. మృగమునకున్ను నమస్కా
రించి—ఈ మృగముతో సమానమైన వాడెవడ
నిన్ని దానితో యుద్ధము చేయ గలవాడెవడనిన్ని
౫ చెప్పుకొనిరి. గొప్ప మాటలున్ను దూషణలున్ను
పలికే నోరు దానికి యివ్వబడెను. మరిన్ని నల
భైరెండు నెలల మట్టుకు [యుద్ధము] జరిగించుటకు
౬ అధికారము దానికి యివ్వబడెను. అప్పుడు దేవుని
నామమునున్ను ఆయన గుడారమునున్ను ఆకాశ
మందు కాపురమున్న వారినిన్ని దూషించుటకు
దేవుని గూర్చిన దూషణ కొరకు తన నోరు తెరి
౭ చెను. మరిన్ని పరిశుద్ధుల మీద యుద్ధము చేయు
టకున్ను వారిని జయించుటకున్ను దానికి (అధికా
రము) యివ్వబడెను. మరిన్ని ప్రతి గోత్రము
మీదనున్ను ప్రతి భాష మీదనున్ను ప్రతి దేశము
మీదనున్ను దానికి అధికారము యివ్వబడెను.
౮ మరిన్ని జగదుత్పత్తి మొదలుకొని చంపబడియున్న
గొర్రెపిల్లయొక్క జీవగ్రంథమందు భూ నివాసు
లందరిలో యెవరి పేర్లు వ్రాయబడ లేదో వారు
౯ దానికి నమస్కారము చేతురు. ఎవనికైనా చెవి
౧౦ కలిగితే వాడు వినునుగాక. యెవడైనా చెరను
కూర్చినట్టయితే చెరలోకి పోవును. యెవడైనా
ఖడ్గముతో చంపినట్టయితే వాడు ఖడ్గముతో చంప
బడవలెను. ఇందులో పరిశుద్ధుల వోర్పున్ను
విశ్వాసమున్ను వున్నవి.
౧౧ మరిన్ని భూమిలోనుంచి మరియొక మృగము
పైకి వచ్చుట చూస్తిని అది గొర్రెపిల్ల వలె రెండు
కొమ్ములు గలదై డ్రాకోను వలె పలుకుతూ వుం
౧౨ డెను. మరిన్ని అది ఆ మొదటి మృగముయొక్క
అధికారమంతా దాని యెదుట జరిగిస్తూ దేనికి మర
ణపు దెబ్బ స్వస్థపరచబడెనో ఆ మొదటి మృగ
మునకు భూమిన్ని దాని మీద నివసించేవారున్ను
నమస్కారించేటట్టు చేస్తున్నది. మరిన్ని అది మను ౧౩
ష్యుల యెదుట ఆకాశమునుంచి అగ్ని దిగ చేసే
టంత గొప్ప గురుతులు జరిగిస్తున్నది. మరిన్ని ౧౪
ఖడ్గముయొక్క దెబ్బ గలదై బ్రతికిన మృగమునకు
ప్రతిమ చేయ వలెనని భూమి మీద నివసించే
వారితో చెప్పి ఆ మృగము యెదుట జరిగించే
కొరకు తనకు యివ్వబడిన గురుతులవల్ల భూమి
మీద నివసించే వారిని మోసపరుస్తున్నది. మరిన్ని ౧౫
ఆ మృగముయొక్క ప్రతిమ మాట్లాడే కొరకున్ను
ఆ మృగముయొక్క ప్రతిమకు నమస్కారించని వా
రందరున్ను చంపబడచేసే కొరకున్ను ఆ మృగము
యొక్క ప్రతిమకు ఆత్మ* యిచ్చుటకు దానికి అధి
కారము యివ్వబడెను.

మరిన్ని పిన్నలున్ను పెద్దలున్ను ధనవంతులున్ను ౧౬
దరిద్రులున్ను స్వతంత్రులున్ను దాసులున్ను అంద ౧౭
రున్ను వారి కుడి చేతి మీదనైనా వారి నొసటి
మీదనైనా ముద్ర పొందే కొరకున్ను ఆ ముద్ర
(అవగా) ఆ మృగము పేరైనా దాని పేరిటి సం
ఖ్యయైనా గల వాడు గాక మరి యెవడున్ను కొను
టకైనా అమ్ముటకైనా శక్తిలేకపోయే కొరకున్ను
చేస్తున్నది. ఇందులో జ్ఞానము కలదు. బుద్ధిగల ౧౮
వాడు ఆ మృగము సంఖ్య లెక్కించును గాక యెం
దుకంటే అది మనుష్యుని సంఖ్యయై యున్నది.
దాని సంఖ్య ౬౬౬.

## ౧౪ పర్వము.

మరిన్ని నేను చూస్తిని అప్పుడు యిదుగో సీ ౧
యోను కొండ మీద ఆ గొర్రెపిల్ల నిలుస్తూ వుం
డెను ఆయన తండ్రి పేరు తమ నొసళ్ల మీద వ్రా
యబడిన నూట నలభై నాలుగు వేలమంది ఆయన
తోకూడా వుండిరి. అప్పుడు విస్తారమైన నీళ్ల ౨
ధ్వని వలెనున్ను గొప్ప వురుముయొక్క ధ్వని వలె
నున్నైన శబ్దము ఆకాశమునుంచి వింటిని. తమ
వీణెలు వాయించే వైణికుల శబ్దమును వింటిని.
వారు సింహాసనము యెదుటనున్ను ఆ నాలుగు ౩
జీవుల యెదుటనున్ను ఆ పెద్దల యెదుటనున్ను
క్రొత్త కీర్తన పాడుతున్నారు. భూమి మీదనుంచి
క్రయమువల్ల విడిపించబడిన నూట నలభైనాలుగు
వేల మంది గాక మరి యెవడున్ను ఆ కీర్తన నేర్చు
కొనలేదు. స్త్రీలతో మలిన పరచబడని వారు ౪
వీరే యెందుకంటే కన్యాభావులై యున్నారు. గొ
ర్రెపిల్ల యెక్కడికి పోవునో ఆయనను వెంబడించే

* లేక, వూపిరి.

వారు వీరే. వీరు మనుష్యులలో నుంచి క్రయము
వల్ల విడిపించబడి దేవునికిన్ని ఆ గొర్రెపిల్లకున్ను
౫ ప్రథమ ఫలమై యున్నారు. వీరి నోట కపటము
అగుపడ లేదు యెందుకంటే వారు దేవుని సిం
హాసనము యెదుట నిష్కళంకులై * యున్నారు.
౬ అప్పుడు భూమి మీద నివసించే వారికిన్ని
ప్రతి దేశమునకున్ను ప్రతి గోత్రమునకున్ను ప్రతి
భాషకున్ను ప్రతి జనమునకున్ను ప్రకటించే కొరకు
నిత్యమైన సువార్త గల మరియొక దూత మధ్యా
౭ కాశమందు యెగురుతూ—మీరు దేవునికి భయపడి
ఆయనను మహిమపరచండి యెందుకంటే ఆయన
న్యాయపు తీర్పు గడియ వచ్చెను. ఆకాశమును
న్ను భూమినిన్ని సముద్రమునున్ను నీటి బుగ్గల
నున్ను నిర్మించినవానికే నమస్కరించండని గొప్ప
శబ్దముతో చెప్పుట చూస్తిని.
౮ మరియొక దూత అతని వెంబడించి—బబులో
ననే ఆ గొప్ప పట్టణము పడిపోయెను పడిపోయెను.
యెందుకంటే దేశస్థులందరినిన్ని తన జారత్వము
యొక్క వుగ్రత మద్యము తాగేటట్టు చేసెనని
పలికెను.
౯ మరిన్ని మూడో దూత వారిని వెంబడించి మహా
శబ్దముతో చెప్పినదేమంటే—యెవడైనా ఆ మృగ
మునకున్ను దాని ప్రతిమకున్ను నమస్కరించి తన
నొసటి మీదనైనా తన చేతి మీదనైనా వొక
౧౦ ముద్ర పొందితే అతడే దేవునియొక్క వుగ్రత
పాత్రలో కలప బడుట లేని ఆయన కోపమనే
కలపబడిన మద్యము తాగి పరిశుద్ధమైన దూతల
యెదుటనున్ను గొర్రెపిల్ల యెదుటనున్ను అగ్ని గంధ
౧౧ కములవల్ల బాధించబడును. వారి వేదనయొక్క
పొగ యుగయుగములకున్ను లేస్తూ వున్నది. మ
రిన్ని మృగమునకున్ను దాని ప్రతిమకున్ను నమస్క
రించే వారికిన్ని దాని పేరిటి ముద్ర యెవడైనా
పొందితే (వారికిన్ని) దివారాత్రులు విశ్రాంతి
౧౨ కలుగదు. ఇక్కడ పరిశుద్ధులయొక్క అనగా
దేవుని ఆజ్ఞలున్ను యేసు విశ్వాసమున్ను గైకొనే
వారియొక్క వోర్పు వున్నది.
౧౩ అప్పుడు ఆకాశమునుంచి వొక శబ్దము వింటిని.
అది నాతో చెప్పినదేమంటే—వ్రాయుము—ఇప్ప
టినుంచి ప్రభువు యందు చనిపోయే మరణస్థులు
భాగ్యవంతులు—అవును వారు తమ ప్రయాసముల
నుంచి విశ్రాంతి పొందుటకే అయితే వారి క్రియ
లున్ను వారితో కూడా వెంబడిస్తున్నవని ఆత్మ చెప్పు
తున్నది.
మరిన్ని నేను చూచినప్పుడు యిదుగో తెల్లని ౧౪
మేఘము. ఆ మేఘము మీద మనుష్య కుమారుని
పోలి తన తల మీద సువర్ణ కిరీటమున్ను తన
చేత వాడి కొడవలిన్ని కలిగిన వొకడు కూర్చుని
యుండెను. అప్పుడు మరియొక దూత దేవాలయ ౧౫
ములోనుంచి బయిటికి వచ్చి—నీ కొడవలి పంపి
కోయుము యెందుకంటే భూమియొక్క పైరు పం
డెను. గనుక కోత కాలము వచ్చెనని గొప్ప శబ్ద
ముతో ఆ మేఘము మీద కూర్చున్న వానితో
పలికెను. అప్పుడు ఆ మేఘము మీద కూర్చున్న ౧౬
వాడు తన కొడవలి భూమి మీద వేసెను అప్పుడు
భూమియొక్క పైరు కోయబడెను.
తర్వాత మరియొక దూత ఆకాశమందున్న దేవా ౧౭
లయములోనుంచి బయిటికి వచ్చెను. అతనికిన్ని
వాడి కొడవలి కలిగెను. మరిన్ని అగ్ని మీద అధి ౧౮
కారముగల మరి యొక దూత బలిపీఠము యొద్ద
నుంచి బయిటికి వచ్చి ఆ పదునైన కొడవలి గల
వానితో—నీ వాడి కొడవలి పంపి భూమియొక్క
ద్రాక్ష గెలలు కోయుము యెందుకంటే దాని
పండ్లు పరిపక్వమైనవని పెద్ద కేకతో చెప్పెను.
అప్పుడు ఆ దూత తన కొడవలి భూమి మీద వేసి ౧౯
భూమియొక్క ద్రాక్ష ఫలములు కోసి దేవుని వుగ్ర
తయొక్క ద్రాక్షల పెద్ద తొట్టిలో వేసెను. ఆ ౨౦
ద్రాక్షల తొట్టె పట్టణపు వెలపట తొక్కబడి
యుండెను. అప్పుడు నూరు కోసులంత దూరము
గుర్రముల కళ్లెముల మట్టుకున్ను ద్రాక్షల తొట్టిలో
నుంచి రక్తము వచ్చెను.

## ౧౫ పర్వము.

మరిన్ని గొప్పదిన్ని ఆశ్చర్యమైనదిన్నైన మరి ౧
యొక గురుతును ఆకాశమందు చూస్తిని (అది
యేదంటే) యేడు అంత్య బాధలు గల యేడుగురు
దూతలు. యెందుకంటే వాటిలో దేవుని వుగ్రత
తుదముట్టెను. మరిన్ని అగ్నితో కలపబడిన స్ఫటిక ౨
సముద్రము వంటిది అగుపడెను. మరిన్ని మృగ
మునున్ను దాని ప్రతిమనున్ను దాని ముద్రనున్ను
దాని పేరిటి సంఖ్యనున్ను జయించి తప్పించుకొనిన
వారు దేవుని వీణెలు పట్టుకొని ఆ స్ఫటిక సము
ద్రము యొద్ద నిలుచుట చూస్తిని. వారు దేవుని ౩
సేవకుడైన మోశే కీర్తనయున్ను గొర్రెపిల్ల కీర్తన
యున్ను పాడుతూ—సర్వశక్తిగల దేవుడవైన ఓ

* లేక, నిర్దోషులై.

ప్రభువా నీ క్రియలు గొప్పవిన్ని ఆశ్చర్యమైన
విన్నై యున్నవి. పరిశుద్ధుల రాజా నీ మార్గములు
౪ న్యాయమైనవిన్ని సత్యమైనవిన్నై యున్నవి. ఓ
ప్రభువా నీకు భయపడని వాడెవడు నీ నామము
మహిమపరచని వాడెవడు యెందుకంటే నీవు మా
త్రమే పరిశుద్ధుడవు. నీ న్యాయపు తీర్పులు తేట
పడెను గనుక దేశస్థులందరున్ను వచ్చి నీ యెదుట
నమస్కారము చేతురు.
౫ ఇవియైన తరువాత నేను చూచినప్పుడు యిదు
గో ఆకాశమందు సాక్ష్యపు గుడారముయొక్క
౬ దేవాలయగర్భము తెరవబడెను. అప్పుడు యేడు
బాధలుగల ఆ యేడుగురు దూతలు పవిత్రమైన
మెరిసే నారబట్టలు ధరించుకొని బంగారు దట్టీలు
రొమ్ములమీద కట్టుకొని దేవాలయగర్భములోనుంచి
౭ వెలపటికి వచ్చిరి. అప్పుడు నాలుగు జీవులలో
నొకటి—యుగయుగములకు జీవించే దేవుని కోప
ముతో నిండి యున్న యేడు బంగారు గిన్నెలను
౮ ఆ యేడుగురు దూతలకు యిచ్చెను. అప్పుడు
దేవుని మహిమనుంచిన్ని ఆయన శక్తినుంచిన్ని కలిగిన
పొగతో దేవాలయగర్భము నింప బడెను. మ
రిన్ని ఆ యేడుగురు దూతల యేడు బాధలు సమా
ప్తమయే పర్యంతము దేవాలయమందు యెవడున్ను
ప్రవేశించ లేదు.

## ౧౬ పర్వము.

మరిన్ని—మీరు వెళ్లి దేవుని కోపముగల గిన్నెలు
భూమి మీద కుమ్మరించండని దేవాలయగర్భములో
నుంచి గొప్ప శబ్దము ఆ యేడుగురు దూతలతో
చెప్పుట వింటిని.
౨ అప్పుడు మొదటివాడు వెళ్లి తన గిన్నె భూమి
మీద కుమ్మరించెను. అప్పుడు మృగముయొక్క
ముద్ర పొందిన మనుష్యులకున్ను దాని ప్రతిమను
నమస్కరించే వారికిన్ని విషమించే చెడ్డ పుండు
కలిగెను.
౩ రెండో దూత తన గిన్నె సముద్రములో కుమ్మ
రించెను. అప్పుడు అది చచ్చినవాని రక్తమువలె
ఆయెను. సముద్రములో బ్రతికే ప్రతి జీవిన్ని
చనిపోయెను.
౪ మూడో దూత తన గిన్నె నదులలోనున్న నీటి
బుగ్గలలోనున్ను కుమ్మరించెను. అప్పుడు అవి రక్త
మాయెను. అప్పుడు—వుంటున్నటువంటిన్ని వుండి
౫ నటువంటిన్ని పరిశుద్ధుడవైన ఓ ప్రభువా నీవు
౬ వీటిని నిర్ణయించుటవల్ల న్యాయవంతుడవు యెం
దుకంటే పరిశుద్ధుల యొక్కయున్ను ప్రవక్తల
యొక్కయున్ను రక్తము చిందించిరి గనుక వారికి
రక్తము తాగుటకే యిచ్చితివి. (దీనికి) వారు పా
త్రులై యున్నారని వుదకముల దూత పలుకుట
వింటిని. మరిన్ని—అవును సర్వశక్తిగల దేవుడవైన ౭
ఓ ప్రభువా నీ తీర్పులు నిజమైనవిన్ని న్యాయ
మైనవిన్నై యున్నవని బలిపీఠములోనుంచి మరి
యొకటి చెప్పుట వింటిని.
నాలుగో దూత తన గిన్నె సూర్యుని మీద ౮
కుమ్మరించెను. అప్పుడు అగ్నివల్ల ఆ మనుష్యు
లను కాల్చుటకు అతనికి (బలము) యివ్వబడెను.
అప్పుడు ఆ మనుష్యులు మిక్కిలి వేడిమితో కాల్చ ౯
బడి యీ బాధల మీద అధికారము గల దేవుని
నామము దూషించి ఆయనను మహిమపరచుటకు
మనస్సు తిప్పుకొన లేదు.
ఐదో దూత తన గిన్నె ఆ మృగ సింహాసనము ౧౦
మీద కుమ్మరించెను. అప్పుడు దాని రాజ్యము ౧౧
చీకటి ఆయెను. మరిన్ని ఆ వేదనవల్ల తమ నాలు
కలు కొరుకుతూ తమ వేదనలవల్లనున్ను తమ పుం
డ్లవల్లనున్ను ఆకాశపు దేవుని దూషించి తమ క్రి
యలను విడుచుటకు మనస్సు తిప్పుకొన లేదు.
ఆరో దూత తన గిన్నె యుఫ్రాతనే ఆ పెద్ద ౧౨
నది మీద కుమ్మరించెను. అప్పుడు సూర్యోదయ
మునుంచి వచ్చే రాజుల మార్గము సిద్ధపరచబడే
కొరకు దాని నీళ్లు యెండి పోయెను. అప్పుడు ౧౩
డ్రాకోను నోటినుంచిన్ని మృగపు నోటినుంచి
న్ని అబద్ధపు ప్రవక్త నోటినుంచిన్ని కప్పల వలె
అపవిత్రమైన మూడు ఆత్మలు సర్వశక్తిగల దేవుని ౧౪
గొప్ప దినముయొక్క యుద్ధమునకు వారిని పోగు
చేసే కొరకు భూమియొక్కయున్ను సర్వలోకము
యొక్కయున్ను రాజుల యొద్దికి బయిలు వెళ్లుట
చూస్తిని యెందుకంటే అవి అద్భుతములను చేసే
దయ్యముల ఆత్మలైయున్నవి—ఇదుగో నేను దొం ౧౫
గవలె వస్తున్నాను యెవడు మెలకువపడి తాను
దిగంబరుడై సంచరించకనున్ను వారు తన సిగ్గును
చూడకనున్ను వుండే కొరకు తన వస్త్రములను
కాపాడునో వాడు భాగ్యవంతుడు. అప్పుడు ౧౬
హెబ్రీభాష యందు అర్మగెద్దోననే పేరు గల
వొక చోటుకు వారిని పోగుచేసెను.
ఏడో దూత తన గిన్నె వాయువులో కుమ్మరిం ౧౭
చెను. అప్పుడు—అయినదని చెప్పే గొప్ప శబ్ద
ము ఆకాశపు దేవాలయ గర్భములో వున్న సింహా
సనమునుంచి వచ్చెను. అప్పుడు శబ్దములున్ను ౧౮
వురుములున్ను మెరుపులున్ను కలిగెను. మరిన్ని
పెద్ద భూకంపము కలిగెను. మనుష్యులు భూమి

మీద వుండినది మొదలుకొని అలాటి పెద్ద భూ
౧౯ కంపము కలుగ లేదు—అంత గొప్పది. అప్పుడు
ఆ గొప్ప పట్టణము మూడు భాగములాయెను.
మరిన్ని దేశస్థుల పట్టణములు పడిపోయెను. తన
కోపముయొక్క వుగ్రత మద్యము గల పాత్ర దా
నికి యిచ్చుటకు గొప్ప బబులోను దేవుని యెదుట
౨౦ జ్ఞాపకము చేయబడెను. అప్పుడు ప్రతి ద్వీప
౨౧ మున్ను పారిపోయెను. పర్వతములున్ను అగప
డక పోయెను. మరిన్ని తలాంతు బరువు వలె
పెద్ద వడగండ్లు ఆకాశమునుంచి మనుష్యుల మీద
పడెను. ఆ వడగండ్ల బాధవల్ల మనుష్యులు దేవుని
దూషించిరి యెందుకంటే వాటి బాధ మిక్కిలీ
గొప్పదై యుండెను.

## ౧౭ పర్వము.

మరిన్ని ఆ యేడు గిన్నెలు గల యేడుగురు
౨ దూతలలో వొకడు వచ్చి నాతో మాట్లాడుతూ—
ఇక్కడికి రమ్ము భూరాజులు దేనితో వేశ్యాగమనము
చేసిరో దేని వేశ్యాత్వముయొక్క మద్యమువల్ల
భూనివాసులు మత్తుకొనిరో అనేక జలముల మీద
కూర్చున్న ఆ గొప్ప వేశ్య శిక్షావిధిని నీకు చూ
౩ పుదునని చెప్పి ఆత్మ వశమందు నన్ను అరణ్యమునకు
కొంచుపోయెను. అప్పుడు దూషణ నామముల
తో నిండుకొని యేడు తలలున్ను పది కొమ్ములున్ను
గల రక్తవర్ణ మృగము మీద కూర్చున్న వొక స్త్రీని
౪ చూస్తిని. ఆ స్త్రీ ధూమ్ర రక్తవర్ణములు గల
వస్త్రము ధరించుకొని బంగారముతోనున్ను రత్న
ములతోనున్ను ముత్యములతోనున్ను అలంకరించ
బడి అసహ్యములతోనున్ను తన వేశ్యాత్వపు అప
విత్రతలతోనున్ను నిండిన సువర్ణ పాత్ర తన చేత
౫ పట్టుకొని యుండెను. మరిన్ని ఆమె నొసటి
మీద వ్రాయబడిన పేరు యేదంటే—మర్మము *
వేశ్యలకున్ను భూమియొక్క అసహ్యతలకున్ను తల్లి
౬ యైన గొప్ప బబులోను. మరిన్ని ఆ స్త్రీ పరిశుద్ధుల
రక్తమువల్లనున్ను యేసుయొక్క సాక్షుల రక్తమువల్ల
నున్ను మత్తుగా వుండుట చూస్తిని. ఆమెను
చూచి మిక్కిలీ ఆశ్చర్యముతో ఆశ్చర్యపడితిని.
౭ అప్పుడు ఆ దూత—యెందుకు ఆశ్చర్యపడితివి ఆ
స్త్రీని గురించినదిన్ని యేడు తలలున్ను పది కొమ్ము
లున్ను కలిగి ఆమెను మోసే మృగమును గురించిన
౮ దిన్నైన మర్మము నేను నీతో చెప్పుదును. నీవు
చూచిన మృగము వుండెను యిప్పుడు లేదు అయితే
అది అబిస్సులోనుంచి పైకివచ్చి నాశనమునకు
వెళ్లబోతున్నది. భూమి మీద నివసించే వారిలో
యెవరి పేళ్లు జగత్తు పుట్టినది మొదలుకొని జీవ
గ్రంథమందు వ్రాయబడ లేదో వారు ఆ మృగ
మును వుండెననిన్ని లేదనిన్ని అయినప్పటికిన్ని
వున్నదనిన్ని చూచి ఆశ్చర్యపడుదురు. ఇందులో ౯
బుద్ధిగల మనస్సు—ఆ యేడు తలలు ఆ స్త్రీ కూర్చు
న్న యేడు కొండలై యున్నవి. మరిన్ని అవి యేడు ౧౦
గురు రాజులై యున్నవి. అయిదుగురు పడిపో
యిరి. వొకడు వున్నాడు. కడమవాడు యింకా
రాలేదు. అతడు వచ్చినప్పుడు కొంత కాలమే
వుండవలెను. వుండినటువంటిన్ని యిప్పుడు లేనటు ౧౧
వంటిన్ని మృగము యెనిమిదో వాడున్ను ఆ యేడు
గురిలో వొకడున్నై యుండి నాశమునకు పోతు
న్నది. మరిన్ని నీవు చూచిన పది కొమ్ములు ౧౨
పదిమంది రాజులు. వారు రాజ్యము యిది వరకు
పొందలేదు. అయితే మృగముతో కూడా వొక
గడియ రాజులవలె అధికారము పొందుదురు. వీరు ౧౩
యేక తాత్పర్యము గలవారై తమ బలమున్ను అధి
కారమున్ను ఆ మృగమునకు యిత్తురు. వీరు గొఱ్ఱె ౧౪
పిల్ల మీద యుద్ధము చేతురు అయితే గొఱ్ఱెపిల్ల
వారిని జయించును యెందుకంటే ఆయన ప్రభు
వులకు ప్రభువున్ను రాజులకు రాజున్నై యు
న్నాడు. మరిన్ని ఆయనతో కూడా వుండేవారు
పిలువబడినవారున్ను యేర్పరచబడినవారున్ను నమ్మ
కమైనవారున్నై యున్నారని నాతో చెప్పెను.
మరిన్ని ఆయన—ఆ వేశ్య కూర్చున్న చో ౧౫
టను నీవు చూచిన నీళ్లు ప్రజలున్ను సమూహము
లున్ను దేశస్థులున్ను భాషలున్నై యున్నవి. ఆ ౧౬
మృగముమీద నీవు చూచిన పది కొమ్ములు ఆ వేశ్య
యందు ద్వేషపడి దాని పాడైన దానిగానున్ను
దిగంబరమైన దానిగానున్ను చేసి దాని మాంసము
భక్షించి అగ్నివల్ల దాని కాల్చివేతురు. యెందు ౧౭
కంటే దేవుని మాటలు నెరవేరే పర్యంతము తన
తాత్పర్యము కొనసాగించుటకున్ను యేక తాత్ప
ర్యము కొనసాగించుటకున్ను వారు తమ రాజ్యము
మృగమునకు యిచ్చుటకున్ను దేవుడు వారి హృద
యములలో వుంచెను. మరిన్ని నీవు చూచిన స్త్రీ ౧౮
భూమియొక్క రాజుల మీద రాచరికము పొందిన
గొప్ప పట్టణమై యున్నదని నాతో పలికెను.

* లేక, మర్మముగల పేరు యేదంటే.

## ౧౮ పర్వము.

ఇవియైన తరువాత అత్యధికారము గల మరి
యొక దూత ఆకాశమునుంచి దిగి వచ్చుట చూ
స్తిని. ఆయన తేజస్సువల్ల భూమి వెలిగించబ
౨ డెను. ఆయన—గొప్ప బబులోను పడిపోయెను
పడిపోయెను. అది దయ్యముల నివాసస్థలమున్ను
అపవిత్రమైన ప్రతి ఆత్మకు వునికిపట్టున్ను అపవి
త్రమైనదిన్ని అసహ్యమైనదిన్నైన ప్రతి పక్షికి
౩ వునికిపట్టున్ను ఆయెను. యెందుకంటే దాని
వేశ్యాత్వముయొక్క వుగ్రత మద్యమును దేశస్థు
లందరు తాగి యున్నారు. భూమియొక్క రాజులు
దానితో వ్యభిచారము చేసి యున్నారు. భూమి
యొక్క వర్తకులు దాని డంబపు శక్తివల్ల ధనవం
తులైరని గొప్ప శబ్దముతో వడిగా పలికెను.
౪ మరిన్ని ఆకాశమునుంచి మరియొక శబ్దము విం
టిని అది చెప్పినదేమంటే—నా జనులారా మీరు
దాని పాపములలో పాలివారు కాక వుండుటకున్ను
దాని బాధలలో పాలు పొందక వుండుటకున్ను
౫ దానిలోనుంచి బైటికి రండి. యెందుకంటే దాని
పాపములు ఆకాశము మట్టుకు అంటకట్టబడెను.—
దాని అన్యాయములను దేవుడు జ్ఞాపకము చేసు
౬ కొని యున్నాడు. అదిన్ని యిచ్చిన ప్రకారము
దానికి యివ్వండి. దాని క్రియల చొప్పున రెం
డంతలు దానికి రెట్టించండి. అది కలిపిన పా
౭ త్రలో దాని కొరకు రెండంతలు కలపండి. అది
తన్ను యెంత మహిమపరచుకొని డంబముగా
ప్రవర్తించెనో అంత వేదనయున్ను దుఃఖమున్ను
దానికి యివ్వండి యెందుకంటే అది తన హృదయ
మందు—రాణినై కూర్చుంటున్నాను నేను విధ
వను కాను దుఃఖము చూడనే చూడనని అనుకొం
౮ టున్నది. అందువల్ల వొక్క దినమున దాని బాధలు
అనగా మరణమున్ను దుఃఖమున్ను కరువున్ను వచ్చు
ను. మరిన్ని అది అగ్నివల్ల బొత్తిగా కాల్చబ
డును. యెందుకంటే దానికి న్యాయము తీర్చే
దేవుడైన ప్రభువు శక్తిమంతుడు.
౯ మరిన్ని దానితో వ్యభిచారము చేసి డంబము
గా జీవించిన భూరాజులు దాని దహనపు పొగ
చూచేటప్పుడు దాని కొరకు యేడుస్తూ రొమ్ము కొ
౧౦ ట్టుకొంటూ దాని వేదన భయమువల్ల దూరముగా
నిలిచి—అయ్యో అయ్యో బబులోననే ఆ మహా
పట్టణమా బలమైన పట్టణమా వొక గడియలోనే
నీకు శిక్షావిధి వచ్చెను గదా అని చెప్పుదురు.
౧౧ భూమియొక్క వర్తకులున్ను దాని కొరకు యేడు
స్తూ దుఃఖపడుదురు యెందుకంటే వారి సరుకులు
అనగా బంగారమున్ను వెండిన్ని రత్నములున్ను ౧౨
ముత్యములున్ను సన్నపు నారబట్టలున్ను వూదా
రంగు బట్టలున్ను పట్టు బట్టలున్ను రక్తవర్ణపు
బట్టలున్ను నానా విధమైన దబ్బమానున్ను నానా
విధమైన దంతపు వస్తువులున్ను మిక్కిలి విలువగల
మాను యిత్తడి యినుము చలువరాళ్లు మొదలైన
వాటివల్ల చేయబడిన నానా విధ వస్తువులున్ను
కారపు చెక్కయున్ను ధూపద్రవ్యమున్ను అత్త ౧౩
రున్ను సాంబ్రాణిన్ని ద్రాక్షారసమున్ను నూనెయు
న్ను సన్నపు పిండిన్ని గోధుములున్ను పశువులున్ను
గొర్రెలున్ను గుర్రములున్ను రథములున్ను శరీరము
లున్నైన సరుకులున్ను మనుష్యుల ప్రాణములున్ను
యెవడున్ను యికను కొనడు. నీ ప్రాణము ఆశిం ౧౪
చిన పండ్లు నిన్ను విడిచి పోయెను. రమ్యమైన
వన్నిన్ని ప్రకాశమైనవన్నిన్ని నిన్ను విడిచిపో
యెను. మరిన్ని యిక మీదట వాటిని మరి యెన్న
డున్ను కనుగొనవు.

దానివల్ల ధనము పొందిన ఆటి వర్తకులు దాని ౧౫
వేదన భయమువల్ల దూరముగా నిలిచి యేడుస్తూ
దుఃఖిస్తూ—అయ్యో అయ్యో యేమంటే సన్నపు ౧౬
నారబట్టలున్ను ధూమ్ర రక్త వర్ణములు గల వస్త్ర
ములున్ను ధరించుకొని బంగారముతోనున్ను రత్న
ములతోనున్ను ముత్యములతోనున్ను అలంకరించ
బడిన ఆ గొప్ప పట్టణము! యెందుకంటే యింత ౧౭
ఐశ్వర్యము వొక గడియలోనే పాడైపోయెనని
చెప్పుదురు.

మరిన్ని ప్రతి నావికుడున్ను వోడల పైనున్న ౧౮
ప్రతివాడున్ను వోడవారున్ను సముద్రము మీద
పని జరిగించే వారందరున్ను దూరముగా నిలిచి
దాని దహనపు పొగ చూచి—ఈ గొప్ప పట్టణము
తో సమానమైనది యేదని కేకలు వేస్తూ వుండిరి.
మరిన్ని తమ తలల మీద ధూళి పోసుకొని యేడు ౧౯
స్తూ దుఃఖిస్తూ—అయ్యో అయ్యో ఆ గొప్ప పట్ట
ణము! అందులో సముద్రము మీద వోడలుగల
వారందరు దాని అధిక వ్యయమువల్ల ధనము పొం
దిరి. యెందుకంటే వొక గడియలోనే అది
పాడై పోయెనని కేకలు వేస్తూ వుండిరి.

ఓ ఆకాశమా పరిశుద్ధులైన అపొస్తలులారా ౨౦
ప్రవక్తలారా దాని గురించి ఆనందించండి యెందు
కంటే మీ తీర్పు దేవుడు దానికి తీర్చెను.

అప్పుడు వొక బలిష్ఠుడైన దూత గొప్ప తిరగటి ౨౧
వంటి రాయి యెత్తి సముద్రములో పడవేసి—ఈ
లాగే బబులోననే ఆ గొప్ప పట్టణము వేగముగా

పడవేయబడి యికమీదట యెన్నడున్ను దొరకదు.
౨౨ మరిన్ని వైణికులయొక్కయున్ను సంగీతగాండ్లయొ
క్కయున్ను పిల్లంగ్రోవి వూదే వారియొక్కయున్ను
బూరగలూదే వారియొక్కయున్ను శబ్దము యికను
నీలో వినబడదు. యే శిల్పమైనా చేసే శిల్పకారు
డెవడున్ను యికను నీలో అగుపడడు. తిరగటి
౨౩ ధ్వని యికను నీలో వినబడదు. దీపపు వెలుగు
నీలో యికను ప్రకాశించదు. పెండ్లి కుమారుని
శబ్దమైనా పెండ్లికొమార్తె శబ్దమైనా నీలో యికను
వినబడదు. యెందుకంటే నీ వర్తకులు భూమి
యొక్క గొప్పవారై యుండిరి. మరిన్ని నీ మాయ
౨౪ వల్ల దేశస్థులందరున్ను మోసపరచబడిరనెను. అ
ప్పుడు ప్రవక్తలయొక్కయున్ను పరిశుద్ధులయొక్క
యున్ను భూమి మీద చంపబడిన వారందరి యొక్క
యున్ను రక్తము దానిలో కనుగొనబడెను.

## ౧౯ పర్వము.

ఇవిన్నైన తరువాత ఆకాశమందు బహు జన
సమూహముయొక్క మహాశబ్దము—అల్లేలూయా మన
దేవుడైన ప్రభువుకు రక్షణయున్ను మహిమయున్ను
౨ ఘనతయున్ను బలమున్ను కలుగును గాక యెందు
కంటే ఆయన తీర్పులు నిజమున్ను న్యాయమున్నై
యున్నవి యేలాగంటే తన వేశ్యాత్వమువల్ల భూ
మిని చెరిపిన గొప్ప వేశ్యకు ఆయన తీర్పు చేసి
తన సేవకుల రక్తము కొరకు దానికి ప్రతి శిక్ష
౩ విధించెనని చెప్పుట వింటిని. రెండోసారి వారు—
అల్లేలూయా అనిరి. మరిన్ని దాని పొగ యుగ
౪ యుగములకు లేస్తున్నది. అప్పుడు ఆ యిరువై
నలుగురు పెద్దలున్ను నాలుగు జీవులున్ను సాగిల
పడి—ఆమేన్ అల్లేలూయా అని పలుకుతూ సింహా
సనము మీద కూచున్న దేవునికి నమస్కరించిరి.
౫ మరిన్ని—మన దేవుని సమస్త సేవకులారా ఆయ
నకు భయపడే పిన్నలేమి పెద్దలేమి మీరు ఆయ
నను స్తుతించండని చెప్పే వొక శబ్దము సింహా
సనమునుంచి బయిటికి వచ్చెను.
౬ మరిన్ని బహు సమూహముయొక్క శబ్దము
౭ వలెనున్ను విస్తార జలముల శబ్దము వలెనున్ను బల
మైన వురుముల శబ్దము వలెనున్ను—అల్లేలూయా
యెందుకంటే సర్వశక్తిగల దేవుడైన ప్రభువు యేలు
తున్నాడు. మనము సంతోషపడి ఆనందించి
ఆయనను మహిమపరుచుదము యెందుకంటే గొర్రె
పిల్ల పెండ్లి వచ్చెను ఆయన పెండ్లి కొమార్తె
తన్ను తానే సిద్ధపరచుకొనెనని పలుకుట వింటిని.
౮ మరిన్ని ఆమెకు నిర్మలమైనవిన్ని ప్రకాశమైనవిన్నైన
సన్నపు నారబట్టలు ధరించుకొనుటకు యివ్వబడెను.
ఆ సన్నపు నారబట్టలు పరిశుద్ధుల నీతివిధులై యు
న్నవి. అప్పుడు ఆయన—గొర్రెపిల్ల పెండ్లి విం ౯
దుకు పిలువబడిన వారు భాగ్యవంతులని వ్రాయు
మని నాతో చెప్పెను. మరిన్ని—యివి దేవుని
సత్యవాక్యములై యున్నవని నాతో చెప్పెను.
అప్పుడు ఆయనకు నమస్కరించే కొరకు ఆయన ౧౦
పాదముల యెదుట పడితిని. అందుకు ఆయన—
అలాగు వద్దు సుమీ నీతోనున్ను యేసు సాక్ష్యము
గల నీ సహోదరులతోనున్ను తోటి సేవకుడనై
యున్నాను. దేవునికి నమస్కరించుము యెందు
కంటే యేసు సాక్ష్యము ప్రవచనముయొక్క ఆత్మ
యై యున్నదని నాతో చెప్పెను.
మరిన్ని ఆకాశము తెరవబడుట చూస్తిని. అ ౧౧
ప్పుడు యిదుగో తెల్లని గుర్రము. దాని మీద కూ
చున్న ఆయన నమ్మకమైన వాడనిన్ని సత్యవంతు
డనిన్ని పిలువబడి న్యాయముతో తీర్పు చేసి యు
ద్ధము చేస్తున్నాడు. అయితే ఆయన కన్నులు ౧౨
అగ్ని జ్వాలవంటివి ఆయన తల మీద అనేక కిరీట
ములు వున్నవి. వ్రాయబడిన నామము ఆయనకు
కలదు. అది ఆయనకే గాని మరి యెవనికిన్ని
తెలియదు. రక్తములో ముంచబడిన వస్త్రము ౧౩
ధరించుకొని యుండెను. ఆయన నామము—
దేవుని వాక్యమని పిలువబడి యున్నది. ఆకాశ ౧౪
ములోని సైన్యములు తెల్లని గుర్రముల మీద కూ
ర్చుని తెల్లనైనటువంటిన్ని పవిత్రమైనటువంటిన్ని
నారబట్టలు తొడుగుకొని ఆయనను వెంబడిస్తూ
వుండెను. మరిన్ని ఆయన దేశస్థులను కొట్టుటకు ౧౫
ఆయన నోటినుంచి పదునైన ఖడ్గము బయిలు
వెళ్లుతున్నది. ఆయన వాటిని యినుప గదతో
యేలును. ఆయనే సర్వశక్తుడైన దేవుని కోపము
యొక్క వుగ్రత ద్రాక్షారసముయొక్క తొట్టి తొ
క్కును. మరిన్ని—రాజులకు రాజున్ను ప్రభువు ౧౬
లకు ప్రభువున్ను అని ఆయన వస్త్రము మీదను
న్ను ఆయన తొడమీదనున్ను వ్రాయబడిన పేరు
ఆయనకు కలదు.
మరిన్ని వొక దూత సూర్యుని యందు నిలుచుట ౧౭
చూస్తిని. అతడు గొప్ప శబ్దముతో కేకవేసి— ౧౮
రాజుల మాంసమున్ను సహస్రాధిపతుల మాంస
మున్ను బలిష్ఠుల మాంసమున్ను గుర్రముల మాంస
మున్ను వాటి మీద కూర్చున్న వారి మాంసమున్ను
స్వతంత్రులదేమి దాసులదేమి పిన్నలదేమి పెద్దల
దేమి అందరి మాంసమున్ను తినే కొరకు ఘన

దేవుని విందుకు కూడి రండని ఆకాశ మధ్యమందు
యెగిరే సమస్త పక్షులతోనున్ను చెప్పెను.
౧౯ మరిన్ని ఆ మృగమున్ను భూరాజులున్ను వారి
సైన్యములున్ను ఆ గుఱ్ఱము మీద కూర్చున్న వా
నితోనున్ను ఆయన సైన్యముతోనున్ను యుద్ధము
౨౦ చేయుటకు కూడియుండుట చూస్తిని. అప్పుడు
మృగమున్ను దాని యెదుట అద్భుతములను చేసి
వాటివల్ల మృగముయొక్క ముద్రపొందిన వారినిన్ని
దాని ప్రతిమకు నమస్కరించిన వారినిన్ని మోసప
రిచిన అబద్ధపు ప్రవక్తయున్ను దానితో కూడా
పట్టబడిరి. వారిద్దరున్ను జీవితులై గంధకమువల్ల
౨౧ మండే అగ్ని ఆవలో వేయబడిరి. అప్పుడు కడమ
వారు గుఱ్ఱము మీద కూర్చున్న వాని నోటి
నుంచి బయిలువెళ్లే ఆయన ఖడ్గముచేత చంపబడిరి.
వారి మాంసమువల్ల పక్షులన్నీ తృప్తిపరచబడెను.

## ౨౦ పర్వము.

అప్పుడు అబిస్సుయొక్క తాళపు చెవియున్ను
తన చేత పెద్ద సంకెళ్లున్ను కలిగిన యొక దూత
౨ ఆకాశమునుంచి దిగి వచ్చుట చూస్తిని. అతడు
ఆ పాత సర్పమైన డ్రాకోనును అనగా సైతాననే
పిశాచమును పట్టుకొని వెయ్యి సంవత్సరముల ప
ట్టుకు దాని బంధించి అబిస్సులో దాని పడదోసి
౩ మూసివేసి ఆ వెయ్యి సంవత్సరములు నిండే పర్యం
తము దేశస్థులను యికను మోసపరచక వుండే
నిమిత్తము దాని మీద ముద్రవేసెను. అటుతరు
వాత అది కొంత కాల పర్యంతము విడిపించబడ
వలెను.
౪ మరిన్ని సింహాసనములను చూస్తిని. వాటి మీద
కూర్చుండిరి. తీర్పు చేయుటకు వారికి (అధికా
రము) యివ్వబడెను మరిన్ని మృగమునకున్ను దాని
ప్రతిమకున్ను నమస్కరించకనైనా తమ నొసళ్ల
మీదనున్ను తమ చేతుల మీదనున్ను దాని ముద్ర
పొందకనైనా వుండే వారెవరో యేసు సాక్ష్యము
కొరకున్ను దేవుని వాక్యము కొరకున్ను తల కొట్ట
బడిన వారి ప్రాణములను (చూస్తిని.) వారు జీవించి
క్రీస్తుతో కూడా వెయ్యి సంవత్సరములు యేలిరి.
౫ అయితే కడమ మరణస్థులు ఆ వెయ్యి సంవత్సర
ములు నిండే పర్యంతము మళ్లీ జీవించలేదు. ఇది
౬ మొదటి పునరుత్థానము. మొదటి పునరుత్థానములో
పాలు పొందే వాడు భాగ్యవంతుడున్ను పరిశుద్ధు
డున్నై యున్నాడు. వారి మీద రెండవ మరణ
మునకు అధికారము లేదు వారు దేవునికిన్ని క్రీస్తు
కున్ను యాజకులై ఆయనతో వెయ్యి సంవత్సర
ములు యేలుదురు.
ఆ వెయ్యి సంవత్సరములు నిండిన తరువాత ౭
సైతాను తన చెరలోనుంచి విడిపించబడి భూమి ౮
యొక్క నాల్గు దిక్కుల యందున్న గోగు మగోగు
అనే దేశస్థులను మోసపరిచి వారిని యుద్ధమునకు
పోగుచేయుటకు బయిలువెళ్లును. వారి లెక్క
సముద్రపు యిసుక వలె వున్నది.
అప్పుడు వారు భూమి మైదానము మీద వ్యా ౯
పించి పరిశుద్ధుల వేలమున్ను ప్రియ పట్టణము
మున్ను చుట్టుకొనిరి. అప్పుడు ఆకాశమందు
వున్న దేవుని యొద్దనుంచి అగ్ని దిగి వారిని దహిం
చివేసెను. మరిన్ని వారిని మోసపరిచే పిశాచ ౧౦
మున్ను మృగమున్ను అబద్ధ ప్రవక్తయున్ను వున్న
అగ్ని గంధకములు గల ఆవలో వేయబడెను.
వారు యుగ యుగములకు దివారాత్రులు పీడిం
చబడుదురు.
అప్పుడు తెల్లని పెద్ద సింహాసనమున్ను దాని ౧౧
మీద కూర్చున్న వానినిన్ని చూస్తిని. ఆయన సము
ఖమునుంచి భూమిన్ని ఆకాశమున్ను పారిపోయెను.
వాటికి స్థలము దొరక లేదు. మరిన్ని చనిపో ౧౨
యిన పిన్నలున్ను పెద్దలున్ను దేవుని యెదుట నిలు
చుట చూస్తిని. అప్పుడు పుస్తకములు విప్పబడెను.
మరియొక పుస్తకమున్ను విప్పబడెను అది జీవపు
పుస్తకమై యున్నది. అప్పుడు ఆ పుస్తకముల
యందు వ్రాయబడిన వాటి వల్ల తమ తమ కార్య
ముల చొప్పున మరణస్థులు న్యాయపు తీర్పు పొం
దిరి. మరిన్ని సముద్రము తనలో వున్న మృతు ౧౩
లను అప్పగించెను. మరణమున్ను అదృశ్యలోక
మున్ను తమలో వున్న మృతులను అప్పగించెను.
అప్పుడు ప్రతివాడున్ను తన తన కార్యముల చొ
ప్పున న్యాయపు తీర్పు పొందెను. అప్పుడు మర ౧౪
ణమున్ను అదృశ్యలోకమున్ను అగ్ని గల ఆవలో
వేయబడెను. ఇది రెండవ మరణమై యున్నది.
మరిన్ని యెవడైనా జీవ గ్రంథమందు వ్రాయబడిన ౧౫
వాడని అగుపడక పోతే అగ్ని గల ఆవలో పడ
వేయబడెను.

## ౨౧ పర్వము.

అప్పుడు క్రొత్త ఆకాశమున్ను క్రొత్త భూమి ౧
నిన్ని చూస్తిని యెందుకంటే మొదటి ఆకాశమున్ను
మొదటి భూమిన్ని గతించి పోయెను. సముద్ర ౨
మున్ను యికను లేదు. మరిన్ని నూతనమైన
యెరూశలేమనే పరిశుద్ధ పట్టణము తన పెనిమిటి
కొరకు అలంకరించబడిన పెండ్లి కొమార్తె వలె
సిద్ధపడి ఆకాశమునందున్న దేవుని యొద్దనుంచి దిగి
వచ్చుట యోహాననే నేను చూస్తిని. మరిన్ని— ౩

ఇదుగో దేవుని గుడారము మనుష్యులతో కూడా
వున్నది. ఆయన వారితో కాపురముండును. వారే
ఆయన ప్రజలై యుందురు. దేవుడు తానే వారి
౪ తో వుండి వారి దేవుడై యుండును.* మరిన్ని
దేవుడు ప్రతి బాష్పబిందువునున్ను వారి కన్నుల
నుంచి తుడిచివేసును. మరణము యికను వుండదు.
దుఃఖమున్ను యేడ్పున్ను ప్రయాసమున్ను యికను
వుండవు. యెందుకంటే మొదటివి గతించెనని
ఆకాశమునుంచి గొప్ప శబ్దము చెప్పుట వింటిని.
౫ మరిన్ని సింహాసనము మీద కూర్చున్న వాడు—
యిదుగో సమస్తమున్ను నూతనముగా చేస్తున్నానని
పలికెను. మరిన్ని—ఈ మాటలు సత్యమైనవిన్ని
నమ్మకమైనవిన్నై యున్నవి గనుక వ్రాయుమని
౬ నాతో చెప్పెను. మరిన్ని ఆయన నాతో చెప్పిన
దేమంటే—అయినది నేను అల్ఫనున్ను ఓమెగనున్ను
ఆదినిన్ని అంతమునున్నై యున్నాను. దప్పిగొనిన
వానికి జీవపు నీటి బుగ్గలోనిది వుచితముగా దయ
౭ చేతును. జయించేవాడు వీటిని స్వతంత్రించుకొ
నును. మరిన్ని నేను అతనికి దేవుడనై యుందును
౮ అతడు నాకు కుమారుడై యుండును. అయితే
భయస్థులున్ను అవిశ్వాసులున్ను అసహ్యులున్ను నర
హంతకులున్ను వేశ్యా గాములున్ను మాంత్రికులున్ను
విగ్రహారాధకులున్ను అబద్ధికులున్ను అగ్ని గంధక
ములవల్ల మండే ఆవలో తమ తమ పాలు పొందు
౯ దురు. ఇది రెండవ మరణమై యున్నది. అప్పుడు
ఆ యేడు అంత్య బాధలతో నిండిన యేడు గిన్నెలు
గల యేడుగురు దూతలలో వొకడు నా యొద్దికి
వచ్చి నాతో మాట్లాడి—రమ్ము గొర్రెపిల్ల యొక్క
భార్యయైన పెండ్లి కొమార్తెను నీకు చూపుదున
౧౦ నెను. అప్పుడు ఆయన ఆత్మ వశమందున్న నన్ను
మహోన్నతమైన గొప్ప పర్వతము మీదికి కొంచు
పోయి పరిశుద్ధమైన యెరూశలేమనే ఆ గొప్ప
పట్టణము దేవుని మహిమ గలదై ఆకాశమందున్న
దేవుని యొద్దనుంచి దిగి వచ్చుట నాకు అగుపరిచెను
౧౧ దాని వెలుగు మెరిసే వజ్రమువంటి రాతివలె అమూ
౧౨ ల్యమైన రత్నమును పోలెను దానికి యెత్తయిన పెద్ద
గోడ వుండెను దానికి పన్నెండు ద్వారములున్ను
ఆ ద్వారముల యొద్ద పన్నెండుగురు దూతలున్ను
వుండిరి. (వాటి మీద) పేళ్లు వ్రాయబడెను.
అవి ఇశ్రాయేలు పుత్రుల పన్నెండు గోత్రముల
౧౩ పేళ్లు. తూర్పు వైపు మూడు ద్వారములున్ను
వుత్తరపు వైపు మూడు ద్వారములున్ను దక్షిణపు
వైపు మూడు ద్వారములున్ను పశ్చిమపు వైపు
మూడు ద్వారములున్ను వుండెను. ఆ పట్టణపు ౧౪
గోడకు పన్నెండు పునాదులున్ను వాటి మీద
గొర్రెపిల్లయొక్క పన్నెండు మంది అపొస్తలుల
పేళ్లున్ను వుండెను. మరిన్ని ఆ పట్టణమునున్ను ౧౫
దాని ద్వారములనున్ను దాని గోడనున్ను కొలిచే
కొరకు నాతో మాట్లాడుతున్న వానికి బంగా
రపు కొలకర్ర కలదు ఆ పట్టణము చచ్చౌకమై ౧౬
యున్నది. దాని పొడుగు దాని వెడల్పుతో సమ
ముగా వున్నది. అప్పుడు ఆయన ఆ కొలకర్ర
తో పట్టణమును పన్నెండు వేల స్తాదియల మ
ట్టుకు కొలిచెను. దాని పొడుగున్ను వెడల్పున్ను
యెత్తున్ను సమమైనవై యున్నవి. అప్పుడు ఆ ౧౭
యన మనుష్యుని కొలత చొప్పున ఆ గోడను నూట
నలభై నాలుగు మూరలుగా కొలిచెను. అది
దూత కొలతే. దాని గోడ వజ్రమయమై కట్టబ ౧౮
డెను. ఆ పట్టణము స్వచ్ఛమైన స్ఫటికమును
పోలిన శుద్ధ సువర్ణమై యుండెను. ఆ పట్టణపు ౧౯
గోడ పునాదులు అమూల్యమైన రత్నములతో అలం
కరించబడెను. మొదటి పునాది వజ్రము. రెం
డోది నీలము. మూడోది కెంపు. నాలుగోది పచ్చ. ౨౦
అయిదోది వైడూర్యము. ఆరోది అక్కీక. యే
డోది సువర్ణరత్నము. యెనిమిదోది గోమేధికము.
తొమ్మిదోది పుష్యరాగము. పదోది సువర్ణల శునీ
యము పదకొండోది పద్మరాగము. పన్నెండోది ౨౧
సుగంధము. మరిన్ని ఆ పన్నెండు ద్వారములు
పన్నెండు ముత్యములై వొకొక ద్వారము వొకొక
ముత్యముతో చేయబడెను. ఆ పట్టణముయొక్క
విశాలమార్గము స్వచ్ఛమైన స్ఫటికము వలె శుద్ధ
సువర్ణమై యుండెను. అందులో యే దేవాలయ ౨౨
మునైనా నేను చూడలేదు యెందుకంటే సర్వశక్తి
గల దేవుడైన ప్రభువున్ను గొర్రెపిల్లయున్ను
దాని దేవాలయమై యున్నారు. ఆ పట్టణములో ౨౩
ప్రకాశించే కొరకు సూర్యుడైనా చంద్రుడైనా
దానికి అక్కర లేదు. యెందుకంటే దేవుని
తేజస్సు దాని మీద ప్రకాశించెను. గొర్రెపిల్ల
దాని దీపము. మరిన్ని రక్షించబడిన దేశస్థులు
దాని వెలుగులో సంచరింతురు. భూమియొక్క ౨౪
రాజులు తమ మహిమయున్ను ఘనమున్ను అందు
లోకి తీసుకొని వత్తురు. దాని ద్వారములు పగటి ౨౫
యందు యెంత మాత్రము వేయబడవు యెందు
కంటే అక్కడ రాత్రి వుండదు. దేశస్థుల మహి ౨౬

* లేక, ఆయనే (అనగా) వారితో వున్న దేవుడు వారి దేవుడై యుండును.

మయున్ను ఘనమున్ను అందులోకి తీసుకొని వత్తురు.
౨౭ గొఱ్ఱెపిల్లయొక్క జీవగ్రంథమందు వ్రాయబడిన
వారే గాని అపవిత్రమైనది అయినా అసహ్యత
యున్ను అబద్ధమున్ను చేసేది అయినా అందు
లోకి వెళ్లదు.

## ౨౨ పర్వము.

మరిన్ని స్ఫటికమువలె మెరిసే జీవ జలముగల
శుద్ధ నది దేవునియొక్కయున్ను గొఱ్ఱెపిల్లయొక్క
యున్ను సింహాసనమునుంచి బయిలు వెళ్లుట నాకు
౨ అగుపరిచెను. దాని విశాలమార్గము మధ్యనున్న
నదియొక్క యీవలనున్ను ఆవలనున్ను * పన్నెండు
విధములైన ఫలములు ఫలించే జీవవృక్షము వుండె
ను. అది నెలనెలకు తన ఫలమిస్తున్నది. ఆ
వృక్షముయొక్క ఆకులు దేశస్థులను స్వస్థపరు
౩ చుటకై యున్నవి. మరిన్ని యికమీదట యే
శాపమున్ను వుండదు అయితే దేవుని యొక్కయు
న్ను గొఱ్ఱెపిల్ల యొక్కయున్ను సింహాసనము దాని
౪ లో వున్నది. ఆయన సేవకులు ఆయనను సేవించి
ఆయన ముఖమును చూతురు. ఆయన పేరు వారి
౫ నొసళ్ల మీద వుండును. రాత్రి అక్కడ వుండ
దు. దీపమున్ను సూర్యుని వెలుగున్ను వారికి
అక్కర లేదు యెందుకంటే ప్రభువైన దేవుడు
వారి మీద ప్రకాశిస్తున్నాడు. వారు యుగ
యుగములకున్ను యేలుదురు.

౬ మరిన్ని ఆయన నాతో చెప్పినదేమంటే—ఈ
మాటలు నమ్మకమైనవిన్ని నిజమైనవిన్నై యున్నవి.
పరిశుద్ధ ప్రవక్తల యొక్క ప్రభువైన దేవుడు త్వర
గా జరగ వలసిన వాటిని తన సేవకులకు చూపే
౭ కొరకు తన దూతను పంపెను. ఇదుగో త్వరగా
వస్తున్నాను. ఈ గ్రంథముయొక్క ప్రవచన
౮ వాక్యములు గైకొనే వాడు శుభవంతుడు. యో
హానుననే నేను వీటిని విని చూచితిని. నేను విని
చూచినప్పుడు వీటిని నాకు చూపిన దూత పాద
ముల యెదుట నమస్కారము చేయుటకు సాగిల
౯ పడితిని. అప్పుడు ఆయన—ఆలాగు వద్దు నేను నీ
యొక్కయున్ను నీ సహోదరులైన ప్రవక్తలయొ
క్కయున్ను యీ గ్రంథపు మాటలను గైకొనే
వారియొక్కయున్ను సహసేవకుడనై యున్నాను
దేవునికే నమస్కరించుమని నాతో చెప్పెను.
౧౦ మరిన్ని ఆయన నాతో చెప్పినదేమంటే—ఈ గ్రంథ
ముయొక్క ప్రవచన వాక్యములకు ముద్ర వేయ
వద్దు యెందుకంటే కాలము సమీపమై యున్నది.
అన్యాయస్థుడు యికను అన్యాయస్థుడై యుండ ౧౧
నిమ్ము అపవిత్రుడు యికను అపవిత్రుడై యుండ
నిమ్ము నీతిమంతుడు యికను నీతిమంతుడై యుండ
నిమ్ము పరిశుద్ధుడు యికను పరిశుద్ధుడై యుండనిమ్ము.
ఇదుగో త్వరగా వస్తున్నాను ప్రతివానికిన్ని వాని ౧౨
వాని క్రియలు వుండే ప్రకారము యిచ్చుటకు నా
జీతము నాయొద్ద వున్నది. నేను అల్ఫానున్ను ఓ ౧౩
మెగనున్ను—ఆదిన్ని అంతమునున్ను మొదటివా
డనున్ను కడపటివాడనున్నై యున్నాను. జీవ ౧౪
వృక్షము మీదికి అధికారము వారిదవుటకున్ను
వారు ద్వారములవల్ల పట్టణములోకి వెళ్లేకొరకున్ను
ఆయన ఆజ్ఞల ప్రకారము చేసే వారు భాగ్య
వంతులు. అయితే కుక్కలున్ను మాంత్రికులైన ౧౫
వారున్ను వేశ్యాగాములున్ను నరహంతకులున్ను
విగ్రహారాధకులున్ను అబద్ధమును ప్రేమించి చేసే
వారందరున్ను నెలపట వుందురు.

సంఘములలో వీటిని గురించి మీకు సాక్ష్య ౧౬
మిచ్చుటకు యేసుననే నేను నా దూతను పంపితిని.
నేను దావీదుయొక్క వేరు చిగురునున్ను సంతాన
మునున్ను మెరిసే వేకువ చుక్కనున్నై యున్నాను.
ఆత్మయున్ను పెండ్లి కొమార్తెయున్ను—రమ్మని ౧౭
చెప్పుతున్నారు. వినేవాడు—రమ్మని చెప్పనిమ్ము.
దప్పిగొన్న వాడు వచ్చునుగాక. యిచ్ఛయించే
వాడు జీవజలము వుచితముగా పుచ్చుకొనునుగాక.

ఈ గ్రంథముయొక్క ప్రవచన వాక్యములు ౧౮
వినే ప్రతి వానికిన్ని నేను యిచ్చే సాక్ష్యము
యేదంటే—యెవడైనా వీటి మీద మరి యేమైనా
వేసినట్టయితే దేవుడు యీ గ్రంథములో వ్రాయ
బడిన బాధలను అతని మీద వేసును. మరిన్ని ౧౯
యెవడైనా యీ ప్రవచన గ్రంథముయొక్క వాక్య
ములలో యేమైనా తీసి వేసినట్టయితే దేవుడు యీ
గ్రంథమందు వ్రాయబడిన జీవ వృక్షములోనుం
చిన్ని పరిశుద్ధ పట్టణములోనుంచిన్ని అతని పాలు
తీసివేసును. వీటిని గురించి సాక్ష్యమిచ్చేవాడు— ౨౦
అవును త్వరపడి వస్తున్నానని చెప్పుతున్నాడు.
ఆమేన్. ప్రభువైన యేసూ రమ్ము.

మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కృప ౨౧
మీ అందరికి తోడై యుండును గాక. ఆమేన్.

* లేక, నదియొక్క యీవల నావలనున్న విశాలమార్గమునకున్ను నదికిన్ని మధ్యమందు.

సమాప్తము.